రాజపోషకులు



శ్రీ చెలికాని అప్పారావుగారు, బొబ్బిలి.

శ్రీ చెలికాని వేంకటరాజగోపాలనరసింహారాయనింగారు, ఆర్యవట్టము

శ్రీ చెలికాని బుచ్చివెంకటారావుగారు, ఆర్యవట్టము.

శ్రీ చెలికాని సూర్యనారాయణమూర్తిగారు, ఆర్యవట్టము.

శ్రీ రావు వెంకట్రావుగారు, కరప.

శ్రీ చెలికాని పెదబుచ్చివెంకట్రాయనింగారు, వేళంగి.

శ్రీ గజరావు సీతారామస్వామిగారు, చేబ్రోలు.

శ్రీ జాగర సీతారామస్వామిగారిపుత్రులు శ్రీ సీతారామస్వామిగారు [పిఠాపురము.

శ్రీ చెలికాని అప్పారావుగారు, గోరస.

శ్రీ చెలికాని వేంకట పార్థసారథిరావుగారు, భావవరము.

శ్రీ మోతే గంగరాజు జమీందారుగారు, ఏలూరు.

శ్రీ మెర్ల వీరన్నగారు, ప్రొప్రైటర్, వేళంగి.

శ్రీ మెర్ల రామన్నగారు, ,, వేళంగి.

శ్రీ మెర్ల సత్యనారాయణగారు ,, వేళంగి.

శ్రీ మెర్ల వెంకట సుబ్బారావుగారు ,, వేళంగి.

శ్రీ గుడివాడ సుబ్బారావుగారు, ప్రొప్రైటర్, పెద్దాపురము.

శ్రీ మహీపన సోమరాజుగారు, ,, పెద్దాపురము.

శ్రీ పెసల సుబ్బారాయడుగారు, మునిసిపల్ కౌన్సిలర్, పెద్దాపురము.

శ్రీ పత్సమట్ల సుబ్బరాజుగారు, గ్రామమునసబు, కొత్తలంక.

శ్రీ ...గుళ్ల వేంకట సూర్యప్రకాశరావుగారు, ల్యాండ్ లార్డ్సు, పనసపాడు.

శ్రీ సాగి అప్పలనరసింహరాజుగారు, ప్రొప్రైటర్, తంగేడు.

శ్రీ కుంటముక్కుల వేంకటనరసింహముగారు, ల్యాండ్ లార్డ్సు, దొంతమూరు.

శ్రీ

వర్ణనరత్నాకరము

3-4 భాగములు.

శ్రీమదభినవాంధ్రభోజ పీఠికాపురమహారాజ

సూర్యరాట్ప్రభుపోషితుఁడగు

దాసరి లక్ష్మణస్వామిచే

సమకూర్పఁబడి

పండితులచేఁ బరిష్కరింపఁబడినది.



మొదటికూర్పు 1000.

పిఠాపురము.

శ్రీ విద్వజ్జన మనోరంజనీ ముద్రాక్షరశాల.

1930.

[వెల రు 3-8-0 లు.

అంకితము.

శ్రీమదభినవభోజుండు • మామకప్ర
భుండు పీఠపురీంద్రుండు • పుణ్యతముఁడు
నయిన వేంకటసూర్యరా • యాధిపతికి
నంకిత మొనర్తు నీకృతి • నధికభక్తి.

నే దీనపోషకు • నిఁ దలంచి శతకంబు
చెలఁగి తొల్ దొల్త ర • చించినాఁడఁ
దాల్మి బుధులు మెచ్చఁ • దనరు విజయవిలా
సమ్ము నాటకముగాఁ • జల్పినాఁడ
సర్వవర్ణనములు • సమకూర్చి వర్ణన
రత్నాకరము నాఁగ • వ్రాసినాఁడ
రిపుహంతృ భర్తృహ • రిప్రబోధంబు నం
చితరూపకమ్ముగాఁ • జేసినాఁడ
లలితభక్తి కీర్త • నల నొప్పు కృతులు సూ
క్ష్మగతిఁ గూర్చినాఁడ • స్వామియగు ప్ర
ణుత పీఠాపురీశు • నతిభక్తిఁ గొల్చువాఁ
డను, సుకవిహితుఁడ, సు • జనసఖుండ.

వర్ణనరత్నాకరము



దాసరి లక్ష్మణస్వా...

పిఠాపురము, (తూర్పుగోదావరిజిల్లా.)

1927.

...యును
విపులముగ
కవితాప్రియులు,
...తెలుగు
దిలకించినారు.
... ఖులకించి
...పించినారు.

ఓమ్ !

అభినందనము.



ఒక నవీనగ్రంథమును దొలుదొలుత ముద్రింపించి ప్రకటింపఁ దలఁచినప్పుడు తన్ముఖమున నెవ్వరిచేనైన నొక కొన్ని విషయములు "పీఠిక" యనియో, "ఉపోద్ఘాత" మనియో, "తొలిపలు"కనియో పేరు పెట్టించి వ్రాయించుచుండుట కొంతకాలమునుండి యొక సాంప్రదాయముగా వచ్చుచుండుటచేఁ దత్సాంప్రదాయముననుసరించి, యీ వర్ణనరత్నాకరమును సంకలనమొనర్చిన దాసరి లక్ష్మణకవి తనకు నాయెడఁ గల భక్తిగౌరవములచే నన్నీగ్రంథమునకుఁ బీఠిక వ్రాయఁ గోరెను. పీఠికాదుల పరమప్రయోజనము గ్రంథమునందలి విషయ సంగ్రహమును, గ్రంథప్రాశస్త్యమును, పాఠకమహాశయులకుఁ బరిచయముచేసి నివేదించుటయే కాదా?

ఈ వర్ణనరత్నాకరము ప్రథమ ద్వితీయభాగములు 1928 వ సంవత్సరమున ముద్రింపఁబడి యొకసంపుటముగాఁ బ్రకటితములై యున్నవి. ఆసంపుటమునందు మొదట నొక పర్యాప్తమైనపీఠికయును బలువురు గొప్పవిద్వాంసులిచ్చిన యభిప్రాయములును విపులముగఁ బ్రకటింపఁబడియే యున్నవి. పండితులు, కవులు, కవితాప్రియులు, భాషాభిమానులు, భాషాపోషకులు మొదలగు పెక్కురు తెలుఁగునాఁటివా రాసంపుటమును మిక్కిలి యాదరముతోఁ దిలకించినారు. దానియందలి వర్ణనములను జదివి ఘూనందాతిశయమునఁ బులకించినారు. దానియందలి గుణాగుణముల నెంతయు నన్వేషించినారు.

దాని గుణవిశేషమును బరమోపయోగమును బహుముఖముల నుద్ఘోషించినారు. దానిని దా మెల్లరు నాదరించితి మన్నారు; అట్టి యత్యావశ్యకగ్రంథము తమకు లభించుటచేఁ దరించితి మన్నారు! ఇంక నేనిప్పుడు క్రొత్తగాఁ జెప్పవలసిన దేమియున్నది? ఆంధ్రదేశ వివిధభాగస్థులు నపరిచితులు నభిజ్ఞులు నగు మహామతు లెందఱో నిష్పక్షపాతబుద్ధితో నీగ్రంథమునుగుఱించి వెల్లడించిన యభిప్రాయ విశేషములకంటెను ఈగ్రంథము గ్రంథాలయములయందుంచఁదగినదని చెన్నపురాంధ్రపఠనీయగ్రంథనిర్ణాయకసభవా రనుమతించి యాదరించుటకంటెను, నన్ను గురువుగా భావించుకొనుచు నాతో విశేష పరిచయము గలిగియున్న యేతద్గ్రంథకర్త సమకూర్చిన యీగ్రంథ మునుగుఱించి నేను వ్రాయు పీఠికాదు లధికప్రయోజనకరములు కావుగదా?

పైని పేర్కొనఁబడిన వర్ణనరత్నాకరము తృతీయచతుర్థ భాగములే యీసంపుటము. ఇదియును బ్రథమసంపుటమువలెనే సర్వజనామోదమును బడయుటయు నేతద్గ్రంథకర్త భగవదనుగ్రహమునఁ జిరాయురారోగ్యాదులు గలిగియుండి మఱియు నిట్టియుద్గ్రంథములు రచించుచుండుటయు మదీయాభీప్సితములు.

కవితావిలాసము
పిఠాపురము
19—5—1930.

ఓలేటి వేంకటరామశాస్త్రి.
(రామకృష్ణకవులు)

విన్నపము.

ఇతఃపూర్వము నేను "వర్ణనరత్నాకరము" (1, 2 భాగములు కలది) ముద్రింపించి, ఆంధ్రమహాశయులసమ్ముఖమున సమర్పించి కృతార్థతను జెందియుంటిని. మఱియు నిప్పుడీ 3, 4 భాగములుగల గ్రంథమునందు బ్రకీర్ణకాంతర్గతంబుగఁ గొందఱ ప్రోత్సాహమున చమత్కారచాటుపద్యములను, సమస్యాపూరణంబులను, ప్రహ్లాద చరిత్ర, వామనచరిత్ర, గజేంద్రమోక్షము మున్నగుముఖ్యకథలనుండి కొన్ని పద్యరాజములను, రాజనీతి, లోకనీతి, వ్యవహారపద్ధతి, ఆచార పద్ధతి, కవితాప్రశంస మొదలగు రసవత్తరవిషయముల నన్నిఁటిని సంధానించి, ఆంధ్రలోకమున కర్పింపఁ గలిగినందుల కెంతయు సంత సించుచున్నాను. ఇందును నాయుపరిశీలనమున నెవ్వియేని సేకరింపఁ దగినవి మిగిలియుండవని నేఁ జెప్పఁజాలను.

మఱియు నస్మత్పోషకులగు శ్రీశ్రీశ్రీ పీఠికాపురమహారాజా వారి పరిపూర్ణానుగ్రహమువలననే, నేనీగ్రంథమును సొంతముగా వెలువరింపఁగలిగితినని చెప్పుట సత్యేతరము కాఁజాలదు.

ఈగ్రంథసర్వస్వమున, నా కాదిని నాదేశ మొనరించి యభి నందనముఁ బ్రసాదించిన నస్మద్గురువరేణ్యులును, శ్రీపీఠికాపురసంస్థాన విద్వత్కవులును, శతావధానులును అగు శ్రీ ఓలేటి వేంకటరామ శాస్త్రిగారికిని, గ్రంథపరిశోధనమునఁ గడుంగడు సహాయపడి యా మోదముం గూర్చిన బ్రహ్మశ్రీ పన్నాల మల్లికార్జునశాస్త్రిగారికిని, అమూల్యమగు తమ కాలమును కొంత వినియోగపఱచి, ముద్రణాది

స్ఖాలిత్యములు లేకుండఁ బరిశీలించి వలయుచోట్ల సముచితరీతిసవరించి నాయీగ్రంథాభరణమునకు వన్నె వెట్టిన విమర్శకాగ్రేసరు లును, శ్రీ విద్వజ్జన మనోరంజనీ ముద్రాక్షరశాలాధికారులును అగు శ్రీ నడకుదుటి వీరరాజుపంతులుగారికిని, ప్రథమ ద్వితీయ భాగములకుఁ బీఠిక వ్రాసి ప్రోత్సాహ మొసఁగిన సహృదయులును, శ్రీసూర్యరాయాంధ్రనిఘంటుకార్యస్థాన ప్రధానపండితులును (మేనేజరు) అగు శ్రీ శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రిగారికిని, పత్రికాముఖమునఁ దగుసాహాయ్యమొనరించి నాయుద్యమమున కెంతయుఁ దోడ్పడిన ఆంధ్రపత్రికాధిపతులు శ్రీ దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు, సమదర్శనీపత్రికాధిపతులు పింజల సుబ్రహ్మణ్యశెట్టిగారు, ఆంధ్రప్రచారిణీగ్రంథనిలయాధికారులు వేంకటపార్వతీశ్వరకవులు మున్నగు ప్రముఖులకును, భాషాసేవకుఁడనగు నాయందలి వాత్సల్యమున ధనాభిప్రాయాదు లొసంగి నా కత్యంతోత్సాహ మొసఁగూర్చిన మహామహులందఱకును వినయపూర్వకవినతు లొనరించుచు నా యల్పజ్ఞతవలనఁ గలిగిన తప్పుల మన్నించి యొప్పుల గ్రహింప విబుధుల వేఁడుకొనుచున్నాఁడను.

పీఠికాపురము.
తా 28—5—30

ఇట్లు
దాసరి లక్ష్మణస్వామి.

సుభాషితగ్రంథప్రశంస.

ఆంధ్రగీర్వాణములలోఁ బరస్సహస్రాబ్దములనుండి సంధాన (సంకలిత) గ్రంథములు గలవు. ప్రాచీనకాలమునుండి యిట్టిగ్రంథములు సంధానింపఁబడుట వానిప్రాముఖ్యమునకు, వానియెడఁగల రసికాభిలాషమునకు నుజ్జ్వలోదాహరణము. ఇట్టి సుభాషితరత్నభాండారములు రెండువిధములు. 1 "భర్తృహరిసుభాషిత త్రిశతి" మున్నగు గ్రంథములవలె నొకకవియే వివిధవిషయములపైఁ జెప్పిన సుభాషితసుధాత్మకములగు మధుకోశములు. 2 "సుభాషితహారావళి" మొదలగువానివలె వివిధవిషయములపై బహుకవీశ్వరులు చెప్పిన సూక్తులు గలగ్రంథములు. లక్ష్మణస్వామిగారి "వర్ణనరత్నాకర" మీవిధము.

సంధానగ్రంథము నాంగ్లమున 'ఏన్థాలజీ' (Anthology) అని యందురు. ఈపదము పుష్పాపచయమను నర్థము నొసఁగు నొక "గ్రీక్" భాషాధాతువునుండి పుట్టినది. ఇట్టి మహాగ్రంథసంధాన మతిమాత్రకాలవ్యయప్రయాససాధ్యమనియుఁ దత్ఫల మస్తోకమనియుఁ బండితేతరులకు దురవగాహముగా నుండును. 'గ్రీక్', 'లాటిన్' 'ఇంగ్లీషు' మొదలగు నైరోపీయభాషలలో ననేకసుభాషితగ్రంథములు గలవు. "గ్రీక్" భాషలోని సుభాషితగ్రంథ మొకటి క్రీ. పూ. ప్రథమశతాబ్దిలోఁ గూర్పఁబడినది.

సముపలబ్ధగీర్వాణసుభాషితరత్నకోశములలోఁ 'కవీన్ద్రవచనసముచ్చయము' ప్రాచీనతమము. దీనిసంధానకాలము క్రీ. శ. 1200 కుఁ బరముకాఁజాలదని దానిం బ్రచురించిన 'తామస్' పండితుఁడు వ్రాసియున్నాఁడు. ఈగ్రంథపీఠికలోఁ బ్రాచీనకవిపుంగవసంకలితములగు నిరువదిమూఁడు సుభాషితగ్రంథములు పేర్కొనఁబడినవి. వటుదాససూనుఁడగు శ్రీధరదాసుఁడు క్రీ. శ. 12 వశతాబ్దిలో "సదుక్తికర్ణామృతము" ను సంకలనము చేసెను. ఇందు కొంతభాగము కలకత్తాలోఁ బ్రకటింపఁ బడెను. మహామహోపాధ్యాయ పండిత రామావతారశర్మపాండేయ (M A.) మహాశయు లీగ్రంథముం బూర్తిగాఁ బ్రచురింపఁ బోవుచు, గీర్వాణవిద్వల్లోకదౌర్భాగ్యముచేఁ

గీర్వాణమూర్తిని ధరించిరి. ఇందు 446 కవుల సూక్తులు గలవు.

శార్ఙ్గధరుని 'శార్ఙ్గధరపద్ధతి' (క్రీ.శ. 14 వశ.) యందు 264 కవులసుభాషితములు గలవు. వల్లభదేవుని 'సుభాషితావళి' (క్రీ. శ. 15 వశ.)లో 350 కవితల్లజులకావ్యభూషణములనుండి శ్లోకరత్నములు సంగ్రహింపఁబడినవి. ఇంకను ముద్రితసంస్కృతసుభాషితగ్రంథములలోఁ బ్రధానములు, హారిహారసుభాషితము, సుభాషితరత్నసందోహము, సుభాషితరత్నాకరము, సుభాషితరత్నభాండాగారము; అముద్రితములు బరశ్శతము లనవచ్చును.

మహారాష్ట్రప్రాకృతములోఁ బ్రథమసంధానగ్రంథమగు 'హాల' సంకలిత "గాథాసప్తశతి" క్రీ శ. ప్రథమశతాబ్దిలో సంకలనముచేయఁబడెను.[Vide 'Modern Review' Oct. 1919 Page 407] రెండవది జైనజయవల్లభసంకలితమగు "వజ్జాలగ్గము" బౌద్ధగ్రంథమగు "సుత్తనిపాతము" పాళీభాషలోని సుప్రాచీనసంధానగ్రంథములలో నొకటి.

ద్రావిడభాషలో "పురనునూరు" అనుసుభాషితగ్రంథము రమారమి 18 శతాబ్దములక్రిందటఁ గూర్పఁబడినట్లు తెలియుచున్నది. [Vide 'Triveni' Vol. I. No. 2 for March & April 1928; Page 128; footnote.]

ఆంధ్రమున క్రీ. శ. 15 వశతాబ్దిలో మడికిసింగన "సకలనీతిసమ్మతము"ను సుభాషితగ్రంథముం గూర్చెను.

పూర్వోక్తగ్రంథములకంటె 'వర్ణనరత్నాకరము' లో ననేక విశేషములు గలవు. ఉద్ధృతపద్యముల శాకరములు (Location)—ఆశ్వాసపద్యసంఖ్యలు—గలవు. కవికాలక్రమానుసారసంకలనమాను షంగికకవితావిమర్శకులకుఁ గవితాపరిణామవిచారకులకుఁ గరం బుపకారకము. అనన్యసామాన్యమగు లక్ష్మణకవి భగీరథప్రయత్న మత్యంతాభినంద్యము.

ఈయుణ్ణి వేంకట వీర రాఘవాచార్యులు,
(ఆంధ్రగీర్వాణసాహిత్యపరిషదధ్యక్షులు, విజయనగరము.)

శ్రీ

వర్ణనరత్నాకరము

పండితాభిప్రాయములు.



M. R. Ry.

C. Ramalinga Reddy Garu,

Vice Chancellor, Andhra Uuniversity,

BEZWADA.

My Dear Sir,

Many thanks for the copy of your valuable book "Varnana Ratnakara" which you were good enough to present to me. It is an admirable compilation which will give people a fairly good idea of the range and beauty of Telugu poetry.

మ. రా. రా. శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారు,

వైస్ ఛాన్సెలర్, ఆంధ్రవిశ్వవిద్యాలయము

బెజవాడ.

అయ్యా !

మీరు దయచేసి నాకుఁ బంపిన 'వర్ణనరత్నాకరము'ను మీ యమూల్యగ్రంథ మందినది;

పెక్కువందనములు.

ఆంధ్రకవిత్వముయొక్క విస్తీర్ణతయెట్టిదో సౌందర్యమెట్టిదో చాలవఱకు లోకమునకుఁ దెలియఁజేయఁగలుగునదియు మెచ్చుకొనఁదగినదియు నగు కూర్పు మీ గ్రంథము.



ఆంధ్రపత్రికాధిపతులు మ. రా. శ్రీ దేశోద్ధారక
కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు, చెన్నపట్టణము

మహారాజశ్రీ దాసరి లక్ష్మణకవిగారు గ్రంథావలోకనమునను సుపరిచితులు. వారు రచియించిన నాటకాదిగ్రంథములు వారి సామర్థ్యమును తెలుపుచున్నవి. వారు చిరకాలమునుండియు చాల పరిశ్రమచేసి ఆంధ్రగ్రంథములను చదివి పరిశీలించి "వర్ణనరత్నాకరము" అను గ్రంథమును సిద్ధముచేసిరి. ఆగ్రంథమునందు మహాకవులు రచియించిన కావ్యాదిగ్రంథములనుండి కాలానుక్రమముగ వివిధ వర్ణనలను పరిశోధించి ప్రత్యేకశీర్షికలక్రిందను చేర్చిరి. ఈగ్రంథావలోకనమువలన నాంధ్రవాఙ్మయమంతయును మనోగోచరమగుసహజానందము గలుగగలదు. వీరేరితీసిన పద్యములన్నియును రత్నములవలె ప్రకాశించుచు మనోహరముగ నున్నవి. ఈగ్రంథము బహుగ్రంథముల సంపుటిగ నున్నది. గ్రంథమును కలిగియున్నవారందఱును మహాకవుల సాంగత్యలాభమును బొందగలరు.

మహామహోపాధ్యాయ బ్రహ్మశ్రీ వేదము వేంకటరాయశాస్త్రులుగారు
చెన్నపట్టణము.

సరస్వతిలోకమున ఎన్నివిధముల విలసించునో కని ఎప్పటికప్పటి శాస్త్రవ్యాసంగము లనుభవింపవలయునేగాని అన్నివిధములును ఊహకు ఎవరికిని ముందుగా అందవు. అట్టివిశేషములలో శ్రీ దాసరిలక్ష్మణస్వామిగారి మహోద్యమ మొక్కటి. వీరికిమున్ను సిరివలెనే బహుగ్రంథగతవిషయములను ఏకత్ర సంకలించి లోకులకొసంగినవారు సర్వవిషయములను సంపూర్ణముగా పరామర్శించినవారు గారు. వీరు అట్లు ఏకదేశమాత్రప్రదర్శనముచే తనియక ఈభాషయందు వర్ణనలు ఎన్ని

విధముల నెలకొనియున్నవో అన్నిటికిని సమగ్రముగా సకలగ్రంథముల నుండియు వాఙ్మయమును ఉద్ధరించి ఒక్కధర్మహట్టమున నిలిపినారు. ముద్రితాముద్రితములగు పరశ్శతగ్రంథములనుండియు వర్ణనలనుకూర్చినారు. ఇన్నిగ్రంథముల యుపలబ్ధికి వీనియందు తాటియాకువ్రాతలలోఁ గూడ నున్నవానినిసయితము ఇంతబాల్యములోనే చదివి రసమెఱిఁగి సమకూర్చుట నాకు ఆశ్చర్యకరముగా నున్నది. ఈయుద్యమముయొక్క ప్రయోజనము కష్టమెఱుఁగనివారికి తెలియదు. ఇట్టిగ్రంథమొకటి నాకు చిరకాలమునకు మున్ను దొరకియుండిన మదీయనైషధవ్యాఖ్యకు ఆముక్తమాల్యదావ్యాఖ్యకును మిక్కిలి సాయమయి యుండెను. దీని యందు కవులకాలక్రమమునుగూడ పాటించినారు. అది కరము పేక్షణీయము. ఇది గ్రంథకోశములందును పండితులకేమి విద్యార్థులకేమి కవులకేమి ఎల్లవారికిని భాషాదేవతయొక్క పండిన పెరటికల్పకముగా నుండునని చెప్పనక్కఱ లేదు.

ఆంధ్రసాహిత్యపరిషత్కార్యనిర్వాహకులును

శ్రీసూర్యరాయాంధ్రనిఘంటుసంపాదకులును రిటైర్డుడిప్యూటి కలెక్టరుగారును నగు మహారాజశ్రీ జయంతి రామయ్యపంతులుగారు,

ముక్తేశ్వరము.

దాసరి లక్ష్మణస్వామిసంకలితమగు "వర్ణనరత్నాకర" మను గ్రంథ మచ్చుటచ్చుటఁ జూచినాఁడను. ఇందనేకములు రసవంతములగు పద్యములు గలవు. దీనివలన నాంధ్రకవిత్వము కాలక్రమమున నెట్లు మాఱినదో తెలిసికొనుట కవకాశము కలుగునని నాయభిప్రాయము. ఉద్యమము మంచిది.

మ. రా. శ్రీ చిలుకూరి నారాయణరావు, ఎమ్. ఏ. ఎల్. టి.
అనంతపుర దత్తమండలకళాశాలయందు సంస్కృతాంధ్ర
కర్ణాటక భాషాధ్యాపకులు.

మహారాజశ్రీ దాసరి లక్ష్మణస్వామిగారు రచించిన "పద్యన రత్నాకరము" అనేపుస్తకమును చూచినాను. అందులో ఒక్కొక విషయమునుగురించిన పద్యములనన్నిటిని ఆయాకవులగ్రంథములనుండి సంగ్రహించి ఒకచోటికి చేర్చి ఉంచినారు. ఇట్టిగ్రంథములు ఇంగ్లీషులో ఉన్నవి. తెనుగులోకూడా కొన్ని ఉన్నవికాని, అవి అంత విపులములుగా లేకపోవడముచేత ఉపకారకములు కావు. శ్రీ లక్ష్మణస్వామిగారు ఈ గ్రంథమునకనేక సంవత్సరములనుండి ఎంతో శ్రమపడి కూర్చి, ఆంధ్రులకు గొప్ప ఉపకారము చేసినారు. ఈపనిలోని కష్టము సామాన్యజనులకు బోధపడదు. ఇట్టి ఉద్గ్రంథములింకా ఎన్నో తెనుగులో బయలుదేరవలసిఉన్నవి. ఇట్టి గొప్పపనులకు పూనుకొనేవారికి శ్రీ లక్ష్మణస్వామిగారు మార్గదర్శకులయినారు. వారుపడిన శ్రమకు ఆంధ్రులు కృతజ్ఞులుకాగలరని నాఅభిప్రాయము. వారింకా ఇంకను కృషిచేసి ఆంధ్రసారస్వతమునకు వన్నె తెత్తురుగాక అని కోరుచున్నాను.

మ. రా. శ్రీ ఆంధ్రవాల్మీకి వావిలికొలను సుబ్బారావుపంతులుగారు,
చెన్నపురి.

మదీయగ్రంథప్రకటనమున నాకిహపరలోకముల శాశ్వతస్థానము గలిగించి యభినవభోజుఁడని విఖ్యాతిగడించిన శ్రీ పిఠాపురమహారాజులవారి కాశ్రితుండను, నాకుఁ బరమమిత్రుండైన క్రొత్తపల్లి పద్మనాభశాస్త్రులవారిచే సాహిత్యాన్నప్రాశము గొన్నవాఁడును నైన దాసరి లక్ష్మణస్వామిచే సంగ్రథితంబైన పద్యరత్నాకరమునుఁ[illegible]

గ్రోత్రయుంకువలు సంపాదింప సాహిత్యమాకాలముఖంబున దేవ్రులౌదు వారికిని సాహిత్యరసాస్వాదనతత్పరులకు నుపకారంబగుట యీప్రయత్న మత్యంతశ్లాఘ్యము.

ఉదాహృతపద్యముల కాకరములుఁ బ్రాయుట యత్యంతావశ్యకము. ఈగ్రంథము కేవలాత్యంతప్రయోజనకృతమనుటనిస్సంశయము. దీనికై దీర్ఘకాలము శ్రమించి యముద్రితగ్రంథములను సేకరించి పఠించి పద్యరత్నముల నేర్చిన వీరియోర్పు, నోపిక, సాహిత్యపటిమయు శ్లాఘ్యము. ఇది బాలకవులకేగాక ప్రౌఢకవులకును భావమార్గ ప్రదర్శనంబునను సూచనలయందును మిక్కిలి తోడుపడఁగలదు. వినోదపఠనమునకును దగియున్నది గావున నిది సమస్తజనులకు నాదరణీయమగును.

బ్రహ్మశ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారు, శతావధానులు
(తిరుపతివేంకటకవులు) కడియము.

శ్రీయుత దాసరి లక్ష్మణస్వామిగారు తాము ప్రయత్నపూర్వకముగ బహుగ్రంథములనుండి సంగ్రహించి, రచించి, ముద్రింపించుచున్న వర్ణనరత్నాకరగ్రంథము నాకుఁజూపిరి. స్థాలీపులాకన్యాయమునఁ జదివిచూచితిని. ఈపుస్తకము తెలుఁగుబాసలోఁ బాండిత్యము సంపాదించుకోఁగోరు భాషావిద్యార్థులకుఁ, గవులకు, విమర్శకులకు నత్యంతోపకారకంబని ఇదివఱకు నభిప్రాయములొసఁగిన పండితులయభిప్రాయములయందలి సంగతులతో నేనుగూడ నేకీభవించుచున్నాను.

మహోపన్యాసకులును, విమర్శకులు నగు
బ్రహ్మశ్రీ చిలుకూరి బ్రహ్మయ్యశాస్త్రిగారు, కాకినాడ.
శ్రీయుత దాసరిలక్ష్మణస్వామిగారు విరచించిన “వర్ణనరత్నా

కర ” మను గ్రంథరాజము నక్కడక్కడ విసియున్నాను. ఇది యథార్థ సారస్వతమున కమూల్యాలంకారముగ నుండుననుటకు నేవిధమగు సందియము లేదు. ఇయ్యది కవులకు, విమర్శకులకు, చరిత్రప్రియులకు, భాషాభిమానులకు మిగుల సాహాయ్యకారిగా నుండుటయేగాక పామర జనులకుం గూడ నానందదాయకమ్మును, వివేకప్రదమ్మును నైయల రారుచుండును. ఈ సముద్గ్రంథమును విరచించుటకై గ్రంథకర్తగారు తీసికొనినశ్రమ కడుంగడు శ్లాఘనీయము. సారస్వతవిషయములగు సర్వవిశేషములునుగల యిట్టి యుద్గ్రంథములిదివఱ కాంధ్రమున లేవు. నేఁటికా కొఱఁత తీరినదని చెప్పుట కెంతయు సంతసముగనున్నది.

కవిసార్వభౌమ బ్రహ్మశ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారు
రాజమండ్రి.

వర్ణనరత్నాకరము. ఇది శ్రీ దాసరిలక్ష్మణస్వామిసంకలితము. ఇందు నన్నయమొదలుకొని వీరేశలింగకవిపర్యంతమునగుకవులు రచియించిన 300 గ్రంథములనుండి సుమారు 1500 వర్ణనాంశములు చేర్పంబడినవి. అందుఁ జివర బంధగర్భచిత్రాదికవిత్వములోనగు కొన్ని కవితాచమత్కారములును జేర్పఁబడినవి. 'ఈగ్రంథ మొక్కఁడు చేనిడికొన్నఁ గవులగ్రంథములన్నియుం జదివిన ఫలంబు గల్గక మానదు. కవులకును గవితాప్రియులకు నిది కల్పవృక్షము. ఇంతకుమున్నిట్టికార్యమునకుం గడంగినవారు కొందఱు గలిగిరిగాని వారువీరివలెం గృతకృత్యులు కాఁజాలకపోయిరి. ఈకృషికి 15 సంవత్సరములు పట్టెనట్లు తెలియుచున్నది. అంతపని యీసంకలనమందున్నదని గ్రంథమే చెప్పుచున్నది. సమగ్రవర్ణనాంశములతో నలరారు నీగ్రంథము సర్వజనాదరణీయంబగునని నాయభిప్రాయము.

చాటుపద్యమణిమంజరీత్యాదిగ్రంథప్రకాశకులు ఉభయభాషాకవులు
నగు మ. రా. శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు, చెన్నపురి.

అయ్యా సంస్కృతమునఁ బద్యరత్నభాండాగారమువలె తెలుఁగున
వీరు సంధానించుచున్న వర్ణనరత్నాకరము ప్రచారముఁగాంచఁగలదు.
కవులకు, విమర్శకులకు, విద్యార్థులకు నిది కరము సాహాయ్యకరము.
కవికాలము, కావ్యాశ్వాసపద్య చేర్పుట యత్యావశ్యకమే. ఇది
యెంతో పరిశ్రమచేసినఁగాని కానిపని. అసామాన్యమయిన వీరి
పరిశ్రమ నభినందించుచున్నాఁడను.

ప్రబంధమణిభూషణాద్యనేకసద్గ్రంథసంపాదకులు
విస్మృతకవిగ్రంథప్రకాశకులు విమర్శకాగ్రేసరులునగు
మ. రా. శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారు, M.A. చెన్నపట్టణము.

శ్రీమద్దాసరి లక్ష్మణస్వామిగారిచే రచింపఁబడిన వర్ణనరత్నా
కరము నచ్చటచ్చటఁ జూచినాఁడను. ఇందుదాహరింపఁబడిన పద్యము
లకు మూలగ్రంథముల నామములను విషయసూచికను దిలకింపఁగా
వీరు బహుకాలము బహుగ్రంథములఁ జాలఁబూనికతోఁ బరీక్షించి
మంచిమంచి ప్రకరణములలోని యుత్కృష్టపద్యములనే యేర్చియున్నా
రని తెలియుచున్నది. నేటికాలపుస్థితిననుసరించి బహుగ్రంథములు
సాంతముగఁ జదివి నానాకవుల నానావిషయముల మనోభావముల
వ్యక్తు లెఱుంగఁజాలనివారికి నిక్కముగా నిట్టిగ్రంథములు నిధిప్రాయ
ములు. ఇందు దేశకాలస్థితులననుసరించి కవికాలనిర్ణయములును
బద్యములు గ్రహింపఁబడిన ప్రకరణములును జూపఁబడియె. భాష
యందు గ్రంథకర్తగారికిఁగల యాదరణమును నేతద్భాషాసేవయుఁ
దప్పక యెల్లరు మెచ్చుకొనుదురని నమ్ముచున్నాను.

విజ్ఞానచంద్రికాగ్రంథమండలి పత్రికాధిపతులు

మ. రా. శ్రీ కొమఱ్ఱాజు వేంకటలక్ష్మణరావుగారు, చెన్నపట్టణము.

శ్రీయుత వాసరి లక్ష్మణకవిగా రాంధ్రులయుపయోగార్థము ఆంధ్రవాఙ్మయమునంతను పరిశోధించి కూర్చుచున్న "వర్ణనరత్నాకరము" అనుగ్రంథమును చూచి చాల సంతసించితిని. ఇట్టిపనికి పూనుటకు నెంతయు సహృదయతయుఁ బాండిత్యమును ఓపికయుఁ గావలయును. ఇయ్యది కవిత్వము చెప్పఁదలఁచినవారికిఁ గల్పవృక్షమువంటి దనుటకు సందేహము లేదు. వాఙ్మయచరిత్రయు, ఆంధ్రకవిత్వాభివృద్ధి యెట్లయినదియుఁ దెలిసికొనఁగోరువారికిని ఈగ్రంథము ఎక్కువగా నుపయోగించుననుటకు సందేహము లేదు.

రావుసాహెబ్ గిడుగు వేంకటరామమూర్తి పంతులుగారు,
బి. ఏ. పర్లాకిమిడి.

మీరు ప్రకటించు "వర్ణనరత్నాకరము" చూచినాను. ఇది సుభాషితరత్నభాండాగారము వలెనే అనేకవిధములుగ ఆంధ్రులకు ఉపయోగం కాగలదని నానమ్మకం. ఇందులో అముద్రితగ్రంథములనుండికూడా పద్యములెత్తి ప్రకటించినారు. తాళపత్రగ్రంథములు సులభముగాదొరకనివారికి ఈపద్యములు చదవగానే ఆగ్రంథముల గురించి కొంతవరకు తెలుసుకొనుటకు అవకాశము కలుగుతుంది. ఆంధ్రసారస్వతములో ఉన్న వర్ణనరత్నము లన్నిటిని సంగ్రహించి ఆంధ్రులకు మీరందజేసిరి. ఈపని ఎంతకష్టమైనదో అనేకగ్రంథములు పరిశీలిస్తూఉన్నవారికి బోధపడుతుంది. మీపరిశ్రమలవల్ల ఆంధ్రుల కెంతో మేలుకలుగవచ్చునని నానమ్మకం.

ఆంధ్రభారతీతీర్థప్రధానులు మ. రా. శ్రీ బుఱ్ఱా శేషగిరి
రావుగారు, ఎం. ఏ. విజయనగరము.

మహారాజశ్రీ దాసరి లక్ష్మణస్వామిగారు సమార్చిన "వర్ణన రత్నాకరము" అనే తెలుగుగ్రంథములో కొన్ని భాగములు నాకు వినిపించి నాయభిప్రాయము కోరినారు. ఆంధ్రకావ్యసుధోదధినుండి ఏరినజాతిరత్నము లీవర్ణనలు. ఇవి పలువిధములై ఆంధ్రకవితాచరిత్ర పరిణామమును సూచించును. ఈవర్ణనలు గల యసలుకావ్యములు శృంగారప్రధానములగు ప్రబంధములు. ఈప్రబంధములు పాడినపాటనె పాడుచుండుటచేత నేమో మనుచరిత్ర వసుచరిత్ర కళాపూర్ణోదయ ములవంటివిమాత్రము ప్రచారములోనుంచి మిగిలినవాటిని ప్రాముఖ్య నిడవలయునని కొందఱుమహనీయు లందురుగాని ఆంధ్రదేశమందలి దేవాలయకట్టడములవలె ఈకావ్యములుకూడ ఏకపక్కీగా నున్నప్పటి కిని సమాదరణీయములును, హృదయాకర్షకములును అగు చిత్రకల్ప నలతో భాషాశిల్పనైపుణ్యమునందు ప్రత్యేకతను చూపుచున్నవి. ఈసంగతి ఈకూర్పులో విశదము కాగలదు. పలువురుపండితు లిది వఱకే చెప్పియున్న ట్లీగ్రంథము కవులకు, విద్యార్థులకు, విమర్శకులకు సాహిత్యపరులకును అత్యంతోపయోగకరము కాగలదు. ఈసంఘటన ప్రయత్నము చాల ప్రశంసనీయము.

జాతీయ సుప్రసిద్ధాంధ్రకవులు
మ. రా. శ్రీ. వేంకటపార్వతీశ్వరకవులు, కాకినాడ.

మనోజ్ఞచిత్రంబులనెల్ల నొక్కయద్దమునఁ బ్రతిబింబింపఁజేసి నట్లు మధురరసంబులనెల్ల నొక్కరసాయనంబున సమ్మేళనంబుగావించు నట్లు బహుముఖంబులఁ బ్రవహించుచున్న యాంధ్రకవితాసరస్వతుల

కేకముఖంబుగావించిన యీ "వర్ణనరత్నాకరము" మహాత్ములగు నాంధ్రమహాకవులనందఱ నొక్కచోఁ బ్రదర్శించు దివ్యజ్ఞానదీపమునవలె నియ్యాంధ్రలోకమున వెలయఁజాలియున్నదని చెప్పుట యతిశయోక్తి కాదని భావించుచున్నాము.

అతిప్రయత్నమున నిట్టిసంఘటనముంగావించిన శ్రీ దాసరి లక్ష్మణస్వామిగారాంధ్రులకృతజ్ఞత కెంతయుఁ బాత్రులైయున్నారు. చిన్నతనమునుండియు నిట్టి భాషావిషయికసత్కార్యములయందే పాటు పడుచున్న వీరికిఁ బరమేశ్వరుఁ డాయురారోగ్యభాగ్యముల నొసఁగుఁగాక.

అనేక నాటకాదిగ్రంథకర్తలు సుప్రసిద్ధవక్తలు నగు

మ. రా. శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు, రాజమహేంద్రి.

పీఠికాపురవాసులగు శ్రీ దాసరి లక్ష్మణస్వామిగారిచేత సమకూర్పఁబడిన "వర్ణనరత్నాకర" మను గ్రంథమునఁ గొన్నిపద్యములు విని దాని యేర్పాటునంతయు గ్రంథకర్తగారివలన నాకర్ణించి మిక్కిలి సంతసించితిని. అనేక నూతనాలంకారములతో విరాజిల్లుచున్న యీయాంధ్రసారస్వతమున కిట్టిమహాగ్రంథము లేకపోవుట గొప్పలోపము. అనేక ముద్రితాముద్రితగ్రంథములను పరిశోధించి చిరకాలము శ్రమపడి యాంధ్రవాఙ్మయమునంగల యీలోపముఁ దీర్చినందుకు లక్ష్మణస్వామిగారి కాంధ్రులు కృతజ్ఞులయి యుండవలెను. ఈమహాగ్రంథ మెవ్వాని యొద్దనుండునో యాతఁడు సకలాంధ్రకవులమధ్యమున గూర్చుండి వారితో ముచ్చటించినట్లే యానందపారావారమున దేలుచుండును. సకలపుష్పలతాభిరతమైనయుద్యానవనమట్లు సర్వరత్నగ్రథితమైనహారమట్లు సకలవస్తుసంపూర్ణమైన యంగడియట్లు పాఠకుల కీగ్రంథము మహామోదప్రదమై యమూల్యమై మనోరంజకమై విరాజిల్లుఁగాక.

మ. శా. శ్రీ శేషాద్రిరమణకవులు, శతావధానులు,
నందిగామ, కృష్ణాజిల్లా.

శ్రీయుత దాసరిలక్ష్మణస్వామిగారు కూర్చిన వర్ణనరత్నాకరము పఠనార్హమనుటలో సంశయము లేదు. మహాకవుల యమూల్యభావములు సుస్వరూపమునొందునవకాశము వర్ణనావసరములయందె తటస్థించును. కావ్య ప్రబంధసముద్రములలో వర్ణనపద్యములు రత్నములె. అట్టిరత్నముల నుద్ధరించి యాంధ్రభాషాసేవకులకు, బంచి యొసంగ సాహసించి కృతార్థులైన యీలక్ష్మణస్వామిగారు ఆంధ్రలోకమున శాశ్వతకీర్తిఁ గడించిరి.

ముద్రితాముద్రితగ్రంథములనుండి వర్ణనాంశములయందుగల రసవత్తరములగుపద్యములనేరి కవికాలాదికముల నిరూపించి సంకలితం బొనరించుటలో గ్రంథకర్తగారు మిగుల శ్రమపడి యాంధ్రమహాజన కృతజ్ఞతాపాత్రులైరి. భగవంతుఁ డీగ్రంథకర్తగారికిఁ జిరాయుర్భాగ్యములఁ బ్రసాదించి యుత్తమగ్రంథముల రచింప ననుగ్రహించుఁగాక.

శ్రీ విజయనగరంమహారాజావారి ఆగ్నేయపాఠశాలా ప్రధానసంస్కృతోపాధ్యాయులగు మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు.

శ్రీయుత దాసరి లక్ష్మణస్వామిగారిచే సంకలితమయిన వర్ణనరత్నాకరమును నే నచ్చటచ్చట జదివియున్నాను. ఇట్టిగ్రంథ మొకటి లేదనుకొరత నీయాంధ్రలోకమున కీగ్రంథకర్తగారు పూర్తి జేసినందుకు మిగుల సంతసిల్లుచున్నాను. ఈగ్రంథము కవనముజెప్పువారికి నితరాంధ్రపండితులకు మిక్కిలి యుపయోగకరమని తలంచుచున్నాను. గ్రంథసంకలన మత్యద్భుతముగా నున్నది. ఇది లోకమునకు మహోపకారము జేయును.

శ్రీ పీఠికాపురసంస్థానపండితులు వ్యాకృతతీర్థులు నగు
బ్రహ్మశ్రీ పురాణపండ మల్లయ్యశాస్త్రిగారు.

మ. రా. శ్రీ వాసరి లక్ష్మణస్వామిగారు తెనుఁగుగ్రంథము లన్నిటినుండి యేర్చి కూర్చిన 'వర్ణనరత్నాకరము' ను ప్రతిమను నేనక్కడక్కడఁ జూచితిని. సంస్కృతభాషయందు సూక్తికావ్యమును బహురత్నభాండాగారమను దానిని జాలంగాలము క్రిందట నేఁ జూచితిని. అప్పటినుండియు తెనుఁగున సూక్తికావ్యముఁ జేసిన మిక్కిలి యుపకరించునుగదాయని తలఁచుచుంటిని. చిరకాలమునకు నేనట్టికావ్యమును జూడఁగల్గినందులకు మిక్కిలి సంతసించుచున్నాను. ఈగ్రంథమును మిక్కిలి జాగ్రత్తగాఁ జూచినచో నించుమించుగా నాంధ్రగ్రంథముల రచియించిన మహాకవులందఱి యాశయములు గ్రహింపవచ్చునని నాయభిప్రాయము. ఇందు శృంగారాదిరసములన్నియు ప్రసాదాదిగుణములన్నియు మొదలగు కావ్యలక్షణములెల్ల నుండఁబోలునని తలంచెదను. ఇన్నిమహాగ్రంథములను సంపాదించి చక్కఁగఁ బరిశీలించి ప్రశస్యములగు వర్ణనములఁగూర్చి విభజించి వ్రాయుట మిక్కిలి శ్రమాకరమని నిస్సంశయముగాఁ దోఁచును. ఇట్లు మిక్కిలి శ్రమపడి యిట్టి మధురతరగ్రంథము నాంధ్రలోకమునకుఁ గానుకఁజేసిన వీరు మిక్కిలి శ్లాఘ్యులని నాయభిప్రాయము.

మహారాజశ్రీ కూచి నరసింహముపంతులుగారు బి. ఏ.
లిటరరీ హెడ్ మాస్టరు పిఠాపురం హైస్కూలు.

వాసరిలక్ష్మణస్వామిగారిచే సంకలితమైన "వర్ణనరత్నాకరము" లోని కొన్నిపద్యములు చదివినాను, మిగుల మనోహరముగా నున్నవి. ఇది విశేషవివేచనాప్రయాస సాధ్యమైనపని. ఈగ్రంథము సమస్తభా

పదార్థము లొక్కచో సమకూర్చిపెట్టిన యీ పణమువలె విద్యాభిలాషు లగు పెద్దలకుఁ బిన్నలకుఁగూడ మిక్కిలి యుపయుక్తమై నాంతశ్రమముతో వాడికిఁ జిత్రవిచిత్రభావభాషానందముల విందిడుననుటకు సందేహము లేదు. ... ...

ఆంధ్రగీర్వాణభాషావిశారదులు, కవితల్లజులు నగు
మ.రా.శ్రీ శ్రీ విక్రమదేవవర్మగారు, విశాఖపట్టణము.

గీ. ఆంధ్రసాహిత్యముకురమ్ము • నాంధ్రకవిత
యనెడి పైఁడిపన్నెలఁ గనుఁ • గొనఁ గనమ్ముఁ
గవులకును రసికులకును • గల్పకమ్ముఁ
గ్రథితవర్ణనరత్నాక • రమ్ము సుమ్ము.

మ. రా. శ్రీ రాజా మంత్రిప్రెగడ భుజంగరావు బహద్దరు
జమీందారుగారు, అష్టావధానులు, ఏలూరు.

చ. ఒకనికి నారికేళములు • నొక్కనికిం గదళీఫలంబు లిం
కొకనికి ద్రాక్ష యిష్టమయి • యుండుట నందఱికిన్ ఘనంపు టు
త్సుకత ఘటించు వర్ణనల • తో ఫలతోయముతో సుధార్ణవ
ప్రకటితకీర్తిసంపద వి • రాజిలు నీకృతిరాజ మెంతయున్.

మత్తేభవృత్తమాలిక.

ఘనుఁడౌ నన్నయభట్టసత్కవిలస • ద్ధానంబుతో నెట్టినా
ర్యనితాంతోన్నతవాక్యవీచికలతో • రంజిల్లు నామంత్రి తి
క్కనరమ్యాన్వయసద్గభీరరచనా • కాండంబుతో నల్ల పో
తనవక్త్రోదితపద్యగద్యములతో • నా భాస్కరప్రవ్యపా
వనపాదంబులతో [illegible]

డను శ్రీనాథసత్కవియ్యను జోకా♦టంబై విరాజిల్లు పో
మునిరాకందగునుబ్బతో విమలుఁడా ♦ మూర్తిప్రతిష్ఠుండు రా
మునియాశ్లేషవిశేషపోషణముతోఁ ♦ బోఁట్లాంది తిమ్మార్యదా
రిని శ్రీపన్నవచఃప్రవాహములతో ♦ శ్రీరామలింగప్రధా
నినవీనామృతకల్పసద్ఘజయడిం♦డీరంబుతో సిరభ
ప్రమునిసత్త్వప్రభతో డ రుద్రునిమహో♦మాత్సర్యయోగంబుతో
ఈ నృసింహాజ్జ్వలదూరదర్శనపటీ♦ష్టత్వంబుతో రంగనా
థనృపాలామలశబ్దశబ్దములతోఁ ♦ దమ్మయ్యపూర్ణార్థగుం
భనతో సూతనసత్పథప్రచురశో♦భాయుక్తసంచారతన్
విరతింగాంచుచు లోకజాలమున వ్యా♦ప్తింగాంచి యీసవ్యవ
ర్ణనరత్నాకర మెల్లకాలము బుధా♦నందంబుఁ జేకూర్చుతన్.

మ. అల రత్నాకర మేమియిచ్చు వలవే♦యన్ వల్లెవేయంగ ని
మ్ముల రత్నాకర మిద్దియిచ్చు నమృతం♦బుం దివ్యరత్నంబులం
బలుభంగంబుల కాలయంబది; విప♦ద్భంగంబుఁ గావించు ను
జ్జ్వలరత్నాకరమిద్ది; దీనఁదరియిం♦పంజాలు లోకంబొగిన్.

దాట్ల సీతారామరాజుగారు, జొన్నవలస.

ఉ. ఎన్నిక కెక్కు పద్యము ల♦నేకము గూరిచి వర్ణనాబ్ధివి
ద్వన్నికరంబు గన్గొని సె♦బాసనునట్లొనరించి తెంతయో
నిన్నిను మెచ్చఁగా వలదె ♦ నీబుణ మీఁగఁగ లేరు పాఠకుల్
సన్నుతిఁగాంచు నీయుశ ము♦జశ్రీము దాసరిలక్ష్మణార్యవరా.

క. పురుషార్థంబులు నాలుగు
కరతలధాత్రియనుబోలె ♦ ఘటియిల్లును నీ
వరవర్ణనరత్నాకర
మురుతరభక్తిన్ బఠించు ♦ యోగ్యుల కెల్లన్.

మ. రా. శ్రీ పప్పు మల్లికార్జునరావుగారు, బి. ఏ.
డిప్యూటీతహాసీల్దార్, పిఠాపురము.

శ్రీయుత దాసరిలక్ష్మణస్వామిగారిచే సముపార్జింపఁబడిన "వర్ణన రత్నాకరము"ను తిలకించినాఁడ. అయ్యది భాషాయోషకొక యమూల్యభూషణం బగుటకు సందియము లేదు. పూర్వకవులందఱు సభ చేసియుండి యొక్కొక్కవిషయము పోటాపోటిగ వర్ణించుచున్నట్లు చదువరుల కీగ్రంథరాజము చదువునప్డు స్ఫురింపఁజేయును. ఇది క్రొత్తవారికి నాంధ్రగ్రంథములయెడ నభిరుచి జనింపఁజేయుచుఁ గవులకును, వ్యాఖ్యాతలకును, బరమప్రయోజనకారిగ నుండుననుట నిర్వివాదాంశము. మఱియు వర్ణనలు కాలక్రమము ననుసరించియే యుద్ధాటింపఁబడుటచే మన పూర్వులొక్కొకవిషయ మెట్లు పెంపు చేసి క్రమముగా వర్ణించినదియుఁ దెలిసికొనుట కవకాశము గలుగుచున్నది. ఇట్లు వ్రాయుట చాల దుర్ఘటమగువిషయ మనుటలో భిన్నాభిప్రాయ ముండదు. ఎన్నియోరోజులు శ్రమపడి ఎన్నియో గ్రంథములు పరిశీలించి హృద్యమగువర్ణనలయందు సమ్రుచి కలిగియుండి వాని నొక్కచోఁ బ్రదర్శింపఁగలిగిన యీగ్రంథకర్తగా రాంధ్ర పాఠకలోకమునకు మహోపకారముఁ గావించి వారి కృతజ్ఞతకు శాశ్వతముగాఁ బాత్రులై యున్నారు.

పూర్వగ్రంథాభిమానము సడలుచున్నయీకాలములో సారశూన్యము లగుకాని స్వతంత్రకల్పనాగ్రంథములకంటెఁ బాటుపడి రచించెడి యిట్టిగ్రంథములే భాషకు హెచ్చునుగు నుపకారము చేయునని నాయభిప్రాయము. ఇట్టి వింకను విరచించుటకు దేవుఁ డీగ్రంథకర్తగారి కాయురారోగ్యైశ్వర్యాభివృద్ధు లొసంగుఁగాత.

మ. రా. శ్రీ సురభి తులసీదాసు నాయుడుగారు, బి.ఎ.బి.ఎల్.
డిస్ట్రిక్టు మునసబ్, ఏలూరు.

మ. రా. శ్రీ దాసరి లక్ష్మణస్వామిగారిచే ప్రకటింపఁబడుచున్న "వర్ణనరత్నాకరము" ను మహాగ్రంథము ఆంధ్రసారస్వతాభివృద్ధికి అత్యంతోపయోగముగా నుండును. ఆంధ్రభాషయందిట్టిగ్రంథ మింత వఱకు ప్రకటింపఁబడియుండలేదు. ఆంగ్లభాషయందును ఆంగ్లకవుల పాండితీగరిమను దెల్పుగ్రంథములు (anthologies)న్నను వర్ణనరత్నాకరమువంటి గ్రంథములు ప్రకటింపఁబడియుండలేదు. ముద్రితములు ను అముద్రితములు నైన అనేకప్రబంధములనుండి తొల్లింటికవిపుంగవుల పద్యరాజములను ఆయావర్ణనస్థానములందుఁ బొందుపఱుపఁబడినవి. ఆంధ్రకవితాకల్పవృక్షమని చెప్పదగు నీవర్ణనరత్నాకరము కవులకును, కవిత్వేచ్ఛగలవారికిని భాషాభిరుచిగలవారికిని మహోపయోగమను టతిశయోక్తి కాజాలదు. గ్రంథకర్తగారు యేంతో ను ప్రయాసను పరిశ్రమగావించియుండిననేగాని యీమహాగ్రంథము నాంధ్రలోకమునకందఁజేయుటకు సాధ్యమైయుండెడిదికాదు. ఆంధ్రులును ఆంధ్రభాషాభిమానులును గ్రంథకర్తగారియెడల కృతజ్ఞులై యుండకతీరదు. వర్ణనరత్నాకరము ఆంధ్రభాషాజ్ఞానజ్యోతియై ఆచంద్రతారకము విరాజిల్లు గాక! ఈరత్నాకరమును సకలసద్గుణరత్నాకరుండును ఆంధ్రభోజుండును నగు శ్రీపీఠికాపురాధీశ్వరునకుఁ గృతియిచ్చుటెంతయు సమంజసము.

కవిభూషణ, కవిరాజ, శ్రీరాజా వత్సవాయ వేంకట
నీలాద్రిరాజుగారు, తుని.

ఉ. వ్యాకరణాం బలంకరణ • వైభవమున్ రసభావపోషణ
స్వీకరణంబు వర్ణనవి • శేషచమత్కరణం బనంగ నా
నాకవికావ్యలోకమున • నాలుగుసారములందు నిందు సు
స్వీకృత మయ్యె వర్ణనవి • శేష చమత్కరణం బశేషముల్.

శ్రీమదుయ్యూరుసంస్థానాధిపతులు
శ్రీరాజా వేంకటాద్రిఅప్పారావుబహద్దరుగారు,

మహారాజశ్రీ దాసరి లక్ష్మణస్వామిగారి 'వర్ణనరత్నాకర' మును జూచితిని. ఈగ్రంథము పండితులకుం బామరులకుంగూడ నుపయోగించునది. ఈకవిగారిగ్రంథము లిదివరకు కొన్ని జూచియుంటిని. ఈ గ్రంథముమాత్రము బహుకష్టముతోం బరిశోధించినశ్రద్ధయొక్క పర్యవసానము. మహాజను లీపుస్తకముం బరిశీలించునప్పుడు అనేకగ్రంథముల నుండి సారముతీసి తమముందు దేటతెల్లముగాం బెట్టిన యీగ్రంథ నిర్మాత పరిశ్రమమును దలంతురుగాక.

బ్రహ్మశ్రీ కేతవరపు వేంకటశాస్త్రిగారు, విశాఖపట్టణము
శ్రీయుత దాసరి లక్ష్మణస్వామిగారు గూర్చిన వర్ణనరత్నాకర మను గ్రంథమును జదివితిని. ఆంధ్రప్రబంధములనెడి మహాగహనంబునం బరిభ్రమించి మిక్కిలిగ పరిశ్రమించి మణిఖనిప్రదేశములవంటి యుత్తమవర్ణనములం బరిశీలించి యుత్తమజాతిపద్యరత్నంబులను సంపాదించి యొకమాలగా గూర్చి యాంధ్రభాషామతల్లి కంఠసీమ నలంకరించి తదీయకాంతిసంతతులచే నాంధ్రభాషామతల్లి కేకాక తత్పుత్రులగు నాంధ్రమహాజనులకుంగూడ వింతవన్నెగల్గించిన శ్రీలక్ష్మణస్వామిగారి పరిశ్రమకరంబు శ్లాఘనీయంబు. ఆంధ్రభాషాగ్రంథములం జదువవీలులేనివారికి మనపూర్వకవుల యుత్తమవర్ణనామృతరససారమును రుచిచూపించినందుల కాంధ్రులెంతయుం గృతజ్ఞత చూపవలయును. పెక్కుగ్రంథములసారమును సులభముగా చవిచూచుట కింతకంటె సులభసాధనము మనయాంధ్రమున నిప్పటికి లేదు. ఈగ్రంథ మాంధ్రులకు నాంధ్రభాషకును మిగుల నావశ్యకము.

ఎర్నగూడెము, గోరీపట్టణము వగైరా ఎస్టేట్సు జమీందారుగారగు
మ.రా.శ్రీ కావ్యసిద్ధ చెలికాని లచ్చారావుగారు, [illegible]

దాసరి లక్ష్మణస్వామిచే వ్రాయఁబడిన "వర్ణనరత్నాకరము" నూతనగ్రంథకర్తలకు శబ్దరత్నాకరముబోలె తినపాఱుచున్నది. మఱియు నింపు సుప్రసిద్ధపూర్వకవిప్రణీతంబులగు అమూల్యగ్రంథరాజంబుల నుండి సముత్కృష్టవర్ణనాసమంజసములగు పద్యరత్నంబులు స్వీకరించుటంజేసి యమ్మహామహుల యమృతవచనంబు లొక్కెడనే పఠించుచు గంటికద్దముగట్టినట్లు "ఆంధ్రకవులచరిత్రము" బోలె సత్పూజనీయుల నెల్లర నొక్క సభామంటపము నలంకరింపఁజేసినట్లు ఎంతయు నొప్పారుచున్నది.

ఇయ్యది పాఠశాలలయందును, గ్రంథాలయంబులయందును ప్రవేశము గావించిన ఆంధ్రలోకమున కెంతయు నుపయోగకరముగా నుండును.

సుప్రసిద్ధవిమర్శకులు సకలజనమనోరంజనాది
మనోహరప్రబంధసంధానచతురులు నగు
మ.రా.శ్రీ నడకుదుటి వీరరాజుపంతులుగారు, పిఠాపురము.

శ్రీయుత దాసరి లక్ష్మణకవివర్య సంకలితంబగు 'వర్ణనరత్నాకర' గ్రంథమును జాలవఱకుఁ బరీక్షించితిని. ఈయన దీనివిషయమునఁ గైకొనిన పరిశ్రమము మిగుల సంస్తవనీయము, ఆశ్చర్యదాయకము. అపారమైన యభిలాషముతోఁ గడుంగడు శ్రద్ధతో నిట్టిసత్కార్యమునకుఁ బూనిన యిక్కవికి నాంధ్రులందఱును మిక్కిలియు నప్పుపడి యుందురని చెప్పఁదగును. శర్కర, తైలము, పిష్టము—వీనిని వేఱుగ ననుభవించుటకంటె వాని నోపికమై నొకఖాద్యముగ నొనరించి యుపయోగించుటవలన నతిశయమైనరుచి యొదవునట్లే, ఈయనయుఁ గ్రం

శ్లాఘాగముల నప్పుడప్పుడు చమత్కృతివలనఁ గలిగెడు నామోదముకంటె సుగంధవలి రసవత్తరవర్ణనముల నెల్ల నేర్చికూర్చిన యీగ్రంథము జనులు తప్పక జనువు భాషాభిలాషికి—భాషాభిలాషి కేయన నేల?—విద్యార్థికి, పండితునకు—అందఱకును గల్పతరువుం బోలె నతిశయానందముం గూర్చుననుట యతిశయోక్తి గానేరదు. ఈసంగ్రహమునందలి వర్ణనములలోని పద్యములన్నియు, నాయాగ్రంథములలోని వర్ణనములలో మేలైనవియే యగుటం జేసి పాఠకులకు నిసుమంతయు విసువు జనింప నేరదు. ఏతద్వర్ణనసంగ్రహకార్యమునందు నీతఁడు చేసినవ్యవసాయము మఱి యేయితరశాస్త్రాభ్యసనమునం దుపయోగించియుండినను గొప్ప పండితుఁడను పదవిం గైకొనియుండును. కాని యప్పాండిత్యమును గడియించుటవలనఁ గలుగు నల్పకాలస్థాయియగు యశముకంటె నీ సంకలితగ్రంథమువలనఁ బొడము సమజ్ఞయే యాచంద్రార్కముగ నుండునని నిశ్చయముగఁ జెప్పవచ్చును.

ఈగ్రంథమువలన నాంధ్రలోకమున కింకొకగొప్ప మేలుగలదు. అది యేదియన, ఏకవియైన, దేనింగూర్చియైన, నేదియే నొకపద్యమును రచియింపవలయునని తలంపుఁగొనుచో, నిందులేని క్రొత్తభావమునకై యాకవి యన్వేషించునట్లు చేయుచు, వినూత్నభావములుగలపద్యము లాయాకవులచే రచియింపఁబడునట్లు చేయుచు, నాంధ్రభాషాదేవిని నవనవాలంకారకలితను జేయున ట్లీగ్రంథ మొనర్పఁగలదని హృదయానందపూర్వకముగఁ జెప్పుచున్నాను.

శ్రీ గంపలగూడెము కుమారజమీందారుగారు

శ్రీరాజా కోటగిరి వేంకటకృష్ణారావుబహద్దరుగారు.

అధికశ్రమంజేసి శ్రీయుత దాసరి లక్ష్మణస్వామిగారు సముపార్జించుచున్న 'వర్ణనరత్నాకరము' యొక్క ప్రాశస్త్యము వర్ణనాతీతము.

ఈయుత్కృష్టగ్రంథరాజ మాంధ్రభాషాయోషామణికి నూత్నవిభూష ణము. విమర్శకుల కీగ్రంథము కడుంగడుఁ దోడ్పడఁగలదు. ఆంధ్ర లోకము లక్ష్మణకవి కెంతయుఁ గృతజ్ఞత చూపింపవలసియున్నది.

శ్రీ పిఠాపురం హైస్కూలు పండితులు
బ్రహ్మశ్రీ పెండ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రిగారు.

శ్రీయుతులగు దాసరి లక్ష్మణస్వామిగారిచేఁ గూర్పఁబడిన "వర్ణనరత్నాకరము"ను స్థాలీపులాకన్యాయముగఁ జదివితిని. ఆంధ్ర మహాకవుల యల్లికజిగిబిగువులు, ముద్దుపల్కులు, పదగుంభనములు, నొక్కయెడఁ గూర్చిన వీరిపరిశ్రమ మతిశ్లాఘనీయము. వర్ణనరత్నాకరముఁ జదివినచో వర్ణనవిషయమునఁ జదువరుల కన్యగ్రంథపఠనమనవసరమని యు వర్ణనరత్నాకరముఁ జదువనిచో నన్యగ్రంథపఠనపరిశ్రమము వ్యర్థ మనియుఁ దలంతును.

భవిష్యత్తున నీగ్రంథరాజ మాంధ్రవిశ్వవిద్యాలయపాఠ్యగ్రంథ ములలో నగ్రగణ్యమగుగాత మనియు లక్ష్మణస్వామిగారి కితోధికమగు పరిశోధనాశక్తి యలవడుఁగాకయనియు దేవదేవుని వేఁడుచున్నాను.

కల్పలతాధిపతులు సుప్రసిద్ధులు నగు మహారాజశ్రీ
ఆచంట వేంకటరాయసాంఖ్యాయనశర్మగారు, పార్వతీపురము.

వివిధరత్నములకు వివిధప్రదేశము లుత్పత్తిస్థానములు. అవి యన్నియు లభించుచోటు రత్నాకరము. కావ్యశరీరమునకు వర్ణనము లు రత్నములు. ఆంధ్రసారస్వతమునఁగల ప్రబంధరాజము లనేకముల నుండి వివిధవర్ణనములను రత్నములను సంగ్రహించి వర్ణనరత్నాకరము న సులభసాధ్యములఁ గావించినగ్రంథకర్త యెంతయుఁ బ్రశంసనీయుఁ డు. సంగ్రహించిన రత్నములన్నియు నమూల్యములగుటచేత నీవర్ణన రత్నాకరమునకు విలువ యింతయని చెప్ప నెవరితరము? కావలెనన్నంత,

నే రత్నాలరాసుల నలవడఁజేయు నీవర్ణనరత్నాకరము హస్తగతమగు టవలన నాంధ్రలోకము ధన్యమగుచున్నది. గ్రంథసంపాదకులగు శ్రీయుతులు లక్ష్మణస్వామిగారిఋణము నాంధ్రు లెన్నటికిని దీర్పఁజాలరు.

బ్రహ్మశ్రీ పేరి పేరయ్యశాస్త్రిలుగారు,
సంస్కృతోపాధ్యాయులు, మల్లాది సత్యలింగం హైస్కూలు, కాకినాడ.

అనేకగ్రంథసముద్ధృతపద్యపూరితంబగు నీ 'వర్ణనరత్నాకర' మను గ్రంథము మాధుర్యాదిగుణములుగలిగి యనేక పుష్పసముద్ధృతమకరన్దపూరితంబగు మధుకోశంబువోలె సర్వజనానన్దకమగుచున్నది.

ఆంధ్రగీర్వాణ విద్యాలయాధ్యక్షులగు మ. రా. శ్రీ తల్లాప్రగడ సూర్యనారాయణరావుగారు, గోదావరీతీరము, కొవ్వూరు.

శ్రీయుత దాసరి లక్ష్మణస్వామిగారిచే సమకూర్పఁబడిన వర్ణనరత్నాకరమను గ్రంథమును అందలిపథకమును గాంచితిని. గ్రంథమును చదువుటయే కష్టము. చదివినవానిలో సమానస్కంధములగు భాగములను స్ఫురించుట మఱియొకకష్టము. వానినేర్చి కూర్చుట యింకను గష్టము. విరివినిఁ బెట్టిన ఆంధ్రవాఙ్మయమునఁగల పూర్వగ్రంథములన్నింటినో పరిశోధించి అందందుఁగల వర్ణనలను విడఁదీసి ప్రోవులు ప్రోవులుగా నొక్కచోటఁ గనుబఱచిన లక్ష్మణస్వామిగారి ప్రయత్న మెంతయు సంస్తవనీయము. కొఁగిలినవారిమాట యటుండ విమర్శకలోకమున కీగ్రంథమువలనగలుగులాభ మపారము. వీరి మహోద్యమమునకు ఆంధ్రలోకము కృతజ్ఞులు. ఇంకను ఆంధ్రవాఙ్మయమున కిట్టిమహోపకారమును చేయు లక్ష్మణస్వామిగారి కాయురారోగ్యములు కలుగుగాక.

శ్రీ పీఠికాపురసంస్థాన విద్వత్కవులు శతావధానులగు
బ్రహ్మశ్రీ ఓలేటి వేంకటరామశాస్త్రిగారు,
(రామకృష్ణకవులు)

క. నిర్ణిద్రదీక్షతో సం
పూర్ణముఁ గావించి లోక♦ముకుపకృతిగ ని
వర్ణనరత్నాకర మా
కర్ణించితిఁ బరమకౌతు♦కం బలరారఁగన్.

సీ. చెప్పితిమి హేలగా నిట్లు ♦ సేయుమనుచు
సరిసమె గుణపదముగ హ్లాద♦యమున నిల్చి
శ్రమమునకు నోర్చి వర్ణన♦క్రమములరసి
తుదకుఁ బూర్తిచేసితివి సం♦తోషమయ్యె.

గీ. ప్రస్తుతిం గన్నయాంధ్రప్రబంధజాల
మెల్ల శోధించి విసుగొక ♦ యింతలేక
దానఁ గలవర్ణనమ్ములు ♦ తత్తదుచిత
ఫణితి నేర్చి కూర్చుట పయి♦పయినఁ గలదె?

గీ. ఆంధ్రకావ్యప్రపంచంబు♦నందుఁ గల్గు
వర్ణనములెల్ల నరయంగ♦వలయునన్న
నరయఁగావచ్చు నీదు ర♦త్నాకరమునఁ
గరతల సమర్పితామల♦కంబుపగిది.

గీ. తెలుఁగుబాసను బెంపునొం♦దింపఁజేయ
వలయు పనులెన్నొయున్నవి ♦ వానిలోన
నొకటి గావించి నీప్రథ♦న్యుండవైతి
సూక్ష్మబుద్ధివి దాసరి ♦ లక్ష్మణకవి,

గ్రంథాదిప్రణాళిక.



గ్రంథములనామములు.	గ్రంథకర్తలనామములు.	శతాబ్ది
అంగశృంగారము	ముడుంబనరసింహాచార్యస్వామి	19
అచ్చతెలుఁగురామాయణము	కూచిమంచి తిమ్మకవి	17
అచలాత్మజాపరిణయము	తిరుమలబుక్కపట్టణ వేంకటాచార్యులు	18
అనిరుద్ధచరిత్రము	కనుపర్తి అబ్బయామాత్యుఁడు	18
అధ్యాత్మరామాయణము	కాణాద పెద్దనసోమయాజి	17
అప్పకవీయము	కాకునూరి అప్పకవి	17
అభాగ్యోపాఖ్యానము	కందుకూరి వీరేశలింగకవి	20
అష్టమహిషీకల్యాణము	తాళ్లపాక తిరువేంగళనాథుఁడు	16
అహల్యాసంక్రందనీయము	సముఖము వేంకటకృష్ణప్పనాయకుఁడు	18
ఆనందసుందరీచాతుర్యవిలాసము	బసవరాజు నాగేంద్రకవి	18
ఆముక్తమాల్యద	కృష్ణదేవరాయలు	15
ఇందుమతీపరిణయము	కుమారధూర్జటి	16
ఇందుమతీపరిణయము	మతుకుమల్లి నృసింహకవి	19
ఉత్తరహరివంశము	నాచన సోమనాథుఁడు	14
ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానము	తక్కెళ్ళపాటి లింగన	18
ఉత్తరరామాయణము	కంకంటి పాపరాజు	18
ఉద్భటారాధ్యచరిత్రము	తెనాలి రామకృష్ణకవి	16
ఉషాకల్యాణము	కైపట్టి మాయనకవి	18
ఒడయనంబివిలాసము	అజ్జరపు పేరయకవి	18
ఓఘవతీపరిణయము	అక్కినేపల్లి నృసింహకవి	18
కకుత్స్థవిజయము	మట్లి అనంతభూపాలుఁడు	16
కళావిలాసము	నన్నెచోడదేవకవి	12
కళాపూర్ణోదయము	పింగళి సూరన్న	16

కవికర్ణరసాయనము	సంకుసాల నృసింహకవి	16
కవిరాజమనోరంజనము	కనుపర్తి అబ్బయామాత్యుఁడు	18
కవిజనరంజనము	అడిదము సూరకవి	18
కవిచకోరచంద్రోదయము	అల్లమరాజు రామకృష్ణకవి	19
కవిజనచకోరచంద్రోదయము	నారపరాజు కాంతకవి	19
కార్తికమాహాత్మ్యము	కుందుర్తి వేంకటాచలకవి	18
కార్తికమాసమాహాత్మ్యము	మండపాక కామేశ్వరకవి	19
కాళహస్తిమాహాత్మ్యము	ధూర్జటికవి	16
కాళిందీపరిణయము	శొంఠి భద్రాద్రిరామకవి	19
కావ్యాలంకారచూడామణి	విన్నకోట పెద్దన్న	14
కాశీఖండము	శ్రీనాథకవి	14
కిరాతార్జునీయము	గోపాలునిసింగయ్య	18
కుచేలోపాఖ్యానము	గట్టుప్రభువు	18
కుబ్జాకృష్ణవిలాసము	అక్కినప్రగడ హరిదాసు	18
కుమారనృసింహము	కొక్కొండ వేంకటరత్నశర్మ	19
కుమారసంభవము	నన్నెచోడ దేవకవి [కుఁడు	12
కువలయాశ్వచరిత్రము	సవరము చిననారాయణనాయ	16
కృష్ణకర్ణామృతము	వెల్లపూడి వెంగనామాత్యుఁడు	19
కృష్ణకల్యాణము	అల్లమరాజు సుబ్రహ్మణ్యకవి	19
కృష్ణభూపాలీయము	చంద్రికవి	19
కృష్ణరాయవిజయము	కుమారధూర్జటి	16
కృష్ణజన్మఖండము	గోపీనాథ వేంకటకవి [ధాని	19
కృష్ణార్జునసంవాదము	వెలిచెరుకుల వేంకటరామప్ప	19
కృష్ణార్జునచరిత్రము	మంత్రిప్రెగడసూర్యప్రకాశకవి	19
కృష్ణామాహాత్మ్యము	తాతంభట్టుగురుమూర్తిశాస్త్రి	19
కృష్ణాభ్యుదయము	మండపాక పార్వతీశ్వరకవి	19
కేయూరబాహుచరిత్రము	మంచనకవి	13

తపతీసంవరణోపాఖ్యానము	అద్దంకి గంగాధరకవి	16
తారకబ్రహ్మరాజము	చింతగుంట రాధామాధవకవి	16
తారాశశాంకవిజయము	శేషము వేంకటపతి	18
తాలాంకనందనీపరిణయము	మరింగంటి సింగరాచార్యులు	17
దశకుమారచరిత్రము	కేతనకవి	13
దశరథరాజనందనచరిత్రము	మరింగంటి సింగరాచార్యులు	17
దశావతారచరిత్రము	ధరణిదేవుల నాగయామాత్యు[డు	18
ద్వాత్రింశత్సాలభంజికాకథలు	కోవలె గోపరాజు	17
దిలీపచరిత్రము	కొటికలపూడి కృష్ణకవి	18
ద్రౌపదీపరిణయము	తిరుమలరాజ సూరపరాజకవి	18
ధనాభిరామము	నూతనకవి సూరన	17
ధరాత్మజాపరిణయము	కొత్తలంక మృత్యుంజయకవి	19
ధర్మఖండము	ఈమునిపల్లి భవానిశంకరుడు	18
ధర్మాంగదచరిత్రము	దాసరాజు	...
ధీరజనమనోవిరాజితము	తెనాలి రామలింగకవి	17
నయనోల్లాసము	దేవులపల్లి వేంకటకృష్ణకవి	19
నరసభూపాలీయము	మూర్తికవి	16
నరసభూపాలరాజీయము	సోమశేఖరకవి	19
నలచరిత్రము	సిరిప్రగడ ధర్మయామాత్యుడు	17
నలచరిత్రము (ద్విపద)	చక్రపురి రాఘవాచారి	17
నాగరఖండము	తురగా-రాజకవి, అయ్యంకి బా[లసరస్వతి	16
నాగ్నజితీపరిణయము	వెల్లూరి నరసింహకవి	18
నాచికేతోపాఖ్యానము	మిక్కిలి మల్లికార్జునుడు	17
నారసింహపురాణము	హరిభట్టు	17
నాసికేతూపాఖ్యానము	దుగ్గుపల్లి దుగ్గయ్య	15
నారాయణాచలమాహాత్మ్యము	అల్లమరాజు రంగధామకవి	18
నిరంకుశోపాఖ్యానము	కందుకూరి రుద్రకవి	16

నిర్వచనోత్తరరామాయణము	తిక్కన	13
నిర్వచనవిచిత్రరామాయణము	వేల్పూరి వేంకటకవి	19
నీతిసారము	ప్రతాపరుద్రకవి	12
నీతిశాస్త్రముక్తావళి	బద్దెనకవి	11
నీలకుంతలావిలాసము	తులగాన నీలకంఠకవి	...
నీలకుంతలీవిలాసము	మావూరి పట్టయ్య	...
నీలాసుందరీపరిణయము	కూచిమంచి తిమ్మకవి	17
నృసింహపురాణము	ఎఱ్ఱాప్రెగడ	13
నృసింహవిలాసము	పైడిపాటి వేంకటనృసింహకవి	17
పంచతంత్రము	బైచరాజు వేంకటనాథుడు	15
పంచతంత్రము	దూబగుంట నారాయణకవి	15
పండితారాధ్యచరిత్రము	పాలకురికి సోమనాథుడు	15
పట్టాభిరామాయణము	ఘట్టు వేంకటరామకృష్ణకవి	18
పద్మపురాణము	మడికి సింగన్న	15
పద్మినీపరిణయము	ఉన్నవ యోగానందసూరి	...
పరమయోగివిలాసము	తిమ్మనృపాలుడు	16
పర్వతపురాణము	శేషనాథార్యుడు	13
పలునాటివీరచరిత్రము	శ్రీనాథకవి	14
పాండురంగమాహాత్మ్యము	తెనాలి రామకృష్ణకవి	16
పాంచాలీపరిణయము	కాకమాని మూర్తికవి	17
పారిజాతాపహరణము	నంది తిమ్మన్న	15
పార్వతీపరిణయము	కోటి రఘునాథతొండమాన్	18
ప్రద్యుమ్నచరిత్రము [విలాసము	పొన్నాడ పెద్దిరాజు	...
ప్రబంధరాజవేంకటేశ్వరవిజయ	గణపవరపు వేంకటకవి	17
ప్రబంధరాజశిరోభూషణప్రకృష్టబలరామచరిత్రము	గుడారు వేంకటదాసకవి	18
ప్రబోధచంద్రోదయము	నందిమల్లయ్య, ఘంటసింగన్న	15

ప్రభావతీప్రద్యుమ్నము	పింగళి సూరన్న	16
ప్రభులింగలీల	పిడుపర్తి బసవన్న	...
ప్రభులింగలీల (ద్విపద)	పిడుపర్తి సోమనాథుడు	16
బలరామక్షేత్రమాహాత్మ్యము	మండపాక కామేశ్వరశర్మ	19
బసవపురాణము (ద్విపద)	పాలకురికి సోమనాథుడు	12
బసవపురాణము	పిడుపర్తి సోమనాథుడు	16
బహుళాశ్వచరిత్రము	దామెరల వేంగళభూపాలుడు	16
బిల్వేశ్వరీయము	కొక్కొండ వేంకటరత్నశర్మ	19
బిల్హణీయము	చిత్రకవి సింగరార్యుడు	18
బృందావనవిహారము	దాసురాజు లక్ష్మీనారాయణ	19
బ్రహ్మోత్తరఖండము	శ్రీధరమల్లె వేంకటరామకవి	19
భద్రాపరిణయము	అల్లమరాజు సుబ్రహ్మణ్యకవి	19
భరతాభ్యుదయము	మాడభూషి వేంకటాచార్యుడు	19
భర్తృహరిసుభాషితము	ఎలకూచి బాలసరస్వతి	16
భర్తృహరిసుభాషితము	పుష్పగిరి తిమ్మన్న	18
భర్తృహరిసుభాషితము	ఏనుగు లక్ష్మణకవి	18
భల్లాణచరిత్రము	పోచిరాజు వీరన్న	18
భాగవతము	బమ్మెర పోతనామాత్యుడు	14
భానుమతీపరిణయము	రెంటూరి రంగరాజు	16
భారతము	నన్నయభట్టాదులు	11
భారతము	అథర్వణాచార్యులు	13
భార్గవపురాణము	కాండూరి వేంకటదాసకవి	18
భీమేశ్వరపురాణము	శ్రీనాథకవి	14
భోజరాజీయము	అనంతామాత్యుడు	15
భోజసుతాపరిణయము	కోటీశ్వరకవి	18
మత్స్యపురాణము	హరిభట్టు	17
మదనసాయకవిలాసము	చదువుల సోమలింగయ్య	18
మనుచరిత్రము	అల్లసాని పెదన	15

మల్హణచరిత్ర	ఎడపాటి ఎఱ్ఱనకవి	...
మహాలక్ష్మీపరిణయము	వద్దిపర్తి కోనరాజు	...
ముగ్ధాశృంగారము	ముడుంబనరసింహాచార్యస్వామి	19
మహేంద్రవిజయము	దేవులపల్లి సుబ్బరాయకవి	19
మార్కండేయపురాణము	మారన	13
మిత్రవిందాపరిణయము	కుందుర్తి వేంకటాచలకవి	17
మిత్రవిందాపరిణయము	రావు జనార్దనరంగారావుగారు	19
ముకుందవిలాసము	కాణాద పెద్దనసోమయాజి	17
మూర్తిత్రయోపాఖ్యానము	దంతులూరి బాపరాజు	18
మైరావణచరిత్రము	మాడయకవి	19
యతిరాజవిజయము	దేవులపల్లి సుబ్బరాయకవి	19
యయాతిచరిత్రము	పొన్నికంటి తెలగనార్యుడు	16
యాజ్ఞవల్క్యచరిత్రము	గట్టుప్రభువు	18
యాదవరాఘవపాండవీయము	నెల్లూరి వీరరాఘవకవి	18
యామినీపూర్ణతిలకావిలాసము	చెళ్లపిళ్ల నరసకవి	18
రంగరాయచరిత్రము	దిట్టకవి నారాయణకవి	18
రంగనాథరామాయణము (ద్వి)	రంగనాథుడు	13
రంగనాథరామాయణము ,,	కాచభూపతి, విఠ్ఠలరాజు	13
రంభానలకూబరవిలాసము	బండి వెంకటస్వామినాయనికవి	19
రఘురామచరిత్రము	కృష్ణగిరి కృష్ణకవి	19
రసికజనమనోభిరామము	కూచిమంచి తిమ్మకవి	17
రసికజనమనోరంజనము	కందుకూరి వీరేశలింగకవి	20
రాఘవపాండవీయము	పింగళి సూరన్న	16
రాఘవపాండవయాదవీయము	అయ్యగారి వీరభద్రకవి	19
రాజశేఖరచరిత్రము	మాదయగారి మల్లన	16
రాజవాహనవిజయము	కాకమాని మూర్తికవి	17
రాజశేఖరవిలాసము	కూచిమంచి తిమ్మకవి	17
రాధామాధవసంవాదము	వెలిదండ్ల వెంకటపతి	18

రాధాకృష్ణసంవాదము	మండపాక పార్వతీశ్వరకవి	19
రాధామాధవవిలాసము	సత్యవోలు సోమసుందరకవి	20
రాధికాసాంత్వనము	ముద్దుపళని	18
రామచంద్రోపాఖ్యానము	వారణాసి వేంకటకవి	19
రామచంద్రోపాఖ్యానము	మిక్కిలి మల్లికార్జునుఁడు	19
రామవిలాసము	ఏనుఁగు లక్ష్మణకవి	18
రామరాయవిలాసము	దేవులపల్లి సుబ్బరాయకవి	19
రామాయణము	భాస్కరాదులు	14
రామాయణము	మొల్ల	16
రామాయణము	గోపీనాథ వేంకటకవి	19
రామాభ్యుదయము	అయ్యలరాజు రామభద్రకవి	16
రామేశ్వరమాహాత్మ్యము	ఏనుఁగు లక్ష్మణకవి	18
రావువంశముక్తావళి	దేవులపల్లి వేంకటకృష్ణకవి	19
రుక్మాంగదచరిత్రము	ప్రౌఢకవి మల్లనార్యుఁడు [సు	14
రుక్మిణీకళ్యాణము	జన్నాడ వేంకటరంగాచార్యుఁ	19
రుక్మిణీపరిణయము	కూచిమంచి తిమ్మకవి	17
రుక్మిణీపరిణయము	సత్యవోలు భగవత్కవి [గులు	18
రెట్టమతశాస్త్రము	అయ్యలరాజు, అయ్యలభాస్క	18
లంకావిజయము	పిండిప్రోలు లక్ష్మణకవి	18
లక్షణాపరిణయము	కుప్పిలి సీతారామకవి	...
లక్ష్మీవిలాసము	రాయసము వేంకటపతి	16
లక్ష్మీనారాయణపరిణయము	శివపల్లి సర్వోత్తమకవి	18
వరాహపురాణము	నందిమల్లయ్య, ఘంటసింగన్న	15
వరాహపురాణము	హరిభట్టు	17
వల్లవీపల్లవోల్లాసము	మాడభూషి నృసింహాచార్యుఁడు	19
వసుచరిత్రము	రామరాజభూషణుఁడు	16
వాల్మీకిచరిత్రము	రఘునాథభూపాలుఁడు	17
వాసవదత్తాపరిణయము	వక్కలంక వీరభద్రకవి	18

వాసవదత్తాపరిణయము	ఎఱ్ఱమిల్లి లక్ష్మీనారాయణ	19
విక్రమసేనము	చిమ్మపూడి యమరేశ్వరుడు	13
విక్రమార్కచరిత్రము	జక్కనకవి	14
విజయసేనము	తిక్కనసోమయాజి (?)	13
విజయవిలాసము	చేమకూర వేంకటకవి	17
విజయనందనవిలాసము	మంగళగిరి ఆనందకవి	18
విజ్ఞానేశ్వరము	కేతన	13
విజ్ఞానప్రదీపిక	చెన్నవీరయ	19
విప్రనారాయణచరిత్రము	చదలువాడమల్లయకవి	16
విశ్వకర్మపురాణము	పిప్పూరి వేంకటాచార్యుడు	...
విశ్వగుణాదర్శము	తిరుమలబుక్కపట్టనచినతాతా	19
విష్ణుపురాణము	వెన్నెలకంటిసూరన్న [చార్యుడు	15
విష్ణుమాయావిలాసము	రోసనూరి వేంకటపతి	17
వీథినాటకము	శ్రీనాథకవి	14
వీరభద్రవిజయము	బమ్మెరపోతనామాత్యుడు	14
వేంకటాచలమాహాత్మ్యము	డామెర చినవేంకటరాయకవి	18
వేంకటాచలమాహాత్మ్యము	తరిగొండ వెంకమాంబ	18
వేంకటేశ్వరవిలాసము	చెళ్లపిళ్ల నరసకవి	19
వేదాంతరసాయనము	మంళగిరి ఆనందకవి	18
వైజయంతీవిలాసము	సారంగు తమ్మయ్య	16
వైశ్యపురాణము	శ్రీగురు భాస్కరాచార్యులు	18
శంకరవిజయము	ఆలూరి కుప్పనకవి	19
శంతనువిలాసము	అల్లమరాజు రామకృష్ణకవి.	19
శంతనూపాఖ్యానము	శొంఠిభద్రాద్రిరామశాస్త్రి	19
శకుంతలాపరిణయము	పిల్లలమఱ్ఱి పినవీరభద్రకవి	14
శకుంతలాపరిణయము	రేవణూరి వేంకటార్యుడు	18
శకుంతలాపరిణయము	కృష్ణకవి	18
శకుంతలాపరిణయము	పె[illegible] [illegible]మాత్యుడు	18

శకుంతలాపరిణయము	షక్కి వేంకటనరసయ్య	19
శతకంఠరామాయణము	లింగకవి, గంగకవి	17
శశిరేఖాపరిణయము	అప్పప్పకవి	19
శివజ్ఞానదీపిక	పెదపాటి సోమనకవి	...
శివరాత్రిమాహాత్మ్యము	శ్రీనాథకవి	14
శివరాత్రిమాహాత్మ్యము	లోకేరాపు సోమనాథార్యుఁడు	...
శివయోగసారము	అనియూది గణపతిదేవుఁడు	17
శివలీలావిలాసము	కూచిమంచి తిమ్మకవి	17
శిశుపాలవధ	గోపీనాథ వేంకటకవి	19
శుకసప్తతి	పాలవేకరి కదరీపతినాయకుఁడు	18
శుద్ధాంధ్రోత్తరరామాయణము	కందుకూరి వీరేశలింగకవి	20
శుద్ధాంధ్రభారతసంగ్రహము	కందుకూరి వీరేశలింగకవి	20
శుద్ధాంధ్రనిరోష్ఠ్యనిర్వ॥ నైష॥	కందుకూరి వీరేశలింగకవి	20
శుద్ధాంధ్రనిరోష్ఠ్యనిర్వచనకుశ	ముచ్చు వేంకటకవి	19
శృంగారనైషధము [చరిత్రము	శ్రీనాథకవి	14
శృంగారరసమంజరి	గుడిపాటి కోదండకవి	18
శృంగారరసాలవాలము	వెణుతుర్ల వడ్డికవి	18
శేషధర్మము	వెణుతురుపల్లి విశ్వనాధకవి	17
శేషధర్మములు	అల్లమరాజు సుబ్రహ్మణ్యకవి	19
శ్రీరంగమాహాత్మ్యము	భైరవకవి	15
శ్రీరంగమాహాత్మ్యము	కట్టావరదరాజేంద్రకవి	17
శ్రీరంగమాహాత్మ్యము	నల్లాన నృసింహాచార్యుఁడు	18
శ్రీరామస్తవరాజము	ముమ్మిడి మల్లనామార్యుఁడు	...
షట్చక్రవర్తిచరిత్రము	మల్లారెడ్డి	16
సంవరణచరిత్రము	తెనాలి రామకృష్ణకవి	16
సకలకథాసారసంగ్రహము	అయ్యలరాజు రామభద్రుఁడు	16
సత్యభామాపరిణయము	జిఱుమట్టి నరసింహకవి	19
సత్యభామాసాంత్వనము	కామేశ్వరకవి	17

సమీరకుమారవిజయము	పుష్పగిరితిమ్మన్న	18
సర్వపురమాహాత్మ్యము	కూచిమంచితిమ్మకవి	17
సర్వకామదాపరిణయము	శిష్టుకృష్ణమూర్తి	18
సానందోపాఖ్యానము	బాంధవకోటిశివరామకవి	16
సారంగధరచరిత్రము	చేమకూరవేంకటకవి	17
సారంగధరచరిత్రము (ద్విపద)	కూచిమంచితిమ్మకవి	17
సారంగధరచరిత్రము (ద్విపద)	బాణాలశంభుదాసు	18
సావిత్రీపరిణయము	దంతుర్తి దత్తాత్రేయకవి	19
సింహాచలమాహాత్మ్యము	కూచిమంచితిమ్మకవి	17
సీతారామాంజనేయసంవాదము	పరశురామపంతులగురుమూర్తి	18
సీమంతినీకల్యాణము	పెనుమళ్లసోమకవి	17
సుదక్షిణాపరిణయము	తెనాలి అన్నయకవి	16
సునందాపరిణయము	చింతకుంట కోదండరామకవి	18
సుబ్రహ్మణ్యవిజయము	త్యాగరాజమొదలి	19
సుభద్రాపరిణయము	కూచిమంచిజగ్గకవి	17
సుమనోమనోభిరంజనము	ఓగిరాల జగన్నాథకవి	19
సురాభాండేశ్వరము	గట్టుప్రభువు	18
సూర్యతనయాపరిణయము	తరెళ్లపాటి లింగన	18
సోమదేవరాజీయము	కూచిమంచిజగ్గకవి	17
సౌగంధికప్రసూనసంగ్రహము	అప్పప్పకవి	19
హంసవింశతి	అయ్యలరాజు నారాయణామాత్యుడు	18
హరవిలాసము	శ్రీనాథకవి	14
హరివంశము	ఎఱ్ఱాప్రెగడ	13
హరిశ్చంద్రోపాఖ్యానము	శంకరకవి	16
హరిశ్చంద్రోపాఖ్యానము (ద్వి)	గౌరన	15
హరిశ్చంద్రనలోపాఖ్యానము	రామరాజభూషణుడు	16

వర్ణానుక్రమణిక.





శ్రీ
పరమేశ్వరాయనమః

వర్ణనరత్నాకరము

తృతీయభాగము



శ్రీకారము



శ్రీకారము శుభకర మగు
శ్రీకారము సకలకార్య • సిద్ధి నొసంగున్
శ్రీకారము గీర్తిద మగు
శ్రీకారముఁ గృతుల నాదిఁ • జేకూర్పఁ దగున్. 1

(చాటుధార.)

శుభదేవతాత్రయంబును
శుభఖచరత్రయముఁ గలిగి • శుభవాచకమై
యభినుతిఁ గాంచినకతమున
శుభములు శ్రీకారమునను • జొప్పడు టరుదే. 2

సుమనోమనోభిరంజనము ఆశ్వా 1 పద్య 1.

కావ్యాభిలాష

ధరణిఁ దొమ్మిది లిబ్బులు • దాఁచుకొన్న
వానికైనను ధనకాంక్ష • పోనియట్లు
కృతులు పదివేలు గైకొన్నఁ • గీర్తికాముఁ
డైనవానికిఁ జనదు కా•వ్యాభిలాష. 3

ఘటికాచలమాహాత్మ్యము పీఠిక పద్య 19.

బ్రహ్మవిష్ణుమహేశ్వరస్తుతి

సీ. తతశుద్ధసత్త్వప్ర♦ధానవిగ్రహుల ని,ష్కృష్టుల రజస్సత్త్వతా♦మోగుణకుల
స్వానుధర్మశృంగార♦వైరాగ్యవేషుల, విశ్వోద్భవస్థితి♦విలయకరులఁ
దత్తకాంచననీల♦ధరచంద్రవర్ణుల, శుభికమండలుచక్ర♦శూలధరుల
ఘనసత్యవైకుంఠ♦కైలాసవాసుల, వరహంసఖగవృష♦వాహనులను
గీ. షడ్గుణైశ్వర్యయుతుల భా♦షాధవభూప్రసన్నమంగళదేవతా♦సర్వమంగ
ళాధిపతుల సాక్షాత్పర♦మాత్మమూర్తుల, బ్రహ్మవిష్ణుమహేశులఁ♦బ్రస్తుతింతు.

సీతారామాంజనేయసంవాదము, పీఠిక, పద్య, 3.

ఉ. చల్లనిపుట్టినిండ్లుగల♦చాన లురంబున మేన మోమునం
దెల్లపుడున్ వసించి కడు♦నింపులు గుల్కఁగఁ జెల్మి మీఱ ను
త్ఫుల్లమనోజ్ఞతన్ బ్రకట♦మూర్తియునై సగమై విలీనయై
తెల్లమి నుండు మూర్తుల ను♦దీర్ణతతో నుతియింతు మున్నుగన్. 5

కిరాతార్జునీయము, ఆ 1 ప 3.

వాణీలక్ష్మీపార్వతీస్తుతి

శా. బ్రహ్మాండంబు సృజింపఁ బెంప సమయిం♦పం జాలుసామర్థ్యముల్
బ్రహ్మోపేంద్రనగేంద్రచాపులకు సం♦పాదించుచున్ వారికిన్
బ్రహ్మైక్యకవివేకమిచ్చుచును సం♦భావించుచుం బ్రోచు నా
బ్రాహ్మీమంగళదేవతాగిరిజలం♦బ్రార్థింతు నశ్రాంతమున్. 6

సీతారామాంజనేయసంవాదము, పీఠిక ప 4.

వేంకటేశ్వరస్తుతి

సీ. అలమేలుమంగామ♦నోబ్జభృంగ పరాకు, యమారహార్ద్దానవ♦హర పరాకు
శ్రీతిరుపతిమహా♦సింహాసన పరాకు, దివిజాధినాథవై♦భవ పరాకు
సకలభక్తజనర♦క్షణవిచక్షణ పరాకు, సురవరవందితపదాం♦బుజ పరాకు
కమనీయసందీప్త♦గరుడవాహ పరాకు, శతకోటిమన్మథా♦కృతి పరాకు
గీ. దేవర పరాకు తిరుమలా♦ధిప పరాకు, మాయురే స్వామిచాగుభ♦ళా యటంచు
మాగధులు చేరి సముఖంబు♦వేగ విన్న, వలుపుమీఱంగ నిజవాహ♦నంబు డిగ్గి. 7

ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము, పద్య 79.

సీ. బహుచిత్రచిత్రప్ర ♦ భావాయ భావాయ, కల్పితాఖిలలోక ♦ కారణాయ
ధీజనస్తుతవాను ♦ దేవాయ దేవాయ, నందితాశ్రితనంద ♦ నందనాయ
నళినలోచన జగ ♦ న్నాథాయ నాథాయ, దానకామితఫల ♦ దాయకాయ
సన్మునీంద్రమనుహృన్ని ♦ శాంతాయ శాంతాయ, పరమపావనభక్త ♦ పాలనాయ
గీ. శంఖచక్రధరాయ తా ♦ ర్క్ష్యధ్వజాయ, శేషశైలవిహారాయ ♦ శ్రీధరాయ
దివ్యశ్రీవేంకటేశాయ ♦ తే నమోస్తు,టంచు వినుతించి మతియుని ♦ ట్లంచుఁ బొగడె.
వేంకటేశ్వరవిలాసము, ఆ 3 ప 134.

సీ. అచ్యుతాహ్వాయమున ♦ నమరితివే కాని, నిజముగా నా పేరు ♦ నీకుఁ దగునె
యనరఁ బద్మాలయే ♦ ష్టుఁడ వనిపరగితే,కాని నీ కా పేరు ♦ కలుగఁదగునె
రహిని శ్రీలేఖవ ♦ ర మహోహితుఁడవని, తనరితి వే కాని ♦ తగునె నీకుఁ
బరగ నాగేశవి ♦ పక్షుఁడ వనియొప్పితివె కాని యా పేరుఁ ♦ దెలియఁ దగునె
గీ. తఖిలి రాత్రించరాంతకుఁ ♦ డవను చిక్కు, తనరితివె కాని యా పేరు ♦ తగునె నీకు
నౌర నీ కవి యోచింప ♦ నగుట పెద్ద, మత్తరిపుహర్త యలిమేలు ♦ మంగభర్త. 9
సీ. మహదేవమిత్ర శుం ♦ భద్భక్తవనచైత్ర, జలజాతదళనేత్ర ♦ జలదగాత్ర
యరిచయభీమ ని ♦ ర్జరనాథనుతనామ, సుందరజితకామ ♦ సుగుణధామ
కౌస్తుభవక్ష స ♦ త్కమలపుండరీకాక్ష, నర కేశభహర్యక్ష ♦ మురవిపక్ష
యలివేలుమంగచి ♦ త్తాంభోజమదభృంగ, కరుణాలయాపాంగ ♦ చరణగంగ
గీ. మహితనవనీతచోర దు ♦ ర్మదవిదూర, పంచపాండవపక్షక ♦ ర్బ్బగవిశిక్ష(?)
యమరచాతకవారిద ♦ యంబుజపద, కల్మషాత్మవినాశ వేం ♦ కటగిరీశ. 10
కవిజనచకోరచంద్రోదయము, ఆ 2 ప 88, 89.

కాశీవిశ్వేశ్వరస్తుతి

ద్వి. జయ భక్తమందార ♦ సజ్జనోద్ధార, జయ సద్గుణాధార ♦ సంసారదూర
జయ సత్కృపాలోల ♦ శాత్రిశూల, జయ హుతాశననేత్ర ♦ జలజాక్షమిత్ర
జయ మేరుకోదండ ♦ జయ విష్ణుకాండ, జయ నిర్జితానంగ ♦ శశిధవళాంగ
చారుకోమలహాస ♦ చతురవిలాస, గౌరీమనోల్లాస ♦ కాశీనివాస.
హరిశ్చంద్రోపాఖ్యానము. గౌర. భా 2.

సీ. క్షీరాబ్ధిసంభవ ♦ క్ష్వేలానలోగ్రకీ,లావళీనీలకం ♦ ఠాజిరాయ
పవనాశనాధీశ ♦ పర్యంకకంకణ, త్రిస్థమిత్రపు ♦ రాసురాయ

హారీందుచంద్రికా♦జాలస్ఫురద్దేవ, నిమ్నగాకైతవేం♦దీవరాయ
పాపపాకారస♦ద్భక్తలోకానీక, మానసాంభోజాత♦మధుకరాయ
గీ. వసుమతీధరకన్యకా♦వర్తులస్త, నాగరికాశ్మీరసురభిదో♦రంతరాయ
మందిరాయితకైలాస♦కందరాయ, హస్తిచర్మాంబరాయ తు♦భ్యం నమోస్తు.
హరిశ్చంద్రోపాఖ్యానము, అ 4 ప 22

సీ. పుడమియాదు పండెండ్రిందు♦పరియలు చక్రము, లిట్టట్టుఁ గదఁసి♦యట్టితేరు
మనువులతో మిమ్మిది♦పూనినసారథి, నమరిమిత్రంబులై♦నట్టిహారులు
మూఁడగ్నులతోడఁ♦గూడినచాపంబు, వేయితలంగుల♦వెలయునారి
దశవిధాకృతులచేఁ♦దనరినబాణంబు, త్రిపురాకారంబులఁ♦దివురుదృష్టి
గీ. యిట్టి పరికర మెల్లఁ జే♦పట్టి నింగిఁ, బఱచుగురియగుతిగవీళ్ళఁ♦బడ నడంచి
జయముఁ గొన్నట్టి నిన్నెన్న♦శక్య మగునె, కాశికావిశ్వనాథ విక్ర♦మసనాథ.
బలరామక్షేత్రమాహాత్మ్యము, ఆ 2.

కుక్కుటేశ్వరస్తుతి

సీ. చిన్నివెన్నెలతేఁట♦చెన్నైనసికపువ్వు, పసమించు పులితోలు♦పట్టుసాలు
చిలువలరేకిమీఁదు♦బలుమావికపుఁబాలి, వాటంపుఁ జెలిగిబ్బ♦వాహనంబు
గజికిపూజలమెచ్చు♦గారాబుకొమరుండు, పలిగొండకూఁతురు♦వలపుటింతి
కైకైతుటుములెల్లఁ♦జేరి కొల్చెడు బంట్లు, మనువెండిగుబ్బలి♦యునికిపట్టు
గీ. నగుచుఁ జెలువొందభువనంబు♦లనుదినంబు, రమణఁ బాలించునిన్ను సేఁ♦బ్రస్తుతింతు
బుధనుతవిలాస పీఠికా♦పురనివాస, కుముదహితకోటిసంకాశ♦కుక్కుటేశ. 12

సీ. బృందారకామంద♦మందారవీతాఘ, బృందారవిందాక్ష♦వందనీయ
పాటీరవర్ణేందు♦కోటీర గౌరీవ,ధూటీరతాదిత్య♦కోటితేజ
క్షోణీరథాంభోధి♦తూణీరగంగాప్రి,వేణీరవామోద♦పాణిహరిణ
హీహారవాగ్భామి♦నీహీరహారాని, లాహార వర్యాభ♦వాహనార్య
గీ. శర్వ సర్వజ్ఞ దుర్వాహ♦ఖర్వగర్వ
సర్వపూర్వామరోదగ్ర♦శార్వరహర
పారసుకుమార సంతతో♦దారవీర
చారుతరకుక్కుటాకార♦జయ సుధీర. 13

రుక్మిణీపరిణయము, కూ, తి. పీఠిక, ప 19, 20.

భీమేశ్వరస్తుతి

గీ. విశ్వనకు శాశ్వతునకు వి♦శ్వేశ్వరునకు, విశ్వరూపాత్మకునకు మ♦హేశ్వరునకు
శ్రీస్వయంభూమహాసుధా♦స్నిగ్ధలింగ, భీమనాథేశ్వరునకు న♦ర్పింతు మనము.

గీ. భీమ భీమేశ్వరేశ్వర♦భీమనాథ, భవభవారణ్యపావక ♦ భవ్యమూర్తి
భర్గ ఫాలాక్షభసితాంగ ♦ ఫణివిభూష, శిఖిశిఖాభాసమానభ♦జింతు నిన్ను. 14

గీ. శర్వ సర్వేశ్వరేశ్వర ♦ సర్వవంద్య, శర్వ సర్వపరిపాయకు ♦ సర్వధాత
శర్వ సర్వంసహామహీ♦చక్రధరుని, శర్వ వర్ణింతు దేవతా♦సార్వభౌము. 15

శా. వేదాతీతుని వేదవేద్యుని శివున్ ♦ వేదాంతవేద్యున్ భవున్
వేదాంతోపనిషద్రహస్యముఁ జతు♦ర్వేదీవిహారాలయున్
వేదాంగాదిపురాణముఖ్యవిలస♦ద్విద్యాగమప్రక్రియా
వేదిన్నిన్ను భజింతు నెమ్మనమునన్ ♦ విశ్వేశ భీమేశ్వరా. 16

క. కామేశ్వరు నీశ్వరునిం, గామితఫలదానకల్ప♦కముఁ గామరిపున్
గామాతీతుని దేవ, గ్రామణి నిను నాశ్రయింతు ♦ గౌరీరమణా. 17

క. ఆనందజ్యోతిని బర,మానందానందమూర్తి ♦ నవ్యయునిఁ ద్రిలో
కానందామృతదాయి మ,హానందుని వృషభవాహు♦నభివర్ణింతున్. 18

సీ. ఓ మహాలింగంబ ♦ యో మహాదేవుండ, యో మహాత్ముఁడ దేవ ♦ యో మహేశ
యో మహాసంపత్ప్ర♦యోగదీక్షాదక్ష, యో మహాపాపేంధ♦నౌఘదహన
నీమూర్తిసంస్మృతి ♦ నీ నామసంస్మృతి, నీకథాశ్రవణంబు ♦ నిఖిలదురిత
యూథాంధకారసూ♦ర్యోదయం బఖిల క,ల్యాణనికాయసం♦ప్రాప్తిహేతు
గీ. పంచికాకుచకుంభద్వ♦యాంగరాగ, పరిమళాసారవాసిత ♦ బాహుమధ్య
దక్షిణాపథకాశికాం♦తర్విహార, గిరిశ శ్రీభీమనాథ ర♦క్షింపు మమ్ము. 19

క. ఈసప్తమునిస్తోత్రము, వ్రాసినఁ జదివినను వినిన ♦ వర్ణించినఁ గై
లాసపతిదక్షవాటిని, వాసుఁడు జనులకు నభీష్ట♦వరము లొసంగున్. 20

భీమేశ్వరపురాణము, ఆ 5 ప 132, 139.

కోటిలింగేశ్వరస్తుతి

సీ. వేవేలకోటుల ♦ వేఁడివెల్గులపరిభల్, నించువాఁడు పరిభల ♦ మించువాఁడు
వలగొనుభక్తుల ♦ తలఁపులు చేకూర్చి, యేలువాఁ డఘముల ♦ ద్రోలువాఁడు

పరశరంబుఁ గొలువిచ్చి ♦ సద్భక్తనివహములఁ బాలించువాఁడనఘులఁ బూ♦జించువాఁడు
చింతవేమకలఁ దం♦తంతటనే ప్రకాశించువాఁ, డానతుల్ ♦ గాంచువాఁడు
గీ. మెల్లను దనర్చి వెలయు శ్రీ♦యెల్లనుండ, నగనగానీక మందిరుఁ♦డైనవాఁడు
కోటిలింగేశ్వరుఁడు గడుఁ ♦ గూర్మి వెలయ, నగసకపితాపటుస్వామి♦సంగుఁగాత.

ఓషువతీపరిణయము, ఆ 1 ప 12.

సృష్టికై బ్రహ్మయొనరించిన సూర్యస్తుతి

గీ. యోగిజనములెవ్వనిఁ బరం♦జ్యోతి గాఁగ, దలఁతు రఖిలమయాత్ముఁ డై♦పలుఁగు నెవ్వఁ
డరయ సకలంబు నెవ్వని♦యందుఁ గలుగు, నట్టి గవికి మ్రొక్కెద నే స♦మగ్రభక్తి.
ఉ. ఏమహితాత్ముఁ డెవ్వఁడును ♦ నెంతయు వెల్గుచు నుండు ఋగ్యజు
స్సామములైక మూర్తిరుచి♦సంపద నే నిగమాత్ముఁ డర్థమా
త్రామయసూక్ష్మత న్వెలుఁగు ♦ దద్దయు నే త్రిగుణాత్ముఁ డోంకృతి
శ్రీమయలీల సంతతముఁ ♦ జెల్వగు నాగవి నేను మ్రొక్కెదన్. 23
క. శ్రుతిరూపుఁడుఁ గ్రతురూపుఁడు, నతులబ్రహ్మైకరూపుఁ ♦ డాత్మవిచారా
ధితరూపుఁ డాద్యుఁ డవ్యయుఁ, డతితేజుండగు దినేశు ♦ నభినందింతున్. 24
క. అపరిమితమైన నీయుగ్రపువేఁడిమిఁ బొలిసె నెల్ల ♦ ప్రాఁగెడు దేజం
బుపసంహరింపు సృష్టికి, విపరీతము పుట్టకుండ ♦ విశ్వమయాత్మా. 25

మార్కండేయపురాణము, ఆ 7 ప 81, 84.

అదితియొనరించిన సూర్యస్తుతి

క. పరమంబై సూక్ష్మంబై, పరిపూర్ణంబై సుషుమ్నఁ♦ బ్రభవంబై యు
స్థిరమైన బ్రహ్మతేజము, ధరియించిన నీకు మ్రొక్కె♦దను నే ద్యుమణీ. 26
క. జగముల నుపకారంబుగఁ, దగుతేజ ముదయించుచున్న♦తాపకవిలస
న్నిగమమయతీవ్రమూర్తికి, గగనమణికి మ్రొక్కెద న్ప్ర♦కాశితభక్తిన్. 27
క. ఘనవర్షార్థము రసమో, చనము జేయుచును సకల♦ జగముల కాప్యా
యనకరమగు రూపము గల, ఘనాత్ముఁడగు నీకు వినుతిఁ♦ గావింతు రవీ. 28
గీ. బ్రహ్మ కేశవ రుద్రరూ♦పములు నీవ, యింద్ర పావక యమ జల♦ధీశ పవన
ధనదరూపము నీవ చం♦ద్రధర మేదినీధ్ర భూవార్ధిరూపము♦లీవ తరణి. 29
క. యోగములను సతతాంత, ర్యాగములను నిను భజింతు ♦ రనిను పగ్వ్రాల్
యోగులు త్రిదివాత్మయసుఖ, భోగంబులకై సమస్త ♦ భువనస్తుత్యా. 30

మార్కండేయపురాణము, ఆ 7 ప 92, 98.

తృతీయభాగము

విశ్వకర్మ యొనరించిన సూర్యస్తుతి

చ. కనదరుణాంబుజాతనవకాంతి నుదంచితభూరిచాటుకాం
చనరుచిఁ దప్తతామ్రవిలసద్ద్యుతి నుత్పలసత్ప్రవాళదీ
ప్తి నిజతనూద్గతాంశుతతి దిక్కులఁ బర్వ వెలుంగనొప్పు నీ
దినమణికి న్నభోమణికి దేవశిరోమణి కేను మ్రొక్కెదన్. 31

చ. ఘననిబిడాంధకారరిపుఖండనచండమయూఖరాజిచే
ననుదినము న్ప్రభాతమున యందమృతాంశుమరీచి వేఁడిగా
వనజము లుల్లసిల్లఁగఁ దొవల్ మొగుడన్ బ్రథమాద్రిఁ బొల్చు నీ
దినమణికి న్నభోమణికి దేవశిరోమణి కేను మ్రొక్కెదన్. 32

చ. దినకరయుష్మదీయతను తేజము ద్రచ్చెద భక్తి నీకు వం
దన మొనరించుచు న్బహువిధంబుల నిన్ను నుతించుచు న్దయ
న్నను శుభదృష్టిఁ జూడుము సనాతనకారుణికాగ్రగణ్య య
త్యనుపమపుణ్యసర్వనిగమాత్మక నన్ను ననుగ్రహింపుమీ. 33

మార్కండేయపురాణము, ఆ 7 ప 122, 126.

బ్రాహ్మణగణ మొనరించిన సూర్యస్తుతి

సీ. ఆదిత్యు సూర్యుని సర్యముఁ బూషు స్వ,భాను దివాకరు భాను సవితృ
సత్వరుఁ జరము పీతాసితవర్ణుని, భాస్కరు దుష్ప్రేక్ష్యుఁ బంకజాప్తు
రవిఁ బ్రళయాంతకు రక్తపీతుని దీప, దీధితి సవితర్క్యు దీర్ఘరూపు
యజ్ఞాగ్నిహోత్రవేదావస్థితుని యోగి, నిత్యు ననంతుని నిగమవేద్యు
గీ. సాధ్యు మిత్రుని నఖిలలోకైకకర్తృ, వ్యక్తగుణయుక్తుఁ బరమదయానురక్తు
శాంతు నిన్నుఁ బ్రభాకరు శరణు వేఁడి, సంతతము నినుఁ గొల్తుమనంతభక్తి.
క. మర ధనుజ ఖచర కిన్నర, గరుడోరగ సిద్ధ తారకాగ్రహములయం
దరయంగ నధికతేజ, న్స్ఫురితుండగు దేవు శరణుఁ జొచ్చెద మర్థిన్. 35
గీ. గగనముననుండి నిజమయూఖములఁ జేసి, యవనితలమును దిశలను నంతరిక్ష
మును వెలింగించుచును వ్యాప్తమూర్తిఁ దాల్చి, పరగు దేవు నిఁగొలుతుము శరణు వేఁడి.
ఆ. అరయ బ్రహ్మ యన మహాదేవుఁ డనవిష్ణు,డనఁ బ్రజాపతి యన ననిలుఁ డనఁగ
సంవత్సరం బనంగ నమరుఁ దా నే దేవుఁ, డట్టి భానుఁ గొల్తు మర్థితోడ. 36

మార్కండేయపురాణము, ఆ 7 ప 156, 159.

అగ్నిస్తుతి

శా. భూతాధారుఁడ వై మహాధ్వరకళా♦పూజ్యుండ వై యాగమ
వ్రాతస్తుత్యుఁడ వై సురార్చితుఁడ వై ♦ బ్రహ్మణ్యదేవుండ వై
శ్రౌతస్మార్తశుభక్రియాధిపతి వై ♦ శాంతాంతరంగోజ్జ్వల
జ్యోతీరూపుఁడ వై వెలుంగు నిను సం♦స్తోత్రింపఁ బావర్తున్ శిఖీ. -

క. దేవతలకు నీవ ముఖము, దేవతలకు నీవ బ్రతుకుఁ ♦ దెరువు హుతవహా
దేవతల కెల్ల నాత్మవు, నీవ సకలదేవతలును ♦ నీ ప్రాణంబుల్. 39

శా. నీకుం జెప్పుడు వేల్చు హవ్యములు ♦ మేఘసమూహమై వర్షము
న్రేయ న్మేదిని నోషధుల్గలుగుఁ ద♦త్సస్యవ్రజశ్రేణి దీ
ర్ఘాయుర్వృద్ధి వహించి యధ్వరము లు♦ద్యత్ప్రీతిఁ గావింపఁ గా
నా యజ్ఞంబులఁ దృప్తిఁ బొందుదురు నా♦కాధీశ్వరుల్ పావకా. 40

క. జలముల నీవ సృజించితి, జలముల యగ్ని యగు నీకు ♦ జనన మొనర్చెన్
జలములు నీచేఁ బక్వ,మ్ములగుచుఁ బ్రాణులకుఁ జేయుఁ♦బుష్టి హుతవహా. 41
మార్కండేయపురాణము, అ 7 ప 50, 53.

సీ. పావకశిఖి సర్వ♦భక్షణపవనాప్త, విజయ ధనంజయ♦వీతిహోత్ర
సప్తజిహ్వానల♦జ్వలనధూమధ్వజ, స్వాహామనోహర ♦ లోహితాక్ష
శుక్లమేషారూఢ ♦ శుద్ధజటాబద్ధ, గౌరవర్ణారుణ♦కమలనయన
తపనయజ్ఞేశ్వర♦దహనశిఖివహ్ని, యాశుశుక్షణికామి♦తార్థఫలద
గీ. దేవవదనద్విమస్తక♦ త్రిదశవంద్య, సకలజీవాత్మకస్థ వి♦శ్వప్రకాశ
రూఢచారిత్ర విశ్వాన♦రునినుపుత్ర, యతిపవిత్ర నమస్కార ♦ మగ్నిహోత్ర.

గీ. నీవలనఁ దృప్తిఁ గాంతురు ♦ నిర్జరులును, తనియ యజ్ఞఫలం బిచ్చు♦దాతవీవు
నీవె కనుపట్టువేల్పవీ♦నిఖిలమునకు, ఘనుఁడ నినుఁబోలు దైవంబు♦గలదెజగతి.

ఆ. గంగమొదలునదులు ♦ కడలిలోపలఁ బడ్డ, నీరు పెల్లుపొంగి ♦ నింగి ముట్టి
వెల్లివిరియకుండ ♦ విలయ మొందింతువు, పానశక్తి నీదె ♦ బడబవహ్ని. 44
యాజ్ఞవల్క్యచరిత్రము, అ 2.

సీ. నిఖిలాగమస్తోత్ర♦నిరుపమతేజఃప్ర,చార మేషారూఢ♦గౌరవర్ణ
లోహితాంబక జటా♦వాహ చతుశ్శృంగ, సప్తజిహ్వ త్రిపాద♦సరసిజాప్త

ఖండలకముదాప్త♦మండలస్థితహరి, దంబరనేత్ర వి♦లంబచరిత
జగదంతరాత్మక♦సజ్జనపూజిత, సకలభువనసమ♦స్కారవిభవ
గీ. యమితసత్సంగ గురునిర్మ♦లాంతరంగ, పరిణవవర్ణానుషంగ శ్రీ♦పావనాంగ
భక్తచిత్తాబ్జభృంగ వి♦పక్షభంగ, వరదయాపాంగపాప తి♦మిరపతంగ. 45
చ. దివిజులు నీముఖంబున నె♦ తృప్తి వహింతురు వేద మెప్డు ని
న్నవనిఁ బరాత్పరుండవను♦ సాహవనీయము దక్షిణాగ్నిసం
భవమగునీదు మేనను శు♦భత్రిదపావనరూప యోకరితూ
త్సకలనపరిమోదముని♦సన్నుతభావుకచిత్తసంయుతా. 46
ఆ. యజ్ఞకర్త వీవు♦ యజ్ఞేశ్వరుఁడ వీవు, యజ్ఞభోక్త వీవు♦యజ్ఞపురుష
యజ్ఞ యజ్ఞఫలద♦యజ్ఞనియంత్రిత, యజ్ఞపాలదేవ♦ యగ్నిదేవ. 47

ఓఘవతీపరిణయము, ఆ 3 ప 202, 204

మహేంద్రస్తుతి

సీ. బల వృత్ర నముచి జం♦భ పులోమముఖదైత్య,వనవహ్ని హేతి యె♦వ్వాని హేతి
చిత్రసంగరజయ♦శ్రీకరగరిమాణ ని,ర్వహణనిపుణ మె♦వ్వాని హస్త
మనఘకర్మార్జిత ♦ ఘనతరైశ్వర్యని,ర్వ్యథపుణ్యలోక మె♦వ్వాని లోక
మసమానకారుణ్య♦రసవర్షిలోచన, వనజనికాయ మె♦వ్వాని కాయ
గీ. మమర వనమధ్యకేళిసౌ♦ధాంతరాళి, వర్ణ్యతరసంప్రచరణ మె♦వ్వాని చరణ
మట్టి లోకైకవందితు♦ నప్రమేయు, నిన్ను వర్ణింపఁగా నేర్తు♦నే సురేంద్ర.
శా. వంశారణ్యముఁ గాల్చు పావకుగతిన్ ♦ వర్ధిష్ణువై విద్విష
ద్వంశారణ్యము నిర్దహించు భవదు♦ద్దామప్రతాపాగ్ని శి
తాంశుస్ఫూర్తులు సంశ్రితావళికి నీ♦యాకారరేఖల్ త్రియ
త్రింశత్కోటిసుపర్వనాథుఁడవు కీ♦ర్తింప న్నినున్ శక్యమే. 49
గీ. తగఁ బరాగము గప్పిన♦ తమ్మికోలను,మాడ్కి హరిచందనాలిప్త♦మగుచు వేయి
గములతో నొప్పు నీయొడగ్రిపదీప్త, తనువుఁ గీర్తింప నేర్తునే♦ యనిమిషేంద్ర.

నిరంకుశోపాఖ్యానము, ఆ 4 ప 117, 119.

దత్తాత్రేయస్తుతి

సీ. నిజగర్భగతజగ♦న్నిచయ మారయుఁలీల, నంతర్ముఖాపాంగుఁ♦డైనవాని
నలినజాండాప్రవృత్తి♦ నాభివీథికి సేర్చు; రీతి నక్షుసరంబుఁ♦ద్రిప్పువాని

శ్రితులాత్మయందనిల్పుటఁ దెల్పు తెఱఁగున, నవరసస్థాయిభావముఁ [illegible] గానిఁ
దనపూనినధరిత్రికి నలోలతఘటించు, పగిది జటిలవృత్తిఁ [illegible] గానిఁ
గీ. బ్రాక్తనస్వీయదామోదరత్వ మెఱుఁగఁ, జేయుగతి యోగసత్త్రీకఁ జెలఁగుదాని
యోగముద్రికసూచితామ్యతచరిత్రిఁ, దైనవాని దత్తాత్రేయమౌనిఁ గొలుతు.

మ. యతిలీలాయితదత్తచిత్తుఁ డగుపద్మాక్షుండు విశ్వావన
స్థితికిన్ రాజునొనర్చి యాత్మభుజసేతిన్ సర్వసౌభాగ్యయో
గ్యత యెల్లం గరుణించు నాఁగఁ గృతవీర్యాత్మపనూతి న్నిరా
హతచక్రేశ్వరవృత్తిగా మనుచు దత్తాత్రేయుఁ గీర్తించెదన్. 51

మ. కమలాకాంతున కెంత సత్కృపయొ లోకశ్రేణిపై బ్రహ్మశ
క్రమహేశాదుల నప్పు కీజగము యోగక్షేమముం గాంచు ని
య్యామునం దానె చరించు నెల్లెడల దత్తాత్రేయయోగీంద్రుఁడై
పమునన్ దీమలఁ బోద్రిచుచున్ ఖలులయుచ్చాటియంబు వారించుచున్. 52

సీ. ఈముని మునివేశ్వనెనయునక్షుసరంబు, పద్మాక్షువిస్ఫూర్తిఁ జరిఘసల్లె
నీయతి యతిపుణ్యధృతిఁ గాంచుకుండిక, తీర్థపదఖ్యాతిఁ దేజరిల్లె
నీయమి యమితసత్కృపఁ గన్నయాజినంబు, నీలవర్ణనిరూఢి నిష్పటిల్లె
నీశమి శమితాఘవృత్తినూనినదండ, మురుతరానంతపైఖరిఁ దనర్చెఁ
గీ. దన పరికరంబు లెల్ల నిట్టనుపమాచ్యుతప్రభావంబులై మించఁ దా ధరిత్రి
నరుదయోగీశ్వరేశ్వరుఁడగుటయునగఁ, బొలుచు ధన్యుడు దత్తాత్రేయుఁ బొగడఁ దరమె.

మ. అనువొప్పం బరమాచలాత్మఘటితోద్యత్కుండలిస్ఫూర్తిచే
ఘనపంకాబ్ధిమదించి నిత్యతరయోగశ్రీనితాంతోపగూ
హనరోమాంచసమంచితాంగుఁడగు దత్తాత్రేయనారాయణుం
డనవద్యామృతసారము న్విబుధలోకాధీనముం జేయఁడే. 54

చంద్రభానుచరిత్రము, అ 1 ప 48, 50.

రామేశ్వరస్తుతి

సీ. రామనాథాయ పురచ్ఛిదే శంభవే, పరమేశ్వరాయ తుభ్యం నమోస్తు
పర్వతకన్యకాపతయే నమోస్తుతే, నాగేంద్రముఖగుహానందనాయ
రవిశశివహ్నినేత్రాయ కపర్దినే, దేవాయ సోమాయ తే నమోస్తు
కరుణార్ణవాయ మార్కండేయభయభిదే, విభవే నమస్తే కవిస్తుతాయ

గీ. సాక్షిణేనమ ఉగ్రాయ ♦ శంకరాయ, నీలకంఠాయ భీమాయ ♦ నిర్మలాయ
శూలినే సకలజ్ఞాయ ♦ సుస్థిరాయ, మదనవీర్యహరాయ న♦మశ్శివాయ. 55

ఆ. దేశకాలభేద ♦ దిగభిన్నమేవస్తు, వద్వితీయ మగుచు ♦ నమరు నెద్ది
అట్టి భేదవిరహి♦తాత్మ మీశ్వరు రామ, నాథు నభవు లోక♦నాథుఁ గొల్తు. 56

సీ. జన్మజరామృత్యు♦సలిలపరిపూరంబు, సంతాపబడబాగ్ని ♦ సంకులంబు
దారపుత్రక్షేత్ర ♦ ధనవీచినికరంబు, దుష్టరోగవ్యాళ ♦ దుస్సహంబు
కామాదిపరిపంథి♦గణఘోరమకరంబు, విషయస్పృహాఫేన♦విలసితంబు
బహుళదారుణవిప♦త్ప్రాలీనవారంబు, బుజ్జదజాండకుం♦భవ్రజంబు

గీ. భవ దుదారపదాంభోజ♦భక్తిపోత, మనఁగఁ దగు భవజలరాశి♦యందు మునుఁగు
చున్న నన్నుద్ధరింపు మ♦హ్యద్రిజాంగ, వృషభరాజతురంగ రా♦మేశలింగ.

ఉ. పాపము లాచరించియును ♦ బాయక మర్త్యుఁడు రామనాథు ని
న్నోపికఁ జేరి భక్తిభర♦ముల్లసిలం బ్రణమిల్లెనేని త
త్పాపసమూహ మంబురుహ♦బాంధవబంధురదీప్తిపుంజని
ర్వాపితఘోరసంతమస♦రాశిగతిన్ లయ మొందు గొబ్బునన్. 58

క. రామేశ నిన్నుఁ జూచి ప్రణామముఁ గావించి కొలుచు ♦ నరుఁ డురుబాధా
ధామమగు మాతృగర్భ,గుహామధ్యము మగుడఁ జొరక ♦ యమృతముఁ జెందున్. 59

సీ. రామేశ మేశని♦రంతరపూజిత, జితపురానుగసురా♦శ్రితసుచరణ
రణభయంకరకర ♦ ప్రవిలసత్సారంగ, రంగద్ధవేంద్రతు♦రంగరాజ
రాజశేఖర ఖరా♦రాతిదోషవిదార, దారసంత్యక్తశ♦రీరభాగ
భాగమనీరుద్ధ♦బహుసూర్యసూర్యబ్జ, దినకటకరటికృ♦త్తికృతవసన

గీ. సనకముఖమునిరంజన ♦ జననరహిత, హితసదాచారచారణ♦స్తుతవిహార
హారదహిపాలపాలనా♦యత్తచిత్త, చిత్తభవభూతివిలసిత♦సితనిజాంగ. 60

రామేశ్వరమాహాత్మ్యము, ఆ 4 ప. 12 118.

అగస్త్యస్తుతి

సీ. ఏవారిరాశిలో♦నించువిల్తునితల్లి, కలుము లీనెడు వాలు♦గంటి పుట్టె
వేల్పులవేలుపు ♦ వెన్నుఁ డేమున్నీటఁ, బడగపానుపుమీఁదఁ ♦ బవ్వళించె
లచ్చికన్నియ యాడు♦నచ్చనగుండ్లునాఁ, గొండలేవార్ధిలో♦నుండు నొకట
వేఁడిపంటలచేఁదు♦విత్తె యేయోధిలోఁ, బొడమి యీశ్వరకంఠ♦భూష యయ్యె

గీ. నట్టి యాచుక్క మగవాని నయ్యనోయ్య, గొంటి వాపోశనం బొక్క గ్రుక్క నీవు
నీ ప్రభావంబు లోకముల్ వర్ణింపఁగలఁడె, పరమపుణ్యాయగస్త్యతాపసవరేణ్య.

రామాభ్యుదయము, ఆ 5 ప 121.

యాజ్ఞవల్క్యస్తుతి

సీ. సంయమితిలక నీ సరసవాక్యంబులు, పరికింప వేదాంత భాషణములు
పరమఋషీంద్ర నీ కరుణాకటాక్షంబు, లఖిలంబులకు జీవనౌషధములు
ధరణీసురేంద్ర నీ యురుతరక్రోధము, ల్దావపావకశిఖాధారణములు
సజ్జనశ్రేష్ఠ నీ సభ్యనైష్ఠికములు, సకలపురాణానుసమ్మతములు
ఆ. దినము నీ వొసంగు దీవనల్ నృపతుల, భూరిసంపదలకుఁ గారణములు
నిన్ను సన్నుతింప నే నెట్లు నేర్తును, యాజ్ఞవల్క్యమునికులాగ్రగణ్య. 62

యాజ్ఞవల్క్యచరిత్రము, ఆ 2.

సూతస్తుతి

క. హస్తామలకీభూత సమస్తపురాణార్థజాత మాధవచరణ
న్యస్తహృదయాంబుజాత నిరస్తాఘవ్రాతరోమహర్షణజాతా. 63

సుమనోమనోభిరంజనము, ఆ 1 ప 47.

వాసుకిస్తుతి

ఉ. అరిది తపోవిభూతి నమరారులబాధలు వొందకుండఁగా
సురగుల నెల్లఁ గాచినమహోరగనాయకుఁ డానమత్సురా
సురమకుటాగ్రరత్నరుచిశోభితపాదున కద్రినందనే
శ్వరునకు భూషణం బయినవాసుకి మాకుఁ బ్రసన్నుఁ డయ్యెడున్. 64

భారతము, ఆది. ఆ 1 ప 105.

సీ. పాలయల్క నొకవేళఁ బలుకనిపార్వతి, వెఱపించి కూర్తువు విశ్వనాథుఁ
బావనబ్రహ్మక పాలమాలికలజో, డౌదు వొక్కొకనాఁడు హార మగుచుఁ
బడగమానికపుఁజెక్కడపుఁగీల్కంకణం, బగుదు వొక్కొకయెడ హస్తమునకుఁ
గన్నెగేదగిరేకు కమ్మతావులు వెల, యింతు వొక్కొకచాయ నింపుగాఁగ

సీ. కన్నిభంగులఁ జూడఁ గ◆ కైశ్వర్యమునకు, నీవెకా కెవ్వ రున్నారు◆నిక్క లాప్ర
లట్టి నిన్నుఁ బరికింపఁ◆దలఁప యగునె, ప్రణుతగుణగణ్యా వాసుకి◆ఫణివరేణ్యా.

దశావతారచరిత్రము, ఆ 2.

తక్షకస్తుతి

ఉ. గోత్రమహామహీధరని◆కుంజములన్ విపినంబులం గురు
క్షేత్రమునం బ్రకామగతి◆ఖేలన నొప్పి సహాశ్వసేనుఁడై
ధాత్రిఁ బరిభ్రమించుబల◆దర్పపరాక్రమదక్షుఁ డీక్షణ
శ్రోత్రవిభుండు తక్షకుఁడు ◆ శూరుఁడు మాకుఁ బ్రసన్నుఁ డయ్యెడున్. 66

భారతము, ఆ 1 ప 107.

నదీస్తుతి

క. పావనగుణానుభావము, భావనగావింప నెట్టి◆పరమనదులు నీ
కావేరికి సదృశంబులు, గా వేరికి నైనఁ బొగడ◆గా వెరవగునే. 67

లయ. ఈనది ప్రవాహయుగ◆ళీనిభవిభాసితభు,జానియుతరంగిసద◆నూనపరిరంభం
బీనది భజన్నిఖిల ◆ మానవమనఃకలుష, తానిరసనాతిపటు◆తానుకజలౌఘం
బీనది సమస్తతటి◆నీనికరపుష్కరత, రానుపమచిద్విభవ◆ దానమహనీయం
బీనది పవిత్రతర◆మీనది శుభైకనిధి యీనది విముక్తికి ని ◆ దానము గణింపన్.

ఉత్సాహ. అమితరంగధామలక్ష్మి ◆ నరయఁ బృషతమణినికా
యములఁ బూజ సేయఁ దాల్చి◆నట్టి సేతభుజసహ
స్రములు గాని జలరుహములు ◆ జలరుహములు గావు భం
గములు భంగములును గావు ◆ గణన సేయ నీనదిన్. 69

మానిని బంగరుచేలయుఁ బద్మనిభాక్షులుఁ ◆ బాహుచతుష్కము భవ్యవిభో
గ్నంగికశంఖసు◆దర్శనశార్ఙ్గగ◆దాముఖచిహ్నము తత్త్వము నీ
లాంగము నీనది యకార సృజించు ని◆జాశ్రితదేహికి నంతికప
ద్రంగళయానుఁ దిరంబుగ జూచి క◆దంబిగివో చతురత్వ మనన్. 70

కళాపూర్ణోదయము, ఆ 2 పద్య 137–140.

శా. తాసైరింపక పర్ణయుండఁగ భవ◆ద్గర్భమ్మునం దాల్చి తే
జోవిన్యస్తహవ్యవాన్ శరజన్ముఁ గాంచి యలనీ◆హారక్షమాభృత్సుతా

రీసాపత్న్యముఁ గన్నమోహపుఁబురం♦ధ్రీరత్నమా దీపకా
వే సర్వజ్ఞుఁడు నిన్ను నేల దలపై ♦ నెక్కించుకో జాహ్నవీ. 71

క. పెల్లుసెగఁ జల్లువిసమా, తెల్లనివోర కుతికమోవఁ ♦ దిని బ్రతుకుటనీ
చల్లఁదనమ్మునఁ గాదే, కల్లోలవతీమతల్లి ♦ గంగాతల్లీ. 72

క. పువ్వారుఁబోఁడివై సరి, యెవ్వారున భీష్ముఁ గాంచి ♦ యింపొందితివి
వవ్వాని యెఱుఁగుదువె మా, యవ్వా పోషింపఁ బాడి యగు ♦ నను నితపుస. 73

క. తల నీ గంగాతీర్థము, చిలికినవాఁ డీశ్వరుండు ♦ చేరెఁడు లోఁ గోఁ
గలిగినఁ దరఁగలఁ దేలుం, గలిగినఁ దన్మహిమ వెన్నఁ ♦ గాఁ దర మగునే. 74

క. మునుకలు గంగానదిలో, నొనరించుటకన్న భాగ్య ♦ మున్నదె ? యనుచున్
మునుకలు గంగాదిగి పరి,జనములు కైలాగొసంగ ♦ స్నానోన్ముఖుఁడై. 75

విజయవిలాసము, ఆ 1 ప 114, 120.

సీ. కృపయును మేధయుఁ ♦ గీర్తియు సిద్ధియు, శ్రద్ధయు బుద్ధియు ♦ క్షమయు నీవ
సంధ్యయు రాత్రియు ♦ శశియందుగల్గు కాంతియుఁ బావకునియందు ♦ దేజమీవ
రవియందు ప్రభయు స♦రస్వతి గాయత్రి, సావిత్రి స్వాహయు ♦ స్వధయు నీవ
లక్ష్మియు గౌరియు ♦ లజ్జయుఁ దుష్టియు, శాంతియు భూతియు ♦ దాంతి నీవ
గీ. నీవ యన్వీక్షికీదండ ♦ నీతు లనఁగ, యజ్ఞవిద్యయు నాత్మవి ♦ ద్యయును నీవ
మతిత్రయీవార్తలును మహా ♦ మతియు నీవ, సర్వమును నీవ సురమాన్య ♦ జహ్నుకన్య.

జాహ్నవీమాహాత్మ్యము, ఆ 4 ప 16౨.

సీ. అఖిలలోకేశ్వరి ♦ కాదిశక్తికి జగ, జ్జననికి మాయకు ♦ శంభుపత్ని
కామ్నాయవేద్యకు ♦ నపవర్గధాత్రికి, పరమకల్యాణికి ♦ పావనికిని
జలజోద్భవస్థాన ♦ సౌధాధిరోహణి, శ్రేణికి శుభవిత్త ♦ సేవధికిని
భరతఖండక్షమా ♦ భరణముక్తాహార, వల్లికి భవదుఃఖ ♦ వనధితరికి
గీ. కపిలమునివరదృగనల ♦ తప్తసగర, తనయసురపదసౌఖ్యసం ♦ ధాయినికిని,
గామితార్థైకవితరణ ♦ కల్పలతకు, నీకుఁ బ్రణతి భగీరథ ♦ నృపకుమారి. 77

జాహ్నవీమాహాత్మ్యము, ఆ 4 ప 166.

శా. గంగాసంగమ మిచ్చగించునె మదిన్ ♦ గావేరి దేవేరి గా
నంగీకారమొనర్చునే యమునతో ♦ నానందమున్ బొందునే
రంగత్తుంగ తరంగ హస్తముల నా ♦ రత్నాకరేంద్రుండు నీ
యంగం బంటి సుఖించునేని గుణభ ♦ ద్రా తుంగభద్రానదీ! 78

పాండురంగమాహాత్మ్యము, ఆ 1 ప 189.

స్రగ్ధర. నీరన్ధ్రారాజ్యభృంగే ♦ నిరుపమకరుణో ♦ న్నిద్రభద్రాంతరంగే
తీరప్రోద్యత్కుటుంగే ♦ నివిజమునికృతో ♦ దీర్ణవాక్యప్రసంగే
ధీరవ్రాతానుషంగే ♦ గ్సృతపవనముఖో ♦ ద్దీర్ణగంగత్తరంగే
పారావారాంగసంగే ♦ భవభయచకితం ♦ పాహిగంగే శుభాంగే. 79

వాసవదత్తాపరిణయము, ఆ 4 పద్య 49.

సంస్కృతకవిస్తుతి

శా. లోకాలోకపరీతభూచరమహా ♦ లోకోపకారంబుగా
శ్రీకల్యాణకరోరుకావ్యచయముల్ ♦ సిద్ధంబుఁ గావించి సు
శ్లోకుల్ పుణ్యమతుల్ జగద్గురువులై ♦ శోభిల్లుచున్నట్టి వా
ల్మీకిన్ వ్యాసమయూరబాణకవికా ♦ ళిదాసులం గొల్చెదన్. 80

సీతారామాంజనేయసంవాదము, పీఠిక. ప 9.

ఆంధ్రకవిస్తుతి

ఉ. నన్నయభట్టు వాంధ్రికవి ♦ నాథుఁ దిక్కనసోమయాజినిం
బన్నగ సోమనత్కవిని ♦ భాస్కరబమ్మెరపోతరాజులన్
మున్న ప్రసిద్ధిఁ గాంచుకవి ♦ ముఖ్యుల నందఱ నెమ్మనంబులో
నెన్ని నమస్కరించెద న ♦ భీష్టఫలాప్తిదనర్చునట్లుగాన్. 81

సీతారామాంజనేయసంవాదము, పీఠిక, ప 12.

వ్యాసస్తుతి

మ. వివిధామ్నాయలతాలవాలధిషణా ♦ విఖ్యాతవిజ్ఞానదీ
పవిభాలోకితలోకవర్తనుఁ గృపా ♦ పారంగతున్ సాంఖ్యయో
గవిదు న్భారతసంహితావిరచనా ♦ కల్పున్ దపోనిత్యు సా
త్యవతేయుం గృతకృత్యుఁ గొల్చెద ము ♦ నీంద్రస్తుత్యు నత్యుత్తమున్. 82

మార్కండేయపురాణము, ఆ 1 ప 7.

క. వినుతింతు వసిష్ఠుఁ గవితా, జనకు రఘుస్వామి పుణ్య ♦ చరితాంబుధిఖే
లనపరుఁ బ్రాచేతసు వ్యా, ద్యనరుహాసన్నిహితశివుని ♦ వల్మీకభవున్. 83

క. పంచమవేదగ్రథనవి,రించను బ్రహ్మర్షిగణవ రేణ్యుం ద్రిదశా
ర్చ్యంచితు నిశ్చలసత్కరు,ణాంచదపాంగుని బరాశ రాత్మజుఁ దలఁతున్. 84

రామేశ్వరమాహాత్మ్యము, ఆ 1 ప 9, 10.

మ. నవచిత్రధ్వనిజాతిరీతులఁ బద న్యాసంబులం జూపఁగాఁ
గవితానర్తకిఁ బంచమశ్రుతిసభం గౌశల్య మేపారఁ దాం
డవితంగా నొనరించి మించి భరతా మ్నాయాధికానన్యమున్
స్తవనీయంబుగఁ జేయువ్యాసముని డెందంబందు భావించెదన్. 85

సుమనోమనోభిరంజనము, ఆ 1 ప 10.

వాల్మీకిస్తుతి

మ. కవిలోకాద్యుని హృద్యపద్యకవితా కల్పుం ద్రిలోకీజన
శ్రవణానందన రామకీర్తనకథా సందర్భదక్షు న్మునీ
ప్రవరు న్సన్నుతపఃప్రభావవిభవ ప్రఖ్యాతు వాల్మీకిఁ ద
త్త్వవిదు న్నిర్మలసత్త్వ సంతతము సత్సత్కీర్తిం బ్రశంసించెదన్. 86

మార్కండేయపురాణము, ఆ 1 ప 8.

మ. తొలుత న్శ్రీవాక్కులహంసి సర్వసుమన స్తోమస్తుతాస్తోకది
వ్యలసద్రామకథాసుధాలహరికా వారంబులం దేలఁగాఁ
దులనాతీతకనత్కవిత్వకలనా గ్ధోరణ్యుపేతంబుగా
మెలఁగంజేసిన యాదిసత్కవిని వాల్మీకిం బ్రశంసించెదన్. 86

సుమనోమనోభిరంజనము, ఆ 1 ప 9.

కవిత్రయస్తుతి

క. భారతముఁ దెలుఁగుజేసిన,ధీరాత్ము న్నన్నయార్యుఁ దిక్కనమఖి సం
భోరుహభవనిభు నెఱ్ఱన,ధీరత్నము నాత్మలో నుతింతు స్సభక్తిన్. 87

రామేశ్వరమాహాత్మ్యము ఆ 1 ప 12.

నన్నయభట్టస్తుతి

ఉ. సారకథాసుధారస మజస్రము నాగళపూరితంబుగా
నారఁగఁ గ్రోలుచు న్జనులు హర్షరసాంబుధిఁ దేలునట్లుగా

భారతసంహితన్మును ద్రి◆పర్వము లెవ్వఁడొనర్చె నట్టి వి
ద్యారమణీయు నాంధ్రకవి◆తాగురు నన్నయభట్టుఁ గొల్చెదన్. 88

మార్కండేయపురాణము, ఆ 1 ప 9.

తిక్కనస్తుతి

చ. ఉభయకవిత్వతత్త్వవిభ◆వోజ్జ్వలు సంపదితాధ్వరక్రియా
ప్రభు బుధబంధుభూరిగుణ◆బంధురు భారతసంహితాకథా
విభుఁ బరతత్త్వబోధను స◆మీనపరాశరసూను సంతత
త్రిభువనకీర్తనీయయశుఁ ◆ దిక్కకవీంద్రునిఁ గొల్తు భక్తితోన్. 89

మార్కండేయపురాణము, ఆ 1 ప 10.

విశ్వకర్మస్తుతి

క. వేయివిధంబుల నినుఁ బ్రార్థేయులమై పిలిచినాము ◆ తీగని ప్రేమన్
మాయుంచఁబోకు మాయెడ(?), మాయయ్య విశ్వకర్మ◆మముఁ బ్రోవఁగదే.
క. జగముల్ కల్పనఁ జేసిన, భగవంతుఁడ! సర్వమూర్తి ◆ పాలన! దేవా
యుగముల సన్నియుఁ గడపిన, మగవాఁడవు విశ్వకర్మ◆మముఁ బ్రోవఁగదే. 91
గీ. దీనరక్షణ సర్వేశ ◆ దివ్యరూప, అంతకుఁ బ్రభువ యవ్యక్త◆యమలతేజ
విశ్వభర విశ్వకారణ ◆ విశ్వకర్త, విశ్వపర విశ్వరక్షణ ◆ విశ్వకర్మ. 92

సనారీవిశ్వేశ్వరసంవాదము, ఆ 1 ప 192, 193, 206.

బ్రహ్మవర్ణనము

ఉ. తారతుషారహారహిమ◆గామనితాంబుజశారదాభ్రమం
దారనిభోజ్జ్వలం బగుచుఁ ◆ దద్దయు వేగ మరాళవాహుఁడై
భూరిగుణాకరుం డమృత◆భుక్పతివంద్యుఁడు ధాత వచ్చె వి
(స్ఫా)రుఁడు భారతీవిభుఁడు ◆ పార్వతినాథునిఁ గొల్వ భక్తితోన్.(?) 93

వీరభద్రవిజయము, ఆ 1 పే 7.

సీ. తాతలతాత నె◆త్తమ్మికెయ్యపుఁబట్టి, వేలుపుపెద్ద వా◆వెలఁదిమగఁడు
తపసులమొనగాఁడు ◆ తరుములజట్టికాఁ, డెల్లవిద్యలనెఱ◆నెఱుఁగుజాణ
ముక్కంటిసారథి ◆ ముల్లోకములఁజేసి, నంటకచేయు స◆న్నసువుకాఁడు
పంచాళిరాయంచఁ ◆ బలిసియాడెసుకొంతు, కైలాటకపుమునిఁ ◆ గన్నతండ్రి

గీ. జగతి నేరికిఁ దన ప్రాలు ♦ మిగులరాని, బిరుదు లేకరి సేయఁ ♦ బ్రసంగహారి
వార్ధి మొగముల జేసెఁ దు ♦ న్నతి దలిర్ప, నచటి కేతెంచు టంచు నీన ♦ యను మనఁ ద్రిమిక్కి.
శ్రీరంగమాహాత్మ్యము, ఆ 3 ప 485.

సీ. వాగీశ్వరీ వక్త్ర ♦ వనజ సారంగంబు, కలహాభోజన మౌనిఁ ♦ గన్న తండ్రి
సప్తలోకీ చరా ♦ చర కల్పనాచణుఁ, డామ్నాయరత్నాక ♦ రాకరుండు
కలశాబ్ధిశాయి పొ ♦ క్కిలి తమ్మి పసికందు, తోయజాతాస్త్రుని ♦ తోఁడఁబుట్టు
పాలును నీరు నే ♦ ర్పఱచు తత్తడి రౌతు, కడుపు బంగారు బొ ♦ క్కసము వాఁడు
గీ. నలుమొగంబుల వాఁడు వే ♦ ల్పులకు ఱేఁడు, బ్రదుకు ప్రొద్దు జనులకును ♦ నుదురుటాకు
కవిలను లిఖింప నేర్చిన ♦ కరణికంబు, గరిమ నొప్పారు ధాత జ ♦ గద్విధాత. 94
ఘటికాచలమాహాత్మ్యము, ప 22.

సీ. ఆకారమునఁ జతు ♦ రామ్నాయములు ప్రోయ, వందిబృందమ్ము ప్ర ♦ భావములఁ బొగడ
పాణిస్థితం బైన ♦ వీణయు నొసపరి, పాటల భాషావ ♦ ధూటి గొలువ
స్తుతులు నారదవసి ♦ ష్ఠులు వెంటరా హరి, పజ్జల దేవతా ♦ ప్రభులు రాఁగ
గరుడగంధర్వకిం ♦ పురుషవారాంగనా నృత్త, గీతవాద్యములు ది ♦ గ్వితతి నిండ
గీ. మూర్తిమంతంబు లాయాగ ♦ ములు పురాణ, ములును ధర్మంబులును గొల ♦ ువుల భజింప
హంసవాహనుఁడై సరో ♦ జాసనుండు, దక్షుఁ డలరంగ ధాత ప్ర ♦ త్యక్షమయ్యె.
శ్రీరంగమాహాత్మ్యము, క. వ. అ 1.

సీ. వెన్నుపొక్కిటి దమ్మి ♦ గన్న వేలుపు ఱేఁడు, తెలిపుల్గు వయ్యాళి ♦ నలరు వాఁడు
బయకారి జడదారి ♦ పాపని గనువాఁడు, పలుకు చిల్కల కొల్కి ♦ పాలివాఁడు
చావంచ తూపుల ♦ సైదోఁడు గలవాఁడు, పారిమినుకు ప్రొద్దు ♦ మోయువాఁడు
నుదుటఁ గన్నులవాని ♦ నుదుటఁ గాచినవాఁడు, జగములఁ గలిగించు ♦ చతురులాఁడు
గీ. తూర్పుదొర వేఁడివేలుపు ♦ దుంతరౌతు, తెయ్యెదకరి సంద్రంపుఁ ♦ ఱేఁడు గాడ్పు
లిబ్బిదొర గిబ్బ నెక్కెడు ♦ గబ్బిమగఁడు, కొలువ దనరుచునుండును ♦ నలువ యెపుడు.
భోజనతా పరిణయము, అ 1 వ 25.

సీ. శ్వేతకేతుఁడు జోక ♦ సేసి తెచ్చిన పదా, ర్థ్వాన్నియాంచ బహుమాయి ♦ పడిగ నెక్కి
వెనువెంట వచ్చు సా ♦ విత్రీముఖ స్త్రీల, ప్రణయ భాషలమీఁది ♦ బాళి మాని
ప్రాఁబల్కుతుదలతోఁ ♦ బ్రణుతించు సంయముల, బ్రవరుల నుతిఁ బెడ ♦ చెవులఁ బెట్టి
సృష్టిక్రమముఁ దెల్పఁ ♦ జేరికై నడచు బ్రహ్మల దిక్కు గని మాట ♦ లాడ మఱచి

గీ. గుసుకుపరువునఁ బఱతెంచు కొడుకు వీణ, వినెడురక్తియుఁబూనక నిల్పుఁ జెలువ
లాడఁబాడంగ నెడయాక యాక్షణమున, దశముఖునకబ్ధి వుఁడు వ్రిత్యేక సుగ్యా.
ఉత్తరరామాయణము, ఆ 2 ప 178.

సీ. వెలిదమ్మిరేకుపొత్తులచిన్నిపాపఁడు, నలుమోముదమ్ముల వెలయుసామి
తళుకుబంగారురెక్కలవారువము జోదు, బ్రతుకుపొత్తులలెక్క వ్రాఁతకాఁడు
కడుపుబంగారుబొక్కసము సేసినదొర, జీవరాత్రుల సృష్టించుజాణ
కెందమ్మిగద్దెరెక్కవవేలుపులపెద్ద, పలుకుఁబూబోణికిఁ బ్రాణపదము
గీ. దినముఁ బోరిడు గాయకుఁ గనిసగేస్తు, కలిమిజవరాలు నోముకఁగన్నబిడ్డ
కంతుగాఁ బెలితోఁడు లోకములఱేఁడు, నలువగొలు ప్రసన్నకనకు నుంచు పమునీత.
[illegible]

చ. దురితవిదూరుసత్కరచతుష్క సమగ్రచతుష్క సుజ్వలాం
బరమణిపావకోపమవిభాపరిపూర్తిని వేదశాస్త్రసం
ఘగణము మూర్తిగైకొనిన పోలిక వెల్గుచునున్నవానిఁ బం
కరుహవరాసనస్థుని వికారవిదూరుని సర్వతోముఖున్. 99
క. సావిత్రియు గాయత్రీ, దేవియు వాగ్వనితయును త్రిస్తోత్రముగా
సేవింప సిద్ధయక్షసురావళి గొలువంగనున్న యజుఁ గని రంతన్. 100
వేంకటాచలమాహాత్మ్యము, దా. చి. వేం. ఆ 2.

సీ. కాంచిరచ్చటఁ దప్తకనకాభదేహుండు, లోకవంతుండష్టలోచనుండు
మహానియదండకమండలుహస్తుండు, బాలభానుప్రభాభాసితుండు
నతిశయదివ్యకృష్ణాజినాసీనుండు, పరమతాపసజనపరివృతుండు
నిర్మలసత్కర్మనిష్ఠాగరిష్ఠుండు, పరమామృతధ్యానపరవశుండు
గీ. నగుచు నామ్నాయధర్మశాస్త్రాదులందు, వింతమీఱఁగ మూర్తిభవించి మెలఁగఁ
జేరిసావిత్రిగాయత్రిభారతియును, గొలువఁగాఁగొల్వునందున్న జలజభవుఁడు.
వేంకటాచలమాహాత్మ్యము, ఆ 2.

సీ. గరుడవాహనునాభికాసారసంభూత, పానీయజాత మెవ్వానిమాత
వదనతాఖిలబుధపరికరదేవశ్రేణి, వాణి సుశ్రోణి యెవ్వానిరాణి
సకలచరాచర జంతుసంతతిరూప, పరసృష్టిజాల మెవ్వానిలీల
దివ్యాంగసహితమూర్తిభవద్ఘనవేదములపిండు దెవ్వానిమోవిల నుండు
గీ. నట్టిచతురాననుండు పరాత్మభవుఁడు, సకలలోకేశుఁడజుఁడు బ్రహ్మాంతమూర్తి
కనకగర్భుఁడు పరమేష్ఠి కనుతబుధుఁడు, ప్రకటగుణధుర్యుఁడగు పద్మజాదనరు,
నరసభూపాలీయము, ఆ 1.

విష్ణువర్ణనము

సీ. పద్మనివాసిని ♦ పట్టపుదేవియు, నలినాసనుఁడు ప్రియ ♦ నందనుండు
విహగాధినాథుండు ♦ మహనీయవాహనం, బహికులాధీశుఁ డిం ♦ పారుశయ్య యైన
మతిలోకకంటకం ♦ బద్భుతోజ్జ్వలహేతి, ఘనపాంచజన్యము ♦ శంఖపుఁ జెంద
మింద్రాదిసురలు స ♦ మిద్ధసేవకకోటి, సిద్ధమునీంద్రు లా ♦ శ్రితగణంబు
గీ. ధర్మసంస్థాపనలు వినో ♦ దంపుఁబనులు, శ్రుతులునుతులిట్టియఖిలలో ♦ కస్తుతులఁ జేర్చి
లీల బ్రహ్మాండకోటిఁ బా ♦ లించుచుండు, నార్తరక్షాపరుండు నా ♦ రాయణుండు.

సీ. భూరిరజోగుణ ♦ స్ఫురణపద్మజుఁ డనా, భువనప్రపంచంబుఁ ♦ బొడవుఁ జేయు
మహనీయసత్త్వప ♦ మాధివిష్ణుం డనాఁ, బొదలించు జగములఁ ♦ బొలుపు దలుప
గాఢతమోగుణ ♦ కలన నీశుం డనా, నొక్కట నిఖిలంబు ♦ నుడిచి యడఁచుఁ
గలితగుణత్రయో ♦ జ్జ్వలపరాత్ముం డనా, నెగడి విశ్వమునకు ♦ మిగిలి వెలుఁగుఁ
ఆ. గేవలుండె నిఖిల ♦ దేవచూడామణి, యఖిలజీవతామ ♦ సైకమూర్తి
సకలదేవశరణ ♦ చరణాంబుజుండు డల, శ్రీమదీశ్వరుండు జగద ♦ ధీశ్వరుండు. 104

చ. సిరి గరుడుండు చారుతుల ♦ సీదళదామము కౌస్తుభంబు వ
స్ఫురదురుశంఖచక్రములుఁ ♦ బొక్కిటితమ్మియుఁ బచ్చపుట్ట మిం
పురిలెడు చూడ్కియు న్గరుణ ♦ నూనినయుల్లము నైన మూర్తి యే
పరువడి గ్రోలువాఁడొకఁ డ ♦ నాథుఁడు శాశ్వతసౌఖ్యసిద్ధికిన్. 105

సీ. నాలుగుమొగముల ♦ బాలుఁ బొక్కిటితమ్మి, సృజియించి జగములు ♦ సేయుఁ బనిచె
నింపారు తెలిపీటి ♦ యే రంఘ్రితలమునఁ, గలిగించి దురితము ♦ ల్గడుగఁ బనిచెఁ
దుదల్లు గానఁగరాని ♦ చదువులు మననునఁ బొడమించి తగవులు ♦ నడుపఁ బనిచె
గరువంపుఁ గెంపులు ♦ కడకంటిచాయల, బుట్టించి దివిజులఁ ♦ బ్రోవఁ బనిచె
గీ. వలఁపులమఁ జేయగడ తాన ♦ తెలుపులకును, నిక్కరావపలుకులకు ♦ నిడమ దాఁగ(డః.
యజుఁడమరుఁడనంతుఁడవ్యయుఁడచింత్యుఁ, డనఘుఁడజుఁడంచితశ్లోకుఁడచ్యుతుండు
నృసింహపురాణము, ఆ 1 వ 68-69.

సీ. సనకాదిమునియోగి ♦ సంఘంబు లుభయపా, ర్శ్వములందు భయభక్తి ♦ సంస్తుతింపఁ
దుంబురునారదా ♦ దులు వీణియలు గూర్చి, సంకీర్తనంబులఁ ♦ సలుపుచుండ
గంభీరరవమున ♦ నంభోజభవశివుల్, సందడు లెడగల్గ ♦ జడియుచుండ
రంభాదికాప్సరో ♦ రామాసమూహంబు, లభినయంబుల నా ♦ ట్యంబు సలుప

గీ. వ్యాసశౌనకముఖభాగ◆వతులతోడ, సిద్ధగంధర్వకిన్నర◆శ్రేణి గొల్వ
గరుడవాహన మెక్కియుం◆దిరయుఁ దాను, నాదినారాయణుండు ప్ర◆త్యక్షమయ్యె.
రుక్మాంగదచరిత్రము, ఆ 5 ప 164.

సీ. శ్రీవత్సకౌస్తుభ◆చిహ్నితోరస్థలుం, డతులితపుండరీ◆కాయతాక్షుఁ
డిందీవరశ్యామ◆సుందరగాత్రుండు, హాటకరుచిరపీ◆తాంబరుండు
కనకకుండలకాంతి◆గండస్థలుండును, సురరత్నఘనకిరీ◆టోజ్జ్వలుండు
సురుచిరకటకనూ◆పురహారభూషితుం, డనుపమరూపయౌ◆వనవిలాసుఁ
గీ. డంచితస్మితకలితము◆ఖాంబుజుండు, శంఖచక్రగదాభయ◆చారుహస్తుఁ
డతిజవోన్నతి గరుడవా◆హనము నెక్కి, యంబుజోదరుఁ డప్పుడు ప్ర◆త్యక్షమయ్యె.
పద్మపురాణము, ఉ. ఆ 6 ప 100.

ఉ. నీరదనీలకాయమును◆నీరజపత్రనిభాయతాక్షులున్
శ్రీరమణీయవక్షమును◆జెన్నగుకౌస్తుభరత్నకాంతులున్
హారకిరీటకుండలస◆ముంచితదీప్తులు శంఖచక్రవి
స్ఫారపరాజహస్తములు◆నద్భుతమై హరి దోఁచె ముందటన్ (?) 107
పద్మపురాణము, ఉ. ఆ 7 ప 19

సీ. అడుగునఁ బ్రభవించు◆నాకాశగంగతోఁ గటి నందమగుపీత◆పటముతోడ
భూతప్రపంచంబుఁ◆బుట్టించు శిశువుతోఁ దనరారు నాభిప◆ద్మంబుతోడఁ
బదునాల్గుజగములు◆భరియించు కుక్షితో, సిరికి నాస్పదమైన◆యురముతోడఁ
గన్నులఁ దొలుకాడు◆కరుణారసంబుతో, సుప్రసన్నానన◆స్ఫూర్తితోడ
ఆ. వైనతేయు నెక్కి◆వరభూషణప్రభా,జాల మెసఁగ శంఖ◆చక్రకలిత
హస్తుఁ డగుచు నభయ◆హస్తంబుతోఁ బొడ,చూపి నిలిచె దనుజ◆సూదనుండు.
సీ. ఉభయపార్శ్వంబుల◆నొగిఁ జంద్రబింబంబు, సూర్యమండలమును◆శోభితముగ
నొక దొడ్డ చక్కఁదము◆నొక యింద్రధనువును, నేకదేశంబున◆నిం పెలర్ప
నిడుపారి వెడలుపై◆నెఱిఁజుట్టివచ్చిన, సౌదామినీసము◆చ్చయము దనరఁ
దనరుపనీలాంబు◆దం బుర్వి కేలొకో, చనుదెంచె నన శంఖ◆చక్రములును
గీ. కౌస్తుభంబును వనమాలి◆కయును మెఱయఁ, బీతవస్త్రంబుతోఁ బురు◆హూతనీల
కాంతిఁ దనుపొప్పు నత్యంత◆కరుణ నంబు,జాక్షుఁ డాదంపతులకుఁ బ్ర◆త్యక్షమయ్యె.
భోజరాజీయము, ఆ 4 ప 188, 343.

సీ. దివ్యవిగ్రహకాంతి◆దిగ్విలాసినులకుఁ గర్ణోత్పలశ్రీలు◆గడలు కొలుప
మహితనానాకల్ప◆మణిప్రభ లంబరస్థలిఁ జిత్రరచనలు◆సంఘటింప

నభినవాంశుకరుచు • లావగాఁ గుచహారి, ద్రామోగశంకనీ • శుద్ధికి నింప
శంఖచక్రాంశుపుం • జము జగత్కౌతుకదీ, బాలాతపంబుల • వసలు చూప
గీ. సితవిశాలాయతేక్షణ • శ్రీలు కుముద, వాటియహాసకాననముసు • వన్నె నెఱుఁ
గరుణ మూర్తిభవించె ని • కృరణిపనఁగ, నెలమిఁ బ్రత్యక్షమయ్యె ల • క్ష్మీశ్వరుండు.
శ్రీరంగమహాత్మ్యము, భైర. ఆ 2 ప 429.

సీ. శరదిందుచకచక • స్మయజిత్ప్రసన్నాస్యు, దొడ్డకెందమ్మిక • న్దోయివాని
నతిక్రమగల్లభా • గాభోగఫాలాఢ్యు, మకరాంకరత్నక • ర్ణికలవానిఁ
గాంబవోద్యచ్ఛ్రీవి • డంబివృత్తశిరోధి, సిరిపొల్చు మచ్చపే • రురమువాని
నతనాభియుతవళి • త్రితయశాతోదరు, జానులంబిచతుర్భు • జములవానిఁ
గీ. గరివరకరోరుయుచిరజం • ఘరమణీయు, నరుణబొంబివిపద పల్ల • వములవాని
హైమవసనుఁ గిరీటహా • రాంగదాది, కలితు శంఖరథాంగాఢ్యు • లలఁగువాని. 111
ఆముక్తమాల్యద, ఆ 3 ప 84.

సీ. నీలమేఘముడాలు • డీలుసేయఁగఁజాలు, మెఱుఁగుచామనిచాయ • మేనివాఁడు
నరవిందములకచ్చు • లడఁగించుజిగిహెచ్చు, నాయతంబగుకన్ను • దోయివాఁడు
బలుగురాయనిచట్టు • పలవన్నెనౌరవట్టు, హొంబట్టుజిలుఁగుగం • టెంగువాఁడు
నుదయార్కబింబంబు • నొఱపువిడంబంబు, దొరలంగినాఁడు కౌ • స్తుభముతోడ
గీ. జయజయధ్వనిమాళినం • జలులు నేర్చు, శర్వశతధృతిశతమన్యు • శమనశగధ
పాలశైలబిలాదికే • వాలితోడ, నెదుటఁ బ్రత్యక్షమయ్యె ల • క్ష్మీశ్వరుండు. 112
మనుచరిత్రము, ఆ 6 పద్య 101.

సీ. దివ్యవిగ్రహకాంతి • దిగ్వధూవితతికి, హరినీలవల్లరు • లభినయింపఁ
జేతురంబునయందు • బెడఁగైనకౌస్తుభం, బెల్లచోఁగలయనీ • కెండగాయఁ
బింజించికట్టిన • బిరుదుపచ్చనిపట్టు, తొలుకారుమెఱుఁగులఁ • దొలఁగలింప
నిడుదహస్తములఁ బూ • నినశంఖచక్రంబు, లినచంద్రదీప్తుల • నీనికొనఁగ
గీ. శిరనుమకుటంబు నింగిఁజి • క్కనుపు గొలుప, గల్లములఁగుండలద్యుతి • వెల్లిగొనఁగ
గిలికి తెలిపోగకన్నులఁ • గరుణచిలుక, జనవరునిమోలిఁ శౌరి సా • క్షాత్కరించె.
కవికర్ణరసాయనము, ఆ 6 ప 190.

సీ. శయనాసనాంశుక • చ్ఛత్రాదికంబులు, దావయై ఫణిస • త్తముఁడు గొలువ
ధ్వజముఁవాహనమువీ • చనయును నాతిగఁ బెక్కు, రూపనై గరుడుఁడా • రూఢిఁ గొలువ
వంఱలువిద్యాధిదే • వతయైనవేత్రింబు, పూని మాత్రవతీవి • భుండు గొలువ
హారక్షకత్వమిం • పారఁ దత్పరిఁ గాచు; కుముదాదినిత్యసం • ఘములు గొలువ

తే. భువనములనుస్ట్రనిగ్రహం◆బునకుఁ దాన, పాలువడియున్న యాయాధ◆పంచకంబు
జయజయధ్వను లెసఁగఁగ◆ జారుపురువ,భావమునఁ గొల్వ నావిశ్వ◆భద్రమూర్తి.

మధురగతిరగడ

కెందమ్ములనడఁ◆కించుపదంబులు, నిందువైభవము ◆ నేలునఖంబులు
గరమరుదగు చొ◆క్కపుఁజీలుఁదొడలును, గరికరవిభవము ◆ గాదనుదొడలును
బదియార్వన్నియ ◆ బంగరువలువును, మెదలెడితళుకుల ◆ మేఖలచెలువును
భువనజనకుఁగను ◆ పొక్కిలివిరియును, దవిలియురంబునఁ ◆ దనరెడుసిరియును
నరయజీవమణి◆యగుకౌస్తుభమును, నెరయవైజయం◆తీసౌరభమును
బ్రకృతిమయతఁజొ◆ప్పడుశ్రీవత్సము, వికసిల్లఁగఁబ◆ర్వెడుఘనవత్సము
నహంక్రియాత్మక◆మగుశంఖంబును, మహనీయమనో◆మయచక్రంబును
దనర నొకవిచి◆త్రప్రయోగమును, వనరుహలోచన◆హస్తాంబుజయుగమును
నురగతల్పమున ◆ నూఁదినకరమును, బరఁగినజానువు◆పై నొకకరమును
నవ్యమకరకుం◆డలనువిలాసము, భవ్యకపోల ◆ చరికటితహాసము
నవడమునుగణిం◆చని సొమ్మవియు, నవచంపకనిభ◆నాసికఠీవియుఁ
దెలిదమ్ములగు◆తీరునయనములు, పొలుపలరెడుకమ ◆ బొమలచెలువములు
కనుఁగొననింపగు ◆ కస్తురినామము, వనువమూనమగు ◆ నలకస్తోమముఁ
గలకలనగుచ◆క్కనివదనంబును, ధళధళమనుర◆త్నకిరీటంబును
ననుకృతజలధర◆మగువర్ణంబును, వినకోటులనగి◆యించుతేజంబును
గలుగుదివ్యమం◆గళవిగ్రహమున, వలదుభక్తిని◆త్యానుగ్రహమునఁ
బరఁగురమావిభుఁ◆బరమునదేశ్వరు, నిరవద్యాత్మకు ◆ నిత్యు నిరీశ్వరు
నజు నద్వయు హరి ◆ నఘసంహారుని, త్రిజగన్నాథుని ◆ ద్రిగుణవిదూరుని
నఖిలశేషిఁగరు◆ణైకపరాయణు, నిఖిలవేదవ◆ర్ణితు నారాయణుఁ
గొలిచి నిత్యము◆క్తులుప్రమదంబున, నలరుదురక్కడ ◆ నతివిభవంబున. 115

కళాపూర్ణోదయము, ఆ 8 పద్య 230, 231.

సీ. శ్రీవత్సమనుమచ్చ ◆ జెలఁగుసొమ్మునితో, గౌస్తుభమణిపత◆కంబుతోడ
మకరకుండలభాస◆మానకర్ణములతో, దంబైన మణికిరీ◆టంబుతోడ
శంఖచక్రాదిది◆వ్యద్భుజాగ్రములతో, దయ లీను నేత్రప◆ద్మములతోడ
నొసపరిపలువాటు◆పసిఁడిదువ్వలువతోఁ, గమల గాపున్నప◆క్షంబుతోడ

గీ. హారమంజీరకటకకే♦యూరకంకణాంగదంబులతో ముకుట♦నాసికాగ్ర
చంద్రబింబంబుతో గుణ♦సాగరుండు, హరిసుబోధునిముందఱఁ ♦ బ్రత్యక్షమయ్యె.
శ్రీరంగమాహాత్మ్యము, క. వ. ఆ 2.

సీ. నలువుగాఁ బాలుఁగురియ♦బలుగుబ్బ నిడువారి, దోలువాఁ దధిఘటంబు♦లోలువాఁడు
చెలువుగా నలువుగా♦పలుప గాయినటంచు, మెచ్చువాఁడన్నింట♦హెచ్చువాఁడు
నీటుగాఁ గరమువా♦నికపుమాటున మాటు, మచ్చనాఁ డిదునూని♦గచ్చువాఁడు
తెలయఁగాఁ జెలిమి చేఁ♦గలిమి చేడియరొక్క, మగమువాఁడు దిరియాం♦బగమువాఁడు(సు
గీ. పాడుగుచుడుగును గాంచిన♦వాడుగువాఁడు, పిడుగునడుగునరిపున్ముం♦దుఁనుడుగువాఁ
చెడుగులుడుగునట్లుగ నమ్ము♦నోడుగువాఁడు, బడుగునడుగురెవ్వుని బలి♦నడుగువాఁడు.

సీ. కరకాఖలజనించు ♦ పరపుష్పతరుణపత్రములు వా శంఖచ♦క్రములు పనర
గొనబుమై నిండఁబ♦ర్వనకౌస్తుభచ్ఛాయ, కడుపున నపరంజి♦వలువ దెలఁగ
బహిరీక్షితాంతఃకృ♦పారసస్థిమితమై, వాలంబుదూడిక ♦ శ్రీవత్స మమరఁగ
నుర మెక్కుసిరితోడ ♦ నొరయిక శిర మెక్కు, మహిమయనహరినీల♦మకుటమొనగ
గీ. కలువవిలుకాఁడులపలీడ♦శౌర్యధనములఁబూన్పుచిజచిహ్నములు వాఁగ♦పోలయుగళి
నవ్యమణిమయమకరకుం♦డలము తివఁగ, నిలిచు వేదుక సాక్షాత్క♦రించె మదిని.
చంద్రాంగదచరిత్రము, ఆ 1 వ 70, 71.

సీ. పదివేలసూర్యబిం♦బము లొక్కరూపైన, కరణి సుత్కృష్టప్ర♦కాశ మెసఁగ
శృంగారరసము మూ♦ర్తిభవించినలీల, ఘనలీల సుందరాం♦గము వెలుంగ
నిందుషోడశకళ♦లేకోత్తరాభివృద్ధి సెసంగెననమోము ♦ తెలివిమీఱ
సౌదామినీలతా♦చ్ఛవినిచ్ఛలంబైన, పదువునజాళువా♦వలువ మెఱయఁ
గీ. పాంచజన్యసుదర్శన♦ప్రముఖదివ్య, సాధనంబులు మరకత♦స్తంభనిజము(ర్యో.
బాహువులఁబూనిపతగేంద్ర♦వాహుఁడగుచు, నాదినారాయణుండు ప్ర♦త్యక్షమయ్యె
కవిరాజమనోరంజనము, ఆ 2.

సీ. లోచూపునిలుకడ♦లైయి చూచువారిలో, నుండువాఁ డనురులఁ ♦ జెండువాఁడు
నెమ్మదిలోఁ దన్ను ♦ నమ్మి కొల్చినవారి, నేలువాఁ డంబుధిఁ ♦ దేలువాఁడు
వేడుకఁ దొలుపల్కు ♦ మేడలలోపఁ గ్రిడించువాఁ డఘములఁ♦ద్రుంచువాఁడు
సంచరింపుచు నీప్రపంచ మెల్లప్పుడుఁ, జూచువాఁ డమరులఁ♦గాచువాఁడు
గీ. చిక్కి యెక్కలతేజియై♦నెక్కువాఁడు, మీఱి పెనుబాపపాన్పునఁ♦జేరువాఁడు
చుట్టువాలును సంకుస♦బట్టువాఁడు, గొప్ప బంగారుదుప్పటిఁ♦గప్పువాఁడు. 170
లక్ష్మీనారాయణపరిణయము, ఆ 3.

సీ. వనజమోహమునఁ జే◆రిన భాస్కరుఁడొ నాఁగ, శయకుశేశయమునఁ◆జక్రమమరఁ
గరికరంబున పీతాం◆బురహంబు దగులీల, నొకకేల నంబుజం◆బొప్ప మీఱ
నంజనాచలముపై ◆ నరుణాతపము మించు, రహిఁ దోఁచఁ గనకాంబ◆రము దనర్పఁ
దొలిచేల్పు రాపఁ్రితి◆మల చెక్కడపుగండ, పెండెంబు ఘాఘాల◆దండిఁ జూప
గీ. శార్ఙ్గతూణగదాఖడ్గ◆పహితమహిత, గారుడస్కంధ మెక్కి బం◆గరపుగట్టు
తుదను గనుపట్టు నీలతో◆యద మనంగ, శాత్రవజిగీష నరుదెంచెఁ◆జక్రధరుఁడు.
ఉత్తరరామాయణము, ఆ 2 ప 49.

సీ. తొడలపై నిడి యొత్తె◆ వడుగుపంటవలంతి, జఘనంబుఁ దాఁకించు ◆ సరసలీలఁ
మడుపు దన్మోవి మోము ◆ మలచి చూడనిలీలఁ, గుచములపై చేసాచు◆కోడిగంబు
వనధికన్యకకిన్క◆వత్సంబు డిగ్గిరో, త్రిగిలచేవలగొను ◆ దంటతనము
వివరకుచుని తాళ ◆ వృంతపుత్రిన పల్చి, యందఱ నవ్వించు ◆ నండిగింపు
గీ. నొకరొకరెఱుంగ నటుల గా◆ఢోపగూహ, చుంబనంబుల సొక్కించు◆సొగసుపగలు
వెలయు దక్షిణనాయక ◆ విలసనమున, శేషశయ్యాశయానుఁడై◆శ్రీవిభుండు. 123

సీ. తన మొ్రికుఁ గినుకఁ గై◆కొనక లచ్చి విదర్చ, పదనఖం బంటిన◆ఫాలతలము
వనశాలినందన ◆ వలచి ముద్దాడఁగాఁ, దాంబూలమంటిన ◆ తపముఁగన్నె
లరవిందమందిర ◆ యామూలముగఁ బీల్చ, మొదటి రక్తిమ మించు◆ముద్దుమోవి
కెమ్మోవి నొక్క జం◆కించి యిందిర మీటఁ, గొనగోరు సోఁకిన ◆ మినుకుఁజెక్కు
గీ. చిటులు కస్తూరితిలకంబు◆జిరుచెమటయు, గళగళను దాంత శాంతతల్పంబు◆ గాద
జాటు శ్రీహరి భుజల◆జమునవాలి, మఱలి నళిపట్టులట్ల స◆మ్మాని వరలు (లక్ష్మీ
గీ. భువనమోహనశృంగార◆పూర్ణ మగుచు, వెలయు హరిదివ్యమంగళ◆విగ్రహమును
మగ్నమై చిత్తమానంద◆మయతఁ గాంచె, విషయవిక్షేపములు లేమి◆బుధివతులకు.
దశావతారచరిత్ర, ఆ 8.

సీ. గజకుని గొట్టి వ◆స్త్రములు గట్టక యున్నఁ, దనకు లేదా యొసే ◆ కనకపటము
వెస నుజామిడొనంగు ◆ పిరులు దాల్పక యున్న, వక్షస్స్థలిని లేదె ◆ వైజయంతి
కుబ్జచేఁ గలపంబుఁ ◆ గొనకున్న విందరా, కుచకుంభఘుసృణంబు ◆ కొదవెతనకుఁ
గంధకాంతి శి◆ల్లపహరింపక యున్న, నరయమే మును రాముఁ◆డనుచుఁ దన్ను
గీ. కరిచగదుఁ డయ్యుఁ జెల్లు నే◆ కరివధింప, భువనపతియయ్యుఁ జెట్టితోఁ◆ బోరవలెనె
హరికి నిదియు వినోదంబు◆ లయ్యె నే మొ, యనుచుఁ దోచు చక్రధరుఁ◆డనఘ శౌరి.
దశావతారచరిత్ర, ఆ 9.

సీ. శ్రీకమలాలయా◆సీమంతినీమణి, నాయకుం డఖిలాగ్ర◆దాయకుండు
హారకిరీటకే◆యూరకుండలముఖ్య, భూషణుం డాశ్రిత◆పోషకుండు
శంఖచక్రగదాసి◆శార్ఙ్గాదిసాధన, భూషితుం డమలసం◆భాషితుండు
ఘనవనమాలికా◆కౌస్తుభగ్రైవేయ, కంధరుం డురగశయ్యా◆బంధురుండు
గీ. దానవారుండు సురరక్షిత◆వాసవుండు, శ్రీధరుండు బలోద్ధృత◆భూధరుండు
సాధుజనమునిదేవతా◆సకలభక్త, రంజనపరాయణుండు నా◆రాయణుండు. 126
నరసభూపాలరాజీయము, ఆ 1.

ఈశ్వరవర్ణనము

సీ. తలమీఁదియేటికెం◆త్తరఁగలతో మించు, తరఁగలు పొరిఁబొరిఁ◆బాఱ్కొనంగ
సడలిననిడుదకెం◆జడలును ముదురఁబం,డిన నాఁచుఁదీఁగలుఁ◆బెనఁగొనంగ
నలచందురునికొత్త◆మెఱుఁగులునంచఱెక్క,లయచ్చతెలుపులుఁ◆గలయఁబడఁగ
నతిక్రొన్నలుపునిం◆పగునల్లకలువపు వ్వులనిండుజిగియును◆జెన్నుమీఱ
గీ. సంగమునఁ బూతిపొలుపున◆నంబుమూర్తి, మిగులఁ దెలుపెక్కి మెఱుఁగిడిన◆మీఁగడకంటె
తెప్పవమ్మరేణువులంటి ◆ నొప్పు మిగిలె, నభవునకు గంగ సలిలకే◆ళీలీల. 127
హరివంశము, ఉత్తర. ఆ 7 పే 172.

సీ. తలమీఁదిచదలేటి ◆ దరిమీలఁ దినఁ జేయు, కొంగలు చెలఁగికొం◆గొంగు రనఁగ
మెడదన్నుశ్రనుకల◆నిడు పేరులొండొంటి, బోరిఁబోరిఁ దాఁకి బొ◆బ్బాగుగనఁగఁ
గట్టినపులితోలు ◆ కడకొంగుసోఁకి యాఁ,బోఁతు తత్తడి చిఱ్ఱ◆బుఱ్ఱ యనఁగఁ
గడియంపుఁబాములు ◆ కకపాలలో నున్న, భూతిమైఁ జీకిన ◆ బుస్సు రనఁగ
గీ. దమ్మిపూజాలిపునుకకం◆చమ్మ సాఁచి, దిట్టతనమున బిచ్చము◆దెప్పి యనుచు
వాడవాడల భిక్షించు◆వాఁడు గాని, యిట్టి దివ్యాన్నములు మెచ్చు◆నే శివుండు.
హరవిలాసము, ఆ 5 ప 16.

సీ. పై నొప్పఁ బెట్టిన ◆ భద్రదంతావలి, తోలుతో మెలఁబులి ◆ తోలుతోడ
కమనీయమైనవే ◆ గందుకంఠముతోడఁ, బొలుపార నెరపూఁత ◆ భూతితోడ(?)
ఘనతరంబగునాగ◆కంకణంబులతోడఁ, దనరారుఁ శూలాయు◆ధంబుతోడఁ
బటుజటావలిలోని ◆ బాలచందురుతోడ, దయతోడ నభయహ◆స్తంబుతోడ
ఆ. లీల నంది నెక్కి ◆ లేనవ్వు దొలకాడ, పడఁతి కభయ మియ్యఁ ◆ బల్లవించి
భక్తబాంధవుండు ◆ భవుఁడు ప్రత్యక్షుడై, శైలరాజపుత్రి ◆ మ్రోల నిలిచె.
వీరభద్రవిజయము, ఆ 2 పే 28.

సీ. గిరిజాశుభుఁడు ముం♦గిటి పెన్నిధానంబు, కృత్తివాసుండు తం♦గేటిజున్ను
గోరాజగమనుండు♦గుజ్జుమామిడిపండు, కుసుమాస్త్రహరుఁడు ముం♦గొంగుపసిఁడి
శీతాంశుధరుఁ డబ్బు♦చేతిమాణిక్యంబు, కద్రూజకటకుండు ♦ గాదెకొలుచు
కరటిదానవవైరి ♦ పెరటికల్పద్రుమం, బసమనేత్రుఁడు సిద్ధ♦రసము చెలువు
గీ. విషగళుఁడు గాడెఁ గట్టిన♦వేల్పుటావు, హాటకాచలధన్వి సి♦ద్ధాంజనంబు
పురహరుఁడు పెట్టెలోనున్న ♦ పరుసువేది, ప్రమథభర్తచింతామణి♦భక్తులకును.
శకుంతలాపరిణయము, ఆ 4.

సీ. వనరాశిఁ బొడముచు న్నాఁ♦డనితలపుష్పతో, జడఁబెగట్టిన గంగ♦మడువుతోడ
మినుకు లీనెడు కన్ను ♦ వినుకరిసొమ్ముతోఁ, బూసినమాదనశి♦భూతితోడ
ఘలఁగి అంకెలువైచు ♦ వెలిగిబ్బ సూన్నతో, డాపంక నొరపొ మి♦తారితోడ
రెంటదాఁపుడు గాము♦చట్టెదుప్పలువతో, చేదూపుపుణికేఁ ♦ పేరుతోడ
గీ. మంట విడిచిన మిక్కిలి ♦ కంటితోడ, సంకువన్నియ నెమ్మని♦చాయతోడ
ప్రమథవర్గంబు పాలిఁటి♦భాగ్యరాశి, యతనికు మ్రోలహరుఁడు ప్ర♦త్యక్షమయ్యె.
శ్రీరంగమాహాత్మ్యము, క. వ. ఆ 4.

సీ. అతులసౌదామినీ ♦ లతలకెంజిగి మంజు, లతల మీ రెడు జటా♦వితతివాని
సకలంకహరిణాంక ♦ శకలకోటీరంబు, దండమిన్నేటిపూ♦బండవాని
వనజాప్తచంద్రపా♦వకనివాసైకపా, త్రములైన విషమనే♦త్రములవాని
లలితకుండలితకుం♦డలి ఫణామణిరాజి, జిగి ధరించినగళ ♦ యుగ్మమువాని
గీ. సదృశానందమయసుధా♦రసము మిసిమి, పసుపులను సుద్దమించిన♦పసిమిచాయ
కన్నుఁజిలుకవ్వవెన్నెల, కలిమి చెలువుఁ జూపుముఖచంద్రబింబంబు♦సొగసువాని.
సీమంతినీకళ్యాణము, ఆ 2.

సీ. రాకేందునీకాశ♦రమ్యగాత్రమువాని, రమణీయఫణిభూష♦ణములవాని
కందర్పశతకోటి♦సుందరాకృతివాని, డమరుత్రిశూలశి♦ఖ్యములవాని
సదమలదరహాస♦సరసాననమువాని, భసితాంగరాగవి♦భ్రమమువాని
సింధురాజీసమం♦చితకిశోరమువానిఁ, గరుణాకటాక్షవీ♦క్షణమువాని(?)
గీ. ప్రథితభువనాద్భుతోరుపై♦భవమువాని, ఘనతరానందహృదయపం♦కజమువాని
సకలలోకాధిపతియైన ♦ సాంబశివునిఁ, గనియె మునిమౌళి కన్నుల♦కఱవుదీర
శివలీలావిలాసము, ఆ 1 ప 45.

సీ. కంకణఫణు లొప్పు♦కరమెత్తి వృషభంబు, నడలింప శశిరేఖ ♦ బెదరుచుండఁ
జెడరెడుశశిరేఖ ♦ పడకీరా పెడవేరు, లాఁగి నాని పాదముల ♦ మగుడఁజడువఁ

జడుపుచో గానర♦సంబు మిక్కుటమైన, ఖట్వాంగ మప్పు డొ♦క్కటి జిగుర్పఁ
జివురెక్కు చెలరేఁగు♦జిఁకను గనుపట్టి, పడతి తోఁగ్పుగు వాని♦ ఖాగ ము మా (?)
గీ. వివిధదిక్కుల బహ్మా♦విబుధు లలర, రాగదైత్యులు గోరుచ♦గాను లొసఁగఁ
బొసగఁజను దెంచె శివుఁడుప♦స్ఫూర్తితోడఁ, దోడ తేతెంచు ప్రియాభిసం♦సహోమముగ.

ఒమమానంబిసాలాసము, అ 3 సే 25.

సీ. చలువలు వెదచల్లు ♦ తలపూవు గుత్తితో, జడలతో నించు మి♦ండమసోద
తెలుపైన రంగులు ♦ తులకించు మేనితో, సామేన నిడుగొన♦ నాసోద
కనలు జాయలు మూఁడు ♦ మెఁనల కైదువుతోడఁ, గట్టిన ముసన్ని ♦ కాసోద
బలువైన డాకాలి ♦ పాప పెండెము తోడఁ, బొలుపారు చలఘుల♦ బాలతోడ
గీ. చక్కనగు సొమ్ము చిఱుగంట♦సరులతోడ, నొడలు వేనికతోలు స♦మ్మడి తోడ
చేతఁ బట్టిన ముద్దుల♦జింకతోడ, వెలయు ముక్కంటి గాంచి రా♦జ్యమ్ము లెల్ల.

లక్ష్మీనారాయణహరిణయము, అ 3 సే 71.

సీ. మొలకచుక్కలరాజు ♦ మొల్లపువ్వనుబోలి, మించినలీల సి♦రించినాఁడు
పొడలఁ గెంజాయల ♦ పులిరక్కసునితోలు, కటిమీద దిండు గాఁ♦గట్టినాఁడు
విశదరత్నప్రభల ♦ వెదజల్లు శేషాహి, గొడుగుపావాలుగాఁ ♦ దొడిగినాఁడు
పడకుగుబ్బలిరాచ♦పట్టిని సామేన, ననిచినగతినుండ♦నిచ్చినాఁడు (?)
గీ. కలికిమాపులఁబచ్చసి♦కానిఁజూచి, భూతి గా నెరిపూఁతను ♦ బూసినాఁడు
అట్టి దేవుండు సకల క♦ళ్యాణమూర్తి, యాశిలాదునిఁ గొందుటఁ ♦బ్రత్యక్షమయ్యె.

పర్వతపురాణము, అ 2 సే 18.

సీ. ముడిచినాఁ డేవేల్పు ♦ మున్నీటి నడుఖీథి, సింగాఁపు డోఁట ♦ చిన్నిపువ్వ
కట్టినాఁ డేవేల్పు ♦ కటిమీద దిండుగా, పడితెరంగుల వన్నె ♦పచ్చడంబు
అలఁదినా డేవేల్పు ♦ యంగరాగము మేన, కలికివాసన దశ♦గతుల దవ (?)
కైసేయు నేవేల్పు ♦ కమ్మతెమ్మెర లంబు, కడిగినమాణిక్య♦కంకణములు (?)
గీ. సకలలోకంబులను జేయఁ♦జాల సొబగు, మించి మెరయును నేదేవు♦మేనితోడ
అట్టి దేవుండు కరుణాను♦ధాంబురాసి, యచలవల్లభు నెదుటఁ బ్ర♦త్యక్షమయ్యె.

పర్వతపురాణము, అ 2.

సీ. అరుణజటాధారి♦ యయ్యు భక్తులకును, జ్వాలహేమమకుటము♦ ల్గలుగఁ జేయు
వాశాంబరుండయ్యు♦నాశ్రితశ్రేణికిఁ, బట్టాంబరంబులు ♦ కట్టనిచ్చు
భసితలేపనుఁడయ్యుఁ♦బాదసేవకులకు, ఘనసారసారచం♦దనములొసఁగు
వృషభవాహనుఁ డయ్యుఁ ♦ వినమజ్జనులకెల్లఁ, గరితురగాందోళి♦కలు ఘటించు

గీ. గరళధరుఁ డయ్యె ♦ నాత్మిక♦శరణ దీన,జనుల నందఱ నమృతభో♦జనులఁ జేసి
శంకరుని కన్న నమితవాం♦ఛాప్రదాత, యైన దేవుఁడు భువనంబు♦లందుఁ గలఁడె.

మూర్తిత్రయోపాఖ్యానము, ఆ 5.

సీ. బలుకెంజడలతోడఁ ♦ దెలిగన్నులవన్నె, గల్కొన్నెలవతంస♦కంబుతోడ
వలువఁబసూలముతోడ ♦ నలినుబ్బు నలముబ్బు, వెలిద్రొబ్బు గరళభృ♦త్ప్రశముతోడ
గిబ్బతత్తడితోడ ♦ గిరిరాజు హరిరాజుఁ, గరిరాజునగు మేని ♦ కాంతితోడ
ఘనకకంచముతోడ ♦ ననతూపు లనయేఫు, గననోపు దొరబూది♦మినుకుతోడఁ
గీ. బిహుఘతతితోడఁ బార్వతీప్రవదతోడఁ, గరిముఖాదికుమారసం♦ఘంబుతోడ
శివుఁడు మంధానగిరితుంగ♦శృంగవీథిఁ, జెలువుమీఱంగ స్వారి వేం♦చేయునపుడు.

ఉత్తరరామాయణము, ఆ 1 ప 280.

సీ. నందికేశ్వరునెక్కి ♦ నజనసొంపారంగ, నాగభూషణములు ♦ నవ్యనుగను
వ్యాఘ్రాజినాంశుక♦వ్యక్తి సొంపారంగఁ, బాణిపద్మంబులఁ ♦ బరసువరుసు
వర్ణయుంబుశూలంబు ♦ నద్భుతడమరును, విలసిల్ల శృంగార ♦ విభవ మెసఁగఁ
జంద్రికళాజాతి ♦ సౌందర్య మిప్పార, నమితతేజస్స్ఫూర్తి ♦ నపహసింప
గీ. దివ్యవిభ్రమకాంతులు ♦ దేజరిల్ల, నిఖిల భూషణ లాంఛన ♦ నియుతుఁ డగుచుఁ
బ్రమథపతి గొల్వనెంతయుఁ♦బ్రమద మెసగఁ, హరుఁడు గిరిజకుఁ బ్రత్యక్ష♦మయ్యె నంత.

వైశ్యపురాణము, ఆ 4.

సీ. శ్రీపార్వతీపరి♦ష్కృతశరీరముతోడ, నవసుధాధవళవ♦ర్ణంబుతోడఁ
గుండలీకృతమహా♦కుండలీంద్రులతోడ, డమరుత్రిశూలహ♦స్తములతోడ
మందాకినీవిని♦ర్మలకపర్దముతోడ, రమ్యమౌ వ్యాఘ్రచ♦ర్మంబుతోడఁ
జంద్రపాండురవృష♦భేంద్రయానముతోడఁ, గరపిరాజన్మృగాం♦కంబుతోడ
గీ. నారదాదులు సామగా♦నములు చదువఁ, బ్రమథగణములు సేవింప♦భద్రయశుఁడు
సకలసురచక్రవర్తి శ్రీసాంబ♦మూర్తి, సామతేయునకపుడు సా♦క్షాత్కరించె.

బ్రహ్మోత్తరఖండము, ఆ 4.

సీ. అనురాగగసకూర్మ♦నడఁగ కుశాంగెనాఁ, దలగంగఘుమఘుమధ్వనులు తొరఁగ
మకుటస్థజిహ్మసా♦మాన్యంబు దోఁచ నా, దలఁ జంద్రకళతళ♦త్తళల నీనఁ
గరుణార్థుకీతరఁ♦గములట్లు హర్షక,టాక్షేక్షలొండొంటి ♦ ననగి పెనఁగ
వృదయస్థహాస్యల్య♦ మెల్లఁ దెల్పెడుతీల, ముసిముసినగవు కెం♦మోవి నెనయ

గీ. పంబు విూఱంగ నల జగ♦దంబతోడఁ, బాకశాసనముఖ్యసు♦పర్వసర్వ
సతులు దేవర్షితతులప♦న్నతులుఁ గొనుచుఁ, గంటఁబడె నాకుఁ గలనను♦ గ్రక్కనొక వేల్పు.

రాఘవపాండవయాదవీయము, ఆ 1.

సీ. జడముడివోలఁ గాదు ♦ జాహ్నవీనదితోడ, మేనగమున మున్న ♦ మేలఁతతోడ
బిక్కలఁ బ్రణుతించు ♦ ప్రమథవర్గముతోడ, జయవెట్టు దేవతా ♦ సమితితోడఁ
బొగడెడు బ్రహ్మల ♦ పుసుకపేరులతోడ, నటన మిన్నందిన ♦ నందితోడ
గాలిచే నల్లనఁ ♦ గదలు సొమ్ములతోడఁ, బులితోలు పట్టుదు♦వ్వలువతోడఁ
గీ. బొలుపు మిగిలిన వలపుల ♦ భూతితోడ, మహిమ దగు కొత్తరుద్రాక్ష ♦ మణులతోడఁ
గ్రమ్మనాదలఁ జందురు ♦ ఖండమ్ముతోడ, సమరి సర్వేశ్వరుండు ప్ర♦త్యక్షమయ్యె.

శృంగారమాల్హణచరిత్ర, ఆ 3.

అర్ధనారీశ్వరుఁడు

సీ. పులితోలు రెంటెంబు ♦ వెలిపట్టు రెంటెంబు, కటిమండలంబున ♦ గరిమఁ దనర
భసితాంగరాగంబు ♦ బహుగంధయోగంబు, బాహుమధ్యంబునఁ ♦ బరిఢవింప
శీతాంశునవకాంతి ♦ చేమంతిపూబంతి, యుత్తమాంగంబున ♦ నొప్పుఁ జూప
గండపెండేరంబు ♦ కలితమంజీరంబు, పాదపద్మములందుఁ ♦ బ్రతిఘటింప
గీ. నర్ధనారీశ్వరస్వామి ♦ యై తనర్చె, దక్షపుత్రీభిగ లింగంబు ♦ దయ పొసంగ
నర్థిఁ గల నాకుఁ బ్రత్యక్ష♦మైనఁ జూచి, మోదమున గురుఁ డొత్తఁ బాదాబ్జ♦ములకు మ్రొక్కి.

రుక్మాంగదచరిత్రము, ఆ 1 ప 29.

సీ. విన్నులపైఁ బొలు ♦ వెల్లముత్యపుజల్లి, చలువలబచ్చు పెం♦గలువకచ్చు
పుటియలచౌకీలు ♦ ఘౌలుపైనతడపాలు, పన్నగసరము ♦ బన్నసరము
బలుకులబూది కొ♦వ్వలపుల జవ్వాది, వేలిమి మెకము వి♦సాళికకము
ఘాఱలరెంటెంబు ♦ పన్నంపు రెంటెంబు, భాలూపంములనాల♦ పసిఁడిసూల(?)
గీ. జమునిశిరమును మణినూపు♦రమును మెఱయ, మురువుగల్గిన తొడుగు నా♦ వురము నెక్కి
కరుణ నయనాంబుజంబులఁ ♦ గడలుకొనఁగ, నెదుటఁ గనుపట్టె నర్ధనా♦రీశ్వరుండు.

వరాహపురాణము, నం. మ. ఆ 9 ప 88.

సీ. గడితంబుఁ బూవన్నె ♦ పాదలముప్పటియును, పసవిన బంగారు ♦ పట్టుచేల
రుచిరాభినవమైన ♦ రుద్రాక్షమాలికల్, మురువైన యూరుమంజి♦ముత్యసరులు
భువనాభిరామమౌ ♦ భూత్యంగరాగంబు, సారకాశ్మీరక♦టీరచర్చ
భూరిశోభాకీర్ణ ♦ భుజగభూషణములు, మణిమయతపనీయ ♦ మండనములు

గీ. పాండుగౌరకాంతివర్ణ♦విభ్రాజమాన, గాత్రమునఁ గల్గి శృంగార♦గరిమ నలరు
నర్ధనారీశ్వరేశ్వరుం♦డభవుఁ డిందు, మౌళి భక్తావనవిలంబ♦ మనుపుచుండు. 143

శివలీలావిలాసము, ఆ 2 ప 150.

సీ. శార్దూలచర్మంబు ♦ మార్దవచేలంబు, భూతియుఁ గస్తూరి ♦ బొలుపు మిగులఁ
బాములహారముల్ ♦ పద్మాక్షిఖండంబు, సీమంతరేఖయుఁ ♦ జెలువు దనర
మిన్నేటి నటనయు ♦ మేలిమి శోభయు, ఫణికుండలము దంత♦పత్రికయును (?)
నూపురస్తనంబు వి♦జృంభితకుచమును, మహనీయసౌందర్య♦మహిమ లలర
గీ. నర్ధనారీశ్వరాకృతి♦నమరఁ దాల్చి, పరగ శూలాంకుశాభయ♦వరద హస్త
సరసిజాతుం డగుచు మించి ♦ వదమలమతిఁ, జారు తేజోమయుం డైన♦శంకరుండు.

వైశ్యపురాణము, ఆ 2.

శ్రీరంగశాయి

సీ. దక్షిణహస్తోప♦ధానవిభాసుఁడై, వలపలిక్కగా నొత్తి♦గిలినవాని
నాజానుదీర్ఘత్వ♦మఖిలవేద్యంబుగా, నెడమబాహువు సాఁగ♦నిడినవాని
నాకుంచితోత్కుంచి♦తాగ్రజానుకములై, యుండ నంఘ్రులు సాఁచి♦యున్నవాని
నాకస్మికస్మిత♦వ్యాకోచలోచన, యుగకోణములఁ గృప♦యొలుకువాని
గీ. జలధిని శ్శేషభూషణ♦శ్రమహిమా చ, లాగ్రవిశ్రాంతనవమేఘ♦మనఁగ శేష
శయనశయుఁడైన కోమల♦శ్యామలాంగు, రంగపతిఁ గాంచె భారతీ♦రమణుఁ డపుడు.

కవికర్ణరసాయనము, పీఠిక, ప 40.

సీ. ఒసపరిపసమించు♦పసిఁడిదుప్పటివాని, శుభమైన యురము కౌ♦స్తుభమువాని
వలిదమ్మిరేకులఁ ♦ దెగడు కన్నులవానిఁ, గమ్మకస్తురితిల♦కంబువానిఁ
దొలుపల్కుగిల్కుఁ బో♦వలఁ జరించెడువానిఁ, జలువతావులసెజ్జ♦నలరువాని
నింద్రనీలపుడాలు♦నేలు వర్ణమువానిఁ, సిరిమురుల్ గొలుపు మై♦చెలువువాని
గీ. మకరకుండలదీప్తిడం♦బరమువాని, డంబు నెఱపెడు మణికిరీ♦టంబువాని
రంగనాయకుఁ గాంచి సా♦ష్టాంగనతులు, సలిపి తన్మూర్తి యంతయుఁ గలయఁ జూచి.
చ. తమి యమరంగ నొక్కొకటిఁ ♦ దక్కఁగ నేలెడు నార మప్పులో
కటులపాణికిరీటమును ♦ గస్తురినామము నర్ధ్యమోము హా
రములును నైజయంతియును ♦ నాస్థలరత్నము శంఖచక్రము
ఖ్యములును బొడ్డుఁదామరయుఁ ♦ గంకణకాంచిపదాంగదాదులున్. 150

కళాపూర్ణోదయము, ఆ 2 పద్య 142, 143.

సీ. అపక్వన నవమాలి♦కాగర్భభృంగమో, శ్రీవత్సమో [illegible]
జఘనసీమ మువర్ణ♦శాటీమ్యూతిగమో నాభి, నళినపరాగమో♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ వి స్తనూనంబులో, పాదపద్మ [illegible] ♦ [illegible]
గీ. కెంపు తేజము నోజకించి దాకుంచి తాం[illegible], యుగములాగములు [illegible]♦ [illegible]
కటిన కకరంబు సాచియు♦క్కటిశిలాప, నమసెఁబవళించియున్న గం♦గప్పనిపుడు.

చంద్రభానుచరిత్రము, ఆ 2 ప 116.

సీ. వికటాక్ష శశిభాను♦లోకటనకానవ్రిమా, కరముల శంఖచ♦క్రములు [illegible]
శ్రీకాంతవక్షస్స♦లీకౌస్తుభంబున, బంగారుపట్టము నా♦బరిభ్రమింప
భత్రియమాణశే♦షఫణామణిప్రభ, దిననాథదీప్తుల♦ బొనుగు [illegible]
వాదయుభక్తులు మునీ♦శ్వరులు సురలు నంస్తుతి, సరసిజమిత్ర[illegible]♦శిరసు లొగ్గ
గీ. వాసవానల యమ నైరృత్య♦వరుణ వాయు, వైశ్రవణ శర్వగీర్వాణ♦[illegible]గొలువఁ
గరుడు బ్రహ్మాత్మ మద్య్యభ♦క్తప్రజాంత, గంగవా[illegible]ప్రదాయు[illegible]♦[illegible]గశాయి.

వైజయంతీవిలాసము, అ 4 ప 118.

సీ. తలగడగా నిడి♦ తలయూఁదివలచెంపఁ, గుడిహస్త మొత్తుగా♦ నిడినవాని
మేలి వేఁదోవపులు♦ మెఱుఁగుదాపలుమించు, పెంకేలుకట్టెఁజూఁచి♦ మెఱయువాని
సిరి మేని పొందునఁ♦ జిత్తంబు సొగయింప, నరమోడ్పుఁగన్నుల♦నమరువాని
నాకుంచితోన్నతం♦బగువామపదమున, బిరుదునూపురము శో♦భిల్లువాని
గీ. మొలకనగవులఁదెలివొందు♦మోమువాని, మెఱుపుగలమేఘురుచిఁబొల్చు♦మేనివాని
నురగశయ్యపై నొత్తిగిలి♦యున్నవాని, సకలశుభదాయి శ్రీరంగ♦శాయిఁగనియె.

శ్రీరంగమహత్త్వము, భై. ర. అ 1 ప 80.

సీ. పఱపుగాఁ బఱచిన♦ ఫణిరాజభోగంబు, నవరత్నసింహాస♦నంబు గాఁగ
నలఘుపాదానంబు♦ నాజానుదీర్ఘంబు, లగుచేతులరిశంఖ♦యుగముఁ దాల్ప(?)
యఖిలవోన్నేత్రమజీ♦హ్వాంబైన తొలుచూపు, జాయమానదయాగ♦సంబుఁ గురియఁ
బవళించి లేచుని♦బ్బరమునఁ బెనగొన్న, హారము నేవాని♦ తీరుపడప
గీ. జారినకిరీట మహివైరి♦చక్కదిద్ద, దివ్యమంగళపాత్రతో♦ద్వృత్తి మెఱయఁ
జంద్రపుష్కరిణీసర♦స్సరిపభూమిఁ, జంద్రునకు రంగశాయి సా♦క్షాత్కరించె. 154

శ్రీరంగమాహాత్మ్యము, క. న. అ 4.

సీ. అమృతాంశుమూర్తిపై♦ నంకంబు పొంకంబు, బెరగుపన్నగశయ్య♦నొరగువాని
జాచియుఁ జాపని♦చరణపద్మంబులు, కమలలే దొపల్లకై♦[illegible]

ముఖచంద్రమండల◆సఖిచంద్రిక యనంగ, సెలవుల చిఱునవ్వు◆చిలుకువాని
తలగడ చాఁచిన◆దక్షిణహస్తము, నభయదానాభిన◆యంబువాని
గీ. పలుదమణులయనర్ఘ◆కుండలకిరీట, తారహారాంగదప్రభా◆తతులవాని
దివ్యమంగళవిగ్రహు◆భవ్యతేజు, రంగనాయకుఁ గోర్కె లూ◆రంగఁ గనిరి.

శ్రీరంగమాహాత్మ్యము, క. వ. ఆ 9.

వటపత్రశాయి

సీ. కోమరొందు మఱ్ఱియా◆కునఁ బవ్వళించి చూ,పట్టెడు బాలరూ◆పంబుతోడఁ
బాణియుగ్మంబునఁ ◆ బదతలంబు గాఁ బట్టి, మొగమున కనిడు పదాం◆బుజముతోడఁ
జరణాంగుళీపాన◆జాతలాలాభిషి,క్తంబైన చిన్నిహా◆రంబుతోడఁ
బూని చూడ్కులకు బ్రి◆హర్మనందత్వత్త్యంబు, గులుకు నెయ్యావ్రుసుద్దుఁ◆జెలువుతోడ
గీ. సతని కుసుమున నతిరస◆ధ్యానమహిమఁ, దిరము గాఁ బాదుకొన్న యా◆దేవరూపు
వెలిఁ బ్రకాశింపఁ జేయుచు ◆ విష్ణుదేవుఁ, డధిక కారుణ్యలీలఁ బ్ర◆త్యక్షమయ్యె.

కళాపూర్ణోదయము, ఆ 8 ప 161.

శార్ఙ్గపాణి

సీ. ననుగాడ్పుదూదినిం◆డిన యట్టి చల్లని, పానుపుపై లీలఁ ◆ బవ్వళించి
పటువులై పొంబట్టు◆బటువులోయన నొప్పు, రమ చన్నుదోయిఁ బా◆దములు చేర్చి
చెలువు దీపింపంగ ◆ శిరము క్రిందట నొక్క, కేలు దలాడగాఁ ◆ గీలుకొలిపి
బంగారు వలువ చే◆రంగా కటి మీఁదఁ, జక్కఁగా నొక్క హ◆స్తంబుఁ జాఁచి
గీ. యన్యకరయుగ్మమునఁ బాంచ◆జన్యమును సు,దర్శనంబును దాల్చి సో◆దర్శనమున
నచటి జనముల చూడ్కి ధ◆న్యముగఁ జేయు,శార్ఙ్గపాణిని గొల్చు ను◆త్సవమెలర్ప.

కళాపూర్ణోదయము, ఆ 2 ప 148.

సీ. కటిభాగపర్యంత ◆ ఘటితదీర్ఘసువృత్త, కుంచితభుజముచే ◆ వెలయువాని
యుపధానమైనదాని ◆ కుపమింపసరిలేక, మొఱయు హస్తంబుచే ◆ వరలువాని
శంఖచక్రాంకితా◆సంఖ్యతేజోవృత, కరపద్మయుగళంబు ◆ గలుగువాని
గురువార్ధిజాకుచ◆కుంభప్రసాదిత, పదయుగ్మమునను బెం◆పొందువాని
గీ. దివ్యపీతాంబరముఁ దాల్చి◆దివ్యభూష,ణములు ధరియించి సర్వాంగ◆ములు పూని
నిర్మలముఖారవిందమ్మునై ◆ నెగడువానిఁ, బుండరీకాక్షుఁడై కీర్తి◆నుండువాని. 15

గీ. లలితవిస్తారవక్షస్స్థ♦లంబువాని, బ్రహ్మరుద్రాది సేవ్యమౌ♦ పదయుగంబుఁ
గోటిసూర్యప్రకాశుఁడై ♦ కులుకువాని, శార్ఙ్గపాణిసమాఖ్య నొ♦సంగువాని. 159
భార్గవపురాణము, ఆ 3.

వేంకటేశ్వరుఁడు

సీ. మృదుపదాంబుజములు మెఱుఁగుటందెలు పైఁడి దుప్పటియును మొలముప్పిడియును
మణిమేఖలయు బొడ్డు♦మానికంబును వైజయంతియు నురమున♦ నలరు సిరియు
వరదహస్తము కటి♦వర్తిలు కేలు శంఖము చక్రమును దాల్పు♦నలయుగంబు
నాగహారంబులు ♦ చారుకంఠంబు నిగ్గువుఁ జెక్కులును నవ్వు♦మొగము పసలు
గీ. మకరకుండలములు నుదా♦మరలఁ దెగడు, కన్నులును నొప్పు నాసయుఁ♦గనుబొమలును
ముత్తియపునామమును రత్న♦ముకుటవరము, నెసఁగఁగను బట్టు శ్రీవేంక♦టేశుఁ జూచి.
కళాపూర్ణోదయము, ఆ 2 ప 125.

సీ. పొడుపుగుబ్బలిమీఁదఁ♦బొడుచు భానునిబోలఁ, గలకిరీటమునఁ జెఁ♦గలుగువాని
నలచందురుని వెన్నెఁ♦జాలుచు నెన్నుదుటిపై, ముత్యాలతిరుమణి♦ముసరువాని
మొసలివామించుల ♦ మిసమిసల్ దీపించు, నొసపరికుండల♦యుగమువాని
నెలవులతుదకెక్కు♦ చిఱునవ్వు డాలెక్కు, తళుకుఁ లేఁ జెక్కులఁ♦గులుకువాని
గీ. కలువతామరకొలముల♦వలువఁ జేయు, చూపులను జలివేఁడియుఁ ♦ జూపువాని
విమలలావణ్యజలనిధి♦వేలఁ బొడమ, తగడు మన నొప్పు వాతెఱ♦సొగసువాని
సీ. తలనిల్లుగట్టు ప్ర♦తంబుల హాయని, తోమని పళ్లెల♦ నేమగాని
చేఁదెడు బియ్యాల♦ యోరెసుల్ దినువాని, కోణంగి సేవల♦ నాణెగానిఁ
గానుకలకు పడ్డి ♦ కానులుగొను ఱేని, ముక్కోటితీర్థపు♦ డెక్కులాని
అడుగడ్డునకు ముక్కు♦లంపి జేపునిఁ, గూఁకటిముడుల ♦ గుత్తవానిఁ
గీ. శుక్రవారపుసేవల♦సొగసువాని, మానినులఁ గోరి వలపించు ♦ మాయలానిఁ
దిండిమెండయ్యగారిని ♦ దిగళగురునిఁ, గాంచి సేవించి సంతోష♦కలితు లగుచు.
ఘటికాచలమాహాత్మ్యము, ఆ 2 ప 40—44.

సీ. ఇలఁ జూపువలచేయి♦ యెలిదమ్మికనుదోయిఁ, జెలఁగువానిఁ బయోధి♦ మెలఁగువాని
దట్టిఁజేర్చినవంకి ♦ గట్టుమీఁదటి కొంకిఁ, దనరువానిఁ బురార♦నెనరువాని
నెడమచేందొడఁ గేలు♦ నెడఁ జేరిచినయాలు, నెసఁగువాని శుభంబు♦లొసఁగువాని
నిండుబంగరుపట్టు♦కొండవంచినమెట్టు, వెలయువాని శుకాత్మ♦నొలయువాని

గీ. చికిలిజిగిచుట్టుకత్తి జే♦జేలుచుత్తి, నెఱపువాని సురారుల♦జఱపువాని
వేంకటస్వామిఁ గనుఁగొని♦వినయవినమి, తాంగవైఖరి మెఱయసా♦ష్టాంగ మెఱఁగి.
చంద్రభానుచరిత్రము, ఆ 5 ప 57.

సీ. సద్భక్తి రెండవ♦చక్రవర్తియొసంగు, దండైనవరకిరీ♦టము ధరించి
రవివంశజుండైన ♦ రాఘవుఁడిచ్చిన, గణుతింపరాని భూ♦షణముఁదాల్చి
తనకు మూత్తాతయౌ ♦ ధర్మజుఁ డిడినట్టి, ఘనమైనయొడ్డాణ♦మును ప్రపరచి
బహుయుగాంతరము భూ♦పాలురర్పించిన, యగ్నీంద్రమణులు వ♦క్షమునఁ దాల్చి
గీ. రూప గాంభీర్య సద్గుణ♦రూఢమహిమ, సెమ్మెకాడైన శ్రీవేంక♦టేశుఁ జూచి
శరణు శరణని మ్రొక్కి సా♦ష్టాంగ మపుడు, నిడుచు నవ్వైష్ణవస్థుఁ♦డెలమితోడ.
వైశ్యపురాణము, ఆ 6.

సీ. వలరాజు గాన్పు చి♦ల్వాలతాజు పాన్పుగ, ల్వాలరాజులొప్పు గా♦గలుగువాఁడు(?)
కడలేనికల్మి యొ♦క్కెడలేనిబల్మి ని, ల్కడబోని చెల్మి సం♦గరమువాఁడు
కరివన్నెచాయవి♦న్కరిఁ గన్నమాయతో, ల్కరిఁగన్న మాయ సౌ♦చ్చరికెవాఁడు
కరమున్నరూపుస♦త్కరమున్న చూపు మొ, క్కరమున్న బాపు చి♦క్కులుఁగువాఁడు
గీ. మేలువాఁడు జగజ్జాల♦మేలువాఁడు, నోమువాఁడు వరం బిచ్చు♦నోమువాఁడు
వన్నెవాఁడు దలంప ము♦వ్వన్నెవాఁడు, యీశ్వరుఁడగు శ్రీవేంక♦టేశ్వరుఁడు.
వేంకటేశ్వరవిలాసము, ఆ 1 ప 24.

మాధవుఁడు

సీ. శంఖచక్రములు హ♦స్తముల శోభిల్లంగఁ, బీతాంబరచ్ఛాయ ♦ భాతిమీఱ
మణికుండలకిరీట ♦ మౌక్తికహారముల్, కడునొప్పు మేనుమే♦ఘమును సవ్వ
వనమాలయురమునఁ ♦ దనరఁ జక్కఁదనంబు, కోటిమదనులెట్లు ♦ సాటియనఁగ
వామాంకమునలక్ష్మి ♦ ప్రేమతో నుండంగఁ, గోటిసూర్యప్రభల్ ♦కొమరుమిగుల
గీ నిత్యముక్తులు బ్రహ్మాది♦నిర్జరులును, నారదాదులు నప్సర♦స్స్వరసాత్తు
లలరి సేవింపఁ బ్రత్యక్ష♦మయ్యె మాధ, వుండు భూసిళులు భజింపు♦చుండనపుడు.
భార్గవపురాణము, ఆ 7.

వరదరాజస్వామి

సీ. తనశంఖరుచికి సా♦తనిమనస్సతోవ్వద, యంబు ప్రత్యుత్థాన ♦ మాచరింపఁ
దనచక్రమునకు నా♦తని దివ్యతేజంబు, గురుభావమున నెదు♦ర్కొలు సేయఁ

దనర్చు ప్రాలక్ష్మి కాం◆చనిభశ్రీ నెసరుకెంపు సొనఁగఁ గొఁగిసంపెఁగ్గు◆సొనఁగ గొనఁగఁ
దనకాస్థ భమున కాం◆శశుద్ధచిత్ప్రకాశము స్ఫురింప సుప్రభము ◆ సూను చూడ
గీ. వరదరాజదేవుఁడు భక్త◆వత్సలుండు, మిగులఁ గనుపట్టి నాఁడు న◆గ్రజుఁ డగ్రజుఁ
గని పులకితాంగుఁ డగుచును ◆ వినుతిఁ జేసి, పొడుచు భజించె సంతతము◆ భక్తిమీఱ.
కళాపూర్ణోదయము, ఆ 2 ప 132.

రామేశ్వరుఁడు

సీ. ఆది కోనాద్రియై ◆ యాచంటపురిలోన, లలిఁ బరబ్రహ్మమై ◆ వెలసినాఁడు
పరశురామాదిశం◆భిద్విబ్రాహ్మణోత్తముల్, దయఁ బూజఁ జేయఁగాఁ◆ దనరినాఁడు
ప్రేమతో దశరథ◆రామభద్రుం డంత, పెటఁ బ్రతిష్ఠ యొనర్ప ◆ నిలిచినాఁడు
ఒడయనంబి యొనర్చు◆చున్న పూజకు మెచ్చి, పరమనాచికెచ్చంటఁ◆ బలికినాఁడు
గీ. జలజజాతామరాచ్యుత◆ స్తవపనోద, సకల నిగమాంతమూర్తసం◆చారిభూరి
విశదఘనదివ్యమంగళ◆విగ్రహుండు, శాశ్వతైశ్వర్యధుర్యరా◆మేశ్వరుండు. 167
సీ. ఏదేవదేవుని ◆ యిల్లాలు ప్రాలేయ, శైలవంశభవభాగ్య◆శీలతాంగి
ఏమహాదేవుని ◆ ధామంబు వారిప, దాధారమగురజ◆తాచలంబు
ఏసదాశివసూను ◆ లింద్రాదివందితుల్, వీరభద్రకుమార◆విఘ్నపతులు
ఏచంద్రమౌళిస◆మిద్ధభవ్యగుణంబు, లఖిల వేదాంతర◆హస్యకృతులు
గీ. అతఁడు బ్రహ్మాండభాండభా◆సిత సమస్త, జంతురక్షాకటాక్షవి◆చక్షణుండు
పరమ నాచీకుచోద్భవ◆ప్రాభవుండు, శాశ్వతైశ్వర్యధుర్యరా◆మేశ్వరుండు.
ఒడయనంబివిలాసము, ఆ 1.

భైరవుఁడు

గీ. హస్తములు రెంట నందంద ◆ యదిమి యదిమి, తాటిపండారగించెడు◆ చీటకమున
నత్యయంబున బ్రహ్మాండ◆మాస్వదించు, భైరవుం డిచ్చుఁ గాత్రశో◆భనము మనకు.
మ. క్షయకాలంబున సింధుసాగర రసా◆స్వాదాతిరేకంబునన్
నయనాబ్జంబులు ఘూర్ణితంబులుగ సం◆ధ్యాకాలరాత్రీకర
ద్వయతాళానుగతి ప్రకారమున న◆వ్యారి న్మహానృత్తముం
బ్రియ మేపారఁగ నాడు భైరవుఁడు గ◆ల్పించున్మహైశ్వర్యముల్. 170
కాశీఖండము, ఆ 5 ప 81. ౮౨

సీ. పగడంపుఁజిగురుజొం♦పముసొంపుఁబరిహరింపఁ, గడునొప్పుపెఱుచకెం♦జడలవాఁడు
విదియచందురుతోడ ♦ వీడుజోడాడెడు, రమణీయదంష్ట్రాంకు♦రములవాఁడు
సీధుపానక్రీడఁ ♦ జెంగల్వపూచాయ, దొంగలించెడుకన్ను♦దోయివాఁడు
క్రొత్తనీలాలరం♦గునకు నించుకమించి, మెఱుఁగారు నల్లని♦మేనివాఁడు
గీ. పృథివి కవతంసమణియైన ♦ బిట్రగుంటఁ, దాసకంబుగ నవతార♦మైనవాఁడు
భైరవస్వామి సకలసం♦పదలనొసఁగి, మనుచుఁ జల్లగ వెన్నయా♦మాత్యవరుని.

శకుంతలాపరిణయము, ఆ 1.

భీమేశ్వరుఁడు

సీ గజచర్మమెన్నఁడో♦కాని నిచ్చలు గట్టుఁ, బసిఁడికమ్ములపట్టు♦పచ్చడంబుఁ
భసితమెన్నఁడొ కాని♦పరిమళంబునలందుఁ, మలయజంబుఁ గురంగ♦మదముఁ గుప్పి
నిడుదపాములతొడ ♦ తొడవు లెన్నఁడొ కాని, తారహారములు ని♦త్యము ధరించు
నృకరిఁకరండమా♦లిక లెన్నఁడో కాని, ధరియించు కల్హార♦దామ మెపుడు
గీ కాటనడుచక్కి యెన్నఁడో♦కానియుండు, దక్షవాటినుపర్ణబ్రా♦హ్మణులమీఁద
నెన్నఁడో పిశాచులను గాని♦యిందుముఖుల, నెల్లకాలంబుఁదలఁచుభీ♦మేశ్వరుండు.

సీ. ఒకవేళధరియించు ♦ యువనాశ్వుఁ డిచ్చిన, కట్టాణిముత్యాల♦కంఠమాల
మాంధాతృఁ డిచ్చిన ♦ మాణిక్యఖచితకే, యూరంబుధరియించు♦నొక్కవేళ
నిక్ష్వాకుఁ డిచ్చిన♦హీరాంకురంబుల, యుంగరంబుధరించు ♦ నొక్కవేళ
శిబిచక్రవర్తి యి♦చ్చినపరివాళంబుల, యొడ్డాణము ధరించు ♦ నొక్కవేళ(?)
గీ. చేడ్క ధరియించు నొక్కొక్క♦వేళయందు, భరతదుష్యంతరంతిదే♦భాగవతనహుష
నల భగీరథ నృగమహీ♦నాథదత్త, హేమమణిభూషణములు భీ♦మేశ్వరుండు.

భీమేశ్వరపురాణము, ఆ 1 ప 115, 116.

జగన్నాథుఁడు

సీ. సకలదేశాయాత♦సద్విజవ్రాత, సంకులనిజపరి♦సరము వాని
సకలజనైకభా♦జనభోజనాభిలా, ష్యమహాప్రసాదాతి♦శయము వాని
నపరార్ణవాంతరి♦తపదని తాంతస్ఫురద్ద్వీపనాగరిచ♦క్రంబువాని
శక్రరాట్ శ్రీ రాజ్య♦హితనానావిధ, భక్ష్యోపభోగ్యాను♦భవమువాని

గీ. భక్తిపరితత బహుస్తోత్ర♦పాఠకులకు, భక్తపరితత తాలవనాధిరాజ♦వేగనుతాని
నఖిలసంరక్షణక్రియా♦చతురవరిష్ఠు, నాగనిధి జగ♦న్నాథునిగ నెఱుగ.(?) 474
బలరామక్షేత్రమాహాత్మ్యము, ఆ 2.

వీరభద్రుఁడు

సీ. ఎవ్వాఁడు డాచేతి ♦ క్రొవ్వాఁడినఖమునఁ, జిదిమె భారతీదేవి ♦ నిగురుముక్కుఁ
గనక మేఖలఁ గ్రుచ్చి♦కట్టె నెవ్వాఁడు లీలఁ, జెలఁగు పైఁబూషాధు♦మేలుఁగు పండ్లు
కోరకెవ్వాఁడు పదాం♦గుష్ఠభాగంబున, నుడురాజు పాట్లుగు♦...ముక మాఁడఁ
వతిగ నెవ్వాఁడు ఖడ్గ♦ధారాంచలంబున, నగ్నిసాలుకకేలు♦నంటఁబట్టి
గీ. మోడె నెవ్వాఁడు ముప్పది♦మూఁడుకోట్ల, వేలుపులఁ బారఁబాగవ♦ర్వెంటఁదగిలి
యట్టి శ్రీవీరభద్రుఁడే♦యద్రిమీఁద, భద్రకాళియుఁ దానుండుఁ ♦ బద్మనయన.
కాశీఖండము, ఆ 3 ప 32.

సీ. సంవర్తసమయశం♦జాతసంతమసమూ, ర్తిభానమునవీల♦చేసె నానఁగ
ఖండితయమదండ♦పాండిత్యఖండనో, ద్దండదోర్దండశ♦తంబులొప్ప
దళితలోకాలోక♦బిలతకుస్నముదాయ, భయదదంష్ట్రాంకుర♦ప్రభలు నిగుడఁ
బరశుత్రిశూలము♦ద్గరభిండివాలచా.పముఖోగ్రితరసాధ♦నములు మెఱయ
గీ. సర్వభయదమహాట్టహా♦సమునఁ గల్గు, కహకహారావములచేతఁ♦గకుబలభ్వని
చెవులు చిల్లులువోవను♦ద్భవముఁ జెందెఁ, బ్రాభవోన్నిద్రుఁడై వీర♦భద్రుఁ డపుడు.
మూర్తిత్రయోపాఖ్యానము, ఆ 5.

సీ. ఏవీరుఁ డసిధారఁ♦జేసి కంఠముఁ ద్రుంచి, ముకుళేశ దక్షుని♦ముద మడంచె
నేవీరుఁ డఱచేత ♦ నిభదంతములఁ దుల్చి, కనక మేఖలఁ గ్రుచ్చి♦కట్టుకొనియె
నేవీరుఁ డతిరౌద్ర♦మేపార నజురాణి, కొనముక్కు ద్రొవ్వాఁడి♦గోట విరిచె
నేవీరుఁ డుద్ధతి ♦ నేఁచి ముప్పదిమూఁడు, వేల్పుకోటులఁ దోలి ♦ వెంటఁ దగిలె
గీ. నట్టి శ్రీవీరభద్రుఁ డజాండభాండ, మెల్లఁ దన వీరసామంత♦మల్లకోటిఁ
భద్రకాళీసమేతుఁడై♦పాలకడలి, వీఁటి కేతెంచెఁ జతురంగ♦ధాటి మెఱయ. 177
మహాలక్ష్మీపరిణయము, ఆ 4 పే 11?.

పరశురాముఁడు

సీ. జమదగ్నిసుతుఁ డగ్ని♦సదృశతేజుఁడు రాముఁ, డై జనియించి వి♦శ్వాత్ముఁ డాద్యుఁ
డాకార్తవీర్యున♦హార్యధైర్యుని నస్త్ర, కాత్మజబంధ.స♦హాయు ఘనుని

వాజిలోఁ దోఁపరియు ♦ నూర్జితపరశుధా, రాముఖంబున నతి ♦ రౌద్రభంగిఁ
దునుమాడి యాతనిఁ ♦ దోడ్కొని పారావార, పరివేష్టితాఖిల ♦ ధరణిఁ గలుగు
గీ. నరపతుల నెల్ల వరుసతో ♦ నిరువదొక్క, మాటు మక్కించి నెత్తుటఁ ♦ నుడువులయిన
నిలిపి కోపంబు మాని య ♦ స్ఖలితనియతి, నశ్వమేధయాగంబు ర ♦ మ్యముగఁ జేసె.
హరివంశము, ఆ 4.

సీ. రాజహంసాళిదు ♦ ర్ధర్షకామర్షవ, ర్షాతటిచ్ఛటులు నా ♦ జడలు దనర
స్వకృతరక్తాబ్ధినా ♦ దసంసూచకంబులై, దహనోగ్రరక్తనే ♦ త్రములు వెలుఁగ
నిబిడనిర్ఘోషోచ్ఛ్వాస ♦ నిశ్వాసపవనతీ, వ్రమున నానాధర ♦ ప్రీవాళి మదర
శాంతి నిర్గమనావ ♦ సరముఖాద్వ్యక్త భార్గవు లనా, దంతసం ♦ ఘర్ష మొదవ
గీ. పాదఘట్టన మేదినీ ♦ భాగ మగల, గండ్రగొడ్డలి భుజమునఁ ♦ గ్రాల నేఁడి
వేఁడిరాచఱఁడఁటంచును ♦ విలయరుద్రు, రౌద్రమున వచ్చె భార్గవ ♦ రాముఁ డప్పుడు.

సీ. ఖండించె నేవీర ♦ కార్తవీర్యవార్య, ఘనభుజాకదళికా ♦ కాననంబు
చండించె నేమహే ♦ శ్వాసకుమారుని తోడఁ, గ్రౌంచభూధరవిదా ♦ రణనిరూఢి
మండించె నేమహో ♦ ద్దండపరితాపవై, శ్వానరుచే రాజ ♦ వంశములను
బంధించె నే యాగ ♦ ఫలమ్ము తండ్రికి నిశా, శ్వతముగ సద్గతి ♦ స్థాన మొసఁగి(?)
గీ. యహహ సామాన్యుఁడె యటంచు ♦ నశ్వమేధ, సవనదీక్షాంతకశ్యప ♦ సంయమీంద్ర
దత్తసప్తసముద్రాంత ♦ ధరణితలుఁడు, భార్గవుఁడు ధావదరినాస ♦ భార్గవుఁడను.
దశావతారచరిత్ర, ఆ 7 ప 230.

విష్ణుని మూర్తిచతుష్టయము

మ. అరయ స్వప్నము పేరు రూపమును లో ♦ కత్యాగతేజోమయ
స్ఫురణాసంపదఁ జెంది సర్వగతి సం ♦ పూర్ణత్వముం బొంది వి
తరజస్సత్త్వతమోవికారవిమల ♦ త్వం బొంది యోగీంద్రభా
సురవిజ్ఞానాత్మకై యాదిమూర్తిగఁ దుఁ బో ♦ ల్చున్ వాసుదేవాఖ్యయై. 181
గీ. శేషరూపంబు నొంది యా ♦ శేషభూభ, రంబు సుస్థిరత్వనాసహ ♦ స్రమునఁ దాల్చి
నగ్రసమితి గొలువఁ దను ♦ శక్తిఁ బొలుచు, దివ్యసంకర్షణాఖ్య ద్వి ♦ తీయమూర్తి.
క. ధరణీప్రజానుపాలన, కరిణతి సదవననిరూఢి ♦ బహువిధధర్మో
ద్ధరణరతిన్ సలోక్షలిఁ, బరఁగుఁ దృతీయమగుమూర్తి ♦ ప్రద్యుమ్నాఖ్యన్.

గీ. శక్తిపతితబహుస్తోత్ర◆పాత్రశక్త, భరితపతితాలయాదిరం◆తగమునాని
నఖిలసంరక్షణక్రియా◆యత్తవాగ్ఘృ, ణాఘనిన్ జగ◆న్నాథుఁగనిరి.(?) 474
బలరామతీర్థయాత్రామాహాత్మ్యము, ఆ 2.

వీరభద్రుఁడు

సీ. ఎవ్వాఁడు డాచేతి ◆ క్రొవ్వాఁడినఖమునఁ, జిదిమె భాషాదేవి ◆ చిగురుముక్కుఁ
గనకమేఖలఁ గ్రుచ్చి◆కట్టె నెవ్వఁడు లీలఁ, జెఱఁగుపైఁ బూషాహ్వు◆మెఱుఁగుపండ్లు
జోరకెవ్వఁడు పదాం◆గుష్ఠభాగంబున, సుదురాజుపొట్టగు◆జ్జులుగ మోఁదెఁ
దఱిగె నెవ్వఁడు ఖడ్గ◆ధారాంచలంబున, నగ్నినాలుక లేడు◆నంటఁబట్టి
గీ. సోఁదె నెవ్వాఁడు ముప్పది◆మూఁడుకోట్ల, వేల్పులఁ బారఁబారవె◆న్వెంటఁదగిలి
యట్టి శ్రీవీరభద్రుఁడే◆యద్రిమీఁద, భద్రకాళియుఁ దానుండుఁ ◆ బద్మనయన.
కాశీఖండము, ఆ 3 వ 32.

సీ. సంవర్తసమయశం◆జాతసంతమసమూ, ర్తిభావమున నీల◆దేహ మమర
ఖండితయమదండ◆పాండిత్యఖండనో, ద్దండదోర్దండశ◆తంబు లొప్ప
దళితలోకాలోక◆బిలతనుస్నముదాయ, భయదదంష్ట్రాంకుర◆ప్రభలు నిగుడఁ
బరశుత్రిశూలము◆ద్గరభిండివాలచా, పముఖోగ్రితరసాధ◆నములు మెఱయ
గీ. సర్వభయదమహాట్టహా◆సమునఁ గల్గు, కహకహారావములచేతఁ◆గమలభవుని
చెవులు చిల్లులువోవను◆ద్భవముఁ జెందెఁ, బ్రాభవోన్నద్ధుఁడై వీర◆భద్రుఁ డపుడు.
మూర్తిత్రయోపాఖ్యానము, ఆ 5.

సీ. ఏవీరుఁ డసిధార◆నేసి కంఠముఁ ద్రుంచి, ముఖవేళ దక్షుని◆మద మడంచె
నేవీరుఁ డలచేత ◆ నిభదంతములు దుల్చి, కనకమేఖలఁ గ్రుచ్చి◆కట్టుకొనియె
నేవీరుఁ డతిరౌద్ర◆ మేపార నజరాణి, కొనముక్కు క్రొవ్వాఁడి◆గోట మీటె
నేవీరుఁ డుద్ధతి ◆ నేఁచి ముప్పదిమూఁడు, వేల్పుకోటులఁ దోలి ◆ వెంటఁ దగిలె
గీ. నట్టి శ్రీవీరభద్రుఁ డజాండభాండ, మెల్లఁ దన వీరసామంత◆మల్లు గొనఁగ
భద్రకాళీసమేతుఁడై◆పాలకడలి, వీఁటి కేతెంచెఁ జతురంగ◆ధాటి మెఱయ. 177
మహాలక్ష్మీపరిణయము, ఆ 4 పే 11?.

పరశురాముఁడు

సీ. జమదగ్నిసుతుఁ డగ్ని◆సదృశతేజుఁడు రాముఁ, డై జనియించినఁ◆ డాత్ముఁడాద్యుఁ
డాకార్తవీర్యున◆హార్యధైర్యుని సహ, స్రాత్మజబంధస◆హాయు ఘనుని

నాజిలోఁ దొవరియు♦ త్రిజితపరశుధా,రాము ఖండంబున నతి♦రౌద్రభంగిఁ
దునుమాడి యాతనిఁ♦దొడఁగి పారావార. పరివేష్టితాఖిల ♦ ధరణిఁ గలుగు
గీ. నరపతుల నెల్ల వరుసతో♦ నిరువదొక్క, మాఱు ముక్కలించి నెత్తురు♦ మడుగులయిదు
నిలిపి కోపంబు మాని యా♦స్ఖలితనియతి, నశ్వమేధయాగంబు ర♦మ్యముగఁ జేసె.
హరివంశము, ఆ 4.

సీ. రాజహంసాళిదు♦ర్లక్షకామర్షవ,ర్గాళిటిచ్చటులునా♦జడలు దనర
స్వకృతరక్తాబ్రహ్ర♦శంసాసూచకంబులై, దహనోగ్రరక్తనే♦త్రములు వెలుఁగ
నిబిడనిజోచ్ఛ్వాస♦నిశ్వాసపవనతీ, వ్రముననానధరవ్రీ♦వాళి మదర
కాంతి నిర్జితనానా♦పరముఖాద్విశ్వ ధార్గళు లనా,దంతసం♦ఘర్ష మొదవ
గీ. పాదఘట్టన మేదినీ♦భాగ మగల, గండ గొడ్డలి భుజమునఁ♦గ్రాల నేఁడి
వేఁడిరాముఁడటంచును♦విలయరుద్ర,రౌద్రమున వచ్చె భార్గవ♦రాముఁ డపుడు.

సీ. ఖండించె నేవీర♦కార్తవీర్యార్జు,ఘనభుజాకదళికా♦కాననంబు
చండించె నేమహో♦శ్వా కుమారునితోడఁ, గ్రౌంచభూధరవిదా♦రణని రూఢి
మండించె నేమహో♦ద్దండపరితాపవై,శ్వానరు నే రాజ♦వంశములను
బంధించె నే యాగ♦ఫలమతంద్రికి నిశా,శ్వతముగ సప్తద్వి♦స్థాన మొసఁగి, ?)
గీ. యహహా సామాన్యుఁడే నెయంచు♦నశ్వమేధ, సవనదీక్షాంతకశ్యప♦సంయమీంద్ర
దత్తసప్తసముద్రాంత♦ధరణితలుఁడే, భార్గవుఁడ ధావదరినాన♦భార్గవుఁడను.
దశావతారచరిత్ర, ఆ 7 పే 230.

విష్ణుని మూర్తిచతుష్టయము

మ. అరయ న్వర్ణము పేరు రూపమును లో♦కత్యంతతేజోమయ
స్ఫురణాసంపదఁ జెంది సర్వగతి సం♦పూర్ణత్వముం బొంది వీ
తరజస్సత్వతమోవికారవిమల♦త్వం బొంది యోగీంద్రభా
సురవిస్ఫూర్తిక యాదిమూర్తిగడుఁ బొ♦ల్చున్ వాసుదేవాఖ్యయై. 181

గీ. శేషరూపంబునొంది యా♦శేషభూభ,రంబు నుద్వృత్తఫణాసహ♦స్రమునఁ దాల్చి
నగ్రసమితి గొలువఁ దను♦శ్శక్తిఁ బొలుచు, దివ్యసంకర్షణాఖ్యద్వి♦తీయమూర్తి.

క. ధరణీప్రజానుపాలన, పరిణతి సదవననిరూఢి ♦ బహువిధధర్మో
ద్ధరణరతిన్ సత్వోన్నతిఁ, బరఁగుఁ దృతీయమగుమూర్తి ♦ ప్రద్యుమ్నాఖ్యన్.

గీ. బహుళజలమధ్యమునఁ జెనుఁ◆బాఁపపాన్పు,పై రజశ్శక్తి గైకొని◆పవ్వళించు
లీల నఖిలలోకములు గ◆ల్పించువినయ,ధుర్యనారాయణాఖ్యగ◆తుర్గమూర్తి. 184
మార్కండేయపురాణము, ఆ 1 ప 158-161.

రాముఁడు

మ. అమలాంభోజదళాక్షుఁ డక్షతఘన◆శ్యామాంగుఁ డాజానుదీ
ర్ఘమహాబాహుఁడు సంహతోరుకఠినో◆రస్కుండు సింహోరువి
క్రమణుం డుద్ధతశౌర్యధైర్యకలనా◆కల్పుండు కళ్యాణధీ
రమణీయుండు వెలింగె రాముఁడు గుణా◆రాముండు భూమండలిన్. 185

ఉ. శైశవకేళియందె తన◆సత్త్వము లోకము ప్రస్తుతింపఁగాఁ
గౌశికుఁ డస్త్రకోటి యొసఁ◆గంగఁ బ్రదీప్తత నొంది తన్మఖ
క్లేశకరున్ సుబాహుఁడను◆కిల్బిషరాత్రిచరున్ ససైన్యుఁ గీ
నాశునిఁ జేర్చె పేర్చె జన◆నాథతనూజుఁ డజేయుఁడై యనిన్. 186
హరివంశము, ఆ 4.

సీ. కన్నెకయ్యమునందు◆ఘటితవాకపురీశ,నాటకఁ దాటకఁ◆గీటణంచెఁ
మూఁకమూఁకటినాడ◆లీలఁ గౌశికయాగ, భంజనోత్సాహు సు◆బాహుఁ జంపెఁ
వల దొంగగట్టునం◆త్తతి దేవదైత్యదు,స్తరము ధూర్జటిధను◆గ్వరము విఱిచె
నలవోక దొరసి హే◆లాజితాఖిలనృప,స్తోము భార్గవరాము◆దూలఁ దోలె
గీ. దండకావనమార్గసం◆తతనిరోధు, రచితమునిజనాపరాధు వి◆రాధు నఱికె
దళితసకలామరులఁ జతు◆ర్దశసహస్ర,దితిజముఖరుని ఖరుని వ◆ధించెఁ గడిమి.
శ్రీరంగమహాత్మ్యము, శౌర. ఆ 2 ప 356.

సీ. కూఁకటిముడికి నై◆కురులు గూడనివాఁడె, బెదరక తాటక◆బీఁచ మణఁచె
గాధేయుఁ డొనరించు◆క్రతువును రక్షింపఁ,బెక్కండ్రు దైత్యుల◆నుక్కణంచె
నవనిపై విలసిల్లు◆నఖిలరాజన్యులు, వేర్లఁ జూపఁగలేని◆విల్లు విఱిచె
ఘోరాటవులలోనఁ◆గుర్మ్మరుచున్నప్పుడు, ఖరదూషణాది రా◆క్షసులఁ జంపెఁ
గీ. పాదరజమున నొక రాయిఁ◆బడఁతిఁ జేసె, లీల మాయామృగంబును◆గూలఁ జేసె
రాజమాత్రుండె మేదినీ రక్షకుండు, రామభూపాలుఁ డాదినా◆రాయణుండు.
మొల్లరామాయణము, సుంద. ప 64.

సీ. సిగకు నంటక వెన్కఁ◆జిఱలాడుకురులతో, లాగియా మట్టికు◆ప్పాయుదనరఁ
జెన్నొందనొసటిపై◆జెమటయూడిగముల, పలిపెంపుచల్లప్పా◆వపలదుఘువ

నునువెన్నంపయూరంబు◆నను జీఁనసరిపెనల్, మిన్నుజన్నిదముతో◆ మేలగొనఁగ
బెడఁగుచెంగావిచ◆ల్లడముపై బిగియించి, కట్టిన క్రొంబట్టు◆వట్టిదవర
గీ. సంజకెంజాయదగు నీల◆జలదమనఁగ, మెఱుఁగుటెఱమట్టిజిగిదొట్టి◆ మేను మెఱయ
జికిలినాసాకరంబునఁ◆ జెలువుగులుకఁ, గరడి వెలువడివచ్చు రా◆ఘవునిఁ గాంచి.

దశావతారచరిత్ర, ఆ 6.

సీ. అన్నదావ్యమెతన◆కెన్న భాగ్యము గాఁగ, నున్న సౌమిత్రితో◆నున్నవాని
క్షీరాబ్ధిఫేనవి◆శేషాభచామర, వీజ్యమానాంగుఁడై◆ వెలయువానిఁ
బూర్ణేందుసంకాశ◆భూరిపితాతప, త్రచ్ఛాయచేతను◆ దనరువాని
భవపద్మభవశచీ◆ధవముఖ్యదేవతా, సేవ్యమానుండౌచుఁ◆ జెలఁగువాని
గీ. నిజశరీరంబు జగము గా◆నెగడువానిఁ, బరుని కన్నను బరుఁడౌచుఁ◆ బరగువాని
నక్షర మనంత మవ్యక్త◆మనఁగ నుండు, వాని జగదుదయాదులఁ◆ బూనువాని.

భార్గవపురాణము, ఆ 4.

సీ. మంజులగతి రత్న◆మంజీరములు పాద, కంజంబులను ఘల్లు◆ఘల్లు మనఁగఁ
బట్టుదట్టీలాగు◆పైమన్న కటిమాత్రి, కనకకాంతి జిగాల్జి◆గాలనంగ
మండిత నవరత్న◆ కుండలోపేతిమా, గండదీప్తి ధగాల్ధ◆గాలనంగ
మోమునందు బులాకి◆ ముత్తియంబ్రగరంబు, మేలిడాలు ధళాల్ధ◆ళాలనంగ
గీ. శిరమునందుఁ గిరీటంబు◆ చెన్నుమిగుల, వేణికుచ్చులఁ బిరుదులు◆ వెలయుచుండఁ
గాకపక్షవిలాసంబు◆ గ్రందుకొనఁగ, రాముఁడరుదెంచె సహజాభి◆రాముఁడగుచు. 191

సరసభూపాలరాజీయము, ఆ 1 బాల.

బలరాముఁడు

క. కమలాప్తుఁడు దేవకిస, ప్తమగర్భముఁ జేరి పిదపఁ◆ దనయోగముచే .
విమలంబౌ రోహిణిగ, ర్భమునఁ బ్రవేశించిపుట్టె◆ బలరామాఖ్యన్. 192
గీ. గర్భసంకర్షణమునను సం◆కర్షణాఖ్యఁ, గలిగె బలరామునకు నంతఁ◆ గంసభీతి
రోహిణీకాంత నందుని◆ గేహమున వ, సించి పోషింపఁ బెరుగుచు◆ సీరపాణి.
మ. హరియుం దాను గొల్లగుబ్బెతల గే◆హంబుల్ ప్రవేశింపుచున్
బెరుగుం బాలును గొల్లలాడుచును గో◆పీకృత్తవక్షోజముల్
కరజాగ్రంబులఁ జీరుచున్ గదిసిసం◆ గౌగిళ్ళఁ జొక్కించుచున్
గర మర్థిన్ విహరించుఁ గీరసఖుసం◆ఘంబుల్ బ్రశంసింపఁగన్. 194

దశావతారచరిత్ర, ఆ 9.

కృష్ణుఁడు

చ. సునసగుపచ్చపట్టునఁ గనుంగొన నొప్పఁగ దిండు కట్టి నూ
తనమగు బర్హిబర్హకృతదామము నెత్తిమ సుట్టి కర్ణికా
వనతరుపుష్పమాలికఁ జనర్చ నురస్థలి నుద్వహించి యిం
పొనరఁగ వేణునాదపరిపోత్సుకుఁడై హరి యొప్పె నెల్లెడన్. 195

హరివంశము, ఆ 6.

సీ. మహనీయమణిమయ మంజీరములు పూని, పసిఁడితొంగలిపచ్చపట్టు గట్టి
కమనీయహస్తకంకణముద్రికలు దొడ్డి, లలితోజ్జ్వలకుండలములు ధరించి
కౌస్తుభవనమాలికాకంఠభూషణ, కమ్రహారములు వక్షమునఁ దాల్చి
కొమరొందు నెఱికప్పు కొప్పుపై, బర్హిదామము చుట్టువేనలి మలఁచి తురిమి
గీ. మెఱయ మలయజపంకంబు మేన నలఁది, తిలక మొప్పారఁ గస్తూరి దీర్చి పెట్టి
మదనశతకోటిలావణ్య మహిమ నొప్పె, నపుడు కృష్ణుఁడు శృంగార మనఘరించి.

పద్మపురాణము, ఆ 8 ప 201.

సీ. వసుదేవచిరభాగ్యవాసనాసారంబు, దేవకీకృతపుణ్యజీవనంబు
నందయశోదాజనసంచితఫలంబు, బలదేవసుకృతసంబంధసీమ
రమ్యబృందావనారామకేళీశుకంబు, కంసాదిఖలతమఃఖరమరీచి
రుక్మిణీముఖవధూరూపసరోహంస, శుకవాక్యమాణిక్య సూత్రసరణి
గీ. యానగర మేలు మేలున యానఁగరము, భూజనమునకు బహుసౌఖ్యభాజనముగ
మదనశతమూర్తి వల్లవీమానవస్తు, చౌర్యవిస్ఫూర్తి యదువంశ చక్రవర్తి. 197

ఉ. గొల్లమిటారి గుబ్బెతల కోర్కులపంట అదీయమానసుల్
గొల్లలు పెట్టుదంట మరుగూరిమిఁ గాంచిన మేటి రాధికా
పల్లవపాణిభాగ్యపరిపాకము నందునిముద్దు నిందిరా
వల్లభుఁడైనశౌరి చెలువంబు లవంబు గణింప శక్యమే. 198

చ. సితకిరణుండు భాగ్యమునఁ జెల్వమునన్ మరుఁ గన్న మేటి ధీ
సరణి విరించి కిన్ గురుఁడు శౌర్యమునం బురభేది నోటమిం
జరపినయట్టిజోడు సితభానునిపియ్యము సత్కళాప్తిసు
స్థిరకృపశౌరి యే మరి నుతింపఁగ శక్యమె తద్గుణావళుల్. 199

సీ. ఎల్లలోకనికాయ మేలువాఁ డజుఁ గన్న, మేలువాఁ డభవుసా మేలువాఁడు
మేనిమవ్వపుఁగొమ్మ మెచ్చంచువాఁ డమరుల మెచ్చువాఁ డసురుల బొమ్మించువాఁడు

కలదమ్మ సూడుఁడో ♦ డాలువాఁ డహినొంపు, డాలువాఁ డసితంబు ♦ డాలువాఁడు
నిజభక్తకోటిమ ♦ న్నింపువాఁ డంపేర్మి, నింపువాఁ డట్టిలో ♦ నింపువాఁడు(?)
గీ. నామధారివిదారి గ ♦ దారిధారి, యమునలోద్ధారి దారిద ♦ యాపహారి
సీరిసహచారి యచ్యోవి ♦ సిరిమురారి, జేరి యీశౌరి నెన్న నె ♦ వ్వారివశము. 200
ముకుందవిలాసము, ఆ 1 ప 132–213.

సీ. ఒకకాంతయొరఁగిన ♦ సికమిఁదిచుడిపువ్వుఁ, బెత్తుల వోరయఁ బా ♦ యొతులఁజొక్కి
పక్షిటిచినుకులఁ ♦ బడినైన నికరంపుఁ, గస్తూరి కరతిలకంబుఁ దీర్చి
గంబూరమించి కదంబంబు చేసిన, పలుచని కుంకుమ ♦ కలప మలఁది
చెక్కుటద్దములపైఁ ♦ జికిలివెన్నెలసోన, లొలికెడు కట్టాణి ♦ యొంట్లు దాల్చి
గీ. మెఱుఁగుఁజంద్రికగోణము ♦ చెఱఁగుడాలు, వలిపెపవతెవాటుదుప్పటి ♦ వెలికిఁగ్రమ్మ
మినుకువకెంపుఁబావలు ♦ మెట్టియొక్క, యతివకై దండయొసఁగవో ♦ య్యారమెసఁగ.
చంద్రభానుచరిత్రము, ఆ 1 ప 89

సీ. మారుతానురుఁదుంచె ♦ మద్దులఁ జెకలించెఁ, గినిసివత్సకుఁ జంపెఁ ♦ దునిమెబకుని
వఘదానవునిఁ గూల్చె ♦ నలరి కాళియునొంచె, దివశిఖిమ్రింగెఁ గో ♦ త్రియుఁ ధరించె
శంఖచూడునిఁ గేర్చె ♦ సాధించె వృషదైత్యుఁ, గేశి నణంచెము ♦ గించె వ్యోముఁ
జాణూరుఁ జెగటార్చెఁ ♦ జక్కాడెఁ గంసునిఁ, దటీయొయ్యనఁ గాల ♦ యవనుఁ జిదిమె
గీ. నల జరాసంధముఖ్యులౌ ♦ ఖలులఁ దఱిమె, ద్వారకయనంగ నొక రాజ ♦ ధానినిలిపె
బాంధవులకెల్ల నిత్యసు ♦ ఖంబు లొసఁగె, మనుజమాత్రుండె గేనకీ ♦ తనయుఁ డరయ.
రుక్మిణీపరిణయము, కూ. తి. ఆ 1 ప 123.

సీ. తొడలు తలాడగా ♦ నిడి రుక్మిణి భజింపఁ, బదము లొత్తుచు సత్య ♦ భామకొలువ
నురటిచేకొని భద్ర ♦ సుభద్రిఁ గావింప, విరిచామరము మిత్ర ♦ విందయిడఁగఁ
గాళింది వేడ్కతోఁ ♦ గాళంజిఁ బొల్పఁ జూడ, బవతితమ్ములపొకు ♦ మడిచియొసఁగఁ
గొఱుగు పావలు కేలఁ ♦ గొని నాగ్నజితి యుండ, జలములగిండిలక్షణ వహింపఁ
గీ. గ్రొమ్మెఱుంగులతోడికా ♦ ర్మొగులు వోలె, నొప్పు కృష్ణుని చేరువ ♦ నొక్కహంసి
నిండుచెలరీతిఁ దాగకా ♦ న్వితసభఁబు, పొలుపుఁ జెలిపెడి నెత్తమ్మి ♦ కొలనికెలన.
భర్తృహరిసుభాషితము, ఆ 2 ప 15.

సీ. శ్రీకారసమితి యీ ♦ చెలువపీనలకులోఁ, బడి ప్రబంధంబులఁ ♦ బడియెనొక్కొ
కదళికాస్తంబలీ ♦ ఘనుని బాహులఁ గాంచి, యొడుటచాంచల్య ♦ మొందెనొక్కొ
యనఁటులీహరితొడ ♦ లనుబోలఁజాలక, కఱుకుచర్మమునిండఁ ♦ గప్పెనొక్కొ
చిగురాకులీశౌరి ♦ శ్రీపాదతులలేక, తలఁగి నానాఁటఁ దా ♦ ర్ద్రరగెనొక్కొ

గీ. కానిచో వీని కిటుల ని♦ష్కారణముగ, గ్రంథములబద్ధమై యుంట ♦ గనులు గుంట
బలు పొరల పాలు వడుట కోమలత పడుట, సహజవృత్తిగ మతియేల ♦ సంభవించు.

కుబ్జాకృష్ణవిలాసము, ఆ 1 పే 13.

సీ. కమ్రతావులనీను ♦ కస్తూరితిలకంబు, మోముచందురునందు ♦ ముద్దుగుల్కఁ
గోటిసూర్యప్రభన్ ♦ నీటుమీఱెడు తేజు, గళకౌస్తుభంబు వ♦క్షమునఁ గ్రాల
నమృతబిందువులీల ♦ నలరుచుండెడు వాణి, ముత్తెంబు నాసాగ్ర♦మునను వ్రేల
దరహాస్యమునమండి ♦ ధారగాఁబడురీతి, నలముత్తెములసరు♦లటుత మెఱయఁ
గీ. కరజలజముల రత్నకం♦కణము లలరఁ, దనువువెల్లెడ రక్తచం♦దనము దనర
మురళిఁ బాడుచు వాఁడెడు ♦ పుణ్యశీలు, భక్తపరిపాలు వేణుగో♦పాలుఁ గంటి.

రాధామాధవవిలాసము, ఆ 1 ప 4.

సీ. శ్రీరుక్మిణీమన♦స్సారసమిత్రుండు, మిత్రుండు మన్మథ♦శాత్రవునకు
లసమానసౌందర్య ♦ మాపితేశుధర్ముండు, ధర్ముండు తిలకంబ♦ధరణిపతికిఁ
జరణకంజాతదా♦సజనతుక్కమారుండు, మారుండు దానవ♦వారమునకుఁ
బరిభావభావరీ♦భావితచంద్రుండు, చంద్రుండు వృజినాంబు♦జాతములకు
గీ. నిజపదసరోజభజమాన♦గజతధరణి, ధగశరణపద్మభవపురం♦దరముఖాఖి
లామరవ్రాతమానస♦కామితఫల, దాయకుం డొప్పు యదువంశ♦నాయకుండు.

సుమనోమనోభిరంజనము, అ 1 ప 73.

చ. అలరుమెఱుంగు రంగు గల♦హాటకశాటికమౌళిపాళిస్ఫా
సిలు నవపింఛకంబు తుల♦సీదళదామముఁ గల్గినట్టి చే
తులలితమూర్తిమానికతఁ ♦ గంబముఁబోని భుజద్వయంబుచే
వలమి రమావధూటిఁ జెలు♦వందఁ గలం గనుపించె నింపుగన్. 208

ఉ. సెమ్మది యామునాంతరవ♦నిన్ వసియించుచుఁ గావిమోవినం
బమ్ముగ వంశిఁగీల్కొలిపి♦తద్వివరమ్ముల నంగుళీతతిం
గ్రమ్మఱుఁ జిమ్ముచున్ శ్రుతిను♦తమ్ముగ గానముఁ దానమానముల్
గుమ్మని మ్రోయఁ జేయురసి♦కుం గనుగొంటిరె కంటి కింపుగన్. 209

కృష్ణకర్ణామృతము, ఆ 2 ప 7, 14.

సీ. తనయశోవిస్ఫురణంబు ♦ తనయశోవిస్ఫురణంబు, వలె హరిదంతప్ర♦వర్తిగాఁగఁ
దనచంద్రహాసంబు ♦ తనచంద్రహాసము, ట్లతిపుణ్యజనసంఘ ♦ హారిగాఁగఁ
దనధర్మభరణంబు ♦ తనధర్మభరణంబుఁ, బోలె సన్మార్గణా♦పాలిగాఁగఁ
దనబంధురాగంబు ♦ తనబంధురాగంబు, కరణి గోపానంద ♦ కరముగాఁగఁ

గీ. దనను దానవిచక్షణ♦త్వంబు దెలియ, భూరిబుధమోదకరదాన♦వారియగుచు
నతనిగుణములతోఁ బాటి♦యతనిగుణము, లనఁగఁ దగియుండు వసుదేవు♦నాత్మజాఁడు.
సీ. వానిసౌందర్యంబు ♦ వర్ణింపఁగా నేల, వాత్మసంభవ నామ♦మందియుండ
ముఖపద్మకాంతిని ♦ మొనసి చెప్పఁగ నేల, విధుఁడను పేరట ♦ వెలయుచుండఁ
జికురబృందము సౌరుఁ ♦ బ్రకటింపఁగా నేల, జనులెల్లఁ గేశవుం♦డనుచుఁ బల్కు
వాని వెన్నుఁడుమను ♦ వాక్రువ్వఁగా నేల, హరినమాహ్వయమునఁ♦బరఁగియుండఁ
గీ. బుండరీకాక్షుఁడనుటక♦తండె సూచితుఁ, డర్వుఁడాతఁడె పురుషోత్తమాహ్వయమున
కతఁడె తగియుండు భూమిశ్వ♦రాంకితమున, కిలఁగలఁడె వండు వానికిఁ♦గులరొకండు.

కాళిందీపరిణయము, ఆ 1 ప 76, 78.

అష్టదిక్పతులు—వారిపురములు

సీ. అమరావతీపురం ♦ బమరవిభుం డేలు, నర్చిస్మతీపురఁ♦బనలుఁ డేలు
శ్రాద్ధదేవుం డేలు ♦ సంయమినీపురం, బసురనాయకుఁడు పు♦ణ్యావతి నేలు
వమలావతీపురం♦బంబునాయకుఁ డేలు, వాయు వేలును గంధ♦వతీపురంబు
నలకాపురంబు యు♦క్షాధీశ్వరుం డేలు, నైశాని యేలుఁ జ♦స్వార్థ్రమాలి
గీ. యనిరి దిక్పాలపురములం ♦ దవలినురుఁడు, రెండవపురంబు నీక్షించి♦ప్రీతినుండె
నప్పుడు వర్ణింపఁదొడఁగిర♦య్యగ్నిలోక, మహిమసంపదగోవిం♦దమాన్యహితులు.

కాశీఖండము, ఆ 3 ప 204.

అష్టశక్తులు

గీ. సరసిజాలయ సావిత్రి♦సర్వభద్ర, విమల పద్మ మహాదేవి ♦ విలసదీశి
జాహ్నవి యనంగ నెనమండ్రు♦శక్తు లెపుడు, జామరంబులు వీతురు♦శక్రిమోలిల.

మహాలక్ష్మీపరిణయము, ఆ 1 పే 25.

ఇంద్రుఁడు

చ. కనిరొ నతండు దివ్యగణి♦కాజన నేత్రచకోరికానురం
జనహాసచంద్రికాలపన♦చంద్రునిఁ జారుపులోమజాఘన
స్తనపరిరంభసంభ్రమన♦శన్ఫుటకుంకుమపంకసౌరభాం
జనతనుకాంతిరుంద్రుని భు♦జాబలసాంద్రుని వజ్రశేఁద్రునిన్. 214

విక్రమార్కచరిత్రము. ఆ 2 ప 24.

సీ. అతిమోహనాకారుఁ ♦ డై వెలుంగుచువాని, వజ్రపర్యంకారుఁ ♦ డైనవానిఁ
గడిమిమై మాఘలో ♦ కముల నేలెడువాని, నొడలెల్లఁ గన్నులై ♦ వెలయువాని
బోలుపారఁగేల దం ♦ భోళి యొప్పెడువాని, నత్యంతమై భవ్యుఁ ♦ డైనవానిఁ
గేయూరకంకణాం ♦ కితబాహువులవాని, నిమ్మైనమణికిరీ ♦ టమ్మువాని
ఆ. గరుడ సిద్ధ సాధ్య ♦ గంధర్వ కిన్నర, భుజగపతులు గొలువఁ ♦ బొలుపు మిగిలి
తేజరిల్లువాని ♦ దేవేంద్రుఁ బొడఁగాంచి, నెమ్మిదమున నంగ ♦ సంభవుండు. 21

వీరభద్రవిజయము, ఆ 2 ప 4.

సీ. మహిమతో ముడిచిన ♦ మందారసుమసౌర, భమ్ము తుమ్మెదల రా ♦ రమ్మసంగ
దివ్యభూషణరత్న ♦ దీప్తులు తోరమై, సకలదిక్కులఁ బ్రతి ♦ చ్ఛాయ లెసఁగఁ
గరపంకజంబునఁ ♦ గ్రాలెడిదంభోళి, మెఱుఁగులు కడు మిఱు ♦ మిట్లు గొనఁగ
గంధర్వకిన్నర ♦ గానవాదంబులు, చెవుల కానందంబు ♦ సేయుచుండ
గీ. దివ్యదుందుభిరవములు ♦ దిక్కు లెల్లఁ, బిక్కటిల్ల దిగీశులు ♦ బెరసి కొలువ
నభ్రమాతంగపతి నెక్కి ♦ యమరలోక, నాయకుఁడు వచ్చె ద్వారకా ♦ నగరమునకు

కృష్ణపురాణము, ఆ 8 ప 79.

సీ. శతవాజిమేధసం ♦ స్కృతపూతమగు మస్తకంబుపై మణికిరీ ♦ టంబుదనగ
ప్రతిపక్షహతజనా ♦ భయదానకరమైన, కరమున శతకోటి ♦ కరము మెఱయ
సుమనోజనాకాంక్షి ♦ తములైన దశశత, కరుణాకటాక్షవీ ♦ క్షణము లమరఁ
బౌలోమికాకుచ ♦ స్థలఘనస్నిగ్ధమౌ, నురమున రతనంపు ♦ సరులు మెఱయ
గీ. మొలకనగుముద్దుమొగమునఁ ♦ దిలక మమరఁ, బైనవలెవాటు బంగరు ♦ పని మెఱుంగ
వలువచెంగులు జీరాడ ♦ వచ్చె మీఱ, సుందరాకృతి నుండు పు ♦ రందరుండు. 21

వేంకటేశ్వరవిలాసము, ఆ 2 ప 17.

సీ. వృత్రగర్వస్ఫూర్తి ♦ వదలించినయతండు, పాకపాకజమదో ♦ త్పాటనహరి
పరమహీభృత్పక్షుల ♦ భంజించుజిష్ణుండు, తటిదైనశరవృష్టి ♦ గురియుఘనుఁడు
మఘశతయాజియౌ ♦ మహితసుధర్ముండు, భువనైకభారంబుఁ ♦ బూనువృషుఁడ
కశముని శతకోటిఁ ♦ గలస్వస్థజీవనుఁ, డమరభోగినులతో ♦ నలరుభోగి
గీ. శచికుచంబులమకరికా ♦ సముదయంబు, వ్రాయు లేఖర్షభుండన ♦ వద్యహృద్య
మాఘ్వవిచికిలయు విరస ♦ మాఖ్యఁ గాంచు, దేవతాసార్వభౌముండు ♦ తేజరిల్లు. 21

అహల్యాసంక్రందనీయము, ఆ 1.

అగ్ని దేవుఁడు

క. శిఖలయ్యేడును వెలుఁగఁగ, సుఖతరమగునజము నెక్కి ♦ శోభిల్లుచుఁ ద
న్నఖిలమునులు నుతిసేయఁగ, నఖిలేశ్వరుఁ గొల్వ వచ్చె ♦ ననలుఁడు ప్రీతిన్.

వీరభద్రవిజయము, ఆ 1 పే 7.

ఉ. దేవమునీశ్వరుల్ పొగడఁ ♦ దేజము దిక్కులఁ బిక్కటిల్ల
నావిధమూర్తు లొక్కఁ గ♦నంబడ మేషహయాధిరూఢుఁడై
కేవలభక్తియుక్తిఁ గదుఁ♦గేరుచు స్వాహనుఁగూడి వేడుకం
బావకుఁ డేఁగుదెంచె విభ♦వంబుల పేటికిఁ జక్రివీఁటికిన్. 220

మహాలక్ష్మీపరిణయము, ఆ 4 పే 111.

యముఁడు

మ. కనిరొయ్యం గోమలనీలమేఘమలిన♦త్కాలాంజనాకారు ఘో
రనిశాతోత్కటదంష్ట్రి నుజ్జ్వలచల♦ద్రక్తాక్షుఁ బ్రత్యగ్రకాం
చనవర్ణాంబరు నంత్యకాలదహన♦జ్వాలాప్రచండున్ జగ
జ్జనసంతాపకు నొక్కదివ్యుఁ బటుపా♦శప్రౌఢహస్తోద్ధతున్. 221

అర. ఆ 7 ప 226.

క. చండప్రచండహస్తులు, ఖండితగతిఁ దన్నుఁ గొలువ ♦ మదమహిషారూ
ఢుండై వచ్చెఁ గృతాంతుఁడు, ఖండితఖండాలదనుజ ♦ గణములఁ గొలుచన్.

వీరభద్రవిజయము, ఆ 1 పే 7.

క. కనుఁగొనిరొ నప్పురంధ్రి, జనమణికృతజంతువివిధ♦శమసంయమనున్
వినుతాచారప్రమనున్, ఘనకల్మషదమను మహిషగమనున్ శమనున్. 223

శ్రీరంగమాహాత్మ్యము, ఆ 4 ప 790.

ఉ. చండతరోరుకింకరులు ♦ సందడిఁ గొల్వఁగ దేవసంయముల్
దండల నేఁగుదేర వని♦తాయుతుఁడై నభ మంటి పైరిభో
ద్దండమహాయంబు నెక్కి నిజ♦దండము కేల వెలుంగుచుండఁగా
దండధరుండు వచ్చె మధు ♦ దండనువీఁటికి మోక్షవాటికిన్. 224

మహాలక్ష్మీపరిణయము, ఆ 4 పే 111.

నైరృతి

క. మిక్కిలి విభవము మెఱయఁగఁ, గ్రక్కున యానవుని నెక్కి ♦ కడు వేడుకతోఁ
జక్కని నైరృతి వచ్చెను, జుక్కలరాయునిధరించు ♦ శుభగునిఁ గొలువన్. 225

వీరభద్రవిజయము, ఆ 1 పే 7.

వరుణుఁడు

క. వానరము నెక్కి వరుణుఁడు, కానుక లెన్నేనిఁ గొనుచుఁ ♦ గాంతలుగొలువన్
దానవగురుఁ డెంచె రాజిత, మీనధ్వజహరునిఁ గొలువ ♦ మించినభక్తిన్. 226

వీరభద్రవిజయము, ఆ 1 పే 7.

కుబేరుఁడు

ఉ. మంగళదివ్యసంపదలు ♦ మానుగ నన్నియుఁ గొంచుఁ గిన్నరుల్
ముంగలఁ జేర్మితో నడువ ♦ మోదముఁ బొంది తురంగవాహుఁడై
సంగతి సిద్ధులు న్నరులు ♦ సంయములున్ దను గౌరవింపఁగా
సంగడికానిఁ గొల్వ నతి ♦ సంపద నేఁగెఁ గుబేరుఁ డాఢ్యుఁడై. 227

వీరభద్రవిజయము, ఆ 1 పే 7.

చ కళుకులు దేరుబల్మిసిమి♦కాంచనరత్నమయూఖముల్ దిశా
వలయముఁ బర్వ నచ్చరలు ♦ వైభవలీల నటింపఁ గిన్నరుల్
బలసి రథంబుచుట్టునన♦భక్తినిఁ గొల్వ సరోజబాంధవుం
డిల కరుదెంచెనో యన ధ♦నేశుఁడు రాఁగ వియన్నిరీక్షుఁడై. 228

నిర్వచనవిచిత్రరామాయణము, ఆ 3 పే 100.

ఉ. అచ్చర లాడ మాగధులు ♦ హాయని సన్నుతి సేయఁ గిన్నరుల్
చెచ్చెరఁ గొల్వగాఁ మునులు ♦ సిద్ధులు యక్షులు దోడరా విరుల్
హెచ్చినవేడ్కఁ బుష్పకము ♦ నెక్కి విలాసవతీసమేతుఁడై
వచ్చె నిధీశ్వరుండు విభ♦వంబుల పేటికిఁ జక్రిపీఁటికిన్. 229

మహాలక్ష్మీపరిణయము, ఆ 4. పే 111.

ఈశానుఁడు

క. గణనాథులు కొల్వఁగ గో,గణపతివాహనుఁడు భుజగ ♦ కంకణుఁ గొలుచన్.
గణుతింపరానివేడుక, ఫణిధరుఁ డీశానుఁ డరిగె ♦ భవ్యాత్మకుఁడై. 230

వీరభద్రవిజయము, ఆ 1 పే 7.

రాజశ్రేష్ఠులు

సీ. ఇక్ష్వాకు మాంధాతృ ♦ ఋతుపర్ణ యువనాశ్వ, సగర శంతను హరి♦శ్చంద్రనహుష
రామలక్ష్మణ భగీ♦రథ శశిబిందు భార్గవ నిమి సంయాతి ♦ కార్తవీర్య
నల నృగ దుష్యంత ♦ నాభాగ ముచికుంద, పురుకుత్స వైదేహ ♦ పూరు భరత
రఘు దిలీప సుహోత్ర ♦ రంతి పురూరవో, జ్యామఘ తృణబిందు ♦ సోమదత్త
ఆ. భీష్మ ధర్మపుత్ర♦భీమ బీభత్సపాంచాల కేకయ విరట ♦ సత్యసేన
ముఖ్యనృపులచరిత♦ములు విన్నఁ జేర్కొన్న, సహితశుభము లొదవు♦మానవులకు

విష్ణుపురాణము, ఆ 6 ప 409.

షట్చక్రవర్తులు

హరిశ్చంద్రుఁడు

సీ. ఎవ్వని మాహాత్మ్య ♦ మెప్పుడు వేదముల్, చెలఁగి సుస్తోత్రము♦ల్సేయుచుండు
నెవ్వని శాసనం ♦ బేడుదీవులరాజులకు శిరోభూషణ ♦ లక్ష్మి నొందు
నెవ్వనిరక్షు మ♦హేంద్రాదిసురలకుఁ, బెట్టనికోటయై ♦ పెంపుఁ దాల్చు
నెవ్వని సత్కీర్తి ♦ యీ యజాండంబెంత, యంతయుఁ దానయై ♦ యతిశయిల్లు
గీ. నట్టి సహితగుణాభర♦ణాభిరామ,మూర్తి ప్రత్యర్థినృపసమ♦వర్తి పరమ
పూజ్యసామ్రాజ్యవైభవ♦స్ఫూర్తి నిత్య, సత్యవర్తి హరిశ్చంద్ర♦చక్రవర్తి. 232

మార్కండేయపురాణము, ఆ 1 ప 188.

సీ. నిత్యసత్యవ్రత♦స్తుత్యచారిత్రుఁడై, గౌరీశునోనాథు ♦ కరుణవడసె
సమదశాత్రవలోక ♦ జయరమాకాంతుఁడై, రాజసూయమహాధ్వ♦రం బొనర్చె
ధారాధరత్యాగ ♦ ధౌరేయుఁడై వనీపకులదారిద్ర్యంబుఁ ♦ బాయఁ జేసె
భుజగనాయకతుల్య ♦ భూరిదోర్దండుఁడై, వసుమతీభరము స♦ర్వమువహించె
గీ. నవనిలోఁ బదువాల్గు మ♦హాయుగములు, పూజ్యసామ్రాజ్యపదవిని ♦ భూతి నెగడె
సకలకకుబంతరాళప్ర♦శస్తకీర్తి, చంద్రమూర్తి హరిశ్చంద్ర ♦ చక్రవర్తి. 233

హరిశ్చంద్రోపాఖ్యానము, శంక. ఆ 1 ప 109.

నలుఁడు

సీ. సౌభాగ్యరక్షిత ♦ సర్వభూపాలయుఁ డై, హరికి సమానాధి♦కరణ యగుచు
స్థిరతరపీఠ్యాసం♦చితమహాసేనుఁ డై, యురగకంకణుని పె♦ల్కెద్ది యగుచు
భాసురగురునీతి ♦ పాలనాసక్తుఁ డై, సుత్రామునకు సహా♦క్రోత యగుచు
జనతానిరుద్ధ శా♦శ్వతఘనాతిశాలి యై, కుసుమాస్త్రునకుఁ బ్రతి♦కోటి యగుచుఁ
గీ. భోగడికను సెక్కె నిశ్చల♦ బుద్ధిమహిమఁ, బూని తనదాన మెప్పుడు ♦ బుధులపాలె
చేయుచున్నాఁడు ధరణిఁ జ♦ర్చింప సార్వ,భౌమమాత్రుండె నలమహీ♦పాలమౌళి.
షట్చక్రవర్తిచరిత్రము, ఆ 4 ప 8.

పురుకుత్సుఁడు

సీ. తనగానమునను బ్రా♦త్యర్థుల యర్థుల, బ్రియజీవనము లుద్ధ♦రించినాఁడు
తనయిష్టమునను గో♦త్రజుల గోత్రజాలకు, ఘనతరాజ్యసమృద్ధిఁ ♦ దనిపినాఁడు
తనపురంబునను బ♦ద్మను బద్మనాగుని, నీడితస్థితి నిర్వ♦హించినాఁడు
తనధర్మమున రసా♦తలమునఁ దద్రసా,తలమునను సమాఖ్య♦నిలిపినాఁడు
గీ. తనభుజాపీఠి నహికూర్మ♦ దంతిదంష్ట్రి, ధరములకు నూఱటగ ధాత్రిఁ♦దాల్చినాఁడు
సత్యవాచాగరిష్ఠుండు ♦ చక్రవర్తి, మాత్రుఁడే యెంచఁ బురుకుత్స ♦ మహివిభుండు.
షట్చక్రవర్తిచరిత్రము, ఆ 6 ప 8.

పురూరవుఁడు

గీ. ఎలమి ముత్తాతగతిని వా♦హినుల మెఱసి, తాతకైవడి సన్మార్గ♦నీతి నడచి
తండ్రిచొప్పున గూఢవ♦ర్తనము నేర్చి, మీఱె సౌభాగ్యంబు మెఱయఁ బు♦రూరవుండు.
సీ. తతభేరిభూరిభాం♦కృతులు పర్వకమున్న, పటుకేతుకోటిచా♦పడకమున్న
బహురజఃపాళి య♦భ్రమునఁ గప్పకమున్న, కరిఘటాఘీంకృతుల్ ♦ గాకమున్న
సైంధవహేష లా♦శలు గప్పకయుమున్న, రథచక్రఘోషముల్ ♦ రాకమున్న
చటులభటాట్టహా♦సములు పుట్టకమున్న, శరవృష్టి ప్రబలి ముం♦చకయె మున్న
గీ. హితవు గల్గి నవప్రియ♦ద్వీపపతులు, కట్నము లొసంగి పాదయు♦గ్మంబుఁ గొలువ
దానగాంభీర్యమహిమతఁ ♦ దనరి సార్వ, భౌముఁ డన మించె నమ్మహీ♦పాలమౌళి.
షట్చక్రవర్తిచరిత్రము, ఆ 6 ప 39. 40.

సగరుఁడు

సీ. తనదానధారాళి ♦ ధారకు సత్కీర్తి, జాలంబు లతులస ♦ స్యములు గాఁగఁ
దనసముజ్జ్వలితప్ర ♦ తాపాంశులార్చికిఁ, బరభూపతులు శల ♦ భములు గాఁగఁ
దనజగత్పరిపూర్ణ ♦ ఘనగుణవల్లికిఁ, నక్షత్రములు ప్రసూ ♦ నములు గాఁగఁ
దనరూపచంద్రిక ♦ కనుఁ గామినీలోచ, నములు చకోరసం ♦ ఘములు గాఁగ
గీ. వినుతిఁ గాంచె నవవ్యయ ♦ ద్వీపభూప, కనకకోటీరమాణిక్య ♦ కలితదీప్తి
నికరబాలాతపసదావి ♦ నిద్రితాంఘ్రి, పద్మయుగపాళి తన్మహీ ♦ పాలమాళి. 238

షట్చక్రవర్తిచరిత్రము, అ 7 ప 3.

కార్తవీర్యార్జునుఁడు

సీ. నిరతంబుఁ గొల్వఁడే ♦ మరితంబు లణగించు, దాసేవ్నితత్యాగి ♦ దత్తయోగి
భుజసీమ నిల్పఁడే ♦ నిజధామసంరక్షి, తాబ్ధిచతుష్కాంత ♦ నవనికాంతఁ
జెఱసాలఁ బెట్టఁడే ♦ మొఱ సాలఁ బెట్టంగఁ, బ్రథనజయోత్కంఠుఁ ♦ బంక్తికంఠు
ధృతితృప్తుఁ జేయఁడే ♦ యతితప్తుఁడై వేఁడు, సకలదాహాపోహదు ♦ జాతవేదు
గీ. సకటు సామాన్యుఁడే యణి ♦ మాదిసిద్ధి, సిద్ధికీర్తితో భువనప్ర ♦ సిద్ధకీర్తి
స్నిగ్ధసద్గుణరత్న ప్ర ♦ సిద్ధమూర్తి, శత్రుసమవర్తి యర్జున ♦ చక్రవర్తి. 239

దశావతారచరిత్ర, ఆ 5 ప 202.

బలిచక్రవర్తి

ఆ. అవనిసుతుఁడు బలి మ ♦ హాగ్నికల్పుఁడు శుచి, సత్యసంధుఁ డధిక ♦ సత్త్వధనుఁడు
విష్ణుభక్తుఁ డఖిల ♦ విదుఁడు సర్వేంద్రియ, జిత్తు దానరతుఁడు ♦ శిష్టనుతుఁడు. 240

పద్మపురాణము, ఆ 7 ప 139.

సీ. ఘనగదాదండంబుఁ ♦ గైకొని యిందిరా, కాంతుఁడు వాకిలిఁ ♦ గాచియుండఁ
దనకు లోఁగాని యు ♦ ద్ధతులయుద్ధతిమాన్చి, పనిపట్టిఁ జక్రంబు ♦ పంపుసేయ
నేకార్యమునకైన ♦ లోకపాలాదిపు, లనిశంబు దనుబుద్ధి ♦ నడిగికొనఁగ
లలితరూపవిలాస ♦ లావణ్యవతులైన, కన్యకామణులు వాడి ♦ కలు సల్ప

గీ. స్వర్గలోకంబుకంటెను ♦ శతసహస్రగుణము లెక్కుడుగాఁ గల్గి ♦ ప్రణుతికెక్కు
సుతలమున నేఁడు నున్నవాఁ♦డతులకీర్తి, చక్రియుతవర్తి బలిదైత్య♦చక్రవర్తి. 241

దశావతారచరిత్ర, ఆ 4.

సీ. త్రైలోక్యవర్ణితౌ♦దార్యశౌర్యోదితో,జ్జ్వలకీర్తి బలిదైత్య♦చక్రవర్తి
ఖలజనానీకని♦గ్రహవిగ్రహోత్సుకగ్రి, సమవర్తి బలిదైత్య♦చక్రవర్తి
జగదీశ్వరార్పణే♦చ్ఛాప్రకల్పితయజ్ఞ, శతపూర్తి బలిదైత్య♦చక్రవర్తి
యవలోకమాత్రనే♦త్రానందకరనిరం,జనమూర్తి బలిదైత్య♦చక్రవర్తి
గీ. స్వవశచక్రపరిచ్ఛిన్న♦సకలశత్రు, చక్రవిస్ఫూర్తి బలిదైత్య♦చక్రవర్తి
యమ్మహాత్మునిఁ దొడర నీ♦కలవి యగునె, నైనఁ బోవలతేఁ బో♦మ్మసురనాథ.

ఉత్తరరామాయణము, ఆ 4 ప 14.

ఉ. భాగవతాగ్రగణ్యుఁడు కృ♦పాపరిపూర్ణుఁడు సత్యభాషణుం
డాగమవేది యజ్ఞపరుఁ♦ డాహవదోహలుఁ డుజ్జ్వలాత్ముఁ డ
భ్యాగతపూజనుండు సక♦లార్థిజనాభిమతార్థసంతత
త్యాగపరాయణుండు బలి♦దానవుఁ డొప్పు నజేయసత్త్వుఁడై. 243

జాహ్నవీమాహాత్మ్యము, ఆ 2 ప 3.

జనకచక్రవర్తి

సీ. యమనియమాసనా♦ద్యష్టాంగవిధముల, కిరవైన రాజయో♦గీశ్వరుండు
వేదవేదాంతాది ♦ వివిధశాస్త్రార్థముల్, కడదాఁక నెఱిఁగిన ♦ గరకలాఁడు
పరమధర్మాధర్మ♦పథము లేర్పాటుగా, భూమి యేలెడి నృప♦పుంగవుండు
మౌనుల కెల్ల స♦మ్యగ్జ్ఞానపద్ధతుల్, వెలిపిన పరమోప♦దేశకుండు
గీ. పాదమొక్కటి మహాదుగ్ర♦పావకమున, చరణమొక్కటి కర్పూర♦చందనమున
నిలిపి సుఖదుఃఖములు సమం♦బులుగ నడుచు, దేవసదృశుండు జనకధా♦త్రీవిభుండు.

యాజ్ఞ్యవల్క్యచరిత్రము, ఆ 2 పే 40.

భోజరాజు

క. భోజుఁడు ప్రసన్నవదనాం,భోజుఁడు నిఖిలార్థికల్ప♦భూజుఁడు విలస
త్తేజుఁడు సంభృతసుకవిస,మాజుఁడు రూపాదిజితర♦మాజుఁడు జగతిన్. 245

సీ. భూనకర్త్రిమునఁగల ♦ రాచబిడ్డలకెల్లఁ, దిలకమై పుట్టినఁ ♦ జెలువుఁ డితఁడె
కర్ణాదిదాతల ♦ కథ లెల్ల మఱపించి, పేరుఁ గాంచిన దాన ♦ శూరుఁ డితఁడె
సారంబులగు చతు ♦ ష్షష్టివిద్యలకును, దానతానకమగు ♦ ధన్యుఁ డితఁడె
తనమోముఁ జూచిన ♦ జనుల కెల్లఁ గవిత్వ, సరణిఁ జేకుఱఁ జేయు ♦ చతురుఁ డితఁడె
గీ. నిఖిలరాజన్యమకుటమ ♦ ణిప్రభావి, భూషితాంఘ్రిపద్మండగు ♦ భోజుఁ డితఁడె
యనుచుఁ గొనియాడుపౌరుల ♦ హర్షభాష, లంబునిధిఘోషమునకంటె ♦ నతిశయిల్లె.

భోజరాజీయము, ఆ 2 ప 52, 94.

దుష్యంతుఁడు

సీ. ఏరాజు భేరికా ♦ ఘూర్ణనిర్ఘోషంబు, ఘోషంబమరఁ జేయుఁ ♦ గుటిలనృపుల
కేగమ్యగుణశాలి ♦ భూరిప్రతాపంబు, తాపంబుఁ గూర్చు న ♦ ధర్మరతుల
కేమేటినిజభుజా ♦ ధృతచంద్రహాసంబు, హాసంబుఁ గాంచు ♦ నళినిధార
కేధన్యువితరణ ♦ సాధుసంకల్పంబు, కల్పంబునకు వెలి ♦ కాంతి నెఱపు
గీ. నతఁడు కేవలనృపుఁడె క్రూ ♦ రాట్టహాస, చకిత చకితాహితాహిత ♦ స్వర్ణపూర్ణ
విశ్వవిశ్వంభరాధురా ♦ విధురతరభు, జాగ్రజాగ్రద్బలుండు దు ♦ ష్యంతవిభుఁడు. 247

శకుంతలాపరిణయము, కృష్ణ. ఆ 1.

దశరథుఁడు

సీ. గోరథంబుల నెక్కి ♦ కులగురుఁ డాదియౌ, తాపసోత్తములు ముం ♦ దంద నడువ
భద్రేభములమీఁద ♦ భరతశత్రుఘ్నులు, సరిగాఁగ నుభయపా ♦ ర్శ్వముల నడువఁ
గౌసల్యమొదలైన ♦ గరితలు ముచ్చుప, న్నాగంపు పల్లకీ ♦ లుమ్మందు నడువ
వెనుక డెబ్బదిరెండు ♦ వినియోగములవారు, నాప్తులు నృపులు ముం ♦ దంద నడువఁ
గీ. జిమటుపనినీసములకప్పుఁ ♦ జెంపకురులు, నెదను గస్తూరిపట్టెలు ♦ నుదుటితిలక
మలర వెలువడె దశరథుఁ ♦ డౌర ముసలి, సొగసనుచువారకామినులు ♦ లూఁచిసగఁగ.

దశావతారచరిత్ర, ఆ 7.

సీ. గురుశాత్రవానేక ♦ తరుకఠోరకుఠారుఁ, డరిమేఘపటలికి ♦ హానిలుండు
ప్రత్యర్థికరిఘట ♦ పంచాననోగ్రుండు, పృథుపరారణ్యకృ ♦ పీటభవుఁడు
ప్రతివీరకేసరి ♦ ప్రతతిగంధర్వుండు, పటువైరివార్నిధి ♦ బాడబంబు
సాహసవిమతస ♦ ర్పాహితుండికమూర్తి, భీకరాహితగోత్ర ♦ భిదురపాణి

గీ. భూరికరుణారసముద్రుండు ♦ ఘోరశౌర్య, ధైర్యగాంభీర్యచాతుర్య♦కార్యకార
ణానురాగప్రభావైక♦మానధనుఁడు, ధర్మమార్గవిధేయుండు ♦ దశరథుండు. 249

సత్యభామాపరిణయము, అ 2.

పాండవులు

సీ. అబ్ధివేలాపరీ♦తాఖిలోర్వీభాగ,ధారేయభూభృదో♦ర్ధామదార
లతిశాస్త్రనిస్త్రింశ♦శతధారధారాభి,హతశత్రురాజస♦న్వతకలాపు
లకలంకకీర్తిమౌ♦క్తికనవస్రగ్భూషి, తాశావధూకైశి♦కాభిరాము
లశ్రాంతవిశ్రాణ♦నాసారపోషితవి,శ్వంభరామర్త్యభూ♦జపరికాండు

గీ. లసదృశప్రాజ్యసామ్రాజ్య♦హసితశక్రు, లసమబాణోపమానస♦ర్వాంగసౌకు
మార్యతారుణ్యలావణ్య♦మాననీయు, లింపెసఁగుచుండ్రు పాండవు♦లేవు రెలమి.

క. పంచామరతరులో, హరి, పంచాయుధములో, గిరీశు ♦ పంచాస్యములో
యంచున్ సకలజనంబులు, నెంచన్ బాండవులు వెలసి ♦ రేవురు ఘనులై. 251

చ. ఒరిపియు భక్తియున్ వినయ ♦ మోర్పు గనంబడఁ, బెద్దపిన్నయం
తరవు లెఱింగి, మాట జవ♦దాఁటక, చెయ్వుల వేఱులేక, యొం
డొరులమనమ్ములో మెలఁగు♦చుండిరి పాండుకుమారు, లెంతనే
ర్పరు! లిల నన్నదమ్ములన♦రాగము వారలఁజేసుమీ యనన్. 252

విజయవిలాసము, ఆ 1 ప 90, 91.

పాండవులమాఱువేషములు

సీ. కాషాయదండంబుఁ♦గైకొని యమసూతి, కంకుభట్టనునామ♦కంబుఁ దాల్చె
నడబాలతనమున ♦ నఘముఁడై పావని, వలలుండునాఁగ న♦వ్వలన నిలిచె
నటవేషమున నింద్ర♦నందనుఁ డొకయేఁడు, పేడితనంబునఁ ♦ బెంపుఁ దొలఁగ
హయశిక్షకుండయి ♦ యాలగాపరియునై, మాద్రేయు లుండిరి ♦ మహిమఁ దొలఁగి

గీ. కృష్ణ సౌభాగ్యరేఖను♦త్కృష్ట యయ్యు, నిలిచె సైరంధ్రియనుపేర♦నీచవృత్తి
బలపరాక్రమసంతురా♦శతులఁ గలిగి, బ్రతుకరా వారు మగుడంగఁ ♦ బక్షినాథ.

పంచతంత్రము, సంధి. ప 301.

ధర్మరాజు.

ఉ. ఆపురమేలు, మేలు! బళి! ♦ యంచుఁ బ్రజల్ జయవెట్టుచుండ, సా
జ్ఞాపరిపాలనవ్రతుఁడు ♦ శాంతిదయాభరణుండు సర్వభా
షాపరతత్త్వకోవిదుఁడు ♦ సాధుజనాదరణుండు దానవి
ద్యాపరతంత్రమానసుఁడు ♦ ధర్మతనూజుఁ డుదగ్రతేజుఁడై. 254

శా. దేవబ్రాహ్మణభక్తిప్రోవు, ప్రియస♦త్కృత్యంపుఁ గాణాచి, వి
ద్యావైదుష్యముదిక్కు, ధర్మమునకుం ♦ దార్కాణ, మర్యాదకున్
ఠా, వౌచిత్యము జీవగఱ్ఱ, హితశి♦ష్టవ్రాతసంతోషణ
శ్రీవజ్రాంగి యజాతశత్రుఁడు మహీ♦భృన్మాత్రుఁడే మాటఁగన్. 255

సీ. అవలఁ బోయినవెన్క ♦ నాడుటెన్నఁడులేదు, మొగముముందఱనంట♦ మొదలలేదు
మనవిచెప్పినఁ జేయ♦కునికి యెన్నఁడు లేదు, కొదువగా నడుపుట ♦ మొదలలేదు
చనవిచ్చి చౌకచే♦సినది యెన్నఁడు లేదు, పదరి హెచ్చించుట ♦ మొదలె లేదు
మెచ్చినచోఁ గొంచె ♦ మిచ్చుటెన్నఁడులేదు, మొకమిచ్చకపుమెచ్చు♦ మొదలలేదు
గీ. మఱియుఁ దొల్లిటిరాజుల♦మహిమ లెన్న, నితఁడెపో సార్వభౌముఁడ♦ప్రతిముఁ డనఁగఁ
బ్రజలఁ బాలించె సకలది♦గ్భాసమాన, కీర్తివిసరుండు పాండవా♦గ్రేసరుండు. 256

సీ. ఎంతలెస్సఁగనున్న ♦ నంతవేడుకె కాని, ప్రజలకల్మి కసూయ ♦ పడుటలేదు
తనుఁ గొల్వవలె నంద♦ఱనుప్రియంబె కాని, మానిసి వెగటించు♦కైనలేదు
నిచ్చవేఁడిన నర్థి♦కిచ్చుచిత్తమె కాని, మునుపింత యిచ్చితి♦ననుట లేదు
రేవగల్ ధర్మమా♦ర్జించుదృష్టియె కాని, నాయంబుదప్పిన ♦ నడకలేదు
గీ. కలఁడె యిటువంటి రాజు లో♦కమున నెందు, జలధివలయితవసుమతీ♦చక్రమెల్ల
నేలవలె శాశ్వతముగాఁగ ♦ నీఘనుండె, యేలవలె నన్యులన నానృ♦పాలుఁ డలరె.

ఉ. కోపమొకింత లేదు, బుధ♦కోటికిఁ గొంగుపసిండి సత్యమా
రూపము, తారతమ్యము లె♦ఱుంగు, స్వతంత్రుఁడు, నూతనప్రియా
లోపములేనినిశ్చలుఁ డి♦టుల్ కృతలక్షణుఁడై చెలంగఁగా
ద్వాపరలక్షణుండనఁగ♦వచ్చునొకో యల ధర్మనందనున్. 258

విజయవిలాసము, ఆ I.

అర్జునుఁడు

ఉ. అన్నలపట్లఁ దమ్ములయె♦డాటమునన్ సముఁడంచు నెన్నఁగా
నెన్నికఁ గన్నవేఁటి, యొక♦రెక్కుడలేక నృపాలకోటిలో
వన్నెయు వాసియుం గలిగి ♦ వర్తిలు పౌరుషశాలి, సాత్త్వికుల్
తన్ను నుతింపఁగాఁ దనరు ♦ ధార్మికుఁ డర్జునుఁ డొప్పు నెంతయున్. 259

చ. అతని నుతింప శక్యమె ? వ♦సంతునితమ్ముఁడు సోయగమ్మునన్
బతగకులాధిపధ్వజుని ♦ ప్రాణసఖుండు కృపారసమ్మునన్
క్షితిధరకన్యకాధిపతి♦కిన్ బ్రతిజోదు సమిజ్జయమ్మునం
దతని కతండె సాటి చతు♦రబ్ధిపరీతమహీతలమ్మునన్. 260

గీ. పాఱఁజూచినఁ బరసేన♦పాఱఁజూచు, వింటికొరఁగిన రిపురాజి♦వింటికొరఁగు,
వేయునేటికి ? నలపాండ♦వేయుసాటి, వీరుఁ డిల లేఁడు ప్రతిరథు♦వీరుఁ డొకఁడె.

విజయవిలాసము, ఆ 1 ప 92 94.

సీ. ఇంద్రాదిజయకాంత♦ నెసఁగ సత్యానుసరుండయి తద్దయు ♦ గండు మిగిలెఁ
గాఫథశాసన♦జ్ఞత్వంబునకయి సుదర్శనసాధన♦త్వమున మీఱె
గోపాలశ్లాఘముల్ (?) ♦ గొనుటకై వంశవిభూషణత్వంబునఁ ♦ బొలుపుఁ గాంచెఁ
గృష్ణావసతను మి♦క్కిలిగఁ బేరొందుటఁ, గృష్ణాహ్వయంబున♦నింపెసంగె

గీ. గానఁ గృష్ణార్జునుల నెంచఁ♦గా ధరిత్రి, నీతఁడే, యాతఁడాతడే ♦ యీతఁడంచుఁ
బలుకు ప్రజమాట నిక్కమై ♦ పరగఁ గ్రీడి, వెలయు చుండునుసరిలేని♦వేడ్కతోడ.

సీ. అతనిధర్మగుణంబు ♦ నుతియింపఁ దగునని, భావింపమార్గణ♦ప్రతతిసాక్షి
యతనిబలమ్ము సం♦స్తుతియింపఁ దగునని, యాడఁగా వామాబ♦లాళిసాక్షి
యతనినూన్నతకలా♦పాధిక్యమెంచఁగా, నగునసంగఁ బగసం♦ఖ్యాళిసాక్షి
యతనిధీరత్వంబు ♦ నుతియింపఁ దగునని, తలఁచఁగా మహితశ♦బ్దంబెసాక్షి

గీ. యనుచుఁ దనుమాఁడులోకముల్ ♦ వినుతిసేయ, వెలఁదిచూపులతేఁట్లకు♦విందుసేయు
నలుపుతూపులు గలయట్టి♦యందగాఁడు సంగ నాగొంతికొమరుండు ♦ రంగుమీఱు.

కవిజనచకోరచంద్రోదయము, ఆ 1 ప 94-96.

దుర్యోధనుఁడు

మ. కొలిచినక్షత్ర్యకోటి ♦ ననుకూలతఁ నొప్పెడు మిత్రులట్లు మి
త్రులు మఱి బంధువర్గములు♦తో సరిగాఁ సు బంధుజాలమున్

వెలయఁ గృతాధిపత్యమున ♦ విశ్రుతమై తనుఁబోలె నాదరం
బలరఁగ తన్మయుండగుచు ♦ నారయు లెస్సగ సంతతంబుగన్. 263

సీ. అలరుధర్మార్థకామంబు♦లను త్రివర్గ మతఁడు సమభక్తి విభజించి ♦ యరయు శక్తి
గుణవిశేషత సఖ్యంబుఁ ♦ గోరిచేసి, నట్టు లన్యోన్యమునుగూడి ♦ యలరు నధిప.

ఉ. సామము దానధర్మముగ ♦ సల్పుట లేదల భూరిదానమున్
దామతి సత్క్రియావిరహి♦తంబుగఁ జేయఁడు సద్గుణాంచితం
బౌమహనీయసత్క్రియయు ♦ నర్హ మెఱుంగక సేయఁ డెన్నఁడో
సామి సుశోభనుం డతని ♦ జాగ్రతయేమని విన్నవించెదన్. 265

మ. ధనకాంక్షన్మతి కోపకారణమునన్ ♦ దండింపఁ డెవ్వారినిన్
గనరాజ్ఞోచితనీతిమార్గమున శా♦స్త్రజ్ఞుండు బోధించిన
ట్లనయంబున్మతి నూనుఁడేనియుఁ బరుం♦డౌ నేనియుం దుర్నయం
బున వర్తించినదండనంబు సలుపున్ ♦ భూమీశ నిర్లోభతన్. 266

సీ. పరరాజులకు మది ♦ భయమంది యెంతయుఁ, బరభేదనప్రౌఢిఁ ♦ బరఁగు గూఢ
చారుల సకలదే♦శములందు నియమించి, పనులఁ జాతుర్య♦పటుత గాన
గానుండు పట్టిని♦జాకారమున నుండి, పరరాజు లోపలి♦వారి నెల్ల
వశులఁగాఁ జేసి య♦వ్వారిలో వార రొండొరుల భేదింప ♦ నొనరఁ జేసి

ఆ. చారు లంపు పనులు ♦ సఫలంబు లొనరించి, వచ్చినపుడె వలయు♦వస్తు విచ్చి
మెచ్చి జనులు తన్ను ♦ మేలుమేలు కృతజ్ఞుఁడనఁగఁ బొగడ్త మెలఁగు♦నయ్యయొప్పున.

కిరాతార్జునీయము ఆ 1 ప 36-40.

భీష్ముఁడు

చ. ఇరువదియొక్కమాఱు ధర♦ణీశులఁ గొట్టినయట్టి మేటి స
ద్గురుఁడని జామదగ్న్యునకుఁ ♦ గొంక కెదిర్చియు నంబకై కడున్
దురమునఁ బాఱఁదోలి తన♦దోర్బల మాగురుఁ డాత్మలోన న
చ్చెరువడి యెంచునట్లుగను ♦ జేసినభీష్ముని గెల్వ శక్యమే. 268

మ. అదిగా కాతని కెంచిచూచిన నిజా♦త్మీయ త్రిపంచత్వమం
చెడ లజ్జించుచు శక్తి లేక జముఁడు ♦ న్నంతే పరాభూతుఁడై

మది భీతిల్లుచు నట్టిభీష్ముఁ డని భీ ♦ మంబైనవిల్ ద్రిప్పుచున్
గదియ న్భీతిఁ దొలంగ కేమ నిలువం ♦ గా నోపువా రీ ఫగన్. 269

కిరాతార్జునీయము, అ 1 ప 168, 169.

ద్రోణుఁడు

చ. రణమున నుగ్రసాయకపరం♦పరలన్ మిణుఁగుర్లు గ్రక్కుచున్
గణఁకను జంచలోజ్జ్వలశి♦ఖల్ ఘనజిహ్వలయట్లుగాఁగఁ దాఁ
గణఁగి జగంబు మ్రింగుబలు♦ కాంతుదు మండు యుగాంతవహ్ని నాఁ
దొణఁగి మహోద్ధతిన్ నడుచు ♦ ద్రోణునిసైనను నోర్వ శక్యమే. 270
మ. పరమబ్రహ్మోపవిషణ్ణ ధైర్యరిపుభూ♦పాలుండు ఘోరుండు స
ద్గురుభావాశ్రితజామదగ్న్యుఁడు లస♦త్కోదండుఁ డాద్రోణునిన్
బరఁగంజూచి యసంస్తుతంబగు భయ♦ప్రాప్తిన్ వెసం బొందుచున్
బరువెత్తె న్మతి మృత్యువేని యతనిన్ ♦ మర్దింపఁగా వచ్చునే. 271

కిరాతార్జునీయము, అ 1 ప 170, 171.

భరతుఁడు

సీ. ఇందీవరచ్ఛాయ ♦ నిందించురుచిమించు, సుందరంబగుమేని ♦ సొబగువాని
శతపత్త్రపత్త్ర ♦ జైత్రంబులై మీఱు, వాలుఁగన్నులమేలు ♦ చాలువాని
నాజానులంబబాహా ♦ రాజాధిరాజోరు, బాహావిలాసవై♦భవమువాని
సంపూర్ణపూర్ణిమా ♦ శరదిందుసౌందర్యసామగ్రి చిఱునవ్వు ♦ మోమువాని
గీ. దంబుమీఱుజటామకు♦టంబువాని, సతతవల్కలచీరవ♦స్త్రములవాని
రంజితకవాటదోరంత♦రంబువాని, భరతు శ్రీరామసద్భక్తి ♦ నిరతుఁ గాంచె. 272

నరసభూపాలరాజీయము, ఆ ౬.

భరతుఁడు

(దుష్యంతపుత్త్రుఁడు)

సీ. సరసాస్ఫటీమేటి ♦ శరభసాహసకోటి, పరభయంకరధాటిఁ ♦ బరిఢవించుఁ
గుంచితోరుకపాణి ♦ నొంచిదక్షిణపాణి, బంచాననశ్రేణిఁ ♦ గొంకకపలుచు

వారణంబులఁ గిట్టి ♦ పెరికొండముఁ బట్టి, భూరుహమ్ములఁ గట్టి ♦ కేరుచుండఁ
జండవైఖరి నీరాత్ ♦ కొండలోయలఁ దూఱి, గండకమ్ముల జేరి ♦ బెండుపఱుచు
గీ. పటుతరక్షుస్సృగాలశా♦ర్దూలకోల, ముఖముఖరదుష్టసత్త్వస♦మూహమూహ
హాహరింపఁగఁ బెగవారి♦సాహసమున, డిరదుపఱుచు కేసరితలా♦సఁదనుండు. 273
కేసరితలాపరిణయము, కృష్ణ. ఆ 3 ప 89.

జడభరతుఁడు

సీ. ఏయాశ్రయంబున ♦ నిందిరాధీశ్వరుఁ, డచ్చటివారల ♦ నాదరించి
ప్రత్యక్షముననుండుఁ ♦ బాయక యెప్పుడు, సట్టిరమ్యంబైన ♦ యాశ్రమమున
నిలిచి సాలగ్రామ♦ములు గలగండకీ, నది యొందు నెంతయుఁ ♦ గదిసి యుండు
నచ్చోటు నేకాకి ♦ యగుచును భరతుండు, బహువిధనవపుష్ప ♦ పల్లవముల
గీ. నతులతులసీదళంబుల ♦ నంబువులను, గందమూలాదిఫలములఁ ♦ గంజములను
ఘనత నర్పించి నిచ్చలుఁ ♦ దనివిలేక, సేవసేయుచు నుండె నా♦శ్రీపుహరిని. 274
భాగవతము, స్కం. 5 ఆ 1 ప 97.

గయుఁడు

సీ. ధర్మమార్గంబున ♦ ధారుణీజనులను, బ్రేమతోఁ బోషణ ♦ ప్రేమణోప
లాలనశాసన ♦ లక్షణాదులచేతఁ, బోషించుచును యజ్ఞ♦ములను యజ్ఞ
పురుషు నీశ్వరుఁ జిత్త♦మున నిల్పి సేవించి, స్వాంతమందున్న యీ♦శ్వరునిఁ గాంచి
యఖిలజీవతతికి ♦ నానంద మొసఁగుచు, నిరభిమానతమెయి ♦ ధరణి నేలె
ఆ. సత్యమందు మిగులు ♦ సత్సేవయందును, ధర్మమందు యజ్ఞ ♦ కర్మమందు
గయుఁడు వసుధలోనఁ ♦ గంజాక్షుఁడే కాని, మానవుండు గాఁడు ♦ మానవేంద్ర. 275
భాగవతము, స్కం. 5 ఆ 2 ప 9.

కుశలవులు

క. సీతకు నుదయించిరి శ్రీ, ద్యోతితశశినిభులు దోష♦దూరులు సుగుణో
పేతులు కాకుత్స్థాన్వయ, పూతులు కుశలవులు కవల♦పుత్త్రులు గరుసన్. 276
పద్మపురాణము, ఆ 9 ప 21.

సుందోపసుందులు

ఉ. మునిజనకోటిఁ బట్టుకొని ♦ మోములు రాయుచు యాగశాలలం
దనలము వెట్టి కాల్చుచు ♦ జాశ్రయధర్మము లెల్ల మాన్పి య

య్యనిమిషసిద్ధసాధ్యఫణి • యక్షసురాహితరాజసంతతిన్
గనుఁగొని పాఱుఁదోలుచును • గర్వము దిక్కుల దుస్సహంబుగన్. 277

పద్మపురాణము, ఉత్తర. ఆ 2 ప 4.

రావణుఁడు

సీ. కనకాంబరముతటి • త్కల్పమై విలసిల్ల, మేచకాభ్రముభంగి • మేను మెఱయ
రమణీయతఁగలిప్త • రక్తచందనచర్చ, కలితసంధ్యారాగ • కాంతిఁదనర
భ్రుకుటిరేఖాభీల • ఫాలము లొప్ప, దంష్ట్రికరాళాస్య • దశక మెసఁగఁ
గుండలమణిరుచుల్ • గండభిత్తుల నిండ, మణిముద్రికలు వ్రేళ్ళ • ఘృణుల నీన
గీ. నభ్రగజదంతకులిశవ్ర • ణాంకములను, దనరు బాహుల రత్నాంగ • దంబు లమర
వాకిటను నిద్రపోవు రా • వణుని గాంచె, నమరలోకవిద్రావణు • ననిలసుతుఁడు.

భాస్కరరామాయణము, సుం. ప 106.

సీ. కైలాసశిఖరంబు • కందుకం బెవ్వని, కండూతినిజభుజా • దండములకుఁ
బ్రత్యాత్మశిరములు • నెత్తమ్ము లెవ్వని, నీలకంఠారాధనా • నియమములకు
శతమఖాంతఃపుర • స్మితము లుగ్గెవ్వని, యుగ్రాసిపుత్రికా • భ్యుదయమునకుఁ
జనకగర్భాండంబు • కరఁగడు నుయిద యెవ్వనిరోమశిఖిశిఖా • వైభవమున
గీ. కతఁడు సుర్వారదిగ్విజ • యప్రయాణ, సరళమార్గాంతరాంతర • సన్నివేశ
భువనవలయాకృతాఖిల • భువనకుండు, రావణుఁడు వొల్చువిశ్వవి • ద్రావణుండు.

కవికర్ణరసాయనము, ఆ 2 ప 113.

రావణుని సన్న్యాసివేషము

సీ. కరమున రుద్రాక్ష • కటకముల్ చెవులను, మండితరుద్రాక్ష • కుండలములు
శిరమున భద్రాక్ష • వరకిరీటము జెద, భూతిఫలాక్షాళి • హారసమితి
గటిఁగృష్ణమృగచర్మ • పటమును వ్రేళ్లను, దర్భపవిత్రసం • తతులు హస్త
మునఁ దీర్ఘకుండిక • యును గక్షమునఁ బూల, సజ్జ సాలగ్రామ • చయము మెఱయఁ
గీ. జేటికయుఁ బంచగడ్డముల్ • బెరిగిచెలఁగి, చేత దండముఁ గొని శివ • శివ యటంచు
శౌష్యంతి వచ్చె నొక ముని • స్వామి యగుచు, రావణుండు సమిద్ధతై • రావణుండు.

వరసభూషాబాలరాజీయము, ఆ. 3

కుంభకర్ణుడు

సీ. శ్వాసమారుతవేగ♦వశమున ముక్కుగ్రోళ్ళ, వెలికి లోనికి జంతు♦ వితతి వాఱఁ
బోరి గుఱువెట్టుచోఁ♦ బొగరించురవమున, గహ్వరవివరంబు♦ గలయఁ జెలఁగ
ఘుటుఘుటాయితదంత♦ కోటిఘట్టనఁ గల్గు, వదనవిక్రియఁ గాఢ♦వాయు జెదర
గీర్వాణసంగర♦క్రీడలు వాక్రుచ్చు, కలవరింతలభూత♦గణము గలఁగ
గీ. భూరిపూత్కృతు లురగేంద్ర♦ బుద్ధిఁ జేయ, నగ్రిగతి నిద్రపోవుచు♦నుండఁ గాంచి
రద్భుతాకార సమరాట్ట♦హాసదళిత, ఘోరదిక్కుంభికర్ణు న♦క్కుంభకర్ణు. 281
భాస్కరరామాయణము, యుద్ధ. ప 355.

సీ. గుర్వాజ్ఞఁ గడతేర్చి♦ గర్వోద్ధతిని లేచి, వినువీథి నరికట్టు♦ వింధ్యుఁ డొక్కొ
సురదానవులు పున♦శ్శరధిని మథనేచ్ఛ, రహిఁ దెచ్చువరమంద♦రాగ మొక్కొ
యశ్రాంతవారివా♦సాయాసమున లేచి, నాశాంత చరితమై♦నాక మొక్కొ
వైరివైరికిఁదోడు♦పడఁగ నేతెంచిన, సర్వధరాధర♦స్వామి యొక్కొ
గీ. గాకయుండిన నీరూప♦ గరిమ గలదె, యనుచుఁ గపినాథు లెల్లనం♦దందబల్కఁ
జారుమణికుండలాకార♦ శాతకుంభ, కర్ణుఁడైనట్టి యక్కుంభ♦కర్ణుఁ డరిగె. 282
నరసభూపాలరాజీయము, ఆ 5.

వాలి

సీ. మహితాహిగుణవేష్ట్య♦ మానోరుమంథాన, మహిధరోన్మథితోర్మి♦ మాలివాలి
మాయావిముఖదైత్య♦ మాయావనప్లోష, కేళిభీషణదావ♦ కీలి వాలి
పదఘట్టనోద్భగ్న♦పాదపాదపశిలో, జ్జ్వలశృంగశతసప్త♦శైలి వాలి
వజ్రజిద్వజ్రోత్తాల♦వాలవిక్షేపణో, త్పాతితనక్షత్ర♦పాలి వాలి
ఆ. యట్టివాలిఁ దొడరి♦ యమృతంబుఁ ద్రావిన, వారికైనఁ బ్రదుక♦వచ్చునోటు
కాదుకూడదతని♦ కయ్యంబు వలెనన్న, నిపుడె దక్షిణాబ్ధి♦ కేఁగుమనిన. 283
ఉత్తరరామాయణము, ఆ 3 ప 275.

సీ. భోగిభోగాయత♦భూరిభుజోత్క్షిప్త, వరవసుధాభృద్ధ♦ వాలివాలి
విపులవాసుకిగుణా♦వేష్టితక్ష్మాధర, వైశాఖమథితార్ణ♦ వాలివాలి
గక్షావటూస్థల♦గ ముకులీకృతపంక్తి, వదనప్రమథిదాన♦ వాలివాలి
చారువిక్రమకళా♦జవనిర్ధళీకృత, తాళగోత్రాసంభ♦ వాలివాలి

ఆ. యట్టివారియైదు సుతు ♦ లిట్టివీరవరేణ్యు, లైన నిల్వఁజాల ♦ రైన గోత్ర
యేమి చెప్పుదు వారి ♦ భీమపరాక్రమ, ధామచరితములను ♦ రామచంద్ర. 284

నరసభూపాలరాజీయము, ఆ ౬.

సుగ్రీవుఁడు

సీ. హిమధామకరకుంద ♦ సుమదామశరబృంద, సమధామమై జన్ని ♦ దము పొసంగ
మినుఁగెంపుసగఁజాలు ♦ నునుఁగెంపు తెగడాలు, మొనయింపుమండలం ♦ బులు వెలుంగ
శుచిరత్న వరనీల ♦ రుచినూత్న హరినీల, సుచిరత్నహారగో ♦ చులు సెలంగఁ
దులకించుతోలుకారు ♦ బలుమించుఁ బలుమాఱు, నలయించుమేనికాం ♦ తులు రహింపఁ
గీ. బసిఁడిముంజియు హొంబట్టుఁ ♦ బంచ హేమ, కంకణంబులు నరుణము ♦ ఖంబుదీర్ఘ
వాలమును గల్గునొక మహా ♦ వానరుండు, వచ్చి పొడగన్న రఘువంశ ♦ వర్యుఁ డలరి.

ఉత్తరరామాయణము, ఆ ప 99.

విరాధుఁడు

చ. అటఁజని కాంచె రామవిభుఁ ♦ డద్రిశరీరసనాథు దేవతా
పటలవిరోధ భూరిరక్ష ♦ పాటితకర్ణదిశేభనాథు వి
స్ఫుటమునిమార్గరోధు ఘన ♦ శూలవిలగ్నలులాయకుంజరో
త్కటమృగనాథు నిష్కరుణ ♦ ఖండితసాధు విరాధు నయ్యెడన్. 286

నరసభూపాలరాజీయము, ఆ 3.

తారకాసురుఁడు

సీ. ఆలంబులో నింద్రు ♦ నాలంబుఁ గావించి, వహ్నికిఁ దనకోప ♦ వహ్నిఁ జూపి
యంతకునకు దాను ♦ నంతకమూర్తియై, యసురకు నసురయై ♦ యలవు మెరసి
నీరధీశ్వరు పెంపు ♦ నీరుగా నలయించి, గాలిబలంబెల్ల ♦ గాలిచేసి
నెరయుంగఁ దననాథు ♦ నిర్ధనుగావించి, హరునిబలంబెల్ల ♦ హతముఁ జేసి
గీ. యసురగంధర్వయక్షరా ♦ క్షసపిశాచ, గరుడపన్నగమానవ ♦ గ్రహమునీంద్ర
చయము లెల్లను బలుమాఱు ♦ చంపి శౌర్య, భాసురుండగు నత్తార ♦ కాసురుండు.

వీరభద్రవిజయము, ఆ 2 పే 23.

నరకాసురుఁడు

మ. జలధివారితమునైనఁ గ్రోలఁగఁ గులక్ష్మాభృత్సమూహంబునై
న లతాక్ష్మాలముగాఁ గదల్ప భుజదర్పై♦నన్ లోపడం ద్రొక్కఁగాఁ
బ్రళయోదగ్రకృశానునైనఁ గబళిం♦పం జాలు నాఖీలదో
ర్బలనిష్ణాతుఁ డభీతుఁ డాతతభయో♦త్పాదిప్రభావుం డిలన్. 288

హరివంశము, ఉత్తర. ఆ 4.

క. ధరణీదేవితనూజుఁడు నరకాఖ్యుఁడు భూరిబలుఁడు ♦ నక్తంచరుఁడు
ద్ధురుఁడై ప్రాగ్జ్యోతిషమును, పుర మేలుచు నుండె నిఖిల♦భోగాస్పదమై. 289

సీ. అతఁడు మహోగ్రుఁడై ♦ యఖిలరాజన్యులు, నమితులై తనశాస♦నమున మెలఁగ
నమితబలంబుతో ♦ నమరేంద్రు సాధించి, సురలోకపుంతియుఁ ♦ జూఱవుచ్చి
సొంపైన దేవతా♦సుదతులఁ జెఱవట్టి, యఖిలవస్తువులను ♦ నపహరించి
యమరేంద్రుహయమును ♦ నైరావతంబును, గొనిపోయి తనయింట♦ నునిచి కల్ప
గీ. తరువులన్నియుఁ దెప్పించి ♦ తనవిహార,వనములోపల నాటించి ♦ వజ్రిమాది
దైవసాధనములు దాన♦ పూని యొందు, నఖిలవిక్రముఁడై పేర్చి ♦ యంతఁబోక. 290

ఆ. అఖిలదేవమాత♦యైనయయ్యదితికుం,డలములంటఁ బట్టి ♦ బలిమిఁ గొనియెఁ
ధనదు పురము మీఁదఁ ♦ జని శంఖపద్మాది, నిధుల నెల్లఁ దాన ♦ యధిపుఁడయ్యె.

పద్మపురాణము, ఆ 10 ప 76, 78.

కంసుఁడు

సీ. జలరుహాక్షుండు వి♦శాలవక్షుం డురు,శ్యామలదేహుఁ డా♦జానుబాహుఁ
డమితబలోద్ధతుఁ ♦ డతిబాణకౌశలుఁ, డతికార్యధురగత♦శౌర్యాన్వితుండు
హరిహరాదులకేని ♦ నలవిపడనివాఁడు, జనపాలనఖ్యాతిఁ ♦ గొనినవాఁడు
వాసవగుహ్యకే♦శ్వరులమించిన భోగ,భాగ్యాతిశయములఁ ♦ బరఁగువాఁడు
గీ. పుణ్యగర్హితుండు దుష్కృతి♦ భూషణుండు, కపటవేషుండు నురుతర♦కఠినహృదయుఁ
డమితచతురంగసేనాస♦మన్వితుఁడు, నైన యాకంసుఁ డుగ్రసే♦నాత్మజుండు. 292

చిత్రవతీపరిణయము, ఆ 1 పే 10.

హిరణ్యకశ్యపుఁడు

సీ. కులపర్వతంబులు ♦ కుదురులుకదలి సం,ఘులు వాసి తటములు ♦ దునిసిపడఁగ
జలరాసు లేడును♦ గలగుండుగొని యెడ, గడ్డల దొరంపుఁ♦ గడలు వొడవ

దిక్కాలురములు గూల ♦ దిగ్గజంబులు గట్టు, పట్టులు విడిచి వి♦భ్రాంతిఁ దూల
దర్వీకరాధిప♦తలల చుట్టలు వీడి, పడగ లొండొంటితోఁ ♦ బొడిచి క్రుంగ
గీ. నాదికూర్మంబునకు భీతి ♦ యగ్గలింప, సప్తపాతాళములు డిగ్గ♦జారి యాడఁగ
నూర్ధ్వభువనములు త్రుంప♦ మొందనుర్వి, రెండు చెఱఁగులఁ బట్టిరి యొం♦డొండ యూచె.

హరివంశము, ఉత్త. 239. ఆ 9.

సీ. కనలుబింకపుఁగింకఁ ♦ గలుగువేఁడిమి యెల్ల, నొక్కటిరయి రొమ్ము♦లొత్తె నఁగఁ
గలుకుఁ బెల్లదమునఁ ♦ గల్గుపోఁడిమి యెల్ల, నచ్చమై తెగఁబొడ♦వయ్యె ననఁగఁ
గటికయై లేనగం ♦ గర్వంబునకుఁ గల, చేగ యెల్లను ధూపు♦ చెందె ననఁగ
నెగ్గలంబై పేల్చు ♦ వీరంబునకుఁ గల, పసిగ యెల్లను మేను ♦ వడసె ననఁగఁ
ఆ. బ్రళయకాలదహనుఁ ♦ బాటించు దొరయనఁ, జండదండధరుని ♦ సఖుఁడనంగఁ
దేజరిల్లె నైజ♦తీవ్రమానమని హిరణ్యకశిపుఁ డపశ♦రణ్యరిపుఁడు. 294

నృసింహపురాణము, ఆ 2 ప 3.

హిరణ్యాక్షుఁడు

సీ. అంగుష్ఠమునదల్చి ♦ నా కిరీటము దాఁకి, పటపటబ్రహ్మాండ ♦ భాండ మదరు
నట్టిచేతులు సాచె ♦ నాపూర్వపశ్చిమ, చంద్రాదిసేంద్రులు ♦ చంకనిఱుకు
పడిగాఁగ నాలుగై ♦ దడుగులు నడిచె నా, ధారుణీతలము పా♦తాళమంటు
నొకయింత ఘనముగా ♦ నోడ లంబ్బఁజేసె నా, హరిదంతరము లెల్ల ♦ నవియఁ బొఱు
గీ. నడిఁది నిట్టూర్పుగాడ్పుల ♦ గ్రహగణంబు, లాకసమూలకుఁ జిక్కన♦ త్యుగ్రదృష్టి
నిగుడుచో నెల్ల నిగురులై ♦ యెగయునట్టి, హాసమొనరింపవిధిగుండె♦ లవియుచుండు
వానియౌద్ధత్య మెన్న నె♦వ్వారితరము. 295

దశావతారచరిత్ర. ఆ 3.

మహిషాసురుఁడు

సీ. అవలీలనంతకు ♦ నతిక్రీనుఁ గావించి, బలిమిఁ గోణాధిపు ♦ భంగపెట్టి
పరిగొని వరుణునిఁ ♦ బరిభూతి నొందించి, కడిమిమైఁ బవనుని ♦ గాసిచేసి
మత్తిల్లి విత్తేశు ♦ మానం బడంగించి, గండున నీశానుఁ ♦ గప్పపఱిచి
యేచి విఘ్నేశ్వరు ♦ హీనదశకుఁ దెచ్చి, యాలుకమై సాధ్యపుఁ ♦ దలఁగఁద్రొచ్చి

గీ. యశ్వరంబులు వడిఁ దాన ♦ యాక్రమించి, సపసిద్ధవిద్యాధర ♦ ఘపటనాగ
వముల నుద్వృత్తిసతతంబుఁ ♦ బఱపి పసులు, గొనుచనుస్నాఁడు మహిషుండు ♦ క్రొవ్వు మిగిలి.
మార్కండేయపురాణము, ఆ 6 ప 71.

అంగదుఁడు

సీ. కడకాలకొనిచుక్క ♦ ...జముల బలిమిచే, పినుపీఁథిఁ గూఁకంగ ♦ విసరి విసరి
వాలాగ్రమున దైత్య ♦ జాలంబులను జుట్టి, వెస మహాపథముపై ♦ వ్రేసి వ్రేసి
రంగదుత్తుంగతు ♦ రంగంబులను గని, ముంకేర నిలఁబడ ♦ మోది మోది
పసపదాతులఁ డాసి ♦ గురుతరబలముక, క్ష్మాతలి డాకాలఁ ♦ జమిరి జమిరి
గీ. వడి రథంబుల రథుల ♦ వైచివైచి, మత్తమహాకాయ శతమాయ ♦ ...త కాయ
ఘోరదైతేయులను బట్టి ♦ గుదియఁ గొట్టి, యలరెఁ జామీకరాంగదుఁ ♦ డంగదుండు.
నరసభూపాలరాజీయము, ఆ 5.

అబ్రహాము

సీ. గంభీరతాధరి ♦ తాంభోనిదానంబు, సాంద్రకృపామృత ♦ సారసరసి
సదమలజ్ఞానల ♦ తుణలతావాలంబు, భూరిసద్గుణరత్న ♦ భూషణంబు
కమనీయతరయశః ♦ కర్పూరపేటిక, నిఖిలార్థినీపవ ♦ నీఘనంబు
చిరసత్యనయశేము ♦ పీసమాశ్రయభూమి, సన్మార్గహితవృత్తి ♦ జన్మసీమ
తే. యితఁడని యభిజ్ఞులు నుతింప ♦ నిం పెసంగె, బహుదినంబులు సర్వేశ ♦ భక్త్యనామ
మంత్రపరనానుమోదకుం ♦ డన్నిజాంత, రంగుఁ డబ్రహాముఁ డవనీసు ♦ రాగ్రగణ్య. 298
వేదాంతరసాయనము, ఆ 2 ప 57.

అల్లమప్రభువు

సీ. పరమపావనమైన ♦ భస్మత్రిపుండ్రంబు, ఫాలభాగంబునఁ ♦ బ్రజ్వరిల్లఁ
గరపాదనఖరే ♦ ఖలు రాజయోగసం, భరితసామ్రాజ్య వే ♦ ద్యపఱచుచుండ
ఘోరమాయాసతి ♦ కోలాహలోద్రేక, బిరుదువాక్యంబులు ♦ పరిభవింప
యాజానుబాహుల ♦ నలరారునిజదివ్య, దేహంబు కాలదం ♦ డ్రికల నీన

గీ. సిద్ధులన్నియుఁ గోరి ప్రసిద్ధులయిన, సిద్ధు లనురక్తిఁ దోడుతఁ జేరి కొలువ
యంబరంబుననుండి తా నరుగుదెంచె, పల్లకీయెక్కి యల్లమప్రభుగురుండు. 299

ప్రభులింగలీల, ఆ 1.

అల్లమప్రభువిటవేషము

సీ. బంగారుమొలనూలిపైఁ గ్రాలఁగా వ్రేలు, చుంగులమొలధట్టి రంగుమీఱ
పసిఁడికమ్మలగానఁ బడుదుపారంబు నెన్నుదుటిపై నొకకొంగు గదియఁజుట్టి
చలువఁబట్టినయంచు వలిపెంపుముప్పటి, వలసి యుల్లమి వలె వాటువైచి
పాదసఖప్రభల్ పర్విన యచ్చోటి, మేదినియొజ్జ్వసై మెఱుఁగులీనఁ
గీ. గాలిపెండెంబు వ్రేలనుఁ గరము లమరఁ, జెవుల ముత్యాలపోకట్లు చెలఁగియుండఁ
గోరి యేతెంచె విటవేషధారి యగుచు, ప్రజ్ఞమించినయల్లమప్రభువరుండు. 300

ప్రభులింగలీల, ఆ 1.

ప్రహ్లాదుఁడు

శా. ఆదైత్యేంద్రుఁడు పీనవక్షు నవపద్మాక్షుం బిశంగాంబరా
చ్ఛాదున్ నిర్మలసాధువాదఘనసంసారాదివిచ్ఛేదు సం
శ్రీదున్ భక్తిలతాతిరోహితహరి శ్రీపాదు నిఃఖేదుఁ బ్ర
హ్లాదున్ బోధకళావినోదుఁ గనియెన్ హర్షంబుతో ముందటన్. 301

భాగవతము, స్కం 8 ప 642.

సీ. తనయందు నఖిలభూతములందు నొకభంగి, సమహితత్వంబున జరుగువాఁడు
పెద్దలఁ బొడఁగన్న భృత్యునికైవడిఁ, జేరి నమస్కృతుల్ సేయువాఁడు
కన్నుదోయికి నన్యకాంత లడ్డ మైన, మాతృభావము సేసి మరలువాఁడు
తల్లిదండ్రులభంగి ధర్మవత్సలతను, దీనులఁ గావఁ జింతించువాఁడు
గీ. సఖులయెడ సోదరస్థితిఁ జరపువాఁడు, దైవతములంచు గురువులఁ దలఁచువాఁడు
లీలలందును బొంకులు లేనివాఁడు, లలితమర్యాదుఁ డైనప్రహ్లాదుఁ డధిప. 302

భాగవతము, స్కం 7 ప 115.

విష్ణువర్ధనుఁడు

ఉ. ధూర్జటిపాదభక్తుఁ డరిదుర్గవిభేదనశౌర్యశాలి న్యా
యార్జితవైభవుండు విబుధావనకల్పకుఁ డార్యసమ్మతుం

దర్జునవంశవర్ధనుఁ డ♦హర్పతితేజుఁడు విష్ణువర్ధనుం
దూర్జితసర్వసంపదల ♦ నొప్పును రాజమహేంద్రనాథుఁడై. 303

వైశ్యపురాణము, ఆ 6.

సారంగధరుఁడు

సీ. సికపువ్వు పైత్తుఁదా♦వికి వెంటఁబడు తేఁట్ల, ఝుంకృతి మాగధ♦స్తవము గాఁగ
గడిఁది రాయకుహార ♦ గండపెండేరంపు, రవళి కంచుకిలోక♦రవము గాఁగ
తలచుట్టివచ్చుపృథ్వీశశల్యప్రభ, లిరువంక వేయు చా♦మరలుగాఁగ
నలుదెసల్మిఱుమిట్లు ♦ గొలుపుదేహచ్ఛాయ, తలఁగఁద్రోయఁగరాని ♦ బలముగాఁగ
గీ. రాజసంబునఁ గక్ష్యాంత♦రములు నడచి, యరిగె నపుడు జగన్మోహ♦నాంగవిజిత
రాజరాజకుమారసా♦రంగధరుఁడు, రాజరాజకుమారసా♦రంగధరుఁడు. 304

సీ. కలనైనఁ బరకాంతఁ ♦ దలయెత్తి చూడఁడు, పనుచువారలఁగూడి ♦ చదువఁబోఁడు
మిగుల సిబ్బితి కాఁడు ♦ మొగమోటగలవాఁడు, పలికిబొంకఁడు బహు♦భాషి కాఁడు
నేర్చినవారిని ♦ నేరనివారిని, దనవారిగాఁ జూచు ♦ వినయపరుఁడు
కినిసియెవ్వరిని నో♦చ్చినమాటబలుకఁడు, కపట మెఱుంగఁడు ♦ గర్వి గాఁడు
గీ. మేరమానిసి సాధూప♦కారి గోల, నిర్మలుం డట్టివానికి ♦ నింద మోఁపి
జేసెఁగా విధి కటకటా ♦ దోసకారి, దయ్యమున కేడ సత్యంబు ♦ దలఁచి చూడ.

సారంగధరచరిత్రము, అ 2 ప 35, 263.

విప్రనారాయణుఁడు

సీ. ప్రతిమాసవపనము♦ండితమైన మస్తంబు, పెడతలఁ దూలాడు ♦ పిల్లసిగయుఁ
దులసి నెత్తమ్మిపూ♦సలగొప్పపేరులు, విపులరంధ్రములైన ♦ వ్రేలుఁజెవులు
నడుఁవీథి గలనిల్వు♦నామంబు పట్టెలు, శోభితంబగు తిరు♦చూర్ణరేఖ
పెన్నాలితాత్రిటఁ గీ♦లొత్తుచున్న కౌపీనంబు, వితతంపునీర్కావి♦వేష్టువలును
గీ. గలిగి పద్మాసనస్థుఁడై ♦ కన్ను మోడ్చి, భగవదారాధనైకత♦త్పరతనున్న
శ్రీమదష్టాక్షరీమంత్ర♦చింత నాప, రాయణుండైన విప్రనా♦రాయణుండు. 306

వైజయంతీవిలాసము, ఆ 2 ప 5.

ఆ. మానసమునఁ జక్రిఁ ♦ బూని తన్మంత్రము, చేఁ జలింప నధర♦సీమఁ బుష్ప
లతలకొఱకు పూవు♦ల జలంబుఁ దోడుచు, నిశ్చలాత్ముఁ డగుచు ♦ నెగడువాఁడు.

సీ. నెలఁవిభంగి పవిత్రస్నానండుమూర్తులఁ దాల్చి, ధవళోర్ధ్వపుండ్ర వి♦శదంబుఁ బూనె
నన మేన పుండ్రము♦ల్దనరఁ దనమఘుంబులను రవి తనుకాంతు♦లను వసింపఁ
దగఁజేసెనన హరి♦ద్రాచూర్ణరేఖలు, దండంబుగానుండఁద♦రంబుఁ దనరుఁ
జెన్నుగా నొనరించి ♦ శ్రీతులసీసరో,జాక్షహారాలఁ దాల్చె♦నన గళంబు
గీ. నందు దోమాలికలు పొలు♦పొందఁ గ్రిఘనసములు నిండిన హరికీర్తి ♦ దనునుభక్తి
ధవళసూత్రత్రయాకృతిఁ♦దా వహించె, ననఁగ యజ్ఞోపవీతాంకుఁ♦డైనవాని. 308

భార్గవపురాణము, ఆ 5 పే 121.

కుచేలుఁడు

గీ. తనకుచేలత్వమట యథా♦ర్థంబు గాఁగఁ, జింపిధోవతికొంగునఁ ♦ జేరఁడంత
ముడిచి తెచ్చినయటుకులు♦పిడికెఁడంటి,మునుతఁ గృష్ణుండు మెసవెడి♦సమయమునను.
సీ. చినిగి మాసికలు వే♦సినకోక బంగారు, చెఱఁగుల చెంగావి ♦ చీరయయ్యెఁ
జెవులకుఁ జాలని ♦ చిఱుతలకమ్మలు, కట్టాణిముత్యాల♦కమ్మ లయ్యెఁ
బాసైనసూత్రమెకాని ♦ పోఁడిమెఱుంగని, గళమున హారముల్ ♦ నెలవుకొనియె
నొకటి రెండో గా♦జులున్న కరంబుల, నవరత్నమయకంక♦ణములు వొదవె
గీ. నల కుచేలునిసతికి దు♦స్సలకుమతియుఁ,జూడఁజూడఁగ మైగ్రమ్మ♦సొమ్ములకును
కొదవ లేదయ్యె ప్రబలుసం♦పదలవలన, రుక్మిణీనాథు దివ్యకా♦రుణ్యముననను. 310

దశావతారచరిత్రము, ఆ 9 పే 318.

బిల్హణకవి

శా. ఆవాచాలత యాకవిత్వసురసం♦బా ప్రౌఢి యారూఢి యా
భావం బాపదశబ్దగౌరవము లా ♦ పాండిత్య మాశాస్త్రబో
ధావిర్భావక మాసుధారసవచో♦వ్యాపార మాప్రజ్ఞ యిం
కేవిద్వద్బలశేదికైనఁ గలదే ♦ యెంతేనిఁ జింతింపఁగన్. 311
సీ. ధరణీవస్త్రములలో ♦ ధవళాంబరము మేలు, ఋతువులలో సుమా♦న్వితము మేలు
సుమములలో శర♦చ్ఛోభిమల్లిక మేలు, విలుకాండ్రలో రతి♦విభుఁడు మేలు
ఘనసౌరభములలోఁ ♦ గస్తూరి మేలగుఁ, గలయస్త్రములఁ గార్ము♦కంబు మేలు
తనువాక్యములలోనఁ ♦ దక్షవాక్యము మేలు,సారసముఖులలో ♦ శ్యామ మేలు

తే. పరమపదవులలో విష్ణు♦పదవి మేలు, దశలయందున యౌవన ♦ దశయె మేలు
మహితగీతులలోఁ బంచ♦మమె మేలు, కవులలో నెల్ల బిల్హణ♦కవియె మేలు. 312

చ. మృగములలోన సింహము మ♦నీంద్రులలో రఘురామమూర్తి ప
న్నగములలోన శేషుఁడు వ♦నమ్ములలోపల నందనమ్ము దే
వగణములోన శంకరుఁడు ♦ వార్ధులలోనఁ బయోబ్ధి యెట్లనో
మిగులఁ గవీంద్రసంతతిని ♦ మేటియె బిల్హణుఁ డెట్లు చూచినన్. 313

బిల్హణీయము, ఆ 1 ప 77–79.

సీ. వివిధాంబరములందు ♦ ధవళాంశుకవితాన, మఖిలర్తువుల వసం♦తాగమంబు
నెల్ల పుష్పములందు ♦ మల్లికాకుసుమంబు, ధానుష్కచయమందు ♦ దర్పకుండు
సౌరభావళులందు ♦ సారంగనాభంబు, శస్త్రంబులందు శ♦రాసనంబు
సుందరోక్తివిలాస♦మందు ద్రాక్షారసంబు, ప్రియతమంబులకల♦పించమాప

గీ. మొనయఁ బ్రాయములందు జ♦వ్వనము ముక్తి, మార్గములయందు శాంకరీ♦పదపద్మసంగ
గీతములయందు పంచమ♦గీతిరీతి, కవులయందును బిల్హ♦ణకవిఘనుండు. 314

సీ. చిత్తగింపుము దేవ♦ సింధుజవిద్యావ♦తీపురం బీతని♦కాపురంబు
లక్షణనాటకా♦లంకారకావ్యశాస్త్రాగమోభయకవి♦త్వాతిచతుర,
శృంగారవిద్యావి♦శేషశేషాహిబిల్హణచోరభుక్కుండు ♦ దనెడి పేరు
లలరెడివాఁడు మే♦లలరుఁ బ్రాయమువాఁడు, తగుగుణంబుల మెచ్చఁ♦దగినవాఁడు

గీ. పరమపావనుఁ డఖిలప్ర♦పంచసార, మరసి తావకపురము వి♦ద్యాధిదైవ
తావిహారణస్థలంబని ♦ దలఁచి తనకుటుంబసహితంబుగా నివా♦సంబుఁ జేసె. 315

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 2.

ధన్వంతరి

సీ. తొలుకాఱుమెఱుఁగుచా♦యలమేనిజిగివాఁడు, ప్రవిమలాజానుబా♦హువులవాఁడు
కెందామరల కాంతిఁ♦ గేరుకన్నులవాఁడు, కలితవిశాలవ♦క్షంబువాఁడు
నవరత్నమయభూష♦ణములు దాల్చినవాఁడు, రమణీయపీతాంబ♦రంబువాఁడు
పద్మనాభాంశసం♦భవమూర్తి యైనవాఁ, డఖిలవైద్యకళాధు♦ర్యుఁడైనవాఁడు

ఆ. యాగభాగభోక్త ♦ యాయుఃప్రమాణజ్ఞుఁ, డమృతకుంభకలిత♦హస్తుఁ డగుచు
నమర లోకవైద్యుఁ♦డైన ధన్వంతరి, యనెడు పురుషుఁ డబ్ధి♦యందుఁ బుట్టె. 316

లక్ష్మీనారాయణపరిణయము. ఆ 4.

సీ. పడియును నా కేడుల ♦ పారిజాతంబుఁ గలవాఁడు, కమనీయతర కంబు ♦ కంధరుండు
కలితమాణిక్యకుండల ♦ కిరీటాంగద,హారకేయూర భూ ♦ షాన్వితుండు
దివిజేంద్రకరికరుండ ♦ దీర్ఘదోర్దండుండు, స్వర్ణపీతాంబర ♦ స్రగ్యుతుండు
కోమలజలధర ♦ శ్యామలవర్ణుండు, సింహాసంహననుండు ♦ శ్రీధరాంశ
ఆ. భవుఁడు నూఁగునూక్త ♦ దివిజేంద్రవైద్యుండు,నమృతపూర్ణకుంభ ♦ హస్తుఁ డగుచుఁ
గడలి వెడలి వచ్చె ♦ ఘనుఁడు ధన్వంతరి, సురసురారితతులు ♦ చోద్యమంద. 317

మహాలక్ష్మీపరిణయము, ఆ 2 పే. 54.

ఆంజనేయస్వరూపము

సీ. బాలభానుప్రభా ♦ పటలంబు కైవడి, నుగ్రలోచనముల ♦ యొప్పు మిగుల
ఘనతరనీలమే ♦ ఘంబు చందంబునఁ, జటులవిస్ఫుటతను ♦ చ్ఛాయ దనర
జండదిగ్వేదండ ♦ తుండంబులట్టుల, నురుభయంకరబాహు ♦ యుగ్మముమర
నిరుపమాయతలస ♦ ద్వాలపాశముమాడ్కి, వరుసనుద్దీపిత ♦ వాల మెసఁగ
గీ. మృత్యుదేవతకత్తుల ♦ రీతి మెఱసి, నిశితఘనదంష్ట్రపఙ్క్తులు ♦ నీటు కొసఁగ
ధైర్యనర్మాద్రిమారుత ♦ తనయుఁ డపుడు, మెరిఁగె నక్షత్రగణములు ♦ పేర్లగాఁగ.

మైరావణచరిత్రము, ఆ పద్య 105.

విరాడ్రూపము

సీ. బలిముఖ్యులైనపు ♦ ణ్యులకు శేషాదిభు,జంగవర్యులకు నా ♦ శ్రయము లగుచుఁ
గరమొప్పు క్రిందిలో ♦ కములైదు రెండును, బ్రవ్యక్తముగఁ బర ♦ బ్రహ్మమునకుఁ
బాదమూలపదాగ్ర ♦ పార్ష్ణి గుల్ఫంబులు, జానుజంఘలును జా ♦ నూరుయుగము
సప్తాంబుధిద్వీప ♦ సంయుతంబైనట్టి, ఘనమహాభాగంబు ♦ కటితలంబు
గీ. సిద్ధచారణగుహ్యకాం ♦ చితవిమాన, శోభితబిలప్రదేశంబు ♦ నాభితలము
తారకాగ్రహశక్రాది ♦ దైవతప్రజాకలితమైనయట్టి స్వ ♦ ర్లోక మురము. 319
క. మహదాదిలోకములు త,న్మహితగళాననలలాట ♦ మస్తకలీలా
సహితములు బహుదిగీశని,వహము భుజాగ్రములయ్యె ♦ వర్ణించినచో. 320
క. శ్రవణంబులు దిక్కులు త,చ్ఛ్రవణేంద్రియ మరసిచూడ ♦ శబ్దము నాసా
వివరంబు లశ్వినీతను,భవు లాననవాతజంబు ♦ పావకుఁ డయ్యెన్. 321

సీ. రవిసుధాకరులు నే♦త్రములు నిమేషంబు, నుస్తమయమును రా♦త్రియుం దినంబు
భారతి రసన సం♦భాషణంబులు శ్రుతుల్, దంష్ట్రికరంబులు ♦ దండధరుఁడు
దంతముల్ పుత్త్రిమి♦త్రస్నేహబంధముల్, చతురమాయావిశే♦షంబు నగవు
లలితాధరయుగంబు ♦ లజ్జయు లోభంబు, నఖిలనాడీనివ♦హంబు నదులు
గీ. భూరుహంబులు రోమము♦ల్వారిదములు, శిరసిజంబులు పాయ్రియ ము♦చ్ఛిన్నమైన
యట్టికాలంబు శల్యంబు ♦ లద్రిగణము, జగర మద్దేవునకు సర్వ♦సాగరములు. 322

ఉ. శ్రీపటిమం ద్రిమూర్తిమయ♦దేవుని యద్భుతమైన యీవిశా
ద్రూపము నెవ్వరేని నెపు♦డున్మదిలోనఁ దలంతు రట్టి ని
ష్పాపరులమ్మహాత్ముని వి♦శాలదయాపరిపూర్ణదృష్టిచేఁ
బ్రాపితసర్వవాంఛితఫ♦లాన్వితులై సుఖియింతు రెప్పుడున్. 323

మూర్తిత్రయోపాఖ్యానము, అ 2.

సీ. ఇనచంద్రులక్షులు ♦ హృత్తీనువిశ్వంబు, తగసర్వదేవత♦ల్తనువునందు
సరసిజభవుఁడాత్మ♦కరపద్మములు రత్న,హాటకగిరులు ము♦ఖాంబుజములు
మహనీయములగునా♦మ్నాయసమూహముల్, భుజపఙ్క్తినాచతు♦ర్భుజుఁడు శౌరి
భూర్భువస్స్వర్ముఖ్య♦భువనపరంపరా,జనుహేతుశక్తి కే♦శములు నిట్లు
గీ. విశ్వకర్మవలననె యీ♦విశ్వమొదవె, విశ్వకర్మయె తద్విరా♦డ్విగ్రహంబు
విశ్వకర్మయె వేదాంత♦వేద్యమూర్తి, విశ్వకర్మసమానుండు ♦ వేల్పుఁగలఁడె. 324

సాగరఖండము, ఆ 2 ప 35.

పర్వతునియోగివేషము

సీ. గట్టిగా నవరించి ♦ చుట్టికట్టినయట్టి, పులితోలుడాచంకఁ ♦ బొదివిపట్టి
కుమకుగా ముదుకుజే♦గురుకావివల్వమెత్తలమాట వలచంకఁ ♦ బాళిఁ జేసి
పోకపొత్తులపొత్తుఁ ♦ బొదలిపుస్తక,బండారమదినెత్తి ♦ పైని బెట్టి
సమవులేకొక్కమం♦డలముపాళ్ళబ్రహ్మ,నాళంపుఱుగారిపైఁ ♦ బాళిఁ బట్టి
గీ. బడుగునడకల నుపనార♦జట్టుకొండఁ, వెంటఁజనుదేర హరిభక్తి♦వివశుఁ డగుచు
గట్టుతెగి శాంతిరసమెల్ల ♦ నుట్టిపడఁగ, నేఁగె నందందఁ బర్వత♦యోగివరుఁడు.

వేంకటేశ్వరవిలాసము, ఆ 2 ప 34.

కాముఁడు

సీ. చలిజేవి సెజ్జ్వాల ♦ రారాపుఁ జన్నులు, గడకన్నులకు నింపు ♦ గడలుకొలుప
గుడు నైన పూవింటఁ ♦ గూడి కమ్మనితూపు, కటకాముఖపుఁ గేలఁ ♦ గమకమెలయఁ
గటిమండలంబునై ♦ గనకంపుఁ జెఱఁగుల, జిలుఁగుఁబచ్చని పట్టుఁ ♦ జేల నమర
వాలేఖ పావ వి♦న్యాసంబు శృంగార, వీ రాద్భుతములకు ♦ వింగు సేయుఁ
గీ. జిన్ని చికురాళిఁ జేర్కొలఁ ♦ జేతఁబట్టి, పేరుగాఁగని రాచిల్క ♦ తేరు నడుప
నుక్కడీఁడయియే తెంచె ♦ నుక్కు మిగిలి, కలికి గారాబుఁజెలి కాఁడు ♦ కలికిమరుఁడు.

ఉ. చీకటితప్పు ౦ బరుల ♦ చేడియలన్ రమియింప దూతికా
లోకము మాట తీపులకు ♦ లోఁబడి ధీ త్యభిమాన లజ్జలన్
బోకడఁ బెట్టి ప్రాణ మొక ♦ పోఁకకుఁ గైకొన కుండు సాహసుల్
పైకొని చేరి తన్నుభయ ♦ పార్శ్వములందును భక్తిఁ గొల్చి రాన్. 327

గీ. బుద్ధ దేవ పరిస్పర్ధఁ ♦ బోలెఁ దాల్చె, లోకజి ద్భావ మెవ్వాఁడు ♦ లోక మెఱుఁగ
నీశ్వరునిమీఁదఁ దగిలిన ♦ యీర్ష్యఁబోలె, నతనుఁడై యేలె నెవ్వఁడీ ♦ యఖిలజగము.

శృంగారనైషధము, అ 7 పద్య 41-43.

క్రోధుఁడు

సీ. కట్టెఱ్ఱనైనల దీ♦ర్ఘవిలోచనంబుల, కడల నగ్నిస్ఫులిం♦గంబు లురుల
జృంభించి మిగులంగఁ ♦ జేవురించినమేనఁ, బ్రస్వేద జలముఁ గం♦పంబుఁ బొడమఁ
గుటిల మై చిమ్మచీ♦కటి సంఘటించుచు, నిటల భాగమున భ్రూ♦కుటి నటింప
నత్యంత గాఢ దం♦తాగ్ర పీడనమునఁ, దొట్ట వాతెఱనెత్తు♦రుట్టిపడఁగ
గీ. నటము లగ్రుపంగి మీసాలు ♦ గత్తరిల్లఁ, గంఠ కుహరంబునందు హుం♦కారమెసఁగ
నింగి నేలయుఁ దాటింప ♦ నంగలించు, పగిది నేతెంచెఁ గ్రోధంబు ♦ గగన వీథి.

శృంగారనైషధము, ఆ 7 పద్య 46-50.

స్రగ్ధర. ఆకోపాకాంతి ఘోరం ♦ బయి వికటకరో ♦ రాట్టహాసార్భటంబై
వక్ర భ్రూవల్లరీ సం ♦ వలన భయద మై ♦ స్ఫార నిశ్వాస ధారా
చక్రం బై రక్త రూ క్షే ♦ క్షణ మయి వినత ♦ క్షాంతి యై నిర్దయం బై
యాకోపం బెక్కిదిక్ఫిన్ ♦ హతగతి నమ్మి తా ♦ హోరులన్ ధిక్కరించెన్. 330

గీ. అందమునఁటు దానుహృదయప♦ద్మములఁ దవిలిఁ కప్పఁగ ఘనసంధకారంబుఁ గాయుమెట్లు
రాగ మొసరించునఁట తావి♦ రక్తియొప్పు, తన ప్రభావంబు నాత్రిధంబు ♦ తానరయుఁగు.

మ. భ్రుకుటీ కాల భుజంగరాజ తరుణీ♦ ఫూత్కార శంకావహా
ధిక నిశ్వాస సమీరణ ధ్వనులు సం♦శ్లిష్టప్రోదంతావళీ
శకలీ భూత నిజాధరోష్ఠ రుధిర♦స్రావ ప్రతిద్వంద్వి ర
క్తకటాక్షుల్ దన పారిపార్శ్వికులుగా ♦ క్రోధుండు వేంచేసెడిన్. 332

శృంగారనైషధము, ఆ 7 పద్య 46.

మోహుఁడు

మ. తనరుం బట్టపు రాణివాస మగు మి♦థ్యాదృష్టిచేఁ జేతఁ గీ
ల్కొన హత్తించి విరించి ముఖ్య దివిష♦త్కోటిన్ విడంబించు మన్
ననమార్గంబున నేఁగుదెంచెను మహా♦కాయంబు మోహంబు మో
హన విద్యాగమ సంప్రదాయ ఘటనా♦వ్యాపార మేపారఁగన్. 333

గీ. బాలు రాత్మకుటుంబ జం♦బాల మగ్ను, లనధిగత శాస్త్రు లంధీర♦బలస మతులు
దన్ను సేవింప మోహంబు ♦ దప్పఁ ద్రోప, నల్లనల్లన సురల డా♦సంగ వచ్చె. 334

సీ. జ్ఞాన ప్రదీపికా♦ఝంఝూ సమీరంబు, కామ లోభ క్రోధ♦కారణంబు
సంసార కపటేంద్ర♦జాల విద్యా పింఛ, మామ్నాయ పద కంట♦కాంకురంబు
శాస్త్రవార్తా దారణ్య♦శుండాల కలభంబు, కుమత సిద్ధాంత వి♦భ్రమ గృహంబు
బహుళ ఘూకకుటీ ప్ర♦భాత తిగ్మమరీచి, యంధపరంపరా ♦ వ్యాప్తసరణి

గీ. కన్నులకు నిద్ర మదికి జో♦కన్ను ధృతికి, వినమి చెవులకు నెద్ది భా♦వించి చూడ
సమ్మహామోహుఁ డెదురుగా ♦ నరుగుదేర, భ్రమసి చూచిరి వాసవా♦ద్యసురవరులు.

శృంగారనైషధము, ఆ 7 పద్య 57-59.

లోభుఁడు

గీ. హస్తములు విస్తరించుచు ♦ నలుపలుకుచుఁ, గంఠ గద్గదికావ్యక్త♦కాకు వికృతి
రాలువడఁ బండ్లిగుల్చుచుఁ♦ దీలుపాటుఁ, బ్రకట దైన్యంబుఁ దోఁప లో♦భంబు వచ్చె.

సీ. కడుపు మండించు నాఁ♦కటి చిచ్చు సెగ బాఁకి, గివరనై యున్న కీ♦నవలవారు
భోగించువారలఁ ♦ బుల్కుపుల్కునఁ జూచి, మెల్లన గ్రుక్కిళ్లు ♦ మ్రింగువారు
కుక్షింభరిత్వంబు ♦ గొలఁది కష్టములుగాఁ, గాసు దాఁచి పెట్టినఁ ♦ గుడుచువారు
ప్రాణతుల్యము లైన ♦ పరమ పాపసముల, బసులసొమ్ముల కాస♦పడెడువారు

గీ. పాముసకు బలి వెట్టని ♦ ప్రతినవారు, ఈఁగ కెన్నఁడు నే నిలి ♦ యిడనివారు
ధనము గాఁపున్న దయ్యాలఁ ♦ దలఁచువారు, బలసి లోభంబు నిరువంకఁ గొలుచువారు.

మ. కమియం బాపము లొండు రెండు వరుసన్ ♦ గల్పింపఁగాఁ జాలుకా
పముఁ గ్రోధంబును నిచ్చ మెచ్చక యహం ♦ భావంబుతో నుండుఁ బం
చ మహాపాతక సంగ్రహైక ఘటనా ♦ చాతుర్య ధుర్యంబు లో
భము లోభంబు గదా గుణగ్రీవరద రా ♦ ట్పంచాస్య యూహింపఁగన్. 338

సీ. ఇన్ని యింద్రియములు ♦ నెవ్వానికిఁ బ్రహంబు, లయి విశేషంబు జి ♦ హ్వాంచలంబు
సంప్రార్థనా దీన ♦ చాటూక్తి రెవ్వాని, కాజన్మ సంసిద్ధ ♦ మైన మతము
పాత్ర హస్తములపైఁ ♦ జడు దాన జలవృష్టి, వారించు నెవ్వాఁ డ ♦ వగ్రహమయి
అన్య విత్తాపేక్ష ♦ యాత్మ విత్తాపరిత్యాగ మెవ్వని యంత ♦ రంగగుణము
గీ. జాత రోగాది ధూర్త వి ♦ హార భూమి, దైన్య కార్పణ్య జలరాశి ♦ ధవళకరుఁడు
కలిమహారాజు వచ్చెలి ♦ కాఁడు లోభుఁ, డతఁడు సురలకు బ్రాహ్మణు ♦ వనుచు మ్రొక్కి.

శృంగారనైషధము, ఆ 7 పద్య 52—55.

కలిరాజు

ఆ. గగనమండలమునఁ ♦ గాలాయసపు డేర, మాలకాకిపడగ ♦ దూలియాడ
ద్వాపరంబు వాసుఁ ♦ దన్మధ్యవర్తియై, వచ్చువాని నీల ♦ వర్ణదేహు. 340

సీ. కటికనైరె పెరిగిన ♦ కుటిల వెండ్రుకలతోడఁ, బట్టయెందలఁ గావి ♦ పాగ యమర
నిగిడిపూరెట్టి బా ♦ హుగ గత్తిరించిన, గడ్డంబు కొనలొమ్ము ♦ గమ్మలింప
బండికండెనతోడఁ ♦ బ్రతివచ్చునైచాయ, నీలిపచ్చడముతో ♦ మేలవింప
నవరక్తచందన ♦ ద్రవకల్పితంబైన, నూత్న త్రిపుండ్రంబు ♦ నొసల నొప్పఁ
గీ. గోఱమీసలు మిడిగ్రుడ్లు ♦ కుటిలచపలవృత్తి దొప్పచెవులును గొగ్గి ♦ పండ్లును గలిగి
యున్న మద్రీవుఁడై వచ్చు ♦ చున్నవానిఁ, గలిమహారాజుఁ గనిరి ది ♦ క్పాలవరులు.

చ. పొలుపగు జంబుకాశ్వములఁ ♦ బూన్చిన కాకపతాక నిల్పి వి
ట్టలమగు నెల్గుతోలు పయి ♦ డంబుగఁ గట్టి మహోష్ట్రశల్యకౢ
ప్తలలితచక్రముల్ నిలిపి ♦ సారథిపన్నిక బల్ రథంబుపైఁ
గలివిభుఁ డేఁగుదెంచెఁ గనఁ ♦ గా నొక దుర్జనమంత్రియుక్తుఁడై. 342

మహాలక్ష్మీపరిణయము, ఆ 2 పే 50.

కలిరాజభటులు

సీ. పాతకంబులు నీలి♦పట్టుబొందడములు, పగలింటి నిద్రలు ♦ పచ్చడములు
పర దూషణంబులు ♦ ప్రాలంబహారంబు, లన్యకాంతా సక్తి ♦ యంగరాగ
మీర్ష్యాపరత్వంబు ♦ హేలా వతంసంబు, బుధ జన ద్వేషంబు ♦ పువ్వుదండ
మిథ్యా ప్రలాపంబు ♦ మృగనాభితిలకంబు, బహులాశనత్వంబు ♦ పరికరంబు
గీ. పరులఁ జూఁపులు వాకొల్పఁ ♦ బ్రసభలీల,రాసభాంగ రుహ ధూ♦మ్రప్రకార
బర్బరాకార దేహు లం♦బరము నిండి, సరస వచ్చిరి కలిరాజు ♦ సైన్యభటులు.
సీ. కుండబొజ్జ క్రిందఁ ♦ దిండుగా బిగియించి, గడితెంపు మడుఁగులు ♦ గట్టినారు
బూజువట్టిన దేహ♦ములపైఁ దళంబుగా, మలయజపంకంబు ♦ లలఁదినారు
నునుబట్టతలలపైఁ ♦ గనకంపుఁ జెఱఁగులఁ, బట్టుచీరెలు మూయఁ ♦ జుట్టినారు
కరము వ్రేలుడు లైన ♦ కర్ణపాశంబులఁ, దోరంపుఁ బోఁగులు ♦ దొడిగినారు
గీ. వెలయ మృగనాభినీరొట్టు ♦ వెట్టినారు, పసిఁడిబెత్తాలు చేతులఁ ♦ బట్టినారు
చండముద్రాఘనులు నభో♦మండలంబుఁ, బూరటిల్లంగఁ గలిరాజుఁ ♦ బొగడినారు.

శృంగారనైషధము, ఆ 7 ప 61-62.

కర్కోటకుఁడు

ఉ. కోటి భుజంగపుంగవులు ♦ గొల్వఁగ వందిజనంబు ముందటం
జాటువు లగ్గడింప ఫణ♦సంభృత రత్న దిశా విభాసియై
వీటిజనంబు లెల్లఁ దను♦విస్మయ మొంది కనుంగొనంగఁగ
ర్కోటకుఁ డేఁగుదెంచె మద♦ఘూర్ణిత పాటల నేత్ర పద్ముఁడై. 345

శృంగారనైషధము, ఆ 4 పద్య 126.

వాసుకి

మ. ప్రమథాధీశ భుజాంతర స్థల ఘన♦ ప్రాలంబహారం బద
భ్రమనోజ్ఞాకృతి వచ్చె వాసుకి ఫణా♦పర్యంత మాణిక్య మం
జు మయూఖాంకుర పుంజ మంజుల నభ♦స్కుం డై భుజంగాంగనా
సముదాయం బిరువంకఁ బాడఁగ యశ♦స్సంగీతగాథావళుల్. 346

శృంగారనైషధము, ఆ 4 పద్య 127

ఉ. కోటులకొద్ది పన్నగులు ♦ కొల్వ రసాస్థలినుండి కుండలీ
పాటలగంధు లెల్ల మురి♦పెంపునఁ డెక్కల నేఁగుదేరఁగా
మేటిఫణాసహస్రమణి ♦ మేదురకాంతులు నిండఁగా నిరా
ఘాటత వచ్చె వాసుకి జ♦గత్ప్రభుపీఠికి మోక్షవాటికిన్. 347

మహాలక్ష్మీపరిణయము, ఆ 4 పే 112.

తక్షకుఁడు

సీ. ఆపాతాళమునం ♦ దత్యంత రమ్యంబు, మణిదీపకోటి స♦మన్వితంబు
ఖర్గమిత్రమహేంద్ర♦భవనసంకాశంబు, ఫణిఫణారత్న వి♦భ్రాజితంబు
వజ్రముక్తాఫల ♦ వైడూర్యరాజిత, ప్రాసాదసాహస్ర ♦ భాసురంబు
దపనీయతోరణ♦ద్వారకవాటంబు, చంద్రకాంతోపల♦స్థలయుతంబు
గీ. మంజులంబైన నొక దివ్య♦మందిరమున, నంచితంబైన రత్నసిం♦హాసనమునఁ
బన్నగేంద్రులు గొల్వఁగూ♦ర్చున్న ఘనునిఁ, దక్షకునిఁ గాంచెఁ జంద్రాంగ♦దప్రభుండు.

బ్రహ్మోత్తరఖండము, ఆ 3.

ఆదిశేషుఁడు

సీ. తనమహాసవనిరం♦తరసమ్యగాసక్తి, కుండలీంద్రత్వంబు ♦ కుదురుపఱుపఁ
దనశ్రీవహన సము♦ద్భాసితోత్సాహంబు, చక్రిభావమున కౌ♦జ్జ్వల్య మొసఁగఁ
దనభోగినీభోగ♦జనితానుభావలీలల భుజంగపుంగవో♦ల్లాస మొసఁగఁ
దనమహాబలసము♦ద్యద్విగ్రహ ప్రవృద్ధి యాహీనభావంబుఁ ♦ దేటఁబఱుప
గీ. సోమరుచియు ననంతవి♦స్ఫూర్తి భోగి, ముఖ్యతయు భూమిభరణస♦ముత్సుకత్వ
మలరఁ జెలువొందు నెవ్వఁ డు♦దారఫణితి, నట్టి శేషాహి వచ్చె స♦హ్యాగసరమున.

దశావతారచరిత్రము, అ 2.

చ. సలలితకుందచందన ని♦శాకరహారపటీర హీరకా
మలఘనసారవారరుచి♦మండితమై నిజభోగ మొప్పఁగా
వెలికి సహస్రజిహ్వికల ♦ వేదశిఖోరువచోవిశేషముల్
పలుకుచుఁ బద్మలోచనుని ♦ పజ్జ ననంతుఁడు పొల్చు వేడుకన్. 350

మహాలక్ష్మీపరిణయము, ఆ 1 పే 24.

శేషశయ్య

సీ. సాంద్రశరచ్చంద్ర • చంద్రికాకర్పూర, నీహారహారాభ•దేహ సుందర
నిందిందిరేందీవ•రేంద్రనీలద్యుతిఁ, గరమొప్పు మేచక • కంఠసమితి
యరుణాంశుబింబభా•సురపద్మరాగ విన్యస్తసహస్రోరు • మస్తకంబు
విస్తృతాననోద్గత • విషధూమరేఖల, లీలఁ జూపట్టిన • నాలుకలును
గీ. గలితసాయంతనజ్వల•జ్జ్వలనకుండ,ముల విడంబించు వేఁడిచూ•పులును గలిగి
భూరికలధౌత గిరినిభా•కార మమరఁ, బరఁగు భోగీంద్రభోగత•ల్పంబునందు. 351

భాగవతము, స్కం 10 ఉత్తర పద్య 1307.

కబంధుఁడు

చ. ఉరమునయందుఁ గన్నులుఁ బృ•థూదరదేశమునందు నోరు ప్ర
స్ఫురితభుజద్వయంబుఁ గల•భూమిధరోన్నత భావముం గరం
బరుదుగ నుగ్ర మైనవికృ•తాకృతితోడి నశేషసత్త్వఘ
స్మరుఁ డగుచున్నవానిఁ బటు•సత్త్వుఁ గబంధునిఁ గాంచి రచ్చటన్. 352

భారతము, ఆర. అ 6 పద్య 357.

వృషభేంద్రుఁడు

సీ. ఖురపుటాహతి రేఁగు • ధరణీపరాగంబు, పంకేరుహాప్త బిం•బంబుఁ బొదువ
విపులవాలాటోప • విక్షేపజాతవా,తాహతి వారివా•హములు విరియఁ
గుఱుచతిన్నని వాఁడి•కొమ్ములఁ జిమ్మిన, బ్రహ్మాండభాండక•ర్పరము వగుల
నలవోకవలె ఖణి•ల్లని ఱంకె వైచిన, రోదసీకుహరంబు • భేదిలంగ
గీ. గళచలద్ఘర్ఘరఘంటికా•ఘణఘణప్ర,ఘోషమున దిక్తటంబు లా•కులత నొంద
లీల నడతెంచు కలధౌత•శైలమనఁగ, నుక్కుమీఱిన వృషభేంద్రు•నెక్కి వెడలె.

భాగవతము, స్కం 10 ఉత్తర పద్య 402.

సీ. కుఱుచలై మెలవంక • గుబ్బకొమ్ములరెంటి, తుదలయందును పైఁడి•తొడవులమర
అంకెవేసిననూగి • యోంకారములు వల్కు, గంటలపేరుల • గళము మెఱయఁ
జటురత్నమయమైన • బంగారుపల్లంబు,పైని జెబ్బులితోలు•భాసిలంగఁ
ఫాలలోచనునాజ్ఞఁ బరువడి చనుదేర, నందియల్ ఘల్లుఘల్లనుచు మ్రోయ

గీ. నాత్మపురకీర్తులను రాజ♦హారహీరగ, కలశపాథోధిరాణ్మౌళి♦కళను గెలువ
నుబ్బుచునువచ్చి శివుప్రోల♦నొసరనిల్చె, రూఢి మెఱయంగ ధర్మస్వ♦రూపుఁడపుడు.
ఒడయనంబివిలాసము, ఆ 1.

సీ. ముసురువేల్పులకాని♦మూలమై చెన్నొందు, పరశివతత్త్వసా♦మ్రాజ్య మనఁగఁ
త్రిభువనసంచార♦దీప్తమై వెలుఁగొందు, చంద్రమండలసుధా♦సార మనఁగఁ
వటపత్రశాయియై ♦ నటియించు శ్రీవిష్ణు,రమణీయక్షీరవా♦రాశి యనఁగ
సాంబశివుండు నుత్♦సాహంబుతో నున్న, గొప్పైన కైలాస♦కుధర మనఁగ
గీ. ధవళకళికళిదళవిళ ♦ దళితముగను, మంజుముక్తానికుంజముల్ ♦ రంజితముగ
ఘనఘనాక్రాంతమూపురా♦గ్రంబు గదురఁ, గేరుచును వచ్చె నా నంది♦కేశ్వరుండు.

సీ. మోనుపట్టాంచిత♦ముక్త ఝల్లరులతో, నసియాడశృంగముల్ ♦ విసరుచుండు
విసరుకొన్నంతలో ♦ పీఁక నొండ్లాంటితోఁ, దాఁకి ఘంటాధ్వాన♦తతులు చెలఁగు
చెలఁగి అంకెలువేయఁ ♦ గలఁగి సింహంబులు, పర్వతగుహలకు ♦ బాఱఁజూచుఁ
బాఱఁజూచి త్రిలోక♦భయదంబుగాఁదోఁచుఁ, దోఁచినృత్యము సేయఁ♦ దొణఁగుచుండుఁ
గీ. దొణఁగి యాసాంబమూర్తిని ♦ దువ్వఁ బిలుచుఁ, బిలిచి రేమోయటం చను♦ బెదరిమఱలు
మఱలి దనయంగములతీట♦మాన్ప నెమరు, నెమరు వేయుచు బసవన్న♦నిండుసభను.
బృందావనవిహారము.

ఋషిశ్రేష్ఠులు

సీ. వ్యాసభరద్వాజ ♦ వాల్మీకి గౌతమ, కాశ్యప జాబాలి ♦ కణ్వ పులహ
యాజ్ఞవల్క్యాత్రి రై♦భ్యాంగిరో భృగు పరా,శరధూమ్రి గాలవ ♦ శంఖలిఖిత
హారీతసంవర్తక ♦ హయశిర శ్శౌనక, భద్ర కక్షీవద్వి♦భాండకోగ్ర
బక సాల్కట్య కౌశికా♦పస్తంబ మాండవ్య, మంకణ రోమశ ♦ మందపాల
గీ. కఠకలాప రోహిత కాము♦కాయనాది, మునులు చిరతపోనిర్మల♦మూర్తు లాదృశ్యఁ
లుగుదెంచి కాంచిరి పర♦మాత్ము నభవు, నాదిదేవు నచ్యుతుఁ గృష్ణు♦నధికభక్తి.
హరివంశము, ఉత్తర ఆ 5.

సీ. మౌద్గల్య మాతంగ ♦ మాంజాయన మరీచి, మైత్రేయ మాండవ్య ♦ మందపాల
కపిల కశ్యప కౌత్స ♦ కామండ కణ్వాత్రి, కౌశిక కౌండిన్య ♦ కలహాభోజ

వాత్స్యాయన వ్యాస ♦ వాల్మీకి వరతంతు, వాలఖిల్య వసిష్ఠ ♦ వామదేవ
శరభంగ శుక శక్తి ♦ శార్ఙ్గ శారద్వత, శౌనక శాండిల్య ♦ శాలిహోత్ర
గీ. జడభరత జహ్ను జాబాలి ♦ జామదగ్న్య, పులహ పిప్పల పర్వత ♦ పుండరీక
గార్గ్య గౌతమ గాలవ ♦ గణక ముఖ్యులైన యాసంయమీశ్వరు ♦ లర్థిఁ గొలువ.
విక్రమార్కచరిత్రము, ఆ 2 ప 25.

సీ. శాండిల్య మౌద్గల్య ♦ మాండవ్య కశ్యప, వ్యాసాత్రి కౌండిన్య ♦ వాలఖిల్య
హారీత పిప్పల రైభ్య ♦ వరతంతు గాలవ, బక దాల్భ్య గౌతమ ♦ శుక వసిష్ఠ
కౌశిక చ్యవన మా♦ర్కండేయ నారద, జమదగ్ని భృగు పరా♦శర శమీక
కణ్వ జాబాలి సాం♦ఖ్యాయన వాల్మీకి, కపిల భరద్వాజ ♦ కలశజన్మ
గీ. శృంగి తృణబిందు భరత మ♦తంగ శక్తి, గర్గ శ్రీవత్స మునివరుల్ ♦ ఘనత మెఱయ
వర సభాసీనులై విను♦వారలకును, విమలవాగ్భంగిఁ గర్ణామృ♦తముఁ గాఁగ. 359
రుక్మాంగదచరిత్రము, ఆ 1 పద్య 51.

సప్తర్షులు.

గీ. కశ్య పాత్రి విశ్వామిత్ర ♦ గౌతములును, విను భరద్వాజ జమదగ్ను♦లును వసిష్ఠుఁ
డును జగంబుల నెల్లఁ జే♦ర్కొనిన ఋషులు, వారి సప్తర్షి గణ మండ్రు♦ కౌరవేంద్ర.
భారతము, ఆ 2 పద్య 208.

వేదవ్యాసుఁడు

శా. వేదజ్ఞుండు త్రిలోకవేది ధృత సం♦విత్సం ప్రమోదుండు ని
ర్వేదుం డప్రతిమప్రభావుఁడు తపో♦విద్యానవద్యాత్మకృ
త్యోద్దీప్తుం డవికీర్ణధర్ముఁడు సదు♦ద్వ్యక్తుండు యుక్తుండు శ్రీ
వేదవ్యాసమునీశ్వరుండు కరుణన్ ♦ విచ్చేసె నచ్చోటికిన్. 361
హరివంశము, ఉత్తర ఆ 9.

సీ. ప్రావృట్పయోధర♦పటలంబు కైవడి, మెఱుఁగారు నల్లని ♦ మేనివాఁడు
చండదీధితికర♦సాదృశ్యమగు చలజ్జాంబునదాగ్ర్యదం♦డంబువాఁడు
చిగురాకుజొంపంబు♦చెలువునఁ గనుపట్టు పాటలపటుజటా ♦ పటలివాఁడు
కటుకీయమానచీ♦కటుల నుల్లంఘించు, నవ్యకృష్ణమృగాజి♦నంబువాఁడు

గీ. భవ్యపదవర్ణసత్కవి◆ప్రౌఢి మెఱయ, ఋగ్యజుస్సామవేదముల్ ◆ రూఢిఁజదువ
శిష్యజనములు దాను వేఁ◆చేసె బాదరాయణమునీంద్రుఁ డా బ్రహ్మ◆రాతి కడకు.
యాజ్ఞవల్క్యచరిత్రము, ఆ 1.

వాల్మీకి

సీ. తపనాభ్రఖండంబుఁ◆సుతరాంశుల నీను, లలితజటాపట◆లము బిగించి
శరదిందుకౌముదీ◆స్ఫురితకృష్ణాజినం,బును జనమాంగంబు◆నను ధరించి
యుదయాతపచ్ఛాయ◆నొంది పెంపలరారు, చలుగత కటిశాటి ◆ సంఘటించి
నీలాంబుదప్రభా◆జాలమై తళ్కొత్తు, సలలితంబగు కమం◆డలముఁ బూని
గీ. కలుషసమదయదందశూ◆కముల పెంపు, ఖండన మొనర్చు దండమ◆ఖండలీలఁ
గొని పురారికి సాహస్య◆మున నటించు నలువయనఁ బోలు సమ్మౌని◆నాయకుండు.
నిర్వచనవిచిత్రరామాయణము, ఆ 2.

విశ్వామిత్రుఁడు

సీ. పంచాక్షరీమంత్ర ◆ పరమోపనిషదర్థ, వాసవాసురభి యో◆వ్యానిబుద్ధి
శ్రుతిపాఠపూతవా◆క్పతిముఖస్తుతులచే, వఱలె నెవ్వఁడు నవ◆స్వర్గసృష్టి
బాహుజుండయ్యుఁ ద◆పశ్శక్తి నెవ్వాఁడు, బ్రహ్మర్షియైయెక్కె ◆ బ్రహ్మరథముఁ
బందెమోడిదివంబు ◆ పంచి యిప్పించె నిశ్శంక నెవ్వఁడు హరి◆శ్చంద్రునకును
గీ. నమ్మహాత్ముండు సకలలో◆కైకవినుతుఁ, డౌర్వశేయునితోడి మం◆త్రాటకాఁడు
నిష్ఠతోడుత నాశ్చర్య ◆ నియమవృత్తిఁ, దపమునకు నుండె నంబికా◆ధవునిఁ గూర్చి.
శకుంతలాపరిణయము, ఆ 2.

సీ. కరుణారసము వెలి ◆ గుఱికెనో యన వాలిఁ, బల్లవస్ఫుటజటా◆పటల మమర
జాళ్లిపూఁడేనె ◆ జాఱెనో యన మేన, శతనుభూతిప్రభా ◆ పతతి మెఱయ
రహిఁ గంటిలో వహ్ని ◆ రాఁజుచున్నది యన, నొసల మేలిమిబొట్టు◆పసలుమసలఁ
దొలఁకినగాంగబిం◆దుపరంపరో యన, నఱుతను స్ఫటికహా◆రాళి బెళుకఁ
గీ. గలికివన్నియ పులితోలు ◆ కటిని గట్టి, యాశ్వయుఁడువోలె గాధేయుఁ ◆ డేఁగుదేర
నెదుటగా నేఁగి ధర్మశక్తు ◆ లెసఁగ నృపతి, యార్ఘ్య దండప్రణామంబు◆లాచరించె.
షట్చక్రవర్తిచరిత్ర, ఆ 2 పద్య 21.

సీ. తపము పెంపునఁ దోఁచు ♦ దహనకీలములతోఁ, జటిలంబులగు పల్ల♦వలవాని
భసితాంగరాగసం♦పదల సొంపదలింపఁ, దగువల్కలీకలితగా♦త్రంబువాని
మైఁబుట్టుపుట్టకో♦మఁ జీమలెగఁబ్రాఁకి, మార్పనేర్పడని లో♦మములవాని
వ్యాఘ్రాజినోత్తరీ♦యము మేనిచాయగా, బలు మొగంబులఁ దోఁగ్రు♦పణఁచువానిఁ
గీ. గందమూలాదికాశన♦ కాయశోష, ణోద్యదస్థాంగసంతత ♦ యోగభాగ
పావనబ్రహ్మఋషిభావ♦భావనాప్రతీతదీక్షావిధేయు గా♦ధేయుఁ గాంచె. 366
శకుంతలాపరిణయము, కృష్ణ. ఆ 2 ప 109.

సీ. కవిధారుణీస్థలి♦గాఁ గారణంబేమి, యని లోకు లాశ్చర్య ♦ మందుచుండ
ననలుండు నరరూప♦మును దాల్చివచ్చిన, భంగి యేమని ద్వారగ♦పాలు రరయ
ముక్కంటినరరూప♦మును దాల్చివచ్చిన, హేతువేమని పౌరు♦లెల్లఁ జూడ
నలువ గా మూఁడుమో♦ములు వీడివచ్చిన, పనియేమియని రాజ♦ భటులు జూడ
గీ. దళితరవిదీప్తితో శుచి♦త్వంబుతో జటాపటలితోఁ ప్రభావదా♦ర్ఢ్యంబుతోడ
వచ్చె సాకేతపట్టణ ♦ వరవరిష్ఠ, రాజవీథిని యల గాధి♦ రాజసుతుఁడు. 367
నరసభూపాలరాజీయము, బాల. ఆ 1.

శా. విశ్వామిత్రుఁ డమిత్రభీకరభుజా♦వీర్యం బవార్యంబుగా
విశ్వం బేలి వసిష్ఠమౌనిపతితో ♦ విద్వేషియై యంతటన్
శశ్వద్బ్రహ్మఋషిత్వముం గనియె సా♦క్షాద్బ్రహ్మదేవాగ్రణీ.
విశ్వేశాదులు దన్నుతింపఁగ జగ♦ద్విఖ్యాతశీలంబునన్.
సీ. ధరణి యేకాతప♦త్రంబుగాఁ బాలించె, బ్రహ్మఋషీశ్వర ♦ పదవిఁ గాంచె
మేనకాధరసుధా♦పానంబునకుఁ జొక్కె, రంభను దిట్టె జ♦ట్రాయిగాఁగ
నలుకశక్త్యాదిపు♦త్రుల మన్నిఁగొనిపించెఁ, బశువగుద్విజపుత్రు ♦ బ్రతుకఁజేసె
గురుశాపహతుఁ ద్రిశం♦కుని దివంబున నిల్పెఁ, బీడించెఁ దత్పుత్రుఁ♦బెక్కుగతుల
గీ. వేదమాతను గాయత్రి ♦ వెలయఁజేసె, వివిధశస్త్రాస్త్రము లెఱింగె ♦ విశదముగను
వినవిచిత్రము గాధిపు♦త్రునిచరిత్ర, మనఘగుణగణ్య దశరథ♦జనవరేణ్య. 369
దశావతారచరిత్ర, ఆ 7.

వసిష్ఠుఁడు

చ. కనియె శ్రుతిస్మృతిప్రకర♦గాఢతరార్థవరిష్ఠదివ్యబో
ధనపదవీమహత్త్వసము♦దగ్రగరిష్ఠుఁ దపోవిశేషసం

జనితనితాంతపుణ్యగణ♦సంచయు సుప్రతిష్ఠు శేముషీ
జనితహితప్రభావముని ♦ సంఘవరిష్ఠు వసిష్ఠు నయ్యెడన్. 370

చ. పరమవివేకసాగరుఁడు ♦ పంకజసంభవసన్నిభుండు ధూ
మరహితవహ్నితుల్యుఁ డస♦మానతపోనిధి విష్ణుభక్తిత
త్పరుఁ డఘసంఘదూరుఁడు కృ♦పారసచిత్తుఁడు దివ్యబోధసు
స్థిరుఁ డగు నవ్వసిష్ఠుఁ డను♦దెంచె దిలీపనృపాలుపాలికిన్. 371

పద్మపురాణము, ఆ 4, ప 188.

సీ. మానసాబ్జవిరాజ♦మానపన్నగహారుఁ, బల్లవోపమజటా♦పటలధారు
భూతిత్రిపుండ్రవి♦స్ఫురితకోమలఫాలు, వక్షోసద్రుద్రా♦క్షజాలుఁ
బుండరీకాజిన♦ఖండరమ్యకిరీటు, శతదశభానుభా♦స్వచ్ఛరీతి
లాలితస్ఫటికాక్ష♦మాలికాంచితహస్తు, భాసురన్యస్తప♦ద్మాసనస్థు
గీ. యోగగతినిష్ఠు విపులత♦పోగరిష్ఠుఁ, దాపసశ్రేష్ఠు నిఖిలవి♦ద్యాపటిష్ఠు
మాన్యశ్రేష్ఠు మృదులవ♦చోవరిష్ఠు, నా వసిష్ఠుని వీక్షించె ♦ నవనివిభుఁడు. 372

షట్చక్రవర్తిచరిత్ర, ఆ 2 పద్య 123.

సీ. ఉదయించుగవిముంపు ♦ నదలించుజిగినొంపు, జడలతో బలితంపు♦టొడలితోడ
పకసీజములగేరు ♦ కరసీమఁ జెలఁగుదం,డంబును నూర్ధ్వపుం♦డ్రంబుతోడఁ
బంగారుగడితంపు ♦ రంగారురత్నకుం,డలములతో ఘనకమం♦డలముతోడఁ
దెలిజందెములఁగూడి ♦ కలజెందునక్షమా,లికలతో దివ్యము♦ద్రికలతోడ
గీ. భూతితోడను మిగులసం♦ప్రీతితోడ, దండముమోటిన కృష్ణాజి♦నంబుతోడ
మౌనిపుంగవు లెవవంక ♦ మసలికొలువఁ, జెలఁగి నిష్ఠాగరిష్ఠు వ♦సిష్ఠుఁ డచ్చ. 373

కవిచకోరచంద్రోదయము, ఆ 4.

దూర్వాసుఁడు

సీ. అనుభావశక్తిఁ ద్రి♦ధామములనొకపూరి, పుడకకుఁ గైకోని ♦ పోతరీఁడు
ఘనకోపవాస్తవ్య♦మునఁ దపోవిత్తజా,లముఁ గూడఁబెట్టెనఁ ♦ లాఁబగాఁడు
శౌరిగర్భంబునకు మా♦ధవసత్యభామల, గుట్టాలఁ జేసిన ♦ కోడిగీఁడు
యతిసతీకుక్షిరత్న ♦ మనసూయకడుపున, మునుమునఁ బుట్టిన ♦ ముద్దులాఁడు

గీ. సకలకల్యాణకరుఁడు సా♦క్షాద్దశాంశ, కారుఁడు నిగ్రహానుగ్రహ♦ కార్యవిహార
ణావిలాసుఁడు దూర్వాసుఁ♦డావసుంధ, రాధిపతికి వరంబు లీ♦య నరుగుదెంచె. 374

వరాహపురాణము, నం. మ. ఆ 2 ప 180.

సీ. నిండుకెంజాయ నీ♦రెండ లీనెడు జటా, మకుటబాలార్క బిం♦బంబు వెలుఁగ
భసితలేపనచారు ♦ పాండురాంగేందుబిం, బమునఁ గృష్ణాజినాం♦కము ఘటిల్లఁ
బంచాక్షరీమంత్ర ♦ పఠనసంఖ్యావృత్తి, సహితరుద్రాక్షాక్ష♦మాల యమరఁ
గలితపుణ్యోపేత ♦ గంగానదీజలో, జ్జ్వలదివ్యమణికమం♦డలువు మెఱయఁ
గీ. గన్నులరుణాంబుజంబుల ♦ గరిమఁ జెలఁగ, దండము గనుపట్టుబూచిగ♦డ్డంబు దనర
శిష్యగణములు వెనువెంటఁ♦ జేరి కొలువ, సత్ప్రభుఁడు దూర్వాసుఁ డెదురయ్యె♦ నమనపతికి.

లక్ష్మీనారాయణపరిణయము, ఆ 3.

క. భూసురగణ దత్యుగ్రతపో, భాసురుఁ డఖ వాంశభవుఁడు ♦ పటుకోపిజనా
గ్రేసరుఁ డఖిలజగత్సం, త్రాసుఁడు దూర్వాసుఁ డత్రి♦తనయుఁడు పేర్మిన్ 375

మహాలక్ష్మీపరిణయము, ఆ 2.

అగస్త్యుఁడు

సీ. పంచాక్షరీమంత్ర♦పారాయణమునకు, నెవ్వాని మానసం♦ బేడుగడయు
దర్పోద్ధతు లగువా♦తాపీల్వలులకును, వక్షశిలాస్థాన ♦మెవ్వని కుక్షి
యాదినెవ్వానిది♦వ్యావతారమునకుఁ, బూర్ణాంబుకుంభంబు ♦ పుట్టినిల్లు
మెఱసిలోపాముద్ర♦ మెఱుఁగుఁబోలిండ్లపైఁ, బవళించు నెవ్వాని ♦ భవ్యమూర్తి
గీ. కసరి యెవ్వానికంఠహుం♦కారరవము, కొండచిలువలకులములోఁ♦ గూర్చు నహుషు
నట్టి పరమమహాతేజు ♦ నలఘుతేజు, వెదకి రానందవనములో ♦ విబుధమునులు.

కాశీఖండము, ఆ 2 ప 40.

సీ. ఎవ్వాఁడు వింధ్యాద్రి♦ నిల్చిఁకు లింకించె, గంభీరహుంకార♦ గర్జనమునఁ
బరిణవపంచాక్షరో♦పనిషత్ప్రపంచంబు, లెవ్వాఁడు శివునిచే ♦ నెఱిఁగికొనియె
గడసిల్లు నగముఁడు♦ గెడవైన నెవ్వాఁడు, త్రాసుపైఁ గల్లైవం♦దమునవంచె
నంబోధు లేడింట ♦ నాపోశనంబెత్తి, కలిగించె నెవ్వాఁడు ♦ క్రమ్మఱంగ
గీ. భీమనాథేశ్వరుఁడు గౌరిఁ ♦ బెండ్లియాడి, దక్షిణాముఖకల్యాణ♦దర్శనమున
వత్సరము వత్సరంబు నె♦వ్వానిఁ జూచు, నతఁడు గగనాగ్రమాణిక్య♦ మరుగుదెంచె.

భీమేశ్వరపురాణము, ఆ 2 పద్య 77.

సీ. సరిగా జగత్ప్రపం♦చముతోడ నొకవంకఁ
దూనికవచ్చిన ♦ దొడ్డకపిలె
శేరిమ రెట్టింపలో♦పాముద్రమోముదా
మరతావిఁ గ్రోలుచుఁ ♦ దిరుగుతేఁటి
వానకాలంబుచే ♦ వండువట్టినజలం
బెల్లఁ దేర్పఁగఁజాలు ♦ చిల్లగింజ
పరిపూర్ణకుంభగ♦ర్భంబనుశుక్తిలో
మొనసినకట్టాణి ♦ ముత్తియంబు
గీ. సింధురామాశుగము రోద♦సీకటాహ
కుహరపాటనపటుకూటు ♦ కోటికోటి
వింధ్యనగబలిదైత్యత్రి♦విక్రమాంఘ్రి
ఋషికులాగ్రేసరుఁ డగస్త్యుఁ♦డేఁగుదెంచి. 378

వరాహపురాణము, నం. మ. ఆ 3 ప 89.

జమదగ్ని

క. జమదగ్నిమునియుసకలా
గమనిగమపురాణశాస్త్ర♦కలనాచణుఁడై
శమదమయమనియమాదిమ
సమధికగుణశాలియగుచు ♦ సన్నుతికెక్కెన్. 379

దశావతారచరిత్ర, ఆ ౯.

గౌతముఁడు

క. కృతయుగమున గౌతముఁ డను, నతిపావనమూర్తి మునివ♦రాగ్రణి వహ్ని
ప్రతిమానతేజుఁ డిలనుప్రీతిహతదోషుండు వేద♦పారగుఁ డొప్పున్. 380

పద్మపురాణము, ఉత్త. ఆ 3 ప 3.

కణ్వుఁడు

సీ. పరమార్థతత్త్వాను♦భవము వర్ణించుచు, సమధికబ్రహ్మవ♦ర్చసమువాని
కైవల్యవాంఛాను♦కలనంబు వివరించు, వ్యాఘ్రాజినోత్తరీ♦యంబువాని

వెలిచూడ్కి నోకిన్యసలంతిపాహినముగా, మునుకొన్న శాంభవీ ◆ ముద్రవాని
వేదముల్ మూర్తిభ◆వించు కైవడిఁ దలపించు, సముచితాధ్యయనఘో◆షంబువాని
గీ. హుతహుతాశనతేజుండై ◆ యొప్పువాని, శిష్యగణశక్తిపుంభావ◆మైనవాని
నాశ్రమాభిముఖంబుగా ◆ నరుగుదెంచు, తాతఁ గణ్వుఁ బొడగాంచెఁ◆ దలిరుఁబోఁడి.

శకుంతలాపరిణయము, కృష్ణ. ఆ 3 ప 73.

సూతుఁడు

ఉ. ఆతతి నేఁగుదెంచె సక◆లాగమశాస్త్రపురాణసత్కథా
న్వీతుఁడు తత్త్వవిస్ఫురిత ◆ నిర్జితసజ్జయమీనకేతుఁడు
ద్యోతతపోబలప్రణుత ◆ యోగసమేతుఁ డఘాంధకారఖ
ద్యోతుఁ డరివర్గజాద్రిపురు◆హూతుఁడు సూతుఁడు సద్వినీతుఁడై. ౩౮౨

నాగరఖండము, ఆ 1 ప 73.

క. సూతున్ వివిధకథారథ, సూతున్ నిజకీర్తిహాసిత ◆ శుభ్రాంశు సుధా
సూతున్ ధీజితపంకజ, సూతున్ విద్యాసమేతుఁ ◆ జూచి కడంకన్. ౩౮౩

షట్చక్రవర్తిచరిత్రము, ఆ 1 ప 13.

వైశంపాయనుఁడు

సీ. గాలవ జాబాలి◆పైలముఖ్యులకును, నిరుపమాధ్యయనంబు ◆ నేర్పువానిఁ
బంచేంద్రియంబుల◆ప్పసమును బంధించి, యోగనిద్రావస్థ ◆ నుండువాని
మహితనారాయణ◆మంత్రసముచ్చార, ణానురాగంబుల ◆ నలరువాని
మొదలివేల్పుచతుర్థ◆మూర్తి నొక్కనిఁ దక్క, నొండుదైవము నొల్ల◆కుండువాని
ఆ. బాదరాయణునకుఁ ◆ బరికింపఁ బ్రియశిష్యుఁ, డైనవాని భ్రమల ◆ నణఁచువాని
గాంక్షలేనివాని ◆ ఘనుని వైశంపాయ, నాఖ్యుఁ గని ప్రణామ◆మాచరించి. ౩౮౪

యాజ్ఞవల్క్యచరిత్రము, ఆ 1.

సనత్కుమారుఁడు

సీ. తరుచైనమాలూరు ◆ తరువాటికాంతర, సైకతవేదికా◆స్థలులయందు
గంగానదీతటై◆కాంతరభూముల, చిత్రసింహాసనా◆సీనుఁ డగుచు

సమధిక ప్రజ్ఞ ని♦శాలభాషాపుణ్య, గోష్ఠీవినోదంబు ♦ గొనలుసాగ
శివపురాణాగమ ♦ సింధువీచికలలో, లాలితోత్సవలీల ♦ కేళి సలుపు

గీ. సకలమునివర శ్రేణికా♦సహితుఁ డగుచుఁ, మహిను దీపింప వైధాత♦మౌనివరుఁడు
మృదులభావలసంతోష♦హృదయుఁ డగుచు, వివిధవేదాంతసూక్తులు ♦ విస్తరింప

సీ. మైత్రాయణీయంబు ♦ మండూకశుక్లేశు, సౌరమణీయాది ♦ శాఖలందు
వార్తాంతవేయంబు ♦ వైనేయశౌవకీ, శాపాయనీయాది♦శాఖలందు
కాపాలవారాహ♦గార్గ్యాసురాణీయ, జగరకాత్యాయనీ ♦ శాఖలందు
వైదేయముద్గల♦వారాసురాణీయ, శాటీయభాష్కల ♦ శాఖలందు

గీ. తనుపశాఖారిమా క్షిప్ర♦స్నానపఠన, బగగువేదాంతసూక్తులు♦పన్యసింప
ఖండనాఖండనోద్దండ ♦ గరిమ మెఱసి, వేదభాష్యంబు సెప్పఁజు♦విధిసుతుండు.

పర్వతపురాణము, అ 1.

వైఖానసఋషి

ఉ. భూతలనాథుఁ డిద్ధపరి♦పూర్ణయశోనిధిఁ గాంచె వృద్ధహా
రీతుని సత్తపోధనప♦రీతుని నూర్ధ్వజలౌఘపూతు వి
ఖ్యాతకులప్రసూతుని న♦గాధకృపారసికాంతరంగసం
స్ఫీతునిఁ జిత్తభూవిపద♦భీతుని సజ్జనతావినీతునిన్. 387

ఆ. ఊఁతకోలఁబట్టి♦యొడలితో లెమ్ములు, నంటి నరము లెల్ల ♦ నంగకములఁ
గానఁబడఁగఁ దొంటి ♦ నలిఁ దప్పి ముదిసిమై, వదలి పలితుఁడైన♦వాని విప్రు.

పద్మపురాణము, ఉత్త. అ 1 వ 119, 120.

శాండిల్యమౌని

సీ. స్వకటాక్షువిశ్రమ♦స్థాపన్నరశ్రేణి, యొడఁబోలె వలభూతి ♦ యొడల నొప్ప
హృదయసారసవీథి ♦ యొడఁబోలె నలినాక్షు, సంభృతికంధరా♦స్థలి సెసంగ
మహితదివ్యోదితా♦మ్నాయాళియెడఁబోలె, నలఘుజటాశేఖ ♦ తలఁజెలంగ
నాత్మసంచితాఘ♦రావళియెడఁబోలె, సత్త్రాటకస్ఫూర్తి ♦ చక్షువులూన

గీ. ననుమ నెమ్మది నద్భుతం♦బడర నఖిల, జనములు నుతింప నరుదెంచె♦నప్పుడంబు
నూని సుకలానికస్తోడు♦జానిసుగుణ, మణినికరఖాని శాండిల్య♦మౌని యపుడు.

చంద్రికాపరిణయము, ఆ 1 ప 124.

మనవాళ మహాముని

సీ. కనకాంచలోల్లస♦త్కౌశేయవస్త్రము, లవిరిధానసంవ్యాన♦సరళినొంద
రత్నకుండలకాంతి♦రమ్యకపోలుఁడై, మణికిరీటాంచిత♦మస్తకుఁడయి
తారహారములుర♦స్స్థలిఁ గ్రాలుచుండఁగా, మణిసూత్రసన్నద్ధ♦మధ్యుఁడగుచుఁ
బద్మాక్షమాలికా♦పద్మహస్తుండయి, పద్మాక్షుకలితవ♦త్పద్ముఁడగుచు
గీ. నామహామనవాళమ♦హామునిమణి, కనులఁ గరుణారసంబెల్లఁ♦గరమునొల్క
రామరాయమహారాజ♦రాజమణికి, స్వప్నమున నంతలోన సా♦క్షాత్కరించె. 389

వాసవదత్తాపరిణయము, వ. వీ. యా. ల. శే 19.

మార్కండేయులు

సీ. తనయశంబునకు సా♦♦ధారమై విలసిల్లు, ధవళయజ్ఞోపవీ♦తములతీరు
తనతపోధన్యత్వ♦మునకు సార్థక మయ్యె, రవిబింబరుచిశరీ♦రప్రభాళి
తనమృత్యుగర్వని♦ర్దళనప్రభావంబు, గనిపట్టు చనిన యు♦గంబులందుఁ
దనసాంగవేదశా♦స్త్రజ్ఞత నెఱిఁగించు, వితతవిద్యార్థి వా♦గ్విభవములను
గీ. అంగమున భూతిపూర్ణరు♦ద్రాక్షదామములు శివధ్యానమాత్మలో♦నిలిపి నివురు
గప్పుకొని దనరారెడు♦నిప్పువోలె, నంతు వచ్చె మృకండుని♦నందనుండు. 390

నిర్వచనవిచిత్రరామాయణము, ఆ 1.

నారదుఁడు

శా. త్రైలోక్యాతిథియై విశృంఖలవిచి♦త్రప్రౌఢి నెల్లప్పుడుం
గేళింగ్రుమ్మరు యోగసిద్ధుఁ డఖిల♦క్షేమంకరప్రజ్ఞుఁడున్
మాలన్మూర్తివికాసనిర్జితశర♦న్మేఘుం డమోఘార్థవా
గ్జాలుం డబ్జజసూతియైన ముని వే♦డ్కన్ వచ్చె నచ్చోటికిన్. 391
సీ. మందారతరుపుష్ప♦మంజరీమండిత, మస్తకుఁడై యొప్పు♦మహితవీణ
బచరించి త్రిస్థాన♦[illegible]శ్రుతిభేదములతోడ షడ్జంబు♦మొదలుగాఁగ

సప్తస్వరంబులు ♦ సారణావధినభి,వ్యక్తులై మూర్ఛ♦లతిశయిల్ల
వాయించి మధురగతి♦ వ్యధ్వని మెఱయఁ జి,త్రప్రబంధోజ్జ్వల♦ తానరచనఁ
గీ. బూర్వభువనరక్షణములు♦ భోగములుగ, నద్భుతావతారంబు లిం♦పారఁ బాడి 392
యఖిలలోకశరణ్యు దే♦నాదిదేవు, విష్ణు నలరించె సభ్యులు ♦ వేడ్కఁ బొగడ.

హరివంశము, ఆ 5.

సీ. మహనీయకాంచన ♦ మౌంజీసమేతమై, జిగిఁ జెల్వుమగుమృగా♦జినముతోడఁ
బరిలిప్తపాండుర♦భసితరజోధూళి,తములైన బ్రహ్మసూ♦త్రములు వెలయఁ
గరనఖచంద్రికా♦కలితమై నిర్మల,స్ఫటికాక్షమాలిక♦ ప్రజ్వరిల్లఁ
బుణ్యతీర్థోదక ♦ పూర్ణమై దీప్తిచం,దలిఁ బొల్చు మణికమం♦డలువు వెలుఁగఁ
ఆ. బల్లజడలసొంపు ♦ బాలార్కురుచి పెంపుఁ, గడవ రామచంద్రు ♦ కడకు వచ్చె
రమ్యకాంతిజితశ♦రన్నీరదుండు వీణావిశారదుండు ♦ నారదుండు. 393

భాస్కరరామాయణము, యుద్ధ. ప 607.

సీ. ప్రబలమైనజటాభ♦రంబుపైఁ జుట్టిన, కాషాయవస్త్రప్ర♦కాశదసర
వక్షస్స్థలమున క్రే♦వఁదనర్చువనజాక్ష, మాలికాదీప్తిసొ♦మగ్గనిగుడఁ
గటిమండలమునసం♦గతమైన కృష్ణాజి,నోత్తరీయకము చె♦న్నలరుచుండ
నంసస్థలమున నా♦రాయణసంకీర్తనము మ్రోయుమహతిగా♦నము దలిర్ప
గీ. దండమును సకలతీర్థక♦మండలువును, లాలితస్ఫూర్తిఁ దగుజప♦మాలికయును
హస్తమున మీఱఁగాఁగల♦హప్రియుండు, వచ్చె నారదమునిసమ♦వర్తికడకు. 394

రుక్మాంగదచరిత్రము. ఆ 1 ప 156.

సీ. అంతరాంతరముల ♦ నాకాశచరకోటి, మోడ్పుఁజేతులు మస్త♦ముల ఘటింపఁ
దనుకాంతి చంద్రికా♦ధవళతయ్యును జేర్చి, నాదిత్యదీప్తుల ♦ నతికరింపఁ
జదలేఱు వీచిహ♦స్తముల నిర్మలవారి, నంఘ్రులకర్ఘ్యపా♦ద్యంబు లొసఁగ
నావహసంవహా♦ద్యనిల ఘట్టనముల, శతతంత్రిమూర్ఛనా♦స్వరము లీన
గీ. గహన సంసార ఘోర సా♦గరము దాఁటి, పరమయోగీశ్వరుఁడు మోక్ష♦పదము వోలె
బహుళతరమైన యాకాశ♦పథము దాఁటి, నాకభువనంబు సొత్తెంచె ♦ నారదుండు

శృంగారనైషధము, ఆ 3 పద్య 6.

సీ. శారదచంద్రికా ♦ సారంగరుచితోడ, జడముడి కెంపుచేఁ ♦ జెఱచి నవ్వ
శరదంబుదావృత ♦ సౌదామనీలతా, శోభఁ గాంచనకటి ♦ సూత్ర మలర

లలితపూర్ణేందుమం♦డలకలంకముగతి, మృదుమృగాజినరుచి ♦ మించుఁ జూపఁ
గల్పశాఖాగ్రసం♦గతపుష్పగుచ్ఛంబు, లీలఁ గేలను నక్ష♦మాల యమర
గీ. భూరిపుణ్యనదీతోయ ♦ పూరణమునఁ, దగు కమండలు వొక్కహ♦స్తమునఁ దనర
వెల్లజన్నిదము బలితశో♦భిల్ల వచ్చె, నారదుండు వివేకవి♦శారదుండు. 338
భాగవతము, స్కం. 10 ప 654.

సీ. స్వర్గాపవర్గముల్ ♦ సవదరించిన విద్యదముగాఁగ మహతియం♦సమునఁ దనర
నమితతపోనిధా♦నముఁ గామ భుజగన్యాయసఁకు నా యోగప♦ట్టిక యొసంగఁ
దనుకాంతి వెడఁదహ♦స్తమున వ్రాలిన నిశా,సేతనా స్ఫటికకుం♦డిక చెలంగఁ
గంజవిభ్రాంతిఁ జెం♦గట డాయు తేంట్లు న్యావలకేల నలినాక్ష♦వలయ మమర
గీ. నారదుఁడు గానఁ బెనఁగొన్న ♦ నవ్యచంచ,లాలతలకైవడి జటాక♦లాప మెసఁగ
నపుడు దివినుండి యుట్టిప♦డ్డట్లు వచ్చె, దివిజసంయమి హరిసభా ♦ భవనమునకు.
చంద్రభానుచరిత్రము, ఆ 1 ప 114.

సీ. వాతపోతకసమా♦ధూతపింగళజటా, ఝాటుసౌదామనీ♦సముదయంబు
రమణీయతరరమా♦రమణీమణీరమ్య,నామభవ్యాక్షరప♦యఃకణములు
గతిఘనద్వల్లకీ♦క్వాణసంఘటితాభి,రామ కోమలకృష్ణ♦నామగర్జ
ఖండనాఖండిత ♦ తాండవోచితచామ,రాంకమిళద్బలా♦కావళియును
గీ. మెండుకొని మింట దుగ్ధాబ్ధి♦దండనుండి, నీరదమువోలెఁ జనుదెంచె ♦ నారదుండు
బహుళతనుకాంతినిర్జిత♦పారదుండు, సకలవేదాంతవిద్యావి♦శారదుండు 340
చమత్కారమంజరి, ఆ 3 ప 4.

సీ. హంసపీఠికయందు ♦ నమరొందువల్లకీ, తంత్రులువల్లికా♦తతులుగాఁగ
సుందరముఖపద్మ♦మందస్మితచ్ఛవి, సొంపారు పువ్వుల ♦ గుంపుగాఁగ
రాజిల్లుతులసీప♦యోజాక్షమాలికల్, ఫలశలాటులతోడి ♦ గెలలుగాఁగ
హరినామసంకీర్త♦నాలాపనినదంబు, శుకశారికాపిక♦స్ఫూర్తిగాఁగ
గీ. భసితలిప్తాంగరుచిసిత♦ప్రసవలు నిగుడ, గర్వరీభాగవిహరణ♦గతివిలాస
జంగమాకారకల్పభూ♦జంబుభాతి, నాకముననుండి విచ్చేసె ♦ నారదుండు. 341
అనిరుద్ధచరిత్రము, ఆ 4 ప 7.

సీ. సొగసుగాఁ దనయ ప♦న్నగశాయిగీతంబు, నగశాయిగీతంబు ♦ నగడుపఱుపఁ
నగణితసంగీతతంత్రీ♦కలనవోల్లాసంబు, కలరవోల్లాసంబు ♦ గాఁదలింప

బడుగునెమ్మేనఁగ్రమ్ము ♦ పసుమంపురుచికదంబ, పసుమంపు... దఁ ♦ బసుపుఁ బూసెఁగఁ
బదపదంబున నొప్పు ♦ మృదుపరాగమ్ములు, మృదుపరాగమ్ములు ♦ మెలఁగి వెలుఁగ
గీ. ఫాలమున నూర్ధ్వపుండ్రంబు ♦ పరిఢవిల్లఁ, జిత్తమున మురారిచింతనా ♦ యత్తముగను
నిల్వ గాంధర్వసర్వస్వ ♦ నిధి కళావిశారదుం డచ్చటికి వచ్చె ♦ నారదుండు. 342
అచలాత్మజాపరిణయము, ఆ 1.

సీ. నును వెండిరేకునఁ ♦ దనరారు తగటునా, నొసలఁ ద్రిపుండ్రంబు ♦ మిసిమి లీనఁ
జంద్రబింబస్థలాంక ♦ ఘనముకై వడి నురస్స్థలిఁ బద్మబీజంబు ♦ సరులు వెలుఁగ
వజ్రసౌధముమీఁది ♦ స్వర్ణకుంభ మనంగ, దలఁ గెంపుజడచుట్టు ♦ చెలువు నింప
హరకంఠగతహాలా ♦ హాలకాంతిరీతి నంసంబులఁ గృష్ణాజి ♦ నంబు మెఱయ
గీ. సరససరిగమపదనిస ♦ స్వరనికరము, కరముఁ గరమున వీణ ప ♦ ల్కంగ వచ్చె
సుగ్రసేనజన్యాలోక ♦ నోత్సుకైతి, కొమరుగాఁ జె నారదుఁడన ♦ సమదమౌని. 343
రాఘవపాండవయాదవీయము, ఆ 2.

చ. అతులనవాంబుదచ్ఛవిమ ♦ గాఁ జినబద్ధవలగ్నుఁడై సము
ద్యతకపిశోరువక్షాంజియుతుఁ ♦ డై శశితోఁ దులదూఁగు మేనితో
వితతసువర్ణసూత్రపరి ♦ వీతవినీలవిశాలచేలుఁడై
చతురత నొప్పు సీరిక్రియ ♦ సంయమి గన్గొన నయ్యె నయ్యెడన్. 344
శిశుపాలవధ, ఆ 1 ప 66.

సీ. కెంపు పెంపు వహించి ♦ సొంపారు జడలు బంధురగైరికాదిధా ♦ తువులు గాఁగ
మహితాంగుళీధూత ♦ మహతీరుతులు మాను, తధ్మాతకీచక ♦ ధ్వనులు గాఁగ
మందహాసాంకుర ♦ మంజులాచ్ఛచ్ఛాయ, లభ్రగంగాప్రవా ♦ హములు గాఁగఁ
గటిభాగవేష్టిత ♦ ఘనమృగాజినరుచుల్, బహువర్ణవిపినసం ♦ పదలు గాఁగ
గీ. నవనిఁ జరియింపవచ్చె శీ ♦ తాద్రి యనఁగ, నిజకళాజితశారద ♦ నీరదుండు
సరసవాచావశీకృత ♦ శారదుండు, నారదుఁడు చనుదెంచె వి ♦ శారదుండు. 345
నృసింహవిలాసము, ఆ ౩.

సరస్వతి

*ఉ. శారదనీరదేందుఘన ♦ సారపటీరమరాళమల్లికా
హారతుషారఫేనరజ ♦ తాచలకాశఫణీశకుందమం
దారసుధాపయోధిసిత ♦ తామరసామరవాహినీశుభా
కారత నొప్పు నిన్ను మదిఁ ♦ గానఁగ నెన్నఁడు గల్గు భారతీ. 346

*ఉ. అంబ నవాంబుజోజ్జ్వలక◆రాంబుజశారదచంద్రచంద్రికా
డంబరచారుమూర్తి ప్రక◆టస్ఫుటభూషణరత్నదీపికా
చుంబితదిగ్విభాగశ్రుతి◆సూక్తివివిక్తనిజప్రభావభా
వాంబరవీథివిశ్రుతవి◆హారిణి నన్ గృపఁజూడుభారతీ. 347

భాగవతము, స్కం. 1 ప 8, 9.

ఆ. మౌక్తికాక్షసూత్ర◆మాణిక్యవల్లకీకలితపాణిఁ బద్మ◆గర్భురాణి
వాక్యరాజకీర◆వరనీలవేణి కా, కలితయైన వాణి ◆ గారవించి. 348

శ్రీరంగమాహాత్మ్యము, శై. ఆ 5 ప 1250

సీ. వివిధబుధ్యాజ్ఞాపాది ◆ వేదసూపంబుచే, నలఘుమునుదుము నే◆యుపపుఁబోఁడి
యనవద్యశిల్ప్యవే◆దాంతాదిమూర్తిచేఁ, గనుపట్టు నేవళీ◆శృంగశార్ఙి
లాలితనాటకా◆లంకారశబ్దశా,స్త్రా)కృతిఁ గాంచు నే◆యబ్జభవ
సంగీతభరతశా◆స్త్రనిశ్రేణిచే, భాసిల్లుచుండు నే◆పల్లవోష్ఠి
గీ. యట్టిభారతి మృదులవ◆చోవిలోక,నయసుధామయవర్ష దా◆నంబుచేత
మామకోదారకావ్యని◆ర్మాణవేళ, సరసచాతుర్యమహిమ యొ◆సంగుఁగాత. 349

సీమంతినీకళ్యాణము, ఆ 1 ప 8.

చ. బలుతెలిపుల్గువాహనము ◆ బంగరుపీఁటయు మిన్కుటందెలున్
జిలుకతుటారిబోఁటియును ◆ జిందపువన్నియమేనుబొత్తసుం
జెలువపునల్లనమ్మివిరి ◆ సింగపుగద్దియుఁగల్గి యొప్పున
ప్పలుకులచాన జానలను ◆ పల్కులొసంగెడుఁగాత నిచ్చలున్. 350

లక్ష్మి

మ. హరికిం బట్టపుదేవి పున్నెముల ప్రో◆వర్థంపుఁబెన్నిక్క చం
దురుతోఁబుట్టువు భారతీగిరిసుతల్ ◆ తోనాడుపూఁబోఁడి తా
మరలం దుండెడుముద్దరాలు జగముల్ ◆ మన్నించునిల్లాలు భా
సురతన్ లేములు వాపుతల్లి సిరి యి◆చ్చున్ నిత్యకళ్యాణముల్. 351

భాగవతము, స్కం. 1 ప 11.

---

* ఈరెండుపద్యములు వ్రాతప్రతులందుఁ గానబడవు. ప్రక్షిప్తములు గాఁ దోఁచెడిని. 2 వ పద్యము భారతమునందలి యారణ్యపర్వములోని చతుర్థాశ్వాసంబున పతిగౌతమసంవాదఘట్టము తుదినున్నది.

సీ. తాపరకనువాయి ♦ సామిపట్టుపురాణి, క్రొన్ననవిలుకాని ♦ గన్నతల్లి
ముజ్జగమ్ములవారి ♦ మొదలియేలికసాని, నాడెంపుఁజక్కఁద ♦ నాలకుప్ప
మొక్కికొల్చెడువారి ♦ ముంగొంగురత్నంబు, నెత్తమ్మిమేడల ♦ నిలుచుమగువ
తొలుతలేములుబాపఁ ♦ బ్రోలెడు జవరాలు, కలుములొసంగెడు ♦ నలరుబోఁడి
గీ. గట్టుకోరపట్టితో సాటు ♦ కలువకంటి, పలుకుటంటిపసుల్ గొని ♦ వెలయుకరితె
యిట్టిసిరిముద్దియను ముద్దు ♦ పట్టెగాఁగఁ, గనుటకంటెను భాగ్యంబు ♦ గలదె చూడ.

సీ. సిరి దరిద్రునిఁబట్టి ♦ శ్రీమంతుఁగాఁజేయు, సిరి రోగి నారోగ్య ♦ సిద్ధుఁజేయు
సిరి లోభి నతిదాన ♦ శీలునిగాఁజేయు, సిరి దుష్టచిత్తు వి ♦ శిష్టుఁ జేయు
సిరి కురూపుని మనో ♦ హరమూర్తిగాఁ జేయు, సిరి దుర్బలుని బల ♦ స్థితునిఁజేయు
గీ. సిరి మూర్ఖు నతి శేము ♦ షీసమన్వితుఁ జేయు, సిరి పాతకుని పుణ్య ♦ పరునిఁజేయు
గ. సిరి నిరాయుష్యుఁ జిరకాల ♦ జీవిఁ జేయు, సిరి మహాక్రోధిఁ గారుణ్య ♦ సిద్ధుఁజేయు
సిరి గలుగువారి కిష్టార్థ ♦ సిద్ధిగాన, సిరి పొలంతుక నాపాలఁ ♦ జెలఁగవలయు. 853

క. సిరి యౌవనియింటను నుండును, హరియును దాఁ బాయకుండు ♦ నాతనియింటన్
సిరియును హరియును గలిగిన, పురుషుం డిహపరసుఖములఁ ♦ బొందుట యరుదే.

లక్ష్మీనారాయణపరిణయము, ఆ 2.

ఉ. అలమేల్మంగతల్లి వర ♦ జాశ్రితపోషణకల్పవల్లి ని
ర్మలగుణరత్నరత్నముల ♦ రాసులుగల్లి నిజార్చనానుతా
పాలితసూరిమతల్లి కడు ♦ నక్కటికంబుల పాలవెల్లి వే
డ్కలఁదగుతల్లి తల్లి మద ♦ గారమునందు వసించుఁ గావుతన్. 855

రాఘవపాండవయాదవీయము, ఆ 1 పే 1.

సీ. మకరందచరదళీ ♦ నికరఝంకారమై, యాలరారు నాకమ ♦ లాకరమున
నాజవంజవసాగ ♦ రాంతర్నిమగ్నచిం, తాన్వితజనముల ♦ నరసికరుణ
నుద్ధరింపఁదలంచి ♦ శుద్ధజాంబూనద, పద్మగాజమ్మున ♦ ఫాల్గునమున
నుత్తరర్క్షమ్మున ♦ నొప్పైనపౌర్ణమి, శుక్రవారమ్మున ♦ శక్రముఖులు
గీ. వినుతి సేయంగ లోకైక ♦ వినుతమైన, సుందరాంగి మహాలక్ష్మి ♦ శుభము లొసఁగ
ప్రకటితవరకల్పవల్లి లో ♦ కములతల్లి, యవతరించెను వాల్గుబా ♦ హువులతోడ. 856

భార్గవపురాణము, ఆ 4 పే 105.

పార్వతి

ఉ. అమ్మలఁగన్న యమ్మ ముగు♦రమ్మలమూలపుటమ్మ చాలఁ బె
ద్దమ్మ సురారులమ్మకడు♦పాఱడిపుచ్చినయమ్మ దన్ను లో
నమ్మినవేల్పుటమ్మలమ♦నమ్ముల నుండెడియమ్మ దుర్గ మా
యమ్మ కృపాబ్ధి యిచ్చుత మ♦హత్త్వకవిత్వపటుత్వసంపదన్. 857

భాగవతము, స్కం. 1 ప 10.

సీ. మగనికి సగ మిచ్చి ♦ సగముఁ దాఁ గొనియొనాఁ, దుఱుమున జాబిల్లి♦తునక వెలఁగ
సంచితభాగ్యారు♦ణాంశపుంజంబునాఁ, గరుణారసంబు క♦న్గవలఁ దొలఁగ
సాంగమై గన్పట్టు ♦ శాంతరసంబునాఁ, బూసిన గందంపుఁ ♦ బూఁతఁ దనర
బునికిఁ గోర్కు లొసంగ ♦ నిది వేళ యనురీతి, రతనంపుటందియల్ ♦ రవళిఁ జూపఁ
గీ. దనదు సౌందర్య మిల దృష్టి♦దాఁకకుండ, దండిమై నెత్తు సొన్నంపుఁ♦గుండ లనఁగ
ముత్తెసరిమిన్న చన్గవ♦మురువుఁ జూప, నమ్మహాదేవి జటికిఁ బ్ర♦త్యక్షమయ్యె 858

చంద్రాంగదచరిత్రము, ఆ 8 ప 139.

సీ. రాకేందుబింబవి♦భ్రాజితాస్యముతోడ, ధవళాంబుజాతనే♦త్రములతోడఁ
గటిభాగశోభిత♦కనకాంబరముతోడ, డమరుత్రిశూలఖ♦డ్గములతోడఁ
గళవిలాజన్మణి♦గ్రైవేయములతోడఁ, జంద్రావతంసమ♦స్తకముతోడ
సౌదామినీపుంజ♦ సన్నిభప్రభతోడ, మహితలావణ్యవి♦గ్రహముతోడ
గీ. హీరమంజీరకటకకే♦యూరముఖ్య, భూరిభూషణరాజివి♦స్ఫూర్తి లోలయ
నిర్భరకృపాప్తితోడ వి♦దర్భపతికి, నంబికాదేవి యపుడు ప్ర♦త్యక్ష మయ్యె. 859

బ్రహ్మోత్తరఖండము, ఆ 8 ప 89.

జ్యేష్ఠాదేవి

ఉ. తనమి సురాసురుల్ కదలఁ♦ద్రచ్చఁగఁ ద్రచ్చఁగ రక్తమాలికాం
బరములు దాల్చి నల్లనగు♦మై యొసఁగన్ జనియించి జ్యేష్ఠ నా
గరిత నిలింపవల్లభులఁ ♦ గన్గొని నవ్వుచుఁ దావసించున
య్యురవులు చేయుకృత్యములు ♦ నేర్పడఁ జెప్పఁ దటంచుఁ బల్కెనన్. 860

మహాలక్ష్మీపరిణయము, ఆ 2 ప [illegible]

సీ. అటుల నిబ్బరముగ ♦ నడుగు నయ్యేలనాగ, గనుఁగొని విబుధు లి♦ట్లనిరి తెలియఁ
బరుషానృతంబులు ♦ పలుకుచుండెడువాండ్రు, నిచ్చెద మన్నర్థ ♦ మీనివాండ్రు
కాదంబరీపాన ♦ గరిమగల్గినవాండ్రు, వాదులాడి మెలంగు ♦ బాధగాండ్రు
చరణముల్ గడుగక ♦ జపము జేసెడువాండ్రు, సంజలందునునిద్ర♦సలుపువాండ్రు
గీ. కామలోభాదిగుణములు ♦ గలుగువాండ్రు, చెలఁగిదోసంబులే ప్రొద్దు♦ సేయువాండ్రు
చెడి కులాచారధర్మము♦ విడుచువాండ్రు, నీవు నమ్మినబంటులో ♦ నీరజాక్షి. 361
మహాలక్ష్మీపరిణయము, ఆ 2 పే 49.

మోహిని

సీ. పాలిండ్లపై నున్న ♦ పయ్యెద జాఱించు, జాఱించి మెల్లన ♦ చక్క నొత్తుఁ
దళ్కు దళ్కను గండ♦ఫలకంబులో లయించు, నొలయించి కెంగేల ♦ నుజ్జగించుఁ
గడు మెఱుంగులువాఱు♦కడకన్ను ల్లార్చు, నల్లార్చి ఱెప్పల ♦ నందగొలుపు
నవనవదరహాస ♦ చంద్రికఁ జిలికించుఁ, జిలికించి కెమ్మోవిఁ ♦ జిక్కుపఱచు
గీ. దళితధమ్మిల్లకుసుమగం♦ధమ్ము నెఱపుఁ, గంకణాదిఝణంకృతుల్ ♦ గడలుకొలుపు
నొడలికాంతులు పట్టులే♦కొలుకఁ బాఱు, సన్నవలిదంపుఁబయ్యెద ♦ సొకళింప.
భాగవతము, స్కం. 8 ప 301.

సీ. నిగిడెడు మెయిచాయ ♦ గగనభాగము డాయఁ, జొగరు తేఁటులు కొప్పు♦ పూల మ్రోయఁ
గులుకుగుబ్బలజాడ♦ కులుకుకొనసియాడ, బంగారు పైఁటచె♦ఱంగు జాఱ
నొయ్యారి యాటగా ♦ యుయ్యాలలో నూఁగఁ, దమి లేచి బాలేందు♦ధరుఁడు చూచి
పోయినప్రాణ మ♦ప్పుడు తోనచను దెంచి, యొడలున గాంచిన♦ట్లుత్సహించి
గీ. కఁటిని సాకార మజ్జ యీ♦కలువకంటి, పలుకు ముందర నేఁ గంటిఁ♦ బచ్చవింటి
బోయ కడగండ్లు విడ నుంటి ♦ పూవుపాదల, నొంటిగా నేలుకొననిలఁ♦ గంటిమంటి.
విష్ణుమాయావిలాసము, ఆ 3 ప 60.

సీ. ధారుణీస్థలిఁ దో మ♦నూరుమూలముఁ గాంచ, నింత సిగ్గేల మో♦మెత్తు మనుచుఁ
బయ్యెదఁ దొలఁగ గు♦బ్బలు చూడఁ బల్లంటుఁ, గెమ్మోవి నొక్క జం♦కించుకొనుచు
భుజమూల మీక్షింపఁ ♦ బొదలుసిగ్గున నీవు, వడ్డించ నని కేలు♦వంచికొనుచుఁ
గను ఱెప్ప లెత్తి గ♦న్గొని మెచ్చి తలయూఁచి, యమృతపానము పాలు♦ నాయటంచుఁ
గీ. దివ్యసురసంప్రహర్షులఁ ♦ దేనె లాలిక్కి, యమృతరసము కదంబింప♦ నమరపతికి
మొదపట్టు నడ్డించి వడ్డించుఁ ♦ ద్రిదశతతికి, మోహినీకాంత జగదేక♦ మోహనముగ.

చ. మఱఁది యటంచు బావ యని♦మామ యటంచును నల్లుఁ డంచునం
దఱకును నన్ని వావు లిడి♦తెచ్చినలన్ మటుమాయసుద్దులన్
ముఱిపెములన్ విలాసముల♦మోహము లెంచి నిశాటచిత్తముల్
గఱఁచె లతాంగి యంగనలు♦గారె మనోధనపశ్యతోహరల్. ౩౯౫
గీ. సుదతి వడ్డించునపుడు ప♦య్యెదయొకింత,తొలఁగగుబ్బలునూచుచు♦బ్రాలియుఁబల్క
రింప లేఁడయ్యెఁ దాఁ బల్క♦రింపఁదెలిసి, యట్టిపయ్యెదఁగప్పవో♦యనుభయమున
దశావతారచరిత్ర, ఆ 2.

సీ. వలుదగుబ్బలు నూపి ♦ వలపించుఁ గొందఱేఁ, జేసన్నఁ గొందఱే♦నాసఁ గొల్పుఁ
జెక్కుల తళుకులఁ ♦ జొక్కించుఁ గొందఱే, కనుగిల్పి కొందఱేఁ♦గాకు సేయు
వాతెఱజిగి చూపి ♦ వాకట్టుఁ గొందఱే, మాటలఁ గొందఱే ♦ మరులు గొల్పు
జింకచూపులచేతఁ ♦ జిక్కించుఁ గొందఱేఁ, జేష్టలఁ గొందఱేఁ ♦ జిక్కు వఱచుఁ
గీ. గలికినగవునఁ గొందఱే ♦ వలలఁ బెట్టు, కచకాంతులఁ గొందఱేఁ ♦ గరఁగఁజేయు
సురల కమృతంబు వడ్డించు♦వోఁ గడంగి, యసురపంక్తుల వంచించు♦నవసరమున.
సీ. తాతరో నీవింత ♦ తత్తరపడకుమీ, పడిమారెదను వేగ♦కడఁకతోడ
మనుమడరో నిన్నుఁ ♦ దినుమని యిదె ప్రిసా,పాటు వెట్టెద నుల్కి♦పాటుకలదు
బావరో వేగిర♦పడకుమీ లెస్సఁగా, వడ్డింతు నిదిగొ నీ♦తెడ్డుకొలఁది
మఱఁదిరో తాళుమీ ♦ మాననీయంబుగా, గట్టిగా చేకొద్దిఁ♦బెట్టుదాన
గీ. ననుచు వావులు కల్పించి♦యా మురారి, జాణతనములతో భవి♦ష్యత్కృతములు
పలుకుచును రక్కసులనోడఁ♦బఱిచి యమృత,రసము వడ్డించె దేవతా♦విసరములకు
లక్ష్మీనారాయణపరిణయము, ఆ 4.

అప్సరసలు

సీ. విధివత్సమాపిత♦వివిధయజ్ఞఫలంబు, లుంకువయైన యే♦ణాంకముఖులు
పటుసంగరాంగణ♦ప్రాణదానంబులు, కోవెలయైన మే♦లుంగుఁబోండ్లు
నిరుపమతమతపః ♦ పరమపుణ్యంబులు, కట్నమైన శృం♦గారవతులు
కల్పోక్తతీవ్రవై♦కవ్రతాచరణముల్, మూల్యంబులైన యం♦బుజవదనలు
గీ. పట్టుఁగొమ్మలు రమణీయభావములకు, జన్మభూములు తారుణ్య♦సంపదలకుఁ
బ్రాప్యదేశంబు లతులాభి♦మాన్యములకు, వచ్చి రచ్చర లనిమిష♦స్వామికడకు.
కవికర్ణరసాయనము, ఆ 6 ప 45.

సీ. పలుకువాల్మగలయాఁ♦కలిఁ దీర్చు చలువ రే, మగువలఁ గనిపించు♦మంత్రసాని
తెలినిండుపండువె♦న్నెలసోన రేచాన, లుదయించుటకు ముందు ♦ యమ్మనీరు
పుత్తడిపాలదిండి♦నెత్తురేనవలాలఁ, గన్న బాలెంతకుఁ ♦ గాపుబొట్టు
చుట్టలుదొరపట్టి ♦ పట్టంపురాణి రే, మాని నీమణులకు ♦ మాఱుదల్లి
గీ. పేరుగలయట్టి జన్నంపుఁ♦బైరుబాఁప, వెట్టిజవరాండ్ర కిరుగోరు ♦ వెట్టుఁగాఁపు
లట్టి యచ్చరజాతిలో ♦ మొట్టమొదలి, పేరుఁగలదాన మేనక ♦ పేరుదాన. 370

చంద్రాంగదచరిత్రము, ఆ 3 ప 101.

సీ. రంభ ఘృతాచి యూ♦ర్వశి మణిప్రభ చిత్ర, రేఖ మేనక శశి♦రేఖ హారిణి
హేమ స్వయంప్రభ♦హితమోహ మోహిని, పుంజికస్థల రత్న♦పుంజ సరస
ధాన్యమాలిని తిలో♦త్తమ వరూథిని మంజు, ఘోష సౌగంధిని ♦ కుంద తార
మణిమాలిక సుమంజు♦మంజరి మణిభద్ర, మణిక విద్యున్మాలి ♦ మదమయూర
గీ. దివ్యమూర్తి సువర్ణదే♦దీప్యమాన, రుచిర మకరంద సుమదామ ♦ విచికిలాంగి
యనఁ దనరు నప్సరస్త్రీల♦కన్న మిన్న, చెన్నలరు వారసఖులపొ♦చ్చెన్నఁ గలదు

హంసవింశతి, ఆ ౬ ప 118.

రతీదేవి

సీ. తరితీపుఁజూపు చి♦త్తరిసోగనునుజాఁప్ర, లలులకు బయలువిం♦దులు ఘటింప
మృదుభుజాయుగళంపు ♦ మిసమిసల్ రాయంచ, తెగలకు రిత్తపం♦డుగ రచింపఁ
సలికలియనిశుద్ధ♦పలుకులు చిలుకల, కారకారకయు నో♦రూరఁ జేయ
జిగిమొల్క చికిలితే♦వగవు తేటుచకోర, ములఁ బట్టి పట్టి బం♦ధులకుఁ జొనుప
గీ. నతునగదుగుకెంజిగురుటాకు ♦ కడుపుకనాటి, బంటుగములకు రవళిసం♦బళములాసఁగ
నిండు మురువున నొకతె కై♦వంద బూని, పతికడకు వచ్చి నిలిచె నా♦రతివధూటి.

చంద్రాంగదచరిత్రము, ఆ 3 ప 53.

రంభ

సీ. మోవిపైఁ గనిపించు♦ములువాఁడిపలునొక్కు, లొగిఁజిన్ని కెంపుల♦సొగసుఁజూపఁ
జెక్కులపైజాజి♦చెదరు కుంతలములు, మకరికాపత్రసం♦పదవహింప
జిగిగుబ్బచన్నులఁ ♦ జిటులుగంధపుసరుల్, జిలుఁగుఁబయ్యెదలోనఁ ♦ జెంగలింప
నలువొందు నునుమేని ♦ నవనఖాంకురములు, బాలేందురేఖల ♦ పస హసింపఁ
గీ. జాఱుఁగొప్పున ముడిచిన ♦ జాజివిరుల, తావి తనతోడి యచ్చర♦తలిరుఁబోఁడ్ల
కైశ్యకల్పప్రసూనసౌ♦గంధ్యమడఁప, రంభ చనుదెంచె దేవతా♦రాజసభకు. 372

నిరంకుశోపాఖ్యానము, ఆ 4 ప 39.

సీ. నునుముత్తియపుఁదీవ ♦ పనికట్టుకనపట్టు, పట్టుదస్త్రట్టు సం♦భ్రమమునుఁ జూపు
నిండుచందురుకావి ♦ నెరికెచే రంగారు, కడవన్నెబంగారు ♦ కాసె మొసఁగ
వలిచుట్టి పూదండ ♦ వెలిదుట్టు గననొప్పు, కప్పుచిప్పిలుసాము♦కొప్పు దనర
ఝుళఝుళంఝుళనాద♦హాళిహాళితంబైన, బిరుదువజ్రపుఁజల్లి♦పెండె మెఱయ
గీ. మాటికిని మ్రోలజయడిండి♦మంబు మెఱయ, రయము భయమును నయమును బ్రియము నెఱుగ
నమరవల్లభుకొలువున♦కరుగుదెంచె, రంభ సన్నుతనాట్యసం♦రంభ యగుచు. 374

వాల్మీకిచరిత్రము, ఆ 3.

సీ. మగరాలబిళ్లల ♦ నిగనిగఁదగినట్టి, వాలుకీల్జడ మొల♦నూలుఁ జోనిపి
రైకపావడనిగ్గు♦పోకుండఁ గలచుట్టు, కండెకోరావింత♦గాను బాల్చి
నిదిరించుపురులేప♦రొంద సేయుగతిఁ గాళ్ల, గలగలమనఁగ గ♦జ్జెలను గట్టి
శేరాజుపోల్కెఁ గ♦త్రించుసంచపుఁ జెలువు, బొట్టును నొసలికిఁ ♦ బొందుపఱచి
గీ. యోరచూపులఁ జిఱునవ్వు♦లొలుకుఁబొట్లు, తప్పుమ్రొక్కులు మైమఱఁ♦గప్పువగలు
తెచ్చుకోల్గొంకులును మీర♦త్రిప్పడమ్మ, లలరఁ గేళిక కరుదెంచె♦నల్లరంభ 375

పార్వతీపరిణయము, ఆ 5.

ఊర్వశి

సీ. పదునాల్గులోకుల♦త్రిదశాంగనలయందుఁ, బేరువెంపును గల♦నీరజాక్షి
నీరజనాభుని ♦ యూరుకాండంబున, నుద్భవంబందిన ♦ యుజ్జ్వలాంగి
యంభోనిధానంబు ♦ నాపోశనముఁ గొన్న, కలశసంభవుఁ గన్న♦కంబుకంఠి
వసుధయందుఁ బురూరు♦వశ్చక్రవర్తికిఁ, బ్రాణవల్లభయైన ♦ పద్మనయన
గీ. కట్టితోడిపూసి కైసేసి ♦ కౌతుకమునఁ, గొస దిగఁగ నీలిపుత్తుంబు♦ముసుఁగు వెట్టి
గాజు లెగద్రోసి చప్పుడు ♦ గాకయుండ, వచ్చె నూర్వశి యర్జునా♦వాసమునకు.

హరవిలాసము, ఆ 7 ప 119.

సీ. రంభకునాట్యసం♦రంభంబు దిటవని, కాని గర్వంబు శ♦క్యంబు గాదు
మంజుఘోషకులాస్య♦మహిమపాతము గాని, తాళమానమునకుఁ ♦ దాళ దెపుడు
చిత్రరేఖయది వి♦చిత్రనృత్యము గాని, ప్రౌఢినుద్దండించు ♦ భరతరీతి
మేనకనటనము ♦ మెఱుపుజూపెడుఁగాని, యభినయంబునను గో♦రంత జరుగు
గీ. నర్తనము మించు గర్వము♦తమకు లేదు, తాళమున కొచ్చు భరతంబు♦దారివిడువ
దభినయంబు ఘనంబెంచఁ♦ద్రిభువనముల, నూర్వశీకాంతకును సాటి♦యువిద గలదె.

షట్చక్రవర్తిచరిత్ర, ఆ 6 పద్య 180.

సీ. చరణమంజీరపుం♦జరవప్రమాణంబు, భద్రేభగతివిలం♦బనము దెలుప
కరరానినడుమూఁ♦ గనిపించుజవజవల్, కుచకుంభభారంబు♦ గుట్టు దెలుప
సవికారవచనవీ♦క్షాదివిలాసంబు, లుత్తమజాతిగా♦ వృత్తిఁ దెలుప
వనజగంధభ్రాంతిఁ♦ దనువు వెన్కొనుతేంట్లు, లాగిఁ బద్మినిజాతి♦యగుట దెలుపఁ
గీ. కుసుమనికరంబు మీఁదను♦ బువ్వుశరుఁడు, తెగి ప్రయోగంబు సేయుమూ♦ర్తిధరించి
వచ్చు మోహనమంత్రదే♦వత యనంగఁ, జనియె సూర్యశశి సురరాజ♦సన్నిధికిని. 378

కవిరాజమనోరంజనము, ఆ 4.

మేనక

సీ. కమనీయసురసభా♦గారమధ్యమునకు, దీపించుమాణిక్య♦దీప మనఁగ
రంభాదిదేవతా♦రంభోరువుల కెల్లఁ, జారుచూడావతం♦సం బనంగ
జగములు గెలువంగ♦ సానఁబట్టించిన, రతిరాజునవఖడ్గ♦లతిక యనఁగ
యతులమానసములు♦ధృతుల నాకర్షించు, వరవశ్యమంత్రదే♦వత యనంగఁ
గీ. బంతులాడిన హరినైనఁ♦ బద్మభవునినైన హరునైన మోహాగ♦సాబ్ధిఁ ద్రోచి
యీఁదులాడింప నోపెడు♦ నిగురుఁబోఁడి, మేనకాసతిఁ జూచిస♦న్మౌనమొసఁగి

శకుంతలాపరిణయము, ఆ 2.

తిలోత్తమ

క. అలకలతావితి సలికుల, కలకలములియంగవీణ♦ గదలించుచుఁ దాఁ
గెలికికనుఁగొనలకొలఁకుల, నలుకులు దలకొనఁగ లలిఁ ది♦లోత్తమ యొప్పెన్. 380

పద్మపురాణము, ఉత్తర. ఆ 2 ప 16.

అహల్య

గీ. పుష్పలత వెండిసాకులు♦ పొదివినట్లు, బెగసి కర్కశవల్కలాం♦బరముఁ గట్టి
క్రొత్తగా నల్ల ట్టినఁ♦ గోమసుమిగులు, సంభవబాణతుల్య న♦హల్యఁ గనియె.

పద్మపురాణము, ఉ. ఆ 8 ప 11.

సీ. జలమధ్యసంక్షిప్త♦సవితృదీధితిమాడ్కి, నతిదురాధర్షయై♦ యమరుదాని
ధూమనిహీమావృత♦ పూర్ణచంద్రికవోలె, నశ్రుధారామగ్న♦రైనదానిఁ
[illegible]మావృత♦ పావకశిఖభంగి, నడుపాంశు కలితయై♦ యున్నదాని
[illegible]♦ చారుతటిల్లత, కైవడి జడచేతఁ♦ గ్రాలుదాని

గీ. బ్రహ్మనిర్మితకుసుమమూర్తిఁ ♦ బరఁగుదాని, విపులశాపభరంబున ♦ బ్రేఁకుదాని
నఖిలలోకభూతాదృశ్య♦రైనదాని, నంతికాత్తసూనగల్య నహల్యఁ గనిరి. 382
భాస్కరరామాయణము, బాల. ప 515.

విశాలాక్షి

సీ. పసిఁడికమ్మలతోడి ♦ కుసుమపూవన్నియ, నిద్దంపుఁబుట్టంబు ♦ నెఱిఁ గట్టి
యిందనీలములతో ♦ నెడకట్టి గ్రుచ్చిన, రమణీయతారహా♦రము ధరించి
పారిజాతకళికా♦ప్రసవగర్భితరైన, కబరిపైఁ జెంగల్వ♦కచ్చు నిలిపి
ఫాలభాగంబునఁ ♦ బన్నీటఁ మెదిపిన, కమ్మకస్తూరితిల♦కమ్ము పెట్టి
గీ. వలుఁదచన్నుల జిలుఁగుఁగం♦చులికఁ దొడిగి, కటిభరంబున వడ్డాణ♦కట్టుఁ దాల్చి
యరసి యాఁకొన్నవారికి♦నన్నభిక్షఁ, గరుణ నిడు శ్రీవిశాలాక్షి ♦ గాశియందు.
కాశీఖండము, ఆ 7 ప 5.

శకుంతల

సీ. సురకన్య కాఁబోలు ♦ సురకన్య యయ్యెనే, కీనిమై ఱెప్పలా♦డించు టెట్లు
పుత్తడి కాఁబోలుఁ ♦ బుత్తడి యయ్యెనే, హంసగతుల నడ♦యాడు టెట్లు
వనలక్ష్మి కాఁబోలు ♦ వనలక్ష్మి యయ్యెనే, కటిపల్లవంబులు ♦ గట్టు టెట్లు
రతిదేవి కాఁబోలు ♦ రతిదేవి యయ్యెనే, వలరాజుఁ బెడఁబాసి ♦ వచ్చు టెట్లు
గీ. కన్నుఁగవయాడ్పుటను సుర♦కన్య కాదుఁ, నడచియాడెడుఁగానఁ బు♦త్తడియుఁ గాదు
లలిఁ దపస్విధ్యానమున వన♦లక్ష్మి కాదు, ప్రసవశరము క్రయైనది♦రతియుఁ గాదు. 384
శకుంతలాపరిణయము, ఆ 2.

లీలావతి

సీ. కురులు నున్నఁగ దువ్వి ♦ కొప్పు వెట్టినె కాని, తోరంపువిరిసరుల్ ♦ గులుకఁబోదు
పాలుపొందఁ గుంకుమ ♦ బొట్టు వెట్టినె కాని, ముద్దుగాఁ దిలకంబు ♦ దిద్దఁబోదు
పాటిగా నెమ్మేనఁ ♦ బసుపు పూయునె కాని, యందమౌ కలపమ ♦ లందఁబోదు
పతికి సేమము గోరి ♦ వ్రతము సేయునె కాని, శృంగారవని విహా♦రింపఁబోదు
ఆ. కంటె తాళిబొట్టు ♦ కమ్మలు కడియంబు, లొక్క వన్నెచీర ♦ యొకటి రెండు
వీడినయవి కాని ♦ విభవముల్ గలిగియు, వల్లకుండు దైత్య♦వరపురంధ్రి. 385
దశావతారచరిత్ర, ఆ 4.

చంద్రమతి

సీ. కురులెల్ల జడకట్టి ♦ చిరిగి మాసిన బట్ట, నురువుగా మై వెట్టి ♦ పొరలుదాని
లాలితాహారముల్ ♦ మేలైనహారముల్, లీలావిహారము♦ల్లేనిదాని
చేలఁబ్రాకెడికాలు ♦ సోలి చెక్కులఁ గేలు, గ్రాలు నశ్రులబాలు ♦ గలుగుదాని
నుతివోనిమతిచింత ♦ కడలేనివలవంత, యెడగానికడువింత ♦ నెనయుదానిఁ
గీ. గాంతఁ బ్రోషితభర్తృక♦గాఁ దలంచి, కాంచి లజ్జించి తలవంచి ♦ కడకడించి
పలుక నుంకించి శంకించి ♦ పంకజాక్షి, కట్టెదుర నిల్చి యాధరా♦కాంతుఁ డపుడు.
షట్చక్రవర్తిచరిత్రము, ఆ 3 ప 186.

సీ. తుమ్మెదగమిగెల్చు ♦ ధమ్మిల్లబంధంబు, చెదరి కుంతలములు ♦ చిక్కుపడియె
శశిబింబకాంతికి ♦ సదనమైకనుపట్టు, వదనపద్మము వసి♦వాళ్లువాడె
క్రొక్కారుమెఱుఁగుసై ♦ కొననితనూవల్లి, నిబిడాతపంబుచే ♦ సొబగు దూలె
కెందమ్మిపూవుల ♦ గెలువంగ నూహించు, మృదుపాదతలములు ♦ మిగులఁ బొక్కె
గీ. పచ్చిపగడంపుఁ గెంజాయ ♦ నగటుమోవి, పగిలి బీఁటలు వాఱె వి♦భ్రమముదఱిఁగె
తరళనేత్రకు నానిమి♦త్తమున నకట, యవిరళంబైన యాయాస ♦ మూనఁజెల్లె. 387
హరిశ్చంద్రోపాఖ్యానము, శంక. ఆ 3 ప 89.

దమయంతి

సీ. నిలువెల్ల శుచిత రం♦జిలుచుండ సాధుని, మాట దాటనియట్టి ♦ మంజువాణి
తనయున్న పక్షపా♦తము మీఱ లాలించుచుండఁ గొండగఁ జూచు♦చున్న యార్య
భువనాధికస్ఫూర్తిఁ ♦ బొదలుతండ్రికిఁ గూర్మి, భాసిల్లఁ జెలఁగువి♦లాసలక్ష్మి
పద్మాక్షచర్య ని♦శ్చలకళావిస్ఫూర్తి, నంచితాంబరశోభ ♦ దనరుశ్యామ
గీ. యనఁగఁ దగుభైమిఁ దోడ్తెచ్చి ♦ యబ్జనేత్ర, లట్టిలోకేశుఁ బట్టిగో♦త్రాధినాథుఁ
బట్టిపురుషోత్తముఁడు మఱి♦యట్టిరాజునైన నైషధుఁ డానంద♦మందుచుండ. 389
షట్చక్రవర్తిచరిత్రము, నల. ఆ 5 ప 64.

సీ. సఖులుఁ దాఁ బుష్పాపచ్చి ♦ జతవెట్టుపదమున, నభిషేక మొనరించు ♦ సక్షనినాథు
నలనామధేయమై♦న తృణంబు విసఁబడ్డ, నధిపతిపేర్వ్రన్న♦యట్లు యలరు
నిషధదేశపువిప్ర ♦ నికరంబుఁ బూజించి, యలవోకఁ బ్రియుసుద్ది♦యడుగఁ దలఁచు
నభ్యాసవశమునఁ ♦ బ్రాణేశ్వరునిమీఁది, యించుగీతములు వా♦యించువీణ
గీ. నేర్పుగల చిత్రకరులచే♦ నిలయభిత్తి, భువనమోహనాకారత ♦ బొలుపుమిగులు
మగని మగువను వ్రాయించి ♦ మదిఁ దలంచు, నిషధరాజును దన్నుఁగా♦ నీరజాక్షి.

సీ. అఖిలదిగ్దేశరా♦జాకర్షణక్రియా, మహనీయతరసిద్ధ ♦ మంత్రవిద్య
యాకారరేఖాస♦ముద్భూతితానన్య, సాధారణాశ్చర్య ♦ జలధివేల
నేపథ్యహీరప్ర♦భాపూరనిర్మల, వారిబింబితనిజ ♦ స్వచ్ఛకాంతి
సంకల్పభవమూర్తి ♦ సదృశకర్ణాకల్ప, కట్టారసౌరభా ♦ గతమదాళి
గీ. బహువినోదిమణిప్రభా♦పల్లవాగ్ర, పల్లసంగాత్రసుఖచలికా ♦ మండలాయ
మానవానాపరిష్కార ♦ మహితగాత్రి, మనుజపతిపుత్రి యాస్థాన♦మునకు వచ్చె.
శృంగారనైషధము, ఆ 1 ప 76, ఆ 5 ప 5.

యామినీపూర్ణతిలక

సీ. సకలంకసంగవాం♦ఛాసక్తి వగవంచుఁ, గమలారిఁ దొరఁగిన ♦ కళియసంగ
మే నెఱుఁగనివాని ♦ మిత్రత్వ మసదని, మకరాంకు వీక్షింపకున్న ♦ మాయ యనఁగ
నిరవలంబావాస♦నిగతి కానిదటంచు, సురపథం బెడలిన ♦ చుక్క యనఁగ
మలినాంతరంగసం♦బంధ మూడి యంచు, మేఘంబు వీడిన ♦ మెఱుఁగనంగ
గీ. జాయలను జెల్వమైన లేఁ♦బ్రాయమునను, జనుల కుల్లాసముద్దుగా ♦ ననువుపడుచు
నాటపాటలు సలుపుచు ♦ నవనిబాల, యామినీపూర్ణతిలకాస♦మాఖ్యనలరు. 391
బిల్హణీయము, ఆ 1 ప 48.

గీ. పూర్ణచంద్రాస్య యామినీ♦పూర్ణతిలక, గానవిద్యాప్రవీణతఁ ♦ గాంచె సకల
యంత సాహిత్యహీనయై ♦ యమరెఁ గావ్య,భవ్యనాటకములు జెప్పఁ♦బ్రౌఢయగును.
యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 2.

కుబ్జ

ఉ. దేవకిపట్టి గాంచెను ధృ♦తిన్ మృగనాభియు హైమవారియున్
గోవజవాదియుంబునుఁగు ♦ గుంకుమపంకముఁ గప్పురంబుఁ గ్రొ
త్తావులు పిక్కటిల్లఁగఁ గ♦దంబము గూర్చిన చందనంబు హే
లావిధిఁ జంద్రకాంతపు శి♦లామయపాత్రికఁ దెచ్చు జవ్వనిన్. 393
క. తనువున నెఱపూఁతలుగా, నొనరఁగ గంధంబుఁ బూయు♦చుండి వినోదం
బున సల్లాపము లాడుచు, వనజాక్షుఁడు కుబ్జకాంత ♦ వరచిబుకంబున్. 394
గీ. తనకరాంగుళములఁ బట్టి♦ దానిపాద,యుగముపై నిజచరణంబు ♦ లూనఁ బెట్టి
నిక్కఁదిగిచివిక్షేపణ♦మక్కజముగఁ, జేయుటయు మోహనాకృతిఁ♦ జెలఁగెఁ దరుణి.
విష్ణుపురాణము, ఆ 7 ప 385—389.

సత్యభామ

సీ. మాత్సర్యఘనమేఘ ♦ మాలికాపగమప్రకాశితహిమధామ ♦ కళ యనంగ
విరహానిశీథిని ♦ విరహసంప్రాపితోన్మీలనామోదప♦ద్మిని యనంగఁ
గ్రోధదంతావళి ♦ క్షోభవిభ్రమప్రసన్నసంజాతనైర్మల్య ♦ సరసి యనఁగ
సంతాపనిదాఘ ♦ సమయనిర్గతకోరకితనవమాలతీ ♦ లతిక యనఁగఁ
గీ. కాంతిఁ జెన్నారి వికసిత♦స్వాంతయగుచుఁ, బొలఁకయంతయు విగఁద్రోచి♦ చెలువమెసఁగ
జేరవచ్చెఁ బ్రియభామ ♦ గారవించి, యున్న యత్తఱి మురవైరి ♦ సన్నిధికిని. 396
పారిజాతాపహరణము, ఆ 2 ప 15.

చ. గమకపుఁగోరకొప్పు సిరి♦గందపుఁబొట్టును ముక్కుకమ్మి ము
త్తెము మెఱుఁగందమున్ పసిఁడి ♦ తీవెలచీరయు వీడెమున్ విలా
సము దులకించుకుందనపు ♦ సందిటితాయెతు లొప్ప సత్యసా
సముకడు ప్రౌఢ వచ్చె నర♦యున్ మోహయింపుచు గిల్కుమట్టెగుల్. 397
చమత్కారమంజరి, ఆ 1 ప 54.

మిత్రవింద

సీ. నీలంబులైన పెన్నెఱులజొంపము నచ్చిత సువర్ణవర్ణయు♦త్తముఁగఁ జేసి
కంపాంచెపట్టు♦ గలిగి ముక్తాఫలంబైన చన్నవఁ జంద్ర♦మలరఁ గూర్చి
యాల పుష్యరాగంబు♦లగు పాదనఖముల, వలకర్బురాప్తితో♦వఱల నిల్పి
పద్మరాగంబులౌ♦పాదతలంబులఁ, దగినకళ్యాణప♦త్త్రములఁ బొదివి
గీ. జంభవిధ్వంసి మణిమయ♦స్తంభజనిత, తిమిరమీమద్విహాసితచం♦ద్రికఁ దొలంగ
నప్పు డేతెంచె మిత్రవిం♦దాఖ్యనీలవేణి లీలాసమితశార్జ్ఞ♦పాణి యగుచు. 398
చమత్కారమంజరి, ఆ 1 ప 56.

భద్ర

సీ. జాలుకొప్పునసున్న ♦ సంపఁగిలరులలోఁ, గదిసినఖద్యోత♦గణముఁ బోల
నుదుటుఁజన్నులఁ బుటం♦బుడుకుసీలపుఁదాళి, గిరులపై జలదాళి♦క్రియ నెసంగ
గన్నవల్వెము మేన♦జాళువా యనఁటిలేఁ, జికురాక్షపై మించు♦వగల మించఁ
గనఁ బ్రఘామనస్ఫుటస్త ♦ హస్తాకిరేఖసిన్ఘనికి ఘటించినకోలె ♦ గెలి సేయఁ

గీ. జేతిచిల్కకు మాటలు ♦ చెప్పుకొనుచు, గల్లుగల్లున నిజపాదు♦కారవములు
కుంజరంబులఁ జప్పట్లు ♦ గొట్టునట్లు, వీడ నేతెంచె భద్రాఖ్య♦తోయజాక్షి.
చమత్కారమంజరి, ఆ 1 ప ౮౫.

కాళింది

క. చొక్కపుసడలోఁ దళుకుం, బక్కాఘుమఘుమలుతట్టు ♦ పునుఁగుబుగులునల్
దిక్కులు నిండఁగ నెంతయుఁ, జక్కని కాళిందియనెడు ♦ జవ్వని వచ్చెన్. 400
చమత్కారమంజరి, ఆ 1 ప ౮౬.

జాంబవతి

మ. చెలువై జాంబవతీవధూటి చనుదెం♦చెన్ వేడ్కతో నవ్వు డు
జ్జ్వలమంజీరయుగంబుమంజుతరఘో♦షం బొట గోపాలుఁ డ
త్యలఘుప్రీతివహింపనున్న తగభ♦ద్రశ్రీవరం బొటచే
నలకాశేయము చక్రియుత్సుకనిజ♦స్వాంతుండు గాకుండునే. 401
చమత్కారమంజరి, ఆ 1 ప ౮౭.

సుదంత

ఉ. ముక్కలిముత్తెమున్ మిగుల ♦ మోహముఁజొక్కనుగూడి వక్త్రమున్
రిక్కల నోడఁగాంచి సవ♦రించి సనామపుముద్దుఁగుబ్బకున్
జొక్కపుబాహులన్ బసిఁడి ♦ సోఁగులఁ గట్టిసలాలిలీలతో
నక్కన వ్రేలు తాళి చెలు♦వారఁగ వచ్చె సుదంత యంతటన్. 402
చమత్కారమంజరి, ఆ 1 ప ౮౮.

సీ. సంగీతసాహిత్య ♦ సత్కళాభూతికి, శారద యొక్కింతి ♦ సాటివచ్చు
భవ్యసౌందర్యవై♦భవమున శ్రీపురం,దరురాణి యిసుమంత ♦ పురుడు వచ్చు
నవిరతపావన♦త్వవిలాసమునకు నిర్జగఘుని గోరంత ♦ సవతు వచ్చు
తావకపదభక్తి ♦ తత్పరత్వమునకు, హిమగిరిసుత కొంత ♦ యీడు వచ్చు
గీ. ననుచు జగతీజనంబులు ♦ వినుతిఁ జేయ, సకలసద్గుణసంచయ ♦ సహితరై గ
మాళళాపరిభాసిరై ♦ మహితరీతి, నలరుచుండు జనార్దన ♦ యాల సుదంత. 403
సుమనోమనోభిరంజనమ్ము, ఆ 2 ప ౨౫.

దేవదేవీమధురవాణులు

సీ. వలరాజుశృంగార♦వనములోఁ గ్రొమ్మావి,కందర్పమాయుల♦ మంచుఁ గ్రోవి
చిత్తజన్మునిపసి♦డిశ్రేణి కిచ్చినయూవి, మదనసామ్రాజ్యసం♦పదలదీవి

కమలాతనూజరా♦గరసంపునడబావి, జలజాస్త్రుఁ బెక్కుఁపు ♦ సన్నకాపు
పుష్పకేతనుపల♦పుల్లయేటిపడుదీవి, శంబరారాతియా♦గ్జవపురీవి
గీ. దానిసౌందర్యమునకేవి♦ధాతృసృష్టి, సరిసమంబీడు జో డెన్న♦సతులు గలరె
పచ్చవిల్కానితో నల్గి♦వచ్చి రంగ, భూవసతినున్న రతిదేవి ♦ దేవదేవి. 404
గీ. ఆతరుణియక్క బహునృత్త♦గీతవాద్య, కళల పెన్నిక్క వలరాజు ♦ కంచుఁదక్క
ధరనహి ప్రతిదానిసౌం♦దర్యమునకు, మహితశృంగారరసవేణి ♦ మధురవాణి. 405
సీ. ముఖమజ్జన మొనర్చి ♦ నఖరేఖరేఖగాఁ, గమ్మకస్తూరినా♦మమ్ముఁ దీర్చి
నునుపుగాఁ దట్టుపు♦నుగన దువ్వి పువ్వుదండలతోడఁ గోరకొ♦ప్పులు ఘటించి
సొమ్ములసొమ్ములౌ ♦ నెమ్మేనులకు వింత, యందంబుగాఁ దావి♦గంధ మలఁది
పావడరంగుపై ♦ పైపన్నియలు గుల్కఁ, వలిపెంపు జిడుఁగుఁజ♦ల్వాలు ధరించి
గీ. కప్పురపుఁదావిచిలుకు బా♦గాలొసంగ, నడపకత్తెలు తెలనాకు ♦ మడుపులొసఁగ
నందియలు మ్రోయ వాస్థాని ♦ కరుగుదెంచి, రింతు లలకంతుపట్టంపు♦దంతులనఁగ
వైజయంతీవిలాసము, ఆ 1 ప 102, 103, 153.

దేవదేవి-దాసరిసానివేషము

సీ. నడిముక్కుమీఁద స♦న్నపునామంబు, నడుమ మంజిడికావి ♦ నిడుదరేక
యుల్లఁతివీసులవిచ్చు♦టాకులదుద్దులు, సికవేసిముడిచిన ♦ చిన్నితుఱుముఁ
జనుదోయినిజీయఁగ♦ట్టినచుట్టుపయ్యెద, క్రొత్తదోమినపంత ♦ కోరకములు
త్రికముపై నెగఁగట్టు ♦ దిగఁగట్టు దువ్వల్వ, నేలపైఁ జీరాడు ♦ వ్రేలుఁగచ్చ
గీ. కంఠపార్శ్వంబున సగంబు ♦ గానిపించు, తులసితామరపూసల ♦ వలుదసరులు
పూని నిక్కుంపుదాసరి ♦ సానివోలె, విప్రనారాయణారామ ♦ వీథిఁ జొచ్చె.
వైజయంతీవిలాసము, ఆ 2 ప 54.

లక్ష్మీదాసి

సీ. ఏయింతిమేల్బంతి ♦ స్త్రీయవిద్యాప్రౌఢి, నచ్చరలనె యొచ్చు♦నట్టి దయ్యె
నెవ్వాతిమిన్న దా♦నెంతేని నలిమిని, గనియును గరువంబుఁ ♦ గాంచ దయ్యె
నేయన్నుగన్నాకు ♦ గేయుటౌ శ్రీవైష్ణవులనెకాకన్యులఁ ♦ గలయ దయ్యె
నేపాత్రితిలకట్టు ♦ శ్రీపరాశరభట్టు, సద్గురుఁడు గ్రూప ♦ సాధ్వి యయ్యె
గీ. నద్దియయ్యో సత్యభాష మా♦నవ్యగుణభావ, యుల్లమునను బరిసన్నన♦మోపపన్న
శ్రేష్ఠకౌన్మనుసక్త స్వ♦సింహభక్త, లక్ష్మిదాసియనంబడు ♦ లలిత వినుము. 408

సీ. ఆటపాటలచేత ♦ నభినయంబులచేత, నార్జించెఁ బ్రభుసభ♦లందు ధనము
సద్భక్తి సత్పాత్ర♦జనులకే యెల్లప్డు, స్వాపతేయం బిచ్చి ♦ పడసె యశము
విష్ణురూపులటంచు ♦ వైష్ణవులనె పొందెఁ, దనపేరుసార్థక♦తను గన నన
వైష్ణవధర్మసం♦ భరణరక్షణకార్య,ధుర్యసామర్థ్యలక్ష్మి ♦ మత్త్య యనఁగ
గీ. శుద్ధసత్వప్రధానయై ♦ శోభిలునది, యిద్దియే యని సాధువు♦లెల్లఁ బొగడ
నగరమండనయనుపేరు ♦ దనరఁ గాంచి దనక్కె, తనరుఁ గోర్కొండపురిలక్ష్మి♦దాసివాని.

కుమారనృసింహము, ఆ 3.

చిత్రాంగి

ద్విపద. అప్పుడు చిత్రాంగి ♦ యబ్బురం బొదవ, గుప్పున లేచి యొ♦క్కొవత్తరమున
చిత్తరించువిశాలి ♦ చెలువవాల్చూపు, మొత్తముల్ తొగలని♦మ్ముగఁ గ్రుమ్మరింప
వెన్నఁటుగీల్గంటు ♦ వ్రేగునఁదద్ద, సన్నంపులేఁగౌను ♦ జవజవలాడ
కట్టాణిముత్యాల ♦ కమ్మలడాలు, ధట్టించి చెక్కుట♦ద్దములఁ జిందాడ
మేభూఁతకలపంపు ♦ మేలినెత్తావు, లేపొంది దిశల నె♦లైత గుబాళింప
గాటంపువలియూర్పు ♦ కమ్మఁదెమ్మెరలు, మేటితుమ్మెదలనా♦మోతలకుఁ బిలువఁ
జిలుగుపైఁటాణికం♦ చెల పిక్కటిల్లి, కులుకుసిబ్బెపుగబ్బి♦గుబ్బ లుప్పొంగ
బలితంపుఁజెంగావి ♦ పావడకుచులు, వలిపెక్రొందగటుచ్చు ♦ వల్వపైఁ బొదల
మంజులాలంకార ♦ మణిగణకిరణ, పుంజము ల్కడల వి♦ప్పుగఁ గప్పుకొనఁగ
ఘంటలమొలనూలి ♦ ఘణఘణధ్వనుల, నంటి జంటగిలుక్కు ♦ టందియల్ మొరయ
ముసువై నహురుమంజి ♦ ముత్యంపుసరులు, పరిపరిగతుల గు♦బ్బలపై నటింప
కొలఖించుతొలుకరి ♦ క్రొమ్మెఱుం గనఁగఁ, జెఱకువిల్తుని వాఁడి♦చేకత్తి యనఁగఁ
దొగలసంగడికాని ♦ తునియ యనంగఁ, బొగడొందు జంత్రపు ♦ బొమ్మ యనంగఁ
లలితంపునవపుష్ప♦లతికయో యనఁగ, జిలిబిలివలపులఁ ♦ జిక్కు యక్కొమరుఁ
... ... 410

సారంగధరచరిత్రము, ఆ 1.

సరమ

సీ. రాజరాజనగను ♦ రంజిల్లు దివసప్రభావుండు మాపెద్ద ♦ బావగారు
విపులతపశ్శక్తి ♦ వెలయు విశ్రవసుండు, మహనీయమూర్తి మా ♦ మామగారు
మాలివిక్రమకళా♦శాలితనూజయౌ, యల్ల కైకసియు మా ♦ యత్తగారు
మూడులోకంబులఁ ♦ బీడించుచున్న యుప్పొంగుకంధరుఁడిరు♦బావగారు

గీ. జానకీనాథ పదభక్తి ♦ సంగతుండు, భీషితాఘచయుండు వి♦భీషణుండు
వల్లభుండు మహాకపి♦వల్లభుండు, పరమ యంమరు వాఁడేవు ♦ తరుచరేంద్ర. 411
నరసభూపాలరాజీయము, ఆ 5.

తాటక

ఉ. ముందఱ త్రోవకడ్డపడి ♦ మోమునఁ గోపము పిచ్ఛలింప నం
దంద దిశల్ చెలంగ వెస ♦ నార్చుచు శూలము కేలఁ గ్రాల మి
న్నందిన తన్నుఁ జూచి వెఱఁ♦గంది మునీంద్రులు పాఱుచుండఁగా
సుందనిభార్య తాటక య♦నూయ దలిర్పఁగ వచ్చెఁ జెచ్చెరన్. 412
పద్మపురాణము, ఆ 3 ప 64.

చ. చనిచని కాంచె రామనృప♦చంద్రుఁడు దీర్ఘకరాళదంష్ట్రిసం
జనితపయోదగర్జితని♦శాతవిభీతకఠోరనాటకన్
తనుజవసత్త్వసాహసవి♦తానహతప్రమదోగ్రఘోటకన్
దనుజనితాంతబాహుబల♦దర్పణమంచితయైన తాటకన్. 413
నిర్వచనవిచిత్రరామాయణము, ఆ 1 పే 16.

ఉ. తాటక ఘోరఘోరదురి♦తాటక యానజితోగ్రవేగవ
ద్ఘోటక సత్కపాలయుగ ♦ కుండలనాటక సాంత్రమేఖలా
కేటక భూరిసారజిత ♦ ఖేటక బాణనికృత్తభూమిభృ
త్కూటక నేత్రరూపయుగ ♦ ఘోరలలాటికఁ గాంచి రయ్యెడన్. 414
నరసభూపాలరాజీయము, బాల. ఆ 1.

పూతన

సీ. దాఁటెనలాఁగూల ♦ దండదంతంబులు, నగగహ్వరముఁ బోలు ♦ నాసికయును
గండశైలాకృతి ♦ గలకుచయుగమును, విరిసి తూలెడిపల్ల ♦ వెండ్రుకలును
జీకటినూతులఁ ♦ జెనయు నేత్రంబులు, బెనుదిబ్బఁ బోలెడి ♦ పెద్దపిఱుఁదుఁ
గాఁగుకట్టలఁ బోలు ♦ చరణోరుహస్తంబు, లింకినమడువుతో ♦ నెనయుకడుపుఁ
గీ. గలిగి పట్టోక్రోశకీర్ణ మై♦కలసిచూడ, భయద మగుదానిఘనకళే♦బరముఁ జూచి
గోపగోపీజనంబులు ♦ గుంపుగూడి, బెగడు చెందిరి మనముల ♦ బెదరు గదిరి. 415
భాగవతము, స్కం. 10 పూర్వ పద్య 230.

మందోదరి

సీ. ఘనమేఘనాదాది ♦ తనయులఁ దలపోసి, కాటుకకన్నీరు ♦ గారుదాని
దీనంబు జేసిన ♦ సొగసంబన వాడి, విన్ననై నెమ్మోము ♦ చెన్నుదాని

రాముని గెలువనీ ♦ రాజ్యలక్ష్మి యెయ్యంచునఁ, జెలువుతోఁ బలుమాఱుఁ ♦ దేలుపుగాఁ
హృదయతాపము వేఁడి ♦ నొదవుచుండుటఁ గంది, విరిసినముత్యాల ♦ సరులు గాని
గీ. యవిరళసింహాసనమునఁ గూ♦ర్చున్న దాని, శ్రోణితప్రయువఁ బెనఁగొన్న ♦ వేశి గాని
విన్నవైయున్న తొడవుల ♦ వన్నె దాని, దేవవిద్వేషి పట్టంపు ♦ దేవిఁ గనిరి. 416

నరసభూపాలరాజీయము, ఆ 5.

మంథర

సీ. శ్రీరామచంద్రుని ♦ నికరాయపట్టంబు, గట్టగా దశరథ♦ క్ష్మావిభుండు
సమకట్టి పురమెల్లఁ ♦ జాఁ శృంగారింపఁ, బనిగొనయత్తి సం♦భ్రమముఁ జూచి
దురితాత్మురాలు మం♦థర సహింపఁగలేక, గునుగునప్పుడు గూను ♦ గునియ నేఁగి
యింక నేఁటినిదురలే ♦ వేమని కైకను, గొడవట్టి లేపి యో♦పడఁతి వినవె
గీ. రాము పట్టము గట్టఁగా ♦ రాజు పూనె, భరతుఁ డింకిట రఘురాము♦ బంటువాఁడు
నీవు కౌసల్యదాసివి ♦ నేను నీకేల, వెలఁది తొత్తుకు బడితొత్తు ♦ వలెనెయొంగు. 417
గీ. అటులఁ గాకేని రాముపట్టాభిషేకవిఘ్న మొనరింపఁగా నొక♦యంతరము పథు
గలదు అద్దాని నీకుఁగా♦వలసె నేని, చెప్పెద నటంచుఁ జెవిలోనఁ ♦ జెప్పె నది చె.

దశావతారచరిత్ర, ఆ 7.

వృద్ధవేశ్యలు

సీ. అక్కలమ్మల పేర్ల ♦ బెక్కు లక్కలజముగఁ, జాయచన్నులపైని ♦ జార పరచి
తొలినాఁడు ముద్దుగొ♦డ్డలు దాల్చి పోగవై,చివసుమంబులు కొప్పు♦లను ధరించి
క్రేలాడుకుచయుగ్మ ♦ మోలిపై కెత్తిగు,త్తములుగా రైక లిం♦పమరఁ జేసి
కురుమాపు మాసిన ♦ కోక జిడ్డులు నాకు, నెలవు కుచ్చిళులలోన ♦ నిగుడఁ గట్టి
గీ. యాకులును కాచు పోక పా♦గాకు సున్న, మేకముగఁ జేసి పుక్కిళ్ల ♦ నిరవుపరచి
పాపలబిరుందరాగసం♦పదలు డాయ, సాగి రత్తరి వృద్ధవే♦శ్యానిచయంబు. 419
మ. వినవే పయ్యెద యోరసేయఁగదె కా♦వే కిటుం గన్న స
య్యన నూరిళ్లకు దోసిలొగ్గకువె మీ♦నాక్షీ భుజంగాళి కో
యనరాగుల్కులు సల్కు లందవలెఁబ♦ద్మాస్యా శ్రియుంజూచి వా
రనిమోహాంబుధిలోఁ బొరల్పనగు శ్రీ♦రంగి మెలంగారఁగన్. 420
ఉ. నేవయసప్పు డందుటకు ♦ నేర్చితిఁ బైకపుమందు బచ్చలున్
వావిరి కొల్లఁజేసితి జ♦వం బికసల్లి విలంబమానసం
భావితగండయుగ్మకుచ♦భాసుర నాచు విహీనవంతనై

దేవునితోఁడు వెన్నెలల ♦ తేజము వెల్వెలఁ బాఱునాఁటనుం
డీవలఁగానిసేతకు సహించివ గాసిడఁ డెవ్వఁడక్కటా. 421

సీ. మును కళింగుని గళిం♦గుని జేసి సాల్వభూ, వరుని సాల్వంబుగఁ ♦ బరిహసించి
తగ ధార్తరాష్ట్రుని♦ ధార్తరాష్ట్రఖ్యాతిఁ, బరికించి యధికసం♦భ్రమ మలర్చి
పటుసైంధవుని సైంధ♦వముగాఁగఁ బాటించి, కోసలేశుమనంబుఁ ♦ గోస పఱచి
శకవంగపతికబ్బ ♦ శకవంగగాఁజేసి, మోహనాకారుల ♦ మోహపరచి
గీ. రంభ మాయలఁ గేడించి ♦ రతిఁ బరగుఖ్యు, తాఁచిమే వెల్లఁ గరగింపఁ♦ దలఁచి యార్తి
లోత్తమను నల్ప రప్పించి ♦ యొనరుసట్టి, దాన నిపుడెన్నఁ గొఱమాలు♦ దానసైతి.

సత్యభామాపరిణయము, ఆ 3.

స్వర్గలోకము

సీ. స్వాధ్యాయసంగీత ♦ సాహిత్యవర్తన, మాననీయము లగు ♦ మండపములఁ
గోకిల శుక భృంగ♦ కులనాదముల నభి, రామంబులైనయా♦ రామములును
హంస సారస రవా♦ త్యంతమనోజ్ఞంబు, లై సొంపు మిగులుప♦ ద్మాకరములఁ
జాతమయూర కే♦ కారుతకలితంబు, లగుచు నొప్పారు క్రీ♦ డాచలములు
గీ. వీమలకుఁ జూడ్కులకు నింపు♦ వెల్లిగొల్పఁ, గేర్పు గలిగినవిభవంబు♦ నెఱయ మెఱయఁ
గరము విలసిల్లు చునికి నా♦ కంబు వేడ్క, నయ్యెడకుఁ గాపువచ్చిన♦ యట్టు లుండె.

భారతము, ఆ 2 పద్య 318.

మ. కనియెం బుణ్యజనాకమున్ విగతరో♦గస్వప్నపీడాన్నఖా
దసనంశోకముఁ బుష్పపల్లవఫలో♦ద్దామద్రుమానీకమున్
స్వనితోద్ధూతపతాకముం బ్రవిచర♦ద్దైవ్యమానికానీకమున్
ఘనగంగాసలిలైకమున్ మఘవయు♦క్తశ్రీకమున్ నాకమున్. 424

భాగవతము, స్కం, 6 పద్య 444.

ఉ. నాకముఁ గాంచె నట్టియెడ ♦ నందనమందచరన్నితంబినీ
లోకము సంయమీంద్రధృతి ♦ లోపకలోలవిలాసమేనకా
లోకము వాసవేభమద♦ లోలుపచంచలచంచరీకమున్
స్వీకృతసత్తపఃఫలవి♦ శేషవిపాకముఁ బుణ్యలోకమున్. 425

విక్రమార్కచరిత్రము, ఆ 2 ప 82.

సీ. వదపక్ష్మటువహారి♦ వాణంబు గలమేటి, బండికం డ్లేయూరి ♦ పారిబంట్లు
ఓక్కచాచూలి కే♦ ళిసచానమొదలైన, పడఁతుక లేయూరి ♦ పడుపుఁగొమ్మ

బెడ కాఁపురమువాని ♦ కుడియెడమగుందమ్మి, తేనియ రేయియూరి ♦ తేటచెలువు
జేజేలకోరికల్ ♦ చేఁ పెడినచ్చయా,మనిగడ్డి గేయియూరి ♦ మందపసర
గీ. మిచ్చమానిక మేయియూరి ♦ రచ్చతాయి, పైటెబుఁగుమ్రాఁకు లేయియూరి♦ పెరటిచెట్టు
లట్టి సురపురియేలుచు ♦ నమరపతి మ,హోన్నతైశ్వర్యధుర్యుఁడై ♦ రెుుక్కనాఁడు.
చంద్రభానుచరిత్రము, ఆ 2 ప 66.

శా. కాంచె న్నొమనిమపుండు ముందట నభో ♦ గంగాతరంగచ్ఛటా
చంచచ్చంచలచంచరీకచయపం♦చారంబు భూసంచయా
కించిద్భంధురగంధబాంధవమరు♦త్కేళీవాత్యావళీ
ప్రాంచత్సౌధచరప్రియాన్వితసుప♦ర్వానీకమున్ నాకమున్. 427

సీ. వివిధఘనాధ్వరో♦త్సవపుణ్యపరిపాక, ఫలభోగదేశమే ♦ పట్టణంబు
తావలంబై యొప్పు ♦ సేవీఁడుకల్పపా,దపకామధేనుచిం♦తామణులకు
భువనత్రయాధిప♦త్యవిభూతినొప్పు సు,త్రామునకే ప్రోలు ♦ రాజధాని
గరుడగంధర్వకి♦న్నరసిద్ధచారణా,హీంద్రాదిసేవితం ♦ బే పురంబు
గీ. సకలసౌభాగ్యలక్ష్మీపరి♦శస్తినగరి, యగుచు సేపుటభేదనం ♦ బసరుచుండు
నట్టి యమరావతినిగాంచి ♦ యంతరంగ,మునఁ ప్రమోదంబునొందెన♦మ్మునివరుండు.
కవిరాజమనోరంజనము, ఆ 1.

సీ. నందనారామంబు♦నకు నాలవాలంబు, రమణీయతరసుధా♦రసము చెలువు
యైరావతమునకు ♦ నంచితావాసంబు, విమలచింతారత్న♦మునకు ధరణి
యుచ్చైశ్శ్రవంబున ♦ కున్నతమందుర,యని జన్మభూరుల♦కును ఘనభూరి
కామధేనువునకుఁ ♦ గసవునించినగాఁడి, నవ్యాప్సరస్త్రీల ♦ నాట్యశాల
గీ. గరుడగంధర్వసిద్ధకి♦న్నరసుపర్వ, యక్షరక్షోహిదైత్య వి♦ద్యాధరులకు
రచ్చపట్టు శచీజాని ♦ రాజధాని,యై పొలుపుమీఱు నమరావ♦తీపురంబు. 429
షట్చక్రవర్తిచరిత్రము, ఆ 1 ప 42.

సీ. వేదోక్తపద్ధతి ♦ వెలయంగయాగంబు, లలవరించినసోమ ♦ యాజులకును
బగఱకు వెన్నిచ్చి ♦ పరవక సంగర,క్షోణిఁ గూలిన మహా ♦ శూరులకును
నన్నదానాంబుదా♦నావనీదానక,న్యాదానములు సేయు ♦ ననఘులకును
న్యాయంబుఁ దప్పక ♦ యఖిలభూప్రజలను, రక్షింప నేర్చిన ♦ రాజులకును
గీ. బారలౌకికఫలమై య♦పారమహిమ, నాహవశతైకయోగ్యమై ♦ యలరు త్రిదివ
మాహవశతంబుగావించి ♦ యాక్రమించె, నమరవరజేత పూర్వదే♦వాధినేత. 430
దశావతారచరిత్ర, ఆ 3.

ఉ. కోరినకోర్కు లిచ్చునఁట ♦ గోవును జెట్టును ఱాయి మేలిబం
గారఁట నేలయెల్లఁ ద్రిజ♦గంబుల నప్పుర మగ్రగణ్యమై
పేరిమిగాంచి మించునఁట ♦ వేయువిధంబులఁ జాగరూకుఁడై
యారసి ప్రోచు నాథుఁడఁట ♦ యచ్చటివారలభాగ్య మెట్టిదో. 481

ఉ. పాయనిజవ్వనంబుఁగల ♦ ప్రాయము సానలఁ దీర్చి యెవ్వరుం
జేయని వాఁడితూపులును ♦ జింగిరిమూఁగిరిగాఁగ నవ్వరున్
చేయని వల్వ లప్పులను ♦ నిప్పుల వండనివంటకంబులున్
మాయని కన్ను లన్నగరి ♦ పోఁడుము లెంతయు వింతలై తగున్. 482

మ. తనకే మున్నుగ ద్రొక్కి సూర్యుని నభో♦త్తంసం బటంచుం జొక్కుఁడుం
దనకే కల్పఫలం బొసంగెఁ దొలుదొ♦ల్తన్ రంభ యంచుం జొక్కుఁడుం
దనకే మేనక మేనమున్నలఁదె గం♦ధం బంచు వేఁజొక్కుఁడుం
దనియుం గర్మసురాళిలో నచట ధ♦న్యంమన్యభావంబునన్. 483

సీ. స్వాశ్రితావనము సే♦యక యన్యులను బ్రోచు, ఘనావనుల్ సోరరాని ♦ భువన మెద్ది
యుపకారవిముఖులై ♦ యపకారము లొనర్చు, మూర్ఖులు సోరరాని ♦ భువన మెద్ది
పరగుణస్తుతికిఁ బో♦ల్పడక నిందలు సేయు, ముష్కరుల్ సోరరాని ♦ భువన మెద్ది
స్వమతవిమూఢులై ♦ పరమతాశ్రయులైన, యవగుణుల్ సోరరాని ♦ భువన మెద్ది
గీ. త్యాగభోగంబులకుఁగాక ♦ ధనముఁ గూర్చి, పాసఁగు లుబ్ధులుసోరరాని♦భువనమెద్ది
యద్ది దనకద్దిగనక వి♦త్యానపాయి, మోదభవనము శ్రీస్వర్గ ♦ భువన మొప్పు. 484

మహేంద్రవిజయము, ఆ 3 ప 9, 18.

వైకుంఠము

సీ. నారాయణుని దివ్య♦నామసంకీర్తనం, బనిశంబుఁ జేయు మ♦హాత్ములకును
బద్మాక్షు శ్రీపాద ♦ పద్మంబు లత్యంత, భక్తినెయిఁ బూజించు ♦ ప్రాజ్ఞులకును
విశ్వరూపుని మూర్తి ♦ విభవంబు నేకాగ్ర, బుద్ధిభావించు స♦త్పురుషులకును
లక్ష్మీశ్వరుని సము♦ల్లాసహేతువులగు, వ్రతములు సల్పు స♦ద్వర్తనులకు
గీ. భవముపిదపఁ నతఁడు వచ్చి ♦ భవ్యసుఖము, లనుభవింపంగఁ దగు నెల♦వగుటఁ జేసి
యఖిలవస్తుసంపదలకు ♦ నాకరంబు, గుణవిధావిభాసురము వై♦కుంఠపురము. 485

నృసింహపురాణము, ఆ 1 ప 45.

సీ. సూర్యచంద్రానల♦స్ఫురణలఁ జొరనీక, నిజదీధితిస్ఫూర్తి ♦ నివ్వటిల్ల
దివ్యమణిప్రభా♦కలిత సౌధవిమానగోపురహర్మ్య ♦ మండపములఁ

బ్రిసవగుచ్ఛస్వచ్ఛ ♦ భరితకామితఫల, సంతానపాదప ♦ సముదయములఁ
గాంచనదండసం♦గతమారుతోద్ధూత, తరళవిచిత్రకే♦తనచయములు 436
గీ. వికచకైరవదళదర ♦ విదగతమ్మరందరసపానమోదితేం♦దిందిరప్ర
భూతమంజులనినదప్ర♦బుద్ధరాజ, హంసశోభితవరకమ♦లాకరములు
సీ. వల నొప్పఁగా నదై♦వం కేశవాత్పరమ్మని, పల్కు రాజకీ♦రావళియును
మహిమ జగద్విష్ణు ♦ మయ మఖిల మ్మని, చదివెడు శారికా ♦ సముదయంబు
దీపారఁగా జితం♦తే పుండరీకాక్ష, యని లీలఁ బాడుపి♦కావళియును
లలిమీఱఁగా మంగ♦ళం మధుసూదన, యనుచుఁ బల్కెడు మయూ♦రావళియును
గీ. దవిలి క్రౌంచద్వయట్స్వధా♦త్యాదిశబ్ద, కలితముగ జెలయు మధుపని♦కాయములును
గలిగి యఖిలైకదివ్యమం♦గళవిలాస, మహిమఁ జెన్నొందు వైకుంఠ ♦ మందిరంబు.
భాగవతము, స్కం. 2 పద్య 227, 228.
సీ. రవిచంద్రతారక ♦ ప్రభలు వర్తిల్లక, దివము రాత్రియు లేక ♦ దేజరిల్లి
హరచతుర్ముఖ సురేం♦ద్రాదుల కైనను, నప్రవిష్టద్వార♦మై వెలుంగు
నెట్టి కేలను నందు ♦ నేఁగినవారలు, మగిడిరా రెన్నఁడు ♦ మాననీయ
హరిపదాబ్జధ్యాత♦లగు మహాయోగీంద్ర, విప్రాలయంబులు ♦ వెలయుఁ బెక్కు
గీ. లఖిలభోగాఢ్యమై నిత్య♦మై వెలుంగు,నట్టి వైకుంఠనిలయవి♦ఖ్యాతిఁ బొగడ
వేదవిదులకు బ్రహ్మకు ♦ వేదములకు, నమరవరులకు నాకును ♦ నలవి యగునె. 438
గీ. త్రివ్విఁచూచినకాని ర♦త్నములె కాని, యన్యమగుజాలు వోడగాన ♦ మప్పురమునఁ
దగువు లెల్లను సంతాన ♦ తరులె కాని, మందునకునైన నొండొక ♦ మ్రాను లేదు.
సీ. వెలయ నమోవిష్ణ♦వే ప్రభవిష్ణవే, యని చెలంగెడు శుకా♦ధ్యయనములును
గోరి నమోనమో ♦ నారాయణాయని, రాజిల్లు కలకంఠ ♦ కూజితములు
కెరలి హరేకృష్ణ♦కృష్ణ మాధవయని, భోరున నెలుఁగించు ♦ శారికలును
ననిశంబుఁ బ్రణవార్థ ♦ మభ్యసించుచు సామ, గానంబు సేయుభృం♦గములయునివు
ఆ. గలిగి సకలకాల ♦ ఫలపుష్పఫలితమై, కల్పవృక్షసమితిఁ ♦ గరము మిగిలి
హరివిహారయోగ్య♦మై సంతతశ్రీల, నొప్పు నప్పురంబు ♦ నుపవనములు. 440
పద్మపురాణము, ఆ 5 ప 132, 148.
సీ. ఘటమంచుఁ బటమంచుఁ ♦ గారయుయుక్తులఁ బెంచు, దుష్టతార్కికులకు ♦ దూరమగుచు
శ్రుతియంచు స్మృతులంచు ♦ శుష్కకర్మము లెంచు, మీమాంసకుల కప్ర♦మేయమగుచు
ఝరియించు ఖరయంచు ♦ జనులవీనుల నొంచు, శబ్దైకరతుల క♦సాధ్య మగుచు
వ్యాపయించు నిపయించు ♦ విమయోక్తిఁ గలహించు, నద్వైతపరుల క♦సాధ్యమగుచుఁ

గీ. కృష్ణవిష్ణుహృషీకేశ ♦ కేశవ యను, భక్తునకుఁ గాకప్పుడును దుర్ల ♦ భంబు గాక
పరఁగుఁ బ్రకృతివికారదూ ♦ ప్యతరము, గురుతరానందపూరము వై ♦ కుంఠపురము.
కళాపూర్ణోదయము, ఆ 8 పద్య 220.

సీ. మనుగాలి దూదిపా ♦ నుపు లెన్నియో కాని, యందఱు శయనీకృ ♦ తాహివరులు
సురలోకవాహిని ♦ ఝరము లెన్నియొ కాని, యందఱు దివ్యతీ ♦ ర్థాంబుపదులు
సీతుజనించుమా ♦ నికము లెన్నియొ కాని, యందఱు కౌస్తుభ ♦ హారయుతులు
చలివేఁడివెలుఁగుల ♦ సాము లెందఱొ కాని, యందఱు నిందుశం ♦ ఖాప్తదృశులు
గీ. ఖగకులాధీశు లెందఱు ♦ కలరొ గాని, యందఱును బుల్గుగా నెక్కి ♦ యమకులవారు
వారువాసినరీతి నుం ♦ డ్రారు ధీరు, లన్నగరియందుఁ గాపురం ♦ బున్నవారు. 442
ఘటికాచలమాహాత్మ్యము, ప 25.

సీ. పడియాఱువన్నెల ♦ బంగారమే కాని, యితరలోహంబు లిం ♦ కెందు లేవు
నవనీయముగమిం మ ♦ నవరత్నములె కాని, యితరోపలంబు లిం ♦ కెందు లేవు
కామితార్థము లిచ్చు ♦ కల్పంబులే కాని, యితరభూరుహము లిం ♦ కెందు లేవు
శ్రుతివచోరచనమిం ♦ చువిహంగములె కాని, యితరఖగంబు లిం ♦ కెందు లేవు
గీ. సరసిరుహనాభ సారూప్య ♦ ధరులె కాని, యితరు లైనట్టి వార లిం ♦ కెందు లేరు
తరమె యెంచ గుణాకుంఠ ♦ తరము ముక్తిగురుకుచాకంఠసరము వై ♦ కుంఠపురము.
దశావతారచరిత్ర, ఆ 3.

సీ. కమలాక్ష గోవింద ♦ కమలేశ యని పల్కు, కమనీయతరశారి ♦ కాశుకములు
నారాయణ ముకుంద ♦ శౌరే హరే యంచు, చెలరేగిపల్కు కో ♦ కిలకులంబు
చక్రపాణిగదాసి ♦ శార్ఙ్గపాణీయని, సారెకుఁ బల్కు మ ♦ యూరచయము
నారాయణాత్పరం ♦ నాస్తిదైవ మటంచు, లలిని బల్కెడి మరా ♦ ళవ్రజంబు
గీ. గలిగి కిసలయసమగుచ్ఛ ♦ ఫలమధుప్రవాహములఁ బూర్ణమైయుండి ♦ వరలుకవళ
వృక్షసంఘాంచితారామ ♦ విసరమొప్పు, నారదాధీశపురరాజ ♦ మందుఁగనఁగ. 444
భార్గవపురాణము, ఆ 1.

సీ. పడియునాఱేఁడులు ♦ ప్రాయంబునఁ జెలంగి, కమనీయతనువిలా ♦ సముల మీఱి
పద్మాక్షుకైంకర్య ♦ పారవశ్యామోద, భోగులై తనరారు ♦ పురుషవరులు
వరవయోవిహితయా ♦ వనరూపముల నొప్పి, పొలుపొందుశృంగార ♦ ములఁ జెలంగి
భార్గవీమృదుపాద ♦ పల్లవాగ్ర్యభక్తిపూర్ణలై చెన్నారు ♦ పుణ్యసతులుఁ
గీ. గలిగి పగయును వగయుఁ ♦ గలుషంబు ముదిమియును, సెగులు తెగులు లేక ♦ నిత్యభూతి
గలిగి మోక్షలక్ష్మి ♦ కాధారభూతమై, యతులమై వెలుంగు ♦ నప్పురంబు. 445
మహాలక్ష్మీపరిణయము, ఆ 1 పే 18.

కైలాసము

సీ. రసరసాయనసుధా ♦ రసనిర్ఝరంబులై, క్రమ్మంగ నలరారు ♦ కల్పకసులఁ
బరుసవేదులఁ బొంది ♦ హరికాంతిశిఖిఁ గ్రాఁగి, కనకంబులగు నయః♦కాంతశిలల
సురుచిరౌషధితృణ♦జ్యోతిప్రభాలీల, మాయించి వెలిఁగెడు ♦ మణిగణముల
బహులచింతామణి ♦ ప్రాసాదవృతభూమ, ణాంబరపానపా♦నాంగనాంగ
గీ. మాలికాంగలతానంద ♦ మందిరముల, బ్రమాఁ బండులు జేతులఁ ♦ మఱఁగియుండు
సిద్ధవిద్యాధరామర ♦ స్త్రీవిలాస, భాసితంబగు కైలాస ♦ పర్వతంబు. 446
కుమారసంభవము, ఆ 6 ప 979.

సీ. ఈకొండ పెఱయేలు ♦ లీశ్వరువృషభంబు, గోరాడుకూలము♦ల్లాడియొత్తు
నీగిరికుంజంబు ♦ లిందుశేఖరుదేవి, మెచ్చుపూఁబొదరులు ♦ మెఱయ మెఱయు
నీయద్రినెత్తంబు ♦ లీశతాండవరంగ, భూములై యసమాన♦భూతిఁ దనరు
నీపర్వతముతోఁట ♦ లిభదైత్యదమనుభూ,జను భృంగి కోయు పు♦ష్పములు పూచు
గీ. నీనగంబుక్రేవలు ప్రమ♦థేశ్వరులకు,రుద్రకన్యాసహస్రంబు ♦ రుచిరకేళి
సలుప నెలవులై యొంతయు ♦ నమరు ననిన, బొగడఁదగదె యీరాజిత♦భూధరంబు.
గీ. తలలు దఱిగిపూజించిన ♦ దర్పలీల, నెసఁగు వీరుఁడునీశైల ♦ మెత్తఁబోయి
బాహులిఱుకంగఁ దాల్మిని ♦ బాసికొని, దీనిగౌరవంబునకెద్ది ♦ మానవరయ. 448
హరివంశము, ఉత్తర. ఆ 6.

ఉ. భాసురలీలఁ గాంచిరి సు♦పర్వులు భక్తజనైకమానసో
ల్లాసముఁ గిన్నరీజనవి♦లాసము నిత్యవిభూతిమంగళా
వాసము సిద్ధగుహ్యకని♦వాసము రాజితభూవికాసికై
లాసముఁ గాంతినిర్జితకు ♦ లక్షితిభృత్సుమహాద్విలాసమున్. 449
సీ. ధాతువిచిత్రితో♦దాత్తరత్నప్రభా, సంగతోజ్జ్వలతుంగ ♦ శృంగములును
గిన్నరగంధర్వ ♦ కింపురుషాప్సరో,జననికరాకీర్ణ ♦ సానువులును
మానితనిఖిలవై♦మానికమిథునసం,ద్విహారకైకశుభప్ర♦దేశములును
గమనీయనవమల్లి ♦ కాసుమనోవల్లి, కామతల్లీలస♦త్కందరములు
గీ. నమరసిద్ధాంగనాశోభి♦తాశ్రమములు, విబుధజనయోగ్యసంపన్ని♦వేశములును
గలిగి బహువిధపుణ్యభో♦గముల నొప్పు, వినుతసుకృతములకుదండ ♦ వెండికొండ.
శా. ఆవిద్యాధరభర్త గాంచె హరనీ ♦ హారామృతాహాసమున్
శ్రీవిభ్రాజితమున్ నిరస్తగిరిజా ♦ సేవాగతాయాసమున్

దేవానీకవికాసమున్ శంభమహా♦దేవాంఘ్రిసంవాసమున్
భూవిఖ్యాతవిలాసముం ద్రిభువనీ♦పూతంబుఁ గైలాసమున్. 451

భాగవతము, స్కం. 4, 6 పద్య 133, 134, 485.

సీ. గంధర్వకామినీ ♦ గానంబు విని తల, లెత్తియాడెడుభుజ♦గేంద్రములును
భుజగఫణారత్న♦ముల దీధితులఁ బ్రకా,శించుతమస్సమా♦శ్లిష్టగుహలు
గుహలప్రతిధ్వనుల్ ♦ ఘుమఘుమయనఁబొలు, నిర్మలోదకముల ♦ నిర్ఝరములు
నిర్ఝరతటముల ♦ నిరుపాధికసమాధి, యోగనిద్రారతి ♦ నుండుమునులు
గీ. మునులతపములు నిర్విఘ్న♦ముగఫలింప, భక్తిరక్షించుకొనివచ్చు ♦ ప్రమథగణము
ప్రమథగణభామినీయుత ♦ పార్వతీవి,లాసములు గల్గి దనరు కై♦లాసనగము. 452

కాళహస్తిమాహాత్మ్యము, ఆ 4 ప 152.

సత్యలోకము

ఆ. అనఘ యింద్రలోక♦మునకంటె మీఁద ని,శ్శోక మగుచు బ్రహ్మ♦లోక మమరు
నది యనన్యదీప్త♦సదన మై తనదైన, వెలుఁగునను జగంబు ♦ వెలుఁగఁ జేయు. 453
చ. మనువులు ధాతలున్ మునులు ♦ మానుగ నుండుదు రందు లోభమున్
గినుకయుఁ దాపమున్ బగయుఁ ♦ గిల్బిషమున్ ఘనదుఃఖవైకృతం
బును జనియింప వీభువన♦ముల్ దెగునప్పుడు వాళి పొందద
వ్వినుతపదంబు దానియెడ ♦ వేడుక సేయుదు రింద్రముఖ్యులున్. 454

భారతము, ఆర. ఆ 6 పద్య 132, 133.

సీ. ఊపసృష్టిక్రమమెల్ల ♦ నొప్పించి బహుమాన,మంది వచ్చినకర్ద♦మాదిబుధుల
జనులకర్మశరీర ♦ సంఖ్య లెల్ల దినాంత,కమువేసి లిఖియించు ♦ కరణికులను
దమతమయాధిప♦త్యములు దీర హజార,మందుఁ గాఁపున్న యిం♦ద్రాదిసురుల
వినికివేళయటంచు ♦ వీణలతంత్రులు, సారించు తుంబురు ♦ నారదులను
గీ. దానవరుసలు వెంచు గం♦ధర్వగాయ,కులను జతగూడుసట్టువ♦కులము వారిఁ
గానిగట్టువియచ్చర♦కంబుకంధ,రలను జూచుచుఁ గక్ష్యాంత♦రములు గడచి. 455

దశావతారచరిత్ర.

సీ. ఏప్రోలువాణీశ♦రేధికాశోకంబు, శోకంబు వాదంబు ♦ సుడియ దెందు
ఏపురిరవికోటి ♦ ఘృణియాభోగంబు, భోగంబు మోక్షంబు ♦ పాసటయు కొందు
ఏపురంబంబర ♦ శ్రీపరమాకల్ప, మాకల్పము వసింతు ♦ రార్య లెందు
ఏపూస్మతల్లి యం♦హీనతరానంద, రానంద దక్షుకర్మ♦రక్షుల కెందు

గీ. సంతతవసంతసరసర♦సాలసాల, ఫలరసాలోలకీరాది♦పత్త్రిజాల
గదితబుధ్యజూపంబు ని♦ష్కల్మషంబు, నగుచు నవ్వీడు శోభిలే♦కలుషనెపుడు
అహల్యాసంక్రందనము, ఆ 1.

సత్యలోకమునఁగలనాట్యశాల

సీ. తోరంపుసాంబ్రాణి♦ధూపధూమము గట్టు, పగడాయబాబాల♦బారుదీర్ప
బంధురమురజాది♦ధింధిమిధ్వానంబు, బహుళగర్జావిజృం♦భణము నెఱప
వేలుపుమిన్నల♦వివిధభూషణకాంతి, శక్రచాపస్ఫూర్తి♦సవదరింపఁ
దిరువులగట్టుచి♦త్తరులమైమెచీగెలు, గ్రొక్కారుమెఱుఁగుల♦కోపుఁజూపఁ
గీ. బుష్పవర్షంబు వడగండ్ల♦పొలుపుఁ దెలుప, సారస్వరగీతి కామృతా♦సారమెసఁగ
వర్ష వేళను బోలు న♦వ్వనజభవుని, నాట్యశాలను దరిసె దా♦నవవిభుండు. 457
దశావతారచరిత్ర.

స్వర్గమందలిదోషములు

గీ. ఇందుఁ జేసినపుణ్యఁబు♦లెల్ల నందుఁ, గుడుచుఁ గానిమర్త్యునకందుఁ♦గడఁగిపుణ్య
మాచరింపంగఁ గాదు పు♦ణ్యావసాన, మగుడు భూమిక త్రోతురు♦మగుడనతని.
క. కడు మరఁగిన సౌఖ్యంబులు, విడుచుటఁ జిత్తంబు దుఃఖవివ♦శముగ మహిం
బడుఁ జూవె పుణ్యలోకం, బెడలిన మనుజుండు దేజ♦మేది యబలుఁడై. 459
భారతము, ఆర. ఆ 6 పద్య 135, 136.

ఇహపరలోకతారతమ్యము

క. ఇది కర్మభూమి భోగా, స్పద మాలోకమ్ము ధర్మ♦పరులకు సులభం
బది సత్యశౌచసౌజన్యదయాదులు లేనివారి♦కప్రాప్య మగున్. 460
క. ఈలోకము దుఃఖబహుళ, మాలోకము భూరిసుఖని♦రంతర మం దే
జాలియును లేక యొండొరు, లెన్నఁగఁ బొందియుండు♦దురు జను లనఘా. 461
గీ. హాస్తిమశకాంతరము గల♦దరసిచూడ, వాసప్రహాశయ్యాసన♦వసనగంధ
మాల్యతౌర్యత్రికారామ♦మానినీజనాదిసుఖసాధనములకు♦నందు నిందు. 462
భారతము, శాంతి. ఆ 4 పద్య 110, 111, 112.

భువనములు

గీ. సాల మున్నతి భూర్భువ♦స్స్వర్మహర్జ, నతపస్సత్యములు శేయ♦మైన్న నతల
వితల సుతల తలాతల♦తతి రసాతలము మహాతల బలిసద♦నము లెఱుంగు. 463
హంసవింశతి, ఆ 5 ప 91.

—♦ బ్రహ్మవిష్ణుమహేశ్వరలోకములు ♦—

క. ముందటిది బ్రహ్మలోకము, సందర్శింపుము త్రినేత్ర♦శర్మ! ధరిత్రీ
బృందారక! యిది పరమా,నందస్థానంబు ద్రుహిణు♦నకు నెల వగుటన్. 464

గీ. ఊర్ధ్వ కెనిమిది కోటుల ♦ యోజనముల, బొడువునందుండు నీధాత్రు♦భువన మనఘ
యీ ప్రమాణంబుననయుండు ♦ నిందుమీఁద, విష్ణులోకంబు సతతవ♦రిష్ణు వగుచు

సీ. సంశితాచారపర! దాని ♦ సంస్తుతింప, మాకశా డచ్యుతునకుఁ దా♦మరసభవున
కైన శంభున కైనను ♦ నహివిభునకు,నైన గీష్పతికైనను ♦ నలవిగాదు. 455

కాశీఖండము, ఆ 4 ప 288, 292.

—♦ సూర్యలోకవర్ణనము ♦—

సీ. సిద్ధాంతసంశుద్ధి ♦ సిద్ధసంఘాతంబు, విధ్యుక్తపరిపాటి ♦ విబుధకోటి
చాటుధారాప్రౌఢిఁ ♦ జారణవ్యూహంబు, కిన్నరవ్రాతంబు ♦ గీతసరణి
ఖచరసంఘము విశ్వం♦భరుపచారవైచిత్రి, యాతుధానశ్రేణి ♦ యధికభక్తి
గరుడలోకము నతి♦సాదరవాక్యంబున, నేకాగ్రమతి దంద ♦ శూకసమితి

గీ. ప్రతిదినంబును బ్రాతరా♦రంభవేళ, నిర్నిబంధననిరుపాధి ♦ నిరవగాధ
నిర్నిరోధనిరాఘాట ♦ నిరుపమాన, భక్తిసంభజియింతు రీ ♦ పద్మబంధు. 466

సీ. సంచారలోలుఁడౌ ♦ జగదుపక్రియకునై, సమధికస్థైర్యంబు ♦ జరుపుఁ గాని
జనులదృష్టికి వెక్కు♦సంబై విభాసిల్లు, లోఁగఁ జైతన్యంబు ♦ నీనుఁ గాని
సంతాపహేతువౌ ♦ సంయమిశ్రేణికి, నిర్వాణలీల యీ ♦ నేర్చుఁ గాని
ఖరరుచిత్వముఁ బూనుఁ ♦ గాలక్రమంబున, శీతలామృతము వ♦ర్షించుఁ గాని

గీ. ప్రాగవస్థాభ్యధికతరో♦పర్యవస్థ, నతిశయిల్లుచు భువనంబు ♦ లఖిలములును
వారకల్పాంతసత్కృపా ♦ వైభవమున, ననఘ! రక్షించుచుండు నీ♦యబ్జహితుఁడు.

కాశీఖండము, ఆ 3 ప 174, 175.

—♦ చంద్రలోకము ♦—

సీ. ఆవేశమార్గంబు ♦ లఖిలేంద్రియములకు,శృంగారరససము♦జ్జీవనములు
శంబరాంతకభుజా ♦ జయకీర్తిమహిమలు, కోకదంపతికి దృ♦క్శూలశిఖలు
బ్రహ్మాండపురవీథి ♦ రత్నతోరణములు, యామినీకర్పూర♦హారలతలు
నీరజాధ్వాంభోజి ♦ నీలిసాంబరములు, కుముదకాననముల ♦ కూర్మిచెలులు

గీ. [illegible]ళికంఠాట్టహాసంబు ♦ గర్వరేఖ, కైటభారాతినవనాభి ♦ కమలశోభ
చంద్రికలు గాముమన్నవి ♦ సాంద్రలీల, భువనమిదివొద్ది పరమభా♦గవతులార.

మ. మధురాపట్టణవిప్రముఖ్య! శివశ♦ర్మా! వేదశాస్త్రాగమాం
బుధిచంద్రోదయ! చంద్రలోకమిది యీ♦ప్రో లేలుచుండున్ గళా
నిధి యాత్మీయమయూఖకందళశిఖా♦నిష్ఠ్యూతధారాసుధా
విధులన్ భానుగభస్తితప్తమగు నీ♦విశ్వంబు రక్షించుచున్. 469

కాశీఖండము, ఆ 4 ప 169, 171.

—♦ అంగారకలోకము ♦—

గీ. ప్రాంచముద్రమహాస్థాన♦పదమునందుఁ, గంబశాశ్వతకేశోప ♦ కంఠభూమి
నిష్ఠ నంగారకేశుఁ బ్ర♦తిష్ఠసేసి, కాంచె నీలోకమేలఁ నం♦గారకుండు. 470

కాశీఖండము, ఆ 4 ప 245.

—♦ బుధలోకము ♦—

సీ. ప్రతిబింబమో కాని ♦ రజనివల్లభుని క,ధ్యాహారమో కాని ♦ యమృతరుచికి
వినిమయంబో కాని ♦ విధున కన్యాదేశ,మో కాని యత్రినే♦త్రోద్భవునకు
వీప్సయో కాని శ్రీ♦విలుకానిసఖునకు, నామ్రేడితము కాని ♦ యబ్జజునకు
నవతారాంతరము కాని ♦ యరవిందవైరికి, సారూప్యమో కాని ♦ చందమునకు
గీ. ద్రుమిక యీనాడ్చినవాఁడు భ♦ర్గనికిరీట,కోటి కాభరణంబైన ♦ కువలయాప్త
మిగులఁజక్కనికొడుకం ద్రు♦మించినడుమ, గ్రహములం దీతఁ డెవ్వంచు♦ గణములాత.

కాశీఖండము, ఆ 4 ప 191.

—♦ బృహస్పతిలోకము ♦—

క. అదె వీక్షింపు బృహస్పతి,పదము ధరామరవరేణ్య ♦ బహువిధశుభసం
పదలకు నాస్పద మీతఁడు, చదివినవాఁ డర్థశబ్ద♦శాస్త్ర మఖిలమున్. 472

కాశీఖండము, ఆ 4 ప 247.

... ...

—♦ శనైశ్చరలోకము ♦—

ఉ. పాండురపద్మలోచనుని ♦ పార్శ్వగులార! మహాత్ములార! మా
ర్తాండసమానులార! యిదె ♦ ప్రాంతమునందు సముజ్జ్వలప్రభా
మండలమధ్యవర్తియు స♦మగ్రవిలాససమన్వితంబునై
రెండవనాగలోకమన ♦ దృష్టికి నింపొనరించె నెంతయున్. 473
గీ. సంశితవ్రత! యిది శనై♦శ్చరునిలోక, మితఁడు గ్రహములలోనెల్ల ♦ నతిబలిష్ఠుఁ
డిమ్మహాత్ముని శుభచరి♦త్రమ్ము వినుము, విశదముగఁ జెప్పెదము నీకు♦ విస్తరించి.

కాశీఖండము, ఆ 4 ప 258, 259.

—♦ నిర్ఋతిలోకము ♦—

గీ. తీర్థములయందు విధి మూఁడి ♦ తెగినపుణ్యులనఘ! యీలోకముననుండు ♦ రాత్మహాని
యొక్క కాశీపురంబునఁ ♦ దక్కనొండు, తీర్థములయందుఁ బాపంబు ♦ దెచ్చునంద్రు
సీ. వింధ్యాద్రినడుమ ని ♦ ర్వింధ్యాతటంబునఁ, గానలో నొక్క ప ♦ క్కణము గలదు
పింగాక్షుఁ డనియెడు ♦ పేరివాఁ డావెంటఁ, బల్లె యేలెడు భిల్ల ♦ పరివృఢుండు
ఘోరకర్మపరాఙ్ము ♦ ఖుం డక్కిరాతుండు, వ్యాఘ్రాదిదుష్టస ♦ త్త్వములఁ దక్క
దండింపఁ డితరస ♦ త్త్వముల నేణాదుల, నాఖేటమార్గంబు ♦ నంద బ్రతుకు
గీ. విశ్వసించిన నీరు ద్రా ♦ విననుఁ నిద్రఁ బోయినను జాలుకొన్నను ♦ బొర్లుచున్నఁ
దెవులువడ్డను గుంటైన ♦ విటుచెడినఁ, జంపఁ డనుకంప నెట్టిహిం ♦ సప్రింబు సైనరేని
సీ. ఫలమూలములఁ జాప ♦ పక్వాశనంబుల, దధిపయఃక్షౌద్రాజ్య ♦ తక్రములను
శిశిరాంబువులఁ దృప్తిఁ ♦ జేయుసంబడమిచ్చుఁ, బాదరక్షలు వాత ♦ పత్త్రములును
దాళవృంతములు వ ♦ స్త్రములు గోవణములు, నొసఁగు రోగార్తుల ♦ నుపచరించుఁ
దస్కరబాధనొం ♦ దకయుండ నెడరైన, యటవీస్థలంబున ♦ ననుపఁ బెట్టుఁ
గీ. తీర్థములు పోవువారికి ♦ దివసదివస, మట్లు విశేషించి కాశికి ♦ జరుగునట్టి
పుణ్యులకుఁ జేయుసత్కార ♦ ములు నెరవుగఁ, బింగళాక్షుండు శబరరా ♦ ట్పుంగవుండు.
గీ. సంతతంబును నాశీర్వ ♦ దింతురతనిఁ, దీర్థముల కేఁగువారు సం ♦ తృప్తి నొంది
యగ్నిహోత్రాంతములను జ ♦ పాంతములను, భోజనాంతములనుదృప్తి ♦ పూర్వకముగ.
క. ఇతఁడివ్విధమునఁ బింగాక్షుఁడు సంతతము తీర్థ ♦ యాత్రాపరులన్
రక్షింప నటవి నగరస్పృక్షుండై యుండెఁ గొన్ని ♦ దినములు పేర్మిన్. 479

కాశీఖండము, ఆ 4 ప 58, 63.

—♦ వరుణలోకము ♦—

గీ. వరుణదేవునిలోకంబు ♦ ధరణిదేవ, యిందు నుండెడు పుణ్యాత్ము ♦ లెవ్వరనిన
వాపికాకూపకాసార ♦ వారిపద్మ, వాటికోద్యానకల్పనా ♦ వ్యాప్తిపరులు. 480
సీ. తరుణేందుమౌళిపై ♦ ధారాంబుకుంభంబు, నియమవ్రతంబుగా ♦ నిలిపినారు
తనియఁ దియ్యనిపంచ ♦ దారపానకములు, భూసురోత్తములకుఁ ♦ బోసినారు
చల్లఁగా నెడనెడఁ ♦ జలిపందిరులు పెట్టి, యధ్వనీనులదప్పి ♦ యార్చినారు
దీర్ఘయాత్రాపరా ♦ ధీనమానసులకు, నుదకుంభ్యుపానత్తు ♦ లొసఁగినారు
గీ. వెల్లిలో వేయుపాయంబు ♦ వెంటనైన, మునుఁగకుండంగ జంతువు ♦ మనిచినారు
గావునన వరుణలో ♦ కంబునందు, నిందువేడుక సుఖియించు ♦ చుందువారు! 481

గీ. పుణ్యతటినుల కవతార ♦ భూములందు, శిలలసోపానపఙ్క్తులు ♦ చేర్చినారు
జనులసంకిళ్లు విడిపించి ♦ పనిచినారు, వరుణలోకంబునందున్న ♦ వారలనఘ! 486
కాశీఖండము, ఆ 4 ప 65, 67.

—♦ ఈశానలోకము ♦—

గీ. అలకయావలమహోదయ ♦ మన్పురంబు, బ్రాహ్మణోత్తమ! యీశాను ♦ రాజధాని
యందు నుందు రజైకపా ♦ దాదులైన, పదియు నొక్కండ్రు రుద్రులు ♦ పారిషదులు.
సీ. ఫాలభాగములనం ♦ బకము లందఁటికిని, నవతంసశశిరేఖ ♦ లందఁటికిని
డమరుఖట్వాంగఖే ♦ టకము లందఁటికిని, హస్తిచర్మపటంబు ♦ లందఁటికిని
శ్యామకంఠప్రదే ♦ శమ్ము లందఁటికిని, నాపవాహ్యవృషంబు ♦ లందఁటికిని
బవమానభుక్కలా ♦ పంబు లందఁటికిని, నాపాండుదేహంబు ♦ లందఁటికిని
గీ. సందఁటికి నగ్నితాపత ♦ స్తారకూటు, పాటలచ్ఛాయఘనజటా ♦ బంధనములు
దేటగొనఁజూడు మీశాను ♦ దిక్కునందు, బ్రాహ్మణోత్తమ! రుద్రులు ♦ పారిషదులు!
కాశీఖండము, ఆ 4 ప 164, 165.

—♦ ధ్రువపదవర్ణనము ♦—

సీ. త్రైలోక్యమంటప ♦ స్తంభసంభారంబు, గగనలక్ష్మీకంఠ ♦ కనకభూష
బ్రహ్మాండకేతకీ ♦ పాదపప్రసవంబు, గంగాతరంగిణీ ♦ క్రౌంచఖగము
బలిదైత్యమఖవాంఘ్రి ♦ పంకేజనఖరంబు, తారకావళితులా ♦ దండయష్టి
ధాతృలోకద్వార ♦ దంతకవాటంబు, గ్రహమండలీపశు ♦ గ్రామవేది
గీ. తారకాశింశుమారకా ♦ కారుఁడైన, యాదినారాయణునితోఁక ♦ యలఁతి విప్ప
దప్పకీక్షింపు ధరణీబృం ♦ దారకేంద్ర, వివిధకల్పపరంపరా ♦ ధ్రువుని ధ్రువుని 489
కాశీఖండము, ఆ 4 ప 277.

—♦ పాతాళము ♦—

సీ. అయుతయోజనసువ ♦ ర్ణాశ్వత్థగహనశాఖో,లత్పన్నగము విత ♦ లంబు సొచ్చి
ఫలితకాంచనశమీ ♦ పాదపచ్ఛాయావి,లాసవాసము సుత ♦ లంబు గడచి
శాతకుంభరసాల ♦ సాలచిత్రాసేక,తరుసంకులము మహా ♦ తలము దాఁటి
మరకతమాణిక్య ♦ మయచందనద్రుకాం,తారాంతరము రసా ♦ తలము వెడలి
గీ. కనిరొకొ భోగవతీతీర ♦ వనవిహార, హాటకేశ్వరభవనడో ♦ లాధిరూఢ
గూఢపాతక్కన్యకాగాన ♦ గుంభమాన, తాళకోలాహలమ్ము పా ♦ తాళతలము. 490
జైమినిభారతము, ఆ 7 పద్య 70.

చ. విలసదనంతరత్నరుచిశ్రీవిస్ఫురితి భూగగనాంతరాళమై
బలవదహీనభోగిచయ భాసురపద్ధతి నాకలోకమై
సలలితచక్రిచాయతర సంశ్రయరూఢిసుధాంబురాశియై
బలినిజసద్మమై వెలసి ప్రస్తుతి కెక్కె రసాతలం బొగిన్. 491
షట్చక్రవర్తిచరిత్ర, ఆ 6 పద్య 16.

నరకభేదములు

సీ. రౌరవం బనఁగ ధరాస్థలిక్రింద మహారౌరవం బన నవ్వల దాని
కావల విను కంటకావనం బన నుండుఁ, గ్రమవృత్తిఁ బేర్చు దుఃఖములు గలిగి
యగ్నికుండంబు నానటు పంచకష్టంబు, నాఁ గలవిట్టున్న నరకతలము
లైదందు పాపక్రియాతారతమ్యంబు లూహించి యంతకుం డునుపఁ బనుచుఁ
గీ. దగినయెడలఁ బాపాత్ములఁ దద్భటాళి, దహనకర్తనబంధన తాడనములఁ
బఱుప వారలఁ గుక్కలు గఱచుఁ గ్రిములు, దొలుచు గ్రద్దలు నొప్పించుఁ దుండనిహతి.
ఉ. ఆమ్మెయిఁ బాపముల్ వొలియ నంతకు దుఃఖము లంది కీటజ
న్మమ్ములఁ బక్షియోనులఁ గ్రమంబునఁ బొంది మృగత్వమానుష
త్వమ్ములఁ బోలెఁ బొందుదురు వారినుమెంతయుఁ గ్రాఁగి కల్మష
త్వమ్ము దొఱంగుమాడ్కిఁ నవతామరసప్రతిమానలోచనా. 493
భారతము, ఆ 5 పద్య 170, 172.

గీ. రౌరవం బనఁగను మహారౌరవ మనఁ, గాలసూత్రంబు గుంభిపాకం బనంగ
నంధతామిస్రమనఁగ సంహార మనఁగ, నారకంబులు మఱియు నెన్నంగఁగలవు.
కాశీఖండము, ఆ 3 ప 155.

సీ. రౌరవంబును మహారౌరవంబును నసిపత్రవనము కాలసూత్రకూప
మంధతామిస్రలాలాంబు సేవనములు, కంటకంబు నధోముఖంబు కూట
శాల్మలియును విశసనమయఃపాత్రభం,జనము తప్తాగ్ని సేచనము తైల
భాండమజ్జనమగ్ని కుండగోపనశిలా,భక్షణంబులు క్రిమి భక్షణంబు
గీ. రాక్షసకరాళమును వికరాళమును వి,ధుంతుదము కుంభిపాకంబు ధూమగర్త
మనఁగ నిరువదియొక్కటి యైనయట్టి, ఘోరనారకబీభత్స కూపములను. 495
శ్రీరంగమాహాత్మ్యము, క. వ. ఆ 8.

రౌరవవర్ణనము

సీ. ద్విసహస్రయోజన విస్తారమును జాను, దఘ్నంబునైన గర్తమున నుండి
యనలకీలంబులు గనగనఁ గనలంగ, దారుణంబైన యా రౌరవంబు

నడుమఁ గింకరులచే ♦ విడువంగఁబడి వడి, నొఱలుచు నలుగడఁ ♦ బఱవఁ జరణ
యుగము నీఱగుచును ♦ మగుడంగ మొలచుచు, నుండ హాహాకృతు♦లుడుగకడర
ఆ. ఘోరదుఃఖ మొక్క యహోరాత్రమమ్మయి♦ననుభవించి యంతఁ ♦ జనుట వాయ
వేయియోజనముల ♦ వెడలుపుగలవహ్ని, యందు జిట్టువైతు♦రరని నెత్తి.

మార్కండేయపురాణము, అ 2 ప 48.

—♦ మహారౌరవవర్ణనము ♦—

సీ. విను చతుః, పంచయో♦జనవిస్తృతమ్మును, దామ్రమయమ్మునైన ♦ దారుణాగ్ని
తప్తమై విద్యుదు♦ద్దామప్రభాజాల, దేదీప్యమానమై ♦ తేజిమాడ
రౌక యత్యంతభై♦రవమగుచుండు మహారౌరవంబందు ♦ యమునిభటులు
కాళ్లుసేతులుపట్టి ♦ కట్టివైచినఁ బడి, వృకములు బకములు ♦ వృశ్చిక ఘళ
గీ. కములుం గాకు ఉలూకముల్ ♦ గ్రద్దలు తినఁగఱచుచును తపహ్యమానులై ♦ యతులదుఃఖ
మనుభవించి వెడలుదురు ♦ హాయనాయు, తార్జితంబైన దురితంబు♦లడఁచి నరులు.

—♦ తమోనరకము ♦—

మ. అతిఘోరంబు తమోభిధాననరకం♦బందుండి దుష్కర్ములు
గ్రతమశ్శితనిరుద్ధులై యొఱలుచున్ ♦ గంపించుచున్ క్షుత్తృషా
హతి శోషించుచు శైశిరానిలవిభి♦న్నాన్యోన్యదేహోత్థశో
ణితమద్యంబులు ద్రావుచున్ నిరయవ♦హ్నిం గాంతురేణస్థితిన్.

—♦ నికృంతననరకము ♦—

చ. అయిదు నికృంతనాఖ్యనిర♦యంబది యందుఁ గులాలచక్రముల్
దిరుగుచునుండు వానిపయిఁ♦దెచ్చి యఘాత్ములఁ బెట్టి కాలకిం
కరు లొగిఁ గాలపాశములఁ ♦ గాళులనుండి శిరంబుదాఁక భీ 499
కరముగఁ దెంచుచుందురు ♦ ఖండము లెప్పటిరూపుదాల్చఁగన్.

—♦ అప్రతిష్ఠనరకము ♦—

గీ. అప్రతిష్ఠాఖ్యనరకంబు♦నందు దుష్టనరునిఁ ద్రిప్పుదు రొగిఁ గాటు♦కములఁ గట్టి
పెక్కువేలేండ్లు నెత్తురుల్ ♦ గక్కుటొచ్చనములఁ ద్రేవులునరలివ♦త్త్రములఁ ద్రేలు.

—♦ అసిపత్త్రవననరకము ♦—

సీ. అసిపత్త్రవననిర♦యంబు సహస్రయో, జనవిస్తరము పటు♦జ్వాలనమయము
దానిమధ్యమున శీ♦తలమును ససిరూప, దలఫలకలితంబు ♦ బలవ దుగ్ర

సాగమేయాయుత ♦ స్వనసంకులమున్నై, పెనుపొంది యొక మహా ♦ వనము వోలుచుఁ
బాష్పధారాబహిరగ్నిఁ ♦ బడి తనువులు గాగి, పవముదాయుగఁ జని ♦ తానిలహాలిని
గీ. తాలు నాతులతోఁకున ♦ ప్రసన్న యొడళ్ళులవనిఁ గూలంగఁ గుక్కలు ♦ కవిసికఱవ
బహువిధంబుల నలుగుల ♦ పడుదు రింకఁ, దప్తకుంభంబు దారుణ ♦ త్వంబు వినుము.

—♦ తప్తకుంభనరకము ♦—

క. ఉడుగక యనలము మండఁగ, నుడుకుచు నూనియలు నిండి ♦ యుష్ణకటవలన్
వడిదువ్వక్కర్మలఁ గింకరు, లిడుదురు దలక్రిందుగాఁగ ♦ నెత్తి యణఁపఁగన్.
చ. తలలును నెమ్ములున్ బగుల ♦ దండధిశోణితమజ్జతోయముల్
గలయఁగఁ జర్మమాంసములు ♦ గ్రక్కున ముద్దలుగట్టఁ జీరి గ్ర
ద్దలు వడిఁ బీకఁ గింకరులు ♦ దర్వులఁ ద్రిప్పఁగఁ బ్రాణవాయువుల్
వెలువడకుండఁ బాపులను ♦ వేఁతురు దారుణతైలవహ్నులన్.

మార్కండేయపురాణము, ఆ 2 ప 65—71.

—♦ యమకింకరులు ♦—

క. కింకరుల ధర్మరాజవశంకరుల దురంతదురిత ♦ సమధికజనతా
శంకరుల సకలలోకభయంకరులం గనిరొ నింద్రి♦యాకులుఁ డగుచున్.
క. ఘాతుకుల దండదండిత, పాతకుల మహోగ్రకర్మ♦భరనిష్కరుణా
జాతకులఁ బ్రేతనాయక, దూతకసంతతుల నతఁడు ♦ దూరమునందున్.
మ. కనియెన్ బ్రాహ్మణుఁ డంత్యకాలమున వీఁ♦కన్ రోమనిష్ఠ్యూతులన్
ఘనపీనోన్నవికారవక్త్రవిలస♦ద్గర్వోత్కటోపేతులన్
జనసంత్రాసకరోద్ధతాయతసుపా♦శశ్రేణికాహేతులన్ 505
ఘనసన్నాస్త్రవిభీతులవ్ ముపుర నా♦త్మోపేతలన్ దూతలన్.

భాగవతము, స్కం. 6 పద్య 68, 70.

నరకలోకవర్ణనము

సీ. ఎఱ్ఱఁగాఁ గాఁగిన ♦ యినుపకంబములతోఁ, గట్టినగమగమఁ ♦ గమరువారిఁ
గ్రాఁగెడు వడఁదమం♦గలములఁ బొరఁటిన, పెల్లునఁ బెరపెరఁ ♦ బ్రేలువారిఁ
గండలు వెసఁ జెక్కి ♦ నంట్లను గోళ్ళవులఁ, జూఁడినఁ జూఱచూఱ ♦ బ్రుక్కువారి
గుడిసాలు గైకొని ♦ గుండెలు కుళ్ళంగ, మోఁదిన మురఘుర♦ములుగువారి

గీ. ముడియకట్టులక్రియఁ గట్టు♦వడినవారి, నోలిఁ దలక్రిందుగా వ్రేలు♦చున్నవారిఁ
జూపి దుర్వర్తనములకుఁ ♦ జొరవు మనుమఁ, డిత్రగుప్తుండు బుద్ధులు♦ చెప్పిపుచ్చె.
దశకుమారచరిత్రము, ఆ 3 పద్య 16.

కవిరాజ. ఒక్కనిచేత నిమంత్రితుఁడై మఱి♦యొక్కనిశ్రాద్ధమునందు మదిన్
మ్రొక్కకపోయి భుజించినవిప్రునిఁ♦జూడు ఖగంబులు చీరెముఁ బెం
పెక్కిన సాధుజనంబులమర్మము♦ లెప్పుడు దూఱఁగనాడుఖలున్
ద్రొక్కి ఖగంబులు ముక్కున నంగము♦ దూటులు పుచ్చుచునున్న వొగిన్.

సీ. కొండీనివాలుక ♦ రెండుగాఁ జీరెడు, నల ఖగంబులఁ జూడు ♦ మవనినాథ
పూయమూత్రపురీష ♦ పూర్ణగర్తంబున, మునుఁగుచున్నాఁడదో♦ ముఖత నొంది
జననీజనకగురు ♦ జనుల కవజ్ఞఁ జేసిన దుర్మదాంధుండు ♦ వినుము దేవ
తాతిథిపితృవహ్ని ♦ భూతపక్షివ్రజాభ్యాగతభృత్యజ♦నావళులకు
గీ. నిడక యన్నంబు మును దాన ♦ కుడిచినట్టి, పాపకర్ముండు పర్వత♦ప్రతిమతనుఁడు
సూచినూత్న్మముఖుండునై ♦ క్షుత్పిపీడ, నొంది చీముబంకయు ద్రాను♦చున్న వాఁడు.

గీ. ఒక్కబలిలిన విప్రునఁ ♦ గొరనకైన, విషముగలిఁ గూడి డిసతండు ♦ పిట్టఁగుడుచు
యాత్రికనతో నవచ్చిన ♦యతనికన్న, మిడక భుజియించి శ్లేష్మంబుఁ♦ గుడుచునిత్తఁడు

ఉ. ఎంగిలితోడ గోవును మ♦హీసురవహ్నుల నంటినట్టియా
వెంగలికేలుకుండశిఖి ♦ వేమఱుఁ గాల్చెద రట్లు కైరవా
ప్తుం గమలాప్తుఁ జుక్కలను ♦ బోలఁగఁ జూచినవారికన్నులం
దింగలమిడ్డవారదె స♦రేశ్వర కర్మఫలంబు దప్పునే.

మ. జననిం దండ్రి సహోదరుం జెలియలిన్ ♦ జ్ఞాతిన్ గురున్ వృద్ధు వి
ప్రుని గోవున్ శిఖి నల్కఁదన్నినయతి ♦ క్రూరాత్మపాదంబులన్
ఘనతీవ్రానలతప్తశృంఖలనొగిన్ ♦ గాఢంబుగాఁ గట్టి ప
ట్టినవాఁడుం దొడబంటినిప్పుకలలో ♦ డిందున్ మహీవల్లభా. 511

సీ. శాకమాంసము పాయ♦సము పులగంబును, నాదిగా దేవయో♦గ్యాన్నచయము
దగినసంస్కృతిచేయ ♦ కొగి భుజించినవాని, నవనిపైఁ బడవైచి ♦ యంగకంబు
నదె మునిపండ్లఁజీఁ♦కెద రంతకునిభటుల్, దేవతాగమగురు♦ద్విజుల నింద
సేయ వినినవారి ♦ చెవుల సూదులుగాల్చి, యొండొండఁ గూర్కు♦చున్నవారు
గీ. క్రోధలోభాత్ములై రచ్చ♦కొట్టమును సు, తాలయంబును బ్రపయును ♦ గూలఁద్రోచి
యుపవని తత్త్వెపవు లోభి♦యైనసకల, సుకృతవిక్రయు నఱిచెద♦రస్నదఖపథిప

క. మున్నొకనికిచ్చి యొసఁగక, గన్నియ మఱి యిచ్చినట్టి ♦ కష్టుఁగుశత్రు
చ్ఛిన్నాంగుండై తేలుచు, నున్నాఁడదె క్షారనది న♦నూనార్తిమెయిన్.

సీ. తెగి మాతృమర్కగో♦ద్విజులకు నెదురుగా, నాచరించినతుచ్ఛ♦నట్లు కాక
ముఖు నాటఁ బొడుచు రా♦ముక్కులఁ బ్రేవులు, గఱవున నాలిని ♦ గన్నప్రిజల
విడిచి తా నొక్కఁడు ♦ కడుపుఁ బ్రోచికొనినఖలునిపండ్లన్నియు♦డులిచియొదలు
దఱిగి కండలునోరఁ ♦ గ్రుక్కిగొద రదె భీతి, శరణంబుఁ జొచ్చిన♦నరుని లంచ

గీ. మర్థితోఁ గొని యొప్పించి♦నట్టియధము, నధికదారుణతరఘటీ♦యంత్రపీడ
నలచుచున్నవా రింతయు ♦ యమునిభటులు, చూచితే పాపఫలముల♦సొంపులధిప

క. ఇల్లడగొని యాఁచికొనిన, ఒల్లిదు లదె యిటియఁగట్టఁ♦బడి కీటకముల్
పెల్లుగఁ దేల్లు గాకులు, తల్లడపెట్టంగ నొఱలె♦దరు నోరెండన్.

తరల. తనువు లెంతయు వ్రిస్సి నెత్తురు ♦ ధారలై తొరఁగంగ ని
య్యమపముండులబూరువు ల్వైన♦నెక్కఁడ్రోవఁగఁ జీలువా
ర్మమజాఘ పరాంగనాకుచ♦మండలీపరిరంభణం
బును దివాసురతంబుచేసిన ♦ భూరిపాపపరాయణుల్.

క. మనుజేశ్వర విను శ్రాద్ధంబునఁ దమలోఁదారు గలసి ♦ భోజన మొనరిం
చినభూసురు లొండొరుల వ[illegible] లాలలురక్తములను ♦ ద్రావుట కంటే.

క. చెలులును నతిథియు నిజభృత్యులు చూడఁగ సురుచిరాన్న♦మొక్కఁడు వడిని
మ్ములఁ గుడిచిననరుఁ డిదె నిప్పులు మ్రింగెడు వృకనికాయ♦ములు వీఁపు దినన్.

చ. అనఘ కృతఘ్నుఁడైనమను♦జాధముఁ డోలినతప్తకుంభవే
దనలఁ గరంభవాలుకల♦తాపములన్ బహుయంత్రపీడనం
బున నసిపత్త్రఖండనస♦ముద్ధయాతనఁ, గాలమాత్రకృం
తనకృతతీవ్రదుఃఖమునఁ ♦ దక్కఁడు నిష్కృతివీని కెన్నఁడో.

చ. వినుము పసిండిముచ్చిలుట ♦ విప్రునిఁ జంపుట గల్లుద్రావు చే
పున గురుపత్నిఁ జెందుట ప్ర♦ఘాతతరాఘము లెందు వీనిఁ జే
సిననరుఁ డుండుఁ బుట్టుఁ బెను♦జిచ్చిడి వెక్కసహస్రవర్షముల్
ఘనతుఁ గాల్పఁ బుట్టుభువిఁ ♦ గ్రమ్మఱఁ గుష్ఠమహాక్షయాంగుఁడై. 519

గీ. చచ్చి మఱియును నరకాగ్ని ♦ వెచ్చుచుగుడఁ, బుట్టుతుయకుష్ఠబాధలఁ♦బొందుచూన
జేఁద్రకల్పంబుకుదిసాఁక ♦ నిట్లు తిరుగుచుండుఁ బాతకియైనయా♦తండు వినుము.

మార్కండేయపురాణము, ఆ 2 ప 32, 108.

సీ. అస్త్రవిక్రయులు దే♦వాధికారులు సురాపానవర్తనులు గో♦బ్రాహ్మణాంగ
నాహంత లన్యకాం♦తాపరాయణులు విశ్వాసఘాతుకు లనా♦చారనిరతు
లనృతవాక్యులు సజ్జ♦నాపవాదులు గురుద్రోహులు పిశునతా♦మ్యాతరతులు
గృహదాహకులు విష్ణు♦కీర్తనద్వేషులు, శివదూషకులు కుల♦శ్రీవిదూర
ఆ. లంతుఁగానిసతుల ♦ ననురక్తిఁ బొందిన, ఖలులు బాలవృద్ధ♦గణము లుండ
భుక్తిఁగొన్న దుష్ప్ర♦భులు నేఁగుదెంతురు, ప్రతిదినంబు నాదు ♦ భవనమునకు.
సీ. కూటసాక్షులు హీన♦కులసేవకులు వృష, లీపతు లన్యధ♦నాపహరణు
లన్వయచ్యుతులు ర♦ణావనివిముఖులు, చౌర్యవర్తనులుపా♦షండమతులు
సుకృతవిక్రయులు భూ♦సురగురుద్వేషులు, శరణాగతావన♦విరహితులును
మిత్రఘాతుకులు స్వా♦మిద్రోహు లాశ్రిత, జనవిసర్జనులు వి♦షప్రయోగు
గీ. లాదిగాఁ గల్గు పాపాత్ము♦లనుదినంబు, మనుజలోకంబునందుండి ♦ మత్పురమున
కన్నిత్రోవల నమ్ముద♦న్యర్థ్యగముల, సంఖ్య లేకెంతు రసురగని ♦ సందడులను.
రుక్మాంగదచరిత్రము, ఆ 1 ప 163—164.

సీ. పాదంబు లిరుచేతఁ ♦ బట్టి గుంజుండు జర్జరితంబుగా వీనిఁ ♦ జట్టుత్రాళ్ళ
మెడ మెట్టి గోర్గొండి ♦ మెటికిపుచ్చుఁడు వీని, గ్రుడ్లుచెక్కులనెత్తు♦రులు స్రవింపఁ
గడికండలుగ వీని ♦ కంఠంబు వ్రేయుండు, నరసానఁ బట్టిన ♦ ఖడ్గధారఁ
బలుత్రాళ్ల బంధించి ♦ తలక్రిందుగా వ్రేలఁ, గట్టుఁడు వీని వృ♦క్షంబుకొమ్మ
గీ. అంపమునఁ వీని కంఠంబుఁ ♦ ద్రెంపివిడుఁడు, మడమతాఁపుల వీని మ♦ర్మముల నొంప్రుఁ
డెఱ్ఱఁగా నగ్నిఁ గాఁగిన♦యినుపయిసుకఁ, గులికిపోయుఁడు వీని ము♦క్కున జెవుల.
గీ. పరకళత్రంబుకు చకుంభపాళియందు, నఖముఁ దివిచిన పాపాత్ము♦నఖమునందు
నెఱ్ఱఁగా నగ్నిఁగాచిన ♦ యినుపసూది, యుగ్రదృష్టిని జొన్పుఁ డ♦త్యాగ్రహమున.
కాశీఖండము, ఆ 3 ప 152, 153.

క. ఎడ తెగక ముజ్జగంబుల, కడపల నయ్యాన్యదిశను ♦ గదలక నిలుచుం
గడుఘోరములుగ నరకము, లడరంగా నంతరాళ ♦ మందుల నధిపా.
క. పరపుత్త్రికళత్రంబులఁ, బరికింపక యపహసించు ♦ పాపాత్ముఁడు దు
ష్కరపాశబద్ధుఁడై యము, పురుషులచే నధికబాధఁ ♦ బొందుచు నుండున్.
క. పరకాంత నెవ్వఁడేనిం, బురుషుం డుండఁగ నొలిఁగి ♦ పొందిన యమకిం
కరు లతనిఁ బట్టి వడిఁ ద, త్తఱమునఁ బడ వైతు రంధ♦తామిస్రమునన్. 527
సీ. తల్లిదండ్రులకును ♦ ధరణీసురులకును, నహితంబు నేసిన ♦ యట్టివాఁడు
కాలసూత్రం బను ♦ కడుఁదీవ్రనరకంబునందును నందంద ♦ యయ్యంతరయాజ—

నాయతపాత్రాదు ♦ లందుల సూర్యుఁడా మీఁదఁ గ్రిందను వహ్ని ♦ మిగుల మండ
నత్యంతక్షుత్పిపా ♦ సాదులచేతను, బాధితుం డగుచుండుఁ ♦ బాయ కెపుడుఁ

ఆ. బరువు వెట్టుచున్నఁ ♦ బడియున్న నిల్చినఁ, గదల కున్నఁ జాల ♦ నొదిఁగియున్న
బాధఁబొందుచుండుఁ ♦ బశురోమములలెక్క, వరుస నపరిమేయ ♦ వత్సరములు.

క. దండింపఁ దగనివారల, దండించిన విప్రవరుల ♦ తనువులు ముట్టం
దండించిన దుర్మతులం, దండింతురు కాలసూత్ర ♦ నరకములందున్. 529

ఆ. మఱియు నట్టినట్టి ♦ మానవుఁ గింకరుల్, విఱిచి చెఱకుఁగోల ♦ విఱిచినట్లు
బాధపెట్టుచుండఁ ♦ బడి మూర్ఛఁ జెందుచు, మొఱలుపెట్టుచుండు ♦ భూపవర్య.

క. తనకలిమి చెప్పఁడేనిం, దనబాంధవవరులఁ గూడి ♦ తగఁ గుడువక తా
నును వాయసంబు భక్షిం,చినమాడ్కిఁ దిన్నవాని ♦ శీఘ్రమె యచటన్.

క. క్రిమిభోజన మనియెడి నర,కమునం బడి క్రిమిశతములు ♦ గాఁ గుడుచుచుఁ దాఁ
గ్రిమి యగుచు లక్షపరిమా,ణముఁ గల క్రిమికుండమందు ♦ నాటుకొనియుండున్.

ఆ. సర్వజంతుజాల ♦ సంగమ మొందెడు, వానిఁ బట్టి కట్టి ♦ వజ్రదంష్ట్ర
కములు గలుగునట్టి ♦ ఘనతరశాల్మలీ, తరువులందుఁ జేర్చి ♦ దంతు రెపుడు.

ఆ. పార్థివేంద్ర నరుఁడు ♦ పాషండదర్శనుఁ, డగుచు ధర్మమార్గ ♦ మడఁచెనేని
వాఁడు నరకమందు ♦ వైతరణీనది, నుడుగ కెపుడుఁ బొరలి ♦ పడుచు నుండు.

క. శునకములఁ బెంచి యొప్పం, డనయంబును వేఁట సలిపి ♦ యాత్మార్థముగా
వనమృగములఁ జంపునో యా,మనుజాధము నస్త్రములను ♦ మర్దింతు రొగిన్.

ఆ. ద్రవ్యలోభమునను ♦ దంభార్థమై పశు,వులను జంపి యన్న ♦ ములను జేయు
వానిఁ బట్టి యముని ♦ వారలు గోయుచు,నుందు రెపుడు మిగుల ♦ సందడిలుచు.

సీ. లంచంబుఁ గొనిసాక్షి ♦ వంచించి యనృతంబు, పలికెడు పాపాత్ముఁ ♦ బట్టి కట్టి
యంత పాశక తీచి ♦ యమనరకమునందు, శతయోజనోన్నత ♦ శైలశిఖర
మునఁ బైక్రిందుగా ♦ నునిచి యధోముఖం,బుగఁ బడఁద్రొబ్బిన ♦ బొబ్బలిడుచుఁ
గల్లోలములు లేని ♦ కమలాకరమువోలెఁ, జటులమై యున్న పా ♦ షాణమందు

గీ. పడినయంతన దేహంబు ♦ పగిలి పెల్లు, తునుకలై పోసియదిగూడి ♦ కూడుచునుండ
నుండి యాతనలననుభవించు ♦ చుండుఁగాని, చావు లేకుండునా దుష్ట ♦ జంతువునకు.

ఆ. సోమయాజిభార్యఁ ♦ గామించి పొందిన, వానిఁ గపటబుద్ధ్య ♦ పానసోమ
పాన మనుచునంబుఁ ♦ బానంబు సేయు విప్రక్షత్రియులను బట్టి ♦ సంభ్రమమున.

ఆ. అమ్మఁ ద్రొక్కి మోము ♦ తెఱచి కట్టిగ మోఁది, యనలముఖమునందు ♦ వహ్నివర్ణ
ముగను గాఁచ కత్రి ♦ ముగ నిండఁగా నుప్పు, సీసపోతు లేచి ♦ నిష్ఠురముగ.

ఆ. ఎనయ వోడ్డిలోన ♦ నిండ్లలో నైనను, బహుపతంగహరిణ ♦ పంక్తి నెల్లc
బట్టి హింస సేయు ♦ పాపాత్ము విమవహ్ని, ధూమశిఖల ద్రొబ్బు ♦ దురు నృపాల.
క. తనయింటికివచ్చినమను,జుని నతిథిం గ్రోధదృష్టిc ♦ జూచినవానిం
గనుcగవల వజ్రదంష్ట్రిలc, దనరినయాకంకగృధ్ర ♦ తతి భక్షించున్. 541
మ. ధనవంతుం డగుమానవుండు గడcకన్ ♦ ధర్మోపకారంబులన్
ఘనతం జేయక యుండెనేని యమలో ♦ కంబందు సూచీముఖం
బనువాదుర్గతిc బట్టి త్రోచి యిది గాc ♦ బై యున్న భూతం బటం
చును పాశంబులc బట్టి కట్టి వడితో ♦ నొప్పించు రత్యుగ్రులై.
ఆ. నరవరేణ్య యిట్టి ♦ నరకముల్ యమలోక,మందుc గలవు మఱి స ♦ హస్రసంఖ్య
లందు జీవసమూహ ♦ లనిశంబు బాధింతు, రవని ధర్మమార్గు ♦ లైననరుల.
భాగవతము, స్కం. ౫ పద్య 188–160.
సీ. బలుఅంపముల దేహ ♦ ములు గ్రొక్కcగోసి యుప్పునరక్తమంబులc ♦ జిదియcద్రోచి
పటుకుఠారములచేc ♦ బరమెండెములుచేసి, తలగాన రానేలc ♦ ద్రవ్విc పాcతి
వాcడికొఱ్ఱుల వాటు ♦ వైచి మేడెములోనc బులులమందటcగట్టి ♦ పౌరలద్రోచి
గ్రొవ్వాcడి యినుపము ♦ క్కులకాకములచేతc, బొడిపించియుచ్చులు ♦ మెడలcబెట్టి
గీ. వ్రేలcగట్టి దంచనముల ♦ వ్రేసి తప్త, తైలకుండంబులోc ద్రోచి ♦ దారుణాస్త్ర
శస్త్రనిహతుల నొంపించి ♦ జంతుతతుల, బాధసేయును గాలుని ♦ భటచయంబు.
విష్ణుపురాణము, ఆ ౪ ప ౩౬౯.
సీ. ఉక్కుకోఱలకుక్క ♦ లూక్కింతమర్మముల్, పట్టితీయcగమొఱల్ ♦ పెట్టువారి
గొప్పవిప్పులయేటc ♦ గూల్చి పోనీయక, పొదివి యమ్ముల నేయc ♦ బొరలువారి
నెత్తురుచీమునిం ♦ డినకూపముల వ్రాలి, పురుగు లంగముc దొల్వc ♦ బొగులువారి
గత్తులcగోసిన ♦ కాయముల్ క్షారవా,హినుల ముంపcగబెట్టు ♦ పనవువారి
గీ. బిట్టుగాలిన పెనములc ♦ బెట్టి వేcప, మిట్టిపడి యట్టె మూర్ఛిల్లు ♦ నట్టివారిc
దప్తతైలకటాహపా ♦ తమున శోక, తప్తులగువారిc జూచె న ♦ ద్దశముఖుండు.
సీ. పతుపాతులుc గూట ♦ సాక్షులు నన్పుతోక్తిపరులు రౌరవబాధ ♦ పడెడువిధము
కులహంతలును భ్రూణ ♦ గోఘ్నులుచ్ఛ్వాసని,రోధకంబునc బడి ♦ రోcజువిధము
బ్రహ్మహంతయు సురా ♦ పాని స్వర్ణస్తేయి, సూకరంబునc బడి ♦ స్రుక్కువిధము
స్వగురుతల్పగుడును ♦ స్వస్ృగామిన్నపహంత, తప్తకుంభికc బడి ♦ తలcకువిధము
గీ. కూcతునుం గోడలిని బట్టు ♦ కొన్నచెడుగు, లురుమహాజ్వాలవాల్చిబి ♦ ట్టొఱలువిధము
దగనిముగువలc గవయుపా ♦ తకులు లవన,యాతనలc గూలc [illegible] ♦ [illegible] జూచె

సీ. శ్రుతికి వేదంబు సె♦స్మృతికూబవేదనింద్వనఁడు విమోహాపాం♦గంబుఁ గనుత
పతితుల వృష్టుల♦ నరయు కన్నముఁ దిన్న, పాపకర్ముఁడు కృమి♦ భక్షి యగుటఁ
గ్రతువు సేయఁగనాస♦క తన వసద్ద్రోహి, యగునాఁ డధోముఖి♦డై యెఱలుట
బ్రాహ్మణుండయ్యు దే♦వము లాడుదుర్జాతి, యంధకూపంబున♦నవశుఁ డగుటఁ
గీ. బర్వగామియు గృహదాహి ♦ బంధురోధి,వైతరణిఁ గూలి కాలుట ♦ వనమునకేఁగి
పైఁబడు దురాత్ముఁడసిపత్త్రి♦వనిఁ దొరఁగుటఁ,జాఁ బదశకంధునఁడుదల♦లూఁచిమతియు.

ఉత్తరరామాయణము, ఆ 3 ప 421, 22, 23.

ఉ. ఒక్కెడ బెబ్బులుల్ గవియ ♦ నొక్కెడ సింగములున్ జరింపఁగా
నొక్కెడ నేనుఁగుల్ దఱుమ ♦ నొక్కెడ భీకరనాకరాళిపైఁ
ద్రొక్కుకురాఁగ నంతఁ దమ♦దోషము తమ్మనె ముంచెనంచు నే
దిక్కునులేక యేడ్చెదరు ♦ దీనత నచ్చటఁ బాపవర్తనుల్

మ. ఒకచో నిప్పులకుప్ప లొక్కతఱి ముం♦డ్లొక్కొక్కచో ధూమ మెం
తొక్కచక్కన్ని బిడాంధకారపటలం ♦ బొక్కొక్కచో శైవలం
బొకవంకన్ వడగండ్లవానలొకచో ♦ నుష్ణాంబు లొక్కొక్కచో
నొకచో ఘోరసమీరముల్ దఱచుగా ♦ నుండున్ దకీయస్థలిన్.

సీ. సారమేయోలూక ♦ జంబుకశబ్దంబు, లొక్కొక్కచోటుల ♦ నుప్పతిల్ల
గంటకాంగారక ♦ కరకాదివర్షంబు, లొక్కొక్కవంకల ♦ నుప్పతిల్ల
సంతప్తకర్దమ♦సైకతగ్రావంబు, లొక్కొక్కత్రోవల ♦ నుప్పతిల్ల
వాతశీతాతప♦వహ్నిసమూహంబు, లొక్కొక్కదిక్కుల ♦ నుప్పతిల్ల
గీ. నొక్కచక్కనిఁ జీకటు ♦ లొక్కత్రోవఁ, జటులవృశ్చికపన్నగ ♦ సముదయమ్ము
లొక్కతఱి నాచు పెంచులు ♦ నుప్పతిల్లఁ, బాపవర్తను లరిగెడి ♦ పద్ధతులను.

ఉ. కొందఱ ముక్కుగుట్టుదురు ♦ గొందఱఁ జేతుల నూలువోసియున్
గొందఱఁ గంఠపాశములఁ ♦ గొందఱ నుగ్రగదాకశాహతిన్
గొందఱ ముష్టిఘట్టనలఁ ♦ గొందఱశూలములందుఁ గ్రుచ్చుచున్
గొందలమందఁజేయుదురు ♦ క్రూరులు కాలునిదూత లచ్చటన్. 551

శేషధర్మము, ఆ 3.

సీ. పరసతిపై దృష్టి ♦ పఱపినఁ గన్నుల, నెఱ్ఱఁగ్రాఁగినయట్టి ♦ యిసుముఁ బోయుఁ
బరకాంగనలయిండ్ల ♦ కేఁగినపదముల, నాటుఁడు కొవ్వాడి ♦ నారసములు
పెంపసి యొండులసొమ్ము ♦ ముచ్చిలుచేతులఁ, జొనుపుండు మాఁకులు♦మనిపినిలిపి
యన్యకాంతల నన్ను♦లానినయూరమున, నెత్తుఁడు కరఁగిన ♦ యినుపముద్దఁ

గీ. క్రేరి కొండెంబు నొరులకుఁ ♦ జెప్పినట్టి, జిహ్వఁ గత్తుల నింతింత ♦ చీఱి విడుఁడు
మించి యన్యాయవిత్తమా♦ర్జించినట్టి, కుటిలదేహంబు అంపానఁ ♦ గోయుఁ డిపుడు.
గీ. ఇతరకాంతలఁ దనతోడ ♦ నిచ్చగించి, యుపరిసురతంబు సలుపం♦నొడ్డుకొన్న
యల్లచోటులఁ గ్రాఁగిన ♦ యట్టిలోహ, పాత్రి నెత్తుఁడుఁ కడుఁ గ్రాఁగి ♦ భస్మముగను
ఉ. పట్టుఁడు కాఱలం దవుడ ♦ పండులు డుల్లఁగ వ్రేసి సంపెటన్
గొట్టుఁడు కర్పటం బవియ ♦ గ్రుద్దుల ద్రొబ్బుఁడు బిల్లఁగోలలన్
గుట్టుఁడు గొంతు గోలముకు ♦ గోళ్ళను మొత్తుఁడు తప్తలోహముల్
చట్టనఁ జీఱి పొట్టవిడి ♦ చర్మముఁ ద్రోయుఁడు నిత్తిదోఁపుఁడున్. 554

శృంగారమల్హణచరిత్ర, ఆ 5.

పుణ్యలోకము

క. ఈలోకమునకు మీఁదై, చాలఁగ వెలుఁగొందు చుండు ♦ స్వర్లోకము నా
నాలంకారయుతము దివ్యాలోకము దేవయాన ♦ మది మునినాథా! 555
చ. అమలతపోనివాసులు మ♦హాధ్వరశీలురు సత్యసంధు లు
త్తములు జితేంద్రియుల్ సములు ♦ దానపరుల్ రణశూరు లందు హ
ర్షమున వసింతు గచ్చరలు ♦ సాధ్యులు దేవమునుల్ మరుద్వసు
ప్రముఖులు వేలువేల తగు ♦ పట్టుల నుండుదు రంద యిమ్ములన్. 556

భారతము, అర. ఆ 6 పద్య 129, 130.

సీ. తల్లిదండ్రులకు ని♦ద్దపుభక్తితవణిల్ల, శుశ్రూష చేసిన ♦ శుద్ధసుతులు
పతులకునిర్వ్యాజ♦పరమతాత్పర్యతఁ, బరిచర్యసలిపిన ♦ పద్మముఖులు
సజ్జనావళికి ని♦ష్కారణంబున నుపకార మొనర్చిన ♦ ధీరగుణులు
దటిదప్పకుండ సం♦ధ్యాజపహోమతంత్రంబులు నెఱపిన ♦ ధర్మవిధులు
గీ. బ్రహ్మచరులు తపస్వులు ♦ భవ్యతీర్థ, సేవకులునుసద్వ్రతులుని♦స్పృహులుమొదలు
గాఁగనొప్పెడు తత్పుణ్య♦కర్మపరులు, వీరె చూడుఁడు సుఖమున్న♦వార లిందు.
క. నుతిచేసి యిష్టధనములు, క్షితిసురులకు నొసఁగినట్టి ♦ శిష్టులుసుండీ!
యతులహిరణ్మయహర్మ్యస్థితులగుచుఁ జరింపువారు ♦ చిరశుభలీలన్! 558
గీ. ఉభయముఖు లగుగోవుల ♦ నొండెనొండెఁ, గపిలలగుధేనువులఁ బుణ్య♦కాలతిథుల
దానమొనరించినట్టి స♦త్యప్రతిజ్ఞు, లీమహోన్నపీఠంబుల ♦ నెసఁగువారు. 559

కాశీఖండము, ఆ 2 ప 11–13.

సీ. నవరత్నసుమధూప◆నములఁ బూనినవారి, దివ్యయానము లెక్కి◆ తిరుగువారి
వికచమందారమా◆లికలు చుట్టినవారిఁ, దెలిగొడుగులనీడ◆ వెలయువారి
మృగమదశ్రీగంధ◆మిళితాంగులగువారి, వీణాదిగానముల్ ◆ వినెడువారి
నప్సరల్ గొలువఁ గొ◆లువై చెలువు గనువారి, మేలిమచ్చులమీఁద ◆ మెలఁగువారిఁ
గీ. జంద్రమసౌమ్యంబు తపనుతే◆జంబు మరుని, చెలువ మింద్రునిభోగంబు ◆ శివునివిభవ
మాని భద్రాసనస్థులై ◆ యున్నవారి, ధార్మికులఁ జూచె నొకవంక ◆ దశముఖుండు
ఉత్తరరామాయణము, ఆ ౨ ప 326.

పుణ్యలోకభోగములు

సీ. ఎల్లపుష్పంబులు◆ నెల్లకాలమును దద్ద, విలసిల్లఁ గల్పక ◆ వృక్షజనిత
మనులేప మాహార ◆ మమృత మంబరములు, నిత్యానులినములు ◆ నిరుపమాన
భంగి దీప్తంబు లా◆భరణముల్ వాన ర,మించుచు ననోన్య ◆ మిత్రభావ
మొప్పంగ మేనుల ◆ యొప్పును మనముల, మార్దవంబును గుణ◆మాన్యతలును
గీ. గలిగి పురుషులుఁ గాంతలుఁ ◆ గామహర్ష, లీల లెసఁగఁ గ్రోధాదులు◆ లేకరుజయు
జరయు నెఱుఁగక చలిఁ జరిం◆తురు దివంబు,నందు సంతతనిర్భరా◆నంద మొంద.
భారతము, ఆ ౭ పద్య 217.

పుణ్యకార్యములు

సీ. ధర్మంబుభయమున ◆ దారిద్ర్యసంబాధ,మున రోగమును బాప◆ములఁ దొలఁగఁ
జేతఁ దు వైనఁ జే◆సినదేవకార్యార్థ, పశుహింసనమ్మను ◆ బరమతపము
శుశ్రూషయునుగల్గి ◆ శ్రుతము సంపాదించి, యప్రతిగ్రాహకు◆ లైన మద్య
మాంసపరస్త్రీస◆మాగమవైముఖ్య,మున నాశ్రమస్థులఁ ◆ దనకులంబు
గీ. వార భరియించినను హేమ◆వస్త్ర మంది,రాన్నపానంబు లొసఁగిన ◆ నాశ్రయంబు
దీనులకు నిచ్చినను హింస◆ మానినను స,మంచితస్వర్గలక్ష్మి సి◆ద్ధించు నండ్రు. 562
సీ. తచ్చకొట్టంబు పా◆శాసంబుఁ గూపంబుఁ, బ్రపయుఁ గావించుట ◆ భయభరార్త
కోటిఁ గామటు కన్య◆గోవృషవాహనము దాసుని దాసి నిచ్చుట ◆ దనకుఁ గీడు
చేసినవానిసైచుట ◆ చెలులఁ జుట్టంబులఁ, బ్రోచుట పెక్కండ్ర◆ పొంటెఁ గార్య
ముఁ బరాక్రమమున ◆ ధనమునఁ దా వల్లపడిపోటు దుష్కర్మ ◆ సరణిఁ బొరయ.
ఆ. కుధికి నాకలోక◆మునకు నిచ్చిన లగు, పెక్కు కాలమునఁ బుట్టి◆ రేని బహుళసు
ఖోగసు ... ప్రసాద్వ◆కుఁడు వేయు పెఱపైఁ, బ్రబలి ... ◆ త్రిదశపదము

మ. జనులకుఁ గీడు సేయక దయాజ్ఞానము ధర్మరతిఁ జరించి స
జ్జనగురుపూజనంబులును ♦ సత్యహితోక్తులు దీనపోషణం
బును నతిథిప్రియత్వమును ♦ భూరిదయార్ద్రతయుం గలట్టివా
రనిమిషలోకగాము లని ♦ యాత్మ నెఱుంగుము మేనకాత్మజా. 564

భారతము, అను ఆ 2, 5, ప 63, 64, 219.

సీ. క్షమఁ గ్రోధ మక్రతసం♦కల్పతఁ గామంబు, చిరనిద్ర సత్త్వసం♦సేవనమున
గాఢధైర్యమున రా♦గద్వేషములు భయం, బప్రమాదమున మో♦హంబు భ్రమము
వినివర్తనాభ్యాస♦మున రోగములు నుపద్రవములు హితము మి♦తంబుఁ గాల
యోజితంబును నగు♦భోజనంబున జీవ, సందర్శనమున ని♦శ్వాస మఖిల
గీ. విషయములు సంతతవిరసతా♦వేక్షణమున, నిత్యసంతోషమున లోభ♦నికరతి కృపన
ధర్మ ముచితకృతావేష♦ధర్మములను, గ్రోధ సేయుట ముక్తికిఁ ♦ గ్రోధ యనఘ.

శాంతి. ఆ 5 పద్య 370.

సీ. కావున ముక్తికిఁ ♦ గారణం బగుదాని, నేర్పడఁ జెప్పెద ♦ నెఱిఁగికొనుము
దానంబు శమమును ♦ దమమును బ్రహ్మచర్యంబును వ్రతపరి♦రక్షణంబు
దయయును బరధన♦పరివర్జనమును, నియమయమేంద్రియ♦నిగ్రహములు
జననీజనకగురు♦జనపూజలును దేవ, తాతిథిపితృసేవ♦తార్చనములు
గీ. సత్యమును శౌచమును శుభ♦సంవిధాన, నిరతియును ధైర్యమును గ్రో♦ధనిరసనమ్ము
గలిమి పుణ్యవృత్తం బిది ♦ గలుగు నరుఁడు, మొనయుఁ బ్రీతి నూఁతగాఁగొని♦మోక్షమునకు

ఆశ్వ. ఆ 1 పద్య 192.

మ. గురుదేవర్షి పితృప్రపూజనము స♦ద్గోష్ఠిప్రియత్వంబు సం
స్థిరసత్యోక్తి సమస్తభూతదయ మై♦త్రీసాధుసాంగత్యముల్
పరలోకాభ్యుదయక్రియారతి శ్రుతి♦ప్రామాణ్యసందర్శనం
బరయన్ స్వర్గముఁ బొందఁబుట్టించును♦ష్యశ్రేణిసంజ్ఞల్ నృపా. 567

మార్కండేయపురాణము, ఆ 2 ప 121.

సీ. తనశక్తికొలఁది స♦త్కర్మముల్ ఫలవాంఛ, మానికృష్ణార్పణ♦మతి సలుపుట
ప్రతిషిద్ధకర్మంబు ♦ పరిహరించుట విష్ణుభక్తిపైఁ గ్రమమునఁ ♦ బాదుకొనుట
తద్భక్తిఁ గలపుణ్య♦తముల సంసర్గంబు, దుర్జను లున్నట్టి ♦ త్రోవఁ జనమి
విష్ణుసన్నిధి కశౌ♦చవిఖ్యాతవివిధ దివ్యక్షేత్రతీర్థయా♦త్రాచరణము
గీ. బ్రహ్మచర్యంబుఁ దపము సై♦ర్యగుణము, వలయు వైకుంఠమునుగోరు♦వారికెల్ల
వీనిలోపలఁ గొన్ని సా♦ధించుకొనిన, నృపజనము సేయుఁ గ్రమమున ♦ విష్ణుపదము.

కళాపూర్ణోదయము, ఆ 2 పద్య 107.

సీ. యజ్ఞాదినిత్యక♦ర్మాచారవిధియును, దానంబు సత్యంబు ♦ దమము శమము
దేవతాభజనంబు ♦ తీర్థజలస్నాన, మాత్మశుద్ధియు నింద్రి♦యముల గెలుచు
టనృతంబు విడుచుట ♦ హర్షంబు నొందుట, చేరి సజ్జననిందఁ ♦ జేయకుంట
గోవిప్రభక్తిసం♦భావితుండగుచుంట, సర్వసమత్వంబు ♦ జరుపుచుంట
గీ. తఱచుగను వేదశాస్త్రాదవమ♦త్కథలువినుట, క్రోధభయములణంగంగఁగుదియఁదిగుచు
టప్రయాససంప్రాప్తవస్తు♦వందుకొనుట, కణఁకతోవిను సుజ్ఞాన ♦ కారణములు 568
మత్స్యపురాణము, ఆ 1 ప 152.
సీ. అత్యాహితాక్రాంతుఁ ♦ డభయంబు వేఁడినఁ, గరుణార్ద్రచిత్తుఁడై ♦ కాచినదియు
నత్యంతదూరప్ర♦యాణఖిన్నుండైన, పథికునాయాసంబు ♦ వాపినదియు
మునుపు జీర్ణత్వమం♦దినదేవభూదేవ, నిలయము ల్మగుడంగ ♦ నిలిపినదియు
బలిమిచేఁ గలిమికై ♦ బంధీభవత్కాంది, శిశునకు విముక్తి ♦ జేసినదియుఁ
గీ. దస్కరాదులచేత వి♦ధ్వస్తమైన, దీనునిధనంబు మగుడ సా♦ధించితెచ్చి
యిచ్చినదియును మొదలుగా ♦ నెన్నఁదగిన, సుకృతములువిశ్రుతంబులు♦సుందరాంగి
క. సత్యంబగు నప్రియము న,సత్యంబగు ప్రియముఁ బలుకఁ ♦ జనదని విబుధుల్
సత్యంబు ప్రియముఁ బలుకుట, యత్యంతవిశేషధర్మ ♦ మందురు తన్వీ. 570
ఆ. సాధురక్షణంబు ♦ సమదర్శనంబును, సర్వభూతజాత♦సదయవృత్తి
వితరణంబు ననఁగ ♦ వివిధపుణ్యంబుల, నుత్తమోత్తమంబు ♦ లుత్పలాక్షి. 571
సీమంతినీకళ్యాణము, ఆ 2.
క. కృతయుగమున జ్ఞానము,సంతతతపములు త్రేతయందు♦ ద్వాపరవేళన్
గ్రతువులు గలిని బురాణ,శ్రుతిపఠనము లిహపరైక♦సుఖము లొసంగున్. 572
శివధర్మము, ఆ 3.

పాపకార్యములు

గీ. కల్లు ద్రావుట గురుపత్ని ♦ గవయుటయును,విప్రుఁజంపుట బ్రహ్మస్వ♦విషయమైన
ముచ్చిలుటయును నివి గల♦క్రూరజనులఁ,బ్రీతిఁబొందుటయునుమహా♦పాతకములు
సీ. ఆదిత్యునుదయాస్త♦మయకాలములనిద్రఁ, బొందుటయును బాత్రి♦భూతుఁడింటి
కరుగుదెంచినఁబూజ ♦ యాచరింపమియును, బరదారగమనంబు ♦ గురుల కెదురు
పేలుటయు గ్రామంబు ♦ సెఱచుటయును వేద,విక్రయంబును రస♦విక్రయంబు
ఘృతమ్ముఁ బ్రోవమియును న♦సత్యోపచారంబు, గహనదాహమునన్య♦ధర్మకృతియుఁ

గీ. వినదుకర్మంబు విడుచుట♦యును వృథాపశుప్రహారణంబు మేదినీ♦సురులకవిమిఁ
గొనుటయును శరణార్థిఁ జే♦కొనమి విప్రవధయుఁబాపంబులందురు♦బుధజనములు.
భారతము, శాంతి. ఆ 1 పద్య 168, 293.

చ. పరుసనిపల్కులం బరులఁ♦బల్కుట మర్మమునాటనాడుటల్
నరులకు నెగ్గుసేఁత కృప♦ణత్వ మశౌచము దేవదూషణం
బౌరులధనంబుగొంటు కృప♦నొందమి యల్క కృతఘ్నభావమీ
నిరయముఁ బాసిపోయి ధర♦ణిం బ్రభవించినవారిచిహ్నముల్. 575
మార్కండేయపురాణము, ఆ 2 ప 120.

ఆ. అన్యదేవసేవ♦యన్యకాంతాసక్తి, పరధనాపహృతియుఁ♦బ్రాణిహింస
నలి నభక్ష్యభక్ష♦ణమును గమ్యాగమ్యనములు నరుల కివియు♦నరకగతులు. 576
సీ. అవియు నెల్లెంచేని♦యఖిలేశు హరిఁబూజ, సేయకయొరుఁబూజ♦సేయుటయును
దనభార్యయుండంగ♦మనమున నొరుకాంతఁ, గోరుటయును లోభ♦గుణము గదిరి
లలిఁ బ్రతిగ్రహములు♦పలుమాఱుఁ గొనుటయు, నవనిలోఁబరధనా♦హరణమయ్యెఁ
గ్రితుకర్మములఁ గాక♦కణఁగి యేజీవికి, నెగ్గుసేయుట ప్రాణ♦హింస యయ్యె
ఆ. నుల్లిదెలికపిండి♦ముల్లంగియును నేతి, బీఱ మునగకాయ♦బిల్వఫలము
వఱలుతుంబి తెల్ల♦వంకాయ మధుమాంసములు నభక్ష్యకములు♦ముదిత వినుము.
పద్మపురాణము, ఆ 11 ప 34-35

సీ. బహివడ్డిద్విజునక♦ల్పపుఁబాచితంబిడి, పసిఁడికై తావాని♦బంతిఁ గుడిచి
కలసి వణిక్పురో♦ధలతోడఁ బుణ్యాహ, ముల బియ్యములకునై♦మొత్తులాడి
శౌరవిగ్రహజప♦స్నానాదికములెల్ల, దొరలవాకిండ్లకే♦దొద్దయిచ్చి
పచ్చిబ్రతితోల్బత్తె♦చుచ్చాలమెట్లుంది, కొనఁ దాన యూరెల్లఁ♦గుత్తవట్టి
గీ. దర్భపోటులఁ దినిలేని♦తలులమైత్రి, నంటి పితృశేషము భుజించి♦యదియు నెడల
నక్కవాడలనరకూళ్లు♦మెక్కి మీఁద, వీనిశేఖరమొకతులా♦త్రివ్యజ్యముకొని. 578
ఆముక్తమాల్యద, ఆ 7 ప 5.

గీ. విహితధర్మంబుసేయక♦విడుచుటయును, మానక విహితధర్మంబుఁ♦బూనుటయును
ననఁగ రెండు నధర్మంబు♦లరసిచూడ, నవియె పాతకకర్మంబు♦లరసిచూడ. 579
గీ. బ్రాహ్మణులహింసయునుసురా♦పానరతియు, స్వర్ణచౌర్యంబుగురుదార♦సంగమంబు
తత్సమాగమమునుబ్రశ♦స్తంబులైన, యైదునుమహాగ్రదురితంబు♦లనఁగబరఁగు.
ఉ. ద్యూతము కైతవంబు పర♦దూషణముం గటుభాషణంబు ని
ష్ఠేతుపరాపకారమును♦నీర్ష్య యసూయయు సూచకత్వమున్

ఘాతదయాళిహీనాశయుఁ ♦ బుణ్యముఁగాదనునాస్తికత్వమున్
జాతకమూలముల్ వికచ♦పంకజపత్రవిశాలలోచనా. 581

క. పరవనితాజనితాశయుఁ, బరకాంచనవంచనంబు ♦ పరికించినచోఁ
బరమోత్తరపాతకములు, పరిపూర్ణశశాంకనిభవి♦భాసురవదనా. 582

సీ. తలిదండ్రు లధికవా♦ర్ధకవికారముల నొ, చ్చిన ననాదరమును ♦ జేయుటయును
నాచార్యునొద్ద వి♦ద్యాభ్యాస మొనరించి, మించి యాయన ధిక్క♦రించుటయును
దను నేలినట్టిభూ,ధవుని మంత్రిము విశ్వ,సించి వంచనముగాఁ♦జించుటయును
ననిమిత్తముగ నత్త♦మాచారవతియైన, సతిఁ బరిత్యాగంబు ♦ సలుపుటయును

గీ. దగవులందునఁ బక్షపా♦తంబు కలిమి, కలిమి వేళల నిడలేని ♦ గడుసుఁదనము
కూటసాక్షిత్వముననైన ♦ క్రూరవృత్తి, తనళులోపన యధికపా♦తకము లండ్రు.

గీ. అతిథి నాఁకిటనలసి మ♦ధ్యాహ్నవేళ, యింటఁ దనయింటి కేతేర ♦ నన్న మిడక
యాదరింపక పరుషంబు ♦ లాడినట్టి, కిల్బిష మశేషపాతకా♦గ్రేసరంబు. 584

గీ. విప్రనిందయు గురునింద ♦ వేదనింద, యనఘసాధ్వీవినిందయు ♦ నాదిగాఁగఁ
గలవు కలవాణి మనుజలో♦కంబునందు, నెన్నఁగారాని దురితంబు♦లెన్నియైన. 585

సీమంతినీకళ్యాణము, ఆ 2.

పుణ్యాత్ములు

సీ. ఇట్లు మాతలి యమ♦రేంద్రుని నడిగిన, ధర్మార్థకామముల్ ♦ ధర్మచరిత
వర్తనఁ జెల్లించు♦వారు వామాత్ములు, నోరంగాఁ దగురూప ♦ గుణసమృద్ధి
గలిగియు వర్తిత♦ కాము లయ్యెడువారు, విద్యాధనైశ్వర్య♦ విమలగర్వ
వివర్జితు లగువారు ♦ విజితేంద్రియులు నిజ,దారతృప్తులుఁ దపో♦ధనము గాథ

గీ. తత్పరతఁ గూర్చునులు స♦త్యవ్రతులును, బరమశౌచులు బహుకార్య♦పరతలేని
గాఢసత్కర్ములు సన్న్యాస♦కోవిదులును, దనతు సభివంద్యు లగుటయ♦తండు సెప్పె.

భారతము, అను ఆ 3 పద్య 328.

సీ. సత్త్వవేదమయుండేని ♦ జగతీసురార్భకుఁ, జేపట్టియుపనీతుఁ ♦ జేసినతఁడు
ధనహీనుఁడైన యు♦త్తమవంశసంభవుఁ, జిరకృపాయుతిఁ బెండ్లి♦ జేసినతఁడు
వృత్తిహీనుండైన ♦ విప్రపుత్రునకు సత్, క్షేత్రంబు దానంబు ♦ జేసినతఁడు
తీర్థంబులకు నేగు ♦ దీనమానవులకు, శ్రేష్ఠమైన సంబళిఁ ♦ బిచ్చినతఁడు

గీ. చంపఁదెచ్చిన క్రోధిఁ బ్ర♦సన్నబుద్ధిఁ, జంపమండఁగ సంరక్ష ♦ సలిపినతఁడు
సత్క్రియాస్థాన [illegible] ♦ [illegible] నెలిపినతఁడు, [illegible]హితపుత్రు సిద్ధున♦బుణకు రాఁడు

సీ. సాశ్వసంబున రిపుల్ ♦ శరణంబు వేఁడిన, నభయదానం బిచ్చు ♦ నట్టివారు
ఘర్మకాలమున గో ♦ గణమున కుదకంబు, చేఁగి పోయించిన ♦ శిష్టజనులు
దేవసద్మములు భూ ♦ దేవసద్మంబులు, జీర్ణత్వ ముడిపిన ♦ సిద్ధమతులు
తల్లిదండ్రుల నిరం ♦ తరము జరావేళ, నరసి పోషించిన ♦ యార్యహితులు
గీ. నృపతికడనుండి యాస్తిక ♦ నిగ్రహంబు, శాంతమును నొందఁజేసిన ♦ సదయహృదయు
లంబుజహమిత్రపుత్త్రుని ♦ యాస్యదిక్కు, స్వప్నమున నైనఁ గనుఁగొంట ♦ సందియంబు.
క. గొడుగులును బాదరక్షలు, జడపాత్రలు వేసవులను ♦ సద్ద్విజతతికిన్
గడుభక్తి దాన మొసఁగినఁ, బుడమిజనుల్ రారు నీదు ♦ పురమున కనఘా.
క. అనలముఖంబునఁ బతితోఁ, జనినవధూమణులు సర్వ ♦ సంగత్యాగం
బొనరించినసంయములును, గన రెన్నఁడు నీపురంబుఁ ♦ గంజాప్తసుతా. 589
సీ. ప్రజ లేఁగుత్రోవఁ బ ♦ ప్పరము శీతలముగాఁ, గట్టించి యుదకంబు ♦ వెట్టినతఁడు
పులికిలోఁబడి చలిం ♦ పుచునున్నచోట బెబ్బులిఁ దోలి ధేనువుఁ ♦ బ్రోచునతఁడు
దుర్భిక్షువేళలం ♦ దనఁ బట్టెఁ డన్నంబు, గృపఁ బెట్టి యతిథి ర ♦ క్షించునతఁడు
కుంఠితంబైనచో ♦ గురుబుద్ధి మైకొని, ధృతివిచారంబు హ ♦ త్తించినతఁడు
గీ. నగ్నిభయమైనతటి నాల ♦ యంబు సొచ్చి, ద్రవ్యములతోడఁ బ్రాణుల ♦ దహనమునకుఁ
జిక్కకుండఁగఁ దెచ్చిన ♦ చిరయశుండు, చూడఁ డెన్నండు నీమోము ♦ సూర్యపుత్త్రి
సీ. పసులకై కుయిపోయి ♦ పరులశస్త్రములచే, ననిలోన సమసిన ♦ యట్టివాఁడు
పరసదోఁచఁగ నడ్డ ♦ పడి దురాత్ముల బట్టు, దెఱలించి వారిచేఁ ♦ దెగినవాఁడు
ద్విజులబాధింపంగ ♦ వెఱవకుండని వారి, బందికాఁడులచేతఁ ♦ బడినవాఁడు
చెఱఁబట్టుకొనిపోవ ♦ సతికి భూపతిజఁ గాచి, రిపులచేఁ గడసిన ♦ విపులయశుఁడు
గీ. దళము విఱిగినచోటను ♦ ధవుని పిఱుఁద, నిలిచి శత్రుల కెదురేఁగి ♦ నృపతి మెచ్చఁ
బోరి రణవీథిఁ దునిసిన ♦ పుణ్యయుతుఁడు, దినకరాత్మజ నీపురం ♦ బునకు రాఁడు
శా. ఆచంద్రార్కముగా మహాకృతులు నె ♦ య్యంబారఁగా నంది యీ
క్ష్మాచక్రంబున నిత్యకీర్తులఁ బ్రశ ♦ స్తం బొందు దాతల్ కథా
ప్రాచుర్యస్థితి శంకరాచ్యుతకథా ♦ భంగుల్ ప్రబంధంబులన్
వాచాప్రౌఢి నొనర్చు సత్కవులు ని ♦ స్వర్జింతు రెక్కాలమున్. 592
సీ. కలకాలమును బరాం ♦ గనలఁ జెల్లెండ్రఁగా, నాత్మలో భావించు ♦ నార్యహితులు
పరులయర్థములు స్వ ♦ ప్నంబులో నైనను, నంటుగా నొల్లని ♦ యమలమతులు
మఱచి తప్పియును స ♦ గర్వంబునఁ [illegible], [illegible] లాడని ♦ ఘనని[illegible]
[illegible] ♦ [illegible] ♦ [illegible]సుకృతు

సీ. లాశ్రితుల బంధువర్గంబు♦నతిథిజనుల,నరసి సంరక్ష యొనరించు ♦ నఘవిదూరు
లాత్మశుద్ధిఁ దనర్చు మ♦హానుభావు,లర్కనందన నీపురి ♦ కరుగుదేర. 593
కవిరాజ. పనసలు నిమ్మలు మాదిఫలంబులు ♦ బొటులముల్ వకుళంబులు గాం
చనములు నారికెళంబులు నీడలు ♦ జంపకముల్ సురపొన్నలు జం
బినములు దాల రసాల తమాల క♦దంబ సురంగము లందముగా
వనములు వెట్టినధన్యులు నీదుని♦వాసముఁ గన్గొన రర్కసుతా. 594
సీ. నైవేద్యములులేని ♦ దైవంబులకు నుపహారముల్ గల్పించు ♦ నతఁ డొకండు
పగవానిరాజ్యంబు♦పై దండువన్న చో, భూమిఁ గారింపని ♦ పుణ్యుఁ డొకఁడు
వ్యాధిచేఁ బలవించు♦వారి కౌషధ మిచ్చి, యారాట ముడిపిన ♦ యతఁ డొకండు
గోగణంబులలోన ♦ గోవు నొక్కటి నేర్చి, జన్నె చేసినధర్మ♦శాలి యొకఁడు
గీ. గ్రహణసంక్రాంతిముఖముఖ్య♦కాలములను,పితరులకుఁబూజగావించు♦నతఁడొకండు
కన్నసొమ్మిందమనియిచ్చు ♦ ఘనుఁ డొకండు, కనఁడు నీవేలుపట్టణం♦బినతనూజ.
సీ. చెలమనీరన నదీ♦జలములందైన స్నా,నంబు మాఘమునం దొ♦నర్చినతఁడు
సంతతంబును విశే♦షము పదార్థమునిజా,చార్యసద్మమునకు ♦ జరిపినతఁడు
స్థితిఁ దప్పి యరుగుదెం♦చినభూమిఘనిఁదొంటి,స్థితి దృఢంబుగఁ బ్రతి♦ష్ఠించినతఁడు
కాశి గయా ప్రయా♦గల ముఖ్యమగునట్టి, మహిమ సుంకంబులు ♦ మాన్పినతఁడు
గీ. నమరలోకరేయి తగినప్ర♦యత్న మలర, నిజగృహంబున ధారుణీ♦నిర్జరునకు
శయన మర్పించినటువంటి ♦ సజ్జనుండు, చూడఁ డెన్నండు నీమోము♦సూర్యపుత్రి
క. చెఱువులు గట్టినపుణ్యులు, దఱపక ధాన్యమ్ములమ్మ ♦ ధన్యులు పఱిజలన్
చెఱవిడిపించినసుకృతులు, నెఱి నర్కతనూజ రారు ♦ నీపురమునకున్. 597
మత్త. తాళవృంతములాతపత్రవి♦తానముల్ ధ్వజచామరాం
దోళికల్ రథదర్పణంబులు ♦ తూర్యతల్పచయంబు హే
గ్గాళియల్ బహువస్త్రభూషణ ♦ గంధముల్ హరికర్పణం
బోలిచేసినవారు నిన్నన ♦ నొల్లకుండుదు రర్కజా. 598

రుక్మాంగదచరిత్రము, ఆ 2.

క. ధర్మంబు సేయ నేర్చిన, నిర్మలమతు లెల్ల విబుధ♦నికరము పొగడన్
భర్మమయాంబరధరులై, శర్మస్థితిఁ జనుదు రెపుడు ♦ శమనుని పురికిన్. 599
ఉ. అన్నము పెట్టువారలక్ష♦తాన్న మొదించు జలంబు దప్పికిం
గన్నమహామహులు బ్రహ్మ లుఁగఁ ♦ గాచిన యావులపాలుఁ బ్రావుమన్

వెన్నయుఁ జేసెయున్ ఘృతము ♦ వెచ్చ మొనర్చు నరుల్ సుధారసం
బున్నతి గ్రోలుచుం జనుచు ♦ నుగ్రకరాత్మజుఁ గుండ్ల చోటికిన్. 600

సీ. హయగజమందిర ♦ యానంబు లొసఁగెడి, నరులెల్ల మణివిమా ♦ నంబు లెక్కి
జయఫలపుష్పక్ష్మా ♦ జినభూదానకర్తలు ప్రమదంబు ♦ గడలుకొనఁగ
వస్త్రదాతలు హేమ ♦ వసనము ల్ధరియించి, దీపము ల్దివటీలు ♦ దేఁటిల్ల
శాకప్రముఖపాయ ♦ సంబు భుజించుచు, గోత్యాగనిపుణులు ♦ కోర్కు లలర

ఆ. సర్వభూతకరుణ ♦ సల్పెడువారలు, విద్యనేర్పఁ జాలు ♦ విమలమతులు
సకలనిజపతులు ♦ సన్నుతుల్ సేయంగ, యమునిపురికిఁ జనుదు ♦ రవనినాథ. 601

గీ. అనుదినంబుఁ బురాణము ♦ ల్వినెడువారు, చనువువారలు పూర్ణిమా ♦ చంద్రధవళ
దివ్యయానంబు లెక్కియు ♦ దీప్యమానులగుచుఁ గైకొంద్రు వైవస్వ ♦ తాంకతలము

క. కలియుగమునను బురాణం, బులు చదివిన విన్న జనులు ♦ పుత్త్రులపౌత్త్రుల్
వెలయఁగ నిహసౌఖ్యంబుల, బలసి తుదిం జేరువారు ♦ పరమపదంబున్. 603

క. తనకైన వారలకొఱకై, నను బుణ్యకథల్ వచించు ♦ నరుఁ డధికసుఖం
బునఁ బొందు దేవలోకము, మునిదివిజస్తుతులు దిశల ♦ మ్రోయుచు నుండన్. 604

ఉ. కొందఱు దేవతల్ వొగడఁ ♦ గొందఱు దివ్యవిమానయానులై
కొందఱు వారణోష్ట్రవృష ♦ ఘోటకబృందము నెక్కియాడుచున్
గొందఱు దివ్యవస్త్రసుమ ♦ సోమణిగంధము లొప్పఁ దాల్చియున్
బొందుదురాయమాలయ మ ♦ పూర్వసుఖంబునఁ బుణ్యవర్తనుల్. 605

ఆ. నిత్యదానపరులు ♦ నెమ్మితోఁ బాదోద, కంబుఁ గొనుచు విప్ర ♦ గణము పూజ
సలుప నమరసిద్ధ ♦ సాధ్యులు నుతియింప, వాటుకొందు రెపుడు ♦ వాపురమున. 606

క. ఈరీతినిఁ బుణ్యాత్ములు, చేరుదు రంతకపురంబు ♦ సిద్ధం బెపుడున్
ధారుణి ధర్మమె చెలికాఁ, డారయ నిహపరము లొసఁగ ♦ నదియే చాలున్. 607

సీ. స్నానభోజనహోమ ♦ జపదేవపూజావ, సరముల మౌనంబు ♦ సలుపువారు
జననీజనకతీర్థ ♦ సాదరకులగు, శివవిష్ణువుల భక్తి ♦ సేయువారు
వేదశాస్త్రంబులు ♦ వివిధపురాణేతి, హాసంబు లర్థంబు ♦ లరయువారు
మనములఁ జెయ్యుల ♦ మాటల నొరులకుఁ, గొంచక హిత మాచ ♦ రించువారు

గీ. నఖిలజనములయెడ సము ♦ లైనవారు, పరధనాంగనలకు నాస ♦ పడనివారు
సత్యవాక్యంబువ్రతముగా ♦ జరుపువారు, బ్రహ్మలోకంబుఁ గాంతురు ♦ బ్రాహ్మణేంద్ర.

శేషధర్మము, ఆ శ్లో.

క. విజితేంద్రియులై మనుజులు, నిజముగ వర్ణాశ్రమములు • నిలిపినవారల్
సుజనత్వంబున నెప్పుడు, నజలోకము నాశ్రయింతు • రానందమునన్. 609

క. ఇష్టాపూర్తరతులును వి, శిష్టమతిం బంచయజ్ఞ • సేవకులును ను
త్కృష్టదయాత్ములు నతివి, స్పష్టయమాలయము జూడ • జన రెన్నటికిన్. 610

సీ. విషయనివృత్తులు • వేదవాదులు నగ్ని, పూజారతులు నాక • మున వసింతు
రరులు దాకినశూరు • లై మృతులగువార, లర్కమండలభేదు • లగుదు రెపుడు
భువననాథాంగనా • భూసురార్థము గాగ, బ్రాణము విడిచిన • భవ్యమతులు
బంధుల వృద్ధుల • బాలుర దారిద్ర్య, యుతుల రక్షించిన • యుత్తములును
గీ. దివ్యలోకంబు గాంతురు • తివిరి గోవు, బంకమున బ్రాహ్మణుని రోగ • పంకమునను
మునుగకుండంగ గాచిన • యనఘు లశ్వ, మేధలోకంబు గాంతు ర • మేయచరిత.

క. గోవుల నడువక యొక్కొక, సేవించుచు నీరుపూరి • చెచ్చెరనిడి సం
భావనచేసినపుణ్యులు, వావిరి గోలోకసన్ని • వాసులు సుమ్మీ. 612

ఆ. ప్రాణిసమితికెల్ల • బ్రాణంబు లుదకంబు, లందయుండు గాన • నచటనచట
నుదకదాన మిడిన • యుత్తములకు బ్రాణ, దానఫలము లొందు • ధర్మచరిత. 613

సీ. ఏపుణ్యు డొనరించు • కూపవాపీతటా, కంబుల నెంతజ • లంబు నిల్చు
నెన్ని జీవులు ద్రావు • నన్ని వేలేడులు, నమరలోకప్రాప్తు • డగు నతండు
జలములులేనిచో • జలిపంది రిడుపుణ్యు, లక్షయలోకము • నందు నెపుడు
నశ్వత్థ బిల్వ నిం • బామలక కపిత్థ, వటతింత్రిణీ కామ్ర • విటపితతులు
గీ. భువి బ్రతిష్ఠలు చేసిన • పుణ్యు డెపుడు, నరకలోకంబు జూడక • నాకమొందు
మూలఫలపుష్పపత్రాదు • లొలి నిచ్చు, తరువు లెల్లపుడును బుణ్య • తమము లగుట.

క. జితరోషు లమరలోక, స్థితినుండి ధరిత్రి బుట్టి • శ్రీమంతులునై
పితృజనశుశ్రూషణజన, రతులై యమపురముదిక్కు • రా రెన్నటికిన్. 615

ఆ. తండ్రికంటె నధిక • తములుగా గురువుల, బూజసేయునట్టి • పుణ్యమతులు
బ్రహ్మలోకమునను • బ్రహ్మసన్నిధి నుండ్రు, సకలవేదశాస్త్ర • సమ్మతంబు. 616

పద్మపురాణము ఆ 2 ప 65, 105.

సీ. పరదారపరధనా • పహరణవైముఖ్యంబు, వశవర్తిగావించు • వారు దక్క
బరగుణపరమాణు • పర్వతకరణంబు, వ్రతముగా జాటించు • వారు దక్క
బరు డైన గొడుకైన • మరియాద చెడ సమ, త్వమున శిక్షయొనర్చు • వారుదక్క
బరమసంపదలనా • పద్వేళ సత్యంబు, వదలక భాషించు • వారు దక్క

గీ. మాగమగు కోర్కెఁ గోరని ♦ వాఁడు దక్కఁ, గ్రూరకర్మంబు లుడివోవు ♦ వాఁడు దక్కఁ
బూరుసార్థపరతఁ గ్రాలు ♦ వాఁడు దక్కఁ, దక్కువారెల్ల భవవహ్నిఁ ♦ దక్కువారు.
పాండురంగమాహాత్మ్యము, ఆ 4 ప 279.

సీ. బయలసంరంభి లో ♦ పల ససంరంభియై, కార్యతంత్రంబులు ♦ గడపెనేని
సఫలప్రయత్నంబు ♦ విఫలప్రయత్నంబుఁ, దనకుఁ దుల్యంబుగాఁ ♦ దలఁచెనేని
ననివార్యమై కర్మ ♦ మునవచ్చు సుఖము వర్జించిన యట్లు భో ♦ గించెనేని
సౌఖ్యంబు దుఃఖంబు ♦ సంప్రాప్తమైనచో, నుబ్బు గ్రుక్కులు లేక ♦ యుండెనేని
గీ. జీవపరమేశ్వరైక్యస ♦ చ్చిత్సుఖానుభూతి నిస్సంశయాత్ముఁడై ♦ పాలిచెనేని
నతఁడు ప్రారబ్ధమున వ్యవ ♦ హారియైన, ముక్తిసామ్రాజ్యపట్టాభి ♦ షిక్తుఁ డగును. 618
కవిరాజమనోరంజనము, ఆ 1.

పాపాత్ములు

సీ. సత్రంబు సాలయుఁ ♦ జలిపందిరియు దచ్చ, కొట్టము ద్రచ్చుట ♦ గురుజనముల
నిందించు టాగను ♦ నిండ దవీయవిక్రయవిధి దద్వ్రేలె ♦ ఖనము గొండి
యము సంధిభేదన ♦ మన్యకర్మోపజీవన మకృతజ్ఞత ♦ వాసహార
వృత్తిమంత్రగుశాస్త్ర ♦ విధ్వంసనము నుద్ధలోల ననాథను ♦ బాల వృద్ధ
గీ. దాపసిని భీతవంచనఁ ♦ దలరఁ జేయు, టతిథిపుత్రభృత్యులకు నా ♦ హారకలన
మాచరింపక కుడుచుట ♦ యార్యకోటి, నిరయహేతువులుగఁ జెప్పు ♦ నృపవరేణ్య.
సీ. విమలశస్త్రకేశముల్ ♦ విక్రయించుట శస్త్రములచేత కన్యాజ ♦ నులను విప్ర
తతిని గోగణమును ♦ దఱిసిపోవుట యుపాధ్యాయు సద్భక్తిసం ♦ యైనభృత్యు
విడుపుమార్గముఁ గ్రంప ♦ నడిచి కొయ్యలు ప్రాతి, చెఱచుట నరకంబు ♦ సేయునంద్రు
నేరమి లేకయు ♦ నెప మిడి యర్థంబుఁ, గొను రాజుఁ బ్రజరక్ష ♦ వినికి గలిగి
గీ. యాచరింపని విభుఁడును ♦ నప్పనంబు, పలుకుబడి దప్పికొనియెడు ♦ పతియు గోవు
ముక్కుఁ గుట్టెడువాఁడుఁ ద ♦ న్మమకఘాతియగు నతండు నధోగతి ♦ కరుగువాఁడు
క. కొలు చపహరించునన్నుఁ, డెలుకయుఁ బందియును నైన ♦ యీదుర్జనసం
బులఁ బొందు నంతఁ బాపము, వోలియక యాతనికిఁ గుక్క ♦ పుట్టువుఁ గల్గున్.
క. పరదారగమనదోషము, వరుసన వృకకంకగృధ్ర ♦ వలిముఖశశభు
క్తికలంబులై నభవములఁ, బొరయించుం గృమియుఁగాఁగఁ ♦ బుట్టించుఁ దుదిన్.
సీ. తనయు నొక్కని కిచ్చి ♦ మనసు మరలఁ బడి, యన్యున కిచ్చిన ♦ యట్టివాఁడు
కృషి యుకు దేవకా ♦ ర్యము నేసి మటి పైత్రకంబు సేయక భో ♦ జనంబు సేయు

నతఁడు కాకం బగు♦నన్నఁ గిట్టినఁ గ్రౌంచమై పుట్టు బ్రహ్మస్వ♦లాభిజాతఁ
గనవి శూద్రుఁడు నర♦కప్రగుంటపు ర్వాగు, నంతకుకింకరు♦లంటఁ బట్టి
గీ. కట్టి కొనిపోయి కోసియుఁ♦ గాల్చియును గృతఘ్ను నుగ్రకంటకసము♦దయము మీఁద
ద్రంద నదిమి యుమతియుఁ దుః♦ఖములఁ బెట్టు, తెఱఁగు లెన్ని యన్నింటను♦ బఱుతురధిప.
క. ధనవాంఛ నిరాయుధుఁ జంపిన గాడిద యొదలుగాఁగఁ♦ బెక్కులు తిర్య
గ్జననంబులఁ బొందును శస్త్రనిహతిఁ దోడ్తోడ మరణ♦దశ వాటిల్లున్. 624
ఆ. ఆఁడుదానిఁ జంపి♦ నతఁ డేకవింశతి, దూష్యనరకవాస♦దుఃఖ మొందు
నన్నదధిపయోఘృ♦తాపూపహరణముల్, ఋక్షికాదికీట♦ మయత సేయు. 625
ఆ. ఫలము నినుము వెండిఁ♦ బసిఁడి ద్రుచ్చిలికొన్నఁ, గ్రౌంచవాయసంబు♦ గువ్వనీచ
కృమియు నగు సదంబ♦రము హరించిన శశ,జనన మొందు నరుఁడు♦ మనుజనాథ
గీ. నమ్మి యిల్లడ వెట్టిన♦ సొమ్ము గొనిన, మీను లోనగు నీచపు♦యోనులందుఁ
బుట్టు గంధవస్తువులు గొ♦న్నట్టివాఁడు, వినుము చుఱుపుట్టువునఁ జుంచు♦తనము నొందు
గీ. వనిత లీ పాపములు సేసి♦ వాని వాని, పత్ను లై జనియింతురు♦ పాపభీతిఁ
దెరువు దప్పక నడచిన♦ నరులు సౌఖ్య, మందుదురు రెండులోకంబు♦లందు నధిప
చ. పరుసనిపల్కు బొంకు లగు♦పల్కులు నన్యధనాభిలాషముం
బరవనితావిలోలతయు♦ బాంధవసజ్జనవిప్రియంబు దు
శ్చరితులతోడి మైత్రియును♦ సంతతధర్మరతాభ్యసూయయుం
గరినిభయాన ఘోరనర♦కంబున కేఁగెడివారిచిహ్నముల్. 629

భారతము, అను. ఆ 2, 4, 5, ప 61, 62, 261-268, 220.

సీ. పరనిందకుండును♦ బరుష వాక్యుండును, యమలోకదుఃఖార్త♦లగుదు రెపుడు
వారు చేసినతపో♦వ్రతతీర్థదానంబు, లన్నియు విఫలంబు♦లై నశించు
ధరఁ గృతఘ్నుఁడు సేయు♦ దానధర్మంబులు, నష్టంబులై వాఁడు♦నరకమునకుఁ
బోవుఁ దీర్ఘములగు♦ పుణ్యుఁడు నశనవ్రతజ్ఞుఁడును నింద్రియ♦సమితి నోర్చు
గీ. నతఁడు చూడంగనొల్లఁ డ♦యస్యుని పురము, తీర్థసేవఁ గావించి వ♦ర్తించు నతఁడు
కడఁగి లోభంబునను బ్రతి♦గ్రహముఁ గొనిన, యతని తీర్థంబు నిష్ఫల♦మని మునులు

మార్కండేయపురాణము.

సీ. విప్రాలయములందు♦ విడిచుట్టుగా నుండు, వాని మంటలలోన♦ వైవలేదు
విప్రు నిందించంగ♦ వినువాని చెవులందు, కఱకు నారసములు♦ బఱపలేదు
విప్రుపై నలిగి యా♦వ్యక్తిఁ జెట్టినవాని, జిహ్వ మంగలకత్తిఁ♦ జీఱలేదు
విప్రుసొమ్ము భుజించు♦ వృజినాత్మునవకంబు, కఱకుదంపుబులఁ♦దఱుగ.. లేదు

సీ. విప్రవృత్తిమీఁద నధికారవృత్తిఁ దిరుగు, నధము నసిపత్త్రవనధారయంత్రతప్త
వాలుకాకుంభశిఖిరౌరవములఁ ద్రోచి, భీకరంబైన బాధలఁ బెట్టలేదు. 631

క. దేవాధికారులను భ్రాతృభార్యావర్జితులను సురాలయాంబువ సురతం
బావర్తించినహీనుల, పావకగుండములలేదు పడఁద్రోయంగన్. 632

చ. అనృతము లాడినట్టియధమాధమునాలుకఁ గోసివేయలే
దని శరణన్నఁ గావని దురాత్ముల నిప్పులయేటిలోపలన్
మునుఁగఁగఁ ద్రోయలేదు ఋణముం గొని పెట్టకపాయఁద్రోచుదు
ర్జనుఁ బురివెంట్లుమట్టి పరువంబునఁ గాల్పఁగలేదు వీథులన్. 633

క. రెట్టికిమిగులఁగ ఋణధన, మిట్టులమునఁ గొన్నపాపహృదయుని వ్రేలం
గట్టివడినినుపగుదియలఁ, బెట్టుజివఁగ మోఁదలేదు పేర్చి నికినుకన్. 634

క. కొండీనిమేను గ్రాఁగుచు, నుండినతైలంబులోన నుడికింపఁగలే
దెండఁబడఁ దిగిచి కండలు, ఖండింపఁగలేదు దేవకనకాపహరున్. 635

క. గోవిప్రస్త్రీహత్యలు, గావించినఖలులబ్రహ్మకల్పంబులు నా
నావిధనరకశతంబులలోవడిఁ ద్రోయంగలే దలుక నిగుడంగన్. 636

క. విందనుచుఁ బిల్చిమానవులం దునిమినపాపకర్ములను బరదారా
నిందితులఁ దప్తవాలుకలం బెద్దఁగలేదు కన్నులను జల మొలుకన్. 637

సీ. పరిధాన మంది భూపతికాస్వతంత్రతిఁ గాని, సేయుకజ్జునిపొట్ట చించలేదు
పతిసొమ్ముఁదిని యన్యపతికి లోఁజేయిచ్చు, కలుషచిత్తులఁ గన్నిఁ గడుగలేదు
బహుమానపాత్రుఁడై పతిభూమి నహితభూపతికిచ్చు ద్రోహిఁ గూల్పంగలేదు
పతినిల్చినట్టిచో బల్మినుండఁగనొంటి, వచ్చినఖలుఁ ద్రుంచివైవలేదు
గీ. పతికి మాఱాడి పతిమాట భక్తితోడఁ, జేయనొల్లని తులువ నిర్జింపలేదు
ప్రజలతోఁ గూడి పతిసొమ్ము పరఁగఁబంచి, కుడుచునధములతలవెసఁ గొట్టలేదు.

క. భూపనుమర్గమునకునై, చావక పగతునకు నిచ్చి సన్మానముతో
జీవించునధమునరమున, గ్రావం బెత్తంగలేదు కల్పాంతంబుల్. 639

క. పతికవసరమగుచోటను, పతిముందఱ నిలువలేక పాఱినభటులన్
చితిఁ గాల్పలేదు భగ్నప్రతుఁ దోఁచఁగలేదు ముళ్ళరాసులమీఁదన్. 640

ఉ. చేసినధర్మముల్ హృదయశీతుల నిర్గోకయింపలేక యు
ల్లాసముతోడఁ జెప్పకొను లక్షణహీనులనొల్లఁ గాలఁగా
సీసము వోయలేదు సరసీరుహనేత్రులఁ బర్వరాత్రులం
డాసినహీనులం ఘృతఘటంబుల ద్రెప్పఁగలేదు నిర్దయన్. 641

క. వెఱవక బ్రాహ్మణకాంతలఁ, జెఱపట్టినక్రూరమతులఁ ♦ జిత్తజుకేళిం
జెఱిచినదారుణకర్ములఁ, గొఱతల వేయంగలేదు ♦ గురుకార్యమునన్. 642
క. ధర్మంబు తప్పఁ జెప్పిన, దుర్మార్గుల నెరయఁ గట్టి ♦ త్రోయంగాలే
దర్మిలి సేయక శంబర, నిర్ముక్తంబైనకూప ♦ నివహములందున్. 643
చ. మగని మొఱంగి యన్యపురు ♦ షానువృత్తో రతిసల్పుచుండు న
వ్మగువశేరయష్టిఁ గల ♦ మాంసము చెండఁగలేదు సోదరుం
బగగొని రాజ్యలోభమునఁ ♦ బట్టి వధించినదుష్టకర్మునిన్
భగభగమండుమంటలకుఁ ♦ బట్టి కమర్పఁగలేదు పద్మజా. 644
క. జనపతిచే దుర్దానముఁ, గొని ధర్మవ్యయము సేయఁ ♦ గొలుపనిలోభా
త్మునిఁ గ్రిమికూపములోపల, నునుపంగాలేదు బాధ ♦ నొరలుచునుండన్. 645
సీ. అసిపత్త్రవనముల ♦ నాంచఁ ద్రోయఁగలేదు, విలపింపఁగన్యకా ♦ విక్రయులను
దారుయంత్రముల నం ♦ దందఁ ద్రిప్పఁగలేదు, దారుణక్రియగురు ♦ తల్పగులను
ఘోటకాల్మలులందుఁ ♦ గుదియఁ గట్టఁగలేదు, పాటిదప్పిన ధరా ♦ పాలకులను
కాలసూత్రముల వీఁ ♦ కగుదింపఁగాలేదు, పటుశక్తివిశ్వాస ♦ పాతకులను
గీ. వహ్నికుండంబులను బడ ♦ వైవలేదు, తల్లడం బందఁగా గృహ ♦ దాహకులను
బెబ్బులులచేత వడిఁ గఱ ♦ పింపలేదు, గరళ మన్నంబులోనిడ్డ ♦ కష్టమతుల. 646
గీ. పంక్తిభేదంబొనర్చిన ♦ పాపినోర, నివ్వ లిడలేదు లేదవ ♦ నీసుపర్వఁ
దల్లిఁ జెల్లెలి గోవును ♦ దన్నివట్టి, క్రించుచరణంబు లలుకఖం ♦ డించివైవ. 647
చ. వదలకతీవ్రదాహమున ♦ వారికినై పఱతెంచుపోటన
య్యుదకసమీపభూమి నురు ♦ లొడ్డి మృగంబులఁ బట్టి చంపుదు
ర్మ్మములను దప్పి నాఁకటను ♦ మాడఁగ నెండలఁ గాల్లుసేతులున్
గుదియఁగఁ గట్టి త్రోయనొకఁ ♦ గూడ దదేమి త్రిలోకవందితా. 648
క. ఉపకారము మఱచినపా, పపురుషుఁ దలక్రిందుగాఁగ ♦ బహుపాప్మసపా
దపశాఖ వ్రేలఁగట్టఁగ, నిపుడేమియు దొరకకున్న ♦ దింద్రాదినుతా. 649
క. హరిపాదభక్తులై యీశ్వరనిందయు శంభుచరణ ♦ సంసేవకులై
హరినిందయుఁ గావించిన, దురితాత్ములలేమ దప్పి ♦ త్రోఁ గృశియింపన్. 650
క. ఫలవృక్షంబులు నఱికిన, ఖలులఁ దటాకములు వగులఁ ♦ గాఁ జేసినదు
ష్టుల గిరిశృంగంబుల నిడి, దొలువంగాలేదు దప్పి ♦ తోఁ గృశియింపన్. 651
క. ప్రభునొద్దమండి సుజనుల, యభిమానముఁ దూలనాడి ♦ యధిపతియిడు న
య్యగ్రహతిములు దప్పించిన, త్రిభువనకంటకులలేమ ♦ తీర్పొలువంగన్. 652

ఉ. అన్నము వేదమున్ వెలకు ♦ నమ్మినయజ్ఞుల నోరఁ గ్రొత్తరా
నున్నము విప్రయుం బలిమిఁ ♦ జొన్పఁగ లేవరిగాను విప్రుచేఁ
గొన్న వివేకశూన్యులను ♦ గొఱ్ఱులఁ బెట్టఁగలేదు గోష్ఠముల్
దున్నినదోషిమేను బలు♦మాటులు వుచ్చఁగలేదు ముప్పిరిన్. 653

గీ. ఆవులను బందెగొన దొడ్డి♦నాఁగి నీరు, గసవు నిడనిజనంబుఁగ♦ల్గానుగలను
జదుపఁగాలేదు లేదుకుం♦చమును దూము, బాటిసేయనివానిఁగుం♦పటులఁ గాల్ప.

క. అగ్రజుని పెండ్లిసేయక, వ్యగ్రతఁ దా మున్నుఁ బరిణ♦యమ్ము నొందినదు
ష్టాగ్రసరు నీడ్వఁగలే,దాగ్రహ మొదవంగఁ గర్క♦శావలిమీఁదన్. 655

చ. ఒకవిమిషార్ధదుఃఖమున♦కోర్చి నిజేశునితోడఁ గూడి పా
యక యనలార్చులందెగి మ♦హావిభవంబున స్వర్గభోగ మొం
దక పతిఁ బాపి ప్రాణములు ♦ నమ్మిచరించువితంతుఁ బట్టి పా
వకనిబిడోగ్రకుండముల ♦ వైవఁగలేదు సహస్రవర్షముల్. 656

ఉ. దేవరతోటఁ బువ్వులను ♦ దెచ్చి శిరంబునఁ దాల్చుకొన్న పా
పావహుఁ గూటశాల్మలుల♦యందులఁ బ్రేకఁగఁ ద్రోయలేదు చో
రావలి నేలి విత్తము న♦హర్నిశమున్ హరియించుకూరులన్
వాపిరి నంధకూపముల♦వైవఁగలేదు మహాగ్రహంబునన్. 657

సీ. పరభామ నభిలాష♦పడి వీక్షించిన, దుర్మార్గుకనుదోయిఁ ♦ దొలువలేదు
పరకళత్రముచేయి♦పట్టినపాపాత్మ,కరముఁ గాకులగాల్పఁ ♦ గఱపలేదు
పరసతివదనచుం♦బన మొనర్చినదుష్ట, తాత్మువక్త్రమునఁ గో♦ఱ్ఱిడమలేదు
పరునియిల్లాలిలోఁ♦బడఁ గౌఁగిలించిన, తులువ దేహంబు తి♦త్తొలువలేదు

గీ. పరపయోరుహముఖికుచప్రాంతములను, నఖము డిగిచినఖలుని వ్రే♦ల్నఱుకలేదు
పరవధూమణిఁ బొందిన ♦ భాగ్యహీనుఁ, గోశ మసిధార మొదలంటఁ ♦ గోయలేదు

క. ఋతుమతియైయుండినకుల,సతిఁ గవయక వేఱొకయొండు ♦ జలజాననతో
రతిసల్పిన భ్రూణఘ్నుఁ,బ్రీతుఁ జెఱఁబడఁ ద్రోయలేదు ♦ క్రక్కులు వాఱన్. 659

క. ధరణీసురవృత్తులు దమ,పరిధానము కొఱకు సడ్డ♦పాటొనరుచున
ద్దురితాత్ములఁ ద్రోయఁగలే,దిరువదియొకనరకముల న♦నేకాబ్దంబుల్. 660

చ. జనకునిఁ దల్లి నగ్రజుఁ బ్ర♦సన్నులఁ జేయక హీనవృత్తిఁ గ
న్గొనినమహాపరాధితల♦గొడ్డట క్రక్కులువాపలేదు లే
దనవరతంబు వల్లభుని ♦ నప్రియభాషలఁ దూలనాడుదు
ర్వనితముఖంబుఁ గాల్చి కర♦వాలునమాంసముచెండి వేయఁగన్. 661

క. గురునిందాపరులన్ సురవేదపురాణముల శుష్క • దూషకనరకా
పరుల నసిపత్త్రగహనాంతరములఁబడిఁ ద్రోయలేదు • తామరసనిభా. 662

ఉత్సాహ. నదులలోఁ దటాకముల వ•నంబులందు దేవతా
సదనకూపగోష్ఠబిలము • శస్థలంబులందు దు
ర్మదమునన్ మలంబువిడిచి•మానుషాధముల భయం
బొదవఁ జేదలఁ దలలమెదడు • లొలుక నడుపలే దొగిన్. 663

క. కాలినయుమ్ములఁ జిల్లల, గోలలవిధయుక్తమైన • గురుశరములచే
కాలముఁజేసిన క్రూరులఁ, బ్రేలింపఁగలేద యినుప•పెనములమీఁదన్. 664

సీ. అశుచియైయుండి గోవిప్ర•శావ్యవహ్నుల, నంటుకొనుఖలుల కరముల•నట్లె సూర్య
చంద్రతారలఁ గనుగొన్న•జనునికన్నుఁ, లనలములఁ గాల్పలేదు భా•షాధినాథ. 665

క. కలకొలఁది శ్రాద్ధకాలంబులఁ బిత్రుదేవతలభక్తిఁ • బూజింపనిక
ష్మలఁ గాలపాశమందునఁ, బొలియఁగ నునుపంగలేదు • భువనశరణ్యా. 666

క. అమవసల నేయఁబ్రాన్పుల, నమతులఁ దద్వాసరమునఁ • గ్రూరతఁ దరువుల్
సమయించినయవివేకులఁ, గమలోద్భవ ద్రోయలేదు • గరళములందున్. 667

క. తనవెనుక భీతిఁ బొందిన, జనునిన్ రక్షింపలేక • శాత్రవునకు న
ప్పనజేసినయధమాధముఁ, గనిమూలంగాఁ గోయలేదు • కరపత్త్రములన్ 668

ఉ. శ్వానము కోడిఁ జేసి వ్యభి•చారి నశాశ్వకు నూరబంది ము
ద్దైనసతిన్ సురాపుని ని•జాన్వయదూషకశౌచ నూతకున్
బీనుఁగు నెల్క గార్దభముఁ • బిల్లిని నూఁకరి నంటినప్పుడే
స్నానము సేయఁడాఖలుని • జస్రముఁ ద్రోయఁగలేదు నగ్నులన్. 669

రుక్మాంగదచరిత్రము, ఆ 2 ప 7, 45.

క. పట్టుదురు కొఱవులను వడిఁ, బెట్టుదు రసిపత్త్రికలను • బెనుమంటులయం
దొట్టుదురు రొడశ్లు నలియన్, మట్టుదు రప్పాపచిత్తు • మత్తుం బెలుచన్. 670

ఉ. ముంతురు తప్తతోయముల • మొత్తురు దుర్గగదాసిధారలం
ద్రెంతురు పొట్టప్రేవులు వ•ధింతురు మీఁద నిభేంద్రపంక్తి ద్రొ
క్కింతురు ఘోరకాగ్నిఁ గఱ•పింతురు పాములచేత బిట్టు ద్రొ
బ్బింతురు మీఁద గుండ్లు దిని•పింతురు దేహముఁ గోసి కండలన్. 671

సీ. ఏకనక్యముక్తినె•యిందిరారమణునిఁ, జులుకంగఁ దేనిదు•ర్భాషితులను
గలలోన నైనఁ శ్రీ•కాంతునిసత్కథ, కమలముల్ నూడని•కర్మరతుల

నవ్వుచు నైనఁ గృ♦ష్ణప్రశంసకుఁ జెవిఁ, దార్పనేరని దుష్క♦థాప్రవణుల
యాత్రోత్సవంబుల ♦ నైన నీశునిగుడి, త్రోవఁ ద్రొక్కఁగలేని ♦ దుష్పదులను
ఆ. పరమభాగవతుల ♦ పాదధూళి సమస్తతీర్థసార మనుచుఁ ♦ దెలియలేని
వారి వారి వారి ♦ వారిఁ జేరినవారిఁ, దొలుతఁగట్టి తెండు ♦ దూతలార. 672
ఆ. ఎల్లపాపములకు ♦ నిల్లైన యింటిలో, బద్ధతృష్ణులగుచు ♦ బుద్ధిదలఁగి
పరమహంసకులము ♦ గురిదప్పి వర్తించు, ధూర్తజనులఁదెండు ♦ దూతలార. 673
ఆ. అరయఁ దనదు జిహ్వ ♦ హరిపేరు నుడువదు, చిత్తమతనిపాద♦చింతఁ జనదు
తలఁపఁ దమకు ముక్తి ♦ తంగేటిజున్నైకో, సకలవిష్ణుభక్త♦లకును బోరె. 674
భాగవతము, స్కం 3, 6 ప 985, 86, 189, 90.
సీ. అగ్నిముఖంబున ♦ నలమివేల్వనివారు, హరిపూజసేయని ♦ యట్టివారు
నాత్మవిద్యాహీను ♦ లగువారుఁ గుహకులుఁ, బరపీడకులును బా♦పవ్యసనులు
బాలవృద్ధార్తవి♦ప్రస్త్రీలయందుల, దయలేనివారును ♦ దహనవిధులఁ
గూటసాక్షులుఁ గాల♦కూటదాయకులును, గ్రామయాజకులును ♦ గంటకులును
గీ. దల్లిదండ్రులఁ బత్నులఁ ♦ దనదుప్రజల, విడిచిపోయెడువారును ♦ వేదవిక్ర
యమున మెలఁగెడువారును ♦ నశనమొసఁగ, కమ్మికొనియెడువారును♦నవనిమతీయ.
పద్మపురాణము, ఉత్తర. ఆ 4 ప 28, 78.
ఆ. వినుము పక్షపాత♦మునఁ గూటసాక్షులఁ, గూడి బుధుల కియ్య♦కోలుగాని
తగవు జెప్పి సూనృ♦తము దప్పి వర్తించువాఁడు గూలు రౌర♦వంబునందు. 676
ఆ. కుశికఁ బిసికిఁ జంపి ♦ గురుప్రాణముంగొని, యావు నతికి భ్రూణ♦హత్యఁ జేసి
నట్టి నరులు రోధ♦మనునరకంబునఁ, బడుదు రవధిలేని ♦ పాపములను 677
గీ. మద్యపానము జేసిన ♦ మానవుండు, పసిఁడి దొంగిలువాఁడును ♦ బ్రహ్మహత్య
చేసినయతండు వీరితోఁ ♦ జెలిమికాఁడు, సూకరంబనునరకంబు ♦ సొత్తురనఘ. 678
క. గురుతల్పగతులు ధరణీ, వరవైశ్యులఁజంపువారు ♦ వసుధేశధనా
హరులును సోదరిఁ బొందిన, నరులునుబో తప్తకుంభ ♦ నరకనివాసుల్. 679
తరల. హితము భక్తియుఁ గల్గు మిత్రుల ♦ కెగ్గు సేసినవారలున్
సతుల నమ్మినవారలుం జెఱ♦సాలఁ గాచినవారు దు
ర్వ్రతపరాయణులైనవారును ♦ వాజిపణ్యులుఁ జువ్వె సం
తతము భీకరతప్తలోహము♦సంజరింతురు దీనులై. 680
క. వేడుకతోడం గూఁతును, గోడలిఁ గామించువారు ♦ గురుజనములకున్
గీడొనరించినవారును, గూడి మహాజ్వాలయందుఁ ♦ గూలుదురనుమీ. 681

ఆ. వేదవిక్రయులును ♦ వేదదూషకులు న,గమ్యాగాములైన ♦ కష్టమతులు
పోయి లవణనరక♦మునఁ గూలియుండుదు, రధికపాపకర్ము♦లై మునీంద్ర. 682

గీ. దేవతారత్నగురుజన♦ద్విజసమాజ, దూషకులును మర్యాదలఁ♦ద్రోచి నడచు
వారు బరధన మాసించు ♦ చోరకులు వి,లోహనరకాంతరమునఁ గూ♦లుదురు వినవే.

క. దేవాతిథిఋషిపితృపూ,జావిరహితులైన దుష్ట♦జనములు క్రిమిభ
క్ష్యావేశమతులఁ గూలుదు,రావల గతిలేక క్రిమిశ♦యనునరకమునన్. 683

సీ. అపవిత్రదానంబు ♦ లందినవాఁడు న,యాజ్యయాజకుఁడు మృ♦ష్టాన్న మొరుల
కిడక తా నొంటిమైఁ ♦ గుడిచినవాఁడు న,క్షత్రసూచకుఁడు దు♦ర్జనరతుండు
లవణంబు పాలు బె♦ల్లము నెయ్యి మాంసంబు, తిలలు తైలము చల్ల ♦ తేనె పెరుగు
విక్రయించినయట్టి ♦ విప్రుండు మార్జాల, కుక్కుటచ్ఛాగశ♦ునలవరాహ

ఆ. సారమేయపక్షి ♦ జాలంబుఁ బెంచిన,వాఁడు కరుణలేని♦వాఁడు విప్ర
వరుఁ డధోముఖాఖ్య ♦ నరకంబులోపల,నుండు ఘోరమైన ♦ యురికితోడ. 684

సీ. కైవర్తకుఁడును రం♦గముఁ జెప్పువాఁడును, విషము పెట్టినవాఁడు ♦ వెలఁదివలన
బ్రతికెడువాఁడును ♦ బర్వకారియుఁ బాపసూచకుఁడును గ్రామ♦యాజకుండు
నిల్లుగాల్చినవాఁడు ♦ హితునిఁ జంపినవాఁడు, శకునజ్ఞుఁడును గ్రతు♦సమయములను
సోమము మ్మినమహీ♦సురుఁడు దారుణవిధి, రాంభంబులోపల ♦ నవధిలేక

తే. చెందుదు రేను వెరలురే♦చినయతండు, తొంటిమర్యాదలుడిపిన♦దోషయుతుఁడు
గ్రామమునఁ గీడొనర్చిన ♦ పామరుండు, వైతరణిఁ గూలుదురుబహు♦వత్సరములు.

క. ఆచార్యనిందకులు పం,శాచారం బుడిగినట్టి ♦ యధమాధములున్
ఏచికుహాకష్టులు పన్నెదు, నీచులఁ గూలుదురు కృష్ణ♦నిరయములోనన్. 686

క. వ్రతలోపం బొనరించిన, యతఁడు నిజాశ్రమము విడుచు♦నతఁడును బాక
చ్యుతిఁజేసి విడుచువాతఁడు, సతతముఁ గూలుదురు నూపై ♦ సందంశమునన్. 687

ఆ. పగలు నిద్రపోవు ♦ బ్రహ్మచారియు దివా,స్ఖలితమతియు మిత్ర♦ఘాతకుండు
వాశ్రితఘ్నుఁడైన ♦ యధమాధముండు శ్వ,భోజనమునఁ గూలి♦పోదు రనఘ. 688

విష్ణుపురాణము, అ 8 ప 111, 126.

సీ. క్షీరమ్ము లమ్మువా♦ నీరుగల్పినవారు, దివిరి సజ్జనుల నిం♦దించువారు
శంకరస్తుతికి నా♦సహ్యమొందెడువారు, పరమసాధుల నొవ్వఁ ♦ బలుకువారు
పరకృతధర్మముల్ ♦ పరిహరించెడువారు, పరకామినులఁ బొంది ♦ దిరుగువారు
సిద్ధౌషధంబులు ♦ చెలఁగి యమ్మెడువారు, క్రియలేక సతులఁ గా♦ంచించువారు

గీ. ధాత్రి నిందలం బొందియుం ♦ దటను మీఁద, జండకరనందనో, గ్రీ ♦ స్మారిఘోరి
హస్తవిన్యస్తఘోరదం ♦ డాగ్రనిహత, మూర్తులై రౌరవంబున ♦ మునుఁగఁగలరు. 689

సీ. ఆత్మజామలయందు ♦ ననయంబు రతిసల్పు, కన్యకాంతలఁగూడు ♦ నట్టివారు
తనశాఖవారికిఁ ♦ దగునన్నపానాదు,లరయ కన్యల కిడ ♦ నట్టివారు
స్వకులంబుమాని పై ♦ తృకకర్మముల భుక్తి, యవనిపొఁడ్లకుఁ జెట్టి ♦ నట్టివారు
శీలవంతులను దు ♦ శ్శీలవంతుల నొక్కఁ,డుని మదిఁ దలఁచిన ♦ యట్టివారు

గీ. రెంత పుణ్యంబుఁజేసిన ♦ నిహమునందె, చెప్పదుకౌ విత్తు లూసర ♦ క్షేత్రములను
బెట్టుచందాన నెంతయు ♦ నట్టుగాంతు, రఖిలజనులెల్ల నిందింప ♦ నంబుజాక్షి. 690

ఓడయనంబివిలాసము; ఆ 5.

గీ. కన్నుఁగవ నూదిగోరుల ♦ గసికగొట్టి, మలము మూత్రంబు ద్రావించి ♦ మాటిమాటి
కగ్నిఁ బడవైచి వేతురా ♦ యమునిభటులు, మద్యపానంబుచేసిన ♦ మానవులను.

సీ. ఋతుమతింబొందిన ♦ మతిహీనుఁ డెంతయు, రక్తకూపముల ని ♦ ర్మగ్నుఁడగును
శూద్రచండాలాది ♦ సతులఁ గూడినవాఁడు, శునకమాంసాహారియై ♦ సౌదలఁ జొచ్చు
విశ్వసించినవాని ♦ వెలఁదిఁ బొందినఁ దుల్యఁ, బృథుశిలాపాతన ♦ పీడ నొందుఁ
బణ్యభామాసక్తిఁ ♦ బరఁగినపాపుఁడు, ఋతుప్రహ్లదంబులో ♦ నెపుడు నిలుచుఁ

గీ. బరులకాంతల బలిమినిఁ ♦ బట్టుకొన్న, వారిదుర్గతి లెక్కింప ♦ వశము గాదు
తన్నునేలినభూపతి ♦ తరుణిఁ గవయు, నీచుఁ డుండును గడలేని ♦ నిరయమునను.

గీ. ఒక్కయేఁడాది వీరితో ♦ నున్నవాఁడు, నరకమార్గంబు లాయాత ♦ నల్పు జెంచి
పుల్కసాదికమ్మగ్గాతి ♦ బుట్టిపుట్టి, ఘోరదుఃఖంబుఁ గుడుచును ♦ గురువరేణ్య. 693

గీ. పఙ్క్తిభేది పృథక్పాకి ♦ బ్రహ్మనింద, కుండనాదేశి శ్రుతులమ్ము ♦ కొన్నవాఁడు
నయూతయుగములు కుంభీపా ♦ కమునయుండి, ప్రథమసంకరజాతులఁ ♦ బుట్టుచుండు.

సీ. ఇచ్చెదననిపిల్చి ♦ హీనాత్ములై యర్థిజనులకు లేదుపొ ♦ మ్మనెడివారు
హితవును ధర్మంబు ♦ నెఱిఁగించువారిఁ బూ,జింపక ద్వేషంబు ♦ సేయువారు
గోవృషద్విజవధూ ♦ కులములయాహార,ములకు విఘ్నంబులు ♦ దలఁచువారు
తనువిశ్వసించిన ♦ జనములపట్లను, వంచనలోఁ గీడు ♦ గాంచువారు

గీ. బ్రహ్మహత్యాసమంబైన ♦ పాప మొంది, కఠినతరులైన కాలకిం ♦ కరులచేత
బ్రహ్మకల్పాంతరంబులా ♦ పదలఁ బడుచు, ఘోరనరకంబులందుండ్రు ♦ కురువరేణ్య.

గీ. బ్రాహ్మణోపేక్షకారులుఁ ♦ బాపచింత, దేలుపువార లసత్యంబు ♦ బలుకువారు
మర్మభేదము లనూయచే ♦ మలయువారు, బ్రహ్మహంతృసమానులు ♦ పార్థివేంద్ర. (694

క. ఎంగిలి కాఁకుచు నన్నము, వెంగలియై యొసఁగువారిని ♦ వెంటంబడి స
ర్వాంగంబులు యమకింకరు, లంగారంబులను వేఁతు ♦ రనవరతంబున్. 697

గీ. స్నేహముననైన లోభంబు ♦ చేతనైన, నలసిరైయైన బొత్తుల ♦ నారగించు
జనుఁడు శ్లేష్మంపుముద్దలో ♦ శతయుగములు, పారలిక డపటశునకమై ♦ పుట్టుచుండు.

గీ. పణులుఁ గోకలుఁ గస్తూరి ♦ మలయజంబుఁ, గప్పురంబును హరియించు ♦ మొప్పెల్ల
నేకవింశతియుగముల ♦ నేకనరకముల వసించియుఁ గాకులై ♦ పుట్టుచుండ్రు. 699

గీ. వంచు సీసంబు రాగి యఁ ♦ గించుకొన్న, యతఁడు వైశ్వానరజ్వాల ♦ యానెడినరక
ముఁనను వేఁగుచు యుగముండి ♦ శునకయోని, జన్మశత మెత్తి మేకయై ♦ సంభవించు

గీ. బౌద్ధపుహవర్తి తచ్ఛాస్త్ర ♦ పాఠకుండు, శూద్రకాంతానురక్తుండు ♦ స్మృతుల నింద
యొనరవచియించువాఁడు న ♦ వనిసురులకుఁ గీడు గావించువాఁడుని ♦ ష్కృతులుదనరు.

గీ. అన్నృతవాదులకొండీల ♦ యన్యమంది, రాన్నభోక్తల మర్యాద ♦ నడచువారి
విశ్వసించినచోఁ ద్రుంచి ♦ వేయునట్టి, ఖలుల జిహ్వలు గోతురు ♦ కాలభటులు. 702

గీ. బ్రాహ్మహారంబు కానుక ♦ నడుగఁ దలఁచు, నతని కబ్బును బ్రహ్మహ ♦ త్యాయుతంబు
లతిథిపూజలు వర్జించి ♦ యన్నమారగించువారికిఁ బాపంబు ♦ లెంచ నరిది. 703

గీ. భూసురక్షేత్రము హరించు ♦ బుద్ధి నెవ్వఁ, డడ్డపెట్టును వానిని ♦ యమునిదూత
లినుపఱోళ్లను బడవైచి ♦ యినుమురోఁకఁ, గుమ్ముచుందురు సతతంబు ♦ గోడుకుడువ.

గీ. ఒరులు వేసినతోఁటలో ♦ నున్నపూలు, దేవపూజావికల్పనఁ ♦ దెచ్చువారి
నగ్నిశిఖలందుఁ బడవైచి ♦ యమునిభటులు, వేఁతురంతయుయుగమెల్ల ♦ వెల్లదనుక.

గీ. జన్మనక్షత్రములయందు ♦ సంధ్యవేళ, వైధృతినిఁ జతుర్దశిఁ బిత్రు ♦ వాసరమునఁ
గాంతఁ గూడెడు మూర్ఖుమొ ♦ గంబు నిండి, పాపములఁ బోలుజలగలు ♦ బాధఁబెట్టు.

సీ. శక్తుఁడయ్యును దురా ♦ చారంబు మాన్పని, యతనిశద్ధోపార్థ ♦ మందియుండు
లేనిపాపము లెన్న ♦ మాఘవాధము జిహ్వ, యమభటుల్ చిదుముదు ♦ రనుదినంబు
కన్యతో రమియించు ♦ కలుషాత్మకునిఁ బట్టి, భక్షించు సతతంబుఁ ♦ బక్షివితతి
పూర్వపరిశ్రమును ♦ బూర్ణంబు సేయని, జను నొందు గసిపత్ర ♦ వనములోనఁ

గీ. దనకుఁ బిడ్డ మఁ బక్షపా ♦ తమునఁ బలుకు, జడుని నత్యుష్ణసైకత ♦ స్థలములందు
మిగుల వేఁతురు పదివేల ♦ యుగము లెల్ల, నంతకంతకుఁ గుంతీసు ♦ తాగ్రగణ్య. 707

సీ. తల్లిని దండ్రిని ♦ దైవంబు నతిథుల, నొగిఁ బూజ సేయక ♦ నుండువారు
కేవలమతులను ♦ ... కైవడి, దినముఁ బురాణము ♦ ల్వినని వారు
దేవతాభావలు ♦ దిగఁద్రావి యన్యభావలశాస్త్రముల్గాని ♦ చదువువారు
ధర్మశాస్త్రంబులు ♦ దప్పించువారలఁ, దెలిసియు వెంబడిఁ ♦ ...

గీ. ఎంగిలికి రోఁతపడక మెసంగువారు, గానవిద్యలపైఁ బ్రేమ ♦ గలుగువారు
విష్ణునామత్రయజపంబు ♦ విడుచువారు, నిరయమార్గానువర్తులు ♦ నిశ్చయంబు. 708
శేషధర్మము, ఆ 3.

బ్రహ్మసభ

చ. దళితవిరోధి యిట్టి దని ♦ దాని తెఱం గెఱుఁగంగ బ్రహ్మకుం
గాఁదదియె తా నవాఙ్మనస ♦ గోచర మద్భుతరూప మీవియ
త్తల మనుకంబ మొక్కటియ ♦ తోల్పఁగ సుస్థిరమై నిజప్రభా
వలి వెలిఁగించు చుండు శశి ♦ వారిజమిత్రులమండలంబులన్. 709
భాగవతము, సభా ఆ 1 పద్య 79

సీ. మొగిఁ దమ్ముఁ బడసిన♦మునులమూర్తులమీఁజె,ధర్మశాస్త్రములు మూ♦ర్తములు దనర
మణివీథితులవెంపు ♦ మాయించి సాలోక్య, ముక్తులు తనుతేజ♦ములు వెలుంగ
వాణివీణారుచి ♦ వారించి సామగా, నంబులు రుతులఁ ది♦వ్యంబుఁ బెంప
మృగమదాదులతావి ♦ మగిడించి సుడిసి నిజాననాంబుజగంధ ♦ మతిశయిల్లఁ
గీ. చామరగ్రాహిణీకర♦ చారురత్న, రుచులు వెలుఁగఁ జేయక పాశ♦రుచులు వోలయఁ
గనకమయపద్మకర్ణికా ♦ గ్రమున విశ్వ, కర్త సుఖలీలఁ బేరోల ♦ గమున నుండె.
కుమారసంభవము, ఆ.4 ప 353

సీ. అఖిలవిద్యారహ ♦ స్యముల శంకలు దీర్ప, సరస నుండెడు మునీ ♦ శ్వరులు వొగడ
స్వస్తికహస్తులై ♦ సమ్ముఖంబునఁ బరా, బరిగాఁగ సర్వాసు ♦ పర్వు లుండఁ
గరతలయుగళిత ♦ క్రియలు గప్పగవిన్న, పంబులకొఱకు ది ♦ క్పతులు సేరఁ
బూర్వదేవతలు కిం ♦ కర్యాణులై తన, కనుసన్నవలసిన ♦ పనులు సేయ
గీ. గరుడగంధర్వభుజగకి ♦ న్నరపిశాచ, భటులు చావడిముంగటి ♦ బట్టబయలఁ
జటులతరవృత్తి గోటుల ♦ సంఖ్య లెసఁగ, సజ్జగర్భుఁడు గొలువున్న ♦ యవసరమున
కాళహస్తిమాహాత్మ్యము ఆ 2 ప 4.

సీ. గానం నకార్యమితి ♦ దానీంసుఖేన విశ్రమ్యతాం గంధర్వ ♦ సముదయేన
నాట్యప్రసంగాయ ♦ నహి సమయోచితం, ప్రాచల్యతామప్స ♦ రాంగణేన
పాఠ్యతాం నైవ ♦ పరమార్థజిజ్ఞాస, యాద్యవేదాంతిస ♦ మాజకేన
పరచితాన్యోన్యజ ♦ స్త్రైరలంస్థీయతాం, మానేనదేవతా ♦ మండలేన
గీ. భారతీరమణాధునా ♦ పరమపురుష ♦ భావనాపావనసుధాను ♦ భవవశేన
చిరమనుక్రీడతే యంచుఁ ♦ దిరుగుచుందు, రజునిసభయందు వేత్రహ♦స్తాగ్రసరులు
మూర్తిత్రయోపాఖ్యానము. ఆ 2

సీ. కపిలమార్కండేయ ♦ కణ్వాదిమునిశిఖా, మణులతో నొకమోము ♦ మాటలాడ
నిఁక జేయఁదగుసృష్టి♦యిది సేయుఁ డనియుప, బ్రహ్మల కొకమోము♦బయలుకలుక
భావగర్భము లాడు ♦ భూషావధూటితో, నొకమోము నగుచు న♦ర్మోక్తి నుడువ
నప్సరఃకమలాస్య♦లాడులాస్యములొక్క, మొగము నూచుట కాభి♦ముఖ్య మొంద
తే. సత్వతో ముఖచాతుర్య ♦ ధూర్వహత్వ, మొంది డెందంబు చెలువొంద♦నున్నతాబ్జ
రాగసింహాసనస్థుఁడై ♦ రాజసమునఁ, బెద్దకొలువున్న జేజేల ♦ పెద్దఁ గనిరి. 713
ఉత్తరరామాయణము. ఆ 5 ప 8

సీ. క్షణకళాఘటికాది ♦ కాలంబు సాకార, మై గడియారమం ♦ దండపల్కఁ
గ్రహతారకారాశి ♦ గణము లల్లనఁ జేరి, పంచాంగదినశుద్ధిఁ ♦ బల్కరించ
సకలదిగ్దేవతల్ ♦ సభికుల నెల్లను, జోటు లెఱిఁగి కూ ♦ ర్చుండ నునుప
పంచభూతంబులు ♦ ప్రణమిల్లి యేసృష్టి, నేమింతునోయని ♦ మోముఁ జూడ
గీ. వేదములు వందిజనములై ♦ వినుతి సేయ, శాస్త్రములు వేత్రపాణులై ♦ సంచరింపఁ
జెలఁగి కొలువున్న త్రైలోక్య ♦ సృష్టికర్త, నగరివాఁకిట నిజవాహ ♦ నంబు డిగ్గి.
అహల్యాసంక్రందనము. ఆ 1

విష్ణుసభ

సీ. అతులితధర్మబో♦ధైశ్వర్యవైరాగ్య, ములును దచ్ఛక్తులు ♦ మొగిని నాల్గు
వేదచతుష్కంబు ♦ నాదిగా నాలుగు, పాదంబు లందును ♦ భక్తి నిలువ
సూర్యసోమాగ్నులు ♦ సొరిదిమధ్యంబులఁ, గమఠనాగాధిప ♦ గరుడముఖ్యు
లాధారమైత్రకాల ♦ నఖిలమంత్రములతో, సావిత్రికర్ణిక ♦ నావహిల్ల
గీ. సతతనతదివ్యమకుటకీ♦లితనవీన, రత్నరుచిజాలపరివృత♦రమ్య మగుచు
నఖిలయోగీంద్రహృద్ధ్యేయ♦మై వెలుంగు, నంబుజోదరుదివ్యసిం♦హాసనంబు. 715
సీ. అష్టమహాపీఠియం♦దష్టదళంబుల, విమలాదిశక్తులు ♦ వెలయుచుండు
రమ చేంద్రుదిశనుండు ♦ విమలయుత్కర్షిణి, జ్ఞానక్రియాయోగ ♦ ప్రహ్వీసత్య
యీశానయను పేళ్ళ ♦ నెనిమిదిదిక్కుల, రమణతో వింజామ♦రంబు లిడుచు
నద్దేవు సేవింతు ♦ రంతఃపురాంగన, లేవురు విమలపూ♦ర్ణేందుముఖులు
గీ. కమలలాంఛనహస్తలై ♦ కమలనేత్రుఁ, గొలిచియుండుదు రెప్పుడు ♦ కొమరుమిగిలి
విహగనాయకశేషాహి ♦ విబుధవరులు, నిత్యముక్తులుగొలుతురు ♦ నియమమెసఁగ.
సీ. అంచబోదల ధిక్క♦రించుయానము లొప్పు, నళినాయతాక్షులు ♦ నాట్యమాడఁ
గలకంఠహేలపాంక♦మణఁచుకంఠము లొప్పు, పర్వేందువదనలు ♦ పాటఁ బాడ

మణిబింబముల నెంచు ♦ మధురాధరములొప్ప, ప్రవ్వాపుబోండ్లుతాఁ♦బూలమాయఁ
జమరువాలములబిం♦కెము లూన్చ కురులొప్ప, రమణీమణులు చామ♦రములువీవఁ
గీ. బసిఁడిబెత్తములు ధరించి ♦ కుసుమగంధు, లంత నంత ననంతప♦ద్మాసనాది
ప్రాణికోటులు మనవులు♦పన్యసింప, నిండుకొలువుండె వైతేయ♦ఖండనుండు. 717
మహాలక్ష్మీపరిణయము, ఆ 1 పే 24.

ఈశ్వరసభ

సీ. దళనసౌదామనుల్ ♦ దనర మో మలరించి, నీరజోదరుఁ దన్నుఁ ♦ జేరఁ బిలిచె
వచనామృతౌఘప్ర♦వాహాభిషిక్తు గాఁ, జేయుచుఁ బరమేష్ఠి♦నాయఁ బిలిచెఁ
గరతలారుణదీప్తి ♦ కరరుహద్యుతులలో, సంధిల్ల నింద్రుఁ జే♦సన్న నునిచె
దృజ్మరీచులు వర్వ♦దిగధీశ్వరుల నోలి, మన్నించి కన్నుల ♦ సన్న నునిచె
గీ. నంత నందిమహాకాళు♦లఖిలసిద్ధ, సాధ్యదేవాసురేంద్రాది♦జనుల నెల్ల
వరుస నునిచిరి శివుఁడు దే♦వతల కెల్లఁ, గరుణఁ గొలువిచ్చి పేరోల♦గముననుండె.
కుమారసంభవము, ఆ 6. ప 990.

సీ. తననిజరూప మిం♦తయునుని దెలియక, వాదంబు సేసెడు ♦ వేదరవముఁ
గరుణావలోకనా ♦ కాంక్షితులైయున్న, బ్రహ్మాదిసనకసం♦ప్రణుతిరవము
సారశివానంద ♦ సల్లాపముల నొప్పు, ప్రమథగణాళియా♦ర్భటరవంబు
డమరుమృదంగాది ♦ ధమధమధ్వనితోడి, పటుభృంగినాట్యవి♦స్ఫారరవము
గీ. మానుగాఁ జామరలు వీచు♦మాతృకాది, కామినీజనమహితకం♦కణరవంబు
మెండుఁ జెలఁగంగఁ గన్నుల♦పండువయ్యెఁ, గొండరాచూలిపెనిమిటి♦నిండుకొల్వు.
భాగవతము, స్కం. 6 పద్య 486.

సీ. కైలాసగిరిమీఁద ♦ గాలకంఠుఁడు దివ్య, హాటకరత్నసిం♦హాసనమున
నద్రిజ నుంచి మ♦హాప్రదోషంబున, సకలదేవర్షులు ♦ సన్నుతింప
వాణీమహాదేవి ♦ వీణమీటుచు నుండఁ, గమలసంభవుఁడు దా♦ళములు వైవ
దానవాంతకుఁడు మృ♦దంగవాద్యము సల్ప, శ్రీలక్ష్మి గానంబు ♦ సేయుచుండ
గీ. వాసవుఁడు వైణవోన్నన♦స్వరముఁ గూర్ప, గరుడగంధర్వయక్షకి♦న్నరపతంగ
సిద్ధవిద్యాధరాధిపుల్ చేరి కొలువ, హర్ష మిగురొత్తఁ దాండవం♦బాడుచుండు.
బ్రహ్మోత్తరఖండము, ఆ 3.

సీ. అమరకోటులవేత్ర♦హస్తుడౌ నందికేశ్వరుఁడు ముందర బరా♦బరులుసేయ
కంకణఝణఝణా♦త్కారముల్ దనరఁ గన్యలు చామరో♦త్కరము వీవ

జగకిణనకగిణ♦ఝుంఝుంతరికియని, రవణించి భృంగితాం♦డవమొనర్ప
జయజయభక్తవ♦త్సలశర్వయని సనకసనందనాదు ల♦గ్గలికఁబొగడ
గీ. గిరిజవామాంకతలమునఁ♦గరము మెఱయ, మాననీయప్రభాదీప్య♦మానరత్న
చిత్రసింహాసనమున నా♦సీనుఁడగుచు, హరుఁడు పేరోలగంబుండె♦ నమితమహిమ.
నాగరఖండము, ఆ 1 ప 96.

సీ. తొడమీఁదఁగూర్చుండి♦తొడరియేనికమోము,కొడుకు సయ్యనముద్దు♦గురియుచుండ
వేమారు గౌరితా♦ వెనకయ్య వెనకయ్య,యగు కుమారుని ముద్దు♦లాడుచుండ
గారాము మెఱయంగ♦ సారెసారెకు వచ్చి, వీరభద్రుఁడు దండఁ♦జేరి యుండ
బిత్తరింపుమఁ జేరి♦ భృంగీశ్వరుఁడు మ్రోల, నందంద నట్టుక♦యాడుచుండ
గీ. నారదుఁడు వీణ మీటి గా♦నములు పాడ, చారలుగ నంది కడుబరా♦బరలు సేయఁ
బ్రమథవర్గంబు లొగి విన్న♦పములు సేయ, శివుఁ గొలువుండె నమ్మహా♦దేవుఁడపుడు.
లక్ష్మీనారాయణపరిణయము, ఆ 8.

రామసభ

క. కొలువుండెఁ గలశజలనిధి, వెలిచిలుకమెఱుంగు గద్దె♦ విష్ణుఁడు పోలెన్
ధళధళలు గుల్కు వజ్రపు, బెళుకుల విలసిల్లు సింహ♦పీఠము నందున్. 723
సీ. శృంగసంగతమైన♦బంగారుగట్టుచం,దమున సౌమిత్రి వే♦త్రము ధరింపఁ
జెంత జాబిల్లికిఁ♦జేయిచ్చెనో యన, భరతుండు ధవళాత♦పత్ర మూన
వామనాకృతిఁజాఁపు♦వహి నానతాంగుఁడై, లవణారికార్యజా♦లంబుఁ దెలుప
స్వాభీష్టఫలసిద్ధి♦లందుకై వడి వాలి, యనుజుండు కానుక♦లందు కొనఁగ
గీ. నడప మంసంబుపై వ్రేల♦నంగదుండు, మట్టుమిగఁ జీల్చి తెలనాకు♦మడిచియొసఁగ
ననిలసూనుండు హైఁజాచు♦ నడుగులొత్త, నుండు విభుకొల్వు కన్నుల♦పండువయ్యె.
సుదక్షిణాపరిణయము ఆ 1 పద్య 89, 90.

సీ. మణిసహస్రముల దో♦మణిసహస్రంబులు, డంబు మెచ్చని కిరీ♦టంబుఁ దాల్చి
మొగముచందురుని గెల్వ♦ మొనయుకీర్తియనంగ, డెలివిగ్గాఁగఁ పురంపుఁ♦దిలకమూని
నిజగుణావలిలీల♦ నిర్మలశ్రీమించు, తళుకుముత్యాలచా♦కళి ధరించి
బలిమి కేళికిఁ బూను♦ జలబిరుదములు నాఁగ, రముల వజ్రాల♦కటకము లిడి
గీ. పొసఁగఁ గుంకుమగంధంపు♦పూఁత రత్న,హారములు గానగా ముత్తి♦యంపుటంగి
కహిఁ దొడిగి పెద్దపీతాంబ♦రంబు వెలయఁ,గొలువుసింగారమయ్యె ర♦ఘుప్రభుండు.
ఉత్తరరామాయణము, ఆ 5 ప 247.

కృష్ణసభ

సీ. పిడియుంబు రుక్మిణీ ♦ విమలాంగి యొసఁగఁగఁ, జందనం బురమున ♦ సత్యభామ
సురటి జాంబవతి వీ ♦ చుచు నుండఁ బూసరుల్, గాళింది సిగపైని ♦ గడలుకొలుప
నిల్వుటద్దముఁ బూని ♦ నెఱి సుదంత వసింప, మిత్రవింద కరంబు ♦ మేనఁ దాల్ప
భద్రపాదాబ్జముల్ ♦ భద్రంబుగా నొత్త, లక్షణ దాసి మే ♦ లంబు లాడఁ
గీ. దక్కిన పదారువేలకాం ♦ తలును జుట్టుఁ, గొలువఁ గొలువుండెఁ గృష్ణుఁడు ♦ లలితసకల
మైనశృంగారమును మూర్తిఁ ♦ బూనినట్లు, నిండుమతితోడఁ గన్నుల ♦ పండువుగను.

వేంకటాచలమాహాత్మ్యము.

సీ. బలభద్రముఖ్యులు ♦ భద్రపంచాననా, సనముల నధయాస ♦ న్ప్రవరులఁ జెలఁగఁ
గంకణాంగదముఁ ♦ గలితకేయూరలై, రామామణులు చామ ♦ రముల వీవ
నయనహస్తముఖాభి ♦ నయములు మీఱంగ, నచ్చరల్ రమ్యలా ♦ స్యముల సలుప
నఘకంసశకటాది ♦ హరణజయాంకముల్, వినుతింపుచును వంది ♦ జనము గొలువ
గీ. భువనమోహనకరమూర్తి ♦ భువనజాత, జాతశంకరముఖసుర ♦ జాతివ్యాపయ
వర్తి యాదవకులచక్ర ♦ వర్తి భవ్య, తనసుధర్మను బేరోల ♦ గముననుండె. 727

సుమనోమనోరంజనము, ఆ 2 ప 4.

ఇంద్రసభ

క. శతమఖుసభ శుభరత్నాంచితకాంచితరచిత భిత్తి ♦ చిత్రము లోక
త్రితయాఖిలలక్ష్మీసంశ్రిత మలవియె దానిఁ బొగడ ♦ శేషున కయినన్. 728

చ. అతుల విభూతితో మణిమ ♦ యాభరణద్యుతు లొప్పఁగా శత
క్రతుఁడు శచీసమేతుఁ డయి ♦ కాంచనచారువిమానమాలికా
గతదివిజోత్తముల్ గొలువఁ ♦ గాఁ గొలువుండు వరాప్సరోంగనా
యతవిలసత్కటాక్షకుసు ♦ మార్చితసుందరవక్త్రచంద్రుఁ డై. 729

సీ. వదలక యేలిన ♦ వాని ప్రస్తవమునఁ, బోరిలో నీల్గిన ♦ వీరభటులుఁ
దమకులధర్మముల్ ♦ దప్పక సలిపిన, గృహమేధులును జగ ♦ న్మహితకీర్తిఁ
బరఁగినధన్యులుఁ ♦ బరహితవ్రతు లైన, పురుషులు గుర్జరా ♦ మరణశోక
భయబాధప్రాప్తి ♦ హానాఢ్యవేత్తలై, కొలుతురు సురహాజా ♦ నొలసియర్ధ

ఆ. ధర్మకామములు స◆దక్షిణక్రతువులు, శ్రీవిలాసములు య◆శేషయజ్ఞ
వాహమంత్రతతులు ◆ వచ్చి సేవింతురు, మూర్తిమంతు లగుచు ◆ ముదముతోడ.
భారతము, సభా. ఆ 1 పద్య 61-65.

సీ. నిండుపున్నమనాఁడు ◆ గండరించినచంద్ర, మండలశ్రీలతో ◆ మారుమలయ
భద్రవిద్యోతాత◆పత్రంబు గ్రాలుచు, మిన్నేటితరఁగల ◆ మేలుకొలుపఁ
గలితదివ్యాంగనా◆కరతలచాతుర్య, చామీకరశ్రేణి ◆ జాడపరుపఁ
చింతామణిస్ఫుట ◆ కాంతరత్నానేక, ఘటితసింహాసనా◆గ్రంబునందు
గీ. నారుపీఠంబునై శచీ◆యుండ నుండి, పరుసదిక్పాలకాదిదే◆వతలు గొలువ
సాటిసెప్పంగరానిరా◆జసముతోడ, నింద్రుఁ డొప్పారె వైభవ◆సాంద్రుఁడగుచు.
భాగవతము, స్కం. 6 పద్య 260.

సీ. బహులక్షణానుమా◆ప్రభావంబులఁ, గనుపట్టు సుకవివా◆క్యములచేత
నిరవద్యరసపుష్టి◆నాభాయకంబులై, తనరెడు గురునిరు◆క్తములచేత
శాస్త్రాదికరణప◆ర్యాభీతవిమతమై, కొఱలునూతనబుధ◆గోష్ఠిచేత
శ్రుతహితకర్ణవి◆స్ఫురణమాధురిజాల, సాగయువిద్యాధర◆స్తుతులచేత
గీ. సటాసుపోవఁ బురందరుఁ◆డూర్వశీశ, శ్రీప్రభాహారిణీఘృతా◆చీతిలోత్త
మాప్రభానాప్సరోవధూ◆మణులు గొలువ, నొనరియొడ్డోలగంబయి◆యుండునపుడు.
చంద్రభానుచరిత్రము, ఆ 2 ప 70.

సీ. ఒకచోటఁ బ్రకటహా◆టకసముద్యద్దీప్తి, పుంజమాతపపరి◆స్ఫూర్తిచూప
నొకచోటఁ బద్మరా◆గోపలప్రభలు సం, ధ్యారాగవిభ్రమం◆బావహింప
నొకచోటవజ్రమౌ◆క్తికధావళ్యవి, నిర్మలరుచులు వె◆న్నెలలు గాయ
నొకచోట హరినీల◆నికరవిస్ఫుటనైల్య, కాంతులు చీకటుల్ ◆ గ్రమ్మఁజేయ
గీ. మిశ్రబహువిధమణిగణా◆మితమరీచి, జాలమొకచోటఁ గిమ్మీర◆లీలనింప
వైభవశ్రీసమున్నతి◆వర్ణనీయ, మగు సుధర్మాభిధానస◆భాంతరమున. 733
కవిరాజమనోరంజనము, ఆ 1.

సీ. శచిముద్దుమోముఁ జూ◆చుచు నాగకన్యానవీనగానము విను◆వింతహాయలు
వేల్పులమనవులు ◆ వినుచు నచ్చరమచ్చికంటులసటనంబుఁ◆గాంచు మురువు
ధనదాదిహితమంత్రి ◆ జనులతోఁ బల్కుచు, మునులవాదులకు న◆వ్వెనయుహారువు
బ్రొసుఫ్కావాసలకుఁ గేల్ ◆ మోడ్చుచుఁ గురుఁడాన, తిచ్చుయుక్తులెఱుంగు◆ హెచ్చరికయు

గీ. దనరుఁ జెల్లు ననంగ సంతస మొసంగ, వైజయంతంబుపైఁ గొలువై శతాంత
ముఖులు బ్రహ్మర్షిముఖులు చంద్రముఖులుఁగొల్వ,నిండుకొలువున్న దేవతానేతఁ గనిరి
ఉత్తరరామాయణము, ఆ 4 ప 278.

సీ. కనకాంగియపరంజి ♦ కాళాంజధరియింప, సొగసుగా మేనక ♦ సురటివిసర
శశిరేఖవలిపెంపు ♦ చల్వపావడ వైవ, రంభోర్వశులు చామ♦రములు వీవ
తారాసరోజాక్షి ♦ తాలవృంతముఁ బూనఁ, గర్పూరతిలక బా♦గా లొసంగఁ
జిత్రరేఖపసిండి♦చేగిండిధరియింపఁ, గ్రొత్తుశులు మణిపాదు♦కలు వహింప
గీ. దాస్యమాలిని నిల్వుటు♦ద్దంబు సూప, మంజుఘోషాలివేణిసాం♦బ్రాణి వేయఁ
జంద్రకళచేరి పాదాంబు♦జంబు లొత్తఁ, బెద్దగొలువుండె దైతేయ♦భిదురపాణి.
దశావతారచరిత్ర, ఆ 8.

♦ యమసభ ♦

క. ధర్మసభ లోకధర్మా, ధర్మవివేకాస్పదంబు ♦ తైజసము లస
ద్భర్మమణితతుల దానిన్, నిర్మించెను విశ్వకర్మ♦నిపుణత యొప్పన్. 786
భారతము, సభా. ఆ 1 పద్య 67.

సీ. కణ్వ గార్గేయ మా♦ర్కండేయ లోకవంక, సముచితస్మృతివివా♦దములుసలుపఁ
దమరుదెచ్చినప్రాణ♦తతులముందట నుంచి, యొడనెడఁ గింకరుల్ ♦ హెచ్చరింప
నెవ్వరెవ్వరినొంతు ♦ రెందెందుఁబోదుమం,చాకృతుల్ గనియామ♦యములుపలుకఁ
గవిలెలోనున్నప్ర♦కారానఁ బ్రజపాపపుణ్యముల్ చిత్రగు♦ప్తుండు దెలుప
గీ. ధర్మపీఠంబుననుగాల♦దండమృత్యు, సహితుఁడై నిండుకొలువుండి ♦ సకలలోక
వంద్యుఁడాతండుసుఖమాని♦నమ్రరాఁకఁ, గాంచియొకమారు రేఁగి [illegible] సగర్వవంశి.
ఉత్తరరామాయణము, ఆ 8 ప 816.

♦ వరుణసభ ♦

క. వరుణసభ సర్వలోకో, త్తర ముజ్జ్వలమణిమయము సి♦తప్రభ మతిసుం
దర మందుండును వరుణుఁడు, వరుణానీసహితుఁడై ధృ♦తం బగుమహిమన్
సీ. అందు సుఖాసీనుఁ♦డైనయవ్వరుణేంద్రు, నంబుధుల్ నాల్గును ♦ నదు
గాళింది నర్మద ♦ గంగ గోదావరి, విదిశ విపాశ కా♦వేరి కృష్ణ
వేణి సరస్వతి ♦ పెన్నయైరావతి, యనఁగఁ బ్రసిద్ధంబు♦లయిననదులు
సరసీతటాకని♦ర్ఝరదీర్ఘికాదులు, దిక్కులం దఘకథా♦ [illegible]

ఆ. [illegible]యును దేహ♦[illegible]లై వచ్చి, మకరకూర్మ[illegible]♦మార సింహ
[illegible]♦ [illegible], తతులతోడ సంత♦తంబుఁ గొలుచు. 739

భారతము, సభా. ఆ 1 పద్య 69-71.

—♦ కుబేరసభ ♦—

క. [illegible] యుండె [illegible], దెస యగుచు మహావిభూతి ♦ నెంతయు నొప్పం
[illegible] నిర్మించె [illegible] ♦ [illegible]న్. 740

క. [illegible] ♦[illegible] విలస
[illegible] ♦ [illegible] దగుమన్. 741

ఉ. [illegible] యమర ♦ [illegible] దంబికాబృహ
[illegible]♦పీడితశత్రుఁడు భూమణీకృతా
[illegible] ♦ డీశ్వరుఁ డెప్పుడు నంద యుండు నా
నానికతాయుధాయుత[illegible]♦నాథమహాద్భుతభూతకోటితోన్. 742

భారతము, సభా. ఆ 1 పద్య 73-77.

—♦ మయసభ ♦—

క. సలిలములు లేనిచోట్లను, జలువలు [illegible] దిగిచి ♦ వాసక తోయం
బులు గలచోటను [illegible] దడియఁగఁ బడిరి నిజవి♦భుత్వము[illegible]న్. 743

భాగవతము, స్కం. 10 పద్య 824.

పీఠికాపురము

సీ. [illegible] ♦ [illegible] ప్రవహించుఁ, బృథివికి ముత్యాల ♦ పేరు వోలె
[illegible]♦[illegible]తో, విహరించు [illegible] ♦ వేల్పు[illegible]
[illegible] ♦ [illegible]కృతి[illegible], [illegible] కాపురంబున [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible], [illegible] దేవీంట ♦ చరగినాఁడు

గీ. [illegible] ♦ [illegible], నెలమి నిలుమందు [illegible]♦[illegible]
[illegible] ♦ [illegible], [illegible] శ్రీపరా♦[illegible].

గీ. [illegible] ♦[illegible], దశ[illegible] బోలె సం♦తతము [illegible]
[illegible] ♦ విస్మయము[illegible], జగతి [illegible]♦[illegible]. 745

సీ. [illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible]
[illegible] ♦ పనస పండ్ల[illegible], [illegible] ♦ [illegible]

వేఁబోఁకఁబోలుపొరు • వింధ్యాద్రిపవనంబు, పోఁకపువ్వులతావిఁ • బుక్కిలించు
వేశ్యవాటికలందు • విహరించు వలరాజు, వనయంబుఁ జెఱకువి•ల్లును ధరించు
గీ. సారవంబులవలపు పొ•న్నలఁ జెనఁగి, విచికిలామోదములతోడ • విహ్వలుండఁ
బాటలీపుష్పకేతకీ • పరిమళములు, పొదలవిలసిల్లుఁ బీఠికా•పురమునందు. 746

భీమేశ్వరపురాణము, ఆ 2 పద్య 52-54.

సీ. పాదగయాక్షేత్ర • పరమపవిత్రంబు, పురుహూతికాంబకుఁ • [illegible]
యేలానదీజలా•న్వితతటాకానీక, మఖిలశేస్త్రలకు వి•హారభూమి
తోరంపులవణపా•థోనిధితీరంబు, నిర్మలగౌతమీ•నికటసీమ
కుంతీమాధవుదేవు • గురుతరస్థానంబు, విలసితభీమచుం•డేలకలంబు
గీ. సేతుకాశీప్రయాగాద్య• శేష దివ్యతీర్థరాజంబులందుఁ గ్రొ•[illegible]
సకలదోషాపనోదక•శక్తి గలుగు, పుణ్యసారంబు పీఠికా•పురవరంబు. 747

సీ. చక్రవాళాహార్య•జలధిసులోన్నత, ప్రాకారపరిఖావి•రాజితంబు
సాంద్రముక్తాసౌధ• చంద్రశాలానేక, ధర్మనిర్మితిహర్మ్య • శర్మదంబు
కరిసైంధవాందోళి • కాధేనుధనధాన్య, వసదేవగృహసమో•పస్థితంబు
విమలచాతుర్వర్ణ్య • విద్వత్కవిశ్రేష్ఠ, భటనటామాత్యవి•స్ఫారితంబు
గీ. రాజమాహేంద్రవరదుర్గ • రాజ్యధూరి, భారసంభరణాక్రాంత•భాసమాన
రావు మాధవనృపస•ంరక్షితంబు, భోగనికరంబు పీఠికా•పురవరంబు. 748

రుక్మిణీపరిణయము, కూ. తి. ప 23-24.

సీ. ఎలమిచే శ్రీకుక్కు•టేశ్వర శ్రీకుంతి, మాధవస్వామి లే•పనరనిచోటు
హితమూని రాజరా•జేశ్వరీపురుహూతి,కాశక్తు లభివృద్ధి • గఁ బ్రతావు
గడఁగి యేలానుహా•కల్లోలిని సతంబు, సెనఁగి చుట్టును బ్రవ•హించుసెలవు
ప్రతినవట్టినరీతిఁ • బాదగయాక్షేత్ర, మొప్పి పితృగణము•క్తావునికి
గీ. మఱియు నెల్లెడ వాల్గుసీ•మలకు నడుమఁ, దరిసి సుహృన్ములు గలుగని• దైవతములు
గృపను రాజేంద్రునకు జయం•బిచ్చు చక్కి, విశదశుభవృద్ధికరము శ్రీ•పీఠపురము.
శా. ఖ్యాతశ్రీఁ ద్రిజగత్ప్రభూతమహిమం•బౌ కుక్కుటేశాకృతి
జ్యోతిర్లింగము చుట్టుఁ బావనము గ • ప్రఖ్యాతక్షమాభాగమా
పాతాళంబుగనంచు నంచితమతిం • బ్రాజ్ఞుల్ పరిశంసింతు రా
పూతక్షేత్రము పీఠికానగర మొ•ప్పున్ యామ్యదిక్కాశియై. 750

సీ. దుర్భిక్షమాగ్యక్షు • దుర్మార్గశరభంబు, వైరివారిగనాశ•మారుతంబు [illegible]
నాకపంథతమసా•హరణప్రఖ్యాతంబు, పాపమత్తేభేంద్ర • సాకలంబు

విజ్ఞాన చంద్రికా ♦ విలసనేంమాదయం, బై శ్వర్యవనవసం♦ తాగమంబు
ఘనపుణ్యసస్యరా ♦శ్యమకూలవర్ష ంబు, ము క్తికన్యోద్వాహ ♦ ముఖ్యలగ్న
గీ. మచటి కమదెంచు జనులక ♦యత్న సిద్ధఫలము శ్రీకుంతిమాధవ♦స్వామి దివ్య
మందిరవిమాన దేదీప్య♦మానవిపుల, ధామధామసుదర్శన ♦ దర్శనంబు. 751

రామరాయవిలాసము, ఆ 1 ప 64–66.

సర్వపురము

సీ. శ్రీసుదర్శనశంఖ ♦ చిహ్నాంకితము గాక, యెపుడు మిన్నకయున్న ♦ యిల్లు లేదు
బహూర్ధ్వపుండ్రసం♦పదలేక వృధయైన, ఫాలరేఖలతోటి ♦ ప్రజయు లేదు
వైష్ణవోత్తమభాగ♦వతసాత్త్వికులగోష్ఠి, వెలిదైనవాటికా ♦ వేదిలేదు
నలినేక్షణుండు భావ♦నారాయణస్వామిం, దప్పించి పరదైవ♦తంబు లేదు
గీ. పరమగీర్వాణమాగవై ♦భవము నెలవు, నిఖిలకల్యాణగుణకేళి ♦ నిలయ మనఘ
జన్యములు నూటయెనిమిది ♦ తిరుపతులకుం, బరమపదమైన శ్రీసర్వ♦పురమునందు.

భీమేశ్వరపురాణము, ఆ 2 పద్య 65, 66.

కాకినాడ

సీ. చంద్రశాలాగ్రివ ♦ సద్వధూచిత్రిక, రచనాముకురభూత♦రాజబింబ
పతిమృదుమధురగా ♦ నానగుణమృదంగ, రావదబ్ధితరంగ♦ర్జవకదంబ
మవనీసుధాజగ్ధి ♦ నివహాసకృత్కృత, సవహోమధూమహృ♦ప్తద్వృతకంబ
ముపసుధామయసౌధ ♦ యూధసమాలోక, నరజతాద్రిగవేషి ♦ హారికలంబ
గీ. మాత్రివిన్మపవాస్తవ్య ♦ నేత్రచిత్రి, దీపికాస్తంభజృంభణా♦విగతభీక
కేళిశాలాగ్ర్యత్రిగ♦ఖిలసుపర్వ, గణము శ్రీకాకినాడ ప♦ట్టణము దనరు. 753

సుమనోమనోభిరంజనము, ఆ 1 ప 5.

దక్షారామము

సీ. తాపార్తఫలసమా♦తీరకల్పతరువాటి, దళితపాతకకోటి ♦ దక్షువాటి
ప్రిణుతకల్యాణైక ♦ గుణమణివ్రజపేటి, ధాత్రీకటీశాటి ♦ దక్షువాటి
సమ్మదిందారామ ♦ సస్యమేఘస్ఫోటి, దమితరోగనికాటి ♦ దక్షువాటి
రథవిమానాతప♦త్రపతాకగజఘోటి, తాపాద్రిశతకోటి ♦ దక్షువాటి
గీ. దప్పితాకాలతాకోటి ♦ దక్షువాటి, దనరు నిగమావిపురిచేటి ♦ దక్షువాటి
ద్వారసేవితకర్ణాటి ♦ దక్షువాటి, రత్నశేందుకిరీటి శ్రీ♦దక్షువాటి. 754

రుక్మాంగద చరిత్రము, ఆ 1 ప 29.

గీ. దక్షవాటికఁ బశ్చిమ♦ ద్వారభూమిఁ, బ్రీతివసించును సర్వాంగ ♦ రమ్య యగుచు
సేవకులపాలి సురశాఖి ♦ పూవుఁబోఁడి, కోమలాక్షేందుధరుకొమ్మ ♦ గోగులమ్మ.

గీ. దక్షపురమున నుత్తర ♦ ద్వారమందు, నూర్జితంబుగ నుండు మ♦హోజ్జ్వలాంగి
కామితార్థైకసంకల్ప ♦ కల్పవల్లి, మహితసుగుణమతల్లి శ్రీ♦మండతల్లి. 755

క. సారమతిదక్షవాటిక, తూరుపుగవనిన్ బ్రసిద్ధి♦తో వసియించున్
హేరాళక్రీడాసం,చారిణి నూకాంబ భక్త♦ జనరక్షణకై. 756

క. మట్టయినయట్టి దక్షుని, పట్టణమున దక్షిణంబు ♦ పార్శ్వపుఁ గవనిన్
నెట్టుకొని వెలసి నిలిచిన, ఘుట్టాంబికఁ గొల్వఁ గలుగుఁ ♦ గామితఫలముల్. 757

గీ. పృథివిఁ బదునెనిమిదియోగ ♦ పీఠశక్తి, గణములోఁ నెంచ సర్వశ్రేష్ఠ♦ గాఁగ యగుచు
భీమనాథునిసన్నిధిఁ ♦ బ్రేమ వెలయు, మాణిక్యాదేవి సకల క♦ల్యాణమూర్తి. 758

ఉ. ఏదెసఁ జూచినన్ విబుధ ♦ లేదెసఁ జూచిన మౌనిమండలం
బేదెసఁ జూచినన్ హరిద♦ధీశ్వరవర్గము వాసవాది యం
దేదెసఁ జూచిన న్నవమ♦హేశ్వరమూర్తులు శ్రీనికుంభకుం
భోదరతండు భృంగిరిటి♦హాహాహూహులు దక్షవాటికన్. 759

సీ. అగ్రజుండైనను ♦ నంత్యజుండైనను, బూఁబోఁడియైనను ♦ బురుషుఁడైనఁ
బరమమూర్ఖుండైనఁ ♦ బండితుండైనను, దారిద్ర్యుండైన ♦ ధనికుఁడైనఁ
బలవంతుఁడైనను ♦ బలహీనుఁడైనను, బ్రాయంపువాఁడైనఁ ♦ బంగువైన
నాస్తికుండైనను ♦ నన్నృతవాదియునైనఁ బరఁగ గార్దభమైనఁ ♦ బందియైనఁ
గీ. గీటకంబైన బకమైనఁ ♦ గ్రిమియునైనఁ, బాదపంబైనఁ దృణమైనఁ ♦ బ్రాణరహిత
మై రహించి దక్షవసచతు♦ర్ద్వారసీమఁ, బొందుఁ గైవల్యకళ్యాణ ♦ భోగలక్ష్మి. 760

సీ. దక్షవాటీమహా♦స్థానంబులోఁ లేని, యమరులేస్థానంబు ♦ నందు లేరు
దక్షవాటీమహా♦స్థానంబులోఁ లేని, యర్థమేస్థానంబు ♦ నందు లేదు
దక్షవాటీమహా♦స్థానంబులోఁ లేని, యమృతమేస్థానంబు♦నందు లేదు
దక్షవాటీమహా♦స్థానంబులోఁ లేని, యజ్ఞమేస్థానంబు♦నందు లేదు
గీ. దక్షవాటిక సకల తీ♦ర్థముల కిరవు, దక్షవాటికసకలవి♦ద్యలకు గరిడి
దక్షవాటిక విభవంబు ♦ తానకంబు, దక్షవాటిక శివునియం♦తఃపురంబు. 761

భీమేశ్వరపురాణము, ఆ 1, 6.

రాజమహేంద్రవరము

సీ. కనకాచలాగ్రహ♦ర్మ్యాండజేయాకవశిర, శ్శశిచంద్రికాధౌత ♦ సౌధవీథి
గోదావరీపుణ్య ♦ కూలంకషాజల, స్నాపితశ్రీపద ♦ పాదయుగళి
బలవద్భుజస్ఫురత్ ♦ ప్రాకారపరివేష, గంభీరపరిఖాజాండ ♦ మండలంబు
గంధదంతావళీ ♦ గ్రైవేయఘంటికా, ఝంకారముఖరఘం♦టాపథంబు
గీ. రాజరాజాంగనాసాంద్ర ♦ రత్నపేటి, వీరరాహుత్తసుభటకం♦ఠీరవాద్రి
వేసభూపాలరాజ్యాభి♦వృద్ధికరము, సాంద్రవిభవంబు రాజమ♦హేంద్రవరము. 762
భీమేశ్వరపురాణము, ఆ 1 ప 42.

సీ. ఉండు నేవీటను మా♦ర్కండేయమునినాథ, సజ్జలింగ మనంగ ♦ శాసనుండు
ప్రవహించు నేవీటి ♦ పశ్చిమప్రాకార, మొరసి గంగమ్మ సా♦గరముకొమ్మ
యావిర్భవించినా ♦ డేవీటికోటలో, బలభేది మదనగో♦పాలమూర్తి
పాలించు నేవీటి ♦ ప్రాగుదక్కోణంబు, సుమబోటి శ్రీముల్ల ♦ గూరిశక్తి
ప్రబలధారాసురత్రాణ ♦ భద్రజాతి, కరిఘటాహైన్యదుస్సాధ ♦ కనకలోహ
గీ. గోపురద్వారకవాటప♦రిష్కృత మతి, సాంద్రవిభవంబు రాజమ♦హేంద్రపురము.
కాశీఖండము, పద్య 58.

ఉ. రాజిలు వేగినాటి కప♦రాజితమైనదిరాజధాని శ్రీ
రాజమహేంద్రపట్టణను ♦ రాజనరేంద్రునిచేతఁ బాలితం
బై జగతీసతీగళము♦నందుసు గౌతమితోడఁ దాళిబొ
ట్టై జిగిమించువాస్తవ ర♦మాధిప వీర కవీశవంద్యమై. 764

ఉ. బంగరుగిండ్లొ యయ్యమృత ♦ భావితకుంభములో యనంగ నొ
ప్పెం గమలాఫలంబులవి♦పొల్పుగఁ దత్పరిమాణకాంచనా
ప్తిం గనకట్టివాయకని♦పింప రతుం జెలఁగించు నెందు శ్రీ
సంగతి రాజమహేంద్రపురి ♦ సంపదుదంచితలీల మించ జే. 765

మ. శమ జాతు ల్పరికింప నేటి కిటు ని♦చ్చల్ సర్వవర్ణస్థులున్
సములై మించెద రంచుఁ దెల్పనో యనం♦జానొందు నాబాలవృ
ద్ధముగా నందఱు నాగ్నిహోత్రులుగనే ♦ దైవాయచుం ద్రౌరచి
త్రము శ్రీరాజమహేంద్రపత్తనము సం♦స్తవ్యంబు గాదేరికిన్. 766

ఉ. [illegible] ♦ నిప్పరి నొప్పుగ నావకాయనా
[illegible]గాయదగు ♦ మాగుచు [illegible]

మోవిడియుం గదాయటులె ♦ మాన్యమిదౌనన మించి పద్యమై
సేవిత మెల్లవారికగు ♦ సిద్ధరసాయనమోయనంగడున్. 767
ఉ. రాజమహేంద్రిపూర్వరము ♦ రమ్యమగుం బతకంబుగాఁగవి
భ్రాజితగౌతమీమణిస♦రంబునఁ దత్పురలక్ష్మిప్రోడయై
శ్రీజగతుల్ సుభాగ్యయుతుఁ ♦ జెందెడుచంద మెటింగి కాంచెడున్
దా జలజాక్షియై యినునిఁ ♦ దామరసాకిని నుత్పలాక్షియై. 768
ఉ. అంగనమాయలేఁడి మటి ♦ యంగన యయ్యెనొనా మృగాక్షి చి
త్రాంగి సపత్నిపుత్రకునిఁ ♦ దామరసాంబకుఁ గోరి రామి సా
రంగధరుండు దన్ జెటిచె ♦ నంచును దబ్బఱలాడి కేలుగా
ళ్ళం గొఱగాకయుండఁగ వె♦లాస్పుట దండనుగొండదెల్పెడున్. 769
మ. ఘన సారంగధరుం డదోషుఁడని త♦త్సాక్ష్యంబుచుం దెల్పి వ
చ్చినొనా నుత్తరదక్షిణంబుల నొగిన్ ♦ శ్రీమన్మృకండూద్భవే
శ్వరుఁడున్ శ్రీపతియౌ జనార్దనుఁడు ని♦శ్చల్ బొల్తు రెద్దానికా
పురమే రాజమహేంద్రనామమున నె♦ప్డుం జూడ నొప్పుం గడున్. 770
ఉ. ఐదువరాలు రూపఱమ♦హైదువరాలగు నంత నట్లుగా
నైదువరా లదెంతవఱ♦కైనను నైదువరాలుగానొగిన్
గాఁదగుఁ బెంపుగాననిల♦నాకము రాజమహేంద్రిపత్తనం
బేదయివాఱు నిత్యశుభ♦వృద్ధి సువిశ్రుతిగౌతమీతటిన్. 771

కుమారనృసింహము, ఆ 2.

ఏలూరు

సీ. బహురత్నవిరచిత ♦ ప్రాసాదములచేత, రమణీయమగు గోపు♦రములచేత
యిందిరాకరదివ్య ♦ మందిరంబులచేత, సుకరకపోతపా♦లికలచేత
తపనీయమయదేవ♦తాధామములచేత, పటువజ్రసోపాన ♦ పటలిచేత
భర్మశైలోన్నత ♦ ప్రాకారములచేత, దివిజేంద్రనీలవే♦దికలచేత
గీ. విమలపద్మాకరోద్యాన ♦ సమితిచేత, గంధగజవాజిధేనుసం♦ఘములచేత
ధరణిసురముఖ్యసజ్జనో♦త్తములచేత, భవ్యగతిఁబొల్చు నేలూరి ♦ పట్టణంబు. 772

శివలీలావిలాసము, ఆ 1 ప 63.

నూజవీడు

సీ. ద్విజరాజకేతన ♦ ద్విజరాజధరసిత, ద్విజవాహసన్నిభ ♦ ద్విజగణంబు
కాస్త్రీరాజ్యజ్ఞన ♦ కార్తికేయాగ్రజ, కీర్తికృత్తిప్రభ ♦ వర్తనంబు

రాజీవరదకుహా ♦ రాజీవనిధిరాజ, రాజసమ్మితవణి ♦ గ్రాజితంబు
కర్షణాంచితబాహు ♦ దర్శితవైరి సం,కర్షణామిత సత్వ♦కర్షకంబు
గీ. చటులవిక్రమపటురట♦ద్భటుచయంబు, నటువితిశ్రేణిరంజిత ♦ నరచయంబు
మత్తవేదండతండంబు ♦ మహితచక్రి, తురగనికరంబు నూజివీ♦ట్పురవరంబు. 773
వల్లవీపల్లవోల్లాసము, ఆ 1 ప 12.

ఆగిరిపల్లి

సీ. మహనీయవిజ్ఞాన ♦ మహిమయుగై వ్వైష్ణవ, నిత్యసూరిశ్రేణి ♦ నివ్వటిలఁగ
దివ్యప్రపద్మోత్పల ♦ దేదీప్యమానవా,రాహపుష్కరిణీవి♦రజ జెలంగ
వేదశాస్త్రపురాణ ♦ వేదాంతవిద్వన్న,స్మార్తమహా నీశ్వర ♦ సమితి మెలఁగ
శుకపికారావసం♦శోభితానోకహ,సురుచిరక్రీడాద్రి ♦ సొంపు గనఁగ
గీ. విధివాణీసమస్తవి♦బుధవరేణ్య, సేవితాంబుజపదనార ♦ సింహమూర్తి
సంగతావాసమై శ్రీశ♦సదన మనఁగఁ, బరఁగు మేదిని నాగిరి♦పల్లిపురము. 774
వల్లవీపల్లవోల్లాసము, ఆ 1 ప 36.

సోమరాజుపల్లి

సీ. లవణాబ్ధివేలహే♦లా కాంచియగునంధ్ర, ధరణిమండలికి ము♦త్యాలజల్లి
సంగ్రామపార్థరా♦జన్యరాజ్యశ్రీకిఁ, బెంపుమీఱినజగ♦జంపువెల్లి
దాతలు సముదంచి♦తప్రసూనములుగాఁ, గామితార్థములిచ్చు ♦ కల్పవల్లి
యఖువడినాల్గువి♦ద్యలకు నపూర్వఘం,టాపథంబైన ప♦ట్టణమతల్లి
గీ. పంటునృపకౌస్తుభములకుఁ ♦ బాలవెల్లి, కదనజయలక్ష్మితోఁ లుచూలు ♦ గన్నతల్లి
విపులభుజగర్వదర్పిత ♦ విమతరాజ, రాజిహృద్భల్లి ధరసోమ♦రాజుపల్లి. 775
శకుంతలాపరిణయము, ఆ 1.

బొబ్బిలి

సీ. కొవ్వాడివసియార్పు ♦ గుమిదొరగానిడ్డ, బలితంపులగ్గడిఁ♦పులబెడంగు
మొసలుగామలఁచితి♦ర్చినీలికాసత్తు, గురిరాతిదంచిన ♦ గుళ్లసొబగు
నూనెకాకలదేరి ♦ జాపైనబిగుసుటం,బలి గాచుపెనముల ♦ పదనుతీరు
యీఁగకాలంతైన ♦ రొమ్తిషాణిగుడి, నలవోనిగుండుకో♦పులమొయార

గీ. మారసాతలకలితగం♦భీరనీర, పరిలుఠన్నక్రికమఠాహి ♦ భయదపరిఘ
యాకార బొబ్బిలికోటమా♦హాత్మ్యమరయ, నబ్బురము నింపదే యేరి♦కైన నహహ.

ఉ. బెబ్బులిమీసమైన మెలి♦పెట్టి తెమల్పఁగవచ్చుఁగాని హా
నిబ్బరగండఁడైన ధర♦ణీపతిరావుకులీనుఁడేలుచా
బొబ్బిలికోటపై నడచి ♦ పోరఁగరాదు కిరీటికైన మా
యబ్బపదంబులాన నిజ♦మాడెద హైదరుజంగుసాహెబూ. 777

రంగారాయచరిత్ర, ఆ 2 ప పే 21.

పలివెల

సీ. కుంభసంభవునాజ్ఞ♦కును మీర కిందుండి, కర మర్థి కొప్పులిం♦గంబునకును
రంభాదికామినీ ♦ రమ్యవంశజులైన, కంజనేత్రలఁ దెచ్చి ♦ కాను కిచ్చెఁ
దత్కాంతలీధరా♦స్థలి నింద్రశిరికుంభ, కుచకుచకుంభలై ♦ కొప్పులింగ
మున కెంచ నాట్య మి♦మ్ముగ సల్పుచుందురు, ప్రతిదినంబున మహా♦ప్రౌఢి మెఱయ
గీ. దతుపాటీపురంబులోఁ ♦ దనరుచున్న, చంద్రముఖులట్లు పల్వెల♦స్థానమునను
భాసురేశ్వరమన్మథ♦ప్రబలగోత్ర, చాన లన నిల్చి రమరమా♦నిను లనంగ. 778

చ. మొదలనుపద్మనూతి సవ♦మోహినులా తెలుగంటికొమ్మలన్
ముదమున దారచించి సుమ♦నోహరమూర్తులదతుపాటికా
సుదతులగానొనర్చి యట ♦ సొంపునఁ బల్వెలవారకాంతలన్
గదలకఁదా సృజించెఁ గర♦కౌశల మొప్పుచునుండమానినీ. 779

ఉ. శ్రీమహితప్రభావులు ప్ర♦సిద్ధిగ నిందు వసించుమానవుల్
స్వామి సదాశివుండు గడు ♦ వర్ణనసేయఁగఁ గొప్పులింగమీ
భూమి సమస్తమున్ శివుని ♦ పొల్పుపహించిన మోక్షలక్ష్మి నే
నేమని చెప్పనేర్తు తర♦శేఖణ పల్వెలభోగసౌఖ్యముల్. 780

చ. జలజభవాండభాండమున ♦ సన్నుతికెక్కిన ముక్తులందునన్
వలసినమోక్షముల్ గలుగు ♦ వారిజలోచన కాశికానదీ
జలములయందు గ్రుంకు లిడి ♦ సంతతమున్ భయభక్తిమీఱఁగాఁ
బలివెలకొప్పులింగమును ♦ బ్రార్థనఁజేసినవారి కెంతయున్. 781

ఉ. పంకజపత్రనేత్ర విను ♦ పల్వెలలోపల వేశ్యవాటిలో
ఱంకని యెవ్వడేఁ బలుకు ♦ రంగుగవానినిఁ బట్టి మీఁద ని
శ్శంకను సౌరెమాతలురు♦చంద్రకతారకశోకశూలబా
బాలకపిశాలతో మసమ♦హాత్తహేతులఁ ద్రుంతు రెంతయున్. 782

ఉ. వాసనసుంపఫలంబుల్ సోనసు ♦ సుర్కెడు చూపులు తీయమోవియున్
సరసశ్రావ్యవాక్యములు ♦ సంధకకీరప్రసమానరూపముల్
సొంపుగదంబకాంతులును ♦ గుత్తపుగుబ్బలు ముద్దుమోములున్
పొంగగలాంగనామణులె ♦ పొందుగఁ బల్వెలపట్టణంబునన్. 783

ఒడయనంబివిలాసము, ఆ 6 పే 112.

జగన్నాథము

సీ. కలశహాటకమణి ♦ స్తూపికాంచద్ధ్వజ, పటలోన్నటధ్వజ ♦ పటయుతంబు
హరినీలమరకత ♦ కురువిందవిద్రుమ, కృతమణిస్తంభసు ♦ శ్రీపదంబు
తప్తహాటకనిర్మి ♦ తద్వారబంధబం, ధురవజ్రకీలితా ♦ ధరయుగంబు
సకలదిగ్దేశాగ ♦ తానేకమానవ, మహితసింహద్వార ♦ మంటపంబు
గీ. విశ్వకర్మతపోబలా ♦ విష్కృతంబు, సర్వగీర్వాణసంఘాత ♦ సన్నుతంబు
నగు జగన్నాథదేవు దే ♦ వాలయంబుఁ, గాంచియారాజు కృతనమ ♦ స్కారుఁడగుచు

వాసవదత్తాపరిణయము, ఆ 4 పద్య 71.

సీ. ఘనసకిర్ఘుకచర ♦ త్సితగరుద్వరగరు, ద్భవపుత్పదసర ♦ ద్దివిజవార
మతిలసద్వ్యవసస ♦ న్మతిమిమత్పరిహాస, త్పతివసద్రతిహాస ♦ క్షుస్తనుజాత
మహిలలద్ధరదల ♦ త్సుభవలత్సుమగల, న్మధుమిలద్ఘురఫల ♦ న్మహిజజాల
మహలహృత్పికగహ ♦ ద్రుమభృహత్కుసుమభృ, త్కలుమహృద్ధరణిభృ ♦ త్కలితసిద్ధ
గీ. సర్వయానందగాయక ♦ శ్రావ్యగాన, భవ్యసౌధాగ్రవిక్రమిత ♦ నవ్యకాంతి
దివ్యచంద్రశిలాగార ♦ దివ్యభీమ, సేవ్యమౌ జగన్నాథ ♦ సీమఁ గాంచి. 785

సర్వకామదాపరిణయము, ఆ 2.

సీ. నలినాక్షునానతి ♦ బలవత్తరంబు త, ద్భక్తానకోట్టాన్న ♦ భోజనము
పర్ణాళిమాచార ♦ విర్ణయము బిందుతే, దాగివంతుండు ♦ పాపభవంబు
తదగ సన్నము బ్రహ్మ ♦ మదశ్రుతివాక్య, మగుదరమాద్వైత ♦ మాదరాతి
రేకముఁ బునస్ఫుటీక ♦ రించె నిష్పట నిచి, యావేదమోదిది ♦ వ్యాజ్యమహిమ
గీ. మనగ యిట్టి హాలినివేది ♦ తాన్నము భువ, నేశ్వరక్షేత్రమందుఁ ద ♦ త్పీశ్వరవిని
వేదితాన్నము మనిశంక ♦ విడిచి కుడువ, వచ్చుఁ గుడిచిన సద్గతి ♦ వచ్చు మతియు.

బలరామక్షేత్రమాహాత్మ్యము, ఆ 2.

హస్తినాపురము

(ఢిల్లీ)

సీ. శ్రీరమణాంగుష్ఠ ♦ శిఖరేంద్రమథితావ,రణపయోధిజసుధా ♦ రస మనంగ
భువనరక్షక సదా ♦ శివ సిద్ధయోగీంద్ర, సంభృత సిద్ధ ♦ సం బనంగ
భూరిమేఘాళి వి ♦ స్ఫుటపత్ర పుష్ప,రా,ళిందపూరిత మక ♦ రంద మనఁగ
ధరణీవధూమహీ ♦ ధర పయోధరభాగ, లక్షితక్షౌమ చే ♦ లంబనంగఁ
గీ. దనరు గంగాతరంగిణీ ♦ తటమునందు వెలయుఁ ద్రిభువనవిఖ్యాత ♦ విభవవిజిత
దేవతాపురభోగవ ♦ తీపుర త్రు,సూపనానాపురము హస్తి ♦ నాపురంబు. 787

దశావతారచరిత్రము.

మ. కల దుర్వీన్ బలగర్వితాహితకచ ♦ గ్రాహోగ్రహోద్యద్భుజా
ర్గళరాజద్ద్విజరాజగోత్ర శిఖర ♦ ద్రాజన్యసౌజన్య పు
ష్కలసద్వస్తు సమస్తహస్తినగరా ♦ ఖ్య ప్రఖ్య రాజన్వతీ
తిలకం బంగకళింగవంగముఖ ది ♦ గ్దేశాధిపాశాస్యమై. 788

మ. స్ఫురదాకాశతరంగిణీ మధురవాః ♦ పూరమ్ములం బ్రాఁకఁగాఁ
గరమభ్రమ్మున కెత్తి హత్తిన మహా ♦ గంధేభరాజంబనన్
హరినీలద్యుతి తీవ్రవప్రవలయం ♦ బై యున్నత ద్వారగో
పురమై హస్తిపురంబు పేరుకుఁ బెం ♦ పుం గూర్చు నశ్రాంతమున్. 789

సీ. చూపట్టు నొకవీథి ♦ సుమహాతరపద,క్రమణ మాతంగచం ♦ గములగములు
కనుపట్టు నొకవీథి ♦ ఘణఘణ క్వణ రణ,ద్ఘంటికారవశతాం ♦ గములగములు
పసిమీఱు నొకవీథిఁ ♦ జక్రచంక్రమణాది, గమన దుర్గమ తురం ♦ గములగములు
మొనసూపు నొకవీథి ♦ ఘనభుజార్గళనిర్గళ వాహినీపుంగ ♦ వములగములు
గీ. తివురు నొకవీథి బధిరిత ♦ దిగిభరాజ, కర్ణకోటరపాటన ♦ క్రమసముగ్ర
పటహ డిండిమ భేరికా ♦ పణవమర్దళ,ప్రముఖ హృద్యవాద్య కో ♦ లాహలములు.

శకుంతలాపరిణయము, కృష్ణ. ఆ 1 ప 48.

వ్రేపల్లె

మ. యమునాతీరమునందు బృందవని బా ♦ గొప్పల్లె రేపల్లె నాఁ
బరఁగన్ గొల్లలపల్లె తజ్జనులసౌ ♦ భాగ్యంబు వర్ణింతు మొ

ల్లఘుగా [illegible]ము కొల్లలాడుచు రుహా♦లస్ఫూర్తి తిన్నఁ యై
[illegible]మితానందముఁ డు నందుఁ డందు దగు దే♦వాధీశభోగంబులన్. 791

[illegible]పగాఁ జైసేయు ♦ దేవులచందానఁ బొదుగులతోటి యా♦కదుపు లమరఁ
[illegible]నుగానక మదించు ♦ గజముల కైవడి, కొమ్మలవృషభము♦ల్కొమరు మిగులఁ
జివ్వాప నటుగాలుఁ♦ద్రవ్వువీరులకీతి, జలపోరిపెనఁగు కో♦డెలు చెలంగఁ
[illegible]టు తు♦రంగములవితానఁ, జుక్కైనలేగలు ♦ సొంపు మిగుల

గీ. [illegible]చతురంగబలములై ♦ యతిశయిల్లు, మొల్లమైయున్న రేపల్లె ♦ నల్లుకొన్న
ఫలితవనములు కోటలై ♦ పరిఘవిల్ల, నందుఁ జెలువొందు నందుఁ డా♦నంద మొంది.

రాధామాధవసంవాదము.

కంచి

సీ. ముకుపంగ నేర్తుప ♦ మూలనాపటికిగాఁ, జికురబంధములీగి ♦ జీరవాఱఁ
జొన్న పువ్వులఁబోలు ♦ పొక్కిళ్లబయలుగాఁ, గట్టనేర్తుప చీర ♦ కటిభరమునఁ
దొకువంగ నేర్తుప ♦ నిడుద్రేలుఁ జెవులంను, నవతంసకంబుగా ♦ నల్లిపువ్వు
పచరింప నేర్తుప ♦ పదియూఱువన్నెల, పసిఁడిపాదంబులఁ ♦ బట్టుచేలఁ

గీ. [illegible] నిగ్గుఁ బాలిండ్లఁ ♦ బాలికనీక,తఱచు పూయుదు రొడల గం♦ధంబుఁ [illegible] బందికత్తెలు సురతపు♦పంచవేళఁ గంచియువత లసమాస్త్ర♦ఖడ్గలతలు.

కాశీఖండము, ఆ 8 ప 109.

క. [illegible] డొక పుణ్యముఁ జేసినఁ, బరువడి నది కోటిగుణిత♦ఫలదం బగుటన్
ధరఁ బుణ్యకోటియనఁగాఁ, బరఁగుం గాంచీపురంబు ♦ ప్రతియేపురముల్. 794

సీ. ఘనతరసౌధా[illegible] ♦ కనకకుంభము లవి, కమలమిత్త్రునిదృశ్య ♦ కరణిఁ జూపఁ
[illegible] ♦ బహురత్నదీధితు, లింద్రచాపంబుల ♦ నీనుచుండఁ
[illegible] ♦ [illegible]కుశీతపవనంబు, సిద్ధ దంపతులమై ♦ సేదఁ దేర్ప
[illegible]సాహిణములు, శ్రీకాంత కే కాంత ♦ సీమగాఁగ

గీ. [illegible] ♦ [illegible] సరకు,లగ్గపతివైభవంబుల ♦ నపహసింప
[illegible] కాంచిపురం♦బులతోడ; నితరపురముల నుపమింప ♦ నెట్లువచ్చు.

విక్రమార్కచరిత్రము, ఆ 7 ప 117, 119.

సీ. [illegible]ము ముక్తి♦హేతు సప్తపురాంత, రభిగణనాతి వి♦ఖ్యాతశాలి
[illegible]ము కేలి♦ కేకామ్రవిభు శర,న్సింధు మత్స్యరిసర♦శ్రీవిభాసి
[illegible]ము సము♦చీర్ణ కామాక్షీ త,పఃపరిపాక సం♦పద్విధాయి
పీఠస్థ[illegible]ము పరి♦ కూప్రవాగ్దేవతా, సంక్రియాంచితసమ♦స్తదిక్జాళి

తే. బ్రహ్మయజ్ఞవపాహోమ ♦ పరిమళసహ,జాత సాక్షాత్పరబ్రహ్మ ♦ సన్నిధాన
భాగ్యసౌభాగ్యయోగ్య మే♦పట్టణంబు,పుణ్యతరమైన యాకాంచీపురవరము
కళాపూర్ణోదయము, ఆ 2 పద్య ౩౬౦.

సీ. వెలయనేవీడు ని♦ర్మలధర్మమహిమచే, ధాత్రి సత్యవ్రతక్షేత్ర మనఁగ
బ్రవహించె నెందు వే♦దవతి పేరఁట బ్రహ్మదేవునింతి సరస్వతీసరిద్వంతి
కావించె నెచట ని♦ష్కామధీమహితుఁడై, హరిగుఱించి విరించి ♦ యధ్వరంబుఁ
జవిచూచె నెచ్చోటు ♦ సవనాగ్నిహుత మహాహుతి హవిస్సౌరభ♦జ్ఞోదయుఁడు
గీ. కటకమాత్రంబె యది విశం♦కటజలగ్రహాగ్రణ విగ్రహోద్యస్త ♦ హస్తివరద
చిరదయావాల మోక్షల♦క్ష్మివిశాల, కటితటీమాత్మ కళ్యాణ♦కాంచి కాంచి. 797
శా. ఆ కాంచీనగరీమణి న్వెలయు నా♦హారికేళీఁబు ల
స్తోకానేకరసాలసాలపనసా♦శోకార్జునక్షీరసం
భాకపూగక్రముకప్రియాళుబదరీ ♦ భల్లాతకప్రస్ఫుర
న్నాకక్ష్మారుహవాటిఁ గూటిజగదా♦నందంబుగా నెప్పుడున్. 798
వైజయంతీవిలాసము, ఆ 2 ప ౮౫.

కా ళ హ స్తి

సీ. సంసారపారదో♦చ్చాటనానలకీల, కలుషసంచయతామ్ర♦గంధకంబు
కామలతామూల ♦ కందకుద్దాలంబు, సంకల్పపాషాణ♦టంకముఖము
రాగశాలివనాంకు♦రకడంగరీయంబు, శంకాకళంకభు♦జంగనకులి
నవమనోగోరాజ ♦ నాసికారజ్జువు, కోపనేత్రుణవిశి♦ఖోపలంబు
గీ. దివ్యదేశికవాంసోప♦దిష్టమార్గ, నిర్గుణధ్యానసంధాన♦నిరుపమాన
సౌఖ్యసంపన్నసాధక♦జననివాస, మమృతలింగాకరము కాళ♦హస్తిపురము. 799
మ. జనలోకోన్నత మైన తత్పురము తూ♦చా తప్పకుండఁగ వ
ర్ణన సేయన్ వశమౌనెఁ గీటమున కై♦నం జక్రికైనన్ మదాం
ధునకైనన్ బహుజీవహంతకయినన్ ♦ దుర్వాసనం బాసి మో
క్షునిధిం గొల్లగొనంగవచ్చునఁట పై♦జాడన్ విలోకించినన్. 800
కాళహస్తిమాహాత్మ్యము, ఆ 1 ప 17, 20.

వేం క ట గి రి

చ. నటితహరిజ్జయేందిరకు ♦ నాటకరంగ మనంతవైభవో
త్కటుఘుస కాలవాలము ప♦రస్ఫురదుగ్రవిద్యల కాటపట్టు ను

ద్విషద్భటసింహకోటులకు ♦ ధర్మమహీధరగహ్వరంబు వేం
కటనిరీక్షణాం బలయుఁ ♦ గాంతిజితామరరాజధానియై. 801

గీ. గాఢపుణ్యంబులకుఁ గాఁ♦కాపురంబు, కలిత సౌభాగ్యముల కల♦కాపురంబు
కాంతిసంపదలకు ద్వార♦కాపురంబు, కాపురము సేయువారల ♦ కాపురంబు. 802

గీ. విప్రులనుమోదపరులుబు♦త్త్రులునచట, ననిశమును శాస్త్రజీవులై ♦ యలరుచుంద్రు
వారి ముంగిళ్లు సంతాన ♦ భూరుహములు, నాకపద మప్పురంబు నె♦న్నంగఁ దరమె.

శిశుపాలవధ, ఆ 1 పే 3.

కుంభఘోణము

గీ. తూరుపున వాలుగామడ♦మేర తామ్రమచట హేమాబ్జ వనిమించు♦నందుఁ గుంభ
ఘోణ మొప్పను గీర్వాణ♦కులము పొగడ, నాతటమునలక్ష్మీసర♦మతిశయిల్లు.

క. తనపేరిఁట ఘనతపమున, నొనరించిన మడుఁగుగాన♦నున్నది యిపుడున్
వనజనివాసిని యచ్చట, మనుకొని యది క్షేత్రములకు ♦ ముఖ్యము చంద్రా. 805

గీ. అచట నొకపూట స్నానంబు ♦ లాచరింపఁ, దనరు స్వర్గంబునాసర♦త్రయమునిల్చి
నటుఁడు పూనిక నంబుదా♦నంబుసేయఁ, బితరు లెల్లను ముక్తిసం♦ప్రీతిఁ గంద్రు.

శేషధర్మము, ఆ 4.

శ్రీవిలుబుత్తూరు

మ. లలితోద్యానపరంపరాపికశుకా♦లాపప్రతిధ్వానముల్
కలభీనీలహరిన్మణీపికశుక♦స్వానభ్రమంబూన్ప మి
న్నులతో రాయుసువర్ణసౌధముల నెం♦దుం జూడఁ జెన్నొందు శ్రీ
విలుబుత్తూరు వెలుంగుఁ బాండ్యనగరో♦ర్వీరత్నసీమంతమై. 807

ఆముక్తమాల్యద, ఆ 1 ప 51.

మధురాపురము

ఉ. మధురమణీయకేళిఁ దన ♦ మంజులవంజులకుంజమంజరీ
మధురసధారలన్ రమణ ♦ మానితమానితమానినీమణీ
మధురవచోవిలాసముల ♦ మాసరమాసరమైకవాసమై
మధుర యనంగ నొక్క పురి♦ మండితవామహీమండనంబునన్. 808

దశావతారచరిత్ర, ఆ 9.

ఉజ్జయిని

సీ. చెలువొందు నేపురి ♦ శృంగారమునకుఁ గాల, కంఠుఁ డెప్పుడు మహా♦కాలసంజ్ఞఁ
గోటిలింగంబులు ♦ కొమరారు నేపేట, సంధ్యాత్రయమహోప♦చారగరిమ
విలయాంబునిధిపూర♦ములయందుడిందక, పెనుపొందు నేపురం♦బేదనంబు
యుగయుగంబునయందు ♦ నొక్కొక్కనామాభి♦ధానంబు నేరాజ♦ధానిపూను
గీ. నంబికాదేవి యేపట్ట♦ణంబునందు, శ్రీమహాకాళికా నుతి♦శ్రీవహించు
నట్టియుజ్జైని యోగపీ♦ఠాభిరామ, మైహికాముష్మికప్రదా♦నాద్యసీమ. 809
ఆ. ద్వారవతి యవంతి♦వారాణసి యయోధ్య, మధుర పుణ్యకోటి ♦ మాయ యనఁగ
నలఘుముక్తిదములు♦ నగుపట్టణములందు; నగ్రగణ్యయుజ్జ♦యినినగరము. 810

విక్రమార్కచరిత్రము, ఆ 2 పద్య 41, 42.

అలకాపురము

చ. అనుదినపద్మసంఖ్యలకు♦ దక్కుయముఖ్యనిధానయుక్తమై
యనుపమనిర్జరీగణవ♦మంచితగానవిశిష్టమై త్రిలో
చనమకుటేందుఖండరుచి ♦ సంచయధౌతసువర్ణహర్మ్యమై
ధనదునిపట్టణం బమరుఁ ♦ దద్దయు వస్తుసమృద్ధి నెప్పుడున్. 811

పద్మపురాణము, ఆ 8 ప 106.

సీ. ఏపట్టణమునకు ♦ నెలఁదోఁట నందనా, రామంబు చెలిచైత్ర♦రథవనంబు
క్రీడావిహారదీ♦ర్ఘిక యేపురమునకు, మధురామృతాంబువు ♦ మానసంబు
మాణిక్యముకురబిం♦బంబు కైలాసమే, నగరివారవధూజ♦నప్రతతికి
నేపేటిపొలిమేర ♦ యింతయం తనరాని, దవ్వునందున్న యా♦ త్ర్యక్షపురియొప్పు
గీ. పృథివితోడవైనయప్పుడు♦ భేదనంబు, రాజధానిగఁ దారకా ♦ రాజమౌళి
రాజితంబైనకృపపెంపు♦ రాపుగాఁగ, రాజరాజు పేరను నేలె ♦ రాజసమున. 812

కాశీఖండము, ఆ 4 ప 162.

ద్వారకాపురము

సీ. త్రిదివంబుకంటె ను♦ద్దీపితంబై విశ్వ, కర్మమానససృష్టి♦కలన నగుట
యంభోధిపరిఘయై ♦ యలరారదేవతా, దులకు నసాధ్యంపు ♦ దుర్గ మగుట
తను నేలువాఁడు ని♦త్యస్థిరలక్ష్మితోఁ, బ్రోకుఁడై జగ♦ద్భర్త యగుట
హాటకోపరిశిఖాగ్ర ♦ మాడుఁగినమద మందు, తనయందుఁ దనుశిక్ష ♦ ఘనత్వ మగుటఁ

ఆ. ఏడు కాని వేఁ ♦ ధరణీతలంబున, నితరనగరములకు ♦ నెందు లేక
యట్టి సిరియు ననుప♦మోదాత్త దీప్తమై, పొలుచు యాదవేంద్ర♦పురముఁ గనిరి.
హరివంశము, ఆ 4 ఉత్తర.

ఉ. ద్వారకయన్ పురీవర ము♦దంచితకాంచనరత్నకీలిత
ద్వారకవాట మంశుకజ♦వాతనిరుద్ధనభశ్చరస్మరు
ద్వారకనద్ధ్వజవ్రజము♦ధఃకృతసౌరపురీసురీతిశ్రీ
ద్వారకలంకశింప నది ♦ వార్ధిఘఁ జొప్పడి యొప్పు నెప్పుడున్. 814
చమత్కారమంజరి, ఆ 1 ప 19.

సీ. ఏవీథిఁ జూచిన ♦ శ్రీవిష్ణుకల్యాణ, కల్యాణవైభవా♦కర్ణనములు
ఏసీమఁ జూచిన ♦ ప్రాసాదశృంగార, శృంగారలీలాని♦రీక్షణములు
ఏవాడఁ జూచిన ♦ నావాసకల్హార, కల్హారసుమ రసా♦ఘ్రాణనములు
ఏవాటఁ జూచిన ♦ నావారసారాల, సారాలసానిల♦స్పర్శనములు
గీ. ఎందుఁ జూచిన సంతతా♦నందజాత,నందజాతగుణాస్వాద♦నములు గలిగి
యతులసకలేంద్రియప్రీతి ♦ నావహించు, గాఁపురంబున నా ద్వార♦కాపురంబు. 815
ముకుందవిలాసము, ఆ 1 ప 102.

ఉ. వారక తత్త్వవిద్వచని♦వారక విప్రగృహాంతరస్థబృం
దారక సద్విలాసనృప♦దారక ఘోరవధవార్ణనార్తిని
స్తారక సౌధయూథచర♦తారక నూత్నచిరత్నరత్నవ
ద్వారకయై పురాగ్రిమగు ♦ ద్వారక పశ్చిమవారిధిం దగున్. 816
బలరామక్షేత్రమాహాత్మ్యము, ఆ 1.

సీ. ననుచుంచనపుగోడ♦లను విన్దఱుముమేడ,లనునందమగువాడ♦లను దనర్చి
తొగరొల్కుపగడాల♦ తెగతళ్కుమొగరాల,వగగుల్కుమొగసాల♦లఁ గడుమించి
సిరిగాంచు నల్లిండ్ల♦దరినించు వాకిళ్ళ, నెఱిమించులనగళ్లు ♦ నౌఱపునెఱపి
బలువౌటంకకవాట♦ములవాటమగుకోట,లనుదోఁటలను పేట♦లను జెలంగి
గీ. తొగలరాచట్టుమేల్ జిగా♦జిగిజిగిలెలఁ,దమ్మికెంపులయోరులఁ ♦ దగుగవనులఁ
గ్రొత్తముత్తెంపుఁజికిలిబ్రము♦గ్గులఁ గలిమికిఁ, గాఁపురంబుగఁదగు ద్వార♦కాపురంబు.
శ్రీకృష్ణకల్యాణము, ఆ 3.

లంకాపురము

సీ. మహి మహిళాశిరో♦మణిరత్నరంజిత, నూపురం బల్ల లం♦కాపురంబు
పద్మానిసనిధి ♦ సద్మాళిపిజితాల,కాపురం బల్ల లం♦కాపురంబు

వీరరావణలోక ♦ విజయలక్ష్మీ ఖేలికాపురం బల్ల లంక ♦ కాపురంబు
దప్తచామీకర ♦ సప్తసాలాశ్లిష్ట, గోపురం బల్ల లంక ♦ కాపురంబు
గీ. నిశిచరాధిప భుజబలా ♦ నీతభాను, చంద్ర దేవేంద్రపావక ♦ శమనదనుజ
వరుణవాయుకుబేరమా ♦ హేశరమకు, గాంచుపురం బెన్నిచూడ లంక ♦ కాపురంబు. 818
సీ. ఏవంకం గన లంక ♦ నేణాంకరత్నాంక, మహిసమట్టంకిత ♦ మందిరమ్ము
లేదండం గనం జండ ♦ వేదండ రథకాండ, కోదండరథవమా ♦ కోటికోటు
లేచెంతం గనవింత ♦ లింౘిందిరాక్రాంత, పారిజాతలతాంత ♦ పరిమళమ్ము
లేసీమ గనరామ ♦ హేమాదిసురభామ, సత్కామినీమణి ♦ సంచయములు
గీ. వెలయ దేవేంద్రపురమును ♦ వెక్కిరించి, దివ్యకౌబేరపురమును ♦ ధిక్కరించి
మెఱయు నవరత్నరత్నచా ♦ మీకరాంత, కుట్టిమంబు సురద్వేషి ♦ పట్టణంబు. 819
నరసభూపాలరాజీయము, ఆ 5.

కాశీపురము

సీ. దేవేంద్రభోగంబు ♦ సేవగింపడు గదా, కాశిలోపలం జావం ♦ గలిగినతండు
ధననాయకత్వంబు ♦ ప్రస్తరింపడు గదా, కాశిలోపలం జావం ♦ గలిగినతండు
గంధర్వసౌఖ్యంబు ♦ కాకుసేయండు గదా, కాశిలోపలం జావం ♦ గలిగినతండు
నాకలోకసుఖంబు ♦ నోకిలింపండు గదా, కాశిలోపలం జావం ♦ గలిగినతండు
గీ. గరుడఖేచరయక్షురా ♦ క్షసభుజంగ, సిద్ధవిద్యాధరోల్లస ♦ చ్ఛ్రీవిభూతి
తొత్తువలెం జూడం డొకనాండు ♦ మూరమునను, కాశిలోపలం జావంగం ♦ గలిగినతండు.
ఉ. ఎంగిలిదిన్నపాపము మ ♦ హీసురహత్యయు నన్యకామినీ
సంగమదుష్కృతంబు మఖ ♦ శాసనదోషము మాతృమస్తకం
బంగనం గొట్టివైచినయ ♦ ఘావళిం బాయును విశ్వభర్తపై
రంగగు కాశికాపురవ ♦ రంబున నిల్చుటం జేసి భూసురా! 821
ఉ. ప్రాణముతోడనుండి బహు ♦ భంగులం బుణ్యము లాచరించియుం
బోణిమిగాంగ మోక్షమును ♦ బొందుట దుర్లభ మగ్రజన్మ! వా
రాణసియందుం జచ్చినసుఖ ♦ రంబుగం గాంచు సమస్తజంతువుల్
రాణ వరించికిం బడయ ♦ రానిశ్వపచధ్వజరూపసంపదల్. 822
క. విషమెక్కం దలపం మెసంగిన, విష మమృతంబై తనర్చు ♦ విషమాస్త్రండు వి
ద్వేషండై యణంగం గాశీ, విషయమునన్ దెగిన జంతు ♦ విసరంబులకున్. 823
చ. కరి కరితోలుం గప్ప నుర ♦ గంబురగంబు ధరించు శాశ్వరం
బిరవుగ శాశ్వతంబగు ని ♦ యెక్కు వృషంబు వృషంబు దాల్చు భూ

సురవర కాశిలో నధిక♦సుప్తి వహించిన తత్ప్రాణంబ యే
ప్రాణుల కెవ్వఖ్యాతి పరి♦పూర్ణత నొందుఁ దలంచి చూచినన్. 824

శా. శ్రీవిశ్వేశ్వరసాటిదైవమును గా♦శీక్షేత్రముం బోలుపు
దైవ్యావాసంబును జహ్నుకన్యకసరిత్♦స్వర్గ్రాహ్యతీర్థంబు దే
జోవిఖ్యాతివిశాలనేత్రి కెనఁగాఁ♦ జూపన్ మహాశక్తియున్
భావింపన్ సమకూరు నెట్లఖిలభూ♦భాగంబునన్ భూసురా. 825

సీ. కల్పవృక్షము లిందుఁ♦గలుగోగణము లెల్లఁ, సిద్ధలింగము లిందు♦ విడిపిరాలు
కామధేనువు లిందుఁ♦గలుగోగణము లెల్లఁ, పాలసుధాంబుధు లిందు ♦ పల్వలములు
గంగాకుసుమ లిందుఁ♦గలనిర్ఝరము లెల్ల, నమరు లిందుఁ జరించు ♦ నంత్యజనులు
ఖగకులాధిపు లిందుఁ♦గలమశకము లెల్ల, సంజీవిలత లిందు ♦ రంజసమితి

గీ. పనసవేదులునగునిందు♦వరుసగోపురంబులగుచున్న గండశై♦లంబు లెల్లఁ
కమలగర్భునకైనని♦ కాశిమహిమఁ, బ్రస్తుతింపంగవచ్చునా♦ ప్రాభవమున. 826

క. కాశీసంస్మరణంబును, కాశీదర్శనము గాఁ♦కానివసనమున్
కాశీశరణము గలవరుఁ, డాశంభువిభూపుఁడాల్చు ♦ నాశ్చర్యమునన్. 827

రుక్మాంగదచరిత్రము, ఆ 5 ప 55, 62.

సీ. కాశికానగరంబు ♦ కడసీమమున నున్న, చండాలుఁ బోలగా ♦ ఖండలాదు
లానందవనములో ♦ ననశనస్థితి నున్న, భువనసామ్రాజ్య వై♦భవముఁ బోలు
నవిముక్తదేశస్థుఁ ♦ డయ్యేనేఁ బతితుండు, సర్వమేధాధ్వరా♦హర్తదొరయు
వారణాసీసంభ♦వంబైన మశకంబు, నైరావణముతోడ ♦ నవఘళించు

గీ. వాటుకొని శ్రీమహాశ్మశా♦నమున నున్న, యణుకనగ్నాలవటుఁడైన ♦ నాగ్రహమున
గర్వితోద్ధతి నేతెంచు ♦ కాళరాత్రి, మృత్యుదేవతమునిపండ్లు ♦ మెఱుకఁజాలు. 828

గీ. ఎన్నికల్పంబులరిగిన ♦ నెడలిపోవ, దెంద రింద్రులు గడచిన ♦ నెలమిదప్ప
దెన్ని మన్వంతరంబులు ♦ చన్న నెపుడుఁ బసిమిదప్పదు కాశికా♦పట్టణంబు. 829

సీ. ధర్మంబు కాశికా♦స్థానమధ్యంబున, నాల్గుపాదంబుల ♦ నడచియాడు
స్వర్గంబు కాశీపు♦రాంగణంబునయందు, నానాప్రకారమై ♦ వీనుమిగులుఁ
గానంబుగా కాశి కా♦కటకఘంటావీథి, గర్జించురాజులో♦కంబు శ్రీవ
వెలకుసంపదలు గా♦శీక్షేత్రమునయందుఁ, బ్రవ్వితండంబులై ♦ నివ్వటిల్లుఁ

గీ. కాశి కల్యాణమునకాది♦ కారణంబు, కాశి యణిమాదిసిద్ధుల ♦ కట్టుపట్టు
కాశి జనలోకసంకల్ప ♦ కల్పవల్లి, కలుషపిశితంబు మెసవు రా♦కాసి కాశి. 830

కాశీఖండము, ఆ 2 ప 47-50.

క. చిరనిద్రయొందఁ జోటుల; నరయంగా దుఃఖహేతు◆వనఁగాఁ బరఁగుం
బరమానందప్రదమౌ, చిరనిద్రయ కాశి నిట్టి◆ చిత్రము గలదే. 831

చ. చెలువగు కాశికామహిమ◆ చిత్రము బెబ్బులి లేడి మ్రింగి యాఁ
కలిచెడ కెద్దుఁ బట్టెఁ బులి◆ కాటున నెద్దును నెద్దుపోటునన్
బులియు శరీరమున్ దొరఁగ◆ బోరన లేడొక లేడిఁ బట్టుటల్
పులిపులితోలు గప్పుటయుఁ◆ బొల్పగు నెద్దొక యెద్దు నెక్కుటల్. 832

సీ. రూపమొక్కటి రెండు◆ రూపులై చెలువొందు, మూఁడు మొనలపోటు◆ ముట్టఁబట్టు
బాహుచతుష్కంబుఁ◆ బంచాస్యములుఁ బూన్పు, షణ్ముఖుపైఁ బ్రేమ◆ సలుపుచుండు
సప్తాశ్వచంద్రులే◆ క్షణములుగా నొప్పు, నెనిమిదిమూర్తుల◆ వినుతి కెక్కు
నవనిధీశసఖుండ◆ నంగఁ గీర్తి వహించుఁ, బదికొంగులైన యాఁ◆బరము గట్టుఁ

గీ. బదునొకండువిధంబులఁ◆ బ్రణుతి కెక్కు, వెలయఁ బండ్రెండుగనపుల◆ విల్లుపట్టు
గర్మపాశలవిత్రవి◆ఖ్యాతి మెఱయుఁ, గాశిలో మేను దొఱఁగిన◆ ఘనయశుండు. 833

విక్రమార్కచరిత్రము, ఆ 2 ప 190-192.

సీ. కైలాసగిరికిని◆ గాశికాపురి సాటి, గగనసరిద్వంతికి◆ గంగ సాటి
విఘ్నేశునకు డుంఠి◆ విఘ్నేశ్వరుఁడు సాటి, రహిఁ గుమారునకు భై◆రవుఁడు సాటి
ప్రమథవర్గములకుఁ◆ బాశుపతు ల్సాటి, సురలకు నిచటి భూ◆సురులు సాటి
యద్రిరాట్పుత్రికి◆ నన్నపూర్ణయె సాటి, హరునకు విశ్వనా◆యకుఁడు సాటి

గీ. యందు వృషభేశ్వరున కిందు◆ నంది సాటి, రుద్రకన్యల కీసుంద◆రులు సాటి
చాటుచున్నవి శ్రుతులు ము◆జ్ఞములందు, నిందులకు సంశయము వల◆దిందువదన.

సీ. ఇచటి వాక్యము లెల్ల◆ నచలితప్రణవపం, చాక్షరీమంత్రంబు◆ లబ్జగంధి
యిచటి సంచారంబు◆లెల్ల మహాప్రద, క్షిణము లుత్ఫుల్లపం◆కేరుహాక్షి
యిచటఁ బరుండుట◆ లెల్లను సాష్టాంగ, దండప్రణామముల్◆ దలిరుఁబోఁడి
యిచటి నిద్దుర లెల్ల◆ హితనిశ్చలజ్ఞాన, యోగసమాధులు◆ నాగయాన

గీ. యిచటి నరు లెల్లఁ బ్రమథులె◆ యిచటి పశువు, లెల్ల నిర్జరధేనువు◆ లిచటి తరువు
లెల్లఁ గల్పమహీజంబు◆ లెంచిచూడ, నిదియె భూలోకకైలాస◆ మిందువదన. 835

షట్చక్రవర్తిచరిత్ర, ఆ 3 పద్య 100, 101.

ద్విపద. మదిరాక్షి యింపుఁ◆ మహిమ వర్ణింపఁ, బదినూఱుముఖముల◆ ఫణియును జాలఁ
డిది వేదవిఖ్యాత◆ మిది ముక్తిమార్గ, మిది స్వర్గసోపాన◆ మిది సిద్ధసేవ్య
మిది దోషచయదూర◆ మిది తీర్థసార, మిది భుక్తిముక్తిప◆ మిది సత్యచరిత
మిది శంకరక్షేత్ర◆ మిట్టి చిత్రంబు, కంటినిజూచి◆ కన్నులు మూసి

చింత లోకాళ్ఛటిఁ జేసి ♦ శవుఁ దలపోసి, యలసంతతోల్లాస♦మందెడువాసి
గలిగెందుమనీకాశి ♦ ఘనపుణ్యరాశి, వామాక్షి విప్రుని ♦ వధియించునతఁడు
కామాంధుఁడై తల్లిఁ ♦ గదిసినయతఁడు, మడుగక సురఁద్రాగు♦చుండెడునతఁడు
వసితల పసువుల ♦ వధియించునతఁడుఁ, గినుకమై ధేనువుఁ ♦ గెడపినయతఁడుఁ
గొండీఁడు స్పృహచావ♦కుఁడు గరదుండుఁ, జండాలుఁడఖిలదు♦ష్కుఁడునుమతియుఁ
గ్రిమిపశుమృగపక్షి♦కీటాదిజంతు, సముదాయమైన ని♦శ్చటు మృతిఁ బొంది
మిశ్నే బుజడలును ♦ మిక్కిలిగన్నుఁ, గ్రొన్నెలపువ్వును ♦ గుత్తుకనలుపుఁ
బుప్రతోలుకాసెయుఁ ♦ బునుకకంచంబు, వలుఁదశూలము నస్థి♦వనమాలికయును
గలయితఁడాతడై ♦ కమనీయరత్న, కలితమై తలఁచిన ♦ కడలనే మెలఁగు. 836

హరిశ్చంద్రోపాఖ్యానము, గౌరన. ఆ 2.

సీ. శ్రీకాశికాపురీ♦సింహాసనాసీను, మునివంద్యు విశ్వనా♦థుని భజించి
యనునేకచంద్రభను♦ప్రభ్రిమహితపదాబ్జ, నన్నపూర్ణను విశా♦లాక్షిఁ గొలిచి
యాఖువాహనునిలో♦కారాధ్యు ఘను డుంఠి, విఘ్నేశదేవుని ♦ వినుతిఁ జేసి
శాతమన్యవమణి♦స్తంభగంభీరబాహుని భైరవస్వామిఁ♦గని నుతించి
గీ. దండపాణిని బొగడి వం♦దన మొనర్చి, త్రోవలో నున్న లింగమూ♦ర్తులకు మ్రొక్కి
విపులమైనట్టి ముక్తిమం♦టపముఁ గాంచి, మునిమఠంబులఁ జూచెన♦జ్జనవిభుండు. 837

వాసవదత్తాపరిణయము, ఆ 4 పద్య 57.

సీ. కాశిలోవసియించు♦కతన విశ్వేశుని, కతులితంబైన మా♦హాత్మ్య మబ్బెఁ
గాశీపదనియుక్తి♦కతన విశాలాక్షి, కావిశ్వనాథుఁ డ♦ర్ధాంగ మొసఁగె
గాశిలోఁ బ్రవహించు♦కతన జాహ్నవికి విశ్వేశాంఘ్రిసంగతి ♦ సిద్ధ మయ్యెఁ
గాశి తేన్నదది ప్ర♦కాశింపఁగా ధాత్రి, కఖిలసంపహానబ♦లాప్తి గలిగెఁ
గీ. గాశి నిర్వాణముక్తియున ♦ వ్యాసునికి స్వశస్త్రవేదపురాణ ప్ర♦శస్త్రరచన
నైజపుబాద్ధిప్రవాహంబు ♦ నిష్పలిల్లెఁ, గాశికిన కాశియే కాక ♦ గలదె జగతి. 883

సీ. శ్వానమై కాశిలో ♦ సంచరింపఁగఁగోరు, వారిందిరపదమైనఁ ♦ గోరఁ జనరు
కాశిలోన ఖరత్వ♦మతిఁ గోరువారబ్జభవపదం బబ్బిన ♦ బాళిపడరు
కాశియందుఁ గ్రిమిత్వ♦ఘటనఁ గోరినవారు, గోరరు వైకుంఠ♦గోపనంబుఁ
గాశిలోఁ గీటమై♦జరిఁ గోరువారుకైలాసరక్షణవృత్తి ♦ కాసఁగొనరు
గీ. కాశినసుఖ్రలు డించిన ♦ కఠినమతులు, భుజగములు భూమణములు గాఁ ♦ బూన్పలేరొ
ఘనహాహాహాళ్ళుబుఁ బాఁ♦గోలలేరొ, దహనగోళముల్ కరములఁ♦దాల్పలేరొ.

సీ. తనుఁజూడవలెనంచుఁ ♦ దలఁచువారలఁ బ్రోచు, దురితసంఘము లెడఁ♦ ద్రోసి కాశి
కైవల్యమాటలు♦ గా నిచ్చుఁ బాపాత్మ,తిలకులదనుచేరఁ♦ దీసి కాశి
పొంగి తనందు మె♦లంగువారికొసంగు, మీసరంబుగువన్నె ♦వాసి కాశి
తనువులు తనకొసం♦గినవారిని భజించు, శివునిరూపములు రాఁ♦ జేసి కాశి
గీ. యొకరు ద్వీపాంతరంబుల♦నుండియేని, దనుఁదలంచుచునుండెడు ♦ జనుల డాసి
కలుషములురోసి గళ మెల్ల ♦ నలుపుచేసి, వేడ్కఁ జేయును డోలుపై ♦ వేసి కాశి.
శంకరవిజయము, ఆ 5.

సీ. ధారుణిఁగల్గుతీ♦ర్థవ్రజంబుకంటె, వర్ణింప నొక్కింత ♦ వాసి కాశి
ద్వైపాయనుండాది ♦ తాపసులకు నంద,రానిదివ్యజ్ఞాన♦రాశి కాశి
దీపించుఁ దనయందు ♦ దీర్ఘనిద్ర వహించు, జీవుల శివులఁగాఁ ♦ జేసి కాశి
తనుఁజూచు మర్త్యసం♦తతి పాపదుర్మాంస,ఖండము ల్మ్రింగు రా♦కాసి కాశి
గీ. ప్రేమ నివసించు నేజాతి♦పురుషుఁడైన, గరిమవిలసిల్ల ధర్మార్థ♦కామమోక్ష
లక్షణంబులు గలిగించి ♦ లాఘవమునఁ, బ్రస్తుతింపఁ దరంబె యి♦ప్పగిది కాశి. 886

సీ. మణికర్ణికాతోయ ♦ మజ్జనం బొనరించి, మరల జన్మించఁ డే♦మనుజుఁడైన
భాగీరథీవారిఁ♦దోఁగి సర్వాఘముల్, కడగంటఁజూడఁ డే♦కష్టుఁడైన
ముక్తిమంటపమధ్య♦మున శంభుజపియించి, దుర్గతికేఁగఁ డే♦దోషియైనఁ
గాలభైరవుడుంతి ♦ గణనాథు భజియించి, యముపొంతఁ జొరఁడే దు♦రాత్ముఁడైన
గీ. నన్నపూర్ణావిశాలాక్షి ♦ నఖిలజననిఁ, గాంచి బాధలఁ బొరయఁ డే♦కర్మియైనఁ
గాశికాతీర్థమహిమలు ♦ గణుతిసేయఁ, దరమె ఫణివల్లభునకైన ♦ ధాతకైన. 887
సురాభాండేశ్వరము, ప 18, 26.

గయ

సీ. పలువురఁ గొడుకులఁ ♦ బడయంగ వలయు నం,దొక్కరుం డయినను♦నోపి గయకు
నరుగునో యనియును ♦ నశ్వమేధం బొప్పఁ, జేయునో యనియు న♦శ్వేత మైన
యాఁబోతు విడుచునో ♦ యనియును గోరుదు, రనపత్యులైన గృ♦హస్థు లట్టి
గయ కేఁగి యుభయప♦క్షములు వసించినఁ, గడుఁబుణ్యు లుభయప♦క్షములవారి
ఆ. నుద్ధరింతు రట్టి♦యొగిఁ బిండ మిడినవా,రనఘ పితృదయను గృ♦తార్థు లగుదు
రంచు ఫల్గుతీర్థ♦మాడినవారికిఁ, బరమసిద్ధితో శు♦భంబు పెరుఁగు. 888
భారతము, ఆన. ఆ 2 ప 60.

చ. చనిచని పుష్పితోన్నతర♦శాలతటీకతటాకవిస్ఫుటా
బ్జచయపరిందదళిందమలి♦సమ్మదదంకర సేవితాంగనా

జనకనకుంభమగ్నసహా♦సత్పతాకసాంద్రతభర్మహర్మ్యవర
హ్యానటదనేకకేకిగణ♦మౌ గయ గానఁగ నదయ్యె ముందటన్. 889

సర్వకామదాపరిణయము, ఆ 2.

ప్రయాగ

సీ. మహిఁబుత్త్రకాముఁడై ♦ నహుషాఖ్యుఁ డీతీర్థ,మాడి సత్పుత్త్రు య♦యాతిఁ గాంచె
ధనకాంక్షియై యుతుఁడు♦ డనుపమంబైనయ్యా,నదిఁ గ్రుంకి నవనిధా♦నంబులొలి
మాయాబలంబును ♦ నాయతంబుగ నొందె, నారాయణుఁడు దొల్లి♦నరునిఁగూడి
యశనంబు గుడువక ♦ దైవవత్సరము లిం,పుండి మహాబల ♦ యుక్తుఁడయ్యెఁ
గీ. గశ్యపుఁడు దొల్లి యిందు శం♦కరునిఁ గొల్చి, తపముఁ గావించె నాభర♦ద్వాజుఁ డిందు
రూఢి వర్తించి క్షేత్రజ్ఞ♦రూప మొందె, ననఘ యిన్నదిఁ గొనియాడ♦నలవియగునె.

పద్మపురాణము, ఉత్త. ఆ 4. ప 162.

ఉ. వేగమ యేఁగి కాంచెఁ బృథివీవరముఖ్యుఁ డశేషయోగిసం
యోగము లోకకల్మషవి♦యోగముఁ జాతతరంగమాలికా
భోగసమృద్ధితాంబుకణ♦పూర్ణసమీరణపాలితాష్టది
గ్భాగము సన్మునీంద్రపరి♦కల్పితయాగము నాప్రయాగమున్. 891

భోజరాజీయము, ఆ 2 ప 17.

అయోధ్య

మ. సరయూతీరమునందు నొక్కపురరా♦జం బుగ్రభాస్వత్ప్రభా
పరయూథప్రతిరోధకప్రస్మణిమయ♦ప్రాసాదహర్మ్యాంకమై
పరరాజోత్కరదుర్నిరీక్షపరిఘా♦ప్రాకారనిశ్శంకమై
మెఱయున్ ధాత్రి నయోధ్యనాఁ బ్రకటమై ♦ మిత్రాన్వయాధారమై. 892

ఘటికాచలమాహాత్మ్యము, ఆ 1 ప 87.

సీ. ధర్మహర్మ్యోన్నత ♦ ప్రాకారములతోడ, రజతకాంచనగోపు♦రములతోడ
వసుధామరక్షత్త్రి ♦ వైశ్యశూద్రులతోడ, గందేభరథతురం♦గములతోడ
విటనటగాయక ♦ విద్యాధికులతోడఁ, బణ్యపుణ్యాంగనా♦ప్రతతితోడ
లవణాదివివిధవ♦స్త్రసవస్తువులతోడఁ, గలమాదిధాన్యప్ర♦కరముతోడఁ
గీ. బాన్పుతోఁటలతోడ సం♦పూర్ణకుముద, కమలకాసారములతోడ ♦ ఘనత కెక్కి
యేఁ బ్రవిహారికక్రీడాయో♦ధ్యాపురంబుఁ, గాంచి యత్యంతసంభ్రమా♦క్రాంతుఁ డగుచు.

[illegible]చరిత్రము, ఆ 1.

శ్రీరంగము

సీ. ఏయెడ లక్ష్మీస♦మేతుఁడై వసియించు, నాదినారాయణుం♦ డవిరతంబు
నెచటితోయస్పర్శ♦ మింతగల్గినమాత్ర, నరులు పాపశ్రేణిఁ♦ బరిహరింతు
రెచ్చోట నొకదినం♦బేని నిల్చినవారి, కపునర్భవత్వమ♦హాత్త్వ మొదవు
నెందు దపస్స్థితిఁ♦ జెందిసిద్ధర్షులు, బహులతాగుల్మరూ♦పములనుందు

గీ. రేసెలవునందు దళమాత్ర♦మైనఁ దునుము, బ్రహ్మహత్యసమంబగు♦ పాప మొదవు
నేస్థలంబునఁ గీటాది♦ హింసఁజేసి, పతన మొందుదు రతిపుణ్య♦భావులైన. 894

క. ఎందు వసించును జేతన, బృందం బాధ్యాత్మికాది♦ పీడావశులం
జెందక యాపద నలబడిఁ, బొందక యాఁకటఁ గృశించి♦పోవక యెలమిన్. 895

మ. వినకేన్నెం జెవిసైన మూఢుఁడయినన్ ♦విద్వాంసుఁడౌ వెఱ్ఱియై
నను విజ్ఞానియగున్ ఖలుండు నతిశాం♦తస్వాంతుఁడౌ వక్రుఁడై
నను సౌమ్యాకృతిఁ దాల్చుఁ బాపరతుఁడై♦నన్ దోషనిర్ముక్తుఁడౌ
ఘనపుణ్యంబగు నేప్రదేశము చొరం♦గాఁగల్గుమాత్రంబునన్. 896

శ్రీరంగమహాత్త్వము, ఆ 1 ప 97-101.

సీ. నిలిచె నేరాజధా♦నిఁబయోరుహాసను, సజ్జపూల ననంత♦శయనమూర్తి
చెందె నేకటకంబు♦నందు సంతతసర్వ, పరిపూర్తితోఁ దత్త్రి♦పాద్విభూతి
పుట్టె నేపట్టణం♦బునఁ దృణద్రుమలతా,మూర్తులై తన్నిత్య♦ముక్తనరులు
ప్రవహించె నేవీటఁ♦ బరిఖావిభూతి న,వ్విరజాస్రవంతి కా♦వేరిపేర

గీ. వేదశృంగంబు నోంకార♦విగ్రహంబునైన శ్రీరంగదివ్యవి♦మానరాజ
మెచట నివసించె నిల దాని♦ వెన్నఁ దరమె, పుణ్యనికరంబు శ్రీరంగ♦పురవరంబు.

సీ. ఆశించునెపుడు న♦త్యాసక్తి నమ్మహో,న్నటుఁడు నేనగరిఁగో♦రంగి యగుట
వాంఛించు వాగ్వధూ♦ధవుఁ డతిప్రేమ నే,పట్టణంబున మూఁగ♦వాఁడనయి
కాంక్షించు నిందురేఁడు♦త్కంఠతో నేరాజ,ధానిలోపల నుపా♦దానపరత
కామించు దేవర్షి♦గణము లేపెనుఁబ్రోల,శ్వపచపక్షిమృగాది♦జంతువృత్తి

గీ. విరజకావేరియైపుట్టి♦ పరిఖగాఁగఁ, బరమపదవల్లభుఁడు రంగ♦భర్తపేర
నాయకుఁడుగాఁగ వైకుంఠ♦నగరితానయైన శ్రీరంగపురము శ♦క్యంబె పొగడ.

వైజయంతీవిలాసము, ఆ 1 ప 41, 42.

ఉ. తోరివనె దృష్టి నిల్పి తడి♦బోవతి మూఁపునఁ దాల్చి స్తోత్రపా
ఠాకలితాస్యులై శయన♦యంబులఁ జెంబుల బూని యేఁగుచు

కేవలపుణ్యమూర్తుల న♦కించనవృత్తుల రంగనాథస
ప్రావరణప్రదక్షిణప♦రాయణులం గనుఁగొంటె మన్మథా. 899

సీ. అగ్రహారముల మా♦న్యక్షేత్రములఁ బండు, గరిసెలు కొలు చర♦కాండ్రు నింప
సతతంబుఁ బైరుప♦చ్చలుఁదోఁటదొడ్డులుఁ, గావలు లరసి ర♦క్షణ మొనర్పఁ
గీలాగ్రపెరుఁగునుం♦బాలు మందలనుండి, వడి నేఁపుమాపుఁగా♦వడులఁ జేరఁ
బైవెచ్చమునకుఁ ద♦ప్పక రూకపాతికల్, ప్రియశిష్యతతిసమ♦ర్పించి యొసఁగ
గీ. నతిథిసంతర్పణంబె ని♦త్యవ్రతంబు, గాఁగ వ్యాఖ్యానమునఁ బ్రొద్దుఁ♦గడపి గేహ
దేవతార్చనమెఱవక ♦ భావశుద్ధిఁ, దనరునచటిగృహస్థులఁ♦గను మనంగ! 900

చంద్రభానుచరిత్రము, ఆ 2 ప 104-115.

దండ. బ్రహ్మధ్యానపరాయణనానా♦భాగవతానందము శ్రీరంగము
శ్రీహరుఁడు దెల్పఁగ వినుగౌరికిఁ ♦ గోరిక లీడేరును శ్రీరంగము
శారిమితనలోఁ జంద్రపుష్కరిణిఁ ♦ గ్రుంకిన జయ మిచ్చును శ్రీరంగము
కల్పకచింతామణికరధేనూ♦త్కరములఁ గరమొప్పును శ్రీరంగము
కల్పాదినిమును ధాతకుఁ బూజా♦గారంబై దనరును శ్రీరంగము
దాసులవేషముఁ బూనినసురలను ♦ దలఁగఁద్రోయరానిది శ్రీరంగము
దాసోహంబను వైష్ణవకోటుల♦తానకమై మించును శ్రీరంగము
చూచినవారికి నపవర్గముమదిఁ ♦ జూపఁగఁ జేయిచ్చును శ్రీరంగము
వాచంయములకు నేకాంగములకు ♦ వాసంబై తనరును శ్రీరంగము
కోఁటికిఁ బోవఁగఁదపము లాడఁగా ♦ నిదిగో సేవింపుము శ్రీరంగము
యేఁటికి నొకనాఁడైన దలఁచినను ♦ నిహపరము లొసంగును శ్రీరంగము
కంటిమి కన్నుల కఱువెల్లనుబో♦కామితము లొసంగెడు శ్రీరంగము
కంటిమి జన్మాంతరసుకృతంబుల ♦ కళ్యాణఫలంబగు శ్రీరంగము
అపగతకల్మషమగు శ్రీరంగము ♦ అపవర్గాంజనమగు శ్రీరంగము
జపసిద్ధిప్రదమగు శ్రీరంగము ♦ జటిలాస్పదమగు శ్రీరంగము
శ్రీరంగము సదాచారనివాసము ♦ శ్రీరంగము దివ్యమహోల్లాసము
శ్రీరంగము హనుమత్పరిచర్యము ♦ శ్రీరంగము నుతసన్మునివర్యము
శ్రీరంగము సజ్జనగుణసేవధి ♦ శ్రీరంగము సద్గుణమణినీరధి
శ్రీరంగము శోభనవిభవారిణి ♦ శ్రీరంగము సేవకచింతామణి
శ్రీరంగము శ్రీరంగము శ్రీరంగము శ్రీరంగము. 901

శ్రీరంగమాహాత్మ్యము, క. వ. ఆ 2.

ఉ. రంగము సర్వవిద్యలకు ♦ రంగము సద్గుణసద్గుణాళికిన్
రంగము సాధురాణికిఁ గు♦రంగము భాగవతేంద్రుశ్రీకి సా
రంగము చక్రిపాణికి సు♦రంగము ముక్తికిఁ బూర్వరంబు శ్రీ
రంగము సహ్యజాంచితము♦రంగము శ్రీముఖవాఙ్గదా కసన్. 902

కుమారనృసింహము, ఆ 3.

సీ. సాగరసంవృత ♦ జగతీతలముభంగి, కావేరిచుట్టును ♦ గల్గుదానిఁ
సప్తావరణవృత ♦ జలజజాండముకీతి, నేడుకోటలతోడ ♦ నెసయుదానిఁ
గైరవహితశోభి ♦ గగనమ్ముక్రియఁ జంద్ర, పుష్కరిణినిఁ గీర్తి♦బొందుదాని
దేవర్షియుతసిత♦ద్వీపమ్ముకరణి వైష్ణవశ్రేణిచేతను ♦ వఱలుదానిఁ
గీ. ప్రణవగోచరుఁడై జగ♦ద్భర్తయైన, రంగధాముఁడు తనయందు ♦ వంగుమీఱఁ
బ్రణవరూపమ్ముఁ దాల్చిన ♦ రంగసంజ్ఞ, ఘనవిమానము గలదానిఁ♦గాంచెనపుడు.

భార్గవపురాణము, ఆ 4.

పుణ్యక్షేత్రములు

గీ. ఉజ్జయిని కాశి మాయ య♦యోధ్యకాంచి, మధురద్వారకయనెడి నా♦మములు గలిగి
పట్టణములేడు గీర్తిసం♦పద వహించు, మహితకైవల్యలక్ష్మికి ♦ మందిరములు. 904

కాశీఖండము, ఆ 3 ప 87.

గీ. పుణ్యతీర్థములైన త్రి♦పుష్కరములు, ద్వారవతి వారణాసి య♦వంతి మాయ
మధుర కాంచి యయోధ్యనా♦నధికపాపహరములై వార్త కెక్కిన♦ పురవరములు.

ఘటికాచలమాహాత్మ్యము, ప 70 ఆ 1.

మ. మధురా ద్వారవతీ చిదంబరమహా♦మాయాకురుక్షేత్రముల్
మిథిలావంతి గయా ప్రయాగములు రా♦మేశాది పుణ్యస్థలుల్
నిధులున్ సూర్యసుతాసరస్వతులు వే♦ణీతుంగభద్రాకళా
నిధిపుత్రీమణికర్ణికాదినదులున్ ♦ నిశ్రేయసంస్థానముల్. 906

బ్రహ్మోత్తరఖండము, ఆ 1.

సీసమాలిక. మత్స్య కూర్మ వరాహ♦మాండవ్యనరసింహ, రామపరశురామ♦రామవామ
న మహేంద్ర చక్రిగో♦నారద శంఖ పాండవ శాక్ద్వీప ఋష్య♦స్త్ర్యవిజయ జయ
కపిల వసిష్ఠ మా♦ర్కండేయ భృగు జహ్నువాయుముని బ్రహ్మ♦వరుణ విష్ణు
ధర్మపరాశర ♦ దామోదర కపింజల శుక గౌండిన్య గా♦లవ హిరణ్య
వసు కృష్ణ శాండిల్య♦వజ్రి కౌశిక ధనంజయ ముక్తి దేవర్షి ♦ సర్వవిష్ణు

. . . . ్వతి మద్గ♦ల భరత పర్వత, పరమ కాశ్యప శేష♦పంచగోప
. . . . ద్వాజ♦శైఖ్య తుంబుర గౌతమ జటిలభార్గవ ♦ మాధవ గుహ
. . . క్షస్య పుణ్య గో♦పాల ముకుంద త్రివిక్రమ సౌర గో♦విందమోక్ష
. . ర్యాచ్యుతామృత ♦ గోపద సురక్షప, నారాయణమనుజ♦నార్దనహరి
వైకుంఠ కేశవ ♦ వాసుదేవ పతంజ్వరిజ రథ ధన్వంత♦రి కురుభోగ
పావన శ్రీధర ♦ పావన ప్రద్యుమ్న, పురుషోత్తమ పగమ ♦ పురుష సిద్ధ
పాతకనాశన ♦ పాపహరణాఖ్యను, విమతిభాస్కర మధు♦కమల సోమ
ఆ. నామధేయములను ♦ భూమిలో సార్థత్రి, కోటితీర్థములను ♦ మేటి వసఁగ
దశసుఖట్టి నూట♦యొనిమిది తీర్థాల, స్నానదానవిధులు ♦ సలిపె నంత. 907
హంసవింశతి, ఆ 4 పద్య 209.

కాశీక్షేత్రమహిమ

సీ. వసియింపవలయు యా♦పక్షీవ మనురక్తి, పరతవారాణసీ♦పట్టణమునఁ
జకప్రిపుష్కరిణి ని♦చ్చలుఁ దీర్థ మాడంగ, వలయు సంకల్పపూ♦ర్వకము గాఁగ
నర్పింపవలయు గం♦ధాక్షతంబులఁ బుష్ప, ఫలపత్రములు విశ్వే♦పతికి మోక్ష
నిలుపంగవలయును ♦ నెఱసు వాటిలకుండ, నాత్మధర్మస్వాశ్రమ♦స్థాశ్రమముల
గీ. స్నానమహిమంబు భక్తితా♦త్పర్యగరిమ, వినఁగవలయుఁ బురాణార్థ♦విదులవలనఁ
దన యథాశక్తివలయును ♦ దాన మిడఁగఁ, గాశిఁ గైవల్య మన్నింటఁ♦ గానిలేదు.
సీ. చక్రవాళపరీత ♦ సర్వంసహాచక్రి, భాగంబులోఁ బుణ్య♦పదము గాశి
కాశికాపట్టణ ♦ క్రోశపంచకతీర్థ, సమితిలో సారంబు ♦ జహ్నుకన్య
జహ్నుకన్యాతీర్థ ♦ సముదాయమునయందు, గడుఁ బెద్దమణికర్ణి♦కాహ్రదంబు
మణికర్ణికాతీర్థ ♦ మజ్జనఫలముకం,టెను విశ్వనాథు ద♦ర్శన మధికము
గీ. విశ్వపతికంటెఁ గైవల్య♦విభునికంటెఁ, గాలకంఠునికంటె ము♦క్కంటికంటెఁ
దీర్థగుణు దైవము లేదు ♦ త్రిభువనముల,సత్యమింకను సత్యంబు♦సంయమీంద్ర.
కాశీఖండము, ఆ 7 ప 112-124.

మణికర్ణికాప్రభావము

దండ. శ్రీమహాకాశీపురు భేదసల♦క్ష్మీప్రభుతి మణికర్ణిక మణికర్ణిక
పావనతీ వరమూలామణికిని ♦ వారకమలదీర్ఘిక మణికర్ణిక
. . . . . ♦ పావన తీర్థోత్తమ మణికర్ణిక

వేదపురాణాగమవిఖ్యాపనా ♦ వీథీమాణిక్యము మణికర్ణిక
పంచమహాపాతకతిమిరార్కునివి ♦ పాటునరవిమండలి మణికర్ణిక
కాంచనగర్భహిరణ్యకమండలు ♦ గండూషితజలధర మణికర్ణిక
పంచారించినకైవల్యశుభ ♦ పరిచయంబులకును ఖనిమణికర్ణిక
పంచక్రోశీముక్తిక్షేత్రా ♦ బ్జమధూళీపూరము మణికర్ణిక
బిందుమాధవుండను నాకెంతయుఁ ♦ బ్రేమకళాపాత్రము మణికర్ణిక
మందాకిన్యంభోవేణీభర ♦ మధ్యనాభిచక్రము మణికర్ణిక
గరుడ ఖచర విద్యాధర కిన్నర ♦ గంధర్వ నిషేవిత మణికర్ణిక
దంతివినాయక మదజలమిళిత క ♦ టుపరివాహప్రవాహ మణికర్ణిక
కంఠేకాలకిరీటఘటితటంక ♦ గ్లానరుచిముకుళితజల మణికర్ణిక
మణికర్ణికం బనుతీర్థంబున ♦ మజ్జనమాడిన మానవోత్తముఁడు
భ్రూణహత్య మొదలైనయఘౌఘము ♦ పాడనడఁగించును నిమిషమాత్రమునఁ
గాశితీర్థము లెన్నియున్నియును ♦ గదలివచ్చి మధ్యాహ్నకాలమున
రాఁగూడి శ్రీమణికర్ణికతీ ♦ ర్థంబు నాశ్రయించుఁ బ్రతిదినమ్మును
నొకస్నానము కోటిస్నానసమమై ♦ యొసఁగుఫలము నరునకు మణికర్ణిక
మధ్యాహ్నసమయమున నేనును ♦ మదనధ్వంసియునుం బరమేష్ఠియు
సాధ్య సిద్ధగంధర్వాదులతో ♦ సంసేవింతుము శ్రీమణికర్ణిక.
వత్తురు మధ్యాహ్నస్నానమునకు ♦ వాసుకిశేషాదులు భుజగేశ్వరు
లుత్తరవాహినియగు గంగానది ♦ కుత్తమభూషణ మగు మణికర్ణిక
నిచ్చలుఁ బ్రాతఃకాలము మణిక ♦ ర్ణిక మణికర్ణిక మణికర్ణిక యని
యుచ్చరించు మానవుల హస్తముల ♦ కుసిరిక కాయలు మోక్షమై తనరు
లొకదానము కోటిదానసమమై ♦ యొసఁగు ఫలము నరునకు మణికర్ణిక
యొకపూర్తము కోటిపూర్తసమమై ♦ యొసఁగు ఫలము నరునకు మణికర్ణిక
యొకధర్మము కోటిధర్మసమమై ♦ యొసఁగు ఫలము నరునకు మణికర్ణిక
యుదయవేళ నెవ్వఁడు మణికర్ణిక ♦ యుదకంబునఁ గ్రుంకును మాఘంబునఁ
ద్రిదశులు సమ్మానవునకు సంపా ♦ దింతురు సేవాంజలులు మకుటముల
మణికర్ణి హరిశ్చంద్రతీర్థమున ♦ మానవుఁ డెవ్వఁడు పితృతర్పణములు
ప్రతిదానంబునఁ జేయునాతనికి ♦ భద్రపరంపర నిత్తురు పితరులు
మణికర్ణిక ప్రాదతీర్థరాజతటి ♦ మధ్యమున హరిశ్చంద్రేశ్వరుఁడను
గణనాథుని భజియించువారలకుఁ ♦ గామధేనువై యభిమతము లొసఁగుఁ

మణికర్ణ్యంతమున గాయత్రీ ♦ మంత్రం బొకమా ఱుచ్చరించినను
గణనకుఁ బదివేలసార్లుగా శ్రీ ♦ గాయత్రి జపించిన ఫల మొసఁగును
నొకవంకను గంగాకేశవులను ♦ నొకవంక హరిశ్చంద్రమంటపిని
సకలుషమానస! మణికర్ణికతీ ♦ ర్థావధిసీమంబులుగా నెఱుఁగుము
యాగజ్ఞీనం బగ్నిహోత్రవిధి ♦ యాచరించినట్టి ఫలము గలుగుఁ
బానకునందుపమణికర్ణిక నొక ♦ భవ్యాహుతివోసినమాత్రింబున
నుపమణికర్ణిక నాజ్యతిలాహుతి ♦ హోమవిధానము మానవవర్యున
కపరిమితంబై నిరతిశయంబై ♦ యక్షయ్యంబగుఫలము ఘటించును
చక్రిపుష్కరిణి యను నామమునఁ బ్ర ♦ శస్తివహించినయది మణికర్ణిక
చక్రినేమిచంక్రమమునఁ దిరిగెడు ♦ సంసృతికిని విడుగరమణికర్ణిక
శివుఁ గాశీపతి విశ్వనాయకుని ♦ సేవింపఁ దలం పెత్తిన యప్పుడు
ద్రవరూపంబుపరిత్యజించివని ♦ తారూపముఁ దాల్చును మణికర్ణిక
ప్రత్యక్షంబై పుణ్యపురంధ్రీ ♦ భావంబు భజించిన సమయంబున
నత్యంతమనోహరవేషభా ♦ వాభిరామయగు శ్రీమణికర్ణిక
నాలుగుభుజములు వాలికకన్నులు ♦ నయనాన్వితమగు ఫాలభాగమున
బాలేందుకళామధ్యంబున సిత ♦ భసితంబు ధరించును మణికర్ణిక
కటకహారకేయూరమేఖలా ♦ కంకణాదిభూషణభూషితయై
కుటిలాలకములమీఁదఁ జిన్నిపువు ♦ గుస్తరించునచ్చుగ మణికర్ణిక
బహుకల్పాంతంబులు సరి గడచిన ♦ పంద్రెండేఁడుల చిన్నప్రాయమున
జహదజహత్ప్రౌఢంబగుచేత ♦ స్సంపుటము వహించును మణికర్ణిక
రొకచే నిందీవరమాలికయును ♦ నొకచే మాదీఫలముఫలంబును
బ్రకటితమగుదోర్ద్వయమున నంజలి ♦ బంధంబు వహించును మణికర్ణిక
పద్మసమానంబగువాననబిం ♦ బముచే నొప్పెడు నదిమణికర్ణిక
పద్మరాగమాణిక్యంబులనగు ♦ పలువరుసలు గలయది మణికర్ణిక
పడమరముఖమై వారాణశిరము ♦ పై నిష్కంపంబగుచూడ్కు లెసఁగ
నుడురాజకళాధరణు నుల్లమున ♦ నుద్వీక్షించును శ్రీమణికర్ణిక
కన్నియ సేఁగిపూరేకుఁ గబరి ♦ కాభరమునఁ దుఱుమును మణికర్ణిక
చిన్నిపూఁపచమ్మలవలిపెపుకం ♦ చెల ధరియించును శ్రీమణికర్ణిక
మణికర్ణిక చింతామాణిక్యము ♦ మణికర్ణిక బృందారకధేనువు

మణికర్ణిక కల్పద్రుమవాటిక ♦ మణికర్ణిక సిద్ధరసస్యందము
శ్రీమణికర్ణిక యణిమాదిమహా♦సిద్ధికారణము సేవకకోటికి
శ్రీమణికర్ణిక నగ్నిబిందుముని ♦ సేవింపుము పుణ్యాత్ముఁడ వయ్యెదు. 910

కాశీఖండము, ఆ 6 ప 125.

కలహంసతీర్థాదిమాహాత్మ్యము

మ. కలశీసంభవ ! యద్భుతం బొకటి యా♦కాశంబునన్ రెండు గా
కులు గాకాకృతిఁ గాకలీకళకళ ♦ క్రూరప్రకారోద్ధతిన్
గలహం బాడి కొలంకులోనఁబడి లో♦కంబెల్ల వీక్షింపఁగాఁ
గలహంసత్వము నొందె నిట్టివి సుమీ♦కాశీప్రభావోన్నతుల్. 911

కాశీఖండము, ఆ 6 ప 188.

త్రివిష్టపేశ్వరమాహాత్మ్యము

గీ. అమ్మహాదేవు ప్రాసాద♦మాశ్రయించి యుండుఁ బారావతంబులు ♦ రెండు నెమ్మి
నాలుమగఁడు నగణ్యగా♦ర్హస్థ్యగరిమ, సకలకాలంబుఁ గవఁగూడి ♦ సంచరించు.
సీ. పక్షాగ్రములవీచి ♦ ప్రాసాదవలభికా♦పర్యంతములధూళి♦ పాఱఁ దుడుచుఁ
జలుపుయాతాయాత♦ములఁ బ్రదక్షిణములు, మాటిమాటికి గర్భ♦మంటపికకు
సోమసూత్రప్రణా♦ళీమార్గనిష్ఠ్యూత, తీర్థోదకంబులు ♦ దివురుఁ గ్రోలు
భక్షించు దేవాళి ♦ బల్యన్నవిక్షిప్త, పిండస్థికములు సం♦ప్రీతియొసఁగఁ
గీ. వినుఁ ద్రికాలంబు నర్చనా♦వేళలందు, శంఖకాహళపటహఝ♦ర్ఝరరవంబు
కాశినగరంబునఁ ద్రివిష్ట♦పేశునగరి, నవ్విహంగమరత్నంబు ♦ లనుదినంబు. 913

కాశీఖండము, ఆ 6 ప 291, 292.

ఓంకారేశ్వరమాహాత్మ్యము

సీ. ఆనందవిపినంబు ♦ నందాదిమబ్రహ్మ, దపమాచరించె న♦త్యంతనిష్ఠఁ
బర్యాయమున నేఁగెఁ ♦ బదినూఱులు యుగంబు, లంతఁ బాతాళలో♦కాంతరమున
నుండి యుత్థితమయ్యె ♦ నొకదివ్యలింగంబు, బహుకోటిరవివిభా♦భాసితంబు
విధిమనోవీథిభా♦వించునే తేజమా, తేజంబు లింగమూ♦ర్తిత్వ మొందె
గీ. భూరిభువనాగ్రిభాగవి♦స్ఫుటనవేళ, సంభవించినఘటఘట♦చ్ఛబ్దధారఁ
గ్రమముతోడ సమాధిపారో♦గంబు విడిచి యక్కన్ను దెఱిచి యిది యనువిచ్చెఁ♦గమలభవుఁడు

సీ. అనిమతేజంబు • నంధకారముద్రోఁచెఁ, గైటభారాతియ • కారరేఖ
నటుఁ జూడఁ జూడఁ బ్ర • త్యక్షమయ్యె నుకారమంబుజాసనునిరూ • పంబుఁ దాల్చి
తదనంతరంబ చం • ద్రశిఖావతంసుచంద్రదంబుఁ గైకొని మకా • రంబు మెఱసె
నంతశబ్దబ్రహ్మ • మైననాదంబున, భువనహేతువగు బిం • దువును దోఁచె మనుకార
గీ. మఖిలమునుగూడి యోంకార • మయ్యెఁ బిదపఁ, గ్రమముతోఁ గుంభభవ! యకా • ర
మును మకారంబునగువర్ణ • ములును నాద, బిందువులు ధాతయగ్రంబు • నందు నిలిచి.

కాశీఖండము, ఆ 6. ప 248, 249.

కేదారలింగేశతీర్థము

సీ. శిశిరభూధరకిశ్వ • చిఱుబంటిపసుపాడు, నెందుసాయంకాల • మింపెలర్ప
నరుఁడెందు జలమునా • ధ్వరణంబు సేవించి, శంభులింగముఁ దాల్చు • జఠరపిఠరి
వినుపీఠిఁ బోరాడి • వివశంబులై కూలి, హంసంబు లయ్యెవా • యసము లెందుఁ
బ్రవహించు నెందు శ్రీ • భాగీరథికిఁ బోటి, యమృతస్రవావ్యాయ • మైనతటిని
గీ. యది విముక్తవధూకంఠ • హారలతిక, దివ్యకేదారలింగేశ • తీర్థభూమి
నదనవీపాపిపల్వల • ప్రాదసమగ్ర, ద్రాక్షపందిలి కాశికో • ద్యానమునకు. 916

కాశీఖండము, ఆ 6 ప 304.

హనుమత్కుండము

మ. మనుజుండై వసుధన్ జనించియు హనూ • మత్కుండతీర్థంబునన్
ఘనభక్తిం బితృకార్యమర్థి సలుపం • గానొల్లఁ డెవ్వాఁడు కో
పనులై పోదురు వానిఁ జూచి పితరుల్ • పాకారిముఖ్యామరుల్
మునులున్ సిద్ధులు గోప మూనుదురు ద • న్మార్గాత్ముపై నెంతయున్. 917
గీ. హనుమత్కుండసన్నిధి • ననఘులార!, జపము హోమము దానంబు • సలుపఁ డేని
జనుని జీవిత మప్రయో • జకము దుఃఖభాజనంబగు గడు విష్ట • పద్వయమున. 918
క. హనుమత్కుండసన్నిధి, నేనరుఁడు తిలోదకంబు • లిడు నియతుండై
వానిపితరులు బ్రహ్మానందపానము సేయుదురు నిజము • పలికితి వత్సా. 919

[illegible]మాహాత్మ్యము, ఆ 3 ప 85, 87.

కాశికి దక్షారామమునకుఁగల సామ్యము

సీ. జహ్నుకన్యాతీర ♦ సన్నివేశమునకు, దక్షిణాంభోరాశి ♦ తటము సాటి
కమనీయమణికర్ణి ♦ కాప్రవాహమునకు, సప్తగోదావర ♦ జలము సాటి
కటకరక్షకుఁడైన ♦ కాలభైరవునకుఁ, బ్రకటపాతాళభై ♦ రవుఁడు సాటి
విశ్వాధిపతియైన ♦ విశ్వనాయకునకు, భీమనాథేశ్వర ♦ స్వామి సాటి
గీ. మోక్షవిభవంబునకు సాటి ♦ మోక్షలక్ష్మి, భోగమహిమంబునకు సాటి ♦ భోగమహిమ
వారణాశికి శ్రీదక్ష ♦ వాటమునకుఁ, దారతమ్యంబుఁ జర్చింప ♦ ధర్మ మగునె. 920
భీమేశ్వరపురాణము, ఆ 4 పద్య 40.

తీర్థసేవ

చ. వ్రతములు లేనివారు నుప ♦ వాసపరాఙ్ముఖు లైనవారు దు
ర్మతులు విహీనశౌచులుఁ గ్ర ♦ మంబునఁ దీర్థము లాడ నోప రా
తతగుణశాలి వీవఖిల ♦ ధర్మవిదుండవు గావునన్ శుభ
స్థితిఁ జని తీర్థసేవనము ♦ సేయుము నీకు నభీష్టసిద్ధిగన్. 921
భారతము, అర. ఆ 2 పద్య 275.

క. విను తీర్థసేవఁ గామం,బును గ్రోధము మదము లోభ ♦ మును జేరని నె
మ్మనము గలిగి నడవవలయును, ననఘా! ఫలసిద్ధి దాన ♦ నగుఁ బురుషునికిన్. 922
భారతము, అను. ఆ 2 ప 90.

సీ. చెలువ! శ్రీగిరియందు ♦ శిఖరేశ్వరంబను, శిఖరంబుఁ జూచినఁ ♦ జేరు ముక్తి
కాంత! శ్రీశైలంబు ♦ కంటె వేగంబునఁ, గేదారమీఁజాలుఁ ♦ గేవలత్వ
మంతకంటెను వేగ ♦ మరవిందలోచనా!, యమృత మీనోపుఁ బ్ర ♦ యాగతీర్థ
మాప్రయాగముకంటె ♦ నతివేగమునఁ జేయు, నపవర్గ మింతి! మ ♦ హాశ్మశాన
గీ. మతివ! యానందకానన ♦ ప్రాప్తికరము, లఖిలతీర్థంబులును సంది ♦ యంబులేదు
కాశికాతీర్థమాడక ♦ కదియరాదు, లక్షుతీర్థంబులాడిన ♦ మోక్షలక్ష్మి. 923
సీ. పాడిదగ్గు కంఠంబుఁ ♦ బొరిపుచ్చకయమున్న, తలప్రకంపంబుఁ బొం ♦ దకయమున్న
బొమలు కన్నులమీఁదఁ ♦ బొదివి వ్రాలకమున్న, పొరనేత్రములకడ్డ ♦ చొరకమున్న
శ్రుతిపుటంబులశక్తి ♦ సురిఁగిపోవకమున్న, పళ్లు లాననముఁ బా ♦ స్వకయమున్న
హృదయంబులో జాగ ♦ పదను దప్పకమున్న, గాత్రంబు శిథిలంబు ♦ గాకమున్న

గీ. పన్నగ వేల్పులు కడలు మా♦నకయ మున్ను, కాశికడకంటె నైపుణ్య♦వాకమున్న
కాలు నేమాయ మత్తేభయుంద♦కవలవలయుఁ, దీర్థసేవకు దేవా మహర్షిగణనా! 924
కాశీఖండము, ఆ 8 ప 78, 84.

సీ. ఐంద్రేశ్వరతీర్థంబు ♦ బుద్ధిదమార్గంబు, సిద్ధేశ్వరము సర్వ♦సిద్ధికరము
గార్గేశ్వరతీర్థంబు ♦ గౌరీకలక్ష్మిదాయి, కాళేశ్వరము భక్త♦కల్పతరువు
కపిలేశ్వరతీర్థంబు ♦ శాంతిదాంతికరదాయి, మిరప క్షేత్రంబు ♦ విశ్వనుతము
విశ్వేశ్వరతీర్థంబు ♦ బ్రహ్మర్షి సేవ్య మహైశ్వర్యదము కపాల♦లేశ్వరంబు
గీ. కుక్కుటేశంబు కాశికిఁ ♦ గొంతె కెక్కితి, సోమనాథేశ్వరము ముక్తి♦సాధకంబు
శ్రీమహేశ్వరతీర్థంబు ♦ శివుని మెచ్చు, త్రిభువనాభ్యర్చితం బుమా♦తీర్థ మనఘ. 925
శ్రీమహేశ్వరపురాణము, ఆ 8 పద్య 74.

తిరుమలయాత్ర

సీ. అనఘ సద్వ్రతము చే ♦ నతులకార్య మ్మొనరఁ దనుపట్టు నొరిబీ♦గముల వారు
మ్రొక్కుఁ దీర్పుట కునై ♦ మూఁకమూఁకలు గూడి, రోతెంచు తలమోపు♦టెడ్ల వారుఁ
బ్రాణముల్ పిడికిటఁ ♦ బట్టుక యిట్టట్టు, దేవుల నిరుసుకో♦డమ్ము వారు
దైహికాభ్యాసంబు ♦ దలఁపక దొర్లుచు, నడతెంచు పొరలుదం♦డముల వారు
గీ. నామటోపకు మ్రొక్కువా♦నడుగునడుగు, దండముల వారు మిగులసం♦దడి యొనర్ప
నడచె పన్నగసార్వభౌ♦మాచలేంద్రుఁ, గొలువఁ గోటానకోట్లు పె♦న్నాట మెరుగ.
సీ. శేషాచలాశిఖ♦ల్వేలఁగ రెండులఁ జేతులెత్తుచి యందఱ వెక్క♦రించికొనుచుఁ
బజ్జిమార్గమున దా♦పప్రఁగోలరాఁజహ, స్తము సాఁచి జేగంట ♦ చఱచికొనుచుఁ
దలమోరగిలఁ గ్రుంకి ♦ తప్పెటులకివ్వాయించి గంగాడ్ల నా♦డించికొనుచు
దివ్వదీపాల ♦ ఝరస్వరంటులు మ్రోయ, బోడచప్పరముల ♦ నాడికొనుచుఁ
గీ. గ్రోవఁగూర్చుండి బొంతలు♦మోపఁబఱచి, ముదురుకెండల కోరగా♦ముసుఁగుఁ జేర్చి
పట్టెపండలు మొరయించి ♦ పాడుకొనుచు, నలరు దాసర్లు వీక్షించి♦ యాత్రికు లమన.
గీ. పంకజేక్షణు మారవైరి ♦ భక్తసులభు, వేంకటస్వామి వీక్షించు ♦ వేడ్క ప్రొద్దు
పద్మమునఁ దొంగిలింప సం♦భ్రమము మెఱసి, యామహీధర మెక్కఁ దా♦నట్టివేళ.
సీ. చెక్కుల మకరికా♦చిత్రము ల్గరఁగంగఁ, గలయ నూర్చుచు సారె♦నిలిచి నిలిచి
కటుల భారమున వెన్ను♦కుపీఁగి యందంద, పతుల యంసము లూఁత♦పట్టిపట్టి
కాలునీడలు చేర♦వరిగి నాచ్చెరిపీచు, సుగటి తెమ్మెరలకుఁ♦జొక్కి చొక్కి
పాదాబ్జముల తొట్రు♦పడఁగ జానువులపై, యెక్కుడుదగ మెట్టు♦లెక్కి యెక్కి

సీ. పలుదగుబ్బలఁ జెమటలు ♦ వడియఁ బయటఁ బుబ్బనొత్తుచుఁ బుస్సని ♦ యూర్చి యూర్చి
యలఁతఁ దూలుచు బ్రాలుచు ♦ నంఘ్రిహర్ష, జలధిఁ దేలుచు నొలుచు ♦ జలజముఖులు.
ఉ. మందలుగూడి రెక్కి రతి ♦ మంజులవంజులకుంజపుంజరీ
బృందమరందబిందులహరీ ♦ బహుళీకృతసద్గతిసందడిం
దిందిరవందితుందిలను ♦ తిప్రతికూజదళిందకందరా
మందసరజ్ఝరీఘుమఘుమ ♦ ధ్వనిజాలము శ్రీనగశైలమున్. 930

చంద్రభానుచరిత్రము, ఆ ౪ ప 41, 45-48.

శ్రీశైలయాత్ర

క. మనుజుఁడు కార్తికమాసంబున నిత్యంబు [illegible] ♦ మున శ్రీనగముం
గనుఁగొనినమాత్రఁ గలుగును, ఘనఘనమగు వాజపేయ ♦ యజ్ఞఫలంబుల్. 931
క. వేసరక మార్గశిరమను, మాసంబున శ్రీనగంబు ♦ మనుజుఁడు గనినం
జేసినదురితము తొలఁగును, భాసిల్లును పౌండరీక ♦ బహుమఖఫలముల్. 932
గీ. పుష్యమాసంబునందు నే ♦ పురుషుఁడైన, [illegible] శ్రీనగ ♦ [illegible]
[illegible] ♦ [illegible] సాహస్రయజ్ఞఫలము.
క. కృతకృత్యుండగు [illegible] ♦ శ్రీనగమున్
[illegible] కలుగును, [illegible] సౌత్రామణీప ♦ [illegible] ఫలముల్. 934
క. మఘమాసంబున శ్రీగిరి, విధియుక్తముగా [illegible] ♦ [illegible]
[illegible] ♦ యజ్ఞఫలంబుల్. 935
క. వైశాఖమాసమున [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] 936
గీ. శ్రీనగంబున [illegible] ♦ [illegible] ♦ పుణ్యశ్రేణులను
[illegible] ♦ [illegible] సిద్ధించు [illegible] ♦ [illegible] 937
క. జనులెవ్వరేని [illegible] యాషాఢమాస ♦ మున శ్రీనగముం
గనుఁగొనినఁ గోటిగోవుల, ఘనఘనులఁ [illegible] ♦ [illegible] కలుగున్. 938
క. వెండియు మనుజుఁడు శ్రావణ, [illegible] శ్రీనగంబు ♦ గనుఁగొనుచుంటన్
[illegible] ♦ [illegible] గలుగున్. 939
క. అతిభక్తి [illegible] శ్రీనగంబున [illegible]
[illegible] కృతి [illegible] ♦ [illegible] లగున్. 940

క. అతిశయనియమవ్రతసంయుతుఁడై శ్రీనగము యాత్ర♦యుజమునఁ జూడన్
పతిమంతులకును వేవుర, సతిసల నర్పించుఫలము♦లప్పుడే గలుగున్. 941

పర్వతపురాణము, ఆ 3.

రామేశ్వరయాత్ర

క. రామస్థాపితలింగం, బేమానవుఁ డేకవార♦ మీక్షించు నతం
డోమునులార శశాంకశి, ఖామణిసాయుజ్య మొందు♦ గతకల్మషుఁడై. 942
చ. శ్రితమయు రామనాథుఁ దన♦చూడ్కుల కింపుగఁ జూడఁడేనరుం
డతఁడు జడుండు మూఢుఁ డత♦ డంధుఁ డతండు కరాంఘ్రివర్జితుం
డతఁడు దరిద్రుఁ డాతఁడు రు♦జార్తుఁ డతండు ఖలుం డతండు త
త్సుతధనధాన్యమందిరప♦శుప్రకరంబు నశించు నెంతయున్. 943
గీ. క్రిమికులంబు శకుంతముల్♦కీటకములు, జనులు బృందారకులు తపో♦ధనులుమునులు
పుణ్యరామేశ్వరక్షేత్ర♦భూమియందు, సములు రామేశ్వరుని సుప్ర♦సాదకలన.
గీ. పుణ్యుఁడ నటంచు గర్వంబుఁ♦బూన వలదు, పాతకినటంచుమనమున♦భయమువలదు
సొంపు దీపింప రామేశుఁ♦ జూచిరేని, యెల్లజనులును సముఁని♦యెఱుఁగికొనుఁడు.
గీ. రామసేతువునకుఁజని♦ రామనాథ, శంకరునకుఁ బ్రియంబుగ♦ సద్విజునకు
గ్రామ మొకటిని నొసఁగిన♦ భూమిపతికి, నఖిలభూచక్రదానపు♦ణ్యములభించు.
క. దళమును కుసుమము ఫలమును, జలమును శ్రీరామనాథ♦ శంకరునకు ని
శ్చలభక్తి నొసఁగుజనముల, నలరామేశ్వరుఁడు బ్రోచు♦ ననవరతంబున్. 947
గీ. భక్తితోడ మహాదేవు♦ భవునిరామ, నాథు శరణంబు వేడిన♦నరులకెల్ల
శాంతమతులార లాభంబు♦ జయము గల్గు, నరయ నిహపరలోకద్వ♦యంబునందు.
క. రామేశ్వర రామేశ్వర, రామేశ్వర యనుచు జనులు♦ ప్రత్యూషమునన్
వేమంబుతోఁ బఠించిన, నామేటికిఁ బూర్వదినకృ♦తాఘము వాయున్. 949
సీ. రామనాథుని మంది♦రము దారువులఁ జేయు, మనుజుండుసురలోక♦మునఁద్రికోటి
కులయుతుఁడై నిల్చు♦ కుదురుగా నిటుకఁగట్టినవాఁడు వైకుంఠ♦మున వసించు
శిలలచేఁ గట్టించు♦ నలఘుపుణ్యుఁడు బ్రహ్మపట్టణంబున నెప్డుఁ♦ బాయకుండు
స్ఫటికాదిబహువిధో♦పలములరామేశు, భవనంబు నిర్మించు♦ పావనుండు
గీ. ఘనమండలతులితవి♦మాన మెక్కి, సురవధూకరచారుచా♦మరమనోజ్ఞ
మానతాంచారసంవీజ్య♦మానుఁ డగుచు, హరునిలోకంబునకుఁ జను♦సుగుణసాంద్ర.

రామేశ్వరమాహాత్మ్యము, ఆ 1.

తీర్థయాత్రాదిగర్హణము

సీ. గుడిగుండములఁ గొండ♦గుహలఁ గాఁడవులఁ, గూరవారలనిరా♦హారములను
బండుగుపర్వాలఁ ♦ బాడిని బంటను, జేపునేరంబుల ♦ దోప్పఁబనుల
నిప్పుల నీళ్లను ♦ చప్పుడుప్పిళ్లను, దీర్ఘాంగ దిపనాళ్ళఁ♦ద్రిప్పటలను
వడుగులఁబెండ్లిండ్ల ♦ వన్నెలవాసుల, వాగ్రింతలచదువుల ♦ వాదములను
ఆ. విందుల వినుకూళ్ల ♦ వితరణగుణములఁ, బొందు పోరటులను ♦ పోణములను
మోక్షమబ్బ దయ్యొ ♦ ముక్తికాంతా మణి, నాఘుఁ జేరకున్న ♦ నపలకథిప. 951

శ్రీరామస్తవరాజము, ఆ 2.

బాహ్యాభ్యంతరతీర్థములు

గీ. తీర్థములు మానసములు ముక్తిప్రదములు, తరుణి! యివి మేలు బాహ్యతీ♦ర్థములకంటె
మానవుం డివి యేఁజేసి ♦ సుధురవాణి, బాహ్యతీర్థంబు లాడ ని♦ష్ఫలము సూవె!
సీ. తీర్థంబు సత్యమిం♦ద్రియనిగ్రహము తీర్థ, మసమాయ తీర్థంబు ♦ వనరుహాక్షి!
తీర్థంబు దానంబు ♦ తీర్థంబు సంతోష, మనుకంప తీర్థంబు ♦ కనకగౌరి
బ్రహ్మచర్యంబు తీ♦ర్థంబు తీర్థము ధృతి, యమము తీర్థము విద్రు♦మాధరోష్ఠి
సమతతీర్థంబు వి♦జ్ఞానంబు తీర్థంబు, పుణ్యంబు తీర్థంబు ♦ పువ్వుఁబోఁడి
గీ. తీర్థములు మానసంబులు ♦ క్షేత్రశుద్ధి, యతిశయిల్లంగ నివి యాడ♦కాడిఁజిట్టి
పంచజనులకుఁ గలహంస ♦ పక్షిగమన, బాహ్యతీర్థావళులు తీర్థ♦ఫలము నీవు. 953
చ. ఓసరుహపత్త్రలోచన! కృ♦తీకులముందు మునింగియాడవే
మొసళులు మీలు కచ్ఛపటక♦ములున్ గమనంబులు వానికబ్బునే
యసదృశమైనతీర్థఫల ♦ మట్టివిధంబునుమీ తలంప మా
నసమగు తీర్థమాడని జ♦నంబులకుం బహుబాహ్యతీర్థముల్. 954
గీ. సుదతి! యేటికి నంత♦శ్శుద్ధిలేని, బాహ్యసంశుద్ధి? బహుతీర్థ♦పరిచయమున
జేయుఁగడవలజలమున ♦ వెలిఁ గడిగిన, గలుగునే శుద్ధి వారుణీకలశమునకు! 955
గీ. రాగలోభమలాపహా♦రకమునంబు, మానసంబైన తీర్థంబు ♦ మందగమన
యావలఁ బంకగ్లోకకృపా♦యకమునంబు, బాహ్యతీర్థంబు నెచ్చరో♦త్పలదళాక్షి! 956
సీ. దర్శించినపుడ చి♦త్తము నిర్మలంబనం, బగుఁ బ్రసాదగుణంబు ♦ నందునేనిఁ
గలుషంబుగాని మం♦గ్రంథంబుఁ బొరయని, సలిలంబు తెగవుగాఁ ♦ గలుగునేనిఁ

భావక్షేత్రపు♦ణ్యావనీధరతపో,వనసన్నికర్షంబు ♦ దనుప జేసి
సంకేతప్రతుల్లైన ♦ సంయమిశ్రేష్ఠుల, యధిక పరిగ్రహం ♦ బబ్బు జేసి
గీ. కీర్ణపది దక్కంగలయది ♦ తీర్థ మగుచు, ధవళలోచన! సలిలమా♦త్రమునఁ జేసి
ముదిత! దేహమునందంగ♦ములకుఁ బోలెఁ, దారతమ్యంబు గలదు తీ♦ర్థములకవని.
కాశీఖండము, ఆ 3 ప 69-76.

వీరమాహేశ్వరాచార్యవరులు

సీ. సిరియాళు సరికాలుఁ ♦ జేరమునుప్పటు, బాణుఁ గేశవరాజు ♦ బసవరాజు
కన్నప్ప జన్నయ్య ♦ కరయూరిచోడయ్య, కుమ్మరగుండయ్య ♦ నెమ్మినాథు
పండితారాధ్యుని ♦ కల్యాణి నజు నంది, మాహేశు మడివాలు ♦ మాచిరాజు
చేరమసాంకయ్య ♦ చిఱుతొండనోహాళి, సాంఖ్యతొండనిసుర్వ్యా♦కొండదేవు
ఆ. వెలయ నట్టియుఁ బెల్లు ♦ వీరమాహేశ్వరా,చారవరుల వీర♦సత్యవ్రతుల
వీరసద్వ్రతుల ♦ వీరవిక్రములను, బరగఁ దలఁతు మ్రొక్కి ♦ భక్తితోడ. 958
వీరభద్రవిజయము, ఆ 1 పే 2.

పుణ్యనదులు

సీ. కలుషపంకజకలి ♦ గౌతమి గౌతమి, సకలసజ్జనమాన్య ♦ జహ్నుకన్య
జంతుసంతతమన♦శ్శర్మద నర్మద, శమితతాపత్రయా♦దమన యమున
శ్రితసాధుజనలబ్ధ ♦ జీవిక దేవిక, సత్యసంవిద్యోగ ♦ చంద్రభాగ
సలితజన్మావలా♦శనిశ్రవణాశని, దూరీకృతక్షుద్ర ♦ తుంగభద్ర
గీ. బహుళసౌభాగ్యదానసం♦పన్న పెన్న, ఘన్నమర్మహాపాళిని♦పాళి యనఁగ
భువిఁ బ్రసిద్ధికి నెక్కిన ♦ పుణ్యనదులు, హరికి లీలావిహారయో♦గ్యములు గాదె. 959
శ్రీరంగమహత్త్వము, ఆ 1 ప 75.
సీ. శీతాంబువాహిని ♦ శీతమహావక్ర, సాక్రపద్మావతి ♦ చంద్రమత్త
శతశత్రుహంసహం♦సావతి వనమాల, పంచవర్ణసువర్ణ ♦ బ్రహ్మభాగ
కావేరి సుగసఖా♦ఖాపతిహారితోయ, యింద్రనది హిరణ్య ♦ కృష్ణతోయ
యరుణావతి సువప్ర♦యంగారవాహిని, క్షీరోదమణివప్ర ♦ శివసుదంతి
గీ. స్కంధనతి సోమవతి ధమ♦స్మృతి వసుమతి, నాశవతి మణితల మహా♦నది పదాద
విమలపుణ్యోదవామోద ♦ విష్ణుపదియు, మొదలుగాఁ గొన్ని పెదపెద♦నదులు గలవు.
వరాహపురాణము, సం. ను. ఆ 10. ప 114.

గోదావరి

సీ. త్ర్యంబకాచలశిఖాగ్రమునందు నుదయించి, పొదలి యార్యావర్తభూమి దాఁటి
పొలుఁగి దండకవనీమధ్యభాగమున నా, ప్రస్రవణాచలప్రస్థ మొఱసి
పట్టిసశ్రీవరభద్రేశు సేవించి, తీరసోమేశుమందిరము డాసి
దాఁచి యనంతభోగేశ్వరస్థానంబు, దక్షిపాదములపైఁ ద్రోవగాఁగ
గీ. గోటిపల్లిశుకోమలాంఘ్రులకు మ్రొక్కి, కుండలాముఖతీర్థంబుఁ గుస్తరించి
భీమమండలిడాపలఁ బెట్టుకొనుచు, గౌతమీగంగలవణాబ్ధిఁ గౌఁగిలించె. 961

భీమేశ్వరపురాణము, ఆ 3 పద్య 21.

సీ. తటరూఢకుటివారచటులాళి పటలాక్షి, నటజాలగానముత్కటము గాఁగ
కమనీయవిమలాబ్జగమనాభ్రతమహంస, రమణీవిరావముత్క్రమము గాఁగ
లహరీచరహితాప్తిసహసోద్ధబహుచక్ర, మహిమానినాదమాగ్రహము గాఁగ
నిరతోదకరతాప్రిసరరామతరుజప్లవరవప్రపంచముత్తరము గాఁగ
గీ. నళికిచూచుచు నిసుకదిన్నెలఁ జరించు, మౌనిమాణవు లొప్ప విప్పైవదాని
గౌతమీనదిఁ గాంచితే కమలముకుల; సదృశవక్షోరుహద్వయీ సన్నతాంగి.

సర్వకామదాపరిణయము, ఆ 2.

కావేరి

సీ. ఎరయేటినడుఁదిన్నె నేత్రాద్రుఁ జరిగొన్న, సికతాతలంబులఁ జెలఁగి చెలఁగి
యేతరంగిణి నించుకించుక పికసించు, కొత్తమ్మితావులఁ గొసరి కొసరి
యేనకీక్రీడల నెసఁగు రాయంచల, కలకలంబుల కాత్మ నలరి యలరి
యేసరిత్తటమున నేచినకల్పక, మేదురచ్ఛాయల మెచ్చి మెచ్చి
గీ. నేఁడు నొకనాఁడుఁ బాయకున్నాఁడు శౌరి, యతిమనోహరి నిశ్రేయసానుకారి
వివిధతాపనివారిభూపినుతవారి, కలితకావేరి భవకరి కలభవైరి. 963

ఉ. ఉన్నతరంగధామలతితోభయపార్శ్వములం బ్రసన్నయా
సన్నది యుబ్బిపాఱుఁగళతాయతకంకణమౌక్తికద్యుతి
చ్ఛన్నమృదుప్రవాహములు సాఁచి చిరాగతుఁ బ్రాణనాయకుం
జెన్నుగ నిందుకౌఁగిఁటికిఁ జేర్చి చెలంగు మృగాక్షికైవడిన్. 964

శ్రీరంగమహాత్త్వము, ఆ 1 ప 87, 89.

శా. ఆవీణాధరుఁ డేఁగి కన్గొనియెఁ బుణ్యఖ్యాతదక్షోల్లస
ద్దైనక్ష్మిపశ్రీసమున్మనివాసప్రాభిమూర్గళ

హ్యాగ్రత్నోత్తమఘావనప్పల్లవహరిత్కా◆వర్ణావృతవ్యోమముం
గావేరీతటసీమలాసము నథా◆సుక్షాళవోద్దామమున్. 965

కళాపూర్ణోదయము, ఆ 2 పద్య 135.

మ. చిరకాలాగతప్రాణనాయకునితోఁ◆ జేదోయి నాలింగనా
జనితాన మెచ్చఁగఁ జేయు మానవతి చం◆దం బొప్పఁ గావేరి తా
నిరవొందె కవగూడి యున్నఁడును రం◆గేశున్ భజించెన్ దయా
పరుఁడై యచ్చోటు నాయకుండెను బర◆బ్రహ్మంబు రంగేశుఁడున్. 966

శ్రీరంగమాహాత్మ్యము, క. వ. ఆ 2.

సీ. కపులకు జీవన◆క్రియ యొసంగినయట్టి, యీసరస్వతినుతి◆యింపఁ దరమె
ఘనరాజహంసాళి ◆ భంగంబు నొందించు, నీవాహినీలీల◆ లెన్నఁ దరమె
యనిమిషప్రకరతికి◆ సమ్మృతంబు లొసఁగూర్చు, నీసింధుమాళిమా◆హింపఁ దరమె
కాపంబువితతి సు◆తీర్థలికలఁ దేలించు, నీవాహిదినిమహ◆త్త్వ మెన్నఁ దరమె
గీ. ఘనాఘనాయకతా మెంత ◆ సుకులఁ బడిన, సాటిసేయంగఁదగునె య◆సహ్యగోత్ర
జాతలౌ నన్యనదులనీ◆సహ్యగోత్రజాతకు ననంతభువనవి◆ఖ్యాతకరయు. 967

చంద్రభానుచరిత్రము, ఆ 2 ప 100.

నర్మద

మ. నలినపోద్భవనూతి గన్గొనియె విం◆ధ్యక్షోణిభృత్కంధరా
చలనద్గండశిలాభిఘాతవిలుఠ◆త్పాథస్తరంగచ్ఛటా
స్ఖలనారంభవిజృంభమాణపటుఘుం◆కారస్ఫుటాంతర్మదన్
గలశాతత్పరభక్తలోకపరిర◆క్షాశర్మదన్ నర్మదన్. 968

కాశీఖండము, ఆ 1 ప 94.

పినాకిని

ఉ. నందిగిరీంద్రసంభవజ◆నప్రికరౌఘసమూహశైలపా
రందరవజ్రిదారతటి◆భంగ దభంగురభంగసంగతా
మందసరోజబృందగత◆మాఘుకకోమలగానశోభితా
నందితతీరఘూసరద ◆ నీకిని గాంచెఁ బినాకినీనదిన్. 969

వైశ్యపురాణము, ఆ 6.

భీమరథి

శా. ఆభైమీనది విశ్వమున్ నిజకృపా◆టార్ద్రింబు గావించుచున్
శ్రీభీమావిభుక్షేత్రమండలము డా◆సెన్ డాసినన్ వీచిరే
ఖాఖీలం బగుదాని పెంపు గని ము◆న్నందుండు ప్రాణుల్ మహా
క్షోభోద్విగ్నమనస్కులై పెలుచ నా◆క్రోశించుచున్ జెంపఱన్.

పాండురంగమాహాత్మ్యము, ఆ 5 ప 133.

జోగ్వానది

సీ. అరవిందకోకనదా◆హాదనేకకుసుమతో, శేఫాలికలత్కూటా◆కమలతోడ
ఘనపాంబుజాతమ◆త్స్యాదికానలతతో, సంబూర్త్ర్యలక్రీడ◆సరసాలతోడ
చందచక్రవాకస◆మ్యగుసరోజపటికలతో, దదలోక్త్రకావళి◆త్రయముతోడ
నతినూషతిరణీవ◆నానకత్తనాఖీణో, సుగంధసైకత◆క్రోడతోడ
గీ. నవ్యకహ్లారసన్నిసపా◆ప్రవాహములతోడఁ, గలికలహంసయానలై◆భామలతోడ
నలయజోర్వాభిధేయకీ◆ర్వ్యన్నకేలులానుఁ బోడఁ గాంచె నెదుట నుల్లాస మెసఁగ.

వేదాంతరసాయనము, ఆ 3 ప 8.

ధనుష్కోటి (సేతువు)

సీ. అంధతామిస్రమ◆హాఘోరవాసదుర్గమజాతయాతనా◆ఖండనంబు
మహితాశ్వమేధాది◆బహుళాధ్వరక్రియా, తతపుణ్యవిభవసం◆ధాయకంబు
భువనాభినుతతులా◆పురుషప్రభృతిమహా, దానఫలోత్కృష్ట◆దాయకంబు
బ్రహ్మహత్యాసురా◆పానహేమస్తేయ, గురుతల్పగమనాఘ◆కోటిహరము
గీ. బ్రహ్మచర్యోపవాసాది◆పరమనియమ, గమ్యబహువిధపుణ్యలో◆కప్రదంబు
కామితార్థైకవితరణ◆కల్పతరువు, ధీరులార ధనుష్కోటి◆తీర్థవరము. 972

ఉ. రావణు నాజిఁ ద్రుంచి రఘు◆రాముఁడు లంకకు నవ్విభీషణున్
శ్రీవిలసిల్లఁగా నధిపుఁ◆జేసి సురాసురసిద్ధసాధ్యసం
ఘాన్వితుఁడై వెసన్ మరలి◆యంచితఘాతకినిగంధమాదన
గ్రామముఁ జేరె లోకములు◆గాంచిల సేతుమహాపదంబునన్. 973

సీ. అంత రాముని జూచి◆ప్రాంజలియై సత్యధాముండైన వి◆భీషణుండు
పలికె నో దేవ నీ◆సేతునిర్మాణము, మానవరింపుము పీఠ◆మై నయా య

వసుకేశులను సేతు♦మార్గంబువలనలంకకువచ్చి పీడింపఁ♦ బలయుగానఁ
గలఁగి ధనుష్కోటి ♦ చేసెను ఛేదనం, బాచరింపుము కరు♦ణార్ద్రచిత్త

గీ. ఘనము మఁ బ్రార్థింపఁ గాకుత్స్థ♦ఘట్టి చేసె, నందువలనధనుష్కోటి♦యయ్యె దాని
దర్శనంబున జంతుసం♦తతికి ముక్తి, గలుగు నవగాహఫలమేమొ ♦ తెలియరాదు.

గీ. నాశితానేకపాపకోటిని♦ర్దళిత సేతు, రేఖకైలాసమునకు వి♦రించిలోక
మునకు వైకుంఠపట్టణ♦ంబునకు స్వర్గమునకుఁ దెరువది తాపస♦ముఖ్యులార. 975

రామేశ్వరమాహాత్మ్యము, ఆ 1.

సీ. కడఁగి సేతువుఁ జేర♦గానె ముక్తి లభించు, భవకేశవులయాఁదు ♦ భక్తి వుట్టుఁ
త్రివిధకర్మంబు సి♦ద్ధించు నచ్చోటున, నించుకంతయు సంశ♦యించవలదు
మనుజుఁ డెవ్వఁడు జన్మ ♦ మధ్యంబునను సేతు,బంధంబుఁ బొడగాంచు♦భక్తితోడ
ధన్యాత్ముఁ డతఁడు మా♦తాపితృవంశకో,టిద్వయోపేతుఁడై ♦ శివ మెఱయు

గీ. బ్రహ్మపదమున నొక్క క♦ల్పము వసించు, ముక్తుఁడగుఁ దారలుఁ బరాగ♦ములు గణింప
శక్యమగు సేతుదర్శన ♦ జనితపుణ్య, మహీపతికైన లెక్కింప♦నలవి గాదు. 976

క. ధర సేతుస్నానముగల, గురుపుణ్యుఁడు సప్తకోటి ♦ కులములతోడన్
హరిభవనంబునకుం జని, సుచిరగతి ముక్తిఁ బొందు ♦ సువ్రతులారా. 977

గీ. మానవుఁడు సేతువును గంధ♦మాదనంబుఁ, బ్రీతి రామేశుఁ దలఁచుచుఁ♦బితృకులములు
లక్షకోటులు గూడి క♦ల్పత్రయంబు, శంభుపదమున నుండి మో♦క్షంబుఁ గాంచు.

గీ. సేతువున నవగాహంబు♦ సేయువాఁడు, పంచపాతకముక్తుఁడై ♦ పద్మనాభు
వీటఁ బితృమాతృకులశత ♦ కోటితోడ, మూఁడుకల్పంబులు వసించి♦ముక్తిఁ గాంచు

సీ. యాగంబు సేయక ♦ నమరలోకాంగనా,సంగమసుఖవాంఛ ♦ సలుపువారు
జ్వలనార్కులను దేవ♦తల నుపాసింపక, కుశలంబు మదిలోనఁ ♦ గోరువారుఁ
దిలమహీహేమతం♦డులధాన్యదానంబు, సేయక స్వర్గేచ్ఛ ♦ సేయువారు
సతతోపవాసని♦ష్ఠలఁ దాప మొందక, బలభేదిపురినుండఁ ♦ దలఁచువారు

గీ. సేతుతీర్థాభిషేకంబు ♦ సేయవలయు, సేతుమజ్జనముననగుఁ ♦ జిత్తశుద్ధి
యనఘమతులార జపతపో♦యజ్ఞహోమ,దానములు సేతువున మోక్ష♦దాయకములు.

క. ఆరోగ్యము రూపంబును, దారిద్ర్యవిమోచనంబు ♦ ధనవృద్ధియునుం
గోరి మది సేతుజలముల, నారూఢిమునుంగువారి♦కవి సిద్ధించున్. 981

గీ. శ్రద్ధచేనైన మనుజుఁ డ♦శ్రద్ధనైన, సేతుసలిలావగాహంబు ♦ సేయువాఁడు
ఘనతఁ దీపింప నుభయలో♦కంబులందు, బాధ లెఱుఁగక సౌఖ్యసం♦పదలు గాంచు.

రామేశ్వరమాహాత్మ్యము, ఆ 1.

సీ. తనుఁ గనుంగొనినఁ బా♦తకంబుల బ్రహ్మహత్యాదుల వేఁ♦స్థలముతద్దయు నడంచుఁ
దనపేరు నుడివినఁ♦ దనె సమస్తక్రతుస్నానఫలములే♦స్థల మొసంగుఁ
దననీటఁ గ్రుంకినఁ♦ దనె యశ్వమేధాది, సవనపుణ్యంబులే♦స్థలి యొసంగుఁ
దనయందు మెలఁగినఁ♦ దనె ముముక్షువుల కత్యలఘుకైవల్యమే♦స్థలి కుదుర్చు
గీ. నిసుక లెచ్చట శివరూప ♦ మెసఁగి ప్రజలు, నిలుచు నీ లెచ్చట నతీర్థ♦ములనఁ బోల్చు
నట్టి శ్రీరామసేతువు ♦ నరసి మోద, మంది నలశంకరాచార్యుఁ ♦ డాత్మలోన. 984
శంకరవిజయము, ఆ 2.

పంపాసరోవరము

సీ. తాల చంపక నారి♦కేళ సాల రసాల, తాలహింతాల క♦క్కోల లతలు
తిక్త భూజామూహ ♦ హారీత టిట్టిభ, కీర కోకిల కాక ♦ కేకికులము
సారస కలహంస ♦ చక్ర బక క్రౌంచ, కారండ వాలాప ♦ కలకలంబు
కైరవేందీవర ♦ కల్హార కువలయ, పుండరీకాంభోజ ♦ పుష్పతతులు
గీ. నింగి కుప్పాంగు రంగత్త♦రంగసంచ, యముల నిందిందిరలసిత♦విమలవారి
మత్స్య కచ్ఛపోరగ శింశు ♦ మారచటుల, జలచరమ్ములకలఁకువల్ ♦ గలుగు దాని.
మ. పరివిలాసాంచితపద్మభీర విమలాం♦భఃక్షోభ సంసేవ్యమా
నవిహంగోత్కర సమ్మదావహమహో♦శక్రక్రీడాభ్యంతరన్
సవిశేషోర్మితరంగసంకుల జల♦శ్లాఘ్యప్రభావన్ సరః
ప్రవరంబుం గని రామపాత్మజులు పం♦పన్ జెంపు సొంపారఁగన్. 985
భాస్కరరామాయణము, అర. ఆ 2 ప 421, 422.
సీ. చక్రవాకబకోట ♦ చక్రతి త్రికోటు, నక్రాదినీరాట ♦ నందితంబు
శతపత్త్రికల్హార ♦ శతపత్త్రగళవార, సితపత్త్రసంచార ♦ చిత్రితంబుఁ
ఘనలచాయస్నేత ♦ కనలకైరవజాత, విమలవాస్వంఘూత ♦ విస్తృతంబు
సాలాభ్రముల్లేఖ ♦ సాలామ్లజంబీర, చేలాయచిస్మార ♦ వేల్లితంబు
గీ. పుష్పసౌరభపూర♦పూరితంబు, రాజహంసాదికవిరాజి♦రాజితంబుఁ
జాతతరభృంగసంగీత ♦ సంగతంబు, భాసురంబు జెలంగె బం♦పాసరంబు. 986
నరసభూపాలీయము, ఆ 3.

ఆకాశగంగ

సీ. అరుణాంశుమండలం ♦ బంధకారముఁ బోలె, దంభోళివసుమతీ♦ధ్రములఁ బోలె
ఖగసార్వభౌముండు ♦ కాద్రవేయులఁ బోలెఁ, గంఠీరవము గంధ♦కరులఁ బోలెఁ

గంగాప్రవాహంబు నాస్తిక•నికాయమునుఁ బోలె, పండువేసవి నింక•పడమిఁ బోలె
సంక్షోభవిస్తరంబు • ఖలజనాలంబుఁ బోలె, మానదంభంబు ధ•ర్మంబుఁ బోలె
గీ. భక్తి సేవించువారిపా•పము లడంచు, దురితతరుకుండకశఖండ•పరశుధార
భవభవ్యైరిజటాటవీ•పల్లికలిక, సుప్రబగోధిపమోహనం గ • యమరగంగ. 987
కాశీఖండము, ఆ 5 ప 49.

సీ. సరిదుత్తమకమండలా•స్యాకరమైనజాలునఁ, భోరనూపద్రోజ • హారలతిక
కంపనంపదపాద • నాళీక పద్మధార, భోగికంకణుతల • భూవుదండ
కనకాద్రిశృంగని•ర్గళితని ర్ఘరరేఖ, మున్నిటిరాయని • ముద్దురాణి
నెలవైనవేల్పుల•న్నని కేళాకూళి, సగరులు ముక్తికిఁ • జనినత్రోవ
గీ. పద్మముఖులార యిదిసుమీ • భక్తజనుల, కామితార్థంబు లొసఁగూర్చు•కల్పవల్లి
ప్రస్ఫురితవిహారశాబక•పరికటితప్రకాశసస్యాకరపాంగ యా•కాశగంగ. 988
సీ. తనుఁ దలంచినఁ బాప•మును వేగ పాపును, దను నుతించిన నాప•దల నడంచుఁ
దనుఁ జేరవచ్చినం•తనె కోర్కు లొసఁగూర్చుఁ, దనుఁ జూచి నెల్లశో•భనములిచ్చుఁ
దనుఁ గన్నసను సేయ • నొసఁగూర్చు సంపదల్ తనుఁ బంట సకుకొల్పు • ఘనజయంబుఁ
దనవారికణసేవ • నణఁగించు పాపముల్, తనుఁ జొచ్చినను ఫలస్యా•రముల జేయు
గీ. నట్టికేలను తనయందు • నెవ్వరేని, మునిఁగినంతనె సాయుజ్య•ముక్తి నొసఁగు
నిందుముఖులార యీవేల్పు•చేటిమహిమ, పలువకైనను గొనియాడ•ఁ గలవియగునె.
లక్ష్మీనారాయణపరిణయము, ఆ 2.
సీ. వికచపద్మసదుంగ•విహారమాణరథాంగ, సహచరచ్ఛత్రింగ•చటులభృంగ
గాహమానపతంగ • కరతప్తమాతంగ, మదకుంభిలతరంగ • మయశుభాంగ
తీరజాతలవంగ • నారంగ తరుసంగ, కలనినాదవిహంగ•కలుమభంగ
బహుళశైవాలోత్సంగ•పక్షికహర్షసంచంగ సురభిశీతకురంగ•వరతురంగ
గీ. మకరశయనపదాంబుజా•స్యత్రిమార్గ, జీవితోత్తుంగ జననస్థి•తి ప్రసంగ (?)
కనకగిరిశృంగ నిర్గళ•త్సారస్వరంగ, ఘనశివజలానుమంగ వా•కాశగంగ. 990
దశావతారచరిత్ర, ఆ 7.

పాతాళగంగ

సీ. అనిమిషలోచనా • యావర్తనతనాభి, పృథుసైకతాంగ స్తని• ఫేనహార
శృంగారసైకత • శ్రీజఘనస్థలీ, వికచపద్మాననా • విద్రుమోష్ఠి
కంబుకంధరి మధు•కర నీలకుంతలి, యంభోజపుష్పర•సాంగరాగ
మహనీయ కల్లోల•మాలికాకరయుగ్మ, యభిరామ నవక•హంసయాన

గీ. తనుసితైకతటీ యొప్పు పా॥తకవిభంగ, సకలకల్యాణసంగ మకుటపా॥స్లవివిహంగ
భవశిరస్సంగ సేవితపా॥పావనాంగ, తరళరంగత్తురంగ పా॥తాళగంగ. 991

పర్వతపురాణము ఆ 3.

గంగాప్రభావము

గీ. త్రిపథగాసేవనమున నిర్ధూతయూర్తి, గతి జనములకు నియతక॥ల్పితము లయ్యె
నక్వమేధాది క్రతు॥కర్మములు గణము, సంపదలెల్ల నియమము సేయు॥నాల వనము
క. మే నింపుక సోకిన గంగానదిపరివాహనములు జనుల॥ కర్మములకోటిం
బోనడిచి ప్రకటనకోనందాక పొందుదు దివము॥ నానందమునన్. 993
క. మును పాపము లెన్ని యొనర్చినను పిదపను గంగ నాడి॥ జీవితమెల్లన్
చివరిదినముగలిగి విడియు నహ్యాద్యఘము డిలాతలము దొఱంగి॥ యమరుల నొందున్.
గీ. ఎన్నియేండులు సుసుజుని॥ యొమ్మ గంగ, నాకయం ముండునన్ని వే॥ల్పవత్సరములు
నాకలోకమహాసుఖ॥శ్రీకి నాతఁడు తుదఁ జై యుండు నిర్మల॥చిత్తవృత్తి. 995
సీ. అనఘ సోమము లేని॥ యధ్వరంబును శశి, లేనిరాత్రియు నరి॥లేని క్షమము
నాత్మధర్మము లేని॥ యాశ్రమంబును బుష్పసంపద లేనిభూ॥జములు గాకొలె
హీనతఁ బొందు గం॥గానదిలేని దేశంబు చాంద్రాయణ॥శతము లైన
గంగాపయఃపాన॥కణంబు గాదిం ము, నిర్మలత్వము జేయ॥నేని గన్న
ఆ. యుండుమఁ బడినమాడ॥ నట్లను గంగానదీస్నానమునఁ జాల॥కంబు లఖిల
భూతములకు దుఃఖ॥ములు వాపికొనుటకు, నేవిధములు గంగ॥నీరు గావు. 996
క. శరణంబు లేనిజనులకు, బరమశరణ మంచు బుధులు॥ భాగీరథి ని
ర్జరులకు నమృతము లట్టుల, నరులకు గంగాజలంబు॥నగ నేవిందుర్. 997
క. తలపై జాహ్నవివారులు, యొల్లికొని భాలతటిఁ బ॥వంతోత్ప్రాసం
కలితముఁ జేసినఁ బాపంబులు దొలఁగు సుపర్ణుఁ గనిన॥ భుజగములక్రియన్. 998
క. గంగాతరంగశీకర, సంగత మగుమారుతమున॥ సద్యస్సర్వాం
గంగీకరించు నెవ్వఁడు, భంగపఱచు నతఁడు ఘోర॥పాపచయంబున్. 999
గీ. ఇవల నేడుతరంబుల॥నవల నేడు,తరములను బితృవర్గంబు॥ నరుఁడు గంగ
నాడి శుచిఁ జేయుఁ జూచిన॥యంతమాత్రఁ,బాచు వాఙ్మనఃకాయజ॥పాపతతుల
గీ. వినిన నేకుక సేసినఁ॥ గనినఁ జేత, నంటినను రెండకులముల॥యందుఁ గలుగు
పితృగణంబుల నెల్ల స॥ద్గతికిఁ బుచ్చు,గంగ దేవుఁడు సేయునో యవ॥గాహనమున.

క. విను గంగ గంగ యనుకీర్తనములతో నొందునీటఁ ♦ దగ మునిఁగినయ
జ్జనులు పరిశుద్ధులై కొలఁగుదు,రని యార్యులు సెప్ప విందు ♦ నంచితచరితా. 1002

సీ. అనఘ చూడ సమస్త ♦ మగువాఁడు జాహ్నవిఁ, జూడక యున్నఁ బ ♦ శు ప్రతిముఁడు
వంధసమానుండ ♦ గు వింద్రిఁ డాదిగా, సురలు గోరెదు గంగ ♦ నరులు గోర
వలదె చేయఁబు నస ♦ వర్గ ముక్తిమణకాలంబున గంగఁ ద ♦ లంచి లేని
రాజభయంబుఁ జో ♦ రభయంబుఁ బాపభ,యంబును భూతభ ♦ యంబు లోను
ఆ. గానఁ గలుగు భయని ♦ కాయంబు గంగాప్రశంసనమునఁ బాయు ♦ శంభుఁ దర్శి
నకులపుణ్య యైన యద్దేవి దివినుండి, రా ధరింపఁడే శి ♦ రస్థలమున. 1003

గీ. మూఁడు పథములఁ జని లోక ♦ ములకు మూఁటి,కుజ్జ్వలాలంకృతియుఁ బెంప్ర ♦ నొసఁగునట్టి
యమలతరమూర్తియగు దేవి ♦ నాశ్రయించు, వాఁడు కృతకృత్యుఁ డిది నిక్కువము కృతాత్మ.

క. జనులకు నింద్రుఁడు గ్రహముల, కినుఁడును ఋతరులకు సోమ ♦ ధీశుఁడు పోలెన్
మనుజోత్తమ కడు నెక్కుఁడు, వినుము నదుల కెల్ల జాహ్న ♦ వి మహత్త్వమునన్.

ఆ. సగరనృపతి పుత్త్రు ♦ లయము మునీంద్రశాపమున భస్మమై య ♦ పారదురిత
కల్మషంబుఁ బొందఁ ♦ గా గంగ నిజజల, సేక మొసఁగి యనిచె ♦ నాకమునకు 1005

గీ. దేవతలఁ జిత్రితపమునఁ ♦ దెలచి గంగఁ, బ్రచురపౌరుషుఁ డగుభగీ ♦ రథుఁడు దనదు
పూర్వులైన సగరనృప ♦ పుత్త్రులకు ను,దాత్తగతికయి తెచ్చె ని ♦ ద్ధరణి కనఘ. 1006

ఆ. విష్ణుపదమువలన ♦ విధునివలన సూర్య,వలన మేరురూప ♦ కలితుఁ డైన
విష్ణువలనఁద్రిపుర ♦ విజయమౌళి వలన, నుండి హిమనగమున ♦ నొలసె గంగ. 1007

క. విను తత్పరభావంబున, మనంబు నిశ్చలత నొంద ♦ మనుజుఁడు శరణం
బని యాశ్రయింప జాహ్నవి, సనాతనపదోపలబ్ధి ♦ సంపద నొసఁగున్. 1008

క. ఏ నెఱిఁగినంత సెప్పితిఁ, గాని యనంతమహిమంబు ♦ గంగాగుణసం
తానంబు శతానందముఖానిమిషప్రవరకార్త్య ♦ మనఘచరిత్రా. 1009

క. మేరుశృంగకణములను వారిధి, వారికణంబులును నెన్న ♦ వచ్చు నగు గంగా
స్ఫారగుణంబులు దగుసంఖ్యారూపంబులుగఁ జేత ♦ యతులవివేకా. 1010

ఆ. వేడ్క నీకు నేను ♦ వివరించినట్టి యీ,జాహ్నవీగుణములు ♦ సంతతంబు
మనసు వాక్కుఁ దనువు ♦ నఁ గలసాధనముల భజింపు భక్తి ♦ పూర్వకముగ. 1011

గీ. అట్టులైన గంగాప్రసా ♦ దాతిశయము,వలన సిద్ధుండవై త్రిభు ♦ వనములందు
వర్ణనీయసంక్రీడన ♦ మవిహతముగ, సంచరించుమాహాత్మ్యంబు ♦ సంభవించు.

క. విజయోన్నతుఁడై తను, భజించు సజ్జనుని చిత్త ♦ పద్మముఁ గృపఁ దా
ఘటియించి గంగయతనిం, బ్రజనిలచిరసౌఖ్యుఁ జేయుఁ ♦ బావనచరితా. 1013

క. అనిచెప్పి శాంతనవుఁ డిట్లను గంగాస్తోత్రసహిత♦మై పరగినయి
వ్వినుతేతిహాసముఁ బఠించిన వినినను గూజలు వాయుఁ♦ జెందవఘంబుల్. 1014
భారతము, అను. ఆ 2 పద్య 102-128.

క. ఒకమాటు గంగ నాడిన, యకుటిలమతి బ్రహ్మ యంత♦రైనను బుణ్యా
త్మకుఁడై కాలునికట్టున, మొకమాటును జూడ కొందు♦ నుపరతరముక్తిన్. 1015

సీ. వ్రతదానజపములుఁ♦ గ్రతువులు పావన, ధర్మంబులును బుణ్య♦కర్మములును
గంగాజలాభిషే♦కమునకు సరిగావు, గంగ కేతీర్థము♦ల్గావుసాటి
పావనహరిపద♦ప్రభవమై హరుమౌళిఁ, గర మొప్పుచున్న గం♦గాజలంబు
సంయుక్తస్నానుఁ♦ డగుపుణ్యపురుషుండు, పాతకసంఘంబుఁ♦బాయు టరుద

ఆ. వందలు నూఱుయోజ♦నములనుండియు వేడ్క, గంగగంగయనుచుఁ♦గరముభక్తిఁ
దలఁచెనేని దురిత♦తతిఁ బాసి విష్ణులో,కమును బొందు నరక♦గామి గాక. 1016
పద్మపురాణము, ఆ 2, 4 ప 100, 101.

ఉ. మేలుగ మానవుండు తల♦మీఁద నొకించుకయైన జాహ్నవీ
వాలుకఁ జల్లుకొన్న నని♦వారితభక్తిని గంగమట్టిచే
ఫాలమునందు బొట్టిడినఁ బాతకముల్ దొలఁగున్ భయంకర
వ్యాళతతు ల్విహంగమకు♦లాధిపుఁ జూచి తొలంగు కైవడిన్. 1017

సీ. గంగాతరంగ శీ♦కరసుసంగతపవ,మానంబు లెవ్వాని ♦ మేనిసోఁకు
నతఁడు భంగించు దు♦ర్గతిజాతయాతనా,హేతుభూతములైనఁ♦ పాతకముల
గంగానదీవిలో♦కనమాత్రవాఙ్మనః, కాయసంభవమైన ♦ కలుష మణఁగు
వినినవేడుకఁ జేసి♦నను గనుఁగొనినఁ జేనంటిన మునిఁగిన ♦ ననఘచరిత

గీ. తల్లివంకనుగల యేడు♦తరములందుఁ, దండ్రివంకనుగల యేడు♦తరములందుఁ
గలుగు పితరుల నెల్ల స♦ద్గతికిఁ బుచ్చు, సకలసంయమి జనమాన్య ♦ జహ్నుకన్య.

చ. అనఘచరిత్ర చూడఁగ స♦మర్థత గల్గియు జాహ్నవీనదిం
గనుఁగొనకున్నవాఁడు పశు♦కల్పుఁడు సందియ మేమి పంకజా
సనుఁడు పురాంతకుండు బల♦శాసనుఁడున్ మొదలైనదేవతల్
గొనకొని జాహ్నవిం గొలువఁ♦గోరుదు రాత్మ♦శుభాభిలాషులై. 1019

సీ. సకలదేవతలలో ♦ సంక్రందనుఁడువోలె, గ్రహములలో దివా,కరుఁడు వోలె
నచలసంఘములలో ♦ [illegible]కాద్రియు వోలెఁ, దరువులలోఁ గల్ప♦తరువు వోలె
నుడుమండలంబున ♦ నోషధీశుఁడు వోలెఁ, గరులలో నింద్రుని ♦ గజము వోలె
[illegible]లలో [illegible]ము వోలె, మణులలోఁ గౌస్తుభ♦మణియు వోలె

గీ. వాహినులలోన సుచైత్రరథంబు పోలె, నగరములలోనఁ గాశికాపురిపోలె
భువనములఁ గల్గు నదులలో భూరిమహిమ,గంగ యొక్కఁడు వేదోక్తకర్మనిరత.

క. ఒకసారి యెదగంగా జలకము, మొకరోజు జాంద్రాయణంబు లోగొనినాఁడును బోం
దిక గాఁడు మునిఁగి తూఁచినఁ, బ్రకటితముగ గంగజలము బరువై హెచ్చెన్. 1021

ఆ. ఒక్కఁ డొప్పి చేసె నుగ్రతపంబు వేయొక్కఁ డెనవఁడు గంగ నోలలాడె
నాతపస్వి చేరె నమరేంద్రపురము గంగాభిషేకకర్త యమృత మొందె 1022

సీ. అనవరతాధ్యాపనవనిక న్నెక్కుఁడు, జాహ్నవీస్మరణంబు సలుపువాఁడు
భాగీరథీక్షేత్రభాగంబున వసించు, వానిఁ బోలదు సురేంద్రమునిగణంబు
సంగమంబంటు నొక్కఁడొక్క విప్రుని కిచ్చు, నది మేరుగిరితుల్యమై ఫలించు
గీ. కోటిజన్మార్జితానంతకోటిదురిత, కూటసంధానవిపాటనాసంతకులిశ
ధారయగు జాహ్నవీ దేవి భూరిమహిమ, నలువకైనను వచియింప నలవి యగునె.

జాహ్నవీమాహాత్మ్యము, ఆ 1 ప 23, 53

సీ. తొల్లి కల్మాషపాదుఁడు ధూర్జటిఁ గూర్చి తపంబు చేసి యభీష్టఫలముఁ గాంచె
నిరుపమోర్వీపుఁ డేయుఁ డిందుశేఖరుఁ గూర్చి, కాలమృత్యుభయంబుఁ గడచి నిలిచెఁ
బరశురాముఁడు దోషపరతఁ జేసిన రాజ్యహననము దోసముఁ బాపుకొనియె
నలుఁ డిందు నొకనెల నిలిచి తేజస్వియై, కలి గెల్చి సామ్రాజ్యకలితుఁ డయ్యె
గీ. మృగమహీపతి యిచ్చోటి సీతు మునిఁగి, విప్రశాపోత్థకీటత్వవికృతిఁ బాసె
నిట్టిమహిమామాహాత్మ్య మెన్నఁ దరమె, ధాతకైనను మతిమానితాతకైన. 1024

జాహ్నవీమాహాత్మ్యము, ఆ 4 ప 153.

గిరులు

క. వినుము మహేంద్రము మలయ, మ్మును సహ్యము శుక్తిమంతమును ఋక్షనగ
మ్మును వింధ్య పారియాత్రం,బును ననఁగా నేఁడు మిగులఁ బొలుచుఁ గులగిరుల్.

మార్కండేయపురాణము, ఆ 4 ప 173.

సీ. మందరశైలంబు మైనాకశిఖరంబు, పాండురాచలము శ్రీపర్వతంబు
గోమంతము చకోరకూటంబు సురసంబు, వైదూర్యతామ్రవర్ణంబు వాతభవము
రైవతకంబు కాంచనము జయంతంబు, కృష్ణహేమాద్రులు ఋష్యకంబు
కోలాహలము చిత్రకూటము శైలకృతస్థలము మంగళప్రస్థ ధరణిధరము
గీ. నగరికినిఁ జయముఁ బ్రసిద్ధంబులైన గిరులు, వాటి యనుపర్వతంబులు దలఁచు నెలవు
వీని మధ్యకాశముల యందె వెలయు నార్యజనపదమ్లేచ్ఛజనపదసంచయములు.

హి మ గి రి

సీ. హేమాద్రివిస్తార♦మెంత సప్తాబ్ధ్యంతము, నిక్కలు నోరెల♦వచ్చు నట్టి
తారాచలము ద్రేకఁ♦దన మెంత వింశతి, బాహులచే నెత్తు♦వడియె నట్టి
పెరిఁగిన వింధ్యాద్రి♦పెంపెంత కలశజుం, డెడగాల మెట్టిన♦నడఁగె నట్టి
నెగడు మంథరగిరి♦నిలు వెంత కఱకోలఁ, ద్రిప్పఁ జెల్లునె♦దిరిగె నట్టి
ఆ. యటఁగన విస్తారమున ద్రేకఁ♦దనమునందుఁ, బెంపునందును నిలుపున♦పెఱనగముల
[illegible] లోన నవ్వల దు♦నున్నకతన, వెలుఁగు శీతాద్రి ప్రాలేయ♦విపులమహిమ.
కుమారసంభవము, ఆ 8 ప 248.

సీ. [illegible]♦త్రి యదూనముఖంబులు, చేఁపు పుట్టించిన♦క్రేఁపుఁగుఱ్ఱ
[illegible] గాఢ♦నడిని గొరికన్య, [illegible] మహో♦[illegible]
మానికోటికెల్ల♦పుణ్యంపుఁ[illegible] పే, నామానికిఁ [illegible]♦నాయకుండు
లసకరాంతుసకతి మం♦దాకినీనదికి నా, ధారమై నిలిచిన♦తనవులాఁడు
గీ. సురభరిత్రీధరమునకు♦జోడుకోడె, వనధిసఖమైన మైనాక♦మునకుఁ దండ్రి
కాంత కన్నులపండువు♦గాఁగఁ బాడు, మంచు నమ్మించుకొండ వ♦ర్ణించి మఱియు
క. ఈమహికాచలవరుఁడు గుహాముఖసంచారి మారు♦తారావములన్
దామించు నెపుడు పాంథ్ని[illegible]యామంబును జేయుచున్న♦హాత[illegible]. 1027
వరాహపురాణము, [illegible] ఆ 10 ప 48, 49.

సీ. నిడుదపెన్నెఱిగుంపు♦జడగట్టి సగరుమ, నుమ్మనుమఁడు తపముఁ జే♦కొనినచోటు
జరఠకచ్ఛపకులే♦శ్వరువెన్ను గాన రా, జగతికి మిన్నేఱు♦దిగినచోటు
పుచ్చడీకతనంబు♦పోఁ బెట్టి గిరికన్య, పతిఁగోర్వ నాయాస♦పడినచోటు
వలరాచరాచవాఁ♦డలికాక్షుకనువెచ్చఁ, గరఁగిన యల కని♦కరపుఁజోటు
గీ. తపసియిల్లాండ్రచెలువంబుఁదలఁచితలఁచి, మున్నుమిచ్చిచ్చునవిరాళిఁగొన్నచోటు
కనుపపులువేల్పుఁబడవాలుఁగన్నచోటు, హర్షమునఁజూచి ప్రవరాఖ్యుఁడాత్మలోన.
సీ. పసుపునిగ్గులు దేఱు♦పాపజన్నిద మొప్పఁ, బ్రమథాధిపతియింటి♦పట్టెటింగ
శచి కేఁత గఱపుచు♦జదలేటి సురరాజు, జలకేళి సవరించు♦చెలువెటింగ
నదనుతోఁ జేపి చ♦న్నవిసి యోషధుల మన్, మొదవుకొండలకెల్లఁ♦బిదుకనెఱఁగ
వేల్పుటింతులలోన♦విఱ్ఱవీఁగుచు మేన, నవరత్నరచనల♦రవణ మెఱఁగ
గీ. బరిపరివిధంపుజన్నంపుఁ♦బనికి రంపు, సొంపుసంపదనిఖిల ని♦లింపసభయు
నప్పటప్పటికిని జిహ్వా♦త్రుప్పు డుల్ల, నామె తలఁటింగ సీతుపా♦రాద్రికతన. 1029
మనుచరిత్రము, ఆ 2 ప 9, 11.

సీ. పవిహారుబలమున్న సకల♦ప్పలిరాచకూఁతురు, పట్టంపురాణిగాఁ ♦ బరఁగుజాడ
పతిపుష్పకేసంబు ♦ సతియంతు నిజముగాఁ, బ్రబలుకన్నియఁ గన్న ♦ భాగ్యశాలి
మున్జాగముప్ర పవిత్ర♦ముగఁ జేయుతీర్థమ్ముఁ గొనసాగఁ జేసిన ♦ యనఘమూర్తి
భూమిశరారాతి♦చే మొక్కఁబోవని, యరిదివిడఁదలఁ గాంచి♦నట్టిమేటి
గీ. మోహనఫల మొలపించిన♦యుత్తముండు, పల్లవనముల కెల్ల నీ♦వాగుచుండు
సకలహరిత్రరాశికి ♦ జననసీమ, యీనగస్వామి సద్గుణా♦స్థానభూమి. 1030
విజయవిలాసము, ఆ 1 ప 192.

సీ. రసుకేయుసగుహచి♦త్రనహత్స్వమొక్కటి, వినుమీనగఁబున ♦ ననఘచరిత
పల్వలస్థలులెల్లఁ ♦ బరిపక్వములె కాస, లేఁతలై మొనయుట♦లేదుచూడ
శాఖలత్వమె కాని ♦ జలజాతవనములు, పాండుత్వ మొందు టే♦ర్పడుటలేదు
విపిన భూరుహములు ♦ విస్తీర్ణశాఖాస్ఫితంబులై యనవర♦తంబుఁ గలయు
గీ. మొనసి నన లెత్తి చిగిరించి♦పూఁచి కాఁచి పండుచునుగాఁ బండియుండుచేఁ♦కానియట్టు
బరిణతను జెంది యాపాండు♦భావ మొంది, యాకురాలెడు దినమొక్క♦టైనలేదు.
కిరాతార్జునీయము, ఆ 2 ప 47.

సీ. సురసరిత్పరిసర♦స్ఫురదమరస్త్రీపుంస్సరదుత్తరమను♦త్రిపురంబు
దినదినస్తుతిలని♦స్వనక సన్మునిమనః, పనితనూతపను నా♦ఘనఘనంబు
కలఫలిటుల్లచల♦చ్చలదలస్థలదల♦ద్దలమిలజ్ఝలజల♦ఝలజలంబు
ప్రపణవజ్జవనవ♦త్పవనపన్నవనవ, శౌవణవత్స్వపనవి♦ప్లవపదంబు
గీ. గజగవయగండభేరుండ ♦ ఖడ్గచమర, శరభశార్దూలశంబర♦శల్యవృక వ
రాహ సింహ వలీముఖ♦ప్రముఖమృగ, సత్వముఖరంబుఁ గనియెఁ దు♦షారనగము.
శకుంతలాపరిణయము కృష్ణ. ఆ 2 ప 106.

మేరుగిరి

చ. కనియె నతండు శంకరశి♦ఖాశశిరంజితచంద్రకాంతసం
జనితజలార్ద్రకల్పతరు♦జాలముఁ గిన్నరకన్యకాప్రమో
దనమణిశృంగసంగతల♦తావనజాలము దివ్యవాహినీ
వనజవనీతలప్రరోహిణి ♦ వాహమరాళము మేరుశైలమున్. 1033

సీ. ఈకొండ మణికాంచ♦నాకారరుచిఁ గాంచెఁ, గొండ లెల్లను దనుఁ♦గొండఁ జేయ
నీకొండఁ గాఁపుండి ♦ యింద్రాదిసురముఖ్యు, లెల్లభాగములకు ♦ నెల్లరైరి
యీకొండ నండగా♦నీరేడు జగములు, సుప్రతిష్ఠితములై ♦ సొంపు మిగిలె
నీకొండ కోదండ♦మై కాలకంఠుఁడు, దనుజాసురులఁ ద్రుంచె ♦ నావహించె

గీ. నిష్ఠరాపగ యీకొండ♦నిర్ఝరంబు, పద్మబాంధవుఁ డీకొండ♦పాదిరాఁవు
కొండయన్నునికొండ యీ♦కొండశిఖర,మని సుమేరు ప్రభావంబు♦లభినుతించి.1034
విక్రమార్కచరిత్రము, ఆ 2 ప 18, 15.

మందరగిరి

సీ. కిన్నరకిన్నరీ♦క్రీడావినోదాబ్ధి, రామానమోదవి♦శ్రామసీమ
హరిణీహరిణపోత♦కానీకనిభువన,వ్యాపారలీలాని♦వాసభూమి
మర్కటీమర్కటో♦న్మాద ఖేలనకలా,కర్ణ నాకంపకా♦ఖ్యాకులంబు
కలభీకాకలభకోం♦కార ప్రతిధ్వని,స్ఫురితగంభీరగ♦హ్వారసభ్యుషి
గీ. సిద్ధగంధర్వ ఖేచర♦స్త్రీసభాగ్రి,ముఖరితాతోద్యవాద్యసం♦భూపిగాన
పులకితానేకతరులతా♦విలసితంబు, సామవిభ్రాజమందార♦శైలభూమి. 1035
రుక్మాంగదచరిత్రము, ఆ 2 ప 15.

శా. కాంచెన్మందరశైలమున్ మృదుతటీ♦గండోపలశ్రేణికా
చంచన్నిర్ఝరవేణి కాఘుమఘుమ♦స్ఫాయద్గిరాగోళమున్
బంచాస్యస్ఫుటకంఠకాళనినద♦ప్రస్వస్తకుంభాలమున్
సంచారాలసకిన్నరీకరలతా♦సంఛన్నహింతాలమున్. 1036
హరవిలాసము, ఆ 6 ప 43.

వింధ్యగిరి

గీ. పద్మరాగనభోమణి♦ప్రభలు మెఱయఁ, జంద్రకాంతచంద్రద్యుతి♦జాల మెసఁగ
బహులతిరప్రసన్నకంత్ర ♦ పంక్తి వెలుఁగ, సంబరస్పర్థియైన వి♦ధ్యంబుఁ గనిరి.1037
మార్కండేయపురాణము, ఆ ప 141.

చ. సకలధరాధరంబు నభ♦జాభుజగేంద్రుఁ డతండు గాంచె హా
టకతటకూటకోటిని క♦టుప్రకటభ్రమరాంబుధ్వనిత్వాతా
సకలకలప్రకాండవిపిన♦నాగహనద్విపయూథనిగ్రహో
త్సుకజవనోత్పతద్ధరికి♦శోరవిశాలము వింధ్యశైలమున్. 1038
సీ. కరిణీకరోత్కృష్ట♦మృణాళికకనిక్తాగ్ర, చరిణీమనోహరి♦స్ఫన్నశాటి
జలజాతరాగాద్య♦పలజాతమయదరీ,స్థలజాతతప్రభా♦సాంద్రమూర్తి
నటనాధిగతశిఖి♦స్ఫుటనాదహృదయాసం,ఘటనార్తతాళిలం♦గతభుజంగి
శిఖరాంతరత్రయా♦యుశిరాంకుసాన్నిధ్యసమకాంతతా క్షితి♦స్ఫురితసరణి

గీ. కిసలయదళలసదసమ•కేసుమవిసర, సరసతరఫలపరిహరణ•పరపరభృత
నికరమధుకరనికరరవ•శుకకులములు, విహగముఖరవముఖరి యా•వింధ్యశిఖరి. 1039
కవిరాజమనోరంజనము, ఆ 5.

వేంకటాచలము

సీ. నానావిధాణంబుల•కాధారమగుకొండ, యెలమితోఁ గోర్కు లీ•డేర్చుకొండ
నానాపద్మముఖ్యుల•కాధారమగుకొండ, భక్తులపాపముల్ •వాపుకొండ
హరిఁ జతుర్యుగములఁ•బూజఁగాంచినకొండ, ప్రేమఁబుణ్యంబుఁగ•ల్పించుకొండ
చెల్లనికాసు లా•ర్జించుతక్కరికొండ, సారిది మోక్షపదంబుఁ•జూపుకొండ
గీ. యవనిజనులకు మంచివాఁ•డైనకొండ, యంబుజాక్షుని కాటప•ట్టైనకొండ
రసఁ బాపాత్ములకు నెక్క•రానికొండ, మించుతిరుమలకొండవ•ర్ణించఁదరమె
చ. గానములకొండ భక్తిఁగను•వారికి మోక్షమొసంగుకొండ సు
జ్ఞానవిశేషవోన్నతుల్ ప్రబలఁ•జేయునిజంబుతలంచుకొండ వే
గాపల మిచ్చుకొండ సిరి•కిన్ హరికి న్నెలవైనకొండ యా
తిరుమలకొండ యెన్నఁదగ•దే ధరలోపల మించువేడ్కనన్. 1041
విశ్వకర్మపురాణము, ఆ 1 పే 31.

సీ. సకలసకలాభాగ్య•చక్రిమ్మనకు ధాత్రి, భువనత్రయాబ్జకుఁ•బుట్టినిల్లు
భాసురనిగమాళి•పాలికి దొరసాని, పరమసౌభాగ్యంబు•పట్టుఁగొమ్మ
నిఖిలప్రపంచస•న్నిధికి నిదానంబు, మానసంపదలకు•మందసంబు
పావనక్షేత్రిక•ల్పకలతాలవాలంబు, మహిమాతిశయముల•మనువుఁ దల్లి
గీ. మహితగుణవిశ్వకర్మని•ర్మాణధర్మ, సూత్రకౌశలమువలనఁ దొ•లుచ్చు లనంగ
వరధరణియందుసకలదే•వతవితాన, ఘట్టనము వేంకటాచల•పట్టణంబు. 1042
వేంకటేశ్వరవిలాసము, ఆ 1 ప 1.

సీ. అద్రైన నొకటిటే•యశ్వత్థాంఘ్రులకు నెల్ల, శ్రీనివాసాకృతిఁ•గానఁబడియె
నందుచే శ్రీనివా•సాద్రి యనఁ దగె, వైకుంఠవాసుఁ•డ్వసుమతీప్ర
మానదమహల్లోక•సుప్రసన్నుఁ విష్ణుక్రీడ, లుపఁబొటు శ్రీ•పదమునగుట
శ్రీనివాసంబను•శ్రీశబ్దయుతమాట, శ్రీనివాసాద్రినాఁ•జెలఁగుచుండె
గీ. బహుళశేషాంబు లగ్గిరి•పడసెఁ గల్పభేదముల విష్ణుకల్యాణ•పృథుగుణంబు
లెన్నిగల వన్ని దానియం•దున్నకతనఁ, బరమశోభనదంబయ్యె•గిరి వెలింగె. 1043
వేంకటాచలమాహాత్మ్యము, సే 45 ప 71.

సీ. కనకమయస్ఫూర్తిచే ♦ గగనంబు నిక్కంబు, లను జేసి [illegible]
సకలమ్మునాస్త్రోష ♦ సహాయమై నిర్జిత, మహనీయమై కీర్తి నెం♦హపవిత్రా
సాస్త్రోక్తపరిశోభ♦మాన్యమై యనుకీర్తి, నిరతమై నిరతముఁ ♦ ప్రబలుచుండి
బంచపాపాజనములఁ ♦ బాపులు నిలయముగా [illegible] ని
గీ. భుక్తిముక్తిప్రదంబును ♦ భూరిపాపహరము ఫణిరాజరూపంబు ♦ నఘవిదూర
పావనస్వామిప్రత్యక్ష♦శేషరాజమాన్యమై వేంకటాఖ్యను ♦ బూనుదాని. 1044
భార్గవపురాణము, ఆ 2.

సింహాచలము

సీ. ఈవరాహ హిరణ్య♦గ్రావసంఘాతసంహతి తుషారాచల♦మైన మేల
ఈరసాధరమాళి ♦ సారకాంచనరత్నభిత్తి యుక్తిమేరువు ♦ పలుకఁ నేల
ఈభూభృమత్తంస♦మితరుండ వాలయ్యసంతతి మలయాఁ మెం♦చంగ నేల
ఈరమ్యశిఖరి వి♦స్ఫారలోకాలోక, చయహారి వలరామాద్రి♦సంగ మేల
గీ. ననుచుఁ గొండఱనంగ ని♦త్తరని నేల, సర్వజీమూతమండల♦సదన మయ్యె
నందు రోకకొంద [illegible]♦యట్టిసింహాశైల వల్లరి కనుఁగొంటె♦సాగసాక్షి.
సర్వకామదాపరిణయము, ఆ 2.

సీ. పరిపంథిదర్పభూ♦ధరగదతత్పటులోగ్ర, హరిశతారంబు సిం♦హాచలంబు
వితతపాషండ దు♦ర్మతమహారణ్య దావాగ్నికీలంబు సిం♦హాచలంబు
ఘనజగత్త్రయఘోర♦కలుష నిహారమార్తాండప్రభంబు సిం♦హాచలంబు
కాంచనకశిపుర♦క్షఃక్రూరభుజగవిహంగేశ్వరంబు సిం♦హాచలంబు
గీ. దాసకల్పంబు నిర్వాణ♦దాయకంబు, నద్రిరాజంబు భవ్య ది♦వ్యస్థలంబు
పరమకళ్యాణధామంబు ♦ పంకజాల, యాదివాసంబు చాయసిం♦హాచలంబు. 1046
మహాలక్ష్మీపరిణయము, ఆ 1 పే 10.

వీరభద్రాచలము

సీ. అంతఃప్రవాహయై ♦ యావిర్భవించె నే♦ధరణీధరముపొంతఁ ♦ దల్లిబావి
పాదె నేశైలంబు ♦ పాదమూలంబునఁ, గల్లేటితో వృద్ధ♦గంగవారి
యుదయించె నేకొండ ♦ యుత్తరాశా రసాతలకుక్షి సప్తగో♦దావరంబు
ఉనికించె నేకొండ♦ [illegible] దక్షిణమునఁ, [illegible] ♦ గడలికొప్ప

సీ. పద్మాసితోదయంబు ప్రస్ఫురత్‌♦పర్వతంబు, బలసియుండు సేయద్రికిఁ♦బంచలింగి
యట్టి పిరభద్రాఖ్య పం♦హాచలమున, కరుగుదెంచెను వింధ్యమ♦వాపహారి. 1047

కాశీఖండము, అ 3 ప 28.

ఘటికాచలము

సీ. కంచితాద్యఘసమిత్♦త్సమితికిఁ గాల్పవచ్చు, హరివైభవస్వర్ణ♦మొరయవచ్చు
సకలసత్త్వప్రపురాణ♦సారాంశముల హెచ్చు, కైవల్యగమఁబ్రీతి ♦ కలువవచ్చు
దుష్టష్టలమణుల ♦ వెలవీచ్చు బలుబచ్చు, శ్రీలతాంగివసించు ♦ మేలుమచ్చు
సాఘసమాగమ♦జ్ఞానవిద్యకునచ్చు, వివిధజనార్థముల్ ♦ వెరజుముచ్చు
గీ. సకలజనకాజిసువరశ్రీయము మెచ్చు, విపులతరవవవిధభక్తి ♦ వెదుకవచ్చు
పుణ్యప్రసోషపితానంబు ♦ పూలకుచ్చు, వినుము దానిమహాత్త్వ మెం♦తనఁగవచ్చు.

ఘటికాచలమాహాత్మ్యము, ప 77 ఆ 1.

శ్రీశైలము

ఉ. శ్రీపరమా వైభవ్రుఁడు ♦ సిద్ధుఁడు వేడుకమించఁ గాంచె శ్రీ
శైలము నీలలోహితల ♦ సన్మణిచిత్రిత సానువైభవో
త్తాలము సేవకేష్టఫల♦దానవిధాన నవీనదేవతా
సాలము నిత్యపర్ణగుణ♦జాలము ముక్తిలతాలవాలమున్. 1049

కళాపూర్ణోదయము, ఆ 5 పద్య 177.

మ. ప్రసహార్ధంబులు పాదముల్ శుభము త♦త్సుచ్ఛంబు తచ్ఛృంగముల్
గిరిశృంగంబులు గోపురాజి తరువుల్ ♦ క్రేపుల్ దివ్యతాపసుల్
వరపుణ్యంబులు దుగ్ధధారలు చతు♦ర్యాస్థలింగంబులు
ద్ధునవక్షోజము లీసనంబు నుతుల♦మున్ కామధేనుక్రియన్. 1050
సీ. గోకర్ణగోకర్ణ♦గోకర్ణసేవ్యంబు, కౌశికకౌశిక ♦ కౌశికంబు
శ్రీధర శ్రీధర ♦ శ్రీధరావాసంబు, కామదకామద ♦ కామదంబు
నిర్వాణనిర్వాణ ♦ నిర్వాణనివహంబు, భైరవభైరవ ♦ భైరవంబు
గంధర్వగంధర్వ ♦ గంధర్వజయశాఖి, శైలాదిశైలాది ♦ శైలయుతము
గీ. యంజనాద్రీశవాక్సవి♦ద్యానవద్య, సకలసంజీవనీయ ♦ సంస్తంభకుంభ
కాయపరికాయభోగని♦కాయశుద్ధి, ఫలదమహిమోన్నతంబు శ్రీ♦పర్వతంబు. 1051

స్కాందపురాణము, ఆ 2-4.

అహోబలశైలము

ఉ. ఫల్లసరోజగంధవహ♦పుష్టపయశ్శిఖిలోల సత్ప్రవ
త్పల్లజగానవాదవివ♦శకప్రియసత్వశకీజాలమా
పల్లవహీనమానిజన♦పాల ముదగ్రశిలాటుగుప్సనే
ఖోల్లసదేలమై వెడయు♦హోబలశైలముమించు నెన్నికన్. 1052

నృసింహవిలాసము, ఆ 1.

సీ. గురుతరప్రాకార♦గోపురప్రాసాద,మణిరాగచుంబితా♦మత్తరుపమవి
విధుకాంతసోపాన♦వీథీలసత్పంక,జప్రాతసురక్షి కా♦సారపటలి
యక్షీణసౌభాగ్య♦లక్షణాంచన్మత్త,కాశినీపురుషశ్రే♦గానసేటి
వారాశిముఠితసం♦శీరవాషసాస్వాద పరిఘాసమావృత♦ప్రాంతభూమి
గీ. హేమవనాంతుసీవ♦హోరసీమ, యగుచుమించ దత్ప్రిభానాచలా♦హ్వయమె పూని
పరగు వన్యాప్రపలాశమ♦త్ప్రిజలచాప, పుష్పవల్లి యహోబిల♦పురవుబల్లి. 1053

నృసింహవిలాసము; ఆ 1.

రైవతకాచలము

సీ. చమరీనికరవాల♦సమరీతి రతిఖేల, దమరీనికరవాల♦సమితిలీల
మతికాంత మణికూట♦తతికాంతి కృతఖేట, గతికాంతమచిరపూట♦గగన వాట
మబరీణఘనభవ్య♦శబరీఘటితనవ్య,కబరీభరితదివ్య♦కాల్యభావ్య
మసమానసురగాన♦రసమాన సుసమాన, లసమాన తరుమాన ♦ రసదలీన
గీ. మలఘుతరశిలకరశిలా♦ఫలకఫలిత, కలితపరిసరశేకకచా♦కలితలలిత
తతబిసాళిమనానఐ♦త్తటతటాక,జాలజాలపగాళి యీ♦శైలమౌళి. 1054

ముకుందవిలాసము, ఆ 1 ప 259.

సీ. అభ్రాపగాహాటు♦కాబ్జపరాగసం,ఛాదితాఖిలరత్న♦సానుతలము
కిన్నరకన్యకా♦గీతరావామోద, కటుకచరద్విపా♦కళ్పయంబు
మండితోన్మత్తవే♦దండతుండోద్గీర్ణ,శీకరధారాభి♦షిక్తభూమి
హార్యక్షనృగయావి♦హారలంపట కిరా,తాహ్వాతఘోరగు♦హాంతరంబు
గీ. ఘనమునీంద్రోత్తమాశ్రిత♦వన రసాల,సాలకిసలయ ఫలరసా♦లోలబాల
శారికాకీరకోకిల♦చక్రవాల, హారినినదంబు రైవత♦కాచలంబు 1055

సాక్షిశీసరిపహము, కా. తి. ఆ 4 ప 20.

కోరుకొండ

సీ. చిటిపొటికొంపలు ♦ చిన్నవి పెద్దవి, యిండ్లుమిద్దెలు దారి♦కిరుగెలంకుల
నాటుకొనినయట్లు ♦ వాటక యొప్పెని, పూర్వాచరణముల♦పోల్కిఁ దనర
మఱికొన్ని సుగృహా♦గ్రములు నూత్నాచారములయట్లు పైపయి♦మురువుసూప
చైత్యద్రుమంబులే ♦ సత్రంబులుఁ గాఁగ వారముఁ కొకసంతయే ♦ యొనరవిపణి
గీ. కాకతీయకనృపతని♦కాయమె ఘనఁ, రాజమందిరముగఁ గడుఁ♦రాజిలంగ
జానపదజనసమాజమే ♦ డైయెసఁబొర, కోవిదావాసమునఁగుఁ గో♦రొక్కొండపురము.

సీ. కోరుకొండ వలఁగొన్నఁ ♦ గోరుకొండ నెక్కిన, ముజ్జగములఁ జిక్కి♦మోహనమ్ము
భవవాశనీసరో♦వరమున నాడినఁ, గిరిఁగాలవాఁకఁ గ♦ల్గింపవచ్చు
సద్వైష్ణవౌఘంబు♦సాంగత్యముం గల్గ, ధరరథాంగంబులఁ ♦ దాల్పవచ్చు
భగవత్ప్రసాదంబు ♦ భక్షించినం జాలు, విబుధుల కమృతమ♦ర్పింపవచ్చు
గీ. హరికి నిర్మాల్యమొసఁగిన ♦ నందవచ్చు, వైజయంతినిఁ గాన్పునఁ♦బడయవచ్చు
కౌస్తుభము భక్తినిడిన వ♦క్షమునలక్ష్మిఁ బూనవచ్చును ద్విజు నెక్కి♦పోవవచ్చు.

కుమారనృసింహము, అ 4.

పెనుగొండ

సీ. ఏపురంబుననుండు ♦ నెలమిమూలస్థాన, మల్లికార్జునుఁడు శ్రీ♦మండనుండు
ఏపట్టణంబున ♦ గోపికాపతి దైత్యమర్దనుండైన జ♦నార్దనుండు
ప్రకటింపుభూస్థలిఁ ♦ బ్రాగ్భాగమునఁ బెట్టు, కదలిరాయనికొమ్మ ♦ గౌతమమ్మ
పేర్కొనఁ జెలువొందు ♦ నేప్రొద్దుఁ గరుణతో, విశ్వనాథునిదేవి ♦ వింధ్యవాసి
గీ. విప్రవారాహజనవిటబ్బాద ♦ విమలహర్మ్యశ్రీకూటసంస్థాపితస్వర్ణ♦కుంభదీప్త
శాలభాసితబహిర్మండ♦గోళకంబు, ధరణిస్వర్గంబు పెనుగొండ♦పురవరంబు 1058
సీ. ప్రవహించు నేపేట ♦ బ్రాగ్భాగమున మించి, శ్రీమత్తరంగ వా♦సిష్టగంగ
దర్పించు నేపేట ♦ దక్షిణంబున దుర్గకాసారపురమేలు ♦ ఘనుఁడు శివుఁడు
పాలించు నేపేటఁ ♦ బశ్చిమంబునను గౌరీశ్వరుండైన రా♦మేశ్వరుండు
రాజించు నేపేట ♦ నుత్తరంబుననుండి, యంబుజాక్షుండు జ♦నార్దనుండు
గీ. అట్టిపురవరమఖిలవి♦ద్యాఘనశ్రేణి, వైశ్యవంశపదాక్రమ♦వర్ణనీయ
సముచితాక్షరసంపూర్ణ♦శాసనాఢ్యి, కీర్తనీయంబు యమ్మహా♦గిరివరంబు. 1059

వైశ్యపురాణము, ఆ 1.

హేమకూటము

ఉ. లోలతఁ గాంచె నాసుగుణ♦లోలుఁడు చారుశిలాంగళజ్ఝరీ
జాలరటీప్రణాళఘన♦సత్త్రపవాటముఁ బార్శ్వభూతుంగభ
ద్రాలయకేళివినోదవిక♦చాజ్జలశీకరనిర్గతభ్రమో
ద్వేలమరప్రణామమతి♦కీపితకూటము హేమకూటమున్. 1060

విక్రమార్కచరిత్ర, ఆ 2 ప 218.

చ. అలపతి గాంచెఁ జెంత ఘన♦హైమగుహాస్పృహావాసికిన్నరీ
కులమణిపల్లకీశయను♦కూలమనోహరగీతమ్రసాంగము
జ్జ్వలసురసాలజాలసుమ♦పల్లవికావిచరన్మరాళికంపని
ర్మలనవభిన్నపాంథజన♦మానకవాటము హేమకూటమున్. 1061

చంద్రికాపరిణయము, ఆ 1 ప 167.

చిత్రకూటము

చ. అటఁ జని కాంచి రంత వసు♦ధాధిపు లాంతరితోలకిన్నరీ
ఘటితగుహాకుటీకనక♦కమ్రకవాటము సన్మణిప్రభా
పటపటలపుల్లఁగజూటము స♦మావృతమాల్యవతీతరంగిణీ
తటతరువాటమున్ బహుళ♦తాపసకూటముఁ జిత్రకూటమున్. 1052

సీ. మహనీయతరహోమ♦మంత్రస్వరంబులు, గంధర్వమంజుల♦గానతతులు
విలసితకిన్నరీ♦వీణారవంబులు, శారికోపన్యాస♦చతురతలును
రాజకీరాలాప♦రచనాకలాపముల్, కలహంసనిస్వన♦కలకలములు
కమనీయకోకిల♦కలనినాదములు రో, లంబఝుంకారకో♦లాహలములు
ఆ. గలుగుదాని వేద♦గంభీరఘోషముల్, గలయఁ జెలఁగుదాని♦గాలి వోలి
మొరయు వేణురంధ్ర♦మూలదానిఁ జేరఁగ, నేఁగుదెంచి యన్న♦గేంద్ర మెక్కి.

రామాయణము, అయో. ప 159, 160.

సీ. కల్లోలడోలాస♦ముల్లోలలీలాస, రాళమరాళవా♦చాలఝుకము
లుంగ లవంగామ♦వంగిభృంగీజాత, సంగీతభంగీత♦రంగితంబు
వాతపోతోద్ధూత♦వాసనావశలసన్మల్లికావల్లికా♦వేల్లనంబు
కిన్నరీఖేచరీ♦పన్నగీజనగీత, సుఖదనానాగార♦ముఖరశిఖర

గీ. పదె కనుంగొంటె రాకామృ♦గాంకవదన, మదనవిశిఖాయమానాస♦మానకుసుమ
సముదయాపారసౌరభో♦చ్ఛ్వసితదశదిశాచలంబగు చిత్రకూ♦టాచలంబు 1064

రామాభ్యుదయము, ఆ 6 ప 62.

చ. అటఁ జని కాంచె రాముఁడు శ్రీ♦యానుజులంగొని చిత్రకూటము
లిఖితమణీచిత్రకూటమువి♦గాయకకిన్నరకామినీలస
త్స్మితులవిచిత్రకూటము వి♦షాదనిరంతరవృద్ధవిరక్ష్య
త్రిటతపశ్చిత్రకూటమును ♦ దర్శనమోచితచిత్రకూటమున్. 1065

నరసభూపాలరాజీయము, అయో. ఆ 2.

ఋశ్యమూకము

ఉ. రాకొమరుల్ గనుంగొనిరి ♦ రత్నగుహారమమాణదివ్యనా
రీకముఁ బుష్పరేణుకప♦రిష్కృతకుంజలసన్మృగేశ్వరా
నీకము స్వైరసంగత ♦ నిష్ఠురలోకము భస్మగండక
స్తోకము పానుజాలపరి♦శోభనదీకము ఋశ్యమూకమున్. 1066

పద్మపురాణము, ఆ 8 ప 184.

నైమిశము

చ. సురుచిరకీర్తి నైమిశముఁ ♦ జూచినమాత్రన పాయుఁ బాప మ
చ్చ్యెపువుగ నందు మాసము వ♦సించి యనంతఫలంబు లొందఁ గాం
తురు బహుతీర్థసేవనము♦తోడ సమానము నైమిశంబు నం
దురుదుగ నొక్కనాఁడు శుచి♦యై యుపవాసము సేయఁ గాంచినన్. 1067

భారతము, అర. ఆ 2 ప 68.

సీ. ఆదిమనోమయుఁ♦బగునొక్కచక్రంబుఁ, గల్పించె బ్రహ్మజ♦గద్ధితముగ
కల్పించి యాఖండి♦కలు డొల్చె సత్యలో,కంబునుండి యా♦కమలగర్భుఁ
డది డొల్లి గిరివిష్ట♦పాంతరంబులు దాఁటి, క్రమముతో భూమిచ♦క్రమున వ్రాలె
వ్రాలి రంహానష్ఫూర్తి ♦ వచ్చివచ్చి ధరిత్రి, నిమ్నోన్నతులశీర్ణ ♦ నేమియయ్యె
గీ. నేమి విశిసీనకతన న♦న్నేల నెలవు, నైమిశంబయ్యె నదియ తా♦నైమిశంబు-
దన్మహాపుణ్యవనమున ♦ ద్వాదశాబ్ద, సత్త్రయాగంబుఁ గావించె ♦ శౌనకుండు.

కాశీఖండము, ఆ 1 ప 77.

ఉ. అంచలు తీర్థతోయముల ♦ నాడవు పుప్పొడిజాడ నేఁడవ
న్యంచితవృత్తిఁ జేటులు ఫ♦లాప్తిఁ జేరవు కీరముల్, చిగు
ళ్లంచుఁ దలంచ వించుకయు ♦ నాత్మఁ బికంబులు మౌను లీక్షఁ బూ
జించినయంతఁగాని ద్రుమ♦శీలత నవ్విపినాంతరంబునన్. 1069

గీ. అందుఁ జెలువొందు గోమతి♦యను స్రవంతి, దాని జలపూరములు గ్రోలి♦మౌనివరులు
నిర్జరత నొందియుండఁ జిం♦తింతు రమరు, లష్టిమఘనంబు శ్రమమున♦ కరయ్యె ననుచు.

క. అమృతంబులె పో సరిదుదకము లిమ్ముగ ఫలోత్సుకల్ప♦కంబులె పో భూ
జములవ్వనమునఁ గలవిధమునఁ బొలుపొందఁగ నేర్పడె ♦ నాగ్నోదరమే. 1071

గీ. అందుఁ గులపతి శౌనకుం♦డను మునీంద్రుఁ, డాదిగాఁగల తాపస♦ముఖ్యు లధిక
తత్పరత్వంబు వెలయఁగ ♦ ద్వాపరాంత, కలిప్రమాణంబు నల్పరి♦ కాత్రపద్ధని.

బాహ్నవీమాహాత్మ్యము, ఆ 1 ప 1-7.

సీ. కీరముల్ వేదాంత♦సారంబుఁ దెల్పఁగా, దివిరి యాచించు జ♦క్కవలకవలు
భ్రమరముల్ సాంఖ్యయో♦గము పఠింపఁగా, నిదమిత్థ మనును బ♦ర్హివ్రజంబు
శారికల్ తర్కప్ర♦సంగంబు సేయఁగా, ఫలిఫలియని మెచ్చుఁ ♦ బావురములు
కలకంఠములు పాట♦గానం బొనర్పఁగాఁ, దలలూచికొని చూడఁ ♦ జిలుకచాలు

గీ. బకము లుపనిషదర్థముల్ ♦ పలుకుచుండ, నౌర లెస్సా యనుచు రాజ♦హంసలనిన
నచటి మౌనులవేదశా♦స్త్రాదినిత్య, పాఠకోలాహలములు చె♦ప్పంగ వశమె. 1073

లక్ష్మీనారాయణపరిణయము, ఆ 1.

సీ. మాధవీమదనసం♦పన్నకేతంబయి, శ్రీపతి మందిరా♦కృతి వహించె
కాత్యాయనీసుర♦క్షణసేవితంబయి, శ్రీకంఠపర్వత♦శ్రీనిమించె
నారూఢనాద♦శారదావాసమై, చతురాననాలయ♦సరణిఁ గాంచె
నలనీలపనసాది♦కపిశోభితమై హితసర్వ్రత్నాతి సేతుబంధన♦స్థితి ధరించె

గీ. శుకపికాళిమయూరసం♦స్ఫురిత టిత్తోరు, గానతాండవవేణుని♦స్వానతతుల
నతులమగు నాట్యరంగము ♦ ననుకరించెఁ, బ్రథితమునిధామ నైమిశా♦రణ్యసీమ.

లతుణాపరిణయము, ఆ 1 పే 6.

అగస్త్యాశ్రమము

గీ. వృక్షశాఖాంచలంబుపైఁ ♦ వ్రేలుచున్న, కోటిసంఖ్యలనీరాకు♦వి గోపణములు
విశ్వసృష్టి ముఖ ఒట్టిఁగ ♦ వేసినట్టి, చీరతెరలను సంస్మృతిఁ ♦ జిగురుకొల్పు. 1075

సీ. ఎసఁగ లోపాముద్ర ♦ పదపద్మముల ముద్ర, సికతిలంబగు నేలఁ ♦ జెలువుమిగుల
శ్యామాకముష్టిసూ♦క్ష్మాగ్రంబు ప్రాసములు, ఋషికన్యకలరాక♦కెదురుచూడ
దేవార్చనాధూప ♦ దివ్యగంధములచే, హోమధూమము తావి ♦ యుద్దివడయ
వటుజనస్వాధ్యాయ ♦ వర్ణసందోహంబు, శారీశుకంబులు ♦ చర్చసేయఁ
గీ. గాశికాపట్టణముకుఁ ♦ గ్రోశమాత్ర, గగన గంగాప్రవాహమై ♦ కటికభూమి
బ్రహ్మలోకముకు ననుప్రాసమైన, కలశజుని పర్ణశాల పొ♦డగనిరి వారు. 1076

కాశీఖండము, ఆ 2 ప 55, 56.

దేవదారువనము

సీ. కర్ణికామాణిక్య♦కనకపద్మములతోఁ, గల్పవల్లీకుసుం♦గములతోడ
విపులచింతారత్న♦వేదికాస్థలులతో, సిద్ధరసాపగా♦శ్రేణితోడ
దివ్యలోకాప్సరః♦స్త్రీకదంబముతోడఁ, గామదుగ్ధేను సం♦ఘములతోడ
దివ్యౌషధీలతా♦దీపమాలికలతో, సకలర్తు సన్నివే♦శంబుతోడ
గీ. మదనవైరికి గారాపు♦మామయైన, మంచుగుబ్బలి కోనిళీ♦మాంచలమున
దేవతామునిసేవ్యమై ♦ తేజరిల్లు, ధర్మసంజీవనము దేవ♦దారువనము. 1077

హరవిలాసము, ఆ 5 ప 27.

బదరీవనము

మ. కనఁ గన్యెన్ బదరీవనంబు విలస♦త్కల్హార పాథోరుహాం
కనకశ్రీక సరోవనంబు కృతమా♦ర్గవ్యూహ సిద్ధోద్భవా
దనవోల్లాసక జీవనంబు నతిథి♦ప్రద్వారవళీ సేవనం
బనివార్యస్విపథావనంబు గతతృ♦ష్ణార్యావనం బయ్యెడన్. 1078

సర్వకామదాపరిణయము, ఆ 2.

దండకావనము

సీ. మదలక్ష్మతిమల్ల♦పల్లసంగతిల్ల, ఝిల్లసన్నఝంకల్ల ♦ భల్లతమము
పంకజాతివిఘాల♦ఘాలబలాజాల, జాలలాలితసాల♦సాలకులము
ధీరయానఘోర♦ఘోరహితోదార, దారకపరివార♦వారణంబు
జ్వలితానలపిచండ ♦ చండవాయుశిఖండ, ఖండదపుండరీకాండ♦కాండకంబు
గీ. గండశైలసమానకుండల♦కంపమాన, మస్తకాండజసుముఖాది♦మండలాగ్రి
ఖండనఖరాదిమహాని ప్రో♦కాండదండ, కావనంబనఁ దగు దండ♦కావనంబు. 1079

దశావతారచరిత్ర, ఆ 7.

కాలము

క. ఉన్నట్లనుండఁగాదట, కిన్నరులకు నావచేర్పు♦క్రియ వెసఁ బాఁ జో
కున్నట్లయుండి కాలం,బన్నరులకు వయసుఁ బుచ్చి ♦ మోసముఁ దెచ్చున్.
చ. సగరు నలుం బురూరవుఁ ద్రి♦శంకుసుతున్ బురుకుత్సుఁ గార్తవీ
ర్య గయులఁ బృథుం భగీరథు సు♦హోత్రు శిబిం భరతుం దిలీపునిక్
ష్వాకుకులు యౌవనాశ్వ శశి ♦ బిందు నహంగుని నంబరీషుఁ బూ
రుఁ గుకుని రంతి రాఘవు మ♦రుత్తునిఁ గాలము కోలుపుచ్చదే. 1080

ఆముక్తమాల్యద; ఆ 2 ప 79-80.

కాలప్రమాణము

క. వినుము నిమేషంబులు పదు,నెనిమిది యగుఁ గాష్ఠ కాష్ఠ ♦ లిరువది యొం దో
దన పదియొం గళ యఱువది,యును మున్నాఱుఁ గళలై ము♦హూర్తమునడచున్.
గీ. మూఁడుపదులుముహూర్తముల్ ♦ మోహచూర,యగుసహోరాత్రిమట్టివి♦యన్ని గూడ
మాస మవి రెండుఋతువను♦మహితసంజ్ఞఁ, బరఁగుఋతువులాఱైనవ♦త్సరమువత్స.
గీ. అందు మూఁడేసిఋతువుల ♦ కయనవాచ్యకంబు లగు నుత్తరాఖ్యము♦నందు దక్షి
ణాభిధానమొక్కటియగు♦నాభిరామ, యవియహస్సునురాత్రియు♦ననఁగఁబరగు
గీ. అనఘ యుత్తరదక్షిణా♦యనములమర, హోత్రులన్నియుఘామంబు♦సంక్రమతియు
వినుము శుక్లంబుఁ గృష్ణంబు♦నను తెలుగు, సుగతి కగతికి హేతువు♦లగుటఁ జేసి.
క. నరులనెలలు నేఁడులుఁ బితృ,సురులకు దినములగు నందు ♦ నూరులు వరుసం
బరగుకృతత్రేతాద్వా,పరకలియుగవత్సరముల ♦ భంగిఁ దెలిపెదన్. 1085

శాంతిపర్వము, ఆ 5 పద్య 37-44.

సీ. భువిఁ దన కార్యాంశ♦మున నంతమున నన్య,వస్తుసంయోగంబు లే♦వలనతేక
ఘటపటాదికజగ♦త్కార్యంబునకు నిజ,సమవాయకారణ♦త్వమునఁ బరగి
జలదసూర్యమరీచి ♦ సంగతగగనస్థ,మగుత్రసరేణువ♦డంశ మరయ
బరమాణువయ్యెఁ ద♦త్పరమాణువ దగు, గతియెంతదడవుద♦త్కాలమగును
గీ. సూక్ష్మకాలంబు వినుమది ♦ సూర్యమండలంబు ద్వాదశరాశ్యాత్మ♦కం బనంగ
నలువుజగమున నొకయేఁడు ♦ నడచి చనినఁ, గాలమెంతగునదిమహ♦త్కాలమనఘ.
సీ. కైకొనిబహువిధ♦కాలగత్యుపలక్షి,తములై యహోరాత్ర♦తతులు జరగ
శతవత్సరంబులు ♦ జనులకుఁ బరమాయు, వై కీర్తిని బంక♦జాసనునకుఁ

బరమాయువగు నశతా♦బ్దంబులందులసగ, మరిగినసదియప♦రార్ధ మంద్రము
గానపూర్వార్ధంబు♦ నదచుటఁ జేసి ద్వితీయపరార్ధంబు♦ దీనిపేరు
గీ. నడచఁగి పూర్వపరారార్ధ♦కాలమందు, బ్రహ్మకల్పాఖ్యనెంతయుఁ♦ బరగునందు
బ్రహ్మముదయించుటం జేసి♦బ్రహ్మకల్ప,మనియుశబ్దాత్మకబ్రహ్మ♦మనియునగడె.
భాగవతము, స్కం 3 పద్య 345, 359.
సీ. లఘునక్షపాత్రకా♦లము నిమేషంబగు, నదియ మాత్రాసంజ్ఞ♦నతిశయిల్లు
బదగ నిమేషము♦ల్పదియు నెనిమిదియైనఁ, గాష్ఠముప్పదియవి♦ కళ యనఁ దగుఁ
గళలు ముప్పదియైనఁ♦ గలుగు క్షణంబన, నవియాఱుఘటికాస♦మాఖ్యఁ గాంచు
దమ్యగళము ముహూ♦ర్తంబని ముప్పది,యొక యహోరాత్రమై♦యొనరియుండు
గీ. నవిపదేనుగ నొకపక్ష♦మవియ రెండు, మాస మమ్మాసములు రెండు♦మలయఋతువు
మూఁడుఋతువులనయంబు మొనసియుండు,నయములు రెండు సౌరాబ్దమనఁగనుండు.
గీ. అట్టి సౌరాబ్ద మొకటైన♦ నమరులకొక, దివస మావెంబడినవచ్చు♦దివ్యవత్స
రములు పంద్రెండు వేలైన♦ గనుణనదియ, దేవతాయుగసంజ్ఞయై♦ తేజరిల్లు. 1089
గీ. ఆసకయుగములు వేయింటు♦ నజునికొక్క,పగలుచను శర్వరియునట్లు♦పరగుమండు
నట్టిదినములచేనై♦శబ్దశతము, వనజనూతికిఁ బరమాయు♦వనఁగ నొప్పు. 1090
మార్కండేయోపాఖ్యానము, ఆ 2.
సీ. లఘువుచ్చరించుకా♦లము నిమేషంబగు, నవి పదునెనిమిది♦యైనఁ గాష్ఠ
కాష్ఠలు ముప్పది♦కళ కళలన్నియు, క్షణమగుఁ బండ్రెండు♦క్షణము లొకము
హూర్తము త్రింశన్మ♦హూర్తంబు లొకయహో,రాత్రకం బయ్యహో♦రాత్రపంచ
దశకంబు పక్షంబు♦పక్షద్వితయంబు మాసంబు మాసద్విత♦యంబు ఋతువు
గీ. అయనమగు మూఁడుఋతువుల♦నవి యుదగుత్త,రాయణంబును దక్షిణా♦యనంబు
ననఁగ నవి రెండు వత్సరం♦బై తనర్చు,నది యహోరాత్రమై చెల్లు♦నమరులకును.
సీ. మనుజులకొక్కెండు♦నైనదినిరువది,మిది వేలవర్షముల్♦ మొదలియుగము
సములు పండ్రెండుల♦క్షలనేడవఁ దొంబది,యాఱు సహస్రంబు♦లయ్యెఁ ద్రేత
యష్టలక్షలమీఁద♦ నరువదినాలుగు,వేలేండ్లు ద్వాపర♦వేళ చెల్లె
మొగినాల్గులక్షల♦ముప్పదిరెండు వే,లబ్దముల్ కలియుగ♦మై తనర్చు
గీ. నొకటి నాలుగుయుగములు♦ నొక్కదివ్య,యుగము నాఁ జనునమ్మహా♦యుగముసంఖ్య
వెలయ నలువదిమూఁడుల♦క్షలు నిరువది,వేలవత్సరములు గల్గి♦విప్రముఖ్య. 1092
తే. నట్టియుగములు వేయి నొ♦యినపితామహు,పగలగు నాలుగుజాములు♦నినమువోవు
నింతియ నహ్ని టుముప్పది♦రెండుకోట్ల,హాయనంబుల నర్తిల్లు♦నాదినంబు. 109

క. అంతిమకాలము వాణీ, కాంతుని రాత్రియును దాని♦కుసమము లామ
న్వంతరములు పదునాలుగు, సంతతము వెళ్లుచుండు♦సరియై యొందున్. 1094

క. ఒక్కొక్క మనువు డెబ్బది, యొక్క మహాయుగము లింత♦యును నేలుసుధా
భుక్కులము మునులు నింద్రులు, నక్కాలమునందు మనువు♦లట్ల మునీంద్రా. 1095

ఆ. మనువు మనువు మాని ♦ మనువు వచ్చినదాక, నంబురాసు లేక♦మై చెలంగు
నట్టిప్రళయకాల♦మాదియుగ ప్రమా♦ణాబ్దకాలమయ్యె ♦ ననఘచరిత. 1096

క. వినుము పితామహుదినసంబును సృష్టియు రాత్రి ప్రళయ♦మును బొటిల్లున్
మునివర యిది నైమిత్తిక, మనుసంకల్పంబిట్లు చెల్లు ♦ ననవరతంబున్. 1097

క. ఇట్టి దినంబులు ముప్పది, నెట్టనఁ బద్మజున కొక్క♦నెల యట్టినెలల్
నట్టిగఁ బండ్రెండగునమ, మట్టిసమలునూఱు బ్రహ్మ ♦ యాయుస్సనుమీ. 1098

తే. అనిమహాకల్పమై చెల్లు ♦ నంబుజాతభవుని ప్రథమపరార్ధంబు ♦ పద్మకల్ప
మగు ద్వితీయపరార్ధంబు ♦ దగు వరాహ, కల్ప మప్పాటు వర్తిల్లుఁ ♦ గాలగతులు

క. కల్పాదులఁ బరమేష్ఠియు, నల్పీకృతసత్వయుక్తుఁ♦డై లోకంబుల్
కల్పించును నారాయణ, కల్పంబగుదివ్యమూర్తిఁ ♦ గైకొని కరిమన్. 1099

విష్ణుపురాణము, ఆ 1 ప 63—73.

అక్షౌహిణీసంఖ్య

సీ. వరరథ మొక్కండు ♦ వారణ మొక్కండు, తురగముల్ మూఁడు కా♦ల్బురను నేవు
రనుసంఖ్య గలయది ♦ యగుఁ బత్తి యది త్రిగుణం బైనసేనాము♦ఖంబు దీని
త్రిగుణంబు గుల్మంబు ♦ దీనిముమ్మడుఁ గగుగణము తద్గణము త్రి♦గుణిత మైన
వాహినియగుదాని ♦ వడిమూఁటగుణియింపఁ బృతననాఁబరఁగుఁద♦త్పృతనమూఁట

ఆ. గుణిత మైనఁ జము వ♦గున్ మఱి దానిముమ్మడుఁ గనీకినీస♦మాఖ్య నొనరు
నదియుఁ బదిమడుంగు♦లైన నక్షౌహిణి, యా నిరంతరక్ర♦మానుసంఖ్య. 1100

భారతము, ఆది. ఆ 1 పద్య 80.

సంఖ్యానీకము

చ. శతములు వేలు లక్షలును ♦ శంఖశతంబులు నర్బుదార్బుదా
యుతములు గోటిశంఖములు ♦ నొప్పసముద్రమహాసముద్రసం

హాతులును వేయిఖర్వములు ♦ సత్యపరార్ధసహస్రబృందముల్
క్షితిపతియున్ మహాక్షితియుఁ ♦ జెప్పనసంఖ్యవనాటసైన్యముల్. 1101

భాస్కరరామాయణము, కిష్కిం. పద్య 587.

నక్షత్రరాసులు

సీ. అంగుళక్రమమున ♦ నశ్విని భరణియుఁ, గృత్తిక రోహిణి ♦ మృగశిరార్ద్ర
పొసఁగఁ బునర్వసు ♦ పుష్య మాశ్లేషయు, మఘ పుబ్బ యుత్తర ♦ మఱియుహస్త
సరవిఁ జిత్రయు స్వాతి♦పరగ విశాఖానురాధలు జ్యేష్ఠయు ♦ రమణమూల
పూర్వోత్త రాషాఢ ♦ లుర్విని శ్రవణ ధనిష్ఠలు శతభిష ♦ పోర్విష్ఠపదలు
గీ. నుత్తరాభాద్ర రేవతు ♦ లొనర నెంచి, మేష వృషభ మిథున కర్కి♦మృగప కన్య
కాఘటాళిధనుర్నక్ర ♦ కలశమీన, రాశిసంఖ్యలు వరుస నే♦ర్పడ గుణించి. 1102

హంసవింశతి, ఆ 4 పద్య 55.

కలియుగము

సీ. సత్యంబు నరులకు ♦ సంక్షిప్త మగు సత్య,హాని నాయువు గడు♦నరిగి పోవు
నాయువు తఱఁగిన ♦ నల్పంబు లగు విద్య,లల్పవిద్యల విమో♦హంబు మిగులు
మోహంబువలనఁ బై♦కొసరు లోభంబు లో,భావేశమునఁ గామ♦మగ్గలించుఁ
గామంబు పెంపునఁ ♦ గడఁగుఁ గ్రోధంబు క్రో,ధంబువ వైరమెం♦తయును బెరుఁగు
ఆ. వైరమున నశేష♦వర్ణులు నన్యోన్య,పీడ సేయుచును వి♦భిన్నబుద్ధి 1103
నొక్కఁ డొకని మేర ♦ నుండక వర్ణసం,కరము సేయఁ గలరు ♦ కలియుగమున.
క. జపనియమస్వాధ్యాయ, ప్రపంచములు విడువఁ గలరు ♦ బ్రాహ్మణులు జనా
ధిప శూద్రులు విపులతపః, కుపితులుగాఁ గలరు వినవె ♦ కలికాలమునన్. 1104
మ. వివిధవ్యాఘ్రమృగోరగాకులము లై ♦ విస్తీర్ణశూన్యాటవీ
నివహాభీలము లై యరాజకము లై ♦ నిర్మూలధర్మంబు లై
ద్రవిడాభీరతురుష్కబర్బరపుళిం ♦ దవ్యాప్తి దుష్టంబు లై
భువిలో నెల్లెడఁ బాడగున్ జనపదం♦బుల్ దద్యుగాంతంబునన్.
క. క్షత్త్రియజాతులు శూద్రచ,రిత్రంబున శౌర్యమును సి♦రియుఁ దేజంబున్
మైత్త్రియును లేక చెదరి ధ,రిత్రీశ్వర కామ్యు లై చ♦రించెదరు ధరన్. 1105
క. రసగంధద్రవ్యంబులు, పస చెడు సస్యంబు లల్ప♦ఫలము లగు మహిం
బసిపాఁడి దఱుఁగుఁ బశువులఁ, గుసుమఫలంబులును గరము♦ గొంచెంబు లగున్.

క. ఆయులు మిగులఁ గొని రాజులు, నయులకు నెంతయును భయ మొనర్తురు ధరణీ
సురులు గడఁగి వాణిజ్యముఁ, గరిసనమును జేయఁ గలరు కలికాలమునన్. 1109

సీ. పాషండదర్శన బహుళంబులై యుండు, వర్ణాశ్రమంబులు వసుమతీశ
తవిలి శిథిలంబుఁ దద్దయుఁ బ్రోతురు, పుణ్యఫలంబులు బొంకులనుచుఁ
గాలంబుతోఁ గూడఁ గల్గవు వానలు, బొల్లులై బీజముల్ పొలిసిపోవుఁ
గ్రయవిక్రయంబులఁ గపటంబు దఱచగుఁ, గడఁగియిల్లడసొమ్ము లడఁచికొండ్రు

ఆ. సాధుచరితులైన జనులు దుర్గతుల రోగములఁ దెగుదు రల్పకాలమునన
పాపపరులు లగ్గుఁ బరమాయువును నరోగతయు సిరియుఁ బొందఁగాంతురెందు

క. ఈజవగునారుగపంటలు, గోజాలపాడియును దఱచగుం బురుషులకుం
బెఱకులమట్టును లయ్యెద, రిజచియ భజియింతు రర్థి నెల్లజనంబుల్. 1110

క. కీర్తిపై నతికార్యంబుల, నితరేతరభోక్త లగుదు రెల్లయెడలఁ గు
త్సితజనకాలపాత్రి, ప్రతతియు వర్తించు దైవపైతృకవిధులన్. 1111

క. హేతుప్రత్యయవాదవిచేతసులై వేదనింద సేయుచును మఖ
వ్రాతంబులు వ్రతములుఁ జెడఁ, బాతురు దుర్మార్గకర్మపరులై విప్రుల్. 1112

మ. వనితాదుర్బలదీనబంధుజనసర్వస్వాపహారుల్ సుహృ
జ్జనమాతాపితృపుత్రద్రోహంతలు యదృచ్ఛాకర్మశీలుర్ ధరన్
జనసంపూజితులై చరింతురు వినష్టశ్రీకులై విప్రులా
జనులం జేరి పరిగ్రహించెద రవజ్ఞాపూర్వసువృత్తముల్ 1113

మ. ధరణీరక్షణ మాచరింపక నృపుల్ దర్పంబునం బశ్యతో
హరులై సాధుల దోఁచి చేకొను తదీయస్త్రీధనక్షేత్రముల్
హరియింపం గలవారు దారుణతరంబై యెల్లు చెల్లుం బర
స్పరవైరంబు ధరాతలేంద్రులకు విశ్వప్రాణినాశంబుగన్. 1114

క. సుతుఁ డవమానించు జనకుఁ, బతి నవమానించు భార్య పడఁతులుఁ బతులన్
మతి నొండొరువుల మెచ్చక, సతతముఁ జరియింతు రిష్టసంచారములన్. 1115

క. నడవవు దేవపితృక్రియ, లుడుగును వేదార్థసమ్యగుపదేశంబుల్
గడఁగు మహామోహతమము, పుడమి సమస్తంబుఁ గుజనభూయిష్ఠ మగున్.

సీ. పదియాఱువర్షముల్ పరమాయు వయ్యెడు, ధరణీశ కలియుగాంతమున వినవె
యేఁడు నెనిమిదియును నేఁడ్లప్రాయంబునఁ, బ్రజ లుద్భవింతురు భామినులకు
ప్రవిణవిహీనులై దాతయొక్కఁడు లేక, యన్యోన్యతస్కరు లగుదు రెందు
బెట్టిగెడువారును నెంతయుఁ గ్రూరులై, చెనసి పాపంబు సేసెదరు నరావ

గీ. యజ్ఞవిక్రయ మొనరింతు♦రఖిలజనులు, వేదవిక్రయము లనరుచు ♦ విప్రవరులు
పణ్యభోగముల యగుదురు♦పద్మముఖులు, కష్టతరమైన యక్కాలి♦కాలవేళ. 1117

తరువోజ. ఉత్కృష్టశూద్రులత్యుగ్రులై కవిసి♦యొండొండ పెక్కండ్రనుజకచంపుటయు
దిక్కెవ్వరును లేక ♦ దీనులై వసుమ,తీసుగల్ నాలుగు♦దెసలఁ బాఱెదరు
ముక్కుడిచోరులు♦ముట్టి నిశ్శేషముగ ధనావలిఁ గొని ♦ మొగి వధింపంగ
సుక్కి కాకులయట్లు ♦ శూన్యులై చెదరి, సొంపరి యడవులు ♦ సొత్తురు జనులు.

క. శ్రుతిధర్మంబులు శూద్రులు, ప్రతిధం జెప్పంగ వినుచు ♦ బ్రాహ్మణజాతుల్
ధృతి సెడి తత్సేవకులై, యతినిందితకర్మకారు ♦ లయ్యెద రధిపా. 1119

మత్తకోకిల. దేవతాయతనంబులున్ జగ♦తీసురావసథంబులుం
బావనాశ్రమభూములుం జెడి ♦ పాడగున్ శుభవృత్తవ
శ్లీనంబులు నాశ మొందుఁ గ♦లిప్రచారమునందు దుస్
స్త్రీవిహారము మద్యపానముఁ ♦ జెల్లుఁ బెల్లుగ నెల్లెడన్. 1120

క. గురుఁ గొనియాడఁడు శిష్యుఁడు, గురుఁడును శిష్యునెడ వంచ♦కుం డగు మదిలోం
దొరవుల నొల్లరుబంధులు, పొరిఁబొరిఁ గలవులఁ బ్రజకుఁ♦బొడము భయముల్

గీ. ఇవ్విధంబున ధర్మంబు♦లెల్ల నపగ,తముగఁ బడ జను లెల్లను ♦ దల్లడిల్ల
బహువిధోత్పాతములు పుట్టుఁ ♦ బార్థివేంద్ర,కడఁగి తత్కాలికాలసం♦క్షయమునందు.

క. క్రమమున రాష్ట్రములును నగరములును నాశంబు నొందు♦రక్షాచ్యుతులై
భ్రమియింతురు జను లతి దుర్గమగిరిసరిదంతికములఁ ♦ గడు నాతురులై.

భారతము, అర. ఆ 4 పద్య 288-308.

తే. ఆయుధీయులై బ్రాహ్మణు♦లాత్మవిధులు,విడిచి శూద్రులఁగొల్తురు♦వినుము శూద్రు
లుచిత బ్రాహ్మణాచారు♦లై చరింతు, రిరుదెఱఁగువారు భుజియింతు♦రేకపంక్తి.

క. చోరులు నరపతు లగుదురు, చోరు లగుదు రవనిపతులు ♦ సుజనచరిత మె
వ్వారికి నపూజితము ధన,మేరూపునఁ బడయుటయ య♦భీష్ట మొకండున్. 1125

క. ధృతి గానక భృత్యజనులు, పతియొసఁగని సొమ్ము లాస♦పడుదురు మనుజుల్
పతిగులదెస నొక్కింతయు, మతిరోయరు గలయుటకు స♦మస్తక్రియలన్. 1126

క. కూడమ్మి కొండ్రు జనములు, వాడబులాగమము లమ్మి♦బ్రతుకుదు రెందుం
జేడియులమ్మదు రచ్చోటు,గాదుపడిన కలియుగమునఁ ♦ గౌరవముఖ్యా. 1127

తే. పద్మతేలుపును నింద్రియ♦ప్రతతిఁ గెలుపుఁ, దలలబోడతనంబుఁ గా♦వులబెడంగు
గలుగు ధర్మంబు శూద్రుల♦తలన నిలుచు, శాక్యబౌద్ధాదిమతమ్మ♦శ్లాఘలెసఁగు.

క. క్రూరపువ్యాపారములు గములగు, గోరాశియడంగిపోవుఁ ♦ గుజనులు వృద్ధిం
గూరుదురు సాధుజనులకు, దారుణదుర్దశలు పొందుఁ ♦ దఱుచుగ నెందున్. 1129

క. కడపటిభూములు పండుమగు, పండుభూములు కడపలగు వి♦ప్రస్థలినుల్
కడగొంద్రు జనులు సెలుపం, బడుఁ జేనులు చిత్రవృష్టిఁ ♦ బండవు మిఱ్ఱుల్. 1130

క. అడిగెడువారలు మునుపయి, పుడికెడువాఁ డొకఁడు లేక ♦ పురుషాల్పతమై
పడఁతులు తఱుచై కులములు, చెడి యన్యులు ప్రబలి జగము♦శిథిలత నొందున్.

క. ఒడఁబాటులు సత్యములున్, గడునమ్మకంబులు మాటలును ♦ గయికొనక వృథా
వికుతురు జనములు ఋణము, చ్చి డీకొని యెడిపోటు దాపు♦ వెల్లకపోవున. 1132

క. చదువక పెద్దలగోష్ఠికిఁ, బోవక శాస్త్రంబు తెలియఁ ♦ బోవక మికులన్
జదివినవారై యెలుకలు, పదినేలు పఠింతు రెల్లఁ ♦ బండితమానుల్.

చ. వినిమయయాజ్యయాజనము ♦ విప్రు లొనర్తురు యజ్ఞమున్ దపం
బు నశింప జట్టియిత్తురు వి♦ముఖతఁ బాయుదు రగ్నిహోత్రముల్
గొనకొని బ్రహ్మవాదులయి ♦ కొందఱు మద్యముఁ గ్రోలి మాంసమున్
దిని ధనవాంఛనై జనులఁ ♦ ద్రిప్పుదురు పురంబులున్. 1134

తే. కొడుకు తండ్రిఁ జెఱ జ్ఞాపించుఁ ♦ గోడ లత్త నాదరింపక పనిగొను♦నతివ మొఱఁగి
మగనిఁ బతి డాగురించి భా♦ర్యయుఁ దిరుగుదురుడుక గురుని శిష్యుఁడు ని♦రోక్తి నడుచు.

హరివంశము, ఉత్త ఆ 9.

సీ. ధరణీశకలియుగ♦ధర్మవేళ విపరీతకీర్తి నిన్నియుఁ బ్రవ♦ర్తిలు మనసంపుఁ
గల్ల నిజంబగుఁ ♦ దుష్టుఁడు దుష్టుడై, నెగడు ననిత్యంబు ♦ నిత్య మగుచు
హేయ మహేయమై ♦ యొప్పుఁగు ననాచార, మాచారమై చెల్లు♦ నవనిఁ బుట్టు
మతిచెడి శూద్రులు♦ మతిఁ జరింతురు శూద్రులు, విప్రధర్మంబు ♦ లాచరింతు

ఆ. రాలు మగని విడుచు ♦ నాచార్య నిందించు, శిష్యుఁ డఖిలదేవ♦సేవ్యుఁడైన
హరిభజింప నొల్ల♦ రన్యదైవంబుల, నెప్పుడుఁ గోరి కొల్తు♦ రెల్లవారు. 1136

శ్రీరంగమాహాత్మ్యము, శైవ ఆ 4 ప 984.

క. అల్పప్రసాదములుఁ గడు, నల్పవివేకములు నాయు♦వల్పము మఱియు
ల్పాల్పపరిజ్ఞానంబులు, నల్పములగు వైభవములు♦నగు రాజులకున్. 1137

క. ఆవులఁ బడఁబొడుచుటయును, స్త్రీవధ లొనరించుటయును ♦ శిశువులహత్యల్
గావించుటయును నైగము, లై వెలయును గలము నందు ♦ నఖిలజనులకున్. 1138

క. అనవృతు నతఁడమ్మునిసుతుఁ, గనుఁగొని యిట్లనియెఁ గలియుగంబున ధర్మం
బానరఁగ నేకపాదమ్మున నడచుటఁ జేసి ధర్మములు లేకుండున్. 1139
ఆ. అవనియందు వైదికాచారములుఁ దపో, యజ్ఞములును దేవతార్చనాగ్ని 1140
హోత్రములు వివాహయోగ్య దాంపత్యక్రియలుఁ దొలఁగిపోవుఁ గలియుగమున.
సీ. కులహీనులకుఁ గన్యకల నిత్తు రధికులు, బలవంతుఁ డగువాఁడె ప్రభులకుఁ గర్త
ద్విజనామమాత్రులు దీక్షితు లగుదురు, మనుజు లేవేల్పునైనను భజింతు
రాపదించినదె ప్రాయశ్చిత్తముగఁ బల్క, నవి శాస్త్రములు చెప్పఁ బడియె నీతి
దానంబుఁ గావించి తపములు విడుతురు, ధర్మమేలాగువర్తనము లైన
గీ. ధనముఁగలవాఁడె రాజుమాహాత్మ్యమున నున్న, వాఁడె హీనుఁడు కల్లాడు వాఁడె పెద్ద
పాపవర్తనులగువారె భాగ్యవంతు, లెలమిగలవారె పూజ్యులు కలియుగమున.
క. కులసతుల విడిచి పురుషులు, కులహీనులయిండ్లఁ బోయి కూటికొఱకుఁ గ
న్నెలఁ బెండ్లియాడియుందురు, నిలువరుసలుఁ బౌరుషములు నెడలి మునీంద్రా.
ఆ. అర్థ మిచ్చెనేని యధమాధమునినైన, నాశ్రయింపఁ జూతుఁ రాజ్యపతులు
సూనృతంబుబలము శూరత్వమును లేదు, కల్లతనము గలుగు కలియుగమున. 1143
సీ. కామతత్పరవృత్తిఁ గాఁగాని పనిపూని, వర్తింతు రెప్పుడు వావిదప్పి
క్రోధించి సూక్ష్మాపరాధంబునకునైనఁ గావింతు రెప్పుడు జీవహింస
లోభులై బహువిత్తలాభంబు లాసించి, హరియింతు రెప్పుడు పరధనంబు
మోహపాశంబున ముడివడ్డకతమునఁ, జిక్కుదు రెప్పుడు దెలివిమాలి
గీ. మదముచే ధిక్కరింతురు మాన్యజనుల, మత్సరమె కాని తలఁపరు మంచితనము
దోసములకెల్లఁ దామె నివాస మగుచు, హెచ్చుదురు ధాత్రిఁ గలివేళ నెల్లజనులు.
క. ఆలము విప్రులు చేయఁగ, హాలికులై రాజు లడఁగ నంత్యజులు బహు
శాలాటం గద్దెపుఁగలి, కాలంబున వర్తనములు గత్తరిఁ గలయున్. 1145
ఉ. పంచమి సహస్ర [illegible] శాలువు నీలువస్త్ర దక్షిణ [illegible]
పడిచి నడింతు [illegible] ములు [illegible] వైశ్యజాతిచే
నుడిగముఁ గొందు [illegible] మున [illegible] శూద్రులు సత్యశౌచముల్
పాడఱఁడగుం గలిం జెరసి పోవు మహత్త్వము దేవకోటికిన్. 1146
వరాహపురాణము, నం. మ. ఆ ? ప 124, 126.
సీ. ఆమ్నాయపథవిహీనాచారములచేతఁ బ్రబలు నన్యోన్యవైరములచేత
నన్యాయవర్తను లైనరాజులచేత, సమకొన్నదుర్వ్యసనములచేత

ధర్మపత్నీనిరా♦దరకృత్యములచేతఁ, బ్రభవించువేశ్యాప్రి♦యతులచేతఁ
బరధనపరదార♦హరణలుబ్ధులచేత, సలమిసఘోరసమో♦హములచేత
గీ. జాలికాదులచేత దు♦ర్మతులచేతఁ, బ్రల్లదులచేత వంచనా♦పరులచేత
డాంబికులచేతఁ బచ్చిబూ♦తులచేతఁ, గల్లరులచేత దర్పించుఁ ♦ గలియుగంబు.

క. సారిది ననాచారంబుల, మునుపగుదుం బ్రభవపాద♦ముఁ గలిమహిమం
బెరుఁగును వర్ణుడు గలిపిన, కరుణన్ వర్ణాశ్రమములు ♦ కత్త్రిగలయున్. 1149

జైమినిభారతము, ఆ 8 పద్య 212, 213.

సీ. పతిభక్తియుడిగి సం♦తతమును దమయిచ్ఛ వచ్చినట్టెసువురు♦వ్యభిచరించి
పెనుపెద్దలఁగాంచి ♦ పేదజేకసుచేత, ముగలను జీవనో♦పాయములకు
వెరవేమియునులేక ♦ విచ్చలవిడ నీచ, కర్మంబులకుఁ జొచ్చి ♦ గాసిపడుచుఁ
దల్లిదండ్రుల నన్న♦దమ్ముల నత్తమామల బంధుజనులఁ బు♦త్త్రులను విడిచి
గీ. యుండుదురు రెండుచేతుల♦నొక్కపరియ, మస్తకము గోకికొందురు♦మగువలెల్లఁ
గల్లలాడుచుఁ బరుసవా♦క్యములతోడ, నలినయుదు భాగ్యహీనలై♦కలియుగమున.
సీ. తెలుచు వానలు లేవు ♦ ధరణిఁ బంటలు పండ, రాజు లన్యాయవ♦ర్తనము లుడుగ
రక్షిసురులు వేద♦మొల్లరు దుర్భిక్షములగు నెల్లకాలంబు ♦ తెగువువేల
వార్తావిహీనులై ♦ వైశ్యులు శూద్రులయట్లు వర్తింపురు♦ రథమజాతి
నాశ్రయింపురురు ధ♦నాఢ్యులై యధిపులు, కడు నీతి బాధయుఁ ♦ గలిగియుండు
గీ. విప్రవరులకు శూద్రులు ♦ వేదశాస్త్రధర్మములు చెప్పుదురు పల్లి♦మంత్రములందు
భక్తిచెడి యత్తవారల♦ప్రాపుఁ గోరి, మెలఁగుదురు సర్వజనములు♦కలియుగమున.
తే. కాంతకై దుసాహసములఁగలుగుసుతుఁడు, పదియుపండ్రెండుసేండ్లలోమునిగిమిజెందు
మనుజుఁ డిరువది యేండ్లలో♦మరణమొందుఁ, దాపసోత్తమ కలియుగాం♦తంబునందు.

విష్ణుపురాణము, ఆ 8 ప 296, 307.

కృతత్రేతాద్వాపరయుగములు

సీ. ఆకృతయుగమున ♦ నలరుఁ జతుష్పాద, నాయిరై ధర్మంబు ♦ జనవరేణ్య
త్రేత సత్యపదంబు♦తెగి పదత్రయగామి, యగు క్షత్రియులతపం♦బపుడు తలువ
తపతపోమహిమల ♦ ధరణీజనులఁ బ్రోచు, రాయురారోగ్యభా♦గ్యములు గలుగు
వస్తుతమలఁ బలు ♦ సస్యసంపన్నసనల్, బుధులుమాత్రినఁగాంచు♦ నారయఁగందు

గీ. ద్వాపరంబున సగపాలు ♦ ధర్మ మేఁగు, నందు ద్విజరాజశుశ్రూష♦లాచరించి
వైశ్యులు తపం బొనర్తు ర♦వార్యనిష్ఠ, నదివిపర్యాసమైతోఁచ♦దయ్యుగమున 1153
ఉత్తరరామాయణము, ఆ 7 పద్య 199,

త్రేతాయుగము

సీ. త్రేతాయుగంబున ♦ ఖ్యాతిగా ధర్మంబు, మూడుపాదంబుల♦మోసియుండు
రాజీవనేత్రుండు ♦ రక్తవర్ణాకృతి, వేడుకతోఁ బ్రోచు ♦ విశ్వ మెల్ల
జనులుతపోదాన♦సత్యము ల్వదలక, హరిభక్తితో నుందు ♦ రనుదినంబు
ధరాయణీశ్వర విను♦ధర్మంబు ద్వాపరయుగమందు యుగపాద♦మొప్పనుండు
గీ. మాధవుఁడు పీతవర్ణుఁడై ♦ మనుచునుండు, నవనిలోపల వర్ణాశ్రమంబు లెపుడు
చతురతను సేయుచుందురు ♦ రాజు లరయ, జారచోరత్వములు లేవు♦జనులయందు.
విశ్వగుణాదర్శము, తిన॥ బు॥

కృతయుగము

శా. ఆరామవ్రజచైత్యసద్మవనదే♦వాగారసౌఖ్యంబు లై
భూరిబ్రహ్మతపస్విసంకులము లై ♦ పుణ్యాధ్వరారంభసం
భారోదారము లై నితాంతఫలిత♦భ్రాజిష్ణుసస్యంబు లై
యారూఢస్థితి నెల్లదేశములు నొ♦ప్పారున్ బ్రకాశంబుగన్. 1155
క. సమయముతోడఁ గురియు వర్షములు గరము తేజ మెక్కి ♦ చరియించు నవ
క్రము లై గ్రహంబు లారోగ్యము సౌఖ్యము సమధికముగఁ ♦ గలుగు వసుధకున్.
భాగవతము, ఆర. ఆ 4 పద్య 313, 314.
తే. కుటిల మన్నియు సమ్ముదమ్మునఁ ♦ గూడి ప్రజలు, పెద్దనేయఁగ నొక రాచ♦పేరుఁ దాల్చి
బలియు రేలెడు దినములఁ బూ♦టలుగ గ్రమించి, ధరణిఁ దామయేలికలును♦దస్యులుగ.
సీ. తమలో నరాశబా♦సవులు మూటలుగొన్నఁ, గెలుము లెల్లనుబోయి ♦ నెలవువెడలి
బాంధవులును దాను♦బహుకుటుంబము ముద్దుసల్ల బాలురఁ నల♦చట్లు మోచి
[illegible] గానకానటంబున భీతులయి పారెదరు కళిం♦గాంగవంగ
[illegible]ముల ♦ [illegible] దేశములు, చలికొండయును దెలి♦యలఘుగరులు
గీ. [illegible] ♦ సంశ్రయింపఁగలరు జనులు పాడునుబాడు♦గాని [illegible]
[illegible] ♦ [illegible]గాని, వారిఁ గాకుండ [illegible] ♦ [illegible]

ఉ. నారలు పట్టి లాకులు జొన్నంబులు తాపసు లట్లు కట్టుచున్
చీరలు గాఁగఁ జల్లములు చిక్కనికొయ్యలఁ దెచ్చి పెత్తురున్
గోరినయాకటంబులుగఁ గొండలకాలువ లడ్డగట్టుచున్
నీరికిఁ గాఁగ దీయరతి నీచత నొంది మనుష్యు లెయ్యెడన్. 1159
చ. మలినములై శరీరములు మంగళితం గులగోత్రచిహ్నముల్
దొలఁగఁగ నల్పసంతతుల తోఁ బరమాయువు ముప్పదేఁడులౌ
కొలఁదికివచ్చి లావులును గ్రొవ్వులుఁ బోవఁగ నింద్రియార్థసం
కలనము గొంచెమై మఱియుఁ గల్గు ననేకరుజాపికారముల్.

హరివంశము, ఉత్తర ఆ 9.

తే. కలియుగము దీఱి కృతయుగ కాలమైన, ధర్మమార్గంబు నాల్గుపాదముల నడచు
ననిమిషులు భూమి కరుదెంచి మనుజకోటిఁ, గలిసి వర్తింతు రత్యంత గౌరవమున.
క. కలియుగదోషములతోఁ గడు, నలికి తపము లాచరించుచున్న నరేంద్రుల్
సలినాప్తసోమవంశజు, లెలమిన్ దొల్లింటియట్ల యేలుదు రవనిన్. 1162

విష్ణుపురాణము, ఆ 6 ప 405, 406.

సీ. కృతయుగంబున ధర్మ మతులితంబుగ నాల్గు, పాదంబులను గల్గు పాండుతనయ
హరి శుక్లవర్ణుఁడై కరుణతో జగములు, బ్రోచుచు నుండఁగా భూమిసురలు
వసుధాధినాథులు వైశ్యులు శూద్రులు, వర్ణాశ్రమంబులు వదల రెపుడు
మదమత్సరాదులు మాని వర్తింపుచు, పుణ్యులై యుందురీ భూమిజనులు
గీ. సుతులు లేకను చింతించు సతులు లేరు, పతుల నెడఁబాసి వర్తించు సతులు లేరు
మగువలను బాసి చరియించు మగలు లేరు, లేమిచేఁ గుందువారలు లేరు లేరు.

సౌగంధికప్రసూనసంగ్రహము, ఆ 2.

అనాగతమన్వంతరములు

సీ. యుగచతుష్టయము నొక్కటిగానై యేక, సప్తతివారముల్ సనియె నేని
మన్వంతరం బగు మన్వంతరంబున, సలిలప్లవం బగు సలిలసంప్ల
వావసానమున సృష్టి యుంచితచరితయౌ, సరణిని యుగసహస్రంబు దెగిన
పద్మాసనునకు దినాత్యయం బొందున, త్తఱి సర్వభూతబృందముల నొక్క
గీ. పెట్టియాదిత్యరశ్ములు పేర్చి పేర్చు, నట్టి పెడిదంబునకు నోర్వ కమరవరులు
మునులు నజుఁడు మున్నుగ మహామూర్తి విష్ణునుదరదేశంబు సొత్తురు బ్రదుకఁగోరి.

హరివంశము, ఆ 3.

సత్యము

చ. నుతజలపూరితంబు లగునూతులు నూఱిటికంటె సూనృత
వ్రత యొక బావి మేలు మఱి బావులునూఱిటికంటె నొక్క స
త్క్రతు వది మేలు తత్క్రతుశతంబునకంటె సుతుండు మేలు త
త్సుతశతకంబుకంటె నొక సూనృతవాక్యము మేలు సూడఁగన్.
కం. వెలయంగ నశ్వమేధం, బులు వేలును నొక్కసత్యమును నిరుగడలం
దుల నిడి తూఁపఁగ సత్యము, వలనన ములుసూపు గౌరవంబున పేర్మిన్. 1166
తే. సర్వతీర్థాభిగమనంబు సర్వవేద, సమధిగమము సత్యంబుతో సరియుఁ గావ
యొఱుఁగు మెల్లధర్మంబులకెందుఁ బెద్ద, యండ్రు సత్యంబు ధర్మజ్ఞులైనమునులు
భారతము, ఆది. ఆ 4 పద్య 93,95.
కం. సమతయు దమముఁ దితిక్షయు, నమత్సరము హ్రీయు ధృతియు ననసూయార్య
త్వములు నహింసాదాన, కమాత్యజనసూనృతములు సత్యముమూర్తుల్.
కం. సత్యాకృతు లగుగుణములు, నిత్యానుష్ఠితసమగ్రనిర్మలయోగ
స్థిత్యర్థ్యముఖునకు సులభము, లత్యంతసుఖప్రదంబులవికార్యంబుల్.
చ. కుదురు సమస్తధర్మములకున్ విను సత్యము యోగమోక్షస
త్పదములు సత్యకార్యములు పాప మసత్యముకంటె నొండు లే
దు దలఁప నశ్వమేధములు దొమ్మిదినూఱులు వెండి నూఱు నై
యొదవిన నీడు గావు భరతోత్తమ సత్యముతోడ నారయన్. 1170
కం. సత్యమ బ్రహ్మము దపమును, సత్యమ ప్రజలనుసృజించు సత్యము లోక
స్థిత్యాధానముఁ జేయును, సత్యం బనృతంబుచేత సంపిహిత మగున్.
కం. సత్యమ తపమును యజ్ఞము, సత్యమ వేదంబు దాంతిశాంతులు నగుటన్
సత్యము దొఱఁగుట నిర్మల, నిత్యానుష్ఠానములును నిష్ఫలము లగున్. 1172
భారతము, శాంతి. ఆ 3 ప 417-419 ఆ 4 ప 100, 151.
సీ. చిరభక్తిఁ దీర్థముల్ సేవించుపుణ్యంబు, సత్యవాక్యమునకు సవతు రాదు
ఘనతులాపురుషంబు గావించుపుణ్యంబు, సత్యవాక్యమునకు సవతు రాదు
కలకాలమును దపంబులు సేయుపుణ్యంబు, సత్యవాక్యమునకు సవతు రాదు
ధృతిచేత క్రతువు లర్థి నొనర్చు పుణ్యంబు, సత్యవాక్యమునకు సవతు రాదు
గీ. దేవతాపూజలను భూమిదేవపాద, పూజలను సేయు నతిశయపుణ్యఫలము
సత్యవాక్యమునకు నెన్న సవతు రాదు, మనుజుఁడనువాఁడు సత్యము మఱవరాదు.

ఉ. సత్యముఁబోలు ధర్మమును ◆ శాంతముఁబోలుఁ దపంబు సాహసా
సత్యముఁబోలు లాభము న◆సత్యముఁబోలు గుణంబు సన్నుతా
పత్యముఁబోలు మోదముఁ గృ◆పాగతిఁబోలఁగఁ దీర్థమున్ బుధ
స్తుత్యముఁబోలు భాగ్యము వ◆సుంధరఁ గల్గునె రాజశేఖరా. 1174

శా. శ్రీలన్ మించు సమస్తరాజ్యసుఖమున్ ◆ జిత్రంబుగా డించి యి
ల్లాలిన్ బిడ్డని నమ్మి మాలనికి బం◆టై మున్ హరిశ్చంద్రభూ
పాలగ్రామణి యెల్లలోకములకున్ ◆ బ్రఖ్యాతిగా సత్యమున్
బాలింపండె నిలింపవర్గము నుతిం◆పన్ రాజచూడామణీ. 1175

క. పాటవ సత్యము శ్రుతి నడి, కోటక సత్యంబు సమతఁ ◆ గొల్చెడి ధైర్యం
బాటక సత్యము తాళము, పాటవ సత్యంబు నిజము ◆ మనుజాధీశా.

ఆ. శివునకేని తపము ◆ సతికేని సౌఖ్యంబు; పతిహితంబులేని ◆ భటునిసేవ
పాత్రి మెఱుఁగనీని◆ పనికిన్నఁగాలేని, బలిమి నిజములేని◆ పలుకు లేల. 1177

క. కులసతికి వన్నె మానము, కలిమికి వితరణము వన్నె ◆ కవనంబునకున్
తలఁకమిదె వన్నె భటునకుఁ, బలుకునకు నిజంబువన్నె ◆ పార్థివముఖ్యా.

క. అకలంక "నాస్తి సత్యా, త్పరంపరం" బనుచు సూనృ◆తం జెప్పుదు ద
ప్పక నిర్వహించుఁగావునఁ, బ్రకటింపుము నీవు సత్య◆పణితి నరేంద్రా.

సత్యాంగదచరిత్రము, ఆ 5 ప 97, 103.

క. సత్యమున నున్నదీధర, సత్యమున వెలుంగుఁ దరణి ◆ సత్యమునను తా
నిత్యమయి స్వర్గ మమరును, సత్యము ధర్మములలోఁ బ్ర◆శస్తం బనఘా. 1180

గీ. వినుము తులనిడియెత్తుచో◆ వేయుఁదురగ, మేధములకంటె సత్యంబు◆ మిగులఁదూఁగెఁ
గాన సత్యయుక్తుండవు◆ గమ్ము సొమ్ము, దెమ్ము మమ్ము రమ్మనకు నీ◆ దెసకువింక.

మార్కండేయపురాణము, ఆ 1 ప 253, 254.

శా. కూపంబుల్ తగుతోఁటలుం జెఱువులుం ◆ గుళ్లున్ ధర న్నిల్పఁగా
నేపుణ్యం బొనఁగూడు యజ్ఞలకు ధా◆త్రీశాన్వయగ్రామణీ
యాపుణ్యంబు రయంబ ప్రాప్తమగు ని◆త్యవ్యాహృతిన్ సత్యభా
షాపారీణులకున్ వివేకము మదిన్ ◆ సంధిల్ల నూహించినన్. 1182

హరిశ్చంద్రోపాఖ్యానము, ఆ 4 ప 43.

సీ. బొంకెడుపురుషుని◆ బొందదనొల్లదు లక్ష్మి, తొల్లింటి సిరియును ◆ దొలఁగిపోవు
బ్రహ్మహత్యాదిపా◆పము లెన్నియైనను, నిల నసత్యంబుతో◆ నెత్తుగావు
మద్యపానము చేయు ◆ మరఁగి నాలేనికంటెఁ, గీడుసు ధర్మసృతంబు◆లాడువాఁడు

ఊర్ధ్వలోకముతోఁ బ్రి♦యుఁడించి యధమలోకప్రాప్తి గావించుఁ ♦ గల్లతనము
ఆ. కాన నింతనుండి ♦ మానవేశ్వర నీవు. నిత్యసత్యనిష్ఠ ♦ నెఱపు మయ్య
సత్యసంధుఁడై నిలుము ♦ సర్వలోకములు సత్యవ్రతంబుకంటెఁ ♦ దపము లేదు.
బసవరాజీయము, ఆ 2 ప 216.

సీ. కూపలంబులైదు సకూ♦పములు నూఁటికంటెఁ, బరికింప నొకనడ♦బావి మేలు
సావణిచే నడబావు♦లరయ నూఁటికంటె, గణుతింప నొక్క స♦త్క్రతువు మేలు
ఘనతమైన సట్ట్రియా♦గములు నూఁటికంటె, సుగుణాఢ్యుఁడగునొక్క♦సుతుఁడు మేలు
సుగుణాఢ్యులగునట్టి♦సుతులు నూర్వురకంటె, ననినొక్క సత్యభా♦షణము మేలు
గీ. "అనృతాత్పాతకంపర"♦మనుచు వినుచు, వేదవాదులవచనంబు ♦ వినవొ మున్ను
వినియు మఱచితివో కాక ♦ వేదజమున, నేఁచఁ దలఁచితివో ధార♦ణీశ నన్ను.
శకుంతలాపరిణయము, కృష్ణ ఆ 3 ప 137.

అ స త్య ము

క. ఏను మిచ్చెద నని యామియుఁ, గొనియెద నని పలికి పిదపఁ♦గొనకునికియు న
త్యనృతంబులు సత్యవ్రతమునకుం దొలఁగంగ మనకు ♦ భూవర తగునే.
భారతము, శాంతి. ఆ 4 పద్య 150.

సీ. పశువాంఛఁ బొంకినఁ ♦ బంచపశుఘ్నుఁడౌ, గోనృతాత్ముఁడు దశ♦గోప్రహర్త
యశ్వానృతుండు శ♦తాశ్వహింసకదోషి, పురుషానృతిసహస్ర♦పురుషహారుఁడు
వసుధకై బొంకిన♦వాఁడు సర్వధ్వంసి, కనకంబుకొఱకు బొం♦కినవఖిలుండు
సకలజాతాజాత♦జనులఁ ద్రుంచినవాఁడు, తనపలుకు మిథ్యచే♦సినయతండు
ఆ. దన్ను నాప్తజనులఁ♦దా వధించినపాపి, భువిఁ గృతఘ్నుఁ డఖిల♦భూతఘాతి
యని కృతఘ్నుఁ గూర్చి ♦ యఖిలలోకేశుండు, పరగఁ బల్కునట్టి ♦ పలుకు వినుము.
భాస్కరరామాయణము, కిష్కిం. పద్య 472.

ద్విపద. బొంకిన మొగసిరి ♦ వోలియు నాయువ్వు, మింకుఁ దేఁకువదప్పు♦నెడ తెగుఁ గీర్తి
నమ్మికమాలు మా♦నము మాలపోవు, నమ్మఁగుఁ బుణ్యంబు♦వచ్చు నాపదలు
ధర "ననృతాద్ధర్మచ్యు♦తం పర"మనుచు, నురవడి మ్రోయుచు♦నుండు వేదములు.
హరిశ్చంద్రోపాఖ్యానము, గౌరన. ఆ 2.

చ. బొంకినఁ బాతకం బొలయు ♦ బొంకిన నాశము నొందుఁ బుణ్యముల్
బొంకిన రోగముల్ వొడము ♦ బొంకిన నిర్మలకీర్తిహీనమౌ
బొంకిన లక్ష్మి వాసిచను ♦ బొంకిన నాయువు సణంగుఁ గావునన్
బొంకరు దుకే మహాత్ములు ప్ర♦భుత్వము దప్పి నరేంద్రశేఖరా. ... 1188

సీ. అంత్యజన్మునితోడ • ననృతంబు లాడినఁ, జరియించుఁ బదియేండ్లు • జమునివీట
శూద్రుతో మిథ్యలు • సోఁక నాడిన నల్వ, దేఁడులు నివసించు • నినజువీట
వైశ్యుతోడ ననృత • వాక్య మాడిన దంద, శపత్త్రోల నూఱేండ్లు • దాఁక నిలుచు
క్షత్రియాన్వయునితోఁ • గల్ల లాడిన దక్షి, ణేశులోకమున వే • యేఁడు లుండు
గీ. నవని నిర్జరుతో మృష • లాడెనేని, నరకముల నొందు లక్షజ • న్మముల నరుఁడు
పుణ్యసతితోడ బొంకులు • బొంకి యజ్ఞ, తాబ్దములు రౌరవంబుల • యందుఁ బడును

రుక్మాంగదచరిత్రము, ఆ 5 ప 95, 96.

చ. సిరులు దొలంగు శోభనము • నేరదు రాదు యశంబు గొఱవ
స్ఫురణ మడంగుఁ బుణ్య ముడి • వోవు విపద్దశ లొందుఁ బాపముల్
ధరణిధరంబులై పెరుఁగు • లాఘవ మబ్బు జనాపవాదముల్
బొరయు వజాధరం బొదవు • భూవర సత్యము లేని పట్టునన్. 1190

శకుంతలాపరిణయము, ఆ 3 ప 269.

క. భూవరవివరింపఁగ భ్రూ, ణాద్యాదిక్రియపాతకంబు • నైనను బాయం
గావచ్చుఁగాని మది మి, థ్యావాదోషంబుఁ బాయుఁ • దర మెవ్వరికిన్.
గీ. అనృతభాషణుకంటె దో • షాకరుండు, సత్యవాచానిరతునికంటె • నిత్యసుకృతి
వెతకి చూచినఁ బొడసూపఁ • క్షితి లేరె, పవనఘనరత్నాకర • భువనములను.

హరిశ్చంద్రోపాఖ్యానము, శంక. ఆ ప 52, 53.

సజ్జనపద్ధతి

సీ. చలిచీమ నేనియుఁ • జాఁగ ద్రొక్కఁగ శంకించుఁ, బలుకఁ డెన్నఁడు మృషా • భాషణములు
కలుషవర్తను లున్న • గాలియుఁ బొంతఁ జనండు, కలిమి కుబ్బఁడు లేమి • గలఁగఁ డాత్మఁ
దలయెత్తి చూడఁడు • దవ్వుల నొకస్త్రీల, ధైర్యంబు విడఁ డెట్టి • దద్దుటుల
పరులసంపదకునై • యుపతపింపఁడు లోనఁ, నిందింపఁ డెంతటి • నీచు నైన
గీ. మిన్నకయ చూడఁ డాకలి • కన్నకడుపు, సర్వభూతదయోదయో • త్సవ మెసర్చు
నిగమఘంటాపథైకాధ్వ • నీనబుద్ధి, బ్రహ్మవిద్యానవద్యుండు • బ్రాహ్మణుండు.

పాండురంగమాహాత్మ్యము, ఆ 2 పద్య 6.

మ. దమసంపత్తి మహేశభక్తి నిజకాం • తాసక్తి విద్యాసుర
క్తి మహత్సంగమవాంఛ దేశికవరాం • ఘ్రిప్రీతి దుస్సంగమో
క్షమనిందామయబుద్ధి యన్యగుణహ • ర్షం బేరియందుండు వా
రమరన్ భూమికలంకృతుల్ సుమతిమ • ల్లా నీతివాచస్పతీ. 1191

శా. సత్కీర్తిన్ స్ఫూర్తి సంపదన్ జేయు శ్రుతిన్ వ్యాప్యసక్తి సద్గోష్ఠి వా
చాపాటవశిక్షయు పోరవిక్రమము భాస్వత్కీర్తిపై వాంఛయున్
రూపింప స్వభావనీయులౌ జనులకెంతయున్ లక్షణంబుల్ సుధీ
యాప్రాప్తక్షతిభావనీ సుకవిప్రశ్లాఘితవాచస్పతీ.

భర్తృహరిసుభాషితము, ఎ. బా. ప 51, 52.

చ. దాక్షిణ్య స్వజనాళులందు నిజవర్గమునం దనుకంపాలక్ష్యత్వం కా
పురుషులయందు శౌర్యము సుబుద్ధులయం దనురక్తి ధార్మిక స
ద్గురువులయందు గౌరవము కోవిదులందు నయంబు రాజులన్
నరుసఁ గళాప్రవీణులగు వారలయందు వసించు లోకముల్. 1197

ఉ. ఆపదలందు ధైర్యగుణ మంచితసంపదలందుఁ దాల్మియున్
భూపసభాంతరాళమునఁ బుష్కలవాక్చతురత్వ మాజిబా
హాపటుశక్తియున్ యశమునం దనురక్తియు విద్యయందు వాం
ఛాపరివృద్ధియున్ బ్రకృతిసిద్ధగుణంబులు సజ్జనాళికిన్.

మ. పరహింసాపరకీయవిత్తహరణాభావంబు సత్యవ్రతా
దరముం దానపరత్వ మన్యవనితావార్తోక్తి మూకత్వముం
బరలిప్సాద్యుతరభంజనంబు గురుసుప్రణత్వంబునుం బ్రాణికృ
తిపరిత్రాణశాస్త్రసమత్వసద్విధులు భద్రప్రాప్తికిన్ మార్గముల్. 1199

భర్తృహరిసుభాషితము, ఏ. ల. నీతి పద్య 19, 53, 55.

ఉ. పరగుణకీర్తిఁ బ్రీతి గురుపట్ల వినీతి బుధాప్తి వాంఛయున్
దఱచుగ విద్య వాస్థయు స్వధర్మిణిపై రతి లోకనిందలన్
వెఱపు శివార్చ్యభక్తి మతినిగ్రహశక్తియు దుష్టసంగమం
దరతియుఁ గూర్చి యొప్పెడు మహాత్ములఁ గూర్చి నమస్కరించెదన్. 1200

భర్తృహరిసుభాషితము, పుష్పం. తి. ప 51.

క. దుర్జనసహవాసంబును, దుర్జనసంభాషణంబు దుర్జనతలఁపున్
వర్జింపవలయు నెప్పుడు, మాస్టికఫలములవి నెల్ల సత్పలనాయనా,

సీ. హరినెందు శ్రీమహాదేవుఁడు నవిభేద, భక్తియోగంబునఁ బరగువాఁడు
నిగమోదితంబైన నిత్యకర్మంబు విశ్వాసపూర్వకముగా జరుపువాఁడు
నార్యభూదేవతాచార్యమాతాపితృసేవ లశ్రాంతంబుఁ జేయువాఁడు
పరనిందభాషణమును నన్యదూషణమును, నెపుడు నాలుకనోఁక నీనివాఁడు

గీ. మాయయును నమాయ గర్వంబు మత్సరంబు, నన్యధనవంచనంబును నాదిగాఁగ

నవగుణము లాత్మఁ జొరనీని ♦ యతఁడె వాఁడు, సజ్జనుం డనంబరఁగు నీ♦జ్జగతి యందు.
గీ. పరుని యర్థంబు లోష్టంబు ♦ పగిదిగాఁగఁ, బరకళత్రంబు జనయిత్రి ♦ భాతిగాఁగఁ
బరునికల్యాణ మాత్మసౌ♦ఖ్యంబుగాఁగఁ, దలఁచువాఁడౌను సుజనుండు ♦ చంచలాక్షి.
ఉ. చిత్తము చాలనిర్మలము ♦ చేసినయట్టి ధర్మనివాసభాసనా
యత్తము లుత్తమంబు వినయంబు నయంబు జనప్రియంబు మూలపున్
విత్తము నిత్యము న్నిరస♦వి త్తము లెన్నఁగ నిష్టదేవతల్
మత్తగజేంద్రయాన వినుమా యివి సజ్జనుఁడైనవానికిన్. 1204
ఉ. ఉత్తముఁడైనవాఁడు విన♦వోపఁడు నిష్ఠుర మంత కంతె క
త్యుత్తమవృత్తిచే వెలయు♦ మంచివిచారము లాఖలోత్తము
ల్వృత్తికి వేల పల్కు రట♦నింపుగ నిష్ఠురముల్ వచింతు రో
శ్రోత్రసుకీర్తిచే నమృత♦మారక వేసవి కనె నల్గురే. 1205
సీ. కామంబు కామారి ♦ కామిన్యరూపమో, తారత్నలాభయ♦త్నంబు నొంద
క్రోధంబు బోధాత్మ♦క్రోధకగాత్మునం, దానస్థానము ♦ దక్షముము నంద
లోభంబు సురలోక ♦ వైభవప్రియకారి, ఘనవృత్తిచిత్తసం♦గ్రహము నంద
మోహంబు యోగినం♦దోహమోహాశక్తి, కాంతానితాంతసం♦గమము నంద
గీ. మదము చిదమేయమ్ము దయాస♦మ్మదము నంద, ప్రకటమాత్సర్యము గ్రహా♦వకము లంద
కాని వేఱొక్కచోటఁ జా♦లంగనీని, యతఁడు సజ్జనుఁ డొకఁడు ప♦ద్మాయతాక్షి.
సీమంతినీకళ్యాణము, ఆ 2.

దుర్జనపద్ధతి

మ. కరుణాలేశములేదకారణమె యు♦గ్రంబైనకోపం బిటుక్
బరనారీపరవిత్తవాంఛితము లా♦త్మన్ నిత్యముక్ జేయు వే
మఱు విద్వజ్జనబంధుబృందము నలం♦పన్ జూచు నిప్పాటఁ గ
ల్లరియౌవానిగుణంబగున్ సురభిమ♦ల్లా నీతివాచస్పతీ. 1207
మ. బహువిద్యావిదుఁడయ్యు దుష్టజనుఁ డె♦ప్పాటన్ విచర్చ్యుండుగా
ని హితుం జేసికొనంగ దగఁడు ఫణమా♦ణిక్యోజ్జ్వలంబయ్యు న
య్యహి సంత్యాజ్యమెకాని చేకొనఁగ న♦ర్హంబె విభాస్వద్దయా
ళహారీనిర్ఘరిణీశ్వరా సురభిమ♦ల్లా నీతివాచస్పతీ.
భర్తృహరిసుభాషితము, ఎ. బా. 41, 42.

తే. విద్యచేత భూషితుండయి ♦ వెలయుచున్నఁ, గోపరి వర్జింపఁదగుఁజుమీ ♦ దుర్జనుండు
చారుమాణిక్యభూషిత ♦ శస్తమస్తకంబుగల పన్నగము భయం♦కరముగాదె.

శా. హ్రీమంతుం జడుఁగాఁ గ సువ్రతుని మా♦యింగా శుచిం దంభిఁగా
శూరున్ నిర్దయుఁగా మునిన్ విమతిఁగా ♦ శ్రోత్రప్రియాలాపు ని
స్సారుంగా బలవంతు గర్వితునిగా ♦ సద్వక్త వాచాలుఁగాఁ
గ్రూరుండై చెప్పి సుకృతిగుణంబు దురితా♦రూఢంబుఁ జేయుం గదా. 1210

చ. దివసమలినాంగుఁడైన హిమ♦దీప్తియుఁ బ్రాయముదప్పు నాతియున్
వనరుహశూన్యమౌ కొలను♦ వర్ణితరూపు నిరక్షరాస్యమున్
ధనపరుఁడైనరాజు సత♦తంబును లేమిని గుందు సాధువున్
జనపతిచెంతదుర్జనుఁడు ♦ శల్యము లేడివి నామనంబునన్. 1211

భర్తృహరిసుభాషితము, ఏ. ల. నీతి. పద్య 43, 45.

ఉ. కారణ మింతలేకొకరి♦ గాంచినఁ గిన్క వహించు టాత్మని
ష్ఠాపుపకత్వ మొందు టొరు♦కాంతలఁ దలంచుట లన్యవిత్తముల్
గోరుట బంధులన్ సుజను♦లన్ గను మేలు సహింపకుండుటల్
గ్రూరవిచారులౌ ఖలుల♦కున్ మృషగాదు స్వభావసిద్ధముల్. 1212

చ. లలితకళావిలాససము♦లంకృతుఁడైనను దుర్జనుండు చెం
తల వసియింపఁగాఁ దగఁడ♦సజ్జ్ఞుఁడు వానిఁ ద్యజింపనే తగున్
గళిత నవారుణారుణ ఫ♦ణాగ్రగతోరుఫణామణిప్రభల్
గలవని చెంతనున్న భయ♦కంప మొనర్పదె సర్ప మేరికిన్. 1213

చ. పగలిటఁ గాంతిలేనిశశి♦ప్రాయము దీఱినభామ పద్మినిం
దగులమి రిత్తయౌ కొలన♦నక్షరరూపవిహాస్యమున్ ధనా
శగలప్రభుండు లేమి నని♦శంబుఁ గృశించు బుధుండు భర్తయో
లగమునయందు సూచకుఁ డి♦లన్ విడఁగూడని సప్తశల్యముల్. 1214

భర్తృహరిసుభాషితము, ప్రప్ప. తి. ప 41, 42, 45.

ఉ. కోపము వానిసొమ్ము ఘనుఁ♦గొంచెము సేయుట వానివిద్య చూ
పోపమి వానివృత్తి పర♦షోక్తి రతే వానిగుణంబు సాహసం
బాపము వానిసంతసము ♦ దంభము వానికి గన్నతల్లి యా
పాపపు దుర్జనుం దలఁచు ♦ పాపము వాయ నుపాయ మున్నదే. 1215

గీ. పరధనముకన్న రుచిరమైన ♦ భక్ష్య మేది, సూచకునికన్న ననువైన♦చుట్ట మేఁడి
సాధుజనవాక్కుకన్న స♦త్యమ్ము మేఁడి, దుష్టజనులను జెప్పంగ ♦ దోసమాకి.

ఆ. వె. పనరి సద్గుణంబుఁ•బరమాణువుగఁ జూచు, కొండ్ల గొంచె నేయు•మద్గుణంబు
నాత్మవినుతియందు•నత్యంతరసికుండు, దుర్జనుండు వికచ•తోయజాక్షి. 1216

సీమంతినీకళ్యాణము, ఆ 2.

మూర్ఖపద్ధతి

క. తెలియనినరుఁ దెలుపఁగఁ జను, దెలిసినమానవుని వలదు•తెలుపఁగ మదిలోఁ
దెలిసియుఁ దెలియనికజటికిఁ, గలితన మెఱఁగింపఁ గమల•గర్భునివశమే. 1217

పంచతంత్రము, వేంక. ఆ 1.

శా. కాలాహిం దలఁదాల్పవచ్చు శిరిషాం•కానందరంగత్ప్రజో
త్తాలంబైనపయోధిఁ జేతులనెయీఁ•దన్ వచ్చు నక్రోగ్రదం
ష్ట్రాగ్రస్థంబగుమానికంబు హరియిం•పన్ వచ్చు నెట్లైని మూ
ర్ఖాళిం దెల్పఁగరాదు శ్రీసురభిమ•ల్లా నీతివాచస్పతీ. 1218

మ. వసుధం గుందెటికొమ్ము తెచ్చుకొనఁగా•వచ్చుం బ్రియత్నంబునన్
వెసఁ ద్రావన్ జల మెండమావులనియే•నిం గాంచవచ్చున్ నిజం
బిసుక న్నూనియఁ బిండవచ్చుఁ బ్రతిభా•హీనాత్ముఁడౌ మూర్ఖుఁ దె
ల్ప సచుర్థత్వము లేదిలన్ సురభిమ•ల్లా నీతివాచస్పతీ. 1219

మ. దిరిసెంపున్ విరిచేత వజ్రమణిఛే•దింపం దలంచున్ మద
ద్విరదేంద్రంబు మృణాళతంతువున బం•ధింపంగ నూహించు మా
ధురి నింపంజనుఁ దేనెచే లవణపాథో•రాశికిన్ మూర్ఖుఁ దె
ల్ప బుజూక్తిం బిడువాఁడు శ్రీసురభిమ•ల్లా నీతివాచస్పతీ.

భర్తృహరిసుభాషితము, ఎ. బా. ప 4-6.

ఉ. అజ్ఞుఁడు సజ్జనోక్తు లెటు•లైన వినున్ సులభంబుగా విశే
షజ్ఞుఁడు దెల్పినంత పర•సస్థితి నూఁకొను జ్ఞానలేశదు
ష్ప్రజ్ఞల దుర్విదగ్ధుఁడగు•పామరుఁ డేగతిఁ దెల్పఁబోయినన్
బ్రాజ్ఞతఁ జెందఁ డజ్ఞుఁడని•బ్రహ్మయు రంజిలఁజేయ నోపునే. 1221

చ. మకరముకోఱనున్న పెను•మానికమైన హరింపవచ్చు దు
శ్శకచలమూర్మిఘోషమగు•సాగరమైనఁ దరింపవచ్చుఁ దు
ష్ప్రకుపితభోగినైనఁ బువు•దండవలెన్ దలఁ దాల్పవచ్చుఁ బా
యక ప్రతికూలమూర్ఖహృద•యంబది త్రిప్పఁగరాదొకప్పుడున్. 1222

చ. ఇసుకఁ బ్రయత్నశక్తిఁ బిడిచి ◆ హెచ్చుగఁ దైలముఁ గాఁచవచ్చుఁ దె
ప్పెసఁగఁగను దప్పి గ్రుక్కి మృగ◆తృష్ణజలంబులు గ్రోలవచ్చు నల్
దెసలఁ జరించి యెక్కడను ◆ దేవొరకున్ శశపున్ విషాణమున్
బొసఁగఁగను దుర్వివేకియగు◆మూర్ఖునిచిత్తము ద్రిప్ప నేరికిన్.

క. తెలియనిమనుజుని సుఖముగఁ, దెలుపందగు సుఖతరముగఁ ◆ దెలుపఁగవచ్చున్
దెలిసినవానిం దెలిసియుఁ, దెలియనినరుఁ దెల్ప బ్రహ్మ◆దేవునివశమే.

చ. మకరముఖాంతరస్థమగు ◆ మానికముం బెకలింపవచ్చుఁ బ్రా
యుకచలదూర్మికానికర◆మైన మహోదధి దాఁటవచ్చు మ
స్తకమునఁ బూలదండవలె ◆ సర్పము నైన ధరింపవచ్చు మ
చ్చిక ఘటియించి మూర్ఖజన◆చిత్తముఁ దెల్ప నసాధ్య మేరికిన్. 1225

గీ. తివిరి యిసుమునఁ దైలంబుఁ◆దీయవచ్చుఁ, దవిలి మృగతృష్ణలో నీరు◆ద్రావవచ్చుఁ
దిరిగి కుందేటికొమ్ము సా◆ధింపవచ్చుఁ, జేరి మూర్ఖులమనసు రం◆జింపరాదు.

మ. కరిరాజున్ బిసతంతుసంతతులచేఁ ◆ గట్టన్ విజృంభించువాఁ
డురువజ్రంబు శిరీషపుష్పములచే ◆ నూహించు భేదింపఁ దీ
పు రచింపన్ లవణాబ్ధికిన్ మధుకణ◆ప్రాప్తిం బ్రవర్తించు ని
ద్ధరణిన్ మూర్ఖులఁ దెల్పునెవ్వఁడు సుధా◆ధారానుకారోక్తులన్. 1227

గీ. స్వవశము హితంబు మూఢతా◆చ్ఛాదనంబు, గాఁగ నీగతి నిర్మించెఁ◆గమలభవుఁడు
సర్వవిదులగు సుజనుల◆సభలలోన, మౌనమె విభూషణము మూఢ◆మానవులకు.

చ. జలమున నగ్ని ఛత్త్రమునఁ ◆ జండమయూఖుని దండతాడనం
బుల వృషగార్దభంబులను ◆ బొల్పగుమత్తకరీంద్రమున్ సృణిన్
దెలఁగొను రోగమౌషధము◆చే విషముం దగుమంత్రయుక్తి ని
మ్ములఁ దగఁ జక్కఁజేయనగు ◆ మూర్ఖునిమూర్ఖత మాన్పవచ్చునే. భర్తృ. ఏ. ల. 8-11.

—◆ దుర్జనసజ్జనమైత్రి ◆—

ఆ. మంటికడవఁబోలె ◆ మఱిదుర్జనస్నేహ, మధికశీఘ్రమునను◆హత్తు విరియుఁ
గనకకలశభాతిఁ◆గల సజ్జనస్నేహ, మొదవుఁ బగులఁబడక◆పదిలమగును. 1230

పంచతంత్రము, నారా. సుహృ. ప 57.

గీ. మొదలఁ జూచినఁ గడుఁగొప్ప◆పిదపఁ గుఱుచ, యుచ్చయాదిఁ గొంచెము తర్వాత◆నధికమగుచుఁ
దనరు దినపూర్వపరభాగ◆జనితమైన, ఛాయపోలికఁ గుజనస◆జ్జనులమైత్రి. 1231

భర్తృహరిసుభాషితము, ఏ. ల. ప 50.

—♦ మూర్ఖ సహవాసము ♦—

గీ. ఎలుక గలవాని పొందైన♦నెందు నమ్మఁ దగదు కపటాత్ము డయ్యెనే♦నదియుఁ గాదు
గీ. ఆవుదానంబుకన్న లే ♦ దధిక మొకటి, యదని న్యాయార్జితంబది ♦ యయ్యెనేని
యుభయకులసంభవుల నెల్ల ♦ నుద్ధరించు, నమృతమరయంగ గోక్షీర♦మనియెఁ బ్రహ్మ.
శైవధర్మము, ఆ 1.

గీ. పాడి మొదవులున్న నొక్కటీ♦ యఁదగు శతము, గలుగఁబడియయ్యె దగు వేయి♦ గల్గినాతఁ
డొకఁ దగునిట్లు గావించు ♦ జనుల కెల్ల, సమఫలము కలుగుచుండును ♦ జన్నసేయ.
క. గోదానముకన్నను మఱి, లేదధికఫలప్రదంబు ♦ లెక్కింపంగ న్నా
గోదానంబిత మైనను స్వర్గాదిసుఖములిచ్చు నన్య♦యాద్వయమునకున్. 2000
సీ. ధేనుముగ్ధము తత్పరి♦తి గ్రహీత్రుద్విజా, డెంతఁ గోరిలు నప్పుత ♦ మంతయును గు
ననిపలె ♦ బ్రహ్మగా♦ వున బ్రహ్మచారి వృద్ధ యతులకిడక శా♦స్త్రజ్ఞులకుఁ గు
టుంబులకును బురా♦ణంబుఁ దెల్పెడివారి, కాహితాగ్నులకు నీ♦యఁదగుఁ బుణ్య
కాలపిత్రుక్రియా♦గ్రహణాయనవ్యతీ,పాత సంక్రమణాది ♦ పర్వజన్మ
గీ. దినముల వరధేనువులఁ దద♦భావమైన, నను దలఁచి నిష్కమాత్రకాం♦చనమొసంగు
నరులు వితతాయురైశ్వర్య♦ ధనులునగుచుఁ, దుదినిమద్భవనంబు గాంత్రు తుహినశైలేంద్ర.
శివధర్మము, అ. సు. ఆ 1 పే 19.

—♦ భూదానము ♦—

క. దానము లన్నిటికిని భూ,దానం బెక్కుడు సమస్త♦ధాన్యములఁ బ్రభూ
తానేకవస్త్రధనరత్నా నూనత్వమును భూమి ♦ నవుట కతమునన్.
ఆ. భూస్వకర్త్రయైన♦ భూమి నెవ్వఁడు పుచ్చుకొనియె నతఁడు దనదు♦కులమువారి
నిరువదొక్కతరము ♦ నరకవాసులఁ జేయుఁ దాను నడుము గాఁగ♦ ధర్మనిరత.
క. మునుఁ దా విప్రున కిచ్చెద, నని భువి యీ కుండు కంటె ♦ నధికపుఁ బాపం
బును నడుగ కిచ్చుటకు మిగిలిన పుణ్యము నెందు నరయ♦లే దండ్రు బుధుల్.
భారతము, అను. ఆ 2 పద్య 350, 365, 366.
తే. వినుమ కించనుఁడై యున్న ♦ విప్రునకును, ధరణి యంగుష్ఠమాత్రము ♦ దానమిచ్చు
నట్టి పుణ్యుండు భూపాలుఁ♦డై జనించు, నఖిలదేవతలును దృప్తు♦లగుదు రందు.
క. ఓలి దాన మిచ్చునతఁడును, నలి వేడ్కఁ బరిగ్రహించు ♦ నతఁడును సుకృత
చ్యుతులై శతవత్సరములు, శతమఖులోకమునఁ గ్రీడ ♦ సలుపుదు రెలమిన్.
పద్మపురాణము, ఆ 7 ప 174, 175.

గీ. అయిదు తరముల పూర్వుల ♦నవులమీఁద, నందఱను గాచు నూర్ధ్వలో♦కాలయములఁ
గవియఁ బండిన వివిధస♦స్యములతోడి, యవని దానంబు చేయు పు♦ణ్యాత్మకుండు.
క. అనుములు గోధూమంబులు, మినుములు పెనగలును బండు♦ మేదిని భూదే
వున కిచ్చు నెవ్వఁ డతనికి, ననపాయస్వర్గసౌఖ్య♦ మబ్బు మహేంద్రా.
భీమేశ్వరపురాణము, ఆ 5 ప 66.

—♦ సువర్ణదానము ♦—

క. అలఘుతర సకలదానం, బుల నిచ్చినయట్టి సకలఫలము◆ఘనతం బై పా
వెలుఁగుఁ గనక మిచ్చుట యని, పలికెం బర్జన్యుఁ డత్రి◆ పరహితచరితా.

గీ. కనక మాయుఃప్రదంబు పావనము భావ, శుద్ధి సేయుటకును జాతకసుబ్రతమున
వేద్యతతో దాని నిచ్చుట◆ వేఱ భావ, మెల యనియె హరిశ్చంద్రుఁ◆ డిద్ధతేజ.

భారతము, అను ఆ 2 పద్య ౨౮౧, ౨౮౨.

క. భూమికి గోవులకును నై, హికము మిక్కుట యన్నిటియం◆హితమును దేవ
స్తోమప్రియమును బావన, తామహనీయంబుఁ జూమ్ము ◆ ధర్మవిధిజ్ఞా.

క. పావనము సువర్ణము వం, శావళికిం దనకు నిర్మ◆లాత్మత నిచ్చున్
నీ వది యెఱిఁగి సకలదా, నావసరములను సువర్ణ◆ము నోజివ యగునిది.

భారతము, అను. ఆ ౪ ప 134, 135.

—♦ కన్యాదానము ♦—

క. అతివా కన్నియ నిచ్చినఁ, బత్నీపతి ముద మందు సుతులుఁ◆ గ్రీతు లగుదు రం
చితగతి గర్తకు దొరకొను, నతితేజశ్శ్రీయశస్సు◆ నగు సబ్బవమున్.

భారతము, అను. ఆ 5 ప 194.

గీ. భూమిధర రాజు సంపూర్ణ◆కాముఁ డయ్యె, ముదముతో మేనకాదేవి◆ మొగము చూచి
కన్యకాదానవేళలఁ◆ గలదు చనవు, క్షితిగృహస్థులకంటె సం◆గ్రహహితులకు.

హరవిలాసము, ఆ 4 ప 67.

గీ. కులము గలిగి ధర్మ◆గుణములఁ జూపట్టి, రోగి గాక మంచి◆రూపు దనర
వేదవేదియైన◆ వేదకుఁ గన్యక, నొసఁగునతఁడు బ్రహ్మ◆వసతిఁ గాంచు.

క. ధన మిచ్చి పెండ్లిచేసిన, ఘనునకు నేలోకమయినఁ ◆ గలుగున్ విషువా
యనసంక్రాంతులు గ్రహణం, బును దీర్థక్షేత్రములును ◆ ముఖ్యము లాసఁగన్.

క. కన్యాదానము చేసిన, ధన్యుఁడు గంధర్వదేవ◆తాతతి పొగడన్
మాన్యక్రియఁ బితరులతో, దైన్యము లేకుండు నెపుడుఁ◆ దా నా యొద్దన్.

సీ. పెక్కులు గల వన్నె ◆ పితృమోక్షదములైన, దానంబు లందును◆త్తమము దెలియ
విను మెఱిఁగించెదఁ ◆ దనకన్యకను బిల్చి, తగినట్టి వరునకు ◆ ధారబోతు
రట్లుగాఁ డని వాటి ◆ కాత్మధనం బిచ్చి, చేయింతు రది యును ◆ జెల్లకున్న
దొరకినమాత్రంబు ◆ తోడైనఁ బెండ్లికి, ఘనమైన బ్రహ్మలో◆కంబు గల్గుఁ

గీ. గన్యకాదాన మిది మున్ను ◆ కమలభవుఁడు, చేసె నాఁడాదిగా నెల్ల◆శిష్టజనులు

జేతు సొనరించు నీకును ♦ చేయవేని, తమకుఁ గూపంబునను యమున్ని ♦ తక్షీర్షపరయ.

శేషధర్మము, ఆ 1.

క. సిరిగలవారికి చేడెల, నరయుచు నెనరైన నిత్య♦నది ఘనమగునే
నిరుపేదకిచ్చినేనిని, నరసాగ్రిక్షి కిహము పరము ♦ సౌఖ్యము లబ్బున్.

శశిరేఖాపరిణయము, ఆ 2.

—♦ తిలదానము ♦—

క. తిలలు పితృభోగ్యములుగా, జలజభవుఁడు సేసెఁ దత్పని♦చయ మలరఁ గడుం
దిల లిచ్చిన శుచు లగుదురు, తొలఁగుం బర్వసుకృతాది♦దోషము లెల్లన్.

గీ. దివ్యముని యగు కాశ్యపు♦దక్ష్యగాత్రములఁ జనించి భక్ష్యంబులై ♦ తిలలు వెలయు
నట్లు గావునఁ దత్పాత్ర♦సుజన మఖిల, వస్తుయజనంబుతో సరి♦వచ్చు నంద్రు.

క. తిలదాన మఖిలదానం,బులకంటె విశిష్ట మెల్ల♦మునులును నియతిం
దిల లర్థము లగుపాత్రం,బుల కిచ్చియ కాదె పెంపు♦నొందిరి వత్సా.

భారతము, అను. ఆ 2, ప 390, 392.

—♦ ఘృతదానము ♦—

క. యాగాదికర్మముల కుపయోగింపంబడుటఁ జేసి♦యుత్తమము ఘృతం
బాగురువస్తువు నిచ్చుట, యాగములకు నగ్నికిం బ్రియ♦యం బై యుండున్.

—♦ విద్యాదానము ♦—

ఆ. రాజముఖ్య తగుసరస్వతి శిష్యున,కొసఁగ భూమిదాన♦మూర్జితముగఁ
జేసినట్టిఫలము ♦ సిద్ధించు ధేనువు, నిచ్చుటయును భూమి ♦ నిచ్చినట్లు.

గీ. విద్యయిచ్చుట సత్పాత్ర♦విషయ మైన, నవ్యయానందపదముఁ జే♦యంగఁజాలుఁ
దగఁగ దక్షిణ యిచ్చి పే♦దలకువిద్య,యీనియోగింపుటయుఁ దత్స♦మానకృతియ.

—♦ గరగదానము ♦—

గీ. గరగ లొసఁగినవాఁడు భూ♦సురు లొనర్చు, యాచనసమముఖకర్మంబు♦లందు వస్త
భాగఫల మొందు నెగడికిఁ ♦ యాచనమున, కింధనములిచ్చిధనముల♦నొసగ మొసఁగు.

—♦ వివిధదానములు ♦—

ఆ. ఛత్రి మిచ్చి కాంచుఁ ♦ బుత్త్రిలఁ బురుషుండు, సకలకామ్యదాన ♦ సమముశకట
మిచ్చు టనఘ చెప్పు ♦ లిచ్చినఁ గంటకు,లైనరిపులఁ ద్రొక్కి ♦ యతఁడుఁదిరుగు.

చ. తెప్పఱులు గొన్నవారి కవి♦తీరుట కొమరర మీగి దుర్గతుల్
డిపులుజనాలిఁ ద్రోపు సుప♦థంబుగ పైర్థికోటి నన్న బెం

భవదీపార్తిత్వదీపకళాదానము దుఃఖితులైనవారికిఁ దే
ర్ప వెరవు నొప్పఁ గల్మియును ప్రస్తుతి కెక్కినమేటిధర్మముల్.

భారతము, అను. ఆ 2, ప. 387, 389, 412 ఆ. 5 ప. 195, 214.

ఉ. చేలములున్ సుగంధములు జెంబులు బెల్లము దేనె కూర తాం
బూలము దాళవృంతము లపూపములున్ గొడుగుల్ ఫలంబులున్
పాలును బియ్యముల్ జెఱకుపాలును జెప్పులు గల్మికొద్ది నే
వేళల దాన మిచ్చుట భువిం గడు ధర్మము మర్త్యకోటికిన్. 2029

జాహ్నవీమాహాత్మ్యము, ఆ 2 ప 96.

సీ. వస్త్రదానముచేయువారలు శతవంశ, కలితులై శంభులోకంబునందు
కౌశేయకంబళకంచుకాదు లొసంగు, ఘనులెల్ల సర్వలోకంబునందు
వజ్రగోమేధికవైదూర్యపుష్యరాగములు విష్ణులోకంబునందు
నెద్దు నిచ్చినధన్యుఁడిందాఱిదు లభినుతుల్, గావింప సత్యలోకంబునందు
గీ. విమలగంధాంబుపూర్ణమౌ వెండిముంత, తామ్రపాత్రసమర్పించు ధర్మజనస్థ
లందముగ సూర్యలోకంబునందునెపుడు, నతులమహిమల విహరింతు రవనినాథ.

శివధర్మము, ఆ 2.

సీ. తాంబూలముల నిరంతరము నిచ్చినవారు, లక్ష్మీకటాక్షసంలబ్ధవిభవు
లగుదురు శాలామయాన్వితులకుఁ జన్ను, గుడుచు కట్టెలకుఁ బాలిడినవారు
పాలమున్నీటిలో నోలలాడుచుఁ గల్పతరుఫలాసవములఁ దాపుచుంద్రు
దధిమధుతక్రాది దాతలు వృత్రారియంబు నొందరు గ్రీష్మమందు బతుకు
గీ. లకు నెఱుకసాలు నారికేళఫలజలము, లొసఁగువారలు ముప్పదియుగములుధన
పతి భువనమునందుండి యబ్జభవలోకమందు మెలఁగుదురైదు మహాయుగములు.

శివధర్మము, అ. సు. ఆ 2 పే 43.

నక్షత్రదానమహిమాతిశయము

సీ. కార్తెఁ బాయసము చజ్జగర్భనితానమాంసములు మాంసమ్ము దఱచంగఁ గలుగు
నన్నంబు శశితారయందు గోవార్ద్రిని, దితితారఁ బులగంబు దీర్ఘగలయ
నట్టులు గురుతార నధిపసువర్ణ మాశ్లేషరూప్యము మఘఁ జెల్లు నప్పు
తిలలు భగుం డధిదేవతయగు తారఁ, జెఱకుఁదేనియ మహాసిక్తమైన
గీ. భక్ష్య ముత్తర ఫల్గునిఁ బాలతోడ, హస్తి కాన్నంబు రవితారసకరిరథము
చిత్త నిమ్ము శ్రీగంధపుఁ జెక్క స్వాతిఁ, వనరుహబిసముమైత్ర నిచ్చుఁ దానమునకు

సీ. అరఘు విశాఖ నిర్ధనురాధఁ బైచీర, వినుజ్యేష్ఠఁ దగ గటి♦వేమ గూర్చి
మల్లంగి మూల సం♦స్యాలభంబుఁ బూర్వాషాఢఁ బెదవృత్తి♦రాఖ్య రైన
యాషాఢమాక్షికా♦ర్ద్రాన్నంబు పాదివసు, జలతారక♦కములఁ గం♦బళము గుజ్జు
లమరినబండియు ♦ యవలఁ బూర్వోత్తరా,భాద్ర పౌష్ఠాశ్వినీ♦భరణులంతుఁ
గీ. గ్రొవ్వు గలమేఁకనంజూడు నొతియరొుఱచి, గంచుకుండతో మొదవశ్వ♦కలితశకట
మతులతిలధేను లిఁ బాడి♦యఖిలతారక,కముల నీగులు నూర్ధ్వలో♦కములఁ జేయు.
భారతము, అను. ఆ 2 ప 378, 379.

—♦ అభయదానమహిమ ♦—

చ. వెఱచినవాని లోభయము ♦ విప్పినపుణ్యఫలంబు సెన్నఁగాఁ
దరమె విధాతకైన ఘన♦దక్షిణ లిచ్చి సమస్తయాగముల్
సెఱపినవారు గంగకడ ♦ నిచ్చలు మండిశవారు నీడుగా
రెలుఁగు మెుకింతయే నభయ♦మిచ్చినవారలతో నరేశ్వరా.
క. విను మున్న శిబి కపోతం, బనుపులఁ గున కభయమిచ్చి ♦ యఖిలోన్నతమై
తనరెడు వైష్ణవలోకం,బున కరిగెన్ సురలుపొగడ ♦ భూపవరేణ్యా.
శివధర్మము, ఆ 2.

—♦ శరణాగతరక్షణము ♦—

క. శరణాగతరక్షణమునఁ, దురగక్రతుఫలము దొరకు ♦ దొరకు యశోలం
కరణముభృతి గల్గు వోలఁగు, దురితంబులు చేర వొందు ♦ దుఃఖౌఘంబుల్.
క. శరణాగతు రక్షించిన, పరహితచరితున కిహంబుఁ ♦ బరముం దురగా
ధ్వరఫలముం గలదనిరో,యురిమర్దన కావు మిమ్మ♦హోచిరజీవిన్.
సీ. తనమేనికండలు ♦ దఱిగి డేఁగకు మేఁపి, ఖగముఁ గావఁడె శిబి♦క్ష్మాత్రనగ-స్థు
గరుడుని కాహార♦ కబళమై నాగేంద్ర,వరుఁ బ్రోవఁడే మేఘ♦వాహనుఁడు
నిజకళత్రద్రోహి ♦ నిర్దయాత్ముఁ గిరాతు, మనుపఁడే నిర్నిద్ర ♦ మైత్రి పత్రి
శత్రుసోదరు విభీ♦షణు సమిద్ధ్భవణు, రక్షింపఁడే తొల్లి ♦ రాఘవుండు
గీ. సకలదిగ్భామినీకుచ♦స్తబకములకుఁ, దారహారకలాపమై ♦ తద్యశంబు
నేఁడు నాఁడును మన్నది ♦ నిత్యమగుచు నుర్వి శాశ్వతమగుచుఁ గం డెఱుగవము.
పంచతంత్రము, వేంక. ఆ 3.
క. శరణాగతరక్షణమే, పరికింపఁగ ధర్మ మెందుఁ ♦ బరమాణువుతో
పరిగావు దాన యోగ,స్ఫురణంబులు కోటమైన ♦ బుద్ధిన్ దెలియన్. శివధర్మము, ఆ 2.

—♦ పాత్రాపాత్రనిర్ణయము ♦—

సీ. పాడియు నాడియుఁ ♦ బ్రదుకువారలఁ బరిహాసకు దుర్జను♦సంగహీను
మత్తుని మ్రుచ్చు న♦స్మార్తు నపుంసకుఁ, జెనఁటి మాటలఁ దేల్చు♦మనుజుఁ గులము
చాలని వేసంబు ♦ సాముపమి నిజవృత్తిహాని దుర్వృత్తి గ♦లట్టివాని
దానపాత్రంబులు♦గా నిర్వ్యక్రోసు పెద్దలు దీనుఁడును విప♦ద్వ్యాధితుండు

గీ. నిర్విషక్లిష్టులు ఘయపేర్మి ♦ నిచ్చుచోఁ బ్రైన నవగుణ మెక్కుడై ♦ కానఁబడిన
నిందితాత్ముల కిచ్చుట ♦ నిష్ఫలంబు, పాత్రనిశ్చయ మిట్టిది ♦ పౌరవేంద్ర.

క. శిల చేపగ్రామను దెప్పగ, జలనిధిఁ గడవ గోరఁగొనిన ♦ చాడ్పగుఁ బాత్రం
బులు గాని యొపల దానంబులఁ బాపము నిస్తరింప ♦ బుద్ధిఁ దలఁచినన్.

ఆ. పునుకఁ గుక్కతిత్తిఁ ♦ బోసినపాలు నిష్ఫలకనించఁ బోరయు♦నట్లు దుష్టు
మై యపాత్రవిషయ♦మగు నీగివృథవోవు, నిచ్చుచోటఁ బాత్ర♦మెఱుఁగవలయు.

గీ. పండుకకు బిడ్డ నిచ్చిన♦చంద మొందు, బూడిలో నేయి వేల్చుట♦బోలు నోటి
కడవ నీళ్లులు వెట్టిన ♦ కరణి యగు నపాత్రజనులకుఁ బెట్టుట ♦ పౌరవేంద్ర.

క. దానవిధి యరయ ససమీచీనం బగు నేనిఁ గీడు♦సేయుం గుమధా
త్రీనాథ మతియుఁ బాత్రంబైనను గొన్నతని కిచ్చు ♦ నతనికి నెట్లున్.

క. కావున వినుపాత్రము మేలై విహితాచరణసౌమ్య♦మగుదానము ధా
త్రీవర దాత్రాదాతలఁ, దా వెలయించు భువనద్వి♦తయరంజకతన్.

భారతము, శాంతి. ఆ 1 ప 329_334.

క. ఘణభూసురకులమునఁ ♦ బుట్టైనేమి, సకలవిద్యలుఁ దుదిముట్టఁ♦జదివెనేమి
[illegible] ♦ నేర్చెనేమి, దంభయుక్తుఁ డనర్హుండు ♦ దానమునకు.

సీమంతినీకళ్యాణము, ఆ 5.

—♦ దేవాలయప్రతిష్ఠ ♦—

గీ. [illegible] ♦ [illegible] భక్తి, గడఁక దేవాలయంబులు ♦ గట్టునతఁడు
తవిరి పితరులతోఁగూడ ♦ దివ్యయుగము, లమరపదమున సౌఖ్యంబు ♦ లనుభవించు.

పద్మపురాణము, ఉత్తర. ఆ 2 ప 83.

క. దారుశిలాదుల దేవాగారంబులు కరము భక్తిఁ ♦ గట్టినపుణ్యా
చారుఁడు బహుయుగములు బ్రహ్మలోకమున నుండుఁ ♦ దనపితరులతోన్.

జాహ్నవీమాహాత్మ్యము, ఆ 3 ప 45.

క. [illegible] దేవాలయము, [illegible] ♦ కట్టినవాఁడు

స్నట్టుకొని ఘనవిమానము, నెట్టుచు నాలోకమునను ♦ నెలుగుచునుండున్.

క. కట్టిన రాలను మంటను, గట్టిన దేవాలయమును ♦ గట్టినవానిన్
నెట్టించి రాలచేతను, గట్టించినయిల్లు నొక్కి ♦ తిఁ బొగడ నగున్.

శివధర్మము, ఆ 2.

♦ బ్రహ్మప్రతిష్ఠ ♦

గీ. వేడ్కఁ బ్రహ్మప్రతిష్ఠఁ గా ♦ వించునరుఁడు, వైభవంబున దేవతా ♦ వర్గ్యుఁ డగుచు
భూతలంబున ధనధాన్య ♦ పూర్తిఁ బొంది, యంతమందునఁ గుశలించు ♦ నమరపురిని

మత్స్యపురాణము. ఆ 5 ప 149.

♦ విష్ణుప్రతిష్ఠ ♦

క. విష్ణుప్రతిష్ఠచేసిన, వైష్ణవుఁడు పవిత్రలోక ♦ వైభవమున వ
రిష్ఠుండై తుదఁ బొందును, విష్ణునివాసంబు లోక ♦ విశ్రుత …

క. అగణితధర్మప్రదమగు, సుగతికిఁ … ♦ లోకాముష్మికం
బగు వాంఛితార్థఫలదము, జగతిన్ విష్ణుప్రతిష్ఠ ♦ సామాన్యంబే.

క. అతులితపాషాణ వినిర్మితమగు సదనమునఁ గీర్తి ♦ మెలఁగుచు విష్ణు
ప్రతిమాప్రతిష్ఠచేసిన, మతిమంతుం డనఘ మోక్ష ♦ మార్గంబునకున్.

మత్స్యపురాణము, ఆ 5 ప 146-147.

♦ శివవిష్ణుప్రతిష్ఠలు ♦

చ. హరునిఁ బ్రతిష్ఠ సేసిన మ♦హాత్ములు తద్వరరూపయుక్తులై
హరునిపురంబుఁ జేరి ప్రమ♦థావళిలోన సుఖింతు రిందిరా
వరునిఁ బ్రతిష్ఠ సేయుగుణ♦వర్ణితు లెల్లను విష్ణుదివ్యమం
దిరవరసౌధజాలముల ♦ ధీనుతులై విహరింతు రెప్పుడున్.

మత్స్యపురాణము, ఆ 5 ప 148.

♦ ఆరామప్రతిష్ఠ ♦

క. ఘనసంపత్ప్రాప్తిక మయ్యును సంతతి నిగుడుకొఱకు ♦ నొగి స్వర్గంబం
దును నిలయము గలుగుటకును, వనములు దలకొలుప ధాత్రి ♦ వలయు మునీంద్రా.

క. కలకాలంబది నూత్రసంఖ్యను, ఫలపుష్పసమేతరమ్య ♦ పాదపములచే
నిలుపంగవలయు వనములు, గలిమియు సంతతియుఁ గీర్తి ♦ కలిగెడుకొఱకున్.

మత్స్యపురాణము, ఆ 5 ప 134, 135.

క. ఆరామ మనేకముల కుపకారముగా నేర్పఱచి ♦ ఘనులు పితృగణముల్
గాంచు సుఖంబున నందురు, సౌరసంక్షిప్త లోకమునను ♦ సౌభాగ్యముల్. 2051

శేషధర్మము, ఆ 2.

—♦ వృక్షారోపణము ♦—

గీ. ఛాయ నతిథివర్గంబుఁ బుష్పముల సురగణంబుఁ బండులఁ బితృనివహంబుఁ బ్రసవ
మంటఁ జేయు వృక్షంబు లొట్లు గుటు వృక్షరోపణక్రియ మేటిదన స్మృతి కుమార.

భారతము, అను, ఆ 3 ప 332.

ఆ. తట్టుపైనసీడఁ ♦ దనరి మార్గము ద్రేవఁ, బొదలుతరువులిచ్చు ♦ పుణ్యమునకు
నశ్వమేధశతము ♦ లైనను సమముగా, వనిరి ధర్మవేదు ♦ లైనమునులు.

గీ. వినుము రావియు వటముతు ♦ వేము నొక్కటొకటి బిల్వ కపిత్థంబు ♦ లుసిరికెలును
మూఁడుమూఁడా మ్రదళకంబు ♦ మొనసీవనము, లొనరనిల్పినసరకము ♦ నొందఁడెపుడు.

పద్మపురాణము, ఆ 2 ప 70–73.

గీ. గుబురుకొనునట్టినీడలఁ ♦ గొరలి తెరువు, చెంత నొప్పారు ఫలతరు ♦ శ్రేణులొసఁగు
సుకృతగరిమంబునకుఁ జూడ ♦ జోడుగావు, సద్గుణాకరహయమేధ ♦ శతములయిన

క. పథుల కాశ్రయమగు ఫలవృక్షంబులు నఱకుపాప ♦ వృత్తులధర్మా
ధ్యక్షుభటుల్ నరకానల ♦ నిక్షిప్తులఁ జేతు రధిక ♦ నిర్దయవృత్తిన్.

క. ఒకరావియు నొకవేమును, నొకమఱ్ఱియుం వెలఁగ బిల్వ ♦ మసిరికయును బొ
యక మూఁడుమూఁడు తింత్రిణు, లొకపదియును మావి మ్రాను ♦ లొకతొమ్మిదియున్

క. నిలిపినవాఁడును నరకంబులు చూడక దేవలోక ♦ మున వసియించుం
దులసీవన మఖిలవనంబులలో నెక్కుడగుఁ బరమ ♦ పురుషార్థకమై.

జాహ్నవీమాహాత్మ్యము, ఆ 3 ప 32–35.

—♦ తటాకనిర్మాణము ♦—

సీ. దేవ తిర్యఙ్నర ♦ స్థావరాశ్రయము దటాకంబు వినుమట్లుఁ ♦ గాక యందు
గోకులంబులు నీరు ♦ గొని దానికర్తకులము నెల్లఁ బుణ్యలో ♦ కమున కనుచు
నీలోకమున శ్రీయు ♦ నెక్కుడు కీర్తియు, నతనికిఁ జేయువ ♦ ర్షాగమమున
నీరున వేసవిఁ ♦ జెఱువులో నీరున్న, నగ్నిహోత్రాదిమ ♦ యజ్ఞవాజి

ఆ. పేయఫలము లోలి ♦ నాయన కగుఁ గట్టఁ, దగినతరువు లిడిన ♦ సుగతి గలుగు
నిహసుఖంబుఁ బొందు ♦ విహగాదిబహుభూత, వాససౌఖ్య మతఁడు ♦ సేసెఁ గాన.

క. సలిలాశయములు సేసిన, నలఘుప్రీతు లందుఁ బితృచయము లూర్ధ్వగతుల్

గలుగును వాసం బను కను, తలఁపున నది గోరుచుండు ♦ ధర్మతనూజా.

భారతము, అను. ఆ 3 పద్య 330, 331.

గీ. చెఱువు వేయించు నాతండు ♦ చేతఁ దాను, వేయు రాఁడును నితరులు ♦ వినుతిసేయు
నుండు నావద్ద; త్రోవరి ♦ యొక్కఁడైనఁ, దజ్జలము లాని వారిపా ♦ తక మణంచు.

క. నీ కొక్క దివసమైనను, ధారుణి నిలువంగఁ జెఱువు ♦ ద్రవ్వింపుము నీ
వారెల్ల బ్రహ్మలోకం, బారూఢిగఁ జెందియుందు ♦ రవనీనాథా.

ఆ. చెఱువు వేయ మొదలు ♦ చేసినఁ దనుపాయు, మెఱుఁగఁ జెప్పిరేని ♦ యొట్టివారి
కైన బ్రహ్మలోక ♦ మతిసులభంబని, ధర్మవేత్త లంద్రు ♦ ధర్మతనయ.

క. బహునైనపాటిమృత్తిక, చెఱువులలోఁ దీసి బయలఁ ♦ జేప్పిన పురుషుం
డరమరలులేక వేల్పుల, యిరవున వసియించు నావు ♦ హీమముః గాంచున్.

క. ఊసఁ దటాకము దేవాగారముఁ బాలించువారి ♦ ఘనపుణ్యంబుల్
చేరుమఁ గర్తల కన్నను, నూఱుగుణంబులను మించి ♦ నూల్కొనుచుండున్.

శేషధర్మము, ఆ 2.

గీ. న్యాయరూపమునను బ్రాప్త ♦ మైనయట్టి, విత్తముఁ నపరిమత్తుఁడై ♦ వేశ్యతోడఁ
దద్వ్యయంబున నాత్మసఁ ♦ తాప ముడిగి, వరతటాకములు నిలుప ♦ వలయు నెచట.

మత్స్యపురాణము, ఆ 5 ప 128.

—♦ గేహాదినిర్మాణము ♦—

చ. యతిమత విప్రమందిర జ ♦ నాశ్రయహీన దరిద్ర గేహముల్
చతురతతో రచించినవి ♦ చక్షుణుఁ డంచితకాంచనాలయ
స్థితుఁడగు దాని కెక్కుడగు ♦ జీర్ణసముద్ధరణంబు దేవతా
యతిధరణీసురప్రఘన ♦ హర్త వసించు నపారదుర్గతిన్. 2067

జాహ్నవీమాహాత్మ్యము, ఆ 3 ప 46.

—♦ నిక్షేపమహత్త్వము ♦—

సీ. అంగుగా నరువది ♦ యంగుళంబులభూమి, గర్తంబుగాఁ జేసి ♦ క్రమముతోడ
నందు నీవారము ♦ శ్యామాకములైన, పంచధాన్యంబులు ♦ పంచరత్న
ములు హరిద్రయు గవ్య ♦ మును సప్తధాన్యముల్, వేదమంత్రంబులఁ ♦ బాదుకొల్పి
సంఖ్యవిన్నము సహ ♦ స్రమను శుద్ధహేమంబు, తామ్రపాత్రాంతస్థి ♦ తంబు జేసి

గీ. యివ్వ లవ్వల నెవ్వరు ♦ నెఱుఁగనట్లు, తమము వదలిన యర్ధరా ♦ త్రంబునందు
నదియుఁ దర్గర్త మధ్యము ♦ నందు నిల్పి, పుణ్యుఁ డంటను స్వర్గోప ♦ భోగములను

క. నిధి నిలిపిన ఘనపుణ్యుం, డధికమహాకలుషరహితుఁడై తుదినిలుచున్
విధుసూర్యులు గలకాలం, బధిగతపరమార్థుఁ డగుచు నమరపురమునన్.
గీ. ఎంతకాలంబు నిక్షేప మీధరిత్రిఁ, బరులచే బడకుండును బదిల మగుచు
నంతకాలంబుఁ దత్కర్త హర్ష మొదవ, స్వర్గలోకంబునందుండు సత్యచరిత.
మత్స్యపురాణము, ఆ 5 ప 140-142.

గరుడస్తంభప్రతిష్ఠ

క. గరుడస్తంభము నిలిపిన, నరులు నరాధీశులై జనన మొందుదు రి
ద్ధర నశ్వమేధపుణ్యా, కరు లగుదు రఖండదీపఘటదాకరులున్.
శివధర్మము, అ. సు. ఆ 2 పే 44.

వృషోత్సర్జనమహిమ

ఉ. దున్నినదున్న సేని మతి దున్న మహోక్షము సేని శైవ లిం
గోన్నతచిహ్నితంబుగ మహోజ్జ్వలచక్రవరాంకితంబుగాఁ
జెన్నలరించి పోవిడుచు సిద్ధమనోరథు లంతకుండు ప్రీ
తిన్నుతియింప భోగులయి దేవపదంబున నుందు రెప్పుడున్.
శివధర్మము, అ. సు. ఆ 2 పే 42.

మోక్షసాధనములు

సీ. దత్తానుతాపసంతప్తుఁడై కుందక, దీనార్థులకు నిచ్చుదాన మొకటి
విఘ్న మేతెంచుచో విడువక నాటిగా, నిత్యంబు నడపెడి సత్య మొకటి
భువనమంతయుఁ జతుర్భుజుని రూపంబని, పొలుపుగాఁ దలపోయుబుద్ధి యొకటి
యాత్మలో నతిభక్తి నంబుజోదరునామ, ములు సర్వకాలంబుఁ దలఁచు టొకటి
గీ. మహిని వివరింప సర్వసామాన్యసరణు, లివియె తెరువులు వైకుంఠభవనమునకుఁ
గలుషసహితుని కైన దుష్కర్ము కైన, జాతిహీనుని కైనఁ బ్రఖ్యాతితోడ.
క. ఇంకొకటైనను దప్పక, కొందువతో నడవనేర్చు ఘను లెల్లను సం
క్రందనసమతులై మోక్షముఁ, బొందుదు రఖిలాఘకర్మదూరితులైనన్. 2074
సీ. కావించు పుండరీకాక్షప్రతిష్ఠలు, జలజనాభాలయ స్థాపనములు
భక్తితో విష్ణువైభవవర్ధనంబులు, మహిమఁ దన్మందిర మార్జనములు
దద్వాసుదేవార్చితప్రణామంబులు, ప్రార్థితహరిపాద తీర్థసేవ
పరమవైష్ణవదీప్రపాదాంబుజహార్థ్యరాజ, దానంబు సత్యంబు దమము శమము
గీ. సంతతాచారవిధియును సాత్త్వికంబు, ధ్యాన మార్జవ మక్రోధ మతిముదంబు

ననఁగ నివి భాగవతమాన♦వావళికిని, హేతుసంప్రాప్తికరధర్మ♦ములు తనూజ.

మత్స్యపురాణము, ఆ 2 ప 119, 120, ఆ 3 131.

—♦ భాగవతులు ♦—

సీ. శ్రుత్యంతవిశ్రాంత ♦ మత్యనుక్రమణీయ, భగవత్ప్రసంగతుల్ ♦ భాగవతులు
సకలసమ్మోహరయోగి♦జనసదానందైక, పరమభాగ్యోదయుల్ ♦ భాగవతులు
కృష్ణపదధ్యాన ♦ కేవలామృతపాన, పరిణామయుతులు శ్రీ♦భాగవతులు
బహుపాతకానీక ♦ పరిభవప్రక్రియా, పరుషోగ్రమూర్తులు ♦ భాగవతులు
గీ. భావతత్త్వార్థవేదులు ♦ భాగవతులు, బ్రహ్మవాదానువాదులు ♦ భాగవతులు
సిరులు దనరంగ నెన్నఁడుఁ ♦ జేటులేని, పదవి వొప్పారువారవో ♦ భాగవతులు.

భాగవతము, స్కం. 6 ప 186.

—♦ విష్ణుభక్తి ♦—

సీ. జలజాక్షుపదపంక♦జములు పూజింపఁగా, వలవదా చేతులు ♦ గలుగుఫలము
శేషశాయికిఁ బ్రద♦క్షిణ మాచరింపఁగా, వలవదా పదములు ♦ గలుగుఫలము
దితిజాంతకుని దివ్య♦దేహంబు గనుఁగొన, వలవదా కన్నులఁ ♦ గలుగుఫలము
నలిననాభుని దివ్య♦నామముల్ వినుతింప, వలవదా నాలుక ♦ గలుగుఫలము
గీ. కనకపీతాంబరుని దివ్య♦కథలు వినఁగ, వలవదా కర్ణపుటములు ♦ గలుగుఫలము
భక్తితాత్పర్యముల యదు♦పతికి మ్రొక్క, వలవదా యుత్తమాంగంబు ♦ గలుగుఫలము

రుక్మాంగదచరిత్రము, ఆ 2 ప 54.

సీ. హరిపాదభక్తి ద♦న్నదియొకటిఁ బాటించు, సురలకు దంగేటి♦జున్ను గాదె
హరిపాదభక్తి త♦న్నాశ్రయించినయట్టి, భక్తులపెరటిక♦ల్పకము గాదె
హరిపాదభక్తి ద♦న్నాపేంచి వర్తించు, నరులకు పెన్నిధా♦నంబు గాదె
హరిపాదభక్తి త♦న్నాత్మలోఁ గైకొన్న, వారిమూఁగొంగుబం♦గారు గాదె
ఆ. యరసి చూడ నెప్పుడు ♦ హరిపాదభక్తి ద, న్నాదరమునఁ జెంది♦నట్టిపుణ్య
వరుల కనవరతము ♦ గరతలస్థితదివ్య, లోక రత్నమయశో♦భాక గాదె.

లక్ష్మీనారాయణపరిణయము, ఆ 2

క. నారాయణవిద్వేషులగు, క్రూరుల కాయువును శ్రీయుఁ ♦ గులము బలంబున్
చేరును చెంపును బొలయును, ఘోరనరకకూపములను ♦ గూలుదురు తుదిన్.

నృసింహపురాణము, ఆ 2 ప 41.

మ. ఉపవాసవ్రతశౌచశీలమఖసం◆ధ్యోపాసనాగ్నిక్రియా
జపదానాధ్యయనాదికర్మముల మో◆క్షప్రాప్తి సేకూర ద
చ్ఛపుభక్తిన్ హరిఁ బుండరీకనయనున్ ◆ సర్వాతిశాయిన్ రమా
ధిపుఁ బాపఘ్నుఁ బరేశు నచ్యుతుని సం◆స్థిం గొల్వలేకుండినన్.

భాగవతము, స్కం. 2 ప 214.

సీ. అలఘుజొంపములతో ◆ నభ్రంకషంబులై, బ్రదుకవే వనములఁ ◆ బాదపములు
ఖాదనమేహనా◆కాంక్షలఁ బశువులు, జీవింపవే గ్రామ◆సీమలందు
నియతిమై నుచ్ఛ్వాస◆నిశ్వాస పవనముల్, ప్రాపింపవే చర్మ◆భస్త్రికలును
గ్రామసూకరశున◆కక్రేణు లింటింటఁ, దిరుగవే దుర్భోగ◆దీనవృత్తి
గీ. సుప్తశిఖరములు మోవవే ◆ యుష్ట్రభరములఁ, బుండరీకాక్షు నెఱుఁగని◆పురుషపశువు
లడవులందు నివాసము◆లందుఁ బ్రాణ, విషయభరయుక్తితో నుంట◆విఫలపక్షప
సీ. విష్ణుకీర్తనముల ◆ వినని కర్ణంబులు, కొండలబిలములు ◆ కువలయేశ
చక్రిపద్యంబులఁ ◆ జదువని జిహ్వలు, కప్పలజిహ్వలు ◆ గోవేంద్ర
శ్రీమనోనాథు వీ◆క్షింపనికన్నులు, నెమలిపింఛాక్షులు ◆ కీర్తినయిన
కమలాక్షుపూజకుఁ ◆ గాని హస్తంబులు, శవముహస్తంబులు ◆ సత్యవచన
ఆ. హరిపదతులసీద◆ళామోదరతి లేని, ముక్కు పందిముక్కు ◆ మునిచరిత్ర
గరుడగమనుభజన◆గతి లేనిపదములు, పాదపములపాద◆పటల మనఘ.
సీ. నారాయణుని దివ్య◆నామాక్షరములపైఁ, గరఁగనిమనములు ◆ కఠినశిలలు
మురవైరికథలకు ◆ ముగిబాష్పరోమాంచ, మిళిత మై యుండని◆మేను మొద్దు
చక్రికి మ్రొక్కని ◆ జడునియౌఁదలమున్న, కనకకిరీటంబు ◆ కట్టెమోపు
మాధవార్పితముగా ◆ మననిమానవుసిరి, వనదుర్గచంద్రికా ◆ వైభవంబు
ఆ. కైటభారిభజన◆గలిగి యుండనివాఁడు, గాలిలోన నుండి ◆ కదలుశవము
విమలనాభుపదముఁ ◆ గననివానిబ్రదుకు, పసిఁడికాయలోని ◆ ప్రాణిబ్రదుకు.

భాగవతము, స్కం. 2 పద్య 49-51.

శా. అంధేందూదయముల్ మహాబధిరశం◆ఖారావముల్ మూకస
ద్గ్రంథాఖ్యాపనముల్ నపుంసకవధూ◆కాంక్షల్ కృతఘ్నావలీ
బంధుత్వంబులు భస్మహవ్యములు లు◆బ్ధద్రవ్యముల్ క్రోడస
ద్గంధంబుల్ హరిభక్తివర్జితులకు◆న్ రమ్యోగ్రసంసారముల్.

భాగవతము, స్కం 7 ప 168

సీ. హరిదివ్యనామకే◆ళామృతస్ఫుటంబుపారఁ, జెలఁగి యాస్వాదించు ◆ జిహ్వ జిహ్వ

గోవిందకల్యాణ◆గుణవిశేషంబులు, పలుమాఱుఁ దలఁపోయు ◆ దలఁపు దలఁపు
కమలాక్షునిత్యమం◆గళమూర్తి విభవంబు, సొంపార వీక్షించు◆ చూపుచూపు
ఫణిరాజతల్ప శ్రీ◆పాదపద్మంబులు, చేరి యర్చన చేయు ◆ చేత చేత
గీ. వాసుదేవప్రియంబైన ◆ వ్రతము వ్రతము, దైత్యభేది నుపాసించు ◆ తపము తపము
శౌరి నారాధనముసేయు ◆ జపము జపము, విష్ణుపదభక్తి సమకొల్పు◆ వినికి వినికి.
సీ. పటుతరభవరోగ ◆ పరితాపములఁ బాపు, నజ్ఞాతసేవ ది◆వ్యౌషధంబు
ఉచితజ్ఞానమ◆హోవిధానముఁ జూపు, నచ్యుతభక్తి శు◆ద్ధాంజనంబు
దుస్స్వాదభయములు ◆ దొలఁగఁ గొట్టఁగఁ జక్ర,పాణిసంస్తుతి వజ్ర◆పంజరంబు
ఇష్టార్థఫలసిద్ధు ◆ లెసఁగింప హరినామ, పఠన మంత్రశక్తి ◆ పాదపంబు
గీ. విపుల దుర్మోహ తిమిరంబు ◆ విరియఁజేయు, నరగశయనునిపూజనా◆రత్నదీపంబు
అనిమిషానందలీలల ◆ ననిచి మనుపఁ, బద్మనాభుని పదతీర్థ ◆ పద్మరసము
శ్రీరంగమహాత్మ్యము, ఆ 1 ప 77, 78.

సీ. హరిసేవ మానకుఁ ◆ జనఁగఁజాలని కాలు, కాలు గాదది మఱ◆గాలు గాని
పురుషోత్తమునిదివ్య◆మూర్తిఁ జూడని యక్షి, యక్షిగా దల్లన◆ వాక్షి గాని
పుణ్యుఁ గృష్ణుచరితంబు ◆ లాలకింపని చెవి, చెవిగాదు రాట్నపుఁ ◆ జెవియు గాని
మునిసఖుఁ గీర్తింపఁ ◆ జొరలేని నాలుక, నాల్కగా దది కొండ◆నాల్క గాని
గీ. దానవారాతి పూజకు ◆ రాని కరము, కరము గాదది ఘోరాఘ◆కరము గాని
హరిపదోదకమునఁ దోఁగ ◆ నట్టి మూపు, మూపు గాదది మతిచిత్ర◆మూపు గాని. 2086
ఘటికాచలమాహాత్మ్యము, ఆ 1 ప 81.

—◆ విష్ణుపూజ ◆—

సీ. పరగ నర్చన మంత్ర◆పఠనయాగంబులు, నాత్మయోగమును జ◆క్రాంకితములు
నామకీర్తనసేవ◆నలు విష్ణుభక్తి స,మారాధనంబులు ◆ ననఁగ నొప్పు
నీనవక్రియలును ◆ నేపారవిప్రుండు, వాసుదేవార్చన ◆ వలయుఁ జేయ
క్షత్రియ శ్రేష్ఠుఁ డ◆ర్చనమంత్రపఠనంబు,లును జక్రచిహ్నము◆లును ముకుంద
గీ. నామసంకీర్తనా సేవ◆నములు విష్ణుభక్తిపరత యు వందన◆భావములును
ననఁగ నీసప్తవిధులను ◆ నలవరించి, వనరుహాక్షునిఁ బూజింప◆వలయుఁ జూవె.
ఆ. ఇతరదైవసేవ ◆ లెఱుఁగక వ్యక్తసా,ధనము లెడలి శాస◆నునకుఁ జొరక
ముక్తిగోరుచుండ ◆ మొంగి వెస్వరైన, నమ్యగర్చనముఁ ◆ గర్హ్య మగుచు.
క్రౌతస్మార్తక్రియ లన్నియు ధాత్రి మునఁ గ విష్ణుపూజ◆నముఁ జేయఁగఁ దా

నే తెలుఁగు దొఱఁగి చేసిన, పాతకుఁడు ధరిత్రిలోనఁ ◆ బాపండుఁ డగున్.

గీ. కాన వర్ణానురూపప్ర◆కారవిధుల, నర్చనలు సేయవలయుఁ దా◆నచ్యుతునకు
స్వాధికారంబు చింతించి ◆ శాస్త్రభంగి, జాత్యరాహిత్యభక్తిని◆శ్చలతఁ దగిలి.

పద్మపురాణము, ఆ 11-15.

సీ. విను ముపశ్లోకశ్రీ◆విష్ణుపూజావిధం, బతిరహస్యము నీకు ◆ హర్ష మెసఁగఁ
దెలిపెద మిశ్రవై◆దిక తాంత్రికము లన, వెలయు తత్పూజ ము◆వ్విధము నగుచు
హరిఁ గూర్చి యజ్ఞాదు ◆ లనిశంబు సేయుట, యది వైదికాచార◆మగు శిలాదు
లగు ప్రతిమంబుల ◆ హరిభావనము జేసి, తగఁ బూజసల్పుట ◆ తాంత్రికంబు

గీ. తెలియ నుభయాత్మకంబు వై◆దికము లనదియు, తథ్యముగ మిశ్రమనఁగను◆ దనరుచుండుఁ
గాన మనుజుండు తనకర్హ◆మైనసరణి, చక్రధరుపూజ సద్భక్తి ◆ సలుపవలయు.

కుబ్జాకృష్ణవిలాసము, ఆ 4 ప 96.

—◆ విష్ణుభక్తపూజ ◆—

ఆ. తరతరంబు విష్ణు◆చరణార్చనముఁ జెంది, హరికి నర్చ సేయు◆నంతకంటె
నతని దాసజనుల ◆ నతిభక్తి నిచ్చలుఁ, గొలుచుట యవుసువ్వె ◆ కుధరతనయ.

మ. హరి నర్చించియు వైష్ణవోత్తములఁ దా◆నర్చింపకున్నని న
ప్పురుషుం డెంచను భక్తిదాంభికుఁడునాఁ ◆ బొల్పొందు నట్లౌట న
ప్పరమేశార్చన సేయుకంటె మది స◆ద్భక్తిం దదీయార్చనా
పరులన్ బూజలఁ దన్పఁగా వలయు వి◆ప్రశ్రేష్ఠుఁ డెల్లప్పుడున్. 2093

పద్మపురాణము, ఆ 11 ప 54, 55.

—◆ విష్ణుకథలు ◆—

క. చిత్రంబులు త్రైలోక్యప,విత్రంబులు భవలతాల◆విత్రంబులు స
న్మిత్రంబులు మునిజనమన, చైత్రంబులు విష్ణుదేవు◆చారిత్రంబుల్.

క. భూషణములు సెవులకు బుధ,తోషణము లనేకజన్మ ◆ దురితోఘవిని
ర్మోషణములు మంగళకర, ఘోషణములు గరుడగమను◆గుణభాషణముల్.

క. తారల నెన్నఁగ వచ్చును, భూరేణుల లెక్క వెట్టఁ◆బోలును ధాత్రిన్
నారాయణగుణకథనము, లారయ వర్ణింప లేరు ◆ హరబ్రహ్మాదుల్. 2096

భాగవతము, స్కం. 6, 10, 11, ప 6, 1681, 61.

సీ. అజ్ఞానమను పెద్ద గా◆ఢాంధకారసమూహ,మంతయుఁ దుడిమెట్ట◆నణఁచుకొఱకు
వివిధానర్థకృతమార్గ◆విధుల దుర్వ్యాక్యముల్, శ్రవణముల్ సోఁకక◆పనెడుకొఱకు

బహుజన్మపుణ్యసం♦ప్రాప్తలక్ష్మీశ్వర,పాదాబ్జసద్భక్తి ♦ ప్రబలుకొఱకు
నిబిడదుష్కృతజాల♦నిలయుమై వర్తించు, విదితసంసారేచ్ఛ ♦ వదలుకొఱకు
గీ. బ్రిదుకుమిథ్యగమదిలోనఁ ♦ బరఁగుకొఱకుఁ, సజ్జనులతోడి సంసర్గ♦జరుగుకొఱకుఁ
ప్రతిదినంబును సంతోష♦భరితుఁ డగుచు, వినఁగవలయును దగ్రిమా♦విభునికథలు.

మత్స్యపురాణము, ఆ 2 ప 48.

——♦ విష్ణునామసంకీర్తనాదులు ♦——

సీ. బ్రహ్మహత్యానేక ♦ పాపాటవుల కగ్ని,కీలలు హరినామ♦కీర్తనములు —
గురుతల్పకల్మష ♦ క్రూరసర్పములకుఁ, గేకులు హరినామ♦కీర్తనములు
తపనీయచౌర్యసం♦తమసంబునకు నార్క,కిరణముల్ హరినామ♦కీర్తనములు
మధుపానకిల్బిష♦మదనాగసమితికిఁ, గేసరుల్ హరినామ♦కీర్తనములు
గీ. మహితయోగోగ్రనిత్యస♦మాధివిధుల, నలయుబ్రహ్మాదిసురలకు ♦ సంభవ గాని
భూరినిర్వాణసామ్రాజ్య♦భోగభాగ్య, ఖేలనంబులు హరినామ♦కీర్తనములు.
సీ. ముక్తికాంతైకాంత ♦ మోహనకృత్యముల్, గేలిమై హరినామ♦కీర్తనములు
సత్యలోకానంద♦సౌభాగ్యయుక్తముల్, గేలిమై హరినామ♦కీర్తనములు
మహితనిర్వాణసా♦మ్రాజ్యాభిషిక్తముల్, గేలిమై హరినామ♦కీర్తనములు
బహుకాలజనితత♦పఃఫలసారముల్, గేలిమై హరినామ♦కీర్తనములు
గీ. పుణ్యమూలంబు లనపాయ♦పోషకంబు, లభిమతార్థంబు లజ్ఞాన♦హారణకరము
లాగమాంతోపలబ్ధంబు♦లమృతసేవ, లార్తశుభములు హరినామ♦కీర్తనములు
ఆ. బిడ్డపేరు పెట్టి♦పిలుచుట విశ్రమ, కేలి నైనఁ మిగులఁ ♦ గేలి నైనఁ
పద్యగద్యగీత♦భావార్థముల నైనఁ, గమలనయనుఁ దలఁపఁ♦ గలుషహరము.
ఉ. కూలినచోటఁ గొట్టుపడి♦కుందినచోట మహాజ్వరాదులన్
జేరినచోట సర్పముఖ♦పీడల నందినచోట నార్తులై
తూలినచోట విష్ణు భవ♦మూరునిఁ బేర్కొని లేని మీఁద న
క్కాలునియాతనావితతిఁ♦గానరు పూసరు దుఃఖభావముల్. 20101

భాగవతము, స్కం. 6 ప 118-123.

సీ. ఉపవాసములనుండి ♦ నొలయునెండల నెండి, వాయుభక్షుణ సేయ♦వలదు సుమ్ము—
పశుమారణకు నోర్చి ♦ బంగారుపోకార్చి, వాజిమేధము సేయ♦వలదుసుమ్ము
తలయెల్లజడకట్టఁ♦దలమైనచలికెట్టు, వడిఁ దీర్థములు గ్రుంక♦వలదు సుమ్ము
బలుఘట్టములు పెవ్వ♦నలబాదములు నొవ్వ, వారణాశికిబోవ♦వలదుసుమ్ము

సీ. సత్యప్రభావత్తి దేవతా♦చక్రవర్తి, శ్రితజనాధార మఖిలదు♦ష్కృతవిదూర
నామకీర్తన మాలు పు♦ణ్యములు వేలు, ఘనతరంబైన పాపసం♦ఘముల నణఁచు.

రుక్మాంగదచరిత్రము, ఆ 2 ప [illegible].

చ. అడవులఁ గందమూలఫల♦జాలాశనులై విజితేంద్రియాత్ములై
విడువక వేదముల్ చదివి♦విశ్రుతమైన తపంబు సేయఁగాఁ
బడసిన ఫలంబు వడయుఁ♦ బంకజనాభుని నామసంస్మృతిం
దడయక చేయుచున్న హరి♦దాసులఁ గెందుఁ దలంచిచూడఁగన్.

పద్మపురాణము, ఉ. ఆ 2 ప 1౫౯.

సీ. తెల్లవారకతొల్లి♦ చల్లనినీటిలో, వాయుకో నోడలెల్ల♦ వణఁకువారు
నీరుకావులుగట్టి♦ నీళ్లువస్త్రలచేత, సవ్యాపసవ్యము♦ ల్లల్లువారు
బిగుసుకముక్కులు♦ బిగియించి గొణుకుచు, మాఁగన్ను వేయుచు♦ తూఁగువారు
సాముచేసినయట్లు♦సాగిలఁబడిపడి, ప్రొద్దుకెదురునిల్వఁ♦బోవువారు
గీ. బిరబిరనుచెట్లుమట్లను♦ దిరుగువారు, నేయి చిమ్ముగులు వగ్నిలో♦ వేయువారు
వైశ్వదేవాదిపూజల♦వదలువారు, కీర్తనలుసేయువారల♦క్రిందివారు.

శ్రీరామస్తవరాజము. ఆ 2.

♦ విష్ణుపాదతీర్థము ♦

గీ. ఔషధంబున నొక వింత♦యౌషధంబు, భక్తితులసీదళంబు శ్రీ♦భర్తపాద
తీర్థ మనుపానముగఁ జేసి♦దినము సేవ, సేయుదును భవరోగము♦ల్జీర్ణ మంద.

దశావతారచరిత్రము, ఆ 4 పే 1౪౨.

క. కలిదోషంబులఁ జెఱచును, బలురోగచయంబు నణఁచుఁ♦బాపఘ్నము ని
శ్చలపుణ్యంబుల నొసఁగును, దెలియఁగ శ్రీవిష్ణుపాద♦తీర్థము తనయా.

మత్స్యపురాణము, ఆ ౪ ప 14౮.

♦ విష్ణుప్రసాదము ♦

ఆ. భూమిసురుఁడు విష్ణు♦భుక్తశేషాన్నంబు, నర్థిఁ గుడువవలయు♦ననుదినంబు
జననిపితరు లెల్ల♦నక్షయలోకంబులనుభవింతు రతఁడు♦నరుగు దివికి. 2106

పద్మపురాణము, ఆ 11 ప 214.

♦ శివభక్తి ♦

సీ. వలయాద్రిమధ్యభూ♦వలయసామ్రాజ్యలక్ష్మీనివాసము సదా♦శివునిభక్తి
యాజవంజవసాగ♦రాలింగ్యమానవోద్ధరణంబు పార్వతీ♦శ్వరునిభక్తి

జన్మపాంసపరీ♦ పవిత్రోగ్రదురితసంహరణంబు నీలకంఠ♦ధవునిభక్తి
సురభూపచపుంభ♦పరిరంభమాన విస్త్రబ్ధంబు కైలాస♦నిలయుభక్తి
గీ. ముక్తిరమణీమణీనవా♦మోదవర్త్మ,టాకుపిన్యాసజన్యాస♦వ్యక్తునిత్య
విభ్రమావభ్రసౌఖ్యని♦ర్వేశఘటన, పటుతరోద్యుక్తి యమ్మహా♦నటునిభక్తి.
సీ. నీలకంఠస్తవ ♦ నీలకంఠములచే, సమయవే భవరోగ♦సర్పసమితి
గంగాధరస్తోత్ర♦గంగామృతంబుచే, బాటిపోవే మహా♦పాతకములు
పంచాననస్తుతి♦పంచాననంబుచే, వ్రాలవే సంతాప♦వారణమ్ము
లుగ్రసద్గుణకీర్తి♦నోగ్రాంశురశ్మిచే, బాయదే యజ్ఞాన ♦ బహుళతమము
గీ. నాగకంకణకథయను ♦ నావకలిన, మేటిసంసారజలరాశి ♦ దాటరాదె
మునికులోత్తమ వేయేల ♦ ముదముతోడ, శివపురాణము మన్నించి♦ చెప్పవలయు.
శివరాత్రిమాహాత్మ్యము, ఆ 1.
సీ. శంభుపూజించు హ♦స్తములు హస్తంబులు, శితికంఠు కథ విన్న♦ శ్రోత్రములు శ్రోత్రములు
శివవందనముఁ జేయు ♦ శీర్షంబు శీర్షంబు, ప్రమథేశుఁ గీర్తించు♦ రసన రసన
చిత్తజారిభజించు ♦ చిత్తంబు చిత్తంబు, దేవసేవ నెఱుంగు♦ తెలివి తెలివి
భవునకు వలగొన్న ♦ పదములు పదములు, త్రిపురాంతకుని జూచు♦ దృష్టి దృష్టి
గీ. భూతనాథునిపై గల♦బుద్ధిబుద్ధి, భర్గుమహిమల నుడివిన ♦ పలుకు పలుకు
విశ్వనాథుని దెలిపెడు♦విద్యవిద్య, హరునియెడభక్తిగలిగిన♦నరుఁడు నరుఁడు.
బ్రహ్మోత్తరఖండము, ఆ 2.

—♦ శివభక్తుఁడు. ♦—

సీ. యజ్ఞకుండంబున♦ యందుఁ దీర్ఘంబాడుఁ, బాయ కెవ్వండు నా♦భక్తుఁ డతఁడు
గ్రుంకులిడుపులు సప్త♦గోదావరంబునఁ, బాయ కెవ్వండు నా♦భక్తుఁ డతఁడు
ద్వాదశక్షేత్రయా♦త్రావిధాన మొనర్చుఁ, బాయ కెవ్వండు నా♦భక్తుఁ డతఁడు
దక్షవాటీమహా♦స్థానంబునందుండుఁ, బాయ కెవ్వండు నా♦భక్తుఁ డతఁడు
గీ. తెరువునడిచెడువారికి♦నిరవుచేసి, ధాన్యములు నెయ్యి నూనె వ♦స్త్రములు లవణ
మాదిగాఁగల యాత్రాపదార్థసమితిఁ, బాయ కెవ్వండు పెట్టు నా♦భక్తుఁడతఁడు.
భీమేశ్వరపురాణము, ఆ 6 ప 52.
సీ. భూతిరుద్రాక్షములు పూనఁ♦బూనుటయును, మహితపంచాక్షరీమహా♦మంత్రజపము
హరునివరనామకీర్తన ♦ ధ్యానపూజనములు భక్తున కావశ్య♦కములు సాధ్వి.
సీమంతినీకళ్యాణము, ఆ 2.

—◆ శివపూజ ◆—

చ. కలశములఁ బాల నేతి మధుకంబుల నీటి వరాభిషేకమం
గళము లొనర్చి చక్కనతి◆గంధము మాల్యము ధూపదీపసం
కలనములన్ నివేద్యమును◆గా సమర్పణ మొనరఁ జేసి యిం
గలసిత మూర్తియందు మనసుఁ◆గాంచి భజించి ముక్తిఁ జేకొనున్.

భారతము, అను. ఆ ౧ ప 272, 273.

సీ. పంచామృతంబులఁ ◆ బంచగవ్యంబుల, విమలోదకంబులఁ ◆ గ్రమముతోడ
నభిషేక మొనరించి ◆ యఖిలేశ్వరుని సుసం,చిత గంధసమితి న◆ర్చితునిఁ జేసి
ధూపసౌరభధార◆ పుష్పదామంబులఁ, బూజించి బహువిధ◆స్ఫురితదీప
తతి యిచ్చి కపిలామృ◆తప్లుతవర్తికా,రమ్యదీపముల నా◆రతు లమర్చి
ఆ. భక్ష్య భోజ్య లేహ్య◆పానీయబహుళ నై,వేద్యములు ఘటించి ◆ హృద్యలీల
బగలు రేయి నిట్లు ◆ పరిచర్య నడుపంగఁ, గొలిచి రేను దివస◆ములు క్రమమున.

హరివంశము, ఆ ౬.

సీ. అర్కపుష్పంబుల ◆ నభవునిఁ బూజింపఁ, బరసతీసంగమ◆పాప మణఁగు
తులసీదళంబుల ◆ ధూర్జటిఁ బూజింప, బరనింద చేసిన ◆ పాప మణఁగు
మారేడుదళముల ◆ మఱి శివుఁ బూజింప, బ్రహ్మహత్యాదిక ◆ పంక మణఁగు
సద్గంధంబుల ◆ నభవునిఁ బూజింపఁ, బరహింసనక్రియా ◆ పాప మణఁగు
గీ. ధూప మర్పింపఁ గలుషని◆ర్ధూమకరము, దీప మర్పింప నజ్ఞాన◆తిమిర మణఁగు
నక్షతలఁ బూజ సేయఁగా◆స్వర్గ మొసఁగు, శివునిఁ భావింప సాయుజ్య◆పదము గలుగు
సీ. ధ్యానంబు త్రిజగదా◆ధారచిన్మూర్తికి, నావాహనము శైల◆జాధిపతికి
నవరత్నసింహాస◆నము దేవదేవున, కర్ఘ్యంబు త్రిభువనా◆రాధ్యునకును
పాద్యంబు త్రైలోక్య◆పాలనశీలున, కాచమనంబు భా◆లాక్షునకును
నభిషేకములు నిర్జ◆రాపగాధరునకు, వస్త్రయుగ్మంబు ది◆గ్వాసునకును
గీ. యజ్ఞసూత్రంబు బహువిధ◆యజ్ఞపతికి, గంధపుష్పాక్షతములు శ్రీ◆కంఠునకును
బరిమళోపేత ధూపంబు◆పశుపతికిని, దీపమిడఁదగు బ్రహ్మాండ◆దీపకునకు.

బ్రహ్మోత్తరఖండము, ఆ 2.

గీ. సతతగుణాకర యీశ్వరా◆ర్పితములయిన, పత్రపుష్పాక్షతోదక ◆ ఫలము లెల్ల
నూతిలోపల నిడఁదగు ◆ నాత నిడక, పారఁజల్లియు లంఘింపఁ◆బాప మండ్రు.

జాహ్నవీమాహాత్మ్యము, ఆ 3 ప 42, 43.

సీ. కడలేనిసంసార ◆ జలధిలో మునిఁగిన జనులఁగాపాడఁజాలని ◆ [illegible]
కనుమూతమైయున్న ◆ కైవల్యపీఠముఁ, జక్కఁగాఁజేరుదాని ◆ [illegible]
యతినోగభాగ్యంబు ◆ బరముక్తియుంబుల, కనులఁ గూర్చునట్టి ◆ [illegible]
సకలాగమజ్ఞాన ◆ సారమహీజాత, జాతంబులోఁజేవ ◆ శంభుసేవ
గీ. నిరవధికపాపవారక ◆ [illegible], [illegible] సముచ్ఛ్రిత ◆ [illegible]
సఖశిఖామాలికలతోడ ◆ శంభుసేవ, [illegible] ◆ శంభుసేవ
రాజశేఖరచరిత్రము, ఆ 1 ప 57.
సీ. తొగలు [illegible] ◆ [illegible], పుష్పములు [illegible] ◆ [illegible]
సన్నజాజులు [illegible] ◆ [illegible] ◆ [illegible]
బొండుమల్లె లశోక ◆ ములు [illegible] ◆ [illegible]
గోరంటలును గొంద ◆ [illegible] దేవకాంచన [illegible] ◆ [illegible]
గీ. మాచిపత్త్రియుఁ [illegible] ◆ [illegible] ◆ [illegible] దాడి
దైన పూజాప్రశస్త ◆ లపుడు దివ్యసంతులకుఁ గొండకాపస్త ◆ నై చుట్టయును
ఉత్తరరామాయణము. ఆ 3 ప 201.
క. ఉడిగినతావులపుష్పాలు, గడిబోయినపుష్పములును ◆ [illegible]
తొడిమెలు [illegible] పుష్పాలు, పదత పూజింపరాదు ◆ [illegible].
క. సకలప్రసూనములలో [illegible] ◆ ములు [illegible]
[illegible] పుష్పము [illegible], [illegible] ◆ [illegible].
క. పత్రములలోన [illegible], [illegible] ◆ పత్రము లైనన్
ధాత్రి నిషిద్ధము లెకగల, పత్త్రము లన్నియును [illegible] ◆ [illegible] బూజింపన్.
[illegible] పురాణము, ఆ 4.

—◆ శివకథాశ్రవణము ◆—

సీ. చిత్తంబు రంజిల్ల ◆ శివకథల్ వినువారిఁ, బ్రోచుచు [illegible] ◆ బ్రహ్మ[illegible]
శ్రవణం [illegible] ◆ సంతోష [illegible], [illegible] ◆ [illegible]
[illegible] ◆ [illegible] ఘను లుంద్రుఁ ◆ [illegible]
[illegible] పురాణ ◆ ములకు [illegible], జనులకు గల్గు [illegible] ◆ [illegible] సిద్ధి
గీ. బ్రహ్మహత్యాదిదుష్కృ ◆ [illegible] పాతకము లాచరించిన ◆ [illegible]
సంతతపురాణపుణ్య ◆ శ్రవణములను, [illegible] నిర్మలమోక్ష ◆ సౌఖ్యంబు. 21[illegible]
క. శివదేవసత్పురాణ, శ్రవణావసరంబులందుఁ ◆ [illegible]

నవభోగమధ్యవేళల, నవిరళసంపద్విలాస♦మగు వారలకున్. 212౮

సీ. ఉష్ణీషధారియై ♦ రొయిగఁ బురాణము విన్న, జనుఁడుఁ జలూకమై ♦ సంభవించుఁ
తాంబూలపరచర్వ♦ణంబొనర్చుచు విన్నఁ, దినుచుండు దుర్గతి ♦ శునకమలము
... శాసనమున♦నుండి యాకర్ణింప, వాయసంబై పుట్టు ♦ వసుధయందు
పీఠాసనస్థుఁడై♦ విన్న మహాత్మునవుఁ, దుష్టసపాదపం♦బై జనించుఁ
ఆ. బహ్వంశ్చి విని ♦ పాపపు మనుజుండు, కొండచిలువయగును ♦ మందు ఫిరణి
వక్తృసమతవెలయ ♦ వసియించిన ఖలుండు, గాంచుగురుకళత్ర ♦ గమనఫలము.
క. పౌరాణికు నిందించిన, క్రూరాత్ముఁడు రౌరవాది ♦ ఘననరకములం
ఘోరమణి ఘోవలఁ జొందుచు, ధారుణిపై శ్వానయోనిఁ ♦ దగ జనియించున్.
చ. ఘనపురజిత్కథాశ్రవణ♦కాలమునందు దురుక్తు లాడు న
మ్మనుజుఁడు గర్దభంబగుఁ బ్ర♦యత్నమునన్ నాల్కలాన దేహియై
జననము నొందుఁ బ్రహ్మజను ♦ శంకరసంహిత లాలకింప కీ
సునఁ జనికట్టివాఁడు వన ♦ సూకరమై ప్రభవించు ధారుణిన్.

బ్రహ్మోత్తరఖండము, ఆ ౮.

——♦ శివనామసంకీర్తనము ♦——

సీ. జన్మపారంపరీ♦సంపాదితానేక, కలుషకర్మనికాయ ♦ కర్తనంబు
కామాదికాళక ♦ గ్రామగర్వకరదు,ర్వారరూపతమోవి♦వర్తనంబు
సకలపుణ్యవ్రాత ♦ జలజాతవికసన,క్రమపరీభూతవి♦కర్తనంబు
బృందారకాంగనా ♦ బృందవన్మందార,నాటీకృతానంద ♦ వర్తనంబు
గీ. పరమయోగీంద్రమూర్ధన్య♦భ్రాజమాన, మానసానందసౌఖ్యసం♦ధానవిపుల
నస్యముక్తిసఘాటికా♦నర్తనంబు, కేవలంబౌను శివనామ♦కీర్తనంబు.

సీమంతినీకళ్యాణము, ఆ ౨.

——♦ రామనామము ♦——

సీ. ధర నెన్ని పుణ్యతీర్థము లైనఁ గలుగనీ, రామనామము సరి♦రావు దలఁప
నిష్ఠలెన్నిటిమించు♦నిధు లెల్లఁ గలుగనీ, రామనామము సరి♦రావు దలఁప
నానావిధములైన ♦ దానముల్గలుగనీ, రామనామము సరి♦రావు దలఁప
నతిశయంబుగ మహా♦వ్రతములు గలుగనీ, రామనామము సరి♦రావు దలఁప
గీ. రామనామంబె సారంబు ♦ రామభద్ర, రామచంద్ర రఘూద్వహ♦ రామ యనుచు

నన్నామము జపింపవలయును దక్కినవి యేల; రామనామమంత్రమునకు సరిరావు పలుకు.
వాల్మీకిచరిత్రము; ఆ 3.

చ. సకలజగత్పవిత్రము నిశాచరజైత్రము ధారుణీసుతా
ధిక ప్రమదప్రదం బఖిలదిక్పరిపాలనపాలనంబు సే
వక జనకల్పకంబు భవవారణవారణ కేసరోపమం
బకలుష మన్విలీయ మఖిలార్తినిరాసము రామమంత్రమున్.

ఉ. నిత్యము నిస్సమానము నీతివివేకము నిర్మలంబు నా
దిత్యశుభప్రదాయకము దీనజనార్తి కరంబు యోగిసం
స్తుత్యము సజ్జనప్రకరతోషకరంబు కరంబు పంజనా
సత్యపదప్రదంబు రఘువర్యునిమంత్రము సన్నుతింప్రబోధకన్.

చ. శ్రవణశుభంకరంబు పలుసంసృతితాపనివారకంబు తా
పవముఖహేతు మునుప్రతనిరాకరణంబు రిపుప్రహాణమున్
భువిజనసుప్రకాశితము మోక్షదమున్ సువివేకకారణం
బవు రఘురామనామకమహామను జప్యమెయిద్ది నిత్యమున్.
రామకర్ణామృతము, ఆ 1 ప 64, 83 ఆ 3 ప 46.

క. రా మొదలగుశబ్దము లవి, యేమె వినియు విన్నమాత్రె నెసకంబెసఁగన్
తామాహ్వాయ మనుశంకను, నామది సంతసముఁ బొందు నవనాతనయా.
శ్రీరామ స్తవరాజము, ఆ 1.

సీ. బ్రహ్మహత్యాఖ్యపాతకమోర్వఁబింబంబు, మధుపానదోషభరమాతతంబు
తపనీయచౌర్యపాతకశైలభిదురంబు, గురువధూగమపాపకుంజరహరి
జననీపితృభ్రాతృవనితార్భకాచార్య, గోవధారణోద్భవదాశవహ్ని
పరసతీసంగమపరధనహరణాది, ఘోరపంకోరగక్రూరబర్హి

గీ. యన్నృతభావణవల్లిమహాలవిత్ర, మార్యసూనృణపంకేరుహద్విషేంద్ర
మఖిలకలుషాంబునిధి బడబానలంబు, రామనామంబు హీనసంస్కారజతినయా.

ఉ. ప్రాపుగ రామనామము నిరంతరమున్ భజియించువారికిం
బాపము లేదటంచుఁ జెనపామును బట్టఁగవచ్చు నగ్నిసం
దీపితలోహఖండము సతిత్వరితంబుగ మ్రింగవచ్చు బ
లోగ్రపమూఁకబెంచు సెద్దపులికోఱలుఁ జీయఁగవచ్చు నిద్ధరన్.

సుగంధిన్వృత్తము. రామ రామ రామ రామ రామ రామ యంచు శ్రీ
రామ రామ రామ రామ రామ రామ యంచు శ్రీ

రామ రామ రామ రామ ♦ రామ రామ యంచుఁ ద
న్నామకీర్తనంబుఁ జేసి♦నం గలుఁగు మోక్షమున్.

సీతారామాంజనేయసంవాదము, ఆ 1 ప 47, 67.

—♦ సంధ్యావందనము ♦—

సీ. సూర్యునకు స్తోత్రములు సం♦ధ్యాసమయంబులై, వైదికప్రణవపూ♦ర్వముగ వేద
మాతృమై విలసిల్లు ♦ మంత్రంబుచే భక్తి, నర్ఘ్యంబు లిచ్చుచో ♦ నాజలములు
వజ్రంబులై దైత్య♦వరుల నడచి వధియించి తేజంబు గా♦వించు రవికి
నీ వందనము చూచి♦నీచరక్షేణికిఁ, బ్రతిదినంబును గల్గుఁ ♦ బ్రాణహాని
గీ. యగ్నిహోత్రంబులకు బ్రహ్మ♦మాహుతులవి, కర్త స్వాధ్యాయనంబయి ♦ కడుసతనికి
సురసమూహభాగ్యము లెంతయుఁ♦ గాంతి మెఱసి,భువనమంతయు నభివృద్ధిఁ♦బొందఁజేయు.
క. కావున బ్రాహ్మణులకు సం,ధ్యావిధు లాచరింపవలయుఁ ♦ దత్కాలమునన్
భూవినుత యగ్నిహోత్రము, గావింపఁగవలయు రెండు♦ కాలములందున్.
ఆ. కాల మెఱిఁగి సంధ్యఁ♦గావింప నేరక, యగ్నిహోత్రవిధియు ♦ నాచరింప
నొల్లఁడేని యంత ♦ యోగ్యుఁడైయున్న నా,బ్రాహ్మణుండు ద్రోహి♦ భాస్కరునకు.
గీ. రేపు చుక్కలఁ జూచుచు♦ మాపు తిమిర, వైరిఁ జూచుచు సంధ్యవా♦ర్వంగవలయు
నట్టివేళలు దప్పించి ♦ యాచరించు, నిత్యసంధ్యావిధానముల్ ♦ నిష్ఫలములు

విష్ణుపురాణము, ఆ 3 ప 180-182, ఆ 4 ప 21౬.

—♦ అర్ఘ్యప్రదానము ♦—

సీ. మోకాళ్లు భూమిపై ♦ మోపి హస్తాంబుజ,ద్వయమునఁ దామ్రపా♦త్రము ధరించి
యర్ఘ్యోదకంబుల♦ నందు దుర్వాంకురా,క్షతములు నవరక్త♦చందనంబు
కరవీరముఖ్యర♦క్తప్రసూనంబులు,నైచి యొక్కొక పేరు ♦ వరుసతో న
మోంతంబుగాఁ జతు♦ర్థ్యంతంబుగా బ్రణవాదిగాఁ బలియించు ♦ నర్ఘ్యపాత్రి
గీ. తలశిపర్యంతమెత్తుచు ♦ మాటిమాటి,కర్ఘ్యమిచ్చినఁ బ్రీతుఁడై♦ భాస్కరుఁ డొసఁగు
సేవకున కాయు రారోగ్య♦ధీవివేక,భాగ్యసౌభాగ్య వైభవప్రాభవములు. 2140

కాశీఖండము, ఆ 3 ప 185.

—♦ గాయత్రి ♦—

సీ. గాయత్రి విష్ణుండు ♦ గాయత్రి శంభుండు, గాయత్రి పరమేష్ఠి♦కమలనిష్ఠ
గాయత్రి విశ్వేష్ట ♦ కమలసంభవమూర్తియైన పూర్ణాండుండు ♦ మానిపర్శ్య

గాయత్రి జపియించి • గాయత్రిఁ గొనియాడి, కాంచువిప్రుఁడు ముక్తి • కలితపుణ్య
గాయత్రి సేవించు • కాలంబు గాలంబు, మంత్రతంత్రములు ని•ష్ఫలమె వేఱె
గీ. యనఘ! సావిత్రి యనఁగ గా•యత్రి యనఁగ, విశ్వజననియై త్రిజగతి • వేదమాత
యనఁ బరాపరబ్రహ్మద్వ•యం బనంగ, నమ్మహాదేవి కసహస్రనా•మాంతరములు.
సీ. మేలైన రెండుతో•మ్మిదులు విద్యలలోన, మహనీయ మగుచు మీ•మాంస వెలయు
మీమాంసకంటెను • మేలు ప్రాభవమునఁ, దర్కశాస్త్రము శుభో•దర్కగరిమ
తర్కశాస్త్రముకంటెఁ • బాసపస్యధికంబు, వివరించి చూడంగ • వేదరాశి
యామ్నాయములకంటె • నభ్యర్హితంబులు, చర్చింప నుపనిష•త్సముదయములు
గీ. నుపనిషత్తులకంటెను • నూర్ధ్వపదవి, మంత్రరాజంబు గాయత్రి•మహిమఁ గాంచు
ప్రణవమను క్రేపుతోఁ గూడి•పాఁడిఁబిదుకు, ద్విజులకు గాయత్రి• యనెడు సురభి.
కాశీఖండము, ఆ 8 ప 181, 191.

సీ. నిన్నుండి సంధ్యాది • నిత్యకృత్యంబుల, బ్రాహ్మ్యకర్మములెల్ల • పడఁగఁ గలిగె
నిన్నుండి వెక్కులు • నిగమముల్ ప్రభవించి, సకలధర్మంబులు • చాటఁగలిగె
నిన్నుండి బ్రహ్మాది•నిర్జరులకు భర్గుఁ, డీశ్వరుఁడని ఖ్యాతి • నెఱుకఁ గలిగె
నిన్నుండి దివమున • నీరజమిత్రుండు, మందేహులను మట్టు • పఱుపఁ గలిగె
గీ. రమణ నోంకారదివ్యాక్ష•రంబు వలెను, నెరయ నిన్నుండి నిలువంగ • నీవ గలిగె
జనని గాయత్రి నీకును • సములు సాటి, యనెడు మాటలు విజుగుప్స•కాస్పదములు.
యాజ్ఞవల్క్యచరిత్రము, ఆ 2.

క. గాయత్రీమంత్రజపముఁ, బాయక ప్రతివాసరంబు • భక్తిదలిర్పం
జేయు మహాత్ముం డఘములఁ, బాయంగా నడఁచి బ్రహ్మ•పదమున నిలుచున్.
శా. గాయత్రీజపమాచరింప శుభసా•కల్యంబు సిద్ధించు హ
త్యాయాదిప్రభవోగ్రపాపమడఁగుం • గైవల్యమున్ వచ్చు దీ
ర్ఘాయుష్యంబు లభించు రోగములు మం•చై పోవు నేమంత్రముల్
గాయత్రీపరసామ్యతాంశసమముల్ • గాలేవు ధీరోత్తమా. 2145
బ్రాహ్మీమాహాత్మ్యము, ఆ 3 ప 58, 59.

— గాయత్రీస్వరూపము —

సీ. ఉరుతరోంకారసం•యోజితదివ్యాక్ష, రానుగుణ్యస్ఫూర్తి•మౌక్తికాభ
తారకనీలము•క్తావిద్రుమసువర్ణ, ఘనతరకాంతిప్ర•కాశితాంగ
కైరవబాంధవ • ఖండమండలబద్ధ, మాణిక్యకాంచన • మకుటకీరిట

పరశుతోమరచక్ర • పటుగదాఖేటక, పాశాంకుశాభయ • ప్రకటహస్త
గీ. యగు పరంజ్యోతి పద్యుక్త • త్రైపుతలలు, మూఁడుపాదంబులును గల్గి • ముద్దరాలు
పుణ్యగాయత్రి శ్రుతులకు • బుట్టినిల్లు, యాజ్ఞవల్క్యకి నెదుటఁ బ్రత్యక్షమయ్యె.
యాజ్ఞవల్క్యచరిత్రము, ఆ 2.

—• బ్రహ్మయజ్ఞము •—

గీ. బ్రహ్మదేవుని రూపంబు • బ్రహ్మయజ్ఞ, మెఱుఁగు ప్రణవంబు చేసి వ్యా • హృతులు నొడివి
పావనంబు గాయత్రి • పలికి పిదప, శ్రుతులు పఠియింపఁదగునది • హితము నాకు.
శివధర్మము, ఆ 2.

—• సూర్యనమస్కారము •—

చ. దినకరునిన్ సభక్తిగ నుతించి జపించి నమస్కరించినన్
జనునకు దుష్కృతవ్రజము • జాఱును వత్సరమాత్ర తజ్జపం
బొనరుప రత్నధాన్యవసు • భోజ్జ్వలభూషణమందిరాదులౌ
ఘనతరసంపదల్ గలుగుఁ • గావున ముఖ్యము (సూర్యసంస్తుతుల్.)
శివధర్మము, ఆ. సు. ఆ 2 పే 45.

వసంతతిలకవృత్తములు.

గాఢాంధకారహరణాయ జగద్ధితాయ
జ్యోతిర్మయాయ పరమేశ్వరలోచనాయ
మందేహదైత్యభుజగర్వవిభంజనాయ
సూర్యాయ తీవ్రకిరణాయ నమో నమస్తే.
ఛాయాప్రియాయ మణికుండలమండితాయ
సూరోత్తమాయ సరసీరుహబాంధవాయ
సౌవర్ణరత్నమకుటాయ వికర్తనాయ
సూర్యాయ తీవ్రకిరణాయ నమో నమస్తే.
సంజ్ఞావధూహృదయపంకజషట్పదాయ
గౌరీశపంకజభవాచ్యుతవిగ్రహాయ
లోకేక్షణాయ తపనాయ దివాకరాయ
సూర్యాయ తీవ్రకిరణాయ నమో నమస్తే.
సప్తాశ్వబద్ధశకటాయ గ్రహాధిపాయ
రక్తాంబరాయ శరణాగతవత్సలాయ

జాంబూనదాంబుజకరాయ దినేశ్వరాయ
సూర్యాయ తీవ్రకిరణాయ నమో నమస్తే.
ఆమ్నాయభారభరణాయ జలప్రదాయ
తోయాపహాయ కరుణామృతసాగరాయ
నారాయణాయ వివిధామరవందితాయ
సూర్యాయ తీవ్రకిరణాయ నమో నమస్తే.

యాజ్ఞవల్క్యచరిత్రము, ఆ 2.

—♦ మంత్రిణులు ♦—

సీ. వైష్ణవి కౌమారి ♦ వారాహి చాముండ, బ్రాహ్మి మహేశ్వరి ♦ బగళలలిత
కాత్యాయని సింద్రాణి ♦ కాళరాత్రి భువనేశ్వరి మహామాయి పం♦చదశదుర్గ
భగవతి మాతంగి ♦ బాల మహాకాళి, కామేశ్వరియు భద్ర♦కాళి శక్తి
మలహారి కృష్ణాక్షి ♦ మాధవి శాంభవి, శాకంభరియు లఘు♦శ్యామలాంగి
గీ. మోహినీ కామరాజాఖ్య♦ముఖ్యదేవి, రాజరాజేశ్వరియు మంత్ర♦రాజరాజ
ముఖి వశీరూపిణి భైరవి ♦ ముఖ్యమూల, మంత్రిణులలోన మోహినీ♦మంత్ర మహిమ.

హంసవింశతి, ఆ 4 ప 95.

—♦ పంచాక్షరీమంత్రము ♦—

శా. శ్రీమంతంబు శివస్వరూపమును దూ♦రీభూతతాపత్రయం
బామోదప్రద మార్యసమ్మతము త♦త్త్వార్థప్రదీపంబు శ్రీ
రామాగస్త్యమహర్షిలోకభజనా♦ర్హంబైన పంచాక్షర
శ్రీమంత్రంబు నమశ్శివాయయనుచున్ ♦ జింతింపు దేక్రాంతమున్. 2151

సీ. రమణీయతరమంత్ర ♦ రాజంబు లందెల్ల, నధికమై యొప్పు పం♦చాక్షరంబు.
ఆగామిసంచిత ♦ ప్రారబ్ధపాతక, హరణకారణము పం♦చాక్షరంబు
గణుతింప ధర్మార్థ ♦ కామమోక్షము లతి,దక్షత నిచ్చు పం♦చాక్షరంబు
కాశికాగస్త్యాది ♦ ఘనముని దెల్పని?,చక్షణం బరయ బం♦చాక్షరంబు
గీ. జపపరాయణులకు సాధు♦జనుల కెల్ల, నక్షయఫలప్రదంబు పం♦చాక్షరంబు
పూర్వజన్మకృతానేక♦పుణ్యసాధ్య,మాగమోక్తంబు శైవపం♦చాక్షరంబు. 2152

బ్రహ్మోత్తరఖండము, ఆ 1.

సీ. పంచాక్షరీమంత్రి ♦ పంచాననము గాక, తఱుమునే పాపదం♦తావళముల
పంచాక్షరీమంత్ర ♦ బడబానలము గాక, హరియించునే పాత♦కాంబునిధుల
పంచాక్షరీమంత్ర ♦ పవమానపథము గాక, యణంచునే ఘనదుష్కృ♦తామయఘనల

పంచాక్షరీమంత్ర ◆ పవనవేగముగాక, కలఁచు నే వృజినోగ్ర ◆ జలధరముల
గీ. మఱుఁగుపంచాక్షరీమహా ◆ మంత్రరాజ, గారుడక్షేత్రక్రియానాద ◆ గౌరవంబు
గాక చీకాకుసేయు నే ◆ లోకభీకర,ాతికల్మషభూతవా ◆ తాశనముల. 2153
క. ఇమ్మంత్రము ప్రణవసహో, దమ్ముగ జపియింప నదియ ◆ దక్షరమగు మీ
రిమ్మెయి భజియించిన నది, సన్మతమగు శంకరునకు ◆ సన్మునులారా.
సీమంతినీకల్యాణము, ఆ 2.

—◆ షడక్షరీమంత్రము ◆—

మ. కలుషధ్వాంతదివాకరం బమృతమా ◆ ర్గస్వచ్ఛదీపంబు ని
ష్కలతాపత్రయదావపావకము సం ◆ సారాబ్ధిపోతంబు ని
ర్మలకల్యాణఫలప్రదంబు విలస ◆ న్మంత్రాధిరాజంబునై
యలరున్ శైవషడక్షరంబు నిఖిలా ◆ మ్నాయస్తుత్యమై నిత్యమున్. 2154
ఆ. తారకలయందు శశిపోలెను ◆ తరువులందు, కల్పకము శైలములయందు ◆ కనకగిరియు
నరయ మంత్రంబులందు ష ◆ డక్షరంబు, శ్రీనిధి యనంగఁదగు ముని ◆ శ్రేష్ఠులార.
బ్రహ్మోత్తరఖండము, ఆ 1.

—◆ అష్టాక్షరీమంత్రము ◆—

క. శ్రీమహితాష్టాక్షరియను, నామంత్రము సర్వసింప ◆ నగు విప్రుల క
ష్టే మంత్రమష్టవర్ణప్రియాత్మకమై ప్రణవపూర్వ ◆ మై విలసిల్లున్. 2156
సీ. ప్రణవనైసర్గిక ◆ పరమార్థమౌ మంత్ర, మని చెప్పుదురు బుధు ◆ లన్యమంత్ర
ములకుఁ దత్ఫలప్రాప్తిఁ ◆ బొంది చెప్పఁగ శుభ, దంబును సుస్వభా ◆ వంబు లేదు
ప్రణవంబు సర్వమం ◆ త్రములకు నాయకం, బగు నాదియగుబ్రహ్మ ◆ మదియ చూడ
నొకటి రెండును సేను ◆ నొసరింప వర్ణము, లష్టాక్షరాఖ్యమై ◆ యతిశయిల్లు
గీ. నదియు నారాయణాహ్వయ ◆ మాత్మప్రణవ, మిది సమస్తశ్రుతితోఁ గూడ ◆ నెసక మెసఁగు
సర్వశుభదంబు సర్వార్థ ◆ సాధనంబు, సర్వదుఃఖాపహరణంబు ◆ సౌఖ్యకరము.
పద్మపురాణము, ఆ 5 ప 105.
క. ప్రణవాదిచేసి నారా, యణనామచతుర్థికుదిగ ◆ నటు మధ్యమునన్
బ్రణతిప్రకాశకంబగు, మణిమయశబ్దంబు జొనుప ◆ మంత్రము పుత్రా! 2158
క. ఈయష్టాక్షరిమంత్రము, ధీయుతులై పఠనసేయు ◆ ధృతిమంతులు మ
త్సాయుజ్యముక్తిఁ బొందుదు, రాయాసవిహీను లగుచు ◆ నతిమోదమునన్. 2159
మత్స్యపురాణము, ఆ 1 ప 120, 121.

—♦ తారకమంత్రము ♦—

క. తారకమంత్రం బెవ్వఁడు, సారెకు నొకనిముసమైన ♦ జప మొనరించున్
గోరిక మత్సన్నిధి నిం,పార మహాయుగసహస్ర ♦ మతఁడు వసించున్. 2160

సీ. దుర్గమపంకాబ్ధి ♦ నిర్గమింపఁగ ధాత్రి, తారకనామంబు ♦ తరణియెన్న
ఘోరసంసారాఘ ♦ గుల్మితవల్ తెగఁగోయ, నలతారకము నిశి ♦ తాసియెన్న
దారుణకరదురి ♦ తగహనంబుల కెల్ల, తారకనామంబు ♦ దావవహ్ని
ఘనకిల్బిషాద్రిసం ♦ ఘంబుల కవనిలో, తారకం బొగి వజ్ర ♦ ధారయెన్న
గీ. నహహ తారకమంత్రరా ♦ జాఖ్య మెసఁగు, గోరి జపియించువాఁడు స ♦ త్కోటులెన్న
మత్పదముఁ జెంది విబుధస ♦ న్మాన్యుఁ డగుచు, దివ్యకన్యాయుతుండు సం ♦ తృప్యసరణి.

కవిచకోరచంద్రోదయము, ఆ 4.

—♦ శంఖచక్రాంకితములు ♦—

సీ. అగ్నిసన్నిధినుండి ♦ యాజ్యంబు హోయుచుఁ దన్మంత్ర ♦ మునను వేయు
నెనిమిది యొండె నూ ♦ టెనిమిది యొండెను, వేల్చి తక్కిన వెల్ల ♦ విష్ణుమంత్ర
తతిచేతఁ బురుషసూ ♦ క్తముచేతఁ బాయసఘృతములఁ గొన్ని యా ♦ హుతులు వేల్చి
యయ్యగ్నిలోపల ♦ నయ్యెడఁ జక్రశంఖములు నిక్షేపించి ♦ క్రమముతోడ
గీ. మఱి పదకుండు నిరువది ♦ మార్లు వేల్చి, తప్తచక్రంబు నంత్రిపూ ♦ తముగ శిష్యు
కుడిభుజంబునఁ జక్రమ ♦ య్యెడమవలన, శంఖమును గాఁగ గురుఁడు గూ ♦ ర్చంగవలయు

క. ధరణీదేవుఁడు దగ సం,స్కారాగ్నులతప్తశంఖ ♦ చక్రాంకములం
గరమూలంబుల భక్తిని, ధరియించినయేని హరిప ♦ దంబునఁ జెందున్ 2163

ఆ. చక్రమైన శంఖ ♦ చక్రంబులైనఁ బం,చాయుధంబులైన ♦ నగ్నితప్త
ముగ భుజంబులందు ♦ మొగిఁబూని బ్రాహ్మణుఁ, డాచరింపవలయు ♦ నగ్నివిధుల.

క. చక్రాంకరహితుఁ డగుచుఁ ద్రి,విక్రముఁ బూజించునట్టి ♦ విప్రుని జపహో
మక్రతుపూజాధ్యయనా,దిక్రియలవి నిష్ఫలములు ♦ ధీవర తలఁపన్. 2165

క. ఉపనయనవేళఁ జాప,వ్యపగతహోమాగ్నిఁ గాఁచి ♦ యాతనిఁ జక్రాం
కపునీతుఁ జేసి పిమ్మట,నపరిమితబ్రహ్మకర్మ ♦ మగుఁ జేయింపన్. 2166

క. శ్రీకరచక్రాంకితులగు, లోకులు శుద్ధులు మహాత్మ ♦ లును నగుదురు వా
రీక్రియలు లేకయుండినఁ, బ్రాకృతు లన ధాత్రి నెన్నఁ ♦ బడుదురు మనుజుల్.

క. ఏయాశ్రమస్థుఁ డైనను, బాయక విప్రుండు విష్ణు ♦ పరుఁడై చక్రాం
కాయతనభుజుఁడు గాఁదగు, నీయర్థము శ్రుతులఁ జెప్పు ♦ నిందు నిభాస్యా. 2168

పద్మపురాణము, ఆ 5 ప 34, 58–69.

బ్రాహ్మణప్రభావము.

సీ. అనలంబు కరములఁ ♦ జవ్వనీదేవతల్, నయనయుగ్మంబున ♦ నలరుశశిధరుఁడు
మూర్ధభాగంబున ♦ మునుకొని నదు లెల్లఁ, బాదంబులందును ♦ బవనుఁ డాత్మఁ
జనకాత్మ హృత్పుష్కర♦పద్మమధ్యమమున, వరుణుం డురంబున ♦ వాసవుఁడు
కంఠభాగంబునఁ ♦ గంజాప్తుఁడును గుక్షి, నమరవర్గంబులు భుజా♦గ్రములయందు
గీ. శాస్త్ర్య లాఘాశజలతుహా♦స్థలమునందు, వనధు లెల్లను మోహనా♦వర్తములను
నందు రీరీతిఁ బద్మాసు♦రోత్తమాంగ, మందులను దేవసంఘముల్ ♦ సందడిలుచుం.
సీ. అడిగాక విను భూసు♦రాధిపదర్శనం, బతిసంభవపాప♦శితుకంబు
నాశీస్సు లీశ్వరా♦శీర్వాదములు వాంఛి, తార్థప్రదంబులై ♦ యలరుచుండుఁ
దెంపైనవసుధా ని♦లింపవందనముచేఁ, దనుకల్మషము లెల్లఁ ♦ దఱిఁగిపోవు
నిట్టుతిట్టిజగంబు♦లెల్లఁ బావనములుఁ, గావించుచుండుగు ♦ ధీవరేణ్య
గీ. కోటిజన్మములకుఁగాని ♦ నూటిపడదు, విప్రజన్మంబు వసుధను ♦ విప్రుఁ డయ్యు
విష్ణుపాదాంబురుహభక్తి ♦ విడిచె నేని, యలనికిన్నను శ్వపచుఁ డ♦త్యధికుఁ డరయ
మత్స్యపురాణము, ఆ 2 ప 126-131.
క. దైవాధీనము త్రిజగము. దైవము తన్మంత్రవశము ♦ తన్మంత్రము భూ
దేవతలచేతిజగుటను, దైవములకు దైవతములు ♦ ధరణీదివిజుల్. 2171
సీ. రాజద్వివేకమ♦హీజనాళికి నెల్లఁ, బుణ్యచరిత్రుండు ♦ భూసురుండు
అతులితాగామిసం♦చిత సటత్ప్రారబ్ధ, భూతసంవేద్యుండు ♦ భూసురుండు
యజనాధ్యయనసుక♦ర్మాచరణాతి వి,లాసవిభ్రాంతుండు ♦ భూసురుండు
వరతపోనైష్ఠికో♦త్కృష్టస్పృహాతాంచితో,ల్లాసమానధనుఁడు ♦ భూసురుండు
గీ. భూరికరుణాసముద్రుండు ♦ భూసురుండు, భోగశక్రసమానుండు ♦ భూసురుండు
భూమిభృద్వరసేవ్యుండు ♦ భూసురుండు, భాసురాంబురుహాప్తుండు ♦ భూసురుండు
సత్యభామాపరిణయము, ఆ 1.
సీ. ఆకొన్నసురలెల్ల ♦ ననుదినం బెవ్వరి, క్రతుశాలపంచలఁ ♦ గాచియుంద్రు
భజియింతు రెవ్వాని ♦ భవనముల్ ప్రతిమాస,మును పితృదేవతల్ ♦ భుక్తిఁ గోరి
సకలభూతంబులు ♦ సంతృప్తిఁ జెందు నెవ్వాని సేయఁదగు బలి♦హారణసిద్ధి
సర్వోపచారంబు ♦ లక్రాంతమును బూజలందు నెవ్వ రొనర్తు ♦ రవ్వారీతి
గీ. వేదశాస్త్రంబు లెరిచే ♦ వెలయుచుండు, నెంచు నెవ్వరిదినచర్య ♦ స్మృతిచయంబు
లర్కుజము మిచ్చు నెవ్వరి ♦ యఘ్యతోయ,మట్టి విప్రుల కెన రెవ్వ♦రఖిలమునను.
దశావతారచరిత్రము, ఆ 3.

—♦ బ్రాహ్మణపూజాఫలము. ♦—

సీ. బ్రాహ్మణులకుఁ బద్మా♦భ్యంగముఁ జేసిన, బహుళతీర్థస్నాన♦ఫలము దొరకు
ధరణిదేవతలకుఁ ♦ దలయంటు నూనెండ్లు, గంగ నాడినయట్టి ♦ ఘనత యబ్బు
సర్వసురేశుల♦కుష్ణోదకము వోయు, వంశంబునకు బ్రహ్మ♦వసతిగలుగు
విప్రుల కామదా♦విసరంబు మాన్పిన, దివిజనాయకుఁగూడి ♦ తిరుగవచ్చు
గీ. పుడమివేల్పుల కిఁడ్లిచ్చు ♦ పుణ్యశాలి, కశ్వమేధం బొనర్చిన♦యట్టి సుకృత
మొదవుఁబాఁపలకునుబాఁడి♦ మొదవులిచ్చు,సత్యలోకంబు గలుగు ని♦శ్చయము గాఁగ.

శివధర్మము, ఆ 2.

—♦ బ్రాహ్మణతిరస్కారదోషము. ♦—

సీ. జన్మాతిశయదుఃఖ♦జలచంద్రయోగంబు, వంశసస్యక్షేత్ర♦వగ్రహంబు
దారిద్ర్యలతికావి♦తానదోహదకేళి, ఘనకష్టజీవన♦కారణంబు
దురితోపదేశ స♦ద్గురుమంత్రసాతంబు, మిథ్యాపవాద స♦మృద్ధికారి
దైన్యగుణాభీష్ట ♦ దైవసాక్షాత్కార, మజ్ఞానదీపతై♦లాభివృద్ధి
గీ. శోకభయతాపహైన్యఘం♦టాపథంబు, పరమకారుణ్యకీర్తిశాం♦భవిపదంబు
ప్రాణహరణంబు బ్రాహ్మణ♦పరిభవం బ,నంగ విప్రాపకార మొ♦న్నంగ నేల.
గీ. సగర దశరథ పాండు త్రి♦శంకు నహుష,నృగ వినయ పౌత్రి కర్ణాది♦నిపుణమతుల
కథలు చంద్రేంద్రమూర్తుల♦కథలు వినఁడొ, తెలిసి విప్రాపకృతి కెట్లు♦ తెగువ జేసె.

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 5.

—♦ బ్రాహ్మణవిత్తాపహరణము. ♦—

క. దురితము లనేకములు గల,వరయఁగ లోకమున వాని ♦ యన్నిటికంటెన్
ధరణిసురధనము పాపపుఁ, దెరువునఁ గొను టధిక మంత్రుకు ♦ ధీరవిచారా. 2177
క. భూసురధనాపహరణము, సేసినఁ గులనాశ మగుట ♦ సిద్ధము దానం
జేసి యగును జండాలత్వాసంగము నపరభవము♦నందు నరేంద్రా. 2178

భారతము, అను. ఆ 4 పద్య 43, 44.

సీ. నరనాథకులకాన♦నము దహించుటకును, నవనీసురులవిత్త ♦ మగ్నికీల
జననాయకుల నిజై♦శ్వర్యాబ్ధినింకింప, బ్రాహ్మణక్షేత్రంబు ♦ బాడబంబు
పార్థివోత్తముల సం♦పచ్ఛైలములఁ గూల్ప, భూసురధనము దం♦భోళిధార
జగతీవరులకీర్తి♦చంద్రికమాప విప్రోత్తముల ధనము నూ♦ర్యోదయంబు
తే. విప్రితతిసొమ్ముకంటెను ♦ విషము మేలు, గరళమునకును బ్రతిక్రియ ♦ గలదు గాని
దాని మాన్పంగ భువి నౌష♦ధములు లేవు, గాన బ్రాహ్మణు నిలువుకు ♦ గామపతికి

క. ఎఱుఁగమి నైనను భూసుర,వసులధనం బపహరింప♦వలదను తలఁకన్
మఱపున ననలము ముట్టిన, దరికొని వెసఁ గాల్పకున్నె ♦ తన నెఱియఁగన్. 2180
భాగవతము, ఆ 10 వ 478, 479.

—♦ గోప్రభావము. ♦—

క. అరుణాంశుధవళ మేచక ధూ,సరవర్ణాకలితగోవి♦మయదానంబుల్
ఖరకరసురపాగ్ని పవన, వరలోక సుఖముల నిచ్చు ♦ వసుధాధీశా. 2181
క. ధేనుపరిమాణ యగు తిల,ధేనువు నిచ్చిననరుండు ♦ దీప్తుం డగుఁ బ్ర
హ్మానూనలోక సంవా,సానందోన్నతిఁ జరించు ♦ సప్రతిహతుఁ డై. 2182
క. విను గోవులను బ్రభాతం,బునఁ దలఁచుట తద్గుణములు ♦ వొగడుట భక్తిం
గనుఁగొనుట యధికపుణ్యం,బని యెఱిఁగింపుము జనములకు ♦ నాగమఫణితుల్.
ఆ. కిట్టనంబు గోశ♦కృన్మూత్రత్రయముల కేశపకటు సకలమాంస♦భక్షి కైన
ఘోరపాప మంత్రము ♦ గోమాంసభక్షుణ, మజ్జసంభవాదు♦లైన సురలు. 21 84
క. జనములు దుస్స్వప్నంబులు, గని గోకీర్తనము సేయఁ♦గాఁ దద్దురితం
బునఁ బొరయరు గోమయయుత, వినుతాంబుస్నాన మతిప♦విత్రం బనఘా. 2185
చ. పరమపవిత్రముల్ యజన♦భోజనముల్ దము విన్నఁ జూచినన్
దురితచయంబులం దొలఁగఁ♦ద్రోవఁగఁ జాలుఁ బ్రదానకర్తకు
త్తర తిలాభవైభవము ♦ తంగెటిజున్ను గఁజేయు గోవు తె
న్వాగ దగఁ దానిఁ గొల్చు నని♦వారణఁ జొత్తురు వారు నాకమున్. 2186
సీ. ఆననంబునను జి♦హ్వాగ్ర శృంగముల బల, శైరి రంధ్రంబుల ♦ మారుతుండు
గళదంబునందు శ్రీ♦కంఠుండు పదముల, యందు మరుద్గణ ♦ మనఘ కుక్షి
వహ్ని చన్నుల సర♦స్వతి పేడఁ బంచిత,శుకలక్ష్మి యమగిరి♦యను గ్రీవమున
రుధిరంబునందుఁ జం♦ద్రుఁడు హృదయంబున, భగుఁ డనుదేవత ♦ పాల వేధ
గీ. వెండ్రుకలయం దనుస్తాఁ♦వితతి దోఁక, ధర్ముఁ దక్షుల సూర్యేందు♦లర్మ్మమునఁ డ
పంబు సిద్ధి తేజము సంధి♦పట్లు పిశ్రులునికి గల దటె గోవు సే♦వనఁగవచ్చు.
భారతము, అను. ఆ 8 పద్య 31-60

—♦ కపిలగోలక్షణాదులు. ♦—

గీ. కపిల యిచ్చినవానిని♦కామ నిజము, గొన్నవానిని బ్రహ్మహత్య♦కుఁడుగఁ జేయు
నీవుఁ గపిలాసమన్వితా♦నిరతమాన్య,సుండ వగు టెంతయును మేలు ♦ సుచరితాత్మ.
సీ. కన్నశృంగాక్షిఖురనాసి♦కాపుటములు, గపిలములుగుత్తుకయునుసు♦మ్మములు గవిల
పట్టు బొంగను నెం జైనొక♦పట్టు కపిల,మైనఁ గపిలాత్మగుణములు ♦ కనఁదగు చాలు.

క. మే నెల్లఁ గపిల యైనను, దానిం జెప్పంగ నేల ♦ తగదు కపిలలన్
మానితగుణ పిపికి గుడువఁగా నెపనికైనఁ గాడి ♦ గట్టిన నెటికన్. 2190

ఆ. కాలఁ గేలఁ గోలఁ ♦ గపిల దండించిన, నరకవాసమునకు ♦ నరుఁగవలయుఁ
బూరి నీరు లెస్స ♦ యారసి యగ్గోవు, సత్కరింప సుగతి ♦ సంభవించు. 2191

క. అనఘ కపిలాప్రదానం, బునకు ఫలం బిట్టి దనఁగఁ ♦ జోలునె కమలా
సనుఁడు మహానందప్రద, మని వెలుచుచుఁ జెప్పె దాని ♦ నటు రేమందున్. 2192

భారతము, ఆను. ఆ 3 పద్య 103-108

గోలోకము.

సీ. ప్రవహించు నెచ్చోటఁ ♦ బరిపూర్ణసంపదఁ, దొలుకాడుచు నపార ♦ దుగ్ధనదులు
నవరిల్లు నెచ్చోట ♦ జర దగ్గఱఁగనీక, సంతతయౌవన ♦ సౌష్ఠవంబు
లలరొందు నెచ్చోట ♦ నాజ్యనిర్ఝరులతో, బహుసంఖ్యఁ బాయస ♦ పర్వతములు
బెడఁగొందు నెచ్చోటఁ ♦ గడచుయెంతయు లేమి, సామగ్రిశుభవస్తు ♦ సంచయంబు
గీ. నట్టి గోలోకమునయందు ♦ నధివసింతు, రభవుచేఁ బ్రొద్దుప్రొద్దునె ♦ య్యంబుఁ గనుచు
నలఘుమూర్తులు గోమాతృ ♦ కలు సుశీల, యాదిగాఁగల పరమక ♦ ల్యాణనిధులు.

కాశీఖండము, ఆ 2 ప 28.

విఘ్నేశ్వరపూజ.

సీ. ఉండ్రాలు మాఁబిండి ♦ పుండ్రేక్షులును దేనె, యనఁటిపండ్లును బూరె ♦ యలు ఘృతంబు
పెసరుఁబప్పును బాలుఁ ♦ బెరుఁగు గోగిరంబులు, పాయసాన్నంబులుఁ ♦ బానకములు
నారికేళంపుబొం ♦ డాలు మీఁగడయును, నవదధిపిండఖం ♦ డాల్ గుడుములు
లడ్డువంబులు చక్కె ♦ లాలు మోరుండలు, ఖండంబు చలిమిడి ♦ మండపప్పు
గీ. లాదిగా భక్ష్యభోజ్య లే ♦ హ్యాదులైన, బహుపదార్థంబు లర్పించి ♦ ప్రీతులైరి
(వేలుపులు రాక్షసులును నా ♦ విఘ్నపతికి, దుగ్ధపాథోధిమథనో ♦ ద్యోగవేళ.)

హరవిలాసము, ఆ 6 ప 55.

శనివారవ్రతము.

మ. శనివారోత్సవ మాచరించె ముని శి ♦ ష్యవ్రాతముం దానుఁ గ
మ్మని పణ్యారముతోడఁ బూరెగమితో ♦ మండెంగ తండంబుతో
ననుఁగుంబాసెముతోడఁ బొండుకలమా ♦ హారంబుతో నేతితో
ఘనరంభాఫలఖండశర్కరలతోఁ ♦ గారుణ్యపాథోధికిన్. 2195

భీమేశ్వరపురాణము, ఆ 2 పద్య 67.

—♦ ఆదివారవ్రతము. ♦—

క. నరుఁడు రవివాసరంబున, నియమాలు భుజించెనేని ♦ హ్యాతపుణ్యుఁడై
నిరయస్థితుఁ డగును వ్యాధ్యాపరిగతుఁడగు బ్రహ్మకల్ప ♦ పర్యంతంబున్. 2196
క. దినకరుఁ డుదయింపకమును, జనుఁ డినవాసరమునందు ♦ స్నానముఁ గావిం
చిన నడఁగుఁ దొంటియేనిమిది, దినములఁ జేసిన యఘంబు ♦ ధీరవరేణ్యా. 2197
గీ. భానువారవ్యతీపాత ♦ పర్వసంక్రమణములం జేకభుక్త ♦ సమాచరణము
వెలయుఁ గంగానదీస్నాన ♦ ఫలదమగుచు, నిరయమిషమాలుఁ గుడిచిన ♦ నరుఁడువొందు.
గీ. రవిదినంబున నావినా ♦ రాయణుండు, సర్వగతుఁడై వినిర్మల ♦ స్వాంతుఁ డగుచు
నుండుఁ గావున సేతద్వ్ర ♦ తోత్తమమున, నతని నర్చింప శుభఫలో ♦ న్నతులొసంగు.
శైవధర్మములు, అ. సు. ఆ 6 పే 141.

—♦ సోమవారవ్రతము. ♦—

గీ. అమృతకరవాసరమున నప ♦ రాహ్ణవేళ, హరునిఁ బూజించి భోజనం ♦ బాచరించి
మాపు భుజియింపకుండిన ♦ మానులార, సద్వ్రతమె యందు తన్యప ♦ తుంబునందు.
గీ. ఇందువాసరమునను రా ♦ త్రిదివసంబు, భోజనము మాని హరుపదాం ♦ భోజపూజ
చేసిమఱునాఁడు పారణ ♦ జేసె నేని, నుత్తమోత్తమమంత్రుఁడౌ ♦ లోకమతమున.
సీమంతినీకళ్యాణము, ఆ 1.

సీ. సోమవారవ్రత ♦ స్ఫుటభానుబింబంబు, పుణ్యవారిజన ము ♦ ద్బోధకంబు
సోమవారవ్రత ♦ భీమజీమూతంబు, పాపదావానల ♦ భంజనంబు
సోమవారవ్రత ♦ సురభూజరాజంబు, కామితఫలదాన ♦ కారణంబు
సోమవారవ్రతా ♦ శుగమహావేగంబు, దారిద్ర్యజలదవి ♦ ద్రావకంబు.
గీ. సోమవారమహావ్రత ♦ కామవిశిఖ, సముదయంబు నసర్గదు ♦ గ్ధమనదాప
వర్గలక్ష్మీవధూమనో ♦ వారిరుహ వశీకరణకారణంబు రా ♦ జీవగంధి. 2222
సీ. ఊర్వీసురప్సూఁడ ♦ ఖర్వగీర్త్యైశ్వర్య, విద్యానవద్యుఁడై ♦ వెలయుచుండు
రాజనందనుఁ డన్య ♦ రాజపూజితపదాం, భోజవిభ్రాజిత ♦ స్ఫురణఁ గాంచు
నూరుసంభవుఁడు ని ♦ త్యోర్యహేమేరుసమాన, చారుకాంచనరాశి ♦ సంగ్రహించు
శూద్రుండు సద్ద్విజా ♦ న్నిద్రసేవాహూప, భద్రవద్రిమ్యవై ♦ భవముఁ గాంచు
గీ. సతులు పతివల్లభత్వంబు ♦ సంగ్రహింతు, రతివ యతివాంఛితార్థంబు ♦ లందుచుందు
రనములలొకెల్ల సౌఖ్యభా ♦ జనములగును, దధ్యముగ సోమవారవ్ర ♦ తంబుచేత. 2223
సీమంతినీకళ్యాణము, ఆ 2.

సీ. సోమవారమున వి♦శుద్ధమనస్కుఁడై, దివసం బుపవసించి ♦ శివుని సోమ
ఖండవతంసు శం♦కరు మహాదేవుని, గౌరీశు రుద్రసూ♦క్తముల నొండె
వామదేవాదిమ♦హామంత్రముల నొండె, నభిషిక్తుఁ జేసి పు♦ష్పాక్షతముల
నర్చించి గీతనృ♦త్యపురాణగోష్ఠుల, సేవింప సంతుష్టిఁ ♦ జెందియతఁడు
గీ. వాంఛితార్థము లొసఁగునీ♦వ్రతము సర్వ, కామదము దోషహరము న♦క్తముగ దీని
నుపవసించిన శంభుసా♦యుజ్య మబ్బు నవనిపవరేణ్య పాండవే♦యాగ్రగణ్య.

శివధర్మములు అ. సు. ఆ 6 పే 140.

—♦ ఏకాదశీవ్రతము. ♦—

సీ. పరుల నిందింపక ♦ పాషండజనగోష్ఠి, సలుపక యనృతభా♦షణము లాడ
కాగ్రహింపక శూద్రు♦నంటు కింటనెయుండి, లలనతోఁ గలయక ♦ న్యులకు నెగ్గు
సేయక దుర్జన♦శ్రేణిసంగతిఁబోక, క్రయవిక్రయాదుల ♦ కసనిపడక
కోర్కులు మదిఁబుట్ట♦కుండ నిద్రింపక, యనుచితకర్మము♦ లాచరింప
గీ. కమలనాభుఁడై యచ్యు♦తావతార, కథలు సద్భక్తి వినుచు భా♦గవతజనుల
సంగడంబునఁ గాలంబు ♦ జరుపవలయు, హరిదినంబున నుపవాసి♦యైనయతఁడు.

శ్రీరంగమహాత్మ్యము, ఆ 5 ప 130.

సీ. దశమినాఁ డేకభు♦క్తముచేసి దేవగృ, హమున నధశ్శాయి ♦ యగుచు వేడ్క
నిద్రించి మఱునాఁడు ♦ నియతుఁడై యేకాద,శీదినంబునను రా♦జీవనేత్రుఁ
దలఁచుచు నిమ్నగా ♦ జలకృతస్నానుఁడై, విమలుఁడై సంధ్యాది♦విధులఁ దీర్చి
లీలతో గోమయ♦లిప్తస్థలంబునఁ, బద్మనాభాకృతి♦ప్రతిమ నిలిపి
గీ. యందు భావించి లక్ష్మీశు ♦ నావహించి, పుష్పచందనములచేతఁ ♦ బూజ చేసి
భక్తి నైవేద్య మర్పించి ♦ ప్రస్తుతించి, యతిముదంబున దా నమ♦స్కృతులొనర్చి
ఆ. విష్ణుకథలచేత ♦ వితతవర్తనవాద్య, గీతనుతులు నెలఁగఁ ♦ బ్రీతితోడ
జాగరంబుచేసి ♦ చతురతవారాత్రి, గడపవలయునిట్లు ♦ గిరిసుమెఱయ. 2227
క. హరివాసరమున నన్నము, పరితృప్తిఁ భుజించువెల్లఁ ♦ బానగృహమునన్
సురతోడుత గోమాంసము, వెలివక భుజియించునట్లు ♦ వీక్షింపంగన్. 2228
ఆ. అనుపనీతులగుచు ♦ నజ్ఞులై తిరిగెడు, పంచవత్సరముల ♦ బాలకులకు
వృద్ధరోగులకును ♦ వీక్షింపఁ జెందదు, విష్ణువాసరాన్న♦ వృజిన మరయ. 2229
సీ. భూదేవగురువిత్త♦ములు హరించిననైన, సంతతానాచార ♦ సహితుఁడైన
బ్రహ్మహత్యాదిపా♦పములఁ జెందిననైన, గురుభామినీబాల♦గోఘ్నుఁడైనఁ

జండాల కామినీ ◆ సంగతుండైనను, దబుచు గమ్యపపానని రతుఁడైనఁ
దత్త్రి దండ్రి ◆ ద్వేషించువాఁడైనఁ, గొఘోవంద మార్గసం◆ గరితుఁడైన
గీ. నఖిలదోషాశ్రయుండైన ◆ యట్టినరుఁడు, సుస్థిరంబగుబుద్ధిచే ◆ సొంపు మిగిలి
యొక్క హరివాసరంబున ◆ నుపవసింప, గలుగు నతనికి లక్ష్మీశ ◆ నిలయ మహహ.
క. పతియనుమతి గలిగినచో, వ్రతములు సతి కాచరింప ◆ వచ్చును లక్ష్మీ
పతివాసరోపవాసవ్రతమునకుం బతియనుజ్ఞ ◆ వలవదు తలఁపన్. 2231
క. పరమంబగుసద్భక్తిని, బుధుమం డొక హరియాత్ర ◆ పోయిననైనన్
హరిపూజయు నుపవాసము, హరిదినమునఁ జేయవలయు ◆ సతివల కెల్లన్. 2232
మత్స్యపురాణము, ఆ 4 ప 156-169, ఆ 5 23-26.
సీ. తల్లివంకను పది ◆ తరములవారును, తండ్రివంకను పది ◆ తరము లాలి
వెసఁ బదితరములు ◆ లెక్కింప దనతోడ, నొక్కొక్కరి నేకాదశి ◆ నుపవసించు
పుణ్యశీలుఁడు దేవ ◆ పూజితుఁడై విష్ణు, ధామంబునకు నేఁగి ◆ తనరుచుండు
బాల్యయౌవనవృద్ధ ◆ భావంబులను నెప్పుడైన నేకాదశి ◆ యందు నొక్క
గీ. పూట యుపవాస మొనరించు ◆ జనుఁడు పాపమాచరించియు నిశ్చల ◆ హరిపదంబుఁ
జేరు నేకాదశిని రియా ◆ ర్జితమహాఘ, తతులఁ దొలఁగు నేకాదశీ ◆ వ్రతముకతన.
బ్రాహ్మపీమాహాత్మ్యము, ఆ 3 ప 54.
సీ. అమితపాపౌఘవ ◆ నాటవీఘనదావ, శిఖికీల యేకాద ◆ శీవ్రతంబు
దర్పితాహితదైత్య ◆ దళనోగ్రవిష్ణుకా, ర్యేయకం బేకాద ◆ శీవ్రతంబు
కఠినపాతకసము ◆ త్కరకేకలోక ఘు, గ్జిహ్మగం బేకాద ◆ శీవ్రతంబు
సంసారసంతాప ◆ సంతప్తమానసో, జ్జీవనం బేకాద ◆ శీవ్రతంబు
గీ. సుప్రభాకల్ప మేకాద ◆ శీవ్రతంబు, చిరశుభాకార మేకాద ◆ శీవ్రతంబు
చిన్మయానంద మేకాద ◆ శీవ్రతంబు, శ్రీసముంచిత మేకాద ◆ శీవ్రతంబు. 2234
సీ. పతికార్యభారసం ◆ భ్రమవశంబుననైన, నాఁకలి లేకైన ◆ నరుచినైన
భామినీవిరహసం ◆ ప్రాప్తి నొందుటనైన, నలిన మబ్బకయైన ◆ నలుక నైన
వృథావినోదని ◆ మిత్తము లందైన, వ్యసనంబు నందైన ◆ వనట నైన
దారుణజ్వరపీడఁ ◆ దగులుట నైన సంగర మొనర్చుటనైన ◆ గఱపునందు
గీ. నైన హరివాసరమునాఁడ ◆ హర్నిశంబుఁ, జాల నుపవాసంబు ◆ సంఘటించె
నేని నాపుణ్యునకుఁ గల్గు ◆ నెప్డు నిది ద్వ్యర్చ్య శ్రీహరి వైకుంఠ ◆ నగరసుఖము. 2235

క. శ్వానామిషభక్షకునకు, నైనను నిష్కృతులు గలవు ◆ హరిదినమునన్
నానక భుజించుదోషికి, నేనిష్కృతి గలుగ నేర ◆ దిదవంశోపస్థీ. 2236

సీ. రాజపూయాదిస ◆ త్క్రితుదీక్షులందైన, మసువ యేకాదశి ◆ మానరాదు
కళ్యాణకమనీషు ◆ కాలంబులందైన, వనిత యేకాదశి ◆ వదలరాదు
పితృదేవతాసమం ◆ తితపూజలందైన, వెలది యేకాదశి ◆ విడువరాదు
జాతనానాశకమృత ◆ సూతకంబులనైన, నువిద యేకాదశి ◆ సుడుగరాదు

గీ. బాలురకు వృద్ధులకు గర్భ ◆ భారవాహ, తరుణులకు రోగులకు నౌష ◆ ధక్రియానిరతులకునైన వర్జింప ◆ నీతిగాదు, సితకరానన యేకాద ◆ శీవ్రతంబు. 2237

రుక్మాంగదచరిత్రము, ఆ 1, 5.

ఆ. ఎనయు నేరికైన ◆ నేకాదశీతిథి, మిగిలి తల్లిదండ్రి ◆ మృతదినంబు
వచ్చెనేని నాడు ◆ వలవదాద్వాదశి, జేయు టగ్ర మండ్రి ◆ శిష్టజనులు.

ఆ. దశమి కలయకుండ ◆ దనరునేకాదశి, నుపవసింపవలయు ◆ నుదయవేళ
దశమికలిగెనేని ◆ ద్వాదశియందైననుపవసించుటయును ◆ త్తమంబు. 2238

పద్మపురాణము, ఉ. ఆ 6 ప 143-147.

—◆ ద్వాదశీవ్రతము. ◆—

ఆ. ద్వాదశిని రమేశు ◆ దగుభక్తి నెప్పుడు, బూజ సేయునట్టి ◆ పుణ్యయుతుల
సప్తజన్మదోష ◆ సంచయం బంతయు, నణగు దక్షిణంబ ◆ యంబుజాక్షి.

క. తులశీసమ్మిశ్రితమగు, జలమున మజ్జనము చేసి ◆ సమ్యగ్విధిని
శ్చలమతితో బితృతర్పణములు సేసియు బిదప హరిని ◆ బూజింపదగున్. 2239

పద్మపురాణము, ఉ. ఆ 6 ప 142, 149.

గీ. భాగవతసంగమునకు న ◆ పారమైన, వత్సరంబున గంధమా ◆ ల్యోపచార
విధుల భుజియింపజేసి తా ◆ వ్వేమకనున్న, శేష మిల్లాలు దాను భు ◆ జింపవలయు

శ్రీరంగమాహాత్మ్యము, ఆ 8.

—◆ శనిత్రయోదశీవ్రతము. ◆—

ఉ. ప్రవిమలకృష్ణపక్షమున ◆ భద్రకరంబు శనిత్రయోదశీ
దివసముగాన నందు సుమ ◆ తిన్ శివపూజన మాచరించుచున్
నవులు మహేశుసత్కరుణ ◆ నాగతురంగరథాధిరాజ్యవై
భవములు జెందియుందురు నృ ◆ పాలవరా భజింపు డీవ్రతన్. 2241

హరిమాహాత్మ్యఖండము, ఆ. 2.

ఉ. కోటిమహావ్రతంబులును ♦ కోటిశతంబు విశిష్టదానముల్
కోటిసహస్రయాగములు ♦ కోటిశతాయుతతీర్థసేవలున్
పాటలగంధి పంకరుహ♦బాంధవసూను తిశత్రయోదశిన్
హాటకశైలచాపధరు♦నర్చన సేయుట కోటిసాటియే. 2243

సీమంతినీకళ్యాణము, ఆ ౩.

—♦ సప్తమీవ్రతము. ♦—

ఆ. షష్ఠి నుపవసించి ♦ సప్తమీతిథి నోషు, తెలుగు వినుము బిల్వ♦తరువు మొదట
గోకసైనయరఁగు ♦ సవరించి లక్ష్మీసమేతు శౌరినందు♦మీఁద నునిచి. 2245

క. కూర్మెండుజలములు నించిన, హైమంబగుపాత్రియందు ♦ నలరు లునిచి ది
గ్భాగముల నాలుగు కలశము, లామేర యమర్చి యంబు ♦ లమరించి తగన్.

క. జడ నష్ట తిలలు బసప్రం, బొడిధాన్యముఁ బెంచి మట్టి♦మూఁకుడులందున్
గుడమును జేసియు పాలుస్, బొడిశర్కర యునిచి విప్ర♦పూర్ణాంగనలన్. 2247

క. ఎనిమిది వాయనముల గొక, తొమ్మనముద్రఁ నమర్చి పూజలిచ్చి రొసఁగి భో
జన మిడి కలశప్రతిమల, సెనయ రఘువ శౌరి నావ♦హింపఁగవలయున్. 2248

క. పూజించి పెక్కులగు నీరాజనములు వారతులును ♦ రచనలు పాటల్
శ్రీజానిఁ దదాష్టాక్షర, పూజారాధనలఁ బ్రీతిఁ ♦ బొదలింపఁదగున్. 2249

గీ. ఉదితతో శాంతి దినమెల్ల ♦ నుపవసించి,దక్షిణ లొసంగి మంగళ♦వాయకంబు
సప్తమీవ్రత మీరీతి ♦ జరుపవలయుఁ, జేసి మఱునాఁడు పారణ ♦ సేయవలయు.

శ్రీరంగమాహాత్మ్యము, ఆ 8.

—♦ అష్టమీవ్రతము. ♦—

గీ. అష్టమీవ్రత మెట్లన్న ♦ నష్టదళము, లలరఁ బద్మంబు తండులం♦బుల నమర్చి
పూజ లొనరించి మెట్టుల♦పాదుపు సొంపుఁ,దనర నొక హోమకుండమ♦త్తతి నమర్చి

క. దుత్తాపప్రసవముగతి, నత్తుగడన్ హేమనాళ♦మలరించి కడున్
జిత్తులు దర్భలు నమరిచి, యత్తతి బెడిదముగ జ్వాల♦ లల్లాడుతతిన్. 2252

క. జ్వాలామధ్యంబున లక్ష్మీలోలుని యుగ్రనార♦సింహుని గలుగన్
మేలెంచి తలఁపునిలిపి తద్యాళుని బ్రీణవోక్తి వహ్ని♦సట నిల్పవగున్. 2253

గీ. అగ్ని నిప్రతిష్ఠఁజేసి పూ♦ర్వాగ్రములుగ, దర్భ లమరించి తత్ప్రియా♦ద్రవ్య మెల్ల
[illegible]దనుంచి వేల్చి ♦ యిధ్మమాజ్యముల హవిస్సునహోమంబు ♦ దనరఁజేసి

గీ. ఆయు[illegible]చి కలికితో♦ర్యలు వేఁడి, బిల్వదళముల సజలునో♦పెట్టి నత్త

రేనిష్పృతమైన తిలలుశంబూని తిప్పతీగె నష్టమృత్యుభయవు నణిల్ల వేల్వ. 2255

క. సంపదలు వేఁడువారును, సంపెఁగపువ్వులను వేల్వఁజను వైరుల ని
ర్జించుటకు నెఱ్ఱగన్నేరు, లింపున హోమంబు సేయ నెసఁగు మునీంద్రా. 2256

క. మారణహోమంబునకున్, గారణ మావాలు వేశ కాయలజిగురున్
మారీచ మాత్మ నెమకయు, గారంబులు తవుడు మొదలుగా వేల్వనగున్. 2257

క. చిత్తభ్రమ నొందఁగ నున్మత్తులు దామనలచేత మెలఁతిలవలపున్
బత్తియు స్తంభనమోహన, వృత్తాదులకొఱకు నిటుల వేలువఁగఁదగున్. 2258

క. కదళీఫలములు వేల్చిన, యది నృపవశ్యమగు వేశియాహుతు లిడవేల్
పదివేలు నైదువేలున్, గుదురుగఁ జేయవలెఁ గోరు కోరకోలందిన్. 2259

క. ఆకలశోదకములచే, శ్రీకరముగ స్నానమపుడు చేసి నివాళుల్
గైకొని వ్రతము సమాప్తిగ, నేకడ సంకల్పసిద్ధి నెసఁగుచునుండున్. 2260

శ్రీరంగమాహాత్మ్యము, ఆ 8.

నవమీవ్రతము.

ఉ. నేయును బాలునుం జెఱఁగు నించినపాత్రలు వాయనంబుగాఁ
జేయుచు దాన మీవలయుఁ జేకొని యేవుకుపేరఁటాండ్రికున్
బాయక వారిశల్లభులపంక్తిని భోజన మాచరింపఁగాఁ
జేయుట యొప్పుఁదన్ నవమి సిద్ధము లిట్టి క్రతుప్రకారముల్. 2261

శ్రీరంగమాహాత్మ్యము, ఆ 8.

దశమీవ్రతము.

చ. దశమిని దండ్రిసోదరియుఁ దల్లియు మున్నగువారిలోపలన్
గుశలముఁ గోరి కన్యకలకున్ వ్రతముల్ నడిపింప నొప్పుఁ దా
రశనము మాని యానవమి యందుపవాసముఁ జేసి యిందిరా
వశుని దలంచి కుంభము నవారిగ నుంచఁ దగున్ యథస్స్థలిన్. 2262

గీ. హృద్యమైనగుడాన్నమై నేద్య మిచ్చి, తిలలు మండలమున నుంచి తల సితాక్షు
దళసరోజంబు వ్రాసి యందు తకుని గమల, భద్రికర్ణిక నావహించి సంగవముయు.

క. మొదలన్ గలశముపై శ్రీసదనుని బంచాయుధము లెసంగించి ముదం
బొదవ నిరుగడలఁ బూజలు, సదమలమతిఁ జేయవలయుఁ జక్కనివిధులన్.

గీ. తనమనోబుద్ధ్యహంకారతతులఁ గూర్చి, కాలమూర్తిని లక్ష్మీశుఁగాఁ దలంచి
కల్పశనిషితాయథాథాంఛితుఁగాఁగ నాత్మ, భావనముఁ జేసి కాంచనప్రతిమనునిచి

క. పేదలు విప్రకుటుంబి స్వగృహమున వెలిగించి యధిక • మగుదక్షిణతో
శ్రీరంగఘృత ప్రతిమా దానము నొసర్చి విప్ర • మండలి కెల్లన్. 2266

సీ. కామితాన్నంబు లిడి యుండు • కలశవారిచేత నభిషిక్తుఁడై యన్న • శేష పాత్రము
శాంతపాత్రముఁగా పిభుజియించుఁ • బాయసమును నాతఁడు వభివృద్ధియగుసిరు • లతిశయిల్లు

శ్రీరంగమాహాత్మ్యము, ఆ 8.

—• చైత్రమాసవ్రతము. •—

మ. మాసంబున చైత్ర శుద్ధపదితో • మర్త్యుండు సుస్నాతుఁడై
సాంచైత్రం గల పారణంబున • స్సౌమంగళ్యలీలన్ యథా
విధిఁ బూజించి సుధాన్న పాయసము నైవే • ద్యంబు గావించి యి
ట్లధికత చైత్రవ్రతంబు సల్పి మఱి యు • ష్ట్రాన్నంబు విప్రాళికిన్. 2268

పద్మపురాణము, ఆ 11 ప 43.

—• వైశాఖమాసవ్రతము. •—

తే. కోరి వైశాఖమున నవ • వారిజముల, విష్ణుఁ బూజించి యుపచార • విధు లొనర్చి
పానకంబును దధ్యన్న భూరిపాత్రతతియు నుపవీత మిచ్చి వ్ర • తంబు సలిపి.

పద్మపురాణము, ఆ 11 ప 45.

క. మాసాంతంబున విష్ణు స్తోత్రా నొనరించి పరమ • భాగవతుల త
ల్లా సముల భోజన మిడ్డ, నా సుకృతికిఁ గలుగు మీఁద • నక్షయఫలముల్.

పద్మపురాణము, ఆ 11 ప 46.

—• జ్యేష్ఠమాసవ్రతము. •—

సీ. జ్యేష్ఠమాసమున సు • స్నాతుఁడై విప్రుఁడు, పాటలసౌగంధి • పద్మములను
నీలోత్పలంబుల • నీలవర్ణునిఁ గృష్ణు నర్చించి యతిభక్తి • ననుదినంబుఁ
బానకసహకార • ఫలసమేతంబగు, నుపహార మర్పించి • యొగిన యిట్లు
మాసంబుకడపటను • మఱివిప్రసమితికి, నిష్టభోజన మర్థి • నిడెడునతఁడు

గీ. కోటికోట్యుల గిజాంతకుఁ • గోటిబుచ్చ్యునట్టిఫలమును బొంది దే • హాంతరమున
నజాభకామరవరులకు • సందరాని, హరిపదప్రాప్తుఁడై తెలుప్పు • నగ్రితనయ.

పద్మపురాణము, ఆ 11 ప 47.

—• శ్రావణమాసవ్రతము. •—

సీ. శ్రావణంబునయందు • శనివాసరంబునఁ, గొమరారు నుభయపూ • ర్ణిమలయందు
గ్రహణంబులందు సం • క్రాంతులయందును, హరికిఁ బ్రీతిగ విశే • షార్చనములు

సేయంగవలయు వి♦శేషించి గురుమృత్యాహంబున విష్ణుయా♦గంబుఁ జేసి
వేదమంత్రమ్ముల ♦ వెలయంగఁ బుష్పాంజ,లిచ్చి పాయసమున ♦ నొసఁగ వేల్చి
ఆ. విష్ణుభక్తులైన ♦ విప్రుల కిష్టాన్న,భోజనంబు లిడిన ♦ పుణ్యవంతుఁడు
కులమువారు దాను ♦ గోటియుగంబులు, విష్ణులోక మొందు ♦ వెలయ నగజ.

పద్మపురాణము, అ 14, ప 66.

—♦ శ్రావణశుద్ధదశమి. ♦—

సీ. శుభమైన శ్రావణ♦శుద్ధదశమి నింతి, వనజాక్షు రాకతో ♦ మానవ్రతము సేసి
జలకంబు లాడి ని♦జనికేతనము గంధ,పుష్పాక్షతాదులఁ ♦ బూజసేసి
పతియాజ్ఞఁ గైకొని ♦ పంకజాక్షునిముందు, చేకూర్పు మీకార్య♦సిద్ధి యనుచుఁ
బ్రార్థించి యారాత్రి ♦ భద్రదీపము పెట్టి, యొంటిపూఁట భుజించి♦ యతివ యైన
గీ. వెలమి నేకాదశీవ్రత ♦ మలవరించి, ద్వాదశిని యజకానుండు ♦ ద్వాదశాక్షు
లాదిమంత్రంబులను హరి ♦ కర్పణంబు, సతివఁ దానును వందన ♦ మొసఁగవలయు.

శేషధర్మము, అ 5.

—♦ భాద్రపదశుక్లచతుర్థి. ♦—

ఆ. సొగసి భాద్రపదపు♦శుద్ధచతుర్థిఁ జం,ద్రునిఁ జూచినట్టి ♦ దోష మొందవి
హరియు నిందఁ బొందె♦నటు గాన నారేయి, వలదు చంద్రుఁ జూడ♦ వనజపత్రనేత్ర

పద్మపురాణము, అ 10 ప 72.

—♦ నరకచతుర్దశి. ♦—

సీ. సరవి నాశ్వయుజకృ♦ష్ణత్రయోదశి రేయి, నరుణోదయంబున ♦ నతిశుభంబు
జనులతో నభ్యంగ♦మొనరించి తత్కాల,విధు లనుష్ఠించి శ్రీ♦విభు ననంతు
నాద్యంతరహితు ని♦ష్టార్థసంధాయకు, నఖిలలోకశరణ్యు ♦ నాదిపురుషు
నాశిని ధ్యానావాహ♦నార్ఘ్యపాద్యాదులఁ, బూజించి నైవేద్య♦ముల నొసంగి
గీ. స్తోత్రసంకీర్తనముల సం♦తుష్టి జేసె, నేని హయమేధశతఫల♦ మూను నెపుడు
హరిగృహంబునఁ గార్తిక♦మందు దీపమర్పణము జేయునతఁ డొందు ♦ హరిపదంబు
ఉ. శ్రీయదువీరబాణహతిఁ జావె నరకాసురుఁ డీచతుర్దశిన్
గాయము డస్సి నేల కొరఁ♦గంబడి యవ్విభు నాత్మ నావినా
రాయణమూర్తిగా నెఱిఁగి ♦ తచ్యుతదీయపదాంబుజద్వయం
బాయనిభక్తి మ్రొక్కు లిడి ♦ ప్రస్తుతి సేయుచుఁ బల్కె నీక్రియన్. 2277
సీ. దివ్యరూపధరుండ♦నవ్యయుండవగు నీ,చేత శాశ్వతసుఖ♦స్థితి వడసిన

నామ పేరిటనిది ♦ నరకచతుర్దశి, యనఁగఁ బ్రసిద్ధమై ♦ తనరవలయు
నభ్యంజనంబిందు ♦ నాచరించిన నిన్ను, సంస్మరించినఁ బూజ ♦ సలిపిన నిల
మానవు లఖిలకా ♦ మ్యఫలసంయుతులు గావలయు శ్రీపుఁడు విని ♦ జలజనయన
గీ. తెల్లఁ బోఁగాక యీదివ ♦ సంబు నన్నుఁ, గొలిచినఁ దలంచిన నభీష్ట ♦ ములు ఫలించు
ఘనసుకృతమబ్బు నభ్యంగ ♦ మునను భోజ, నమొక విప్రున కిడ సవ ♦ నఫలమొందవు.
శేషధర్మములు, అ. సు. ఆ 6 పే 1౭౯.

ఆశ్వయుజశుద్ధనవమి.

సీ. అతిశయంబుగ ధరణి మ ♦ హానవమి యనంగ, సొబగొందు నాశ్వయు ♦ జశుద్ధనవమి
నాఁడుఁ బ్రొద్దున లేచి ♦ యత్యంతభక్తితో, భారతీదేవిని ♦ బ్రస్తుతించి
ధ్యానంబు జేసి పు ♦ స్తకనికాయంబుఁ బూ, జించి నైవేద్య మ ♦ ర్పించి వేడ్క
ధనధాన్యవస్తువా ♦ హనభూషణాంబర, తాంబూలముఖ్యదా ♦ నంబు లొసఁగి
గీ. భోజనంబులు పెట్టి వి ♦ ప్రులను దనుప, నిప్పితార్థంబు లెల్ల నీ ♦ డేఱుచుండుఁ
గాన నవమీవ్రతమహత్త్వ ♦ మరయ నెన్నఁ, బద్మజునకైన సాధ్యమే ♦ పాండుతనయ.
శైవధర్మము, ఆ ౬.

కార్తికమాసవ్రతము.

సీ. కార్తికమాసమా ♦ ఘస్నానమునఁ బాయు, బహుజన్మజనితపా ♦ పవ్రజంబు
కార్తికమాసవి ♦ కాసప్రేషమునంటు, భస్మంబులౌ నఘ ♦ వ్రతతు లెల్ల
కార్తికమాసభా ♦ స్కరనమస్కారంబు, లను మహాదురితజా ♦ లంబు లణఁగు
కార్తికమాసగో ♦ గణపూజఁ దాపత్ర, యానేకదోషంబు ♦ లడఁగఁ జేయుఁ
గీ. కార్తికమునందు శుక్లప ♦ క్షమున ద్వాదశీదినంబున శ్రీమూర్తి ♦ మేదినీశు
పత్నీసకు దానమిచ్చిన ♦ భవ్యుఁ డొందు, దివ్యకైవల్యపట్టణ ♦ భవ్యసుఖము.
రుక్మాంగదచరిత్రము, ఆ 2 ప ౬౮.

ఫాల్గునమాసవ్రతము.

ఆ. వరఁగ ఫాల్గునమున ♦ నరుఁడు సుస్నాతుఁడై, యుదయవేళ విష్ణు ♦ పదయుగంబుఁ
గొమరుమిగులఁ బ్రొత్తు ♦ పురువిందపువ్వులఁ, బూజచేసి భక్తి ♦ పూర్వకముగ.
పద్మపురాణము, ఆ 11 ప 41.

శివరాత్రివ్రతము.

గీ. బ్రహ్మవధయును గోవధ ♦ బాలవధయు, ఘనసురాపానచండాల ♦ గమనములును
ధూర్తగతిఁ గోటిజేసిన దురితమయినఁ, జేరి శివరాత్రిమహిమవీ ♦ క్షింపఁబోలఁగు.

సీ. మేషతో వేయశ్వ♦మేధయాగంబులు, పదివాజపేయముల్ జేయ నే♦ఫలము లొసఁగు
రాజసూయమహాధ్వ♦రంబుల నొక లక్ష, చెలఁగి చేసిన నే♦వి♦శేష మమరు
గ్రహణవేళను గోటి♦కపిలధేనువుల భూ, సురుల కర్పింప నే♦సుకృత మలరు
సప్తపారావార♦సంయుక్త మగుచున్న, భూదానమునను నే♦పుణ్య మబ్బు
గీ. వినుఁడు షోడశదానముల్ ♦ వేయుఁగోట్లు, భక్తిఁ జేసినవారి కే♦ఫలము గల్గుఁ,
దత్ఫలప్రాప్తి కంటె నం♦తయు ఘనంబు, వసుధ శివరాత్రి యుపవాసవ్రతఫలంబు

శివరాత్రిమాహాత్మ్యము, ఆ 2.

గీ. మున్ను పూర్జాల మూవక♦షులు పరేశుసన్నిధిని బాలు ఫలములు♦మున్నుగా భు
జింప శివరాత్రినిద్ర వ♦ర్జించుకతన, దివము నొంది సుఖించెఁ గుంభోదరనాజు.
క. చోరుఁ డొకఁడు శివసన్నిధిఁ, జేరి ధనం బపహరింప ♦ శివరాత్రిని ని
ద్రారహితుఁ డగుచు నృపభటు, దారతుఁడై యిందుమతి ప♦దమున వసించెన్.

శైవధర్మసులు, ఆ 6.

——♦ కేదారగౌరీవ్రతము. ♦——

సీ. ఆశ్వయుజమాసంబు♦నందు విజయదశమి మొదలమావాస్య ♦ మితిగ నేక
వింశతిదినములు ♦ వేడ్కనిష్ఠ వహించి, మొదటిజామున లేచి ♦ పూజ చేసి
యన్నమంటక ఫలా♦హారంబు సేయుచు, నితతంబు ధరణిపై ♦ నిద్రఁ బవ్వ
ళించుచు భోగము♦ల్లీల వర్జించుచు, సతతంబు పూజలు ♦ సల్పుచుండి
గీ. ధౌతవస్త్రంబుతో శుచిఁ ♦ దప్పకుండ, నింట వసియించుచును నోమి ♦ యేఁట నేఁటి
నిరువదొకయేండ్లు సల్పంప ♦ నిచ్చఁ గోర్కెలన్ని యీడేరు సత్యమిం♦త గాలకింపు.
క. ఈరీతిని నేఁ జేటుము, సారమతి న్నిరువదొక్క ♦ సంవత్సరముల్
వారక నోమిన మదిఁ జేకూరని కోర్కెలును గలవె ♦ కువలయనేత్రీ. 2890
సీ. ఈవ్రతంబునఁ గదా ♦ యిందిర చక్రిని, మారుఁడన్ ముద్దుకు♦మారుఁ గాంచె
నీవ్రతంబునఁ గదా ♦ నిందుచే రోహిణి, సవతులకన్నను ♦ జనవుఁ గాంచె
నీవ్రతంబునఁ గదా ♦ యెంచఁ బౌలోమి సురపతికి పట్టంపు ♦ రాణియయ్యె
నీవ్రతంబునఁ గదా ♦ యిల ననసూయ పాతివ్రతా శిరో♦రత్నమయ్యె
గీ. నీవ్రతంబునఁ గాదె వా♦ణీశవిష్ణు, షణ్ముఖులు సృష్టికర్తృత్వ ♦ సకలభువన
రక్షకత్వనిర్జరగణా♦ధ్యక్షమహిమ, లొందిరి సకలలోకంబు♦లందు వెలయ.
గీ. సంపదలుగల్గి నోమిన ♦ సకలకామి, తములు పేదలై యొనరింప ♦ నమిలసంప
దలు వహింతురు వింటె కే♦దారగౌరి, వ్రతముకన్నను ముఖ్యమా ♦ వ్రతముగలదె.

ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానము, ఆ 4 ప 68–70.

—◆ జయంతీవ్రతము. ◆—

క. ధనమును ధాన్యము రాజ్యముఁ, దనయులు మొదలైన సంపదలు మదిఁ దలఁపన్
ఔనుపొంద జయంతీవ్రతి, పొనరించిన వంతకంతకు నాధిక్యము లగున్. 2893

ఆ. పుణ్యబుద్ధి బలుగు పురుషులకు జయంతి, నన్న మాచరించు టనుచితంబ
యాదరించ నేని యధికపాపంబుల, నిరయములను వెసఁ జేరఁగలరు. 2894

సీ. కాపస్త్వనిష్ఠుఁడు మార్గధిఁ గూడి యొనరించి, రాజవల్లభుఁడైన రఘువుఁ గాంచె
దండకాటవిని సీతాయుక్తుఁడై చేసి, రామచంద్రుఁడు కుశలవులఁ గాంచెఁ
గాలోమియును దాను బలభేది గావించి, యధికసౌందర్యజయంతుఁ గాంచె
గనిహాసమేతుఁడై హరుఁ డాచరించి నిగ్రహచమూపతి శరజన్ముఁ గాంచెఁ

ఆ. కుంతి మాద్రిఁ గూడి కౌరవోప్పఁగా నోమి, పాండురాజు దివ్యబలులమిమ్ముఁ
గాంచె నాజయంతి కొంచెమే లికరాజ్యవిభవ మొసఁగు నలుపు వెలఁదితోడ

శేషధర్మము, ఆ 4.

—◆ శాంతిపవిత్రము. ◆—

క. క్షితినాయక గను శాంతిపవిత్ర మిలఁ గార్తికపు మొదలు వర్షావధిగాఁ
బ్రతిశుక్లపక్షపంచమి, నతి నియమముతోడ రాత్రి హరి నహించియమన్. 2896

సీ. భక్తి నారాధించి పదము లనంతాయ, యంచు వాసుకికిని యంటంచుఁ జిత్రుఁడు
తక్షకాయ యటంచుఁ గుక్షిభాగంబు వృశ్చికస్తని కర్కోటకాయయంచు
పద్మాయయని గ్రీవ భాహుశాఖలు మహాపద్మాయ యని శంఖపాలకాయ
యని మోము కులికాయ యని మస్తకంబు నర్చించి వ్రతకర్త పులుసుచోరక

గీ. యుండ నక్తంబు చేసి పంద్రెండు నెలలు, నిండ నోపినపాటి పసిండిచేత
నురగములఁ జేసి విప్రులకొసఁగ మాను, సర్పభయము లఘంబులు శాంతిఁ బొందు

వరాహపురాణము, సం. మ. అ 9 ప 67.

—◆ బిల్వపంచమీవ్రతము. ◆—

గీ. దంపతులు బిల్వవృక్షంబు దరిని నీడ, త్రోక్కక ప్రదక్షిణముగ మారు లూరపండు
కాయ పీఁదెంబఁ గోయ కవ్రముల పత్త్రరింత గైకొని శిరసావహింపవలయు.

క. కలశంబులు సర్వించిన ఫలములును ప్రసాదములును పత్త్రిరిఁ బూజన్
కలయఁగఁ గైకొని దానంబులు చేసినవెనుక తమరు భుజియింపఁదగున్.

గీ. వసుధ నీబిల్వపంచమీవ్రతము తలచు, నేయఁ గలోక్తముగ లక్ష్మి వాయకుండు
కొదువగాఁ జేయ రౌరవకూపములకు, నేఁగుదురు దీనసందేహ మింతవలదు.

శ్రీరంగమాహాత్మ్యము, అ 7.

పాంచరాత్రిమతము.

సీ. నారాయణా నిన్ను • నాల్గుజాతులవారు, చేరితి భజియింతు • రెట్లుఁగ నాప
తిష్ఠమస్త్మను కృపాస • మేతుఁడై దేవుండు, ద్విజులకుఁ బురుషసూ • క్తోపనిషత్తు
భజియింపఁదగుఁ దజ్జ • సం బలబ్ధంబైనఁ, బంచరాత్రిమతప్ర • పంచమున భ
జింపఁ దగుం జెవిఁ • జేర్పఁగాఁ గాదు శూద్రజనంబునకుఁ బాంచ • రాత్రమతము
గీ. నాటి వేయింట నొకఁడు పుణ్యాత్ముఁడు గల్గిన, నేని వానికి సిద్ధించు • సేమలంబు
వాని హృదయంబులో నుండు • వనధికన్య, చెన్నుఁ గనకుండెంతం బైన • సన్నుతముగ.

వరాహపురాణము. సం. మ. ఆ 9 ప 115.

ఇంద్రోత్సవఫలము.

సీ. దేవతాధీశచో • దితములై మేఘముల్, వసుమతీతలమున • వానఁగురియు
వానఁ గల్గిన మహీ • తలయంబు సస్యసమృద్ధమై ధాన్యంబు • మిగులఁ గల్గు
ధాన్యంబు గలిగిన • ధరణీప్రజలకెల్ల, సంతతానందంబు • సఁబలు మండుఁ
బ్రజలకానందంబు • పొడిల్లినను దేవ, సంతర్పణంబులు • సాగివచ్చు
గీ. నాపు తెల్లను బ్రియుని త్తీ • ర్థంబువలనఁ, గటులఁ బిడుగును మొదవులు • గట్టులైన
వెల్లప్రజలను మనను సం • క్లేశము లేక, యుండుఁ గలుగును మహీతలంబు • లెల్లనెల్ల.

విష్ణుపురాణము, ఆ 7 ప 228.

సంతానవ్రతములు.

సీ. సగరుండు పుత్రసం • జననంబు గోరినవాఁడై, తగఁ జేఁదు ధరణిఁ గూర్చి • తపము సేసె
తనర దిలీపుండు • తనయుల గోరినవాఁడై, కామధేనువు సేవ • గడఁకఁ జేసె
దశరథేశ్వరుఁడు సం • తానంబు గోరినవాఁడై, పుత్రకామేష్టి పొ • ల్పుగ నొనర్చె
పాండుమహారా • జపత్యంబు గోరినవాఁడై, యారాధనము చేసె • నఖిలసురల
గీ. మందపాల జరత్కార • మౌని వరులు, సుతులు వెలిగాఁగఁ బుణ్యసంప్రాప్తులు వడయఁ
దపము భావించి గాదె యీ • ధరణిలోన, చెన్నిపొట్టులఁ బడిరి ధా • త్రీశచంద్ర

రుక్మాంగదచరిత్ర, ఆ 5 ప 147.

సీ. ప్రొద్దుప్రొద్దున లేచి • పుణ్యప్రవాహంబుల, వాళితో జలకంబు • లాడి యాడి
మంత్రగుప్తులఁ బ్రియంబుగఁ • బూజగావించి, నవనవఫలవాయ • నము లొసంగి
క్షితిసురోత్తములకుఁ • బ్రీతిదింబు నపూప సంతృప్తపాయసాదులఁ • దృప్తి సలిపి
గృహదైవతముల నిం • కింపు భక్తిఁ బ్రార్థించి, నానావిధాభ్యర్చ • నము లొసంగి

గీ. వ్రతములాచరించి శమసంగతులు దెలిసి, సిద్ధమునిబృందములను వీక్షించి భ్రాంతి
సతులు గావించు యత్నము లెల్లనుడుగుచుండె, నవ్వ్యగేశుఁడు సంతాన మాత్మఁ గోరి.
వాసవదత్తాపరిణయము, ఆ 2 ప 48.

ద్వి. సంతానమే లేక చాలకష్టించి, యవనిలోఁ గల నోము లన్నియు నోఁచి
సంచుగాఁ జేసితి దానధర్మములు, దక్షిణతాంబూలదక్షులు సద్భక్తిఁ
గూర్చి చూపితి ఘనపుష్పరావముల, నాడెమౌఁగానుగు లవిశొల్ల పెట్టి
పెండ్లిండ్లు చేసితిఁ జేదవిప్రులకుఁ, జాతైనదేవతాభవనంబులందుఁ
బొంకించి నైవేద్యపూజలభక్తి, నావడామడమీఁద నన్నసత్రముల
పెలయంగఁ జేసితి విస్తారమైన, వనములలోఁ జలిపందిళ్లు నుంచి
శ్రీగిరి కేఁగెడు శివభక్తతతికి, నిచ్చితి రాగిచే నిర్మితంబైన
భువకపండలువులు గర్వోదయము, శ్రీభ్రమరాంబకు శ్రీశైలపతికి
రజతకాంచనముల పంజల్లుఁ గట్టి, కూష్మాండఫలములఁ గూర్చి దక్షిణలు
కానుక లిచ్చితిఁ గడుభక్తిలోడ, గౌరీమహేశ్వరఘనసామశిఖరి
పెక్కియు నోమితి సేతేశ్వరంబు, దిసివచ్చి నోఁచితిఁ గిలపర్వతమున
నెలఁగి విష్ణుకాంతనోమును సలిపితిని, వారక యాసంధ్యవర్తి నోమితిని
దప్పక నోమితిఁ దగుజాజ్యోతిఁ, నేగురు వనితల నింపుగఁ గూర్చి
యేకబాణపునోము నెలమి నోఁచితిని, బదుగురువనితల బాగుగఁ గూర్చి
యప్పాలతులినోము బట్టినోమితిని, నందికిఁ బులగంబు నయత నిచ్చితిని
శ్రీశైలపథమునఁ జెలువంబు మీఱ, నశ్వత్థపంక్తుల నభివృద్ధి జేసి
రమణీయకాంచనరజతతంతువుల, నశ్వత్థతరువుల కలరఁ జుట్టించి
పెంటపోతులపను పెండ్లిచేసితిని, జీకటింటను నోము సేసితి భక్తి
వియతిఁ గేడాచేకు నిల్చి నోమితిని, గోసకొని కమఁగొన్న గుంటికి నెల్లఁ
జేయెత్తి మ్రొక్కితి జెప్పనేటికి, కరమెత్తి మ్రొక్కితి కాఁ బ్రేమ కేను. 3004
పలనాటివీరచరిత్ర.

—— మాఘస్నానము. ——

క. మాఘమున యోగము కంటెను, మాఘము యజ్ఞములకంటె మఱిఁ బరికింపన్
మాఘం బశేషధర్మ, శ్లాఘాఫలప్రదము గాదె ముల్లోకములన్. 3005

క. మాఘస్నానం బెవ్వఁ డఘౌఘంబుగఁ జేయు వాఁ డొక్కమునుకొని యని పా
తకములు గంపమొందును, లాఘవమునఁ దూలి యడవులం గలయును దుమికిన్.

క. కనుఁగొనరు నరక మెన్నఁడు, మనుజులు పుణ్యప్రియాగ♦మాఘస్నానం
బనయంబు మూడు దివసము, లానరించినవారు ధాత్రి ♦ నుత్తమపురుషుల్.

సీ. పవమానపానీయ♦పత్రభోజనముల, దేహంబు శోషిల్ల ♦ దినముదినము
యోగంబు సాధించు♦మన్న వారలు ప్రయాగ స్నానతుఁ డతికడు ♦ నతికిఁ బోవ
రందు మాఘములోన ♦ నవగాహ మొనరించు, నట్టిపావనుల గో♦పాంగణములఁ
గంధమదామోద♦కలితషట్పదగాన, సౌఖ్యంబులై యొప్పు ♦ సామజములఁ

గీ. మరగముల కెల్లపొద్దును ♦ గరము మిగుల, నశ్వమేధాదికృత్యంబు♦లాచరించి
సర్వదానంబులును జేయు♦సత్ఫలంబు, లప్పుడె సిద్ధించు నరులకు ♦ ననఘచరిత.

పద్మపురాణము, ఆ 1 ప 66, 178 ఉత్త. ఆ 3 ప 208, 210.

—♦ ఆదివారస్నానము. ♦—

క. ఇనుఁ డుదయింపకముందఱ, నినవారమునందు స్నాన♦మెలమిన్ జేయన్
మునుపటి యేనిమిదిదినములఁ, గనుపట్టినపాప మణఁగుఁ ♦ గళ్యాణ గుణున్.

శివధర్మము, ఆ 3.

—♦ ద్వాదశీస్నానము. ♦—

క. ద్వాదశి నభ్యంగనము ప్ర♦మాదమున సంఘటించె ♦ మనుజపతి కమ
ర్త్యాదాప్తి వచ్చుఁ గాదె ప్ర♦మాదం బౌక వేళ బుద్ధి సంతున కయినన్. 3010

ఉ. ఆదరితంబుచే నృపతి ♦ యానసనీమవికారభావ ము
త్పాదకమైన నాష్టులగు ♦ బ్రాహ్మణముఖ్యులతోడఁ జెల్వుసన్
ద్వాదశిపుణ్యకాలమునఁ ♦ దైలమునన్ దలయంటికొంట దో
షోదయమయ్యెఁ గానఁ గల♦వోక్క యుపాయము చేసిపూన్పఁగన్. 3011

కవిరాజమనోరంజనము, ఆ 4.

—♦ గురువారము. ♦—

సీ. వారములన్ గురు♦వారమునకు పె ల,క్ష్మీవారమని పేరు ♦ చెల్లు గాఁ దిఁ
గారణ మారయఁ ♦ గానంబదుంబ రాశి గని లక్ష్మియన్ ♦ నతివలనపె
యయ్యె లక్ష్మీనృసిం♦హావతారము గురు,వారంబునం గాన ♦ వారి పదియె
లక్ష్మీనృసింహవా♦రమనియై పిమ్మట, నయ్యె లక్ష్మీవార♦మని నవప్రాతి

గీ. బ్రికృతిలక్ష్మీనృసింహవా♦రంబు వేఁడు, గద హరా ప్రన్నసింహా కి♦ ...
కుతిఁ గురువారనృసింహాఖ్య♦కృతియిబోద వైజయము నైజమయి యొందనవి♦ యము గాదె.

లక్ష్మీనృసింహము, ఆ 4.

—◆ అతిథిసత్కారము. ◆—

సీ. సన్న్యాసులును బ్రహ్మచారులు వేదవిద్యార్థులుఁ దీర్థయాత్రాభిముఖులుఁ
బరదేశులై భూమిఁ దిరిగెడువారును, గతిలేక యాఁకటఁ గ్రాఁగువారు
మార్గంబు నడచి డస్సి యొక్కఁబోక వచ్చిన, తెరువరులును వర్ణదిక్కులేని
పేద బ్రాహ్మణులును విద్వాంసులకు పదమ్ముఁ బొదఁగ నవచ్చిన భూమిసురులు
గీ. మొదలుగా నతిథులయి తమ సదనములకు, నేఁగుదెంచిన భక్తితో నెదురువోయి
తోడుకొనివచ్చి తమయింట దొరకినట్టు, లన్నపానంబులకు నుపాయంబు సేయఁ
గలుగు గృహమేధి పుణ్యలోకముల కరుగు.

ఆ. ఇంటి కేల పదార్థమేమియు దాఁపక, లేకయున్న ఋణము జేకొని యతిథి
కధికభక్తితోడ నన్నపానాదులఁ, దృప్తి సేయవలయు దినదినంబు.

తే. అతిథి యాఁకలిఁ గొని యింటికరుగుదెంచి, కడు మనోవేదనను బొంది వెడలెనేని
తనకుఁ గల పాప మాతిథ్యహీనున కిచ్చి, వారి పుణ్యంబుఁ గొనిపోవు వసుమతీశ.

ఆ. కాన నతిథి నెందుఁ గన్నంత మదమును, బరుసదనము దలఁపకుఁ బల్లదంబుఁ
బాటెవరిఁ జేసి భోజనశయనాసనములఁ బ్రీతుఁ జేయుటమరు గృహికి.

విష్ణుపురాణము, ఆ 4 ప 154-157.

సీ. ఎదురేఁగి సాష్టాంగ మొనరించి పాద్యంబిచ్చి, నాతిశేషకాసనముల నునిచి
మనోహరలోకపవిత్రం గొట్టిన దొప్పగమితోడ, రంభావిశాలపర్ణములు పఱచి
శాల్యన్నసూపాజ్యపక్వాన్నబహువ్యంజనక్షీరదధులు లర్పణంబుఁ జేసి
వాప్పివిడివ సంతానమంత్రముల, కొసరించి తాంబూల మొసఁగి కుశల
గీ. మడిగి పోయెద మన్న పంపవలచి సీరికిఁ, దగినసత్కృతిఁ జేసి ఖేదమునమునిడి
యర్చ గావింతు రెప్పుడు నిట్టిలీలఁ, భాగవతులకు సద్భారి భాగవతులు.

ఆముక్తమాల్యద, ఆ 1 ప 76.

క. జలమొండె దక్రిమొండెను, ఫలమొండెను శాకమొండె భయభక్తి విడక్
వలెఁ గాని యతిథిహరక్, విలయము వెడలింపరాదు నిర్దయుఁడగుచున్. 3018

క. మాపటి యతిథిం బడపిన, పాపమునకు మితము లేదు భామజ! యతనిం
గోపింపక భోజనశయ్యాసేవితముగాఁగఁ బూజ యొనరింపనగున్. 3019

రుక్మాంగదచరిత్రము, ఆ 2 ప 69-73.

—◆ ఉపవాసములు. ◆—

క. భూసురులకు వృద్ధులకు నుపవాసము దగదు గాని యాస్యవర్ణులకుఁ దథీ
యథాశక్తి గలిమి పెద్దయు, దోసం బని యిందు ధర్మశాస్త్రాంతా. 3020

క. రాత్రిత్రయంబు బ్రహ్మక్షత్రియులకు నుపవసింపఁ జనుఁ దదధికమున్
గాత్రస్థితిఁ దప్పింపనిమాత్రయిన మేలు వైశ్యునకు మాజవరేఖా. 3021

క. విను వైశ్యులకును శూద్రులకును నాలుగు గుడుపు లడుగుఁ గొనఁదగ కి మిగులం
జన దుపవసింప నుపవాసనిరూఢత పెంపు కల్మషము వారలకున్. 3022

ఆ. పౌర్ణమాసిఁ బూర్వపక్షాష్టమీచతుర్దశుల మధ్యపక్షదళిత పర్వ
మస్థిఁ బంచమిని సుస్నిగ్ధమై నుపవాసమ్ము సన్న వివిధశుభము లొలయునఁ గ్రమ.

సీ. ఏకభుక్తవ్రతంబు నెంతియు నిష్ఠ మాసం బెల్ల నడపిన సద్విజుండు
శుభగాకృతియు హింసాలోభితాంగనయు సత్సుతులును ధనధాన్యతతులు భోగ
ములు సద్గుణంబులు ప్రాతిరశ్రేయంబును, మొదలైన బహుశుభంబులను జాతి
జగు నేఁడు గాల మన్నాళ్యతుల వ్రతమున సల్పి యఖిలభూలోకసౌఖ్యములఁ ద్రిదివ

గీ. మోదమును గంటు రెండునెలలు నాళ్లు, నాకమునను లోప నక్షత్రపంక్తి
దినములెన్నిట్టి పుణ్యవ్రతమువా కేఁతునా పత్రవాసవ బలెంచుతో స్వర్గమున.

క. ఎప్పుడు దినముల శుభములు, నెప్పు సకలవైభవములు నెప్పు ధనములు
దక్కక యుండెడుకాలము, నెప్పుడు మహాత్మపదము నెప్పు నిరుపమ ధా.

గీ. వత్సరం బెల్లఁ బక్షోపవాసనియతిఁ, గడపి నతనికిఁ బుణ్యలోకములు వెల్ల
వాసభూములు మాసోపవాసవ్రతులైన బ్రహ్మలోకంబు సౌఖ్యంబు గలుగు.

ఆ. ఎంతనిష్ఠ గలిగినేనియు మాసంబులోని యంద యొప్పునైన దినము
లధిప యుపవసింపఁ దగుఁగాని మాసాంతోపవాసవృత్తి పాప సంద్రి. 3027

గీ. మాతకును వేదమునకు ధర్మంబులకును, బరము లగుగురుశాస్త్రలాంఛనములు లేవు
తపము లే దుపవాసవ్రతంబుకంటె, నధిక మైనది జాండ్ర మహాత్ములకును.

గీ. పావనంబులలో నెల్ల బ్రాహ్మణుండు, పరమపావన మను శ్రుతిపాఠవేంద్ర
మాట్లు గావున భూదేవతార్చనంబు, భక్తిసంభృతముగ నడపంగ వలయు.

చ. అనశననిష్ఠఁ జేసి సురబాదినుమణి మహితానుభావులై
రనఘ సహస్రవర్షసమసంతరకల్పిత మైనయేకభు
క్తనియమతంత్రమున్ నడపి గాధితనూజుఁడు బ్రాహ్మణత్వముం
గనియె మహోపవాసములఁ గానిఫలంబులు లేవు భూవరా. 3030

క. కావున నుపవాసవ్రత, సేవనము శరీరమునకుఁ జిత్తంబునకుం
బావన మైహికమహిమయు, దేవనిలయసుఖము నివ్వఁదిన్ సమకూడున్.

క. పర మగునీవ్రతమున కంగిరసుఁడు దర్శకుఁడు దత్సంగీతవిధమునన్
నరు లెవ్వరు దర్శకు లగుదురు వారిం బొరయ వేమి దుఃఖములు నృపా.

క. ఈకరణిత్రేయి పఠించినఁ, బ్రీతి వినినఁ బాయు బహు దు♦రితములు దిగ్వ
ర్గామలభావ, తెలియంగవలె, వానెలి వగు నపగభవము♦నందు నగులకుడ్. 3033

భాగవతము, అను. ఆ 4 పద్య 148 159.

క. ఇమమాఱు భానువాసరమున భుజియించిన నరుండు ♦ మునుఁగును నరకం
బున వనజాసనకల్పము; దినుకను నొకపూఁటయైనఁ ♦ దీనరుసుఖంబుల్. 3034

గీ. పర్వసంక్రమణవ్యతీ♦పాతభానువాసరంబుల రాతికి ♦ వలదు భోజ
నంబుఁ గావింపఁ జేసిన ♦ నరుఁడు ఘోరనిరయములనుండు మగుదంగ ♦ నేర్పులేక

శేషధర్మము, ఆ 5.

—♦ వివిధవ్రతములు. ♦—

సీ. ఇరుప్రొద్దు గుడుచుచు ♦ పెడపెడఁ గుడువక, యుండు వాఁడు సదో♦పవాసి
ఋతుకాలమున నాత్మ♦సతియందు రతి సల్పు, బ్రహ్మచర్యశీలుఁడు సదా♦బ్రహ్మచారి
దేవపిత్రతిథిపూ♦జానిధులం దిడి, మఱి సంజాపురుషుఁ డ♦మాంసభోజి
దనమున్ను పంక్తివా♦రను భుజింప భుజించు, నంచితాత్ముఁడు విఘ♦సాశనుండు.

గీ. భృత్యసన్నంబు గుడిచిన ♦ పిదపఁ గుడుచు, నాతఁ డమృతాశి దినసంబు♦న నునిదుర
పోని పుణ్యుఁ డస్వప్నుఁడి♦వ్విధముల సమ్యగధిక వ్రతములు జేసి♦బాం కములు.

భాగవతము, శాంతి. ఆ 4 పద్య 266, 267.

—♦ ఋషిశుశ్రూష. ♦—

సీ. స్నానంబు గావించి ♦ చనుదెంచునంతలో, జపవేదిఁ దగుదీర్చి ♦ జక్కఁ జేయు
జపనిష్ఠ యొనరించి ♦ చాలించునంతలోఁ, జక్కఁగా దేవపూ♦జకు నమర్చు
దేవపూజ యొనర్చి ♦ తిలకించునంతలో, మధుపర్కభో♦జనము పెట్టు
భోజనంబై కర♦జులు గడ్డునంతలోఁ, బర్ణాజినములఁ జేఁ ♦ బాన్పొనర్చుఁ

తే. బాన్పుపైఁ జేసనంతలో ♦ బహులిరని మృదంబునఁ దలంచి కాలవృత♦తముల విసరి
తొడలపైనం ఘ్రులుంచియొ♦త్తుచు నసేత, సేవ నానరించుఁ దపసిక♦చ్చి యరుఁబోఁడి

ఉత్తరరామాయణము, ఆ 1 ప 89.

—♦ ఆచార్యసేవ. ♦—

సీ. నిర్వాణరాజధా♦నికి నేఁగువారికిఁ, జక్కనిత్రోవ యా♦చార్యసేవ
వికజానకైనము♦త్తరణంబునకు మనో, జవమైననావ యా♦చార్యసేవ
త్రిజగజ్జనులకు సం♦తతపతివ్యాప్తమై, చాగిన ప్రావ యా♦చార్యసేవ
అజ్ఞానహతులను ♦ విజ్ఞానులను జేయు, సంజీవితీవ యా♦చార్యసేవ

తే. యా(శ్రయించిన వారల ♦ కర్థినిచ్చు విష్ణుసాలోక్యసామీప్య ♦ వివిధదివ్య
భోగసామ్రాజ్యవైభవా♦భోగమహిమ, శాశ్వతంబైన కేవ లా♦చార్యసేవ.
తే. అనిశ మాచార్యసేవ గ♦ల్గినజనులకు, దేవభూదేవతీర్థసం♦సేవ లేల
అనిశ మాచార్యసేవఁ గ♦ల్గని జనులకు, దేవభూదేవతీర్థసం♦సేవ లేల. 3039

వైజయంతీవిలాసము, ఆ 2 ప 112. 113.

—♦ దేవపితృసమారాధనము. —

క. నృపవర పూర్వాహ్ణంబును, నపరాహ్ణము దేవపితృస♦మారాధన వి
ధ్యుపదిష్టకాలములు మ,ధ్యపుసమయము మానుషార్చ♦నార్హం బనుమన్.
సీ. నరనాథ కాలహీ♦నంబును నశుచి సం,స్పృష్టంబుఁ బరిభుక్త♦శేషమును స
మంత్రకంబును వీత♦తంత్రంబుఁ గీటకే,శపరిదుష్టంబు రా♦క్షసులు గొంద్రు
మాననీయద్రవ్య♦మేనియు సురపితృ,క్రియల దురాత్ములు ♦ లైనవారు
గుడిచిన నట్లు య♦క్షుఁడుపులుఁ జొనుపక, మత్తుని జడుని ను♦న్మత్తుఁ బతితుఁ
గీ. గ్లీబుఁ గుష్ఠిఁ బేవలకుఁ జి♦కిత్సకునిని, వీతనియము నపస్మారి ♦ శ్విత్రి రాజ
యక్ష్మయుతుని నర్తకుని గా♦యకుని సోమ,విక్రయుని వేదవిక్రయు♦విడువవలయు
ఆ. వడ్డి కిచ్చుకుడుమ♦వాఁడు ననగ్నియుఁ, బ్రాణివిక్రయమున ♦ బ్రదుకునతఁడు
దైవపిత్ర్యములకుఁ ♦ దగరు సంధ్యోపాసనములు లేనివారు ♦ నరవరేణ్య. 3042

భారతము, అను ఆ 2 పద్య 54-57.

—♦ ధూపదీపనైవేద్యాదులు. ♦—

గీ. సల్లకీజాతనిర్యాస♦మెల్ల దేవ,తలకు మే లంతకంటె గు♦గ్గిలము లెస్స
యగలు గంధర్వయక్షోర♦గాదులకుఁ బ్రియంబు ధూపదానము నెడ♦నధిపవర్య.
గీ. తగినయట్టిధూపము దేవ♦తలకునిచ్చి, పరమపుష్టియు నాయువుఁ ♦ బడయుఁ గర్త
యక్షగంధర్వపన్నగ ♦ రాక్షసులును, ధూపమున మెచ్చి కోర్కు లి♦త్తురు కుమార.
ఆ. దైవతార్చ లపుడు ♦ దానసభూత ర,క్షోముఖంబు లైన ♦ కుత్సితంపు
జాతు లెల్ల దీప♦సన్నిధి నడఁగుచు,ట్లగుట దీపదాన ♦ మధికఫలము.
గీ. ఆలనేయి ముఖ్యము మహి♦షాదిమేధ్య,జనితఘృతములుఁ దైలంబు ♦ మనుజనాథ
మధ్యమము లగు మేదోస్థి♦మాంసరసము,లరయ నింద్యములు దీపస♦మర్పణమున.
క. దేవతలకు నగ్రపుసం,భావన నుపహార మిచ్చి ♦ పదపడి కుడువం
గా వలయు నట్లు సేయని, ధీవిరహితుఁ డసుర యగుట ♦ దెల్లం బధిపా.
క. తనయింటఁ గలుగునన్నము, మును దేవతలకు నివేద్య♦ముగఁ జేసి ప్రణా
మనియమసహితసమర్పణమునఁ గృతకృత్యుండగుఁ బలయుఁ ♦ బహుమానం జనపా.

క. తిలపిష్టము దధిదుగ్ధంబులు మఱియును ధూపములును బుణ్యపరిమళం
బులునగు పదార్థములు విబుధులకుం బ్రియ మొసఁగు బలివిధులఁ గురుముఖ్యా.

భారతము, అను. ఆ 4 ప 12.

—♦ ఉపహారాదులు. ♦—

క. ఉపహారసమర్పకుఁ డగు, సుప్రసన్నగృహదైవతములు శుభములఁ గూర్చున్
నృపవర తత్కర్మరహితుఁ, గృప లేక నితాంతవిఫలకృత్యుం జేయున్.

ఆ. రక్తమాంససహితభక్తపిండముల నుల్లసితలోహితాక్షతలాజములను 3050
సురను బలి యొనర్ప నరగయక్షాసుర, ప్రముఖభూతములు శుభంబు లొసఁగు

క. సౌమ్యాసౌమ్యబలులు విను, సౌమ్యాసౌమ్యప్రకారజనకృత్యంబుల్ 3051
సౌమ్యనృపోత్తమ యర్హ్యైకామ్యముఁ దత్తత్ప్రపూజ్యకరణిం జేయున్.

భారతము, అను. ఆ 4 పద్య 5-7.

—♦ యజ్ఞము. ♦—

ఆ. శ్రద్ధ వలయు మిథ్య చనదు వేదంబులఁ, జడిభవింపఁ దగదు భవ్యయజ్ఞ
కర్త కెపుడు నదియుఁ గాక దక్షిణలు మంత్రార్థపోషకంబు లందు రధిప.

క. ఈగతి నెఱిఁగి చేసిన, యాగము సోమాప్తిఁ జేయు నప్పురుషునిఁ ద
ద్యోగ మొనర్చు మహాసుఖ,యోగము సోమాధిరాజ్యయుక్తము శ్రుతులన్.

భారతము, శాంతి. ఆ 2 ప 345, 346.

చ. పశువును లేయుఁ గుడ్చి జలపానము లోనుగఁ గుడ్చునప్డు తు
ష్టిగ నొనరించి మర్త్యుఁ డొకటిన్ నడుమన్ మఱియెప్డు నంటఁ డే
మిగతిని బాపముం బొరయ మిం దలకొల్పుచు హోమకార్యముం
దగుమెయిఁ జేయుచున్న విను తంగెటిజున్నగు నూర్ధ్వలోకముల్. 3055

సీ. విను మింతి దైవికంబును లౌకికంబునా, నన రెండుదెఱఁగులు యజ్ఞవిధులు
వర్ణరోగ్యార్జనవర్ధవాంచితధనధాన్యముల్ గొని దేశకాలతఁ బ్రకృష్టి
యగునట్లుగా ఋత్విగర్చనఁ మొప్పఁగాఁ, గావించునది వైదికంబు దేవ
నిలయ మహోత్సవంబులు సేయుటయు చేతవాద్యనృత్తము లనవద్యములుగ

ఆ. సంఘటించుటయును సద్గంధమాల్యధూపప్రదీపభోజ్యభక్ష్యములు స
మాదరంబుతో నివేదించుటయు లౌకికంబు రెండు నమరగణహితములు.

గీ. ధర్మములు దానములు నుపద్వ్రితచయంబు సద్వ్రతములు గావు విను మయా యజ్ఞమునకరయ
యజ్ఞకర్త లోకోత్తరుం డతని కిచ్చుటతనిచేఁ గొనుటధిక పుణ్యములు సెలవ.

భారతము, అను. ఆ 5 పద్య 198, 199.

క. తనయాగమునకు హోతృద్రుని, ధన మడిగి రయోవర్చసేని ♦ తత్సంభారా
ద్రునిఁ జేరు నట్టియాగము, చనఁ జేసినయతఁడు చచ్చి ♦ చండాలుఁ డగున్.
క. యాగార్థ మడిగినర్థము, యాగమునకుఁ బెట్టవలయు ♦ నడియాసైఁ దా
భోగార్థముగాఁ దాఁచిన, యాగమబాహ్యుండు కాకి ♦ యై జన్మించున్. ౩౦౬

విజ్ఞానేశ్వరము, ఆచా. ప 86-87.

సీ. అమృతోపమానంబు ♦ లైనయన్నంబులు, కడిమూడ నేయంగఁ ♦ గుడుచువారు
బహుధనధాన్యసం ♦ పదలసొంపు వహించి, పేదవిప్రకిని భూమ్య ♦ పెట్టువారు
నవరత్నభూషణాఁ ♦ బరసమగ్రత మించి, ప్రీతిఁ బ్రోద్దాకవస్త్ర ♦ పెట్టువారు
నాచంద్రతారార్క ♦ మైననిర్వాహముల్, గాంచి యుల్లము పల్ల ♦ వించువారుఁ
గీ. గోరికలకంటె సాహసవ్రృ ♦ గుణితఫలముఁ, బొగసియుబ్బిలు వెయినోళ్లఁ ♦ బొగడువారుఁ
గాని మిన్నక యుండెడు ♦ మానవుండు, చుందునకునైన లేఁడు త ♦ ద్విముఖుఁ డందు.

విక్రమార్కచరిత్రము, ఆ ౫ ప 124.

సీ. నిఖిలదేశాయాత ♦ నృపతిభూషాకర్ష, రేణుసంపోషిత ♦ శ్రోణికంబు
మహితావభృథలాభ ♦ మహిమ ధన్యత్వభాగ్, ఖలదర్పితాపూర్వ ♦ సౌష్ఠవంబు
పరమంత్రతంత్రమా ♦ వ్యదరివ్యసాద్గుణ్య, సంభృతానల నవో ♦ జ్జ్వలద్యకంబు
సన్నుతసామ్రాజ్య ♦ సౌరభ్యసంపదా, ధ్యంభవిష్ణుపవిత్రి ♦ తానిలంబు
గీ. హోమధూమాయమానజీ ♦ మూతలంబు, నగుచు వసుదేవునధ్వర ♦ మతిశయిల్లె
భవ్యలీలామహోభూత ♦ పంచకమునఁ, గోర్కెకవిశేష మొసఁగుచు ♦ నొప్పమీఱి.

ప్రభావతీప్రద్యుమ్నము, ఆ 1 ప 99.

సీ. స్థండిలస్థితయూప ♦ సమ్యక్పశుశ్రోత్ర, సాక్షిణతంత్ర యా ♦ జ్యాజకంబు
హోతృహస్తపవిత్ర ♦ జాతవాద ప్రిజ్వ, లితకీలికీలికా ♦ వృతనభంబు
పరమాన్నపృషదాజ్య ♦ చరుపశామిక్షాది, హోమజస్వాహాక ♦ రోల్లసితము
దత్తక్రియాహృష్ట ♦ తరసభాస్తారలోక, ముహుర్ముహుశ్శిరః ♦ కంపనంబుఁ
గీ. జంచదుద్గాతృసామగా ♦ నాంచితంబు, విశ్రుతాధ్వర్యుబుధయజు ♦ ర్వేదమంత్ర
నికర మకలుషహవిరర్థ ♦ నిర్జరప్ర, సారితకరాబ్జ మగుచు నా ♦ జన్నమమరె.

ఉత్తరరామాయణము, ఆ 8 పద్య 81.

శా. నానానూనసుగంధబంధురలతాం ♦ తశ్రేణిచే దివ్యసం
ధానానంతమహోపచారముల శ్రో ♦ త్రప్రీతి కృద్వేదమం
త్రానీకంబుల గీతవాద్యనటనా ♦ నృత్యధ్యానమానంబులన్

మానాఖ్యంబగుయాగమున్ సలిపి విష్ణుప్రీతిఁ గావింపుచున్. 3064

వేంకటాచలమాహాత్మ్యము, డా॥ చిన॥ ఆ 2 ప 24౬.

—◆ యజ్ఞశాల. ◆—

సీ. హోమకుండము నాభికా◆భూమరేఖ, పాలుపునూఁగారు తళుకుపగాఁ ◆ బూర్ణకలశ
కలశయుగళంబుఁ జాలిండ్లు◆గాఁగ యాగశాల మేలగు జవరాలి◆లీలఁ దాల్చె.

రామవిలాసము, ఆ 2.

చ. పనిచిన వారిఁ దేఁగి కనె◆ఫంజిలనీలశిరాజకాయ సం
జనితకకోటికూటమును ◆ రాసఘుతప్లుతసద్బలాశమాం
ఘనికగళస్థమానవిల◆సత్పటువహ్నిశిఖాప్రభాసమ
త్యసుపమమంత్రతంత్రకర◆యాజకఝాటము యజ్ఞవాటమున్. 3065

చంద్రరేఖావిలాపము, ఆ 3.

గీ. వ్యంజనవిభక్తి చాతురీ◆వంద మొందఁడి, కర్మకారకగుణవృద్ధి ◆ గరిమ నొందె
యుక్తయాగమపురుషార్థ◆హత్తునగుచుఁ, గ్రమభుజక్రియ మించె వ్యా◆కరణసరణి

గీ. ఆత్మసోముఁడు సజ్యాగ్ర◆గాజినంబు, బరిచితశ్రీతపవము గళసాలయాతను
హవ్యవాహానరథమునై ◆ హరువిప్రాహంబుఁ దలపించె నయ్యధ్వ◆రాలయంబు.

రామాభ్యుదయము, ఆ 8 పద్య 26 20.

సీ. మాళవ నేపాళ ◆ మగధాంధ్ర పాంచాల, భోజ కాంభోజాది◆భూమిపతులఁ
గరిరథాశ్వభృత్య ◆ ఘనసమిత్కుశములు, జీమూతసముహోమ◆ధూమతతుల
దర్భాసనంబులఁ ◆ దగినపీఠంబులఁ, బంక్తులై కూర్చున్న◆పరమమునుల
సరసస్వరోదార◆సామఘోషంబుల, సురుచిరయూపశో◆కరణతతుల

గీ. ఘోరవధఘృతక్షీర◆సంభృతఘటంబు, కనకమయవేదికాసము◆త్కరములమరి
వినుతపంచితయూపాళిఁ ◆ బరగుజనక, యజ్ఞవాటము సొంపార ◆ నప్పు డెసఁగె.

భాస్కరరామాయణము, బాల. ప 518.

—◆ యాగభాగాన్నాలు. ◆—

సీ. స్నానసంధ్యాద్యనుష్ఠానకృత్యంబులు, సమకాలములయందు ◆ జరుప పనికిఁ
బటులోభమూలదు◆ర్భరతరాశాపాశ,బంధనంబునకు లోఁ◆బడుటవలన
రసవిమగంధక◆ప్రభృతవస్తుగణైక,పాకనిరూఢి చూ◆పడుటఁ జేసి
సంకీర్ణవర్ణసం◆స్పర్శాద్యనాచార,కలనంబు గలిగి వ◆ర్తిలుటఁ బట్టి

గీ. రౌక్షి వైద్యాగ్రగణ్యులు ◆ కెవ్వరైన, యాగభాగోచితత్వయో◆గ్యానరూఢి

లేవటుంచమను గొందఱు ♦ వేదవిదులు, చెప్ప వినినాఁడ నేనేమి ♦ సేయువాఁడ.

నైషధోల్లాసము, ఆ ౩ ప 11.

—♦ రాజసూయము. ♦—

క. వేదవినాదము వాశీ,గ్వాదనినాదము నృగానా ♦ వాద్యక్రమమహో
నాదంబుఁ జెలఁగె సద్ధ్వని,నాదంబు జనంబులకు వినంబడ కుండన్. 6070

సీ. అస్మమహామఖమునం ♦ దన్నిముఖంబున, విపులమంత్రాహుతి ♦ విరతిఁ జేసి
సకలదేవతలును ♦ సంపూర్ణదక్షిణా,దానోత్సవంబుల ♦ ధరణిసురలు
సముచితసత్కార ♦ శతసహస్రంబుల, నఖిలరాజన్యులు ♦ నఖిలతాన్న
దానంబు పెంపున ♦ ధరణీజనంబులుఁ, దద్దయుఁ దృప్తులై ♦ ధర్మచరితు

ఆ. నాఘు ధర్మతనయు ♦ ననుజసమన్వితు, సంస్తుతించి రక్షక ♦ సమ్మదమున
(నని కురుప్రభునకు ♦ నల్లు వైశంపాయ,నోక్త మైనకథ గ్రసోత్కటముగ.)

భారతము, సభా. ఆ 1 పద్య 292, 293.

సీ. వందిమాగధసూత ♦ వైతాళిక వాంశిక,వాదుల కన్నపా ♦ భావనంబు
బధిరాంధమూకుల ♦ కధికధనంబును, భోజనార్థుల కిష్ట ♦ భోజనంబు
నానుమూర్తులకు ది ♦ వ్యరసాయనంబును, బ్రసవించుసతులకుఁ ♦ బథ్యములను
సీసాములకును ♦ జెంపుగా విత్తంబు, గణికాదులకును బహు ♦ పుష్పలేపనంబు

గీ. నడిగియడుగకమున్నె తా ♦ నరసి యరసి, చాల నిప్పించి యాఁదఱ ♦ సత్కరించె
నాగతజనంబులం దొక్కఁ ♦ డైనఁ గాని, కష్టపడకుండ నందఱు ♦ తుష్టులైరి.

శిశుపాలవధ, ఆ ౩ ప 181.

—♦ అశ్వమేధము. ♦—

క. క్రమయుక్తము యుక్తముగా, నమరగురుప్రతిము లైన ♦ యాజ్ఞికులు క్రియా
సముదయము నడుపఁగా స్ఖలితము లేకపవాలితము సారక ♦ శతక్రతు వోల్పన్.

సీ. వివిధభోజ్యపదార్థ ♦ విభవంబువలనను, సంతృప్తిఁ బొందక ♦ చనఁడొండు
ధనధాన్యవస్త్రసం ♦ పత్తిలబ్ధి దారిద్ర్య,మసఁ బాయింపక యేఁగు ♦ నట్టివాఁడు
సర్వి యయ్యదయైన ♦ గారవ మొసఁగఁ గనఁ, బడయక రత్నవో ♦ దయుఁడు మనుష్యుఁ
డెద్దియేనియు దుఃఖ ♦ మెలసినఁ జనుదెంచి, యది నిస్తరింపక ♦ యరుగువాఁడు

గీ. మందునకు వెదకినను లేఁ ♦ డంద మొంద, నరసి కుడువుఁడు కట్టుఁడి ♦ చ్ఛానురూప
వస్తువులు గైకొనుఁడు దుర ♦ వస్థదెలిపి, పాపికొనుఁ డని భీముండు ♦ పలుకుచునికి.

క. పలుగాలివానిఁ బత్తుల, జలచరముల విధియుతముగ ♦ సంరోహింపం
బొలిచెం బశువులు మున్నా,జలధ్యుద్ఘోషపిండ మమ్మ ♦ హాయజనమునన్.

క. వరయూపసమయోజిత మగు, తురంగమముచుట్టుఁ బరుత♦తుల నిల్పినయం
దరశోభవము దకుసుఖ,స్ఫురణం బొట్టి దని చూపు♦ప్రోలిక మెఱసెన్. 3076

ఆ. అశ్వమేధమునకు ♦ నార్యులు దక్షిణ, ధరణి యంద్రు గాన ♦ వరునిచేత
విజిత మైన ధరణి♦ ప్రీజనితప్రీతిమై, బుత్విగర్చనముగ ♦ నిచ్చివాడ. 3077

సీ. కోటికోట్లుల మాడల ♦ నుప్పవొసి, ధరణి వెల యని చెప్పి య♦ప్పరమసంయ
మాధిపతికి సమర్పించె ♦ నతఁడు బుత్వి,గావలికిఁ బంచిపెట్టె న♦య్యతులధనము.

గీ. అతులకనకమయము లైన ♦ యజ్ఞవాట,వేదికాయూపతోరణ ♦ వివిధభాండ
దండకీయ్యాసనాదుల ♦ ధరణినాథుఁ, డొసఁగె విప్రచయంబుల ♦ కుల్ల మలర.

గీ. అట్లు విప్రుల కిచ్చి య♦నంతరంబ, రాజులకు వైశ్యులకు శూద్ర♦రాజి కన్య
జాతులకు మ్లేచ్ఛులకు నుబ్ర♦భూతధనము, ద్రవ్యకండంబు లిచ్చె నా♦ధరణివిభుఁడు.

భారతము, అశ్వ. ఆ 4 పద్య 190-200.

క. పాటీరహీరవర్ణము, హాటకపుచ్ఛమును నల్ల♦నగుచెవులు నిరా
ఘాటజవంబును నశ్వర,ఘోటకలక్షణము లివియ ♦ గోచరమైనన్. 3081

ఉ. కాయము చిత్రవర్ణములు♦ గల్గి మనోజవమైనయశ్వమే
ధీయహయంబు నాగమవి♦ధిన్ విడువందగుఁ జైత్రపూర్ణిమన్
రాయుడు సైన్యముల్ గొలిచి♦ రాసుతులైనను దమ్ములైన న
త్యాయతశక్తిఁ గావ నొక♦హాయన ముర్విఁ బరిభ్రమింపఁగన్. 3082

క. కూపిలఁ గల్గినఁ బట్టుఁడు, ధీరతఁని హయము నిటల♦దేశంబున బం
గారపుఁబట్టముపైఁ బతి,వీరాంకము వ్రాసి కట్టి ♦ విడువఁగవలయున్. 3083

సీ. పిణ్యాత్రమలు సప్త♦విడిచినతావుల, నెల్లహోమంబు సే♦యించి యచట
గోసహస్రంబు ధా♦త్రీసుపర్వుల కాగ,మోక్తదక్షిణలతో ♦ నొసఁగవలయు
దీక్షితుండు హయంబు ♦ తిరిగివచ్చెడుదాఁక, నియతభోగంబు ల♦న్నియును మాని
భార్యతోడుత నసి♦పత్రవ్రతముఁ బూని, బ్రహ్మచర్యంబు స♦ల్పంగవలయు

గీ. సగరపతి నూఱుతురగమే♦ధములు చేసెఁ,గాని యీనిష్ఠఁజరియింపఁ♦గానఁడయ్యె
వ్రతయుతంబుగఁ జేయువి♦క్రతువు నీవు,పాండునందన సకలపా♦పములునడఁగు

సీ. హరికథావిముఖుని ♦ ననార్యయవర్తనుఁ, బురుషార్థరహితుఁ ద♦పోవిహీను
మిత్రవంచకుని స్వా♦మిద్రోహిఁ బతితుని, యుద్ధభీరువు నన్య♦యోనిరతుని
జామాతృవిత్తభ♦క్షకు ధర్మబాహ్యుని,జాతి విదూషకుని దు♦ర్వ్యసనశీలు
బహుభాషి విశ్వాసఘా♦తకు ఋతుకాల,కర్మపరిత్యాగిఁ ♦ గష్టులోభి.

గీ. ఖలు వికత్థను బహువాద♦కుఁ గృతఘ్ను, నాత్మభృత్యప్రతారణు♦నాతతాయిఁ
దగదు కొనిపోవఁగా నెంతే♦ఘనికులైన, నధ్వరాలోక నాసక్తు♦లగుటఁ జేసి

సీ. ఆ పుణ్యనివసంబు♦నందు ధర్మసుతుండు, ద్రుపదపుత్రియుఁ దాను♦నుపవసించి
జపహోమదాన సం♦స్కారపూర్వకముగా, నధ్వరవ్రతదీక్ష♦నలవరించి
తురగరత్నంబుఁ గొ♦తూహలంబున గంధ, పుష్పాక్షతాదులఁ♦ బూజచేసి
నిజబిరుదాక్షరా♦న్విత హేమపట్టిక, ఫాలభాగంబునఁ♦ బదిలపఱిచి

గీ. చిత్రపటురత్నఖచితమం♦జీరకనక, కింకిణీచామరముల నా♦లంకరించి
మ్రొక్కి వలగొని బహువాద్య♦ములు చెలంగఁ, గదలె నశ్వంబు మధ్యాహ్న♦కాలమునను

సీ. జననాథ బహుముఖ♦సాధ్య హయశ్వమేధంబు తత్క్రతువిధా♦నంబు వినుము
గోక్షీరతనువుఁ గుం♦కుమశిరోధియుఁ బీత, వాలంబు నసితశ్రో♦వంబునైన
వీతిపర్చనచేసి ♦ విడిచి తద్రక్షకై, యతిశౌర్యధనులఁ దో♦షనుపవలయు
వేవు రుత్తమకుల♦ద్విజులు ఋత్విజులుగా, వలయు వేర్వేఱ వా♦రలకు నొక్క-

గీ. గజము నరదంబు భటచతు♦ష్కమును బూజ్య, గోశతంబును నన్నియ♦ఘోటకములు
వేయిబారువు లర్థంబు♦విశదమౌక్తికములు నల్లును వలయు దా♦నమున నొసఁగ.

క. మహినసిపత్రిం బీవ్రిత, మహిమాంశుశతేంద్ర దీని♦కరయఁగ భార్యా
సహితుఁడు గావలెఁ బత్నీ, రహితునకు నుపక్రమింప♦రాదనిపలుకన్. 3088

జైమినిభారతము, ఆ 1 ప 75-78 ఆ 6 ప 101, 102.

తలిదండ్రులు

సీ. జతనంబు మిగుల మా♦సములు దొమ్మిది యుదరంబునం గరము భ♦రంబుతోడ
భరియించి పదపడి ♦ ప్రాణసంశయదశ, నొంది పుత్త్రినిఁ గాంచు ♦ నొనరఁ దల్లి
తపములు యజ్ఞముల్ ♦ దానముల్ వ్రతములు, దేవతాసజ్జన♦సేవనములుఁ
గావించుఁ బుత్త్రినిఁ ♦ గామించి జనకుఁ డిట్లిరువురపాటును ♦ సరియె తలఁపఁ

గీ. దనయుఁగని తల్లిదండ్రులు♦దమకు నతఁడు, భక్తుఁ డగుటకుధర్మార్థ♦సక్తుఁడగుట
కాసపడుదురు విను మట్టి♦యాస సిద్ధిఁ, బొందఁ జేయునతఁడ చువ్వో♦నంతసుండు.

క. జనకుం డధికుఁ డుపాధ్యా, యునకుఁ బదిమడుంగు లెక్క♦డుర్వీనాథా
జనకునకు దశగుణంబులు, జననిగురుత్వమున నిది ప్ర♦శస్తము శ్రుతులన్. 3090

భారతము, ఆర. ఆ 5 ప 5 అను. ఆ 4 ప 139.

—♦ పితృభక్తి. ♦—

సీ. సకలశాస్త్రజ్ఞుఁ డౌ • టకు నేమిఫలమన్నఁ, బితృభక్తియే కాదె • సుతవరులకు
ఘనవిచిత్రక్రీడ • కలిమి కేఫలమన్న, జనకుఁ గొల్చుట గాదె • తనయులకును
బహుతీర్థస్నానలా • భమున కేఫలమన్నఁ, దండ్రిసేవనము కాదె • తనయులకును
సర్వైశ్వర్యసా • మగ్రి కేఫలమన్న, నయ్యఁ గొల్చుట కాదె • యాత్మజులకుఁ
గీ. గానఁ బితృభక్తి గలయట్టి • మానవులకు, నఖిలధర్మంబు సేకూరు • నతఁడు సేయు
పనులు కల్యాణయుతములై • పరగుచుండు, నమరపదసౌఖ్య మతనికి • హస్తగతము

మూర్తిత్రయోపాఖ్యానము, ఆ 2.

—♦ మాతృభక్తి. ♦—

సీ. నవదశించుట యెట్లు • జఠరగోళంబున, నవమమాసావసా • నంబు దాఁక
ప్రేంకణైన ప్రసూతి • వేళాసముద్భూత, సంకటం బోర్వంగఁ • జాలు టెట్లు
కుత్సింపకుం డెట్టు • లుత్సర్గవిణ్మూత్ర, లాలాద్రవశ్లేష్మ • జాలమునకు
నందంద నక్షోభ • హాములు దింపులువోపఁ, గడుకనిచ్చుట యెట్లు • దుగ్ధరసము
గీ. పంచకరపాట్లుపడి తన్నుఁ • బెంచి పిసికి, యాపదలఁ బాపి రక్షించి • నట్టి తల్లి
దేవతాబుద్ధి భావించి • తెలియవలయుఁ, గొడుకు వంశాభిసంవృద్ధి • కోసలుసాఁగ.
క. రేపాడిఁ గొడుకు జననీ, శ్రీపాదములకు నమస్క • రింపఁగఁ దగుఁ ద
చ్ఛ్రీపాదక్షాళనసలి, లాపోశన మెపుడు సుతుల • కాయుష్య మగున్. 3093
గీ. సర్వతీర్థాంబువులకంటె • సమధికంబు, పావనంబైన జనయిత్రి • పాదజలము
వరతనూజుల కఖిలదే • వతలకంటె, జనని యెక్కుడు సన్నుతా • చారనిరత.

కాశీఖండము, ఆ 4 ప 18-20.

—♦ పితృకర్మ. ♦—

క. అనుదిన మమవసఁ బితృయజ్ఞముఁ దగఁ బిండప్రదాన • సహితముగా భ
క్తి పెంయిం జేయునతఁడు నిత్యముఁ జేసినవాఁడ యగు స • మంచితచరితా.
సీ. పాడ్యమిఁ బితృయజ్ఞ • పరుఁ డైనఁ జారుకాం, తాపతి విదియఁ గాంతలకుఁ దండ్రి
దదియను జవితిని • దా వాజిధనుఁడు, పశుభాగి పంచమి • బహుసుతుండు
షష్ఠి భాగ్యాత్ముండు • సప్తమిఁ గృషిభాగి, యష్టమి వాణిజ్య • హృష్టుఁడు నవ
గజశస్త్రవిద్యాచి • త్తజాతఘులం దేకశఫజంతువులును గో • చయముఁ గుప్య
గీ. ములును దగ బ్రహ్మవర్చస్వి • పుత్రికులును, ధనము గలవాఁడు విను చతు • ర్దశి రణైక
భాగి పున్నమ నమవస • భవ్యసర్వ, కామ్యఫలభాగిఁ యగుఁ జుమ్మ • కౌరవేంద్ర.

క. తపనుఁ డుదయించినను, సపరాహ్ణము వేళ పిత్రుసంతర్పణమున కా
ద్యప్రతిపత్తిథి దశమి చతుర్దశి, నృపవర యుప్పక్షమున • నింద్యతఁ బొరయున్. 3097
క. తిలమాషసస్యవ్రతములు పిత్రుకలశములకు నుత్తమములు • గవ్యంబు గుహా
ఫల మెద్ది యైన మత్స్యంబులు మాంసము విహితవిధిఁ బ్రభూతఫలంబుల్.
సీ. గొఱియ నంజుడుఖడ్గంబు • నెఱచి గండ, మృగము నందలిపలలంబు • వేకమాంస
మొక్కఁ డొకటికి ఫలమున • నెక్కుఁ డండ్రు, పిత్రుసమర్పణవిదు లైన • పెద్ద లధిప
సీ. కార్తికఁ జైత్రిక మగు • కర్మ మొనర్ప నిశ్చితుఁ డగు రోహిణిఁ • బుత్రిలబ్ధి
శశిభాగకమున నో • జఃప్రాప్తి యార్ద్రఁ గూర్చి, రపునర్వసము పుష్య • స్వసువు నందుఁ
స్పృషిఫలోదయ మని • మిషగురుతార సుపుష్టి యాశ్లేష నుత్కృష్టవీర
తిమజలాభము మఘఁ • దనకులమున పెంపు, పుబ్బ సౌభాగ్యవి • స్ఫూర్తిసిద్ధి
గీ. యార్యమునితారఁ బెక్కుపుత్త్రములపుట్టు, హస్తమునఁ గర్మసఫలత • చిత్తలతార
సురుచిరాకారయుతు లగు • సుతుల కనుట, యనిలతారవాణిజ్యసిద్ధి నము గలుగు.
సీ. వినుము విశాఖస • త్త్వయబహుత్వ మనూరాధ రాజాధి • కార మైంద్రి
మునఁ బ్రభుత్వము పెంపు • మూలఁ బూర్వాషాఢ, నారోగ్యమును నుత్త • మాతిశయము
నుత్తరాషాఢ శో • కోదయరహితత్వ, మభిజిత్తునందు వి • ద్యాఖ్యయుక్తి
శ్రవణకాలమునఁ బర • మగతిసిద్ధి ధనిష్ఠ రాజ్యము జల • నిధిపతా
గీ. మొదలుగాఁ దారకంబులు • మూఁట నగద, కార్యఫలములు సదజాప • కములు గోవు
లపుల మూఁటను గుహ్యవృ • ద్ధ్యశ్వకాయువులు శుచిశ్రాద్ధకర్తకుఁ • గలుగు నధిప.
క. దైవికకృత్యంబులకును, భూవర భూసురుల నాకుమ్మ • ముగ శోధింపం
గా వలదు గాని పిత్రుపూజావిధికిఁ బరీక్ష వలయు • సమ్యగ్భంగిన్. 3102
గీ. మేలిగుణములు గనియు నం • మిత్రజనము, శ్రాద్ధపాత్రంబుఁ జేయంగఁ • జన దమిత్ర
దత్త మైనది భస్మహు • తంబుఁ బోట, నిడిన పత్తునుబోలె నై • చెడు నృపాల.
క. మును ముట్ట నెఱిఁగి శ్రాద్ధంబునకుం గైకొనుట మేలు • భూసురునిం గై
కొని యరసి కాఁ డనిన నాతనియుచ్ఛ్రలికంబు నెఱుచు • ధార్మికు నైనన్.
గీ. పిండసంబంధమునఁ బాయఁ • బ్రేతభావ, మది సుగతి నిచ్చు గయఁ బిండ • మట్లుగాన
యెవ్వఁడునో గయ కొకఁ డైన • ననిక దాయ, నేకపుత్త్రులఁ గోరు బుద్ధచరిత.
క. శ్రోత్రియు లరోగు లవికలగాత్రులు పాత్రులు పైత్రుకములకు సచ్ఛా
రిత్రత్వము ముఖ్యంబు స్వగోత్రుమ్యతకళత్రు సన్యకులుఁ గొనకతివా. 3105
ఆ. మునగ యుల్లి యురడలి • మునగ దుర్మాంసము, లానుగములు కాళి • మైనయుష్ణ
గతియుఁ జీలకర్ర • గడివేము గుమ్మడి యింగువ పరివర్జనీయ • కొఱమగుట. 3106

ఆ. పూర్వ[illegible]లు • [illegible] [illegible] [illegible]
గాథ [illegible] • [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] 180-186, 210 [illegible] 208. 209.

క. [illegible] శ్రాద్ధ[illegible] [illegible] • [illegible]
[illegible] [illegible], [illegible] [illegible] • [illegible] తెల్లక్.

క. [illegible] [illegible] [illegible]
[illegible] [illegible], [illegible] • [illegible].
[illegible]ము, ఆచా. ప 27, 28.

క. [illegible] [illegible] • తో [illegible]
[illegible] [illegible] • [illegible]. 6110

క. [illegible] [illegible] • [illegible]
[illegible] [illegible] [illegible] 6111

తే. [illegible] [illegible] • [illegible]
[illegible] • [illegible] • [illegible] ఫలము.

క. [illegible] [illegible] • [illegible]
[illegible] [illegible] [illegible] ఫలము • నిచ్చు [illegible].
హరివంశము, ఆ 2.

సీ. [illegible]కి • సుతుఁ డతి భక్తితోఁ [illegible] మాసమును విధి • యుక్తముగాఁగఁ
[illegible] శ్రా • ద్ధం బొనరించుచు, [illegible] • మైనఁ జేయు
[illegible] • [illegible], [illegible] బాసి • పితృ[illegible]
[illegible] • [illegible] శ్రాద్ధ. [illegible] • [illegible]

గీ. [illegible] [illegible] • [illegible], [illegible] • [illegible]
[illegible] • [illegible], [illegible] వారి [illegible] • [illegible].

సీ. శ్రాద్ధ[illegible] • [illegible], [illegible] • [illegible]
[illegible] • [illegible], [illegible] • [illegible]

ఆ. [illegible] • [illegible], [illegible] • [illegible]
[illegible] • [illegible] కోటికి, శ్రాద్ధవేళఁ [illegible] • [illegible].

క. [illegible] [illegible] [illegible] • [illegible] రెండు [illegible]
[illegible] [illegible] • [illegible].

సీ. కళేబరము కిరాతులును పక్షి హింసకులను పంది, యూరి పందియు వేటకుక్కలును ద్రికైన
తృప్తి రయోదించు నొగిఁ బిస్త్రాం కేవతలను, నెలలు నాలుగు సేవచేసె పెంపు తేజముల
సీ. శ్రాద్ధకర్మంబునందు కర్జ్యములు వినుము, హిందులంబును దోస పులకందు క్షర్జి
యూనుగ మిస్త్రాంశు వలసందింయాలు పిచార, సార ప్రత్యక్షమైన వారస ముకములను.
క. తిన్నని కుంభవపును జే,కొన్న భరము పతితువలన గొన్నధరము వ
రోపాన్నలి వావజయముగం, గొన్నధరము శ్రాద్ధమునకుఁ బవిత్రము లిలన్.
సీ. రాత్రిఁ దెచ్చిన నీరు దుర్గంధఫేన, పూరితంబగు నీరును బావినీరు
నూఁతఁ దంటుని కూపంబు నీరు నసఘు, గోవు తృప్తిఁ బొందని నీరు కుత్సితములు
ఆ. కోడి యూనుబంది తుక్కా నపుంసకుఁ, డసుర ణము శ్రాద్ధహాని సేయుఁ
గాన దుబువుంధుఁ గావించు నిరతము, గాఁగఁ జాలు ధరణిఁ గలయఁ గల్లి.
క. పతితులు నూపికులు దుర్వ్రాత్యులు మలిను లంటిచేసిన విను ద్రవ్యము వ
ర్జ్యత నొందు రజస్వలమా, నతినింద్యము శ్రాద్ధవేళ యందుఁ గుమారా. [illegible]
మార్కండేయపురాణము, అ 3 ప 1[illegible]-21[illegible].
సీ. స్వస్త్రసామకుఁడు యోగీశప్యంగుడు సోదరి సూనుండు త్రిసుధువు సోమయాజి
మాతాపహుఁడు త్రిసామకుండు త్రిణాచికేతుఁడు త్రిసుపర్ణుండు మహితకుకుఁడు
జామాత యతి మేనమామ మాతాపిత్రు, భక్తుండు విద్యాంబు బ్రాహ్మణుండు
బుత్విజుం డతిథి పైతృకకర్మయోగ్యులు, శ్రావకుండును నపుంసకుఁడు కుష్ఠి
గీ. జేహరమువాఁడు దొంగ నిందితుఁడు రోగి, సోమవిక్రయి కొండీఁడు గ్రామయాచ
కుండు పరపూర్వపతి మిటి తారు చెరవు, చేష్టినాఁడును శ్రాద్ధకర్మములు సుమ్ము
వరాహపురాణము, సం. మ. అ [illegible] ప [illegible].
తే. పెద్దవిదుగక మూఁగన్నం బెట్టుమన్న, మానవుని దెచ్చి దక్షిణ వస్త్రకంబు
గామహోశద్వ్యయుని బియ్యము తాంబూలంతర నాస, జవని దివోత్త ముపకాంక్షయైనవుని చ్చి
తే. అచ్యుతానంద గోవింద యనుచుఁ బద్మ, నాభు నామత్రిమోచ్చారణంబు జేసి
ప్రాణాయామ్యు దొలఁగించి యంలిమీఁద, విధియుతంబుగఁ దత్కాలవిధులు దీర్చి
తే. అన్నసంస్కారకర్మంబులాదిగా స్వవస్త్రవిధులను వేదోక్తమార్గములను
జేరియఁ జేసి తిలోదక పిండదానములు యథావిధిఁ గావింపఁగలయు నెఱిఁగి.
ఆ. దౌహిత్రులై బ్రాహ్మణోత్తములను దొలుత, రాత్రి భోజనంబు విదపఁ
బ్రైప్రార్థము నీ బ్రాహ్మణార్థము చెప్పవలయు వినయగౌరవములతోడ.
క. కావునఁ గర్తయు భోక్తయు, భావపరిజ్ఞానశుద్ధి బాటించి ధర
తీర్థవర సుస్నానాదులు, గావించినపిదపఁ గుతపకాలమునందున్. [illegible]

క. తనయింటికి విప్రులఁ దోని, చని శాస్త్రార్థంబుగాఁగ ♦ సంకల్పముతో
నొనగన్ శుభాదికృత్యము, లొనరించి పాదములు గడిగి ♦ యుచితప్రీతిన్.

తే. విశ్వదేవార్థ మిరువుర ♦ విప్రవరుల, బ్రాఙ్ముఖంబుగ నొనరించి ♦ పైతృకార్థ
మవని నివిజుల మువ్వుర ♦ నలవరించి, యుత్తరాభిముఖులుగఁ గూ♦ర్చుండఁ బెట్టి.

తే. భోజనము సేయఁ బెట్టిన ♦ భూవరేణ్య, పైతృకం బొప్పు సర్వసం♦పన్న యగుచు
నతిథి యపుడు తిరస్కృతుం♦డయ్యెనేనిఁ, బైతృక క్రియ వృథయని♦పల్కు శ్రుతులు

తే. పైతృకశ్రాద్ధమొనరింపఁ ♦ బరమభక్తి, యుక్తిలేక దురాత్ముఁడై ♦ యుండెనేని
మాలడై పుట్టుఁ గోటిజ♦న్మములయందు, ననుచుఁ బలుకుదు రార్యులు♦మనుజనాథ.

ఆ. యవలు వడ్లు చామ ♦ లావాలు మినుములు, తిలలు పెసలు గోధు♦మలు ప్రియంగు
వులు వనంబులందుఁ ♦ గలయోషధులు మేలు, శ్రాద్ధకర్మములకు ♦ సంతరింప.

క. ఉలవలు కందులు కోద్రవములు కంబులు రాజమాష♦ములు ననుములు చో
ళ్ళులు తమిదలు నాదరలును, గలవని యిడఁ జనదు పైతృ♦కర్మకు నధిపా.

ఆ. మునగకాయ యుల్లి ♦ ముల్లంగి గుమ్మడికాయ పొట్లబీర♦కాయ పుచ్చ
కాయ నక్కదోస♦కాయ వట్టువసారకాయ గాదు శ్రాద్ధ♦కర్మములకు. 3136

ఆ. గోఁగుకూర యాల♦కూర చెంచలికూర, తుంటికూర పొన్న♦గంటికూర
నల్లతోటకూర ♦ పుల్లబచ్చలికూర, శ్రాద్ధములకుఁ గాదు ♦ సంతరింప. 3137

ఆ గొఱియ మేఁక కడితి ♦ గోడిగ యొంటె, గార్దభములపాలు♦గావు పూతి
గంధఫేనిలములఁ ♦ బల్గిన జలములు, గావు శ్రాద్ధములకు ♦ భూవరేణ్య. 3138

ఆ. పాపకర్ము వేద♦బాహ్యుని నతిరోగిఁ, గుక్కఁ గక్కెఁ బిల్లిఁ ♦ గ్రోఁతిఁ గోడి
గ్రామసూకరంబు ♦ గాడ్దెంబును నగ్నుఁ, గాను చూడఁ బైతృ♦కంబునాఁడు.

విష్ణుపురాణము, అ 4 ప 251-278.

క. పితరులదినమునను నిమంత్రితుఁడై భుజియించు ధరణి♦దేవునిపితరుల్
హతపుణ్యులౌచు నమరావతినున్నను నరకమునను ♦ వ్రాలుదు రధిపా. 3140

శైవధర్మము, అ 8.

క. వపవాభ్యంజనతాంబూలప్రసక్తోపజవములు మహి♦శాగోష్ఠియునుం
గపటాకారంబును శ్రాద్ధప్రదినమునఁ గర్తభోక్త♦వగు మానంగన్. 3141

సీ. పతికి నిర్మార్యాము♦ శ్రుతిశాస్త్రహీనుని, సంత్యక్తజపతప♦స్స్నానకర్ముఁ
గర్షకు మూర్ఖు రో♦గగ్రస్తు వైద్యు వైశ్యప్రవర్తనుని ద♦క్రాదు లమ్ము
వాని గాయకు మా♦వాని మాతృనఁ గృషు, వృషలీపతిని నటు♦వితునిఁ గుటిలు
పితృమాతృత్యాగు ♦ వృషుని బహుయాజి, నీక సవాహుని ♦ క్లీబకుని

గీ. గ్రామణిని జూదరిని గొండె♦గాని మత్తుఁ గుండ గోళకు నాస్తికు♦ పనిఁ బరాన్న
వాదనిరతుఁ గృతఘ్ను దు♦ర్వర్తనుఁ బరసేవకుఁ గవ్యభుక్తికి ♦ నీరఁ దగదు
క. త్రిణాచిజ్ఞుని శ్రోత్రియుఁ, బాత్రిరిపుప్రమత్తవర్గుఁ బంచ♦యజ్ఞపరుఁ దపో
నిష్ఠుని శుచి నధికకాంతుని, బిత్రుకర్మములందుఁ గుడువఁ♦బిలుచుట యొప్పున్.
శేషధర్మములు, అ. సు. ఆ ౩ ప్ర ౬౬.

— ♦ జాతకర్మాదులు. ♦ —

చ. సుతుఁ డుదయించునప్డు పరి♦శుద్ధసమంచితశీతలోదక
ప్లుతసకలాంగుఁడై శిశువు♦బొడ్డటు కోయక మున్న భక్తితోఁ
బితరుల కామవస్తువులు ♦ ప్రీతిగ దానము చేసి శ్రాద్ధముల్
వితతముగాఁగఁ జేయఁదగు♦ వేడుక నన్నము దక్క నన్నియున్. 3144
విజ్ఞానేశ్వరము, ఆచా. ప 15.

సీ. తలయంటి రతిపుణ్య♦తాపసాంగనలు వెం,తయు నింగుదీఫల♦తైలమునను
సుతు జాంగణమునఁ గా♦పుచిరి తపుటితో, వెల్లుల్లి పొగయిచ్చి ♦ వీతహోత్రుఁ
జాగించి రంచితో♦త్సవము మొప్పారుటాలి, వైభవంబు తృతీయ♦వాసరమున
జాతవదివసంబు♦నం దాచరించిరి, బహుయోగినీగణ♦ప్రార్థనముల
గీ. కొలనుగుడి చేరి దినముల♦ కొలఁది రొటి తేఁగి, యఖిలమునిధర్మపత్నుల ♦ నామతించి
విన్నఁ బోకుండఁ గ్రియ లెల్ల ♦ విస్తరిల్లఁ, దగ నొనర్చిరి పురుటాలి ♦ తగవు లెల్ల.
శకుంతలాపరిణయము, ఆ 4.

ఆ. తనయుఁ బెద్దలైన ♦ తాతతండ్రులపేరు, లొండె గురులపేరు♦లొండె మఱియుఁ
దగినయిష్టదేవ♦తలపేరు లొండెను, దండ్రి నామమిడఁగఁ♦దగు సుతునకు
సీ. అర్థహీనంబులు ♦ నపశబ్దములు నప్రశస్తంబులును జుగు♦ప్సాసమేత
ములు నమంగలవర్ణ♦ములు నతిదీర్ఘాక్షరంబులు గోపాక్షు♦రములు సర్వ
గురువులు సర్వల♦ఘువులు నతి హ్రస్వములు గాక యొల్ల నా♦గలుగుఁ బ్రియము
నతిముదంబును జేయు♦నట్టి సమాక్షర, యుక్తంబుగా నామ♦ మొసఁగవలయు
గీ. ధారణీసురు లాదివి♦ధాత్రిశబ్ద, వాచకాంతంబులను శర్మ ♦ వర్మ గుప్త,
దాసులను ప్రత్యయంబుల♦ దగఁ జెప్పవలయునని వేదములయందుఁ♦ బలికె నజుఁడు.
విష్ణుపురాణము, ఆ 4 ప 171-177

సీ. గృహవిష్కృతిసంబు సా♦గించిరి వాల్గమ్మమాసంబునందుఁ ... ♦ మాసమున
నర్ధరాత్రమునందు ♦ నాటానుముగఁ దెచ్చిన సంప్రాశనం ♦ బగ్నిదానమున

వంతేఁ జూడాకర్మ ♦ మాచరించిరి బిడ్డనికి గృహ్యసంప్రోక్త ♦ నియమపరిత
వతితోడఁ గర్ణవే ♦ ధనంబు గల్పించిరి, శ్రీకర్ణసూత్రముల నాత్మ ♦ సంభవునకు
గీ. బ్రహ్మతేజోభివృద్ధికై ♦ పంచమాబ్దవేళ నల్పి యుపాకర్మ ♦ విధి సుతునకుఁ
జదువఁ బెట్టిరి వేదంబు ♦ పదముఁ గ్రమము, సాంగముగ బాలుని నుపా ♦ ధ్యాయునొద్ద

కాశీఖండము, ఆ ౩.

— ఉపనయనపద్ధతి. —

సీ. గర్భాష్టమాదిగాఁ ♦ గను షోడశాబ్దాంత, ముపనయనము బ్రాహ్మ ♦ ణోత్తములకుఁ
బదునొకండాది యి ♦ ర్వదిరెండు తుదగాఁగ, నుపనయనము క్షత్రి ♦ యులకు సల్లఁ
బండ్రెండుమొదలు ని ♦ ర్వదినాల్గు తుదగాఁగ, నదగు చేయఁగఁదగు ♦ వైశ్యులకును
సంతతోపనయముచే ♦ యక తక్కఁ జేసినయేని, పతితుఁడౌ నటువాఁడు ♦ బ్రాహ్మణుండు
గీ. అష్టమైకాదశద్వాద ♦ శాబ్దములకు, నుపనయనములు చేయుట ♦ యుత్తమంబు
చేయఁ జొప్పడకుండెనే ♦ నెప్పుడేని, మానుగాఁ జేయు టది కొంత ♦ మధ్యమంబు.
క. మాఱేడు మోదుగు విప్రుఁడు; భూరమణుఁడు వటము ఖదిర ♦ మును వైశ్యుఁడు నెం
బారఁగ రావియు మేడియు, శోభనమున దండములుగఁ ♦ గైకొనవలయున్.
క. చిక్కని వక్కని సన్నని, సుక్కనితోలూడ్వఁబడని ♦ ఛల్లిసెగలచే
నొక్కఁబడని దండంబులు, తక్కక యుపనయనవేళఁ ♦ దాల్పఁగవలయున్.
క. తల నాసరు ముక్కు తుదయగు, కొలఁదిం గాళ్ళకును నిల్పి ♦ కొల్చినదండం
బులు విప్రరాజవైశ్యులు, తలకొని కర్ణాగ్రదేశమున ♦ ధరియింపఁదగున్. ౮౧-౮౩

విజ్ఞానేశ్వరము, ఆచా. ప 18, 21-2౩.

— ఆశ్రమధర్మములు. —

సీ. గురుజనభక్తుఁడై ♦ పరమార్థమున వే, దాభ్యాస మెప్పుడు ♦ నాచరించు
చును శౌచశీలత ♦ వినయంబు త్రిషవణస్నానంబు భాసు_రా ♦ [illegible]
పాటించుచుండుట ♦ బ్రహ్మచారికవృత్తి, ధర్మశాస్త్రములు [illegible]
తెలుపుచుండఁ బడసి యా ♦ చార్యపూజయున్న నా, [illegible] భో ♦ గానుభవముఁ
గీ. బొందువాఁడు గృహస్థు [illegible] ♦ [illegible]
వననివాసికి [illegible] ♦ [illegible] ♦ [illegible]

భారతము, శాంతి. ఆ ౪ ప 107.

— [illegible] —

సీ. [illegible] ♦ [illegible] మోదించుచు ♦ [illegible]
[illegible] ♦ [illegible] ♦ [illegible]

[illegible] నియమమున [illegible] • విద్యాసు [illegible]
[illegible] • వాసవప్ర

గీ. [illegible] • [illegible] ద్దై • శాంతి [illegible]
[illegible] • గిల్మమంపు [illegible] కలయిక వర్తించు • బ్రహ్మచారి.

భార. ఆశ్వ. ఆ 2 పద్య 168.

క. పరిహాసభాషణంబులు, పరనిందాభాషణములు • బహుభాషణముల్
[illegible] బ్రహ్మచారికి [illegible]. 3155

గీ. [illegible] • [illegible], మనసు [illegible] నమచు [illegible]
[illegible] గానంబు [illegible] • [illegible] వినుట, వటువకిన [illegible] గాదు • [illegible].

[illegible] ఆ 2.

— గృహస్థాశ్రమము. —

సీ. [illegible] • [illegible] వెయి, [illegible] • [illegible]
[illegible] • [illegible]
[illegible] • [illegible] ప్రియుండును శుచియు మైత్రీపరుండు
[illegible] • [illegible] • [illegible]

ఆ. శక్య మైనఁ [illegible] • [illegible] మిత్త్రులహితు లనక
మాట [illegible] • [illegible] గృహస్థుండు నడచు దురిత • మూయఁ డగుచు.

ఆ. పంచపర్వసుగత • పరిహృతతో నిజ, దారతృప్తుఁ డగుచు • ధాన్యకోటి
పక్షి యొలుక జనిన • బ్రదుకఁ గాకను గృహ, పతికి సర్వమేధ • ఫలము గలుగు.

భారతము, అశ్వ ఆ 2 ప 169. అను. అ 5 పద్య 41.

చ. శిరమున మేన సంస్కృతులు • సేయక చందనభూషణాద్యలం
కరణము లెల్ల మాని ఋతు • కాలములన్ నిజభార్యఁ బొందుచుం
దరుణులఁ జూడఁ బోలక [illegible] • [illegible] మధుమాంసవర్జి యై
గురుతరవృత్తితో మెలఁగు • కోవిదుఁ డొక్క గృహస్థు భూవరా. 3159

భాగవతము, స్కం 7 పద్య 424.

సీ. కొలఁదులనున్న తం • [illegible] గృహమేధి, యాజమానుఁ డంక [illegible] • [illegible]
పండినపెరటిక • ల్పకము వాస్తవ్యుండు, దొడ్డిఁ బెట్టిన వేల్పు • గిడ్డి కాఁపు
కడలేనియమృతంపు • నడబావి సంసారి, సవిధమేరునగంబు • భవనభర్త
[illegible] • [illegible], [illegible]

గీ. బహుళాపదంబు ప్రాంతభవసంభ ♦ బ్రహ్మచారి, యతిపరివ్రాజకాతిథి ♦ తపనులకును
భూతి కాపాలికాద్యులా ♦ శ్రయులు గాన, భూసురోత్తమ గార్హస్థ్య ♦ మునకు సరియె

మనుచరిత్రము, ఆ 2 పద్య 27.

సీ. పరిణతవయుగువింతి ♦ ప్రీతిపాలగా దేని, తనయుండు తనయాజ్ఞ ♦ దాటఁ డేని
నిజసహోదరులు వి♦నీతులై మని రేని, కోడలు తోయపుఁ దక్కు ♦ గొనఁగ దేని
కూఁతు రీలువుగఁ దాఁ ♦ గొదవ చూపదయేని, ఋణమును పాతకం ♦ బెనయ దేని
తేజోగరిమ పరా♦ధీనతఁ జెడ దేని, సంతానధనకారణంబు ♦ నెఱయ దేని
గీ. వ్యాజమున కొల్లముల పెల్లు♦ డాయ దేని, యతిథిసంతర్పణం బింట ♦ నమరు నేని
సముచితాచారములు గో♦సాగు నేని, కలదె గృహమేధిధర్మంబు ♦ కంటె మేలు.

పాండురంగమాహాత్మ్యము, ఆ 5 పద్య 166.

—♦ వానప్రస్థాశ్రమము. ♦—

సీ. గ్రామంబు వోఁజని యు♦త్తమారణ్యస్థలంబునఁ, బర్ణశాలాంతర♦మున వసించి
స్నానజపంబులు రెండు ♦ సంధ్యల నడపుచు, బ్రహ్మచర్యవ్రత ♦ భాతి దనరఁ
బూనిక ఫలముల ♦ మూలములు శాకసముదయంబును నశ♦నముగఁ గొనుచు
నజినంబు వల్కల♦మంబరంబుగఁ గొని, కడునకృత్యంబు భూ♦స్థలి నొనర్చి
గీ. యతిథులకు బెట్టి మిచ్చి యా♦హారములను, భక్తి నాత్మీయములలోన ♦ బంచిపెట్టి
యధ్యయనహోమశీలుఁడై ♦ యన్నియుఁ బ్రియులగతిచి వానప్రస్థుఁ ♦ డతిశయిల్లు.
శా. తానున్ భార్యయు వేఁగఁ జేరి తపసిం ♦ దానొక్కఁడై వంజపున్
మానాహంకృతు లూడ్చి యింద్రియములన్ ♦ మర్దించు నచ్చో జడల్
పూనం దాపసశాస్త్రముల్ చదువుఁ ప♦ల్కున్ గోష్ఠి విజ్ఞాలితో
వానప్రస్థవిధాప్రవిష్టుఁడు ప్రజా♦వాత్సల్య నిష్ణాత్మతన్. 3163

భారతము, ఆశ్వ ఆ 2 ప 170. శాంతి. ఆ 2 పద్య 232.

చ. పరమగృహస్థధర్మపరి♦పాలనఖేలనవృత్తి ధన్యుఁడై
పురుషుఁడు వార్ధకంబు తనుఁ♦బొందినఁ బుత్రులపై దదాశ్రమా
కరులుగఁ జేసి తానుఁ దన♦కాంతయుఁ గానకుఁ జేగి సత్తప
శ్చరణవిధంబు లేమఱక ♦ సంతతమున్ దపమాచరించుచున్. 3164

విష్ణుపురాణము, ఆ 4 ప 159.

—♦ సన్న్యాసాశ్రమము. ♦—

క. పుత్రకళత్రద్రవ్య, క్షేత్రారామముల నాస ♦ చెడి యుండొపెటన్
మైత్రి యొనర్పక బ్రహ్మైకపాత్రయమై శ్యక్రియలు వి♦సర్జించి ధృతిన్. 3165

క. సౌహార్దవచనరచనా, బాహుళ్యతవలన నెల్ల ప్రాణుల నధిక
స్నేహమున బుజ్జగించుచు, నైహికముల విడుచు టుచితమగు భిక్షునకున్.

ఉ. ఏకదినంబు గ్రామమున నేనుదినంబులు పట్టణంబునం
దేకముగంబుతోడ వసియింపక ద్విజగృహంబులందు న
స్తోకతభిక్ష మెత్తి పరితోషమునన్ భుజియించి దేహయా
త్రాపుశీలంబుఁ గైకొనుట ధర్మము భిక్షునకున్ నరేశ్వరా. 3167

విష్ణుపురాణము, అ 4 ప 162-166.

క. వ్యామోహంబును లోభము, కామక్రోధములు మదవికారము దర్పో
ద్దామమును లేక యాత్మారాముండై భిక్షుఁ డున్న రంజిల్లుఁ జుమీ. 3168

క. భిక్షాకదంబకంబున, నక్షయశారీరవహ్ని నయ్యెడు దినమున్
రక్షించి వేల్వఁ గల్గిన, సాక్షాదీశ్వరుఁడు గాఁడె సన్న్యాసి నృపా. 3169

విష్ణుపురాణము, అ 4 ప 168.

—— యతిధర్మములు. ——

సీ. సర్వభూతదయానుషంగంబు గలిగి యతీతవస్తువులఁ జింతింప కెపు న
నాగతంబులమీఁద నాస సేయక వర్తమానలబ్ధము లుపేక్షానిరూఢిఁ
గూర్చి చంగంబులఁ గూర్మి మెట్టక్తి యింద్రియముల లోనికిఁ దిగిచికొనుచు
సముచితకాలభిక్షాచర్య దొరకొన్న యంతన నిజదేహయాత్ర నడపి

గీ. గ్రాస మాచ్ఛాదనంబు దక్కంగ నివ్వఁ, దర్థి నెయ్యది యిచ్చిన నందలేక
చారభోజి యగుచు సమసంస్కారసఖ్యనుతి నిరాకృతిరహితుఁడై యతి వెలుంగు.

క. అనసూయయు నక్రోధంబును దమమును బ్రహ్మచర్యమును బుజుభావం
బును సత్యంబు నస్తైన్యము నహింసయుఁ జూవె యతికి ముఖ్యవ్రతముల్.

గీ. శూన్యగృహాల నపేతజనవిజననిలయ, విపినగిరిగుహానిత్యవివిక్తదేవ
సదనవాసి యై కౌటిల్యసాధ్యవస్తుసంచయనము లుడిగి యతి సంచరించు.

క. తన మేలు ప్రకాశింపక, తనుఁ గనుఁగొనునట్టిజను లుదాసీనతమై
మనికికిఁ దగియెడుచందంబున వర్తించుయతి సర్వముక్తత నొందున్. 3173

ఉ. ఏపొద్దైనను నిల్చి నాఁకటికి నేమేనిం గొనుం రాత్రియై
నచ్చో నెమ్మి శయించు నగ్నిపరిచర్యం బాసి వర్తించుఁ దా
నిచ్చం గోరఁ డొకండు నింద్రియజయంబే పాయ భోగంబులన్
మెచ్చుచు బ్రమొక్కును నొల్ల కుండు యతి పేర్మిన్ నిర్మముండై నృపా. 3174

చ. కిరి నమి సంగవర్జన మ♦కించనభావము వాల్మి విప్రివా
స్తనము ప్రశాంతి యార్జవము ♦ శౌచము సద్వ్రతనిష్ఠ భైక్షభో
జన మిల నిద్ర నేఁత కృప♦సంతతతత్త్వవిచింతనంబు మా
నిని యతిధర్మముల్ శ్రుతిగ♦ణించినభంగిన యేను జెప్పితిన్. 3175

భారతము, అశ్వ. ఆ 2 ప 172-175. శాంతి. ఆ 2, 5 ప 283, 16.

——♦ యోగిధర్మములు. ♦——

ఉ. అలసతయున్ విచిత్తతయు ♦ సత్యకృశాదరణంబు రోగముం
గలయును లోభమున్ భయముఁ ♦ గామముఁ గ్రోధము లౌల్యమున్ విరో
ధులు విను యోగసేవకు న♦మృష్టతఁ జేర్చిన యోగ మిచ్చసి
ద్ధి తెలిమి నింత నప్రతిహా♦తుం డయి యోగి చరించు నెల్లెడన్. 3176

ఆ. నిద్ర పెంపు నిద్ర♦నిగ్రహించుటయును; గొలఁది మీఱుకుడుపుఁ♦గుడువమియును
యోగి కొప్ప నతఁడు ♦ యుక్తవర్తనుఁ డైన, నుడివ దుఃఖహారి ♦ యోగ మొందు.

భారతము, అను. ఆ 5 పద్య 262, 263.

క. మానము నవమానంబును, మానవులఁ బ్రమోదఖేద ♦ మగ్నులఁ జేయున్
మానము యోగికి విష మవ,మానం బమృతంబు సుమ్ము ♦ మహితవిచారా. 3178

గీ. త్రావు నుదకంబు వస్త్రపూ♦తంబు నడుగు, వెట్టు నెద దృష్టిపూతంబు♦ప్రీతితోడఁ
బలుకు సత్యపూతంబును ♦ బరమమైన, తలఁపు బుద్ధిపూతంబుగా♦వలయు యతికి.

గీ. సిద్ధిఁ గోరు యోగికి విను ♦ శ్రాద్ధములను, దైవయాత్రామహాజన♦స్థానములను
సర్వరాతిథ్యపూజల ♦ కమలితోత్సవముల కెప్పుడు నరుగంగ♦వలవ దనఘ.

చ. మనుజులు దన్నుఁ జూచి యవ♦మానపరాభవముల్ పొనర్చువ
ర్తనమును నట్టిచేష్టమును ♦ దాల్చి సమస్తజనమ్ములున్ భుజిం
చినమతి యోగి బొగ్గు పొగ ♦ చీఁకిలి ముంగలలేని యిండ్లకున్
జనునెడ భిక్షకు కప్పు మున♦చన్న గృహంబుల కేఁగరా దొగిన్. 3181

సీ. వేదవేదాంగపారగ ♦ విప్రగృహము, లందు సంపాదితంబైన ♦ యట్టి భిక్ష
పనసఫలప్రాణ్యాస్త్రసం♦త్రంబు పాంగముగ నర్చి యొనరించునది భోజనంబు యోగి.

క. విశ్వేశ్వరచరణకంధరు, విశ్వావన నయనకర్తు♦విశ్వాకారున్,
విశ్రాంతుఁ గొండుటకు యో,గీశ్వరుఁడు జపింపవలయు ♦ నెప్పుడుఁ బ్రణవమున్.

మార్కండేయపురాణము; ఆ 3 ప 324, 326-341.

—• చాతుర్వర్ణ్యధర్మములు. •—

సీ. అవనీసురుఁడు జప•యజ్ఞుఁ డధ్యయనోప,జీవి తపశ్శ్లాఘి • భూమిపతియు
ప్రారంభయజ్ఞుండు • పరమదండోపజీ,వనుఁడు పాలనశ్లాఘి • వైశ్యుఁ డతుల
పాత్యయజ్ఞుఁడు విక్ర•యాజీవి యాతిథ్య,పరిశోభి శూద్రుండు • తరిజరత్వ
యజ్ఞుండు శుశ్రూష•ణాజీవి దక్షుత్వ,శోభి యట్టులు గాని•చొప్పు లకల
ఆ. వర్ణ జాతులకు న•వశ్యంబు నాలవ,వాని కెమ్మెయిం జి•వర్ణభక్తి
వలయు నడప యతుల•వలన విశేషించి, నిత్యనిజనపరతఁ•గృత్య మరయ. 3184
భారతము, అను. ఆ 8 పద్య 298.

—• బ్రాహ్మణధర్మము. •—

సీ. ఎవ్వఁడు సత్యంబు•నెప్పుడుఁ బల్కు నహింసావిదూరుఁడు గురు•జనహితార్థి
యింద్రియంబుల నోర్చి • యెల్లవారలఁ దనయట్ల కాఁ జూచు ధ•ర్మాభిరతుఁడు
గామంబు దగులండు • కర్మంబు లాఱును, సముచితసంప్రయో•జ్యత నొనర్చు
నట్టిపుణ్యాత్ముని • ననఘు బ్రాహ్మణుఁ డని, యనిశంబుఁ గీర్తింతు•రమరవరులు
ఆ. ఆర్జవంబు శమము • నధ్యయనంబును, బరమధనము సువ్వె • బ్రాహ్మణునకు
ధర్మగతికి నవియ•తగుసాధనంబులు, వేదవిహితముఖ్య•విధులు సెనయె.

చ. మనుజను నప్పు నువ్వులును • మాంసము గోవు కృపాణంబుఁ గుడుఁ గ
ల్లును ఘృతతైలమాక్షికము•లున్ ధృతకేసర మైనజంతువున్
ధన మధికంబుగాఁ బడయు•దానికి నేనియు విక్రయింపఁ గా
దనుమతి యీయఁడి వైశ్యకృతి•నైనను విప్రున కాపదాగతిన్. 3185
భారతము, అర. ఆ 5 ప 24. శాంతి, ఆ 2 ప 344.

గీ. అవనిసురునకు యజనంబు • యాజనంబు, నంచితాధ్యయనంబు న•ధ్యాపనంబు
దానము ప్రతిగ్రహంబు బవఁ • దనరనైన,యారు కర్మంబు లగుచుఁ జె•న్నారుచుండు
సీమంతినీకళ్యాణము, ఆ 2.

—• క్షత్రియధర్మము. •—

ఉ. శత్రుల వాజి నోర్చుటయు • సర్వభయంబులఁ బొందకుండఁగా
ధాత్రి బరిగ్రహించి యుచి•తస్థితిఁ గాచుటయుం బ్రియంబుతోఁ
శాత్రుల కర్థ మిచ్చియును • బ్రాహ్మణపూజయుఁ జువ్వె యుత్తమ
క్షత్రియధర్మముల్ సుగతి•కారణముల్ విపులార్థజాలముల్. 3186

చ. యజనము దానకర్మమును ◆ నధ్యయనంబును దస్యుహింసయుం
బ్రజ కభయాగ మొందఁ బరి◆పాలన సేఁతయు సంగరంబునన్
విజితవిభీతిమై నురవ◆ణించుటయున్ నృపధర్మముల్ గుడు
ప్రజలిలఁబాయమానసమ◆రంబు సుధర్మువు వీనిలోపలన్. 3189
ఆ. క్షత్రియులకు విప్ర◆సంతతి ముఖ్యధర్మంబు ధరణి వారి◆రక్షణమునఁ
గాని బ్రదుక దర్మ◆హానుభావులపాలనంబు సేయ శోభ◆నంబు నొందు. 3190
క. రమణీయధ్యయనము యజ్ఞనము దానము సాధుపోష◆ణము దుర్జనులన్
దమియించుటయు సముత్సాహము కర్మమును ధృతియు నృపుల◆కగుధర్మంబుల్.
గీ. శత్రుజీవకయును నరి◆మస్తభాగ, మాహరించుటయును భృత్యు◆నరయుటయును
బ్రజవివాదంబువినుకోటఁ ◆ బక్షపాత, గామియును రాజులకుఁ గృత్య◆కర్మకోటి.
ఆరణ్య. ఆ 3 ప 247. శాంతి. ఆ 2 ప 224. అను. ఆ 5 ప 9–11.

—◆ వైశ్యధర్మము. ◆—

సీ. అధ్యయన దానయజ్ఞంబు◆లధిప వైశ్యునకును గృత్యముల్ శుద్ధార్థ◆సముపార్జనము
సంచితద్రవ్యంబు పసుల ర◆క్షించువాఁ డగుటండు వానికి నిది మహా◆ధర్మ మనఘ.
సీ. వణిజాల లోకప్రవ◆ర్తనంబుల కెల్ల, నుపకారకులు గృషి◆యును ననేక
భంగి బేహారంబుఁ ◆ బసులఁ బెంచుటయుఁ గృత్యంబులు వారల◆కధ్యయనము
యజనంబు దానంబు ◆ నర్హకర్మంబులు, త్రైవర్ణికద్విజ◆త్వమ్ముకతన
నాతిథ్యములు విధే◆యములు వారికిఁ దిల, గంధరసముల వి◆క్రయము దగదు.
గీ. మూఁడుజాతులశుశ్రూష ◆ మూలకార్యగతి దసుపయుక్తి శూద్రులకలిమి నడచు
వారు శుశ్రూషకులు విప్ర◆వందనంబు, వినయ మశ్రూయలగుట త◆ద్విహితకృత్యములు.
భారతము. అను. ఆ 5 ప 11, 12.

—◆ శూద్రధర్మము. ◆—

సీ. ప్రియవాదితయును శాం◆తియును దాంతియు ననాలస్యంబు నతులశీ◆లంబుఁ గలిగి
వాకిటి వలయు దీ◆న సమస్తరంబును, ఘోరంబు నైనసం◆సారజలధిఁ
గడతు నే నని భిక్షు◆కజనంబులకు నెవ్వి, హితము లవ్వలు పం◆కతముఁ జేయు
చతురు లొత్తుచు నిష్ఠ◆మడుగుచు నీచత, నమసరించుచు ధర్మ◆మున నుపార్జి
ఆ. తంబు నైనయట్టి◆ ద్రవ్యసంచయములఁ, దృప్తి సేసి దేవ◆తృప్తి నడపి
పగలు సేయు పాక◆పరిచర్య లాచరించి, శూద్రుఁ డిహపరముల సుఖమునొందును.

క. జపోపవాసముల స్వాధ్యాయనిరతి లేమి శూద్రులకుఁ దగు దైవస స
మ్యాపనమునఁ దత్పూజాధీనరతిం గాని యమ్మనుజులకుఁ బ్రాప్తిన్. 6196

గీ. తెలుపుఁ దప్పితకాఁ గాఁచు సద్గుణంబు, బ్రతికి నున్నోనిమునఁ బోని యేల పొడవు
సెమరుకొనిడప్పివీర్చ సమ్మసేయుచేత, శూద్రకుండు ధర్మసిద్ధి వానికొరకు తృప్తిగాక.
భాగవతము, ఉత్త. ఆ 8 పద్య 291-298.

ఉ. స్తేయము లేనివృత్తియును శౌచిత్యము సన్నుతియున్ నిజేశుఁడన్
మాయలు లేక డాయుటయు మంత్రము చెప్పక పంచయజ్ఞముల్
సేయుటయున్ ధరామరుల సేవయు గోవులరక్షణంబు న
న్యాయము లేమియున్ మనుజనాథ యొనర్చును శూద్రధర్మముల్. 6198
భాగవతము, స్కం. 7 ప 416.

గీ. స్వామిహితమును దానంబు సౌశీల్యమహిమ, భూసురోత్తమపాదాబ్జపూర్ణసేవ
హరిపదాంబుజసద్భక్తి యనఁగ నివియ, శూద్రులకు ముఖ్యధర్మముల్ శుభచరిత్ర.
మత్స్యపురాణము, ఆ 2 ప 185.

క. నాలుగవజాతివారికి, వాలాయముఁ జేయవలయు సర్వత్రమునన్
వాలక్షణనిర్మలధర్మాలంబన మదియ యొసఁగు నఖిల శుభంబుల్. 6200
సీమంతినీకల్యాణము ఆ 2.

కులాచారధర్మము.

క. ఒప్పెడునది యైనను గడు నొప్పనియది యైన నిజకులోచితపథముం
దప్పఁ జనఁ దండ్రి ధార్మికు లప్పని నిజభాగ్యవిహితమని యుండఁ దగున్.
భారతము, ఆర ఆ 5 పద్య 64.

తే. ఎంత మురవస్థవచ్చిన నెంతగీడు, గల్గియుండిన నెన్ని విఘ్నంబులైనఁ,
దనకులాచారమార్గముల్ దప్పనడచు, టనుచితంబని చెప్పెఁ బద్మాసనుండు.
విష్ణుపురాణము, ఆ 3 ప 148.

వృత్తులు.

సీ. విమలకర్షణాదికవృత్తి కంటెను మేలు, యాచింప నొల్లని యట్టివృత్తి
పాత్రత్వంబుఁ గైకొని బ్రదుకుకంటెను లెస్స యనుదినంబును ధాన్య మడిగికొనుట
యాయావరముకంటె నధికకల్యాణంబు, పరిగ యేన్నల ధాన్యభక్షణంబు
శిలవృత్తికంటెను శ్రేష్ఠ మాపణముల, బడ్డ గింజలు దిని బ్రదుకఁ గనుట

ఆ. దమవరుచోట నృపతి • కీనాల్గువృత్తులుఁ దగుఁ, బ్రతిగ్రహంబు • దగదు తలఁప
నాపదవసరముల • నధముఁ డెక్కుడుజాతి, వృత్తినున్న దోష • విధము గాదు.

భాగవతము, స్కం. 7 పద్య 410.

—• దశావస్థలు. •—

క్వా. సొగయుంగ నొక్కట • చూడ్కికి రెంటవగ మాట నూర్పులు • నిగుడ నార్గింటఁ
దాప మైదెంటను • దక్కు నాఱింట, నేపారఁ గుదువమి • యేడింట మఱలు
నొక్కఁడుఁ బల్కమి • యొగి నెన్మిదింట,నిక్క మూర్ఛలు తేమి • నెరిదొమ్మిదింటఁ
జావు పదింటఁ గ్రొ • చ్చెరవిరహులకు, భావింప నివియ ద • శావస్థలం(డ్రు). 3204

పండితారాధ్యచరిత్రము, దీక్షాప్రకర. పుట. 75.

—• పరితాపవాక్యములు. •—

సీ. మహనీయ మంత్రంబు • మానుగా యమదూత. చటుల భూత గ్రహో • చ్చాటనంబు
మ త్పరితాపప్రౌఢి • మహిమ గంధర్వ యక్షానీక గహన దా • వానలంబు
మ ద్భుజావవములు • మహనీయ జయలక్ష్మి, విహరించు నుద్యాన • విపుల తలము
మ ద్ఘోషవేగంబు • మత్తారి కుల శైల, పక్షపాతనికాలి • పవి వరంబు

గీ. అట్టి నాలావుఁ దలపోయ • కనువు లేక, నిఖిల రక్షణ పర యోగు • తి లేక
ఘనతరంబగు సద్వివే • కంబు లేక, పో రొనర్పంగ వచ్చితే • బుద్ధిలేక. 3205

భాస్కరరామాయణము, యుద్ధ పద్య 1996.

సీ. అస్మదీయంబగు • నాదేశమునఁగాని, మిక్కిలి తవినింట • మెఱయ వెఱచు
వన్ని కాలములందు • ననుకూలుఁడై కాని, విద్వేషియై గాలి • వీవ వెఱచు
మత్పరితాపానల • మందీకృతార్చియై, విచ్చలవిడి నగ్ని • వెలుఁగ వెఱచు
నతితీక్ష్ణమైన నా • యాజ్ఞ నుల్లంఘించి, శమనుండు ప్రాణులఁ • జంప వెఱచు

గీ. నింద్రుఁ డౌఁదల నామ్రోల • నెత్త వెఱచు, నమర కిన్నర గంధర్వ • యక్ష విహగ
నాగ విద్యాధరావలి • నాకు వెఱచు, నేల వెఱవవు పలువ నీ • కేది దిక్కు. 3206

భాగవతము, స్కం 7 ప 226.

సీ. దిక్పాలకులఁ బట్టి • తెత్తునా క్షణములో, బ్రక్కలు సేతునా • వసుధ రొల్ల
చుక్కలు రాల్తునా • సూర్య చంద్రులఁ బట్టి, మోదుదునా భూమి • మీఁద బ్రాల
దిగ్గజంబుల నొక్క • దిక్కుకు దెత్తునా, చితుపరుల్ సేతునా • శేషతలము
కులపర్వతంబులు • గూల్తునా కూర్మంబు, పెడచేత ద్రోతునా • పేరు వణఁగ

సీ. గరుడ గంధర్వ యక్ష♦కిన్నరులఁ బట్టి, చెఱలఁ బెట్టించుచునా లేక ♦ నహుష నరేంద్రు
బలముతోఁ గూడఁ ద్రుంచునా♦పట్టి తెచ్చి, పాదములమీఁద వ్రేతునా ♦ వనజనేత్ర
సౌగంధికప్రసూనాపహరణము, ఆ 1.

సీ. ఏశక్తిచూచిన ♦ నినుఁడు శిట్టిపడుఁగాఁ, బూని రొండలు గాయఁ♦బోదల విఱచు
వలసినప్పుడె కాని ♦ మలసి యొచ్చటనైనఁ, జెలరేఁగి యనలంబు ♦ మెలఁగ వెఱచు
నాకు భృత్యులకీతి ♦ నామలఁదయుఁ గను, సన్నఁ బను లెల్లఁ ♦ జరుపుచుండు
నఖిలజీవుల నేర్చు ♦ యముఁడు నామఱుఁదఁ, గొలకాఁడై యుండు ♦ వేళ రోసిఁగి
గీ. భృత్యువునకేను మృత్యువై మెఱయుచుందు మతియు నాయందుఁగలమహామహిమ కెవ్వ
రైనఁ జొప్పడ దట్టి సం♦రాధముండు, నతివయును గెల్వఁగలరె? యో♦వనజముఖిగాక
శతకంఠరామాయణము, ఆ. 4 ప 112.

—♦ రౌద్రవాక్యములు.

ఉ. ఎక్కడఁ గంటి సీతఁ బ్రియు♦నెక్కడికిం గొనిపోయె తక్కసుం
డెక్కడ నుండు వాఁడు ప్లవ♦గేశ్వర చెప్పుము నాకు నా ఖలున్
వ్రక్కలు సేసెదం దనువు♦ వ్రచ్చెద నమ్ములఁ గ్రుచ్చెదం దలల్
చెక్కెద నుక్కడంచి విద♦ళించెద నొంచెద సంహరించెదన్. 3209

మ. అస్మచ్చాప విముక్త బాణముల ను♦ద్యద్భూతలం బంతయున్
భస్మీభూతము సేసి యింక ఖగణ♦ప్రద్యోతనాకాశమున్
విస్మిత్యన్విత బాహుశౌర్యమున నుర్విం గూర్చి కల్పాంత ♦
గ్రస్మర్త్యవ్యమహోద్ధతిన్ సకలలో♦కప్రాణులన్ ద్రుంచెదన్. 3210

మ. ధరణీనందనఁ జూప కుండిన సమ♦ర్త్యశ్రేణి బాధించెదన్
వరుసన్ యక్ష పిశాచ రాక్షస చమూ♦వర్గంబు నుగ్గాడెదం
ఖారి గంధర్వుల సంహరించెద మహా♦భూతంబులం ద్రుంచెదన్
నరులం జంపెదఁ గిన్కఁ గిన్నరులఁ జం♦డక్రీడఁ జెండాడెదన్. 3211
భాస్కరరామాయణము, కిష్కిం. ప 67. ఆశ. పద్య 330, 332.

—♦ రోదనము. ♦—

సీ. ప్రవిమలాక్షి నఖోన♦భస్యాంబుదములకు, నవ వృష్టి ధారలై ♦ యవతరిల్లి
యాకర్ణ దీర్ఘ నే♦త్రాంభోరుహములకుఁ, గమనీయ నాళ భా♦వము భజించి
కలిత కజ్జలత ము♦క్తా హార లతలతోఁ, హరి నీల రత్న నా♦యకతఁ దాల్చి
లలిత వక్షోజ కు♦ట్మల చుంబనంబునఁ, మధుప దంపతుల సా♦మ్యంబు నడసి

గీ. వేఁడి యశ్రులునిగుడంగ ♦ వెక్కి వెక్కి, యేడ్వఁ జొడఁగెలతాంగి పృ♦థ్వీశమౌళి
మృదుల పరివేద నాతురో♦న్మిశ్రి మధుర,కంఠకాకువికారకా♦కలిక యలర.

శృంగారనైషధము, ఆ 4 ప 87.

చ. కొసరి వసంతకాలమునఁ ♦ గోయిల కోర్చిన భంగి నేడ్చె న
బ్బిసరుహనేత్రి కొండ చటఁ ♦ జెద్ద యెలుంగున వెక్కి వెక్కి వె
క్కసమగు మన్యువేగమునఁ ♦ గాటుక కన్నుల నీరు సోనలై
యుపిరికకాయలంతలు ప♦యోధరముల్ దిగఁ బాఱు చుండఁగన్. 3213

కాశీఖండము, ఆ 5 పద్య 167.

ఉ. పాటున కింతు లోర్తురె కృ♦పారహితాత్మక! నీవు దొర్వ ని
చ్చోటు భవన్నిశాంతరము ♦ సోఁకెఁ గనుంగొను మంచుఁ జూపి య
చ్చాటలగంధి వేదన నె♦పంబిడి యేడ్చెఁ గలస్వనంబుతో
మీటిన విచ్చు గుబ్బచను♦మిట్టల నశ్రులు చిందువందగన్. 3214

మనుచరిత్రము, ఆ 1 పద్య 70.

ఉ. ఈసునఁ బుట్టి డెందమున ♦ హెచ్చిన శోక దవానలంబుచేఁ
గాసిలి యేడ్చెఁ బ్రాణవిభు♦కైనటున్ లలితాంగి పంకజ
శ్రీసఖమైన మోము పయిఁ ♦ జేలచెఱంగిడి బాలపల్లవ
గ్రాసకషాయకంఠకల♦కంఠవధూకలకాకలీధ్వనిన్. 3215

పారిజాతాపహరణము, ఆ 1 ప 138.

శా. ఆ జాబిల్లి వెలుంగు వెల్లికల డా♦యన్ లేక రాకానిశా
రాజశ్రీసఖమైన మోమునఁ బటా♦గ్రంబొత్తి యొగ్గెత్తి యా
రాజీవానన యేడ్చెఁ గిన్నరవధూ♦రాజత్కరాంభోజ కాం
భోజీ మేళ విపంచికా రవసుధా♦పూరంబు తోరంబుగాన్. 3216

వసుచరిత్రము, ఆ 4 పద్య 52.

శా. వేణీ వేష్టిత కంఠ యై తరళ ♦ భావీ భూత చైతన్య యై
ప్రాణాలంబిత కల్యాణ స్మరణ యై ♦ ప్రాణంపు బెన్గెత్తి యా
వీణా లాపిని యేడ్చె నిర్జరవధూ♦విన్యస్తహస్తాబ్జ క
ల్యాణీరాగ విపంచికాశ్రుతి వొయా♦రంబొ సుతారంబుగన్. 3217

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 6.

మ. అకటా! చేరము నేలకుం దగఁడె స♦ప్తాంభోధివేష్టితభవ
త్సకలక్ష్మాపకలాపభూపమకుటాం♦చత్పద్మరాగోజ్జ్వల

ప్రకటానర్గళ నిర్గళ త్స్ఫురణ ఘుం♦ఘుమ్మాదముఁ దైనట్టి రా
జాకుమారుం డని యేర్పడఁ గన్నుఁగవ న♦శ్రుల్ కాల్వలై పాఱఁగన్. 3218

హరిశ్చంద్రోపాఖ్యానము, శంకర. ఆ 5 పద్య 96.

చ. నరవర యేమిచెప్పుదు వి♦నంగదు నమ్మతమప్పుడత్తలో
దరి యెడ తెంపిలేని సము♦ద్రరవంబున నేడ్వఁ జొచ్చె లోఁ
గరుణ దలిర్పఁ బక్షులు మృ♦గంబులు మేఁతకు మాని కన్నులన్
దొరఁగెడు బాష్పపూరములఁ♦దోఁ దగుచుట్టలఁ జూచుచుండఁగన్.

నాసికేతోపాఖ్యానము, ఆ 1 పద్య 210.

మ. బలవద్దర్పక శస్త్రికాహతులు నై♦పన్ లేక యవ్వేళ న
య్యలినీలాలక యంబ రాంతపరిణీ♦తాత్మీయ ఖిన్నాననో
త్పలినీ బాంధవ యాచు నేడ్చెఁ గడు భూ♦పాలైక రాగంబునన్
గలకంఠీకుల కంఠ కోమల కుహూ♦కారంబు తోరంబుగాన్.

సంవరణచరిత్రము.

ఉ. పాటలగంధి యేడ్చె ఘన♦భాసుర పంకజ లోచనంబులన్
నీటు చెలంగ పొంగి నవ♦లీలసరంబులభంగి నద్భుతో
త్పాటన మొప్ప నుప్పతిలి♦ పయ్యెద సయ్యన నయ్యెడన్ పడన్
మీటెడు నీటుగుబ్బచను♦మిట్టలపైఁ బడి జార నీరముల్.

చంద్రిదేవోపాఖ్యానము, ఆ 1.

ప్రజ్ఞ.

క. ప్రజ్ఞయ ప్రీతిప్రలాభము, ప్రజ్ఞయ నాకం బనంగఁ♦ బ్రజ్ఞయ చువ్వే
ప్రజ్ఞయ కైవల్యంబును, బ్రిజ్ఞాసాధ్యములు గాని ♦ పనులుం గలవే.

భారతము, శాంతి. ఆ 4 పద్య 68.

క్షమ.

క. క్షమగలవానికిఁ బృథ్వీ,సమునకు నిత్యంబు విజయ♦సంసిద్ధి యగున్
క్షమ యైనవానిభుజవి,క్రమము గడున్ వెలయు సర్వ♦కార్యక్షమ మై. 3228

భారతము, ఆర. ఆ 1 పద్య 228.

గీ. క్షమయజనులకాభరణము♦క్షమయ కీర్తి,క్షమయ ధర్మంబు క్షమయసజ్జనగుణంబు
క్షమయయజ్ఞంబుక్షమయమో♦క్షంబుక్షమయ,సకలదానంబుక్షమయందె♦జగమునిలుచు.

భాస్కరరామాయణము.

క. సుతు గలిగిన సిరిగలుగును, సుతుగలిగిన వాణిగలుగు ♦ సౌగ్రప్రథయున్
సుతుగలుగఁ జాల గలుగును, సుతుగలిగిన మెచ్చు శౌరి ♦ సదయుఁడు తండ్రీ.
భాగవతము, స్కం. 9 పద్య 463.

—♦ ప గ. ♦—

ఆ. పగయు కలిగెనేని ♦ పాము న్నయింటిలో, నున్నయట్లకాక ♦ యూరడిల్లి
యుండ నెట్లు చిత్త ♦ మొకమాటుఁ గావున, వలవ దధికవృద్ధ ♦ వైరవృత్తి.
చ. పగ యడఁగించు టెంతయు సు♦ఖం బది యెప్పుడు నంగునే పగం
బగపగ గొన్న మార్గ మానక ♦ పల్కకయుండఁగ వచ్చునే కడుం
బొగ మొదలెత్తి పోవఁ బగ♦ తీర్పఁగవచ్చునె గొర్రెయ్య మొందునే
మిగతిఁ దలంచినం బగకు ♦ మేలిమి లేదు ధ్రువంబు కేశవా.
భారతము, ఉద్యో. ఆ 3 ప 53, 54.

—♦ ఉత్సాహము. ♦—

మ. అసిఁ జెండాడి విపక్ష వృక్షములు శౌ♦ర్యాగ్నిచ్ఛటం జెల్చి శ
త్రుసరత్సీరములన్ రణోర్వీతలమున్ ♦ సంక్షుణ్ణముం జేసి వై
ర్యస్పృగార్ద్రిం బొనరించి ప్రోదిగొన కు♦ద్యత్కీర్తి సస్యౌఘము
ల్వెస సిద్ధించునె యంచుఁ బల్కు నరసో♦ర్వీనాథు సాహాధావలిన్.

—♦ హా స్య ము. ♦—

చ. అదె యిదె వచ్చె వచ్చె నర♦సాధిపు దాడి యటంచుఁ బాళెము
ల్విడచి ఖరీముఁ డేఁగు నెడఁ ♦ జెంపలు ఖానులు వెన్క ముందుగాఁ
గడిసి హయాళి నెక్కి హయ♦కంధరము ల్పొడగాన కప్పుడే
చదివిరి వాజి మస్తములు ♦ శత్రులటంచు భ్రమింతురెంతయున్. 3229
నరసభూపాలీయము. ఆ 3 పద్య 12, 13.

—♦ చిం త. ♦—

సీ. భేషజం బెద్దాని ♦ భేదింపఁ జాలదు, లంఘనంబున నెద్ది ♦ లావు చెడదు
తలఁగించు బుద్ధిని ♦ ద్రామహోత్సాహసు, ధాకార తేజోబ♦లాది యెద్ది
నాసత్యచరకధ♦న్వంతరిప్రభృతివైద్యులకు నసాధ్యమై ♦ యుండు నెద్ది
దివసంబు లొకొండ♦తిక్రమించినయప్డు, జీర్ణత్వదశనధి♦ష్ఠింప దెద్ది
గీ. పరితాపంబు నవత్వంబు ♦ వదలము నెద్ది యట్టి చింతాజ్వరంబు ని♦న్నలముకొనిరో

నేమి సేయుదు నింక నే • నెచటఁ జొత్తు, నెట్టు నిర్జింతు మేరునా•హీశ్వరుఁబు.

కాశీఖండము, ఆ 1 ప 111.

—• మూర్ఛ. •—

చ. పవనతనూజుచేత విను•బడ్డ విభాకరసూనుతోడి బాం
ధవము నిజంబు నిక్కమొకొ • దైవమ యీశిశువార్తయంచు బి
ట్టవిపినయుల్లముం దొరఁగు • నశ్రులునై యటులుండి పోలన
య్యవనిజ మూర్ఛ రాముశర•హాసవి మూర్ఛిలి వ్రాలె భూస్థలిన్.

క. నఱకినకదళీకాండము, తెఱఁగున నటు వ్రాలి తెలిసి • తెప్పిరి మిన్నై
విఱిగిపడినట్లు కను ని,వ్వెఱపడి మఱియు నటు సూచి • విహ్వలయగుచున్.

చ. విని విని యంతలోన తన•వీనులు వ్రయ్యఁగ మేనుదుర్భరం
బున నరిపీతమైనక్రియఁ • బొల్పగలం బ్రళయాపతత్మహా
శనిహతిఁ బొందుచాడ్పున ని • కాతతరక్తకణంబు లోఁతలం
దునిసినభంగి నెమ్మనము • దూలఁగ వ్రాలె నతండు భూస్థలిన్.

భాస్కరరామాయణము, యుద్ధ. పద్య 385, 386, 1884.

మ. బలితంబైన యనంగవేదనలచేఁ • బల్మాఱు నిట్టూర్పపలే
కలినీలాలక ప్రాణము ల్వెడలి నే•త్రాంభోజమార్గంబునం
గలయంబాఱఁగుచు వచ్చి యాస్నలపుసం•గన్ని తిరోఁడ్డమై
నిలుప న్నిల్చె నృసింహభూరమణ మం•న్నింపంగఁ జా డింతటన్. 8284

కావ్యాలంకారచూడామణి, ఆ 3 పద్య 184.

—• ధైర్యము. •—

సీ. బుద్ధీంద్రియక్షోభ•ములకుఁ జెట్టనికోట, విపదంబురాశికు•క్ష్యాకృతికోడ
ఖలదురాలాపమా•ర్గణవజ్రకవచంబు, రణమహీస్థలికి శ్రీ•రామరక్ష
శాత్రవదుర్గర్వ•సంస్తంభనౌషధి, మెనయురు చింతాశ్రేణి • మూఁకవిప్ర
యోగాదిసంసిద్ధ•లోనఁగూర్చుపెన్నిధి, తూలుశేకారుల • తోడునీడ

గీ. సకలసుగుణప్రధానంబు • సకలశౌర్య,జాలసాహాయ్య కైక•సాధకంబు
ధైర్యగుణ మట్టి ధైర్యంబు•దక్క పోర, దత్తరింతురె యకట మో•తరమువారు.

హంసచరిత్రము, ఆ 4 పద్య 108

—♦ శమము. ♦—

క. మే లర్థింపను గీడును, జాలింబడి తొలఁగఁ ద్రోసి♦సడిఁ దూష్ణీభా
వాలంబిమనస్కుఁడ నై, యాలంబునఁ జేసి నడతు♦నయ్యదెఱఁగున్.
క. సరసాన్నముఁ బిణ్యాకము, సరిగాఁగ భుజింతు మృదుల♦శయ్యాతలముల్
ధరణియు శయనరుచికి, న్కరయంగా నొక్కరూప♦యసురప్రవరా.
ఆ. నారచీరయైనఁ♦ జారుచీనాంబర, మైనఁ గట్టికొనిన♦యపుడు హృదయ
మొప్ప దొప్పు తనకు♦యందు రూపాదుల, నలమికొనవు చక్షు♦రాదికములు.
భారతము, శాంతి. ఆ 4 పద్య 58-60

—♦ దమము. ♦—

సీ. శౌచ మక్రోధంబు♦ సంతోష మార్జవ, మనసూయ విగతదై♦న్యత్వవృత్తి
యప్రమాదంబు దుర♦భిమానరాహిత్య, మతివాదవర్జన♦ మఖిలభూత
తయ గురుపూజనం♦ దాస్తుతిప్రవణతా, త్యాగం బపైశున♦త్వంబు సాధు
జనసంగమం బస్పృ♦హాభాషణంబు నిస్స్పృహత యహింస సు♦శీలభావ
గీ. మింద్రియగ్రామజయవిధి♦యొల్లదమము, నాకృతులు వీనిఁగలపుణ్యుఁ♦డభయుఁడైహి
కములవలనను నాముష్మి♦కములవలన, శాంతిమంగళనిధి బోధ♦సౌమ్యమూర్తి.
భారతము, శాంతి, ఆ 4 పద్య 264.

—♦ సత్త్వరజస్తమోగుణములు. ♦—

క. అతినిందితము తమోగుణ, మతిమోహామయంబు సత్త్వ♦మనయంబుఁ బ్రకా
శత నొప్పు నుభయగుణమి, శ్రితఁ బరఁగు రజోగుణంబు♦ సన్నుతచరితా.
మ. అసుఖాకారతనిద్రదైన్యము విమో♦హం బక్షమత్వంబుఁ దా
మసభావంబులు రాజలోభజడతా♦మానంబు లూహింప రా
జసవృత్తంబులు ధైర్యశాంతికరుణా♦సంతోషవిద్యాదు లిం
పెసఁగన్ సాత్త్వికచేష్టితంబులు నిజం♦బిట్లాత్మఁ గన్గొన్నియున్.
భారతము, ఆర. ఆ 5 ప 96, 97.

—♦ ఉచ్ఛిష్టము. ♦—

క. తల్లిదండ్రులతోడను బుత్త్రులతోనైనను సహోద♦రులతోనైనన్
లలి నుచ్ఛిష్టము దినువారలకుఁ బునరుపనయనంబుఁ♦ బ్రాపింపఁదగున్. 3242
క్షేమధర్మము, అ. సు. అ 8 పే 52.

—♦ పరాన్నభుక్తదోషము. ♦—

క. పరపాక పరాన్నంబులు, పరిహరణీయంబులగుటఁ ♦ బరభోజన మె
ప్పురుషునఁ జనదద్ద్రవ్యము లిరవుగఁ దా ధారఁగొని భు♦జించుట యొప్పున్.
ఆ. ఎవ్వనింట నెవఁ♦డెవ్వఁడు భుజియించు, వానిపాప మెల్ల♦ వాఁడు నొందు
నట్టులఁ గాన ధరఁ బ♦రాన్నము వర్జింప, వలయు సుగతిఁ గోరు♦ వారి కెల్ల.
పద్మపురాణము, ఉత్తర. ఆ 2 ప 93, 94.

—♦ పంక్తిదూషకులు. ♦—

సీ. జూదరి గరదుండు ♦ వేదంబు సదువని, వాఁడు వడ్డికి నిచ్చు♦ వాఁడు గాయ
కుండు గ్రామము పనిఁ♦ గుడుచువాఁడు గృహదాహి కుష్ఠము గల♦ తనువువాఁ
డమ్ముఁదెవుల్ గొన్నాతఁ ♦ డఖిలవస్తువులును, నమ్మెడువాఁడు సో♦మమ్ము విక్ర
యించినయతఁ డబ్ధి♦ సంచారలాభోప, జీవకుం డుర్వీశ♦ సేవకుండు
గీ. భార్యయును దాను బుత్త్రులఁ♦ బంచికొన్న, వాఁడు పసులఁ బెక్కువెడు♦ వాఁడు కపట
కృత్యములఁ బొచ్చెమిని శిల్పి♦ కృతుల బ్రదుకు, వారు పంక్తిదూషకులందు♦ పౌరవేంద్ర.
భారతము, అను. ఆ 3 పద్య 175.

—♦ అపేయంబులు, నభోజ్యంబులు. ♦—

క. తురగియు మహిషియు ఖరియును, గురిసినదుగ్ధములు నింద్య♦ కోటిగణితముల్
ధరణీసురాదిజను లప్పారువునఁ బోయిన నఘంబుఁ ♦ బొందుదు రధిపా.
సీ. మానుషీక్షీరంబు ♦ నీనినపదివాళ్ల, లోని ధేనువుల పా♦లును నపేయ
ములు ప్రేతవిషయాన్న♦మును సూతకాన్నంబుఁ, దలవరియన్నంబుఁ ♦ గులటయన్న
మును వనితోపజీ♦వనశీలు నన్నంబు, సాఁడెడు పాఁడెడు ♦ నట్టివాని
యన్నంబు జూదరి♦యన్నంబు సూనరియన్నంబు బహివెట్టి ♦ నతనియన్న
ఆ. మును విజాగ్రజునకు ♦ మును పెండ్లియాడిన, పురుషునన్నమును న♦భోజ్యమండ్రు
తంబియన్న మధిక♦ నింద్యాస్పదంబు, పర్యుషితశుష్కములును ♦ నిడుగవలయు.
క. విను సురతోఁ గూడఁ గఁదెచ్చినయట్టిది యొద్దియును భు♦జింప నభోజ్య
త్వనిరూపణనిపుణత గల, మనుజోత్తము లఖిలలోక ♦ మాన్యచరిత్రా.
క. పులగముఁ గాయస మట్టులుఁ, బలలము నర్చనముఁ గాక ♦ పక్వములు ఋణం
గలుగు నభోజ్యత్వము వి, ప్రులవిడి పాటకము సేసి♦ చనదు భుజింపన్. 3249
భారతము, శాంతి. ఆ 1 పద్య 321-25.

పాత్రాదిశుద్ధి.

సీ. ఘృతయుక్తిఁ జిరపర్యుషిత మయ్యు భోజ్యమౌ, నన్నంబు గోధూమ యవలు నేయి
పాలఁ జేయఁబడినవి విను ఘృతక్తమ్ములు, గాకున్న నవి పారఁచి గావు మత్స్య
కూర్మశల్యకశశ గోధావరాహ సంజములు, భక్షణార్హము లారఁబండి కోడి
యనుపసాధ్యములౌను ధాన్యమై సేవింపఁ, దగుఁ బ్రోక్షితంబైన యామిషంబు
గీ. పసిఁడి వెండి రాగి పవడంబు శంఖంబు, నీరు పాలు పెరుఁగు కూర గాయ
మౌక్తికంబు మణులు మనుజానియోతలంబు, సేచనమున శుద్ధిఁ జెందు ననఘ.
గీ. అరయ నుపహతి వాటిల్లి నట్టి పోటు, నాజ్యతైలాభ్యుపేతభాండావలులకు
నెల్ల సిరుల వొందెడి వేడి నీళ్లఁ గొండెఁ, గడుఁ బదార్థదోమిన నొందెఁ గలుగు శుద్ధి.
క. విను శూర్పధాన్యకృష్ణాజిన ముసలోలూఖలములు చీరల పెను బ్రో
వులు శుద్ధిఁ బొందుఁ బ్రోక్షణమున నిట్టుల యుష్ణతోయముల వల్కలముల్.
సీ. భసితోదకముల గాంధ్యాసౌధ్యవంబులు, దారుశృంగాస్థిదంతములు శుద్ధిఁ
బొందు మృద్భాండమ్ములు పునరగ్ని సంస్కృతి, నతిశుద్ధి దాల్చుఁ బణ్యాంబు భైక్ష
మును గారుహస్తంబు వనితాముఖమువిజ, స్తన్యపానాసక్తతనయవతియు
దుర్గంధబుద్బుదదూష్యతఁ బొరయని, యూటనీరును శుచులుర్విదహన
గీ. మార్జనంబులఁ గాలక్రమమున గోచయంబు ద్రొక్కనివిమల గృహంబు మున్ను
గలయఁ బ్రోక్షణఁ బూసిన నలికినను నలంకరించిన శుద్ధినుల్లాస మొందు.
గీ. మనుజకృతశౌచకార్యాదులు మన్ను ముద్ద, లైదువుచ్చక సుస్నానమాచరింపఁ
జనదు దేవఖాతములగు సరసులందు, బావులందును నదులందు వలదు వత్స.
సీ. అన్నంబు గోవు మూర్కొన్న కీటక మిడఁగ, నెంద్రుకలందున్న విమలభూతి
యుతజలప్రోక్షణ నతిశుద్ధమగు భసితమునఁ గాంస్యంబు తామ్లమునఁ దావ్రి
మును క్షారమున సీసమును దగరంబు పై, పైవారిచల్లఁ బ్రద్రవవిచయములు
శుద్ధి వహియించు రక్తమ్ములు రజోగోవహ్ని, లశ్వంబు మారుత మవని నీళ్లు
గీ. చిఁదువులు మక్షికలు నీడఁ జెందియును బవిత్రత నొందు నెప్పుడు విమల జాశ్వ
వదనములు పక్షికులముఖవిదళితంబు, లై పడిన ఫలములు శుచులందురి బుధులు.
క. ఇఁ గేశ కగ పవనస్పర్శనముల నతి శుద్ధిఁ బొందు శయ్యాయానా,
సన యానపాత్రమార్గములును ద్రుణములు బణ్యములును లోకస్తుత్యా. 3256.

మార్కండేయపురాణము, ఆ 8 ప 252-258.

—♦ ఆచారపద్ధతి ♦—

మ. అనుశాసం బొదవన్ గృహాధిపతి బ్రా♦హ్మంబౌ ముహూర్తంబునం
దొనరన్ మేల్కని సావధానమతితో ♦ నుద్యత్స్వకాసంబునన్
దనయాచార్యుని నిష్టదైవచరణ ♦ ధ్యానంబుఁ గావించి ధ
ర్మవిరోధంబులు గానియర్థములు గా♦మంబుల్ విచారించుచున్.
తే.గీ. ప్రకటధర్మార్థకామంబు♦లకుఁ బరస్పరానుకూలంబుగలయుపా♦యములఁదలఁచి
యతిసుఖోదర్కమును జగ♦దభిమతంబు, నైనధర్మంబు వదలని ♦ మానసమున.
సీ. బుద్బుదవిరహితం♦బుగ వారిఁ గరమున, గొనకొని పారి చెంద♦మునుఁ గేలు
నట్లుగ నిశ్శబ్ద♦మై యుండ మున్మాఱు, ద్రావి యిన్మాఱు తి♦ర్యగ్విధమున
నాస్యంబు దొడసి నీ♦రంధ్రముల శిరమునఁ, బ్రోక్షించి ఘ్రాణసం♦పుటము ముట్టి
నాసికాపుటములు♦నయనముల్ సెవులుమూఁపులు హృదయము నాభి♦తలము మౌళి
ఆ. ముట్టవలయు హస్త♦ములు పాదయుగమధ్యగతములుగ నుదఙ్ము♦ఖత్వ మొండెఁ
బ్రాఙ్ముఖత్వ మొండెఁ♦బ్రాపించి యిమ్మెయి, నాచమనము సేయు♦టార్యమతము.
సీ. మున్మూటిజలపాన♦మున నోలి ఋగ్యజుస్సామవేదంబులు ♦ సంతసిల్లుఁ
దొలితొలి వక్త్రంబు♦దొడయ నథర్వహార్ణంబును రెండవు♦సారి ధర్మ
శాస్త్రేతిహా♦సప్రమోదపురాణ, సంప్రీతులును గల్గుఁ ♦ జరణయుగముఁ
బ్రోక్షింపఁ బుండరీ♦కాక్షుండు ప్రియ మందు, నయనంబులంటిన♦నలినహితుఁడు
గీ. సమ్మదంబునఁ దేలు నా♦చమనసంప్రయోగ మిట్టిది వస్త్రయ♦జ్ఞోపవీత
ధరణముల నన్నపానతం♦త్రముల మున్ను, సేసి పిదపను విధి యను♦ష్ఠింపవలయు.
గీ. ఆస్యశుద్ధి యొనర్చిన♦యపుడు సోక, భక్ష్యభోజ్యలవంబులు ♦ పండ్లనడుమ
నిలిచి పదపడి పోవుట ♦ గలిగెనేని, నాచమన మాక్షణంబ చే♦యంగ వలయు.

ఆను. ఆ ౩ పద్య 285–87.

క. వేలచెవి జన్నిద మిడి దివసముల సంధ్యల నుత్తరాభి♦ముఖుఁడై తా రా
త్రుల దక్షిణాభిముఖుఁడై, మలమూత్రోత్సర్జనంబు ♦ మతిచేయఁ దగున్. 3368
సీ. పండినచేనిలో♦పల దానిచేరువ, రాజమార్గంబుల ♦ గన్పులందుఁ
బుట్టలో వేడిపై ♦ బొక్కలో బూదిపై, మసనంబులో బాల♦మందలోన
జీవరాసులమీఁద ♦ దేవాలయముపొంతఁ, జౌటు బాటలఁ దరు♦చ్ఛాయలందు
నడుచుచు నిలుచుండి ♦ నరు లేఁగు తెరువున, మలము వీక్షించుచుఁ ♦ బలికి పలికి
గీ. యాగశాలను గట్టిన♦యట్టియెడల, ననలవిప్రానిలంబుల ♦ కభిముఖముగ

ముసుఁగు పెట్టక చేముక్క♦మూసికొనక, మలము విడుచుట శిష్టధ♦ర్మంబు గాదు.

సీ. గనులలోపలఁ దటా♦కములలో గట్టుపైఁ, గోటకొలంకులఁ ♦ గొలిమిగూఁటఁ
బరిఖలోపలఁ జితి♦పందిళ్లలోపలఁ, బాఁతలలో గాడి♦పట్టునందు
సత్త్రువులలోనఁ ♦ జాకిరేవుల సరో♦వరసమీపంబుల ♦ వాపితటులఁ
గూపంబుదరిఁ దోఁట♦లోపలఁ దోఁపుల, మఠములచెంత గో♦మయమునొద్దఁ

ఆ. బలువెలుఁగుల జనులు ♦ పను లాచరించుచోఁ, గరితురంగవితతిఁ ♦ గరము వేడ్క
రొసఁగ భూతలేశు♦లెక్కవినోదంబు, నచట మలము విడుచు♦టనుచితంబు.

క. డాచే లింగముఁ గైకొని, లేచి మృదంబువుల గంధ♦లేపములఁ దగన్
శౌచము చేసి పిదపఁ దన, యాచారము లెల్ల నియతుఁ♦డై చేయఁ దగున్.

ఆ. చౌటినేలమన్ను ♦ శౌచశేషమున్నుఁ, బుట్టమన్ను నెలుక ♦ బొక్కమన్నుఁ
దక్క నొండుచోటఁ ♦ దా మన్ను గొని శౌచ, మాచరింపవలయు♦నంద్రు బుధులు.

గీ. గుదమునం దేనుమాఱులుఁ ♦ గోలనొక్క, మాఱు దాపలిచేఁ బది♦మార్లు రెండు
చేతులను నేడుమాఱులుఁ♦ బ్రీతిమన్ను, చమరి శౌచంబు చేయుట♦ చదురుఁదనము.

క. తనమనములోన నెంతటు, ననుమానము తీఱ శుద్ధి♦ యగునందాఁకన్
మనుశౌచము చేయుట తగు, నెనికయుఁ గొలఁదియును లేద♦టెన్నఁడుఁ బెద్దల్.

క. కాలములు మూఁడుఁ దప్పక, పోలఁగ సత్కర్మవిధులు ♦ భూసుర లెపుడుం
జాలిచనఁ దీర్చవలయును, జాలక దిగవిడిచెనేని ♦ సద్విజుఁ డగునే.

ఆ. నెనడు మెదడు మలము♦ నెత్తురు శుక్లంబు, మూత్రమునెడునివియు♦ మొదలుగాఁగ
గుబిలి చెమట పుసులు♦ గోరు శ్లేష్మం బశ్రు, జలము లివి శరీర♦మలము లయ్యె.

క. మొదలిటిరెండును సోఁకిన, మృదుదకములఁ గడుగ శుద్ధి ♦ మీఁదటియాఱుం
గదిసిన నీటనె కడిగిన, విదితంబుగ శుద్ధి యందురి ♦ విద్వజ్జనముల్.

విజ్ఞానేశ్వరము, ఆచా. ప 34—48.

గీ. పగటిశౌచంబులోన సాఁ♦బాలు రేయి, రాత్రిశౌచంబులోన న♦ర్ధమురుగార్తు
చోరబాధాదిదుష్టకాం♦తారమార్గ, మునఁ దదర్ధంబు శౌచంబు ♦ మునివరేణ్య!

క. పురుషులశౌచములోనం, దరుణుల కర్ధంబు శౌచ♦తంత్రంబు మునీ
శ్వర! నిష్కారణ మింతికిఁ, బురుషునకుం దగదు శౌచ♦ముం దలఁగంగన్.

గీ. ధరణిధరమంతపాషవృష్టి♦ గ్రాశమైన, నంబునిధియంతజలమైన ♦ నవఘచరిత
భావశౌచంబుఁ బోలము ♦ బాహ్యశౌచ, మనిరి శౌచక్రియావేదు♦లయినమునులు.

గీ. అగ్నిహోత్రాహుతులఁజాఁ♦ద్రాయణాన్న, పిండమునకును శౌచమ్ము♦ పిండమునకుఁ
గలశసంభవ! యుపేక్ష♦ కాయమంత, మానమని చెప్పుదురు కర్మ♦మర్మవిదులు. 3276

గీ. శూద్రుఁ డగుహృద్గతములభూ♦సురుఁడు నీళ్ళఁ, గళగములభూమిపతి తాలు♦గముల వైశ్యుఁ
డాస్యగంబుల శూద్రుఁడు♦నంటదియును, నాచమనవేళయందువిం♦ధ్యాద్రిదమన
సీ. ముక్తకేశుండు సంవృత♦మూర్ధగళుఁడు, గాక సంక్షాళితాంఘ్రియై ♦త్మ్రాసుఁడుండు
విమలజలముల నాచాంత♦విధి యొనర్ప, నర్హుఁడగు వింధ్యశైలద♦ర్పాపహారి.
ఉ. తుమ్మినయప్పుడుం బురము ♦ త్రోవఁ జరించినయప్డు వారిపా
నమ్మొనరించినప్డు దశ♦నంబు భుజించినయప్డు నవ్యవ
స్త్రమ్ముఁ ధరించినప్డు దురి♦తంబులు చూచినయప్డు పుణ్యకా
ర్యమ్ములయప్డు హేయముల♦నంటినయప్పుడు నాచమింపఁదగున్.

కాశీఖండము. ఆ. 5 ప 197_204.

ఆ. అంటఁగానివాని♦నంత్యజుఁ బతితు శ్వవంబుఁ జేడి నగ్నుఁ ♦ బరమపూప
రాయణుని నధర్మ♦రతు మృతహారకుఁ, జూచి సేయవలయు ♦ నాచమనము.
ఆ. కోడి నూరఁబందిఁ ♦ బేడిఁ జండాలుని, నక్కఁ గుక్కఁ గ్రొత్తక♦నారిఁ బతితు
ననఘ ! పిల్లి నెలుక ♦ నాశౌచి సూతిక, నంటినతఁడు నీట ♦ నాడవలయు.

మార్కండేయపురాణము. ఆ 3 ప 259_260.

సీ. కామాంధుఁడై కన్య♦గాన కంటైఁట్టి,షణఁతుల ముట్టంటు♦పడ్డవాని
క్షీణపుణ్యమ్మున ♦ స్త్రీయోనిఁ జొచ్చి గర్భము వెళ్ళి త్రోవఁటు ♦ పడ్డవాని
తొలఁగఁ ద్రోయఁగరాని♦దుర్జనాగమసంత,బైళ్ళ సంగడియంటు♦పడ్డవాని
దబ్బరతాట్టోట్ల♦తరిగినాయువుచేత, పడిపోవు ప్రేతంటు♦పడ్డవాని
గీ. తొలిచదువులప్రాయశ్చిత్త♦ములను జేసి, దంటుఁ బాయక నద్గురు♦వంటఁ ద్రిప్పి
యంటువాపంగయలసడి♦మింటిలోన, నంటుకోరాదు వానికి ♦ నంటుపోదు.

శ్రీరామస్తవరాజము. ఆ 2.

—♦ ఆశౌచము, తచ్ఛుద్ధి. ♦—

క. పదిదినములు బ్రాహ్మణులకుఁ, బదియును మఱి రెండు ధరణి♦పాలురకు నొగిన్
బదియేను వైశ్యులకు ముప్పది శూద్రుల కఖిలకర్మ♦బాహ్యత వలయున్. 3283
సీ. ప్రథమ చతుర్థ స♦ప్తమ నవమదినంబు, లస్థిసంచయమున ♦ కర్హములు చ
తుర్వర్ణులకును జ♦తుర్థాహములయగు, నగ్నివిషంబుల ♦ నంబువులను
శస్త్రంబులను నన♦శనవిధిఁ బ్రాయోప, వేశంబునను బర♦దేశమునను
సన్న్యాసమున బాల్య ♦ సమయమునను మృతు, లైనసద్యశ్శౌచ ♦ మావహిల్లు
ఆ. వనఘ మూఁడుదినము ♦ లాశౌచమండ్రు కొందఱు మునీంద్రు లతుల ♦ ధర్మయుక్తి

నెన్నినెలలఁబాలుఁ ◆ డీల్గె నన్నిదినంబు, లశుచిభావ మొందు ◆ విశదకీర్తి!
మార్కండేయపురాణము. ఆ 3 ప 263–265.

—◆ ప్రాయశ్చిత్తపద్ధతి. ◆—

తే. అనఘ మూఁడునెలలనొండె ◆ నాలునెలల, నొండె నేమిప్రాయశ్చిత్త ◆ మొనరఁజేయ
జనములకు వాఙ్మనఃకాయ ◆ జంబులైన, యఘములడఁగును యమపురి ◆ కరుగఁడతఁడు
సీ. వినుము కర్మము దెల్పు ◆ చును గపాలంబున, నెత్తిన భైక్షాన్న ◆ మేకకాల
మశనంబు గొనుచు ఖ ◆ ట్వాంగచిహ్నము బ్రహ్మ, చర్యంబునై యథా ◆ శ్రయన మాచ
రించుచు నిట్లు పం ◆ డ్రెండువర్షంబులు, వ్రతవృత్తి నడపంగ ◆ బ్రహ్మహత్య
కిల్బిషంబు దొలంగుఁ ◆ గృచ్ఛ్రముల్ నడపిన, నాలువత్సరముల ◆ నడఁగు మూఁడు
గీ. హాయనంబులు నడపఁ జాం ◆ ద్రాయణములఁ, బోవు నిష్ఠానిరతి మాస ◆ భోజియైన
నబ్దమునఁ బాయు నటుగాక ◆ యశ్వమేధ, యాజి యగునేని వలదు భి ◆ క్షాదులధిప.
గీ. పుష్టగోలక్ష యొండెఁ గాం ◆ భోజవాజి, శతక మొండెను భూసుర ◆ తతికి నొసఁగఁ
బాయు బ్రాహ్మణార్థాహవ ◆ ప్రాణహాని, యైన నొండెను జెడు బ్రహ్మ ◆ హత్యకీడు.
సీ. కల్లుద్రావినపాత ◆ కం బది యగ్నివ, ర్ణము గాఁగఁ గాఁచి పా ◆ నంబు సేయఁ
గను మారి యుటుకం గ ◆ ననలంబుఁ జొరమహా, ప్రస్థానమాచరిం ◆ పంగఁ బాయు
నట్లునుగాక బృ ◆ హస్పతిసవన మన్యక్రతు వొనరించిన ◆ నతివిశిష్ట
భూమిదానమునను ◆ బోవు నక్కి డ్గొన్న, తల్పగుం డనలప్ర ◆ తప్తమైన
ఆ. యాతుసాంగనాంగ ◆ మాలింగనముసేసి, లైనఁ గోసి కరము ◆ నందు మేహ
నము ధరించి యంబ ◆ రముఁ జూచు చనిగియే, నియును జచ్చి యఘము ◆ నిస్తరించు.
క. గురుతల్పగుండు రణమున, గురుసకు నై చచ్చియేనిఁ ◆ గురువర ధరణీ
సురులకు సర్వధనము భ, క్తిగతి నొసఁగి యేనిఁ బాత ◆ కిత్వముఁ దొలఁగున్.
క. ధరణీసురుస్వర్ణము నప, హరించినతఁ డంతకనక ◆ మట్టిద విన యో
త్తరుఁడై మగుడఁగ నిచ్చినఁ, బరిహృత మగుఁ గల్మషంబు ◆ పౌరవముఖ్యా.
క. అన్నత్యోపచారకలనం, బునఁ బుట్టినపాతకంబు ◆ వోవుం దానె
వ్వని నపహరించె దగ నాతనిఁ బ్రీతుం జేయ ధర్మతత్త్వప్రవణా.
క. గురుపుత్రకు తాఁబల్కుటఁ, బొరసినకల్మషము వాసి ◆ పోవు నతనికిం
బరితోషముగా వినయపు, వెరవున నుపహార మిచ్చి ◆ వినతుం డయినన్.
క. పరదారగమనదోషము, పరిహృతమగు నొక్కయేఁడు ◆ పరమనియతుఁ డై
చరియించినఁ గృచ్ఛ్రంబులు, గురుకులజలనిధిశశాంక ◆ గుణమణినికరా. 6293

ఆ. వావి గానియట్టి♦వనితఁ బొందినపాప, మాఱునెలలఁ బాయు ♦ నార్ద్రవస్త్ర
ధరణభస్మశయన♦పరతఁ బాటించుచు, నియతి నుండెనేని ♦ నృపవరేణ్య.

క. పరపురుషసంగమంబునఁ, బరిహృత యై యున్నయట్టి♦భామిని శుద్ధిం
బొరయు రజస్వల యై కం, చరయఁగ భస్మమున శుద్ధ♦మైనవిధమునన్.

ఆ. సలుకఁదగనిద్రోహ ♦ నతికిన దిర్యక్త్వ,కంబుఁ జేసినను న♦ఘంబుఁ బాచి
కొనునరుండు మూఁడు♦దినములు దపచేఁత, పలుకుచును సమీర♦భక్షుఁ డయిన.

క. మితభోజి యై వివిక్త,క్షితి సావిత్రీజపంబు♦సేయు నది యహః
స్థితియు నిశాసీనత్వము, మతి నేమఱ కట్టు లైన ♦ మాను నఘంబుల్.

సీ. పుణ్యకర్మముల్ సేయుచు ♦ భూసురులకు, వివిధధనములు ప్రీతితో♦వినయమొప్ప
నొసగుచుండెడువాడు పూ♦ర్వోపచితము, లైన కిల్బిషములఁ బాతు ♦ నవనినాథ.

క. విను మాస్తికతాశ్రద్ధావినయంబులు గలుగువారు ♦ వీనికి నెల్లన్
జననాథ యర్హు లవి లేనినరులు పాపములఁ దొలఁగ♦నేర్తురె యొట్లున్.

భారతము. శాంతి. ఆ పద్య 304-319.

సీ. అరయక విల్చిన♦సరకు మెచ్చకయున్న, వాఁడె క్రిమ్మఱ నీగి♦న్యాయపథము
పదిదినంబుననైనఁ♦బలికిన వెలలోన, వెలయఁ ద్రింశాంశంబు♦విడువవలయుఁ
సరకు మూఁడవనాఁడు♦మరల నీఁదలఁచిన,వెల పదేడవపాలు♦విడువవలయుఁ
బదివాళ్ళబీజముల్ ♦పదియేనుదినముల, ఒట్టుల నెలనాళ్ళ♦బానిసయును

ఆ. నేనుదినములందు♦నెద్దును దురగంబు, మూఁడుదినములందు ♦ మొదవు నెనుము
నేడునాళ్లరత్న♦మిను మొకనాఁటను, మగల నీగి ధర్మ♦మార్గ మండ్రు. 3300

ఉ. అంగవిహీనునైన వికలాంగునినైనఁ బ్రసిద్ధరోగదు
ష్టాంగునినైనఁ జూచి చెడ♦నాడుట యొప్పనివానిఁ జూచి సా
మ్యాంగుఁ డితండు వీని కెన♦యన్యులు లేరని గేలిగొంట త
ప్పంగట మూఁడురూకలును♦నద్దగ దండుగ వానిపైఁ బడున్.

క. గురుఁ దల్లిని దండ్రిని సోదరుని నకారణము ప్రల్ల♦దముఁబల్కినను
వ్వరుచేత నూఱుపణములు, ధరణీశుఁడు గొనుట నీతి ♦ దండువుపేరన్.

గీ. వానితల్లితోఁబుట్టువు♦వానియాలు, వానిలంజెలు వారికిఁ♦దాను మగఁడ
ననుచు నీక్రియబూతాట♦మాడి తిట్టునతని గొనఁదగుఁ బంచవిం♦శతిపణములు.

క. తనకంటె నధికుఁ బరసతి, నెనిక మిగులఁ దిట్టెనేని ♦ నేఁబదిపణముల్
తనకంటె హీనుఁ దిట్టినఁ, దనరఁగఁ బండ్రెండుపణయ ♦ దండుగ గలుగున్.

క. క్రిమమతి శూద్రుఁడు విప్రోత్తముపైని దప్పులేక ♦ తా గర్వితుఁడై
యుమిసినఁ బెదవులు కోయుట, యుమికొలఁది నిషిద్ధించు నుచిత ♦ మర్వీశులకున్.

క. ఏయంగముఁ గొని శూద్రుఁడు, పాయక విప్రునకుఁ దాను ♦ బాధ సేయఁగ వాఁ
డాయంగము కోఁతపడక, పోయెదనన రాదు తనకు ♦ భూపతిచేతన్.

క. ప్రీతిఁ గులశ్రేష్ఠునిపై, పాతకముగ లేని బ్రహ్మ ♦ హత్యాదిమహా
పాతకము పెట్టి తిట్టిన, యాతం డేనూటనాలు ♦ గచ్చుఁ బణంబుల్.

క. భూవల్లభు సేవవిదుని, దైవతమును దిట్టెఁ దేని ♦ దండువు వేగం
జేవణముల నెనిమిదిటిని, వేవేగమె యడుగవలయు ♦ విభవంతు గన్.

క. ఆడిచెడననియూఁకించుట, యాడుచుట మెయి తట్టుగట్టి ♦ నడుచుట నెత్తు
ర్వ్రాదలఁగ నడుచుట విటుగఁగ, నడుచుట యొండొంటికంటె ♦ నధికప్రదస్వల్.

క. హీనుని నడిచిన సర్వము, హీనుఁ డధిపు నడచె నేని ♦ నియముఁడే సరినాఁ
డైనఁ బడిపణము లచ్చుట, తానుచితము తెల్లకొలఁదిఁ ♦ దగు కోట్రింపన్.

క. మెడ చెయ్యి కన్ను పాదము, తొడ నాలుక ముక్కు చెవులు ♦ దునియఁగఁ జా
నడిచెవనని గొయిఁ బరసము, వొడివినతఁడు సంఘ గచ్చు ♦ నూఱు పణంబుల్.

క. ఒక్కనిఁ బెక్కం డ్రడిచినఁ, దక్కక వేర్వేఱ కట్టి ♦ దండువు గొని తా
నక్కజముగ దండించుట, నిక్కపుధర్మంబు మేదినీ ♦ నాథునకున్.

ఆ. ముటికెనాటివారి ♦ మోటుకులు పెనువరు, లటువవారు ద్విజుల ♦ కాసపెద్ద
యనుము దేశభాష ♦ లను గులంబును దిట్టు, నతఁడు దండువమ్పు ♦ శతపణములు.

సీ. ఖలులతో నెమ్మయిఁ ♦ గలిసిన విప్రుఁడు, మోటయిడి నచటికిఁ ♦ జటువకున్న
క్రత్తనె యుత్తము ♦ మెత్తినఁ జంపాలు, నంటిన భ్రష్టశూ ♦ ద్రాదులకును
పిత్రుదేవభుజ్యముల్ ♦ పెట్టెఁ దల్లిఁ గోఁ, బుట్టువుపేరఁ దా ♦ నొట్టుకొన్న
వేదాదివిద్య శూ ♦ ద్రాదికిఁ జెప్పినఁ, బోరిఁ బెద్దలిచ్చిన ♦ పొత్తుధనముఁ
గీ. బొడచి తానీక కుడిచిన ♦ విడిచి తండ్రిఁ, గొడుకు నన్నలఁ దమ్ములఁ ♦ గురునిపత్ని
వెలయఁగాఁ దప్పులేకయే ♦ విడిచెనేని, యతఁడు తానిచ్చు నృపతికి ♦ శతపణములు.

క. మడివా లొడయని వస్త్రము, తొడఁ బట్టిచిన నమ్మికొనినఁ ♦ దా గో యిడినం
బడిదియా పెట్టినఁ గట్టిఁ, నడయఁ బణత్రయము దండు ♦ వలుపఁగవలయున్.

క. వెలమోనిమిదయగుపాలును, వెలనాలవపాలు నోలి ♦ విడువఁగవలయున్
తొలు రేవున మలురేవునఁ, జెలు వేదఁగఁ జాకిచీర ♦ చెటిచినపోటున్. 3816

క. గొరకొనలశస్త్రిదులఁ, బరహింస యొనర్చె నేని ♦ బండ్రెండును పై

నరహూడ యరువవలయును, సరిచావఁగవలయు నెదిరిఁ◆జంపినవాఁడున్.

క. చంపినవానిని సరిగాఁ, జంపుటతగు విప్రుఁడైనఁ◆జంపక పతిత
త్వంపదఁ గొని తలగొఱిగి షండంపడి పుక్కచ్చుప్రాసి◆దండింపఁ దగున్.

సీ. ఉత్తమపురుషుని◆యుత్తమరత్నంబుఁ, జనముచ్చిలినవానిఁ◆జంపవలయు
నన్యులెవ్వరిధన◆మైనను గొనఁజేయ, వినిమిదిపణములు◆గొనఁగవలయుఁ
బరసతీహారకుఁ◆బట్టించి సర్వస్వహరణంబు నృపతి చే◆యంగవలయుఁ
గన్నియనే వెఱ◆గొన్నట్టిదుర్జనుఁ, జిత్రవధంబుగాఁ◆జేయవలయుఁ

ఆ. కన్నె మిడఁగ రాత్రిఁ◆గన్నచోఁ బ్రుచ్చులఁ, దోడితెచ్చి కేలు◆ద్రుంచి వైచి
వాఁడికొఱ్ఱలదిగిచి◆వారిఁ జంపుట రాజధర్మ మనుచు నూత్న◆వండ్ చెప్పె.

సీ. ఇరులున నొంటిఁబోఁ◆బరసతి నెట్టుట, యది తన్ను నంటుట◆గాసవడుట
నలవురముందఱఁ◆దలచీరపట్టుట, చేరి యేకాసనా◆సీనుఁ డగుట
ఫల్వులుపూఁతతత్◆సుమ్మలమర్గఁబుచ్చుట, ముచ్చటలాడుట◆మూలయునికి
సరసకశాపోషి◆సరగలరేయెల్ల, మగనియాలికి నిచ్చ◆మాటలాడు

ఆ. టేనుదొల్లియిట్లు◆యాలువు చెతిచిత, నని యహంకరించి◆యాలిఁ గొనుట
సజ్జనుండుగాని◆జనుఁడు చేసినఁ బరదారగామియట్ల◆దండ్యుఁ డతఁడు.

సీ. తల్లితోఁబుట్టువు◆తండ్రితోఁబుట్టువు, తల్లిదండ్రుల సహో◆దరులసుతలు
తనతోఁడబుట్టువు◆తనతోఁడబుట్టిన, వారలసుతలు భూ◆వరులసుతలు
తనయునికాంతయుఁ◆దనకన్నకూఁతును, గోడలు సత్త్రయు◆గోత్రజలును
బతిహితవ్రతయైన◆బ్రాహ్మణభార్యయుఁ, జెలికానిసతియును◆శిష్యసతియు

గీ. గురునిసతి దాదియును ననంగఁ◆బరగువారిఁ, గవయుకష్టుండు గురుతల్ప◆గామి వాఁడు
ఉత్తమబ్రాహ్మణుఁడుగాక◆యుండెనేని, చంపకాతనికోరును◆ద్రెంపవలయు.

క. హీనుం డుత్తమకన్యకఁ, బానుగఁ డాఁ గలిసెనేనిఁ◆జంపుట తగు న
న్యూనుఁడగునేనిఁ గన్నియ, వానివలచునేనిఁ దగు వి◆వాహము సేయన్.

క. మును దాఁడిట్టిన దండ్యుఁడు, తనికిఁ బిదపఁ జట్టినతఁడు◆దండ్యుఁడైనన్
మును దిట్టినతఁడు దండుగ, యధిక మిసుమడి యఱువవలయు◆ధరణీశునకున్.

క. ఉద్దులపు వెనఁకువఁ యం, బిద్దలు సరియైనఁ చోటు◆నెవ్వఁడు పైపై
గద్దించి యదరుగునాతఁడు, పెద్దయు దండ్యుండు చలము◆పెక్కువకతమిన్.

క. సరిగా నొండొరువులతోఁ, బరుసపుఁబెనఁకువల నెనఁగి◆పాడికి ధరణీ
శ్వరుసభకు వచ్చిరేనియు, సరసరిదండంబు గొనుట◆సద్ధర్మ మగున్. 3225

క. తోయక విప్రుఁడు మాలెతఁ, గాయజసుఖకేళిఁ గదిసి కష్టాత్ముఁ డగున్
ప్రాయశ్చిత్తముఁ జేయక, పోయినఁ జండాలజాతిఁ బొందు నిజముగన్.

క. చండాలితో ద్విజుం డొగి, గంగాడిన పక్షమున భగము వ్రాసి తగన్
దండువు గొని దేశంబున, నుండకయుండంగ నడుచు టుచితము పతికిన్.

గీ. కపటసాక్ష్యజితోత్పన్న కనకములను, గపటుమాంసంబు నమ్మెడి కష్టుఁ బట్టి
పణసహస్రంబు దండువు గొనఁగవలయు, నాసిక చెవులుఁ జేతులు నఱకవలయు.

క. భూకాంతఁ గట్టినవానిన్, భూపతిమంత్రంబు బయలు వుచ్చినవానిన్
జేపడ జిహ్వాచ్ఛేదము, నాపోవక చేసి పాఱ నడువఁగవలయున్.

క. భూనాథునియందలమును, నేనుఁగుఁ దురగంబు నాతఁ డెక్కు మనక య
జ్ఞానమున నెక్కునాతఁడు, దా నచ్చం బణసహస్రదండము పతికిన్.

గీ. రాజునకుఁ గీడు పుట్టెడు రాజ్యమడఁగు, ననుచు నెఱుక చెప్పెడు జ్యోతిషాధములను
గుడుపు గొఱకు విప్రాకృతిఁ గొన్న శూద్రుఁ, బణసహస్రదండము గొనఁ బాడిగలదు.

విజ్ఞానేశ్వరము. ప్రాయ. ప 17-139.

——♦ బ్రహ్మచారి. ♦——

సీ. మెఱుఁగారు ముంజియు మేవిశోమలికంబుఁ, గడుదిట్టగుణము గుల్కెడు మొగంబు
పసపుగోచులయొప్పు బ్రహ్మతేజంబును, జాముకృష్ణాజిన ధారణంబు
తళుకుపజన్నిదము మేధావిబొట్టును జిన్ని, పట్టెవర్ధనమును జిట్టితడువు
మొలవంక యుంగరంబులసొంపుఁ దండవుఁ, గోలయు సన్నవుఁ ద్రేలిసిగయు
ఆ. నొప్పు బ్రహ్మచారి యొకఁ డేఁగుదెంచెఁ బుస్తకముఁ గొంచు మిగుల సంభ్రమమున
(నొజ్జయతనిఁ జూచి యోరియేమిర కడు, నాలసించి తనియె ననిన నతఁడు.)

కళాపూర్ణోదయము. ఆ 4 పద్య 44.

——♦ అవధూత. ♦——

సీ. ప్రీతిని మేనముఁ బరబ్రహ్మంబు నీక్షించి, మదిఁ జొక్కి వెలుపల మఱచువాఁడు
కమలంబులిమోఁదిక్కుఁ గములకైవడి మోము, పై నెఱసిన కేశపటలివాఁడు
కాఱ వ్రాసినరాయన ఁగీకరించినభంగి, వసనంబుఁ గట్టక వచ్చువాఁడు
సంకిగాఁడని వెంటఁ జాలుభూతములు నా, బాలుగహాసశబ్దములవాఁడు
గీ. మహితపదజానుజంఘోరు మధ్యహస్త, బాహువక్షో గళాననఫాలకర్ణ
నాసికాగండమస్తకనయనయుగళుఁ, డైనయవధూతమూర్తి వాఁ డరుగుదెంచె. 3333

భాగవతము. స్కం. 1 ప 516.

— ♦ ముని, యోగి, సిద్ధాదులు. ♦ —

సీ. కనకవల్లిమతల్లి♦కలపెంపు జడగుంపు, పుష్పపరాగసం♦భూతి భూతి
కమనీయశాఖాగ్ర♦కాండంబు దండంబు, తరుణపల్లవకోటి♦ధాతుశాటి
వల్కలధట్టంబు♦వరయోగపట్టంబు, జాలకవిసరంబు♦జపసరంబు
ఫలరసాసారంబు♦పాత్రాంబుపూరంబు, కింజల్కములచాలు♦మౌంజినాలు
తే. సేయఁజాలినయమ్మహా♦శిఖరిశిఖర, రుచిరసురభూజరాజిచే♦నుచితవేష
మెనసి నరపాలనిరపాయ♦హితవిహార, హారి గడిదేఱి యొకజడ♦ధారి యయ్యె.

వసుచరిత్రము. ఆ 2 ప 79.

సీ. పటుజటాజూటంబు♦భసితత్రిపుండ్రంబు, గండలంబితతామ్ర♦కుండలములు
ధవళయజ్ఞోపవీ♦తంబునుఁ గాంచనయోగపట్టికయు శా♦తోదరంబు
దీర్ఘకూర్చం బనిం♦దితతనూవిభవంబుఁ, బదముల మణిమయ♦పాదుకలును
గరమున జలకుండి♦కయును నాగబెత్తంబు, శ్రుతితలద్విగుణాత్మ♦సూత్రకంబుఁ
గీ. గలిగి యడుగిడి యడుగిడి♦నలిననాభ, చక్రహస్త మురాంతక♦శ్యామలాంగ
కృష్ణ కేశవ పాహి లక్ష్మీశ యనుచు, నమ్మునీంద్రుండు వనికి డా♦యంగ నరిగె.

వాసవదత్తాపరిణయము. ఆ 4 పద్య 97.

ద్వి. మడచినమునుపుగొం♦జడముడినడుము, మృదునిచందంబులు♦వెడవెడఁ దోఁప
కట్టినవెలిపాత్తి♦కచ్చడం బెందు, బుట్టినిరుద్రాక్ష♦భూషణంబులును
రాగికుండలములు♦రత్నకంబళము, యోగదండంబును♦నొకచేత గొడుగు
బూదిబొక్కసముసు♦బోలుసాసువేసఁ, బూదిపై నొప్పు త్రి♦పుండ్రరేఖలును
తళతళయను నును♦బలుపరుసయును, కలయనొత్తినవాలు♦గడ్డంబుఁ దనర.

బసవపురాణము. పా. సో. ఆ 1.

సీ చింతఁగుందక వేడ్క♦చే నింత యుబ్బక, యబ్ధికై వడినుండు♦నతఁడె యోగి
మునుకొన్న బుద్ధిత♦మోగుణం బెడబాసి, యారణివలెనుండు♦నతఁడె యోగి
సకలధర్మప్రవే♦శముఁగల్గియుండియు, ననిలునివలెనుండు♦నతఁడె యోగి
యింతింతయని దన♦హృదయ మన్యుల కీక, యంబరంబటులుండు♦నతఁడె యోగి
గీ. సర్వసముఁడయ్యు నెల్లర♦జాడ నడచు, క్షితిని చంద్రునిగతి నుండు♦నతఁడె యోగి
యవని యెవ్వారి కెయ్యెడ♦యట్ల నడచి, యద్దమున్ వలెఁ గనుపించు♦నతఁడె యోగి.

విశ్వకర్మపురాణము. ఆ 9 ప 309.

సీ. ముడివినయొంటికొం♦గడమూయ ముద్వస్త్ర, మొగముతోలు కిరీట♦ముగ ధరించి
కకపాలకేదార♦కటకము గ్రైత్రాణి, గుబ్బలాతాముతోఁ♦గూర్చికట్టి
రైయిణేయ పైఁబాయ♦డ్డాఁబు లవణీచే, నక్కళించినపొత్తు♦నక్కళింప
యూరకూతుచ్ఛాయ♦నవఘటింపఁగఁజాలు, బడుగుదేహంబున♦భస్మ మలఁది
గీ. మిట్టమూకమున నిమయోగ♦పట్టై మెఱయఁ, జెవుల రుద్రాక్షభోగులు♦చఘకళింపఁ
గావికుబుసంబు జలపొండి♦కయునుబూని, చేతఁ దద్దేహ మౌషధ♦సిద్ధుఁ డొకఁడు.
చ. లలితఘ్రబూదిపూఁతయును♦లాతపుఁగోలయుఁ గకుపాలయున్
మలకొనుచిన్నకెంజెడలు♦మందులపాత్రము నాగబెత్తమున్
లలిఁ గనుపట్టఁకెన్నెరయు♦లాహిరిమోదము శృంగినాదముం
జెలు వలరంగనొప్పు నొక♦సిద్ధుఁడు సింగపువారువంబుతోన్. 3337

కళాపూర్ణోదయము. ఆ 2 పద్య 48.

— బ్రహ్మవిజ్ఞానులు. —

క. ఇది నగర మిది యరణ్యం, బిది సౌఖ్యం బిది యసౌఖ్య♦మీతఁడు ప్రియుఁ
డిది సతి యని తోఁపద యొ,య్యది చూచిన బ్రహ్మమయము♦యమూఢుఁ డన్.
తే. సంగములు సర్వమును గల్గి♦సంగి కాఁడు, భోగములు సర్వమును జెంది♦భోక్త గాఁడు
కార్యములు సర్వమును జేసి♦కర్త గాఁడు, విగతసంకల్పుఁడగు బ్రహ్మ♦వేత్త యధిప.
ఉ. చేయఁడు సత్క్రియల్ బయలఁ♦జేసినయట్లు సుఖించు లోపలన్
జేయును గార్యముల్ బయలఁ♦జేయనియట్లు సుఖించు లోపలం
జేయఁడు కృత్యమంచు మఱి♦చేసె నకృత్య మటంచు నెంచరా
దేయెడ బ్రహ్మవిద్య తుద♦కెక్కినయట్టి మహానుభావునిన్.
చ. అమితములై ఘటించువిష♦యానుభవంబుల భోగియయ్యు న
త్తముఁడగు యోగి బ్రహ్మమయ♦తన్ మది రంజిలుచుండు గీతన
ర్తనములను దాళమానవశుఁ♦డయ్యు శిరస్థితపూర్ణకుంభమున్
సమధికయుక్తి నిల్పుకొనఁ♦జాలిననాట్యధురీణు కైవడిన్. 3343

కవిరాజమనోరంజనము. ఆ 1.

సీ. పుత్రమిత్రకళత్ర♦మైత్రివర్తిల్లువ, సిష్ఠసంయమి బ్రహ్మ♦నిష్ఠ వినమె
కర్మఖండయు రాజ♦ధర్మ మూని చరించు, జనకుని విజ్ఞాన♦చర్య వినమె
వాణిజ్యవృత్తి జీ♦వనుఁడైన యల తులా, ధారుని పూర్ణబో♦ధంబు వినమె
కటికగాయకముచేఁ♦గాలంబుఁ గడపు ధర్మవ్యాధు విజ్ఞాన♦మహిమ వినమె

గీ. వారిపారిగ్రహమున నుండక♦కలసి జ్ఞానుఁజెట్టి స్త్రీసహారముల నుఁన్న♦నేమి కొఁడవ జ్ఞానవైరాగ్యనిశ్చలానందపూర్ణుఁలయినవారు జీవన్ముక్తు♦లగుట నిజము.

కవిరాజమనోరంజనము. ఆ 1.

—♦ పాషండులు. ♦—

సీ. హరికంటె నొకదైవ♦మన్యంబు గలదను,వారలు హరిభక్తి♦మానమతులు
బహుళకపాలాస్థి♦భస్మలింగాంకులు, వైదికవిరహిత♦వర్తనులును
ఘనవనప్రస్థితుల్♦గాక జటాకల్కధారులై చరియించు♦తాపసులును
బూరిఁ జక్రిశంఖోర్ధ్వ♦పుండ్రాంకములులేక,హరికథావిముఖాత్ము♦లైనవారు
గీ. దైవముల విష్ణుసరిగాఁగ♦దలఁచువారు, విష్ణుధర్మంబు గాదని♦విడుచువారు
నఖిలధర్మంబులును హరి♦యందుఁ జేర్పఁ,గండువారలుఁ జూడ్వ పా♦షండు లగజ.

పద్మపురాణము, ఉ ఆ 6 ప 158, 155.

—♦ దొంగసన్న్యాసి.♦—

సీ. ఇంటిలో నైనను♦లిల్లానితో నైన, నగరికప్పులనైనఁ♦బెగుకఁజేసి
కావికోకలుగట్టి♦కచ్చులు బిగియించి, బోడితలయి మెడ♦పోచవేసి
కుండకోలయుఁబట్టి♦నిండబూడిదెఁబూసి, పూసలు మెడఁగొన్ని♦వేసి చేత
జపమాలధరియించి♦జనులుగన్గొనుచోట, హరిహరియనుకొంచు♦వాడుకొంచు
గీ. వేష మమరంగ భిక్షుకు♦వెంట వెడలి, తిరిగి యమరికగలచోట♦తినఁగమరిగి
విషయసంగ్రహయంబులు♦వీగువాని, కేడ సన్న్యాస మదివాని♦కేడగతులు.

శ్రీరామస్తవరాజము, ఆ 2.

—♦ శ్రోత్రియుఁడు. ♦—

ఉ. జ్ఞాని పురాణవక్తయును♦శాస్త్రవిదుండు బ్రశాంతచిత్తుఁడున్
మానితసత్క్రియారతుఁడు♦మామకభక్తియుతాత్ముఁడైన స
న్మానవుఁ డొప్పు శ్రోత్రియుఁడ♦నన్మతి యాతఁడు సంప్రాప్తాఖిలాం
హానివహుండునై దివము♦నొంది సుఖించు సమంచితస్థితిన్.
గీ. అట్టి శ్రోత్రియుఁ డింటను♦పెట్టినట్టి, యన్నము భుజించునరుఁడు జ♦న్మాంతరముల
యందు బ్రాహ్మణుఁడై చెలు♦వొందుభువిని శ్రోత్రియాన్నంబుకన్నఁబ♦విత్ర మెద్ది.

శేషధర్మము, అ. సు. ఆ 2 పే 47.

—♦ వృద్ధబ్రాహ్మణుఁడు. ♦—

సీ. తెల్లనిగడ్డంబు ♦ తెల్లనిమీసముల్, నరసినరోమపాం♦సురశిరంబు
మేధావిబొట్టును ♦ మెఱుఁగుజన్నిదములు, భూతిలలాటత్రి♦పుండ్రకంబుఁ
గావిదోవతియును ♦ గంతోత్తరీయంబు, నిప్పికోలయుఁ జంక♦నిత్తితోలుఁ
బంచాంగముష్టియుఁ ♦ బాణిఁ బవిత్రంబు, నొక్కవ్రేలికి వెండి♦యుంగరంబు
గీ. జాఱుబొజ్జయు నునుదబ్బ♦సంబెలయును, జెత్తగొడుగును జక్కఁదా♦ల్చికుతుకమునఁ
దనకు సజ్జాతి గా నొక్క♦తపసివృద్ధ, బ్రాహ్మణుఁడు వచ్చె నొయ్యొయ్యఁ♦బార్థుకడకు

హంసవిలాసము, ఆ 7 ప 12.

—♦ వృద్ధముని. ♦—

ఉ. ఊసరవెల్లి చందమున ♦ నొక్కెట పీఁజనరాలు దేఱఁగా
మీసలు గడ్డముం జడలు ♦ మే నుదరంబును పీనులున్ జరా
ధూసర మైనరోమతతి♦తోఁ, బెనఁగంబడి దూది రాశిగాఁ
జేసినరీతి నున్న యొక♦జీర్ణమునిం గని కౌతుకంబునన్.

మనుచరిత్రము, ఆ 4 పద్య 79.

సీ. శీర్ణశీర్ణంబులై ♦ తిరిగట్టిమడమలుఁ, గడచి తూలాడుకెం♦జడలతోడ
వింజామరము విచ్చి ♦ వ్రేలవైచినమాడ్కి, డాలొందు నరపగ♦డ్డంబుతోడ
ఫాలబాహూదర♦పార్శ్వదేశంబులఁ, గొమరారుభూతిపుం♦డ్రములతోడఁ
బుచ్చంబు విడిచి క♦ప్పఁకొనివచ్చినకరిత్తి,మడుఁగుఁ జమూరుచ♦ర్మంబుతోడ
గీ. బ్రహ్మతేజోధికుఁడైన ♦ బ్రహ్మవారు, లిప్త తీరువంక నలమిరా ♦ సెలిమితోడ
నగ్నిశిఖవోలియునుఁ జల్ల♦నైనకాంతి, యడర నొకవృద్ధమునివచ్చె ♦ నధిపుకడకు.

శకుంతలాపరిణయము, పి॥ వీ॥ ఆ 2.

—♦ యో గి ని. ♦—

సీ. అలికంబుపై రక్త♦తిలకంబు తెలిగన్నుఁ, గవయందుఁ గాటుక♦కర్ణపాళి
ములఁ బటికంపుఁగుం♦డలములు గళమున, సంకుఁబూసలకంఠ♦సరులు గుబ్బ
చనుదోయివన్నె క♦చ్చెలిగంతఁ జాఁపలి, కరమునందు విభూతి♦కక్షపాల
పాణిపద్మంబున♦మాణిక్యమయవీణ, పదయుగంబునఁ బైఁడి♦పాదుకలును
గీ. సుకరబంధంబు లాతంబు♦యోగపట్టె, సింగినాదంబు బెత్తంబు♦చెన్నుమెఱయ
నుట్టిపడ్డట్టు యోగిని♦యొకతె వచ్చి, లీల నారాజశేఖరు♦మ్రోల నిలిచె.

రాజశేఖరచరిత్రము. ఆ 2 ప 94.

—♦ మునికన్యకలు. ♦—

సీ. సెలయేటి తెలినీటఁ జలుబంతి పసపాడి, నీలక్రొమ్మొగ్గ్లఁ బన్నీటులఁ జేయి
గురువింద పేరులు గుబ్బచన్నులఁ దాల్చి, సెములపించంపుఁబుట్టములు గట్టి
పయ్యెదమాలుగాఁ బొటుటాకు లమర్చి, చాఁదునఁ దిలకంబు సంతరించి
కంకేళిచిగురాకు కర్ణపూరముఁ జేసి, కుసుమపూవులధూళిఁ గుచలఁ దాల్చి
గీ. చెంచుఁజిగురాకుఁబోణుల చేఁత లెల్ల, నభినయించుచు పర్ణశాలాంతరములఁ
దంద్రము లెందేనిఁ జనుదెంచు తల్లు లెదుర, గారవము సేయ మునికన్యకాజనంబు.
హంసవిలాసము. ఆ 5 ప 37.

సీ. అజిరతోరణములకై యుంచితిని జూమా, యతివ నీపీచిగుళ్ళఁ బోకు
మగ్రవేదార్చనకై యుంచితిని జూమా, యబల నీవీ మొగ్గలంటఁ బోకు
మబ్జనాభసపర్యకై యుంచితిని జూమా, కొమ్మ నీపిపీలికలంటఁ బోకు
మతిథిసంతర్పణకై యుంచితిని జూమా, తరుణి నీవీ పండ్లు వడువఁ బోకు
గీ. మనుచు నొండొరుఁ బలుకుచు నలసగతులఁ, గొనుల సయ్యాటఁ గుచముల గదలఁ గులుకు
చెదరఁ బనఁటులు మూఁపునఁ జేర్చి లతల, కర్థి నీరార్చు మౌనికన్యకలఁ గంటె.
చంద్రభానుచరిత్రము. ఆ 1 ప 127.

—♦ యోగపద్ధతి. ♦—

సీ. విను దూరవార్తలు వీక్షించు దవ్వుగా, నడుచును శతయోజనములు గదియ
నశ్రుతంబగు శాస్త్రమైన వక్కాణించు, గౌరవం బొందు లాఘవముఁ జెందుఁ
బరకాయములఁ జొచ్చుఁ బక్షికీటమృగాది, బహుజీవజాతుల భాష లెఱుఁగు
దివ్యగంధంబును దివ్యతేజము దివ్యకర్మంబులును దివ్యకళయుఁ దాల్చు
గీ. మోక్షనగరీమహాద్వారముఖకవాట, విఘటనాలోహకుంచికా విభ్రమమున
నుల్లసిల్లెడును షడంగయోగవిద్య, నభ్యసించినసాధకుం డద్రిదమన.
కాశీఖండము. ఆ 5 ప 45.

సీ. వితతమై విజనమై విమలమై సుఖమై పొసంగు వివిక్తదేశమ్మునందు
సమభూమియందు నిశ్చలముగా మిట్టుపల్లములు గాకుండఁ జేలవముగాఁగ
వరుసఁ గుశాజినవస్త్రంబు లనువుగాఁ, బఱచి యొప్పుగ వానిపైఁ జిరముగ
బూని పద్మాసనాసీనుఁడై యామీఁదఁ, గాయమధ్యమమును గళము శిరము
తే. జక్కఁగా నిక్కఁ ద్రిక్కఁ ముక్కుచక్కిఁ, జిక్కఁదక్కించి తక్కిన తెక్కఁగనక

మిక్కిలి దృఢేంద్రియంబుల • గ్రుక్కఁ జేసి, ఘటికములుగ యోగ మభ్యసించె • పంగవలయు.
సీతారామాంజనేయసంవాదము. ఆ 1 పద్య 99.

సీ. అంత సుషుమ్నయా • నావరోహణము మెల్లనఁ జేసి ప్రాణంబు • లను దశమ
నిలయంబులను బూర్వ • విలసనంబుల నిల్పి యాతి దినము • యోగివరుఁడు
సంధ్యల మధ్యని • శాసమయంబుల, సలుపంగఁ దగు యోగ • సరణి వేక్క-
వాయుధారణ సేయ • వలయు కరంబుచే, నభ్యాసమున వాయు • వాగవలయు
గీ. నీకరణిఁ జేయ వజ్రిమ • యాకృతియును, కాలమృత్యుజయంబును • గలిగి యతఁడు
బ్రతుకు నాచంద్రతారక • మితఁడనర్చు, కాల మమరౌఘములు నుతు • ల్గడలుకొలుప.

సీ. మంత్రయోగంబుచే • మాయతసంసార, దేహమర్మంబులు • దెలియవచ్చు
లయముచేఁ దనలోని • లలితప్రణవనాద, సూత్రంబు మది నూని • చొక్కవచ్చు
హఠముచే జరను రో • గాళిని మృత్యువున్, ఛేదించి స్థిరుఁడై • నిలువవచ్చు
సాంఖ్యయోగంబుచే • సకలేంద్రియవ్యాప్తి, లడఁయుచుఁ దన్ను దా • నరయవచ్చుఁ
గీ. దారకముచేతఁ దనువు ప్రభో • జాను వెలుఁగు. మన్నకీతిని గనవచ్చు • నుచితమయిన
రాజయోగంబుచేఁ బర • బ్రహ్మమందు, బొందియుండఁగవచ్చు సం • పూర్ణుఁడగుచు.
వేంకటాచలమాహాత్మ్యము. దా॥చి॥ ఆ 3 ప 235, 236.

సీ. విను మంత్రయోగికన్నను గొప్ప లయయోగి, లయయోగి కధికుఁడు • లాకీర్తిమైన
హఠయోగియగుచుండు • హఠయోగికన్నను, సరసమానసుఁడైన • సాంఖ్యయోగి
యధికుఁడై యగు వాని • కన్నఁ దారకయోగి, యధికుండగుచునుండు • నతనికన్న
సాంఖ్యతారకముల • సంగ్రహించుకొని వైరాగ్యభావన నొప్పు • రాజయోగి
గీ. యుత్తమోత్తముఁడని చెప్ప • నొప్పు నతని, కన్న గొప్పైనయోగి లేఁ • డవనిమీఁద
నతఁడు సంసారమందున్న • నడవినున్న, సకలవిశ్లేషుఁ డగుచుండు • శాంతుఁడగుచు.
వేంకటాచలమాహాత్మ్యము, ఆ 3.

—• హఠయోగి. •—

సీ. హఠయోగసిద్ధుఁడై • యమరినపుణ్యుండు, మిగుల విఖ్యాతిచే • మెలఁగుచుండి
క్రమమున నణిమాది • కంబులై తనరెడు, నైశ్వర్యములతను • నాశ్రయింప
మరి దేవతలయందు • మహిమ బెంపొందుచు, సకలలోకములందు • సంచరించు
నతఁడు వసించిన • యట్టిస్థలంబులు, పుణ్యతీర్థములౌచుఁ • బొలుపుమీఱు
గీ. నతఁడు పుణ్యుఁడగణ్యుండు • నమితయశుఁడు, నతఁడు భవ్యుండు దివ్యుండు • ననఘచరితుఁ

దత్తుఁడు సిద్ధుండు బుద్ధుండు ♦ నతులితుండు, నగుచు విహరించుచుండు మ ♦ హాత్ముఁ డెలమి.

విజ్ఞానప్రదీపిక, ఆ 3.

—♦ సాంఖ్యయోగము. ♦—

సీ. పంచతన్మాత్రలు ♦ పంచభూతంబులు, పంచీకృతంబులై ♦ ప్రబలుచున్న
సకలేంద్రియంబులు ♦ సర్వవిషయజాలములు గుణత్రయకార్య ♦ ముఖవికార
ములు గాను దనువులు ♦ మూడును గా నవస్థలు గాను దగనవ్వ ♦ దలఁచి యెఱుఁగు
నటువంటియెఱుక నే ♦ నని నిశ్చయించి వి, క్షేపావరణములఁ ♦ జెరిమి వైచి
గీ. తాను దనలోనె తనుదాను ♦ దరిచి తరిచి, యన్నిటికి మీఁద నేకేఁచి ♦ యాచలస్ఫూర్తి
నుండుటది సాంఖ్యయోగమై ♦ యొప్పుచుండు, గురుముఖంబున నిర్యోగ ♦ మరయవలయు.

—♦ తారకయోగము. ♦—

తే. చంద్రసూర్యాంతరములందు ♦ సహజముగను, వెలుఁగు తారకములయందు ♦ విమలబిందు
వమరఁ గూర్పఁగ నది తార ♦ కాఖ్యయోగ, మై ప్రకాశించు లక్ష్యత్రి ♦ యంబునగుచు

—♦ ధ్యానయోగము. ♦—

చ. అపుడు పసంహరించి గురుఁ ♦ డానతియిచ్చిన తత్త్వముద్రలం
దుపముగ మానసంబు నిడి ♦ యొండొక చింతయు లేక చిత్తమున్
జపలత బొందనీయ్యకను ♦ పద్మసజంబుల మాని లోఁగడా
నెపుడు జలింపకున్న మతి ♦ కింపొనరించెడి ధ్యానయోగమై.

—♦ ధారణాయోగము. ♦—

తే. ధ్యాన మభ్యాస మొనరింపఁ ♦ దలఁగ కపుడు, మానసము నిల్చు నది నూని ♦ మతియు నిల్చు
బుద్ధి నిలిచిన నానంద ♦ పూర్తి గలుగు, నదియె ధారణ యందురు యో ♦ గాధ్యులవని.

వేంకటాచలమాహాత్మ్యము, ఆ 3.

—♦ లయయోగము-ఘటికాక్రమము. ♦—

సీ. ఆధారమున హంస ♦ లాఱు నూఱవ్రితం బగువేళ కొకటి య ♦ రైన గడియ
పదివినాడులు గాగ ♦ బరగ స్వాధిష్ఠాన, మందాఱు వేలైన ♦ హంస లాఱర
వర్తితంబగు వేళ ♦ కగును షోడశ ఘటికలు నర్ధఘటికవి ♦ గడియలు బది
క్రమముగా మణిపూర ♦ కమున కాఱు వేలైన, హంస లవ్వితమగు ♦ నపుడు పదియు
గీ. నాలుగరగడియవి గడి ♦ యలును బదియు, నగు ననాహతమున హంస ♦ లాఱు వేలు
వర్తితంబగు ఘటికబది ♦ యూఱువరయ, గడియ లొకపదియైన వి ♦ గడియ లగును.

సీ. ప్రకటవిశుద్ధంబు♦ లగు వేయుహంసలు, నర్పితంబగువేళ♦ కగుట రెండు
గడియలు సగమైన♦ గడియపదాఱు వి,గడియలు హంసల♦ కక్కడికి నాల్గు
వాగ్నియందు సహస్ర♦హంస లర్పితమగు, నపుడు రెండరగడి♦యలు విగడియ
లును బదాఱును హంస♦లునునాలుగునుసహ,స్రారంబునందు స♦హస్రహంస
గీ. లర్పణముగాగ రెండున♦ రైనగడియ, లలవిగడియలు పదియాఱు♦ హంస లొక్క
వాలుగుచుండు నీరీతి♦ నమదినంబు, జరుగునఱువదిగడియలై♦ జనుల కెల్ల.

వేంకటాచలమాహాత్మ్యము, ఆ 3.

—♦ రాజయోగము. ♦—

సీ. పరమహంసంబు రే♦పగలు చింతింపంగ, బిందు లిందందుఁ గన్పింపకుండ
దశవిధప్రణవనా♦దము లాలకింపంగఁ దదనుఘంటానాద♦ మొదవిమ్రోయ
బహులక్షులక్ష్యముల్♦ పరికించిచూడంగ, సురుచిరంబై స్వయం♦జ్యోతి యొప్ప
యామద్వయంబు యో♦గారూఢుఁడై వాని, ధ్యానింపఁ దన్మయ♦త్వంబు గలుగు
తే. నట్టి యున్మనియందు మ♦నోవిలయము,వివిధవిషయేంద్రియములతో♦ విలయమొందు
నిదియెనూ సర్వవేదాంత♦ విదితపరమ,రాజయోగంబు దేవతా♦రాజివినుత.

సీతారామాంజనేయసంవాదము, ఆ 1 ప 187.

—♦ మంత్రయోగము. ♦—

ఆ. ఏకవర్ణమైన♦ నెలమి ద్వివర్ణంబు,లైన వర్ణషట్క♦మైన నెనిమి
దక్షరంబులైన♦ నాత్మసిద్ధ్యర్థమై, జపము చేయవలయు♦ జనుల కెల్ల.

విజ్ఞానప్రదీపిక. ఆ 3.

యోగాసనలక్షణములు

—♦ వీరాసనము. ♦—

క. ఒకతొడపై నొకపాదము, నొకపాదము మీఁదఁ దొడయు♦ నునిచి శరీరం
బకుటిలగతి నిల్పినఁ దక్కక యది వీరాసనంబు♦ కైవడి యయ్యెన్.

—♦ స్వస్తికాసనము. ♦—

క. పిక్కల తొడల నడుములఁ, దొక్కటఁ బదతలము నిడి స♦మున్నతి నొడలిన్
నిక్కించిన నీయాసన, మక్కజముగ స్వస్తికాహ్వ♦యంబగు జగతిన్.

—♦ పద్మాసనము. ♦—

శా. వామాంకంబున దక్షిణాంఘ్రియును ద♦ద్వామేతరాంకంబునన్

వామాంఘ్రిన్ ఘటియించి పశ్చిమదిశా♦వ్యాప్తంబులౌ చేతులన్
సేయం బారఁగఁ గాళ్ళయంగుళములం♦జేకొన్న పద్మాసనం
బౌ ముక్కుం గొనఁజూపునుం జుబుకహృ♦న్న్యాసంగముం గల్గినన్.

సీ. అది పద్మబంధంబె♦యగునైన నుత్తానచరణంబు లూరుసం♦స్థములు గాఁగ
నూరుమధ్యంబున♦నుత్తానకరతలద్వయమును రాజదం♦తముల మొదట
హత్తియుండెడిరస♦నాగ్రింబుఁ దొంటిభాతిన యున్న చుబుకంబు♦స్పృష్టి గలిగి
మారుతం బల్లనఁ♦బూరించుచుండిన, నది పద్మమగుమతాం♦తరమునందు

తే. మఱియునిదిమత్స్యమతముపద్మమునఁబూర్వ, మట్లయుండుచు సంస్ఫుటహస్తయుగ్మ
మున గుదాకుంచనముఁ జల♦దనిలపూరితము విసర్జనవిధియు ధ్యా♦నమునువలయు.

—♦ యోగాసనము. ♦—

క. యోగపటజానుయుగసం, యోగంబునఁ బదతలంబు♦లుర్వి నిలిపి లో
నీగినకరముల నుండిన, యోగాసన మండ్రు దీని♦యోగవిధిజ్ఞుల్.

—♦ కూర్మాసనము. ♦—

క. పీడఁబడినగుల్ఫంబులఁ, గూడక సంధించిపట్టి♦గుదమలపడఁగాఁ
బీడించినఁ గూర్మాసన, మాడితమతి నెఱుఁగుదుర య♦మీంద్రులు దీనిన్.

—♦ ఉత్తానకూర్మాసనము. ♦—

తే. కుక్కుటాసనబంధంబుఁ♦గూర్చినట్టి, కరయుగంబుల మెల్లనఁ♦గనుదరంబు
బంధనముఁ జేసి వెలికిలఁ♦బడిన కూర్మ, మట్లు పడఁగ నుత్తానకూ♦ర్మాసనంబు.

—♦ భద్రాసనము. ♦—

గీ. అండములక్రింద నెలవుల♦యందుమధ్య, పార్శ్వములఁదాయరెండుగు♦ల్ఫములఁబెట్టి
పార్ష్ణిపదములఁ గరములఁ♦బట్టి నిశ్చలాత్ముఁడై యుండెనేని భ♦ద్రాసనంబు.

—♦ సిద్ధాసనము. ♦—

శా. యోనిస్థానముఁ బార్ష్ణిభాగఘటనా♦యుక్తి న్నిబంధించుచున్
దాన న్మేఢ్రముమీఁద నోజ నొక పా♦దం బూన సిద్ధాసనం
బౌ నం దింద్రియనిగ్రహంబును సుదే♦వస్థాణుభావంబు యో
గానందైకమనంబు భ్రూయుగళమ♦ధ్యాలోకముం గల్గినన్

క. వెండియును సవ్యగుల్ఫము, దండముపైఁ బెట్టి మీఁద♦దక్షిణగుల్ఫం

బుండఁగ నవక్రముగఁ గూర్చుండిన సిద్ధాసనంబ♦ యగుఁ బతుమునన్.

—♦ సింహాసనము. ♦—

శా. అండాధస్థ్సలి నూరుపార్శ్వముల ప♦ వ్యాసవ్య గుల్ఫద్వయం
బొండొంటిం గ్రమహీనభంగి నిడి దో♦ ర్వ్యగ్రాంగుళుల్ జానులం
దుండ న్వే ప్రసరించి నిక్కి వివృతా♦ స్యుండైన సింహాసనం
బొండేమిం గనఁబోక నాసికముఁ దా♦ నోలిం బరీక్షింపఁగన్.

—♦ కుక్కుటాసనము. ♦—

క. జలజాసనంబునం గరములు జానూరువులమధ్య♦ మునఁ జొనిపి ధరన్
నిలిపి గగనమున నంగం, బలవడ నిలుపంగఁ గుక్కు♦టాసన మయ్యెన్.

—♦ గోముఖాసనము. ♦—

క. వామదిశ పృష్ఠపార్శ్వము, ధామముగా దక్షుగుల్ఫ♦ తలమును నట్లు
వ్యామపుగుల్ఫము వలనిడ, గోముఖ మీయాసనంబు♦ గోముఖభాతిన్.

—♦ ధనురాసనము. ♦—

క. మునుపాదాంగుష్ఠంబులు, దనచేతులు చెవులు దాక ♦ ధనువు దివియున
య్యనువున నెడమఁగుడిఁదివియ, ధనురాసన మండ్రు యోగ♦ తత్త్వవిధిజ్ఞుల్.

—♦ మయూరాసనము. ♦—

మహాస్రగ్ధర. ధరణిన్ హస్తస్థలంబుల్ ♦ దగులనిలుపుచుం♦ దండముం బోలెఁ దత్కూ
ర్పరయుగ్మన్యస్తనాభీ♦ భవనతలముగో♦ ద్భాసియై యున్నతాస్య
స్థిరుఁడై యాకాశదేశ♦ స్థితినిలిచినఁ దా♦ శ్రీమయూరాసనంబా
హరియించున్ రోగదోషా♦ యతన విషసమూ♦ హంబులన్ రంహయుక్తిన్.

—♦ కపాలాసనము. ♦—

సీ. ఊర్ధ్వసంస్థితనాభి♦ యును నధస్తాలువు, నూర్ధ్వభానుఁడు నధో♦ యుక్తశశియు
నూర్ధ్వపాదంబులు ♦ నొగి నధశ్శిరమును, గలయదివిపరీత♦ కరణసంజ్ఞ
నలకపాలాసన♦ క్రమ మయ్యె గురువాక్యమున నది సిద్ధించు ♦ జనుల కెలమి
నిత్యంబు నభ్యాస♦ నిరతు నకీకపాలాసనం బఖిలగో♦ గాళిఁ జెఱుచు
తే. జఠరవహ్ని వర్ధిలఁజేయు ♦ జగతినట్టి, సాధకునకు నాహారంబు ♦ సంగ్రహింపఁ
జను బహుళముగ నల్పభోజనముచేత, ననిలవేగంబు విడిపించు ♦ నతనితనువు. ౩౩౩౪

—— ముక్తాసనము. ——

క. పదగుల్భంబున గుదముం, గదియంగా నిల్పి యంకగతమై యుండం
బద మొకటి సంఘటించిన, నది ముక్తాసనమవక్రమగు మేనమరన్.

—— టిట్టిభాసనము. ——

క. వెలికిలఁ జరణతలంబులు, దలమీఁదం జేర్చి ధరణీతలమున నిలుపం
గలిగెడునట్లుగఁ గరములు, నలపశ్చిమ మెత్తఁ డిట్టిభాసనమయ్యెన్.

—— పశ్చిమస్థాసము. ——

చ. పదముల భూమి దండముగ భాతిగఁ జాచి కరాంగుళంబులన్
బదయుగళాగ్రముల్ బిగియఁ బట్టి లలాటము జానుయుగ్మముం
బదిలముగా ఘటింప నిది పశ్చిమతానము దీన రోగముల్
గదియవు పశ్చిమంబునను గాలియగున్ జఠరాగ్ని కార్శ్యముల్.

—— పూర్వతానము. ——

తే. వరుస మీఁగాళ్లు నేలమోపంగ మడిచి, మడమలును బిఱుఁదులు గూర్చి మస్తకంబు
నడుముఁ గరకూర్పరంబుల నదిమి మోపి, నడుమెగయనున్నఁ బూర్వతానం బటండ్రు.

—— అర్భకాసనము. ——

మ. పదతలముల్ ధరాతలముపైఁ గడు దగ్గఱ నిల్పి లోతొడల్
గదిసిన జంఘలు న్మఱి లలాటము మోపిన జానుయుగ్మమున్
బిఱ్ఱిదులకయుండు హస్తపరిపీడితజానువు గల్గియుండెనే
నిదియగు నర్భకాసనమహీనసుఖాస్పద మందురి సంయముల్.

—— కామదహనాసనము. ——

చ. అవనితలంబుఁ బొందఁగఁ బదాంగుళమూలములోన నిల్పి జా
నువులు నభస్స్థలంబునన నూల్కొనఁ బార్ష్ణియుగంబు యోనియాన్
దవులఁగ యోగదండఘటనాస్థితహస్తతలంబు లుండె వే
నవిరళమైన కామదహనాసనమం డ్రిది యోగవేత్తలున్ 3290

సీతారామాంజనేయసంవాదము; ఆ 1.

—♦ పంచముద్రలు. ♦—

క. వరుసన్ ఖేచరి యన భూ, చరి యన మధ్యమ యనంగ ♦ షణ్ముఖి యనఁగా
వరశాంభవి యనఁ గలవీ, ధరలోపల ముద్ర లైదు ♦ తారకమునకున్.

—♦ ఖేచరీముద్ర. ♦—

ఆ. కనులు మూసి యైనఁ ♦ గనువిచ్చి యైన భ్రూ, మధ్యమమునఁ జూపు♦ మలఁచి నిలిపి
యూర్ధ్వముఖముగాఁగ ♦ నొనరఁ జూచిన నది, ఖేచరియను ముద్ర♦కీశవర్య.

—♦ భూచరీముద్ర. ♦—

క. లోచనములు గదలింపక, యాచార్యోక్తస్వనాసి♦కాగ్రం బెపుడున్
గోచరముగఁ జూచిన నది, భూచరియనుముద్రయగుచు ♦ బోధశరణ్యా.

—♦ మధ్యమముద్ర. ♦—

ఆ. కనులు సగము మూసి ♦ ఘననాసికామధ్య, సీమయందుఁ జూపు♦ జెదరనీక
నిలిపి మీఁద నున్న♦నిటులముఁ గాంచిన, మధ్యలక్ష్యమగుఁ గు♦మారతిలక.

—♦ షణ్ముఖీముద్ర ♦—

తే. కర్ణలోచననాసాస్య♦కంబు మూసి, మలఁచి భ్రూమధ్యమునఁ జూ♦పులను మనము
నిలిపి వరనాదబిందుశ♦క్తికళలఁ గనుట, షణ్ముఖీముద్ర యండ్రు స♦జ్జనులు వత్స.

—♦ శాంభవీముద్ర. ♦—

క. అంతర్లక్ష్యము బహిరం, త్యంతవినిశ్చలసుదృష్టి ♦ యపగతపవన
స్వాంతవికారము గలయది, వింతయగుచు నొప్పు శాంభ♦వీముద్ర యనన్.

—♦ ప్రణవము. ♦—

తే. సద్గురుప్రోక్తముద్రచే♦ శ్రవణయుగము, మూసి యాలింపఁ బ్రణవంబు మ్రోయు మొదలఁ
జిణియనుచు నంతటనుజిణి♦చిణి యటంచు, మించి రెండవమాఱు ఘో♦షించు నవఘ.

సీతారామాంజనేయసంవాదము, ఆ 1 ప 102-109, 118.

—♦ సూర్యభేదనకుంభకము. ♦—

సీ. వరయోగి యగువాఁడు ♦ వజ్రాసనమునుండి, నయమొప్పఁగా వామ♦నాడిచేత
నాలోన కుంభించి♦నట్టిమారుతమును, మెల్లన విడిచి యా♦మీఁద మఱల
దక్షిణనాడిచే♦తను వెలుపలివాయు,వును మెల్లనే లోని♦కొనరఁ డిపి
యప్పుడు కేశన♦ఖాగ్ర పర్యంతంబు, నరికట్టి కుంభకం♦బటు చేసి

గీ. వామనాడిని విడువ నా◆వ్వలఁ గపాల, శోధనంబగు క్రిమివాత◆ బాధ లడఁగఁ
గొమ్మయిది సూర్యభేదన◆కుంభకంబు, కోరి విను మింక నుజ్జాయి◆కుంభకంబు.

—◆ ఉజ్జాయికుంభకము. ◆—

సీ. తన నోరు బంధించి ◆ తనముక్కుగోళ్ళల, నుంచి వాయువునుబూ◆రించి కంఠ
మున ధ్వని బుట్టించి ◆ మెండసి హృత్కంఠంబు, దాఁకలోనికిఁ జేసి ◆ తనువునందు
ప్రాణునికుంభించి ◆ పరగ నిడానాడి, చేతను విజముగా◆ శ్లేష్మహరము
ననుజఠరాగ్ని మ◆హావృద్ధి యగుధాతు, గతరోగములు లేఁదు◆ క్రిమములు గాను
గీ. నడచుచుండినఁ గూర్చుండి◆యనుదినంబు, గోప్యముగ నిట్టియుజ్జాయి◆కుంభకంబు
క్రమముగాఁ జేయఁదగును సీ◆త్కారమనెడికుంభకం బేను జెప్పెదఁ◆ గొమ్మవినుము

—◆ సీత్కారికుంభకము. ◆—

తే. సౌగిరసనంబుచేతి వా◆యువును మెల్లగాను బూరించి పూర్వప్రో◆క్తముగను
కుంభకంబును జేసి కా◆గోళములను, విడువ బహురోగబాధలు ◆ విడిపోవు. ౬౪౦౦

—◆ భ్రమరికాకుంభకము. ◆—

క. పురుషమిళిందధ్వనివలె, నతిమతి పూరించి భృంగి◆యానందముతో
నరుదుగ జేసినవాదము, కరణిని రేచింపవలయుఁ ◆ గ్రమముగ నెప్రుడున్.
క. ఈరీతి నభ్యసించిన, వారల కానందమూర్ఛ ◆ వరచిత్తమునం
దాహాధిక జనియించును, గౌరవమగు నిదియె భ్రమరి◆కాకుంభకమా.

వేంకటాచలమాహాత్మ్యము, ఆ ౩.

—◆ లక్ష్యములు. ◆—

సీ. యమమార్గములు పది◆యంబుజపత్రాక్షి, నియమమార్గంబులు ◆ నెలత పదియు
ఆసనమార్గంబు◆లతివరో పది యెంచ, నందులో ముఖ్యమం◆బరయ నాల్గ
మగువ ప్రాణాయామ◆మార్గముల్ త్రివిధంబు, లింతి ప్రత్యాహార◆మెంచ నాల్గ
ధారణ మార్గముల్ ◆తగ నైదు కలకంఠి, ధ్యానమార్గము లాఱు◆ తలిరుఁబోఁడి
గీ. తెలియ విను మింతయు [illegible] వినరించి చూచిన◆ నాలు తెఱఁగు
లనుచుఁ దనరుండ రాంగికి లక్ష్యము [illegible] ◆ [illegible]
చ. సరవి సహింస సత్యమును ◆ చౌర్య [illegible]
త్తరి నెలఁబొందుకాంక్షయును ◆ [illegible]
సునమితభుక్పవిత్రకము◆సొంపు జెలంగు శ [illegible]

గరమరుద్ధారణ విధ్యము ముఖంబున నిల్పె దశప్రకారముల్. 3404

ఒడయనంబివిలాసము, ఆ 5.

ప్రత్యాహారము.

సీ. ఇంద్రియార్థములందు నింద్రియంబులఁ బ్రవర్తిలనీక మరలించి త్రిప్పు టొకటి
యవియందుఁ జెదరఁ జేసి సమస్తంబు నాత్మయ కాఁ గనుఁగనులోన దలఁచు టొకటి
నిత్యకర్మంబు లన్నియు నాత్మయందు సంతతము చిత్తమునఁ జేయ నొనర్చు టొకటి
తనువునఁ గలపదునెనిమిది మర్మసీమలఁ గ్రమంబున గాఢ్యము నిలుపు టొకటి
ఆ. యోగశాస్త్రశీలయుతులు ప్రత్యాహారభేదరీతు లనుచు నాదరమున
సాంప్రదాయకముగఁ బలుకుచుండుదు రశేషవసుంధరాసురావతంస.

ప్రాణాయామము.

సీ. పాదాదిగా జానుపర్యంతము ధరిత్రి, యాదిగాఁ బాయుపర్యంత ముదక
ముదకాదిగా మతి హృదయాబ్జపర్యంత, మగ్ని యగ్న్యాదిగా నంసహృద
భ్రూమధ్యపర్యంతము మరుత్తు మరుదాదిగా మూర్ధపర్యంత మౌ నభోత్మ
నభము వర్తిల్లు దానిక మదరయోదు భావింపఁగా వేర్వేఱ విహితగతిని
గీ. ధాత్రి విష్ణు రుద్రేశ సదాశివాఖ్య, దైవతములఁ బృథివ్యాది తత్త్వపంచ
కమున ధారణ మొనరింపఁ గావలయును, బ్రణవమునను బ్రాణాయామభంగులమర.

కళాపూర్ణోదయము, ఆ 6 ప 166, 167.

యమనియమములు.

క. ఏచిన నియతి దయఁ దపము, శౌచము వేదమును గలిగి సంతోషముతో
వాచవులు విడిచి బ్రహ్మముఁ జూచుట యమయోగ్య మంద్రు సుజనులు మొదలన్
క. సకలాసనములలోపల, నొక భద్రాసనము పూని యోగియు గుణపం
చకయుతముగఁ దనచిత్తముఁ, బ్రకటబ్రహ్మమునఁ గూర్పఁబడ నియమ మగున్.

విష్ణుపురాణము, ఆ 8 ప 438, 440.

నాడులు.

తే. ఉండుఁ దనువున డెబ్బదిరెండువేలునాడు లొకటియు నూఱు గణ్యంబులందు
వెండుఁ బదునాల్గు శ్రేష్ఠంబు లందులోన మూఁడు నతికెక్కు నందును ముఖ్యమొకటి

కళాపూర్ణోదయము, ఆ 5 పద్య 164.

క. ఇడ వామనాడి పింగళ కుడినాడి సుషుమ్న నడుమ నాడియగు నీ

కుడియెడమమధ్యనాడుల, నడుమ రాజాస్య! త్రిమూర్తు ♦ లొగి దైవంబుల్.

క. హరియెడకు నలువపింగళ, కరవిందదళాయతాక్షి! యమృతాంశుకళా
ధరుఁడు సుషుమ్నానాడికిఁ, బరిపాటి నధీశు లనుమఁ ♦ బలుకుదు రార్యుల్.

కాశీఖండము, ఆ 2 ప 122, 123.

మ. వినుమా పింగళనాడి రెండునెలలున్ ♦ విస్తీర్ణమై యాడినన్
యనుమానంబును లేక నారునెలలుం ♦ డాపై మృతుండౌఁగదా
వనిలో మాసము పక్షమున్ విడువ కా ♦ వశ్యంబు యీనాడినన్
తనువర్షాంతము మృత్యు వందును సుమా ♦ తథ్యంబిదో పార్వతీ.

క. పక్షంబు పింగళాడిన, రక్షణ లేదందు మృతికి ♦ రారాజసుమా
తక్షణము స్తంభమైనను, అక్షీణంబైనరోగ ♦ మానదుఁ డందున్.

సీ. పదిదినంబులు యీడ ♦ పట్టుగా నడిచిన, మూడుమాసములలో ♦ మృత్యువగును
మూడుమాసములీడ ♦ నాడుచున్న నరుండు, రేపొ నాఁడో దేహ ♦ జాడపట్టును
సంవత్సరంబునీ ♦ చంద్ర నాడికయున్న, హానిని జెందు మ ♦ హాద్భుతముగ
అష్టమిదినవార ♦ మిష్టనాడియులేక, కష్టసాధ్యైతుది ♦ నష్టమందు

గీ. విదియలో నాడి వేఁకైన ♦ వెడలు ధనము, తదియదిన మీద లేకున్న తెట్టు ధనము
నాలుగవనాఁడు నాఁటంబు ♦ నడవకున్న, బంధువైరంబుచే మహి ♦ బాధ గలుగు.

క. పంచమివారస్వరమును, చంచలమై లేకయున్న ♦ చపలత్వంబున్
మించినరాజుతో వైరము, రెంచును ధననష్టహాని ♦ యింతీ వినుమా.

గీ. షష్టివారము లేకున్న ♦ కష్టతరము అటులసప్తమివారంబు ♦ నంటలేక
నాడిపరమైన దేశాల ♦ నంటితిరుగు, యీడపింగళనాడులీ ♦ జాడనుండు.

గీ. భాను మంగళ గురుస్థిరల్ ♦ భాస్కరునివి, తక్కినవిచంద్రవారముల్ ♦ తలపు నెఱఁగు
వారములయందు నాడులు ♦ వరుసలేక, మారు నడచినవారికి ♦ మానుతత్వ.

సీ. జలమానుకార్యప్ర ♦ పాదబింబముగన, నిండైనయారోగ్య ♦ ముందు తనువు
పూర్వాంగనలుదిశల్ ♦ పూర్ణంబు గాకున్న, నారమూడైరెండు ♦ నటుల నెలను
కన్నులుబకురీతి ♦ గాబింపముండిన, షడ్దినంబుల మృతి ♦ ప్రాప్తమగును
ధూమాకృతిఁ గనుల ♦ దోఁచ నిర్వదిదినాల్ మంటగాన గదిన ♦ మందబోవు

గీ. ధ్రువుడ వేముఖ్య- చివరయు ♦ దోపకున్న, నటు లరుంధతి నాలుక ♦ యానకున్న
ఇంద్రబింబము శోకమై ♦ సాగుచున్న నారునెలలకు యమలోక ♦ మంటియుండు. (?)

సవారీశ్వరస్వసంవాదము, ఆ 1 ప 166–172.

—◆ సంచారములు. ◆—

సీ. వ్రీడావహిత్థప్ర◆వేగోన్మదోగ్రగ్లాని, మృతినిర్వేదవితర్క◆చపలదైన్య
మతిమదత్రాసశం◆కాచరమలీలాపని, స్వేదశ్రమాసూయవి◆షాదగర్వ
మోహాంచితాస్మృతి◆మోహానమాధుర్య, జడగుప్తిస్వప్నత్యాప◆స్మారహైన్య
హర్షనిద్రాశం◆కాలస్యాసుఖనామ, ధేయముల్ గల్గి వ◆ర్తిల్లునట్టి
తే. ముప్పదియుమూఁడు సంచార◆ములను మఱిగ్గి, స్వేదవైవర్ణ్యరోమాంచ◆విశ్రుతాస్వ
కంపముల్ ప్రళయస్తంబ◆కములు లనఁ జను, సాత్త్వికప్రభావములచేత◆జడిసి తెలిసి.

హంసవింశతి. ఆ 4 ప 87.

—◆ చక్రములు. ◆—

క. రెండు బదాఱును పదిపై, రెండును పదియాఱు నాల్గు◆రేకుల దిరమై
యుండును షట్చక్రంబులు, దండిగ జంతువుల కెల్లఁ◆దల క్రిందగుచున్.
సీ. తతిఫాలచక్రంబు◆దళయుగ్మమునరూఢి, హంసలుండెడును బీ◆జాక్షరములు
కంఠచక్రంబుగ◆గలపదాఱుదళంబు, లందు సుస్వరము లిం◆పొందియుండు
హృదయచక్రంబునఁ◆బదిరెండుదళముల, కఠమద్యవర్ణముల్◆గలిగియుండు
పటునాభిచక్రంబు◆పైని సిల్గుడదపా, ద్యంతాక్షరంబులు◆దవిలియుండు
గీ. లింగచక్రంబు దళము లా◆రింటియందు, బాలమధ్యాక్షరంబులు◆ప్రబలియుండు
ళాలితాధారచక్రద◆ళముల నాల్గింట నాసాంతవర్ణంబు◆లంటియుండు. (?)

ఒడయనంబివిలాసము. ఆ 5.

తే. ఘనపుళిందకొల్లాపురి◆వెనకపటక, కాలరేఖమహామాలి◆కానికాము
యాఖ్య లలరారుచక్రము◆లందు బీజపంక్తి లిఖియించి తత్ఫలా◆ఫలము లరసి.

హంసవింశతి. ఆ 4 ప [illegible]

—◆ మనస్సు. ◆—

గీ. కళవళించునవిద్యాశ్వంబు◆కళణిఁ గడిఁది, యంకుశముమీఱిపట్టిని◆శ్శంకగజము
మంత్రము నతిక్రమించిన◆మత్తఫణియు, నేడియన్నను హృదయంబు◆కాడ దెఱవు.
క. సాధన మొక్కటి గల్గఁగ, సాధింపఁగవచ్చు నెట్టి◆సాధ్యముఁ దానే
సాధనసాధ్యము కాదన, సాధింపఁగరాదు మనము◆సన్మునికైనన్, , 8424

సీమంతినీకల్యాణము. ఆ 2.

—♦ బొట్టు—ముఖచిహ్నము. ♦—

గీ. మృగమదాదులఁ జుక్కబొ♦ట్టుగను యాకు,బొట్టు పూర్ణచంద్రమతిలకం♦బు నెలవంక
విధమునామము గుమ్మడి♦పత్త్రనామ, మొకటిగాదని యొకటి యా♦యువిదపాల్ప
ప్రభావతీప్రద్యుమ్నము, ఆ 4 పద్య 187.

సీ. పుణ్యవృత్తికనూర్ధ్వపుండ్రంబు ద్విజునకుఁ, గస్తూరికాతిల♦కంబు రాజ
తతికి వైశ్యులకొగం♦ధమునబొట్టై కాల, మపరజాతికి భూతి♦యడ్డ మిడుట
యగు నెల్లజనులకు ♦ హరిభక్తి గలిగిన, నూర్ధ్వపుండ్రముదాల్చు♦టుత్తమంబు
హరికంబె నన్యదే♦వార్చనంబులను ద్రి, పుండ్రంబు మొదలైన ♦ పుండ్రములును
గీ. నగ్నములుకావు విప్రున కాతఁ డెట్టి, కులజుఁడైనను బుధుఁడైన ♦ నలికమునను
భస్మ మిడుఁ నేని సత్క్రియా♦బాహ్యుఁ డండ్రు, సకలవేదార్థవిదులున♦శైలతనయ.
పద్మపురాణము, ఆ 5 ప 79.

—♦ ఊర్ధ్వపుండ్రధారణము. ♦—

క. విను మూర్ధ్వపుండ్రధారణ, మొనరించినయట్టిభూసు♦రోత్తముఁడు జగం
బున నెల్లఁ బూజ్యుఁడై తుది, ననుపమసురయాన మెక్కి ♦ హరిపురి కరుగున్.
క. తిరుమణి వెట్టిన సద్విజ, వరుఁ జూచిన నణఁగుఁ బాప♦వర్గం బెల్లం
గరమర్థిఁ జేరి మ్రొక్కినఁ, బరికింపఁగ సకలదాన♦ఫలములుఁ జెందున్.
ఆ. ఊర్ధ్వపుండ్రహీనుఁ♦డొగిఁ జేయు సంధ్యాది, కర్మ మెల్ల నసుర♦గణముపాలఁ
బడుట నిక్క మతఁడు ♦ పటుతరరౌరవ, నరకకష్టములను ♦ నలిననేత్ర.
క. నడుమ నెడ మీక యెవ్వఁడు, గడువేడుక నూర్ధ్వపుండ్ర♦కం బిడఁడేని న
య్యెడమున హరివసియింపక, కడువేగఁ దొలఁగిపోవుఁ ♦ గమలయుఁ దానున్.
చ. అలికము కుక్షి వక్షమున ♦ నబ్జునదక్షిణకుక్షినిన్ భుజ
స్థలమున మూఁపుమీఁద మఱి ♦ దాపలిప్రక్కను బాహుమూలమం
దలవడమూఁపు వీఁపు కకు♦దంబుల నొప్పఁగఁ గేశవాదులై
చెలువగునామముల్ దలఁచి ♦ చెచ్చెరఁ బెట్టఁగ నొప్పుఁ బుండ్రముల్.
ఆ. హరిపదాకృతియును ♦ నలఘుదండాకార, మునుఁగ దాల్చు టధిక♦మోక్షదంబు
పద్మముకుళబోధి♦పత్త్రవంశచ్ఛదా, కారములును వశ్య♦కరము లబల. 3432
మ. కరమూలంబులఁ జక్రచిహ్నితములున్ ♦ గండప్రదేశంబులన్
వరపద్మాంకువిశాలమాలికలు శ్రీ♦వత్సాంకనామంబులం
గర మొప్పారెడు నూర్ధ్వపుండ్రకములుం ♦ గాత్రంబునం బొల్పు న

ప్పురుషుల్ ల్సర్వజగంబుఁ బుణ్యగతులం ♦ బొందింతు రబ్జావనా

పద్మపురాణము, ఆ 6.

క. ఏజాతివారలైనను, భూజనములు మదుటభూతిఁ ♦ బూసినమాత్రిం
జేజమున సర్వమానవపూజితులై శివపదంబుఁ ♦ బొందుదు రనఘా.

బ్రహ్మోత్తరఖండము, ఆ 5.

విభూతిధారణము.

సీ. భసితంబు సకలపా♦పాంబుదవాతంబు, భసితంబు దారిద్ర్య♦ఫణిసుపర్ణి
భసితంబు దుశ్చింత♦కుశతతిగావంబు, భసితంబు దుఃఖాబ్ధి♦బాడబంబు
భసితంబు సంసార♦పర్వతదంభోళి, భసితంబు గర్వస♦త్పద్మదంతి
భసితంబు యజ్ఞాన♦పటలకాననవహ్ని, భసితంబు మృతభయా♦పహాసుధంబు
గీ. గాన భసితంబు లక్షగం♦గావగాహ, నములఫల మిచ్చు సద్విధి ♦ ననుదినంబు
ధారణముఁ జేయునతని పా♦దమున నున్న, రేణుపటలంబు సాటిగా♦రితరజనులు.

నీలకంఠలీలావిలాసము, ఆ 2.

రుద్రాక్షధారణము.

క. పద్రుఁడు త్రిపురములఁ గూలిచి, భద్రంబుగ నున్నతఱి శు♦భావహ మగుచున్
దద్రుదుని నేత్రజలమున, రుద్రాక్షలు బొడమె దేవ♦ఋషులకు హితమై.
క. ఏకముఖాక్షము శిరమునఁ, బ్రాకటముగఁ దాల్చెనేని ♦ పరశివుఁడై ము
ల్లోకములయందుఁ బూజ్యుఁడు, గాకుండునె దానిమహిమఁ ♦ గనఁగాఁ దరమే.
చ. ఇరుతిగయుండమోరగతి ♦ రెన్నికయూనుదురాక్షపేరుల
చ్చెరువుగ బోగయంబడినఁ ♦ జెన్నలరారఁగ వీనులందు సొం
పరయఁగ దండలందు నిరు♦పక్షుల గుత్తులయందు గుత్తుకన్
శిరమునఁ దాల్చుయోగి పర♦సిద్ధినిఁ జెందుఁజుమీ కుమారకా.
క. పంచముఖంబుల నొప్పెడు, మించినరుద్రాక్షలెవరు ♦ మెయిఁ దాలిచినన్
బంచముఖుఁడైనయీశ్వరుఁ, డంచితముగ భక్తకోటి ♦ కధికుని జేయున్. 3440
సీ. శిరమునధరియింపఁ ♦ జెప్పె ముప్పదియారు, ఘనత ముప్పదిరెండు ♦ కంఠమునకు
వీనుల మూఁడేసి ♦ బూనవచ్చు నటండ్రు, మణిబంధములకు స♦మ్మతముగాను
పదిరెండు పదిరెండు ♦ బాహుదండలయందు, బదియారు బదియారు ♦ బరగుచుండు
నురమున నెగడొందు♦నరువదినాల్గేసి, ధరియింపవచ్చు నరి♦దంబుగాను

గీ. నూటయెనిమిది గాయత్రి • వాట మగును; పదియు నొప్పెడు జపమాల • పదియు నేడు
గాక యుండిన నక్షత్ర • కలితసంఖ్యఁ, గాఁగ ఘటియింప భక్తాగ్రి • గణ్యు లయ్యె.
క. స్నానంబుఁ జేయువేళల, మానుగ రుద్రాక్షజలము • మౌళినిఁ జెందం
దానెంత దుష్టుఁ డైనను, బూనిక చే శివుఁడు వానిఁ • బోషించుఁ జుమీ. 3442

నీలకంఠలీలావిలాసము, ఆ 2.

——• యజ్ఞోపవీతధారణము. •——

క. జన్నిదము శిఖయు వెలిగా, నెన్నిసుకర్మములు చేసె • నేనియు విప్రుం
డున్నతి కెక్కఁడు గావున, జన్నిదముల తెఱఁగు వినుఁడు • సవిశేషముగన్.
సీ. గోష్ఠంబు నదియును • గుడియును నాదిగా, శుచియైనదేశంబు • చూచి యచట
వలచేతవరుసతోఁ • బదియాఱుమాఱులు, చుట్టినసూత్రంబు • సొబఁగుతోడ
గాయత్రి చదువుచుఁ • గడఁగి మున్నూలొడ్డి, వలచేయి యొక్కంగ • వలనుదాల్చి
ముమ్మడుం గగఁదాల్చి • క్రిమ్మఱ దిగఁదాల్చి, స్రుక్కులు త్రచ్చి ము • చ్చుట్టుచుట్టి
ఆ. ముడిచి మంత్రపూర్వ • ముగ వటు వొకటి సన్న్యాసి యొకటి మతిగృ • హస్థు రెండుఁ
దాల్పవలయు జన్ని • దంబులు ప్రీతితో, నెన్ని దాల్చరేని • నెగ్గు గాదు. 3444
క. చివికినయజినము దండముఁ, జివికినజన్నిదముఁ దీసి • శీఘ్రముగ క్రొత్తల్
సవరించి వెట్టుకొని యా, చివికినయవి జలముపాలు • చేయఁగవలయున్. 3445

విజ్ఞానేశ్వరము, ఆచా. ప 24-26.

——• మృత్తికాధారణము. •——

ఆ. శమ్యపీతనీల • రక్తపాండురలగు, మృత్తికలు ధరించు • నుత్తములకుఁ
గడఁగి యర్థధర్మ • కామమోక్షంబులు, వరుసఁ గల్గు నండ్రు • పరమమునులు.

పద్మపురాణము, ఆ 5 ప 92.

——• తులసీమాహాత్మ్యము. •——

సీ. శ్రీతులసీవన • శ్రీవీక్షణము తులా, పురుషదానసమగ్ర • పుణ్య మొసఁగు
శ్రీతులసీప్రద • క్షిణ మశ్వమేధాధ్వ, రానేకఫల మిచ్చు • నతిశయముగ
శ్రీతులసీతీర్థ • సేవ గంగాతీర్థ, శతగుణంబుల నిచ్చు • సంతతంబు
శ్రీతులసీదళాం • చితధారణము నిఖి, లావనీపత్త్వసౌ • ఖ్యంబు సేయు
గీ. తులసిపూసలజపమాలి • కలజపంబు, లొకటికోటిమణుంగులై • యొసఁగుచుండుఁ
దులసికిని మ్రొగ్గు వెట్టిన • జలజముఖులు, కిందిరాదేవి సామీప్య • మందఁగలుగు. 3447

శుకాస్త్రంగదచరిత్రము, ఆ 2. ప 64.

—◆ సాలగ్రామమహిమ. ◆—

క. ధరసాలగ్రామశిలా చక్రాంకితశిలలు [illegible] ◆ ప్రాకటించునగా
పరిపూర్ణ [illegible] ◆ [illegible]. 3448
ఆ. [illegible], ఎవ్వఁడు ముక్తి నొందుఁ ◆ బరమభక్తి
వినయమున [illegible] సాలగ్రామశిలల [illegible]. 3449
క. విను సాలగ్రామశిలా, వినుతజలం బానునట్టి ◆ వెండియు జనని
స్తనపానము [illegible], ఘనముగ [illegible] ◆ గాంచు [illegible] ముందున్. 3450
పద్మపురాణము, ఉ. ఆ 2 ప 115, 117, 122.

—◆ దర్భ. ◆—

క. తా సోమయాజి సంధ్యోపాసన జప హోమ [illegible] ◆ పంచయజ్ఞాదుల్
భూసురుఁడు దర్భ లేనిగాఁ, జేసిన ఫల మల్పమైన ◆ [illegible]. 3451
గీ. పవిత్ర [illegible] ◆ [illegible]
దర్భ [illegible] ◆ [illegible].
క. దర్భ యుపయోగము వలయును, దర్భ [illegible] ◆ [illegible]
దర్భయు [illegible], [illegible] ◆ నిష్ఫల మొందున్.
విజ్ఞానేశ్వరము, ఆచా ప 46, 48.

—◆ జపము. ◆—

సీ. వేదాంతవిదు లగు ◆ [illegible]; జపకర్త సత్యాంత ◆ శౌచశాలి
[illegible] ◆ [illegible]
[illegible] నింద్రియములు ◆ విషయాసక్తంబులు, [illegible]
[illegible]
గీ. జపము [illegible] ◆ సర్వలోక [illegible] ◆ [illegible]
[illegible] ◆ [illegible].
క. శౌచాదిగుణము [illegible] ◆ [illegible]
[illegible] మైన జపవిధి, [illegible] ◆ నరకము [illegible]. 3455
భారతము, శాంతి, ఆ 4 పద్య 180, 181.
సీ. సరసిజాకరముల ◆ సరసి పద్మాక్షముల్, పరిపక్వముగను [illegible]
[illegible] ◆ [illegible], ముఖములు ముఖముల ◆ [illegible]

షట్చక్రములలో నొక్కొక్కచక్రమున సంచరించుచు నా విధమున మెలగి యాసన్న
యంతరంబున గ్రంథులను భేదించుచు, మాటిమాటికిన్ సాధించి నిల్పి
గీ. యట్టి యనుసరంబుఁ దేవపక్షిని దెలిసి, మానిని యొద్దికను ♦ మానసమునఁ
దలఁచి యంగుష్ఠమాత్రంబు ♦ లలితముగను పరమపదముగాఁ గాంచి యోగివరుఁడు
వాసిష్ఠరామాయణము, ఆ 2.
ఆ. శాతకుంభపీఠ ♦ సర్వతోభద్రాసన, లసితుఁడై నిశ్చలముగ ♦ నిలిచి
హస్తమొదవ సప్త ♦ దాసీనుఁడై నిల్చి సర్వదిక్కుల ♦ సంచరించె. 3457
సీ. స్వస్తికాసనయుక్తి ♦ సమకట్టి యున్నవాఁడు, భుజములు సమమునుగ ♦ జాపితగ నేసి
కరము లూరువుపైఁ బొందు ♦ ఘటియించి పొందుగా, నాసాగ్ర మున దృష్టి ♦ నమర జేసి
పవనకుంభకవృత్తి ♦ బంధించి ఘనతరకర్మక నిద్రమేల్కొల్పి ♦ నట్టి నాడ్లు
గ్రంథులు సడలించి ♦ కమలముల్ వికసించి, పేరు తేజముల తత్త్వ ♦ కాంతి గాంచి
గీ. యందుఁ బ్రకృతిపురుషులకు ♦ నైక్యము గలుగఁ జేసి యద్వైతసంప్రాప్తి ♦ నమరి యందు
మీఁదఁ దాదాత్మ్యసంపత్తి ♦ మెఱసి యమనియమాద్యష్టాంగవిధానంబు సలిపెను ♦ జక్రధరుఁడు
భోజసుతాపరిణయము, ఆ 1 ప 64, 65.

—♦ తపము. ♦—

క. నాలుకలు గ్రోయుచు తపస్సులు, నాలుగుదిక్కుల నగ్నులు ♦ నడుమను నిలిచి సూ
ర్యాలోకనపరుఁడై మునులు, గాలిని మేపి నిలిచె ♦ ఘోరతపమ్మున్.
సీ. ఏపారు తుహినంబు ♦ నెఱపుతు లోఁబడ్డా, పేరిమి నెలమినుండు ♦ వేసవి పడక
వడగాలిఁ సుడిగొన ♦ మిన్నుఁ గని యుండఁ, బొదలుఁ దోలి మినుకుల ♦ వేసవుల సీత
శాంగారిదట్టంపుఁ ♦ బోకలు సూర్యకిరణంబుఁ, బట్టిన కంతయు ♦ గ్రసని పడక
యటమటీఁ ♦ బడరి పెద్దలఁ ♦ పుట్టువు, పైఁ బడ్డ గడలకుఁ ♦ జూసి చదక
ఆ. దిట్టతనము పెర్మి ♦ దేహాభిమానంబు, విడిచి నిష్ఠయేడు ♦ గడయు గాక 3460
పరమతప మొనర్చెఁ ♦ బంచతపస్సుల, కితఁడె యొక్కఁడనఁగ ♦ దితిసుతుండు.
నృసింహపురాణము, ఆ 2 ప 13, 14.
సీ. సంచార మాచెంత ♦ నించుకంతయు లేమిఁ, జెదలు పుట్టలు సెల ♦ మెదలఁ దొడఁగెఁ
జెవులఁ బుట్టలవెనఁ ♦ బొదుగఁ బుట్టలు పెట్టెఁ, బుట్టలో ♦ పురుగులో ♦ బుట్టెఁ జెట్లు
చెట్లయందె పరివేష్టించి నాల్గులు క్రోయు, వెదురు మూలలను దీఁగె ♦ లను బెనంగెఁ
దీఁగెలంతంతకు ♦ దిరిగి గూడులు గట్టె, గూడులలోనఁ బక్షులు సెలంగె
గీ. వంతరాంతరములయందు ♦ దంతిసింహశరభశార్దూలసింహంబు ♦ లిరవు కొనియె

ఖాష్టివశ కళేబరంబులోఁ • పల వెలుంగు, నంతరాత్మయుఁ బలె నతఁ • డందు నుండె.

వాల్మీకిచరిత్రము, ఆ 3.

—• ధ్యా న ము. •—

క. అప్రతిమముగ విజాతీ,యప్రత్యయవాసనాని • రాసంబిచ్ఛి
న్న ప్రవహాదము సజాతీ,యప్రత్యయరూపమగుచు • ధ్యానము వెలయున్. 3462

క. అది సగుణధ్యాన మనన్, సదమలగుణవిసుము నిర్గు • ణధ్యాన మనన్
విదితముగ నిరుతెఱంగులు, మొదలిటిదియది చేయ నితర • మును సిద్ధించున్. 3463

చ. సగుణ మనంగ నింక విను • శంఖసుదర్శనముఖ్యచిహ్నితం
బగు పురుషోత్తమాకృతిఁ ద • దన్యము నిర్మలనిత్యచిన్మయం
బగుపరమాత్మరూపమది • యబ్బుటు దుర్లభ మెట్టివారికిన్
సగుణవిలాసచింతనము • సల్పఁగ సల్పఁగఁ గాని భూసురా. 3464

కళాపూర్ణోదయము, ఆ 5 పద్య 170-172.

—• కాయసిద్ధి. •—

ఉ. ఎండల గాలివానలను • నెంతయుఁ దూలక నగ్నిలోపలన్
మండక రొంతయున్ బిడుగు • మాఱ్కొని మొత్తినఁ జావులేక రొ
క్కొండొక వేళ రోగములఁ • గూడక ముప్పునఁ బోక పెంపుతో
నుండుట కాయసిద్ధి యిది • యొప్పక యున్నను రొండు గల్గునే. 3465

ఉ. కాయముసిద్ధిరయిన గమ • కంబగు మాయయు గట్టిరయిమనన్
కాయము మాయయున్ బరుస • గట్టిగ నిల్వఁ బ్రపంచవాసనల్
పాయక నిల్చు నందుబహు • భంగుల నీ త్రివిధంబు ద్రోసినన్
శ్రీయుతదివ్యదేహమున • సిద్ధులు గాంచునతండు పుత్రికా. 3466

ప్రభులింగలీల, పీ॥ బ॥ ఆ 4.

—• లయము. •—

సీ. అబ్ధిఘోషము మీఱి • యాత్తరి దేఱుచు, నళులఝంకారముల మించి • యనువుపఱచు
వీణారవముకంటె • విన వింపు గులుకుచు, వేణుస్వరముకంటె • విమలమౌచు
శంఖనాదముభంగి • సడలించి పొంగుచు, మఱిపెక్కువిధముల • మరులుగొలుచు
నంతర్నినాద మిం • ట్లతిశయంబైయుండుఁ, బరమాద్భుతం బౌచు • బయలుపడఁగ

ఆ. నట్టినిత్యనాద • మనుసంధితం బౌని, సోలి డెందమందు • సొక్కిసొక్కి

దాని లీన మందిఁ ♦ తన్మయాంబాటుయయు; లయ మనంగఁ బరగు ♦ క్రియాసమాధోప.

జ్ఞానప్రదీపిక, ఆ ౪.

—♦ సమాధి. ♦—

క. మానసము విష్ణునందున్, లీన మగుచు నించుకయుఁ జ♦లింపకయుండిన్
బూనుట సమాధియగు వి♦ద్యానిరతాయుక్తరూప♦మణి భావింపన్.

కళాపూర్ణోదయము, ఆ ౬ పద్య 178.

—♦ ధౌతికర్మము. ♦—

తే. వినుము మృదువస్త్ర మొక నాల్గు♦వ్రేళ్ల వెడల్పు; పొసఁగఁ బదిరెండు చేతుల♦పొడవు గలిగి
నట్టివస్త్రంబు లేటనీ♦ళ్లందు దడిపి, మెల్ల మెల్లగ లోనికి♦ మ్రింగవలయు.

సీ. అటు మ్రింగి యావల♦నతివేగమునఁ దీసి, యటుమీఁద వింశతి♦హస్తసంఖ్య
గలవస్త్రమును మెల్ల♦గా దిగమ్రింగుచు, దీయుచునుండగా♦దీపనంబు
గలుగు నపానమ్ము♦గంతనాశముగుండ, వెడలింపఁ దైత్యంబు♦వెడలిపోవు
నది యభ్యసింపఁగా♦నతిరోగములు కా, సశ్వాసముఖరోగ♦చయము లడఁగు

గీ. గురుముఖంబుగ నీమర్మ♦మరసి ధౌతి, గజకరణి యన నొప్పు నీ♦కృత్య మొనర
నభ్యసింపఁగ వాయువు♦లన్ని తనకు, వశములై నిల్చుచుండునో♦వారిజాక్షి.

వేంకటాచలమాహాత్మ్యము. ఆ ౬.

—♦ నిర్గుణము. ♦—

క. తాను పరధ్యానంబున, బూనకయున్నప్పుడు దొడుటఁ♦బోడమిన దెల్లన్
గాని తెలుఁగున విశ్వము, గానక మది విస్తరింపఁ♦గా నిర్గుణమౌ.

క. మది నిల్పి శోధఁజేసిన, తుది శబ్దముపైని వెలుఁగు♦దోఁచినయపుడే
యదిజొచ్చి యెఱుఁగఁజేమియు, నదియే నిర్గుణము పిదప♦ నానంద మగున్.

క. లోకములో ముక్తికిఁ దా, నాకలములఁ దినఁగ నేల♦నన్నియు విడి ప్ర
త్యేకంబు నూరకుండిన, నాకాశాంతరమె నిర్గు♦ణార్థం బరయున్.

బృందావనవిహారము, ఆ ౬.

—♦ కర్మము. ♦—

క. కర్మమునఁ బుట్టు జంతువు, కర్మముననె వృద్ధిఁబొందుఁ♦గర్మమునఁ జెడుఁ
గర్మమె జనులకు దేవత, కర్మమె సుఖదుఃఖములకుఁ [illegible]

భాగవతము, స్కం. 10 వ [illegible]

సీ. కర్మవశంబునఁ గామితార్థము గల్గుఁ, గర్మవశంబునఁ గలుగు శుభము
కర్మవశంబునఁ గలుగు సద్భావంబు, కర్మవశంబునఁ గలుగు జయము
కర్మవశంబునఁ గలుగు భోగంబులు, కర్మవశంబునఁ గలుగు భక్తి
కర్మవశంబునఁ గలుగు సుజ్ఞానంబు, కర్మవశంబునఁ గలుగు ముక్తి
గీ. కడఁగి కర్మవశంబునఁ గలుగు నియతి, గరిమ కర్మవశంబునఁ గలుగు బుద్ధి
ఘనత కర్మవశంబునఁ గలుగు నిజము, గలుగుఁ గర్మవశంబునఁ గార్యసిద్ధి.

విజ్ఞానప్రదీపిక, ఆ 1.

చ. నలువ కులాలుభంగి నలినప్రభవాండమునందు దేనిచే
నిలిచె దశావతారవశనిష్ఠితుఁ డయ్యె మురారి దేనిచేఁ
దొలచఁగపాలహస్తుఁడయి భిక్షుకుఁ డయ్యెఁ బురారి దేనిచే
నల రవి దేనిచేఁ దిరుగు నాథుక కర్మము వంద్యమే కదా.

మ. ఖలునిన్ సజ్జనుఁగాఁగ మూర్ఖజను సంఖ్యావంతునిం గాఁగ దా
యల సన్మిత్రులఁగా నగోచరము బ్రత్యక్షంబు గాఁ బ్రాణహృ
త్ఖలసద్వైనమహావిషం బమృతముం గాఁ జేయు సత్కర్మము
జ్వలనిష్ఠాదిపై భజింపుము వయస్యా వాంఛితార్థాప్తికిన్.

భర్తృహరిసుభాషితము, నీతి 93-94.

క. విను పూర్వకర్మఫలములు, దనకు వశము గాక పొందుఁ దఱితో వానిం
గని కావ నెఱక మానవుఁడు, దన కాపద యైనచోట దైవము దూఱున్.
గీ. కార్యఫలములయందెఁ దాఁ గర్తయనుట, కడు నెఱుంగమిఁ జువ్వె తాఁ గర్తయేని
తగిలి తనకైన కార్యజాతంబు నెల్లఁ జెడక ఫలియించునట్లుగాఁ జేయరాదె.
సీ. నీతిమంతులు ధర్మనిరతులు దక్షులు, నగువారు సేయు కార్యములు గొన్ని
సిద్ధి బొందవు దుష్టచిత్తులుఁ గ్రూరులు నై, చేయుఁ గొన్ని విశేషసిద్ధిఁ బొందు
నూరక యుండంగ నొందుఁ గొందఱు విపులార్థముల్ గొంద ఱాయాసపడియు
నిష్ఫలారంభులై నిలుతురు గొందఱు, పేదవారికిఁ బ్రజ వెల్లు వొడము
గీ. వర్ధనంతులు కొందఱు కర్తలధిక, దానములు ధర్మములు సుపవిత్రములుఁ జేయఁ
బ్రజలు వృష్టిఁ గ విను నాస్త్రిభంగి సుమ్ము, కర్మఫల మాత్మతంత్రంబు గాక యుండు
క. పురుషుఁడు కర్మాధీనత, కరుగక తనవశము యనిన నాపదలు రుజల్
మరణంబును నివి యేమియుఁ, బొరయక యుండంగ బ్రదుకఁ బోలదె చెప్పుమా. 8.121
ఆ. కర్మవశతఁ జూవె కలుగు దేహము దేహ కర్తృతంబు కర్మవశతఁ బుట్టు

దేహపాత మైన ◆ దేహస్థుఁ డగుజీవుఁ, డనఘుఁ గర్మవిహీను◆ఁడై మోక్షమొందు.

భాగవతము, ఏకా. అ 5 పద్య 6౬, 67.

క. మొలవం బెట్టినయట్టిది, మొలచునె తొలుమేని కర్మ◆ములు సాధ్యం
బులు సిద్ధింపఁ బ్రయత్నం◆బులు లేకయు నింత నిజము ◆ భూపవరేణ్యా.

గీ. అలఘుతపములు దొలుమేనఁ ◆ గలిగెనేని, వెదకికొని వచ్చు నన్నపా◆నీపులభోగ
ములు పురాకృతస్పర్ధసే◆వల ఫలించు, బుద్ధికలిమియు విద్యలఁ◆బోలుచుండు నృప.

క. తొలుమేన నపేక్షించి, గలిగిన దీర్ఘాయు వొందుఁ ◆ గారణ్యవశాతం
బులు భూవర యివి యాయుర్ణ◆ములు లేమియు క్షీణులకును ◆ మూలం బరయన్.

భారతము, అను. అ ౯. ప 4౩0–4౩౩.

సీ. నలువకా శనిచేత ◆ యక్కత హరిశ్చంద్రు, మహిపాలమౌళికా◆మాలకొల్వ
రోహిణిభర్తకా◆రాహుచేఁబడుపాటు, పంచసాయకునకా◆భస్మమగుట
వనజసంభవునంత◆వానికా తలపోక, పాకశాసనునికా ◆ బ్రహ్మహత్య
యరవిందనేత్రునకా◆బోయచేఁ జావు, హరునకా◆భిక్షాట◆నావసక్తి

గీ. ఘనుఁడు రామనృపాలున◆కా తలంప, నుత్కటంబైన పత్నీవి◆యోగదుఃఖ
మెంతవారికిఁగాని మ◆హీసురేంద్ర, కర్మ మనుభవనీయంబు◆గాకపోదు.

నిరంకుశోపాఖ్యానము, ఆ 4 ప 97.

—◆ ఓంకారము. ◆—

శా. కంటె న్నెమ్మదిఁ గంటె సద్గుణని నిం◆కన్ వేనిలోఁ బుష్పలా
జెంటన్ బూజ లొనర్తునంచుఁ గర మ◆ర్థిన్ దేహి దా ముమ్మొగా
ఘంటానాదముఁ జేసెనో యనఁగ నోం◆కారంబు హృద్వీథియన్
మింటన్ మ్రోయుఁ దదారవంబుగతి యా◆మీఁదన్ విజృంభించుమన్.

సీతారామాంజనేయసంవాదము. ఆ 1 ప 119.

—◆ ఆధ్యాత్మికాదులు. ◆—

తే. అనఘ యాధ్యాత్మికంబును◆నాధిభౌతికంబు నాధిదైవికముఁ గాఁ◆గలుగునట్టి
వ్యథలు తాపత్రయంబులై◆యఖిలజంతు, వుల మహాదుఃఖములఁ బెట్టి◆యలఁపుచుండు.

క. శారీరమానసము లన, నారయ నిరువెలఁగులందు◆నాధ్యాత్మికమా
శారీరము రోగములగు మహాకోపక్రోధమదము◆లగు మానసముల్.

క. ఇలఁ బరులవలనఁ బ్రాణికిఁ, గలదుఃఖము లాధిభౌతి◆కము లన వాతా
జ్వలనాదుల పీడల నొప్పలవడి యుండుటయె యాధి◆భౌతిక మయ్యెన్.

విష్ణుపురాణము, ఆ 8 ప 282–284.

— పంచభూతములు. —

గీ. అంబరము వాయువగ్ని దో♦యమ్ము ధరణి, భూతపంచక మిది క్రమం♦బున మహాత్మ
శబ్దసంస్పర్శరూపర♦సములు గంధ,సంయుతంబుగ భూతపం♦చక గుణములు. 3491

క. ఎఱుఁగ నాకస మాదిగ, వసుధాంతముతోడ నిమ్మ♦హాభూతము లే
మను బుట్టి యొకటికొక్కటి, యనయముఁ బ్రతిలోమగతి ల♦యంబునఁ బొందున్.

భారతము, అర ఆ 5 పద్య 83-84.

— అహింసాస్వరూపము. —

మ. ఫలికుం డెంతయు నోజతో దునుఁగ సీ♦తాగ్రంబునం జొచ్చి ప్రా
ణు లనేకంబులు సచ్చు హింస యది యే♦నో కాదొ వేయేల మ
ర్త్యులు నేలం జరియించువోఁ బదములం♦ ద్రొక్కంబడుం బెక్కుజం
తులు హింసావిధి గాదనంగ వశమే ♦ దోషజ్ఞ యూహింపుమా. 3493

చ. సలిలము నుర్వి యాకసము ♦ సర్వము జంతుమయంబు గావునం
గలుగు నవశ్యమున్ సకల♦కర్మములందును హింస హింసకుం
దొలఁగిన దేహమాత్రయును ♦ దుష్కట మైనటు లుండు నింతయుం
దలఁపక హింస సేయ మని ♦ తార చరింతురు గొంద ఱిమ్మహిన్. 3494

క. పనివడి యహింసవ్రతముగఁ, గొని వనమున నున్న మునుల♦కుం దొడరదె హిం
సయము తరుమూలఫలశా,కనిపీడన మదియు హింస♦గా దొకొ తలఁపన్.

క. హింస సేయనివాఁడు లే♦డిజ్జగమున, నొక్కఁడైనను దమతమ ♦ యోపినట్లు
హింస దెరువున కెడగల్గి♦ యేఁగవలయు, నదియ చూవె యహింస నా♦ నతిశయిల్లు

భారతము, అర. ఆ 5 పద్య 52-60.

చ. ఫలము వశంబుగం దొడిమఁ ♦ బాయుచు రాలిన వానిఁ గొంచు నాఁ
కలి దెరసేసి గోరసము ♦ కార్యము నట్టుల నిర్వహించి బు
ద్ధులు వెలి లేక నిశ్చలతఁ ♦ దోయజపత్త్రనిభాక్షి చిత్రరూ
పులొకొ యసంగ నుండుశమ♦పుణ్యులు సూవె యహింసనాత్మకుల్. 3497

గీ. విధివశంబున మృతిఁ బొందు ♦ వివిధజంతు,నిచయ మం దనహంకార♦నిష్ఠఁ దైనఁ
బురుషుఁ గల్మష మేమియుఁ♦బొంద నేర,దెట్టు లంటేని విను మది♦ యేర్పరింతు.

సీ. జీవియులోఁ బడుఁ బ్రువ్వు♦ జీవియ యొత్తినవారిఁ,బాపంబు వొందు నే♦నాపిదున్న
నాఁగేటి మొనఁ జచ్చు ♦ నానావిధప్రాణు,లన్నరుఁ బొందునే ♦ యఘము వారు

దమపనుల్ సేయ వి♦ధాతృవశమున న్యాయము వెగినట్టిజం♦తువులు స దప్పు
నేము సంపితి మని ♦ యించు కేనియు నహం,కారంబు వారికిఁగలుగ దట్లు
ఆ. గాన చూవె వారిఁ♦గల్మష మొందదు, పుణ్యపాపములకు ♦ బుద్ధిమూల
మని శివ్రుండు మఱియు♦నను హింసవోలె నై, యధికధర్మమైన♦విధము వినుము.

భారతము, అను. ఆ ౫ పద్య ౫౫, ౫౮, ౬౫.

ఉత్సాహ. ఈగ పేను నల్లి చీమ ♦ యీఁగ మొదలు జంతులన్
ఘోరసర్ప వృశ్చికాది ♦ కుటిలవిషప్రదావళిన్
ఘోరమృగములన్ వధింపఁ♦గోరకునికి నాగమో
క్తోరుహింస సేయ రెండు♦నొప్పు నా యహింసకున్. ౩౫౫1

సీతారామాంజనేయసంవాదము, ఆ 1.

ఆ. మానసంబుచేత ♦ మాటలచేతఁ గర్మంబుచేత నెపుడు♦ ప్రాణిహింస
సేయఁబూనువాఁడు ♦ చేరు దుర్గతులకుఁ, దగ నహింసపరమ♦ధర్మ మనఘ.
సీ. మశక కీటక దంశ♦మత్కుణప్రభృతిదు,ర్బలజంతుకులములఁ♦బరమకరుణ
రక్షించుసుకృతులు ♦ వీక్షింపరు దురంత,నరకముల్ తమపాట♦కొఱకుఁ గవిసి
జలచరస్థలచరం♦బుల వధియించువా,రలు కాలసూత్రసం♦ప్రాప్తులై ని
జాంగమాంసాశను♦లగుచు రక్తంబు ద్రా,గుచు మొఱ్ఱవెట్టుచు ♦ ఘోరనరక
గీ. నిలయములఁ బెద్దగాలంబు♦నిలిచి యడలి, స్థావరత్వము నొంది య♦త్యంతమూఢ
భావకలితతిర్యగ్యోని ♦ బహుశతముల, మొనసి జన్మించి కష్టంబు♦లనుభవించి.

జాహ్నవీమాహాత్మ్యము, ఆ 3. ప 26, 28.

—♦ మాంసభక్షణము. ♦—

గీ. వాజిమేధంబుకంటెను ♦ బూజనీయ,కర్మమందురు మాంసభ♦క్షణము విడుపు
వినుము చంపుటయును జంపఁ♦బనుచుటయును,గల్మషంబుల కెల్ల న♦గ్గలము లధిప
క. పితృకార్యయజ్ఞముఖముల, శ్రుతిచోదితహింసఁ గీడు♦సొర నేరదు వి
శ్రుతగుణ మాంసముచవి గోరి తినం బ్రాణిఁ దెగటార్చు♦ క్రియఁబాప మగున్.
క. తిను నమలినవాని నమలు, నని మాంసము తెలుఁగు సెప్ప♦నాగమములు గా
వునఁ దద్భక్షణ ముడిగిన, ననఘు తపంబునకుఁ బోలు♦నది యొక్కండున్.
క. జనవర మాంసముచవిఁ గడ,చినచవు లరయంగ లేమిఁ ♦ జేసి చవి యెఱిం
గినవాఁ డది యుడిగిన నా,తని దేవసమానుఁ డండ్రు ♦ ధర్మవిధిజ్ఞుల్.
ఉ. ప్రాణము తాతనుం గలదె ♦ మాంసము ప్రాణులదేహఁ గాక యు
ష్మన్మనుల నొంచునట్టి దమ♦ మేనులు సోఁకినమాత్ర నెట్లగున్

దానిఁ దలంపఁగా వలదె ♦ తా నది మానిన హింస లన్నియున్
మానవె యంచు నుత్తముఁడు ♦ మాంసము మాను దయార్ద్రచిత్తుఁడై. ౩౫౦౪

ఆ. మాంస మాను కునికి ♦ మనుజేశ ప్రాణిప్రభావిరతి దొఱంగు♦టగుటఁ జేసి
యట్టివాని కభయ♦మఖిలభూతంబులవలన నెప్పుడు నెందుఁ♦గలిమి నిజము.

క. స్వాయంభువుఁ డనుమనువు, నీయర్థము సెప్పె లోక♦హితముగ మార్కం
డేమానవులు మాంస ముడుగు, టాయుశ్శ్రీరూపకారి♦యగు నని రక్తిన్.

క. విను మాంసము గోరుదురుఁడు, దనుజుఁడ చూవె మును దేవ♦తలు మాంసంబుం
దిను టుడిగి కాదె దానవజనితభయముఁ బోవఁ ద్రోవఁ♦జాలిరి వత్సా.

క. తపముల దానంబుల బ్రహ్మపురినివాసంబు దప్ప♦దన రాదు జనా
ధిప మాంసము నమలని పుణ్యపురుషునకు సులభ మందు♦రాసెల వాక్యుల్.

గీ. అధిప యాషాఢముఖ్యంబు♦లైన నెలలు, నాలుగింటను మాంసంబు♦నమల కుడుగు
టాయురారోగ్యబలకీర్తి♦లను ఫలములు, నాలుగింటిని నిచ్చు న♦న్నరున కండ్రు.

ఆ. సగర నల దిలీప♦నృగ భగీరథ ముఖ్యనృపులు వార్షికంపు♦నెలలు నాల్గు
మాంసభక్షణంబు♦మానుట నుభయలోకంబులందుఁ బెంపు♦గాంచి రండ్రు.

భారతము, అను. ఆ 4 ప 298-302.

——♦ దైవపౌరుషంబుల తెఱఁగు. ♦——

క. విను పురుషుఁడు గావింపని, పనులకు దైవ మది యెట్లు♦ఫల మొసరించున్
జనములు గార్యము నడపఁగ, ననుకూలత నిచ్చుఁ గాక ♦ యద్దైవ్యఫలముల్.

గీ. పౌరుషమ్ము దైవంబుతోఁ♦డ్పాటు లేక, ఫలము బొందంగ నేరదు♦పార్థివేంద్ర
విత్తు సహకారి గాకున్న ♦ రిత్త నేల, వంధ్య మగుఁ గాక తా ఫల♦వంత మగునె.

గీ. మేలు రెండులోకంబుల ♦ మేల తెచ్చుఁ గీడు సేసినఁ దప్పదు ♦ కీడయగుట
గాన పురుషవర్తనమున ♦ కానుకూల్యశీల మగు దైవ మది ఫల♦సిద్ధిఁ జేయు.

సీ. తాపసవేషంబు♦ధరియించె రాముఁడు, బంధనప్రాప్తుఁడై ♦ బలి యడంగె
వనవాసగతులైరి ♦ వరఁ బాండుతనయులు, యాదవు లన్యోన్య♦హతులఁ జనిరి
ఘోరదుర్దశ నొంది ♦ కుందె నైషధరాజు, శరతల్పగతుఁడయ్యె ♦ శాంతనవుఁడు
వామనరూపంబు ♦ వాసుదేవుఁడు దాల్చె, దశకంఠుఁ డర్జునో♦ద్ధతికి నొదిగె

గీ. సర్వమును దైవవశమున♦జనుగు జగము, గాన నేరక తాఁ గర్త♦గాఁ దలంచు
మూఢచిత్తుఁడు సుజ్ఞాన♦మూర్తి యైన, పురుషుఁ డిన్నియు నెఱిఁగి సు♦స్థిరత నుండు.

పంచతంత్రము, నారా. సంధి. ప ౩౫౪.

చ. గగనమునన్ జరించు పత♦గంబు లగాధసముద్రవాసిలోఁ
దగ విహరించుమీలు వల♦తండములంబడి చచ్చు నవ్విధిన్
దెగిచన స్థానశక్తి గల♦దే వల దేర్పడఁ జింత దీనికై
తెగునెడ కొంతదవ్వయినఁ♦దెచ్చుఁగదా విధి జీవధారులన్. 3519

పంచతంత్రము, వేంక. ఆ 2.

గీ. దైవమునకంటె మనుజయ♦త్నంబె మిగుల, నధిక మటువలె గాకున్న ♦ నఖిలపంచి
దర్పకగురుండు మూడవ♦తారములను, వెలసి మానవుఁడై పుట్టి♦ వేడ్క పడునె.
క. తానె స్వతంత్రుండైనను, మానవుఁ డిల నేలఁజచ్చు ♦ మసలక దైవా
ధీనము మృత్యువుప్రాణము, పోవనసాధ్యంబె కాల♦పూర్ణంబైనన్.
సీ. ఐశ్వర్యములు పెక్కు♦లనుభవింపఁగఁగోరు, బ్రహ్మకల్పంబులు♦ బ్రతుకఁగోరు
సర్వసర్వంసహా♦స్థలము లేలఁగఁగోరు, చంచలాత్ముల సంత♦రించఁగోరు
గుఱుతుమీరి ధనంబుఁ ♦ గూడఁబెట్టఁగఁగోరు, కడు బుత్రపౌత్రులఁ♦ గనఁగఁగోరు
కడలేనిగృహములు ♦ గట్టింపఁగాఁగోరు, గురుసరసాన్నంబు ♦ గుడువఁగోరు
ఆ. కట్టఁగోరు మేలు♦గడితంపుఁగోకలు, నలఁదఁగోరు మంచి♦కలవడములు
తాను దలఁచినట్లు ♦ దైవంబు సేయునే, మనుజయత్న మేడ♦ మంతు కెక్కు.
క. తానతి విద్యామాన్యుఁడఁ, దానె సమర్థుండఁ బెక్కు♦ధనధాన్యంబుల్
తానెగణించితి ననుకొను, మానవుఁ డఖిలంబునకును ♦ మాధవుఁ డుండన్.
క. తనపదములు తనకరములు, తనమోహము తనమనంబు ♦ తనదై యుండన్
తన కింపగు పను లొనరుపఁ, దనకును శక్యములు గావు ♦ దైవకృతంబుల్.

యాజ్ఞవల్క్యచరిత్రము, ఆ ౬.

♦ గ్రహచారము. ♦

గీ. నాతి విను గ్రహచారంబు♦ హేతువులుగ, నశుభములు శుభములు నరుఁ♦ డాచరించు
గ్రహము సేయించునే తాన♦ కాకచేఁత, కొడయుఁడటుగాన ఫలములు♦ గుడువవలయు.

భారతము, అను. ఆ 5 పద్య 123.

♦ మనోవాక్కాయకర్మలు. ♦

సీ. మానిని త్రివిధముల్ ♦ మానసవాచిక, కాయికంబులఁ బాత♦కంబు లందుఁ
బరధనాపేక్షణ ♦ పాపానుమోదధ, ర్మద్వేషముఖములు ♦ మానసంబు
లనృతదారుణభాష♦ణాదులు వాచిక, ములు వధంబును బంధ♦మును నభక్ష్య
భక్షణంబును నన్య♦ భామారతము మద్య, పానంబు నొదవై ♦ పాపకృతులు

గీ. గాయకంబులు విను మధి♦కం బపేయ,పాన మని దుష్కృతంబుల♦లోన నెల్ల
పానమున నిందతో వచ్చు♦ప్రాణగోడ్డములును జేటులు నరకాబ్ధి♦మునుఁగుటలును

భారతము, అను. ఆ 5 పద్య 174.

—♦ పరోపకారము. ♦—

సీ. అసురేంద్రసంగతి♦ నార్తుఁడై యొసఁగఁడే, యలయక తోలెమ్ము♦ నాదధీచి
ప్రాణంబు లీఁడె త♦ప్పక భోగిసుతునకై, యూహించి జీమూత♦వాహనుండు
సర్పింపఁడే కృతి♦ మాండజస్నిగ్ధుఁకై, చెక్కి మాంసం బెల్ల ♦ శిబివిభుండు
తెలుపుఁ ద్రిలోకముల్ ♦ ధారగాఁ జేయండె, బలివామనుండైన ♦ బల్లిమనకు
గీ. నోపి సత్కీర్తికొఱకుఁ బ♦రోపకారపరుల కొదవింపరానిద♦ప్పురము గలదె
తనువుపనితొంత ధనయొంత♦తనయుఁ డెంత,పపరివరుకోర్కి గావింప♦విపుల తేజ.

సుదక్షిణాపరిణయము, ఆ 2 పద్య 62.

మ. చెవికిం గుండల మొప్పుగాదు శ్రుతమే ♦ చేదమ్మికిన్ గంకణం
బు విభూషాఢ్యముగాదు దానమె మహిన్♦బుణ్యాత్మునెమ్మేనికిన్
బరివిలేపంబులుగావు సొమ్ము లుపకా♦రవ్యాధియేనిక్కమా
లవి తేఁ ద్రాతిగవైభవాను సురభిమ♦ల్లా నీతివాచస్పతీ.

మ. జలజాతంబులు వేఁడెనే రవివికా♦సంబొందఁగాఁ జేయుఁ గ
ల్వలు ప్రార్థించెనె చందమామయనువే♦లంబొప్పరంజించు లో
కులు లంచంబిడిరే తటిన్ జలము మే♦ఘుండిచ్చుఁ బుణ్యాత్మకుల్
దలఁపన్ విశ్వహితక్రముల్ సురభిమ♦ల్లా నీతివాచస్పతీ.

మ. తమయర్థంబు త్యజించికూర్తురు పరా♦ర్థం బుత్తముల్ మధ్యముల్
తమయర్థం బెడకుండఁ గూర్తురు పదా♦ర్థంబుల్ పరార్థంబు స్వా
ర్థముకై త్రుంతురు మర్త్యరాక్షసులు వ్య♦ర్థంబర్థి యనార్థముల్
సమయంజేయమనుష్యులే సురభిమ♦ల్లా నీతివాచస్పతీ. 3580

భర్తృహరిసుభాషితము, ఏ॥ బా॥ ప 62-64.

—♦ స్థానబలము. ♦—

క. నెలవులుదప్పినమిగులన్, బలుచన నఖదంతకేశ♦మానవులపనుల్ ?
తెలిపోసి బుద్ధిమంతులు, దొలఁగరు తమతావు లెంత♦దుర్దశలైనన్.

క. తనయున్న చోటనుండఁగ, ననుకూలతఁ గార్యసిద్ధు ♦ లగుఁ దగఁ ద్రియన్
వినుమేఁకపాదుగుచన్నుల, జనితంబగుపాలు గళము ♦ చన్నులఁ గలవే.

పంచతంత్రము, నారా. సుహృ. ప 138, 139.

♦ ఆశ. ♦

క. ఆశయు నింద్రియజయము వి, నాశముఁ బొందించుఁ గావు ♦ న నాశఁ గడ నే
నాశను సౌఖ్యము నిచ్చు ని, రాశయ యని పలికి యట్టి ♦ దై నిద్రించెన్.

భారతము, శాంతి ఆ 4 పద్య 19.

చ. విసికితి దుర్గదుర్విషయ ♦ విభ్రమయుక్తిఁ గులాభిమానమున్
బసచెడ సేవఁ జేసితి వి ♦ పన్నుఁడనై పరగేహసీమ వా
యసమువలెన్ భుజించితిఁ బ్రి ♦ యత్నము నిష్ఫలమై నశించె సం
తసపడ వుగ్రకర్మపిశు ♦ నత్వముఁ జూపెద వాశ యేటికిన్.

చ. నిధియనుశంక భూతలము ♦ నిచ్చలుఁ ద్రవ్వితి నావచే మహో
దధిఁ దరియించితిన్ శిఖరి ♦ ధాతువులూఁగలఁ గాఁచుఁ గొల్చితిన్
వ్యథఁగొని ఘోరమంత్రజప ♦ మర్థి నొనర్చితి గవ్వయైన నే
విధమునఁ బొందనైతిఁ గద ♦ వే ముదమందఁగ దే దురాశరో.

చ. పలుకులు పల్కు మాట లొక ♦ భంగి సహించితి బాష్పవారి లో
పలనె హరించి శూన్యమగు ♦ భావమునన్ వెడనవ్వు నవ్వితిన్
బొలుపఱి విత్తజాడ్యహత ♦ బుద్ధుల కంజలిఁ జేసితిం గటా
తలఁకక యింక నేపనికిఁ ♦ దార్చెదు నన్ను దురాశ నీవిటన్. 2586

భర్తృహరిసుభాషితము, ఏ॥ ల॥ తృష్ణా పద్య 2-4.

♦ మాయాప్రభావము. ♦

సీ. ఉన్నది లేదని ♦ యూహింపఁగా నేర్చు, లేనిది కలదన ♦ లెస్స నేర్చు
నజడంబు జడమని ♦ యాగడింపఁగ నేర్చు, జడ మజడంబని ♦ చాట నేర్చు
సుఖము దుఃఖంబుగాఁ ♦ జూపి చెప్పఁగ నేర్చు, దుఃఖంబు సుఖ మన ♦ దొలుత నేర్చు
నిది యది గాదని ♦ యింపుగా నన నేర్చు, నిది యిది గాదని ♦ యనఁగ నేర్చుఁ
తే. లేదు కలదియుఁ గలదు లే ♦ దిదియు లేదు, కడఁగి యజడంబె యజడము ♦ జడము జడము
సుఖమె సుఖముఁ తలంపన ♦ సుఖమె సుఖము, అదియె యిదియిది యదిగాని ♦ యాడ నేర్చు

సీతారామాంజనేయసంవాదము, ఆ 3 ప 61.

వేదాంతము.

సీ. తనువను కాననలో నావలంబై యుండు, నరయ నహంకార మనుమృగంబు
పగర నామ్నాయములో పల నాల్గు శునకముల్, కరణంబు లను వాని గట్టిద్ద?
గొలుసు చుసుదాన గుర్తియించి బిగఁబట్టి, వాయునిరోధంబు వలలలోను
జేసి జ్ఞానమును సుస్థిరదృష్టిఁ గీలించి, నరగ సోహంభావ శరము దీటి
గీ. కలితసద్ధైర్యమను కార్ముకంబు దొడిగి, వేడ్క విద్యాదయవివేకంబు వేఁటకాఁడు
జవనసరిగోలవేసి జ్ఞానాగ్ని పంచు, భక్తి భక్షింప బోయక ప్రభువు సేర్పె.

ప్రభులింగలీల, పి। బస।। ఆ 4.

వైరాగ్యము.

సీ. జనకుసుమాగుణంబునకు బెట్టనికోట, యౌవనత్రియమున కెదురుఁజుక్క
చింతామహాంబురాశికిని జెల్లెలికట్ట, రాగంబునకుఁ జేరరానిచేటు
బలవదంతర్విరోధులకును వేల్పత్తు, శ్రేయోవధూటిక జీవగఱ్ఱ
చిత్తనైర్మల్యసంస్థితికిని విడిచుట్టు, ప్రహ్లాదమునకును బట్టుఁగొమ్మ
గీ. మాయకుణవల్లులకు విడూరభూమి, శమదమాదికములకును సంశ్రయంబు
దైన్యగహనము కెడదవ్వు హైన్యమునకు, నపరిదేశంబు వైరాగ్య మరసిచూడ.

విప్రనారాయణచరిత్రము, ఆ 1 పద్య 84.

అద్వైతమతము.

క. సత్యము సత్యము సత్యము, నిత్యము యద్వైతమతము నిరుపమమఖరా
హిత్యము మోక్షశ్రీసాహిత్యము నీరెల్లసందియింపకుఁ డీఁకన్.

శంకరవిజయము, ఆ 2.

ఆత్మబుద్ధి.

గీ. ఆత్మబుద్ధి సుఖం బిచ్చు నంతకన్న, గురువు సెప్పిన సద్బుద్ధి పరులబుద్ధి
కొదవ దెచ్చును స్త్రీబుద్ధి కులముఁ జెఱుచుఁ, గాన నాబుద్ధివిని సిరుల గనుము నీవు

దశావతారచరిత్రము, ఆ 4.

ఆత్మశక్తి.

క. చెడు నాత్మశక్తి యెఱుఁగక, కడు గర్వముతోడఁ గడిఁది కార్యము సేయన్
దొడరి యవిచారమూఢుం, డడవిన్ గూపమునఁ బడిన యట్టుఁడు వోలెన్.

క. విను శక్య మైనకార్యము, చనుఁ జేయ నశక్య మైనఁ • జను నే చేయున్
వననిధిపై శకటంబును, నావరంగా మిట్టనేల•నోడ యాఁ జను నే. 2513

పంచతంత్రము, దూ॥ నారా.

—• ఎఱుక. •—

సీ. రాజేంద్ర విను మనః•ప్రాణంబు లాత్మగా, దిన్నిటి నెఱిఁగెడి•యెఱుక యాత్మ
పుత్త్రమిత్త్రకళత్త్ర•ధనాద్యము లాత్మగా,దిన్నిటి నెఱిఁగెడి•యెఱుక యాత్మ
తాపత్త్రయంబులు • తలఁపులు నాత్మగా,దిన్నిటి నెఱిఁగెడి•యెఱుక యాత్మ
యష్టాంగయోగాది•నిష్ఠలు నాత్మగా,దిన్నిటి నెఱిఁగెడి•యెఱుక యాత్మ
ఆ. యట్టి యాత్మ నీవు•నఖిలంబులును నీవు, నీవు నే నటన్న•భావ మావు
గాన నేరు లేదు • కైవల్యపదమార్గ, మేనటించుఁ దలఁచు • నెఱుక నీవు.

శ్రీరామస్తవరాజము, ఆ 3.

—• నియమము. •—

సీ. నియమంబు వాఙ్మనో•నియమంబు శారీర,నియమంబు నింద్రియ•నియమ మగుచు
నియమంబు గురుభక్తి•నియమంబు సత్కర్మ,నియమంబు నాచార•నియమమగుచు
నియమ మాత్మజ్ఞాన•నియమంబు నధ్యాత్మ,నియమంబు సంతుష్టి•నియమమగుచు
నియమంబు సద్గోష్ఠి•నియమంబు దైవిక,నియమంబు నాత్మైక•నియమమగుచు
గీ. నియమమతులితసద్భావ•నియమమగుచు,నియమమసదృశమోక్షార్థ•నియమమగుచు
నియమమనుపమచిద్ధ్యాన•నియమమగుచు,నియమమాత్మానురాగస•న్నియమమయ్యె.

విజ్ఞానప్రదీపిక, ఆ 3.

సాముద్రికము

గీ. తిర్యగూర్ధ్వంబు కొలుచంగ•దేహయష్టి, యెవ్వనికి వ్రేళ్ల నూఱును నెనిమిదియగు
మానమున వాఁడు ధరణిసా•మ్రాజ్యపట్ట,బంధయోగ్యుఁడు భాగ్యవై•భవముకలిమి
గీ. ముక్కు భుజములు లోచనం•బులును జాను,హనువులును నైదు దీర్ఘంబు•లగుట మేలు
మెడయు జంఘాయుగంబును• మేహనంబు,హ్రస్వములు గాఁగవలయు భా•గ్యాన్వితునకు
గీ. నాభిరంధ్రంబు సత్త్వకం•ఠస్వరములు, మూఁడు నత్యంతగంభీర•ములుగవలయు
నంగుళీదేశజత్రుత్వ•గంఘ్రిగుల్ఫ:పంచకము సూక్ష్మమైయుండు•భాగ్యనిధికి.
గీ. కరములునుగుక్షియునుగటి•స్కంధములును,ఫాలమును మోమునున్నతి•వడయవలయు
హస్తరేఖాదృగంతజి•హ్వోష్ఠతాలు,నఖములు గెంపైన•ధన్యుఁ డతఁడు.

గీ. కటియు వక్షస్థలంబును • గుబ్బతటము, విస్తృతము లెవ్వనికి వాఁడు • విభుతఁ గాంచుఁ
బదము గోపల మయ్యుఁ గా • శాశికలును, మయ్యెనైశ్వర్య మొసఁగు మ • హానుభావ.

గీ. తాల్పు నెవ్వని [illegible] పక్షిరా • పర్ణరేఖ
యాతఁ డెంతే [illegible] పాలించు • సస్యధాత్రి.

క. కమలోదర [illegible]
విమలా [illegible] మును జాలఁగనవి.

సీ. లింగంబు [illegible] వర్తులస్నిగ్ధ [illegible] బైన మేలు
మధుగంధ మైన [illegible] • ముత్స్యగంధంబైన, నింద్రియంబు శుభంబు • నీనఁ జాలు
గంత విస్తారము • గాంచనుండు భిఘుమా, గంభీరమగుట సౌ • ఖ్యప్రదంబు
చత్ముకనిర్ధి • నర్ఘమనఘచ్ఛాయఁ, బింగళంబై యిచ్చు • మంగళంబు

గీ. హస్తమిట్టియుం డిపట్టి • యష్టపదు కడసి, యంగుళులు రంధ్రహీనంబు • లయ్యెనేని
నతనిఁ గల్యాణలక్షణా • న్వితుని గాఁగ, జెప్పు సాముద్రికజ్ఞాన • సిద్ధబుద్ధి

కాశీఖండము, ఆ 4 ప 24-32.

——• స్వప్నఫలములు. •——

ఆ. స్వప్న మనఁగ సుప్త • జనము మనశ్చేష్ట, యదియుఁ గాంచు నొగిన • నాగతములఁ
గాన కలలు సూచ • కము లగు భావిశు, భాశుభోదయముల • కనుచుఁ జెప్ప.

భారతము, అను. ఆ 5 పద్య 154.

క. మనమున విషయేంద్రియముల, పనులూహం జేసి కర్మ • ఫలములచేతన్
జనిపోందక నానావిధ, జనితములగుచున్న యదియ • స్వప్నం బరయన్.

విజ్ఞానప్రదీపిక, ఆ 2.

క. పాయసముం గలలో భు, జాయాక భోజనము సేయు • నరులకు సంతే
శ్రేయస్కరమని స్వప్నా ధ్యాయంబునఁ జెప్ప విందుఁ • దజ్జ్ఞులచేతన్.

శకుంతలాపరిణయము, ఆ 1.

సీ. ఋక్షవానరముల • నెక్కి పాడుచుఁ దాన, కాలుని దెసకేగఁ • గంటి ననియుఁ
దనమూలమున బొగ్గు • లును శిరోజంబులు, నముకయు భక్షించు • చుంటి ననియు
నగ్నుఁడై జైనస • న్యాసి నవ్వుచు మ్రోల, గంతులు వేయంగఁ • గంటి ననియుఁ
దైల మాపాదమ • స్తము నందు వడిపూంగ, సర్పమై నిద్రించు • చుంటి ననియు

గీ. నతిభయంకరమూర్తులై • యుగ్రభటులు, జాలఁగొని రువ్వి చనియును • నీలిచీర
కాంత పడిన కక్షిణము వోవఁ • గంటి ననియు, స్వప్నమునఁ గన్నవారికి జావు ధ్రువము.

జైమినిభారతము, ఆ 8 పద్య 103.

— మరణచిహ్నములు. —

సీ. పురుషు హిరణ్మయు నరయఁ డెవ్వఁ డుత్తరంబునఁ గాంచు దక్షిణ ముఖుఁడై చంద్ర
నతనికి వర్షత్రయమున మృత్యువు వచ్చు, రవిమండలంబును వహ్నిభము గాఁగఁ
గనిన రెండేఁడులఁ గొమ్ముదిఁ దనసీడఁ, దూఁటు నూరిన నొక్కయేఁటు నవి వి
వాళిరైయ యుష్టపఞ్చాశమాత్రంబునఁ, గర్ణముల్ గరములఁ గదియ మూసి
ఆ. కొనినయపుడు మ్రోఁతవినకున్న నెలనాళ్లఁ, గర్ణములును నాసికయును బట్టు
గదల విస్పృతవర్ణకత పండ్లఁ గన్నులఁ, గలుగ నాఁడ మరణము లయ్యెఁ జంద్రు.

భారతము, అను. ఆ 3 పద్య 204.

సీ. ధ్రువమండలమున నరుంధతిఁ గనుశక్తి, గంటికిఁ గలుగంగఁ గానకున్న
ముక్కున వలపటఁ జెక్కవాసినయట్లు, దోఁచినఁ బూర్ణచంద్రుండు మలినుఁ
డై కాన వచ్చిన నాయువు సంవత్సరంబునఁ గడచను రాజముఖ్య
కాంతి వోల్లిటియట్లు గాక యుంతరు నెక్కుడైనను గడుఁ జెడ్డ నల్లు ప్రజ్ఞ
గీ. క్రొత్త గాఁ బెద్దయైనను గొంచెమైన, నాఱునెలల మరణదశ యగుట గలుగు
నిందుమండలమున రవియందు వడుమఁ, దెఱపి గాంచినఁ బదు నేఁడు దివసములను.
క. విను గుడిలో నున్న సమయమున సురభిద్రవ్యములను బోల వల్పుటు గ
ల్గిన నాఱుదివసములఁ గల్గును మృత్యుసమాగమంబు గుణరత్ననిధీ.
గీ. ముక్కు వ్రాలుట కర్ణముల్ వ్రొగ్గఁబడుట, రదనవైవర్ణ్య మక్షివిరాగభావ
మంగమతికృష్ణపుఁగుబుల్లు మఱరఁ జెడుట, సూచకములు సద్యోమృత్యుగోచరతకు.
గీ. కారణము లేక దాపలికను ద్రవించు, నెత్తిచక్కటిధూమంబు నెగయునపుడు
మరణదశ యావహిల్లెడు మానవునకు, జనకనృప యివి బ్రహ్మ సెప్పినవిధములు.

భారతము, శాంతి. ఆ 6 పద్య 126-129.

సీ. పలుకులు దొట్రిలు నెలుఁగు సన్నంబగు, నలత దేహంబున నగ్గలించుఁ
గంపించు సకలాంగకములు వాఁకలిచెడు, దాహంబు పొడము సత్త్వంబు పొలియుఁ
బరవశత్వం బంతఁ బొటిల్లుఁ జచ్చిన, వారితో భాషించు నోరలాల
దొరయుఁ విసర్గంబు దోఁచుఁ జేతులు కాళ్లు, మిగుల శైత్యములగు మీఁదుచూపు
గీ. ముక్కు గర్ణయుగంబును ముణిఁగివచ్చు, మర్మముల్ చించు ట్రిస్సూ చుయము పెరిగి
అంపములచందముల విదారింపుచుండు, మరణ మాసన్నమైనను మానవునకు. 3563
సీ. ధ్రువవసిష్ఠారుంధతులఁ దనుచ్ఛాయయుఁ, గాననివాఁ డేఁటిలోనఁ గడచు
గిరజాన్వితాగ్ని నిష్ప్రభాయ్యఁ గనువాఁడు, చుడియుఁ నేకాదశ గావమును

బనిలేనిపనిబక్క • బలిసినబోసుకచిక్కినవాఁడు దెగు నెల • కెనిమిదింట
నమునుచొప్పునఁ బార్ష్ణి • యైనవ్రేళ్లయినఖంబడితమైనవాఁ డేడు • నెలలఁ దప్పఁ

గీ. గాకియైన గ్రద్దైన నులూకమైన, నెత్తిసోకినవాఁ డాఱు • నెలలఁ గడయు
స్నానమర్దనవేళల • మేనిచర్మ, మదరువాఁ డైదునెలలకు • నంతరించు.

క. తననీడ వేఱె యొకఱ్ఱాగున నుండినవాఁడు నాల్గు • నెలలకు నీల్గున్
ఘనరహితమైన మెఱపు జ, మునిదెసఁ గనువాఁడు నాఱు • నెలలకు నీల్గున్.

క. తనబింబ మద్దమునఁ జూ, చినఁ దల లేకున్నవాఁడు • చెల్లును రెన్నె
ల్లను తనతనువు గమరువల, చినపత్తములోనవాఁడు • జీవముఁ దొఱఁగున్.

గీ. జలకమాడిననవయవ • ములకు మించి, హృదయమధ్యంబు జివ్వని • యుండెనేని
నీరుఁ గ్రోలినదాహంబు • నిలువదేని, వాఁడు వేంచేయు నీరైదు • వాసరముల.

క. మనుజులలోచనములలోఁ, దనరూపముఁ గానకున్నఁ • దన వీనులలో
నను వ్రేళ్లువెట్టి మూచిన, ధ్వని వినఁబడకున్న వాఁడు • తడయక పొలియున్.

జైమినిభారతము, ఆ 8 ప 98–103.

—• గ్రహములు. •—

సీ. నిద్రించుతఱినొండె • నెరయ మేల్కనియున్న, తఱినొండె సురసము • దయముఁ గాంచి
బ్రమసినపలుకులు • వలుకు మానవుఁ బొందు, నదియ దేవగ్రహ • మని యెఱుంగు
నదిశయానుం డయ్యు • నాసీనుఁ డయ్యుఁ బి,తృశ్రేణిఁ గని యున్మ • దించెనేని
నది పితృగ్రహము భ్రాం • తాత్ముఁ డైనరుఁడు గం, ధర్వులఁ గని నగాం • ధర్వమనియుఁ

గీ. ఖరఁగు గ్రహము సోఁకదికాల • పర్యయమునఁ, గదిరి భ్రమియించె నేనియ • దుగ్రహంబు
వాతపైత్త్యాదివికృతుల • వలన బుద్ధి, దప్పుటయు నొక్క గ్రహవైకృ • తంబ యండ్రు.

క. వినుఁ డెబ్బదియేండ్లగుదాఁ, కను మానవులకు గ్రహోప • ఘాతంబులు గ
ల్గు ననంతరంబ గ్రహముల, పని వలవదు ముదిమి యొల్ల • పనులకుఁ జాలున్.

క. నియతి గలిగి యింద్రియముల, జయించి శుచులైన శాంతి • సంపన్నులకున్
భయము మొనరింపఁగ లే వ్వ్యయపుణ్యగ్రహము లేయ • వస్థలయందున్.

ఆ. ఆదిదేవుఁ డగుమ • హాదేవుమీఁద నెవ్వాని మనసు భక్తి • వైభవమున
నల్లసిల్లు నతని • నెల్లకార్యముల దగ్గఱవు సూవె గ్రహావి • కారకృతులు. 3572

భారతము, ఆను. ఆ 5 పద్య 253–257.

—♦ పక్షిశకునలక్షణములు. ♦—

సీ. మనుజుండు పక్షికి♦ర్చనఁ జేసియున్నచో, నొప్పుగా నది పేర్చి♦తూర్పునేని
తరుశాఖ డిగివచ్చి♦తూర్పున్నయామ్యని,వలపలదిక్కున♦నిలిచెనేని
మాత్రంబు విడిచిన ♦ ముదముతో శాంతపుదిక్కునను న్న యా♦దిశను విడిచి
యన్యదిక్కునకేఁగి ♦ యటులుబ్బియాడిన, క్షితిజంబునకుఁ బ్రద♦క్షిణము గాఁగ
తే. వచ్చెనేనియు వర్షంబు♦వశ్యమునను, వచ్చు మఱియును దలఁచిన♦వాంఛితంబు
లెల్లఁ జేకూరు నిది తథ్య♦మెంచి చూడ, కలితకీర్తిప్రకాశ వేం♦కటమహీశ.
గీ. ప్రశ్న 'మొనరించుపోటను ♦ బైకికంటె, కంటిపై జాతిపై నీరు♦వెంట నిడిన
వానియండంబు లాగి బేసి♦యైనఁ జాల,వాన గలదని రెట్టఁడు♦పూని పలికె.
చ. పనివడి వానకై నరుఁడు ♦ ప్రశ్న మొనర్పఁగఁ బక్షియుండునో
చనునో యటంచు నున్నతరు♦శాఖను నిల్చిన వామభాగమం
దెనయఁగఁ జేష్టఁ జేసినమ♦హీజము దాపటి కేఁగినం గనుం
గొనమఱి శుద్ధనైన మఱి♦కుంభిని రెట్టఁడు వాన లేదనెన్. 3578

రెట్టమతశాస్త్రము, ఆ 1 ప 68-75.

—♦ గోశకునలక్షణములు. ♦—

సీ. భక్తితో నాషాఢ♦బహుళనవమినాఁడు, మొదలింటి జామున♦ మొతవుగముల
నర్చించి రెండవ♦యామంబున నరుండు, తనకోర్కె ఫలియించు♦నననఁగ నవుడె
పాడియావైనను బలుమూపురము గల్గు, వృషభమైనను మంద♦ వెడలెనేని
వానలు గురియు న♦వ్వారిగాఁ గడు లెస్సఁ, బండు సస్యంబులు ♦ బహువిధముల
తే. మేదినీస్థలి నగ్గస♦మృద్ధి గలుగు, నఖిలజనులకు నారోగ్య♦మతిశయిల్లు
వాంఛితార్థంబు లీడేరు♦వరుస మఱియు,నృపుల కాహవ మనఁ జాల♦రెట్టఁ డిలను
ఉ. ఆల గమి న్నరుండు తగ♦నర్చనఁ జేసినవేళ నెట్టనై
చాలఁగఁ గుంటిగ్రుడ్డియును ♦ జాపిరిబొందినబక్కయాత్మఖే
దాలసవృత్తి నెద్దయిన ♦ నావయినన్ గమిబాసి వచ్చినన్
గూలుఁ దెవుళ్లచేతఁ బ్రజ♦కుంభిని వానలు లేవు తన్మహీ
పాలుఁడు హానిఁ జెందు నని ♦ బాగుగ రెట్టఁడు మేదినీస్థలిన్. 3573
గీ. వేడ్క నావుల నర్చించు♦వేళ నలుపు, నెఱుపు గల గొడ్డుటావు దా♦నెసఁగమంద
వెడలెనేనియుఁ గొద్దిగా♦వృష్టి గురియు, రచితసంస్కృతవేంకట♦రాజచంద్ర.

రెట్టమతశాస్త్రము, ఆ 1 ప 65-67.

—♦ వృక్షపుష్పఫలలక్షణములు. ♦—

గీ. అవనితంగాడు రేలయు♦వనము కుసుమ,పూచెనేనియు ముద మగు భూమిప్రజకు
నరిని బూచినద్విజులకు♦త్పలము పూయ,క్షత్రియులకంద్రుజయము వేం♦కటనరేంద్ర

గీ. జమ్మి చంద్రులం గాచినఁ♦ జాలపంట,గలుగు వేములు లెస్సగాఁ♦గాచెనేని
రోగములు లేవు ప్రజలకు♦భోగ మమరు, మిహిరసంకాశ వేంకట♦మేదినీశ.

సీ. కనుగొన మోదుగు♦కాయలో గింజలు, గట్టిగా మూడు జా♦పట్టెనేనిఁ
గ్రమముగా నార్ద్రాది♦కార్తులు పదువాల్గు, నన్నియు వర్షించు♦నదియె గాక
మొదటిగింజయయున్న♦మొదటికార్తులయందు, నడిమిగింజయయున్న♦నడుమిమీఱ
నడిమికార్తులయందుఁ♦గడగింజ యుండినఁ, గడకార్తులందును♦గలుగు వాన

తే. అందు నేగింజ కడుకొంచె♦మయ్యెనేని, తబకరైయుండెనేని త♦త్కార్తులందు
నల్పవర్షంబు గురియునం♦డార్యజనులు, కాంతినిర్జితచంద్ర వేం♦కటనరేంద్ర.

సీ. మఱ్ఱి మొద్దిమ నిప్ప♦మారెడు నేరేడు, మెంతి గోధుమలును♦మినుము యవలు
కవిసియు నడవిలోఁ♦గలచెట్లు గాచిన, రెట్టిఁ దల్ప మునెను♦బృథివిఁ బంట
కొడిసె బూచిన దు♦బోడము భూజనులకు, కడిమి గాచిన వా♦కడమ యగును
జీడి గాచిన భీతి♦ సిద్ధించు వాగకేసరులు గాచిన వాంతి♦ సంభవించు
బిల్లి గాచిన నగ్ని♦భీతి సంఘల్లును, వెలగ గాచిన గాలి♦ గలిగియుండు
బుడమలు గాచిన♦ భూమిపాలకులకు, దళవాయులకును ప్ర♦ధానులకును

తే. దళములకుఁ జాల నన్యోన్య♦కలహ మొదవు, నేది బాగ్దుగ దిరిసెన♦పూచెనేని
పంట లల్పంబు లనియెంచ♦ ప్రాజ్ఞుఁ డగుచు,నేర్పుమీఱఁగ రెట్టిరఁ♦దర్పుఁడిలను.

రెట్టమతశాస్త్రము. ఆ 1 ప ౫౯–౬౪.

—♦ మేఘవిషయము. ♦—

క. తరువులవలె మేఘ మున్నను, విరివిగఁ దళుకెచ్చి తెల్ల♦విధముగ నున్నన్
ధరవర్షప్రదమగునని, గురుతరముగఁ బల్కె నయ్య♦ క్రూరవిదారా.

సీ. మఱియు మేఘము జూడ♦ మంచంబువలె కుంభి, కుంభంబురీతి సిం♦గంబుకరణి
చామరంబులరీతి♦ చంద్రబింబముసొంపు, గోపురంబులు వెండి♦కొండలగతి
కొలనులు చెఱువులు♦ గొడుగులు మకరముల్, దేవవిమానముల్♦ దీటుగాను
శృంగారవనములు♦ చెఱువవా కత్తుల, విధము శంఖచయంబు♦ వృషభములుగఁ

ఆ. గణిమి రాశిపాళి♦గతిఁ గానుపించిన, వర్షమునకు హేతు♦వగుచునుండు
గావఁ దెలియుమిటులఁ♦గడుఁ ప్రేమనని పల్కె, సుఖమొసంగు మయ్య♦నుబ్బరాయ

సీ. అరుణమేఘంబున ♦ నల్పమౌ వానయౌ, మేఘంబు గిరులందు ♦ మేయుచున్న
మెఱుపు గాన్పించిన ♦ ధరను వాయువ్యమం, దీశాన్యమందున ♦ దిటవుగల్గు
మెఱుపుతోఁ గూడియు ♦ మతిభానుఁ డుండెంగ, బూర్వపశ్చిమదిశల ♦ బూర్తిమీఱ
మెఱుపు గలిగి హోమ ♦ మేఘంబు గానున్నఁ, దటతటగతిమబ్బు ♦ పరగదానిఁ
ఆ. గాంచ దానిపైనఁ ♦ గాంచనవర్ణమై, మేఘమున్న వర్ష ♦ శ్లాఘనీయ
మైనహేతువనుచు ♦ వైనంబుగాఁ బల్కె, సుఖమొసంగు మయ్య ♦ సుబ్బరాయ.

రెట్టమతశాస్త్రము. ఆ 5 ప 39—41.

— ♦ ఉఱుమువిషయము ♦ —

ఆ. బండి బాఱు విధము ♦ దండి పందులు రొప్పు, కరణి ఘంటరథము ♦ ఖరములధ్వని
గాను నుఱిమెనేని ♦ వాన శూన్యంబని, పలికె గురువరుండు ♦ పవనభక్ష. 3582

రెట్టమతశాస్త్రము. ఆ 5 ప 42.

— ♦ మెఱుపువిషయము ♦ —

సీ. వన్నెపరిత్యక్తమై ♦ వడిమీఱ మెఱసిన, వాయువు ప్రబలును ♦ వాన యొసఁగ
నెఱుపుగా మెఱుపంగ ♦ వర్షంబు దగరాదు, కలహము లొనఁగూడు ♦ గలవు మిగుల
విసువు వాయదరి ♦ వసువుగాఁ దోఁచిన, వర్షంబు మించునీ ♦ వసుధలోన
దిరిసెన ముకుళపు ♦ తెఱఁగున రాకేంపు, విధము మెఱ్ఱఁగ వాన ♦ విస్తరించు
ఆ. పొంగుతవుడు భసిత ♦ పోలిక మెఱసిన, వెనుకఁ జిక్కు వర్ష ♦ మనువుపడును
యిట్లు దెలియఁ డనుచు ♦ నిలలోనవినఁబల్కెఁ, జూడు మయ్య కరుణ ♦ సుబ్బరాయ

— ♦ విత్తనములు చల్లుట ♦ —

గీ. హస్త మృగశీర్ష మఖలనుం ♦ బాధగిష్ఠ, రేవతీ తార నుత్తరా ♦ త్రితయమునను
ధరణి విత్తిన ధాన్యముల్ ♦ తగ ఫలించు, నిశ్చయం బిది వేంకట ♦ నృపవరేణ్య.
గీ. రూఢి పుష్య పునర్వసు ♦ రోహిణులను, మహిని విత్తిన వరియఁ జా ♦ మయును నెసఁగు
వరయ మూలన్గమున విత్తి ♦ నట్టి పైరు, లన్నియు ఫలించునని రెట్టఁ ♦ డధికముగను.
గీ. సరగ పుబ్బను విత్తిన ♦ సమసిపోవు, నార్ద్ర విత్తినఁ బెవులుచే ♦ నణఁగిపోవు
చిత్త విత్తిన వేవేగఁ ♦ జెడును మిడుతలనియె రెట్టఁడు సకలవి ♦ ద్యావిమండు.
గీ. హస్తనక్షత్రమున పెస ♦ లార్ద్ర నువ్వు, లమర నలమూలతారక ♦ యందు కంది
యును ననూరాధ నూలు వి ♦ త్తిన ఫలించు, వినుము వేంకటనృపవర్య ♦ వినుతశౌర్య.
క. అల యశ్వినిని పెసగిలు, నల పూర్వాషాఢలోన ♦ నలచందలు దా
ళలఘాఁ గూడఁగ విత్తిన, ఫలియించును వేంకటాద్రి ♦ పార్థివతిలకా. 3583

క. కోరికయుత్తరయందుం, బూరాభను మూల రోహి♦ణుల రేవతిలోఁ
బైరులు బెట్టుట యుత్తమ,మారసి చూడంగ వేంక♦టాద్రిన్నపాలా.

క. మతియుత్తరయనురోహిణి, వరుస ననూరాధనంత్య ♦ వరబుధముసన్
ధర జొన్నపైరుఁ బెట్టుట, కర ముత్తమ మనెను రెట్ట♦కవివరుఁ డధిపా.

గీ. అశ్విని ధనిష్ఠ శతతార ♦ యా శ్రవణము, మతి పునర్వసు లెంచంగ ♦ మధ్యమములు
బృగ్వలోపలఁ బైరులు ♦ పెట్టఁగును, నిజము కొండ్రాజువేంకట ♦ నృపవరేణ్య.

గీ. జ్యేష్ఠయు విశాఖ కృత్తిక ♦ చిత్త యార్ద్ర,భరణి పూర్వత్రియంబునఁ ♦ బైరు లిడుట
నరసిచూడంగ నిష్ఫలఁ♦బనఁగఁబరగు,వితతనయసాంద్ర కొండ్రాజు♦వేంకటేంద్ర.

సీ. తొలుతగంధాక్షతల్ ♦ ధూపోపహారముల్, గొబ్బుజడ్డిగమున ♦ గొసఁగవలయు
హర్షంబుతో జొన్న♦లాదిగా ధాన్యముల్, విత్తిన ఫలియించు ♦ వెలితిలేక
విత్తుచుండెడివేళ ♦ వేగపగ్గంబైన, మోకులైనను వెస♦మురిసెనేని
తొమ్దులు రొప్పగ ♦ నెద్దులు పడెనేని, యలపంటరాచకా♦ర్యములచేత

తే. జెడును మునుయెద్దు పడినదో♦షంబుచేత, చోరులకు నైన యనువునఁ ♦ జేరఁగాని
తగులునాకాశ్రుతమ్మున ♦ దళము మీఁదఁ, గల్గుహానియనెను రెట్ట♦ఘనుఁడు మహిని.

సీ. విత్తుచుండెడివేళ ♦ విను పైడికంబెదా, పలరొప్పి నిలిచిన ♦ వలపటికిని
గాడిదముంగిస ♦ కాకంబు వోయిన, శునకంబు వామది♦క్కునఁ జనినఁ
జెలఁగి పుణ్యాంగనల్ ♦ సేసలుచల్లిన,ముదమున వేదముల్ ♦ చదువుచున్న
విత్తెమునప్పుడు ♦ వృషభంబు లెడముగా, జాలువాటిన మతి ♦ చాలు దిరిగి
వచ్చువో నెద్దులు ♦ వలపల దిరిగియు, వచ్చిగీములుజేర♦వచ్చుతతిని
ధాన్యంకుంబురొప్ప నవ్వారిగాఁ బై రవశ్యంబును ఫలియించు ♦ చక్కఁగాను

తే. రెట్టకవివర్యుఁ డీరీతి ♦ మట్టుదెలిసి, గట్టిగాఁ బల్కె నిలలోన ♦ దిట్టఁడనుచు
సరసు లెల్లను విని చాల ♦ సంతసింప,నర్థికల్పకవరవేంక♦టాద్రివర్య.

—♦ వరిచేనుకోత ♦—

సీ. కోరిపండినపంటఁ ♦ గోయఁ బోయెడువేళ, వలపటఁ గాకంబు♦వచ్చి మతియు
బట్టకట్టిన యమ♦భాగంబునందునఁ, జేష్టలు గావింపఁ ♦ జేనికట్లు
మేటియేనుంగులుం ♦ మించుటద్దంబులు, ననఁటికంబంబులు ♦ నట్లు పూర్ణ
కలశంబులును వన్నె♦గట్టినకోకలు, వీక్షింప ధాన్యసు♦వృద్ధి మతియు

తే. నట్టి ధాన్యంబు లలుటు♦లంతలేక, యిల్లు చేరును గాఁపుల ♦ కింపు విరాజి
రసికమందార షెడతిమ్మ♦ రాకుమార, వేంకటక్ష్మాప సర్వది♦గ్విన్నతభూప. ౭౬౪౬

గీ. వైరుఁ గోయ, బోవ ♦ బాటింప విధవ కుం, చేలు నన్ని కనకు ♦ తెలిక జాతి
వారిఁ జూడ రేని ♦ వారికి నాపంటు, దక్కు దనిరి శెట్టి ♦ కుక్కుడు మిాఱ.
శెట్టిమతశాస్త్రము. ఆ 3 ప 2-28.

—♦ గ్రహణము ♦—

సీ. ఫణిరాజు తల్పంబు పైఁ బద్మనాభుండు, తిన్నగా శయనించు ♦ వన్నెఁ దెగడి
తనరు శ్వేతద్వీప♦మున గాఢతమి నొక్క, దెసనుండి పర్వేదు ♦ పస హసించి
క్రమమునఁ బున్నాగు♦చ్ఛము మిాఁద మగతేటి, మొత్తంబు ప్రాలెడు ♦ వత్తుమిాతి
హిమశైలతుంగశృం♦గమున నీలాభ్రింబు, పర్యాయమునఁ గప్పు♦భాతి మెఱసి
గీ. సారకర్పూరడిండీర ♦ హారహీర, తారకోదారధవళాంశు ♦ వారకలిత
నీరజారాతిబింబము♦న్నదరి రౌద్రగతి గ్రసించెను రాహు వ♦క్కాలమునను.
హంసవింశతి. ఆ 5 పద్య 313.

సీ. ఉత్తరాషాఢయు ♦ నుత్తరాభాద్రియు, హస్తపునర్వసు ♦ లశ్వినియును
చిత్త నుత్తరయును♦ జెలఁగు నీయేడుతా, రల వాయుదిశనుండి ♦ గ్రహణమైన
నసులకుఁ జిన్నవాం♦డ్రకు వ్యాధి గల్గును, ధాన్యంబు దఱుగు యు♦ద్ధంబు లగును
కోపంబు బహుళంబు ♦ కొంచెమౌ వానయుఁ దర్కించి చూడంగ ♦ ధరణియందు
తే. సరవి నీచెప్పినట్టిదో♦షములలోన, నొక్కటైనను గల్గిన ♦ నుర్వియందు
నత్యుదగ్రతఁ బతుతప్రి♦యంబులోన, ననిరి శెట్టిఁడు సకలవి♦ద్యావిదుండు.
శెట్టిమతశాస్త్రము. ఆ 3 ప 44.

—♦ అశ్వలక్షణాదులు. ♦—

క. పెట్టిన మొదవిరదంబులు, బుట్టిన నొకయేడు నడిమి♦పళ్లను నొవరం
బుట్టినరెండేడులు తుద, బుట్టిన మూడేళ్లు నిట్టి♦పసవడి నడచున్.
గీ. ఈనవవ్యంజనంబులు♦యిట్లు నడువ, నెలమి యిరువదియేడేండ్లు♦యింటిలోనఁ
దొలుత నైదేండ్లు గూడగ తురగమునకు, నరయ ముప్పదిరెండేండ్లు♦యాయువయ్యె
క. ఖురిపులు పది యశ్వజాతికి, నవితర్కువరైనతురగ♦మల్పాయువగున్
సవరించుబతి కరిష్టము, సవరించరు గానబుధులు♦సహియించరుగా. 3601
క. బాహులను సుళ్లుగలిగిన, బాహావర్తంబులండ్రు ♦ ప్రభులకు నెపుడున్
బాహులను దొడుగ తొడవులు, ఆహవమున జయము నొసఁగు♦నరిబలశ్రేవి.

క. పరగిన మోముమున నాలుగు, చరణంబులు తెలుపు గలుగ ♦ జయ మొసగు నరే
శ్వరునకు నత్తురగం బిల, ఖరకరనిభ తేజ పంచ♦కల్యాణి యగున్.

క. నాలుగుకాళ్లుం గొనచెవి, వాలము వదనము విశాల♦వక్షము తెల్పై
క్రాలునది యష్టమంగళి, నేలినపతి యేలు ధరణి♦నేలినపతులన్.

క. పట్టముక్రియ ఫాలంబున, నెట్టనమున సుళ్లు మూడు♦నేర్పడియున్నన్
గట్టుము హయమును శాలను, సృష్టికి బతి యతఁడు సుప్వో♦స్థిగమతిఁ దలఁపన్.

క. కుత్తుకసుడిగలతురగము, చిత్తజనిభుడైననేమి ♦ సిద్ధము దలఁపన్
ఉత్తమపురుషులు విలువరు, నిత్యంబును జాఢజముని ♦ నిలయము కేఁగున్.

క. పట్టుగ గోడిగ నేక్రియ, సృష్టీశ్వర వెనుకపదము ♦ సితమై యున్నన్
పెట్టనమూత్రిము విడిచను, బుట్టువుదోషంబులందు ♦ బొల్లరిలేమిన్.

క. వెన్నున సుడిగల తురగము, కన్నంతనె విడక యెక్క♦గడగుట యొల్లన్
మున్నగొని బ్రహ్మరాక్షసుఁ, డున్నమహీజంబు నెక్క♦నుబ్బుట దలఁపన్.

క. మునుచెంపలగోమజములు, గనుపట్టుహయంబు నెక్కఁ♦గడఁగుట యవిలోఁ
దనభటులఁ దాను తథ్యము, నెనుబోతును బ్రియముతోడ♦నెక్కుట కృష్ణా.

సీ. అశ్వంబునకుఁబర♦మాయువు ప్రమాణము, పదులుముప్పదిరెండు♦వత్సరము లవి
పరమాయువందులోఁ♦బదియవభాగంబు, తనరారు నొకదశ♦యనఁగఁబడగు
మూడేళ్లు రెణ్ణెళ్లు♦మూన్నాళ్లుదివసంబు, లొకదశకలదిరై♦యొప్పుచుండు
నత్తెఱంగునదశ♦లయిదును రెండును జెవులుండినన్నియ♦ క్షేత్రములను

గీ. పదిలమైదశాక్షేత్రంపుబద్ధతులను లావణంబులునున్నట్టి♦లాగెఱింగి
చెప్పఁగాఁదగువత్సలమొప్పుగాగ, రాజదేవేంద్రయాభళి రాజచంద్ర. 3610

గీ. గార్ధభంబు క్రోతి♦కరణిని మతిసల్ల, గాకిపగిది జంబు♦కంబుజాడ
నూరఁబడిభాతి ♦ నప్త్రింబువిధమునఁ, గడఁగి తపము సేయఁ ♦ గాంతిఁ జెలఁచు.

అశ్వశాస్త్రము.

వాస్తులక్షణాదులు.

సీ. ఊసరభూముల♦నూరికి నడుమను, గోణదేశంబుల ♦ గుంటపట్ల
నీళ్లుపారెడుచోట ♦ నింపితంబగుతావు, పరగంగ గుడినీడ ♦ బాటనేలఁ
బుట్టలెట్టెడుచోటఁ♦బెట్టుబొందెడుచోట, గోగణంబులు మంద♦గూడుచోటఁ
దగ్గెరనపుణార్కుఁ♦తనయుఁడుదెసలను, శిలసమీపమునందుఁ ♦ క్రౌతభూమిఁ

ఆ. దేసె నెయ్యి పెరుగు ♦ మీను రక్తంబును, శవము పిట్టకంపు ♦ లవణరసము
తగదు యిండ్లఁగట్టఁ దధ్యంబు నరులకు, వాస్తుశాస్త్రమతము♦వారిజాక్ష.

——♦ మాసఫలలక్షణములు. ♦——

సీ. చైత్రంబు ధనహాని ♦ జయము వైశాఖంబు, జ్యేష్ఠంబు మృతభీతిఁ♦జేయు నిజము
ఆషాఢమునఁ బశు♦హారణంబు శ్రావణంబున భృత్యసంతతి♦ మొనయఁ జేయు
భాద్రపదంబున ♦ బహురోగములు నొందుఁ, గలహ మాశ్వీజఁజేయుఁ♦ గార్తికంబు
శ్రీపదంబగు మార్గ♦శీర్షంబు భయమగు, నల పుష్యమునఁ జెందు♦వహ్నిభయము
గీ. భాగ్యకరమగుమాఘంబు ♦ ఫాల్గునమున, రత్ననాశంబుఁజేయు ప్ర♦యత్నమునను
అధికమాసము క్షయమాస♦మశుభదంబు, లనుచుఁ జెప్పిరి మునివరు♦లబ్జనాభ.

——♦ శంకుస్థాపనలక్షణములు. ♦——

గీ. శంఖుసంస్థాపనంబును ♦ జేయుటకును, శుక్లపక్షంబులోనెన్న♦శోభనంబు
సంపదిక్తలుదర్శయు ♦ సప్తకారి, సౌమ్యగురుశుక్రవారముల్ ♦ సౌఖ్యదములు
గీ. శతభిష శ్రవణోత్తరా♦షాఢహస్త, రేవతి స్వాతి రోహిణి ♦ మృగశిరాశ్వ
యుత్తర పునర్వసు ధనిష్ఠ ♦ చిత్త పుష్య, లలర నిశ్వేధవైశంకు ♦ నిలుపుతరిని.
గీ. శంకుస్థాపనసంభవ♦సంగతులకు, మొదటిజాముత్తమము రెంటు♦ముదముమూడు
నధమమగు శాల్గిటను సంధ్య♦లందు రాత్రి, లందు నింద్యము వాస్తుసి♦ద్ధాంతమధవ.

——♦ మాసక్రమవాస్తుపురుషస్థితి. ♦——

సీ. ఉర్వి భాద్రపదాశ్వ♦యుజ కార్తికంబుల, నల వాస్తుప్రాగ్దిశ♦తలగ డొను
మార్గశీర్ష ము పుష్య♦మాఘమాసంబులు, దక్షిణశిరసుఁడై♦తనరియుండు
వరుస ఫాల్గునచైత్ర♦వైశాఖములయందు, బడమటితలగడై♦పవ్వళించు
సగవి జ్యేష్ఠాషాఢ♦ శ్రావణంబులయందు, నుత్తరశిరసుఁడై♦యుండునెపుడు
ఆ. వామశాయి యగుచు♦వర్తించు నిరతంబు, నతని దృష్టి పథము♦నందు నిండ్లు
గట్టిరేని మృత్యు♦ఘనరోగములఁజెందు, శిరమునందు వెనుక♦సిరులు కృష్ణ.

——♦ పక్షఫలము. ♦——

ఆ. శుక్లపక్షమునను♦శుభములు సేకూరుఁ, గృష్ణపక్షమైనఁ♦గీడుఁ జేయుఁ
బక్షములను రెంటిఁ♦బరికించి గృహములు, గట్టిరేని సుఖము♦గలుగుఁ గృష్ణ.

—— తిథిఫలనిర్ణయము. ♦——

ఆ. నందతిథులయం ద♦నర్థమౌ నర్థంబు, భద్రతిథులయందు♦బంధనంబు
దర్శరిక్తలందు♦దప్పమృత్యువు, పూర్ణజయలకు శ్రమముఁ♦బొందుఁ గృష్ణ. ౩౬౧

ఆ. శుప్తపాద్యమై◆శోకంబు సంధిల్లు, రిక్తదినములందు◆రిక్తఁజేయు
దశ్యయంమునకు◆దప్పదు మృత్యువు, కడమదినములందు◆గలుగు శుభము.

—◆ వారఫలము. ◆—

గీ. అర్కకుజవాసరంబుల◆నగ్నిబాధ, సొరిది సోమవారంబున◆కొరతవుగలుగు
సౌమ్యగురుశుక్రవారముల్◆సౌఖ్యదములు, శనిదినముతస్కరభయంబు◆సరసిజాక్ష.

గీ. శుక్రసోముని వారముల్◆శుభకరములు, బుధబృహస్పతివారముల్◆పొసఁగుధనము
సూర్యభౌములవారముల్◆శోకకరము, శనిదినము తస్కరభయంబు◆జలజనాభ.

—◆ నక్షత్రఫలము. ◆—

గీ. శతభిష ధనిష్ఠ పుష్యమి◆స్వాతిహస్త, చిత్తమృగశిరహరియుత్త◆రాత్రయంబు
మైత్రరేవతిరోహిణు◆లాత్రిశుభము, లిండ్లకారంభతారక◆లివిముకుంద.

సీ. రూపింపనశ్వని◆రోహిణి మృగశీర్ష, లలపుష్య హస్త చి◆త్తానురాధ
లాషాఢిమైనుత్త◆రాషాఢ విష్ణువు, ల్నరవి ధనిష్ఠయు◆శతభిషంబు
లనఁదగు నీతార◆లత్యుత్తమంబులు, యుర్వి నార్ద్ర పునర్వ◆సూత్తరములు
పరగజ్యేష్ఠోత్తర◆భాద్రరేవతులవి, మధ్యమతారలు◆మఱియు భరణి

గీ. వహ్నియామ్యమఖలుపూ◆ర్వత్రియంబు, లెలమి స్వాతివిశాఖమూ◆లలకుబడియు
నధమతారలు నిత్యంబు◆లనఁగఁదగును, వాస్తుసిద్ధాంతమార్గము◆ల్వారిజాక్ష.

—◆ లగ్నఫలము. ◆—

క. స్థిరలగ్నము లుత్తమములు, చరములు వెస మధ్యమములు◆చర్చింపంగా
ధరయందు ద్విస్వభావము, లరయ నిషేధంబు లండ్రు◆నార్యులు కృష్ణా.

—◆ శల్యపరీక్ష. ◆—

క. కలహామగుఁ బెంకు లుండిన, వెలిమిడి రోగంబు బుట్టు◆పేదఱికము బొ
గ్గులు మృతిని కట్టెలున్న, జ్వలితము కులనాశనంబు◆శల్యము లభవా. 3626

సీ. భూశోధనములేక◆పూని గృహమ్ములు, గట్టియుండినఁ జెందు◆నట్టిఫలముఁ
దెలిపెదఁ బశువులఁ◆గలిగియుండియు నింటఁ, బాడిలేకుండిన◆బాలశల్య
ములు దూర్పుదెసనుండు◆నిలపతు లేపార్థ్రు, కోపంబుఁ జేసిన◆గుఱ్ఱమెముక
లాగ్నేయమువనుండు◆నహరహంబుజ్వల, తాపముల్గల్గిన◆దంతిశల్య
ములు పండు దక్షిణం◆బున బూరంబులచేత, నుడిబడియుండిన◆నుకర్షశల్య

ముఖునుండు రాక్షసు♦వలను నెక్కను నశ్వవృషభాద్రోపమూర్తులు ♦ మించి చేని
వృషభశల్యములుండ♦వెసఁబక్షి యంబున, గ్రామంబులో బహిజ♦ [illegible]
యూరు వెడలుమంచు♦బోరిన గార్దభ, శల్యములగ్నుల♦స్థలిని [illegible]
సర్ధ వాశనముప్రి♦త్యహాము [illegible] మేష, శల్యము లుండు [illegible]
పొరుగు లెప్పుడు చాల♦బోరుచుండిన గాని, ఈశాన్యమున శ్వాన♦మెముక [illegible]
నింటిలోఁ గలహంబు♦యేహాద్దుఁగలిగిన, [illegible]

గీ. ఇదివిచారింపవలసిన♦[illegible], నాటు [illegible]
త్రవ్వి యదితీసివేయఁ గ♦ర్తకు లభించు, [illegible]

—♦ జలగతిలక్షణము. ♦—

సీ. అన్యగేహజలంబు♦లాత్మగేహంబున, [illegible]
దనయింటిలోనికి♦[illegible], [illegible]
నాగ్నేయమున వ♦ర్ధహాని సంపాదించు, మెఱసిదక్షిణమున♦[illegible]
శాతుసేకుని దెస♦రాజభయంబగుఁ, బశ్చిమంబునఁగీడు♦[illegible]

గీ. బవనుని దెసనష్టి♦పశువుల కెప్పుడు, ధనదుని దెసఁ గల్గు♦ధనసమృద్ధి
శివుని కోణమందు♦శివకరంబగు నింట, నింకె [illegible]

—♦ [illegible] —

ఆ. చండ్రి బట్టగణము♦చందనం బిను [illegible]
[illegible] గణము కడిమి [illegible] బిల్లు. [illegible]

ఉ. తేనెలు బెట్టుమ్రాఁకులును♦దేవర ప్రాఁకులు రచ్చ [illegible]
మానులు నిల్చుమ్రాఁకు లొర♦ప్రాఁకులు మూలి కెలున్న ప్రాఁకులున్
నేనుగు గట్టుమ్రాఁకులును♦[illegible] గెలు జుట్టుమ్రాఁకులున్
మానుగ వీర్ణ మ్రాఁకులును♦మంచివి కావు గృహంబుఁ గట్టఁగన్. [illegible]

సీ. తాంద్రగుంపెన చిల్ల♦తపసి బూరుగు వేప, [illegible]
ఆగిశ యేరండంబు♦ఆరెవ [illegible], [illegible]
[illegible] జువ్వి♦మామిడి జెము డిప్ప, చెన్నంగి యుసిరికె♦చింత వెలగ
యూడుగ [illegible], [illegible] పెద్ద♦మాను వేము

ఆ. అన్యఖండితంబు♦లారయ శల్యంబు, తెలమి మూలములను♦గలపవలదు
ఖదిర [illegible] దక [illegible]♦గంటకద్రుమములు, [illegible].

గీ. మాను కాటు పెట్టి♦ మంజిష్ఠ కలరవ, తైలగుడపిళంగ♦ మేకపిల
కాంతులున్న గన్న♦ గాళి తేలు మరాయి, యముముసామునిహ్వఁ♦దగదు కృష్ణా.
క. భూజములునజుకుతతిని, భ్రాజితముగ దక్షిణమున♦ బశ్చిమమున బల్
రోజాచుఁ బడినను గీడగు, రాజితముగఁ మార్పనుత్త♦రముల శుభంబుల్. 3633

మాసద్వారనిర్ణయము.

మ. మును దా శ్రావణికంబునందు భవనం♦బుల్ గట్టిం దూర్పది
క్కునయి నాకిలినిల్పి కార్తికమునం♦బొందనద్దక్షిణం
బున సమ్మార్గమునందు బశ్చిమదిశన్♦బొంచింప యుక్తంబగున్
జను వైశాఖమునందు నుత్తరదిశన్♦శాస్త్రోక్తి సర్వేశ్వరా.

చోరాదిఖండిక

ఆ. వైరిచోరరాజ♦వహ్నిభయంబుల, వలన బయలు జేయ♦ వెలయు గండి
కెలమి లక్షణంబు♦వలదు గూఢంబుగా, వలయుచోట నిలుప♦వచ్చుఁ గృష్ణ.

ద్వారబాధలక్షణాదులు.

గీ. సప్తతాళోన్నతంబు నె♦దంగ దిగ్రితాళ, మాయతము ద్వారబంధంబు♦లందుఁదగును
నిడుపుతొమ్మిదిపాళ్లను♦వెడలు మైదు, పాళ్లతోనైనఁ దగు ద్వార♦బంధమభవ.
గీ. దాసవులు రెంటు ద్వారబం♦ధంబు తగదు, మంచమునమూఁడుజాతు ల♦మర్పరాదు
తలుపు సరిపల్కలయియున్న♦దగదటండ్రు, తోడరి దూలమున నడుమున♦నడువరాదు
గీ. బయటివాకిలి కెదురుగాఁ♦బరునియింటు, వాకిలియు గోడమూలయు♦వైర మొదవు
యింటిలోనైన వాకిలి♦కెదురుగాను, గోడమూలయు గంబముల్♦జూడరాదు.
క. పట్టుతలన్ ద్వారంబును, పట్టునతగ్గయినచోట♦నిలయంబు వెసన్
గట్టిన మేలుదొలంగును, కొట్టము పెనుగాడినిడివి♦గూడదు నడవన్. 3639
గీ. మూలతలవాకిళ్లైయున్న♦మేలు దొలఁగు, కొంచమైయున్న బాధవైనఁ♦గూడదండ్రు
యెదురుగా వాకిటను బరు♦నింటిదీపకాంతి లోఁగిట వెలుఁగ రో♦గప్రదంబు.

దూలములు

సీ. తనయమూర్ధ్వాదిప్ర♦దక్షిణంబుగ దూలములు చౌకములుగూర్చ♦వలయునప్పుడు
ఆగ్నేయమునను మూ♦లాగ్రసంయోగంబు, మూలంబు మూలంబు♦మొనయు దైత్య
దిక్కునఁ బవమాన♦దిశ యగ్రమూలసంఘటనంబు నీశాను♦కడను బొల్చు
నగ్రమగ్రమునీని♦కభిధానములు తూర్పు, గజమైనబోదు భా♦నుజునికి దను

గీ. వృషముపడమటనుత్తరం ♦ బెనయునజము, గజముపై పోతు పోతుపై ♦ గడచు శ్వానము
వృషభగజములపైనజం ♦ బెసంగు వరుస, తెలిసిదూలములెత్తగా ♦ వలయుఁ గృష్ణ.

గోడలప్రమాణము.

మ. పదిజేనల్ పొడవైనగోడ ద్విజభూ ♦ పాలప్రశస్తంబు తొ
మ్మిదిజేనల్ మఱి వైశ్యశూద్రులకు నె ♦ మ్మి న్సంకరశ్రేణి కె
న్మిదిజేనల్ మఱివీటికెక్కువయినన్ ♦ మేలొందు లోభంబు చె
ల్లను మందంబిడ మూరెడాది తగు నీ ♦ హస్తాంతపర్యంతమున్.

గోడపెట్టెడులక్షణము.

క. పడమరను గోడ బెట్టఁగ, నెనయఁగవృత్తిక గ్రహింప ♦ నీశాన్యమునన్
దనరుచు మూరెడుకీలును, నొనరిచి మఱి గోడ బెట్టు ♦ నుచితము కృష్ణా.

గోడవిరిగినందుకు.

క. పేలికగ గోడ బెట్టఁగ, క్రీలిన దస్కరభయంబు ♦ వెలినీగినచో
నాలములో విరిగిన నిల్లాలికి భయమగు నటందు ♦ రార్యులు కృష్ణా.

కిటికీలు.

క. నానావిధహర్మ్యములకుఁ, బూనఁగఁదగు చిత్రకములు ♦ పొలుపుగ చుట్టున్
మానుగ గృహస్థులిండ్లకు, భానుజదిశఁ బశ్చిమమునఁ ♦ బరగు గవాక్షుల్.

గృహోన్నతసూత్రము.

గీ. దూలమునకును భూమికి ♦ నూలు పట్టి, ఎన్నియంగుళులగునవి ♦ యెనిమిదింట
పాలుగొని శేష మాయము ♦ ల్వరగునందు, బేసులు శుభంబు సమలందు ♦ పెరయుగీడు

గీ. తల్లి దండ్రియు నన్నలు ♦ దక్షిణమునఁ, బశ్చిమంబుననుండిన ♦ భద్ర మగును
ఉత్తరము తూర్పు జరుపంగ ♦ నుత్తమంబు, దక్షిణంబునుపడమర ♦ తగదు జరుప

అష్టభాగగృహలక్షణము.

మ. అరయన్ మజ్జనశాల తూర్పుదెసఁ బా ♦ కాగారమాగ్నేయమౌ
యరుతన్ సుప్తగృహంబు యామ్యమున న ♦ స్త్రాగారమౌ నైఋతిన్
గురియౌ భోజనశాల పశ్చిమమునన్ ♦ గోశాల వాయువ్యము
త్తరమందున్ ధనశాల శంకరుదెసన్ ♦ దేవాలయంబున్ దగున్. 4648

వివాహవేదిక.

గీ. వెనుక నిలుపును నాల్గుచే♦తులును నొకటి, పొడవు వేదిక యింటికి♦ మొదమదికను
చవికె యొనరించి సోపాన♦సరణిఁ గూర్ప, విభవము భాసంగు వైవాహ♦వేదియందు.

వివాహవేదికాస్తంభలక్షణము.

సీ. మ్యాసతిత్రయమున ♦ మిహిరుఁడు నెలకొన్న, హరునికోణంబున ♦ నమరవలయు
నళికత్రయంబున ♦ హరిదిశ్వుఁ డుండిన, ననిలకోణమునందు ♦ నునుపవలయుఁ
గలశత్రయంబునఁ ♦ గమలాప్తుఁ డుండిన, దైత్యకోణాదిగాఁ ♦ దలఁపవలయు
వృషభత్రయంబున ♦ నవ్వుల్దీధితియున్న, జ్వలనదిశాదిగా♦ దెలుపవలయు
గీ. ధరణి పరిణయవేదికా♦స్తంభసమితి, నిలుపుటకు వాస్తుశాస్త్రోక్త♦నిర్ణయంబు
గాక వేరొక్కవిధమున ♦ ఘాత మయిన, సంపదలు లేక హానియౌ♦ దంపతులకు.

నుయ్యిత్రవ్వుట.

సీ. ఈశాన్యమున వృద్ధి ♦ యేత్రాడు నపుడును, పొలుపొందు తూర్పునఁ ♦ గలిమిఁ జెందు
నాగ్నేయమునఁ బుత్ర♦హరణంబు గావించు, శమనుదిక్కున నున్న ♦ సతికి నష్టి
నిరుతిదిశయందు ♦ గానయు మృత్యుభయంబు, పశ్చిమంబునఁ గల్గు ♦ భాగ్యమెపుడు
వాయువ్యమున నచ్చు ♦ వైరులచే బాధ, యుత్తరాద్దిశయందు ♦ నల్పసుఖము
గీ. మధ్యమంబున గ్రహణంబు ♦ మడిసిపోవు, నవని నీరీతి దిక్కుల♦ నరసి త్రవ్వ
వలయు బావుల నిలయంగు♦ నెళవు దెలిసి, సుగుణులైనట్టి మానవుల్ ♦ నిగమవేద్య.

పొయ్యిని వేయులక్షణము.

గీ. వహ్నినక్షత్రమునఁ గుజ♦వాసరమున, లగ్నమున వైనసప్తమ♦రాశి యయిన
గుజుఁడు వసియించుతఱి హోమ♦కుండములును, బ్రాయిలు పొందింప♦ భాగ్యముల్
పొదలుఁ గృష్ణ.

మంచములకు, పీఁటలకు.

క. శయ్యాసనయత్నంబులు, చయ్యన రచియింపధ్వజవృ♦షభసింహములన్
సొమ్యంబగు నితరక్రియ, లొయ్యన రచియింపధ్వజమె♦యుత్తమము హరీ. ౩౬౫౩

కంచములు తోలిచి నీళ్లను చల్లుదిశలకు ఫలము.

గీ. ఎలమిభుజియించు కంచముల్ ♦ తోలిచి చల్లు, దిశలఫలమెత్తు సురపతి♦దిక్కు మొదలు
గాఁగఁ గల్మి రోగము హానిఁ♦ గనును మృతియు, తెవులు సిరి పగ ధనము భూ♦తియును గృష్ణ

శ్రీకృష్ణవాస్తుశాస్త్రము.

కృష్ణబలరాములబాల్యక్రీడలు.

సీ. జానుభాగముల హ◆స్తమ్ములు వీడ్వడ, నిడుచు డగ్గునఁ బోవ◆ఁగొంతనంత
నవ్వుల పద్యోద◆లంది జవ్వాడుదు,రాలక్రేపులతోఁక ◆ లలమిపట్టి
విడువ నేరక వాని◆వెనువెంట జరగుదు, రప్పంకములఁదుడు◆కడరఁ జొత్తు
రత్తి చన్నిచ్చుచో ◆ నిరుదెసఁ బాలిండ్లు, చేతులఁ బుణుకుచుఁ ◆ జేఁపుఁగలుగ
గీ. దూఁటుదురుగుఱ్ఱికక్రొగుఱ్ఱికక్రుకుఁదోరమగుచు, నాడుదురుముద్దుపలుకులవ్యక్తములుగ
గరములంఘ్రులు సల్లాప్పి◆కదలుపుదురు, రామకృష్ణులు శైశవ◆రతులఁ దగిలి.
సీ. గోవల్లభుఁడ నేను ◆ గోవులు మీ రని, వడి అంకె వైచుచు ◆ వంకయాడు
రాజు నేభటులుమీ◆రలు రండు రం డని, ప్రాభవంబునఁ బెక్కు◆పనులు పనుచు
నేఁ దస్కరుండ మీ◆రింటివా రని నిద్ర,పుచ్చి సొమ్ములుగొని◆పోయి డాఁగు
నే సూత్రధారి మీ◆రిందఱు బహురూపు,లని చెలంగుచు నాట◆లాడఁ బెట్టు
గీ. మూలలుఱుకును డాఁగిలి◆మూఁతలాడు,నుయ్యెలల నూఁగుఁ జేబంతు◆లొనర వైచు
జారచోరుల జాడలఁ ◆ జాల నిగుడు, శౌరి బాలురతో నాడు ◆ సమయమందు.

భాగవతము, స్కం. 10. పూర్వ. పద్య 289-305.

—◆ కృష్ణలీలలు. ◆—

సీ. కడవలపాలు స◆గము గలయంద్రావి, నీళులు దెచ్చి యా◆న్నిటను నినుచుఁ
బెరుగంతయును ద్రోలి ◆ పిదప బానలయందు, సరిపూర్ణముగఁ ద్రాచి◆ చల్లలనుచు
నేతులుగొనిపోయి◆ నెఱియ నిప్పులఁబోసి, పెనుమంటలొండొండఁ◆బనరఁ జేయుఁ
బెరువులోఁ బాలును ◆ బెరుపు వెన్నను వెన్న,చల్లను జల్ల యా◆జ్యమునఁ గలుపుఁ
గీ. దలుగు లూడ్చి పెయ్యలనెల్లఁ◆దల్లిచన్ను,గుడువవిడుచుఁగొన్నిటినలు◆గడలఁదోలు
మఱక దామెనకొయ్యలు ◆ పెఱికి పాఱ,వైచుఁగావళ్లయుట్లను ◆ ద్రవ్వి త్రెంచు.
చ. కలయఁగఁ బాలు పిండి పుల◆కండము వెన్నయుఁ బెట్టి యట్టులే
నలవడ వండితిం బలియు◆నాత్మజులుం బ్రియపడ్డ నాఁకగే
వలకులఁ బొంతిడించి యని◆యన్నియు నుగ్మలి నీతనూజుఁ డొ
ప్పులు పడ ద్రింగెఁ జోద్యమిది ◆ భూతము లున్నవిగాక కద్దుపశన్. 3658
క. మగఁడింక నన్ను సైచునె, దిగవిడుచుం జంపుఁగాక ◆ తెల్లముమదివ
మ్మగపుట్టునె యిదిచెప్పిన, మొగమాటనమనుపుచుండి ◆ మూసితి పజలా.

తే. ఆసఁగ వేత్రోత్క గొల్లల♦యమ్మ వినుము, బాసలోపల యవపిండి♦పంచదార
మొదవఁగలపిపూలను డాఁచి♦యుండ వచ్చె తినియు సంతయుఁ గృష్ణుండు♦ దేవరాణ

హరివంశము, ఆ 5.

క. బాలురకుఁ బాలు లే వని, బాలెంతలు మొఱలు వెట్టఁ ♦ బకపక నగి యీ
బాలుం డాలము సేయుచు, నాలకుఁ గ్రేపులను విడిచె ♦ నంభోజాక్షీ.

క. పడతీ నీబిడ్డఁడు మాకడవలలో నున్న మంచి♦కాఁగినపా లా
పడుచులకుఁ బోసి చిక్కానకడవలఁ బో నడిచె నాజ్ఞ♦గలదో లేదో.

క. మాపాపఁడు మాగృహముల, నాపోవఁగఁ బాలు ద్రావ ♦ నగపడకున్నం
గోపించి పిన్నపడుచులు, వాపోవఁగఁ జిమ్ముకొనుచు ♦ వచ్చెం దల్లీ.

మత్తకోకిల. పుట్టి పుట్టఁడు నేఁడు దొంగిలఁ♦బోయి మాయలు సొచ్చి తా
నట్టె యందక ఱోలుఁ బీఁటలు ♦ నొక్కప్రో విడి యెక్కి చే
వెట్టఁ జాలక కుండక్రిం దొక ♦ పెద్దతూఁటొనరించి మీ
పట్టి మీగడ పాలుఁ జేరలఁ♦బట్టి త్రావెఁ దలోదరీ.

క. ఆపం జని వీగలపెరుఁ, గోడక నీసుతుఁడు ద్రావి ♦ యొకయించుక తాఁ
గోడలిమూఁతిం జరిమిఁ, గోడలు మ్రుచ్చనుచు నత్త♦గొట్టె లతాంగీ.

క. వారిల్లు సొచ్చి కడవలఁ, దోరం బగు నెయ్యి ద్రావి ♦ తుది నాకడవల్
వీరింట నీసుతుం డిడ, వారికి వీరికిని దొడ్డ♦వా దయ్యె సతీ.

క. వేలుపుల మె నాకంబెను, వేలుపు మతి యెవ్వఁ డనుచు ♦ వికవిక నగి మా
వేలుపులగోడపై నో, హేలావతి నీతనూజుఁ♦డెంగిలిఁ జేసెన్.

క. వెన్నఁ దినఁగఁ బోడగని మాపిన్నని యడ్డంబు వచ్చి ♦ పిఱిఁదికిఁ దివియం
జన్నొడిసిపట్టి చీరెను, జిన్నికుమారుండె యితఁడు ♦ శీతాంశుముఖీ.

క. ఇమ్మగువ దన్న వాకిటఁ గ్రుమ్మరుచోఁ జీరి నిలిపి♦కొని పేరడుగం
గొమ్మవిఁ గఱచి పడిఁ జనె, నమ్మా యీముద్దుఁగుఱ్ఱఁ ♦ డల్పుఁడె చెప్పుమా.

క. చేబంతి దప్పి పడె నని, ప్రాబల్యముతోడ వచ్చి ♦ భవనము వెనుకన్
మాబిడ్డ జలక మాడఁగ, నీబిడ్డఁడు వలువ దెచ్చె ♦ నెలఁతుక తగునే.

క. ఇచ్చెలువఁ జూచి మురిచ్చిలి, యచ్చుగ నుతికించుకొనుచు ♦ నరిగెద నాతో
వచ్చెదవా యని యన్నాఁ, డిచ్చెలుతఁడు సుదతి చిత్ర♦మిట్టిది గలదే.

క. కొడుకులు లే రని యొకసతి, గడు వగవఁగఁ దన్ను మగనిఁ♦గాఁ గైకొనినం
గొడుకులు గలిగెద రని మైఁబడినాఁడిది వినుము శిశువు♦పనులే తల్లీ. 3672

క. తలఁగిన డాసెద దలమస, దలఁగక యీచెలికి వాఁడు • తల ద్రొత్తుఁగ నీ
తలఁగినచో డెయ్యది యని, తల యీ చెన్ నీసుతుండు • దగవె మృగాక్షీ.

క. వ్రాలఁగ వచ్చిననీసతి, చూలాలం దలఁగు మనుడుఁ • జూ లగుటకు నే
మూలంబు సెప్పు మనె నీ, బాలుఁడు సెప్పుదురె సతులు • పద్మేందుముఖీ. 3674

క. మగువా నీకొమరుఁడు మా, మగవా రటుపోవఁ జూచి • మంత్రోపమునకుం
దగఁ జీరి పొందు నడిగెను, జగముల మున్నిట్టి శిశువు • జననంబడెనే.

ఆ. నమ్మి నిదురవోవ • నాపట్టి మంచము, లేఁగతోఁకతోడ • లీలఁ గట్టి
వీథులందుఁ దోలె • వెలఁది నీకొమరుండు, రాచబిడ్డఁ డైన • నవ్వ చెల్లెఁ.

క. నాపట్టి పొట్టనిండఁగఁ, బైపడ నీపట్టి వెన్న • బానెం డిడినాఁ
డూపిరి వెడలదు వానిం, జూపెద నేమైన నీవ • మమ్ము లతాంగీ.

క. తెఱవ యొకతె నిద్రింపఁగ, నెఱిఁ గట్టినవలువ వీడ్చి • నీ టగు తేలం
గఱపించి నీకుమారుఁడు, వెఱచుచు నది పఱవ నగియె • విహితమె సాధ్వీ.

క. నాకొడుకును నాకోడలు, నేకతమునఁ బెనఁగఁ బాము • నీతఁడు వైవం
గోక లెఱుంగక పాఱినఁ, గూఁక లిడెన్ నీసుతుండు • గుణమె గుణాఢ్యా.

ఆ. తరుణి యొకతె పెరుఁగు • ద్రచ్చుచోఁ దుదివంగి, వెన్న దీయ నొదిఁగి • వెనుకఁ దిసి
మగువ నీసుతుండు • మగపోడుములు సేయ, సాగినాఁడు తగవె • చక్కఁ జేయ.

సీ. కలకంఠి మావాడ • గరితల మెల్ల నీ, పట్టి రాఁగలఁడని • పాలు పెరుఁగు
లిండ్లలోపల నిడి • యే మెల్లఁ దసతోఁవఁ, జూచుచో నెప్పుడు • సొచ్చినాఁడొ
తలుపుల ముద్రలుఁ • దాళంబులును బెట్టి, యున్నచందంబున • నున్న వరయ
నొకయింటిలో వాఁడు • నొకయింటిలోఁ బాడు, నొకయింటిలో నవ్వు • నొకటఁ దిట్టు

ఆ. నొకట వెక్కిరించు • నొక్కొకచో మృగ, పక్షిఘోషణములు • పరఁగఁ జేయు
నిట్లు సేసి వెనుక • నెక్కడఁ బోవునో, కానరాఁడు రిత్త • కడవ లుండు.

క. కడు లచ్చి గలిగె నేనిం, గుడుతురు గట్టుదురు గాక • కొడుకుల నగుచున్
బడుగులవాడలపైఁ బడ, విడుతురె రాకాంత లెందు • విమలేందుముఖీ.

క. ఓయమ్మ నీకుమారుఁడు, మాయిండ్లను బాలుఁ బెరుఁగు • మననీఁ డమ్మా
పోయెద మెక్కడికైనను, మాయన్నల సురభులాన • మంజులవాణీ. 3688

భాగవతము, స్కం. 10 పూర్వ. పద్య 307–329.

సీ. ఒకచోట నవనీత • నికరంబు భుజియించుఁ, బ్రాఢిచే నొకచోటఁ • బాలు ద్రావు
దధిభాండ మొకచోట • దళితంబుఁ గావించు, నీఁగ దలఁకచోట • మెక్కుచుండు

లోఁ బెంపారెడు నొక్కచోట • మోక్షంబు వసియించు నొకచోటఁ బెట్టుపై • నట్లికెక్క
నొకచోట నానొక్కచోట • సౌఖ్యంబు గాఁ గావించు నొకచోట మాయావి • మోజఁ దిరుగు
సీ. నొదుగునొక్కచోటఁ గిరిలఁ దునొక్కచోటఁ జెక్కునొక్కచోటఁ బర్వెడు నొక్కచోటఁ
జెక్కుముచ్చటలాడు వ • నొక్కచోట, పల్లవార్భకమౌళి వ్రే • పల్లెయందు

మూర్తిత్రయైకాత్మ్యనిరూపాఖ్యానము, ఆ 4.

—• కృష్ణుఁడు చల్ల లారగించుట. •—

శా. ఏపారన్ మృగ్గతి రాఁకటఁ బడతి రిం • చేలా విలంబింపఁగా
నం డోబాలకులార చల్డి గుడువన్ • వన్యస్థలం బిక్కడే
యనఁ జేరి లేఁగలు నీరు త్రావి యిర వం • దం బచ్చికల్ మేయుచుం
డం దా నై విహరించు చుండెఁగ నపుం • దత్రీతి భక్షించితే.

మ. జలజాంతస్థిత కర్ణికం దిరిగి రా • సంఘంబు లై యున్న రే
కులచందంబున నంబుజాక్షుని డిరిగి రా • గూర్చుండి వీక్షించుచున్
శిలలుస్ బల్లవముల్ తృణంబులు లతల్ • చిక్కంబులుం బువ్వు లా
కులు కంచంబులు గా భుజించి రచటన్ • గోపార్భకుల్ భూవరా.

సీ. మాటిమాటికి వ్రేలు • మడిచి యూరించుచు, నూరుగాయలు దిను • చుండు నొక్కఁ
డొకని కంచములోని • దొడిసి చయ్యన మ్రింగి, చూడు లేదని నోరు • చూపు నొక్కఁ
డేగు రాపడచల్ది • లెలమి బన్నిద మాడి, కూర్కొనికాన్పుని • కుడుచు నొక్కఁ
డెల్ల మిత్రులఁ జంచి • యిచటి వెచ్చలి తిన, మనము బంతెనగుండ • లాడు నొకఁడు

ఆ. కృష్ణుఁ జూడు మనుచుఁ • గొసరించి వడి త్రోల, వేలి భక్ష్యరాశి • మెసఁగు నొకఁడు
నవ్వు నొకఁడు సఖుల • నవ్వించు నొక్కఁడు, ముచ్చటాడు నొకఁడు • మురియు నొకఁడు.

సీ. కడుపున నిండుగాఁ • గట్టిన వలువలో, లాలితవంశ నా • ళంబుఁ జొనిపి
విమలశృంగంబును • వేత్రదండంబును, జాఱి రానీక డా • చంక నిఱికి
మీఁగడ పెరుగుతో • మేళవించిన చల్ది, ముద్ద డాపలిచేత • మొనయ నునిచి
చెలరేఁగి కొసరి తె • చ్చిన యూరుగాయలు, వ్రేళ్ల సందులయందు • వెలయ నిఱికి

ఆ. సంగడీలనడుమఁ • జక్కఁగఁ గూర్చుండి, నర్మభాషణముల • నగవు నెఱపి
యాగభోక్త కృష్ణుఁ • డమరులు వెఱఁగందఁ, శైశవంబు మెఱసి • చల్ది గుడిచె.

భాగవతము, స్కం. 10 పూర్వ. పద్య 493-498.

—• మృద్భక్షణము—విశ్వరూపప్రదర్శనము. •—

క. మన్నేటికి భక్షించెను, మన్నియమము లేల నీవు • మన్నింపవు మీ
యన్నయు సఖులును జెప్పెద, రన్నా మన్నేల మతికి హర్షము లేదే. 3689

శా. అమ్మా మన్ను దినంగ నే శిశువునో ♦ యాఁకొంటినో వెఱ్ఱినో
నమ్మంజూడకు వీరిమాటలు మదిన్ ♦ నన్నీవు గొట్టంగ వీ
రిమ్మార్గంబు ఘటించి చెప్పెదరు గా♦కేదోసమున్ నావక్త్రగం
ధమ్మాఘ్రాణము సేసి నా వచనముల్ ♦ దప్పైన దండింపవే.

క. అలఁతిఁ దొలంగి కనుంగొనె, బాలుని ముఖమందు జలధి♦పర్వతవనభూ
గోళశిఖితరణిశశిదిక్పాలాదికమైన ♦ బ్రహ్మాండంబున్.

మ. కలయో వైష్ణవమాయయో యితరసం♦కల్పార్థమో సత్యమో
తలఁపన్ నేరక యున్నదాననొ యశో♦దాదేవిఁ గానో పర
స్థలమో బాలకుఁ డెంత యీతని ముఖ♦స్థంబై యజాండంబు ప్ర
జ్వలమై యుండుట కేమిహేతువొ మహా♦శ్చర్యంబు చింతింపఁగన్.

ఆ. బాలమాత్రుఁ డితఁడు బహుళగుణుండుగా, విశ్వ మెల్ల నెట్లు ♦ వెలసియుండు
బాలభంగి నితఁడు ♦ భాసిల్లుఁగాని సర్వాత్ముఁ డాదివిష్ణుఁ ♦ డౌట నిజము.

ఆ. ఏమహాత్మువలన ♦ నీవిశ్వరూపంబు, గానఁబడిన బుద్ధి ♦ కంపమయ్యె
నామహాత్ము విష్ణు ♦ నఖిలలోకాధారు, నార్తులెల్లఁ బాయ ♦ నాశ్రయింతు.

క. నా మగఁడు నేను గోవులు, నీమందయు గోపజనులు ♦ నిద్రవ్యంబుల్ నె
మ్మోమునఁ దన్నిదియు గని, రేమఱచితిమి గాని యిట్లే ♦ చేఁతను సూతున్.

క. జననీపడి యొక్క కొడుకయ్యా, పడఁతుక సర్వాత్ముఁ డనుమతిఁ బాలుఁ గని తనవాఁ
గొడుకని తొడపై నిడుకొని, కడువేడుకతోడ ముద్దు ♦ గావించె నృపా.

భాగవతము, స్కం 10 పూర్వ పద్య 335-343.

—♦ ఉలూఖలబంధనము—యమళార్జునభంజనము. ♦—

క. చిక్కఁడు సిరికౌఁగిటిలోఁ, జిక్కఁడు సనకాదియోగి ♦ చిత్తాబ్జములం
జిక్కఁడు శ్రుతిలతికావళిఁ, జిక్కె నతఁడు లీలఁ దల్లి♦చేతన్ ఱోలన్.

క. తజ్జననిలోఁగిటంగల, రజ్జుపరంపరలఁ గ్రిష్ణు♦ని సుతుఁ గట్టన్
బొజ్జ సిరిగి రాదయ్యె జగజ్జాలము లున్న బొజ్జఁ ♦ గట్టన్ వశమే.

ఆ. ఒడలఁ జెమట తొరఁగ ♦ నుత్తరీయము జాఱ, ముడిచి యున్న తురుము♦విరులు రాలఁ
గట్టరాని తన్నుఁ ♦ గట్టెద నని చింతఁ, బట్టుకొనిన తల్లిఁ ♦ గరుణఁ జూచి.

క. బంధవిమోచనుఁ డీశుఁడు, బంధింపఁ దివంగు జనని ♦ పాటొప్ప సుహృ
ద్బంధుఁడు గావున జననీబంధనంబునఁ గట్టువడియెఁ ♦ బాటించి నృపా. 8700

క. బాలుఁడు తా నొక్కఁడు నిద్దము పిచ్చమూఁకంబులు వెకలి విటపంబులు విఱిగి మహా
 క్ష్మాలక్ష్మిరిఁ గూలెను శైలాపాలస్యవివర్జనములు ♦ యపకార్గాంజ్ఞములన్
క. ఈసాదపమును గూలఁగ, నీపాపఁ డులూఖలమున ♦ నిట బద్ధుండై
 యేపగిది బ్రిదికెఁ గంటిరె, వాపోవఁడు వెఱవఁ డెట్టి♦వాఁడో యితఁడున్.
ఆ. పిడుగు వడదు గాక ♦ పెనుగాలి విసరదు, ఖండితంబు లగుట ♦ గానరాదు
 బాలుఁ డితఁడు పట్టి ♦ పడఁద్రోయఁ జాలఁడుఁ, తరువు లేల కూలె ♦ ధరణిమీఁద
క. సంమునికొనుచుఁడు వినుఁడీ సంగున ముసు దూఱి తోలు ♦ సరి యడ్డముగా
 ముంధటి కీడ్చినఁ గుడ్డులు, గ్రింకుకొనం గూలె జనులఁ♦గంటి మిరువురన్.

భాగవతము, స్కం. 10 పూర్వ పద్య 379-416.

♦ వేణుగానము. ♦

సీ. కర్ణావతంసిత♦కర్ణికారప్రభా, గండభాగద్యుతిఁ ♦ గడలుకొలుప
 భువనమోహనమైన ♦ భ్రూవిలాసంబుతో, వామభాగానత ♦ వదన మొప్ప
 నవసస్యకిసలయ♦లాంగులీచాతురి, షడ్జధ్వనికి మర్మ♦సరణిఁ జూప
 డాకాలిమీఁద న♦డ్డము సాఁచి నిల్చిన, పదనఖద్యుతిభూమిఁ ♦ బ్రిబ్బికొనఁగ
గీ. మౌళిపింఛము సంతదా♦మమును మెఱయ, విలసితగాత్రమునకు నొక్క♦వేణువందు
 బ్రహ్మగాంధర్వగీతంబు ♦ పరఁగఁజేసెఁ, జతురనటమూర్తి గోపాల♦చక్రవర్తి.
క. గిరు లెల్ల జలము లయ్యెం, దరు లెల్లను బల్లవించె ♦ ధరణిగగనభూ
 చరు లెల్లను జొక్కిరి హరి, మురళీరవామృతము సోఁక ♦ ముద్దియ కంటే.

భాగవతము, స్కం. 10 పూర్వ పద్య 767-794.

సీ. ప్రాణేశ్వరునిశయ్య♦పైనుండి యొకయింతి, కృష్ణలీలలను సా♦గించి పాడె
 నత్తమామలు మాడ♦నలివేణి యొక్కతె, తతకారములు చేసి ♦ తాళ మొత్తెఁ
 దల్లిదండ్రులమ్రోలఁ ♦ దమకించి యొకతెయ, లీలాగతుల సుమా♦ళించి పాడెఁ
 జట్టంబు లెల్లను ♦ జూడ నొక్క మృగాక్షి, మెల్లనఁ దల యూఁచి♦మెచ్చె నతని
ఆ. వనజనయనుమీఁది ♦ వలపున నొకకొమ్మ, యిల్లు వెడలివచ్చి ♦ యెదురుకట్ల
 పెద్దవారలున్నఁ ♦ బెద్దయు శంకించి మమతతోడ మేను ♦ మఱచియుండె.
చ. వలపలిపాద మడ్డ మిడి ♦ వామపదంబు ధరిత్రి మోపి మై
 మలఁచి త్రిభంగియై నిలిచి ♦ మానుగ నర్థనిమీలితాక్షుఁడై
 యలసతనోఁప నంగుళమ♦లార్చుచు నిం పెసలార వేణువున్
 వెలయఁగ నొత్తెఁ గృష్ణుఁ డర♦విందదళాక్షుఁడు సౌమ్యమూర్తియై. 3768

ఉ. మూతులు చాఁచి కన్నుఁగవ • మోడ్చి చెవుల్ నిగుడ వేఁకలైదిరెయిం
తోఁ దల నొండొకంటఁ బడ • నొత్తుచుఁ గ్రేపులకూడనిచ్చఁగా
బ్రీతిఁ దగంగ్రోలి మైమఱచి • వ్రాసినచిత్రపురూపులట్టివై
మేఁతలు మాని గోవులు ర•మించె ముకుందుఁడు వేణు వొత్తఁగన్.

విష్ణుపురాణము, ఆ ౬.

మ. ఒకచో గానము లిమ్ము మీఱు వీణియలకున్ • యుక్తంబుగా వాడు వే
ఱొకచో వీణెకు విస్ఫుటమై యొసరఁజే•యుం గింకిణీనాదమొం
డొకచో వీణియతోడఁ బాడు జతగా • నంతాస్వరాలై సొంపారెం
డనుమాగారాగాణీ వేణునాద మొనరి • ంచెన్ కృష్ణుఁ డుల్లాసియై.

ఉ. క్రేపులుగోపదంపతులు • గేనలభక్తి ... ...
నాపయముల్ గల్గువేల్పులు మ•నల్గొని గ్రుమ్మరి యొప్పు సంస్కృతా
పాదభూమలు చెలువం • సౌధములం జిలకించి చూడఁగా
నాపుకుమారుఁ డొప్ప రస•సుంభితవేణునినాదలోలుఁడై.

కృష్ణకర్ణామృతము, ఆ • ప 27, 28.

— కాళీయమర్దనము. —

సీ. మహేశ్వరయొక్క • మడుఁగు కాళిందిలోఁ, గల దది యొప్పుచుఁ • గాళియాహి
విషవహ్నిశిఖలచే • వేఁచు చుండును మీఁదఁ, బఱతెంచినంతనె • పక్షులైన
బడి మగ్గునందుఁ ద•ద్భంగశీకరయుక్తపవనంబు సోఁకినఁ • బ్రాణ మెవ్వ
రైన నప్పుడ వచ్చు • నట్టియామడుఁగులో, నువకంబు పొంగుచు • నుడుకుచుండఁ
గీ. జూచి వెఱఁగంది కుజనుల • నుక్కడఁగఁజేయ, నవతరించినబలువీరుఁ • డాగ్రహించి
భుజగవిషవహ్నిదోషంబు • వోలియఁజేసి, సుజలఁ గావించి యానది • జూతుననుచు.

మ. కటిచేలంబు బిగించి పింఛమునఁ ద•క్కం గొప్ప బంధించి దో
స్తటసంస్ఫాలన మాచరించి చరణ•ద్వంద్వంబుఁ గీలించి యు
త్కటశాఖాగ్రము మీఁద నుండి యుఱికెన్ • గోపాలసింహంబు ది
క్తటముల్ బ్రోయ హ్రదంబులో గుభగుభ•ధ్వానం బనూనంబుగన్. 3713

శా. పాఠీనాకృతిఁ దోయరాశినడుమన్ • భాసిల్లి మున్నాథుఁడై
శాతిస్వక్రియ నీఁదు పెన్న దనదుం • గల్మన్ భుజంగేంద్రహ్ర

తీవ్రాగ్రంబుల గోపవహ్ని తెరఁ జూన్ • భీమంబుగా గ్రోచె ను
ల్లాఁకోత్తుంగతరంగ మై పసులఁ బ సు•కోన్నిక్యంబు గా బాహులన్. 3714

శా. కాలుం డొక్కఁడు వీఁడు నాకు మఁగు వి•భ్రాంతిలో ద్బలత్ర్యగ్నిక
ల్లోలం బై కలఁగం జేంచె నిటు సేవ్యాలో నుంటుఁ జూపండు వ
త్ర్యాలోకీలవిశాలదుస్సహవిషా•గ్నిజ్వాలలన్ భస్మ మై
కూలం జేసెద నేఁడు లోకులకు నా•కోపంబు దీపింపఁగన్.

ఉ. ఘోరవిషానలప్రబలు • గొబ్బునఁ బ్రమ్మఁగ సర్పవైర్యవి
స్ఫారుఁడు గాలియోరగుఁడు • వాఁడి వడిం గఱచెం బయోధరా
కారుఁ బయోవిహారు భయ•కంపవిదూరు మహోగ్రభీరు నా
ధీరకుమారు వీరు నవ•పీతశుభాంబరధారు ధీరునిన్.

కం. కఱచి విఱుతిదక మతిఁ జూడు, వెఱవక నిజపదజనిత • విమదహసశిఖల్
మెఱయఁ దన నిడుదుదురముపలిని, నెతి హరిఁ బెనఁగొనియె భుజగ•నివహపతి వడిన్.

సీ. ఘనయమునానది•కల్లోలఘోషంబు, సతసమృదంగఘో•షంబుగాఁగ
సాధుబృందావన•శరదంబుకీశగానంబు గాయకసుగా•నంబుగాఁగ
గలహంసహాస•కమనీయ సుంజాల్బింబుబు త్రాళశ•బ్దములు గాఁగ
దివినుండి వీక్షించు • దివిజగంధర్వాది, జనులు సభాసీక•జనులు గాఁగ

గీ. బద్ధరంగాదినృత్యప్ర•భాసమాన, మహిత కాళియ ఫణిఫణా•మండపమున
వరిజలోచనపిఖ్యాత•నర్తకుండు, నిత్యనైపుణ్యమునఁ జేర్చి • నృత్య మాడె.

భాగవతము, స్కం 10 పూర్వ ప 634-645, 663.

సీ. తనఫణావలిగలం•తయు విచ్చి యెత్తిన, గగనంబు సర్వంబు•గబళితముగఁ
దనమిన్కుతిఉత్తుంగో•త్తుదారలు దెఱచిన, విసపుచిచ్చోండాండ•దెసలు వేల్వఁ
దనచూడ్కులు గ్రింపుఁ • గిమకతోఁ బట్టిన, నంబరచరకోటి•యార్తి నొందఁగఁ
దనమేనుమలఁకలై • తనరారి నిగిడిన, యమున యంతయుఁ దన్మ•యత్వ మొందఁ

గీ. బొదలు తన ఫూత్కృతులనెల్లఁ•బొగలుగవిసి, యబ్జజాండమ్మ ముఁదరపెట్టినట్లుగాఁగ
గాలకల్పకాయుండు • కాళియుండు, గవిసెగోపాలబాలుపైఁ • సిమసంగి. 3719

హరివంశము, ఆ 7.

ఉ. ఫణినిభుఁబుచ్ఛమున్ వలఁచి•పట్టి భయంకరరేఖలో డఁ ద
త్ఫణముల ద్రొక్కి నిక్కి ఘన•పాదహతిన్ గటితాప్తనుంటికా

ఘనసుజనావనముల్ మొరయఁగా వెస నృత్తము చేసి పల్లవా
గ్రణి మధుసూదనుండు బలరాముఁడు గోపులుఁ జూచి యార్వఁగన్. 3720

పద్మపురాణము, ఆ 9 ప 171.

క. నీవింక నిందు నుండక, నావచనముఁ బూని యంగనామిత్రసుహృ
త్సావళితో జలరాశికి వేవేగఁ జనుము కదలి విషధరముఖ్యా.

క. నీపడగఁ బూఁదనుండెడు, నాపదచిహ్నములఁ జూచి నను గరుడుఁడు ని
న్నేపున భక్షింపఁడు నా, నాపన్నగపతుల నెట్టులను సరకుండున్.

క. మడుఁగు వెడలి హరి వచ్చినఁ, గడుమోదముతోడ గోపికలు గోపకులున్
వడిఁ గ్రుచ్చి కౌఁగిలించిరి, కొడుకుం దలిదండ్రు లెత్తికొనిరి ముదమునన్.

విష్ణుపురాణము, ఆ 7 ప 151-190.

గోవర్ధనోద్ధారణము

సీ. కదలి డొల్లెడుమహాగండశైలములతో, నిలమ్రాఁకులును వెల్లగిలఁబడంగ
వడిఁ దూలి చెదరెడు వారివాహములతో, ఘనమృగవ్రజములుఁ గలఁగి పాఱ
నదరి క్రేళ్ళుఁటికెడు నుగ్రకేసరులతో, బిలగతాహులుఁ గింక వెలికి నెగయ
వెసఁ బాసిపోయెడు విద్యాధరులతోడ, నియమస్థ మునిజనాళి యూఁగ నొలంగ

గీ. నొత్తువడి కాంచనాదిధాతూచ్చయములు, రసము బొట్టిల ఖనిరత్నరాసు లొలుక
నదరి సానుసంధులు వ్రయ్య నమ్మహాద్రి, గలయ వాభీల మయ్యెఁ దత్స్ఫలనకేళి.

హరివంశము, ఆ 7.

క. కిరియై ధర యెత్తినహరి, కరిసరసిజముకుళ మెత్తుగతిఁ ద్రిభువనశం
కరకరుఁడై గోవర్ధనగిరి యెత్తెం జక్కనొక్క కేలన్ లీలన్.

క. దండిని బ్రహ్మాండంబులు, చెండులక్రియఁ బట్టి యెగురఁ జిమ్మెడు హరికిన్
గొండఁ బెకలించి యెత్తుట, కొండొకపని గాక యొక్క కొండా తలఁపన్.

శా. బాలుం డాడుచు నాతపత్రమని సంభావించి పూఁగుత్తి కెం
గేలం దాల్చినలీల లేనగవుతోఁ గృష్ణుండు నా నమ్మహా
శైలంబున్ వలకేలఁ దాల్చి విపులచ్ఛత్త్రంబుగాఁ బట్టె నా
భీలాభ్రచ్యుతదుశ్శిలాచకితగోపీగోపగోపంక్తికిన్. 3727

క. వడిగొని బలరిపుపనుపున, నుడుగక జడిగురిసె నేడహోరాత్రముల
య్యెడ గోపజనులు బ్రతికిరి, జడిఁ దడియక కొండగొడుగుచాటున నధిపా.

క. ఉడిగెను వానయు గాలియు, నడఁగెను నదు లెల్లఁ బొలిచె ♦ వఱద తీఱెఁ గొం
డడుగున నందక వెడలుఁడు. గోపాలుర్ గోపకాంత్రి నమలు ♦ గోవులు వారున్.

భాగవతము, స్కం. 10 పూర్వ ప 918.

—♦ మందరగిరిధారణము. ♦—

సీ. అంగదాభరణంబు♦లందుఁ గీలించిన, వజ్రాలకీలన ♦ వదలకుండ
వక్షస్స్థలంబున♦వైచిన నవకంపుఁ, దులసిదండకు వాడు♦దోఁపకుండఁ
గడునొప్పఁ బెట్టు♦కస్తూరితిలకంబు, చెమటబిందులచేతఁ ♦ జెదరకుండ
నెట్టెంబు సుట్టిన ♦ పెమ్మెపించముదండ, కొనరేక యొక్కింత ♦ గుదియకుండ
గీ. శ్రవణకల్హారముకుళంబు ♦ జాఱకుండ, నిరులకీల్గొప్పువదలి పై♦కెక్కకుండ
నెత్తె శృంగారకంతుకం♦బెత్తినట్లు, కైటభారాతి మందర♦క్ష్మాధరంబు.

హరవిలాసము, ఆ 6 ప 44-45.

—♦ గోపికావస్త్రాపహరణము ♦—

ఉత్సా. కపటమెంత యని తోడివారలఁ ♦ గన్నుసన్నల నిల్పుచుం
బదవు లొయ్యన నేలఁ బెట్టుచుఁ ♦ బద్మనేత్రుఁడు మౌని యై
పొదలమాటున నల్లనల్లన ♦ పొంచిపొంచి నతాంగుఁడై
యదను గోరుచు డాసి వ్రేతల♦యంబరంబులు దొంగిలెన్.
శా. ఉద్యద్గాఢగజేంద్రగౌరవముతో ♦ యోషాంబరంబుల్ విభుం
డాద్యుం డర్భకభంగి నర్భకులతో ♦ హాసార్థియై కొంచుఁ ద
న్నద్యంభఃకణశీతవాతజనితా♦నందంబుతో నెక్కెఁ దా
నద్యోముక్తదురంతపాదపజనుస్సంతాపమున్ నీపమున్.
క. మాపాలివలువలు ముట్టకు, మామా కొనిపోకుపోకు ♦ మన్నింపు తగన్
మాపాన మేల కొనియెదు, మామానసహరణ మేల ♦ మానుము కృష్ణా.
సీ. బహుజీవనముతోడ ♦ భాసిల్లియుండుట్లో, గోత్రంబు నిల్పుట్లో ♦ కూర్మితోడ
మహి నుద్ధరించుట్లో ♦ మనుజసింహంబ వై, ప్రజలఁ గాచుట గాక ♦ బలిఁ దెరల్చి
పిన్నవై యుండియుఁ ♦ బెంపువహించుట్లో, రాజుల గెల్చుట్లో ♦ రణములందు
గురునాజ్ఞ సేయుట్లో ♦ గుణనిధి వై బలప్రఖ్యాతిఁ జూపుచో ♦ భద్రలీల
ఆ. బుధులు మెచ్చ భువిఁ బ్ర♦బుద్ధత మెఱయుట్లో, కల్కితనము సేయ ♦ ఘనత గలదె
వావి లేమి వారి♦వారు నావారిను, నెఱుక వలదె యలుప♦లుపుల్ కృష్ణ. 3734

సీ. శృంగారవతులార • సిగ్గేల మిముఁ గూడి, పిన్ననాఁటను గోలెఁ • బెరిఁగినాఁడ
నెఱుఁగనే మీలోన • నెప్పుడు నున్నాఁడ, నేను జూడని మర్మ • మెద్ది గలదు
వ్రతనిష్ఠలై యుండి • వలువలు గట్టక, నీరు సొత్తురె మీరు • నియతి దప్పి
కాత్యాయనీదేవిఁ • గల్ల సేయుట గాక, యీకృతి నోఁచుట • యెంతఁ గలదు
ఆ. వ్రతఫలంబు మీకుఁ • గలుగదు చక్కఁగ, నింతు లెల్లఁ జేతు • లెత్తి మ్రొక్కి
చేరి పుచ్చుకొనుఁడు • చీరలు సిగ్గు వో, నాడ నేల యొగ్గు • లాడ నేల. 3740
మ. వ్రతముల్ సేయుచు నొక్కమాటయిన నె • వ్వానిన్ విచారించినన్
వ్రతభంగంబులు మాను నట్టివరదున్ • వాసాక్షు లీక్షించియున్
గతచేలాప్లవనంబు నేఁడు వ్రతభం • గం బంచు శంకించి ఫా
లతటన్యస్తకరాబ్జలై సరసలీ • లన్ మ్రొక్కి రట్లిందఱున్.
క. బాలలకు హస్తకీలిత, ఫాలలకు నితాంతశీత • పవనానమనా
లోలలకు నంబరములు కృపాలుఁడు హరి యిచ్చె భక్త • పాలకుఁ డగుటన్.
ఆ. చీర లపహరించి • సిగ్గులు విడిపించి, పరిహసించి రైనఁ • బరఁగ మనకు
ఘనుఁడు నోముకొలఁత • గాకుండ మ్రొక్కించె, ననుచు హరిసుతించి • రబల లెల్ల.
క. ఉల్లములు నొవ్వ నాడినఁ, గల్లలు సేసినను నగినఁ • గలఁచిన నైనన్
వల్లభులు సేయుకృత్యము, వల్లభలకు నెగ్గు గాదు • వల్లభ మదిపా.
సీ. లక్షణవతులార • లజ్జించి చెప్పరు, గాని మీ మర్మముల్ • గానఁబడియె
ననుఁ గొల్వఁ జింతించి • నారు నాచేతను, సత్యంబు మీనోము • సఫలమగును
గామితార్థంబుల • కలిమి జెప్పఁగ నేల, ననుఁ గొల్వ ముక్తికి • నడవవచ్చుఁ
గడను జూడఁగ నంబి • కాదేవి నోఁచంగ, నటమీఁద రాత్రుల • యందు మీకు
ఆ. నన్నుఁ బొందఁ గల్గు • నమ్ము పొం డని హరి, వల్కి నింతు లెల్ల • భ్రాంతిఁ జనిరి
తపము పండె ననుచుఁ • దత్పదాంభోజముల్, మానసించుకొనుచు • మందకడకు.

భాగవతము, స్కం 10. పూర్వ పద్య 815-847.

ఉ. కోకలు మ్రుచ్చిలించి తట • కుంజగృహంబున నిల్వ సిగ్గునన్
భ్రూకుటియున్ దరస్మితని • రూఢియుఁ బ్రేమముఁ దోఁపగట్టుపన్
కాకయిదేమిరా తగదు • రా యని ముగ్ధవధూటి నీటిలోఁ
జేకొనఁబూను నీడయగు • చిన్నిముకుందుని చేతిచేలముల్. 3741

శ్రీకృష్ణకర్ణామృతము, ఆ 2 ప 8.

—♦ ద్రౌపదీవస్త్రాపహారణము. ♦—

ఆ. అవనజాననం బురుప♦లాపళమందు గడంగి గాడునా
యానశ్ప్రథంబునందు వసు♦ధామరమంత్రపవిత్రవారిధా
రావళిఁ జేసి పావనము♦లైనశిరోజములం దెమల్చి పా
పావహుఁ డీడ్చి తెచ్చె సభ♦కందఱు సంభ్రమ మంది చూడఁగన్.
సీ. ఇది నేఁడు గాదని ♦ మది విచారింపక, సర్వరిక్తుండు దు♦శ్శాసనుండు
నెట్టన ద్రౌపది ♦ గట్టినపుట్టంబు, సభలోన నొల్చెనా ♦ శంక లేక
యొంటరిక యొలువంగఁ ♦ బడియుఁ ముగ్నపనీత,మైఁనతద్వస్త్రంబు♦ నట్టివలువ
లలితాంగి జఘునమం♦డలమునఁ బాయక, యొప్పుచు నున్న న♦య్యువిదఁ జూచి
ఆ. సభ్యు లెల్ల ముదిత♦సమ్మదు లయిరి దుశ్శాసనుండు వస్త్ర♦చయము పర్వ
తోపమాన మయిన ♦ నొలువంగ నోపక, యుడిగె లజ్జఁ బొంది ♦ యుక్కుదక్కి.

సభాపర్వము, ఆ 2 పద్య 206-231.

—♦ కృష్ణుఁడు—గోపికలు. ♦—

సీ. అమ్మ నేఁ జెల్లె మా♦యత్తఁ జూచినఁ గొట్టుఁ, బయ్యెద విడఁగ గో♦పాలరాయ
ఓరి నా కుచ్చెల♦ గోక జీరకు పోర, నీకు మ్రొక్కెద యశో♦దాకుమార
అవులేక మంచివాఁ♦డవు గంటి నేతురా, వాతెఱపై నవ♦నీతచోర
చెల్లబో యిడిపోతి ♦ నెల్లవారును జూడ, ముద్దాడ వత్తురా ♦ ముద్దుకృష్ణ
గీ. మించుఁ బక్కనుపవళించు ♦ మించుబోఁడ్లు, నిదురమబ్బున వగ లిట్టు♦ చదురులెల్ల,
గలవరించిన యాసంచు♦ తెలియలేదు, పసులఁ గాచిరో కాని త♦త్ప్రాణవిభులు.
చ. కడివెడు వేడినీళ్ల జల♦కంబయి కమ్మనిపాలు వంటకం
బిడిన భుజించి నాథుఁడు శ♦యించిన వీడెము వేసుకోక య
ప్పుడె నిదురా యటంచు నొక♦బోటిహసింపుచుఁ దల్పమూసి వె
ల్వడిదె ముకుందుఁ డున్నెడకు ♦ బంచశిలీముఖచంచలాత్మయై. 3745
సీ. మొగములో తేటతే♦నెగవు వీడెము కెంపు, పెంపునింప సమర్త♦ పెండ్లికూతు
లనుమంద నీయక♦ట్టిం మానితళితళల్, దిలకింపఁ బొలిమాలు ♦ తలిరుబోఁడ్లు
పసదేమపసపుమ♦వ్వాలునకాటుకబొట్టు, వింతచెల్వానఁ బొ♦లింతరాఁడ్లు
గమకపుగుబ్బలఁ♦గములలో నదుటు నిచ్చలు ప్రేమగల నిండు♦జవ్వనులును
గీ. మఱియు వ్రేపల్లెలోనున్న ♦ మందమంద,గామినులు కామినులు కీర♦కాండకాండ
కుసుమదోధూయమానమా♦నసముతోన, తోనదన్నందపుత్రుండు ♦ తోన నగుచు.

సీ. అలివేణి నీవెకా♦నా గుబ్బపయిచెయి, వేసిన చెయిపట్టి♦ వేసి చనుట
వనజాక్షి నీవెకా♦నా మోవి యానవచ్చిన నెమ్మొగం బోర♦కేసుకొనుట
అంగన నీవెకా♦నా పేశిపట్టిన, వెరఁగి నా చెయి విడి♦పించుకొనుట
అబ్జాస్య నీవెకా♦నా వెన్కకేరి నేకన్నులు మూసినఁ♦ గసరుకొనుట
గీ. వలపు లేదేమొ నల్లని♦వాఁడ నగుట, నట్టులేలఁ బతివ్రత♦లగుదు రింతె
యదియొ యందిది సౌఖ్యంబు♦లందునిందు, జెందుటకు మంచికార్యంబు♦ జేసినారు.
ఉ. చిత్తమెలర్పఁగా మగల♦సేవ లొనర్పకయిట్టివేళలన్
వత్తురె మెత్తురే వరుల♦ వంశము వాసికి గాసిఁ జెత్తురే
చొత్తురె జారవిద్యలకు♦ చూడఁగ పెద్దలు సాగనిత్తురే
యుత్తమశీలలౌర నను♦నూరక నిరాకరణంబు లొందఁగన్.

దశావతారచరిత్రము, ఆ 9.

—♦ విష్ణుపట్టాభిషేకము. ♦—

సీ. మండువేసవినాఁటి♦ మార్తాండబింబంబు, గొడుగించుఁబసిండి♦ గుబ్బతోడఁ
దొలుకాఱుక్రొమ్మెఱుం♦గులధాళధళ్యంబు, దవణించు రత్నదం♦డంబుతోడ
నచ్చవెన్నెలచాయ♦ హెచ్చుకుందాడెడు, వెలిపట్టు జగజంపు♦ వలువతోడఁ
గదలియం జేకొంద♦కమువేళఁ బుట్టిన, పవడఁపుఁబ్రదీగల♦ పంజాతోడ
గీ. వేనవేలార్యజనంబుల♦ విరివినొప్పు, లక్షకోటికళాచికా♦లంకృతంబు
దారకాస్థూలమౌక్తిక♦స్థాపితంబు, విష్ణునకుఁ బట్టె వేకన్య♦ వెల్లగొడుగు.
గీ. పార్వతీదేవి కైసేసె♦ బహువిధముల, బలుకుఁబోయ్యాలి రత్నద♦ర్పణము చూపె
శచి నివాళించె మణిదీప♦సంచయమున, శేషశయనుని పట్టాభి♦షేకవేళ. 3760
సీ. చాముండి యొసరించు♦ జంపెతాళమునకు, భృంగీశ్వరుం డాడెఁ♦ జేరణంబు
వెనుకదిక్కునుండి♦ కనకభూషలు మ్రోయ, నార్యుండు శశియు వీ♦చోపులిడిరి
వెండికట్టులతోడి♦ వేత్రదండము పూని, సందడిసెడఁగల్గ♦ నడచె నాముఁడు
నాలోచితంబుగాఁ♦ నైవార మొనరించె, బలుకుఁదొయ్యాలి గద్య♦పద్య సరణి
గీ. నఖిలలోకములకును బ్ర♦హ్మాండములకు, నాధిపత్యంబు పూని సిం♦హాసనమున
మునులచే వేలుపులచేత♦ మ్రొక్కుగొనుచు, నచ్యుతుండోలగంబున్న♦యవసరమున.

కాశీఖండము, ఆ 4 ప 294-296.

—♦ రామపట్టాభిషేకము. ♦—

సీ. శృంగార మేపార♦ సీతాంగనామణి, మును నిజ వామాంక♦మున వసింపఁ
దనపాదుకలు శిరం♦బున మోచి ముందట, హనుమంతుఁ డతిభక్తి♦ననుసరింప

ధవళాతపత్ర మా◆తతధనుర్బాణముల్, వాల్పి లక్ష్మణుండు నై◆వండ వలర
సరిని రగడల వింజామరంబులు భూని, భరతశత్రుఘ్నులు ◆ పరిఢవింప
తే. వనుపమోజ్జ్వలరత్నసిం◆హాసనమున, నమరఁ గూర్చుండి కోటిసూ◆ర్యప్రకాశుఁ
డై వసిష్ఠాదిమునిసమూ◆హములచేతఁ, జెలఁగి రాముండు పట్టాభి◆షిక్తుఁ డయ్యె.
సీతారామాంజనేయసంవాదము, అ 1 ప 72.

—◆ రామకృష్ణపట్టాభిషేకము. ◆—

సీ. శ్రీమంతుఁ గుశుఁడుఁగాఁ బరగె ◆ నెవ్వముఁ మున్నట్టి యాపావని ◆ యుగ్రదిశను
శోభనాకృతి లక్ష్మీ◆జాపీఠ్యా నొప్పు సునీతివింగు సహజ◆విరౌ వెనుకను
అలసత్వభామహో◆గ్రబ్జాపరావతాగ్రముతో మహితతఁ జే◆రఁ గుడిపెడమఁ
జారాదిహోరాంకి◆తసువత్సుగ్రీవభద్రసద్వృత్తి మహి◆మాద్రికలుష
గీ. భావప్రాప్తిభీమణసుదం◆తావలతుభ్రకపిలసమ్మాంగదభల్లు◆కవరజాత
వాసులయ్యనిలాదిశో◆ణములు వెలయ, నదుపు సుపూతినయుత మా◆న్న విభుఁ గొల్తు
లంకావిజయము, అ 3.

—◆ లంకాదహనము. ◆—

మ. అమరేంద్రాగ్రియుధ సన్నిభంబులయి ఘ◆ల్లాశోక కాలాయసా
ధిములై కింశుకలోహితప్రకరరో◆చిస్స్ఫూర్తులై హేమవి
భ్రమమణామప్రతిమంబులై వివిధవ◆ర్ణశ్రేణులై పీతధూ
మములై మొక్కలకయింటిపై నెగసెఁ జే◆న్నంటు లగ్నిహో[?]ధ్వనిన్.
చ. పదములు పట్టుచుం దోడలు ◆ ప్రాఁకుచు నేచి కుచంబు లంటుచుం
బెదవులు చీఁకుచుం గరము◆ వేర్చి కచగ్రహణంబు సేయుచున్
సుదతులయందు రాగములు ◆ నూపుచుఁ బావకుఁ డొప్పె నెంతయున్
మదనసుఖోచితక్రియలు ◆ మక్కువసల్పెడు కామికైపడిన్.
భాస్కరరామాయణము, సుంద. 478, 488.

సీ. పాకాసురాంతక◆ప్రాసాదభిత్తులఁ, బోలుపాయసస్తారి ◆ భూతయయ్యె
మహీమవాహోష్టా◆మంటుపస్థలియందు, నానీలచేలవి◆తానమయ్యె
వరుణమహాపురీ◆వరహర్మ్యరాజుల, గమనీయ హారనీల◆కాంతియయ్యె
రాజరాజాంతిఃపు◆రస్త్రీశిరోజవ్రజంబుల వగరుదూ◆పంబులయ్యె
గీ. వక్కదై తేయముఖ్యమహో◆రాక్షసేంద్రనధవిచక్షణదక్షణ◆వాయుతనయ
వాలగతభాసురానల◆కీలదగ్ధ, భూరిలంకాపురీధూమ◆పుంజ మపుడు. 3756
రామచంద్రోపాఖ్యానము, సుంద. ఆ 5. [illegible]

సీ. కొలువుకూటములను ◆ గుప్పించి గజవాజిశాలలమీఁదికిఁ ◆ జౌకళించి
శృంగారవనముల ◆ పైకెగి లంఘించి, మెఱుఁగారుమేడల◆మీఁది కుఱికి
చప్పరంబులమీఁది ◆ కుప్పించి దాఁటి, యంతఃపురములకు◆ గంతు వైచి
చవికలమీఁదను ◆ సాహసంబున వ్రాలి, గరిడికూటంబుల ◆ సొరిది నెక్కి
గీ. వాడవాడల వీథుల ◆ వన్నె మెఱసి, హనుమఁడు త్రిపురంబు నేర్చిన◆యట్టిరీతి
నొక్కరూపమైన లెక్కకు◆ దక్కనీక, దానవేశ్వరుపురము ద◆గ్ధంబు జేసె.

మొల్లరామాయణము, సుంద. ప 221.

—◆ ఖాండవదహనము. ◆—

చ. కెడిలి సువర్ణపర్వతము ◆ పెక్కువెఱుంగుల గ్రమ్ముకట్టుల
న్వొడ వివిధప్రకారముల ◆ ఘోరశిఖావళిఖాండవంబున
గ్గడఁ గడుఁ బర్వఁ గాఁ బెటిగ ◆ గాల్పఁ గొదంగ హుతాశనుండు నే
ర్పడఁగ వనంబులోని మృగ◆పక్షిభుజంగమ ఘోరసంఘముల్.
చ. అమితకృశానుదగ్ధ మగు◆ నయ్యమరేంద్రువనంబులోని యా
త్మగుపలిలాశయావళుల◆తప్తజలంబులయందు దపేతజీ
వము లయి తేలుచుండె వర◆వారిచరంబులు వారిపక్షులుం
గమఠ నశేషకోకనద◆కైరవపంక్తులు శైవలంబులున్.
క. అలుఁగులవడి ఖాండవమునఁ, గలయాశీవిషమహోర◆గము లెల్ల విషా
గ్నులు గ్రక్కుచు నత్యుగ్రా,నలబహులజ్వాలలందు ◆ నాశము వొందెన్.
క. ఉఱుముచు మెఱయుచుఁ బిడుగులు, వఱలఁగ నలు గడలఁ బర్వ ◆ వారిదపుష్కల్
నుఱుకొని కురియఁగఁ బంచెను, మఘవుండును నయ్యనలుని ◆ గనుఁ బ్రంగ డెలుకన్.
క. పాండుసుతుఁ డంతనానా,కాండసహస్రముల గని ◆ మా [illegible]
ఖాండవవ్రుహము నఖండా,ఖండలధారలకుఁ దూఱఁ ◆ [illegible]
గీ. దాని వెల్వడ నేరక ◆ తద్వనంబు, లోన [illegible]
దగ్ధులగుచున్నఁ గనుఁగ◆తినఁగమా దశ్వసేనుఁ [illegible]
ఆ. వెఱచి తల్లిఁ జొక్కఁ ◆ గఱపించుకొని దివిఁ, బఱచునానిఁ [illegible]
వానితల్లిశిరము◆తోఁక తత్పుచ్ఛంబు, మునిపి యగ్నిశిఖలఁ ◆ జొరఁగ నెసె. ఆ7ఆ
సీ. కన్నులేనిమిఱుఁగురు◆ములు పాల్గడి రేఁగ, నకుర [illegible] ంబుల ◆ సొరదఁడపఁ
బటువైరిమయధూమ ◆ పటలి [illegible] పక్షికోలములు◆ [illegible]
[illegible] ◆ [illegible] శిఖల్ పుష్పఫలావళిఁ ◆ బొలియఁజేయఁ
జెల్లుగా ఘగులు [illegible] ◆ [illegible] బలు నెకల్ పంకజాకరముఁ ◆ నింకఁజేయఁ

గీ. చటపటధ్వనితో దృష♦త్పటలి వ్రేల్చి, కావుకావనిజంతుసం♦ఘంబు లడల
మిన్ను మన్నును దాఁడై♦యున్నయట్టి, గాడ్పు వేస్తుండు వనమెల్లఁ♦గాల్చె తటిని.
కాళిందీపరిణయము, ఆ 3 ప 87.

—♦ క్షీరసాగరము. ♦—

సీ. శశివిశాలోత్క్షిప్త♦జలశీకరంబులు, మెఱుఁగుముత్యములేఁప♦పఱుపరాదు
కలికిరాయంచ కొ♦క్కెరలమించు తెలివాయి, తెరలతేటయుఁ గుఱు♦తెలుఁగరాదు
జలబాలికాపాలి♦కలపాక్కుకులవర్తు, లావర్తములభేద♦ మరయరాదు
తఱచుగా గిఱికొన్న♦నురుఁగులకుప్పలు, నిసుకతిప్పల నిర్ణ♦యింపరాదు
గీ. కనుఁగొనఁ దుదాత్తదాత్త్వశ్వ♦జనితకీర్తి, ముంచుకొనెనన సహజమై♦మించుధవళ
కాంతి దిక్కులనెల్లఁ జి♦క్కుటిల వెలయు, పాలమున్నీరు కన్నుల♦ పండువయ్యె.
ఉత్తరరామాయణము, ఆ 5 ప 207.

సీ. ఘనుఁడేఁగుదెంచిన♦ తనవారిఁగొనెంచి, జీవనం బిచ్చి ర♦క్షించు జాత
భువనవిఖ్యాతమై♦ కువలయప్రియము గాఁ, గళలకిమ్మగు పుత్త్రుఁ♦ గనిన యఘ
క్షితిజనుల్గాని యాడ♦ సిరికిఁ బుట్టినయిల్లు, పురుషోత్తముస్థితిఁ♦ బొసఁగు ధన్య
బలవైరి భయమునఁ♦ బరఁగు భూభృత్తుల, మనుపవాహినుల నే♦లినమహాత్ము
గీ. శోభితానంతరత్నధా♦మాభిరాము, సంకణకలాపలసదూర్మి♦జాపరంప
రావిరాజితచిత్రాంబ♦రప్రదేశు, భూరిసత్త్వనపారగం♦భీరుఁ గంటి. 3767
రామచంద్రోపాఖ్యానము, వా. వేం. ఆ 1 ప 99.

—♦ క్షీరసాగరమథనము. ♦—

సీ. కపటకచ్ఛపమైన♦ కైటభాంతకు వీఁపు, గోమరువిహాతిన మట్టు♦కుదురుగాఁగ
నాగసాతలమూల♦మైనమందరమహా, ధరణీధరంబు మం♦థానకముగ
దందశూకాన్వయా♦ధ్యక్షుండు వాసుకి, తతపరిగ్రహణనే♦త్రంబుగాఁగ
నావహప్రవహాదు♦లగుమారుతంబులు, తగులఁగట్టిన యాక♦త్రాళ్లుగాఁగ
తే. బలిపురోగములగు దైత్య♦పరివృఢులును, దివిజనాయకుఁ డాదిగా♦ దేవతలును
దరిచి రంభోధిఘుమఘుమ♦ధ్వానరవము, భువనగోళంబు దిక్కులు♦చెవుడు వడఁగ
భీమేశ్వరపురాణము, ఆ 4 ప 59.

సీ. పాలమున్నీటిలో♦పల సర్వతృణలతా, మధములు దెప్పించి♦ చాలవైచి
మందరశైలంబు♦ మంథానముఁగఁజేసి, తనరవాసుకిఁ దరి♦త్రాడు సేసి

నాసహాయతచేత ♦ నలి నందఱును మీఱు, తఱచుఁగను వేఁదు ♦ తండ్రులకును
ఫలము గీఁదయ్యెడు ♦ బహుళీముఖంబులఁ, బడుగురు దైత్యులు ♦ పాపమతులు
ఆ. అలసటేమిలేక ♦ అఖిలార్థములు గల్గు, విమథిలోన నొక్కఁ♦ విషము పుట్టఁ
గలఁగి వెఱవవలదు ♦ కామరోషంబులు, వస్తుచయమునందు ♦ వలదు చేయ.
సీ. వాసవవర్ధకి ♦ వాఁడిగాఁ జఱచిన, కుద్దాలముఖములఁ ♦ గొంతి త్రవ్వి
ముసలాగ్రములసాన్వి ♦ మొక్కలిపాఁతి గలించి, దీర్ఘశాఖంబులఁ ♦ గ్రింద సుట్టి
పెకలించిబాహులఁ ♦ బీడించి కదలించి, పెల్లార్చి తమతమ ♦ పేరువాడి
పెటికిమీఁదికి నెత్తి ♦ పృథులహస్తంబులఁ, దలల భుజంబుల ♦ దరలకుండ
గీ. వాని మెల్లన కుఱుతప్పి♦టడుగులిడుచు, భారమధికంబు మఱవక ♦ పట్టుఁడనుచు
మంధరనగంబుఁ దెచ్చిర♦మందగతిని, దేవదైత్యులు జలరాశి♦ తెరువు వట్టి 3770
క. మందరము మోవనోపమి, నందఱుపైఁ బడియె నదియు ♦ నతిచోద్యముగాఁ
గొందఱు నేలం గలిసిరి, కొందఱు నుగ్గయిరి చనిరి ♦ కొందఱు భీతిన్.
క. హరియును దేవానీకము, నురగేంద్రుని తలలుపట్టు ♦ నుద్యోగింపన్
హరిమాయాపరవశులై, సురపమతులు గూడి పలుకఁ♦ జొచ్చిరి కడిమిన్.
మత్తకోకిలము. స్వచ్ఛమైన ఫణంబుమీరలు ♦ సక్కఁబట్టి మథింపఁగాఁ
బుచ్ఛమేటికి మాకుఁ బట్టఁగఁ ♦ బూరుషత్వము గల్గి మే
మచ్ఛమైనతపోబలాఢ్యయ♦శాన్వయంబుల వారమై
యిచ్ఛయింతుమె తుచ్ఛవృత్తికి♦నిందు మాకు ఫణాగ్రముల్.
క. విస్మయముఁ బొంది దానవఘస్మరుఁ డహిఫణము విడువఁ♦ గైకొని యసురుల్
విస్మితముఖులై యార్చి య, విస్మితముగఁ గొనిరి సురలు ♦ పిఁకన్ దోఁకన్.
క. విడువిడుఁడని ఫణిపలుకఁగఁ, గడుభరమున మొదలఁ గుదురు♦ గలుగమి వెడఁగై
బుడబుడరవమున నఖిలము, వడవడవడఁకఁగ మహాద్రి♦ వనధి మునింగెన్.
ఉ. గౌరవమైనభారమునఁ ♦ గవ్వపుఁగొండ ధరింపలేక దో
స్సారవిహీనులై యుభయ♦సైనికులుం గడు సిగ్గుతో నకూ
పారతటంబునం బడిరి ♦ పౌరుషముం జెడి పొందవేయ యె
వ్వారికి నేరఁబోలు బల♦వంతపుదైవము నాక్రమింపఁగన్. 3776

భాగవతము, స్కం 8 ప 175, 183, 184, 194-200.

♦ ఈశ్వరుఁడు హాలాహలమును మ్రింగుట. ♦

క. కటుకమగు విషము విషధర, కటకంబగు కేలఁబూని ♦ కౌతూహలియై
ఘుటికాసంసిద్ధుఁడు రసఘుటికయునుంబోలె మృడుఁడు ♦ గుటుకున మ్రింగెన్.

గీ. కంఠికాళీలగత్నంబు ♦ కరణి నొప్పె, లలితమృగనాభిపంకంబు ♦ చెలువు దాల్చెఁ
గాలకూటవిషంబు శోభ ♦ కల్పనమునఁదవ, నాభిగాన నయ్యె బ్రహ్మాస్త్రము ♦ లక్షినలినము.
హరవిలాసము, ఆ 6 ప 69, 70.

సీ. కాలాంతకాలోగ్రఘూర్ణాలోజ్జ్వల, జ్వాలనళీశతా ♦ భీల మొక్కొ
కల్పాంతసావమగ్ని ♦ కల్పాంతకళీఖా, కల్పాకిరణాంకన ♦ హాసమొక్కొ
యామినీ తిరదన్న ♦ చేష్టణకులయాగాల, రూక్షనప్తకుచంగ ♦ లక్షు మొక్కొ
దుర్వారథరాద్రోగ్రశవన్యాయము వినయయంత్రా, ఖర్వాగ్రకోటిప్ర ♦ కాశ మొక్కొ
గీ. యనుచు జలాపవ లగ్నతరంగ ఘనఘనమ్ము, మొదల నల్లన నల్లనై ♦ మొదవి యాక
పచ్చనై దుర్నిరీక్ష్య ♦ మ్ముబలెనపుడు, ఘోరతరమైన యక్షాల ♦ కూటవిషము.

సీ. భుగభుగ మనిలోనఁ ♦ బొగలుచు గ్రక్కున, రవరవమనిపొగ ♦ రాజికనలి
భగభగమనిపాల ♦ పజ్వాలంబై పండి, చిటచిటమిణుఁగురుల్ ♦ చెదరమించి
ధగధగనైజుబట్టు ♦ లెగయ నల్లడకేఁగి, చిరచిరజలధులు ♦ తిరుగఁబారి
పటుపటుచిరిపడుం ♦ పస్థలంబులగల్చి, పెటపెటబాణులఁ ♦ బేల్చి యొంటికై
గీ. యడుగునకుఁ జాతి పాతాళ ♦ వాదిగాఁగ, గ్రిందిలోకంబులేదును ♦ పందికాల్చ
మొనసి యామీఁదిలోకంబు ♦ లేడునంటి, పరికొనుచునిండె నెల్లచో ♦ దప్పిసంబు.
లక్ష్మీనారాయణపరిణయము, ఆ 3.

ఉ. శిరమున వేల్పుటేటిచెలి ♦ చెక్కుచెమర్పదు శైలకన్య తోం
దరపడ దర్ధదేహమునఁ ♦ దాల్చినపాపసరుల్ జవాడుచుం
బొరలవు వాలినన్న శశి ♦ పువ్వు రవంతయుఁ గందకుండు చే
మెఱపిడి పింక తూల్పడదు ♦ మేచెన పెక్కుయ శంభుమూర్తికిన్.
ఉ. కలఁగదు నేత్రవహ్నియు నసుఁ ♦ గందదు క్రొన్నెలపువ్వు కాఁక చి
ట్టిలదు కపాలమాలికయు జ ♦ వాడదు బింకము వీడ దూహ డీ
ల్పదను నిజప్రకాశము త ♦ లంగ దొకింత జటాభరంబునన్
హాలాహలమాత్రకంఠమున ♦ శాహుతిఁ జేసిన శూలపాణికిన్. 8782
మహాలక్ష్మీపరిణయము, ఆ 2 పే 47.

భూగోళము.

సీ. పాపము భూగోళంబు ♦ వెలగపండువలె నంచుంమరు సిద్ధాంత ♦ లగసి యద్ది
కొండెలపిండతోఁ ♦ గూడియుండుటచేతఁ, బనసపండువలెఁ ♦ జనఁగను జను
బహునదీనదములఁ ♦ బరఁగుచుండుటచేత, గుమ్మడిపండుపో ♦ల్కిఁ మ్మనఁ దగుఁ
బలుసంద్రములతోడ ♦ నలరుచుండుటచేతఁ, బండిపండని దబ్బ ♦ పండన నగుఁ

సీ. దౌడఁగి పరికింప హరిపదో ♦ మంబరమున, నొక్కచినపంచగందోఁచు ♦ నక్కజముగ
మతియుఁ దారయంబరమాణు ♦ మాత్రమనియు, నెన్న గారాము హరిశక్తి ♦ నెన్నఁ దగదె.

కుమారనృసింహము, ఆ 2.

సీ. భూమిమధ్యంబునఁ ♦ దామరవలెనుండు, మేరువు జగతికి ♦ మేర యగుచు
మీఁదిభాగం బెని ♦ మిదికోటులగు యోజ,నంబులు తద్ద్విగు ♦ ణంబు మొదల
తన్మధ్యమస్థలి ♦ దగుయోజనంబు లి,రువదికోటులు దాని ♦ యూర్ధ్వగాను
దానిశృంగాగ్రంబు ♦ దా నెన్న నిరువది,నాల్గులక్షలయోజ ♦ నంబు లగుచు
గీ. వరుణమును భ్రమదమును శీ ♦ తమనవవత, మనఁగ నగములు నలుదిక్కు ♦ లందు లక్ష
యోజనంబులపొడవున ♦ యొప్పుచుండ, మేరునగరీతి సిరితి ♦ మించె ధరణి.

నాగరఖండము. ఆ 3 ప 76.

—♦ ఉత్తరాయణదక్షిణాయనములు. ♦—

చ. ఇనుఁడనిశంబు బ్రహ్మసభ ♦ కెల్లఁ బ్రదక్షిణ మాచరింపఁగా
ననుపమదేవలీలఁ బిత్రు ♦ యానములం జరియింప నుత్తరా
యణమును దక్షిణాయనము ♦ నై కడు నున్నతనిన్నవృత్తులన్
దవరుచునుండు సంబరప ♦ థంబునఁ గాలగతిన్ మునీశ్వరా.
తే. మకరమాసంబు మొదలు యు ♦ గ్మంబుతుదిగ, నాఱు నెల లుత్తరాయణ ♦ మయ్యె నవికి
నందు రాత్రులు తులు చలై ♦ యహము లెక్కు, డగుచు నడుచును గాలప ♦ ర్యాయమున ను.

కుమారనృసింహము, ఆ 2.

—♦ భూలోకవర్ణనము. ♦—

మ. జననంబున్ మరణంబు శోకవిధముల్ ♦ సర్వత్ర భావింపఁ బూ
నిన దుఃఖాతురులున్ శుభేతరులునౌ ♦ నిర్భాగ్యు లీభూజనుల్
అనయుల్ క్షుద్రులు దుర్మదాంధులును రం ♦ ధ్రాన్వేషు లీరాజులీ
జననాథక్షితినొందు నీక్షితిని నే ♦ సభ్యుం డపేక్షించెడిన్.

మ. తరుణత్వంబున బాల్యకాలమున వృ ♦ ద్ధత్వపరికర్షంబునన్
మరణం బబ్బిన ఘోరయామ్యభటస ♦ మ్మర్దార్తులీభూజనుల్
పరిమాణాతిగదుర్భరార్తులగునీ ♦ ప్రాణుల్ సుఖం బందు టెం
దిరవౌ నెద్దులదుక్కి కట్ట మిలలో ♦ నేయూరలేదారయన్. 3788

సీ. రావణదర్పవి ♦ రాముఁడు రాముఁడు, మానవుఁడై ధర ♦ మనుపలేదొ
అసురామరులపోర ♦ నమరసహాయుఁడౌ, నతనితండ్రి మనుష్యుఁ ♦ డగునొ కాఁడొ

వృష్ణికులాగ్రణి ♦ కృష్ణుఁ డెవ్వఁ డతండు, మనుజేంద్రుఁ డనఁ నీవు ♦ వినఁగలేదొ
ధరణీతలం బెల్లఁ బదవు ధరించిన, భరతుఁ డెవ్వఁ డతండు ♦ వరుఁడుగాఁడొ
గీ. పటుతరంబైన దివ్యప్రభావకలన, నిపుడు చెప్పినవారిలో ♦ నెవఁ డతిశయుఁ
డెవఁడు దేవత యనఁగ నిం ♦ దెన్నఁ బడియె, దానవుండన యెవ్వఁడు ♦ ధాత్రి నెసఁగె
సీ. మహిమాతిశయుఁడైన ♦ మాంధాత యను రాజు, కేవలఘనుఁడు భ ♦ గీరథుండు
సత్కీర్త్తియుండైన ♦ సగరమహారాజు, గుణఖనియైన క ♦ కుత్స్థనృపతి
పురుహూతసముఁడనఁ ♦ బరఁగు పురూరవుం, డిందు భానుఁడు శశ ♦ బిందునృపుఁడు
గీ. నతి వదాన్యుఁడు శిబియు రు ♦ క్మాంగదుండు, జనకనహుషులు హైహయా ♦ జనవిభుండు
పార్థివులు యయాతి నాఁ ♦ బరఁగునృపతి, యిందుఁ బ్రభవించి ప్రబల ♦ నెసఁగలేదె.
విశ్వగుణాదర్శము.

—♦ చోళదేశవర్ణనము. ♦—

సీ. వారకాంతాకుచా ♦ పారమర్దనకళా, పారీణతను సదా ♦ పరిఢవిల్లు
కరముల శర్మ్యాది ♦ కంబులు విడుతురు, తక్వేటి కారసో ♦ వ్యాపితంబు
లగునోళ్లచేతనే ♦ నిగమార్థవామంత్రముల నుచ్చరింతురా ♦ మూఢమతులు
నిర్భయంబున దేవు ♦ నికిఁ గల విత్తముల్, ధీరతఁ గొందురా ♦ దేవలకులు
గీ. ఇట్టి దుర్మార్గవర్తులై ♦ నట్టివారి, పూజలే వేళలను బొంది ♦ పాదలునట్టి
విగ్రహంబులయందు నే ♦ విధమున హరి, యొంచి చూడంగ సాక్షాత్క ♦ రించియుండు
ఆ. హంతచోళవాస ♦ మందతి స్త్రైణ్యము, చిరము గల్గి యున్న ♦ చేడియలకు
విగతచోళబంధ ♦ విమలురోజంబుల, కనుటయే విరుద్ధ ♦ మై లభించె.
తే. బుధజనంబులు నిజగృహ ♦ ముల ననేక, రుచులఁ జేసినయన్న మ ♦ రుచ్యమగుచు
దింతురహరిష్ఠలంబుల ♦ యందు నెట్టి, యన్నమైనను భవహార ♦ మనుచుఁ దలఁచి.
తే. అహితాగ్నులు నిజగృహ ♦ మందుఁ గనిన, వ్యాధ్యశాస్త్రోక్తవదోల్లాస ♦ హృదయులధిక
పుణ్యకాలులు పండితు ♦ లుండఁ బ్రేమ్యలఁ ఘులను జేతు రే ప్రజ ♦ నఖిలవిధుల.
చ. అనఘమతిప్రశాంతత్వములు ♦ నగ్నితశీలములన్ విశుద్ధులై
తనరెడి చోళికాతతికిఁ ♦ దద్దయుఁ గంచెలలేమి దూష్యమా,
ప్రణుతరతోపభాగ్యవయ ♦ వంబు బయల్పడియున్కి దూష్యమం
చనినను బోవిడియుంతులకు ♦ నావృతిఁ గాంచెనె వస్త్రసంతతిన్. 8795
విశ్వగుణాదర్శము.

—♦ భరతుని బాల్యక్రీడలు. ♦—

సీ. ముంజేతఁ గతకాండ♦ములు చుట్టుకొనివన,ద్విరదరాజంబులఁ ♦ దిగిచి తెచ్చి
కొనవెంట్రుకలుపట్టు♦కొని పంచరించిన, పంచాననంబులఁ ♦ బట్టి తెచ్చి
వాలాగ్రముల ముళ్లు♦వైచి లంకెలుగ శా,ర్దూలపోతకములఁ ♦ దోలి తెచ్చి
దొడ్డికట్టుగవాఁగి ♦ దొలఁగిపోఁగనీక, యచ్ఛభల్లములఁ జ♦ల్లాడ్చి తెచ్చి
గీ. కర్ణమూలంబు లరిమితేఁ♦గలనుబోలె, నేకలంబుల నొండొంటి ♦ నీడ్చి తెచ్చి
దామెనలుగట్టి యాశ్రమ♦స్థలమునందు, శైశవక్రీడ లాడు దు♦ష్యంతి సూతి.
శకుంతలాపరిణయము, ఆ ౪.

—♦ రామానుజసుతసన్నుతము. ♦—

సీ. శుద్ధరామానుజ♦సిద్ధాంతరసికా, గ్రేసరుల్ శిష్టులు♦తత్ప్రపత్తు
గుణముఁ బూర్ణులు ♦ గురుసేవచేతఁ, బాటించు గురుమహా♦ప్రభులు నైన
వినుతస్థలేనియా♦విబుధులకత్తరి, భజియింప రెప్పుడైనఁ ♦ బాలిత్వత్తిఁ
దిరలోను వందుక♦తిరువేళ వాపరి, శుద్ధాన్న మితసలు ♦ చూచి నేని
గీ. విడుతు రిది యట్టులుండఁగాఁ ♦ గడఁగి నైజ,నుతము గలిగినవైష్ణవ♦తతులపత్తి
నైన భజియింప రొక వేళ♦నైన వాను, చూడ నిక్లైనఁ ద్రావకీ♦తోడ్య మేమొ.

చ. అనయాత నాప్పునీటిసుడు♦గంవని యంబుధిలోన మునుంగఁగా
జనములు పంచగవ్యము న♦సహ్యతచేఁ దశుమా త్రిరిపిస్తలం
చనిగణియింతు రా తిరువు♦కూగ్రసరంబనిజాహ్న వీజల
బును హసియింతు రీఖులు ♦ భూరియఘుంబు లగాబ్ధ్రముల్లదా.
సీ. హరి కర్చనము సేయు ♦ నవసగంబులయందు, నఖిలలోకశ్లాఘ్య♦మైతనర్చు
ఘంటారవంబును ♦ నైగొని సేయరు, జగదేకమాతయౌ ♦ తగినలక్ష్మి
వివిధవేదాగుల♦వివిధవిధంబుల, విధియయ్యమన్నట్టి ♦ విభవముల
ఖండించివైతురు ♦ గణనసేయక నైగ్గసాంకేతికశ్రద్ధ ♦ పరణిఁ దవిలి
గీ. స్వీయగోష్ఠిని నిజపాద♦సేవకముల, జలములను ద్రావుదురు తామె ♦ పాథువులని
భూరివిశ్వంభరుని దోవ♦భోగ్యుఁ డనుచుఁ, బలుకుదురు కొండజీమత♦ప్రీతిభవారు
సీ. బ్రాహ్మణాదిసమస్త♦వర్ణసంభవులను, బధములందరికట్టి ♦ సత్రికొట్టి
సంచితధనముల ♦ సర్వంబును హరించి, దుర్మదప్రభృతుల♦తో రమించి
వివిధదుర్వర్తనా♦విధముల వర్తించి, దొంగతనంబుల ♦ దొంగిలించి
వనముల గిరులను ♦ వర్తించి కడుఁ గ్రొవ్వు, పీఁకనీచతలచే ♦ విస్తరించి

గీ. గట్టిబలులచేఁ జక్రాంక♦నాదికములు, చేసి తద్దత్తపత్రము♦ల్వ్యాసినిగొని
వసుధ వంశపరంపరా♦ప్రాప్తముగను, దేహధారణముఁ జేతు రు♦దీర్ణగతులు. 3800

సీ. కడుఁబవిత్రములైన♦కళలనొప్పుటచేతఁ, జేరంగనీయ రు♦చ్ఛిష్టములను
సజ్జ్ఞానసంబంధ♦సంభావితులుగాన, సలుపఁగారు దుర♦త్సంగతులను
బాహ్యపాపదలనైన ♦ బాంధవేతరులతో, వీరలు ద్రావరు ♦ నీరమైన
గామ్యకర్మలఁ జేయఁ♦గాఁబోరు హితమైనఁ, బారమార్థికముల ♦ బద్ధులగుట

గీ. గతుల సేవేళభగవదా♦రాధనంబె, కాని యితరార్చనలసేయఁ♦జూన రెపుడు
శమదమాదులు చాలుటీ♦జనులకట్టి, వీరవైష్ణవధర్మంబు ♦ వెలయుఁగాత.

తే. బాంధవేతరదర్శనా♦భావమైన, యన్నమును వైష్ణవులు తిందు♦రనెడిమాట
పాటిఁజూడమి పాపము ♦ పాపహరము, తెలిసికొమ్మది♦యెటిఁగినధీరజనులు.

విశ్వగుణాదర్శము.

—♦ జ్యోతిషవర్ణనము. ♦—

ఉ. మానక మోదఖేదములు ♦ మర్త్యుల కెయ్యెడ నైనఁ గల్గినా
దానిని మున్నె తెల్పుతని ♦ దథ్యమెకాయని మిథ్య లాడుచున్
దీనత గ్రుడ్డిదంతనని ♦ తేఁకువ మెపప్పుపాడిసంఖ్యలం
గానివారి మోహితులఁ♦గా నొనరింతురు దైవవిత్తముల్.

తే. వసుధ సుఖదుఃఖములు కర్మ♦పాకవేళ, నిలిచి కుడుచుట దేహికి♦నియతియగుచు
వానిమౌహూర్తికులుముందు♦గానె తెలుపు,దానలభియింపుఫలమే మె♦గాని తెలుపు.

శా. జ్యోతిశ్శాస్త్ర మెఱింగినట్టి బుధు లె♦చ్చోనుందురో యాస్థలిన్
బీతిన్ ప్రేతపిశాచయక్షనిచయా♦హీనవ్రతాచారసం
ఘాతంబుల్ గ్రహచారవారతిథిన♦క్షత్రపద్ధేయాదుతే
రీతిం దేటగఁ జేయనా నెటు ప్రవ♦ర్తించున్ సమస్తక్రియల్. 3805

ఉ. భానునకున్ శశాంకునకు ♦ భావిభుజంగభయంబు తెల్పుటన్
మానవకోట్లకున్ జలని♦మజ్జన మబ్బె నఘార్తి పాసె ను
త్తానకుభేష్టముల్ దెలుప♦ధైర్యముఁ దుష్టియుఁ గల్గుఁ గష్టసం
తానమడంబు మంత్రజప♦ధాటికినై తగ మూలహేతువై.

సీ. కుముదినీనాథుఁడై ♦ కొమరొప్పువిధునకు, వృద్ధిక్షయంబుల ♦ విధము లమరి
చలియించు ప్రమ్మకంతులకు పరాగముల్, సంభవించుచునుండు ♦ సంగతులను
భార్గవాదిగ్రహ♦పటలికి మాటికి, విలయోదయంబులు ♦ గలుగుచుండు
నితోత్పాదిఖైఖను♦లెల్ల దైవజ్ఞులుయుక్తిలోకములను దెల్లమైనవి కద

గీ. శోక నివిచెుల్లఁ గుంభిప్ర◆లోకరూపమైన వ్యాధుల దైవజ్ఞు◆లైనవారి
యొకఁ డనిశ్చయవాక్యభా◆షోన్నతులను, నెల్లెఱుంగఁగవలయును ◆ హస్తగతుల
విశ్వగుణాదర్శము.

◆ వైద్యవర్ణనము. ◆

తే. అమితమిథ్యాకషాయపా◆నములచేత, మృతియెయగు తైలలేహ్యస◆మృద్ధిచేత
రోగివంచనపలను వైద్య◆యోగులిట్లు, కుక్షిభరులు బూరించు◆కొందు రిపుడు.

ఉ. ధాతుపరీక్షఁ గానరు ని◆దానవ మెఱుంగరు వైద్యశాస్త్రవి
ఖ్యాతపదార్థతత్త్వవిదు◆లైనను గారటు లయ్యు రోగులన్
ఘాతుకఁ జేసి మృత్యువుల ◆ పీకను బ్రాణములట్టివిత్తముల్
తీతురు వీరు వైద్యులని ◆ ధీగతఁ బిల్చు పామరాళిచోన్.

తే. ఘనకషాయోపవాసాది◆కములఁ బ్రజల, కైన నారోగ్యములు తప◆ యౌషధముల
నయ్యెనని భేషజులు మృష◆లాడి మిగుల, విత్తములఁ దీతు రివి పీఁ◆కృత్తమరయ.

సీ. బహువిధవేదనా◆పాటవంబున మస్త, మంగంబు గజళిత◆మగుచునుండ
ధ్వనిబైలువెళ్లక ◆ తనువై గళములోనె, మిక్కిలి బద్ధమై ◆ మెలఁగుచుండ
నాపాదమస్తక◆మైన దేహము మహా.జ్వాలవహ్నిశిఖలచే ◆ ఒడలియుండ
విషయేంద్రియంబులు ◆ వివశభావము నొంది, విహితస్పృహలు బ్ర్ధి◆ వేఁగుచుండ
గీ. వెల్లబంధులు దూరాన◆ నేడ్చుచుండ, నార్తులగువారి కెల్ల దై◆న్యములు దెలిపి
మందులను బోసి రుజలను◆మాన్పనిందు, వైద్యులను దప్ప దక్షులె◆వ్వారు నలరు.

మత్త. భూరివైద్య మెఱుంగకున్న న◆పూర్వరోగవిపత్తిచో
నేరివైద్యులు గొప్పవారని ◆ యుచ్చకంబున వారినే
పోరి యీవులుచెప్పి తీసుక◆పోదురీ ప్రజలెల్ల నా
తీరు వైద్యుల నిందచేసినఁ ◆ దీఱునా వెతరోగికిన్. 3812

సీ. సవనకర్మల యథా◆శాస్త్రంబుగాఁ దీర్చి, యడరు ఋత్విక్కు◆యాజియౌఁగడు
దాఁటశక్యముగాని ◆ గాతుంపుధాటియౌ, నదిని దాఁటినవాఁడు ◆ నావికులను
విజయంబుఁ గైకొన్న◆ వెనుకను నాస్త్రలి, వెనుక దొరికినయున్న ◆ వీరభటుని
నిల్లుచేరినమీఁద ◆ నెలమితో విలసిల్లు, పాహసాతూఢుఁడు ◆ వాహకులను
గీ. వడవునిర్వృత్తదవ్యప◆నుఁడు కితవుఁడు, వృద్ధవారాంగనురోగ◆పీడచనిన
పిదప వైద్యుని నారోగి ◆ వివిధగతుల, నీవికై ద్వేషినిఁగాఁ జూచు ◆ నిదినిజంబు.
విశ్వగుణాదర్శము.

ఉ. ధాతుపరీక్ష, దేహములతత్త్వము, వస్తుగుణంబు, శాస్త్రని
ర్ణీతపథంబు, నౌషధుల నేమము, సర్వరుజానిదానముల్
ఖ్యాతిగ నేర్చి పై నసుభ•పజ్ఞులఁ బెద్దల నాశ్రయించి య
జ్ఞాతరహస్యయోగముల • సార మెఱింగిన వైద్యుఁ డెవ్వఁడో. 3814

హేమసుందరోపాఖ్యానము.

—• రోగి. •—

సీ. వేదాంతదేశిక•విదితబోధితమహా,సాధుజనోచిత•సరణి విడిచి
యాస్త్రపసంబుల • సంధులో దేహంబు, చపలత సడికట్టి • చనుదు రింత
నిష్పపస్తువుల నా•హారంబుగాఁ దిను, మిష్టాంగనారతి • చెలిమి సేయు
పని క్రియాశక్తుల చెప్పు•నట్టి వైద్యుని గడు, జపలరోగార్తుఁడు•సన్నుతించు
గీ. గాని పథ్యము సేయింపఁ • గడఁగునట్టి, గట్టివైద్యుని నైనను • ఘనుఁ డటంచుఁ
దథ్యముగ సన్నుతింపఁ డ•పథ్యకాంక్షి, దైనరోగిజనంబు ను•ర్వ్యాద నుదియో.

విశ్వగుణాదర్శము.

—• నేత్రరోగము-తచ్చికిత్స. •—

సీ. తొలుదొల్త దూరాన • గలదాని విడియది, యని నిరూపించు సా•ధ్యంబు విడఁట
తెరచేసినట్టులే•దైనఁ జూడ్కి కటమీఁద, నావంతకాంతిసం•ప్రాప్త మగుట
మునుకొని మబ్బుగ్రమ్మి•నమాడ్కిఁ బదపదా•ర్థంబుల నొక్కొకటియ•స్ఫుటత గనుట
శివపడి యతిసమీ•పములోని దేనియు, విస్పష్టలీలఁ గా•న్పింప కునికి
గీ. కంటి కడ్డంబుగా నిల్చి•కలయఁ దిర్గు, నంగుళులసంఖ్య దెలియంగ•నలవి గామి
యనునవస్థలఁ బొరయక • యంతలోన, హీనదశఁ గాంచె నొక్కటఁ•బౌనిదృష్టి.

నయనోల్లాసము, ఆ 2 ప 63.

సీ. కోకపాట్లంబావిఁ గొనమూఁది యొత్తుచుఁ, గమణోష్ణకరభభా•గమునఁ గాఁచి
నెత్తిం దంగేడాకు•మెత్తి రేచకినిమ్మ, పంటిపుల్సున నూఱి • పట్టువెట్టి
తెల్లదంత్యైనపువ్వు•దెచ్చి తద్రస మిడి, కలివెపువ్వులు గోసి • నలిచి పిడిచి
పేరినెయి వెట్టి • పెరుగువత్తులు వైచి, చనుఁబాలతో రాచి • సంతు చమిరి
గీ. విన్నమందులు తా నయి• కన్నమందు, లడిగితెచ్చినమందులు • నడవిమందు
లెన్ని చేసిన మానక•యిందువాలి, కన్ను తొడిబడి నెత్తురు • గాఱుచుండును.

శ్రీకాళహస్తిమాహాత్మ్యము, ఆ 3 ప 110.

శ్లేష్మాదిరోగములు.

క. వినుము తెలియంగ శ్లేష్మం, బును దోషం బారఁ బరఁగి • యుపయోగములు జా
ద్యనిరూఢంబులుగాఁ జే, యును లోపలిబయలు సెల్ల • నొయ్యన కప్పున్.

క. కుత్తుకకు నష్టపడు న, న్నొవ్వ త్రిలిపో నీక యూఁగు • నూర్ధ్వశ్వాసం
బెత్తఁగఁ జేయును జీవుఁ, డత్తనువున నుండ పేర్కొంటను వెడలున్.

క. స్రోతోమార్గంబులఁ జూ, పే తను కర్మంబు లైన • విషయంబులఁ బ్ర
స్ఫీతమతిం జాతుర్యో, పేతము లై యింద్రియంబు • లేమను బల్కెన్.

క. స్రోతోమార్గములు కఫము, చేత నిరుద్ధంబు లైనఁ • జెడు నింద్రియజా
తాతతశక్తులు దానను, పీతము లగుఁ జేష్టితములు • వివు మనుజులకున్.

గీ. వాయువంగంబులందుఁ • దా వ్యాప్తిఁ గదిసి, నొప్పుఁ జెవులుఁ బుట్టించుఁ • గ్రొవ్వుటెముక
సంధు వెడలించుఁ గ్రమమున • నెందుఁ బరఁగి, తనువు ప్రాణుగఁ జేసి జీవుని వెళ్లార్చు.

క. నాలుక యాడుట కేలుం, గాలు ముడుఁపఁ జాప నగుట • కాయంబునయం
దీలీలలు వాయుగతుల్, మే లే నివి గలుగుఁ దక్క • వే లమంగాత్మా.

క. ఎక్కటి యిట్టివి దోషము, లొక్కొక మరి రెండుమూఁడు • నొదవి చెలఁగఁ దా
నక్కడ సన్నిపాతం, బక్కజముగఁ దనువుఁ బాపు • నది జీవాత్మన్. ౩౮౨౫

భారతము, అశ్వ. ఆ 1 ప 171-177.

—• స్త్రీహితోపదేశము. •—

చ. అలయక మంత్రతంత్రవివి • ధౌషధభంగులఁ జేసి యెంతయున్
వలతురు నాథు లంట మగు • వా! కడు బేలతనంబు దాన మున్
గలిగిన ప్రేమయుం బొలియుఁ • గాని యొకండును సిద్ధిఁ బొందద
ప్పొలఁతులతోడి యన్కి మహి • పొత్తుగఁ జూచు విభుం డెఱింగినన్.

చ. మగువ యొనర్చు వశ్యవిధి • మందులు మాయలు నొందుచందమై
మగనికిఁ దెచ్చు రోగములు • మానక మూకజడాదిభావముల్
మొగి నొనరించు సద్గురిత • ముల్ దనచేసినచేఁత లై తుదిన్
జగమున కెక్కు నిందయును • సద్గతిహానియు వచ్చు నింతికిన్. ౩౮౨౬

క. కావునఁ బతులకు నెప్పుడుఁ, గావింపం దగదు కపట • కర్మంబులు స
ద్భావ మెఱిఁగి యనువర్తిని, యై వనిత చరింప నదియ • యగు నెల్లవియున్.

భారతము అర. ఆ 5 ప 95-97.

♦ అర్థార్థులు ♦

సీ. దినవాథనందను ♦ దిత్తొల్చి విడిచిరి, కరుణచే నెముకలే♦కిరి దధీచిఁ
బాతాళబిలమున ♦ బలిఁ గట్టివైచిరి, జీమూతవాహను ♦ జీవివాపి
రెత్తి పొల్లానిరి శి♦బీంద్రుఁ గంతటివానిఁ, గలగుండు వెట్టిరి ♦ కలశవార్ధిఁ
దివుటఁ జొక్కులఁ రేనిఁ ♦ దిసఁగోరు మెసఁగిరి, పండ్లు డుల్చిరి కల్ప ♦ పాదపంబు
గీ. నయ్యలెంతకు నేర ర♦ ర్థార్థిజనులు, వీరిమనసులుపట్టు నె♦వ్వారితరము 8828
కీర్తియలు లుండె విడుఁడు దా♦క్షిణ్య మింకఁ, దారుగల్గినఁ బదివేలు♦తమకుఁ గలవు.

శృంగారనైషధము. ఆ 7 ప 8.

♦ విప్రకుమారుఁడు ♦

సీ. వెన్నెలఁ జరిఁ యుద్ద ♦ వెండితీఁగెలఁ బోలు, యజ్ఞోపవీతంబు ♦ లఱుత నమరఁ
గన్నె చెంగల్వపూ ♦ వన్నెమించినవీరు, కావిదోవతికట్టు ♦ కటిఁ దలిర్ప
వెలిదమ్మివిరిమీఁద ♦ రొలదేఁటిగతి గంగ, మట్టిపై వేలిమి ♦ బొట్టు దనగ
నీలికందుకముపైఁ ♦ గీలించుముత్యాల, విధమున సిగఁ గమ్మ ♦ విరులు మెఱయ
గీ. లలితనవయౌవనారంభ♦కలితమైనఁ, మేనిమెఱుఁగులు మెఱుఁగుల♦ మెఱుఁగు దెగడఁ
జంద్రధరుకృప బ్రహ్మవ♦ర్చసముఁ గన్న, మారుఁ డనఁ నొప్పువిప్రకు♦మారుఁ గాంచె

విక్రమార్కచరిత్రము. ఆ 7 ప 14 8

♦ వైఖానసులు ♦

సీ. వైఖానసులు ఖగ♦పరితు లెట్టు లంటేని, శిలఁ దృణధాన్యముల్ ♦ సిదుక నడిచి
కొందఱు పండులుఁ ♦ గొతికి కొందఱు గన్న, గుఱుముల గువ్వల ♦ తెఱఁగు దోఁప
నప్పటి కప్పటి ♦ కానంబున వైచి, కొని కొండ జూకు లెం♦డినవి రోఁటి
కొని కొండ అంబువుల్ ♦ గొని కొంద అనిలంబు, గొంద అాహారంబు ♦ గొందు రట్లుఁ
గీ. గాక యాహారపవులును ♦ గలరు వారలింద్రునకుఁ బూజనీయులై ♦ యెక్కుడైన
పదవిఁ జిరకాలబహుసౌఖ్య♦భాగులగుదురని మహేశ్వరుఁడుమకును♦ట్లనియె మఱియు

భారతము. అను. ఆ 6.

♦ శివాలయము ♦

సీ. రూఢిగా బహువిధ♦రుద్రసూక్తంబుల, శివు నభిషేకంబు♦ సేయువారు
గంధపుష్పాక్షతా♦గరుధూపదీపనై, వేద్యంబు లిచ్చి సే♦వించువారు

శివుని సన్నిధిఁ బ్రద♦క్షిణపూర్వకంబుగా, మునుకొని పలుమాఱు♦మ్రొక్కువారు
స్కాందపురాణాది ♦ శైవాగమములెల్ల, వీనుల కింపుగా ♦ వినెడువారు
గీ. నీలగళుపాట వినుచు మై♦సోలువారు, శంఖమర్దళధ్వానముల్ ♦సలుపువారు
నగుటఁ గని చోరుఁ డలరుల♦కనుగుతతిని, లలితమైనట్టి యాశివా♦లయమునందుఁ
శివరాత్రిమాహాత్మ్యము, ఆ 4.

—♦ వేదోత్పత్తిక్రమము. ♦—

సీ. నలువతొల్లొక్కమున ♦ నవజపాచ్ఛవి రజోన్వితమునై వెడలె ఋ♦గ్వేద మనఘ
దక్షిణాస్యమున ర♦క్తద్యుతిసత్త్వసంమిశ్రకమై యజు♦వుద్భవించెఁ
బరమముఖంబున ♦ సామంబు తెలుపయి, పుట్టెఁ దమోగుణ♦స్ఫూర్తి మెఱయ
నుత్తరాననమున ♦ నుద్భవించె నథర్వ, మసితమై సత్వత ♦ మోతిశయత
గీ. నమరు నీనాల్గు శ్రుతులకు ♦ నాద్యమైన, యట్టి ప్రణవంబు తేజోమహత్త్వమునను
ఋగ్యజుస్సామతేజంబు ♦ లేకభావ, మొందె త్రిగుణమయస్థితి ♦ నల్లసిల్లు.

—♦ దేవమనుజాద్యుత్పత్తిక్రమము ♦—

చ. వెరవగునీశ్వరాజ్ఞఁ బ్రభ♦వించిరి బ్రహ్మయు విష్ణుదేవుఁడున్
హరుఁడు చరాచరాత్మకచ♦యంబుల కుద్భవరక్షణక్రియా
కారణగరిష్ఠులై తన య♦హంకృతి మించి ♦ విరించి లోకముల్
పరగ సృజింపగా ద్రుహిత♦పంబుమహత్త్వముజాపునర్యోదన్.
చ. శిరమునవంబరస్థలము ♦ చిత్తమునన్ విధుఁ డాననంబునన్
సురపతి వహ్నివిప్రులును ♦ సూర్యుఁడు కన్నుల సర్వదిక్కులున్
బరువడిఁ గర్ణరంధ్రములఁ ♦ బ్రాణములన్ పవనుండు బాహుల
న్నరయఁగ రాజరాజియును ♦ నంచితనాభిమహోంతరిక్షమున్
క. ఊరుతలంబున వైశ్యులు, చారణనుతినొప్పుచరణ♦సరసీజములన్
భూరమణియు సచ్ఛూద్రులు, గారవమునఁ బుట్టిరట్టి♦ఘనతరమహిమన్. ౨౨౨౪
వైశ్యపురాణము. ఆ 1

—♦ ఎఱుకచెప్పుట ♦—

సీ. సరసవతీదేవి ♦ సదువులదొర రేణు కాపరంజ్యోతి, యా♦కాసవాణి
వేఁడివెల్గులసామి ♦ వెన్నెలరాజ ము, కన్నులదేవర ♦ కాశినాథ
సిరికొండమల్లేశ ♦ శ్రీకూర్మనాయక, మాపాలిరంగ హ♦నుమంతరాయ
శ్రీరామదేవతా ♦ శ్రీవెంకటేశ్వర, మున్లోకమాత ము♦మ్మూర్తులసతి

గీ. సీతమాదేవి మాపాలి ♦ సిరులతల్లి, వమ్మ కొల్లాపురీదేవి ♦ యాదిలచ్మి
మీవలంచబుఁ దోడయి ♦ మించిమించి, వాకుదయసేయుఁడిపుడుభా ♦ వమున నండి

గీ. సకలభాగ్యశాలివె నీవు ♦ సన్నుతాంగి, గరిమ నీసాటి సకలలో ♦ కములయందు
నూడఁగా లేము నినుఁ గొల్వఁ ♦ బాడి పంట, సొమ్ము సోబనములు గల్గు సుమ్ము తల్లి

వేంకటేశ్వరవిలాసము.

తెలుఁగుభాష

ఆ. తెలుఁగదేల యన్న ♦ దేశంబు దెలుఁగేను, దెలుఁగువల్లభుండఁ ♦ దెలుఁగొకండ
యెల్లనృపులుగొలువ ♦ నెఱుఁగవే బాసాడి, దేశభాషలందుఁ ♦ దెలుఁగు లెస్స.

ఆముక్తమాల్యద. పీఠిక ప 15.

—♦ కవితాప్రశంస ♦—

చ. కవితయనంగఁ బద్యములు ♦ గద్యములున్ రచియించుటౌనె భా
వవిలసనంబు, లోకహిత ♦ వర్తనముం బచరింపఁజేసి, క
న్గవకును సద్గమెట్లటుల ♦ గ్రంథచమత్కృతి నేర్పుపెంపుఁన్
బ్రవిమలవస్తుతత్త్వమును ♦ భాసిలఁజేయుటగాక యారయన్.

చాటువు.

శా. సౌరభ్యంబును బంధచాతురితగన్ ♦ శయ్యాచమత్కారశృం
గారంబున్ వివిధార్థముల్ సరససాం ♦ గత్యంబు నానాకళా
పారీణత్వము మంజువాగ్విభవమున్ ♦ పాంచాలరీతిం దగన్
వారస్త్రీయునుబోలె నొప్ప వలదా ♦ వర్ణింపఁ గావ్యం బిలన్.

క. నానుల్లును శృంగారము, నానావిధవృత్తవర్ణ ♦ నలు సంపూర్ణం
బై నిల్చిన కృతి సత్కృతిఁ, గా నుతియింతురు గదా సు ♦ కవు లెయ్యెడలన్.

క. జాజులపొట్లమువిప్పిన, యోజఁ గవిత్వంబు వెలయ ♦ నుండిన సభలన్
బూజింతురె యాకృతిబుధ, రాజులు రాజులును సుకవి ♦ రాజులు గరిమన్.

చ. వడియును బ్రాసమున్ గణము ♦ వర్ణన లర్థము శబ్ద మొప్పు నే
కడమయు లేదు మత్కృతికిఁ ♦ గైకొని చూడుఁడు సత్కవీంద్రు లె
య్యెడ నెది యొక్కపద్యమున ♦ నిందులసత్త్వము పద్మలోచనల్
కడివెఁడుకూటిలో మెతుకుఁ ♦ గైకొని పాక మెఱుంగుకైవడిన్. 3842

రుక్మాంగదచరిత్రము. ఆ 1 ప 24-27.

సీ. శబ్దార్థరూఢి రసస్థితి బహువిధవ్యంగ్యభేదములు భావములు హేతు
లును శయ్యలలంకార సరణులు రీతులుఁ, బరిపాకములు దశప్రాణములును
వృత్తులు వస్తువివేకంబు గుణములుఁ, గవిసమయములుఁ జమత్కారములును
వర్ణనంబులు గణవర్ణఫలంబులుఁ, దత్కాలంబులు సంధిదైవతములు
గీ. గ్రహములును శత్రుమిత్రయోగములు దశలు, నంశవేధయు భూతసంజ్ఞాక్షరముల
పొత్తువులుఁ దెల్ప శాంతవిస్ఫురణ దనర, సత్కవీంద్రుని కృతి బుధసభల వెలయు
క. లోకోత్తరగుణపుణ్య, శ్లోకకథామధురిమధురసశుభవాఙ్మయర
త్నాకల్పంబగు కావ్యం, బాకల్పంబగుఁ గృతార్థుఁడగుఁ గవివరుఁడున్.

శ్రీరంగమాహాత్మ్యము. ఆ 1 ప 12-13.

ఉ. తప్పును నొప్పు లేని కృతి తారకులంబుగ నెంచెఁ గొంత లి
ప్పొప్పులు రెండు గల్గు కృతి యొప్పని జాతులఁ దాఁగె తప్పు లే
కొప్పులు గల్గు సత్కృతి గుణోన్నతివంశవిలాసరేఖలం
జెప్పఁగ సాటిలేని సరసీరుహలోచన గాదె చూడఁగన్.

వరాహపురాణము, నం. మ. ఆ 1 ప 16.

సీ. ఒకఁ డలంకారంబునకు వేడుక వహించు, నొకఁడు వార్తాసమ్యక్స్థితిఁ దెలుపు
నొకఁడు శబ్దశాస్త్రములకు మాయురే యను, నొకఁ డర్థస్పష్టికి నభిలషించు
నొకఁడు రసాభోగతకు మస్తముఁ గదల్చు, నొకఁ డుపమానసంపత్తికకు నలరు
నొకఁడు పదప్రౌఢిమకు నిచ్చలో మెచ్చు, నొకఁడు జాతిశ్లాఘ నొప్పుచుండుఁ
గీ. గామిచందానఁ దలవరికరణి బధిరువలె దరిద్రునిగతి వాని పగిదిఁ గనక
కారుణాత్మునఁ బంగువై ఖరిఁ గుజాతి, జాడ నిందఁటి ముదలింపఁజాలు లెట్లు
క. ఒప్పులు గల కృతిలో నొక, తప్పున్నను గడమ గాదు దానికిఁ గళలం
జొప్పడు శశికిఁ గళంకము, గప్పెప్పుడి యేమి నిందఁ గావించెనొకో.
చ. ఘనతరఘూర్జరీకవయుగక్రియ గూఢముగాక ద్రావిడీ
స్తనగతిఁ దేటగాక యతచాటగు నాంధ్రవధూటిచొక్కపుం
జనుఁగవఁబోలి గూఢమును జాటుదనంబును గాకయుండఁ జె
ప్పిన యది పో కవిత్వమనిపించు నశింప చటుగాకయుండినన్. 3848
చ. ఎడపక తారు దారె లిఖియించి పఠించి కృతుల్ ప్రతుల్ జగం
బడిగిన నిచ్చి హెచ్చి సకలావసథంబులఁ దారయై దిశల్

గడచి ఘటించుకావ్యములు ♦ కావ్యములా పారణాఘశాంతికై
విడువక కూళిఁ జెట్టి చది ♦ వించుకృతుల్ గృతులే వసుంధరన్. 3849

పంచతంత్రము, వేంక. ఆ 1.

క. నిగుడునవరసములొలుకఁగ, ద్విగుణంబగువర్ణములును ♦ దీపింపఁగఁ ద
ద్విగుణాలంకృతులును ద,ద్విగుణములగు నర్థభావ ♦ విధములు గలుగున్.

క. తెనుఁగైన నేమి కవితా,జనితాలంకారచిత్ర ♦ సంగతపదవ
ర్ణన వచనరచనచతురత, వినయోగ్యంబయిన కృతియ ♦ వింద్రు మహాత్ముల్.

ఉ. దోషసమేతమెంతయును ♦ దొడ్డది యైనను నిందితంబు ని
ర్దోషము గొంచమైన జగ ♦ దున్నతి వొందుఁ గళంకహీనసం
వేషశశాంకఖండమును ♦ విశ్వవిభుండు కిరీటకోటిపై
భూషణలీలఁ దాల్చె నల ♦ పూర్ణశశాంకు ధరింపఁ గోరునే.

క. భూషణతీలల దేశవి,భాషలతత్ప్రదేశ ♦ భాషణములగున్
భూషించునస్తమట్లు సు,భాషితమై సంస్కృతంబు ♦ బహుదేశములన్

చ. జనని సమస్తభాషలకు ♦ సంస్కృతభాష ధరాతలంబునన్
ఘనలలితార్థగౌరవవి ♦ కాసి తెనుం గభీరమ్యమంతకున్
గనుఁగొనఁ జూతబీజమున ♦ కంటెను కోమలపత్త్రపుష్పశో
భనమ్ముగు పల్లవాభినవ ♦ జాలరసాలము సొంపు నింపదే.

ఉ. జల్లియునక్రమంబు నప ♦ శబ్దము వైరిపదంబు జడ్డునుం
బొల్లయు గ్రాబకంటకము ♦ బూరకమున్ విరసంబు లాదిగా
నల్లికలల్లు శబ్దములు ♦ నాదరణీయమె వాక్యచాతురీ
సల్లలితార్థసృష్టిగల ♦ సత్కృతి సేవ్యము పొందుకై వడిన్.

మ. సరసాలంకరణోపమానకవితా ♦ సంధిక్రియాచాతురీ
భరితప్రౌఢిరచించుసత్కవిజగ ♦ త్ప్రఖ్యాతివర్తింపఁగా
గరిమం బేర్చుచు దుస్సమాననిపుణుల్ ♦ గర్వింతు రల్పజ్ఞులై
హరియుండన్ హరినామభేకతతులై ♦ యబ్ధిం బ్రలాపింపవే. 3856

సీ. కావ్య ముత్పాద్యమైన స ♦ త్కావ్య మింక, నక్క కావ్యంబరయ పునః ♦ రుక్తిఁ దెచ్చుఁ
గాగఁ గవితాభిముఖుఁడైన ♦ కవివరునకు, మిశ్రకావ్యంబె కావ్యమై ♦ మెలుఁగుదెచ్చు

సీ. నరగుణాంకితమయ్యె నే ♦ సరసకృతియు, దూష్యమగు శునిధృతగత ♦ దుగ్ధమట్లు
హరిగుణాంకితమయ్యెనే ♦ నసమకృతియు, హారసూత్రంబుగతి హృద ♦ యంగమంబు

కవికర్ణరసాయనము, పీఠిక. ప 10, 24, 26.

సీ. సరపుష్పములుగ మాలఁ గరి పెక్కుతెఱఁగుల, వికలనెత్తులుగఁ గావించినట్లు
కర్పూరకస్తూరికావస్తువితతిచే, శ్రీఖండచర్చ వాసించినట్లు
ఒడికంబుగా గంధవొడికి నానానూన, పరిమళంబులు గూడఁ బఱచినట్లు
సరఘులు వివిధపుష్పమరందలవములు, గొనివచ్చి తేనియఁ గూర్చినట్లు
గీ. భారతప్రోక్తకథ మూలకారణముగఁ, గాళిదాసుని నాటకక్రమము గొంత
తావకోక్తికి నభినవశ్రీవహింపఁ, గూర్మిఁ గృతిసేయు నాదు శాకుంతలంబు.

శకుంతలాపరిణయము, ఆ 1.

సీ. శబ్దాపశబ్దవిచారియైనట్టి వ్యాకరణజ్ఞు జనకుని గాఁ దలంచు
యుక్తివాదములచే నొప్పారు తార్కికు, భ్రాతగా బుద్ధి నెప్పుడుఁ దలంచుఁ
జతురుఁడౌ మీమాంసశాస్త్రపారీణుని, గదియంగ షండుని గాఁ దలంచు
నాదిగ వైదికనిష్ఠనుండు నధ్యాపకుఁ, గనలి చండాలుని గాఁ దలంచు
తే. వివిధముగ నిట్టు లధిప కవిత్వకన్య, కావ్యనాటకలసదలంకారభావ
నవరసాభిజ్ఞు మది నిజనాయకునిగఁ, దలఁచి వరియించుఁ దమఁదానె వలపుమించి

బిల్హణీయము, ఆ 1 ప 73.

ఉ. శ్రీదురచాతురీమృదులమిశ్రవిచిత్రకవిత్వతత్త్వసం
మోదగసజ్జనాభిరతి మాఘుఁ డెఱుంగునె ప్రాజ్ఞుకైవడిన్
మీఁదటి యూరులన్ మెసఁగు మేష మెఱుంగునె యిక్షుఖండికా
స్వాదరసానుభావమతి సారమదేభ మెఱుంగుకైవడిన్.
ఉ. వారిజగర్భపత్నికరవారిజసన్మసుమాధురీఝరీ
సారకవిత్వతత్త్వము ప్రాజ్ఞునికైవడిఁ గూళ మెచ్చునే
సారపయోధిశీతి సరసత్త్వవికస్వరచంద్రచంద్రికా
పాకమయూఖరేఖలకు వైఁబడి యుబ్బునె యల్పకూపముల్.

పర్వతపురాణము, ఆ 1.

మ. విమలంబై విన యోగ్యమై విశదమై వింతై విశేషంబునై
సమధారామధురంబునై సరసమై చాతుర్యవంతంబునై
యమరం జంద్రికడు చిల్కువెన్నెలగతిన్ హర్షప్రదంబై సుగం
ధమరుత్ప్రోతములీలఁ జా కవిత యుద్ధాత్రిం జరింపందగున్. 3863

విశ్వకర్మపురాణము, ఆ 1 పే 7.

గీ. మారుమూలలఁ గలుగు కఠోరశబ్ద, కలితపాషాణపాకముల్ గడలుకొలిపి
శబ్దములు సెప్పి యరసికగ్రామణులకుఁ, గృతు లిడుదురవిదాంభికోష్ణగులు గాన.

సీ. మత్తేభగామిని ♦ మత్తకోకిలకంఠి, శ్రీకర్ణవతసర♦సిరుహావదన
పృథుపీతతనితంబ ♦ బింబచంపకనాస, లలితపదాలాప♦జలదవేణి
యుత్పలగంధి వి♦ద్యున్మాలికాంగి శ్రీకరప్రోత్తమత్కోజ♦పాళి తరళ
నయనమదనదర్పణ♦ముకుర లోలతలశంఖ, గళ ఘనజంఘ♦గ్రహాసుహాళి
గీ. యగుచువిలసిల్లు కావ్యక♦న్యకను సుకవి, లసదలంకారశయ్యార్థ♦లలితహర్ష
కలనఁ దేలుసరసుల కీ♦వలయుఁ గానఁ, గృతిపతిని జేతు నీమహో♦న్నతిసుకృతిని.
క. కృత మెఱుఁగని కుటిలునకున్, గృతి యిచ్చుటకంటెఁ గలదె♦కిల్బిష మవనిన్
గృత మెఱిఁగి సంతసిల్లెడు, మతిమంతుఁడర్ఘుఁడైన ♦ మహిఁ గృతి వెలయున్.
క. ధరణిన్ రసహీనుఁ గృతిఁ జేయఁ జేసిన నదియు రూప♦వతియగుకన్యన్
బరికింపక మందున కిడు, తెరువౌ కవిపాత్రగరిమఁ ♦ దెలియఁగవలయున్.

రఘుపతిపరిణయము, ఆ 1 ప 29, 71, 78.

—♦ తార్కికవర్ణనము. ♦—

సీ. భావనాపన్నవి♦భూతిప్రసన్నులై, సాధుకర్మబ్రహ్మ♦సద్విచార
సరణులనెల్లను ♦ నిరసించి, కంతకోవఫలంబు♦గర్జిసట్టి
వ్యర్థభావనమున ♦ పాఠంబుగాఁజేసి, రీతార్కికజనంబు♦లేదివేళఁ
జాలసంఘంబులఁ ♦ బాపఁగాఁజాలవు, ప్రత్యక్షములు పవి♦త్రములఁజేయ
గీ. లేదుపేలుచ్ఛటల వ్యాప్తి ♦ లేశమైన, నేలఁగాఁజాలదనుమితి ♦ యేఱుకోఁదు
రక్షణము సేయఁగాలేదు ♦ పక్షతయను, పద్ధతిట్టిది తార్కిక ♦ వైభవంబు.
సీ. అలవిశిష్టజ్ఞాన ♦ మౌపహేతువేకాని, యలఘువౌనవిమితి ♦ యందుఁదలఁపు
గాజ్ఞానయుగ్మమే ♦ కలుగదందురుగాని, త్యాచముగాదని ♦ తగననిశము
బుధజనులెల్లను ♦ మోహవాదంబుల, ముఖరులై రేనియు ♦ ముఖ్యఫలము
లిలనుమే పొందంబు♦లీప్రమాణములని, కాకదంతంబులీ ♦ బోకవేని
గీ. సంతతంబునునీచర్చ ♦ సలుపువారి, పద్ధతులుకావె యీతర్క ♦ పండితజన
వైఖరు లటంచుఁ బల్కు యా♦వలను శుష్క, తార్కికులరీతులెల్లను ♦ దలఁచిచూడ.
మ. వినరామ్నాయములందదంగములనే♦వేళన్ స్పృశింపంగ రా
రినఘోద్వృత్తస్మృతులం బురాణములనీ♦హం గన్నులం జూడఁగాఁ
జనతేవేళను శుష్కతర్కపతవా♦సక్తిన్ సుధీకోట్లవం
చనలన్ గల్పఁ బటంబెఱుఁగక ధనే♦చ్ఛాద్రోహు రాయువ్యమున్. 3870

క. లాలీ రాజకుమారా, లాలీ మాణిక్యహార • లాలి గభీరా
లాలి హిమాచలధీరా, లాలీ శ్రీరామరాయ • రాజా లాలీ. 3971

వాసవదత్తాపరిణయము. వ. పీ. యా. ల.

— • జోలలు • —

క. జోజో కమలదళేక్షణ, జోజో మృగరాజమధ్య • జోజో కృష్ణా
జోజో పల్లవకరపద, జోజో పూర్ణేందువదన • జోజో యనుచున్.

భాగవతము. స్కం॥ 10 పూర్వభాగ పద్య 190.

శా. కేలం బట్టిన కెంపుటాకులుసులం • గించిత్ప్రలోలోగ్రజదో
ర్యాల్లచ్ఛాయలు సుందరంపురవగుం • బ్రస్నింప బాలు న్స్వహో
లాలిత్యంబున నిద్రపొమ్మనుచుఁ దొ • ట్లం బెట్టి జోకొట్టుచున్
లాలోలాలి యటంచు నూఁపుదురు జో • లల్పాడి లీలావతుల్.

చంద్రభానుచరిత్రము. ఆ 1 పద్య 106,

ఉ. బాలుని దొట్టిలో నునిచి • పంకజనేత్రలు జోలపాడి జో
బాలశశాంకశేఖరుని • భక్తశిఖామణి జో మహాత్మ జో
పాలితకీర్తి జో విమల • భావసముజ్జ్వలసవ్యమూర్తి జో
జో లలితేక్షణా యనుచు • సొంపుజనింపఁగఁ గీరవాణులై.

ఒడయనంబివిలాసము. ఆ 3.

సీ. జోజో మహారాజ • రాజశకుంతలా, ప్రాక్తనపుణ్యత • పఃఫలంబ
జోజో సుభగధామ • భోజరాజాన్వయా, మృతపయోరాశిరా • కేందుబింబ
జోజో విభాకర • తేజ నిజాప్తవ, నీపకనీపవ • నీపమోద
జోజో నుతసుధీస • మాజ సాగరమేఖలాభారభరణ క • ళావినోద.
గీ. యనుచు జోకొట్టుదురు జవ • రాండ్రఁ గూడి, జోల పాడుచు రాచూలి • పోలి బాల
కిసలయగ్రాసముదితకో • కిలకదంబ, కంఠకలనాదసమధుర • గానఫణితి.

శకుంతలాపరిణయము. సె. వా. ఆ 3 పద్య 85.

క. జోజో సువర్ణవల్లీ, జోజో బాలామతల్లి • జోజో తల్లీ
జోజో కీర్తులవల్లీ, జోజో శ్రీకుముదవల్లి • జోజో తల్లీ. 3976

శ్రీరంగమాహాత్మ్యము. క. వ. ఆ 6.

— • మేలుకొలుపులు. • —

ఉ. నిద్దుర మేలుకొమ్ము రజ • నీకర వంశవతంస కుంకుమం
బద్దిన భంగి మింట నదె • యామిని చెల్లెను కాల్య సంధ్య వా

నద్దియ సేయుచున్నయది ♦ యుష్ణ మయూఖకుత ప్రసూతికిం
బ్రొద్దులు పొచ్చి యున్న యవి ♦ పూర్వ దిశా సరసీరుహాక్షికిన్.

శా. వైదర్భీ హృదయేశ మేలుకొని ని♦ర్వర్తింపు సంధ్యా నవ
ప్రాదుర్భావ విధేయమున్ విధికలా♦పంబున్ ముహూర్తంబులో
నాదిత్యుం డిటు దోడు సూపుc బటురc♦హఃక్షిప్తీకృత
క్ష్మాదిగ్వ్యూహమహాతమోఘ్నతమున మో♦ఘంబున్ మయూఖౌఘమున్.

క. మేల్కొనుము దేవ యివె రా, చిల్కలు గను మొగిచి యున్న♦చెలువలc దమకుం
బల్కులు నేర్పcగ ముద్దులు, గుల్కెడు పల్కులను మేలు♦కొలిపెడుc గృష్ణా.

పారిజాతాపహరణము, ఆ 2 పద్య 58.

సీ. చోఱనై వారాశిc♦దూఱి చోమునిc జీరి, మీఱుంచారువిహార♦మేలుకొనుము
మేటితాcబేటివై♦మెలు వ్రాని మంథాన,శైల మెత్తిన ధీర♦మేలుకొనుము
ఘోణి వై సంభృత♦క్షోణివై రిపుయుద్ధ,కేళిc గూల్చినశూర♦మేలుకొనుము
భక్తుమాటలc బట్టి♦బలుకంబమునc బుట్టి, నెఱసిన నరసింహ♦మేలుకొనుము

గీ. లీల వటువృత్తిcగనుభవ్య ♦ మేలుకొనుము, మేదినీశప్రవర్ధన♦మేలుకొనుము
శూలికోదండఖండన ♦ మేలుకొనుము, నీలనీలాంబుదశ్యామ♦మేలుకొనుము.

ఉత్తరరామాయణము, ఆ 5 ప 242.

—♦ నివ్వాళులు. ♦—

సీ. పద్మరాగనవీన♦పాత్రితపళ్లికలకుc, గరనఖద్యుతులు శృం♦గార మొసcగc
దివ్యమై విలసిల్లు♦దీపదీప్తులకును, కలికికన్నులడాలు ♦ జెలు వొందర్ప
ఘనసారవర్తికా♦కలితగంధమునకు,తనుసౌరభంబు మో♦దంబు సేయ
మధురమంగళగీత♦మహితవాదములకుc, గరకంకణధ్వనుల్ ♦గరిమ యిడcగ

గీ. మెఱుcగుకెంపులకాంతులు♦ నెఱయc బర్వ,వజ్రతాటంకరుచులకు♦వన్నె వెట్ట
వారిజానన లప్పుడు ని♦వ్వాళు లొసcగి, రమ్మహీపాలునకుc బ్రియ♦తమ్ములలర.

రుక్మాంగదచరిత్రము, ఆ 4 ప 11.

—♦ శోభనగీతము. ♦—

శోభనమే విష్ణునకున్, శోభనమే భక్తభవ♦సుచరిష్ణునకున్
శోభనమే జిష్ణునకును, శోభనమే కృష్ణునకును♦శోభన మనుచున్. 8983

ముకుందవిలాసము, ఆ 3 ప 805.

— వరూథినీప్రవరాఖ్యానము —

ఉ. ఇంతలు కన్నులుండఁ దెరు ♦ వెవ్వరి వేఁడెదు భూసురేంద్ర యే
కాంతమునందు నున్న జవ ♦ రాండ్ర నెపం బిడి పల్కరించు లా
గింతియ కాక నీ వెఱుఁగ ♦ వే మును వచ్చిన త్రోవ చొప్పు నీ
కింత భయంబు లే కడుగ ♦ కెల్లిన మైత్రిమి మాట లేటికిన్.

సీ. చిన్ని వెన్నెలకందు ♦ వెన్ను దన్ని సుధాబ్ధిఁ, బొడమిన చెలువ తోఁ ♦ బుట్టు మాకు
రహిపుట్టు జంత్రగా ♦ త్రముల రాల్ గరఁగించు, విమలగాంధర్వంబు ♦ విద్య మాకు
ననవిల్తుశాస్త్రంపు ♦ మినుకు లావర్తించు, పని వెన్నతోడఁ బెట్టినది మాకు
హయమేధ రాజసూ ♦ యము లనఁ బేర్వడ్డ, సవనతంత్రంబు లుం ♦ కువలు మాకుఁ
గీ. కనకనగసీమఁ గల్పవృ ♦ క్షములనీడఁ, బచ్చరాచట్టుగమి రచ్చ ♦ పట్టు మాకుఁ
బద్మసంభవ వైకుంఠ ♦ ఫర్గసభలు, సాముగరిడీలు మాకు గో ♦ త్రామరేంద్ర. ౩౨౬౮

క. పేరు వరూథిని ప్రవరకు,మార ఘృతాచీ తిలోత్త ♦ మా హరిణీ హే
మా రంభా శశిరేఖ లు,దారగుణాఢ్యలు మదీయ ♦ లగు ప్రాణసఖుల్.

మ. బహురత్నద్యుతిమేదురోదరదరీ ♦ భాగంబులం బొల్చు ని
మ్మహిమాహార్యమునం జరింతు మెపుడుం ♦ బ్రేమన్ నభోవాహినీ
లహరీశీతలగంధవాహపరిఖే ♦ లన్మంజరీసౌరభ
గ్రహణేందిందిరతుందిలంబు లివి మ ♦ త్కాంతాగసంతానముల్.

క. భూసుర కైతవకుసుమశ,రాసన మాయింటి విందవై ♦ తివి గైకొ
మ్మా సముదంచన్మణిభవ, నాసీనత నేఁడు దేటి ♦ యాతిథ్యంబున్.

తే. కుందనమువంటి మేను మ ♦ ధ్యందినాత,పోష్మహతిఁ గందెపడఁ దాఁ ♦ కె నొప్పు లొలుకు
వదన మస్మద్గృహంబు పా ♦ వనము సేసి, బడలికలు వాసి చను మన్న ♦ బ్రాహ్మణుండు

ఉ. అండజయాన నీ వొసఁగు ♦ నట్టి సపర్యలు మాకు వచ్చె నిం
దుండఁగ రాదు పోవలయు ♦ నూరికి నింటికి నిప్పు డేను రా
కుండ నొకండు వచ్చి మది ♦ యొండొనె భక్తియ చాలు సత్క్రియా
కాండముఁ దీర్ప వేగ చనఁ ♦ గా వలయుం గరుణింపు నాపయిన్.

ఉ. ఏ నిఁక నిల్లు సేరుటకు ♦ నెద్దియుపాయము మీ మహాత్త్వముల్
మానిని దివ్యముల్ మదిఁ ద ♦ లంచిన నెందును మీ కసాధ్యముల్
గానము గాన దల్లి ప్రియ ♦ లన్ ననుఁ గూర్పు మటన్న లేఁతన
వ్వానసీమఁ దోఁప ధవ ♦ ళాయతలోచన వాని కిట్లనున్. ౩౨౭౪

ఉ. ఎక్కడిదియూరు కాల్ నిలువ • కింటికిఁ బోయెద నంచుఁ బల్కె నీ
వక్కట మీకటీరనిల • యంబులకున్ సరిరాక పోయె నే
యిక్కడిరత్నకంబళము • లిక్కడిచందనచందనోత్కరం
బిక్కడి గాంగసైకతము • లిక్కడియాలవలీనికుంజముల్.

ఉ. వేలిమియున్ సురార్చనయు • విప్రసపర్యయుఁ జిక్కె భుక్తికిన్
వేళ యతిక్రమించె జన • నీజనకుల్ కడు వృద్ధు లాఁకటన్
సోలుచుఁ జింతతో నెదురు • సూచుచు నుండుదు రాహితాగ్ని నేఁ
దూలుసమస్తధర్మములుఁ • దొయ్యలి నేఁ డిలు సేరకుండినన్.

ఉ. నిక్కము దాఁప నేల ధర • ణీసురనందన యింక నీదయిం
జిక్కె మనంబు నాకు ననుఁ • జిత్తజుబారికి నప్పగించెదో
చొక్క మరందమధ్యముల • చూఱలఁ బాటలు వాడు తేఁట్ల సొం
పెక్కనయట్టిపూవుఁబొద • రిండ్లను గౌఁగిటఁ గారవించెదో.

పవనచరిత్రము, ఆ 2 పద్య 41-53.

—॥ చెంచులక్ష్మీనృసింహమూర్తులు. ॥—

సీ. వెరవునని స్సభర్గా • ల్వెదురుబియ్యమ్మును, నెర సేర్చుటె ధా • నింపు మీఱ
నిసుకపోకఁ బండ్లపై • వెసవండఁ గలవే యు, సిరికకాయలఁ గొంత • జేర్పఁ గలవె
వటబీజసంతతి • వలనపరీక్షత, మొలకలెత్తించెడి • బల్మి గలదె
మధుమక్షికల దోలి • మధుకోశముల తేనె, గుటుకుగా పడవోసి • కూర్పఁ గలవె
గీ. యమ్మహారణ్యముల నొంటి • నరుగు దెంచి, క్షుత్పిపాసల కోరువ • నోటి గలదె
పొరుటాకులు దెచ్చి యిం • పార ముడులు, వస్త్రములు గూర్పఁ గలవె యో • వన్నెకాఁడ.

చిత్రవతీపరిణయము, ఆ 1.

సీ. పసిబాలవైనఁ జె • ప్పనిబుద్ధి గలదను, మాతల్లి వినినఁ బ • ల్లార్చిఁ గసరు
కులగోత్రములవన్నె • గొనియున్న మాతండ్రి, విన్నంత చిక్కులి • వెఱపుఁ జూపు
మాయత్త తెలిసిన • మాటికి మర్మంబు, బయటఁ బెట్టుచు అవ్వ • పాటు సేయు
గుణవంతుఁడౌ వాలు మా • కోడలంచు నగణించు, మామామగాంచిన • మాట వచ్చు
గీ. బావ వినినంత దెబ్బలే • ర్పాటు సేయు, మఱఁది గమఁ గొన్న నిలు వెళ్లు • మనుచుఁ దబ్బు
భవుఁ డెఱింగిన నాపొందుఁ • దలఁపఁ డింక, సామి! యేనింద కట్లోర్వఁ • జాలియుందు
సీసమాలిక. ఇవ్విరిబోఁడులో • నేటికి మొలఁగాద, వింతి నీమగని పే • రెవరు చెప్పుమ
ఎవ్వరైతే పేమి • యేకాగ్రముస్సాని, యెందు ఫేంచేయును • వంద్యుఁ జనుమ్ము

సుదతిరో నీమోముఁ♦జూచినవారికి, దలఁగిపోవఁగ వశ♦మౌనటవె
తలఁగక మాయొద్ద♦నిలిచిన నీకేమి, గలదు మాయింటికిఁ♦గ్రమ్మఱఁజను
మొంటిమెలఁగెద వీ♦వులివరో నీవెంట, పొందుగా జోడునే♦నుందునటవె
బంటుతనం బెల్ల♦బాగాయె మాచేతఁ, బట్టువడ్డ నీ♦వనుచుఁ దెలుపు ♦
తీరైనముత్తెంపు♦టారమిచ్చెద నొక్క, మాటు ముద్దిడి బాళి♦మాన్పఁ గదవె
మాటిగా దౌర యీ♦లాటిమాటలు పల్కఁ, గడసరోతివిగఁ జూచి♦ నడువఁ దగునె
యలరుబూఁబోదలలో♦నాలలఁ బాడుచు, గొంత ప్రొద్దిట్లు గ్రీ♦డింత మటవె
మేలాయె నీతోడ♦నాలుపాడ నా, మేనమఱందివా♦మోసఁ లగునె

గీ. కలికిరో నిన్ను మదిలోనఁ♦గలయఁగోరు, చిలువమలరాయఁడ నెగొన్న♦చెలిమెఁగనవె
ఎలమితోడుత నాసామి♦వైతి గెమి! బల్మిఁ బట్టఁగఁ జూచుటే♦పాటివలపు.

మ. కలలో నిన్నటిరేయి వెన్నెఁడొకసీ♦గారంబు గన్పట్టె...
......ధట్టించెఁ గవుంగిలించెఁ దమి దే♦స్పన్ ముద్దు లంకించెఁ జె
ప్పఁగ్గాలఁ గోరుల్ జిలికించె మోవిఁ బలునొ♦క్కుల్ నించె నాహూఁజివే
ద్వఁగ పేమో పచరించె సంతతసు మే♦ల్కాంటిన్ నిజం బంతియున్.

సీ. కలికి నీముఖచంద్ర♦కళలు చూడకయున్న, మోహాంధకారమ్ము♦మునిగియు టెట్లు
తరుణి నీయధరామృ♦తంబుఁ గ్రోలకయున్న, వలరాచబలుదూఁప♦దొలఁగు టెట్లు
భామ నీ...దుర్గ♦సీమఁ జేరకయున్నఁ, గమ్మవిల్తుని దాడిఁ ♦ గడచు టెట్లు
పొలఁతి నీనెనరుఁ జూ♦పులవృష్టి గురియక, కోరికవైరులే♦కొలఁదిఁ బండు

గీ. వెలఁది ననుఁ గౌఁగిటను జేర్చి♦వెతపుమాన్చి, ...సామ్రాజ్యమేలించి♦మనుపు పేర్మి
మనవిఁ గొనవిందు నీపాదు♦మనమువందు, మఱువఁ గలనైన నీయాన♦మందయాన.

గీ. చానకెమ్మోవిపానకఁ♦బానసున్న, విమలజలపూరపువ్వపా♦రములచేత
దప్పితీఱునె యీలాటి♦ మెప్పువేళ, సుదతి సమయోచితములు సం♦స్తుపులరుచులు.

గీ. అన్యకాంతాధరామృతం♦బానసేయు, టంతరాబట్టిమాన్నిపఁ♦డ్డగేను నిన్ను
నాత్మసతిగాఁగఁగోరి నీ♦యధరమధుర, మధురసం బానచేయుట♦మధురవాణి.

సీ. తమిదీఱ నిక్రీడించు♦తఱిని సారపుమోవి, గంటుదేఱఁగ ముని♦పంట నొక్కి
యిరుజొబ్బకౌఁగిళ్ల♦నెనసి లోఁదొడ లిను, గడల బంధించి ప♦ల్టైడలకుండ
నిద్దర మొక్కలై♦నిద్దురఁ జెందుచో, నన్నుఁ గన్మొఱఁగియ ♦ వన్నెలాడి
యేమ మున్నిటురీతి♦నిట్టు లుండఁగఁ దాను, గౌఁగిలి వదలుట♦కలుగు టెట్లు

గీ. ప్రాని ఝుటుచంటివింతిలే♦పూవుబోణి, సేర్చు బళిబళి జాగేల♦నీలవేణి

పలువఁజాలను నీపాంసు♦మధురవాణి, మోహవారిధిఁ దరిఁజేర్చు♦ముద్దుపాణి.

చ. పలుమొనమోవినొక్కి నవ♦బల్మిఁ దేనియ చిందునంచు గో
రులు జిగి మీఱ గిల్లిలంటివఁ జు♦ఱుకున్న బిక్కటిలున్నటంచుఁ గే
ల్వలిమిని గౌఁగిలించినను ♦ బంగరుమై కసుగందునంచుఁ గా
వలసినయట్లు బల్ ......♦వన్నెలదీఱక మోసపోయితిన్.

సీ. పరిపక్వసురసాల♦ఫలరసంబులు గ్రోలి, కీరంబు చనునె దు♦త్తూరములకు
తెఱఁగంటిమావిపూ♦దేనె లానెడి తేఁటి, చేరునే చెనటిబ♦ర్బూరములకు
నవమాలికాకలికా♦దులఁ గడుఁ గోయిల, చొచ్చునే యలవేము♦జొంపములకు
మినువాఁకతరఁగచా♦లున మాఁగు రాయంచ, డాయఁ గోరునె జల♦ప్రాయములకు

గీ. వేంకటాచలనాథునై♦ వెలయువాఁడు, మదికి హితమైన యొకరాశి♦మారుఁ గదియ
బోటి నీవెంతజాణవే♦లాటిమాటలింక వినఁజాల మదిలోన♦శంక లేల.

వెంకటేశ్వరవిలాసము, ఆ ౪.

— లక్ష్మీనారాయణులు —

సీ. మంజులాధరసుధా♦మాధుర్య మానుచుఁ, గలశాబ్ధికన్యతోఁ ♦ గలయవలయుఁ
గౌశికిబంధ♦ చతురతిల్ నెఱపుము, మీనాంకజననితో ♦ మెలఁగవలయు
జక్కనిముద్దులు గాఁగ ♦ చెక్కిళ్లు నొక్కుచు, శ్రీదేవిఁ గౌఁగిటఁ ♦ జేర్పవలయు
హాయిసామ్రాజ్యసౌ♦ఖ్యాబ్ధి నోలాడుచు, వనజగేహినితోడఁ ♦ బెనఁగవలయుఁ

గీ. కమల చిరకాలమెడబాసెఁ ♦ గఱవుదీఱఁ, గోర్కెలీడేరఁగాఁ గేళిఁ♦గూడవలయు
ననుచు నిమిషంబు యుగశతం♦బగుచుఁ దోఁప, నెదురుచూచుచునుండెఁ బ♦ద్మేక్షణుండు

సీ. మృగనాభితిలకంబు♦ నొగి దిద్దునెపమున, మెఱుఁగుచెక్కులపైన ♦ మీటుచుండు
మణిసరంబులచిక్కు ♦ మలపించునెపమున, మలని చక్కిలిగింత ♦ గొలుపుచుండు
నుపగూహన మొనర్చు ♦ నెపమున నధరాధ,రామృతపానంబు ♦ నాచరించుఁ
జెలఁగి చూర్ణాలకం♦బులచిక్కు వదలించు, నెపమునఁ గ్రీడ ♦ నివ్వురుచుండు

ఆ. నిట్లు కొంతదేర్పు ♦ నిద్దతి..., మమితకంపమాన ♦ మమితఘర్మ
మమితచిత్తవేగ ♦ మమితసుఖానంద, మమితకుతుకమయ్యె ♦ సంతనంత. 4014

సీ. కొలుకులు వదలి చి♦క్కులుపడ్డ హారముల్, సడలినరత్నభూ♦షాచయములు
గాఁగిళ్లఁ బెనఁగొన్న ♦ కరసరోజంబులు, సుడివడ్డ మందార ♦ సుమసరములు
పుక్కిళ్లఁ జెందు తాం♦బూలరసంబులు, చిందరవైపీడు ♦ చిన్నికురులు
శ్రమబిందుసంకీర్ణ♦చందనలేపముల్, కడునిద్రఁ జొక్కిన ♦ కన్నుఁగవలు

గీ. కటులదిగజారుదివ్యాంశు◆కములు కలిగి, వేడ్కలిగురొత్తఁగా నిశా◆వేళలందు
జలధిరాజన్యకన్యకా ◆ చక్రధరులు, చిగురుసెజ్జను సుఖనిద్రఁ◆జెంది గన్రుసు.
మహాలక్ష్మీపరిణయము. ఆ 5 ప 149

సీ. కలికిచే నొకవేళ ◆ గానంబు చేయించి, యతివేడ్కతోడఁ దా◆నాలకించు
పణతిచే నొకవేళ ◆ పద్యముల్ జదివించి, తేటగా నర్థముల్◆దెలుపుచుండు
మగువచేనొకవేళ ◆ మడుపులు జుట్టించి, మించుగా జేతి కి◆ప్పించుకొనుచుఁ
బద్మాక్షినొకవేళఁ ◆ బాన్పుపై నిడికొని, వేడుక సరసంబు ◆ లాడుచుండు
గీ. చేరిమదిరంగ నాచెలి ◆ మోము తనదు, మోముపై సంటగా వంచి ◆ ముద్దుగొనుచు
గ్రక్కునమురుక్కునను మోవి◆నొక్కి కౌఁగిలించునొకవేళ మిగులలా◆లించుకొనుచు
క. పొలతుక తనపై నెయ్యపు, టలుకన్ బవళించియుండు ◆ నత్తఱి మనుపూ
ములికీ కలికీ చిలుకల, కొలికీ లెమ్మనుచు ముద్దు◆గొని లాలించున్.
సీ. వలపించు నొకవేళ ◆ వనితపై మోహంబు, దగిలి యొక్కొకవేళ ◆ దానె వలచు
పల్కరించఁగఁజేయు ◆ పణతినొక్కొకవేళ, భ్రమనుదా నొకవేళఁ ◆ బల్కరించు
నవ్వించు నొకవేళ ◆ నాతి ముచ్చట విని, తలయూచి యొకవేళఁ ◆ దానె నవ్వు
నోడించు నొకవేళ ◆ సువిదనాటలయందు, దడబడి యొకవేళఁ ◆ దానెయోడు
గీ. మరపి యొకవేళ సఖికి తా◆ముద్దు బెట్టు, నతివనొకవేళ దానె ము◆ద్దాడుచుండు
...దేలు మాధవుఁ◆డొక్కవేళ, రమణి నొకవేళఁదా......దేల్చు.
కుబ్జాకృష్ణవిలాసము. ఆ 4 ప 81-85.

యామినీపూర్ణతిలకావిహ్వాణులు

క. మధురాధరమధురసుధా, మధురాలాపములఁ బ్రేమ ◆ మన్నింపఁగదే
మధురాజితనవకుంజను, మధురాజితదంతకాంతి ◆ మహిమ జెలంగన్.
క. హరిణీకృతాధరస్మిక, భరణీవరణీయచిత్త◆భవవనభరణీ
హరణీసుఖకరణీవర,తరుణీయధరామృతంబు ◆ దయసేయఁగదే.
క. బిగిమాటల మరుఁ డొగి జిగి, బిగిమాటలరించి పొంచె ◆ బిగికౌఁగిటఁదే
ర్ఁగఁజేరిచి వగ గూరిచి,దగదీరిచి మనుపవేలఁ ◆ దగునె బాలా.
క. మనవేపెవరుగవేగను, గొనవేసనవిలుతుబారి ◆ గొనబెనగొనవే
వినవే నిను వేడెద నెద, వను వేడ్కను మనుప వేల ◆ సన్నేందుముఖీ.
క. ఇంతయు దయ జూడఁగ నను, జింతలవంతలను జివక◆జేయుట దగునే
యింతీ విరిబంతీ మను, దంతీ మురిపెములదొంతి ◆ తరుణిసుకాంతీ.

క. అలికీరకేకికోకిల, ములవేల్పలమోసములకు ◆ నలికితి నహహా
కలికీ మురుగులికీ మను, ములికీ వలపేటికట్టి ◆ ములకారాయెం గదే.

క. కొమ్మా సెమ్మది నోకలి, కిమ్మా యిమ్మాటలంగు ◆ లిమ్మాటలు నై
కొమ్మా యిదె రమ్మా మది, మమ్మాటికి నమ్మకొమ్మ ◆ ముద్దులగుమ్మా. 4027

సీ. వలకాక దీరగాఁ ◆ గిలనింపకున్నర, వ్వలకాక దీరదో ◆ కలువకంటి
తెరగుపాటుంగదీసి ◆ జోరకున్న మానుఁడే, తెఁగవు బోటించునో ◆ తెరవమిన్న
కులుకుగుబ్బలరొమ్ము ◆ గుదియింపకున్ననో, కులుకుగుబ్బలరనో ◆ తలిరుబోడి
తళుకుజెక్కులముద్దు ◆ తమిదీరకున్నఁ గ్రొం, త్తళుకుజెక్కులమునో ◆ జలజగంధి

గీ. మేల నన్నేలవేల యీ ◆ వేళఁ జాల, జాలిపాలైతి నిఁక జల ◆ మేలఁ దాళఁ
జాల నీలావిశాలక ◆ పోలఫాల, ఫాలలితమృగమదపుంజ ◆ బాలబాల.

ఉ. వాగురులయ్యెనే మరుని ◆ వార్తలు మోహ మిదేమొ జూడఁగా
సాగరమయ్యెనే వలపు ◆ జాడ లివేమొ దలంప రేబగల్
జాగరమయ్యెనే మధుర ◆ సంబులు నాచవిజూడ చేదుబా
ట్లోగిరమయ్యెనే యిఁక నె ◆ ట్లోగదె నీవిఁక జాగుచేసినన్.

సీ. అతివనీకెమ్మోవి ◆ యరుణబింబబలంబు, సఖియనీనెమ్మోము ◆ చంద్రబలము
చామ నీమెయిగోము ◆ సర్వమంగళబలం, బబల నీచూపుసౌ ◆ మాఖ్యబలము
కొమ్మనీచనుదోయి ◆ గురుబలం బలరుల, బొమ్మ నీపలుకులు ◆ కార్యబలము
కలికి నీమురిపెంపు ◆ గతులు మందబలంబు, ముదిత నీవేణిత ◆ మోబలంబు

గీ. అతనుకేతుబలంబు చే ◆ లాంఛలంబు, రమణి నీనఖపాళితా ◆ రాబలంబు
లలన నీవబ్బుచే మంచి ◆ లగ్నబలము, గాకయున్నదె శుభము లోకములయందు

యామినీపూర్ణతిలకావిలాసము. ఆ. ౬

శా. అంధుం డెక్కడ చంద్రుఁ డెక్కడ తదీ ◆ యంబైనయావర్ణనా
బంధం బెక్కడ నిట్టి వింత గలదే ◆ భావింప నెచ్చోటునై
నం ధాత్రీందుఁడు మాకు నిర్వ్వరకు నం ◆ దం బొప్ప నన్యోన్యవ్యా
త్సంధానంబగునంచుఁ జేసె నిటులం ◆ జర్చింప వేఉన్నదే.

క. ప్రతిభంగ మయినఁ గానీ, మతిమంతు నుదాత్తవేషు ◆ మానితవిద్యా
న్వితునిం గాంచెదఁ గన్నుల, కతులమహోత్సవముగాఁగ ◆ యని చెలి ప్రీతిన్.

ఉ. తామరసాక్షి నీనిశిత ◆ దారుణవీక్షణతీక్ష్ణబాణముల్
వేమఱు నాటి వాహ్యనఖ ◆ వీథిఁ బ్రణం బొనరించెఁ జూడుమా

నీ మెయి నొవ ధర్మితయం • మియ్యవె త్రాణమును బాతపూపెదన్
నీవఘురాధరామృతము • నీకు బొంకుమకుంక మేర్పడన్.

సీ. సరవి నెన్నఁడును భో • జనము సేయఁగలేదు, నీమీఁది ప్రీతిచే • నీరజాక్షి
యొలమిగా నెన్నఁ డిం • తులను గూడఁగలేము, నీమీఁది ప్రేమచే • నీరజాక్షి
యరయ నెన్నఁడు చంద • నాదిచర్చయులేదు, నీమీఁది ప్రీతిచే • నీరజాక్షి
చెలఁగి యెన్నఁడు మాల్య • ములు ధరింపఁగలేను, నీమీఁది ప్రీతిచే • నీరజాక్షి

తే. గాన భవదీయవిరహాయో • గమున నాకుఁ, గలవగింతల మనసల్లు • గాఁదనర్చుఁ
గాంచి నమ్ముఁడవైనస • త్కవిని నన్ను, రాగమిటునూని బ్రోవవే • రాజపుత్రి.

సీ. శృంగారమూర్తివై • చెలువొందు నినుఁ జూడ, వలెఁ గాక కన్నులు • గలఫలంబు
చక్కనైనట్టినీ • చెక్కులు ముద్దాడ, వలెఁ గాక కెమ్మోవి • గలఫలంబు
మది కింపు సేయు నీ • యెద తొమ్మ పెస గుర్చిమ్మవ, లెఁ గాక ...... • గలఫలంబు
చేర్పుమీరినయట్టి • నీతోడ మాటాడ, వలెఁ గాక నాలుక • గలఫలంబు

గీ. సేవ సేయంగవలెఁ గాక • చెలువరాయ యలమెలవు సేయ చేదోయి • గలఫలంబు
కలసి నీతో మెలఁగుటవలనఁ గాక, కవిశనిభామణిచెలిమిచే • గలఫలంబు.

చ. సమయ మెఱింగి నేఁదలుపు • చాటున నుండఁగఁ గేలుదమ్మి మై
హామున మోగంబునం దిడి మ • దాగమనంబుఁ దలంచి చూచుచుం
గ్రమమున నుత్కలాంకపద • కాండములన్ మృదుగీతిఁ బాడుచున్
రమణిమనోవికారయుతు • రాజీలుఁ బాని మదిన్ భజించెదన్.

ఔల్లాణీయము, ఆ ౫.

—— రాధాకృష్ణులు ——

క. ఆహా రేమ మరిదెల్పెదు, సాహసమునరాధకృష్ణ • జనకినవేళన్
యూహింపఁడు నీవంబని, బాహాటముగాగరాధ • పదములుబట్టున్. 4037

సీ. పిరుదడగ్గరిముడ్గి • బిగి. కొప్పు.కొప్పు నొత్తుచు నెఱికురుల్ • మునుపుదీర్చ
యొడికట్టుపైదోడ • లూని తిల్కము దిద్ది, గద్దించి బుగ్గలు • గంటుసేయు
బలుజరీదుస్తులు • పైని శృంగారించి, బిగికౌఁగిటను జేర్చి • పెదవి నొక్క
అదరిపాటునవచ్చి • యదిమి ముద్దిడుమని, వదలక ముద్దుల • గుదులు గుచ్చు

గీ. సరలివేగిరరమ్మని • మనవి ద్రావుడు, బాసి నిముసంబు యుగమని • పలువరించు
నిమిషమైనను నెడబాసి • నిలువగలదె, యోహహో హో కృష్ణునకు దగి • యుండె రాధ.

సీ. ఏమిరా కృష్ణ నా♦సామి రారాయని, సద్దికదండముల్ ♦ వంగియొసఁగు
నాముద్దు లల్లుఁడా ♦ సమ్మతిరాయని, మోము తప్పక చూచి ♦ ముచ్చటించు
నేమోయి మాధవా ♦ యొచటికేఁగితివని, పనిలేని పనులు ♦ బన్నుచుండు
అగుసయ్యాటయ్యార ♦ మత్తిక జూపకు, దగదు నీకని గుట్టు ♦ మిగులఁ బల్కు
ఆ. మోహసాగరంబులోన ♦ మునుఁగుచుఁ దేలుచు, సాహసంబుఁ జేయఁ ♦ జాలలేక
గదియుమాను బుజల ♦ గౌఁగలింపను రాధ... ఓసమాలు ♦ నభ్యసింప.

బృందావనవిహారము.

సీ. తొడలపైనుంచి యు♦గ్గిడువేళ చెక్కిలి పెంపు, వొడలసందొయ్యన ♦ బుడికిఁ జూచు
వేడుకవిందుల♦ విందులందుచును బిల్వఁ, గదిసి పయ్యెద జార్చి♦ కౌఁగిలించు
ననుముద్దుపెట్టుమం♦చును వేడుకొన గోటఁ, గొనబెక్కుమీటి చుం♦బన మొనర్చు
ముఖముతో నెత్తుక ♦ మోవిముద్దాడినఁ, జక్కెరకెమ్మోవి ♦ చప్పరించు
గీ. పట్టుకొనిలేమ గతిసీదుపు ♦ కట్టుకొంగు, తొలఁగి జఘనంబు గనుపింప ♦ గెలసి నవ్వ
నెన్ని మాయలు నేర్చె నీ♦ చిన్నికృష్ణుఁ, డనుచుఁ దనుబెంచు రాధ ము♦ద్దాడ శౌరి.
సీ. ఫలపుష్పములు తెచ్చి ♦ పట్టుమంచముపైఁ బరించుచో ...... దా♦కించు దేల
నిట్టట్టు త్రోవల ♦ నొదుశైవ నెదురుగ, వొయ్యారిమేను మే♦నొరయ నేఁగుఁ
జీకటిలోఁ గన్నుఁ ♦ జెలియ నాపైనయ్య లేదటే యని కౌఁగి♦లింపఁ దివురు
సఖులతో ...రహ♦స్యములు ప్రసంగించు, నెలవాగ వినఁగ తా ♦ నెలుఁగనట్లు
గీ. చిబుకసాంబ్రాణి తేజివ♦జీరు గేరు, కమ్మనెమ్మేన వగవగ ♦ సొమ్ము లూను
రొమ్మెమ్మె మెరయించు శ్రీకృష్ణుఁ♦ డెల్లవేళ, రాధ తిలకించుకొనెడియా♦ రాటమునను.
సీ. పనిలేనిపనిబూని ♦ పైఁడి యందియ ఘల్లు, ఘల్లనఁ గృష్ణుచెం♦గట వసించుఁ
దనపైఁట యతనిదా♦కిన గిరుక్కున మొగం, బోరగా జూచు సి♦గ్గొలయు చూడ్కి
నేజెల్లనమ్మవా♦నికి నెట్లు దోఁచునో, యొఁగు దాకినటంచుఁ ♦ జెవికి దెలుప
నెటుల దోచినమంచి♦దేయన్న మటిచాలు, షామ్రంచుఁ గెంగేల♦ తమ్మివైచు
గీ. వానసము వంచు బొటన వ్రే♦లవనివ్రాయు, వేడినిట్టూర్పులుంచు నా♦ వెతయొఱుంగ
వింతకొదయంచు నఁచబొ్రిప♦ నింతిలోన, గుర్రుమర్రువచొక్కుయ♦ కొమలాంగి.
చ. నిపతేమ నాపయిన్ జలము ♦ నిక్కము బూనిరదానవైనచో
ఖరతిరహాసఖంబులను ♦ గంటు లొనర్పుము పంటికాటులున్
నెవరము బాహువల్లులను ♦ నేర్పున నొర్పవఁ బట్టి కట్టు మీ
తిరమగునీమకోపమును ♦ దీరును హాయియు మీఱు రాధికా. 4048

రాధామాధవవిలాసము.

సీ. ఒంటిపాటునఁ గౌఁగి ◆ లింపఁగ దత్తరమున్తో, నంతలోఁ గల్ల ◆ సమ్మాన ప్రౌఢ
నేమైనఁ జూచుచు ◆ నెఱుఁగనిచ్చితిని, మాఁగమోమునఁ జెలి ◆ చేరి నిలుచుఁ
గట్టుకొం గవలించి ◆ యిట్టి కల్లలన, యిక్షి నాక్షి చక్రి ◆ గంటఁ జూచెఁ
జెలియ రావేయని ◆ చెయి సేయఁ జీకటి, గాంచి నీవా యంచు ◆ గడకుఁ బోవు
గీ. నెమరెమరెచూచు నందల ◆ కేఁగియున్న, వేల రానైతివని మాట ◆ లాడి జూచి
యతని పలుకులాతె చెవియొగ్గి ◆ యాలకించు, వలపుగను రాధ కృష్ణుని ◆ వలపు గడరి.
సీ. హరి జేరవచ్చుచో ◆ నన్యలై నేఁ జూచిన, పదఁతులకనుఁ గీటి ◆ కడకుఁ బోవు
నందుఁడ దేచున్న ◆ నన్యము మిగాకేల, సౌమ్ముగాను నొక వేళ ◆ ప్రలిమి పుచ్చు
యొంటిగా నున్నచో ◆ నొకటేని పని చెప్పి కమలలోచనుని చెంతకీఁ బంపు
వనిత నీచే గాని ◆ పల్లకు పిరా కృష్ణుఁడని సన్న బనుపు భో ◆ జనము నెత్తి
గీ. గంధమైనను విరులైన ◆ గాని విడిమ, మైన బంగారు నా చేతఁ ◆ గాని నేర
యొకరిచే నంపదే యంత ◆ యొడ్డి కొనిన ప్రేమ నేమి యశోద యు ◆ నేమి యెఱుఁగు.
సీ. బారికొన్న రకాయ ◆ బటువుప్రుష్టమీఁద, గోరుంట నియ్యవే ◆ కీరవేణి
తళుకు బంగారమని ◆ ద్రాచెక్కుటద్దాలు, ముద్దాడ నియ్యవే ◆ ముద్దుగుమ్మ
కండచక్కెర పానకము గుల్లు కెమ్మోవి, గంటిసేయఁ గనీవె ◆ కలువకంటి
తొలిగారు మెఱుఁగుతోఁ ◆ దులదూగు నెమ్మేను, గౌఁగిలింపఁగ నీవె ◆ కమలవదన
గీ. నైంటచాటేల ◆ జేసితే పద్మగంధి, మోము ద్రిప్పెదవేల నే ◆ మోహనాంగి
సారె ఝంకించెదేటికే ◆ సారసాక్షి, యేల మేనోసరించెదే ◆ యిందుముఖి.

దశావతారచరిత్రము, ఆ 9.

—◆ ఊర్వశీపురూరవులు ◆—

సీ. ఉచ్ఛిష్టమున గోర్చి ◆ యుండుమన్నను నూల్పు, దానైన జేసంటు ◆ దానఁ గాను
పంచబాణుని కేళిఁ ◆ బగలు గాంక్షించుచుఁ, దమకింప వరుదెంచు ◆ దానఁ గాను
బహుమాన మెసయంగఁ ◆ బల్కి పిల్వింపక, కానియే వరుదెంచు ◆ దానఁ గాను
నగ్నుఁడవగుచు ముం ◆ దఱవచ్చి నిల్చిన, దర్శించియుండెడి ◆ దానఁ గాను
గీ. కన్నబిడ్డలవలెఁ బెంచు ◆ కొన్న యట్టి, తగరు లెడఁబాయ నోర్చెడు ◆ దానఁ గాను
గాన నీమేర నిలువంగఁ ◆ గలిగితేని, నీకు లోనయ్యెదను ధారు ◆ ణీతలేశ.

షట్చక్రవర్తి చరిత్ర. పురూ. ఆ 6 పద్య 124.

—◆ మేనకావిశ్వామిత్రులు ◆—

క. మేనకయని పిలుతురు నను, మానినులా గ్రణి తిలోత్త ◆ మా హేమాదుల్
నావెచ్చెలు లేమస్సుర, చానల మెండేసి వేడ్క ◆ సలుపుదుము ఋషీ. 4648

క. ఎక్కడిదియొ రెక్కడి నే, నెక్కడి...పరమమునుల ♦ కిది యుం గలవే
మ్రొక్కెడిదీవించుటకై, యొక్కటి రానిట్లు పలుక ♦ నెల్లిద మైతిన్.
క. సామాన్యలఁగా మమ్మం, గామింపరు దేమ నూఱు ♦ క్రతువులవారిం
గామోపభోగములకుం, గామింతుము నూ నిజంబుఁ ♦ గమఁగొను మనఘా.
క. పావనభవపంఘ్రిద్వయము, సేవనమును విమలకమల ♦ శిశిరనభస్వ
త్సేవనముక్ దొరఁకొనునిటు, నీవసమున మెలఁగువార ♦ మిారలు గదఁడీ.
తే. అనుచుఁ బ్రీతికరాలవాక్యంబు ♦ లతివపలుకఁ, జిలుకబాబావజీయండు ♦ బిలుకుములుకు
లలవుటంపఱతాఁకున ♦ నలసి సొలసి, ధీరవర్తన మొదలి పా♦ర్థింపఁ దొడఁగె,
సీ. తలిపి వెన్నెలవేఁడి ♦ తలఁకించెఁ గలికి నీ, యధరాధరామృతం ♦ బానినిమ్మ
వలపుఁదెమ్మెరలూన ♦ డఁకించె మగువ నీ, కళుకుమైఁటుచెఱంగుఁ ♦ గప్పనిమ్మ
విరికటారపుజోదు ♦ వెఱపించె వెలఁది నీ, కుచదుర్గముల హత్తు ♦ కొనఁగనిమ్మ
పికశుకనికరమ్ము ♦ బెదరించె నతివ నీ, సాహాయ్యమునఁ గేళి ♦ సలుపనిమ్మ
గీ. జలదళఫలానిలాహార ♦ సముపవాస, చింతరవ్రతదీక్షా ♦ శ్రమశుష్క
దవతమహాన్యాసమునభావ ♦ ములస మయ్యె, బాల నీప్రేమల శుశ్రూషఁ ♦ బడయనిమ్ము
క. మెలఁగుచున్ దలఁగున్ భయమునఁ, గలఁగున్ మలఁగున్ లతాంగి ♦ కపటారభటిన్
జెలఁగున్ వలగొను నెవరున్, నలగున్ దొలఁగున్ నగున్ వ ♦ యారము మిాఱన్.
కవిరాజ. కలఁకలు సేయకువే కలికీ నుడిఁ ♦ గైకొనవే మరభూములికీ
కొలఁకులఁ గుంకకువే యబలా మదిఁ ♦ గొంకకువే భృతకామబలా
కెలఁకుల డాఁగకువే లలనా వెద ♦ కింపకువే కనుఁగోఁగలనా
సిలుకులఁ జెట్టకువే రమణీ నమఁ ♦ జేకొనవే గుణహారమణీ.
తే. అనుచుఁ బ్రార్థించి దొహ్పదం ♦ బవధిగాఁగఁ, గూడియుండుట గొడఁబడి ♦ కుసుమగంధి
సంయమీంద్రునితో నచ్చె ♦ సహచరీసుకల్పితంబైన కిసలయ ♦ తల్పమునను.

—— శకుంతలాదుష్యంతులు. ——

సీ. జలజాక్షి నీతను ♦ శ్రమవారిపూరమ్ము పాదోద్యదకమ్ముగాఁ ♦ బరిణమించు
భద్రేభగమన నీ ♦ ప్రమదాశ్రుకణజాల, మర్ఘ్యతోయమ్ముగా ♦ నవధరింతు
కలికి నీకడగంటి ♦ కరువంపులేఁజూడ్కు, లలరులసోనగా ♦ నందగింతు
నతివ నీ యధరాధ ♦ రామృతాస్వాదంబు, సరసంపువిందుగా ♦ సమ్మతింతు
గీ. ......చమత్కార ♦ భరిత......మానితాయాసనిశ్వాస ♦ మారుతమ్ము
హితపలార్ఘ్యాలమ్ము కా ♦ లి వ్యసింతుఁ, గనికరమ్మున బంగారు ♦ కనిక రమ్ము. 405

సీ. పరువవల్కలచీర♦పరిధాన మెట్లోర్చె, నీమేనునవనీత♦కోమలంబు
మృగలూనకుశశిఖా♦మిళిన మెట్లు సహించె, నీయడుగులు లక్షిత♦నీరజములు
బాలపాదపసేక♦పాత్ర మెట్లు వహించె, నీకేలు పల్లవ♦శ్రీకరంబు
ప్రసవరేణుకరాళి♦పవన మెట్లు భరించె, నీమోము దర్పణ♦నిర్మలంబు
గీ. శీతలజలావగాహను♦స్నేహతుపర్ణకందమూలఫలాశాది♦కదశనంబు
సేయుటకు నెట్లు దవరె శ♦చీవిలాస, మెన్నఁడౌరకొన్న నీచిన్నె♦ముపురబోణి.
మ. చతురంభోనిధిమధ్యభూవలయపూ♦జ్యప్రాజ్యసామ్రాజ్యశా
శ్వతదివ్యావ్యయవైభవ్యముల సం♦శాంతేంబు విక్రాంతుఁడన్
చెలిఁగా నన్ను వరించి యంచితమహా♦భాగ్యమ్ముఁ గైకొమ్ము న
న్నతివా నామతి వాంఛఁ దీర్తు వది మే♦లాలించి లాలించవే.

శకుంతలాపరిణయము, కృష్ణ. ఆ 2.

—— కైకాదశరథులు. ——

ఉ. ఎందుకు బల్కవే తరుణి♦యేమిటి కల్గితివే మిఠారి నా
యందలి నేరమేమె చెలి♦యేమియెఱుంగనె కొమ్మ కొండెముల్
వింటిరె ముద్దుగుమ్మ వెడ♦లింటివజీరువ కొప్పగించకే
యిందుముఖీ యయో.........♦నెలఁగదే జగదేకసుందరీ.
సీ. తరుణి నీయధరామృ♦తం బొసంగఁగఁ గాదె, యవనిలో నాకు దీ♦ర్ఘాయువొదవె
రమణి నీదుముఖాంత♦గమున గాదెయశేష,రాజమండలము గ♦ర్వం బడంగె
లలన నీశ్రోణీఫ♦లకజితమైగదే, ధరణిచక్రంబు నా♦పాలుఁగుఁ జొచ్చె
లోలాక్షి నీదయా♦లోకంబునసెగాదె, పాలించె నాదుశౌ♦బరజయంబు
గీ. నిట్టి నినుఁ బాయఁజాల నీ♦కేల యలుక, యనుచుఁ గైకను దశరథుఁ♦డనునయించి
ముదిసి ముప్పునఁ దనకేల♦మోహ మనుచు,మరుఁడు రతిచేతిలోఁజెయి♦పరచెనపుడు.

దశావతారచరిత్ర ఆ 8.

—— అహల్యాదూతికలు. ——

ఉ. ఇంతిరొ నీదుభాగ్య మిపు♦డెంతని సన్నుతి సేయుదాన వి
క్రాంతదిగంతకాంతలు శి♦ఖామణికాంతులు గూడ మోడ్పకే
లెంతయుఁ దాల్తు రెవ్వనిద♦హీనకటాక్షము గోరి యాశచీ
కాంతుఁడు గాచినాఁడు కుతు♦కంబున నీదు కటాక్ష వీక్షణన్. 4062

శా. ఔనౌనే వెలయాలినా యిటుల నీ♦వాడన్ బళా చాలు పో
పోనేర్చారిక నైన విన్న నిటు నే♦స్సల్ నూపఁగా వచ్చితో
నానాథుం డిది విన్నయంతఁ దఃతన్♦నాకున్ మహాహానిగా
దా నావంటికులాంగనామణికి న్యా♦యంబౌనె యీమార్గముల్.

మ. తగ నౌనే తనవంటివాఁడు పరకాం♦తం గోర సామాన్యుఁడే
మగువా తాను శతాశ్వమేధి ద్విజస♦న్మాన్యుండు నేఁజెల్ల యీ
వగనర్తిం దన యాగభాగములఁ బి♦ల్వం జూతురే బ్రాహ్మణుల్
నగరే తోడిసురల్ మహాబుధులచెం♦తన్ గౌరవం బబ్బునే.

సీ. మంచిపున్నమచంద♦మామను చూడనె కాని, వేడుకతోడ ము♦ద్దాడ వశమె
యూరక చూచి నో♦రూరఁ టింతియె కాని, యందని మ్రానిపం♦డ్లంద వశమె
తళుకుతళ్కు నిమించు♦తొలుకారిమెఱుఁగు గాంచనెగాని కౌఁగిలిం♦చంగ వశమె
కనకాద్రిశృంగముల్ ♦ గనుఁగొననే కాని,సులభంబు గాఁ బట్ట ♦ చూడ వశమె

గీ. యాటులఁ బరకాంతఁగుమొగం♦బు సనబింబ, మంగవల్లియు జనుదోయి♦యు లయు బోఁడి
కౌయధరము కాక యేలఁ జే♦కూరుఁ దనవు, వలవని దురాశ యేటికి♦వలదు పొమ్ము.

దశావతార చరిత్ర. ఆ 7.

— అహల్యాసంక్రందనులు. —

చ. నిలువునకుం జెమర్చె గన♦జీమణి మోహమొ కాక భీతియో
తెలియఁగఁ గూడ దప్పు డల♦ దేవవిభుండును గంప మొందె మి
క్కిలి యొడఁబాటులేనిపర♦కీయకరంబువెచుల్పఁ గౌఁగిటం
గలయఁగ దొడ్డసాహసము♦గాదె బలారికిఁ జెల్లె నయ్యెడన్.

ఉ. నీవయి నాకు నాపయిని♦నీకును గూరిమి గల్గఁ జూచియున్
బాపపుదైవ మిట్టు లెడ♦బాయఁగఁ జేసెనుదొంటిపుట్టువం
దేవరఁ జేసినాము విధి♦ కేమన నేర్తుము తోయబంధముల్
నాపయిఁ బ్రేమయుంచు సుగ♦నాయక మర్వకు నన్నొకప్పుడున్. 4067

సీ. నాచెలీమణి బల్మి ♦ మునిపట్టఁబోదునో, పట్టబోయిన నెంత ♦ పరిభవ మగునో
అతివ నే నిందురా డ ♦ యని మందలింతునో, మందలించిన నెంత ♦ మండిపడునో
వెలఁది నీకప్పురంపు ♦ విడెము నిమ్మందునో, విడె మిమ్మనిన నెంత♦వికట మగునో
కొమ్మ విల్తుని కేళి ♦ గలయ నిమ్మందునో: కలయ నిమ్మన నెంత ♦ కలహ మగునో

సీ. కోరి కెలఁగింప నీకఁ కెంత • కుటిల మగునో, రాక తెలిపిన నీకఁ కెంత • నొప్పుపడునొ
తరుణిహృదయము దెలియక • దత్తరింప, దీని జేకఁ నెవ్వఁడెఱుఁగును • స్త్రీలగుణము
సీ. అల్లుఁడా నన్నిట్టు • లందువే నీవద్యు, దల్పంబు కాదటే • హరిణనయన
చపల నన్నిటు చేర • సరలియే నీమేను, చపలంబు కాదటే • చంద్రవదన
కఠిన నీకిది వన్నె • గాదు నీ కుచ..., కఠినము ల్గావటే • కంబుకంఠి
కుటిల యీ తెలఁపులు • కూడునా నీకురుల్, కుటిలము ల్గావటే • కుందరదన
గీ. యింత గర్వింప నేలరా • యిందు నీకు, వెలఁది నీకొల్వు గల్గ గ • ర్వింపఁ దగదె
చాలు చాలించరా యింత • పేరిల నేల, చాలదే నాకు నీదయ • పావసాక్షి
సీ. ఈరూపమున వచ్చు • టే హెచ్చు యీ రూప, మున వచ్చుటే హెచ్చు • వనితతనకు
నితరాంగనాసక్తి • యే కీర్తి యితరాంగ, నాసక్తి యే కీర్తి • యతివతనకు
వింతులవలయించు • టే వన్నె యింతుల, వలయించుటే వన్నె • చెలియతనకు
విట్టి నేర్పులు నేర్చు • టే నేర్పరా యిట్టి, నేర్పులు నేర్చుటే • నేర్పుతనకు
గీ. కనుచు రోషంబు వుట్టఁ బం • క్త్యాత్మకీపల్కు, నుత్తరంబుల కెల్లఁ బ్ర • త్యుత్తరంబు
లిచ్చి యా కాంత మన్మ మొ • క్కింతయైనఁ దెలియఁజాలక వగచి యా • దివిజపుత్ర.

విశ్వకర్మపురాణము. ఆ 5 పే 251, 252.

—• సుభద్రార్జునులు •—

క. మీరింద్రప్రస్థముఁ గని, నారా పాండవులఁ జూచి • నారా సుఖులై
వారందఱు నొకచో నున్నారా వీరాగ్రగణ్య • నరు నెఱుఁగుదురా.
క. నీకై తపంబుఁ జేసెద, నీకై వడి దాఁప నేల • యే నర్జునుఁడన్
లోకోత్తరశుభలగ్నం, బో కోమలి నేఁడు కోర్కు • లొదవఁ గూర్పఁగదే.
గీ. మేరలా యివి మీ యంత • వారలకును, బెద్ద లున్నారు వారికి • పెండ్లి సేయఁ
గలరు వేగిరపాటింత • వలదటంచు, విన్నపము సేయరాదె యో • చిన్నచిలుక.
క. మీ వారెఱుఁగుట యొన్నఁడు, కావించుట యెన్నఁడింకఁ • గళ్యాణంబున్
నీవేలఁ జంపునడపెదు, రావే మాటాడ కింక • రాకేందుముఖీ. 407
సీ. కలకంఠి నీకటా • క్షము గల్గ నిన్నాళ్లు, మకుళీముఖముల • సరకు సేయఁ
గనకాంగి నీసమ్ము • ఖము గల్గ నిన్నాళ్లు, చందమామ నొకింత • సడ్డసేయ
రమణి నీప్రియవచ • నము గల్గ నిన్నాళ్లు, గలికిరాచిలుక ల • క్ష్యంబు సేయ
కోమ నీకరాసలం • బము గల్గ నిన్నాళ్లు, లేమావిచిగురాకు • లెక్కసేయఁ

గీ. జూడక మొగంబు ద్రిప్పి మా♦టాడ కిపుడు, చేజిగిచిపట్టుకపరాకు ♦ చెప్పెదవుడే
యేమి పుట్టునో కైలాట ♦ మింకమీఁద,తరుణిదయలేక విడనాడఁ ♦ దగునె నీకు.

సీ. అర్జునుఁడను నేనె♦యని తెల్పినంత నే, మిట్టిమీఁదైపడె ♦ మెలఁతచూపు
గాంధర్వమునఁ బెండ్లి♦గమ్మనినంత నే, పచ్చకప్పురమాయె ♦ భామపల్కు
బలిమిమైఁ బట్టంగఁ ♦ దలకొనునంత నే, యొఃబండికల్లయ్యె ♦ నువిదపిఱుఁదు
పొలపుబయ్యెదఁ జేజే♦చూతునన్నంత నే, పచ్చపూసాయెఁబో♦పడతియాన.

గీ. పేరు వివరించి నేనేల ♦ వేలనైతి, కోరికతెగించి నేనేల ♦ గోలనైతి
బలిమిఁబైబడి నేనేలఁ ♦ బయటఁబడితి, బత్తిఁగవిపించి నేనేలఁ ♦ బలుచనైతి.
విజయవిలాసము. ఆ ౧.

—♦ హిరణ్యకశిపువరములు. ♦—

సీ. దేవకులంబుచే♦దేవయోనులచేతఁ, బితృకోటిచే దైత్య♦వితతిచేత
గ్రహములచేఁ దార♦కములచే మునులచే, ననలసమీరతో♦యములచేత
నరులచే గిరులచేఁ♦దరులచేఁ బశుమృగ,పక్షిదంశకకీట♦పంక్తిచేత
నశికుంతశరపరి♦ఘాద్యాయుధములచేఁ, గావ్ణపాషాణసం♦ఘములచేత

గీ. నవని నంతరిక్షంబున♦దివమునందు, వాసరంబులయందు శ♦ర్వరులయందు
వా కపాయంబు లేకుండ♦లోకవంద్య,యిమ్ము మతియెవ్వియునునొల్ల♦నింత నిజము
నృసింహపురాణము, ఆ 2 ప 98.

—ః యక్షప్రశ్నములు. ః—

క. దినకరు నెయ్యది నడపును, దినకరు నెవ్వారు గొలిచి ♦ తిరుగుదురద్దే
వునియస్తమించు టేమిట, ననఘ తదాధారభూత♦మది యెయ్యదియో.

గీ. అనిన ధర్మజుఁ డిట్లను♦యజ్ఞహితుని, నడపు బ్రహ్మంబు సురకోటి♦నడచుఁ గొలిచి
ధర్మచే నస్తమితుఁ డగుఁ♦దపనుఁడమ్మ,హాత్మునకు సత్యమాధార♦మం(డ్రు)బుధులు

క. ఏమిట శ్రోత్రియుఁ డనఁ జను,నేమిటఁగడు మహిమ వడయు♦నిమ్మగఁబురుషుఁ
డేమిట సహాయయుతుఁ డగు, నేమిట నగు బుద్ధిమంతుఁ♦డేర్పడఁ జెపుమా.

క. శ్రుతమువలన శ్రోత్రియుఁ డగు, నతులతపోయుక్తిఁ గడుమ♦హత్త్వమువడయున్
ధృతిచే సహాయయుతుఁ డగు, నతిశయముగ బుద్ధిమంతుఁ♦డగు బుధసేవన్. 4081

గీ. ఏమికతమున భూదేవుఁ♦డేసఁగు దేవ,భావమున నాతనికి సాధు♦భావ మెవ్వి
ధమున నగు నసాధుత్వ మె♦ద్దానఁ జెందు, మానుషుం డగు నాతఁడే♦ దానఁ జెపుమ.

చ. ఆనవుడు ధర్మజుం డనియె నధ్యయనంబున దేవభావముం
గను నవనీసుపర్వుఁ డధికవ్రతశీలత సాధుభావ మా
తనికి విశిష్టవృత్తి దిగఁ ద్రావి యసాధు వగుం గ నుండు శా
దనియుతి లేక మృత్యుభయసంగతి నాతఁడు మానుషుం డగున్.

క. నా విని యతఁ డాతనితో, జీవన్మృతుఁ డెట్టివాఁడు చెప్పు మనుటయున్
దేవాతిథిపితృభృత్యజనావళులకు నిడక కుడుచు నాతఁ డని చెప్పెన్.

చ. విని మఱియుం గవాఁడు పృథివీపతిఁ జూచి ధరిత్రికంటె వే
కన యగుదాని నాకసముకంటెఁ బొడవైనదాని గా
డ్పనకును మిక్కుటంబైన జవముం బొందినది యేమొ దానిఁ బూనికెం
బెను దఱి యైనదాని ఘటింపఁగఁ జెప్పుము నాకు నావుడున్.

ఆ. తల్లి పేర్చు సువ్వె ధరణికంటెను నాకసంబుకంటెఁ బొడవు జనకుఁ డరయ
గాడ్పుకంటె మనసు గడు శీఘ్రగతి తృణోత్కరముకంటెఁ జింత గరిమ దలఁచు

గీ. మొనసి నిద్రించియును గన్ను మూయ దెద్ది పుట్టియును జేతనత్వంబుఁ బొందదెద్ది
యరయ రూపు గల్గియు హృదయంబు లేని, దెద్ది వేగంబుకతమున నెద్ది వొలుచు

గీ. అనినఁ గన్నుమూయదు సుప్త మగుచు మీను, పుట్టియును గ్రుడ్డు చేతనఁ బొందకుండు
హృదయరహితంబు రాయి వేఁగంబు నేయమును, కతన వర్తించు నని చెప్పెఁ గౌంతేయుండు

క. ఎయ్యది ధర్మమునకుఁ గుదు, రెయ్యది యాశ్రయము కీర్తి కిమ్మగు మార్గం
బెయ్యది సురలోకమునకు, నెయ్యది సుఖమునకు నిక్క మేర్పడఁ జెపుమా.

క. అనురఁగ దాక్షిణ్యము ధర్మమునకుఁ గుదు రండ్రు కీర్తి కాశ్రయ మెఱుఁగఁ దా
నము సత్యము సురపురిమార్గము శీలము సంశ్రయము సుఖంబుల కెల్లన్.

చ. నరునకు నాత్మ యెవ్వఁడు ఘనంబుగ దైవిక మైనచుట్ట మె
వ్వ రతనికిం దనేయ మగు వర్తన మేమిట నిర్వహించు ధా
వర యతఁ డేమి పూని యశఃపద్యతఁ బొందు నెఱుంగఁ జెప్పవే
నరునకు నన్న నక్కురుకులాగ్రణి యాతనితోడ నిట్లనున్.

గీ. ఆత్మజుండు సువ్వె పురుషున కాత్మ యయ్యె, నాతనికి భార్య దైవిక మైనచుట్ట
మతని జీవిక పర్జన్యు కతనఁ జెల్లు, నతఁడు దానము గొనియాడి యతిశయిల్లు.

చ. అన విని మేటిధర్మ మగు నట్టిది యెయ్యది యెట్టి దెప్పుడుం
గనియుఁగఁ బండియుండు నొకకంబుగ నెయ్యది నిగ్రహించి నం
దనుఁ బ్రమోదసిద్ధి నధిగతంబుగ నెవ్వరితోడ సంధి యొం
దును వికలంబు గాదు పరితోషము మెలఁగ్ని నుపన్యసింపవే. 4098

ఆ. విను మహింస మేటి • యనఁ జను ధర్మంబు, యోగకర్మ మెపుడు • నొసఁగుఁ బండి
యుండు సమసు ప్రోవ్వ • ఖండింపఁగా మోక్ష, మెసఁగు సుజనసంధి • యెడల దేఁడు
గీ. అనిన నతఁడు లోకమున కే • య్యదియు దిక్కు, జలము నన్నము వెద్దాః • సంభవించు
వినఁ దనంగ నెయ్యది శ్రాద్ధ • విధికి నెద్ది, సమయ మనిన నిట్లని చెప్పె • జనవిభుండు
గీ. సజ్జనులు దిక్కు నూవెయా • సర్వమునకు నభము ధరణియు జలము న • న్నమ్ము నుద్భ
వించు వెలవులనివ మగు • విప్రుఁడనఘ, శ్రాద్ధకాలము బ్రాహ్మ • ణాగమంబు
సీ. సర్వజనసమ్మతుం డగు • గర్వ ముడిగి, క్రోధముడఁచి శోకమునకుఁ • గొలఁదిగాఁడు
విడువ యర్థాన్వ్యాదకులోభ • మొనర విడిచి, తృష్ణ వర్జించి సౌఖ్యంబు • తెలివుఁగాంచు
క. దివి ముట్టి ధరణి యంతట, నివిడి మెఱయుచుండు నెవ్వ • నియశోరమ య
ట్టివిశిష్టచరితుఁడు యతివరా పురుషుండు నాఁ బ్రి • కాశిత నొందున్.
ఆ. ప్రియము సప్రియంబుఁ • జెల్లగు సౌఖ్యదుఃఖములు భూతభావి • కార్యములును
నెవ్వనికి సమంబు • లివి సర్వధని యనఁ, బరఁగుఁ జూడ్వ యట్టి • భవ్యుఁ డనఘ.
భారతము, అర. ఆ 7 పద్య 422-454.

—◆ ప్రహ్లాదచరిత్ర ◆—

సీ. శ్రీవల్లభుఁడు దన్నుఁ • జేరినయట్లైనఁ, జెలికాండ్ర నెవ్వరిఁ • జేర మఱచు
నసురారి దనఁ బ్రోల • నాడినయట్లైన, నసురబాలులతోడ • నాడ మఱచు
భక్తవత్సలుఁడు సం • భాషించినట్లైనఁ, బరభామలకు మాఱు • పలుక మఱచు
సురవంద్యుఁ దనలోనఁ • జూచినయట్లైనఁ, జోక్కి సమస్తంబుఁ • జూడ మఱచు
గీ. హరిపదాంభోజయుగచింత • నామృతమున, నంతరంగంబు నిండిన • ట్లైన నతఁడు
నిత్యపరిపూర్ణుఁ డగుచు ని • ద్రించుట మఱచి, జడతలేకయుండును • జడునిభంగి.
శా. పానీయంబులు ద్రావుచుం గుడుచుచున్ • భాషించుచున్ హాసలీ
లానిద్రాదులు సేయుచుం దిరుగుచున్ • లక్షించుచున్ సంతత
శ్రీనారాయణపాదపద్మయుగళీ • చింతామృతాస్వాదసం
ధానుండై మఱచెన్ సురారిసుతుఁ డే • తద్విశ్వమున్ భూవరా.
సీ. వైకుంఠచింతావి • వర్జితచేష్టుఁడై, యొక్కఁడు నేడుచు • నొక్కచోట
నశ్రాంతహరిభావ • నారూఢచిత్తుఁడై, యుద్ధతుఁడై పాడు • నొక్కచోట

విష్ణుఁ డింతియు గాని ♦ వేఱొండు లేదని, యొత్తిలి నగు చుండు ♦ నొక్కచోట
నలినాక్షుఁడను నిధా♦నముఁ గంటి నే నని, యుబ్బి గంతులు వైచు ♦ నొక్కచోట

ఆ. పలుకు నొక్కచోటఁ ♦ బరమేశుఁ గేశవుఁ, బ్రణయహర్ష జనిత ♦ బాష్పసలిల
మిళితపులకుఁడై ని♦మీలితనేత్రుఁడై, యొక్కచోట నిలిచి ♦ యూరకుండు.

సీ. మందారమకరంద ♦ మాధుర్యమునఁ దేలు, మధుపంబు వోవునే ♦ మదనములకు
నిర్మలమందాకి ♦ నీవీచికలఁ దూఁగు, రాయంచ సనునె త♦రంగిణులకు
లలితరసాలప♦ల్లవఖాది యై చొక్కు, కోయిల సేరునె ♦ కుటజములకుఁ
బూర్ణేందుచంద్రికా ♦ స్ఫురితచకోరక, మరుగునే సాంద్రనీ♦హారములకు

గీ. నంబుజోదరదివ్యపా♦దారవింద, చింతనామృతపానవి♦శేషమత్త
చిత్త మేరీతి నితరంబుఁ ♦ జేరనేర్చు, వినుతగుణశీల మాటలు ♦ వేయు నేల.

సీ. కమలాక్షు నర్చించు ♦ కరములు కరములు, శ్రీనాథు వర్ణించు ♦ జిహ్వ జిహ్వ
సురరక్షకునిఁ జూచు ♦ చూడ్కులు చూడ్కులు, శేషశాయికి మ్రొక్కు ♦ శిరము శిరము
విష్ణు నాకర్ణించు ♦ వీనులు వీనులు, మధువైరిఁ దవిలిన ♦ మనము మనము
భగవంతు వలగొను ♦ పదములు పదములు, పురుషోత్తమునిమీఁది ♦ బుద్ధి బుద్ధి

గీ. దేవదేవునిఁ జింతించు ♦ దినము దినము, చక్రహస్తునిఁ బ్రకటించు ♦ చదువు చదువు
కుంభినీధవుఁ జెప్పెడి ♦ గురుఁడు గురుఁడు, తండ్రి హరిఁ జేరుమనియెడి ♦ తండ్రి తండ్రి

సీ. కంజాక్షునకుఁ గాని ♦ కాయంబు కాయమే, పవనగుంఫితచర్మ ♦ భస్త్రి గాక
వైకుంఠుఁ బొగడని ♦ వక్త్రంబు వక్త్రమే, ఢమఢమధ్వనితోడి ♦ ఢక్క గాక
హరిపూజనము లేని ♦ హస్తంబు హస్తమే, తరుశాఖనిర్మిత ♦ దర్వి గాక
కమలేశుఁ జూడని ♦ కన్నులు కన్నులే, తనుకుడ్యజాలరం♦ధ్రములు గాక

ఆ. చక్రిచింత లేని ♦ జన్మంబు జన్మమే, తరళసలిలబుద్బు♦దంబు గాక
విష్ణుభక్తి లేని ♦ విబుధుండు విబుధుఁడే, పాదయుగముతోడి ♦ పశువు గాక. 4106

సీ. సంసారజీమూత ♦ సంఘంబు విచ్చునే, చక్రిదాస్యప్రభం♦జనము లేక
తాపత్రయాభీల ♦ దావాగ్ని చల్లునే, విష్ణుసేవామృత ♦ వృష్టి లేక
సర్వంకషాఘౌఘ ♦ జలరాశు లింకునే, హరిమనీషాబడ♦బాగ్ని లేక
ఘనవిపద్గాఢాంధ♦కారంబు లడఁగునే, పద్మాక్షునుతిరవి ♦ ప్రభలు లేక

గీ. నిరుపమాపునరావృత్తి ♦ నిష్కళంక, ముక్తినిధిఁ గానవచ్చునే, ♦ ముఖ్యమైన
శార్ఙ్గకోదండచింతనాం♦జనము లేక, తామరసగర్భునకు నైన ♦ దానవేంద్ర.

సీ. ఒకమాటు దిక్కుంభి◆యూథంబుఁ జెప్పించి, కేళి డింభకునిఁ ద్రొ◆క్కింపఁ బంపు
నొకమాటు విషభీక ◆ రోరగశ్రేణులఁ, గఱచి వడి సర్పకుఁ ◆ గఱవ బంపు
నొకమాటు హేతిసం◆ఘోగ్రానలములోన, విసరి కుమారుని ◆ వ్రేయఁ బంపు
నొకమాటు గూలంక ◆ షోల్లోలజలధిలో, మొత్తించి బాలకు ◆ ముంపఁ బంపు
ఆ. విషముఁ బెట్టఁ బంపు ◆ విదళింపఁగాఁ బంపు, దొడ్డకొండ చఱచి ◆ ద్రోయఁ బంపుఁ
బట్టికట్టఁ బంపు ◆ బాధఁ పఱగాఁ బంపు, బాలుఁ గినిసి దనుజ◆పాలుఁ డధిపుఁ.

ఉ. ముంచితి వార్ధులన్ గదల ◆ మొత్తితి శైలతటంబులందుఁ ద్రొ
బ్బించితి శస్త్రరాజిఁ బొడి◆పించితి మీఁద నిభేంద్రపంక్తి నొ
ప్పించితి ధిక్కరించితి శ◆పించితి ఘోరదవాగ్నులందుఁ ద్రో
యించితిఁ బెక్కుపాట్ల నల◆యించితిఁ జావఁ డిదేమి చిత్రమో. 4109

శా. వాతోదం బ్రతిభాష లాడెదు జగ◆త్స్వామిండ నాకంటె నీ
భూతశ్రేణికి రాజు లేఁ డొకఁడు స◆ర్వగ్రాహి సర్వంబు మ
ద్భ్రాతన్ జంపిన మున్నె నే వెదకితిం ◆ బల్మారు నారాయణుం
డేతద్విశ్వములోన లేఁడు పతి వాఁ◆డెందుండెరా దుర్మతీ.

క. ఎక్కడఁ గలఁ డే క్రియ నే, చక్కటి వర్తించు నెట్టి ◆ జాడను వచ్చుం
ఒకఁ డతఁడు నిన్ను విష్ణుఁడు, పెక్కులు ప్రేలెదవు వాని ◆ భృత్యుని పగిదిన్.

మ. కలఁ డంభోధిఁ గలండు గాలిఁ గలఁ డా◆కాశంబునం గుంభినిం
గలఁ డగ్నిన్ దిశలం బగళ్ళ నిశలన్ ◆ ఖద్యోతచంద్రాత్మలం
గలఁ డోంకారమునం ద్రిమూర్తులఁ ద్రిలిం◆గవ్యక్తులం దంతటం
గలఁ డీశుండు గలండు తండ్రి వెదకం◆గా నేల నీయాయెడన్.

క. ఇందుఁ గలఁ డందు లేఁ డని, సందేహము వలదు చక్రి ◆ సర్వోపగతుం
డెం దెందు వెదకి చూచిన, నందందే కలఁడు దాన◆వాగ్రణి వింటే.

క. డింభక సర్వస్థలముల, నంభోరుహనేత్రుఁ డుండు◆ ననుచు మిగుల సం
రంభంబునఁ బలికెద వీ స్తంభంబునఁ జూపఁ గలవె ◆ చక్రిన్ గ్రక్కన్.

మ. విహగేంద్రుం డహి వ్రచ్చు కైవడి మహో◆ద్వృత్తిన్ నృసింహుండు సా
గ్రహుఁడై యూరువులందుఁ జేర్చి నఖసం◆ఘాతంబులన్ వ్రచ్చె దు
స్సహదంభోళికఠోరదేహు నసురో◆త్సాహున్ మహాబాహు నిం
ద్రహితాశాంతికభీకరున్ ఘనకరున్ ◆ దైత్యాన్వయశ్రీకరున్. 4115

భాగవతము సప్తమస్కంధము

— గజేంద్రమోక్షము —

క. అలయక సొలయక వేసట, నొలయక కరి మకరితోడ నుద్దండత రా
త్రులు సంధ్యలు దివసంబులు, సలిపెం బోరొక్క వేయి సంవత్సరముల్.

శా. ఏరూపంబున దీని గెల్తు నిట మీఁ దేవేల్పుఁ జింతింతు నె
వ్వారిం జీరుదు నెవ్వ రడ్డ మిఁక నివ్వారిప్రచారోత్తమున్
వారింపం దగువార లెవ్వ రఖిలవ్యాపారపారాయణుల్
లేరే మ్రొక్కెద దిక్కుమాలిన మొఱాలింపం బ్రపుణ్యాత్మకుల్.

శా. నానానేకపయూథముల్ వనములో [illegible] స
న్మానింపన్ దశలక్షకోటికరిణీనాథుండనై [illegible]
ద్దానాంభఃపరిపుష్టచందనలతా [illegible]
కీనాస నిటేల వచ్చితి భయం బెట్లో కదే యీశ్వరా.

ఉ. ఎవ్వనిచే జనించు జగ మెవ్వనిలోపల నుండు లీనమై
యెవ్వనియందు డిందుఁ బరమేశ్వరుఁ డెవ్వఁడు మూలకారణం
బెవ్వఁ డనాదిమధ్యలయుఁ డెవ్వఁడు సర్వముఁ దాన యైనవాఁ
డెవ్వఁడు వాని నాత్మభవు నీశ్వరు నే శరణంబు వేఁడెదన్.

క. ఒకపరి జగములు వెలి నిడి, యొకపరి లోపలికిఁ గొనుచు నుభయముఁ దానై
సకలార్థసాక్షి యగునయ్యకలంకుని నాత్మమూలు నర్థిఁ దలంతున్.

క. లోకంబులు లోకేశులు, లోకస్థులుఁ దెగినఁ దుది నలోకం బగు పెం
జీఁకటి కవ్వల నెవ్వం, డేకాకృతి వెలుఁగు నతని నే సేవింతున్.

క. కలఁ డందురు దీనులయెడఁ, గలఁ డందురు పరమయోగిగణములపాలం
గలఁ డందు రన్నిదిశలను, గలఁడు కలం డనెడువాఁడు గలఁడో లేఁడో.

సీ. కలుగఁడే నాపాలి కలిమి సందేహింపఁ, గలిమిలేములు లేక కలుగువాఁడు
నా కడ్డపడ రాఁడె నలినసాధువులచేఁ, బడిన సాధుల కడ్డపడెడువాఁడు
చూడఁడే నా పాటుఁ జూపులఁ జూడఁడే, చూపులఁ జూడని చూడ్కివాఁడు
లీలతో నా మొఱాలింపఁడే మొఱఁగుల, మొఱ లెఱుంగుచుఁ దన్ను మొఱఁగువాఁడు

గీ. అఖిలరూపములుఁ దనరూప మైనవాఁడు, ఆదిమధ్యాంతములు లేక యడరువాఁడు
భక్తజనములదీనులపాలివాఁడు, వినఁడె చూడఁడె తలఁపఁడె వేగ రాఁడె.

క. విశ్వకరు విశ్వదూరుని, విశ్వాత్ముని విశ్వవేద్యు విశ్వు నవిశ్వున్
శాశ్వతు నజు బ్రహ్మప్రభు, నీశ్వరునిం బరమపురుషు నే భజియింతున్.

శా. లావొక్కింతయు లేదు ధైర్యము విలో♦లం బయ్యెఁ బ్రాణంబులున్
ఠావుల్ దప్పెను మూర్ఛ వచ్చెఁ దనువున్♦ డస్సెన్ శ్రమం బయ్యెడిన్
నీవే తప్ప నితఃపరం బెఱుఁగ మ♦న్నింపం దగున్ దీనునిన్
రావే యీశ్వర కావవే వరద సం♦రక్షించు భద్రాత్మకా.

క. విను దఁట జీవులమాటలు, చను దఁట చనరానిచోట్ల ♦ శరణార్థుల కో
యను దఁట పిలిచిన సర్వముఁ, గను దఁట సందేహ మయ్యెఁ♦ గరుణావార్ధీ.

ఉ. ఓకమలాప్త యోవరద ♦ యోప్రతిపక్షవిపక్షదూర కు
య్యోకవియోగివంద్య సుగు♦ణోత్తమ యోశరణాగతామరా
నోకహ యోమునీశ్వరమ♦నోహర యోవిమలప్రభావ రా
వే కరుణింపవే తలఁప♦వే శరణార్థిని నన్నుఁ గావవే.

ఆ. విశ్వమయత లేమి ♦ వినియు నూరక యుండి, రంబుజాసనాదు♦ లడ్డపడక
విశ్వమయుఁడు విభుఁడు ♦ విష్ణుండు జిష్ణుండు, భక్తియుతున కడ్డ♦ పడఁదలంచె. 4126

సీ. అలవైకుంఠపురంబులో నగరిలో ♦ నామూలసౌధంబు దా
పల మందారవనాంతరామృతసరః ♦ ప్రాంతేందుకాంతోపలో
త్పలపర్యంకరమావినోది యగు నా♦పన్నప్రసన్నుండు వి
హ్వలనాగేంద్రము పాహి పాహి యనఁ గు♦య్యాలించి సంరంభియై.

మ. సిరికిం జెప్పఁడు శంఖచక్రయుగముం ♦ జేదోయి సంధింపఁ డే
పరివారంబును జీరఁ డభ్రగపతిం♦ బన్నింపఁ డాకర్ణికాం
తరధమ్మిల్లముఁ జక్కనొత్తఁడు వివా♦దప్రోత్థితశ్రీకుచో
పరిచేలాంచల మైన వీడఁడు గజ♦ప్రాణావనోత్సాహి యై.

మ. తనవెంటన్ సిరి లచ్చివెంట నవరో♦ధవ్రాతమున్ దానివె
న్కను బక్షీంద్రుఁడు వానిపొంతను ధను♦ష్కౌమోదకీశంఖచ
క్రనికాయంబును నారదుండు ధ్వజినీ♦కాంతుండు రా వచ్చి రొ
య్యన వైకుంఠపురంబునం గలుగువా♦రాబాలగోపాలమున్.

మ. తనవేంచేయుపదంబుఁ బేర్కొనఁడనా♦థస్త్రీజనాలాపముల్
వినెనో మ్రుచ్చులు ముచ్చిలించిరొ ఖలుల్ ♦ వేదప్రపంచంబులన్
దనుజానీకము దేవతానగరిపై ♦ దండెత్తెనో భక్తులం
గని చక్రాయుధుఁ డేఁడి చూపుఁ డని ధి♦క్కారించిరో దుర్జనుల్.

మ. కరుణాసింధుఁడు శౌరి వారిచరమున్ ♦ ఖండింపఁగాఁ బంపె స
త్వరితాకంపితభూరిచక్రము మహో♦ద్యద్విస్ఫులింగచ్ఛటా

పరిభూతాంబరశుక్రమున్ బహువిధ♦బ్రహ్మాండభాండచ్ఛటాం
తరనిర్వక్రముఁ బాలితాఖిలసుధాం♦ధశ్చక్రమున్ జక్రమున్.

శా. పూరించెన్ హరి పాంచజన్యముఁ గృపాం♦భోరాశిసౌజన్యమున్
భూరిధ్వానచలాచలీకృతమహా♦భూతప్రచైతన్యమున్
సారోదారసితప్రభాచకితప♦ర్జన్యాదిరాజన్యమున్
దూరీభూతవిపన్నదైన్యమును ని♦ర్ధూతాన్యసైన్యంబునున్.

మ. మొరసెన్ నిర్జరదుందుభుల్ జలరుహా♦మోదంబులై వాయువుల్
దిరిగెం బుష్పలవాంజల్లు గురిసెన్ ♦ దేవాంగనాలాస్యముల్
పరఁగెన్ దిక్కులయందు జీవనయశో♦లబ్ధ్వానముల్ నిండె సా
గర ముప్పొంగెఁ దరంగచుంబితనభో♦గంగాముఖాంభోజమై.

క. నిడుదయగు కేల గజమును, మడువున వెడలంగఁ దిగిచి ♦ మదజలరేఖల్
దుడుచుచు మెల్లన పుడుకుచు, నుడిపెన్ విష్ణుండు దుఃఖ♦ముర్వీనాథా.

క. శ్రీహరికరసంస్పర్శను, దేహము దాహంబు మాని♦ధృతిఁ గరణీసం
దోహంబుఁ దాను గజపతి, మోహనఘీంకారశబ్ద♦ములతో నొప్పెన్. ౪౧౨౬

క. కరమున మెల్లన నివురుచుఁ, గర మనురాగమున మెఱసి♦కలయంబడుచున్
గరి హరికతమున బ్రదుకుచుఁ, గరిపీడన మాచరించెఁ♦గరిణుల మరలన్.

సీ. నరనాథ నీకును ♦ నాచేత వివరింపఁ,బడినయీకృష్ణాను♦భావ మైన
గజరాజమోక్షణ♦కథ వినువారికి, యశము లెచ్చును గల్మ♦షాపహంబు
దుస్స్వప్ననాశంబు♦దుఃఖసంహారంబుఁ, బ్రొద్దున మేల్కాంచి♦పూతవృత్తి
నిత్యంబుఁ బఠియించు♦నిర్మలాత్మకు లైన, విప్రులకును బహు♦విభవ మమరు

గీ. సంపదలు గల్గు కీడలు♦శాంతిఁ బొందు, సుఖము సిద్ధించు వర్ధిల్లు♦శోభనములు
మోక్ష మఱచేతిదై యుండు♦ముదము సేయు,ననుచు విష్ణుండు ప్రీతుఁడై♦యానతిచ్చె.

క. గజరాజమోక్షణంబును, నిజముగఁ బఠియించునట్టి♦నియతాత్ములకున్
గజరాజవరదుఁ డిచ్చును, గజతురగస్యందనములుఁ ♦ గైవల్యంబున్.

భాగవతము, అష్టమస్కంధము.

— ♦ వామనచరిత్రము ♦ —

మ. వడుగా రెవ్వరివాఁడ వెవ్వఁడవు సం♦వాసస్థలం బెయ్యది
రొయ్యనన్ నీవరుదెంచుటన్ సఫలమ♦య్యెన్ వంశమున్ జన్మమున్

గడు ధన్యాత్ముఁడ నైతి నీసఖుఁడ మోక్షైశ్వర్యసంప్రాప్తి నా కొరకున్
గడతేఱెన్ సుహృత్త్వంబులయ్యె సఖులుం♦గల్యాణ విశాలముల్.

మ. వరచేలంబులొ మాడలో నెలనులో ♦ వస్త్రంబులో గోవులో
హారులో రత్నములో రథంబులొ పశు♦స్థానంబులో కన్యలో
కరులో కాంచనమో నికేతనములో ♦ గ్రామంబులో భూములో
ధరణీఖండమొ కాక యేమి యడిగెదో ♦ ధాత్రీశ రేంద్రోత్తమా.

సీ. ఇది నాకు నేఁ డని♦యీయుమని పలుకుదు, నొకచో టనక యెందు♦నుండ నేర్తు
నెవ్వనివాఁడ నం♦చేయుమని పలుకుదు, నా కుంతవాఁడనై ♦ నడవ నేర్తు
నీ నడవడి యని♦యెట్లు వక్కాణింతుఁ, బూని ముప్పొకలఁ ♦ బోప నేర్తు
నది నేర్తు నిది నేర్తు ♦ నని యేల చెప్పంగ, నేనుపు ట్టిన్నియు ♦ నేన నేర్తు

ఆ. నోరులు గారు నాకు ♦ నొకలకు నే నొడు, నొంటివాఁడఁ జుట్టు♦మొకఁడు లేఁడు
సిరియుఁ దొల్లి గలదు ♦ చెప్పెద నా టెంకి, సుజనులందుఁ దఱచు ♦ సొచ్చి యుండు.

ఆ. ఉన్నమాట లెల్ల♦నొప్పను విన్పించెద, సత్యవంతులు వృద్ధ♦సమ్మతంబు
లడుగఁ దలఁచి కోఁచె♦నడిగితివో చెల్ల, బాత పెంపుసొంపుఁ దలఁప వలదె.

ఆ. ఒంటివాఁడ నాకు♦నొకటి రెం డడుగుల, మేర యిమ్ము సొమ్ము♦మేర చెల్లఁ
గోర్కె దీర బ్రహ్మ♦కూఁకటి ముట్టెద, దానపరులకు సాంద్ర♦దానవేంద్ర.

మ. వసుధాఖండము వేఁడితో గజములన్ ♦ వాంఛించితో వాజులన్
వెస నూహించితొ కోరితో యువతులన్ ♦ వీక్షించి కాంక్షించితో
పసిఁడాలుండవు నేర వీ వడుగ నీ♦భాగ్యంబు లీపాటిగా
కసు రేంగుందు పదత్రయం బడుగ నీ♦కల్పంబు నీనేర్చునే.

మ. గొడుగో జన్నిదమో కమండలువొ నా♦కున్ ముంజియో దండమో
వడు గే నెక్కడ భూము లెక్కడ కరుల్♦వామాక్షు లక్షంబు లె
క్కడ నిత్యోచితకర్మ మెక్కడ సదా♦కాంక్షామితంబైన మూఁ
డడుగుల్ మేరయ త్రోవ కిచ్చుటది బ్ర♦హ్మాండంబు నాపాలికిన్. 4154

సీ. సంతుష్టుఁడీ మూఁడు♦జగములఁ బూజ్యుండు, సంతోషి కెప్పుడు ♦ జరగు సుఖము
సంతోషి గాకుంట ♦ సంసారహేతువు, సంతసంబున ముక్తి♦సతియు దొరకుఁ
బూఁటపూఁటకు జయం♦బుల యదృచ్ఛాలాభ, తుష్టిని దేజంబు ♦ దోన పెరుఁగు
బరితోషహీనత♦బ్రాహ్మణుఁడు చెడిపోవును, జలధార ననలంబు ♦ సమయునట్లు

ఆ. నీవు రాజవనుచు ♦ నిచ్చెదననుచును, దగవు గాదు నాకు ♦ దగినకొలఁది
యేను వేఁడికొనిన ♦ యీపదత్రయమును, జాల దనక యిమ్ము ♦ చాలుఁ జాలు

సీ. వసుధేంద్ర యీతఁడు • ధరణీసురుఁడు గాఁడు, దేవకార్యంబు సా•ధింపఁ గోరి వచ్చె
హరివిష్ణుఁ డవ్యయుం • డదితిగర్భంబునఁ, గశ్యపమునకుఁ బుట్టె•కలిగె నకట
యెఱుఁగ కీతని కోర్కి • నిచ్చెద నంటివి, దైత్యసంతతి కప•ద్రవము వచ్చు
సిరితేజంబు • నెలవు నైశ్వర్యంబు, వంచించి యిచ్చుఁ దా•వాసవునకు

ఆ. మొనసి జగము లెల్ల • మూఁడు పాదంబుల, నఖిలకాయుఁ డగుచు • నాక్రమించు
సర్వధనము విష్ణు•సంతర్పణము సేసి, బడుగువగిది వెట్లు • బ్రదికె దీవు. 4156

క. ఒక్క పదంబున భూమియు; నొక్కటఁ దివిజపదంబుఁ ద్రొక్కి • యున్నతమూర్తిన్.
దిక్కులు గగనముఁ దానై, వెక్కసమై యున్న నెడము • వెదకెదు చెపుమా.

ఆ. సర్వమయిన చోటు, సర్వధనంబులు, నడుగ నీ వటంచు • నప్పుడిమాట
చెవులఁ బొందనేమి • చెప్పఁ బ్రాణము తోడి, శవము వాఁడు నాశ•జన్మహీన.

ఆ. వారిజాక్షులందు • వైవాహికములందుఁ, బ్రాణవిత్తమాన•భంగమందు
చకితగోకులాగ్ర•జన్మరక్షణమందు, బొంకవచ్చు నఘము•పొందదధిప.

మ. కులమున్ రాజ్యముఁ దేజమున్ నిలుపుమీ•కబ్బుండు విశ్వంభరుం
డలఁతిం బోఁడు త్రివిక్రమస్ఫురణవాఁ•డై నిండు బ్రహ్మాండముం
గలఁడే మాన్ప నొకండు చాపలమునం • గర్జింపు కర్జంబులన్
వల దీ దానము గీనముం బనుపుమా • వర్ణిన్ వదాన్యోత్తమా.

సీ. నిజమాన తిచ్చితి • నీవు మహాత్మక, మహిని గృహస్థధ•ర్మంబు విడిచి
యర్థంబుఁ గామంబు యశమును వృత్తియు, నెయ్యది ప్రార్థింప • నిత్తు ననియు
నర్థలోభంబున • నర్థిఁ బొమ్మను వెట్లు, పలికి లేదనుకంటెఁ • బాప మెద్ది
యొట్టిదుర్మార్గుని • నే భరించెదఁ గాని, సత్యహీనుని మోవఁ • జాల ననుచుఁ

తే. బలుకదే తొల్లి భూదేవి • బ్రహ్మతోడ, సమరమున నుండి తిరుగక • చచ్చుకంటె
బలికి బొంకక నిజమునఁ • బరఁగుకంటె, మానధనులకు భద్రంబు • మఱియుఁ గలదె

క. ధాత్రిని హలికునకునుసు, క్షేత్రము బీజములు నొకటఁ • జేకుఱు భంగిం
బాత్రముగ దాత కీవియుఁ, క్షేత్రము సమకూర్పునట్టి • భాగ్యము గలదే.

శా. కారే రాజులు రాజ్యముల్ గలుగవే • గర్వోన్నతిం బొందరే
వా రేరీ సిరి మూటఁగట్టుకొని పో•వం జాలిరే భూమిపైఁ
బేరైనం గలదే శిబిప్రముఖులుం • బ్రీతిన్ యశఃకాములై
యీరే కోర్కులు వారలన్ మఱచిరే • యిక్కాలమున్ భార్గవా. 4153

శా. ఆదిన్ శ్రీసతి కొప్పుపైఁ దనువుపై • నంసోత్తరీయంబుపైఁ
బాదాబ్జంబులపైఁ గపోలతటిపైఁ • బాలిండ్లపై నూత్నచ

ర్యాపం జెందు కరంబు గ్రిందగుట మీఁ◆దై నాకరం బుంట మేల్
గాదే రాజ్యము నిత్యమున్ సతతమే ◆ కాయంబు నాపాయమే.

మ. నిరయంబైన నిబంధమైన ధరణీ◆నిర్మూలనంబైన దు
ర్మరణంబైనఁ గులాంతమైన నిజమున్ ◆ రానిమ్ము కానిమ్ము పో
హరుఁడైనన్ హరియైన నీరజభవుం◆డభ్యాగతుండైననాఁ
దిరుగన్ నేరదు నాదు జిహ్వ వినుమా◆ధీవర్య వేయేటికిన్.

మత్త. ఎన్నఁడుం బర వేఁడఁ బోఁడఁట ◆ యేకలుం డఁట కన్నవా
రన్నదమ్ములు నైన లేరఁట◆యున్నవిద్యలమూలగో
ష్ఠి న్నెఱింగిన ప్రోడగుజ్జఁట◆చేతు లొగ్గి వసింపనీ
చిన్నిపాపనిఁ ద్రోసి పుచ్చఁగఁ ◆ జిత్త మొల్లదు సత్తమా.

ఆ. బ్రదుకవచ్చుఁ గాక ◆ బహుబంధనములైన, వచ్చుఁగాక లేమి◆వచ్చుఁ గాక
జీవధనములైనఁ ◆ జెడుఁ గాక పడుఁ గాక, మాటఁ దిరుగలేరు◆మానధనులు.

క. సురలోకసముద్ధరణము, నిరతశ్రీకరణమఖిల ◆ నిగమాంతాలం
కరణము భవ సంహరణము, హరిచరణము నీటఁ గడిగె ◆ నసురోత్తముఁడున్

శా. విప్రాయ ప్రకటవ్రతాయ భవతే◆విష్ణుస్వరూపాయ వే
దప్రామాణ్యవిదే త్రిపాదధరణిం◆దాస్యామి యంచుం గ్రియా
క్షిప్రుండై దనుజేశ్వరుండు వడుగుం◆జేసాఁచి పూజించి బ్ర
హ్మప్రీతమ్మని ధారవోసె భువనం◆బాశ్చర్యముం బొందఁగన్.

ఆ. కమలనాభు నెఱిఁగి ◆ కాలంబు దేశంబు, నెఱిఁగి శుక్రుమాట◆నెఱిఁగి నాశ
మెఱిఁగిపాత్రమనుచు◆నిచ్చెదానముబలి, మహిఁవదాన్యుఁడొకఁడు◆మఱియుఁగలఁడె

క. బలి చేసిన దానమునకు, బలిజాత్ముఁడు నిఖిలభూత◆నాయకుఁ డగుటం
గలకల మని దశదిక్కులు, బలిబలి యని పొగడె భూత◆పంచక మనఘా.

శా. ఇంతింతై వటుఁ డింతయై మఱియుఁ దా ◆ నింతై నభోవీథిపై
నంతై తోయదమండలాగ్రమున ◆ నల్లంతై ప్రభారాశిపై
నంతై చంద్రుని కంతయై ధ్రువునిపై ◆ నంతై మహర్వాటిపై
నంతై సత్యపదోన్నతుం డగుచు బ్ర◆హ్మాండాంతసంవర్ధియై. 4172

సీ. దానవ త్రిపదభూ◆తల మిత్తు నంటివి, ధరణిఁ జంద్రార్కు లెం◆దాక నుండు
నంతభూమియు నొక్క◆యడుగయ్యె నాకును, స్వర్లోకమును నొక్క◆చరణమయ్యె
నీసొమ్ము సకలంబు ◆ నేడు రెండడుగులు, గడమపాదమునకుఁ◆గలదె భూమి
యిచ్చెదనన్న దక్షి◆ణ నీదు శాత్మ్యమందు, నిరయంబుఁ బొందుట◆నిజము గాదె

తే. కాన దుర్గతికిని గొంత♦కాల మరుగు, గాక యిచ్చెదనని పల్కి♦యంచ నాకు
నిపుడు మూఁడవపదమున♦కిమ్ము(జూపు,బ్రాహ్మణాధీనములు దొ♦ర్జ నంత్రశేషె

ఆ. నూనృతంబు గాని ♦ నుడియదు నాజిహ్వ, బొంకఁ జాల నాకు♦ బొంకు లేదు
నీతృతీయపదము నిజము నాశిరమున, నెలవు సేసి పెట్టు♦నిర్మలాత్మ.

ఆ. నిరయమునకుఁ బాశ♦నిగ్రహంబునకును, బదవిహీనతకును♦బంధనమున
కర్థభంగమునకు ♦ నఖిలదుఃఖమునకు, వెఱవ దేవ బొంక♦వెఱచినట్లు.

మ. చెలియే మృత్యువు చుట్టమే యముఁడు సం♦సేవార్థులే కింకరుల్
శిలలం జేసెదె బ్రహ్మ దన్ను ద్రుపమే ♦ జీవంబుతో జెల్లరే
చలితంబౌటు దొలంగ కీకపటసం♦సారంబు నిక్కంబుగాఁ
దలఁచున్ మూఢుఁడు సత్యహానికరుణా♦ధర్మాదినిర్ముక్తుఁడై.

సీ. చుట్టాలు దొంగలు♦సుతులు ఋణస్థులు, కాంతలు సంసార♦కారణములు
ధనము లస్థిరములు ♦ దనువతిచలనంబు, గార్హస్థ్య లన్యలు ♦ గడచు గాల
మాయువ్య మైశ్వర్య♦మతిశీఘ్ర మని కాదె, యనఘుండు తనుతండ్రి♦ననుకరించి
మాతాతసాధుస♦మ్మతుఁడు ప్రహ్లాదుండు, నీపాదకమలంబు♦నియతిఁ జేరె

తే. భదుర్ఁ దతనికి మృతిలేని♦బ్రదుకు గలిగె, వైరులైకాని తొల్లి మా♦వారు నాక
ధిక్షైవై వచ్చి నీవు స♦న్నుతుగు బెల్లఁ, బద్మలోచన నాపుణ్య♦ఫలము గాదె.

మ. తతవత్సద్విపయూనులై మదనియం♦ధచ్ఛోతిసంవ్యానులై
ధృతశాషాంబువితానులై కరయుగా♦ధినాళికస్థానులై
పతిభిక్షాం మమ దేహి కోమలమతే ♦ పద్మాపతే యంచుఁ ద
త్సతి వింధ్యావళి సేర వచ్చెఁ ద్రిజగ♦ద్రక్షామహన్ వామనున్.

క. కా దనఁడు పొమ్మ్ను లేదీ,వా దనఁడు జగత్త్రయైక ♦ రాజ్యము నిచ్చెన్
నాదయితుఁ గట్ట నేటికి, శ్రీదయితా చిత్తచోర♦ శ్రితమందారా.

సీ. నేమంబు సేకంద్ర♦సేనమహారాజ, వెఱవకు మేలు నీ♦వితరణంబు
వేలుపులందుండ♦వేడుకపడుదురు, దుఃఖంబు లిశ్చమలు ♦ దుర్మరణము
లాతురతలు వొప్పు♦లం దుండువారికి, వొండవు సుతలమం♦దుండు నీవు
నీపంపు సేయని ♦ నిర్జరారాతుల, నాచక్ర మేతెంచి ♦ నఱకుచుండు

ఆ. లోకపాలకులకు♦లోనుగా వక్కాడ, నన్ను లెంతవార♦లచట నిన్ను
నెల్లప్రొద్దు వచ్చి ♦ యేను రక్షించెదఁ, గరుణతోడ నీవుఁ ♦ గాంచ వత్తు. 416ర

భాగవతము, అష్టమస్కంధము.

భ్రమరగీతలు.

మ. ఒకపుష్పందలి తేనె ద్రావి మధుపా యుత్సాహివై నీవు వే
ఱొకటిం బొందెడు భంగి మ మ్మధరపీయూషంబునం దేల్చి మా
యకలంకోజ్జ్వలయౌవనంబు గొని యన్యాసక్తుఁ డయ్యెన్ విభుం
డకటా యాతని కెట్లు దక్కె సిరిమిథ్యాకీర్తి నమ్మెం జుమీ. 4181

శా. భృంగా కృష్ణుఁడు మంచివాఁడనుచు సంప్రీతిం బ్రశంసించెదీ
సంగీతంబున నేము సొక్కుదుమె తచ్చారిత్రముల్ వింతలే
యంగీకారము గావు మాకుఁ బురకాంతాగ్రిహ్రిదేశంబులన్
పంగీతం బొనరింపువా రిదుదుగోజ న్నీకు నిష్ప్రాప్తముల్

సీ. కాంచనరత్నసంఘటితసౌధంబులే, మా కుటీరంబులు మాధవునకు
వివిధనరేంద్ర సేవితరాజధానియే, మాపల్లె యదువంశమండనునకు
సురభిపాదపలతాశోభితారామమే, మా యరణ్యము సింహమధ్యమునకు
కమనీయలక్షణగజతురంగంబులే, మాధేనువులు కంసమర్దనునకు

గీ. రూపవిభ్రమనైపుణరూఢలైన, మగువలమె మేము మన్మథమన్మథునకు
నేలచింతించుమముఁ గృష్ణుఁ డేల తలఁచుఁ, బృథివి నధిపులు నూతనప్రియులు గారె.

భాగవతము, దశమస్కంధము.

అన్యాపదేశము

ఉ. మాయురె భృంగమా వికచమల్లికల న్విడనాడి తమ్మిలో
నీయెడఁ బూవుఁదేనియల నింపుజనింపఁగఁ గ్రోలి సొక్కి యుం
బోయెద సన్నభ్రాంతి నినఁ బొందదు రా జుదయించె నిప్పు డీ
తోయజపత్రముల్ వరుసతో ముకుళించెఁ జలింప కుండుమా.

చ. అళికులవర్య పద్మముకుళాంతరమందున నిమ్ము చాలకే
చలవము నందె దేల నవసారసమిత్రుఁడు రాక యుండువా
తొలఁగక యుండె యుండు మిఁకఁ దోయజవైరి తిరంబె రాత్రి యీ
కలవర మేల తమ్మిరుదఁ గానక తూఱక యూర కుండుమా.

మ. అళి నీతత్తర మేల నీడ నిదె నీయాత్మకుఁ డాభృంగుఁ డీ
జలజాతప్రమరందపానపరతన్ సానందుఁడై యున్నవాఁ
డలికింతేనియు లేక నీ వరుగుమీ యొప్పారఁగాఁ బెద్ద నీ
చెలువుండుం బఱతెంచు వేఁకువను రాజీవంబు పుష్పింపఁగన్. 4186

మ. సతమా రాతిరి తెల్లవాఱఁగను ప॰ఙ్క్తిం బండ్రెండ్రు యోకేశికా
యతనంబందు రతిశ్రీమన్నిభుఁడు ని॰ద్రాసక్తుఁ డై నాఁడు నీ
శతపత్రేక్షణ మోము వాంఛితగతి నీ॰చాతుర్యముం జూప నీ
పతివేగంబున వేఁగుమా తొలఁగి మా॰యామాత్మకన్ సుఖం బుంపెడిన్.

చమత్కారక ఘంటసల్లోలిని.

—॰ నారాయణకవచము ॰—

క. ఘన నారాయణకవచము, ననిభీకరవజ్రకవచ॰మాశ్రితసంప
త్ప్రాణామకరక్షకవచము, పురుషార్థాతుల కెల్లు మూని॰బోధించెదఁ దగన్.

ఉ. గరుడునిమూఁపుపైఁ బదయు॰గంబు ఘటిల్లఁగ శంఖచక్రవ
ర్మాసిచిరశార్ఙ్గఖడ్గశర॰రాజితపాశగదాదిసాధనో
త్కరనికరంబు లాత్మకర ॰ కంజములన్ ధరియించి భూతిసం
భరితమహాష్టబాహుఁడు కృ॰పామతితో నను గాచు గావుతన్.

ఆ. పరికటమకరవరుణ॰పాశంబులందుల, బలములందు నెంచుఁ ॰ బొలియకుండఁ
గాచుఁ గాక సన్ను॰ఘనుఁ డొక్కఁడై యట్టి, మత్స్యమూర్తి విద్య ॰ మానకీర్తి.

క. వటుఁడు సమాశ్రితమాయా, వటుఁడు బలిప్రబలలోభ ॰ నహరిత్రిభుటవో
ద్భటుఁడు త్రివిక్రమదేవుఁడు, చటులస్థలమందు నన్ను ॰ సంరక్షించున్.

ఉ. అడవుల సంకటస్థలుల ॰ నాజిముఖంబుల నగ్నికీలలం
దెడరుల నెల్ల నాకు నతి॰కెక్కఁగ దిక్కగుఁగాక శ్రీనృసిం
హుఁడు సురశత్రుయూథపవి॰ధ్వగ్రుఁడు విస్ఫురితాట్టహాసవ
క్త్రుఁడు ఘనదంష్ట్రిపావకవి॰ఘాతదిగంతరుఁ డప్రమేయుఁడై.

చ. అరయఁగ నెల్లలోకముల ॰ నంకిలి నొందు మహార్ణవంబులో
నొరగి నిమగ్నమైనధర ॰ నుద్ధతిఁ గొమ్మున నెత్తినట్టి యా
కిరిపతి యగ్నికల్పుఁ డుప॰శోభుఁడు మార్గితమేదినీమనో
హరుఁడు గృహాదిదేశముఁడు స॰ద్గాత్రముల న్నను గాచుఁ గావుతన్.

క. రాముఁడు రాజకులైకవి,రాముఁడు భృగుసత్కులాబ్ధి॰రాముఁడు సుగుణ
స్తోముఁడు నను రక్షించును, శ్రీమహితోన్నతుఁడు నద్రి॰శిఖరములందున్. 4194

సీ. తాటక మర్దించి ॰ తపసిజన్నముఁ గాచి, హరువిల్లువిఱిచి భా॰ర్గవుని మెఱసి
పరిబలుడై యట్టి వి॰రాధ కబంధోగ్ర, ఖరదూషణాదిరా॰క్షసులఁ దునిమి
వానరవిభు నేలి ॰ వాలిఁ గూలఁగ నేసి, జలరాశిగర్వంబుఁ ॰ జక్కఁ జేసి
సేతువు బంధించి ॰ చేరి రావణకుంభ,కర్ణాదిభీమలఁ ॰ గడిమిఁ ద్రుంచి

గీ. యాల విభీషణు లంకకు ♦ నధిపుఁ జేసి, భూమిసుతఁ గూడి సాకేత ♦ పురమునందు
రాజ్యసుఖములు గైకొని ♦ రామవిభుఁడు, వరుస నను బ్రోచుచుండుఁ బ్ర ♦ వాసరముల

భాగవతము. నవమస్కంధము.

—— ♦ శివకవచము ♦ ——

క. శివధ్యానపరుఁడవై సదా, శివునకు వందన మొనర్చి ♦ సేమము వెలయన్
శివభక్తుఁడవగు నీకును, శివకవచ ముపన్యసింతుఁ ♦ జిత్తం బలరన్

సీ. భూస్వరూపమున నే ♦ పురుషుండు సకలప్రపంచంబు దాన భ♦రించు నెపుడు
జలరూపుఁడగుచు నే ♦ సర్వజ్ఞుఁ డిలఁ గల్గి, నరులను సంజీవ♦నం బొనర్చుఁ
గాలాగ్నిరూపుఁడై ♦ కల్పాంతమునఁ ద్రిలోకము లెల్లఁ నెవఁడు ద♦గ్ధములు చేయు
వాయురూపమున స♦ర్వవ్యాపియైయుండు, గగనాకృతిని బూర్ణుఁ♦డగుచు వెలయు

గీ. నట్టి లోకైకనాయకుఁ ♦ డష్టమూర్తి, సచ్చిదానందమయుఁడు వృ♦షధ్వజుండు
సలిలవాతాగ్ని బాధలఁ బొలియకుండఁ, జిరకృపాదృష్టి నన్ను ర♦క్షించుఁ గాత.

క. శూలాయుధుఁడు గిరీశుఁడు, కాలాంతకుఁడైన నీల♦కంఠుఁడు పగలున్
రేలును నను రక్షించును, లాలితకరుణాకటాక్ష ♦ లక్షితముఖుఁడై.

క. చింతితఫలదుఁడు గౌరీ, కాంతుఁడు పరమేశ్వరుం డ♦గణ్యుఁడు బాహ్యా
భ్యంతరదేశంబులనన్నంతట రక్షించుఁ గాత ♦ ననవరతంబున్.

గీ. నిలిచి కూర్చుండి శయనించి ♦ నిద్ర జెంది, మేల్కొనిన వేళలను గాల♦మృత్యుహరణుఁ
డంబికారమణుండు త్రి♦యంబకుండు, ఖండపరశుండు నను వేడ్కఁ ♦ గాచుఁ గాత

సీ. అవనీశనుతవిన♦యతిరహస్యంబైన, కవచంబు నాచేతఁ ♦ గథిత మయ్యె
నదియును దాపత్ర♦యధ్వాంతమిహిరంబు, దారుణాపద్విని♦వారణంబు
సకలసౌభాగ్యైక ♦ సామ్రాజ్యసదనంబు, పశుపతికారుణ్య ♦ భాజనంబు
నీ శైవకవచంబు ♦ నేకాగ్రచిత్తులై, హితమతిఁ బఠియింతు ♦ రెవ్వరేని

గీ. వారు శ్రీసాంబశివునికృ♦పారసమున, నతిశయవ్యాధిమృత్యుభ♦యంబులుడిగి
చిరతరాయుష్కులగుచు ల♦క్ష్మీకటాక్ష, పాత్రులై బహుసౌఖ్యముల్ ♦ బడయఁగలరు

బ్రహ్మోత్తరఖండము. ఆ 4.

రాజనీతి

క. రాజునకుఁ బ్రజ శరీరము, రాజు ప్రజకు నాత్మ గాన ♦ రాజుం బ్రజయున్
రాజోత్తమ యన్యోన్యస్థితి, రాజిలుచై యుండవలయు ♦ గణ్యాగ్రసరన్. 4202

కాశీ. ఆ 2 పద్య 274.

మ. పరసాక్షికమనాదిశోభనములు భూపాలుండు సేయంగఁ ద
ద్ధరకున్ వర్షము లేక యుండుఁ బ్రజకున్ దైన్యంబు వాటిల్లఁ దె
క్కురుజల్ పైకొను నెందునం గలయు సస్యం బేజముం దక్కు ను
ద్ధురసైన్యంబుల శత్రు లొత్తుదురు సంఘస్రేణికిం జేటగున్.

క. మృదుమధురవాక్యముల నింపొదవెడుభిఱుసువృత్తితోడ నర్థిష్ఠుఁడు స
మ్మదము సచివులకుఁ బ్రజలకు నొదవింపఁగ వలయు నది సుహృన్మతిఁ జేయున్

గీ. ఈగియును ప్రియవచనసంయోగమును నవ్వుఁ గాని జనులకు సంతోషకారి కాదు
పుచ్చికొనుసప్పు పల్కులఁ బొందుకలిమి, యొదికిరుడిఁ గంద నీడిఁ దతమెఱుఁగునధిష.

క. తనయుల నైనను నమ్మఁడ, జనపతి సిరి గోలుపోవుఁ జనుఁ దత్తమై న
మ్మినవాఁడపోలె నమ్మక, యునికి సకలజనులమొదలమున నై యుండున్.

ఉ. ఒక్కటి యేను జెప్పెద మహోగ్రపుఁగేసరి కైనఁ దోఁచుగా
నుక్కును లావునుం గలుగు నుజ్జ్వలసత్త్వచయంబుఁ గొన్నఁగా
కెక్కుడుకృత్యముల్ నడప నెట్లగు నిట్టివి సాలు నంచుఁ దాఁ
గుక్కలఁ గూర్చి చేయఁ దనపుం దలఁపుల్ దలకూడ నేర్చునే.

క. వికచముఖుఁ డగుచు శాత్రవు, లకు హితు లగునట్టివారలం గని భూపా
లకుఁ డెడ్డ కత్తెరయు నా, లుక బెల్లము నై మనంబులుం గన వలయున్.

క. పానము జూదము వేఁటయు, మానినియును భూపతులకు మధురవినోద
స్థానము లగు నైనను దగ, దైనవిధము దక్కఁ దగుల మాపద దెచ్చున్.

క. విని వినని వాఁడుఁ బోలెం, గని కానని వాఁడపోలెఁ గావలయు విభుం
డానరింపఁ దలంచినపని, కనువగునంతకు నభేద్యుఁడై జనులయెడన్.

క. ఒల్లని కార్యం బాసల, నల్లన కాలగతి, గడువు నది కాలముచేఁ
బెల్లాదవు విఘ్నములు భూవల్లభునకు నెపము వెట్టి వచ్చుం బిదపన్.

క. తెగఁ దీర్పక తగ నార్పక, తెగటార్పక కడమ కొంత దిక్కుగ నున్నన్
జగతీశ యప్పు నగ్నియుఁ, బగయును గడుఁ బెరుఁగుఁ గీడు వాటిల్లుఁ దుదిన్.

ఉ. క్రూరుఁడు లోభియున్ శఠుఁడుఁ గొండెయుఁడున్ జడుఁడుం గృతఘ్నుఁడున్
నేరనివాఁడు బొంకరియు నిందకు నోర్చునతండుఁ బందయున్
ధీరత లేమి దుర్నయమతివ్యసనత్వము గల్గువారలం
జేయఁగ నున్కి భూపతికిఁ జెట్ట యొనర్చు నరేశ్వరోత్తమా. 4213

భారతము. శాంతి.

ఉ. కొందఱి మేలమాడుటలఁ ♦ గొందఱి వావులు దీర్చి పిల్చుటల్
కొందఱి ముద్దుచేయుటయుఁ గొందఱి నెయ్యపుఁజూపు చూచుటల్
కొందఱి నాత్మభావమునఁ ♦ గొందఱి మన్ననభృత్యులందు ని
ట్లందఱి నన్నిభంగుల నృ♦పాగ్రణి వశ్యులఁ జేయఁగాఁ దగున్.

నీతిసారము. ఆ 8.

క. వివిధాన్నము లారు లంపిన, నవనినిరోధఁగుడువఁ బెట్టి ♦ యతనికిజీర్ణం
బవు వెతఁగి భుక్తిఁ గొనఁదగుఁ, బ్రవిమలమతిభక్ష్యభోజ్య ♦ పానీయాదుల్.

క. జనపతి యన్యన్నపాలుఁడు, పనిచినభూషణసుగంధ ♦ పరిధానంబుల్
మునుమున్న పూనఁగాఁ దగ,దెనయఁగ విషయంత్రభంగు♦లెఱిఁగినదాఁకన్. 4216

క. పతియు నమాత్యుఁడు దుర్గము, క్షితియును మిత్త్రుండు ధనము ♦ సేనయు ననఁగా
నతికెక్కు నసప్తాంగము, లతులితగతి రక్ష సేయ♦నగు నరపతికిన్.

క. అక్కఱ గలదని ప్రజపతి, యెక్కువగా ధనముఁ గొనుట ♦ యిలపై జెఱువుల్
ప్రక్కలఁగఁ ద్రవ్వి మీలను, గ్రక్కునఁ బట్టుకొని తింట♦గణుతింపంగన్.

క. తనభూమిప్రజల నిరతము, జననాయకుఁ డరయకుండి ♦ సచివుని నిలుపన్
ధనహానియె కాదామీఁదను రాజ్యము చెడు ప్రధాని♦దా స్వామి యగున్.

క. కానిప్రియ మెన్నఁడును నొక, కానియుఁ జేయంగఁ దగదు ♦ కార్యము గలచో
మానకధనము తృణంబుగ, మానవపతి సేయ నగు స♦మగ్రవిభూతిన్.

క. కృతు లిచ్చిన సుకవుల నా,శ్రితుల ధరాప్రజలభటులఁ ♦ బ్రియబంధుల భూ
పతి యవసరమున సమపిన, హితులకుటుంబములఁ బ్రోవ♦నిలపతివలయున్. 4222

రుక్మాంగదచరిత్రము. ఆ 3 ప 60-66.

సీ. పార్థివోత్తములకుఁ ♦ బ్రజల రక్షించుట, పరమధర్మంబగు♦నరవరేణ్య
ధరణీశులకుఁ బ్రజా♦పరిపాలనంబునఁ, బూని లోకులు సేయు♦పుణ్యమందు
షష్ఠాంశ మర్థిని ♦ సంప్రాప్తమగునట్లు, ప్రజలఁ బ్రోవని రాజు ♦ ప్రజలచేత
నపహృతసత్పుణ్యుఁ♦డై వారు గావించు, ఘనపాపఫలముఁ దా♦ననుభవించు

గీ. గాన నీవును విప్రవ♦రాను మతము, సాంప్రదాయకవిధమునై ♦ జరగుధర్మ
మహిమఁ జేపట్టి యర్థకా♦మములయందు, సమత సమ్మోటియందు నా♦సక్తి లేక.

భాగవతము, స్కం. 4 పద్య 541.

సీ. శక్తిత్రయంబునఁ ♦ జతురుఁడై చతురుపా,యంబులకును సమ♦యం బెఱింగి
పంచేంద్రియములు నిర్జించి స్వాయత్తుఁడై, షడ్గుణేశ్వరుఁడు బ్రీ♦శక్తిఁ గాంచి

వ్యసనంబు లేమిని • వర్జించి రాజదోషములు పద్మాక్షిం జిత్తమునం జెలసి
సాక్షిమాత్రంబుగా • సచివుఁ బ్రతిష్ఠించి, యాత్మరక్షణము లేక • సుంకితమైన

గీ. యింగితాకారచేష్టల • నెఱుఁగనీక, పరుల నెవ్వరి విశ్వసింపక మనమున
సంతతంబు శరీరర • క్షాక్రమంబు, లేమఱక యుండవలయును మహీవిభుండు. 4324

సీ. సతితోడ జేతంబు • కొఱఁత గాకుండ రాజ్యంబు ఖండాంశ • ముంబ యిచ్చి
బంటుఁ దొలంగించి • ప్రతియు పెట్టక యుండఁ, గమి వేశ్యాలోభ్య • వశ గాక యుండఁ
గడఁగి వేశ్యాగామి • గాకుండఁ బరికించి, ప్రతిభాను వారంబు • భటులతోడ
చూచుచుఁ దనవాన్ని • జాకరై యుండిన, వాని మన్నించుచు • లేనివాని

గీ. నాజ్ఞ సేయుచు జీవిక • నప్పు పడక, యుండఁ బరికించికొనుచు నా • నావిధమున
నైనపదిసేయ కుతూహ • లైనఁ యాప్తబలము నేలఁగ వలయు భూ • పాలకునకు.

శివపంతితిలాపరిణయము, ఆ 4.

క. నీతియు హితమును ధర్మముఁ, జాతుర్యముఁ గలుగుఁ బట్టి • సచివుఁడు చెప్పన్
బ్రీతి విన నొల్లకుండిన, భూతలనాయకుఁడు తాను • పొరియుం జెడఁడే. 4325

ఆ. కాలకూటవిషము • కడువాఁడికలిమును, గొనియతఁడు చచ్చు • నొకఁడు వాఁడె?
దుష్టమంత్రిమంత్రి • దోషంబుచాఁకిన, బడిమి జనము • బతియుఁ • బొలిసిపోవు.

పద్మపురాణము, ఆ 3 ప 26, 57.

ఆ. అరులవద్దనుండి • యరుదెంచి కొల్చిన, భటుఁడుఁ బాము నొక్క • భంగి గాన
మోసపుచ్చి చెఱుచు • నాసన్నుఁడౌ వాని, నమ్మికట్లుమునుండి • నమ్మఁ దగదు.

పంచతంత్రము, నారా. మిత్ర. ప 209.

క. సకలవ్యసనికిఁ జుట్టమునకు మంత్రికి నిష్టభృత్యు • నకు నజ్ఞు నొ
జ్ఞకు బోటుకాని కర్థాధిక మిచ్చుట చనదు నయగ • తిన్ బద్దిన్నృపా.

చ. వెరవరి గానివానికడఁ • వేసరుచుండెడువాని మాటలన్
సరసుఁడు గానివాని మతి • చాలవానిని లంచ మిచ్చినన్
బొరసినవానిఁ బోవునెడఁ • బొద్దులు పుచ్చినవాని భీతునిన్
బరుసనివాని రాజు పని • పంపుట కీడు వివేకభూపతీ.

క. నాయకవిరహితమును బహునాయకముఖ్యమును బాల • నాయకమును స్త్రీ
నాయకమై చెడు సిరి నరనాయకులకు నందుని కీర్తి • నారాయణుఁడా.

బద్దినీతులు, ఆ 2.

క. తనువు భరంబని వీడ్కొని, తనలోఁ దలపోయుమూఢ • తపుచందమునన్
జెలఁటిపతిచోదకోర్వక, గని రాజ్యము మంత్రికయినఁ • సముఁ గావించున్. 4326

క. పరజనగౌరవము ధరావరునకు నత్యంతగౌర♦వము వెండియు న
న్వరిజనలాఘవము ధరావరునకు నత్యంత లాఘ♦వము సు మ్మెందున్.

పంచతంత్రము.

క. నుతువులన బహుబుపందిలి, యిడి హస్తము బలుసుముంటి♦కెనరై తినకుల్
గడుపుచు బొమ్మనయ్యా, గడుప్రస్పుంబాయుఁ జేవ♦గలసైన్యంబుల్.

చ. అదనుసజీవితంబిడమి ♦ యారజ మాడుట లేని సేరము
ల్వాదసుట నిచ్చలున్ బరిభ♦వించుట కింకరసంపులంబుని
మ్మదికి నసహ్యమాట దయ♦మానుట పిమ్మట నాడికో ల్మహీ
పదవికిఁ బాసి యొంటిపడి♦పాటులఁ బొందు నృపాలు చిహ్నముల్.

క. హితుఁ డని యొకనికిఁ జెప్పిన, నతఁడును దన కూర్చుసఖుని♦కది దెలుపు నర
క్షితిమై నృపమంత్రింబీ, గతిఁ బలువురు వినుటచే వి♦ఘాతత నొందున్.

పంచతంత్రము, వేంక. ఆ 1, 2, 3.

సీ. సౌఖశాయనికభి♦మతపూర్వకము కాల్య, వేళఁ గార్తాంతిక♦ద్విజులగోష్ఠి
జాముపోవ నమాత్య♦సామంతపూర్వకం, బర్థార్జనస్థకా♦యస్థగోష్ఠి
దినమధ్యమమున మ♦ర్దన మల్లపూర్వకం, బగుసూనసూపకృ♦న్మగయగోష్ఠి
యపరాహ్ణమున దేవ♦తార్చనాపూర్వకం, బార్యధర్మాధికృ♦ద్వ్యతులగోష్ఠి

తే. భుక్తిమీఁదవిదూషక♦పూర్వకము పు, రాణకవిగోష్ఠి చారపూ♦ర్వకము సంజ
జాము గాయకగోష్ఠిని♦శన్ సుషుప్తి, పూర్వకము ప్రేయసీగోష్ఠి♦పొసఁగు బతికి.

ఆముక్తమాల్యద, ప 282.

క. మన విచ్చినఁ దన కోడను, చన విచ్చినఁ బ్రజలు పెక్కు♦నము సేయుదురా
టనృపతిమనసీయక గడుఁ, జను వీకయమెలఁపవలయు ♦ సమ్ముఖచనులన్.

ఆ. ఎంతబలియురకుఁ ద♦నంతగా సామంత, గణముఁ బెనుప కేల♦కలుగు జయము
శేషునంతవాఁడు ♦ శిరములు వెయి పూని, కాక మహి వహింపఁ♦గలిగె నెట్లు.

క. పతికి ననుకూలసేనా, పతు లనఁగా నెంద అన్ని♦పటుతరభుజముల్
పతికిఁ బ్రతికూలసేనా, పతులనఁగా నెంద అన్ని♦పటుతరభుజముల్. 4241

కవికర్ణరసాయనము, ఆ 2.

సీ. సరిగాఁగఁ బదవు లొం♦డొరులకు నడవఁగా, సమవివత్తునియందు ♦ సామవిధియు
మూలబలంబు పెం♦పునదుర్గయుండయి, పేర్చుశాత్రవునందు♦ భేదవిధియు
నెంచును సంధిని ♦ హితులబలంగంబు, చేకొప్ప రిపునందు ♦ దానవిధియు
సాధునిశ్చితపరా♦జయుఁడై బహీనబ, లుండైన యరియందు ♦ దండవిధియు

తే. సలుపవలయు భూతలేశ్వరవరేణ్య, బుద్ధియందు క్షయస్థాన◆వృద్ధులను ద్వి
వర్గము నెఱింగి పంచాంగ◆వర్తనముల, దెలిసి శక్తి త్రయంబును◆ దెలియవలయు.
సీ. మంత్రగోపనము నే◆మఱుకుటయు దీర్ఘచింతయు నిరర్థకప్రసంగ◆తయును బ్రసాద
విరహితత్వము బుధా◆విజ్ఞానము శుభాప్తిమోహంబు విషయాను◆రాగకమ్ము
నన్పతంబు నాలస్య◆మును నాస్తికత్వంబు, సర్థంబులందు స◆ర్వప్తతియును
దీర్ఘసూత్రత్వంబు ◆ దీర్ఘకోపంబు నిశ్చితకార్యములాచ◆రింపమియును
ఆ. భూమిపతికి దోష◆ములు నివి పదునాల్గు, వీని దెలిసి నెఱప◆విడువవలయుఁ
గామరోషజంబు◆లైనట్టి సప్తవ్యసనములును ◆ దశుల వలదు.
క. కొలిచినవారల జీతంబులు వేళలు దప్పకుండఁ ◆ బూర్ణముగా నీ
వలయును వారల ప్రేమము, బలము నృపాలునకు నెల్ల◆పట్లను మిగులన్.
క. దండార్హుల దండింపమి, దండానర్హులగువారి ◆ దండించుటయున్
రెండును నకీర్తిదములు భూమండలనాయకులనిగమ◆మగ్నులఁ జేయున్.
కళాపూర్ణోదయము, ఆ 7 పద్య 261-265.
క. జలజాసనలిఖితము బలె, ఫలకాలమునందు కాన ◆ బడఁజేయఁ దగున్
దలఁచినతలఁపంతయును, వెలికనుకుండంగ మనుజ◆విభుఁ డో వత్సా.
క. కొండీని మాట నిజమని, దండింపఁగఁ దగదు రాజు◆ధరణీజనులన్
నిండుమదిఁ గల్ల నిజములు, రెండును సచ్చబుద్ధి నేర్ప◆రింపక మొదలన్.
క. ధన మిచ్చిన నీని కడు, చన వీనను చితము క్రూర◆చరితుల కివనీ
జనులు తదాచరణంబున, మనసెడపిన భద్రదంబె ◆ మనుజేంద్రునకున్.
సుదక్షిణా, ఆ 2 ప 153-156.
క. తనుఁ గొలిచి పోయి తగరను, గని కొలిచిన భటుఁడు మళ్ల◆గా వచ్చిన వా
నిని నేలఁ దగదు నరపతి, యను మైలుఁగక యేలెనేని ◆ హానిం బొందున్.
గీ. వైరి చుట్టంబు గొలువంగ◆వచ్చెనేని, వాని నేలంగఁ దగదు భూ◆వల్లభుండు
శరణుఁ జొచ్చినయట్టి వంటి◆శత్రువైనఁ గాచు టుచితంబు మేదినీ◆కాంతునకును.
షట్చక్రవర్తిచరిత్ర. ఆ 6 పద్య 69-70.
క. చారులు కన్నులు నిజపరి, వారము ప్రాణంబు మంత్రి ◆ వరతతి హృదయం
బారయ భూమిసతీమణి, యౌ రంజిల మనెడు నృపతి◆కగు విభవంబుల్.
మిత్రవిందాపరిణయము. కుం॥ వెం॥, ఆ 1 ప 41.
క. దగ్గఱఁ గొండెము సెప్పెడు, వెగ్గడపలుకులకు రాజు ◆ ప్రియుఁడై మతి శా
సెగ్గు ప్రజకాచరించుట, బొగ్గులకై కల్పతరువుఁ ◆ బొడిచుట సుమతీ. 4252

క. మేలెంచని మాలిన్యుని, మాలను నగసాలవాని మంగలి హితుగా,
నేలిన నరపతి రాజ్యము, నేలం గలసిపోవుఁ గాని నెగడదు సుమతీ.

సుమతిశతకము. ప ౯౩-104.

క. విశ్వాసపరుల నెఱిఁగి నృపేశ్వరుఁ డధికార మిచ్చు నెంతయు నుచితం
బైశ్వర్యయుతులు గాఁగ న, విశ్వాసులఁ జేయఁ దగదు విమలవిచారా.

తే. కరణ తతి కెంత గలిగినఁ గనకవస్తు, వాహనాదులు చాల నీవలయుఁ గాని
భూమిశేశ్వరుఁ డెంత యాప్తులకు నైన, నాజ్ఞ ద్రోవంగ నిచ్చుట యనుచితంబు.

క. తా నెంత యధికుఁ డైనం, గాని సుమతేశ్వరుండు కార్యాకార్య
జ్ఞానము నిజపరిధానులతో నాలోచించి యుక్తితో నెఱుఁగఁ దగున్.

కవిరాజమనోరంజనము, ఆ 1.

గీ. సత్య మనృతంబు పరుషోక్తి సరసభాష, ప్రాణిహింసయు దయయు లోభంబు నీగి
కనకసంగ్రహవ్యయములు గలుగువార, వారస్త్రీకైవడి బహురీతి రాజనీతి.

భర్తృహరిసుభాషితము. నీ॥ ప 89

గీ. కుంభముగాఁగ తన కరకుంభమునకు నైన, తన ప్రయోజనముల మానఁడు మనసు నిలిపి
తనవు నిల్చెద రతిపోటు ధరణివిభుఁడు, ఫణిరాజిగము నా స్వజాతినిఁ బోషింపవలయు

దిలీపచరిత్రము ఆ 4 పద్య 278.

సీ. అశ్వరాజన్యరాజ్యస్థితుం డగువేళ, సరిదొరల్ సంధింప దొరయువేళఁ
బౌరులు తన ఋణం బలవరింపఁ జనువేళ, నారామములఁ గేళి సలుపువేళ
నగరున దుర్గముల్ సాధింపఁ జనువేళ, వైరిభూభుజు లెత్తి వచ్చువేళ
గుఱుతెఱుంగని జనుల్ గొల్వవచ్చినవేళ, మృగయావినోదాప్తి మెలఁగువేళ

గీ. మండలేశ్వరుఁ డుద్దండ దండనాథ, చండభటవీరసామంత మండలంబు
లండ నుండఁగ వెస నొంటి నుండఁడేని, గొదవ యగు సంద్రము నీతికోవిదులు తలఁప

శుకసప్తతి. ఆ 1.

క. తగతరము నాటిహితుల, నృపతి విడవాడి యురక నమ్మి యితరులం
బరివారముగా నేలిన, విరవిరగా కీల గాంచు విజయశ్రీలన్.

నారసింహపురాణము. ఆ ౬ ప ౩.

సీ. ఏపార్థివాగ్రణి కేతెంచునే యోగి, ప్రజ తెల్పుకొనువిన్నపముల వినునె
విని లెస్స గా విమర్శన మొనరించునే, యొనరించి పొడిఁ దప్పనివిధంబు
గాఁ గర్జములఁ దీర్పఁ గావించునే స్వామి, కరుఁగని నాఁడు కోర్కె లవనిఁ దీర్చి
జనుల నాలించునే జనము లాలించునే, భార మువ్విగులపైని జేర్చి

సీ. యూరకుండక యాలస్య ♦ ముజ్జగించి, చారదృష్టులఁ బ్రభుఁ ♦ జనఁగఁ జెప్పి
కొనుమఁదప్పున్నఁ దొలఁగించి ♦ గుణములందు నిలుప్రచుండును మా భాగ్య ♦ శీర్వదంబు

రామరాజవిలాసము. ఆ 3 పద్య 54.

క. కాఁపుల నొప్పింపక తా, సేపట్టున రక్షపడక ♦ యెల్లరు మెచ్చం 4252
గాఁపులవలనను బన్నుల, నోపికతోఁ గొనఁగనగు ♦ నొడయం డెప్పుడున్.

శుద్ధాంధ్రబాలసంగ్రహము. ఆ 3 ప 42

——♦ రాజసేవకులు ♦——

సీ. అవికలంబైనసం♦ధ్యావిధివిరికి, లేశమాత్రంబైన ♦ లేదు మిగుల
సన్నిహితసంగంబు ♦ నైన లేదు క్షణంబు, స్వస్వకాలము నందు ♦ సవనియామ
ములనొనర్పుటలేదు ♦ తలఁప నొకప్పుడు, నేవాఙ్మయునచింత ♦ లేదు చూడ
నన్నపానాదులు ♦ నాఁకటిసమయాన, నవకాశమేచాల ♦ దావహింప
గీ. పిలిచి సుఖనిద్రఁ గావింప ♦ నిమిషమైన, సమయమే కల్గకుండును నే ♦ [illegible]
[illegible] బాధించు ♦ [illegible] మహిపతులసేవఁ గావించు ♦ మానవులకు.
చ. [illegible] ♦ [illegible]
[illegible] ప్రమత్తతన్ వదలి ♦ నిస్పృహబుద్ధిఁ బరోపకారులై
చెలిమి బహుప్రజావనము ♦ సేయుటయందున బద్ధకీర్తులై
కొలుతురు వీరు రాజుల న♦కుంఠితసౌఖ్యనిరాసభావులై.

విశ్వగుణాదర్శము.

——♦ రాజసేవాధర్మములు. ♦——

క. నరనాథుఁ గొలిచి యలసడఁ, దిరిగితి నా కేమి యనుచుఁ ♦ దేఁకువ లేమిన్
మరియాద దప్పి మెలఁగినఁ, బురుషార్థంబునకు హాని ♦ ప్రాప్తి యగున్.
ఉ. రాజగృహంబుకంటె నధి♦కంబుగ నిలు గట్టఁ గూడ దే
రాజ [illegible] కృతికి ♦ నొప్పగువేషము లాచరించ నే
రాజ విహారముల్ సలుఁ ♦ [illegible] గదా వెడ్క సేయ నే
రాజ విరుద్ధుఁడై పలుకు ♦ [illegible] సేయఁగన్.
ఆ. రాజునొద్దఁ బలువు ♦ రకు సంకటము గాఁగఁ, జిరుగుపనుల కెంత ♦ తేజమయిన
వాని బుద్ధిగలుగు ♦ వారొల్లరది మీఁదఁ, జేటు దెచ్చు పెట్లు ♦ సిద్ధమగును.
క. ఊరక యుండక పలువురతో రస మెసగంగఁ బలుకఁ ♦ బొడవుపక వేడిం
జేయుచ గలనాగరికులఁ, దామెంచి పలుక వలయు ♦ ధరణీశుకడన్. 4268

చ. ధరణిపవక్త్రమై పరఁగు • పక్షి పిలువంగుచు గాలి చుట్టుగా
నియతికలనం దగం గొలిచి • యే మనసో యెటు లున్నదో యెఱిఁ
గ్వ్వరి దెస చెప్ప ధేతలఁ దప్ప • నమ్మనో యాతని కంచుఁ జూడ్కి సు
స్థిరముగఁ దన్ముఖంబునన • చేర్చుచు నుండుట నీతి గొల్చువాన్.

క. నగళులలోపలిమాటలు, దగు నేని వెలి నుగ్గడింపఁ • దన కేర్పడ నొం
డుగఁ డం బట్టినఁ బతి విన, నగుపని చెప్పెడిది గాక • యాతనితోడన్.

క. అంతిపురముచుట్టలికం, బెంతయుఁ గీ డంతకంటె • నెగ్గు తదీయా
శాంతచరకుబ్జవామన, కాంతాదులతోడి పొందు • కలిమిగ నటునతున్.

ఆ. ఉత్తమాసనములు • నుత్కృష్టవాహనం, బులును గరుణఁ దమకు • భూమిపాలుఁ
డీక తార కొనుట • యెంతటివారికి, నగుగువారి కైనఁ • గార్య మగునె.

క. నున్నని తుబ్బని యువమతి, ద న్నొందిన బ్రమకఁబడక • ధరణీశునకడన్
ను న్నున్నగోష్ఠి మెలఁగిన, యన్నరునకు శుభము లొదవు • నాపద లడఁగున్.

క. జనపతి యెవ్వరి నైనను, మనుపఁ జెఱుపఁ బూని యునికి • మదిఁ దెలియ నెఱిం
గినయేనిఁ దాను వెలిపుచ్చునె మునుమ నృపాలు • సుంతయును దానిన్.

ఉ. ఎండకు వాన కోర్చి తన • యిల్లు ప్రవాసపుఁ గోట్టు నాక తా
గొండు కలంగుడున్ నిదుర • యుం దఱి దప్పెడు దప్పి వుట్టె నో
క్కండన యెట్లొకో యనక • కార్యము వుట్టినచోట సేరినా
తిండ ఁ దొకచాయ చూపినను • దత్పరతం బని సేయు ట్లొప్పగున్.

క. తా నెంతయాప్తుఁ డైనను, హీ నాయకుసొమ్ము పొము • నెమ్ముగఁ గా లో
నానినభయముఁ బొరయక, మానిసిగాఁ గేల కలుగు • మానము బ్రదుకున్.

ఆ. ఆవులింత తుమ్ము • హాసంబు నిష్ఠీవ, నంబు గుప్తవర్త • నములు గాఁగఁ
జలుపవలయు నృపతి • గొలుపున్నయెడల బ్బాహిరము లైనఁ గలని • కెగ్గులగుట.

ఆ. వసుమతీశుపాల • వర్తించునేనుంగు, తోడనైన దోమ • తోడనైన
వైర మగుతెఱంగు • పలుకదు తా నెంత, పూజ్యు లైనజనుల • పొందు లెస్స.

క. కలిమికి భోగముల కదా, ఫల మని తన మెఱసి బయలు • పడఁ బెల్లుగ వి
చ్చలవిడి భోగింపక చేడ్కలు సలుపఁగ వలయు ఘటుఁ డ • డంబుతోడన్.

భారతము. విరా. ఆ 1. పద్య 121-140.

సీ. ఆఁకొని భుజియింప • నరుగువేళ నొకింత, యొడలికి నుపఘాత • మొదవినప్పుడు
భూమిపాలి ప్రియభరం • బున సోలెడఁ గుబ్జస్త్రీలతో సలిగి కళ్ళప్పెనిసతతి 4280

రతికి సువ్విళ్లూరు ♦ గతి శరక్షతుఁడైన, యవసరంబున వేఁట ♦ లాడి యలసి
ధరణీరుహచ్ఛాయ ♦ లరయుచోటఁ బిపాస, నప్పులను న్వేషించు ♦ సమయమునను

గీ. మజ్జనం బాడుపట్టున ♦ మౌననియతి, నర్ధమిళితలోచనుఁ ♦ డై పురాణ
పురుషు ధ్యానించు నకాలల ♦ మున నృపాలుఁ, గీర రాదండ్రు తద్జ్ఞలు ♦ సేవకులకు.

పంచతంత్రము, భై. వెం. ఆ 1 ప 178.

సీ. దారుణాటవి రుదితంబుఁ ♦ జేసినయట్లు ష్వేరి శవంబుఁ ♦ నై చేసినట్లు
నిర్జలంబైనచో ♦ నీరజం బిడినట్లు, వట్టిచోటను విత్తు ♦ నాటినట్లు
సారమేయముతోఁకఁ ♦ జక్కఁగట్టినయట్లు, చెవిటి కేకాంతంబు ♦ చెప్పినట్లు
తనరఁ జీకునకున ♦ ద్దంబుఁ జూపినయట్లు, వెలిమిడిలో నెయ్యి ♦ వేల్చినట్లు

గీ. చాల నవివేకియైనట్టి ♦ జనవరేణ్యుఁ, దగిలి కొలుచుట నిష్ఫల ♦ త్వంబు సేయు
సేవకుల కెల్లభంగి వి ♦ శేషబుద్ధి, నిల వివేకంబు గలరాజు ♦ గొలువవలయు.

ఉ. ఏపని చేయుమంచుఁ దన ♦ యేలిక సేవకుఁ బంచెఁ బొందుగా
నాపని దీర్చి వచ్చుటయ ♦ యాతనికిం దగు ధర్మ మిట్టిచో
బాపము పుణ్యమున్ విభుని ♦ పాలగు భృత్యుని కేమిగారణం
బేపున మేఘవర్ణునకు ♦ నీసమయంబు వెతేఁగింపఁ బొందగున్. 4283

పంచతంత్రము, నారా. మిత్ర. ప 385. సంధి. ప 284.

—♦ రాజపరదేశగమనము ♦—

క. స్థానంబు సకలఫలసం ♦ ధానం బొనరించుఁ బతికిఁ ♦ దగ నిజ కళత
స్థానస్తన మిడునె యథా, స్థానస్తనభంగి మధుర ♦ తరదుగ్ధంబుల్.

క. చేవఁగలభూమిపతులటు, గావునఁ గోరదు విదేశ ♦ గమనము చేవా
నీవెఱుఁగని కార్యములుం, ద్రోవలు మఱి యెవ్వరెఱుఁగు ♦ దురు లోకమునన్.

పంచతంత్రము. వేంక. ఆ 3.

సీ. ధీమండును వివేక ♦ దీపితుండును నైన, ప్రభువకుఁ బరదేశ ♦ భయము లేదు
నిజభుజవిక్రమో ♦ న్నిద్రభద్రశ్రీల, నాత్మీయులను దాను ♦ ననుభవించు
నెట్లన్న విను సింహ ♦ మేప్రొద్దు వసియించు, నడవిఁ గాకొండొక ♦ చోటనైన
నల్పజంతువులందు ♦ నాత్మీయపౌరుషో, ద్యుక్తికి సమకొని ♦ యుక్తిమెఱసి

గీ. కులిశసన్నిభనఖముఖాం ♦ కుశవిభిన్న, మదధరాధీశకుంభిమ ♦ స్తప్రకీర్ణ 4286
మాంసరక్తానుభవమోద ♦ మానసమునఁ, బొదలుచుండును నెంతో ♦ యొప్పిదముగాఁగ.

పంచతంత్రము. నారా. సుహృ. ప 141.

—♦ రాజదర్శనార్థులు ♦—

సీ. పెద్దపట్టివెతలనూఁ♦కెడి న్యాయపాలుర, కేమైన లంచంబు♦లిచ్చి యిచ్చి
మాపని కొంకకుంచి♦మాటాడుమని తదా♦శ్రితులకుఁ బ్రియములు♦చెప్పిచెప్పి
విభునితో మాకార్య♦మనుషింపుఁడని సేవ♦కులకు నిష్కములు♦పలికిపలికి
మఱవకుండఁడటు మా♦మాటని మంత్రులఁ,జేరి విన్నపములు♦చేసిచేసి
గీ. యయ్య కొకమాట యేకాంత♦మైనఁ దెలుపుమనుచు జేరినవానికి♦మనవిఁ జెప్ప
వలసి తిరుగనాడిగంపుతో♦య్యాలుల కెల్ల,నింపుమీఱినకట్నంబు♦లంపి యంపి. 4288

సీ. ఏలిక యీవేళ♦నేకాంతమున నున్న,వాఁడెటుండుఁడను సే♦వకులపలుకు
రాజుతోఁ బట్టపు♦రాణి చెప్పిన నొప్పి,నాఁ డుండుఁడని యింతు♦లాడుపలుకు
ప్రభుసమీపమున మీ♦పలుకులు చెప్పినా,మేమనియెడుపురో♦హితులపలుకు
అయ్య మాపటికిఁ గొ♦ల్వైన మీరును బొడ♦గన్గొడను మంత్రిశే♦ఖరులపలుకు
గీ. తమకు శుభసూచకంబులై ♦ తనరుచుండ, నా బలీంద్రుని మొగసాల♦నమరులెల్లఁ
గలయఁగాఁ గాచియుండిరి♦యలుగువాఁతి,కొంగలనఁ జేరుకొని గుంపు♦గుంపులగుచు.

లక్ష్మీనారాయణపరిణయము. ఆ 3.

—♦ మంత్రిధర్మము. ♦—

ఆ. నీతిగూన పూని ♦ నిచ్చెన యెక్కాడు, నరునియట్లు రాజ్య♦భరము పూని
పతికి దుర్యశంబుఁ బాపంబు రాకుండఁ, బదిలపఱిచి మంత్రి♦మెదలవలయు.

పద్మపురాణము, ఆ 6. ప 58.

—♦ సేనాపతిధర్మములు. ♦—

క. మొనదీర్పు వెరవు యంత్రము, లనేకము లావున్నేర్పు ♦ నాయుధములఁ వి
న్నవవును బోటులకగ్గం,బును సేనాపతికి వైజ♦ములు గావలయున్.

భారతము, శాంతి. ద్వితీ. ప 87.

—♦ సూతధర్మము. ♦—

చ. తెఱచినయట్టివేళ మఱి♦వింతగఁ గైదువు చక్కఁ జూడఁగా
మఱచినయట్టివేళఁ బలు♦మాఱు నరాతికి వెన్నుఁజూపుచుం
బఱచినయట్టివేళ నగుఁ♦బాటు ఘటింపఁగఁ జేరి పూరిఁ దాఁ
గఱచినవేళలందు నెడ♦గల్గ రథంబు మఱల్చు టొప్పగున్. 4291

సీతావిజయము, ఆ 4 ప 96.

చమత్కారచాటుపద్యములు

చ. సరసులుగానివారియెడఁ ♦ జాలఁ గవిత్వరసప్రసంగముల్
కఱచుట కంఠశోషణమె ♦ కాక రసజ్ఞతకల్గనేర్చునే
స్మరశరజాలవేదనలఁ ♦ జాలక భ్రాంతిని బొత్తిబొమ్మతో
మరఁగిరమింపఁగాఁదివిరి ♦ మానవుఁ డేమిసుఖింపఁగల్గెడిన్.

మ. రసవాదంబులు పెక్కు నేర్చిన మహా ♦ రాజేంద్రులం గొల్చినన్
బసగా మేరువుచుట్టునుం దిరిగినన్ ♦ బంగారుకొండెక్కినన్
యసహాయంబగు శూరతం గనినఁదా ♦ నంభోధిలంఘించిన
న్నొసటన్ వ్రాసినవ్రాలకన్నఁ గలదా ♦ నూఱేండ్లు చింతించినన్.

చ. నిరుపహతిస్థలంబు రమ ♦ ణీప్రియదూతిక తెచ్చియిచ్చు క
ప్పురవిడె మాత్మ కింపయిన ♦ భోజన మూయ్యెలమంచ మొప్పు త
ప్పరయు రసజ్ఞు లూహ తెలి ♦ యం గల లేఖకపాఠకోత్తముల్
దొరకినఁగాక యూరక కృ ♦ తుల్ రచియింపుమనంగ శక్యమే.

ఆ. అల్లసాని పెదన ♦ యల్లిక జిగిబిగి, ముక్కుతిమ్మనార్యు ♦ ముద్దుపలుకు
పాండురంగవిభుని ♦ పదగుంభనంబును, కాకమానిరాయ ♦ నీకె తగుర.

క. వాకిటికావలితిమ్మా, ప్రాకటముగసుకవివరుల ♦ పాలిటిసొమ్మా
నీకిదె పద్యముఁగొమ్మా, నాకీపచ్చడమె చాలు ♦ నయముగనిమ్మా.

క. ప్రాకృతసంస్కృతఘూర్జర,మాకీకృతకుకవితుంగ ♦ ముస్తాతతికిన్
వాకిటికావలితిమ్మని, వాకిటికవికోటిమాధ ♦ వాకిటికోటే.

మ. కులుకుంగుబ్బలు సోగకన్నుగవత ♦ ళుక్కుంజెక్కులున్ మోవిసొం
పులుఁజూపింపక వేగ మవ్వలికిమో ♦ మున్ ద్రిప్ప నేమాయె ని
వ్వల లేవే సెటిగుంపులుం బిలుఁదులున్ ♦ వామాక్షి చాల్ మాకు రో
త్రైలమున్ రేవునుసున్నమున్ మొదలుగం ♦ టే వింటివే ? యెచ్చటన్.

మ. వరబింబాధరమున్ బయోధరములున్ ♦ వక్రాలకంబుల్ మనో
హరలోలాక్షులు జూప కవ్వలి మొగం ♦ బై సంత నేమాయె నీ
గురుభాస్వజ్జఘనంబు గ్రొమ్ముడియు మా ♦ కుం జాలవే గంగక
ద్దరిమే మిద్దరి కీడునుం గలదె ! యు ♦ ద్యద్వారిజబింబాననా. 4299

ఉ. కాసరకాసుర్రై బెడద ♦ గందరగోళమునై వెసన్ రసా
భాసకు మూలమై వికట♦పద్ధతినై సిగపట్లగోత్రమై
దాసరిపాటినై వికట ♦ ధార్మికజిహ్వనిరాచకార్యమా
కాశముముట్టి తోఁకతెగి ♦ గాడిదవాలక మయ్యె భూవరా.

క. నరసింహకృష్ణరాయల, కరమరుదగుకీర్తి వెలసె ♦ కరిభిద్గిరిభి
త్కరికరిభిద్గిరిగిరిభి,త్కరిభిద్గిరిభిత్తురంగ ♦ కమనీయంబై.

క. కలనాఁటిధనము లక్కుఱ, గలనాఁటికిదాఁచఁగమల♦గర్భునివశమా
నెలనడిమినాఁటివెన్నెల, లలవడునా గాదెపోయ♦ ♦ నమవసనిశికిన్.

క. ఉమితక్కయదిని చెపితో, పమితబ్బమచేతఁ జెపితొ ♦ పరికింపఁగ నీ
వెమిదిని చెపితో కపితము, నమవసనిశి యనుచుఁ బలుక ♦ నలసని పెదనా.

చ. స్తుతమతియైనయాంధ్రకవి ♦ ధూర్జటిపల్కులకేల గల్గెనో
యతులితమాధురీమహిమ♦హా తెలిసెన్ భువనైకమోహనో
ద్ధతసుకుమారవారవని♦తాజనతాఘనతాపహారిసం
తతమధురాధరోదితసు♦ధారసధారలఁ గ్రోలుటం జుమీ.

క. దంతపుపనిమంచముపైఁ,గాంతా కూర్చున్నవాఁడు♦కంతుఁడు గాఁడా
కంతుఁ డనంగుఁడు;—నీ తెలి,వింతేనా విజయరాఘు♦వేంద్రుఁడె చెలియా.

ఉ. రాజనిభాననా సరసు♦రాలవె జబ్బుగ నల్లినావటే
వాజడ? యింతకన్నవలె♦నా? లలనా!; బిగియించి యల్లవే
యోజవరాల? వేఱె పని♦యున్నది; దోసమె దోసమే మహా
రాజగునట్టి యావిజయ♦రాఘవుమేన్ చిగురాకె మానినీ.

క. చిన్నయ్య ద్విపద కెరఁగును, పన్నగఁబెదతిరుమలయ్య♦పదముల కెరఁగున్
మిన్నందిమొరసె నరసిం,గన్నకవిత్వంబు పద్య♦గద్యశ్రేణిన్.

ఉ. రాజు కళంకమూర్తి రతి♦రాజు శరీరవిహీనుఁ డంబికా
రాజు దిగంబరుండు మృగ♦రాజు గుహాంతరసీమవర్తి వి
భ్రాజితపూసపాడ్విజయ♦రామనృపాలుఁడు రాజుగాక యీ
రాజులు రాజులా పెను త♦రాజులు గాక ధరాతలంబునన్.

శా. తాజాగా సిరు లుండి యొర్లకిడకం ♦ దా మెక్కులేసట్టియా
ఘాజీలోభులఁ బట్టి లోపలికి నీ♦పాదోదకం బిచ్చితే
తాజా మిచ్చుమగర్షుఁడైన యహమేల్ ♦ దాతృత్వ మీక్షించితే
రాజా! తిమ్మజగత్పతీ నరపతీ ♦ రక్షించు నీవే గతీ. 4809

మ. ఇతఁడా రంగదభంగసంగరచమూ◆హేతిచ్ఛటాపావకో
ద్ధతకీలాకలభాయమానరిపురా◆డ్దావాశ్రుధారానదీ
నతరంగిణ్యబలాసమాగమసమా◆నందత్వయోదస్తుతా
యతశౌర్యోజ్జ్వలుఁడైనవత్సవయరా◆యక్ష్మాతలాధీశ్వరా.

చ. విలసితకావ్యకల్పనల ◆ విశ్వపతీ నినుఁ బోలు సత్కవుల్
గలరె వసుంధరాస్థలి న◆ఖండితతాండవకేళికాకుళం
గళరవదిందుశేఖరశి◆ఖాలసదభ్రితరంగిణీవిశ్వం
ఖలరవనిస్వనాశ్రితసు◆ఖంబులు నీమధురోక్తిగుంభనల్.

క. మీఁగాళ్లబంటినీళ్లవు, వేఁగుదు రమ్మక్కయనుచు ◆ వెరపున వనితల్
రేఁగి పయోధులు దాఁటెను, దాఁగె నీ కీర్తికాంత◆రామని రాచా.

చ. వెలమకులంబునందు నిలు◆వెల్లను కాంత లటంచు విందుమ
ప్పలుకు లబద్ధమయ్యె గుణ◆భవ్యుఁడు ధన్యుఁడు నప్పరాయరా
ట్కలభమకీర్తికాంత కృతి◆కాంత మహీజయకాంత ముప్పురున్
గలసి జగంబులన్ దిరుగఁ◆గాఁగనుఁగొంటిమి చిత్రి మెచ్చఁగన్.

ఆ. దేవునాన తొల్లి◆దేశానకొకకవి, యిప్పు డూరనూర ◆ నింట నింట
సేవు రార్య రేడ్వ ◆ రెనమండ్రు తొమ్మండ్రుపదుగురేసికవులు◆పద్మనాభ.

క. ఆలిని హయమును గజమును, బాలుని బాలార్కమునను◆బలిగొన దున్నన్
బాలుఁడు బదుగైపోవును, ఆలివినదు గజము చంపు ◆ నశ్వము గఱచున్.

చ. పరమవివేకి రామమహి◆పాలకచంద్రతటాకమందునన్
విరివిగనున్న భేకముల ◆ వేమని నిత్యము మ్రోయుచుండె మ
త్కరరరమత్రిబత్కరర◆గత్రిబగత్రబగత్రిగత్రత్
నెరనెరనీట్టునీట్టునెర◆నీట్టని మాటి కనేకభంగులన్.

క. అల్లుఁడు బహుమానస్థుఁడు, అల్లునికొకపనియుఁ జెప్ప◆నయినంగానీ
చెల్లునమూఁడుపనలకై, యిల్లలుకను పేడజేసి ◆ యెంగిలి తీత్తన్.

ఉ. ఆయతవత్సవాయకుల◆లాంబుధిపూర్ణనిశాపతి జగ
ద్గేయ శుభాకృతీ విజిత◆కీర్తిసతీకమనీయయౌవన
ప్రాయనలాకృతీ సతత◆వైభవ నిర్జితపూర్వదిక్పతీ
ధీయుతవాక్పతీ జనప◆తీ కృపతీ సుకృతీ మహాకృతీ. 4319

ఉ. తేజము పెంపులేనికడు ◆ దీనునిహీనుని వేఁడఁబోఁడు తే
జాజికినిట్లనుప్పారుని ◆ యాలికనిట్లనుస్థిరిట్లనున్

రాజితకీర్తిశాలియగు ♦ రాయనిభావనివేఁడఁబోయితే
నాజికినిట్లుమక్కువని ♦ యాలికినిట్లునర్థికిట్లునన్. 4320

ఉ. మాకలిదిండిబాపయకు ♦ మారుఁడురంగయ, తండ్రిపోలికే
నాక గుణాఢ్యుఁడేలయగు ♦ గాడిదకుందురగంబుపుట్టునే
చేకొనికొంకనక్కకును ♦ సింగముపుట్టునె నత్తగొట్టుకుం
గోకిలపుట్టునే చిలుత ♦ కుక్కకుమత్తగజంబుపుట్టునే.

ఉ. గండరగండఁడిమ్మహిని ♦ కల్దిడిరంగఁడు, జాణుఁడెంతయున్
దండగఁబెట్టనేర్చుఁ దుది ♦ దారుణకర్మలుసేయనేర్చుఁబె
న్గొండలనుండుముండలను ♦ గోరికతో...యింపనేర్చుఁ గో
దండముఁ జేతఁ బూని రణ ♦ ధర్మముఁజూపనిదోస మొక్కటే.

క. కలిదిండిరంగరాజా, కులవృద్ధులు నిన్నుజూచి ♦ గుద్దుచునఁగరా
వెలమలకుఁబుట్టినావా, పలుబీజముగావరావు ♦ పద్దోనికిరా.

శా. రెండావాల్కలుసాంప్రదాయకునకున్ ♦ లెక్కింపఁగానొక్కటే
గండాగొండిశిఖండిబండనికిలే ♦ కక్కల్ లేనినాల్కల్గదా
చండారాతికులాటవీదహనతే ♦ జస్సాంఘ్రఘాటీలస
త్కాండారాయనిమంత్రిభాస్కరునికోఁ ♦ డాదండనాథాగ్రణీ.

ఉ. ఆరవివీరభద్రచర ♦ ణాహతి దంతము లూడి బోసిరై
నేరఁడు రాచలింగకవి ♦ నేరిచెఁబో మన ముక్కుతిమ్మన
కారిరపదాహతిం దెగిన ♦ కొక్కెరపంటికి దుప్పికొమ్ముఁబ
ల్గారచియించనేర్చె రవి ♦ గానిచోఁగవిగాంచునెయ్యెడన్.

ఉ. బూడిదబుంగవైయెడలు ♦ పోఁడిమిదప్పి మెయిగంబు వెల్లనై
వాడలవాడలందిరిగి ♦ వారునువీరును చీయనంగ నా
గోడలగొందులం బెనచి ♦ కోయనియార్చెడుకొండవీటిలో
గాడిద, నీవునుంగవివి ♦ కావుగదా యనుమాటమయ్యెడిన్.

క. వలరాచపనికిఁగాదా, వెలవెలఁదుకపాన్పువెక్క ♦ వెటుఁడుసంహించున్
జల మేల కార్యవాదికి, విలసద్గుణపాస్గుపాటి ♦ వేంకటమంత్రీ.

క. బిలిబిలిపలుకులవెలఁదీ, పలు గాకి నకారగుళ్ళ ♦ పాలయితిగదే
యిలలో వైదికవిద్వత్తిలకంబులకేదిదిక్కు ♦ దెలుపఁగదమ్మా.

క. అన్నాతిఁగూడహరుఁడవె, యన్నాతినిఁగూడవప్పు ♦ డసుగసురుఁడవే
యన్నాతినుమలరాయా, కన్నెక్కటిమిగతెగాక ♦ కాంవపతివే. 4329

క. పదివేలమాడలిచ్చినఁ యిదె నొమ్మినియగ్రహారఁ ◆ మిచ్చినఁగానీ
తుదఁ బ్రియముఁ జెప్పకుండిన, ముదుగుసుమీ గుంటపల్లి ◆ ముత్తయమంత్రీ.

గీ. ఏమిసేయుదుఁ బెండ్లాము ◆ యైశ్వర్యరాశి, పెట్టితలముండతల్లి వి◆వేకి కాదు
అందుపై నిది నాకాలు ◆ సవిటికాలు, రామకవిగానిబ్రదుకు శ్రీ◆రామరామ.

శా. భూపాలత్వము పక్షిరాడ్ధ్వజమునున్ ◆ భోగీంద్రతల్పంబునున్
గోపాలావళి నెల్లఁ గాచుకొఱకై ◆ గోవర్ధనం బెత్తుటల్
వ్యాపారంబులు లేవు గాని యిలమా ◆ కూరెళ్లగంగయ్యకున్?
గోపాలత్వము వస్త్రతస్కరణమున్ ◆ గోపాంగనాకేళియున్
దాపైయున్నవి యెంచిచూడ నితఁడున్ ◆ దైత్యారియంశంబకో.

మ. అల కైలాసము నందివాహనము కా◆మారిత్వసంపత్తి మి
క్కిలి కన్నందలయందు చందురుఁడు కెం◆గేలం ద్రిశూలంబు భో
గులహారంబులు లేవు గాని యిలమా ◆ కూరెల్లగంగయ్యకున్
దఁ బేరుం గజచర్మమున్ గలిగ నీ◆శండీశ్వరాంశంబకో.

ఉ. పోడిమిమీఱఁ జిన్నపుడు ◆ బొల్పుగ మాతలిచంద్రుఁ లిద్దఱున్
వేడుకమీఱ రామకవి ◆ వేదవరుండని పేరు పెట్టఁగా
వాడుక పేరుపోవిడిచి ◆ వాడలవాడలవారు నవ్వఁగా
గాడిదెగుడ్డురాయఁడని ◆ గద్దరిపేరు వహించితీస్థలిన్.

గీ. ఒకటికల్గినవానికిం◆ కొకటి లేదు, రెండుగల్గినవానికి ◆ దిండిలేదు
యివియుఁగల్గెనుబో నటు ◆ యీవి లేదు, కవులకును గాయకులకేటి◆గౌరవంబు.

ఉ. భూపతిఁ జంపితిన్ మగఁడు ◆ భూరిభుజంగముచేతఁ జచ్చెఁ దా
నాపద నొందినొంది యుద◆యార్కునిపట్టముఁ జేరి వేశ్యనై
పాపముఁ గట్టుకొంటిఁ దఃపట్టివిటుండని చెట్టవట్టి సం
తాపము నొంది యగ్నిఁబడి ◆ దగ్ధము గాకిటు గొల్లభామనై
యీపని కొప్పుకొంటి నృప◆తీ వగ పేటికిఁ జల్లచింపెనన్.

ఉ. ఇంచుక నూదిపోటు సహి◆యించినమాత్రఁ సంగనాకుచో
దంచితసౌఖ్యకేళి సత◆తంబును గంచుళి గాంచె నాజి ని
ర్వంచితతీవ్రబాణనిక◆రక్షతదేహుల కబ్బవే మరు
చ్చంచలలోచనాచకిత◆చారుకుచద్వయసంగసౌఖ్యముల్. విక్రమార్కచరిత్ర.

క. శీతజలస్నానంబును, భూతలశయనంబు నొంటి◆పూటకశనంబున్
నాతిల బ్రహ్మచర్యము, నాతఁడమా పూటకడప ◆ నారయభూపా. 4848

మ. ధర సింహాసనమై నభంబు గొడుగై ♦ తద్దేవతల్ భృత్యులై
పరమామ్నాయము లెల్ల వందిగణమై ♦ బ్రహ్మాండ మాకారమై
సిరి భార్యామణియై విరించి కొడుకై ♦ శ్రీగంగ సత్పుత్రియై
వరుసన్నీ ఘనరాజసంబు నిజమై ♦ వర్ధిల్లు నారాయణా.

క. బాచీబూచులలోపల, బాచయ్యే పెద్దబూచి♦పండ్లుం దానుం
బాచంబె గాత్రివెఱతురు, బాచయ్యను జూచి పట్టి♦పగలే వెరతుర్.

క. పిండె తో పస్పునంటే, మండలపతియెంతో నాని♦మంత్రియు నంతే
గుండె తో తానికంతే, బండవలియా వెంతో వేశ్య♦మెలపునంతే

గీ. వేశికాధారమునరొలుడు ♦ వెదురుటాకు, కలికికోడల యొబ్బంగిఁ ♦ గలిగెఁ జెపుమ
పలికి సలికించుకొనుటయే ♦ పాత్రిభవంబొ, అత్త నీవీపు వెలిమిడి♦యంటు టేమి?

క. ఆవులవెన్నయు, ధరణీ,దేవులపాదములు, యతుల♦వృక్షులు, గవివా
ణ్యావృత్తివన్నెవాజియు, స్త్రీవదనంబులును, గడుఁ చ♦చిత్వపదంబుల్.

క. తమలము సేయనినోరును, గమణులచవు మొనలమీద ♦ తాయని మేనున్
గమలములు లేనికొలనును, హిమధాముఁడు లేనిరాత్రి ♦ హీనము సుమతీ.

ఉ. అంగన లేనియిల్లు చతు♦రంగబలంబులు లేనిరాజు ని
స్సంగుఁడు గానిమౌని జన♦సమ్మతి లేనిప్రధాని కామినీ
సంగము లేనియౌవనము ♦ శాంతము లేనితపంబు స్త్రీలకున్
బంగరు లేనిభూషణము ♦ మోదమటే మదహంసగామినీ.

ఆ. పసపుచాయ చెడును ♦ బాలిసచేతను, విడెము చెడును ధరణి♦విప్రుచేత
వినయభోగ మెల్ల ♦ వెలసులచేఁ జెడు, బదువు చెడును వైశ్య♦జాతిచేత.

క. గూఢార్థము ఘనుఁ డెఱుఁగును, మూఢుం డేమెఱుఁగు గతిక♦ముగసినవేళన్;
గాఢాలింగనసౌఖ్యము, ప్రౌఢాంగన యెఱుఁగుఁగాని ♦ బాలే మెఱుఁగున్.

క. మూఢుం డెఱుఁగునె సత్కవి, గూఢోక్తులసారమెల్లఁ ♦ గోవిదునివలెన్
గాఢాలింగనసౌఖ్యము, ప్రౌఢాంగన యెఱుఁగుఁగాక ♦ బాలే మెఱుఁగున్.

ఉ. కోతియునై శివం జెసఁగి ♦ గుండములోఁబడి నిప్పు ద్రొక్కి త
గ్గ్యాతిను పచ్చికంఠమని ♦ వారుణి ద్రాగి యుమాద మెత్తి పెన్
భూతముసోఁకి తామసము♦బుట్టి చిటుక్కునఁ దేలుకుట్టితే
యే తెఱఁగౌనొ యట్లు గుణ♦హీనునిపీనుఁడు వేఁడఁ బోయినన్.

వ. తెలియనివన్ని తప్పులని ♦ దిట్టతనాన సభాస్థలంబునన్ 4849
బలుకఁగ రాదురోరి పలు♦మాఱు విశావసుపాదుగట్టు నీ

పలికిననోటఁ దుమ్ముపడ ♦ భావ్యమెఱుంగక పెద్దలైనవా
రల నిరసింతురా వినుము ♦ రా సరసా విరసా తుసా భుసా. ౪౯౦

ఉ. నాకు గుణంబు లేకను మ♦నంబున దైవముఁ గొల్వలేక నే
లోకులవారిచింతలకు ♦ లోలుఁడనై కులకాంతమానినిన్
జేకొనివారకామినుల ♦ చెంతనుఁ జేరి ఫకీరునైతి నే
డీకలిసానిపొందు లేక ♦ నెన్నటి కొందఁగనీకు దైవమా.

క. జగములు పణంబు నొకతెకు, నగణితముగ నిర్ధనైనఁ ♦ నంబుధులింకున్
ముగు రాడువాండ్రు గూడిన, సుగుణాకర పట్టపగలు ♦ చుక్కలు పొడచున్.

ఉ. కోమటి కొక్కటిచ్చి పది ♦ గొన్నను దోసము లేద యింటికిన్
సేమ మెఱింగి చిచ్చిడినఁ ♦ జెందదపాపము వాని నెన్నఁడే
నేమఱుపాటునన్ మఱియు ♦ నేమి యొనర్చిన నెగ్గు లేదిలన్
వేములవాడభీమకవి ♦ వేదవరుండనుమాట నమ్మడీ.

చ. గొనకొని మర్త్యలోకమున, గోమటి పుట్టఁగఁ దోడఁ బుట్టె బొం
కును గపటంబు లాలనయుఁ ♦ గుత్సితబుద్ధియు రిక్తభక్తియున్
జనిమిరిమాటలున్ బరధ♦నంబును గ్రక్కునమెక్కఁ జూచుటల్
గొనుటయు నమ్ముటల్ మిగులఁ ♦ గొంటుతనంబును మూర్ఖవాదముల్.

క. రతిలేకయె చెడు నంగన, రతిగల్గినఁ జెడును వాజి♦రత్నము భువిలో
పతిరతులఁ జెడును పురుషుఁడు, గతియుకతియు లేక చెడును ♦ గజము ధరిత్రిన్.

క. కవితాకన్యారసజ్ఞత, కవికన్న రసజ్ఞుఁ డెఱుగుఁ ♦ గవి యే మెఱుగున్
నవలాసురతోత్సవపస, ధవుఁ డెఱుగును గాక కన్న♦తండ్రే మెఱుఁగున్.

గీ. వ్యాసనారదు లొక్కొక్క♦వాసియందు, పాండుపుత్త్రులొక్కొక్క♦పట్టియందు
చంద్రదేవేంద్రు లొక్కొక్క♦చర్యలందు, వాలిసుగ్రీవు లొక్కొక్క♦వాపియందు
దిగువతిరుపతికోనేటి♦తీరమునను, కాఁపురంబుండు వైష్ణవా♦గ్రణులమణులు.

చ. సరసుఁడు గాఁడొ? జాణ! రతి♦సంపద లేదొ? సమృద్ధి! రూపమో
మరునిజయించు మోహ? మన♦మానమె! యిన్నియుఁ గల్గ జారవై
తిరిగెద వేల జాల? యతి♦ధీరవు ప్రోషవు నీ వెఱుంగవే
నెరగృహమేధియన్ పలుకు♦నీచము దోఁచెఁ గొఱంత వే సుమీ.

ఉ. కోపము నాపయిం గలిగెఁ ♦ గోమలి నేనిఁక నేమి సేయుదున్
బ్రాపుగుఁ గాక నీకవియుఁ ♦ బల్మఱు నేనిడికట్టెసుద్దులున్

గోపము లేనివేళ నొనఁ♦గూర్చినవాదుకవుంగిలింతలున్
నాపయిఁ బాఱవేయుము మఱిక ♦ నాకును నీకును జెల్లె నేటితోన్. 4859

చ. చతురులలోన నీవు గడు♦జాణ వటంచును నేను గౌఁగిలిం
చితి నిటు మాఱుమో మిడఁగఁ ♦ జెల్లునె యో రసికాగ్రగణ్య య
ద్భుతమగునట్టిబంగరపు ♦ బొంగరపుం గవఁ బోలు నీ కుచ
ద్వితయము బొమ్మనాటి యల♦వీఁపున దూసె నటంచుఁ జూచితిన్.

ఉ. సానికిఁ దల్లియున్నఁ గల♦శంబునకుం బెనుచిల్లియున్న మం
చానకునల్లియున్నఁ గడు♦జాఱుశరీరికిఁ బొల్లియుండినన్
నూనశరాసనవ్యథలఁ♦జొక్కెడువానికిఁ దాగువానికిన్
బూనిపయుండువానికిఁగ♦నుంగొనువానికి సౌఖ్యమున్నదే.

ఉ. నల్లనిదేంది? బేరి! ' మృగ♦నాభిర గొల్లడ!' ' దాన్ని దిందురా?'
' అల్లటుగాదు, స్త్రీలు చను♦లందునఁ బూతురు!' ' పూసినంతనే
జల్లునఁ జేపువచ్చిఁ దెగజాఱునఁ! కాదు సుగంధమబ్బ' ' మా
పిల్లకు కాస్త పెట్టు' మన ♦ బేరియుఁ గస్తురి మూసెఁ గ్రక్కునన్.

గీ. కాలకంధర విశ్వేశ♦గరళకంఠ, గరళమును దిన్న నీవారు ♦ కనరుదీర
వేములూరిచకోరాక్షి ♦ వెలమయువతి, పనసతొనవంటిమోవిఁజుం♦బనము జేయుఁ

చ. గొరిజల మేఁకపోతులను ♦ గొఱ్ఱెపొటేళ్లనుగోడిపుంజులన్
బరిపరివీథులం దిరిగి ♦ భక్షణ జేసెద వింతెగాని నీ
చరణములంటరానియల♦చాకలదాని ..రోమముల్
బెరుకఁగలేవు నీవునొక♦భీకరమూర్తివె కాళికేశ్వరీ.

ఉ. భూతలమందు బ్రాహ్మలకు న♦పూజ్యత గల్గెను రెంటమూఁట భా
గోతులబుచ్చిగానికి ...♦ .....సేయఁగ నేరనందుకున్
శీతకురంగనేత్రియగు ♦ పెండెలనాగి......సం
ఘాతముజేసినందుకోను ♦ గంగిని నల్వొనరించినందుకున్.

గీ. విజయరామమహారాజ♦వీరుఁ డేల్కుపట్ణము లిఖించె రాజుభూ♦పాలరాజు
కనుమాట లిఁకేమి యా♦కాలమునను, పుట్టె నవ్వెను పులిగుద్ద♦గొట్టెకలచె.

మ. సమరక్షోణిని కృష్ణరాయలభుజా♦శాతాసిచేఁబడ్డదు
ర్దమదోర్దండపులిందకోటియవన♦వ్రాతంబు నష్టాశ్వమా
ర్గమునన్ గాంచి శబాసహో హరిహరం♦గాఖాబుఘోడాకి తే
థుమికీబాయిలబాయిగేచులికియఁ♦వర్ మింటికిం బోవుచున్. 4867

క. సర్వజ్ఞనామధేయము, శర్వునకే రావుసింగ♦జనపాలునకే
యుర్విం జెల్లును దక్కొరు, సర్వజ్ఞుండనుట కుక్క♦సామజ మనుటే.

క. ఆనాఁటియగ్రహారము, లీనాఁటికిఁ గ్రుంకిపోయె ♦ నిపుడనిశితన్
మానాఁడు మాన్యహానియును, నానాఁటికిఁ దీసికట్లు ♦ నాగంబొట్లూ.

క. తింగాలగుర్వి సెట్టికి, గంగాధరు దేమి వ్యాప్తి ♦ గల్పించె నహా
బంగారువంటికోమటి, సంగీతముచేత పేర♦సాహసము లందెగాన్.

క. అంగీలుపచ్చడంబులు, చంగావిమెఱుంగుసేలు ♦ సరిగంచుల పెల్
తంగులముప్పట్లున్నియు, గొంగడిసరిఁ బోలవచ్చె ♦ గుర్వాజిచెన్నా.

క. వెలయాలి సుతుఁడు నల్లుఁడు, నిలపతియును యాచకుండు ♦ నేత్రుల ఫణిఖోఁ
గలిమియుఁ దేమింతుఁ నెఱుఁగరు, కులపావనమూర్తి పేర్న ♦ రుక్మాంగచెన్నా.

చ. గతపులతాళ్లఁ వాసిచ్చుతి ♦ గుఱ్ఱపుఁదాడిరదుబ్బవాస వెల్లువల్
పొరుగున నప్పుబాధ చెడి♦పోటుల నొమ్మఁబరాటలింటిలో
పరసతి గర్భవేదన వి♦వాహము విత్తుల యల్లునాల్కయున్
గలవు దరిద్రమార్గికము ♦ గల్గె నొకప్పుడు కృష్ణభూవరా.

క. దేవాసురులబ్ధిఁ దరుల, నావిర్భూతమయి పోల♦పాల మథువు మహో
దేవునకున్ భీతిలి రా, గ్రావ్పులపతి సూతులందు ♦ జాఁగెను జాడీ.

క. వగ మాన్పి యర్థి కీయని, మగటుండెకడ మోసమేల ♦ మతి మాతిపులున్
తెగ గొట్టుఁగఁ జాఱెడు మంగలి, తగ డొందగఁగీర్తి కాంత ♦ రాయనిజానా.

చ. ఉలిమిరి చొక్కఁయకున్ మిగులు♦నుక్కఁయరుఁ జెప్పనిరొంట్లుముక్కఁయకున్
మతివపుగుడ్డయు స్నులక♦మంచపుఁగుక్కఁయఁ జీకటింటిలోఁ
దలఁచినరోతవచ్చు నొక♦నాఁటిసుఖంబొకయేటిదుఃఖమా
చలివెలవారకాప్పినుల ♦ తంచలయోగం బడిచేతిదండమున్.

ఉ. మొల్లసుగంధికాఁతురది ♦ ముంగిటమున్నది దానిఁజూడుమి నే
నెల్లవిధంబులన్ రతుల♦నేలెదు దాన్వాము నన్నుఁజూడు మ
త్ఫుల్లసరోజనేత్రి వర♦పుత్రికపుత్రిక దానిఁజూడు నే
కల్లడ నయ్యెదో? మగఁడ ♦ నయ్యెదనో? హనుమంతరాయడో.

ఉ. మొల్లసుగంధికాఁతురది ♦ ముంగిటఁ గంటిని దానిమాన; నీ
వెల్లవిధంబులన్ రతుల ♦ నేలెదు దానవ్వ విన్నమాన; ను
త్ఫుల్లసరోజనేత్రి వర ♦ పుత్రికపుత్రిక దానిమాన నే
నల్లుఁడనయ్యెదన్ మగఁడ♦నయ్యెద నీకునుమండనయ్యెదన్. 4876

క. పదివేలుపందికిచ్చియుఁ, దుది నొక్కని కీయకున్న ♦ దొరకవు కీర్తుల్
పదివేలునోమునోచిన, వదలదె యొకరంకువంక ♦ వన్నియనుంకా.

క. పెక్కావు లిచ్చుచో నొక, బక్కావీకుండెనేని ♦ పాఁడికిఁగలవా
పెక్కూరు లిచ్చుచో నొక, కుక్కలకోడకీయకున్నఁ ♦ గూటికిఁగలవా.

మ. కొలిచేదిన్ వగలేకనే యడిగితే ♦ కోపింపుటేలేకనే
చెలులన్ మెచ్చుటకోకనే విభవముల్ ♦ చేకూరుటల్ రూకనే
బలవంతుండగుమూకనే సతి చెపున్ ♦ బ్రాణేశుఁ డైకోకనే
జలదశ్యామలశంఖచక్రధరకృ ♦ ష్ణా యాపదుద్ధారకా.

ఉ. అన్నటు లీయఁడేని సభ ♦ నాతఁడెపో పెనులోభియన్న యీ
దున్నకు రెంకుకొమ్ములును ♦ దోఁకయు లేమిని మొండియన్న యీ
దున్నతొ మున్న రెవ్వరును ♦ దున్నదుగామతి గంగలమ్మకో
దున్నెదువారియిండ్లఁ జెడ ♦ దున్నెదు దున్నరయొంచిచూడఁగన్.

ఉ. కూరకు నల్లిఁడ్డలకు ♦ గుమ్మడిపిండెకుఁ జల్లనీళ్లకున్
నాకకుఁ గట్టెపుల్లలక ♦ నాథలకుం గృతులీయ రోసి యా
భారతి పోయిలక్ష్మికి ను ♦ పాయము జెప్పెను కైతకూటికిన్
జేరకుమమ్మ నేఁ బడిన ♦ చిక్కులు పెక్కులు నిక్కమిక్కతల్.

ఆ. కవులు పొగడువేళఁ ♦ గాంతలురతివేళ, సుతులు ముద్దువేళ ♦ శూరవరులు
రణముసేయువేళ ♦ రాకొట్టిపిలుతురు, పాడి యదియె మిగుల ♦ భజన కెక్కు.

క. ఏమీ సనఁదాజేలన, నామఁగిటికేలరాదు ♦ నరహరిపిన్నా
రామునిముమ్మారఁపిలిఁ, బ్రేమంబునబుద్ధిఁజెప్పి ♦ పిలువవెకలికీ.

క. నక్కలుబొక్కలు వెతకును, నక్కఱతో నూరఁబంది ♦ యగడితవెతకున్
గుక్కలుచెప్పులు వెతకును, తక్కిడినాలంజెకొడుకు ♦ తప్పేవెతకున్.

సీ. తలిరాకుడాలుకఁ ♦ గర్పూరమైస్స్యముల్, దాలుచువాలుజెం ♦ డాలుగాఁగ
తేఁటిఝుంకారముల్ ♦ తోఁటవేలుపుబోండ్లు, వాయించువీణార ♦ వములుగాఁగ
వనదీగబారులఁ ♦ తనుకేళిఁదేలువేల్పులతాంగులూగుచు ♦ యొయ్యాలలుగాఁగ
చలితపరిసూనముల్ ♦ ఛత్రకాంతులువీచు, మేలైనవూపుర ♦ టీలుగాఁగ

గీ. చెలఁగుచేఁబోరులు కాణాక ♦ చేరిలోని, పూలతోఁటలఁగని వీనిఁ ♦ బోలుతరులు
నందనమునందు వేయఁబు ♦ రందరుండు, కల్పనముసేయనవికల్ప ♦ కంబులయ్యె.

ఉ. పెండెలనాగిచెక్కుటను ♦ బెద్దకటిస్థలిగంగిగుబ్బచ
న్గొండలనుండు రామకవి ♦ కుంజరుహాస [illegible]

పండక బంటుమిల్లి మది ♦ బాగుగఁబండినరావుధామణీ
మండలనాథువంటికసు♦మాలపుచాతలవేడనిచ్చునే.

ఉ. రొక్కము లేకఁగాదు మది♦గోపియుఁగాదు మఱొక్క కాంతకుం
దక్కియుఁగాదుచెప్పెద యా♦ఖాద్యపుసంగతిఁజిత్తకార్తిలోఁ
గుక్కలరీతి నొక్కవెల♦కోమలికై పనిమందిచేరినన్
జిక్కులనేకముల్ గలిగి ♦ సీయనిపింప విరక్తిఁ జెందితిన్.

క. శివుఁడద్రిని శయనించుట, రవిచంద్రులు మింట నుండుట ♦ రాజీవాక్షుం
డవిరళముగ శేషునిపైఁ, బవళించుట నల్లిబాధ♦పడలేక సుమీ.

క. తురకుం డాయుష్కర్మను,బరబరమని గీరుననుచు ♦ బ్రాహ్మలుతమలో
గొరిగికొనితీర్థమాడుట, మఱిచిరి మంగలులనోట ♦ మట్టినిగొట్టన్.

క. తనయాతిచక్రదసమును, తనతప్పును పరునిమొప్పు ♦ తనయునిగుడుకున్
దనసాటికవితగుణమును, గనఁజాలినవాని భువినిఁ ♦ గనఁజాలుదుమే.

క. వంకాయవంటికూరయు, లంకాధిపువైరివంటి ♦ రాజుం గలఁడే
శంకరునివంటిదైవము, పంకజముఖి సీతవంటి♦పణతులు గలరే.

సీ. భావింపదేవకీ♦దేవి మాయత్తమ్మ, మామామ వసుదేవ♦మాన్యుఁ డమ్మ
బలభద్రమూర్తి మా♦బావగావలెనమ్మ, కొమ్మరేవతి తోడి♦కోడలమ్మ
సకియరుక్మిణి మాకు♦సవతి యేర్పడెనమ్మ, తగఁ బంచశరుఁడె మా♦తనయుఁ డమ్మ
మగువవరోసాత్యకి ♦ మఱఁదిగావలెనమ్మ, యలసుభద్రయు మాకు ♦ నాఁడుబిడ్డ

గీ. ఇందఱున్నారు నున్నందు♦కేమిఫలము, కలిమిబలఁగము సకలభో♦గ్యములు గలవు
ఎన్నియున్నను నింతులు ♦ కెందుకమ్మ, ప్రాణనాథుండు తన్నెడఁ♦బాయుచున్న

క. చీఁపరపాఁపరతిఁగలఁ, జేఁపలబుట్టల్లినట్లు ♦ చెప్పెదునీయా
కాఁపుకవిత్వపుమాటలు,బాఁపనకవివరుని చెవికి ♦ బ్రిమదం బిడునే.

క. తువ్వఁట బాబాతలపై, పువ్వఁట జాబిల్లివల్వ ♦ బూదఁట చేదే
బువ్వఁట చూడఁగను హుళిక్కవ్వఁట యరయంగనట్టి ♦ హరునకు జేజే.

ఆ. చాఁకివానితోడ ♦ జగడాలు పడలేక, సిరిగలాఁడు పట్టు ♦ చీరగట్టె
శివుఁడు తోలు గప్పె ♦ సీ యని మదిరోసి, భైరవుండు చీర ♦ పాఱవైచె. 4397

సీ. కెమ్మోవిపానకం♦బిమ్ముగావలెఁగాని, తాంబూలమున నేమి ♦ తనివిదీరు
మిడి......♦ముడిసడల్చఁగానిఁయుత్తరాల్ విడదీయ ♦ నుడుగు నెతమి
మేనినెత్తావిగ్రి♦మ్మినహోయియగుఁగాని, పెనులవండరుఁబూయఁ ♦ బ్రీతియగునె
వలరాచకేళిలో ♦ పలిమాటలేగాని, ముద్దుమాటలుమోహ ♦ ముడుపఁగలవె.

గీ. తాయిభావానురక్తి సంధాయిగను వాంఛయుండిన మనసు దాపంగ నగునె
యిందుచేతలు కాని...... జేతిరుయవేగ, సూక్ష్మశరకార్ముకద్విగంత ♦ సుగుణకాంత.

మ. తింగవిమిద్ధుం గల్వల్కెల ♦ తింగవి మేచకకంధరాంద్రితికా
తింగవి, గ్నంగలావిలత ♦ తింగవి, కర్ణబుదూషితన్మ్రభా
తింగవి, కృష్ణచేలువిహా ♦ తింగవి, నీలకచన్ విభాత్పవా
తింగవి, నామతింగకళ ♦ తింగవి కీర్తి హసించు దిక్కులన్ 4398

కం. పుండాకోరులవిత్తము, దండుగలకుం దస్కృతులకుం ♦ దద్దయు వేశ్యా
రండ్లకు గాకచూడంగ, బండితులకు సత్కృతులకుం ♦ జాల్పి ప్రియోక్త్యా.

ఉ. ...గతిబొంగరాలు కుచ ♦ భారము లెన్నంగ భీతచిత్తసా
రంగముగంటి నేత్రములు ♦ రాకసుధాంశునిం బోలు మోముతో
నంగజకేళికిన్నిజతు ♦ లాంగన లుండంగ జారచోరవా
రాంగనలందు బుద్ధి కమ ♦ లాసనుఁడిచ్చుట కేమి హేతువో.

ఉ. బంగరుబొంగరాలు కుచ ♦ భారము లెన్నంగ భీతచిత్తసా
రంగముగంటి నేత్రములు ♦ రాకసుధాంశునిబోలు మోముతో
నంగజకేళికిన్నిజతు ♦ లాంగన సాధునికే గూడుచోట సి
గ్గంగడుభీతియుం గలుగు ♦ గోరిక దీరదు వారకాంత యు
ప్పొంగుచు మర్మ మిచ్చి రతి ♦ భోగము సల్పును దానఁ జేసి య
య్యంగనప్టాంధగోరిటు ♦ లై చనుచుందురు పూరుషుల్ ధరన్.

—♦ విచిత్రవివాహము. ♦—

సీ. పెండ్లి పేరంటాండ్రు ♦ పెనుకానుకలకేడ్వ, బాజాభజంత్రీలు ♦ బస్వకేడ్వ
రాజబంధువులంత ♦ రంకుముండలకేడ్వ, బాజాధ వెలందులు ♦ పసుపుకేడ్వ
వచ్చిపోయెడువారు ♦ వక్కలాకులకేడ్వ, గుగ్గిళ్ళకై పెండ్లి ♦ గట్టమేడ్వఁ
బల్లకిబోయలు ♦ భత్యాలకై యేడ్వఁ, బలువురోహితుఁడు గే ♦ బులకు నేడ్వ
హారతియాకల ♦ కాడుబిడ్డలు నేడ్వఁ, గట్టువాండ్రిందఱుం ♦ గూటికేడ్వ
అల్లుఁ డవాథయాం ♦ చత్తమామలు నేడ్వ, కట్నంబుకై గ్రామ ♦ కరణమేడ్వ
పెద్దమగండని ♦ పెండ్లికూఁతురు నేడ్వ, పిల్లనిచ్చినదటు ♦ జనిమి కేడ్వ

గీ. చాలుపగానిన్ని యేడ్పుల ♦ సాగెఁ బెండ్లి, సరసతాళూంగి లోపల ♦ విరసముగను
పెళ్లి పేరయ్యచేసెయీ ♦ నాటికపహాస్యకర్మఫలమునజన్మించి ♦ ఘనులునవ్వ. 4402

వైదికులు.

ఉ. నీళ్లకు నిప్పుతోళ్లకును • నేతికడుల్లకు దొడ్డయుత్తరేన్
వేళ్లకు దర్భముళ్లకును • వేదపుగోళ్లకు సన్నకట్టువి
స్తళ్లకు రావిపేళ్ల కని • శంబును మళ్లకు పప్పుగూరప
చ్ఛళ్లకు రాగిబిళ్లకును • సంతస మందుదు రాంధ్రవైదికుల్.

ఉ. లేవరు రెండు జెం డనిన • లేచినవారయి యందటాలమున్
బోవరు పోవ్రమన్ నిలిచి • పోదుము పోదుము త్రోయరుండటం
చీవరుసంగ్రహాస్థనల • యింతురు బెండిలిలో సదస్యసం
భావనఁ జూడవలె • బాపనసాముల సాము లన్నియున్.

నియోగులు.

సీ. మెలిపెట్టివిడిచిన • మీసాలపై గొప్ప, నిమ్మకాయలు రెండు • నిలుపవచ్చు
దేటగాఁ దెల్లఁగా • దెగగాలులం కాసు • పాగచుట్టు జంజూరు • బోల్పవచ్చు
పదుఁ పీఠిరెడ్డిగా • విడి దచ్చనీతునుచో, సివిలుజడ్జిలని • చెప్పవచ్చు
పసదుగాఁ బ్రసంగించి • నోటఁబెట్టి బొట్టులొ క్కన్నా అప్పని • యనాదవచ్చు
గీ. నడివడిగఁ జిన్నవాడైన • వడుగువాఁడు, తడబడుచుఁ జెప్పకొన్నట్టి • తప్పసల్పవ్య
ముక్క నాలుగునిముసాల • ముగియవచ్చు, ఖళిగయిపవచ్చు లౌకిక • బ్రాహ్మణులను.

పొగాకు

క. ఖగపతి యమృతము తేగా, భుగభుగమని పొంగి పొరలి • భూమిం బడెఁ దాఁ
బొగచెట్టై జన్మించెను, పొగఁద్రావనివాఁడు దున్న • పోతై పుట్టున్. 1

క. మీరున్ బొగఁద్రాగుదురా, వారిజభవవాసుదేవ • వైకుంఠపతీ
యోరీ నారద వినరా, యీరేడుజగంబులకును • నిది ముఖ్యమురా.

క. పొగఁద్రాగి తొల్లి భీముఁడు, పొగ రణచెన్ గురుబలంబు • భుజశక్తి మెయిన్
బొగద్రాగక దుర్యోధనుఁ, డిగిలించెను రణమునందు • నీహీ యనుచున్.

క. రావణయుద్ధములోపలఁ, బావమునై లక్ష్మణుండు • పడి మూర్ఛిల్లన్
ఈవలఁ బొగచెట్టుండఁగ, నావల సంజీవి కేల • నగిగిరి చెపుమా ?

ఉ. ధరణితలంబునందుఁ బొగఁ • ద్రాగరు వైష్ణవులెల్లఁ ద్రాగిరో
తిరువణిపెట్టెలోపలను • దేవుని సన్నిధి నుండఁ జేర్చిగా
కురుచపొగాకు దీసికొని • గుక్కెడు గుర్రుకు గ్రుక్కెడు గుర్రుకు
మరుగున నుండి త్రాగెదరు • మాన్యులు గాని సిగ్గుచేతలన్.

క. పొగఁ ద్రాగని మనుజుఁ బ్రదుకును, పొగడంగా నీవి లేని ◆ భూపతి బ్రదుకున్
వగ లేని వేశ్య బ్రదుకును, తగులాటము లేని బ్రదుకు ◆ దండుగ సుమ్మీ.
క. పొగచుట్టకు సతి మోవికి, నగణితముగ నీళ్ల బావి◆కమృతంబునకుం
దగ నుచ్ఛిష్టము లేదని, ఖగవాహనుతోడఁ గాల◆కంఠుఁడు పలికెన్.
క. పీకపొగ యమృతసారము, చేకొని పొక్కిట్టి నహిమ◆ చెప్పం దరమా
వాక్రుచ్చ రాదు గుడుగుడు, యాకునఁ బొగఁ ద్రాగువాఁడు ◆ యజుఁడో హరుఁడో.
క. శాకాకునఁ బొగ ద్రాగినఁ, గేవల వైకుంఠ మనుచుఁ◆ గృష్ణుఁడు పలికెన్
ఆవేళ బ్రహ్మ తానౌ నె, షేవేగము శంకరుండు ◆ విహితము జేసెన్.
చ. పదపడి ధూమ్రపానమునఁ◆ బ్రాప్తము లౌఁ బదుమూఁడు చేటులున్
మొదల ధనంబు పోవుట న◆పుంసకుఁ డౌట విదాహ మౌటయున్
వెదకును జాతిహీనులను◆ వేడుట దిక్కటు చొక్కుటల్ రుచుల్
వదలుట కంపు వేయుట క◆ళల్ దిలఁగించుట రిమ్మ పట్టుటల్
పెదవులు నల్లనై చెడుట ◆ పెద్దను లోఁగుట బట్టకాలుటల్.

—◆ నస్యము. ◆—

చ. బలుపగు శ్లేష్మవాతములు ◆ పాపఁగఁ జాలెడు పొడ్డమందు భూ
తలమున నెత్తివాతలును ◆ తద్దయు యాచన సేయుటద్ది యా
పలుకఁగ సర్వలోకజన◆ వశ్యము పండితమాననీయమై
చెలఁగెడు ధూమ్రిపత్రములఁ◆ జేసిన చూర్ణము కర్ణనాగ్ర్యమా.
ఉ. నస్యము శీతమత్తగజ◆ వారణహేతు విచారధీరమం
చాస్యము సుప్తరోగనిబి◆డాంధతమః పటు భానుబింబ మా
దృశ్యము వేదశాస్త్రపఠి◆తోత్తమ మండిత వాగ్విలాస సా
రస్యము సర్వలోకజన◆రంజన దాస్యము రాజవశ్యమున్.

సీ. ఎదురైన చోఁ దన◆ మదకరీంద్రము డిగ్గి, కేలూత యొసఁగి యె◆క్కించుకొనియె
మనుచరిత్రం బందు◆కొను వేళఁ బురమేఁగఁ, బల్లకి తనకేలఁ ◆ బట్టి యెత్తె
బిరుదైన కవిగండ◆ పెండేరమున కీవె, తగుదని తానె పా◆దమునఁ దొడిగె
గోకటగ్రామాద్య◆ నేకాగ్రహారము, లడిగిన సీమల◆ యందు నిచ్చె
గీ. నాంధ్రకవితాపితామహ ◆ యల్లసాని, పెద్దనకవీంద్ర యని సన్నుఁ◆తించు నట్టి
కృష్ణరాయలతో దివి◆ కేఁగలేక, బ్రదికియున్నాఁడ జీవచ్ఛ◆వంబ నగుచు.
సీ. కాశికా విశ్వేశుఁ◆ గలిసె వీరారెడ్డి, రత్నాంబరంబు లే◆ రాయఁ డిచ్చుఁ
గైలాసగిరిఁ బండె ◆ మైలారువిభుఁ డేగి, దినవెచ్చ మే రాజు ◆ దీర్పఁ గలఁడు

రంభఁ గూడెఁ దెనుంగు♦రాయరాహుత్తుండు, కస్తురికేరాజుఁ ♦ బ్రస్తుతింతు
స్వర్గస్థుఁ డయ్యెనీ♦స్నానసుంతిరి మటిపేటు, పాత్రాన్న మెవ్వారి♦పంక్తిఁ గలదు
గీ. భాస్కరుఁడు మున్నె దేవుని♦పాలి కరిగెఁ, గలియుగంబున నిఁక నుండఁ♦గష్టమనుచు
దివిజకవివరు గుండియల్ ♦ దిగ్గురనఁగ, నరుగుచున్నాఁడు శ్రీనాథుఁ♦డమరపురికి.
సీ. గడియలోపలఁ దాడి♦కడఁగిముత్తురియాగాఁ, దిట్టినమేధావి ♦ భట్టుకంటె
రెండుగడెలఁ బ్రహ్మ♦దండిముండ్లక్ష్మియు, దుల్లఁదిట్టిన కవి♦ మల్లుకంటె
మూఁడుగడెలకుఁదా♦మొనసియెుత్తినగండి, పగులఁదిట్టినకవి♦భానుకంటె
అఱజాములోపలఁ ♦ జెఱుపనీరింకంగఁ, దిట్టినబడబాగ్ని♦భట్టుకంటె
ఆ. నుగ్రకోపినేను ♦ నోపుదు శపియింపఁ, గ్రమ్మరింపశక్తి♦గలదు నాకు
వట్టి ప్రాణఁ జిగురుఁ ♦ బుట్టింపగిట్టింప, బిరుదవేములాడ♦భీమకవిని.
క. దూరానశత్రుఁడుండిన, వేఁటెవిషమాతురంబు ♦ వెదుకఁగ నేలా
యూఁటించుట తాపెట్టిన, పేరణగును వానియింటఁ ♦ బీనుఁగు వెళ్లన్.
క. అకచటతపయశవర్గలు, ప్రకటితముగ బుతులగిరుల♦పదికొండింటన్
వికటించక కవి చెప్పిన, నకటూపడి చావకుండ ♦ నజుఁడో హరుఁడో.
చ. హయమడిసీత పోతవసు♦ధాధిపుఁ డారయ రావణుండు ని
శ్చయముగ నేను రాఘవుఁడ ♦ జాహ్నవి వారధి మాటఁ దంజనా
ప్రియతనయుండు సింగన వి♦భీషణుఁ డాగుడి మెట్టులంక నా
జయమును పోతరక్కసుని♦చావును వేఁడవనాఁడు చూడుఁడీ.
క. కాటికిఁ గట్టెలు జేరెను, యేటావలనక్కలెల్ల ♦ నేడువఁబోడఁగెన్
కూటికికాకులు జేరెను, లేటవరపుపోతరాజు ♦ లేడా ! లేడా ? 4426
క. నాఁటిరఘురాముతమ్ముఁడు, పాటిగ సంజీవిచేత ♦ బ్రదికిఁరీతిన్
గాటికిఁబోనీకేటికి, లేటవరపుపోతరాజ ♦ లెమ్మా రమ్మా.
క. సాళువపెదతిమ్మమహీ, పాలుండిదె వచ్చె నిటుఁ ♦ బద్యమువ్రాయన్
గేలను లేదా కొక్కటి, తాలము మత్తునియలొచు ♦ ధరణ్మైఁ బడుపూ.
ఆ. కూరపాటివెంక ♦ కుక్కలుదినుకంక, తేనిటోనిశంక♦మానుమింక
ముఖముఁజూడఁగుంక ♦ ముండవనెడుశంక, నాకుఁదోచెఁజంక♦నాకుమింక.
సీ. ఊరుపేరుపులేని ♦ యుత్తరంబుల నుత్తముల పేర వ్రాసెడు♦ఖలగుణుండు
కవికరంబునసదా ♦ తనమేలె కోరుసజ్జనుల దూషించుచు♦జ్ఞనవతుండు
అన్నవస్త్రము లిడి ♦ తన్నుఁబెంచినవారి, కపకృతిఁ జింతించు ♦ నధమతముఁడు
అనుభ్రకాండ్ర సమాపు♦నాలోచనంబున, నిరతంబు జరియించు ♦ దురితశీలుఁ

గీ. ఢక్కఁ బెల్లెంౘఁగొట్టెను • మొక్కలీఁడు, తమ్ములకుఁ గీడొనర్పంగఁ • దలఁచువాఁడు
తిన్నయింటను వాసాల • నెన్ను ఘనుఁడు, కలఁడు మాపట్టణంబున • ఖలు డొకండు

సీ. న్యాయమదియుసున్న గౌరవం • బసలె సున్న, వితరణముసున్న సద్విద్య • పెద్దసున్న
సత్కృత్యగుణములు మతియును • సున్న వీని, కాయము వెంతయుసున్న గా • కధికమగును.

క. పొట్టువ నొక కడి యన్నము, గట్టఁగ నొక బట్టరైనఁ • గనఁజాలకఁ దా
నెట్టెక్కెడి ధ్వంసకుఁ డిల, గిట్టును కొన్నాళ్ళలోనఁ • గ్రిమిభక్షకుఁడై.

క. ఆరింటిలోన "తా" యిడి, వారక పద్యంబుఁ జెప్పి • పాపాత్ముని యా
క్రూరుని గాఁటికిఁ బంపెద, ధారుణిఁ బ్రజ లెల్లఁ గడు ము • దంబును జెందన్.

చ. ఒకనీకవిత్వ మం దెనయు • నొప్పులు తప్పులు నాకవిత్వమం
దొకనికిఁ దప్పుపట్టఁ బని • యుండదు కాదని తప్పు పట్టినన్
మొక మటు క్రిందుగాఁ దివిచి • ముక్కలు వోవ నినుపకత్తితో
సిక మొదలంటఁ గోయుదును • జెప్పెదఁ గొట్టుదు మోము దన్నుదున్.

సీ. కౌఁగిటఁ గదియుచోఁ • గాయపరిభ్రాజిత, కంపగాదిది ముద్దు • కంపగాని
కావిచక్కెరమోవి • గడుము వేళల లత, కూనగాదిది రేఁపి • కూనగాని
స్తనసఖక్షతములు • సల్పువేళల, గల్వ, కంటిగాదిది రెండు • బంటిగాని
ఘనమూగాసుఖకేళిఁ • గలయువేళల వెల, యాలుగాదిది రెండు • తేలుగాని

గీ. దీనితో దమ......గూడు...కోత, మరఁదుగానిమహోరసి • కుండు గాఁడ
టంచు విఖ్యాతిఁ గాంచె నీ • యతివమిగుల, రసికజనులార సద్గుణా • రాధ్యులార.

సీ. రాజనందనరాజ • రాజాత్మజులు సాటి, తలఁపనన్నయవేమ • ధరణిపతికి 4438
రాజనందనరాజ • రాజాత్మజులు సాటి, తలఁపనన్నయవేమ • ధరణిపతికి
రాజనందనరాజ • రాజాత్మజులు సాటి; తలఁపనన్నయవేమ • ధరణిపతికి
రాజనందనరాజ • రాజాత్మజులు సాటి, తలఁపనన్నయవేమ • ధరణిపతికి

గీ. భావభవభోగసత్కళా • భావములను, భావభవభోగసత్కళా • భావములను
భావభవభోగసత్కళా • భావములను, భావభవభోగసత్కళా • భావములను.

సీ. మేఁకతోఁకకుతోఁక • తోఁకమేఁకకుమేఁక, మేఁకతోఁకకుతోఁక • తోఁకమేఁక
మేఁకతోఁకకుతోఁక • తోఁకమేఁకకుమేఁక, మేఁకతోఁకకుతోఁక • తోఁకమేఁక
మేఁకతోఁకకుతోఁక • తోఁకమేఁకకుమేఁక, మేఁకతోఁకకుతోఁక • తోఁకమేఁక
మేఁకతోఁకకుతోఁక • తోఁకమేఁకకుమేఁక, మేఁకతోఁకకుతోఁక • తోఁకమేఁక
మేఁకతోకతోఁకతోకతోఁకతోఁకమేఁక, మేఁకతోకతోఁకతోకతోఁక తోఁకమేఁక
మేఁకతోకతోఁకతోకతోఁకతోఁకమేఁక, మేఁకతోకతోఁకతోకతోకతోఁకమేఁక

— ♦ మాణిక్యము—గుణవంతుఁడు ♦—

గీ. ఘనమణీ నీవు సద్గుణ♦గౌరవముల, మూఢుఁడగువాఁడు నిరసించు ♦ నంతమాత్రఁ
బ్రాజ్ఞులగువారిచే మెప్పు♦బడయకుండె, ధరణీంద్రులు శిరములఁ ♦ దాల్పకుండె?

— ♦ గుడ్డికొంగ—కుకవి ♦—

గీ. రమ్యతరమూర్తులగుసర్వ♦రత్నములను, దంబు మీఱెడు రత్నాక♦రంబులోన
నత్తగుల్లల నేరుసీ♦ యత్నమునను, గోరె దేమందు నిను గుడ్డి♦కొక్కిరాయ.

— ♦ కాగితపుబుట్ట—దుర్మార్గగామి ♦—

గీ. సత్పథము నొంది తిన్నగాఁ ♦ జనెడు నీవు, వక్రగతియును జంచల♦త్వంబు నిప్రడు
గలుఁగఁజేయుట కేతట్టు♦గాలి వచ్చె, క్రితుల కపకీర్తి వుట్ట కా♦గితపుబుట్ట.

— ♦ తోఁకబుట్ట—లంచముగొను కూటసాక్షి ♦—

గీ. పచ్చనగుమంచిమామిడి♦పండ్లు దెచ్చి, కడుపునిండింతురని యెంతు ♦ గౌరవముగఁ
బిదప నీనోట గడ్డిని ♦ బెట్టుచుంద్రు, నీకు సిగ్గింత లేదసే ♦ తోఁకబుట్ట.

— ♦ గాలిపడగ—ధనగర్వముగలవాఁడు ♦—

గీ. ఘనమహోన్నతపదవిని ♦ గంటి ననుచు, నెగిరిపడుచుంటి వయ్యయో ♦ బిగువుఁజూపి
కలితసద్గుణభంగంబు♦ కలుగునపుడ, కాంచెద వధోగతి వడిగ ♦ గాలిపడగ.

— ♦ చెప్పులజోడు—స్నేహముగొను పరోపకారి ♦—

ఉ. ఖ్యాతిగ ముండ్లతో వెలయు ♦ బాటలఁ బాదము లంటి దంటవై
రాతిరియున్ బవల్ జనుల ♦ రక్షణఁ జేసెదు మేరమీఱి బల్
ఘాతకవృత్తి పైకొనెదు♦ వారల గర్వ మణంతు మేల్ బళీ
భూతలమందు స్నేహమును♦ బొంది చరింతువు పాదరక్షకా.

— ♦ అగ్గిపుల్ల—మంచిపరోపకారి ♦—

చ. అలపరదేశముల్ దిరుగు♦ నందఱు నిన్ దరిఁజేర్చు కొంద్రు చు
ట్టలు గొని కాల్చువారలు చ♦టాలున నిన్ గ్రహియించికొంద్రు పి
ల్లలుగల తల్లు లెల్ల నిను ♦ లక్ష్య మొనర్తు పరోపకారివై
విలయము నీవు జెందుచున ♦ వెల్గొనరించెద వగ్నికాండమా.

— ♦ టెలిగ్రాంతీగె—దేశవార్తలు తెలుపువాఁడు ♦—

చ. మతిమతివై విదేశగుల♦ మాటలు వీరికి వీరివార్త లం
చితగతి వారికిన్ మితిగ ♦ శీఘ్రముగాఁ జెవినించి డెందమా

లోఁ దపింత మొందఁ జేసె దహా♦హా మహిమోన్నతి గాంచు నీదు సం
గతి శ్రుతిసమ్మతంబగు జ♦గంబున లోహలతామతల్లి కా.

—♦ పలుకా—నిరతానందకారి ♦—

మ. జల మనలంబునుం బొగయుఁ ♦ జాల సువాసనలీను గాలియుం
గలిగి ధ్వనిం జెలఁగి కడు♦గర్జిలుటన్ ఘనసామ్య మొందియుం
గలితవిచిత్రలీలఁ గల♦కాలము మోదరసం బొసంగెడా
వలనుగ నీదు సేవ గొను♦వారికి వారక ధూమనాళికా.

సీ. పక్షివర్యుండు పరగుఁ బం♦చాక్షరముల, వాని తల దీయ క్షుద్ర దే♦వత జనించు
దానితలఁదీయఁ దక్కుడ♦జానుమీఱు, దానితలదీసిచూడఁగా ♦ దనరు నృపతి.

(క, పో, త, రాజా.)

గీ. చనినవెనుకను రాకుండు♦జంట లెవియొ, వచ్చిననుపోవకుండు వ్య♦వస్థ లెవియొ
మరల వచ్చుచుఁ బోవునా♦మహిమ లెవియొ, తెలియఁ జెప్పుము తేటగఁ♦ దెలియభువిని.

(కీర్తి, అపకీర్తి, పుణ్యము, పాపము, కలిమి, లేమి.)

గీ. ఇంట నుండును నెప్పుడు♦నెవ్వి యెవియొ, వెంట నుండును నెవ్వియో♦వేఱు గాక
తప్పకను జెప్పవలయును ♦ తత్క్షణంబ, విమలమతులార విజ్ఞాన♦విబుధులార.

(కలిమి, లేమి, పుణ్యము, పాపము.)

క. బావయు మఱఁదింగని యీ♦యావులలో నొకటితెమ్మ ♦ యనఁగా నపుడే
యావని యడిగినవాక్యము, గావలయున్ భావ లైదు♦గా నొకపదమున్.

ఏ	రమ్మ	మహారాష్ట్రభాషలో
ఆవు	రమ్మ	తురకభాషలో
రా	రమ్మ	తెనుఁగుభాషలో
బా	రమ్మ	కన్నడభాషలో
వా	రమ్మ	అరవభాషలో

(ఏఆవురాబావా.)

ఆ. మామిడేల పూచు♦మండువేసంగిని, బాలుఁ డేలఁ బోయెఁ ♦ బసులవెంట
వకనికింద నొకరు ♦ వంగినపనియేమి, మూటి కొకటె మాట ♦ ముద్దుకృష్ణ.

(కాయకే)

క. వృక్షము మూఁ డక్షరములు, తక్షణమున మధ్య గురువు ♦ తగ్గించినచో
పక్షియగు వర్తమానము, నీక్షించుము దీనిపేరు ♦ నెద్దియొ చెప్రమా. (నేరేడు)

ఆ. మూఁడుతలలముసలి, మూతిపండ్లును లేవు, లేవఁ బట్టుకొనిన ♦ లేవ లేదు
కాలవశముచేత ♦ గట్టులు భక్షించు, దీని భావ మేమి ♦ తిరుపతేశ.

(పొయ్యి)

క. ఉడికియు నుడకని దొక్కటి, వడి నుడికిన దొకటి యుచ్చ ♦ పచ్చికొకటియున్
గడు నమల నంద మౌనది, వడి దీనిని జెప్పవలయు ♦ వరసరసు లిలన్.

క. శిల వృక్షలతలఁ బుట్టిన, చెలియలు ముగ్గురను గూడి ♦ చిడిముడిపడుచున్
తలవాకిట రమియింతురు, సలలితముగ దీని నెఱుఁగు ♦ సరసులు గలరే.

(తాంబూలము)

మ. కదళిం దోఁచె సనాళపద్మ మటు గా♦కాచంద్రుఁడుం బండె నం
దొదవెం గోకనదంబు గానఁ బొడమునే ♦ బ్రొస్వత్కళిందాత్మజా
నది యవ్వాహిని మేరు వెక్కఁ గగనాఁ♦తోర్వర్ణియై పాఱఁగా
నది యేఁ జూడ మహాత్మ యో ప్రియవయ♦స్యా! జాలి గూరె స్మరిన్.

మ. పొరుగూరన్ విభుఁ డుండి వేడ్క లలరం ♦ బుత్తెంచు నాభూషణో
త్కరముల్ నెచ్చెలి తెచ్చియిచ్చుటయుఁ గాఁ♦తా తత్స మీక్షించి య
బ్బుర మందెన్ గొనియాడెఁ బట్టె వగచెన్ ♦ బోఁ ద్రోచె పేవించె నా
భరణాంబుల్ వివరింపుఁడీ సుకవు లీ♦భావోదయస్థానముల్.

మ. రమణుం డున్న యెడాటకున్ సఖియు చే♦ రంజిల్లు పుష్పాళి స
ద్విమలంబైన పసిండి పెట్టె నిడి వి♦స్తీర్ణంబుగా దానిపైఁ
గ్రమ మొప్పన్ ఫణి చండికాధవు జగ♦త్ప్రాణోద్భవున్, సంపఁగిన్,
సుమబాణాంగి లిఖించి పంపె మదిలోఁ ♦ జోద్యంబు రెట్టింపఁగాన్.

ఉ. నూతనకేళిబాలిక మ♦నోగతలీలలఁ గేళి సల్పఁగా
నాతల మోఁపుఁ జేర్చి విభుఁ♦డన్యవిచారముఁ జేయుచుండఁగా
నీతరళాక్షి నవ్వి సగ♦మైనిన సింహపుఁ గొల్ల నేనుఁగున్
నాతిఁ లిఖించి చూపె నిజ♦నాయకుఁ డాచెలి మెచ్చ నంతటన్.

ఉ. నూతిజలంబులోనఁ బడి♦నాలుశిరంబులు యెద్దు మేయఁగా
నాతిపయోధరంబుతుద ♦ నల్లన వెన్నెల గాయుచుండఁగాఁ
గోతికి పిల్లికూనకును ♦ ఘోరపుయుద్ధము గూడుచుండఁగా
నేతపుకొమ్మమీఁద నొక♦యేనుఁగు సింహము వేఁట లాడఁగన్. 4572

చ. సమరతి సేయువేళఁ బతి ♦ సంభ్రమ మంతయుఁ జూచి సిగ్గునం
గుముద మనంబులోని తన♦కోర్కె బయల్పడఁ దెల్ప లేకఁ దాఁ
గమలదళంబులో నిడిన♦కస్తురిచే లిఖియించి చూపె నా
రమణి కుచంబుమీఁద నొక ♦ అంపము, కత్తిని, రాజహంసికన్.

—♦ హిందుస్తానీ సంస్కృతం తెనుఁగుపద్యశ్లోకములు ♦—

తుమారాజవానుల్ హమారే గ్రహారే, కదాపీహదంగాసజాసేయకుండవ్
హుకుంవీయతానొస్నిహ కాంచాపిదద్యా, శ్లోదాతేము దేస్తాత్సదాజంగళీకా.
సలం లేదు బిల్కుల్ కలంబంద్ హోల్ సాల్, అలంమోదు గాకుల్ క్వచిత్తైమమాకుల్
అవుర్ కోయకొంపల్ మరీమాలకొంపల్, హాయేముల్లికంపల్ హమారేగ్రిహారే.

శా. అంతా తిర్మలయాత్రకంచు జనడం ♦ యాళ్వారుకోనేటిలో
నెంతో వేడుక మంగళిన్ బిలువడం ♦ నెత్తంత దిగ్గొగ్గడం
అంతం బోడగవేగనచ్చటికిజీ♦యంగారు వేంచేయడం
పంతంబొప్ప భుజాలు గాల్చి చడం ♦ బాగాయె సన్మంగళం.

శా. అప్పంభొట్లుదయాన మేలుకొనడం ♦ యందర్ని తాఁబిల్వడం
పప్పన్నానికి బోదమంచు జనడం ♦ పల్గోసులూరుండడం
తిప్పల్ సందున దొంగలడ్డపడడం ♦ దిట్టంగ జ్రోడించడం
చెప్పుల్ గుడ్డలు చెంబు వో కెలివడం ♦ చీవాట్లు సన్మంగళం.

స మ స్య లు

సమస్య:—ఎలుకలు తమ కలుగులోని కేనుఁగు నీడ్చెన్.

క. ఇలలో నిద్దఱురాజులు, మలయుచుఁ జతురంగమాడి ♦ మాపటివేళం
జలమెత్తి మఱచిపోయిన, నెలుకలు తమకలుగులోని ♦ కేనుఁగు నీడ్చెన్.

సమస్య:—కుంజరయూధంబు దోమ కుత్తుక జొచ్చెన్.

క. గంజాయి త్రాగి తురకల, సంజాతులఁగూడి కల్లు♦చవిగొన్నావా
లంజలకొడకా! యెక్కడి, కుంజరయూధంబుదోమ♦కుత్తుక జొచ్చెన్.

క. రంజనచెడి పాండవు లరి♦భంజనులై విరటుఁగొల్వఁ ♦ బొల్పడిరకటా
సంజయ! విధి నేమందును, కుంజరయూధంబుదోమ♦కుత్తుక జొచ్చెన్.

సమస్య:—కాకికి శునకంబు కల్గి కాటుకఁ దీర్చెన్.

క. ప్రాకటవికారయుగునొక, కోకస్తనితిలకమిడియెఁ ♦ గుంకుమతోడన్
భీకరతరముఖమున నొక, కాకికి శునకంబు కల్గి ♦ కాటుకఁ దీర్చెన్. 4680

సమస్య:—కప్పురు సంపెంగనూనె కావలె వేగన్.

క. ఇప్పగమే లెదుపార్థివుఁ, డిప్పుడు నీతావు కనిచె నిదిగో నర్ఘ్యా
తెప్పున నంగడితలుపులు, కప్పురు సంపెంగనూనె కావలె వేగన్.

సమస్య:—వైదికునిచేతి విడె మాయె వనిత బ్రతుకు.

గీ. పడుచుఁదనమునఁ బెనిమిటి పరులఁ గూడి, వారకాంతలతోఁ గూడి చేసికొన్న
ముచ్చటలచేతలలితాంగి మూర్ఛఁ జెందె, వైదికునిచేతివిడె మాయె వనిత బ్రతుకు.

సమస్య:—సరసము లాడుచుండునది చక్కని వీరపతివ్రతే కదా.

చ. పురుషుని నిద్రపుచ్చి సరి ప్రొద్దున లేచి గృహంబు వెల్వడం
బరుగునఁ బోయి పాడుగుడి పంచలలో విటకానితో డుతన్
స్థిరమతిలేకఁ గూడి యతి శీఘ్రమె యింటికివచ్చి భర్తతో
సరసములాడుచుండునది చక్కనివీరపతివ్రతే కదా.

సమస్య:—ఇంకన్ గస్తురిబొట్టు పెట్టుకుము తన్వీ ఫాలభాగంబునన్.

శా. పంకేజానన నేటిరేయి వినుమా ప్రాచీనభాగంబునం
శంకాతంకములేక షోడశకళా సంపూర్ణుఁడౌ చంద్రునిం
బొంకంబార్చెదనంచు రాహువెలమిన్ బొంచుండియున్నాఁడు నీ
వింకన్ గస్తురిబొట్టు పెట్టుకుము తన్వీ! ఫాలభాగంబునన్.

సమస్య:—గాడిద యేడిచెఁ గదన్న ఘనసంపన్నా.

క. ఆడినమాటకుఁ దప్పిన, గాడిదకొడుకంచుఁ దిట్టఁగా విని యయ్యో
వీఁడా నాకొడుకని, గాడిద యేడిచెఁ గదన్న ఘనసంపన్నా.

సమస్య:—చెలువుగ రామలక్ష్మణులు సీతకుఁ దమ్ములు శంభుఁ డన్నయున్.

చ. అలర గణింపఁ బంక్తిరథునాత్మజు లెవ్వరు? మైథిలుండు నే
లలనకుఁ దండ్రి మన్మథుని బావు శరంబులు నేవి, యంబికా
చెలువుని నామ మెద్ది మఱి పేరికి శౌరియు నేమి కావలెన్
జెలువుగ రామలక్ష్మణులు సీతకు దమ్ములు శంభుఁ డన్నయున్.

సమస్య:—కుందేటిని కోడిపిల్ల గుటుకున మ్రింగెన్.

క. చందనగంధులు మువ్వురు, మందారపుఁదోఁటలోన మాపటియుపవనం
దండందద పూలు గోయఁ గుందేటిని కోడిపిల్ల గుటుకున మ్రింగెన్.

సమస్య:—నిప్పున నొక చేరెడంత నెత్తుగ గారెన్.

క. కుప్పించి వెలుఁగు దూఁకిన, గొప్పగు ములు నాటె నాకు కోమలి వేగన్
ఉప్పుఁ గొనిరావె శీతము, నిప్పున నొక చేరెడంత నెత్తుగ గారెన్.

సమస్య:—ఉత్తరమున భానుబింబ ముదయం బయ్యెన్.

క. అత్తరిఁ దూరుపు పడమరఁ, జిత్తరువు లిఖించి నిదురఁ జెందితి నౌరా
చిత్తరువు వ్రాయఁ బోవలె, నుత్తరమున భానుబింబ ముదయం బయ్యెన్.

సమస్య:—గుండ్రాతికి కాళ్లు వచ్చి గునగున నడచెన్.

క. ఉండ్రాని యడవిలోపల, గుండ్రాయై యున్న యాట్టి కోమలిపైఁ గో
దండ్రాము పదము సోఁకిన, గుండ్రాతికి కాళ్లు వచ్చి గునగున నడచెన్.

సమస్య:—కమ్మలు మోకాళ్లు దాకి ఘలుఘల్లు మనెన్.

క. కొమ్మను సుదతుం డప్పుడు జవమ్మున నీలోత్పలముల వడి వేయంగా
సొమ్మసిల్లి మోము వంచిన, కమ్మలు మోకాళ్లు దాఁకి ఘలుఘల్లు మనెన్.

సమస్య:—చట్రాతిని నార దీయ చయ్యన వచ్చున్.

క. ఇట్రారయుక్తి చెప్పెద, పట్రా యిది తాటిపట్టు పదిలముతోడన్
కొట్రా నీభుజశక్తిని, చట్రాతిని నార దీయ చయ్యన వచ్చున్.

సమస్య:—భల్లూకముకడుపులోన భానుఁడు గ్రుంకెన్.

క. అల్లంతప్రొద్దు కాడను, విల్లందుక వేఁటకాడు వేయఁ దొడంగెన్
జిల్లంపకోలదిక్కును, భల్లూకముకడుపులోన భానుఁడు గ్రుంకెన్.

సమస్య:—చుక్కలలో నొక్క నక్క సుడివడఁ దిరిగెన్.

క. చక్కఁగ గోవర్ధనగిరి, నక్కజముగఁ గృష్ణుఁ డెత్తె నావులకొఱకుం
గ్రక్కున గిరి మిన్నందినఁ, జుక్కలలో నొక్క నక్క సుడివడఁ దిరిగెన్.

సమస్య:—చందురులో నిల్చి నేలచంగలి మేసెన్.

క. కందర్పహరుఁడు నరుఁడును, బందికినై పోరిపోరి పరిపరిగతులన్
గ్రిందైన హరుని జూటపుఁ, జందురులో నిల్చి నేలచంగలి మేసెన్.

సమస్య:—కప్పను జూడంగఁ బాము గడగడ వణఁకెన్.

క. కుప్పున గావలి గాయఁగఁ, జెప్పులు గట్టియును బూని శీఘ్రముతోడన్
జప్పుడు సేయుచుఁ జను నెం, కప్పను జూడంగఁ బాము గడగడ వణఁకెన్.

సమస్య:—విపరీతపు పులుసుకూర విస్తరి మ్రింగెన్.

క. అపహాసపులేతాకుల, విపరీతపుబ్రాహ్మణుండు విస్తరి గుట్టెం
జపలాక్షి వండిపెట్టెను, విపరీతపు పులుసుకూర విస్తరి మ్రింగెన్.

సమస్య:—చూతుమె లవుడా యటంచు సుందరి పలికెన్.

క. ఖ్యాతిగల రామచంద్రుఁడు, చేతోమోదంబుతోడఁ జెలఁగుచు నెంతేఁ
బ్రీతిగ నిటఁ జనుదెంచినఁ, జూతుమె లవుడా యటంచు సుందరి పలికెన్.

సమస్య:—నిను నిను నిన్ను నిన్ను మఱి నిన్నను నిన్నను నిన్ను నిన్నునన్.

చ. అనిలజ! జాంబవంత! కమ♦లాప్తతనూభవ! వాయుపుత్త్ర! యో
పనస! సుషేణ! నీల! నల♦భానుసులుండగ రాఘవేంద్రుఁ డ
ద్దనుజపురంబు వే గెలువ ♦ దైత్యులఁ జంపఁగ వేగ రమ్మనెన్
నిను నిను నిన్ను నిన్ను మఱి♦నిన్నను నిన్నను నిన్ను నిన్ననున్.

చ. అనఘసురాపగాతనయ ♦ యర్కతనూజ! విచిత్రవీర్యనం
దన! గురుపుత్త్ర! ద్రోణ! కృప♦నాగపురీశ్వర! దుస్ససేన! ర
మ్మనుమనె రాజనాయకుఁ డ♦యాత్మజుఁ డిప్పుడు చేయఁ బూని తా
నిను నిను నిన్ను నిన్ను మఱి♦నిన్నను నిన్నను నిన్ను నిన్ననున్. 46600

చ. అనఘసురేశ! వాయుసఖ ♦ యర్యమనందన! రాక్షసేంద్ర! యో
వననిధినాథ! గంధవహ ♦ వైశ్రవణా! నిటలాక్ష! తాను ర
మ్మనుమని చెప్పె మాధవుఁడు ♦ మాయని పెండ్లికి మిమ్ము నందఱిన్
నిను నిను నిన్ను నిన్ను మఱి ♦ నిన్నను నిన్నను నిన్ను నిన్ననున్.

సమస్య:—విధవాగమనంబు మిగుల వేడుక సేసెన్.

క. అధికారిదర్శనేచ్ఛా, గ్రధితుఁడనై సుళకునంబుఁ ♦ గాంక్షించఁగ నా
కధికఫలప్రద యగుచును, విధవాగమనంబు మిగుల♦వేడుక సేసెన్.

సమస్య:—కన్నకుమారుండు మగఁడు గాఁగ వరించెన్.

క. అన్నన్న రాధ సొగసున, కెన్నికయగు మగఁడులేమి ♦ హేలాగతిచే
నన్నయగు నందగోపుఁడు, కన్నకుమారుండు మగఁడు♦గాఁగ వరించెన్.

సమస్య:—రతిరాజగృహంబుమీఁద రవి యుదయించెన్.

క. అతివల మొగ మెఱుఁగక యీ, గతి నతి రతి వాంఛ దగిలి ♦ గన్నసుఖములన్
మతిఁ దలఁపవు లే లెమ్మిఁక, రతిరాజగృహంబుమీఁద ♦రవి యుదయించెన్.

సమస్య:—భూమాకుచమండలంబుభస్మంబాయెన్.

క. కామాతురుఁడై జంగము, ప్రేమంబున భూతి నలఁది ♦ ప్రియ నలగంగాఁ
గామించి కౌఁగిలించిన, భూమాకుచమండలంబు ♦ భస్మం బాయెన్.

సమస్య:—ఆణిముత్యంబు మీసమం దమరియుండె.

గీ. చంద్రశేఖరుఁ డొకనాఁడు ♦ శైలపుత్త్రి, యధరబింబముఁ జుంబించు♦నవసరమున
గిరిజ నాసాగ్రమందున♦మెఱయుచున్న, యాణిముత్యంబు మీసమం♦దమరియుండె

సమస్య:—కన్నులలోఁ జన్ను లమరెఁ గాంతామణికిన్.

క. చిన్నవి రథసుకంబులు గొని, చెన్నలరఁగ బెస్తవారి ♦ చిన్నది రాఁగాఁ
బన్నుగ లొమ్మునఁగల వల, కన్నులలోఁ జన్ను లమరెఁ ♦ గాంతామణికిన్.

సమస్య:—కన్నెతికము చెడక మున్నె గర్భం బాయెన్.

క. చిన్నది పన్నుగ డేండ్లది, యెన్నఁడు రతికేళిసుఖము ♦ నెఱుఁగక మునుపే
వెన్నున తామర పుట్టెను, కన్నెతికము చెడక మున్నె ♦ గర్భం బాయెన్.

సమస్య:—కామినికుచమధ్యమందు గరుడుం డాడెన్.

క. చేమంతిచెట్టుక్రిందను, భామామణి నిదుర బోవఁ ♦ బయ్యెదజాఱిన్
రోమావళి పామో యని, కామినికుచమధ్యమందు ♦ గరుడుం డాడెన్.

సమస్య:—గుఱ్ఱానికి రెండు కాళ్లు కోడికి వలెనే.

క. మఱ్ఱాకుఁ బాన్పుగాఁ గొని, బొఱ్ఱను బ్రహ్మాండపంక్తిఁ ♦ బూనిన ముద్దుం
గుఱ్ఱఁడ విను వన్నెల గుహా, గుఱ్ఱానికి రెండుకాళ్లు ♦ కోడికి వలెనే.

సమస్య:—భార్య బిడ్డలు శ్రీరామభద్రునకును.

సీ. రావణుని సంహరించియు ♦ రాజ్యమునకు, నంగనను గూడి యభిషిక్తుఁ ♦ డై వెలుంగ
హార మిచ్చిరి ప్రేమతో ♦ హరునిముద్దు, భార్య బిడ్డలు శ్రీరామ ♦ భద్రునకును.

సమస్య:—గుత్తపుతాపుతారవికకుట్టు పటుక్కున వీడె నింతికిన్.

ఉ. అత్తఱిఁ జిత్తజుండు విర ♦ హాంగనలం గవలింప నిత్తువి
ల్లెత్తి ధనుర్గుణంబు మెఱ ♦ యించి నిశాతవినూతనప్రసూ
నోత్తమబాణపఙ్క్తిఁ గుచ ♦ యుగ్మము బాఁటునఁ దాఁక నేసినన్
గుత్తపుతాపుతారవిక ♦ కుట్టు పటుక్కున వీడె నింతికిన్.

సమస్య:—మార్తాండుం డపరాద్రిఁ గ్రుంకె నదిగో మధ్యాహ్నకాలంబునన్.

శా. కీర్తింపందగు రామసాయకమహా ♦ గ్నిజ్వాల శుంభన్నిశా
వర్తి న్రావణుఁ గాంచి నారదుఁడు దే ♦ వాధ్యక్షుతోఁ బల్కెన
ట్లార్తిం జెందమిముం జయించెఁగద ము ♦ న్నత్యుగ్రుఁడై దైత్యరా
డ్మార్తాండుం? డపరాద్రిఁ గ్రుంకె నదిగో ♦ మధ్యాహ్నకాలంబునన్. 4612

సమస్య:—అక్కా రమ్మనుచు మగఁడు నాలిం బిలిచెన్.

క. రక్కసివలె నేప్రొద్దును, మెక్కుచుఁ దిరిగెదవు కాలి ♦ మెట్టున నిన్నుం
గుక్కక మానను దసినీ యక్కా రమ్మనుచు మగఁడు ♦ నాలిం బిలిచెన్. 4613

సమస్య:—రారా తమ్ముఁడ రార యన్న యనె నా రాజాస్య పాంథేశ్వరున్

శా. గారాబల్లుఁడు సర్జునుండు శ్వశురాగారంబునందుండఁగా
నీరేజాస్య సుభద్ర వచ్చి యతనిన్ వీక్షించి వెన్నున్ గనన్
బారింజొచ్చెను సత్యభట్టుకొనియిం పారంగ నయ్యర్జునున్
రారా తమ్ముఁడ రార యన్న యనె నా రాజాస్య పాంథేశ్వరున్. 4614

సమస్య:—తోఁచు నడంగు వెండియును దోఁచు నడంగు మెఱుంగు చాడ్పునన్

ఉ. తోఁచకపట్టితెమ్మనుచుఁ దొయ్యలి వేఁడిన వెంట నంటి శేఁ
జాఁచుచు మెల్లమెల్లఁగను జాడల జాడల నాశలాశలన్
నాఁచుక వచ్చు శామరము నాయది ముందఱ మాయలేడి తాఁ
దోఁచు నడంగు వెండియును దోఁచు నడంగు మెఱుంగు చాడ్పునన్.

ఉ. పేఁచమడంచి రాఘవ కపిప్రవరాదులు వాల్మగంటిమ
న్నేఁచఁగఁ మిన్ను మన్ను దిశ లెచ్చటి వచ్చటఁ గాలఁగా రవిన్
గాఁచు శరాగ్నికీలల జగంబులు ఘూర్ణిల నింద్రజిత్తు తాఁ
దోఁచు నడంగు వెండియును దోఁచు నడంగు మెఱుంగు చాడ్పునన్.

ఉ. పూఁచినమాటపట్లఁ దలపోయఁగలేక మనోభవుండు ప్రే
రేఁచ గణాలువాలుఁగను రెప్పలనార్పక చూడఁగాఁ మనం
బాఁనఁగలేనియట్టిత్రిపురారిపురఃస్థలి శౌరి నారియై
తోఁచు నడంగు వెండియును దోఁచు నడంగు మెఱుంగు చాడ్పునన్.

సమస్య:—కుటిలాలక యెడమకన్ను కుడికన్నాయెన్

క. నిటలమున నీవు దాల్చిన, పటుతరకస్తూరిరేఖ బహుగతి రతిచే
నటునిటు జాఱిన చెమటకుఁ, గుటిలాలక! యెడమకన్ను కుడికన్నాయెన్.

సమస్య:—ప్రాఁతరలో సూర్యుఁ డుదయ పర్వత మెక్కెన్

క. ఈతిచేఁ గాపులఁ బిలువుఁడి, రాతిరిప్రొద్దెల్ల జాత రాయెను ధాన్యం
బాతురముగఁ బోయింతము, ప్రాతరలో సూర్యుఁ డుదయపర్వత మెక్కెన్.

సమస్య:—బడబానలపంక్తిమీఁదఁ బచ్చిక మొలిచెన్

క. [illegible] విలయా ప్రనానల్
[illegible] బచ్చిక మొలిచెన్. 4620

సమస్య:—వర్షాకాలము వచ్చె గ్రీష్మమువలెన్ వైశాఖమాసంబునన్.

శా. హర్షం బెట్లగు? కృష్ణదేవుఁ డిటకై యాజ్ఞాపి! రాఁడాయె సా
మర్థ్యాహంకృతిఁ జంద్రుఁ డేచుతిటి భీ♦మోష్ణప్రభామోగ్రదు
ర్ధర్ష క్రూరనిశాతఘాతనవధూ♦మైత వార్తితబాణావళీ
వర్షాకాలము వచ్చె గ్రీష్మమువలెన్ ♦ వైశాఖమాసంబునన్.

సమస్య:—వక్త్రింబుల్ పది కన్ను లైదు కరముల్ వర్ణింపఁగా వే యగున్.

శా. ఈక్త్రిప్రాసము కష్టమౌననుచు మీ♦రింతేసి వా గాడఁగా
వాక్త్రిసంబని సత్కవీశ్వరులతో♦నల్ గావు నేఁ జెప్పెదన్
దిక్త్రిరాతికిఁ బార్వతీశ్వరులకుం ♦ దిగ్మప్రభారాశికిన్
వక్త్రింబుల్ పది కన్ను లైదు కరముల్ ♦ వర్ణింపఁగా వే యగున్.

సమస్య:—రండాగమనంబుఁ జేయ రమ్యంబ యగున్.

క. కుండినపురమున రుక్మిణి, చండికకుం బూజ సలుప♦సమయంబున కా
యండజవాహను దోడ్కొని, రం డాగమనంబుఁ జేయ ♦ రమ్యంబ యగున్.

సమస్య:—సుగ్రీవుని యొడమ కాలు శునకము గఱచెన్:—

క. అగ్రిరపుసడివీథిని, నిగ్రహముగ బొమ్మలాట ♦ నేర్పుగ నాడెన్
విగ్రహము లెత్త మఱచెను, సుగ్రీవుని యొడమకాలు ♦ శునకము గఱచెన్.

సమస్య:—మతిలేనినరుండు మిగుల మన్నన నొందున్:—

క. హిత మాచరించువారికి, హిత మొనరించుచును సుజన♦హితుఁ డగుచును దు
ష్కృత మెప్పుడుఁ జేయనుస,స్మృతిలేనినరుండు మిగుల♦మన్నన నొందున్.

సమస్య:—అస్ఖలితబ్రహ్మచారి కార్గురు పుత్రుల్.

క. శస్త్రాప్రాసము దుష్కృత, మస్ఖలనతనీయఁ దగును ♦ మది సుకవులకున్
నస్ఖలితలై గుహుండగని, రస్ఖలితబ్రహ్మచారి ♦ కార్గురు పుత్రుల్.

సమస్య:—భూమీశా నరులకాళ్లు భోజన మయ్యెన్.

క. చీమలకాళ్లేలావున సామజములకాళ్లుచాల ♦ సన్నం బయ్యెన్
భామలకాళ్లేనుల్కన, భూమీశా నరులకాళ్లు ♦ భోజన మయ్యెన్.

సమస్య:—మాసానకు మూఁడుకాళ్లు మానవనాథా.

క. ఏసీమ వెదకి చూచిన, నేసానకు నైన గాళ్లు ♦ యెక్కువ గలవా
మాసాన కెన్ని కాళ్లో, మాసానకు మూఁడు కాళ్లు ♦ మానవనాథా. 4628

సమస్య:—పట్టాపన విడెము సేయ మనసాయెం గదే.

క. కొట్టన్నము ఘృతయుతంబును, బట్టెపెరుగు నూరుఁగాయ ♦ పచ్చడితోనే
జిట్టున భుజియింపంగా, పట్టాపన విడెము సేయ ♦ మన సాయెం గదే.

సమస్య:—కామిగాఁడు మోక్షకామి గాఁడు.

సీ. నిపుణత్వమున శాస్త్ర ♦ నీతి మెఱుంగక, నేల నేలెడు వాఁడు ♦ నేలగాని
సంగీత సాహిత్య ♦ సరసల నెఱుఁగక, కృతిఁ జెప్పు వాఁడు దుః ♦ ష్కృతుఁడు గాని
కుశలుఁడై యింటను ♦ కోరికల్ దీర్పని, పెనుదొరతనమందు దు ♦ ష్టుఁడుఁ గాని
మాధవ శ్రీపాద ♦ మగ్నతఁ జెందక, ముక్తిఁ గోరెడు వాఁడు ♦ రక్తిఁ గాని

ఆ. అతిదయాభిషక్తి ♦ యతులితమగు యుక్తి, యంగనానురక్తి ♦ యచలశక్తి
పరతఁ గాంచకున్నఁ ♦ యతి గాఁడు, కవి గాఁడు, కామి గాఁడు మోక్ష ♦ కామి గాఁడు.

సమస్య:—అందటి కంద జేరుటయు నందటి కందని యంద అందరే.

ఉ. కొందఱు పార్థు పెక్కుములు ♦ కొందఱు కాలుని వాహనంబులుం
గొందఱు భైరవేశ్వరుని ♦ గుఱ్ఱము లీశ్వర వాహనంబులన్
గొందఱు కృష్ణజన్మమున ♦ గూసిన ధన్యులు గాన నిందులో
నందటి కంద జేరుటయు ♦ నందటి కందని యంద అందరే.

సమస్య:—కుక్కవో! నక్కవో! ఫణివో! క్రోతివో! పిల్లివో! భూతపిల్లివో!

ఉ. తక్కక రావు సింహవసు ♦ ధాధిపుఁ డర్థుల కిచ్చు మన్నహో
దిక్కుల లేని కర్ణుని ద ♦ ధీచిని ఖేచరు పేర్పు మాని యిం
పెక్కిన కామధేను వ ♦ శింబ్రగుల నెన్నెద వేమి యాచకా
కుక్కవో! నక్కవో! ఫణివో ♦ క్రోతివో! పిల్లివో! భూతపిల్లివో.

సమస్య:—గోలకొండ, మాలముండ, పూలదండ, కొత్తకుండ.

గీ. ఓయి ధృతరాష్ట్ర నీకొడు ♦ కుత్తగోల, కొండవిధ మాలముండఁ గృ ♦ ష్ణుండు గాఁచి
పాండుసూనుల గెల్పించు ♦ పండ యగుచు, నుదరమునఁ బూలదండ చే ♦ కొత్తకుండ.

సమస్య:—గుమ్ము, బుస్సు, తింగు, బొణుంగు. (మొల్ల)

సీ. అనిలాభిహతి దక్షి ♦ ణావర్త శంఖంబు, గుంభితంబై కేల ♦ గుమ్మురనఁగ
గొడుగయి తలచుగాఁ ♦ బడగలొక్కెడఁ దట్టి, భుజగాధిపతి మీఁద ♦ బుస్సురనఁగ
చలచి నిబ్బరముగాఁ ♦ బలితెంచు ఖగరాజు, ఱెక్కగాడ్పులు మింట ♦ తింగురనఁగ
దొంతి బ్రహ్మాండపం ♦ క్తులు బొజ్జలోనుండి, జెణఁకియొక్కొక మాఱు ♦ బొణుఁగురనఁగ

గీ. కూకకనుచూపుమేరకుఁ ♦ గోకవిసరి, వెఱపు వెఱవకు వెఱవకు ♦ వెఱవ కనుచు
నడ్డవడి వచ్చి గజరాజు ♦ నొద్ద వ్రాలె, నార్తరక్షాచణుండు నా ♦ రాయణుండు.

వ్యవహారపద్ధతి.

క. ఇరువదియేడులు దనపాల, నొకఁడు గుడుచుచునికిఁ దెలిసియు నన్నియునాఁడా
దొరలక యున్నని యియ్యఁ దత్పరిభోగము విడిచినతని పాలై పోవున్. 4685

క. పదియేఁడులు తనధన మొరుఁ, డెదురం గుడువంగఁ జూచి యెన్నండైనన్
ఇది నాధన మనఁడేనియుఁ, బదఁపడి తాఁ దొడవు సేసి ఫలహానియగున్.

ఆ. తండ్రితోడఁ గొడుకు ధరణీశుతో బంటు, పురుషుతోడ భార్య గురునితోడ
శిష్యుఁ డోటలేక చేసి సైఁబడి సభఁ, బాడి యాడఁ జనుట పాడి గాదు

సీ. తనదండము వ్రేయఁ దగదని యెఱిఁగియు, నన్యాయమున గురుఁ డడిచెనేని
తనతాతవృత్తులు తనతండ్రి యన్యాయ, మున నాక్రమింపంగఁ బూనెనేని
యాలియాభరణంబు లన్యాయమునఁ గొని, తులువయై సుగఁ డీక తొఱఁగెనేని
తన్నుఁ గొల్చినదాను దాస్యం బెఱుంగక, యొడయండు గారించుచుండెనేని

ఆ. పాడి కఱిఁగి గురునితోడ శిష్యుఁడు తండ్రి, తోడఁ గొడుకు మగనితోడ నాలు
స్వామితోడ బంటు సభఁ జెప్పఁ జనునైన, నందు నిహపరములు నిందవచ్చు.

ఆ. నిచ్చనిచ్చవడ్డి నెలనెలవడ్డియుఁ, జాటువడ్డి వడ్డి పైవడ్డి
యనఁగ నాల్గు దెఱఁగులయ్యె నా వడ్డి బాఁ, దగవుతోడ నెక్కుఁ దరతరంబ.

క. పది పదునొకంటు వడ్డి, న్వదలక యానడిమివడ్డి నలనము నిజముగ వ్రే
గుదిగొన బేహారులకును, బదిపండ్రెం డుచిత మధిక పథగాములకున్.

క. తనచే సగ్రము వడ్డికిఁ, గొని నతఁ డీవచ్చునపుడు గొనవొల్లక త్రో
చిన మధ్యస్థులచేతను, నునిచిన నటుమీఁద వడ్డి యుడుగు ధరిత్రిన్.

క. పాన స్త్రీ ద్యూతాదుల, నైన ఋణము తల్లిదండ్రు లరువరు సుతుఁడుం
డా నరువఁడు వారిఋణము, మాఱుగ నా లరుపడెందు మగని ఋణంబున్.

క. గొల్లఁడు వ్యాధుఁడు రజకుఁడు, కల్లమ్ముదువాఁడు లోను గాఁ గొందఱు దా
రిల్లా లప్పరువందగు, నిల్లునడపు నవు డాని కిచ్చినకతనన్.

క. సతి తనకొన్న ఋణంబును, బతి యిచ్చునని నిశ్చితముగఁ బనిచిన ఋణమున్
బతి యియ్యకోలు ఋణమును, వితతంబుగ నచ్చుగాని పెఱియరువ దిలన్.

క. జనకుఁడు పరదేశమునకుఁ, జనినను జచ్చినను రోగజడుఁడై యున్నన్
దనయులు ఋణ మరువందగుఁ, దనయులు లేరేని యరువఁ దగు మనుమలకున్.

క. ఎనిమిదియేఁడుల శిశువటు, లెనిమిదియేండ్లకును బాలుఁ డెడ యెఱుఁగఁడు గా
వున బాలుఁ డెన్నిఁ గంగుల, జనకుని ఋణ మరువఁ జనదు తను నటమీఁదన్.

క. జనకుఁడు గొన్న ఋణము ద్రుత్తనయుఁడు వడ్డియును మొదలుఁ ♦ దా నరువఁదగున్
మనుమఁడు మొద లరువం దగు, మునిమనుమల పుత్త్రులకు నరువ ♦ మసలే లేదెందున్

ఆ. అన్నదమ్ము లైదు ♦ నాలుగు రైదైన, గొడుకు తండ్రి యైన ♦ గూడియుండి
పొత్తుధనమునందుఁ ♦ బాటుపాటును నప్పు, సాక్ష్యమును నహింపఁ ♦ జనదు జగతి.

క. అనువంగఁ బాటుపడినతఁ, డనువక తాఁ బచ్చె ననిన ♦ నాతని పుత్త్రిం
డరువందగు మొదట తత్సుతుఁ, డనువం బనిలేదు ధర్మ ♦ మారసిచూడన్.

గీ. తనపడసిన సొమ్మయినను, దనకలసినయట్లు పంచి ♦ దగుఁ బుత్త్రులకున్
దనతండ్రిపడసి సుతులకు, జనకుఁడు పంచంగవలయు ♦ సరిపాళ్లుగన్.

గీ. జనకునితో రెండైనను, జననికి ఋతుసంభవంబు ♦ సమసినఁ బుత్త్రుల్
మునుకొని తమతమ పాళ్లను, జనకునితోఁ బంచుకొంట ♦ సద్ధర్మ మగున్.

క. పలువురు యువతులఁ బుత్త్రులు, పలువురు గలుగుతఁడు వేఱు ♦ వాయఁ దలంచినన్
లలనలఁ బుత్త్రులఁ దానును, దలకొని మెయిపాలు గొనుట ♦ ధర్మం బెందున్.

క. నాయంతబ్రతుక నేర్తుం, బోయెదనని సుతు నిత్తఁ ♦ బుచ్చ కతనికిన్
వేయింటికిఁ బదియైనను, దాయముగా నిచ్చి పుచ్చఁ ♦ దగు జనకునకున్

క. ఉత్తమమగు ద్రవ్యంబును, విత్తంబును నగ్రజునికి ♦ వింశాంశంబున్
బొత్తున నిచ్చి సహోదరు, లత్తి సమాంశంబు గొనుట ♦ యుక్తం బెందున్.

క. పెండ్లిచేసిన నిలుచెడి పేదలైన, కూతులకుఁ దల్లిధనమైనఁ ♦ గొనుట యుచిత
మందు మనొక్కభంగి వా ♦ రగుదు రేని, వారు మెయిపాలు గొనుటయు ♦ ధర్మ మెందు

క. జనకునిధనమును బోరయక, కనినధనముఁ జెలిమి వేరె ♦ కనినధనంబుం
దనయత్తవారు పెట్టిన, ధనముం దనధనమయండ్రు ♦ తత్త్వవిదజ్ఞుల్.

క. జనకుఁడు తనుఁ జదివింపక, జనకునిధనమైనఁ గుడిచి ♦ చదువక తనయుం
దనకుడిచి చదివి పడసిన, ధనముం బాలడుగలేదు ♦ దాయాదులకున్.

క. పితృధన మితరులచే నపహృతమై చెడియుండిపిదప ♦ నెవ్వనిచే సు
స్థితమగు నది సాధించిన, యతనిధనము సోదరులకు ♦ నతఁడీఁ గలుగున్.

క. నాలుగువర్ణములందును, నోలిని విప్రునకుఁ బుట్టి ♦ యున్న తనూజుల్
నాలుగు మూడును రెండును, బోలఁగ నొక్కటియు నంశ ♦ ములు గొనవలయున్.

సీ. పొత్తున జనకుండు ♦ పుత్త్రుండు నున్ననాఁ, డేర్పడఁ దమలోన ♦ నెవ్వఁడేని
గట్టినచీరలుఁ ♦ బెట్టినతొడవులు, నెక్కుడివాహంబు ♦ లింటిలోనఁ
బాయనికొలుచును ♦ బానిసలోనుగా, నవరుద్ధలై యున్న ♦ యంగనలును
మంచంబు పీఠంబు ♦ కంచంబు చాపలు, చెప్పులు గొడుగులు ♦ చేట తెడ్డు

గీ. పాయ కెప్పుడుఁ జెల్లునఁ ♦ పదలవరుసఁ, దొల్లి చెల్లినభంగిని ♦ జెల్లనిచ్చి
ఫెలిధనంబులు తమలోన ♦ వేఱువేఱ, నొక్కభంగినఁ బాల్గొన ♦ నుత్తమంబు.

క. జనకుని వస్త్రంబులు వాహనములు శయ్యలునుఁ దొడవు లతఁ డీల్గిన నా
తని శ్రాద్ధంబునఁ గుడిచిన, వనికిం దగఁ బుచ్చుకొనఁగ నగదు సుతులకున్

క. మనుమలు తాత ధనము పాల్గొన యోగ్యత గల్గి పంచుకొనుచోఁ దమకుం
జనకులు పెక్కండ్రైనను, జనకుల యంశములు గొనుట సద్ధర్మ మిలన్.

క. కొడుకులు వేఱైన తుదిం, గొడుకుదయంబైనఁ దండ్రి కొలి సంశం బా
కొడుకు ధనము మును పాసిన, కొడుకులకుం దండ్రి ధనము గొనలే దెందున్.

క. వనిత పతిచేతఁ బడసిన, ధనము తగినవారి కియ్య నగు క్షేత్రము దా
ననుభవము కొనక యొరులకుఁ, దనచనవున నీగి యనుచితం బండ్రు బుధుల్.

క. స్త్రీధనంబు పేరఁ జెల్లిన ధన మెల్లఁ గూఁతుఁ జేరుఁ గూఁతుఁ గూఁతుఁ జేరుఁ.
గూఁతుఁ గూఁతు కున్నఁ గొడుకు సొలఁగఁ గాని, పేరు పాలివారు వెదక లేరు.

క. కొడుకులు గల కూఁతుర్లకుం, బొడమిన దౌసీసుతుఁడు పుత్త్రికలోఁ దా
నొడఁబడి యాపాల్గొనఁ దగుఁ, గొడుకులు లేకున్నఁ దానె కొను ధన మెల్లన్.

క. ముందర వేఱై పెదపం, బొందిన సోదరుఁ డ్రాకిండు పుత్త్రహీనుఁడైపో
వం దడవ నాని యగ్రజుఁ, బొందిన నాగలక పోవు బో దితరులకున్.

ఆ. జను లెఱుంగఁ బాడి సవతుల కొడుకులు, కలసి రేని యొకఁడు పొలియ నేని
వాని పాలి ధనము వాని సోదరుఁడును, వానిఁ గలసినతఁడుఁ బడయఁ గొండ్రు.

క. అవటము వచ్చిన భిన్నోదరులను సోదరులను నొక్కట దైనన్
సోదరులకు వచ్చును భిన్నోదరులకు రాదు పుత్త్రి నొడమి ధరిత్రిన్.

ఉ. ఆలును దండ్రియున్ సుతయుఁ దౌహిత్రియు సోదరులుం గృహస్థులుం
బోలఁగ సద్గుణుండు తనుఁ బొందిన శిష్యుఁడు పుత్త్రహీను సొ
మ్మేలిన క్రైకొనం జను మఱొక్కనికిం జనిలేదు భూవిభుం
డేలినవాఁడు గాన గొను నెవ్వఁడు లేని ధనంబు లిమ్మహిన్.

క. గాలిని దెవులున నాపత్కాలంబున మేటి రాజకార్యంబున ని
ల్లాలి ధనము పతి గొనఁదగుఁ, బోలదు వెఱపట్లయందుఁ బుచ్చుకొనంగన్.

క. చీరం బిచ్చకపుటటును, మూఁక శిఖండియును నిక్కముగఁ దమపాళ్లం
జేకొనఁ జాలరు వారిం, జేకొనఁగా వలయు ధనముఁ జేకొన్న జనుల్.

క. తనయవిహీనుఁడు చచ్చిన, ధనముం గొని ఋణము నరువఁ దగు దాయాదుల్
ధనపుత్త్రహీనుఁ డిమ్మహిఁ, బనిలేదు ఋణంబు దీర్పఁ బత్న్యాదులకున్.

ఆ. ఒకని పాలములోన నొకఁడు ధర్మార్థంబు, కొలను బావి నుయ్యి గొప్పచోట
నడిగి చేయవలయు నొడయఁడు చేనికి, హాని కల్గునేని నానఁగఁ దగును.

క. ధనమియ్య కొన్న కృషికుఁడు, ధనకయయున్నని యొకని దున్నింపఁ దగున్
ధనక మనీకయాఁగినఁ, గొననగుఁ జేనియరిదానిఁ గోరునతని చేన్. 4675

విజ్ఞానేశ్వరము, వ్యవ. ప 46-15.

లోకనీతులు

ఉ. మాటలచేత దేవతలు • మన్ననఁ జేసి వరంబు లిచ్చెదర్
మాటలచేత భూపతులు • మన్ననఁ జేసి పురంబు లిచ్చెదర్
మాటలచేతఁ గామినులు • మన్ననఁ జేసి మనంబు లిచ్చెదర్
మాటలు నేరకున్న నవ • మానము న్యూనము మానభంగమున్.

చ. పసువుఁదోడ నిగ్రహము • బాంధవవర్గముతోడ వైరమున్
గులసతితోడఁ బోరుకడు • క్రూరునితోడ సఖిత్వమున్ మహా
బలయుతుతోడ గావు పర • భామినితోడ రహస్యభాషణల్
తలఁపఁగఁ బ్రాణహానియిది • తథ్యముసుమ్ము వివేకభూషణా.

ఉ. ఇచ్చెడుదాత యొక్కఁడె య • నేకులు నిమ్మనువారు గాన వ
చ్చిచ్చుట కష్ట మేరికిని • నిమ్మనిగోరుట కేమి సూక్ష్మమే
యచ్చుగ నిక్షుఖండమున • కంతయుఁ దీపి యటంచు మిక్కిలిన్
హెచ్చుగఁ బీకుచుం డినఁగ • నేమనవచ్చును బాధకం బగున్.

చ. దొరతన కెంతయిచ్చినను • దుఃఖము దీరక చాలదంచుఁ దా
బిరబిరవచ్చి చెప్పుకొని • జేలవ మంతయు వెల్లడింపఁగా
సరసము దప్పి యంత విర • సం బుదయింపక మాన దేచునన్
జెఱకు నదేపనిన్ నమలఁ • జిందు నె పానక మంత కంతకున్.

ఉ. పద్దెములోభి కేలమఱి • పందికి జాఫరుగంధ మేల దు
క్కెద్దుకు పంచదారటుకు • లేల నపుంసకుఁ డైనవానికిన్
ముద్దులగుమ్మ యేల నెఱి • ముక్కెర యేల వితంతురాలికిన్
గద్దకు స్నానపే మిటికిఁ • గావలె బెమ్మయసింగధీమణీ.

ఉ. పండితులైనవారలు సు • భాస్థలి నుండఁగ నల్పుఁ డొక్కఁడు
ద్దండతఁ బీఠ మెక్కిన బు • ధప్రకరంబుల కేమిలోటగున్
గొండొకకోఁతి చెట్టుకొన • కొమ్మకు నెక్కినఁ గ్రింద మత్తవే
దండ మహోగ్రసింహములు • దాలిమి నందవె రాజచంద్రమా.

క. సామర్థ్య మున్నవేళల, నేమనుజున కేని నింద • యెట్లొదవుఁ గుసుం
బామేల్మిచీరఁ దాల్చిన, భామ చెఱఁగుమాయఁ గాక • బయలంబడు నే.

క. చేఁతనగువాఁడు కార్యము, కైతగ్గనువంగుఁగాక • యల్పుండగునా
యేతమువడిఁ దావంగును, బాతాళము నీరుదెచ్చి • బయలన్ జల్లున్. 4663

ఉ. ఇల్లు భుజంగమైనఁ దన ♦ యిష్టుఁడు వైరికి మర్మ మిచ్చినన్
గల్లరిజంబు నేర్పఱుపఁ ♦ గానక భూపతి చంపవచ్చినన్
దల్లి విషంబుఁ బెట్టినను ♦ తండ్రి ధనాఢ్యుల కమ్మఁ జూపినన్
వల్లభుఁ డొల్లకున్న నిఁక ♦ వారల కేగతి తిమ్మభూపతీ.

క. బకుఁ డేకచక్రపురమునఁ, బ్రకటితముగ నింటనొకని ♦ భక్షింపంగా
నొకఁడైన నిడువఁజాలఁడు, సుకరంబుగ జన్మభూమి ♦ సుఖ మెట్టిదియో

ఉ. ఆయువు నూఱు వత్సరము ♦ లందు సగంబు నశించె నిద్రచే
నా యరలో సగంబు గత ♦ మయ్యెను బాల్యజరాప్రసక్తిచేఁ
బాయక తక్కినట్టి సగ ♦ పాలు గతించుఁ బ్రయాసవృత్తిచే
నాయువు చంచలంబగుటఁ ♦ బ్రాణుల కెట్లు సుఖంబు చేకుఱున్

మ. మడతల్ వల్కు నృపాలుతోఁ బలుసులు ♦ వ్వామ్రాడు పెండ్లాముతోఁ
జెనుజాడ న్విహరించు నాత్మజునితోఁ ♦ జేడ్పాటు గోస్లెంకతోఁ
బొడవం దన్నఁగవచ్చు కాక్మ్రదవృత్తోఁ ♦ బోరాడు చుట్టంబుతోఁ
గడ తేరం దరమా! గృహస్థునకు భ♦ర్గా! పార్వతీవల్లభా.

చ. చెఱకురసంబుకన్న నునుఁ ♦ జేడెలకన్న నుఁ బేసెకన్న భా
సురసుధకన్న దియ్యనగు ♦ చూతఫలంబునకన్నఁ బాండుశ
ర్కరరుచికన్న ధాత్రి మధు♦రంబయి తోఁచు వివేకియౌ మహా
సరసునితోడి ముచ్చటలు ♦ సారెకు సల్పుచునున్న భైరవా.

మ. అధికారంబుననుండువేళలమహా♦హంకారులై క్రూరులై
బుధులేమాటలు చెప్పినం జెవులకుం ♦ బోనీక యున్మత్తులై
బధిరం బెక్కువ చూపుతక్కువ మహా♦భావల్ ప్రసంగింతు ర
య్యధికారాంతమునందుఁ జూడవలెఁగా ♦ నాయయ్యవా భాగ్యముల్.

చ. పిలువని కూటికిన్ వెతలఁ♦బెట్టు మహీధవుఁడుండు వీటికిం
జలములు లేనియేటికిని ♦ సారసజన్ముఁడు లేని నూటికిం
బలువురు లేనిచోటికిని♦పాలురసాటికిఁ బోవరాదయా
బలదదరీదరీకుహర♦భాస్వదగీఘదరీదరీహరీ.

చ. కలి వెలుకేసెఁ బామతనిఁ♦గర్వఁగ వింటను మోదె నప్పుడా
కరి నగ పన్నగంబుల సృ♦గాలము జూచి కరోక్రమాసము
[illegible]
[illegible] 4671

మ. "తపఃపుత్రుల్ స్వతలేతరమ్ములగు వి♦ద్యల్ నేర్చి పోషింతు" రం
చు నతర్షిష్ఠులఁ జేయు పండితులు నీ♦మల్ గారె? వీరింక దరి
ద్యములై కూఁతులకో వెలందులుగఁ జే♦యన్ లేరె? యెవ్వారిదీ
అ మహాత్మా కలికాలపున్మహిమవా♦ర్యంబౌనె? కామేశ్వరీ. 4972

మ. మనుపుత్రోద్యోగులు లేరొ? వారలు ధన♦మ్మున్ గూర్చరో? పూర్వవ
ర్తనలన్ మానిరె? పూనిరే మలినమా♦ధర్మమ్ము వారిట్టు? లే
మనవచ్చున్ బ్రకృతప్రపంచగతి వ♦ర్ణాచారముల్ మాఱె నె
వ్వని నెవ్వండని నిశ్చయింపఁదగు? నో♦ వామాక్షి! కామేశ్వరీ.

మ. సకలమ్మున్ గొఱిగించుకొందురకటా! ♦సన్న్యాసులా? కారు బొ
ట్టొకయింతేనియు ఫాలమందిడరదే♦మో! ముండలా? కారు వి
ప్రకులోత్తంసులకట్టిపాటు కలిగెన్ ♦ బైవారిమాటేఁ? యెం
చుకు లోకంబిటు మాఱె? నీకెఱుఁగరా♦దో? దేవి! కామేశ్వరీ.

మ. ధనమార్జింపఁడె? వేశ్యయంతకును ని♦ద్యంబౌ నసత్యప్రవ
ర్తనయున్ సేవయు విప్రజాతులకు నే♦రా "నశ్వస్త్యాకవా
చన" యంచున్ మను వాడఁడా? "యిదియమా♦పృంబట్టి కాలమ్మునం"
దనవర్ణాశ్రమపద్ధతుల్ విడుట యు♦న్యాయంబె కామేశ్వరీ.

సీ. పుచ్చిపోకైన ♦ వెచ్చింపఁ బనిలేదు, వాకిలి దాఁటెడు ♦ పనియు లేదు
కదలక కూర్చుండు ♦ కష్టంబునున్ లేదు, శ్వాసంబు బిగబట్టు ♦ చావు లేదు
బుడికోళ్లవలె నీట♦ మునుఁగు కార్యము లేదు, నోరెండవల్లించు ♦ తీరు లేదు
పొగదాకి కన్నులు♦ పోయెడు పని లేదు, కడుపుగాల్చి శ్రమంబు ♦ పడఁగ లేదు
గీ. పరులసాయముఁ గోరుచు ♦ వారివెన్కఁ, బరువు పాఱంగఁ బనిలేదు♦ భ్రాతలార
నాల్క మీసొత్తు రెండువ♦ర్ణములు పలుక, ముక్తికన్యక మీసొత్తు♦ పూజ్యులార.

ఆ. నీకు బనికిరాని♦ యే కార్యమును గూర్చి, యైనఁ బోకు మొదవు♦ నధికబాధ
'తాయి గుఱ్ఱ మేల♦ చేయి కొవ్వఁగ నేల,' యనెడు పలుకు పెద్ద♦లనఁగ వినవె.

గీ. చెనఁగు పనిఁ జేయ మొదలిడి♦ నడుమ వగవ, ఫలిత మేమాదినే మాన♦వలయుఁగాని
'యడుసుఁద్రొక్క నేఁటికిఁ గాలు♦ గడుగ నేఁటి,' కనెడు లోకోక్తి నెపుడైన♦ వినుట లేదె.

గీ. ఎవరితోడను గలహింప♦ కెల్లవారితోడ స్నేహంబునే చేయఁ♦ జూడు లాభ
మొందనౌఁ 'బోరు నష్టంబు♦ పొందు లాభ,' మనెడి లోకోక్తి బుధులాడుఁ♦ గొనఁగ వినమె.

గీ. పరుల నీ వెంత గౌరవ♦ భావమునను, జూచెదవొ వారు నిన్నట్లు♦ చూచుచుందు
రవని 'నిందమ్మ యనిన నం♦దమ్మ' యనుచుఁ, జెప్పు సామెత వినలేదె♦ యెప్పుడైన

చ. అవనిపుఁ డాదరించిన భ♦టాళిభటత్వము వైద్యు వైద్యమున్
గవి కవితామహత్త్వమును ♦ గాయకు గానము కోటిసేయు న
య్యవనిపుఁ డాదరింపని భ♦టాళిభటత్వము వైద్యువైద్యమున్
గవి కవితామహత్త్వమును ♦ గాయకుగానము గవ్వ సేయు నే. 4981

ఉ. తల్లికి భారమా శిశువు ♦ తామరతూఁటికి పువ్వు భారమా
విల్లొకభారమా కడిఁది♦వీరున కొంటెకు గూను భారమా
వల్లికి భారమా ఫలము ♦ బ్రైటికుఁ గొమ్ములు భారమా నతుల్
చెల్లును లింగధారులకు ♦ లింగపుఁగాయలు భారమా మహిన్.

సీ. దానంబు సేయఁగ ♦ ధనములు లేవని, వెతనొందఁబోకుఁడీ ♦ వెఱ్ఱులార
మనసు నిల్పదు యోగ♦మును సాధనము సేయు, మని దుఃఖపడకుఁడీ♦ మజ్ఞులార
దేహ మస్వస్థంబు ♦ తీర్థయాత్రలకని, మఱిఁ గుందఁబోకుఁడీ ♦ మందులార
అధ్యయనము సేయ ♦ నధికారిఁ గానని, యంగ లార్పకుఁడు మూ♦ఢాత్ములార
గీ. జపము లేఁటికి నో యథా♦జాతులార, చేయ నేఁటికిఁ దపము వై♦ధేయులార
రామకృష్ణ యటంచుఁ గీ♦ర్తనము సేయు, నన్ని సేసినఫల మబ్బు ♦ నన్నలార.

—♦ కాయిదావర్తకము. ♦—

సీ. కాయిదాకొట్టుకై♦ కడు సుందరంబైన, మేడ గైకొను వంద♦ బాడు గిచ్చి
యొన్నిక కలిగిన♦ యినుపపెట్టె యొకండు, తెప్పించి కొట్టులో♦ నొప్పఁజేసి
నిలువుటద్దంబులు ♦ బలువైనలెస్సకు, గడియారములు డాబు♦ గలుగఁ బెట్టి
రతనకంబడి దిండ్లు ♦ రహిమాదిపరుపులు, కోటీశ్వరులఠీవి ♦ కూడఁజొన్పి
గీ. డబ్బు లేకున్న బేరంపు♦డంబ మలర, నెవనికొంపయొ గూల్పవాఁ♦డేడ్చుచుండ
నెలకు మూఁడు దివాలాలు♦ సలుపుసట్టి, వారిభాగ్యంబు కాయిదా♦వర్తకంబు.

— ♦ అత్తకోడండ్రజగడము ♦ —

సీ. పాచిపెంటను దోసి ♦ బాగుచేసిన నేల, పాడుచేసితి వేమి ♦ పాప మమ్మ
నాపాడుకాదు పో♦ నీపాడె యిది నీదు, తాతసొమ్మా యేమి ♦ ధర్మ మమ్మ
ఆకొంపయేమి నీ♦యబ్బ కట్టించెనా, నాసొమ్ము కాదటే ♦ సంగనాచి
నాకొంపయో లేక ♦ నీకొంపయో లేపు, కల్గు నీపాట్లకు♦ క్కాల కటంచు
నొకటఁ దప్పాలె యుండిన ♦ నుండకున్న, గోకి పోరాదు నత్తయు ♦ గోడ లున్న
కాఁపురం బెట్లు కుదురుగాఁ♦ గలదు గాన, నాఁడువాండ్రకు విద్దెయ♦త్యవసరంబు.

సీ. తాఁ జేయు పనులను ♦ తా నుఁ జేయక మఱి, యొకని కై యుంచి తా ♦ నోసలు వాఁడు
గ్రామాంతరం బేఁగు ♦ కాలమందు ధనంబు, తన యొద్ద నుంచక ♦ నాసెడు వాఁడు
ఆలిని పుట్టింటి ♦ కంపించి చిరకాల, మందుంచి తీసుకు రాక ♦ యుండు వాఁడు
ఆఁడు దానికి దాన ♦ మత్యంత మనుచు లోఁ గి, చెప్పిన పను లెల్లఁ ♦ జేయు వాఁడు
గీ. గుడ్డిగవ్వకు మారఁడు ♦ గొప్ప వాఁడు, గణన సేయరు గావున ♦ ఘనము లేదు
సద్గుణస్తోమ భూషిత ♦ సార్వభౌమ, రాజశేఖర జగదీశ ♦ రమ్య చరిత.
చ. ఫలిత తరుల్ ద్విజాతులకు ♦ భక్తి నొసంగుట యుం గ తోదక
స్థలములఁ బ్రాణిలోకము హి ♦ తంబున కై సరసీ తటాకముల్
నిలుపుట యున్ మహాత్ములకు ♦ పెంజిలి దీర్చుట యుం దలంప నీ
యలఘు సుకర్మ సంతతు లి ♦ హపర సాధు మార్గ సుఖైక హేతువుల్.
సీ. భూసుర ద్రవ్యంబు ♦ భూమీశ్వరుల పాలు, రాజధనము మండి ♦ గముల పాలు
వైశ్యుల ధనము వి ♦ వాహోత్సవము పాలు, కాఁపుల ధన మది ♦ కాఁకి పాలు
మద్యపాయుల సొమ్ము ♦ మహి నీడిగెల పాలు, జారుల ధనము తె ♦ లాంకి పాలు
గురువుల ద్రవ్యంబు ♦ కూలిజనుల పాలు, సంసారి సొమ్ము వై ♦ ద్యముల పాలు.
గీ. వ్యాధిజనుల సొమ్ము పారగూరి ♦ వైద్యపాలు, లుబ్ధుని ధనంబు బలిమి దం ♦ డుగుల పాలు
మా ధనము గోడ మొగకకా ♦ న్నట్రి పాలు, కామగపుర పాలశ్రీ వేణు ♦ గోపబాల.
సీ. కప్పురంబును బోలు ♦ కమ్మని నేతిలో, గొడ్డు క్రొవ్వును దెచ్చి ♦ కూర్చుటయును
తీపు తైలమున వేప ♦ దినుసు నూనెను గల్పి, వంచించి చౌది విక్ర ♦ యించుటయును
పైరుదినుసులను ♦ బాగుసేయక కొన్ని, ఛిజుచెట్లు గూడను ♦ చేర్చుటయును
దొంగతూనికకడి ♦ తోడుగా బూడిదె, నాముదమ్మునఁ గల్పి ♦ యమ్ముటయును
గీ. చింతపండున జలములఁ ♦ జిల్కరించి, పల్లమందున గూటి మై ♦ నంబు గూర్చి
యమ్ము చుండుట లెన్న ధ ♦ నమ్ము కొఱకె, పరికతధనమది లేకున్న ♦ సుకము సున్న.
సీ. గైరికంబును దెచ్చి ♦ కలబందతో నూరి, మకరధ్వజం బని ♦ మాయఁ జేసి
యినుపచట్రి ము దెచ్చి ♦ యెఱ్ఱ కాల్చుపు గాల్చి, కాంతం బటంచు నే ♦ కాంత మాది
రంగు గల్పించి పు ♦ రా హేమ్ని కోచూర్ణ, ము నుజూపి యభ్రిక ♦ మనుచు బొంకి
పాఁజిల్ల పెంకులే ♦ పసరుతోడను నూరి, ఖడ్గలోహం బని ♦ కన్ను గప్పి
గీ. అందముగఁ గట్టి పేపాల ♦ మందు బెట్టి, మందు లమ్ముచు జీవింత్రు ♦ కొంద
ఱెట్టు లైనను ధనము గ ♦ డించుచుంద్రు, పరికతధనమది లేకున్న ♦ సుకము సున్న. ౪౪౬
సీ. తండ్రి సంపాదించి ♦ దాచియుంచిన డబ్బు, తన చేతి కబ్బిన ♦ దక్షిణంబ
జూదంబు పందెంబు ♦ చుట్టలు సిగరెట్లు, పెసరట్లు వడలు కా ♦ ఫీలు టీలు

తిండికిన్ ముండదమన్ ◆ మించదగాంచు దకమెల్ల, వండుచు లకు ల్ల ◆ పండుగలకు
రొట్టెలకును నీటి ◆ తొట్టెలకును తోలు, పెట్టెలకున గంగు ◆ బట్టలకును
గీ. సెలవు గావించి క్రాపింగు ◆ శిరముతోడ, నెసి యాంగ్లేయభాషావి◆హీనుఁడైన
రిక్తుఁడుఁ గల్గునే భుక్తి ◆ ముక్తులకటు, ప్రకటధవ మది లేకున్న ◆ సుకము సున్న

సీ. ఏనాఁడు నెరుఁగని◆ యీనాటి కిటు గల్గె, ప్లీడర్లవాదముల్ ◆ పెక్కులగుచు
నేనాఁడు నెరుగని◆ నీనాటికిటు గల్గె, కోరటుఫీసుపుల్ ◆ కొల్లలగుచు
నేనాఁడు నెరుగని◆ నీనాటికిటు గల్గె, కూటసాక్ష్యంబులు◆ కొల్లలగుచు
నేనాఁడు నెరుగని◆ నీనాటికిటు గల్గె, పద్దురిజిస్టరుల్ ◆ ప్రకటమగుచు
గీ. చట్టములు కోర్టులు మఱియు శి◆క్షాస్మృతులును, పోస్టు కార్డులు బంగీలు◆ పుస్తకములు
మందు పేపర్లు దను ధ◆ మొందుటకు నె, ప్రకటధవ మది లేకున్న◆ సుకము సున్న.

సీ. వెలయాలిఁ గూడంగఁ ◆ బలుదోషమనఁగాని, విడనాడు పురుషుఁడొ◆క్కఁడును లేఁడు
విధవముండల పెండ్లి◆ వెలయింతుమనుగాని, పుత్త్రిక జేస పో◆ల్పోదఁ డెవఁడు
ధర్మంబు సేయ ని◆త్తరులకు బోధింతుఁ, గాని చేసెడివాఁ ◆డొకండు లేఁడు
పరకాంతలను గూడఁ◆ బాతకం బను గాని, యది మానువాఁ డొక్కఁ◆డైన లేఁడు
గీ. ఇట్టులెపైపైకె సుద్యోగు◆లెల్ల మెచ్చునట్లు పల్కుచుందురు గాని◆ యరసిచూడఁ
బట్టుదలతోడఁ ◆బని సేయువాఁడు లేఁడు, నూటికొక్కఁడైన నిక్కంబు◆ భోటివిని ము.

ఉ. జారసఖిన్ ధవాంగనను ◆ జారుని శోరుని దాఁగుబోతు నె
వ్వారును కీర్తి కాసపడు◆ వారలు కొంపకు జేర్పరాదు త
ద్వారము గార్యముండినను ◆ దాముగ నొక్కరాదు నిక్కమీ
తీరు నెరుంగకున్న కొని◆ తేవలెనే యపకీర్తి యేరికిన్.

సీ. చీఫులో సాక్షికి◆ చెప్పిచెప్పనియట్లు, తన కేసు నుజువంత◆ దనరవలయు
క్రాసులో సాక్షిని◆ గడు హీనముగాఁ జేసి, యెదురివాదము నేల◆ బడరవలయు
తనలోట్లు రీయందు◆ దాఁగూడ వేయుచు, నధికారి దయఁజాల◆ నందవలయు
కేసు గెల్చినయెడఁ◆ గేకలు వేయుచు, బహుమానముల వేల◆ బడయవలయు
గీ. నోడిపోయిన జడ్జికి ◆ ధ్యూహలేద, టంచు నప్పీలు నదువేగ◆ నంపవలయు
జడ్జి దూషింప భూషింపఁ◆ జయము నదె, యనుచు పార్టీలనమ్మించి◆ యనుపవలయు.

సీ. ప్రియముతో నిజమాతృ◆ పితృభక్తి యొనరించు, ధర్మాత్ములకు వేఱె◆ దైవమేల
మమత మై సర్వభూ◆ తములందు దయగల్గు, ధన్యులకును వేఱె◆ తపము లేల
సరససత్కవికావ్య◆ సరణి వినోదించు, నతిపుణ్యులకు వేఱె◆ సుమ్మృత మేల
పతితంబు సత్యభా◆ షావ్రతదలని, కృతకృత్యులకు వేఱె◆ క్రతువులేల

గీ. ప్రాణపదమైన లలితాంగిఁ ♦ బాయకుండు, పురుషులకు వేఱె దేవేంద్ర ♦ పురము లేల
గాన సుచోహత్తముల ధ♦రావరాహ! కుండభూపాలునరసింహ♦ కందభేంద్ర. 499

సీ. రాఘవా యేఁటేఁట ♦ రామలీలలొనర్తు, మావీట పేకాట ♦ మాన్పలేవె
శ్రీరంగనాథునిన్ ♦ సేవింతు నేప్రొద్దు, మాపురవ్యభిచార ♦ మాపలేవె
సోమశేఖర నిన్ను ♦ వాహనంబునఁ గొల్తు, మధుపాన మిచ్చోట ♦ మాన్పలేవె
వేంకటరమణునిన్ ♦ వేఁడెద నెప్పుడు దుర్వ్యసనంబు లీయూర ♦ వాపలేవె

గీ. యనుచు నెందఱో దైవాల ♦ నాశ్రయించి, వేడికొని ఫలముఁ గనక ♦ విసుఁగు గలిగె
గాన బుధులార లోకవి♦జ్ఞానులార, పారదోలరె యీదురా♦చారములను.

సీ. బాల్యవివాహముల్ ♦ పనికిరావని తెల్పి, పెండ్లాడు మూడేండ్ల♦పిల్ల నొకఁడు
సాని మేళంబుల ♦ సభలలో దూషించి, కన్నెటిక మొనర్చు ♦ మనుఁడొకండు
విధవల పెండ్లిండ్ల ♦ వేచోట్లబోధించి, తనయింటిమాటను ♦ దలఁపఁ డొకఁడు
వృద్ధవివాహముల్ ♦ వృద్ధి కావనిపోరి, యఱువదేండ్లప్పుడు పెం♦డ్లాడు నొకఁడు

గీ. కటకటా వీరు సంఘసం♦స్కర్త లైరఁ, దేశ మేరీతి నింక దు♦స్స్థితిని బాయుఁ
గాన బుధులార లోకవి♦జ్ఞానులార, పారదోలరె యీదురా♦చారములను.

సీ. త్రాగి వీథులవెంట ♦ దూగి యూఁగుచుఁ బోవ, పరులు నవ్వుదురంచు ♦ నెఱుఁగరయ్య
రైలుస్టేషనుల రి♦ఫ్రెష్మెంట్సుగదిని మీ, విలువ తగ్గునటంచు ♦ దలఁపరయ్య
పేకాటలకు నగల్ ♦ తాకట్టు పెట్టిన, నిల్లాలు దిట్టునం♦ చెఱుఁగరయ్య
పరకాంతలకు మీరు ♦ పసపులెత్తిన స్వంత, కాంత మాటేమి కా ♦ నెంచరయ్య

గీ. పిన్నలకు బుద్ధిఁ జెప్పక ♦ పెద్దపెద్ద, పశువులందున్న నీగతే ♦ పరువు విడిచి
నడచుచుండిన దేశంబు ♦ చెడదటయ్య, ఆఁపగలరయ్య వేగదు♦ర్వ్యసనములను.

సీ. స్వర్గమా మోక్షమా ♦ సంకటంబులె కాని, సానిపాపలపొత్తు ♦ మానరయ్య
శుచితరంబా లేక ♦ శుభకరంబా గొడ్డు, మాంసభక్షణ మింక ♦ మానరయ్య
ఆరోగ్య మిచ్చునా ♦ యప్పు హెచ్చును గాని, వైను బ్రాందీలను ♦ వదలరయ్య
జనతీర్ణమా మాన♦ధననష్టము గాని, పేకాట లికఁ గట్టి♦పెట్టరయ్య

గీ. జ్ఞానవంతులె కానిపో♦కడలఁ బోవఁ, బరుల నిందింపఁగా నేమి ♦ ఫలము గలదు
కాన బుధులార లోకవి♦జ్ఞానులార, పారదోలరె యీదురా♦చారములను. 5000

నీతిపద్యములలోఁ బ్రస్తుతలోకమున కుపకరించు నాధునికకవుల పద్యములుగూడ కొన్ని చేర్పఁబడినవి.

ఫలశ్రుతి

సీ. పుత్రహీనులకును ♦ పుత్రలాభము గల్గు, ధనహీనులకు నెల్ల ♦ ధనము గల్గు
నుద్వాహరహితుల ♦ కుద్వాహములు గల్గు, స్థితిహీనులకు నెల్ల ♦ స్థితులు గల్గు
మోక్షార్థులకు నెల్ల ♦ మోక్షమార్గము గల్గు, యాత్రాపరులకెల్ల ♦ యాత్ర గల్గుఁ
విద్యార్థులకు బ్రహ్మ ♦ విద్యలన్నియుఁ గల్గు, జయకాంక్షులకు మహా ♦ జయము గల్గు
గీ. కీర్తికాములకెల్ల స ♦ త్కీర్తి గల్గు, నీతిహీనులకెల్ల సు ♦ నీతి గల్గు
నిమ్మహాగ్రంథరాజమ్ము ♦ నెమ్మి మీఱ, వినినఁ బఠియించినను బృథ్వి ♦ జనులకెల్ల

భరతవాక్యము

సీ. ప్రజలెల్ల శుభములఁ ♦ బడయుచుండును ధర్మ, విరతి నేలుదు రిల ♦ నృపతులెల్ల
గోబ్రాహ్మణాళి కగు ♦ కుశలత క్షేమంబు, జనులెల్ల సౌఖ్యముఁ ♦ గాంచుచుందురు
కాలానుగుణముగా ♦ ఘనములు వర్షించు, సర్వసస్యాఢ్యయై ♦ యుర్వర దగు
సంతోషభరితమై ♦ జగ మెయ్యెడ రహించుఁ, గదుఁ బుత్రపౌత్రుల ♦ గాంత్రు జనులు
గీ. సంపదలసొంపు విత్తంబు ♦ లెంపు మీఱ, నాయురారోగ్యములు మోద ♦ మధిక సుఖము
సత్యశౌచదయాక్షాంతి ♦ శాంతిదాంతి, వెలయ శతవత్సరములు జీ ♦ వింత్రు ప్రజలు.

మంగళము

సీ. మంగళం బఖిలభూ ♦ మండలాధిపునకు, మంగళం బీ మద్ర ♦ మహీపసుతకు
మంగళం బఖిలస ♦ న్మానిసన్నుతునకు, మంగళం బంగనా ♦ మణికి నిపుడు
మంగళం బఖిలాభి ♦ మానభీమునకును, మంగళం బతిమాన ♦ మానవతికి
మంగళంబు భుజంగ ♦ మండనప్రియునకు, మంగళం బీ గుణో ♦ త్తుంగమణికి
గీ. మంగళం బసదృశముక్తి ♦ మందిరునకు, మంగళం బిందుబింబాస ♦ మాననముఖికి
మంగళం బభ్రనిభవిభా ♦ మహిమునకును, మంగళం బీ రతిప్రతి ♦ మాననికిని. 5108

—♦ గద్య ♦—

శ్రీ పరమేశ్వర కరుణాకటాక్షలబ్ధ సుకవితావిలసితచరణజకులసంజనిత
దాసరి కొండయాఖ్యసుజనసుత, పీఠికాపురప్రభుపోషిత, సకల
జనవిధేయ, లక్ష్మణనామధేయ సంకలితంబైన
వర్ణనరత్నాకరమునందు చతుర్థభాగము.

సంపూర్ణము.

అనుబంధము

ఆంగ్లేయులు

౧

ఉ. న్యాయము దప్పి యన్యులధనంబులఁ గైకొన రర్థకాంక్ష న
న్యాయపుమాటలాడరు మహాద్భుతవస్తువులన్ రచింతు ర
న్యాయపుదండనంబుల మహాగసి నైనను జేయ రేమియున్
న్యాయముగా గ్రహింపుమి గుణాఢ్యత నే కను హూణకోట్లబోన్.

ఏసుక్రీస్తుస్తుతి

సీ. వందారుబృందజీవనరాశిపూర్ణాబ్జ, శంకాకళంకభుజంగసకుల
భూరిసంసారకాంతారశాతకుఠార, కామమోహవికారఘనసమీర
దారిద్ర్యదుఃఖాంధకారబాలపతంగ, నరపాపతూలసంఘస్ఫులింగ
సురుచిరకల్యాణసుగుణరత్నకదంబ, మరియాజఠరశుక్తిమౌక్తికంబ
తే. యగణితజ్ఞానకరుణాసముపరిభావ, భవ్యసుమమాలతావాల పరమపురుష
(యనుచు నిస్తారకక్రీస్తు నభినుతించి, తల్లి మరియాంబ నీక్షించి యుల్లసిలుచు)
ఉ. ఈతఁడు దివ్యగాత్రుఁడు సమిద్ధబలుండు సులక్షణక్షమా
నీతికళాదయానయుఁ డనింద్యచరిత్రుఁడు భక్తపూజ్యుఁ డు
ర్వీతలమర్త్యపాపము భరింపఁ ద్వదీయపిచండశుక్తిము
క్తాతిలకంబునాఁ బొడమెఁగా సుతుఁడై జగదేకమాతృకా.

మాలఁడు

ఉ. మాలఁడు వీఁడటంచు నవమానము జేతురు మూఢమానవుల్
మాలని దేది? మాలయుల మాంసమొ రక్తమొ శల్యజాలమో
మేలుగ వానిలో మెలఁగు మేటిపదార్థమొ యావితర్కమున్
మేలుగఁ జేయరీధరణి మించిన వెఱ్ఱివి జానకీవరా.
చ. వలవనికాంతపైఁ గవయువాఁడొకమాల ధనంబు గల్గియున్
వలసినసౌఖ్యమున్ గొనని వాఁడొకమాల సభాంతరంబునన్
వలుపనితప్పులన్ వెదకువాఁడొకమాలఁడు గాక యూరికిన్
వెలుపలనిల్లు గట్టుకొని వేడ్కనటించినవాఁడు మాలఁడో.
శా. "మాలల్ దవ్వున నుండఁగావలెనె? యామ్నాయమ్ము లంఘింపరా
దే? లండన్ జన నేమగున్? మడికి నిర్భ్రష్టనింద్యంబె?" యం
చాలోచింతురు పూర్వమెవ్వరును లేరా? యింతవారక్కటా!
పాలంబోలుకొలమ్ము వారలకు నీపాల్లేదె? కామేశ్వరీ.

ఎడ్వర్డుపట్టాభిషేకము.

సీ. ఎవనివిభుత్వమం ◆ దెల్లదేశంబుల, సరయ సౌఖ్యంబుగా ◆ నరుగవచ్చు
నెవ్వానియధికృతి ◆ నెచటివార్తల నైన, సులభంబుగా వేగ ◆ దెలియవచ్చు
నేవానిరోల్పడి ◆ నెందుఁజూచినఁగాని, కడు నబ్రమగుపనుల్ ◆ గనఁగవచ్చు
నేనిపాలనమునం ◆ దెట్టివ్యాపధవేని, ఒలుబీవలదు నైనఁ బడయవచ్చు
గీ. నట్టి నీదైవదౌరతనం ◆ బవనిలోన, ననుపమానప్రసిద్ధిచే ◆ నలరఁ గానఁ
బూర్వరాజన్యులును నిన్నుఁ◆బోలఁ గలరె, సద్గుణస్ఫూర్తి యెడ్వర్డు ◆ చక్రవర్తి

సీ. సౌజన్యనిధియైన ◆ శాక్సికోబర్గ్ సుక్ష్వభూషణి యెవనిపి◆తామహుండు
మానితప్రాభవుఁ◆డైన కెంటుప్రభు, గ్రామణి యెవనిమా◆తామహుండు
ప్రాంచద్యశుండైన ◆ యాల్బర్టునామక, ప్రభుకులమౌళి యె◆వ్వానితండ్రి
విమలగుణశ్రేణి ◆ విక్టోరియా రాణి, దీనకల్పకవల్లి ◆ యేనితల్లి
గీ. యట్టి నీకిట్టి భువనవి◆ఖ్యాతమైన, ప్రాజ్యతరపూజ్యసామ్రాజ్య ◆ వైభవంబు
గలుగు టెంతయు నుచితంబు◆ గాదె తలఁప, సద్గుణస్ఫూర్తి యెడ్వర్డు ◆ చక్రవర్తి

సీ. అర్ధాంగలక్ష్మియై ◆ యనుగతి మెలఁగునీ, పట్టంపుదేవి పా◆ర్శ్వమున నిలుప
నాత్మస్వరూపుఁడై ◆ యలరునీకొమరుండు, తన రాణితోడఁ జెం◆తను వసింపఁ
గొమరసంతతులతోడఁ ◆ గుడిభుజంబగుముఖ్య, మంత్రి కట్టెదుట న◆మ్రతవహింప
నాజ్ఞాకరుల్ బహి ◆ ప్రాణంబులగుసైన్య, నాయకుల్ వలగొని ◆ పాయకుండ
గీ. మూర్తులౌ నీమహాగుణం◆బులన వెలయు, దీవులందలినృపులు సే◆వావసరము
గోరనోలగ మున్న మీ◆సౌరుఁ జూడఁ, సంతసమొసంగు నెడ్వర్డు ◆ చక్రవర్తి.

జార్జిచక్రవర్తి

సీ. మీ కాలమునఁగాక ◆ యేకాలమున నెక్కఁ, గలిగినారము రెయిల్ ◆ గాడిమీఁద
మీతరంబునఁగాక ◆ యేతరంబునఁగాంచఁ, గల్గినారముఫొటో◆గ్రాపుసొంపు
మీ రాజ్యమునఁగాక ◆ యేరాజ్యమునఁజూడఁ, గల్గినారము టెలి◆గ్రాఫుఠీవి
మీహయామునఁగాక ◆ యేహయామునఁబాడఁ, గల్గినారము ఫొనో◆గ్రాఫుమీఁదఁ
గీ. గాన స్వర్లోకసుఖముల ◆ కన్న జనుల, కధికసౌఖ్యమ్ములనొసంగు ◆ నట్టిమీదు
ప్రాజ్యరాజ్యమ్ము సతతమ◆పారముగను, వృద్ధినొందెడుఁగాత జా◆ర్జిక్షితీంద్ర. ౬01౪



పోషకులు



శ్రీ దామెర వెంకట్రామారాయనింగారు, కొత్తపల్లి.
శ్రీ దామెర వెంకటప్పారావుగారు, కొత్తపల్లి.
శ్రీ దామెర జగ్గారాయనింగారు, కొత్తపల్లి.
శ్రీ రావు చినగోపాలరాయనింగారు, కొత్తపల్లి.
శ్రీ రావు రామయ్యాగారు, కొత్తపల్లి.
శ్రీ దంతులూరి వేంకటరాయపురాజుగారు, మొఖాసాదార్లు, తుని.
శ్రీ గోలి రామకృష్ణమ్మగారు, భీమవరము.
శ్రీ జోళ్ల పద్దయ్యగారు, భీమవరము.
శ్రీ విప్పర్ల సత్తిరాజుగారు, భీమవరము.
శ్రీ చందలాడ పద్మరాజుగారు, భీమవరము.
శ్రీ ముద్దంపూడి అచ్చయ్యగారు, భీమవరము.
శ్రీ ఉప్పు సత్యముగారు, చేర్మర్తి, భీమవరము.
శ్రీ యార్లగడ్డ నారాయణప్పారావుగారు, భీమవరము.
శ్రీ మన్యం మంగయ్యమ్మగారు, భీమవరము.
శ్రీ మాడభూషి అనంత నరసింహాచార్యులుగారు, చేబ్రోలు.
శ్రీ పొన్నాడ నారాయణమూర్తిపంతులుగారు, హోమోపతిడాక్టరు, తుని.
శ్రీ దామెర సత్యనారాయణరావుగారు, చేబ్రోలు.
శ్రీ రావు వేంకటసూర్యారావుగారు, చేబ్రోలు.

సహాయులు.

శ్రీ వాడ్రేవు వేంకటరత్నముపంతులుగారు, పిఠాపురం.
,, అద్దేపల్లి లక్ష్మణస్వామినాయుడుగారు, రాజమండ్రి.
,, బిక్కిన వేంకటరత్నముగారు, తాలూకాబోర్డుప్రెసిడెంటు, రామచంద్రపురము.

స హా యు లు

శ్రీ జోస్యుల రామచంద్రరావుగారు, రామచంద్రపురము.
,, ఎ. జగ్గారావుగారు, మెద్రాసు.
,, ఉల్లి సన్న్యాసయ్యగారు, సాలూరు.
,, కాశీనాథుని వీరమల్లయ్యగారు, ఎలమంచిలి.
,, చీమకుర్తి మల్లికార్జునుడుగారు, స్టాంపు వెండర్, ఏలూరు.
,, పొన్నూరు బాపయ్య, పోగుల లక్ష్మీనారాయణగార్లు, కవిభావుకులు, [దొప్పలపూడి.
,, పుల్లేటి దేవరాజుగారు, శానపల్లిలంక.
,, పేరి పాపయ్యశాస్త్రిగారు, పిఠాపురము.
,, శొంఠి వేంకటరమణయ్యగారు, పిఠాపురము.
,, నడకుదుటి పార్వతీశముగారు, పిఠాపురము.
,, గనగం బైరాగిరావుగారు, శ్రీపిఠాపురంమహారాజావారి ధర్మసత్రం
,, పొన్నూరి వేంకటశాస్త్రులుగారు, సీతారామపురం. [గుమాస్తా.
,, మారిశెట్టి వీరన్నగారు, వేళంగి.
,, వల్లూరి సుబ్బారావుగారు, వేళంగి.
,, పెన్మెత్స బుచ్చిరాజుగారు, కరణము, వేళంగి.
,, చల్లా సుబ్బారాయుడుగారు, పెద్దాపురము.
,, మలిపెద్ది సుబ్రహ్మణ్యముగారు, మునిసిపల్ కౌన్సిలర్, పెద్దాపురము.
,, [illegible] వేంకటరమణగారు, మునిసిపల్ కౌన్సిలర్, పెద్దాపురము.
,, బళ్ల చినరామరాజు & బ్రదర్సు. శిల్కు బట్టలవర్తకులు, ,,
,, కేశవరపు రామరాజుగారు, ఫస్టుగ్రేడ్ ప్లీడరు, ,,
,, నిమ్మగోగి సుబ్బారావుగారు, మునిసిపల్ కౌన్సిలర్, ,,
,, మిన్నియాల బాపిరాజుగారు, కరణము. విశవాడ.
,, గంగాధరభట్ల లచ్చారావుగారు, ప్రత్తిపాడు.
,, రావు వెంకటాద్రిగారు, కొవ్వాడ.
,, [illegible] వేంకటసూర్యారావుగారు, కరప.
,, [illegible] నరసింహారావుగారు, వీరవరము.
,, [illegible]గారు, కొత్తపల్లి.